ప్రకాశం జిల్లాలో తెలుగు భాషా సాహిత్యాల - పికాసం

పరిశోధకుడు
దోనెంపూడి నారాయణరావు

పర్యవేక్షకుడు
ఆచార్య రవ్వా శ్రీహరి

తెలుగులో పి.హెచ్.డి. పట్టాకై
హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి
సమర్పించిన సిద్ధాంత వ్యాసం
2001

DEPARTMENT OF TELUGU
School of Humanities
UNIVERSITY OF HYDERABAD

CERTIFICATE

This is to certify that I, D. Narayana Rao, have carried out the research embodied in the present thesis for the full period prescribed under Ph. D. Ordinances of the University. My topic of the Ph. D. programme is "***PRAKASHAM JILLALO TELUGU BHASHA SAHITYA VIKAASAM***".

I declare to the best of my knowledge that no part of this dissertation was earlier submitted for the award of Research Degree to any University.

D Narayana Rao
(D. NARAYANA RAO)
Ph. D. Regn. No. 94HTP05

R. Sarveswara
Signature of the Supervisor

HEAD
तेलुगु विभाग
Department of Telugu
हैदराबाद विश्वविद्यालय
University of Hyderabad

Head
Department of Telugu

Dean
School of Humanities

DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad
Hyderabad-500 134

విషయసూచిక

	పేజీ సంఖ్య
కృతజ్ఞతలు	I – III
ముందుమాట	I – V
అధ్యాయాలు	
1. ప్రకాశం జిల్లా ప్రాచీన చరిత్ర	1 – 28
2.ప్రాచీన సాహిత్యం	29 – 79
3.ఆధునిక సాహిత్యం	80 - 333
4.శతక ప్రక్రియ	334-416
5.నాటకం	417 - 500
6.నాటిక	501 -557
7.హరికథ	558-597
8.గేయం	598-611
9.నవల - కథ	612-652
10.జీవిత చరిత్ర	653-700
11.విమర్శ	701-730
12.ఇతరాలు	731-774(A)
13.భాషా వికాసం	775-795
14.బాల సాహిత్యం	796-811
ముగింపు	812-817
(అ) అనుబంధం	I - 130
(ఆ) ఉపయుక్త గ్రంథసూచి	I – VI

కృతజ్ఞతలు

చదువుగూర్చి ప్రత్యేక పరిజ్ఞానం అవగాహన లేకున్న చదువు పట్లగల అభిమానంతో మట్టి పిసకాల్సిన చేతులకు పలకా బలపం పట్టించి. నా సర్వతో ముఖాభివృద్ధిని ఆశించిన అ మ్మ శ్రీమతి నవమ్మ, నాన్న శ్రీ.వెంకటేశ్వర్లు గారికి ముందుగా నా హృదయ పూర్వక వందనాలు.

ఈ పరిశోధన చేయడానికి నాకు జూనియర్ / సీనియర్ రీసర్చ్ ఫెలోషిప్ అందించిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (U.G.C.) న్యూఢిల్లీ వారికి నా కృతజ్ఞతలు.

ప్రకాశం జిల్లాలో తెలుగు భాషా సాహిత్యాల వికాసం అన్న అంశంపై పరిశోధన చేయటానికి అవకాశం ఇచ్చిన తెలుగు శాఖకు కృతజ్ఞతలు.

నాకు ఈ పరిశోధనాంశాన్ని సూచించి, ఈ సిద్ధాంత వ్యాసం రాయటంలో నిత్యం నన్ను ప్రోత్సహించి, నాకు పర్యవేక్షకులుగా ఉన్న సౌమ్యులు , ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రవ్వా శ్రీహరి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

ఎల్లప్పుడు విద్యార్థుల క్షేమం కోరే ఆచార్య కె.కె. రంగనాథాచార్యులూ, విశ్రాంత ఆచార్యులు జి.వి.సుబ్రహ్మణ్యం , ఆనందారామం గార్లకు నా కృతజ్ఞతలు.

మందహాసంతో ఆదరించి, వెన్ను తట్టి బాధ్యతను గుర్తుచేసి, ప్రోత్సహించే ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య గారికి డా// పి.రామనరసిమం గారికి , డా// ఎన్. ఎస్.రాజు గారికి నన్ను తమ్మునిగా భావించి ఆదరించే డా// శరత్ జోత్స్నా రాణి, డా// అరుణ కుమారి, డా// పి.రాములు గార్లకు కృతజ్ఞతలు.

ఈ పరిశోధన పూర్తి చేయటానికి మరి కొంత కాలాన్ని పొడిగింపు ఇచ్చిన హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం వారికి కృతజ్ఞతలు.

ఈ పరిశోధనకు సంబంధించి విశేషంగా సహాయపడి, సలహాలిచ్చిన కవి రాధాకృష్ణ మూర్తి, గొల్లపూడి ప్రకాశ రావు గార్లకు, వేటపాలెంలోని సారస్వత నికేతనం గ్రంథాలయ సిబ్బందికి, ఆకరాల సేకరణ సమయంలో నన్ను ఎంతో ఆదరించి వారి వారి గ్రంథాలను ఇచ్చిన మా జిల్లా రచయితలకు నా ప్రత్యేక కుసుమాంజలి.

నేను ఈ విశ్వవిద్యాలయంలో అడుగు పెట్టటానికి ప్రధాన కారకుడు అయిన పి.కోటేశ్వర రావు, నేను విశ్వవిద్యాలయానికి వచ్చిన నాటి నుండి అన్ని విధాల సహాయ సహకారాలందించిన ఆత్మీయులు డా//వై . విజయానంద రాజు, ఆండ్రూస్, సుధాకర్, జయరాజు, సురేష్, కిషోర్, సుకుమార్, గిరి, ఎన్.రవి, నూక రాజు, ప్రకాశ్, జయచంద్ర , అజంతా మొదలైన మిత్రులకు, తమ్ముళ్ళు, రవీంద్ర బాబు, బాబురావులకు నాకృతజ్ఞతలు. ఈ లోకాన్ని వదిలి మమ్మల్నందరినీ విషాదంలో ముంచిన యోహాన్, సుందర రాజు, రాజారావు, కుమ్మరి రాజు, మల్లి నారాయణ రెడ్డి అన్నలకు నా జోహార్లు.

నా ప్రగతిని ఆశించే చిన్న అక్క, తీరుపాలు బావలకు, సలగల దేవదానం , పి.రమేష్ అన్నలకు నా ఆత్మీయతలకు, తన విలువైన కాలాన్ని

వినియోగించి ఈ పరిశోధన కాలంలో నన్ను ప్రోత్సహించిన డా॥ సీ కమలకు నా కృతజ్ఞతలు.

తాత నాగయ్య, నానమ్మ చిన్నమ్మ ,అమ్మమ్మ యానాదమ్మ ,మేనమామ సాల్మన్ , సీతమ్మ , సాలు , ప్రసాద్, పోలమ్మ, సుబ్బమ్మ,చెంచయ్య ,సుబ్బారావు, శ్రీను , సుబ్బారావు మామ, అత్తమ్మ కస్తూరి, శ్యామల , చందు , అల్లుడు అశోక్ , ప్రేమ , రాణి , యేసుదయ, దాసు, సింగయ్య , లుధియ ఇంకా నా బందు మిత్రులకు కృతజ్ఞతలు.

అమ్మా నాన్నల అనురాగాన్ని మొత్తంగా వదిలి వెళ్లిపోయిన తమ్ముడు సమాయేలు కి నాకన్నీటి నీరజనాలు

ఈ పరిశోధన శుద్ధ ప్రతిలో సహకరించిన తమ్ముడు 'దార్ల' కు అభినందనలు, కంప్యూటర్ పనిలో అహర్నిశలు శ్రమించిన కుంచవరం వేణుగోపాల్ అయ్యర్, డోకూరు జనార్దన్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు.

ఈ పరిశోధనలో వెన్ను తట్టి ప్రోత్సహించిన శ్రీమతి దేవకి దేవి, మిత్రులు కనక రత్నం , కుమారి మంజుశ్రీ లకు కృతజ్ఞతలు.

ఈ పరిశోధనకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను , హార్దిక, ఆర్థిక సహాయసహకారాలు అందించిన వారందరికి కృతజ్ఞతలు.

ముందుమాట

నేను నా ఏం.ఫిల్ పరిశోధనాంశం దేవులపల్లి రామనుజరావు గారి జీవితం - రచనలు. ఈ పరిశోధన చేసేపుడు వివిధ సాహిత్య చరిత్రలను పరిశీలించడం జరిగింది.ఆరుద్ర మరికొందరు సాహిత్య చరిత్రలు రాసినప్పటికి సాహిత్య చరిత్ర అంతా సమగ్రంగా వచ్చిందని భావించలేము. జానపద భాషా అంశాల్లో ఒక్కో జిల్లాని,మండలాన్ని ప్రాంతాలని గ్రహించి ప్రత్యేక పరిశీలనలు చేస్తున్నపుడు, సాహిత్యం చరిత్ర సంస్కృతులకు సంబంధించి పరిశోధన చేస్తే బాగుంటుంది అనే ఉద్దేశంతోనూ, అది సాహిత్య చరిత్ర నిర్మాణానికి మరింత దోహద పడుతుందనే ఉద్దేశంతో "ప్రకాశం జిల్లాలో తెలుగు భాషా సాహిత్యాల వికాసం"అనే అంశంతో పరిశోధన కొన సాగించాలని ప్రయత్నించాను.

పరిశోధన ప్రారంభించిన తరువాత , సిజానికి ఒక్కో సాహిత్య ప్రక్రియపైన ప్రత్యేక పరిశీలన చేయవలసినంత అవకాశం ఉందని అనుభవ పూర్వకంగా తెలిసింది. ఏది ఏమైనా నేను చేసిన ఈ పరిశోధన అంశాన్ని కింది అధ్యాయాలుగా స్థూలంగా విభజించాను.

మొదటి అధ్యాయం ప్రకాశం జిల్లా ప్రాచీన చరిత్రలో జిల్లా పుట్టుక భౌగోళిక వివరాలు. సాంస్కృతిక అంశాలు, పాలనా వ్యవస్థ వాటి ప్రభావాలు సాహిత్య భాషా పుట్టుకను, పరిణామాన్ని వివరించాను. చారిత్రకంగా ప్రాచీన సాహిత్యంలో పాకనాడుగా ప్రసిద్ధిగాంచిన స్థలం ఈజిల్లాకి చెందిందని నోదాహరణంగా వివరించడం జరిగింది

రెండవ అధ్యయం ప్రాచీన సాహిత్యం నన్నెచోడుడితో ప్రారంభమైన ప్రక్రియా వైవిధ్యం ఈ జిల్లాలో మిగతా కవులపై ప్రభావం చూపించింది. ఇది ప్రధాన సాహిత్య చరిత్రలో ప్రముఖ స్థానాన్ని పొందిన వైనాన్ని వివరించాను. స్థలమాహాత్మ్యాలకు సంబంధించినవీ , ధార్మిక నీతి విషయాలకు చెందిన కావ్యాలు ఇక్కడ వెలువడ్డాయని , నన్నెచోడుడు , ఎఱ్ఱన , శ్రీనాథుడు , వేమన, పెద్దన రచనలను అనుసరించి వారి కాలాలని, స్థలాలని కావ్య పుట్టుకలకు ఈ ప్రాంతం ఎలా దోహదపడిందో గమనించాను.కందుకూరి రుద్రకవి ,అద్దంకి గంగాధరుడు ,పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు, రావిపాటి తిప్పన మొదలైన ప్రాచీన కవులకు ఈ ప్రాంతంతో గల సంబంధాన్ని వారికావ్యాలలోని విషయాలను వివరించాను.

మూడవ అధ్యాయంగా పరిశీలించిన ఆధునిక సాహిత్యంలో ప్రపంచ, దేశ,రాష్ట్ర, జిల్లాల వ్యాప్తంగా వచ్చిన ఉద్యమాల వాదల ప్రభావం జాతీయోద్యమ కాలంలో కనిపించిన చైత న్యం సమకాలీన స్థానిక కుల,మత వైరుధ్యాలు మొదలైన వాటిని ప్రతిఫలిస్తూ భావ, అభ్యుదయ దిగంబర విప్లవ, దళిత కవిత్వాలు వెలువడిన సాహిత్యాన్ని సామాజిక ఆర్థిక, చారిత్రక నేపధ్యంతో పరిశీలించాను.

శతక ప్రక్రియ నాలుగవ అధ్యాయంగా అధ్యయనం చేసాను. మూర్త, అమూర్త వస్తువులను గ్రహించి వివిధ కాలాలల్లో వచ్చిన శతకాలను పింగడించడానికి ప్రయత్నించాను. వృత్త, జాతి ,ఉపజాతుల్లో పద్యాన్ని ఎలా శతకానికి వినియోగించుకోవాలో నిరూపించేవిధంగా ఇవి ఉన్నాయని గమనించాను. నీతి, అధిక్షేప, మత పరమైన శతకాలు ఇక్కడ ఎక్కువగా కనిపిస్తున్నాయి అని వివరించాను.

ఐదు, ఆరు అధ్యాయాలు నాటకం,నాటికలు. ఈ ప్రాంతంలో వెలువడిన పౌరాణిక , చారిత్రక , సాంఘిక నాటకాలని , నాటికలను పరిశీలించినపుడు సుకాలాన సామాజిక, రాజకీయాలు, ఆర్థిక : మత్స్యకారుల జీవితాలు, వివిధ ఉద్యమాలు నాటకరంగంలో ఎక్కువ ప్రదర్శనలు ప్రత్యేకంగా ఈ విషయాన్ని పివరించాను. నాటక సమాజాలు ప్రదర్శించడమే కాకుండా శ్రవ్య నాటకాలుగా పినియోగపడేపిధంగా ప్రచురణ పొందడం జరిగిందనీ , పివిధ పోటీలలో ఈ ప్రాంత నాటక కర్తలు బహుమతులు సాధించగలిగి నైపుణ్యం ప్రదర్శించారని నోదాహరణంగా చారిత్రక ఆధారాలతో పివరించాను. నాటకంలో పాత్ర ధారులుగా రచయితలుగా , ప్రయోక్తలుగా నాటక పరిశోధకులుగా ప్రసిద్ధులైన వారు ఈప్రాంతంలో ఉన్నారని వారి గురించి పివరించాను.

వీరి కృషి నాటక సాహిత్యంలో, నాటక రంగంలో పిలువైందిగా నిలిచి పోయిందని గమనించగలిగానను కుంటున్నాను. దేశంలోనే పిన్నాత్న ప్రక్రియగా భావింపబడే నాట్యపిధానం ఇక్కడే పుట్టిందని తెలియజేసాను. సమస్యాత్మక నాటికలు ఈప్రాంతంలో ఎక్కువ వెలువడ్డాయి అనేది పివరించాను.

ఏడవ అధ్యాయంగా హరికథని పరిశీలించాను. హరికథను పినోదం, పిజ్ఞానం కలబోసిన రోజు వారాలు, నెలలు పర్యంతం ఒకేకథని హరిదాసు, మనో రంజకంగా హరికథని చెప్పటం ప్రజలు ఆగరించడం జరిగేదని వాటిని నా పరిశోధనలో పరిశీలించాను. జాతీయోద్యమన్ని అందిపుచ్చుకున్న రచయితలున్నారని గమనించాను .

ఎనిమిదవ అధ్యాయం గేయంలో త్యాగరాజు, శ్యామశాస్త్రి వంటి ప్రముఖ సంకీర్తనా చార్యులు మొదలు నేటివరకుగల గేయకర్తలను వారి రచనలను నా పరిశోధనలో అనుశీలించాను.

తొమ్మిదవ అధ్యాయం నవల - కథ. ఆధునిక సాహిత్యంలో వెలువడిన ప్రక్రియలో నవలా , కథ ఈ ప్రాంతంలో శక్తి వంతంగా రూపొందాయో వివరించాను.

పదవ అధ్యాయం జీవిత చరిత్ర. ఈ జిల్లా కి ప్రకాశం అనే పేరు రావటానికి కారణం అయిన టంగుటూరు ప్రకాశం పంతులు తన జీవిత చరిత్రని రాసుకున్నారు. అంతే కాకుండా మిగిలిన భాగాన్ని తెన్నేటి విశ్వం పూర్తి చేసారు తద్వారా జీవిత , స్వీయ చరిత్రల సమ్మేళనం నూతనంగా వెలువడిందని నేను గమనించగలిగాను. వారివారి స్వీయ , జీవిత చరిత్రలను ఈ అధ్యాయంలో వివరించాను.

పదకొండవ అధ్యాయం విమర్శలో సాహిత్యానికి న్యాయమూర్తులుగా భావించే విమర్శకుల గురించి, వారి రచనలు గూర్చి ఈ అధ్యాయంలో వివరించాను.

పన్నెండవ అధ్యాయం ఇతరాలు. దీనిలో శాస్త్ర గ్రంధాలు సిద్ధాంతులు, పేరడీ, వంటివాటిని వివిధ ప్రక్రియల సంకలన గ్రంధాలను ఈ విభాగంలో చేర్చి విశ్లేషించాను. ఈ విభాగంలోనే గద్యకావ్యాలను కూడా అధ్యయనం చేసాను.

పదమూడవ అధ్యాయంలో భాషా వికాసాన్ని,భాషకు సంబంధించిన రచయితలు , గ్రంధాలు పరిశీలించినపుడు భద్రిరాజు, బూదరాజులు ఈ ప్రాంతం వారేనని వివరించాను.

చివరి అధ్యాయంలో బాల సాహిత్యం. ఈప్రాంతం నుండి బాల సాహిత్యంలో కథలు,గేయాలు నాటికల వంటి ప్రక్రియలన్నింటిని ఈ అధ్యాయంలో పరిశీలించాను.

అన్ని అధ్యాయలు అయిన తరువాత ముగింపులో పరిశోధన ఫలితాంశాలను సమీక్షించాను.

ఎంత సంక్షిప్తం చేద్దామనుకున్నా సమగ్రతకు భంగం కలగకూడదనే ఉద్దేశంతో అవసరమైన అన్నింటికి ఉదాహరణలు ఇస్తూనే ఆయా రచయితల, రచయిత్రుల వివరాలను,రచనా వివరాలను పేర్కొంటూ జిల్లా సాహితీ భాషా పరిణామ వికాసాలని శోధించి ఈ రూపంలోకి తీసుకొచ్చాను. నాఈ పరిశోధనలో అన్ని ప్రక్రియలని గ్రహించడంవల్లా గ్రంధం పరిణామం పెరగ తప్పలేదు. అయినప్పటికిని జిల్లాలో గల కవుల, రచయితల, రచనల వివరాలను గ్రహించి , నాకు లభ్యమైనంత వరకు అనుబంధ గ్రంధంగా జత చేస్తున్నాను.

ఒక జిల్లాలో గల సాహిత్యాన్ని అంతటిని పరిశోధనకు స్వీకరించటం, వల్ల ఆపేర్లను పేర్కొంటేనే పెద్ద గ్రంధం అయ్యేటంతటిదని నాపరిశోధనాంశం ద్వార అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను .కనుక ప్రధానంగా లిఖిత సాహిత్యాన్ని ఆధారం చేసుకున్నప్పటికి పరిశోధనకు అత్యంత అవసరమని భావించి లభించిన కొన్ని ముద్రిత గ్రంధాలను కూడ పరిశీలించాను. అందరివి అన్ని రచనలను పరిశోధనాంశంలో గ్రహించలేకపోయానేమోననీ భావిస్తున్నాను. నాపరిధిని , లక్ష్యాన్ని మీముందుంచే ఈ నా ప్రయత్నమే ఈ పరిశోధనా గ్రంధం.

మొదటి అధ్యాయం

ప్రకాశం జిల్లా ప్రాచీన చరిత్ర

ప్రకాశం జిల్లా ప్రాచీన చరిత్ర

స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన భాషా సంయుక్త రాష్ట్రంలో ఆంధ్ర ప్రదేశ్ మొదటిది. రాష్ట్రం ఏర్పడిన తరవాత వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన జిల్లాల్లో మొదటిది ప్రకాశం జిల్లా, కోస్తాలోని తొమ్మిది జిల్లాల్లో పెద్దది.

గుంటూరు జిల్లాలోని చీరాల, ఒంగోలు తాలూకాలు, నరసారావుపేట తాలుకాలోని అద్దంకి పరిసర గ్రామాలు, నెల్లూరు జిల్లాలోని కందుకూరు, కనిగిరి, వొదిలి తాలూకాలు, కర్నూలు జిల్లాలోని గిద్దలూరు మార్కాపురం తాలుకాలు, వీని అన్నింటికి ఒంగోలు ప్రధాన కేంద్రంగా 1970 ఫిబ్రవరి 2వ తారీఖున ఒంగోలు జిల్లా ఏర్పడింది. దీని కోసం స్థానిక నాయకులు, యువకుల కృషి, నాటి ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సహకారం ఎంతోవుంది. ఒంగోలు పట్టణం ప్రధాన కేంద్రం కావడం వల్ల ఒంగోలు జిల్లా అని తొలి రోజుల్లో పిలిచారు. కాని ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి ఈ జిల్లాకు చెందిన వారవడం వల్ల వారి జ్ఞాపకార్థం దీనికి 1972 మే 2 నుండి ప్రకాశం జిల్లా అన్న పేరు స్థిరీ కరించారు.(1)

జిల్లాకు తూర్పున బంగాళాఖాతం, పడమర నల్లమల అడవులు, కర్నూలు జిల్లా, ఉత్తరాన గుంటూరు, మహబూబునగర్ జిల్లాలు, దక్షిణాన నెల్లూరు, , కడప జిల్లాలు సరిహద్దులు. రాష్ట్ర వైశాల్యంలో 6.36 శాతాన్ని ఆక్రమించి మూడో స్థానంలో నిలిచింది.(2)

జనభా లెక్కల ప్రకారం ఈ జిల్లా జనభా 27,53,000. 83% పైగా ప్రజలు గ్రామాల్లో జీవిస్తున్నారు. ఈ జిల్లాని ఒంగోలు, కందుకూరు, మార్కాపురం రెవెన్యూ డివిజనులుగా విభజించారు, జిల్లాల్లోని 56 మండలాలు, 1093 గ్రామాలు ఉన్నాయి. ఒంగోలు, చీరాల, కందుకూరు, మార్కాపురం అనేవి నాలుగు పురపాలక సంఘాలు.(3)

---

1. ఆర్. బాబిన, ప్రకాశం జిల్లా సర్వస్వం. పు: 1
2. అదే. పు: 3
3. మత్తెన, సుబ్బారావు. ప్రకాశం జిల్లా సమాచారదర్శిని. పు: 17.

సాంస్కృతికంగా, భాషాపరంగా చూసినా జిల్లాకు గల ఎల్లలను బట్టి కోస్తా , రాయలసీమ, తెలంగాణా సంస్కృతుల కలయిక కనిపిస్తుంది. చీరాల, ఒంగోలు నుండి దర్శి వరకు కోస్తా సంస్కృతిని , గిద్దలూరు, మార్కాపురం, కనిగిరిలు రాయలసీమ సంస్కృతిని, దోర్నాల, పుల్లల చెఱువు ప్రాంతాల్లో తెలంగాణా సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. ఈ విధంగా రాష్ట్రంలోని మూడు భౌగోళిక విభాగాలకు , భాషా సంస్కృతికి త్రివేణీ సంగమం ప్రకాశం జిల్లా.

జిల్లా ఆర్థికవ్యవస్థ ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉంది. అధిక భాగం ఎర్ర, నల్లరేగడి భూములు, కొద్దిగా ఇసుక నేలలు ఉన్నాయి. ఇక్కడ ముఖ్య పంట వరి, జొన్న, సజ్జ, పంటలు కూడా పండిస్తారు. ప్రత్తి, పొగాకు, వేరుశనగ మొదలైన వ్యాపార పంటలు, జీడి, సపోట, బత్తాయి వంటి పండ్ల తోటలు ఉన్నాయి. పొగాకు ఉత్పత్తిలో ఈ జిల్లదే అగ్రస్థానం. విదేశాలకు ఎగుమతి చేసే వర్జీనియా రకం పొగాకు కందుకూరు డివిజనులో పండుతుంది.[1]

ఇక్కడి భూములకు నాగార్జునసాగర్ కుడికాలువ, ప్రకాశం బ్యారేజీల నుండి సాగునీరు లభిస్తుంది. వెలిగొండ ప్రాజెక్టు, శ్రీశైలం రిజర్వాయర్ల నుండి నీరు అందే అవకాశం ఉంది.

గుండ్లకమ్మ నది, ముసినది, పాలేరు, మున్నేరులు, నల్లవాగు, తమ్మిలేరు, ఉప్పుటేరులు మొదలైన చిన్న, పెద్ద వాగుల వలన నీటి సౌకర్యం లభిస్తుంది. ఉప్పుటేరు తీరంలోని చినగంజాం, ఉప్పుగుండూరు, మొదలైన గ్రామాల్లో ఉప్పు తయారు చేస్తారు . వీనిలో 'గుళ్ళకమ్మ'కు చారిత్రక ప్రసిద్ధి ఉంది. దీనికి కుంతి, కుండి, కుండిజ, కుండిప్రభ, బ్రహ్మకుండి అనే పేర్లు ఊన్నాయి. పల్లవ, చాళుక్యులకు, తొలినాటి రెడ్డి, అరవీటి వంశాలకు ఈ నది సరిహద్దుగానిలిచింది.[2] దీనిపై విజయనగరరాజు అయిన అచ్యుతదేవరాయులు భార్య వరదరాజయమ్మ కంభం చెరువు నిర్మాణం చేసి వందలాది ఎకరాలకు నీటి సౌకర్యం కలిగించారు. దీని నిర్మాణంలో పెదకంబడు, చినకంబడు అనే అనాధ

1. మ, సు. ప్ర. జి. సేద్యం, పు: 163, 164

2. కుందూరి, ఈశ్వరదత్తు - ప్రాచీన చారిత్రక భూగోళం. పు: 124, 127

సోదరులు తమ ప్రాణత్యాగం చేశారు కాబట్టి దీని సమీప గ్రామాల్ని చినకంభం , పెదకంభం అనే పేర్లతో పిలుస్తున్నారు. ఇక్కడ పందొమ్మిది శాసనాలు లంభించాయి.(1)

ఇక్కడి ప్రజల ప్రధాన జీవనాధారం వ్యవసాయం. దీనితోపాటు మార్కాపురంలో పలకల పరిశ్రమ, చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమ, పాల పరిశ్రమ, వేటపాలెం పరిసర ప్రాంతాల్లో చేనేత పరిశ్రమ, తీరప్రాంతంలోని రొయ్యల పరిశ్రమ, ఉప్పు తయారీ మొదలైన వానిపై ప్రజలు జీవనం సాగిస్తున్నారు.

దేశంలోని ప్రాచీన పరిశ్రమ చేనేత. కాకతీయుల కాలంలో విదేశీవ్యాపారం ఇక్కడి మోటుపల్లి రేవు నుండి జరిగేది. కాబట్టి ఇక్కడి "రవుల్లలు" విదేశాలకు ఎగుమతి అయ్యాయి. నేటికి నేత బట్టల వ్యాపారం ఈ ప్రాంతంలో విస్తృతంగా ఉంది.(2)

స్వాతంత్ర్యోద్యమంలో గాంధీ స్వదేశీ పిలుపుకి మద్దతుగ ఇక్కడి ప్రజలు ఖద్దరు బట్టలు నేసి బ్రిటిష్ వారిని ఎదిరించారు.(3)

దేశానికి, రాష్ట్రానికి కీర్తిని ఆర్జించిన 'ముర్రా జాతి' పశువులకి 'ఒంగోలు' నిలయం. 'పాల విప్లవం' లోను ఈ జిల్లా ముందంజలో ఉంది. వేటపాలెంలో అగరుబత్తి, బీడీ పరిశ్రమలు ఉన్నాయి.

జిల్ల ఏర్పడక పూర్వం ఒంగోలు, చీరాల, కందుకూరు, మార్కాపురం వంటి పట్టణాలలో కళాశాలలున్నాయి. 1952 లోనే ఒంగోలులో చివుకుల శ్రీరామ శర్మ కాలేజి, 1956 లో చీరాలలో ఊటుకూరి రామయ్య శ్రేష్టి, యార్లగడ్డ రంగనాయకుల కళాశాలలు వెలిశాయి. 1994 నాటికి 2607 ప్రాథమిక పాఠశాలలు, 223 ప్రాథమికోన్నత, 300 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. 82 జూనియర్ కళాశాలలు, 25 డిగ్రీ కళాశాలలు, ఇంకా అనేక ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి.

---

1. కవి, రాధా కృష్ణమూర్తి. ప్రకాశం జిల్లా ప్రాచీనాధునిక కవులు. పు: 10-18.

2. మ, సు. ప్ర. జ. స.ద., పు: 207

3. తదే. పు: 209

నేటి ప్రకాశం జిల్లా ప్రాంతం పూర్వపు పాకనాడు, కమ్మనాడు, పూగీనాడుల్లో భాగంగా ఉంది.[1] వీసిలోని 'పాకనాటిని' తొలిసారి నన్నెచోడుడు, తన 'కుమార సంభవము' లో పేర్కొన్నాడు.[2] కవిత్రయం లో ఒకరైన 'ఎఱ్ఱాప్రెగ్గడ ' పాకనాటి వాడినని చెప్పుకున్నాడు.[3] పాకనాటింటి వాడవు అని బెండపూడి అన్నయ్య శ్రీనాధుడిని ప్రశంసించాడు.[4] ఈ మహాకవులు ఈ ప్రాంతం లో జన్మించారు.

భాషాశాస్త్రంలో 'పాకనాడు' పదానికి జనపదం లేదా 'స్థావరం' అని అర్థాలు కనిపిస్తున్నాయి. ద్రావిడ భాషల్లో ప్రధానమైన తమిళం, కన్నడం, మళయాళం భాషలలో గల సమాన పదాల్ని పోల్చిచూస్తే దాని మూలరూపం అర్థం అవగతమవుతుంది.

తమిళం : పాక్కం, గ్రామం, సముద్రతీరగ్రామం
Pakkam, sea side village, town

మళయాళం : పాక్కనార్ pakkanar = famous low cost sage

కన్నడం : pakanadu : jogi, a kind of sUdra beggers

తెలుగు : పాక, గుడిసె, గ్రామం చివర చేరేది
paka: hut, hovel(k) - paka (village name suffix)
paka-nadu one of the telugu districts under the Reddy Kings[5]

శాసనభాషలో 'పాక' సహిత స్థల నామాలు 10వ శతాబ్దం నుండి కనిపిస్తున్నాయని సహేతుకంగా కేతు విశ్వనాథరెడ్డి నిరూపించారు. ఉదాహరణకు రుద్రపాక, ఆరుంబాక, నెల్లిబాక, మూలబాక మొదలైనవి.[6]

(A burrow emeneu : A Dravidian Etymological Dictionary, 1984, p.360,361 wn 4047, 4048)

పైన పెర్కొన్నదాన్ని బట్టి పాకనాడు తెలుగు దేశాన్ని పాలించిన రెడ్డి రాజుల పాలనలోని రాజ్యవిభాగం, సముద్రతీర ప్రాంతమని తెలుస్తుంది. దీని

---

1. క. రా. కృ. మూ., ప్ర. జి. ప్రా. క., పు: 3
2. ఆరుద్ర, సమగ్ర ఆంధ్ర సాహిత్యం. సంపుటి(ii), పు: 198
3. క, రా. కృ. మూ., ప్ర. జి. ప్రా. క., పు: 106
4. పూర్వోక్తం. సంపుటి(iii). పు: 317
5. ఉదే. పు: 496.

విస్తీర్ణం తూర్పున సముద్ర తీరం, ఉత్తరాన కందుకూరు, దక్షిణాన నెల్లూరు, వెంకటగిరి తాలుకాలు, పశ్చిమాన ఉదయగిరి వీసి మధ్య భాగాన్ని పాకనాడు అంటారని కుందూరి ఈశ్వరీ దత్తు శాసనాల అధారం గా స్థిరీకరించారు.[1] ఆరుద్ర శ్రీశైలం నుండీ తూర్పుసముద్రం దాకా విస్తరించిన సీమకు పాకనాడు అని పిలిచేవారని అన్నారు.[2]

గుండ్లకమ్మ నదికి ఇరువైపుల ఉన్న ప్రాంతాన్ని మొట్టవాడ అనేపేరు. ఇది పాకనాటి లోని మార్కాపురం తాలూకాలోగల భాగం.[3] ఈ పాకనాడుని గూర్చి నెల్లూరు శాసన సంపుటంలో పాక్కెనాడులోని 'పాక్కె' పూగ శబ్ద భవమని, శ్రీశైలపూర్వపాదం నుండి గుండ్లకమ్మ కు ఇరువైపుల చేరి తూర్పు సముద్రం వరకు వ్యాపించిందని శ్రీ రామయ్య పంతులు భావించారు.[4]

ప్రాచీన రాజ్య విభాగాల్లో 'కమ్మనాడు' బాగా ప్రసిద్ధి కమ్మ అన్న పదం పుట్టుక గూర్చి కేతువిశ్వనాధ రెడ్డి 'కులసూచి' అని అన్నారు. ఇది ఒక కులం అన్న విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

వీల్చిచూడగా కమ్మనాడు శ్రీశైలానికి తూర్పు భాగంలో నరసరావుపేట తాలుకా, వెలనాడుకి దక్షిణ ప్రాంతం లోని బాపట్ల తాలుకా, పాకనాటి ఉత్తరంలోని ఒంగోలు తాలుకాలోని కొంతభాగం, పడమట గుండ్లకమ్మ నది, కర్నూలు మండలం లోని గిద్దలూరు, కంభం, మార్కాపురం భాగాలు గల భూభాగాన్ని కమ్మనాడు అంటారని ఈశ్వరదత్తుగారు నిర్దిష్టంగా చెప్పారు.[5]

ఇది కర్మ శబ్దభవనమని, కమ్మ(న) శబ్దంలో సంబంధం కలది కావచ్చు అని, బూదరాజు రాధాకృష్ణ 'ప్రాచీన శాసనాలు' అన్న గ్రంధంలో వీల్చిచూపారు.

ప్రాకృతం - కమ్మ , తమిళం : కమ్మవార్, కన్నడం: కమ్మె, తెలుగు: కమ్మరి, కమతవాడు కమ్మటీడు, కమతము(D.B. I.A. 796, 799)

---

1. కు,ఈ.ద. ప్రా.బా.భూ., పు: 204, 208.
2. ఆ, స. ఉం. సా., సంపుటి (iii), పు: 317
3. పూర్వోక్తం., పు: 272.
4. క, రా.కృ.మూ., ప్ర.జ.పా.క., పు: 3.
5. నాయని.సుబ్బారావు. మాత్ర గీతాలు. వీరోక., పు: 11

D.E.D. లోని 1246 సంఖ్యలో కమ్మ పదాన్ని ద్రావిడ భాషల్లో ఏ విధంగా ఉపయోగిస్తున్నారో చూయించారు .

Ta (తమిళం)	kammal : ear ring worn by women in ear lobe
Ma (మళయాళం)	kammal : ear ring women's ear ornament (tiyya)
Te (తెలుగు)	kammal : a kind of large drope ear ring worn by women kommai : nose ring
Kol (కోలామి)	kamma : woman's ear stood అంటూ చెవికమ్మనే 'కమ్మ' గా పేర్కొన్నారు.

సాహిత్యపరంగా చూసినా లేదా పేర్లని బట్టి చూసినా కేవలం 'కమ్మ' కులం వారు ఉన్నారు కాబట్టి ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చిందనడంలో ఔచిత్యం కానరాదు. 'కమ్మ' కు నది అని ఇంకో అర్థం కనిపిస్తుంది. ఉదాహరణకు 'గుండ్లకమ్మ' లోని కమ్మ పదం,అలాగే పినుకొండ వల్ల భామాత్యుని 'క్రీడాభిరామం' లో శ్రీకాకుళపు తిరునాళ్ళ ఉత్సవాలలో "బెరసి వెన్నెల కాయగ బేరకమ్మ | పులిన తలముల నాయాయి కొలములెఱిగి" అన్న తేటగీతి పద్యంలో కృష్ణా నదిని పేరకమ్మ' అంటే పెద్దకమ్మ = పెద్దనది అన్న అర్థం లో ప్రయోగించారు. దీని ఆధారంగా చిన్ననది అయిన 'గుండ్లకమ్మ' కు పేరకమ్మ' కు మధ్యగల భూమిని కమ్మనాడు అంటారని చెప్పవచ్చు.[1]

ఈ కమ్మనాడులో చీరాల, బాపట్ల, నర్సరావుపేట, పినుకొండ, వొదిలి, దర్శి, అద్దంకి, ఒంగోలు, మొదలైన ప్రాంతాలు ఉన్నాయి. వీనిలో ఎక్కువభాగం ప్రకాశం జిల్లా పట్టణాలే. ఈ కమ్మనాడులో అద్దంకి, అ మ్మనబ్రోలు , వొదిలి, పంగులూరు, నాదెండ్ల మొదలైన సీమలున్నాయి. ఈ

---

1. పినుకొండ వల్ల భామాత్యుని క్రీడాభిరామం., పు: 48
. నా. కృ. భారతి, 1957 'తెలుగు ఊర్ల పేర్లు' (వ్యా)., పు: 13-53.

కమ్మనాడుని కమ్మ దేశం, కమ్మ రాష్ట్రం, కమ్మ విషయం, కమ్మ క్షితి, కమ్మ మండలం, మొదలైన పేర్లతో ప్రాచీనకాలంలో పిలిచేవారు.[1]

ఇది అత్యంత ప్రాచీననాడు. ప్రాచీన ప్రాకృత, సంస్కృత, ఆంధ్ర శాసనాలలో ప్రస్తావించ బడింది.[2] కన్నడ రత్న త్రయంలో ఒకరైన 'పొన్నడు' తన 'శాంతి పురాణం'లో కమ్మనాటిలోని 'పుంగనూరు' లో జన్మించినట్లు చెప్పుకున్నాడు.[3]

కమ్మనాటిని పేర్కొన్న ప్రథమాంధ్రకవి పావులూరి మల్లన.

"కం।। ఇలకమ్మనాటిలోపల/ పిలసిల్లిని "పావులూరి" విభాడనుసూత్ర
కవితావస్తంబద్విజ/" కుల తిలకుడ విమత గార్గ్యగోత్రోద్భవుడన్" ఈయన పేర్కొన్న "పావులూరు' గ్రామం 'ఇంకొల్లు' కు సమీపంలో ఉంది.[4]

పై చెప్పిన దానిని బట్టి నాటి ప్రకాశం జిల్లాలోని భూభాగాన్ని పూర్వం పూంగీనాడని, పాకనాడని, కమ్మనాడని ఆయా రాజుల కాలంలో పిలుస్తూ వచ్చారని చెప్పవచ్చు.

రాజులు రాజ్యాలు మారేకొద్ది ఎల్లలు మారాయి. నాడుల యొక్క ఎల్లలు మారాయి. నాడు ఇక్కడి అద్దంకి, కందుకూరు, ఒంగోలు, కొణిదెన, సాతానికోట, మోటుపల్లి, ఆరెవీడు మొదలైన పట్టణాలు, గ్రామాలు చారిత్రక ప్రసిద్ధి వహించాయి.

అద్దంకి, కందుకూరు, రెడ్డి రాజ్య విస్తరణకు, కొణిదెన తెలుగు చోడులకి, ఆరెవీడు, విజయనగర ఆరవీటి వంశానికి ఆధారమైనాయి.

ప్రకాశం జిల్లాని పాలించిన ప్రాచీన రాజవంశాలు

శాతవాహనులు ప్రథమాంధ్ర రాజులు. వీరు క్రీ.పూ.230 నుండి క్రీ.శ. 227 వరకు పాలించారు.[5]

1. ఆర్, బా.ప్ర.జ. , పు: 67, 69, 70
2. కుం.ఈ.ద.ప్రా.బా.భూ. , పు: 63
3. ఆదే. పు: 67
4. పూర్వోక్తం. పు: 68
5. బి, ఎస్.ఎన్. వేమమంతారావు. ఆంధ్రుల చరిత్ర. పు: 49

వీరి తరువాత విజయపురిని రాజధానిగా చేసుకుని శ్రీశాంతములుడు విజృంభించి గుంటూరు, ప్రకాశం, కర్నూలు, నల్లగొండ, తూర్పుగోదావరి జిల్లలలో గల భూభాగాన్ని ఆక్రమించి ఇక్ష్వాకు వంశాన్ని స్థాపించాడని నాగార్జునకొండ శాసనాల వలన తెలుస్తుంది. వీరి పాలనలో ఇక్కడ బౌద్ధమతం వ్యాప్తిచెందింది.

క్రీ.శ. 300 ప్రాంతంలో ఇక్ష్వాకుల రాజ్యంలోని కృష్ణా నదికి దక్షిణ ప్రాంతం పల్లవుల స్వాధీనమయింది. అంటే నెల్లూరు, గుంటూరు ల తో పాటు ప్రకాశం జిల్ల పల్లవుల రాజ్యంలో భూభాగమైందని చెప్పవచ్చు.(1)

కృష్ణానదికి దక్షిణ భాగాల్ని ఆనందగోత్రజులు పాలించారు. వీరి రాజ్యంలో కర్మరాష్ట్రం భాగం. వీరి రాజధాని కందారపురం. ఇది గుంటూరు సమీపంలో ఉంది. వీరు 'త్రికూట పర్వతాధిపుల'మని చెప్పుకున్నారు.(2) దీన్ని కోటప్పకొండగా చరిత్రకారులు గుర్తించారు. ఈ కోటప్పకొండ చిలకలూరిపేట సమీపంలో ఉంది. కాబట్టి వీరిపాలనలో ప్రకాశం జిల్లా ప్రాంతం ఉందని చెప్పవచ్చు.

శాతవాహనుల తరువాత 'విష్ణుకుండినులు' కొంతకాలం పాలించారు. 'విష్ణుకుండిన' వినుకొండకు 'సంస్కృతీకరణ' అంటారు. ఇది గుంటూరు జిల్లాలో భాగమైనప్పటికి ఈ జిల్లాకు అత్యంత సమీపంలో ఉంది. వీరు 'త్రికూటమలయాధిప' బిరుదు ధరించారు. కోటప్పకొండలో జరిగే తిరునాళ్ళకు ఈ జిల్లాలోని చీరాల, ఇంకొల్లు, పర్చూరు పరిసర గ్రామాల ప్రజలు భక్తితో వెళతారు. వీరిరాజ్యం మార్కాపురం వరకు వ్యాపించిఉంది.(3)

ఈ వంశంలో మాధవవర్మ పరాక్రమవంతుడు. పల్లవ రెండో సింహవర్మ తో యుద్ధం చేశాడు. ఈయన కాలంలో గుండ్లకమ్మ వరకు రాజ్యాధికారం విస్తరించింది.(4)

---

1. ఆం.దే. పు: 89-92.
2. ఆదే. పు: 96,97
3. ఆదే. పు: 104,105
4. ఆదే. పు: 11, 112, 116, 117

బి.ఎస్.శా. శా.సం. (1,2 భాగాలు) పు: 1

కర్మ రాష్ట్రంపై అధికారం కోసం ఆనందగోత్రీకులు, శాలంకాయనులు, విష్ణుకుండినులతో యుద్ధాలు చేశారు. వీరు శాతవాహన సామంతులు. వీరికి చెందిన శాసనాలు పదహారు ఆంధ్రదేశంలో దొరకగా వాటిలో నాలుగు ప్రకాశం జిల్లలో లభించాయి.[1]

సింహవర్మ ఇక్ష్వాకుల సామంతునిగా ఉండి, వారిపై తిరుగుబాటు చేసి, కంచిని రాజధానిగా పాలించాడు. ఆంధ్ర ప్రాంతంలోని భాగాలపై పాలకుడ్డ, రాజధానిగ తమ్ముడు విష్ణుగోపుని రాజప్రతినిధిగా నియమించాడు.[2] నాటినుండి రెండో పులకేసి ఈ భూభాగాన్ని ఆక్రమించే వరకు పల్లవులు గుండ్లకమ్మ పరిసర ప్రాంతాలపై అధికారం చలాయించారు.

పల్లవ మహేంద్రవర్మ కాలంలోని బాదామిలో రెండో పులకేశి (క్రీ.శ.600 - 630) విజృంభించి క్రీ.శ 617లో కర్మ రాష్ట్రాన్ని జయించాడు.[3] ఇక్కడ నుండి చాళుక్యయుగం ప్రారంభమవుతుంది.

చాళుక్య యుగం

ఏడు,పదకొండు శతాబ్దాల నడిమి కాలంలలో ఆంధ్ర దేశంలోని అధిక భాగాన్ని వేంగి రాజధానిగా చేసుకుని చాళుక్యులు పాలించారు. ఈ కాలంలోనే చోళ, చాళుక్యాది వంశాలు సార్వభౌమత్వానికి పోటీపడి ఆంధ్ర దేశాన్ని నెత్తుటి మడుగుగా మార్చాయి. చాళుక్యులు సాంస్కృతికంగా మహోద్యమాన్ని ప్రోత్సహించి ఆంధ్రులకొక వ్యక్తిత్వాన్ని సమకూర్చారు.

తెలుగు భాషని ఆంధ్ర దేశంలో సిల్పి జాతీయ చైతన్యాన్ని కలిగించారు. వీరు వేయించిన శాసనాలు ప్రకాశం జిల్లాలో పలుచోట్ల లభించాయి. రెండవ పులకేశి 'మారుటూరు; శాసనం (క్రీ.శ 616) తో ఈ ప్రాంతం (కర్మ రాష్ట్రం) చాళుక్యుల పాలనలోనికి వెళ్ళింది. మారుటూరు అగ్రహారాన్ని కర్ణాటక బ్రాహ్మణులకు రెండవ పులకేశి దత్తత చేశాడని బి.యస్.యల్.హనుమంతరావు గారు వివరించారు. క్రీ.శ.617 - 624 కాలంలో కుబ్జ విష్ణువర్ధనుడు పాలించాడు.

---

1. బి, ఎస్. ఎల్.హా. ఆం.చ. పు: 116, 118.
2. ఆదే. పు: 119, 121
3. ఆదే. పు: 125

ఇతను స్థానిక ' దుర్జయుల'ను తనకనుకూలంగా మలచుకొని అధికారాన్ని స్థిరపరచుకున్నడు. ఈ విధంగా స్థిరమైన అధికారం కొంతకాలం ఆంధ్ర దేశంలో నెలకొల్పడానికి దుర్జయులు ఇతోధికంగా సహాయపడ్డారు. వారు ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకం, గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలను పాలించారు.[1]

మొదటి చాళుక్య భీముని తామ్రశాసనం పంగులూరు గ్రామంలో లభించింది. ఇది ప్రకాశం జిల్లలోని ఇంకొల్లు - అద్దంకి మార్గమధ్యంలో ఉన్న గ్రామం. మూడవ విష్ణువర్ధనుని తర్వాత అధికారంలోకి వచ్చిన విజయసిద్ధి కారంచేడు గ్రామస్థుడైన బ్రాహ్మణునికి 'స్వర్ణ' గ్రామాన్ని దానంగా ఇచ్చాడు.

ఆ తరువాత మూడవ విజయాదిత్యుడు క్రీ.శ. 848 - 892 మధ్య పాలించాడు. ఇతడిని గుణగ విజయాదిత్యుడు అని అంటారు. ఇతని కాలంలో ఆంధ్ర శౌర్యం దశదిశలా వ్యాపించింది.

తూర్పు చాళుక్యులు - పల్లవులు - బోయలు

కుబ్జ విష్ణువర్ధనుని కుమారుడు జయసింహ వల్లభుడు రాజ్యాధికారానికి వచ్చాడు. ఇతని కాలం నుండే వేంగి చాళుక్యులకు పల్లవులకు మధ్య సంఘర్షణ ప్రారంభమయింది. వీరికి రంగస్థలం నేటి ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మనదీ పరీవాహకప్రాంతం. నదికి ఇరువైపుల ఆధిపత్యం కోసం ఈ రెండు రాజవంశాలు పోరాడాయి. ఈ ఉభయ రాజ్యాల మధ్య కందుకూరు నుండి బోయ విహారదేశం వ్యాపించిఉంది .

గుణగ విజయాదిత్యుడు (క్రీ.శ. 848-891) రాజాధికారంలోకి వచ్చిన వెంటనే పండరంగని నాయకత్వంలోని బోయకొట్టలపై యుద్ధం చేసి పన్నెండు కొట్టాలని స్వాధీనం చేసుకున్నాడు. అనంతరం బెజవాడ వలె 'కందుకూరు' ని పటిష్ఠమైన దుర్గంగా చేసి, ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు నెలకొల్పాడు. ఇతను అద్దంకి లో క్రీ.శ 848లో వేయించిన తొలి తెలుగు పద్య శాసనం.[2] ఇతనికి రాష్ట్రకూట అ మోఘవర్షునికి మధ్య 'స్తంభం' దగ్గర యుద్ధం

---

1. అదే. పు: 144, 145, 157

2. అదే. పు: 147-152.

జరిగింది. ఈ స్తంభం' ప్రకాశం జిల్లాలోని మేటి 'కంభంమెట్టు' కావచ్చని బి.యస్.యల్.హనుమంతరావు భావించారు.

ఈ గుణగవిజయాదిత్యుడే తెలుగు భాషకు ఉన్నత గౌరవం కల్పించాడనీ, కాబట్టే 'నన్నెచోడుడు' మునుమార్గ కవిత లోకం/బున వెలయంగ దేశి కవిత పుట్టించి తెనుం/గును నిలిపి రంధ్రం విషయంబున జన చాళుక్యరాజు మొదలుగ పలువుర్" అని పేర్కొన్నాడని ఆరుద్ర వివరించారు. తెలుగు శాసనస్థంగా నిలదొక్కుకున్నది గుణగ విజయాదిత్యుని కాలంలోనే.(1)

గుణగుని తరువాత మొదటి చాళుక్య భీముడు రాజ్యాధికారం (క్రీ.శ 892) లోకి వచ్చాడు. ఇతను 360 యుద్ధాలు చేసినట్లు తెలుస్తుంది. ఇతను పంగులూరు గ్రామంలో 'భీమలింగేశ్వర' దేవాలయాన్ని నిర్మించాడు.(2) ఇతని తరువాతరాజులు బలహీనులు. రెండో యుద్ధమల్లుని కాలానికి వేంగి రాజ్యాధికారం (క్రీ.శ 930 - 34) కృష్ణానదికి దక్షిణభాగానికి పరిమిత మయింది. అంటే ప్రకాశం, గుంటూరు, జిల్లాలే వారి అధికారంలో ఉన్నాయని తెలుస్తుంది. నాడు వారికి రాజధాని గుంటూరు జిల్లాలోని చేబ్రోలు.(3)

తెలుగు చోడ వంశస్థుడైన జటాచోడభీముని కాలంలో (క్రీ.శ. 973 - 1000) ఆంధ్ర దేశంలోని అధికభాగం వేంగి అధీనంలోకి వచ్చింది. అప్పటికే చోళులకు పశ్చిమ చాళుక్యులకి యుద్ధరంగంగా వేంగిదేశం మారింది. అప్పటినుండి తెలుగుదేశంలో అరాచకం చుట్టుముట్టింది.

రేనాటి చోళశాఖలో ఒక భాగమైన వారు కొణిదెనచోడులు. త్రిభువన మల్లచోడుడు ఈ రాజ్యస్థాపకుడు. ఇతని రాజ్యం కమ్మనాడు, గుండికర్తి, మోటాటి ప్రాంతాల్లో విస్తరించింది.

రెండవ గొంకరాజు మరణానంతరం రెండవ రాజేంద్రచోళుడు (క్రీ.శ.1161-1181) వెలనాటి రాజు అయ్యాడు. ఇతను చోళ చాళుక్యులకు

---

1. ఉ, స. ఉం. చో. సంపు(1) పు: 58
2. ఉర్. బా. ప్ర. జి. స. పు: 45
3. వి. వా. పు: 157

కప్పం కట్టడం నిలిపివేశాడు. ఇతని కాలంలో 'త్రిపురాంతకం' ' కొచ్చెర్లకోట' అనే చోట్ల యుద్ధాలు జరిగాయి. ఇవిరెండు ప్రకాశం జిల్లాలోని అంతర్భాగాలు.

క్రీ.శ.1159లో 'కాలచూరి బిజ్జలుడు ' తన కుమారుని 'సోమేశ్వరు నాయకత్వంలో సైన్యాన్ని పంపాడు. ఈ సైన్యం 'కొచ్చెర్లకోట' దగ్గర వెలనాటి సైన్యాన్ని ఎదిర్చారు. ఈ యుద్ధంలో బిజ్జలుడు ఓడిపోవడంతో శ్రీశైలం, మార్జవాడి ప్రాంతాలు మూడవ రాజేంద్రుని రాజ్యంలో భాగమైనాయి. ఈ సంఘటనలను బట్టి వెలనాటి చోళుల అధికారంలో ఈ ప్రాంతం చాల సంవత్సరాలు ఉందని చెప్పవచ్చు.(1)

రెండో రాజేంద్రుని కాలంలోని చరిత్ర ప్రసిద్ధి వహించిన 'పలనాటి' యుద్ధం (కార్యంపూడి) జరిగింది. నాడు వెలనాటి రాజ్యానికి, కాకతీయ, హోయసాలులు సామంతులుగా ఉండేవారు. వీరంతానలగామునికి సైన్యాన్ని పంపారు. వీరే ఆ యుద్ధంలో జయించారు. బ్రహ్మనాయుడు, మలిదేవుని మంత్రి. ఇతను వెలనాటి రాజప్రతినిధి. ఇతను పంచమల్ని ఆదరించి వీరవైష్ణవమత సిద్ధాంతం బోధించాడు. ఇతను నిర్మించిన చెన్నకేశవ ఆలయాలు 'మార్కాపురం' పరిసరాలలో ఉన్నాయి.

స్థానిక రాజవంశాలు

విశాల సామ్రాజ్యం స్థాపించిన కాయస్థ వంశ రాజుల పాలనలో మార్కాపురం, త్రిపురాంతకం, యెర్రగొండపాలెం, కురిచేడు, దర్శి ప్రాంతాలున్నాయి. కాకతీయ గణపతి దేవుని ఆప్తవర్గంలోని 'గంగయసాహిణి' ఈ వంశం వాడు. ఈయన తనపేర గణపతి దేవుని పేర క్రీ.శ. 1250లో త్రిపురాంతక దేవాలయ అంగరంగ భోగం నిమిత్తం భూమిని దానం చేసాడు.(2) క్రీ శ. 1258-1270 మధ్య జెన్నిగదేవుడు తురిమెళ్లు, త్రిపురాంతకాలలో శాసనాలు వేయించాడు. వీరి సోదరులు త్రిపురాంతకునికి ఆభరణాలు అర్పించారు.(3)

---

1. ఉదే, పు: 543.
2. బి. ఎస్. శాస్త్రి. ఉం. చ. సంపుట. రెం. భా(సం), పు: 161, 162, 177, 181
3. ఉదే. పు: 189, 191

ఈ కాయస్థవంశంలో ప్రసిద్ధుడు, జన్నిగదేవ రెండవ సోదరుడు, గంగయసాహిణిని మేనల్లుడు అయిన అంబదేవుడు (క్రీ.శ 1272-1302). ఈయన సమీప మాండలీకుల్ని జయించి విశాల, స్వాతంత్ర్య కాయస్థ రాజ్యాని స్థాపించాడు. కాకతీయ సామ్రాజ్యంలోని చాలాభూభాగం ఆక్రమించాడు. 'రుద్రాంబ' ఇతనిని అణచడానికి ప్రయత్నించి విఫలమయ్యింది. క్రీ.శ 1290లో త్రిపురాంతకంలో విజయశాసనం వేయించాడు. ఈయన కాయస్థ వంశంలో చివరి వాడు.(1)

అంబదేవుని ప్రధాని ఘొడెరాయగంగదేవుడు. ఈయన ఘొడెరాయ గురుపీఠ స్థాపకుడు. ఆంబదేవుని సామంతునిగా ఉన్న వ్రోలయ వేమారెడ్డి గురువు. ఇతని సహాయ సహకారాలు వ్రోలయకు ఎంతో ఉన్నాయి.(2) వ్రోలయ అంతటివాడు సామంతునిగా ఉన్న ఆంబదేవుని పరాక్రమం ఘనమైంది.

వోరంటి వెన్న సేనాని స్థాపించిన విరియాల ప్రాంతం ఈ ప్రాంతంలో వెలిసింది. ఈ వంశంలోని ఎర్ర నరేంద్రుని భార్య విరియాల కామసాని కందుకూరు లో పూర్తిపద్యశాసనం వేయించింది. పండరంగని అద్దంకి, కందుకూరు శాసనాల నుండే ఇక్కడకవిత్వం వెల్లివిరిసింది.(3)

కాకతీయులకు సామంతులుగా కొందరు దేవగిరి యాదవరాజులు అద్దంకి రాజధాని గా క్రీ.శ. 1150 నుండి క్రీ.శ. 1270 వరకు ఈ ప్రాంతాన్ని ఏలారు. వీరు వేయించిన శాసనాలు ఇక్కడ లభించాయి. ఈ వంశానికి మూల పురుషుడు మొదటి సారంగధరుడు. ఈయన కాకతి రుద్రుని ద్వారా పాలకునిగా నియమించబడ్డాడు.(4) ఈయన కుమారుడు మాధవ దేవుడు. ఈయన మణికేశ్వరంలోని మధుకేశ్వర స్వామికి భూదానం చేసిన శాసనం లభిస్తుంది. ఈయనదే నాగులుప్పలపాడులో ఇంకో శాసనం దొరికింది.

మాధవదేవునికి సింగలదేవుడు, సారంగపాణి, గోపలదేవుడు, కొడుకులు, ఎండ్లూరు, చేజెర్ల, చందలూరులలో సింగలదేవుని శాసనాలు,

---

1. ఉదే, పు: 191-209.
2. ఉదే. పు: 213-214
3. కవిపండి వెంకట రామరాజు, తెలుగు సాహిత్య చరిత్ర. పు: 16-18
4. ఐ.ఎన్. శాస్త్రి. ఉం.వే. సం. (ఇం. హి.) పు.: 242, 248

నాగులుప్పలపాడు, సారంగపాణి వేయించిన శాసనాలు దొరికాయి.[1] కొప్పోలు, ఎండ్లూరు లలో సారంగపాణి చేయించిన శాసనాలు దొరికాయి. సింగదేవుని శాసనాలు ఒంగోలు, ఎండ్లూరులలో లభించాయి. ఈ వంశ రాజులందరు వేయించిన శాసనాలన్నీ ఈ ప్రాంతంలోనివే.

దర్శి రాజధాని గా క్రీ.శ. 1000 -1500 వరకు త్రిపురాంతక పరిసర ప్రాంతాల్ని నాగ వంశీయులు పాలించారు. వీరి వంశ చిహ్నం ఉగ్ర ఫణీంద్రుడు. 'అన్నదేవుడు దర్శిలో ఒక శాసనం వేయించాడు. దీనివలన గొంకరాజు, పోతరాజు, వేముల మలిదేవుడు, నూకరాజు, అన్నదేవుడు గూర్చి తెలుస్తుంది. వీరు వెలనాటి చోడులు, తెలుగుచోడ, కాకతీయ, రెడ్డి రాజులకి సామంతులుగా నేటి ప్రకాశం జిల్లాలో దర్శి భూభాగాన్ని పాలించారని చెప్పవచ్చు.[2] అన్న దేవుని కాలం క్రీ.శ. 1392 -1415. ఈయన రెడ్డి రాజుల సామంతుడు. వారి రాజ్య విస్తరణలో పాల్గొన్నాడు.[3]

నాడు ఒంగోలునుండి దక్షిణ భూభాగం నెల్లూరి నాగవంశ అధీనంలో ఉంది. ఈ వంశంలో నాగదేవమహారాజు ప్రసిద్ధుడు. ఈయన ఒంగోలు సమీపంలోని 'మణికేశ్వరం'లో తమ ప్రభువు రుద్రాంబ మేలుకోరి శాసనం వేయించాడు.[4]

క్రీ.శ. 4వ శతాబ్దం నుండి 16వ శతాబ్దం వరకు ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాల్ని బాణవంశం వారు పాలించారు. నెల్లూరి బాణవంశం అధీనంలో కనిగిరి, కందుకూరు, పొదిలి ప్రాంతాలున్నట్లు పొదిలి సమీపంలోని సన్నమూరు (క్రీ.శ. 1023) శాసనం బట్టి తెలుస్తుంది. ఈ శాసనం అగ్గపరాజు ని పేర్కొంటుంది. వీరు చోళ, చాళుక్యులకు సామంతులు.[5]

ఈ 'బాణవంశం'లోని ఒక శాఖ కొణిదెనవారు. ఇది మార్టూరు సమీపంలో సుమారు 14 కి.మీ. దూరంలో గల 'కొణిదెన' రాజధానిగా వీరు అద్దంకి

---

1. అదే, పు: 248, 249
2. అదే, పు: 245-287
3. అదే, పు: 288, 289
4. అదే, పు: 283-289
5. అదే, పు: 298, 299

పరిసరప్రాంతాల్ని పాలించారు. ఈ వంశంలో 'చూరబల్లి, అయనకొడుకు చూరబల్లి ప్రసిద్ధులు.[1]

'చందవోలు' రాజధానిగా వైదంబులు ఇక్కడి కొంత ప్రాంతాన్ని క్రీ.శ 9 - 13 శతాబ్దం మధ్యలో పాలించారు. వీరు మొదట రాష్ట్రకూటులకు సామంతులు. ఈ వంశంలోని వైదంబ నోమిదేవుడు కాయస్థ అంబదేవుని తో కలసి కేశవదేవ, నోమిదేవులను ఓడించినట్లుగా క్రీ.శ. 1290 నాటి త్రిపురాంతక శాసనం బట్టి తెలుస్తుంది.[2]

చాళుక్య, కాకతీయ, కాలచురి వంటి వారికి సామంతులుగా ఉండి క్రీ.శ 10 -13 శతబ్దాల మధ్య ఈ ప్రాంతాన్ని పాలించిన వారు 'కొణిదెనచోడులు'. వీరు రేనాటి చోడుల్ని, వైదంబుల్ని ఓడించిన వీరులు. చోడబల్లి, నన్నె చోడుడు, వొత్తె కామదేవచోడుడు, కన్నరదేవచోడమహారాజు, కామచోడ, త్రిభువనమల్లచోడ, రెండవ నన్నె చోడుడు, కామన చోడుడు, బల్లిచోడుడు, కన్నరదేవుడు ప్రసిద్ధులు. వీరు వేయించిన శాసనాలు త్రిపురాంతకం, కొప్పరం , తంగెడుపల్లి, ఒంగోలు సమీపంలోని రాపర్ల, బాపట్ల, కొణిదెన, చెన్నపల్లి, బొప్పూడి, చెరుకూరు, రామకూరు, నన్నూరు, వొన్నూరు, బొల్లవరప్పాడు, నందలూరు మొదలైనచోట్ల లభించాయి. వీరి రాజధాని కొణిదెన. పైచెప్పిన వానిలోని ఎక్కువ భాగం ప్రకాశం జిల్లలోనివే.[3] ఈ వంశంలో ఆరుగురు నన్నెచోడులు ఉన్నారు. వీరిలో ఒకరు 'కుమార సంభవము' కృతి కర్త.[4]

రెడ్లు, పద్మ నాయకులు కాకతీయులు అధికారంలో బలమైన కులాలు. వీరు తురుష్కులకు వ్యతిరేకంగ పోరాడారు. ప్రతాపరుద్రుని ఉద్యోగులైన కొలని రుద్రదేవుడు, బెండపూడి అన్నయామాత్యుడు, రెడ్డి రాజ్య స్థాపకుడైన ప్రోలయ వేమా రెడ్డికి సహకరించారు. కొలనిరుద్రుని శాసనం వేమా రెడ్డి రాజ్యంలోని 'సంతమాగులూరు'లో ఉంది.[5]

---

1. అదే, పు: 299, 300
2. అదే, పు: 302-304
3. అదే, (తరవఞ్ఞగం), పు: 389-409.
4. అదే, పు: 393, 394
5. ఆ.వే. పు: 246 274

రెడ్డి రాజుల విద్యాధికారి శ్రీనాధుడు, బెండపూడి అన్నయామాత్యుడిని"ఆంధ్ర భూమండలాధ్యక్ష సింహాసన సంప్రతిష్టాపనాచార్యుడని, ప్రోలయ వేమా రెడ్డిని 'ఆంధ్ర క్షమాండలాఖండలుడ'ని వర్ణించాడు.[1]

ప్రోలయ వేమా రెడ్డి తండ్రి కాయస్థ వంశస్థుడైన అంబదేవుని సేనాని. అంబదేవుడు రుద్రమకు వ్యతిరేకంగ పోరాడాడు. అంబదేవుడిని ప్రతాపరుద్రుడు సంహరించిన తరువాత ప్రోలయ వేమా రెడ్డి నామమాత్రంగా కాకతీయులకు లొంగాడు. ఓరుగల్లుని తురుష్కులు ఆక్రమించిన తరువాత స్వతంత్రించి అద్దంకి రాజధానిగా త్రిపురాంతకం, మార్కాపురం , కందుకూరు, ప్రాంతాల్ని పాలించాడని మల్లవరం శాసనం ద్వారా తెలుస్తుంది.[2] రాజ్య విస్తరణలో ప్రోలయ సోదరులు మచా రెడ్డి, అన్న రెడ్డి, దొడ్డా రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈయన సైన్యాధిపతి మల్లా రెడ్డి. తురుష్కుల నుండి మోటుపల్లిని ఆక్రమించాడు. అన్న మాచా రెడ్డిని చందోలు, తమ్ముడు మల్లా రెడ్డిని కందుకూరు, దుర్గాల అధిపతులుగా నియమించాడు.

ప్రోలయ అనంతరం అన పోతా రెడ్డి అధికారంలోకి వచ్చాడు. ఈయన రాజధాని అద్దంకి నుండి కొండవీటికి మార్చాడు. క్రీ.శ. 1304 నాటి 'మాన్యమాపుర' శాసనం ద్వారా తెలుస్తుంది.[3] ఇతని తరువాత అనవేమా రెడ్డి కుమారగిరి పాలించారు. కుమారగిరి కాలంలో శ్రీశైల పరిసర ప్రాంతాలు విజయనగర ప్రభువులు ఆక్రమించారు. పెదకోమటి వేమా రెడ్డి కాలంలో కొండవీటి ప్రభ సన్నగిల్లింది. మోటుపల్లిని విజయనగర రాజులకి కోల్పోయారు.[4]

గుండ్లకమ్మకి దక్షిణంవైపున ఉన్న కందుకూరు దుర్గాన్ని గుణగ విజయాదిత్యుని సేనని పండరంగడు నిర్మించాడు. ప్రోలయ వేమా రెడ్డి, మల్లా రెడ్డి ని ఈ దుర్గాధ్యక్షునిగా నియమించగా. కందుకూరి రెడ్డి రాజ్యం వర్ధిల్లింది. వీరి శాసనాలు క్రీ.శ. 1324 నుండి కనిపిస్తున్నాయి. మల్లా రెడ్డి ధరణికోట వద్ద అల్ల ఉద్దీహసన్ గంగూ ని ఓడించి తరిమి వేసాడు. మల్లారెడ్డి సంతతి వారు వంద

---

1. ఉదే, పు: 274
2. మంచన్న, లక్ష్మీకరాజనం., మాలోందు శేఖరం. ఆంధ్రులచరిత్ర సంపుటాలు పు:
3. ఉదే, పు: 327, 330
4. వి.వా. పు 306.

సంత్సరాలు స్వతంత్రంగా ఈ ప్రాంతాల్ని పాలించారు. ఇతని మనుమడు శ్రీగిరి పరాక్రమవంతుడు. ఉదయగిరి ప్రాంతాల్ని ఆక్రమించాడు.[1] శ్రీగిరి సోదరుడు మాచా రెడ్డి వీరుడు. బహమనీ సుల్తాన్ని ఓడించాడు. మాచారెడ్డి కుమారుడు రెండో కోమటి రెడ్డి అధికారం లోకి వచ్చి తీరాంధ్ర ప్రాంతాల్ని ఆక్రమించాడు. దేవరాయల శాసనాలు, పర్చూరు, ముర్కొండపాడులలో కనిపించటం వల్ల రెడ్డి రాజ్యం విజయనగరంలో భాగమైనట్లు చెప్పవచ్చు.[2]

హరిహర బుక్కలు విజయనగర సామ్రాజ్యం స్థాపించిన అనంతరం దాని రక్షణ కోసం చిన్న చిన్న రాజ్యాల్ని కలపాల్సిన అవశ్యకతని గుర్తించారు.[3] 1343 నాటికి శ్రీశైలం , కందుకూరు, కనిగిరి ప్రాంతాల్ని ఆక్రమించారు. మొదటి బుక్కరాయులు దూపాడు సీమని జయించాడు. హరిహరరాయలు ఉదయగిరి రాజధానిగా పరిసర ప్రాంతాల పైకంపరాయలని అధికారిగా నియమించాడు.[4]

రెండో హరిహర రాయులు, కుమారగిరి కాలంలో రెడ్డి రాజ్యం పై దండెత్తి వినుకొండ వరకు ఆక్రమించాడు. కాని కాటయ వేముని చేతిలో ఓడి శ్రీశైలం వరకు మాత్రమే సంతృప్తి చెందాడు. అన వేముని మరణాంతరం రెండవ హరిహరరాయల శాసనాలు బాపట్ల సమీపంలోని ముర్కొండపాడు. పర్చూరు లలో కనిపించాయి. నాటికి ఈ జిల్లాలోని అధికభాగం విజయనగర సామ్రాజ్యంలో కలసింది.

రెండవ దేవరాయులు కొండవీటిని జయించి, సింహచలం వరకు రాజ్యాన్ని విస్తరించాడు. సాళువ నరసింహరాయుల కాలంలో వినుకొండ, ఉదయగిరి మధ్య భూభాగాన్ని సరియ రెడ్డి తిమ్మా రెడ్డి స్వతంత్రుడి వలె పాలించి చివరి రోజుల్లో గజపతులకు లొంగి పోయాడు. శ్రీకృష్ణదేవరాయులు. ఆంధ్ర రాష్ట్రమంతటిని పాలించాడు. ఈయన రెండు సార్లు కళింగపై దండెత్తాడు. ఆ సమయంలో ఈ ప్రాంతం గుండా ప్రయాణించి ఉంటాడు. అహోబిలం , శ్రీశైలం

---

1. ప్రాంతోపాఖ్యానం . పుట: 335
2. వి.మా. పుట : 313.
3. ఆం, బా . ప్ర. పో. స . పుట : 55
4. నూతలపాటి వెంకటరాజు. విజయనగరచరిత్రము . పుట: 40

వంటి క్షేత్రాలకి దానధర్మాలు చేసాడు.[1] రాక్షస తంగడి యుద్ధంతో విజయనగరం ప్రభ సన్నగిల్లింది తురుష్కాధికారం ఈ ప్రాంతంపై స్థిరపడింది.

ఇక్కడి ఆరవీడు ప్రాంతంలో పుట్టిన వంశం ఆరవీటి వంశం నోమదేవరాజు కుమారుల్లో ఒకడైన తిరుమడు పెనుగొండలో పట్టాభిషేకం చేసుకున్నాడు.

క్రీ.శ. 1580 నాటికి కొండవీడు, పినుకొండ, అద్దంకి, త్రిపురాంతకం మొదలైన ప్రాంతాల్ని కుత్తుబ్ షాహి సేనలు ఆక్రమించాయి.

కుతుబ్ షాహి కంభం ప్రాంతానికి రాజప్రతినిధిగా మహమ్మద్ సయ్యద్ ని నియమించాడు.[2] ఔరంగజేబు 'గోలకొండ' రాజ్యాన్ని ఓడించడం వల్ల ఈ ప్రాంతాలన్ని క్రీ.శ. 1687 లో ఢిల్లీ రాజ్యంలో భాగమయ్యాయి.[3] దావుద్ ఖాన్ ని కర్నూలు జిల్లా పాలకునిగా, క్వాజా మహమ్మద్ షరీఫ్ ని జాగీర్దార్ గా కంభం ఖిలాదార్ గా నియమించాడు. గోలకొండ రాజప్రతినిధిగా నియమితుడైన అసఫ్ జాహి క్రీ.శ 1724 లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాడు.[4]

నాడు హైదరాబాదుని బాలా ఘాట్ సుబా అనే వారు. ఈ జిల్లాలోని కంభం కడప సర్కారులో, మిగిలిన తీర ప్రాంతం ఆర్కాట్ సుబా లో ఉండేది.[5] ఆంధ్ర దేశంలో చాలా భాగం నిజాం ఉల్ ముల్క్ ఆధీనంలోకి వచ్చింది. మొదటి నిజాం కాలంలోనే తీరాంధ్రలో ఆంగ్లేయులు గిడ్డంగులు నిర్మించుకున్నారు.

నిజాం మరణాంతరం వారసత్వ గొడవల్లో ముజఫర్ జంగ్ అధికారాన్ని హస్తగతం చేసుకున్నాడు. ఈ సమయంలో ఫ్రెంచ్ వారు హైదరాబాదు రాజ వ్యవహారాల్లో తలదూర్చి నిజాం ప్రభువుల మన్ననలు పొందారు. ముజఫర్ జంగ్ కి డూప్లే చేసిన సహాయానికి తూర్పు తీరరేఖ లోని గుంటూరు ప్రాంతాన్ని జీవితాంతం అనుభవించాడు. అతని మరణానంతరం ఇది ఫ్రెంచ్ వారి అధీనంలోకి వెళ్లింది. ఆ తరువాత వారి నుండి ఆంగ్లేయుల అధీనంలోకి ఈ ప్రాంతం వెళ్లింది.[6]

---

1. బి.మా. పు: 355-367
2. మల్లంపల్లి, సోమశేఖరశర్మ (సంపా) తెలుగు విజ్ఞాన సర్వస్వం (మె.సం.) పు: 412.
3. తదే, పు: 434-436, 439.
4. ఉర్దూ బా. ప్ర. జి. ప. పు: 61
5. బి.మా. పు: 457
6. ఉదుద్ర. సంక్షిప్త ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం. సం.VII

1.11.1880 లో మద్రాసు గవర్నర్ దత్తమండ లాలకి ప్రధాన కలెక్టరుగా మేజర్ మన్రోసి, సబ్ కలెక్టరు గా నలుగురు సి సియమించాడు. జే మ్స్ రావెన్ షా కంభం సబ్ కలెక్టరుగా సియమించబడ్డాడు. మేజర్ మన్రో దత్తమండలంలోని పాలెగాళ్ళని అదుపులోకి తెచ్చాడు.

క్రీ.శ. 1750లో అసఫ్ జాహి సిజాం ఒంగోలు జమిందారిని గాయ పరిచాడు. దీన్ని ఆయపరాజు, మూర్తిరాజు, లింగరాజు గా మండపాటి రఘుపతిరాజు, రామభద్రరాజులు పాలించారు. రామభద్రుని కాలంలో ఒంగోలు, ఎండ్లూరు ప్రధాన కేంద్రాలుగా వీరు విజృంభించారు. సిజాం తీరాంధ్రాన్ని ఆంగ్లేయుల కిచ్చిన తరువత వీరు పించన్ దార్లయ్యారు.[1]

ఆంగ్లేయులు నెల్లూరు మండలం లో భాగమైన ఒంగోలుని పల్నాడు తో చేర్చి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటుచేసారు. ఎల్ స్కిఫ్ కలెక్టరుగా సియమించబడ్డాడు.

గుడ్లూరు జమీందారి వెంకటకృష్ణరాజు ఆధీనంలో ఉండేది. ఆర్కాటు నవాబు దీన్ని ఆక్రమించి వందపగోడాలు భత్యంగా ఇచ్చారు. ఆకాలంలో ప్రసిద్ధి చెందిన ముత్యాలపాడు జమిందారీని చిట్టినేని నరసారావు, అతని కొడుకు లక్ష్మీకాంతారావు స్థాపించారు. ధర్మ భూపాల బాలారావు, రాంచంద్ర భూపాల బాలా రావు అనంతర జమిందారీలు. వీరి తరువాత ఈ జమిందారి బ్రిటీష్ ప్రభుత్వం ఆధీనం చేసుకుంది.

క్రీ.శ. 1800, 1802 కాలంలో ఈ ప్రాంతమంతా ఆంగ్లేయుల ప్రత్యక్ష పాలన లోకి వెళ్ళింది. 1801-1809 వరకు ట్రావెర్స్ ఈ ప్రాంత కలెక్టరు. ఇతనికాలంలో ఇక్కడ క్షామం వచ్చింది. ఫ్రెజర్ (1809 - 1823) కాలంలో పిండారీల బెడద ఉండేది.

---

1. మె. సు. ప్ర. జి. స. డ. ప్ర: 55/65

పాలెగాళ్లు:

15వ శతాబ్దంలో ఆంధ్ర దేశాన్ని పాలించిన విజయనగర రాజులు రాజ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 'పాలెగాళ్ళ'ను ఏర్పాటు చేసుకున్నారు. ఆ కాలంలో దేశంలో శాంతి భద్రతకు విఘాతం కలిగినప్పుడు వీరు విజయనగర రాజులకు సై న్యాన్ని పంపేవారు. అయితే విజయనగర రాజ్య పతనానంతరం వీరు అధికారాన్ని చేజిక్కించుకొని స్వతంత్రులయ్యారు. ఒక్క కర్నూలులోనే ఇరవై తొమ్మిది మంది 'పాలెగాళ్ళు' ఉండేవారు. మన్రో కాలం నాటికి దత్తమండలాల్లో ఎనభై మంది పాలెగాళ్ళు ఉన్నట్లు తెలుస్తుంది.

ఆంధ్రులు మొదటినుండి స్వతంత్రప్రియులు. నాటి పాలెగాళ్ళలో జయరామిరెడ్డి కొత్తకోట, జయరామపురం, కొయలకుంట్ల, గిద్దలూరు, కంభం ప్రాంతాల్లో సుమారు డెబ్భై గ్రామాలని తన అధీనంలో ఉంచుకున్న శక్తిమంతుడు. ఈ ప్రాంతాలన్నీ నేటి ప్రకాశం జిల్లా కంభం, గిద్దలూరు ప్రాంతానికి చెందినవి.

ఇతనికి పుత్రులు లేకపోవడం వలన రైత్వారీ విధానం'లో ఈ ప్రాంతంపై జయరామిరెడ్డి అధికారాన్ని తొలగించి బ్రిటీష్ రాజ్యంలో కలుపుకున్నారు. ఈయనకు రూ. 6/- పెన్షన్ చెల్లించేవారు తన బంధుత్వం నుండి నర్సింహా రెడ్డి అనే అతడిని దత్తు తెచ్చుకున్నాడు. ఈ దత్తతని బ్రిటీష్ వారు అంగీకరింలేదు. దీనికి కోపగించిన జయరామిరెడ్డి రైతులు ఎవరిని బ్రిటీష్ వారికి శిస్తు చెల్లించ వద్దని తన ప్రాంతంలో చెప్పగా, ఇతనికి విధేయులైన రైతులు నరసింహ రెడ్డిని అధికారిగా గుర్తించి ప్రభుత్వానికి శిస్తు చెల్లించలేదు. రాజద్రోహానికి ఆగ్రహించిన బ్రిటీష్ వారు నరసింహరెడ్డిని విప్లవకారుడని ప్రకటించి రెవెన్యూ పన్నులు వసూలు చేసుకుని రమ్మని 'ఉయాలవాడ' గ్రామానికి ఒక బ్రిటీష్ అధికారిని పంపారు. అతని అహంకార ధోరణికి ఆగ్రహించి వచ్చిన అధికారిని నరసింహా రెడ్డి మట్టుబెట్టాడు.

ఆత్మరక్షణ కోసం స్వంత సైన్యాన్ని తయారు చేసుకొని బ్రిటీష్ రాజ్యంలోని ప్రాంతాల్ని కొల్లగొట్టి వారి తండ్రి నిర్మించిన కొత్తకోట కు చేరాడు. ఇవి నల్లమల అడవులలో ఉన్న రహస్య కోట. ఈ కోటకు ఒక బురుజు నిర్మించి దానిపై పన్నెండు ఫిరంగులు ఏర్పాటు చేసాడు. ఈతని చర్యలకు ఆగ్రహించిన బ్రిటీష్ అధికారులు క్రీ.శ. 1846లో సై న్యాన్ని పంపారు. వీరు ఈ కోటను పట్టలేక నరసింహారెడ్డి సహచరుల్లో ఒకరికి డబ్బు ఆశచూయించి నరసింహా రెడ్డిని పట్టుకొని 1846 ఫిబ్రవరి 22న బహిరంగంగా ఉరితీశారు. ఈ రోజు గూర్చి చెప్పుకొని ఆ ప్రాంత ప్రజలు ఇప్పటికి అతని సంస్మరణ దినం జరుపుకొంటారు.[1]

నరసింహారెడ్డి చనిపోయిన తరువాత మిగిలిన పాలెగాళ్ళ భయం వారికి తో బ్రిటీష్ వారికి లొంగిపోయారు.

జాతీయోద్యమంలో ప్రకాశం జిల్లా.

ఆంగ్లవిద్య ఆంధ్రదేశంలో ప్రవేసించడంతో సమాజంలో చదువుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒంగోలులో క్రీ.శ. 1890 లో రీడింగ్ రూం కం సి.వి.యన్ లైబ్రరి ప్రారంభించారు. మార్కాపురంలో వేంకట కృష్ణ సిలయాన్ని. క్రీ.శ. 1899 లో, 1918 లో వేట పాలెంలో రీడింగ్ రూంలను స్థాపించారు. తరువాత కాలంలో ఇవి గ్రంథాలయాలుగా మార్పుచెందాయి. స్వేచ్చా భావాలకి గ్రంథాలయాల్లోనే బీజాలు పడ్డాయి.[2]

క్రీ.శ. 1923 మే 1,2 & 3 తేదీల్లో ఆంధ్ర ప్రదేశ్ లైబ్రరీ అసోషియేషన్ 8 వ మహా సభలు ఘనంగా నేటి ప్రకాశం జిల్లా పమిడిపాడు గ్రామంలో జరిగాయి. వీటికి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య అధ్యక్షులుగా ఉన్నారు. వీటి విజయానికి అడుసుమల్లి శ్రీనివాసరావు,నాగినేని వెంకయ్య, వెలగ వేంకటప్పయ్యల కృషి ఎంతో ఉంది.

రాష్ట్ర గ్రంథాలయాలకే నికేతనం వంటిది వేటపాలెంలోని సారస్వత నికేతనం సంఘంలోని వివధ వర్గాల ప్రజలకు జ్ఞానాన్ని అందిస్తుంది. క్రీ.శ. 1918

---

1. ఉదే. పు: 458-59

2. ఉదే. పు: 1137

అక్టోబరు 25న విజయదశమి పర్వదినాన ఊటుకూరి వేంకటసుబ్బారావు ప్రోత్సాహం, స్థానిక యువకుల సహకారంతో హిందూ యువజన సంఘం పేరుతో స్థాపించారు. 1924 సెప్టెంబరు 1 నుండి స్వంత భవనంలో సాగుతుంది. దీనిని జమన్ లాల్ బజాజ్ ప్రారంభించారు. 18-4-29 న బాపూజీ మరో భవనానికి శంఖు స్థాపన చేయగా ప్రకాశం పంతులు ప్రారంభించారు. దీనికి బాపూజీ చేతి కర్ర బహూకరించారు . క్రీ.శ. 1935 లో బాబూ రాజేంద్ర ప్రసాద్ దీని ప్రాంగణంలో ధ్వజస్తంభం ప్రతిష్టించారు.[1] ఈ విధంగా బజాజ్, బాపూజీ, రాజేంద్ర ప్రసాద్, ప్రకాశం వంటి పూజ్యుల ఆశీస్సులందుకోవటం దీని విశిష్టత.

ఇది సుబ్బారావు శ్రేష్టి, కమలాంబల కృషి వలన పెంపొందింది. వీరి మరణానంతరం . వారి బంధువులు సుబ్రాయ మహల్, కమలాంబ స్మారక మందిరాన్ని నిర్మించారు.

జాతీయోద్యమం ఊపందుకోడానికి గ్రంథాలయోద్యమ పాత్ర ఎంతో ఉంది. ఇవి విజ్ఞాన కేంద్రాలు. జాతీయ భావం, దేశభక్తికీ, విదేశీపాలన వ్యతిరేకతకు నిలయాలు. స్వాతంత్ర్యోద్యమానికి పూర్వమే ఇక్కడి నుండి అడసుమల్లి శ్రీనివాసరావు, రామ స్వామి చౌదరి వంటి వారు గ్రంథాలయోద్యమంలో పాల్గొన్నారు. సీ.వి.యన్. రీడింగ్ రూంలో వీరేశలింగం వంటి బ్రహ్మ సామాజికుల ఉపన్యాసాలు ఇక్కడి ప్రజలు విన్నారు. నాటి రాజకీయాల్లో, ఉద్యమాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

జాతీయోద్యమ ప్రభావం ఈ ప్రాంతంలో బలంగ వీచింది స్వేచ్ఛా వాయువుల కోసం. ప్రాణాల్నీ లెక్కచేయక ఎందరో మేధావులు, యువకులు ఉద్యమంలోకి దూకారు.

ఈ ప్రకాశం జిల్లాలోని ప్రజలు విదేశీ పాలనకు వ్యతిరేకంగా స్పందించడానికి ఆంగ్ల పాలన, గ్రంథాలయోద్యమం , ప్రాంతీయ కాంగ్రేస్

---

1. తదే. పు: 137

కమిటీలు ఇక్కడ పర్యటించి తమ ఉపన్యాసాల ద్వారా స్వేచ్ఛా భావాల బీజాలు నాటిన నాయకులు బలమైన కారణాలుగా చెప్పవచ్చు.

విద్యాలయాలు:

ఆంగ్ల విద్య దేశంలో ప్రవేశించిన తరువాత అశాస్త్రీయ విద్య నుండి బయట పడటానికి ప్రయత్నం జరిగింది.[1]

క్రిష్టియన్ సంస్థలు మొదట మత ప్రచారానికి ఏర్పడినా విద్య, వైద్య రంగాలలో గణనీయ సేవచేసాయి. ఇక్కడ బాప్టిస్ట్, ఆంధ్ర ఎవాంజిలకల్ లూథరన్ సంస్థలు ఈ ప్రాంతంలో విద్యావ్యాప్తికి విశేషకృషి చేసాయి.

క్రీ.శ.1880 లో ఒంగోలులో ఎ.బి.యమ్. స్కూలుని డా.జే.ఇ. క్లే స్థాపించారు. ఇది 1894 నాటికి ఇంటర్మీడియట్ స్థాయ్ కి ఎదిగింది. 1887 నాటికి శ్రీమతి క్లే బాలికా పాఠశాల స్థాపించటం విశేషం . వీరే 1892లో బాలికలకు లోయర్ గ్రేడ్ ట్రైనింగ్ స్కూలు ప్రారంభించారు.[2]

పాశ్చాత్య విద్యలో లోపాలున్నప్పటికీ విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, దురాచారాలు, సాంఘిక అన్యాయాలపై ద్వేషం , జ్ఞాన తృష్ణ కలిగించింది. బెంగాల్ విభజనతో దేశవ్యాప్తంగా ఆందోళన ప్రారంభమైంది. జాతీయ నాయకులు బిపీన్ చంద్ర పాలు గారు ఆంధ్ర దేశాన్ని సందర్శించి స్థానికుల్ని ఉత్తేజితుల్ని చేసారు. దర్శి చెంచయ్య ఒంగోలు సందర్శించమని వారిని కోరగా పని వత్తిడి వల్ల రాలేక పోయారు.

క్రీ.శ 1907 లో 'రాజమండ్రి' కళాశాల సంఘటన ఇక్కడి ప్రజల్ని కదిలించింది. 'వందేమాతరం' బ్యాడ్జీలు ధరించారనే నెపంతో వందమంది విద్యార్థుల్ని ప్రిన్సిపాల్ మార్క్ హంటర్ బహిష్కరించాడు. దీనికి వ్యతిరేకంగా 1907 జూన్ 13న ఒంగోలులో బహిరంగ సభ జరిగింది. కొత్త పట్నం ప్రజలు 'లాలాలజపతిరాయ్' కీజై అని సినాదాలు చేసారు. విదేశీపాలన ప్రజల్లో అసహ్యాన్ని కలిగించింది.

---

1 వి. రామకృష్ణ. ఆంధ్రదేశంలో సంఘసంస్కరణోద్యమాలు . పు: 11

2. ము. సు. ప్ర. జి. స. ద పు: 59

హోం రూల్ ఉద్యమం ప్రారంభించిన 'అనిబిసెంట్' అరెస్టుకు ఇక్కడి ప్రజలు తీవ్ర నిరసనలు తెలిపారు. 1914 జూన్ 4,5 తేదీల్లో ఒంగోలులో గుంటూరు జిల్లా కాంగ్రేస్ సభలు జరిగాయి. తాలుకా కాంగ్రేసు కార్యాలయం ఒంగోలులో ఏరాటు చేసారు. 1919 నాటికి ఈ ప్రాంతంలో జాతీయోద్యమం బలపడింది.[1] రౌలట్ బిల్ కు, జలియన్ వాలాబాగ్ వంటి దురంతాలకు ఇక్కడి వారు స్పందించారు.

గాంధీ జాతీయోద్యమంలో ప్రవేశించిన తరువాత 1920 సెప్టెంబరు 4 - 9 వరకు జరిగిన కలకత్తా కాంగ్రేస్ సభలో సహా యసిరాకరణోద్యమ తీర్మానం జరిగింది దీనికి చీరాల నుండి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పాల్గొన్నారు.

ఇక్కడి విద్యార్థులు చదువులు వదిలి ఉద్యమంలో దూకారు. ప్రకాశం పంతులు ఒంగోలు లో గల స్వంత ఇంటిలో జాతీయ విద్యాలయాన్ని గురవారెడ్డి పాలెంలో ఖద్దరు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించారు. ఇక్కడ ఉద్యమం ఉధృతమయ్యేకొద్ది అరెస్టులు ఎక్కువయ్యాయి. ఉద్యమనాయకులైన నల్లూరి సూర్య నారాయణరావు, నోట విశ్వనాధం లను అరెస్టు చేసారు. గ్రామస్తులపై అపరాధ పన్ను విధించారు. రైతుల భూముల్ని, ధాన్యాన్ని , పశువుల్ని జప్తు చేసారు.

ఈ సమయంలో దేశం మొత్తాన్ని ఆకర్షించిన రామదండు కార్యకర్తల కృషి, దాని స్థాపకులు దుగ్గిరాల వారి అహింసా శూరత్వం ప్రశంసనీయం, అపూర్వం.

ఆంధ్ర రత్న గోపాలకృష్ణయ్య స్వగ్రామం రేపల్లె తాలుకాలోని కూచనపూడి గ్రామం. బాపట్లలో విద్యనభ్యసించారు. 1918లో చీరాల యాదృచ్ఛికంగా వచ్చి స్థిరపడ్డారు. ప్రతిభని ఆదరించి అనుసరించి ప్రజలు ఆయనకు లభించటంతో జాతీయోద్యమంలో ఈ ప్రదేశం ఎంతో చారిత్రక ప్రాధాన్యతని సంతరించుకుంది.

---

1. ఉదే. పు: 65

క్రీ.శ. 1914 నుండి ప్రభుత్వం చీరాలని మునిసిపాలిటీగా చేయ పూనుకుంది. నాడు 'ప్లేగ్' వల్ల అనేకమంది మృతిచెందారు. 1920 జనవరిలో 11 మంది కౌన్సిలర్ లతో చీరాల పేరాల గ్రామాల్ని కలుపుతూ చీరాల మునిసిపాలిటీ ని ప్రభుత్వం ప్రకటించింది. దీన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇవి గ్రామాలుగా ఉన్నప్పుడు కేవలం నాలుగు వేల రూపాయలు పన్ను చెల్లించేవారు. ఇది మునిసిపాలిటీ అవటం వల్ల నలభై వేల రూపయలకి పన్ను పెరుగుతుంది. పైగా ప్రజలు కడుపేదవారు. చీరాల లో ఒక్క బియ్యం మర తప్ప వేరే పెద్ద పరిశ్రమలు లేవు. ఈ సమస్యని, ప్రజల దుస్థితిని గమనించి దుగ్గిరాల ఉద్యమానికి నాయకత్వం వహించారు. 1921 మార్చిలో రావూరి అలివేలుమంగమ్మ పన్నులు చెల్లించనని నిరాకరించి ఈమె పన్నులు నిరాకరించిన తొలి మహిళ. గాంధీ అశీస్సులతో 1921 ఏప్రిల్ 25న డప్పుల మ్రోతలతో పన్నులు చెల్లించని వారు గ్రామాల్ని ఖాళీ చేసి పేరాల వొలిమేర అవతలగల రాం నగర్ కి చేరారు. అక్కడ వారు 11 నెలలు ఎండనక వాననక నివసించారు. గాంధీ ఉద్యమాన్ని ఆపటం, ఆంధ్ర రత్న అరెస్టు లతో ప్రజలు ధైర్యాన్ని కోల్పోయారు.

క్రీ.శ. 1921 ఫిబ్రవరి 8న ఒంగోలులో జరిగిన బహిరంగ సభలో జాతీయ విద్య గూర్చి ఆంధ్ర కేసరి ఉత్తేజకరంగా ఉపన్యసించారు. తన స్వంత భవ నాన్ని 'జాతీయ కళాశాల' కిచ్చారు. దీనిలో ఫిబ్రవరి 9 నుండే క్లాసులు ప్రారంభం కాగా, సుమారు 150 మంది విద్యార్థులు చేరారు. ఇక్కడ చదివిన కోట విశ్వనాధం, నీలంరాజు శేషగిరి రావు వంటి వారు తరువాతి ఉద్యమాల్లో నాయకత్వ భాధ్యతలు వహించారు. ఈ స్ఫూర్తితో చీరాలలోను కళాశాలలు ప్రారంభించారు.[1]

మాంటింగ్ చేంస్ ఫోర్డ్ సంస్కరణల ఫలితాల్ని పరిశీలించటానికి నియమించిన సైమన్ కమీషన్ 1928 ఫిబ్రవరి3న బొంబాయిలో దిగింది. సైమన్ గో బ్యాక్ అని నినాదాలు మిన్నుముట్టాయి. సైమన్ కమీషన్ 1928 ఫిబ్రవరి 25న

---

1. ఆదే. 63

ఒంగోలు, గుంటూరులు సందర్శించినపుడు స్థానిక ప్రజలు తీవ్రనిరసనలు తెలియ జేసారు.

1930 ఫిబ్రవరి 6న గాంధీ ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు 'ఉప్పు' అన్న మాట అకస్మాత్తుగా గొప్ప శక్తి గలదైంది' ఉప్పు చట్టాల్ని ఉల్లంఘించటంతో దేశమంతట శాసనోల్లంఘన ప్రారంభమైంది.

ప్రకాశం జిల్లాలో ఉప్పుని తయారు చేయడానికి ఒంగోలు తాలుకా లోని కనుకర్తి సమీపంలోగల దేవరపాడు, చీరాల దగ్గరలోని వాడరేవు లని ఎన్నిక చేసారు. చీరాల - ఒంగోలు మధ్య ప్రజలు, వందలమంది కాంగ్రేసు వాలెంటీర్లు అరెస్టయినారు.[1]

క్రీ.శ. 1930 ఏప్రిల్ 26నుండి దేవరంపాడులో శిబిరం ప్రారంభమైంది. దేవరంపాడులో ఒక ఉప్పు ఫాక్టరీ ఉంది, సహజనిల్వలున్నాయి. ఇక్కడ నాలుగు వందల యాభై మంది వాలెంటీర్లని అరెస్టు చేసారు. శిఖరంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారు. ఈ శిఖరానికి ఉన్నవ లక్ష్మినారాయణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కొండా వేంకటప్పయ్య, ఉన్నవ, ప్రకాశం గార్లని అరెస్టు చేసారు 9-1-1931 నాడు శ్రీకాకుళం పట్టాభి రాములు గుప్తా, గౌస్ బేగ్ ల ఇండ్లని సోదా చేసారు.

1935 చట్టం క్రింద మద్రాసు రాష్ట్ర శాసనసభకు 1937లో ఎన్నికలు జరిగాయి. కాంగ్రేసు మెజారిటీ సంపాదించింది. జస్టిస్ పార్టి ఓడింది. కే.వి.రెడ్డి నాయుడు ప్రభుత్వం ఏర్పాటు చేసాడు. కాంగ్రేసు, కమ్యూనిస్టులు కలసి సోషలిస్టు పార్టి పెట్టారు. ఈ సోషలిస్టులు 1937 మే1న ఆర్థిక, రాజకీయ వేసవి పాఠశాలని కొత్తపట్నంలో ప్రారంభించారు. నేడది ఇక్కడి మండల కేంద్రం. 170 మంది విద్యార్థులు చేరారు. పుచ్చలపల్లి సుందరయ్య, కొల్లా వేంకయ్య, మాకినేని బసవ పున్నయ్య మొదలైన వారు చేరారు. జయప్రకాష్ నారాయణ వంటి నాయకులు వివిధ అంశాలపై ఉపన్యసించారు

---

1. ఆదే. పు: 71, 77

. దీనికి ఒంగోలు పరిసర గ్రామాలు ప్రజలు, ధారాగోపాల శాస్త్రి, చెరువు సుబ్రహ్మణ్య శాస్త్రి వంటి స్థానిక నాయకులు పాఠశాలకు కావలసిన సహా యం చేసారు.[1]

1942 ఆగస్ట్ 7,8 తేదీల్లో జాతేయ కాంగ్రేస్ క్విట్ ఇండియా ఉద్యమాన్ని బొంబాయిలో ప్రారంభించారు. దేశం నలుమూలలో ఉద్యమం వ్యాపించింది. చీరాల, ఒంగోలులో అరెస్టులు జరిగాయి. చీరాలలో ఐదు వందల మంది విద్యార్థులు అరెస్టు అయ్యారు. రైల్వే స్టేషన్, పోలిస్ స్టేషన్ లపై దాడిచేసారు.

అహింసా ఉద్యమం ఒకవైపు సాగుతుండగా, అతివాద భావజాలానికి ఆకర్శితులైన కొందరు నాయకులు హింసావాదాన్ని వ్యాప్తిచేసారు.

అమెరికాలో విద్యని అభ్యసిస్తూ అతివాద భావాలకులోనైన భారతీయ యువకులు 'గదర్' ఉద్యమాన్ని ప్రారంభించారు. దీన్ని నిర్మించిన వారిలో దరిశి చెంచయ్య ఉత్తమశ్రేణి దేశ భక్తులు. ఈయన 1890లో కనిగిరిలో సామాన్య కుటుంబంలో జన్మించారు. ఒంగోలు, మద్రాస్ లలో చదువుకున్నారు. 1912లో అ మెరికా వెళ్ళిన తరువాత హరదయాళ్ తో పరిచయమైంది. బానిసత్వంపై పోరాడాలన్న ధ్యేయంతో 1913లో గదర్ పాటీ ని స్థాపించారు.

గదర్ సభ్యులు బర్మాని ఆక్రమించేందుకు ఆయుధాలతో ఓడల్లో పయనించి ఫిలిప్పి న్స్, జపాను తీరాల వెంబడి ప్రయాణించారు. నమ్మక ద్రోహం వలన మార్గమధ్యంలో బ్రిటీష్ పాలకి పట్టుబడ్డారు. ఎన్నో చిత్రహింసలకు గురైనారు. నాలుగు సంవత్సరాలు భారతీయ జైళ్ళలో మగ్గారు. దరిశి వెంచయ్యది త్యాగవంతమైన జీవితం. స్వేచ్చా భావాలు గల వ్యక్తి, కులమత రహిత సమాజాన్ని అభిలషించారు.[2]

వీరితరువాత ఈ ప్రాంతంలో తీవ్రవాద భావాలకు గురైన వారు అరుదు. కాని 1943 ప్రాంతంలో ఇక్కడ బాంబులు తయారీకి బీజం పడింది. చీమకుర్తి శేషగిరి రావు, రావినూతల వేంకటేశ్వర్లు, వేమూరి వేంకట సుబ్బయ్య

---

1. తదే. పు: 73,89.
2. తదే. పు: 77

ముదిపర్తి సత్యనారాయణలు దీనికి కారకులు. ఒంగోలులోని కోర్టు రికార్డుల్ని, తంతి కార్యాలయ రికార్డుల్నీ ధ్వంసం చేయడానికి వీరు ప్రయత్నించారు. ప్రమాదవశాన వీరు అద్దెకున్న గ్రుహంలోనే బాంబులు పేలాయి. వీరందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది.

బ్రిటన్ లో అధికారం మారటం స్థానిక ప్రజల తీవ్ర నిరసన, రెండవ ప్రపంచ యుద్ధంలో సీరసించటం తదితర కారణాలవల్ల 1947 ఆగస్ట్ 15న దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించక తప్పలేదు. నాడు ఇక్కడి ప్రజలు ఆనందాతిరేకంలో పతాకావిష్కరణోత్సవంలో పాల్గొన్నారు.

రెండవ అధ్యాయం

ప్రాచీన సాహిత్యం

ప్రాచీన సాహిత్యం

ప్రబంధ ప్రక్రియ :

తెలుగు సాహిత్యానికి నూతన ప్రక్రియలు తేవటం అనేది నన్నెచోడునితోనే ప్రారంభమైంది. ప్రక్రియాప్రయోగంలో విలక్షణత్వం ప్రదర్శించి ఆ తరువాతి కవులకు మార్గనిర్దేశకత్వం చేసిన కవి నన్నెచోడుడు. తెలుగు కావ్య లక్షణాలలో ఇష్టదేవత ఆరాధన, పూర్వ కవి స్తుతి, కుకవినింద, గ్రంథకర్త స్వవిషయం , కృతిపతి వర్ణన, షష్ట్యాంతాలు వంటి వాటికెన్నటికో ఒరవడి పెట్టిన ఒజ్జ. నన్నెచోడుణ్ణి ఆరుద్ర గారు పేర్కొన్నారు.[1]

కావ్యంలో పైకి కనిపించే ఇటువంటి అంశాలలో గూఢతను ప్రవేశపెట్టటం , కావ్య వస్తువు ప్రఖ్యాతమైనప్పటికి స్వకల్పనతో మహా కావ్యంగా తీర్చిదిద్దే అనుకరణ అనుసరణ కంటే స్వంత వ్యక్తిత్వంతో నిలబడి నూతన ప్రక్రియను తెలుగు సాహిత్యానికి పరిచయం చేసిన గౌరవం నన్నె చోడునికి దక్కుతుంది.

ఇతని ప్రక్రియ గూర్చి ఎందరో సాహిత్య చరిత్రకారులు చర్చించి సిగ్గు తేల్చారు. వీరి దేశం గూర్చి గూడ చెప్పారు. ఈ కవి ఈ ప్రాంతానికి చెందిన వారవటం వలన సాహిత్య చరిత్రలో కర్తృత్వం , కాలం వాటితో అత్యంత వివాదస్పదుడైన నన్నె చోడుని గూర్చి ఇక్కడ ప్రస్తావించటం జరుగుతుంది.

కుమార సంభవాన్ని 1909లో మానవల్లి రామకృష్ణ కవి గారు వెలుగులోకి తెచ్చిన దగ్గర నుండి నన్నెచోడుడు, అతని కావ్యం మీదా సాహిత్య చరిత్రలో ఎంతో చర్చ సాగింది. అధిక భాగం ఈ కవి కాల నిర్ణయం నన్నయకు పూర్వం వాడన్న ఒక్క మాటతో ఎన్నో గ్రంథాలు, ఎన్నో వ్యాసాలు వచ్చాయి. రాజ

---

1. ఆరుద్ర . సమగ్ర ఆంధ్ర సాహిత్యము (సంపు: 1) పు: 189.

కవి అయిన ఈకవి రాజ్యంపై అంత వివాదం లేదని చెప్పవచ్చు.అయితే ఈ కవి జన్మ స్థలం మీద వివాదం ఉంది.

మానవల్లి రామకృష్ణ కవి, కందుకూరి వీరేశలింగం నేలటూరి వేంకట రమణయ్య, వేటూరి ప్రభాకర శాస్త్రి, జయంతి రామయ్య నడకుదుటి వీర రాజు, దేవరవల్లి వేంకట కృష్ణా రెడ్డి, చాగంటి శేషయ్య, ఆరుద్ర వంటి ఎందరో విమర్శకులు, పరిశోధకులు నన్నెచోడుని కాలం, ఒరయూరు, దారిద్ర్యవిద్రావణుడు, కుమార సంభవ కృతి కర్తృత్వం , ఇతని గురువు మల్లికార్జునుడు వంటి అంశాలు చర్చించారు.

నన్నెచోడుడు కుమార సంభవము రాసాడన టం నిజం . అయితే ఆ కావ్యంలో తనకు సంబంధించిన అంశాలు వివరంగా అక్షర బద్ధం చేయలేదు.అందువలనే ఇంత వివాదస్పదమవటానికి కారణం .

ఈ కవి పీఠికలో తన వంశ చరిత్ర చెప్పుకున్నాడని చాగంటి శేషయ్య 'ఆంధ్రకవితరంగిణి'లో నన్నెచోడకవి కశ్యప గోత్రుడు, సూర్య వంశ క్షత్రియుడు, కరికాల చోళుని వంశం వాడని పాకనాటి ఇరవై ఒక వేయిటికి ప్రధానమైన చోడబల్లికి అతని పెద్ద భార్య హైహ న్వయ సంజాతయగు శ్రీ సతికిని తనూజుడు , ఒరయూరుకి అధిపతి , టెంకణాదిత్య బిరుదాంకితుడని చెప్పుకున్నాడని వివరించారు.[1]

ఈ పాకనాడు ఉత్తరాన గుండ్లకమ్మ నది నుండి దక్షిణాన పినాకిని నది వరకు,పడమరనల్లమ ల కొండ నుండి తూర్పున బంగాళాఖాతం వరకు వ్యాపించి ఉంది. తెలుగు చోడుల శాసనాలు చెఱుకూరు, కొణిదెన ప్రాంతంలో దొరికాయి. వీరు కొణిదెనను ముఖ్యపట్టణంగా చేసుకొని పాలించారు. కాబట్టి కొణిదెన చోడులంటారు. నన్నెచోడుని గూర్చి ననూరు, కొణిదెన, చెఱుకూరు శాసనాలు తెలియ జేస్తున్నాయి. ఈ చోళులు త్రిపురాంతకం , నెల్లూరు,

---

1. చాగంటి, శేషయ్య: ఆంధ్ర కవి తరంగిణి (కృసంపు) పు: 159-202.

గుంటూరు మండలాలను పాలించారు. వీరి శాసనాల్లో కనిపించే అధిక ప్రాంతం నేటి ప్రకాశం జిల్లాలో ఉంది. ఈ నన్నెచోడ కవికి ఈ ప్రాంతంతో సంబంధం ఉంది అన్న విషయం శాసనాల బట్టి, కావ్యంలో పాకనాడని పేర్కొనటంతోను తెలుస్తుంది.

నన్నెచోడ కవి చరిత్రలో దేవరపల్లి వేంకట కృష్ణా రెడ్డి ఈ కవి తన కావ్యంలో కందుకూరి పుర వరేశ్వరుడని అనడంతో పాకనాడు రాజ్యం స్పష్టంగా చెప్పబడిందని ఈ కవి రాజధాని కందుకూరు అని స్పష్ట పరిచారు. ①

కలువొన్న విరులు బెరుగన్
గలుకోడి రవంబు దిశల గలయ గజెలగన్
బొలుచు నొరయూరి కధిపతి
నలఘు పరాక్రముడ టెంకణాదిత్యుండన్ (కు.స. 1-54).

ఈ పద్యంలోని కలువొన్న, కలుకోడి, ఒరయూరు వివాదస్పదమైనాయి. అయితే, కవి రాధాకృష్ణ మూర్తిగారు అందరూ అనుకున్నట్లు కావేరి సమీపంలో తమిళ దేశంలోని ఒరయూరు . ఈ కవి పేర్కొంది కాదు పాకనాటిలోనే ఎక్కడో ఒక చోట ఈ ఒరయూరు ఉండి తీరాలని, ఆ ఒరయూరు పట్టణ చిహ్నంగానే కవి ప్రత్యేకంగా కలువొన్న, కలుకోడి అని పేర్కొన్నాడు. కలువొన్న అంటే రాతి వొన్న చెట్ల పువ్వులతోను, కలుకోడి అంటే రాతికోళ్ళు కూసే దై ఉంటుందని అని వారి అర్థాన్ని వివరించారు. ఈ గ్రామం ఎక్కడ ఉంది అంటే కంబం నుండి అర్థవీడు కు వోయే మార్గ మధ్యంలో (16 కి.మీ) మొలుగుబాద్ అనే చిన్న గ్రామం ఉంది. ఆ గ్రామ సమీపంలో అతి ప్రాచీన దేవాలయం ఉంది. దీన్ని చుట్టు ప్రక్కల పర్వతాలతో చుట్టబడి ఉంటుంది. ఈ దేవాలయాన్ని స్థానికులు కలపన్న దేవాలయం అంటారు. కలువొన్ననే వేగోచ్చారణతో కలపన్న

1. దేవరపల్లి, వెంకట కృష్ణారెడ్డి. నన్నెచోడుని చరిత్ర. పు: 27.

అయి ఉంటుంది. ఈ దేవాలయ ప్రాంగణంలో దక్షిణ స్తంభం పై కోడి బొమ్మ గల శిల్పం చెక్కబడిఉంది. దీన్ని కలుకోడి అని అనుశ్రుతంగా, స్థానిక ప్రజలు నమ్ముతారు. కంబం చెరువు నిండినపుడు ఈ కోడి నోటిలో నీరు పడితే అది కూస్తుంది. అప్పుడు కంబం చెరువు గట్టు తెగి పోతుందని ఒక నమ్మకం . ఈ దేవాలయం కొండని ఆనుకొని ఉంది. ఈ పరిసర ప్రాతంలోనే కవిరాజ శిఖా మణి కుమార సంభవంలో పేర్కొన్న ఒరయూరు

11,12 శతాబ్దాల మధ్య ఉండి ఉంటుంది. కొండను రాచు కొనుచు ఉండే గ్రామం కాబట్టి ఒరయు + ఊరు = ఒరయూరు అయిందని రాధాకృష్ణ మూర్తి పేర్కొన్నారు. ఎందరు ఎన్ని విధాల ఊహించినో, ఈ కవికి ఈ ప్రాంతంతో విడదీయలేని సంబంధం ఉందనుట సత్యం .

ఈ కవి ఈ ప్రాంతంవాడని నిరూపించటానికి ఈ మండలానికే ప్రత్యేకమైన పలుకుబడులు, పదజాలాన్ని కుమార సంభవంలో గల పదాలతో సరిపోల్చి కవి రాధాకృష్ణ మూర్తి గారు సిగ్గు దేల్చారు.[1]

ఉదాహరణ : ఒత్తిగిల్లు = ప్రక్కకి తిరిగి పండుకొనటం (ప్ర.ఆ 35)

దొంతులు = వరుసలు (ప్ర.ఆ.290

పిప్పి = నిస్సారమైంది, తినగా మిగిలే పదార్థం

కలువొన్న = రాతివొన్న చెట్టుతో ఉన్న ఈశ్వరాలయం ఈ పదం స్థానికులకే తెలుసు అలాగే కలుకోడి పదం కూడా!

కసురుగొనుచు = కోపగించుట (పం.ఆ. 11ప)

1 క.రా.కృ.మూ., ప్రా.భా.క. పుట. 213

మూగి	చుట్టుకొను (షష్ఠ ఆ 85 ప)
అడ్డగోడలు	(అడ్డగోలు), ఆటంకాలు (అష్ట ఆ 94 ప)
ఇండ్లలోన	పూరిళ్ళు (అష్ట ఆ 94 ప)
పెనము	దోసెలు వంటివండే పెనం,రేకు(షష్ట ఆ 155ప)
మొండాడు	మూర్ఖుడు
అంగళ్ళు	కిరాణాకొట్టు (సప్త ఆ 120ప)
తెమలు	కదలు (అష్ట ఆ 16ప)
వాయెత్తు	నోరెత్తు (48ప)శ ఆ 48ప)
అఱలేక	భేధ భావం కాక (ఆ 120ప)
మెడవంపులు	అవనాబన్ (ఏక, ఆ 3 ప)
కసి	పగ (ద్వ.ద.ఆ. 27ప)
సనుగొయ్యలు	(చతు ఆ 83ప) బండిపరంపై నుండి లేదా బండిలోనుండి వస్తువులు క్రిందకి పోకుండా నిలువుగా ఉంచె కట్టలు ఈ ప్రాంతీయలకే పరిమితమైంది.

మొదలైన పదాలు ఉదహరిస్తూ వివరంగా పేర్కొన్నాడు. ఈ కవి కావ్యంలో కన్నడ పదాలు పొడచూపటానికి కారణం నల్లమల అడవులకు ఆవలివైపున గల అహోబిలము, నంద్యాల, ఆత్మకూరులు, మైసూరు వరకు గల భూభాగాన్ని కర్ణాటక రాజ్యంగా ప్రసిద్ధి వహించి ఉంది కాబట్టి ఈ నన్నెచోడునికి అత్యంత సమీప ప్రాంతం కావటం సరిహద్దు కావటంతో కన్నడ భాష అలవడింది.

మ|| అ మల జ్ఞాన సుదీప వర్తి గొని వృద్ధాచారుండై వేద శాస్త్రములందున్న సదర్థ

మెల్లగొని విద్య త్వీతి గావించువా/ని మహాత్ముండన బొల్చు పుణ్యనిధి వాణీముఖ్య

సర్వజ్ఞు జం/గమ లింగంబగు మల్లికార్జును సదా కల్యాణు గీర్తించెదన్[1]

నన్నెచోడుని గురువు జంగమ మల్లికార్జునుడు, ఇతనికి శ్రీశైలం నెలవై ఉంటుంది. శ్రీశైలం నన్నెచోడుని రాజ్యానికి సమీపంలో ఉండటం చేత తన గురువుని దర్శించ శ్రీశైల మల్లేశుని అర్చించి తన గురువుకే ఈ కావ్యాన్ని అంకితం ఇచ్చాడు. అలాగే వీరి మాతామహుల వంశం పలనాటి హైహయులు. పలనాటిని ఆనుకొనే ఉంది కాబట్టి ఈ కవి ఈ ప్రాంతం వాడని సత్ప్రమాణంగా కవి రాధాకృష్ణ మూర్తి నిరూపించారు.[2]

చాలామంది పాకనాడు ఇరువది ఒక్క వేయి గ్రామాలకధిపతి, ఒరయూరు, టెంకణాదిత్య వంటి వంశ క్రమానుగతంగా వచ్చే బిరుదులులాంటివని పరిశోధకులు భావించారు.[3]

ఏది ఏమైన ఈ కవి కందుకూరుని రాజధానిగా పాలించాడనటం చెరుకూరు, కొణిదెన, నన్నూరు శాసనాలు , నన్నెచోడుడు ఈ ప్రాంత కవి అని స్పష్టపరుస్తున్న బలమైన చారిత్రకాధారాలు.

కవితాస్వభావ విషయంలో నన్నెచోడుని రచన రజోగుణ ప్రధానమైంది. రాజసం భక్త్యావేశం , సహజ కవితాశక్తికి తోడై కావ్యాన్ని నడిపాయి. భావవేగం , భావతీవ్రతలు భాషనెన్నుకొని పద్య రూపంలో ప్రవర్తిల్లాయి. అష్టాదశవర్ణలు ,అలంకారాలు మొదలైన, ఈ కావ్యచ్ఛాయలు తరువాతి గ్రంథాల్లో అధికంగా పోషితాలు అయ్యాయి. నన్నెచోడుని కుమార సంభవము శుద్ధ స్వతంత్ర కావ్యంగా పరిగణింపవచ్చు అనితెలుగు విజ్ఞాన సర్వస్వంలో నన్నెచోడుని మూర్తి చిత్రణ చేసారు.

---

1. ఉం. క. త. నే, చూ. 5 సం. పు: 167
2. ప్ర. జి. ప్రా. క., పు: 219
3. పి. నరసింహారెడ్డి. ప్రాచీన తెలుగు కావ్యాల్లో తెలుగునాడు. పు: 10

ఈ కవి తెలుగు సాహిత్యానికి తన తరువాతి కవులకి ఇష్టదేవతా ప్రార్థన , పూర్వకవిస్తుతి, కుకవినింద, స్వవిషయం , కృతిపతివర్ణన, షష్ట్యంతాలు మొదలైన వానిని తొలిసారిమొదలు పెట్టి మార్గదర్శకత్వం వహించాడు . షష్ట్యంతాల తరువాత కావ్యంలోని ఇతివృత్తం గూర్చి ఒక పద్యంలో వివరించి అనుసరించాడు. ఇది పండ్రెండు ఆశ్వాసాల మహాకావ్యం . కుమార సంభవంలో ప్రబంధం అన్న పదాన్ని తొలిసారి నన్నెచోడుడు ప్రయోగించారు.[1] అది కావ్యం అన్న సాధారణ అర్థంలోనే గ్రహించాలి, అయితే ఈ కవి తొలిసారిగా జాను తెనుగు, వస్తుకవిత అనే పదాలని పేర్కొన్నాడు. వస్తుకవిత ఈ కవి సాహిత్య సిద్ధాంతానికి జాను తెనుగు తను చెప్పే పద్ధతికి చిహ్నంగా చెప్పవచ్చు.

ఈ వస్తుకవిత అనేది కన్నడ సాహిత్య సంప్రదాయాన్ని అనుసరించి తెలుగు సాహిత్యంలోకి దిగుమతి చేసుకున్న ప్రక్రియ . ఇది ప్రబంధ కవిత కంటె భిన్నమైంది. ఇది పంపకవి అనుసరించిన మార్గం ఒక మత దృష్టితో ఒక ప్రయోజనాన్ని ఆశించి ఒక మూలానికే సంబంధించినదిగాని, పెక్కు ఆధారాల నుండి సేకరించిందిగాని అయిన వస్తువును కవి స్వీయ ప్రతిభతో అపూర్వమైన మార్పులకు గురిచేస్తూ, ఏకవాక్యతను సాధించి నిర్వహించిన కావ్యం వస్తుకావ్యం . ఈ వస్తుకవితలో వస్తువును కల్పించటంలో, అలంకరించటంలో విస్తరించటంలో ఉన్న ఆసక్తి వస్తువుని రసాభిముఖం చేయటంలో లేదు. సమగ్ర కావ్య భావం కంటె సన్నివేశ చిత్రణంలో నిష్ఠ ఎక్కువ. ఈ దృష్టితో తాత్విక నేపథ్యాలతో నన్నెచోడునికుమార సంభవాన్ని అర్థం చేసుకోవాలని నన్నెచోడుడు తమిళ, కర్ణాటక, సంస్కృత రచనల్లో , శివపురాణంలో నుంచి వస్తువుని తీసుకొని తన వస్తువిద్యతో అభిమాన రూపాన్ని కల్పించి పూర్వ కుమార సంభవకథలకంటె ప్రత్యేకత కొట్టవచ్చేట్లు కుమార సంభవ కావ్యాన్ని రాసాడు.

---

1. జి, నాగయ. తె. సా. స. పు: 137

2.

ఈ కావ్య వస్తువు అనువదించు కొన్నది కాదు, అరువు తెచ్చు కొన్నది కాదు అనువుగా, అభిమానంగా కూర్చుకున్నది. ఇది వస్తు కవితలోని వస్తు స్వభావం దీన్ని నిత్య వ్యవహారంలో సుపరిచితాలైన సుందర సంస్కృతాంధ్ర శబ్దాలకి ఏర్చి కూర్చిన రచనారీతి యైన జాను తెలుగులో వ్యక్త పరిచాడు[1] జాను తెలుగులో కవిత చెప్పటం వస్తు కావ్య లక్షణం ప్రబంధ లక్షణం కాదు. దేశీ మార్గాల మేలికలయిక జాను తెలుగు అంటూ వి.సుబ్రహ్మణ్యం గారు నన్నెచోడుడని కావ్య స్వభావాన్ని ప్రక్రియా విశేషాన్ని వర్ణించారు.[2]

ఈ అభిప్రాయాన్ని బట్టి చాలామంది సాహిత్య చరిత్రకారులు అనుకున్నట్లుగా ప్రబంధ ప్రక్రియకు మూలం కుమార సంభవ కావ్యం కాదు. అది వస్తుకవితతో పిలసిల్లిన ప్రక్రియని స్పష్టపడుతుంది. అయితే ఈ కవి కవితలో వర్ణ వస్తువులోని అలంకార చమత్కృతి యే రుచి ఇదే తెలుగు విమర్శకులను ప్రబంధ ప్రథమ తీర్థంగా ప్రత్యక్షమైందని జి.వి.సుబ్రహ్మణ్యం గారు సూత్రీకరించారు.[3]

మహాకావ్య లక్షణాలతో సిండినది. దీనిలో 12 ఆశ్వాసాలున్నాయి. ధర్మార్థ కామ మోక్షాలలో ఒక్కటి ప్రయోజనం, ఉండటం , ఏక నాయకాశ్రయత్వం , పంచ సంధులు పాటించటం వంటి లక్షణాలతో కూడింది అని జి.నాగయ్య వివరించారు. ఇంకా ఆరుద్ర పరిపూర్ణమైన కావ్యంగా కుమార సంభవాన్ని పేర్కొన్నారు. నవరసాలు, అష్టాదశ వర్ణనలు, ముప్పయి రెండు అలంకారాలు, చిత్ర, బంధ కవిత్వాలు; పాత్ర చిత్రణ, పోషణ, రసోత్పత్తి కలిగేట్టు చెప్పటం దానిప్రత్యేకత అంటారు.[4]

వీరందరిలో సుబ్రహ్మణ్యం గారు సప్రమాణంగా కుమార సంభవం వస్తు కవితగా, ప్రక్రియగా అలంకారిక వర్ణనలో రుచి చూపించి ప్రబంధాలకి మార్గం వేసిందిగా భావించారు.[5]

---

1. తెలు. పు: 131.
2. జి, వి. యస్., సా. మ. చ. పు: 34, 35
3. తెలు. పు. 35.
4. జి. నా. తె. సా. స. పు: 134
5. పూర్వోత్తరం

ప్రబంధ పరమేశ్వరుడు:

ఎలాంటి సంశయాలకు తావు లేకుండా ఈప్రాంతం వాడని విమర్శకులందరు ఒప్పుకున్న కవి ఎఱ్ఱాప్రెగ్గడ. ఎఱ్ఱన జన్మత: కవి భావుకత అతనికి పరిశేషము. అతనివవపితాశయ్య పుష్ప గుంఫితము అన్న వేలూరి శివరామశాస్త్రి మాటలు అక్షర సత్యాలు[1]

తనగూర్చి, వంశం , స్వగ్రామం , పూర్వుల గూర్చి భారతారణ్యపర్వం చివరలో, నృసింహ పురాణం , హరివంశం అవతారాల్లో ఎఱ్ఱన చెప్పుకున్నారు.

భవ్య చారిత్రుడాపస్తంబ సుత్రుడు | శ్రీవత్సగోత్రుడు శివ పదాబ్జ
సంతతద్యాన సంసక్త చిత్రుడు సూర | నార్యునకు ను బోత మాంబిక కును

నందనుండిల బాక నాటిలో నీలకం | ఠేశ్వర స్థాన మై యెసకమెస గు
గుడ్లూరి నెలవున గుణ గరిష్ట తనొప్ప | ధ న్యుడద్వై తైక తప్పరాత్ము
డెఱ్ఱ నార్యుండు సకల కవీంద్ర వినుత | డైన నన్నయ భట మహాకవీంద్ర
సరస సారస్వతాంశ ప్రశస్తి తన్ను | జెందుటయు సాధుహర్షణసిద్ధి గోరి

(భా.అ.ప.7-ప.469)

వీరి తాత ఎరవోత సూరి కరాపర్తి వృత్తిమంతుడు . తాత పేరు మనవడికి పెట్టడం మనతెలుగు వారి సంప్రదాయం బట్టి . వీరికి ఎ ఱ్ఱన అ ని పేరు పెట్టారు . కరాపర్తి కాలక్రమంలో కరవది గా పిలుస్తున్నారు . దీనినుండి వీరు ఏకారణం వల్లనో వీరు మన్నేరు సమీపం లోని గుడ్లూరు కి వచ్చి స్థిరపడ్డరు . ఈ ప్రాంతం క్రీ.శ. 1300 ప్రాంతంలో కాకతీయుల పాలనలో ఉండేది. ఇది అద్దంకి సీమ లోకి చేరిన నాయంకర ప్రాంతం. దీన్ని సామంతులుగా పంటవంశ రెడ్లు పాలించేవారు.

---

1. విజ్ఞానసర్వస్వం, తెలుగు భాషాసమితి. సం. 3. పు: 734.

ఢిల్లీ సై న్యాలు రెండవ ప్రతాపరుద్రుని బంధించి తీసుకు పోయాక కాకతీయ రాజ్యం అంతరించింది. తనకున్న బలపరాక్రమాలతో వేమారెడ్డి స్వతంత్రించి అద్దంకి రాజధానిగా పాకనాటి ప్రాంతాన్ని ఆక్రమించి బందుమిత్రులకిచ్చాడు. తన తమ్ముడు మల్లారెడ్డిని సముద్ర తీర గ్రామాల మీద , ద్వీపాంతర వ్యాపారం మీద అధికారిగా నియమించాడు. కందుకూరు ఈయన రాజధాని . అన్నగారి ఆజ్ఞ శిరసావహించి విస్తారమైన , వస్తు, వాహనాదుల్ని సమకూర్చాడు. ఈ సంపదతో పాటు మహాకవి ఎఱ్ఱనను తన అన్నకి కానుకగా ఇచ్చాడు. వేమారెడ్డి ఎఱ్ఱన్న ని సకల శాస్త్ర మర్మజ్ఞునిగా ,కవీశ్వరునిగా ఆదరించాడు. ఆ తరువాతే మన్నేరు సమీపాన గుడ్లూరుని వదలి ఎఱ్ఱన గుండ్లకమ్మ తీరాన గల చదలవాడ కి నివాసం మార్చాడు, అక్కడ మల్లా రెడ్డి వల్ల మడి మాన్యాలు పొందాడు. ఈ విషయాన్ని ఆతతశ్రీతుడన్ సముసేతు చేసాడని ఎఱ్ఱన చెప్పుకోడాన్ని బట్టి తెలుస్తుంది.

మల్లా రెడ్డి రామ భక్తుడు చదలవాడలో రామాలయం నిర్మించి రామ లక్ష్మణుల విగ్రహాల్ని ప్రతి ష్టించాడు. క్రీ.శ.1325లో దీనికి వేమా రెడ్డి ఒక అగ్రహారం చంద్రగ్రహణం రోజు గుండ్లకమ్మ నదిలో ఇసుక తిన్నె మీద కూర్చొని దానం చేసినట్లు శాసనాల్లో ఉంది. దీనికి తన తమ్ముడు మల్లా రెడ్డి పేర మల్లవరం అని పేరు పెట్టారు. నేటికి అదే పేరుతో ఈ గ్రామం చదలవాడకి సమీపంలో ఉంది. ఈ సమయంలోనే ఎఱ్ఱన్నని తన అన్నకి మల్లా రెడ్డి ఇచ్చాడంటాడు. వేమా రెడ్డి ఎఱ్ఱన్నని రామాయణం రాయమనగా పూర్తిగా దాన్ని రాసినట్లు హరివంశం ఆధారంగా తెలుస్తుంది.[2]

నా తమ్ముండు ఘనుండు మల్ల రథినీ నాథుండు సిన్నాతత
శ్రీతోడన్ సమపేతు జేసి యెమిం జేపట్టి మాక్షిటం

---

1. కే. వేంకట నారాయణ రావు. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర సంగ్రహము. పు: 120
2. హరివంశం.(పూర్వ 1-39)

జేతో మోద మెలర్ప రామ కథమున్ జెప్పించియత్యుత్తమ
ఖ్యాతిం బొందితి నింక నేను దనియన్ గావ్యామృతాస్వాదనన్ (1-39)

ఈ రామాయణం గూర్చి కూచిమంచి తిమ్మకవి' సర్వలక్షణ సార సంగ్రహము'లో తొమ్మిది పద్యాల్ని ఉదాహరించాడు. ఇక్కడ ఈ రామాయణం చదలవాడ రాముని దయతో ప్రేరితుడై రాసి ఉండవచ్చు. సాహిత్యంపై భౌగోళిక ప్రభావం ఉంటుందనటానికి మల్లా రెడ్డి ఈ ప్రాంత పాలకుడవ్వటం , అక్కడి పాలనలో ఈ కవి ఉండటం యాదృచ్ఛికమైన ఆ ప్రాంత ప్రభావం ఉందని తెలియజేసే అంశాలే.

అలాగే 'నృసింహ పురాణము' అహోబల నృసింహస్వామి క్షేత్రపురాణం , పురాణ ప్రబంధం. ఎట్టన ఆ స్వామి దయవల్లే ఈ కావ్యం రాసినట్లు చెప్పుకున్నారు. ఈ కావ్యాన్ని ఆ స్వామికే అంకితమిచ్చారు.

ఘ్రోలయ వేముని పెద్ద కుమారుడు అన వేమా రెడ్డి కాలంలో (క్రీ.శ.1353-64) ఎట్టన జీవించినట్లు 'కొల్లూరు' దాన శాసనం బట్టి తెలుస్తుంది. అన వేమా భూపతి ఎట్టన్నకి' కేసర పాటి యాభై పుట్ల' చేను ధారపోసినట్లు తెలుస్తుంది. ఈ కొల్లూరు తెనాలి సమీప గ్రామం . కాబట్టి ఎట్టనకి వేగినాటి కరావర్తి, మన్నేరు మీది గుడ్లూరు, చదలవాడ, అద్దంకి, కొల్లూరు గ్రామాలతో సంబంధం ఉందని. సప్రమాణికం ఆరుద్ర నిరూపించారు.[1]

ఎట్టన ఆరణ్య పర్వశేషం ; హరి వంశం , రామాయణం , నృసింహ పురాణం అనే వాటిని రాసారు. వీనిలో రామాయణం పూర్తిగా లభించ లేదు. సుమరు నలభై పద్యాలు మాత్రమే లభిస్తున్నాయి. అరణ్య పర్వశేషం విషయంలో నన్నయ వదలివేయగా పూరించాడా ఫిల మైంది రాసాడా?అనే అంశాల్లో పండ్వాభిప్రాయాలు పండితుల్లో తొలి రోజుల్లో కాన వచ్చాయి. అందులోని శైలిని బట్టి ప్రారంభం నన్నయ వలె ముగింపు తిక్కన వలె ఉండటం గమనించిన

1. స. ఉం. సా. సం(viii) పు : 142-143.

విమర్శకులు దానిని ఎఱ్ఱనయే రాసినట్లు భావిస్తున్నారు. వేమా రెడ్డి కోరిక ప్రకారం భారతానికి ఖిలపురాణమైన హరి వంశం రాసాడు. దీనిలో పర్వ విభాగం లేదు. ఇది రెండు భాగలుగా వాటిని అశ్వాసాలు గా విభజించారు. మొత్తం 4704 పద్య గద్యాల లో ఉన్న మహా కావ్యం[1]. ఇది రెడ్డి రాజుల చారిత్రక ఆధారాల్ని , సమకాలీన సమాజాన్ని కొంత తెలియ చేస్తుంది. 'మన భూమి బోలు భూమి యెందును బుట్టరు' హరివంశం (2-102) లో అనటం ఆయన నివసించిన గ్రామాల ప్రభావమే అని ఆరుద్ర గారన్నారు. ఇక ఎర్రన నృసింహపురాణం మొట్టమొదటి క్షేత్ర మాహాత్మ్యం .తెలుగు ప్రజలకి ఆయన అందించిన గొప్ప ప్రక్రియ .

ప్రబంధ పురాణం :

కథా కథన వర్ణన శైలిల మేలు కలయిక నృసింహ పురాణం . వీరు చేసిన సాహితీ కృషికి తెలుగు ప్రజలు ముద్దుగ ప్రబంధ పరమేశ్వరుడు బిరుదు ఇచ్చారు. ఆ బిరుదే ఆయన వ్యక్తిత్వాన్ని సాహిత్య దర్శనాన్ని తెలియ జేస్తుంది. నృసింహ పురాణం దశావతారాల్లోని ఒక అవతరాన్ని గ్రహించి రాసిన పురాణ గాధ దానికి క్షేత్రమాహాత్మ్య లక్షణాల్ని జోడించాడు. అంతటితో ఆగక అష్టాదశవర్ణనలు, ఆవర్ణనల్లో అలంకారికశైలి ప్రవేశ పెట్టే రచనకి ప్రాధాన్య మిచ్చి ప్రబంధ స్పృహని పోషించాడు. అంటే పురాణ కథ, క్షేత్ర మాహాత్మ్యం , కావ్య వర్ణనలు, ప్రబంధశైలి అనే అంశాల మిశ్ర ప్రయోగం చేసి తన ప్రత్యేకతని చాటారు.

విష్ణు పురాణం :

ఈ విష్ణు పురాణ కావ్య కర్త వెన్నెల కంటి సూరన. కవిత పుట్టిల్లు వెన్నెల కంటి యిల్లు అని ప్రశస్తిని పొందిన వెన్నెల కంటి అన్న ఇంటి పేరుతో కవులు తెలుగు సాహిత్య చరిత్ర లో కనిపిస్తారు. ఒకే కుదురు నుండి భిన్న

1. ఉదే. పు: 125.

భిన్న కాలాల్లో పలువురు కవులుండటం ఈ వంశలోని ప్రత్యేకత. ఈ వంశంలో చాలా మంది తెలుగు భాషామ తల్లి పాద సేవ చేసారు. వీరి వంశం మూలపురుషుడు సూరన సోమయాజి. ఇతను వెలనాటి రాజేంద్రుని (క్రీ. శ. 1161-1181)ఎద్దనపూడి అగ్రహారాన్ని పొందారు. ఇదిప్రకాశం జిల్లలో మండల కేంద్రం . సూరన సోమయాజి మనుమడు సిద్ధన గంధ వారణుడు (క్రీ.శ. 1285) వద్ద ప్రధాన పదవి నెరపాడు. ఈయన పురాణ, రస, నానా నాటకాలం కృతులు పోషించారు. ఇతని పెద్ద కొడుకు భాస్కరుడు. ఈ వంశంలోని మలి రాయల యుగం లోని వెన్నెలకంటి సూరన్న వలె క్రీ.శ. 1382 ప్రాంతంలో ఇంకో సూరన్న కనిపిస్తున్నారు. వీరిద్దరి మధ్య తరాల అంతరముంది. వెన్నెలకంటి అన్నయ్య 'షోడశ కుమార చరిత్ర' రాసాడు. సూరన్నది అరితస గోత్రం . వీరిద్దరిది ఒకే గోత్రం అన్న ఒక్క విషయం తప్ప ఇంకే ఆధారం దొరకటం లేదు.

'విష్ణు పురాణం' రాసిన వెన్నెలకంటి సూరన బాపట్ల సమీపంలోని చారిత్రక ప్రసిద్ధిగల చెరుకూరు గ్రామంలో పుట్టి ,రెడ్డి రాజ వంశంలోని, రావూరి వీర రాఘవ రెడ్డి ని ఆశ్రయించి ఈ కావ్యాన్ని అంకితం చేసాడు. కృతి కర్త, భర్త ఇద్దరి వంశాలు యశస్సు వంతమయ్యాయి. ఈ రాఘవ రెడ్డి గుడ్లూరు ని ప్రధాన నగరం గా చేసికొని ఉదయగిరి రాజ్యాన్ని పాలించారు. ఇతని శాసనాలు క్రీ. శ. 1526-1569 సంవత్సరాల మధ్య కనిపిస్తున్నాయి. క్రీ.శ 1526 నాటికే సూరన్న ఉన్నాడని. ఇతను క్రీ.శ. 1530-1555 మధ్య జీవించి ఉంటాడని ఆరుద్ర గారు స్పష్ట పరచారు. సంస్కృత సాహిత్యంలో విష్ణు సంబంధ సాత్వీక పురాణాలు ఆరున్నాయి. ఇతనికి ముందు పిల్లల మట్టి పినవీర భద్రుడు, పోతన, హరిభట్టు వంటివారు విష్ణుపురాణాన్ని తెలుగులోకి తెచ్చారు. ఇతన్ని పోతన భాగవతం ముందు కాగిపోయాయి. ఇందులో కృష్ణావతార కథ

అధికంగా వర్ణించారు. ధర్మాన్ని బోధించే పురాణ మర్యాదని పాటించారు. ఇందులో శృంగార కతలున్నప్పటికి ఔచితీవంతం గా తీర్చి దిద్దారు.[1]

ఈ విష్ణు పురాణంలో స్థానికం గా ఉన్న అల్లూరు, గుడ్లూరు, చంచుమల, చదలవాడ, చెరుకూరు, పంగలూరు, పాకనాడు, బసవపురం , రావూరు, వెన్నెలకంటి అనే స్థలాలు కనిపిస్తున్నాయి. గోదావరి కృష్ణలతో పాటు స్థానికమైన 'మన్నేరు' నదిని వర్ణించారు.

గుడ్లూరులో వెలసిన నీలకంఠేశ్వరుడు, కేశవస్వామి, పోలేరమ్మ, పాపవినాశనం గల మన్నేరు వంటివి కనిపిస్తాయని పి.నరసింహా రెడ్డి తమ పరిశోధనలో వివరించారు.[1] వీనిని బట్టి ఈ రచయిత జీవితాంతం ఇక్కడుండి సాహిత్య కృషి చేసి తెలుగుభాషా వికాసానికి తోడ్పడ్డాడు అనవచ్చు.

<u>విప్రనారాయణ</u> :

చదలవాడ మల్లన విప్రనారాయణ చరిత్రనే ప్రబంధాన్ని రాసాడు. ఈయన "సుకవి సంస్తుత్సు శంభుదాసుని నుతింప/నేర్తునే యైన నేను వర్ణింతునతని/ చిన్న మనుమడ గావున జిరుతవాండ్రు/కొదలు పలుకులు ముద్దు చేయుదురు గాదె అని శంభుదాసుని మనుమడుగా చెప్పుకున్నారు. లింగ నామాత్యుడు, కామాక్ష్యాంబ తల్లిదండ్రులు. మల్లన కవి తొలి రోజుల్లో చదలవాడలో నివసించి తరువాత శ్రీకాళహస్తి.కార్వేటి నగరపాలకుల పోషణలో ఉన్నాడు. విప్రనారాయణ చరిత్ర తో పాటు 'రుక్మాంగద' అనే కావ్యం రాసాడు. ఇది ద్విపద కావ్యం విప్రనారాయణ చరిత్ర కావ్యాన్ని మల్లన్న కార్వేటి ఆధీశుడైన మాక రాజు కుమారుడు తిమ్మ రాజుకి (క్రి.శ 1580) అంకిత మిచ్చాడు. ఈయన వంశలో ఇంకో మల్లన ఉన్నాడు. ఈయన క్రీ.శ.1485-90 సాళువ నరసింహరాజు కొలువులో ఉన్నాడని ఆరుద్ర గారు చెప్పారు.[3] మల్లనకు ఎఱ్ఱన ఈయనకు లింగనకు కొడుకు పుడితే తన తాత పేరు పెట్టాడు

---

1. స ఆం.సా. సం.V. పు: 234-248.
2. పి.నరసింహారెడ్డి. ప్రాచీన తెలుగు కావ్యాల్లో తెలుగునాడు. పు: 164-166.
3. పూర్వోక్తం. సం.VI. పు: 86.

ఈయనే విప్రనారాయణ చరిత్ర కర్త అంటారు ఆరుద్ర.

తెలుగు సాహిత్యంలో విప్రనారాయణ చరిత్ర ఆధారంగా తాళ్లపాక చిన్నన (1545), సిద్ధిరాజు తిమ్మా రాజు (1564), చదలవాడ మల్లన్న (1580), సారంగ తమ్మయ్య (1580)లు కావ్యాలు రాసారు. వీరు పరస్పరం ఒకరి కావ్యాలు చూడకనే ఒకే కాలంలో రాసారు. తమ్మయ్య తరువాత మల్లన్న కావ్యం ప్రౌఢమైంది. ఈ కవి ఈ ప్రాంతంలోనే పుట్టి కాళహస్తి సమీపానికి వెళ్ళి కావ్య రచన చేసినట్లు చెప్పవచ్చు.

<u>పంచతంత్రము:</u>

ఈ పంచతంత్ర కావ్యాన్ని దూబగుంట నారాయణ కవి రాసారు. ఈయన దూబకుంట పురాశాసనుడని చెప్పుకోవటం చేత దూబగుంట గ్రామానికి కరణం అయి ఉంటాడు అని సాహిత్య చరిత్రకారులు పేర్కొన్నారు.[1]

నారాయణ కవి కరణంగా ఉన్న దూబగుంట పేరుతో పూర్వపు నెల్లూరు జిల్లాలో మూడు గ్రామాలు ఉన్నాయి. వీటిలో నారాయణ కవి ఉదయగిరి సమీపంలోని దూబగుంట వాడని ఆరుద్ర ఊహించారు. వారే తరువాత పరిశోధకులు ప్రకాశం జిల్లాలోని కనిగిరి సమీపంలో గల దూబగుంట నారాయణ కవి నివాసం అంటున్నారు అని పేర్కొన్నారు.[2]

సంస్కృతంలో విష్ణు శర్మ రాసిన పంచతంత్రం భారతీయ కథా సాహిత్యానికి భాండాగారం వంటిది. దీనిని భారతీయ, భారతీయేతర భాషల్లో అనేక మంది కవులు అనువదించారు. లభిస్తున్న వరకి తెలుగులో మొట్టమొదట సంపూర్ణ పంచతంత్రం అందించిన ఘనత దూబగుంట నారాయణ కవికి దక్కుతుంది. వీరు దీన్ని ఉదయగిరిపాలకులు పూసపాటి వంశంలోని బసవరాజు కోరికపై అనువాదం చేసారు.[3]

---

1. కందుకూరి, వీరేశలింగం. ఆంధ్రకవుల చరిత్రము (సం. 1) పు: 686.
2. తి. న. ఆం.సా. (సం.IV) పు: 234
3. ఆఁ. పు: 235

వీరి పంచతంత్రంలో రస పుష్టి లేకున్నా సలక్షణం అయిన లోకోక్తులు, మృదుమధురం అయిన తెలుగు పదాల్తో నిండి ఉంది అని కందుకూరి వీరేశలింగం గారు అన్నారు. నారాయణ కవి దీన్ని 1300 గద్య పద్యాల్లో అనువాదం చేసారు.

<u>నాసికేతోపాఖ్యానము</u> :

ఈ నాసికేతోపాఖ్యానము కావ్య కర్త దగ్గుపల్లి దుగ్గన. ఈయన తనగూర్చి, ఈ కావ్యం గూర్చి ఇది శ్రీ మత్కమలనాభ పౌత్ర మారయమాత్యపుత్ర కవి సార్వభౌమ సకల విద్య సనాథ శ్రీనాథ కవీంద్ర ప్రసాద లబ్ద కవితా విశేష దగ్గుపల్లి తిప్పనార్యప్రియ తనూజ దుగ్గన నామదేయ ప్రణీయంబైన నాసికేతోపాఖ్యానంబను మహాప్రబంధంబు అని చెప్పుకున్నారు.[1]

దుగ్గన ఇందులో శ్రీనాథుని వల్ల కవిత్వం వచ్చిందని చెప్పుకున్నాడు. ఇంకా "శ్రీనాథ సుకవి కూరిమి చేయు మరిది"వి అంటూ స్పష్టంగా శ్రీనాథుని బావమరిదిని అని చెప్పుకున్నాడు. దీనిసిబట్టి దుగ్గన శ్రీనాథుల బంధుత్వం పిడదీయ రానిది.[2]

ఈ కావ్యంలో దుగ్గన పేర్కొన్న దగ్గుపల్లి ఎక్కడ ఉంది అని ప్రశ్నించుకొని కృష్ణా జిల్లా బందరు తాలూకాలోనూ, గుంటూరు జిల్లా తెనాలి మండలంలో గల దగ్గుపల్లిలు, ప్రకాశం జిల్లాలోని చీరాల ఇంకొల్లు దారిలోగల దగ్గుబాడు గ్రామం కావచ్చు అని చాగంటి శేషయ్య ఊహించారు.[3]

తనకు పూర్వం ఉన్న సాహిత్య చరిత్రల ఆధారంగా, దుగ్గన పోషకులు చెందలూరి అధిపతులు, పూసపాటి బసవరాజు మంత్రి అయిన దేవయామాత్యునికి కాంచీపుర మాహాత్మ్యాన్ని ఇతని పెద తండ్రి కొడుకు గంగయ మంత్రికి నాసికేతోపాఖ్యానము అంకితం చేయటాన్ని బట్టి చందలూరికి సమీపంలోని దగ్గుబాడు గ్రామం దుగ్గన స్వగ్రామం కావచ్చు అని కవి

---

1. 2. ఆ. స. ఆం. సా. (సం. III) పు. 400, 403.
3. చాగంటి, శేషయ్య. ఆం. క. తొ. సం. 6. పు: 101.

రాధాకృష్ణమూర్తి భావించారు.

దుగ్గన స్వయంగా పాకనాటిలోని కాలపట్టణానికి చెందిన శ్రీనాథుడిని తన బావగా, గురువుగా పేర్కొనటం ఈ కాలపట్టణం ఒంగోలుకి తూర్పుగా ఉన్న కొత్త పట్టణం గా కవి గారు భావిస్తున్నారు కాబట్టి దీనికి సమీపంలోని దగ్గుబాడు గ్రామాన్ని వారు ప్రతి పాదించారు.[1]

దుగ్గన దగ్గుబాడు గ్రామానికి చెందిన వాడు కావచ్చు, కాక పోవచ్చు కాని ఈ కవి ఇక్కడి చందలూరి వంశీకులని ఆశ్రయించి, వారికి తన కావ్యాల్ని అంకితం చేసాడు కాబట్టి ఈ ప్రాంతం తో దుగ్గనకు సంబంధం కలదు అని చెప్పవచ్చు.

దుగ్గన ఈ నాసికేతోపాఖ్యానంలో నిరంతరం బ్రహ్మచర్యం పనికి రాదు అనీ, మునులు సహితం గృహస్థాశ్రమం స్వీకరించాలనీ ప్రబోధించాడు. ఉద్దాలకుడు, బ్రహ్మ మానస పుత్రుడు. ఆతడి కొడుకు నాసికేతుడు అ న్వర్థనామధేయుడు. బ్రహ్మ శాపం ప్రభావం వలన తన తల్లిదండ్రులు అయిన ఉద్దాలక, చంద్రవతిలకు నాసికేతుడు వివాహం చేయటం , తండ్రి శేషావసాన యమలోకానికి పోయి రావటం ప్రధాన కథ.సాహిత్య చరిత్రకారులు ఈ కావ్యంలో రసం ఏది? నాయకుడు ఎవరు? అన్న ప్రశ్నలు వేసుకొని ఉద్దాలకుని నాయకునిగా శాంతరసం ప్రధాన కావ్యంగా కొందరు, నాసికేతుని నాయకునిగా, అతడినే ఫలగ్రహీతగా నిరూపిస్తూ అద్భుతరస ప్రధాన కావ్యంగా కొందరు భావించారు.

జీ.వి.సుబ్రహ్మణ్యం దీనిని అద్భుతరస ప్రధాన కావ్యంగా నిరూపించారు. శ్రీనాథ యుగంలో కొఱవి గోపరాజు, మట్ల అనంతామాత్యుడు అద్భుత కథా కావ్య నిర్మాతలు. దుగ్గన కూడా అద్భుతరస కావ్య నిర్మాత. ఇందులో కార్యం ప్రవర్తిల్లే తీరు అపూర్వంగా ఉండేటట్లు

1. ప్ర.జి.సా.క. పు: 194-195.

చిత్రించడం కారణాలుగా చూపించారు.

దుగ్గన అలభ్య కావ్యం కాంచీపుర మాహాత్మ్యం . మూడు ఆశ్వాసాల వరకే లభించిన నాసికేతోపాఖ్యానం పెద్దన లాది ప్రముఖ కవుల పైన ప్రభావం చూపగలిగిన, చూరగొంచిన కవి సామాన్యుడు కాదు అంటారు ఆరుద్ర.

ఈ ప్రబంధంలోని పూర్వ భాగం నాసికేతుని అపూర్వ జననం గురించి, అఘటనాఘటనా సమర్థమైన విధి విలాసం గురించి అద్భుతరసం సంధానించిన ఒక చిత్ర కథ. ఇటువంటిది ఆంధ్ర వాఙ్మయంలో ఇంకోటి లేదు అనే ప్రశంసలు అందుకున్నది ఈ నాసికేతోపాఖ్యానం .

శృంగార నైషధము :

"సంతరించితి నిండు జవ్వనంబున యందు హర్షనైషధ కావ్య మాంధ్రభాష" అని శ్రీనాథుడు ఈ శృంగార నైషధం ను రాసాను అని చెప్పుకున్నాడు. ఈ కావ్యాన్ని కొండవీటి రాజ్యాధిపతి పెదకోమటి వేమారెడ్డి మంత్రి అయిన మామిడి సింగనకు అంకితం చేసాడు. ఈ కావ్య ప్రశస్తి, శ్రీనాథుని శక్తి సామర్థ్యాలు లోక ప్రసిద్ధమే.

శ్రీనాథుడు భీమాంబా, మారయామాత్యుల పుత్రుడు. కమలానాభామాత్యుని మనుమడు. కమలనాభామాత్యుడు కాల్పట్టణాధీశుడు అంటే కాల్పట్టణం అనే గ్రామానికి కరణంగా ఉండవచ్చు అని పరిశోధకుల అభిప్రాయం . ఈ కాల్పట్టణం ఆంధ్ర దేశంలో ఎక్కడ ఉంది అనే విషయంలో తెలుగు సాహిత్య చరిత్ర కారులలో భిన్నభిప్రాయాలు ఉన్నాయి. అయితే ఇది సముద్ర తీరానికి చెందిందని అందరూ ఒప్పుకున్నారు. అది నెల్లూరు నుండి కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం వరకు ఎక్కడో ఒక చోట ఉండాలని వెదికారు.

బెండపూడి అన్నయ మంత్రి శ్రీనాథుని బాకనాటింటి వాడవు బాంధవుడవు/ కమల నాభుని మనుమడ వీమలమతివి అని సంబోధించాడు. అన్నయ మంత్రి పెదకోమటి వేముని ఆస్థానంలోని వాడు. ఆయనకు శ్రీనాథుడు తన భీమఖండం అంకితం చేసాడు.

శ్రీనాథుడు స్వయంగా 'పాకనాటింటివాడ'ను అని 'కాశీ ఖండము'లో చెప్పుకున్నాడు. ఈ పాకనాడు లో నేటి ప్రకాశం జిల్లాలోని అధిక భాగం వ్యాపించి ఉందని ముందే ఈ పరిశోధనలో వివరించటం జరిగింది. ఈ కాల్పట్టణం ఒంగోలు సమీపంలోని కొత్తపట్టణంగా కందుకూరి వీరేశలింగం , మచిలీపట్టణం సమీపంలోని 'కలపట' లేదా ఒంగోలు సమీపంలోని కలిస్తాన్ కోట అని ఆరుద్ర, నెల్లూరు సమీపంలోని కృష్ణ పట్టణం అని చిలుకూరి వీరభద్ర రావు, మరుపూరి కోదండరామి రెడ్డి భావించారు. కానీ, మచిలీపట్టణం , నెల్లూరు పాకనాడు ప్రాంతంలోకి రావని చెప్పవచ్చు.

"బాలసఖుడవు శైవ ప్రబంధమొకటి

యవధరింపుమనోవర" అని శ్రీనాథుని బాల సఖుడు అవచి తిప్పయ్య సెట్టి 'హరవిలాస' కావ్యాన్ని అంకితం చేయించుకున్న విధం లోక ప్రసిద్ధమే. ఈ అవచి తిప్పయ్య సెట్టి అవచి దేవయ్య సెట్టి కొడుకు. దేవయ్య ప్రోలయ వేమా రెడ్డిని ఆశ్రయించి మోటుపల్లి ప్రధాన కేంద్రంగా ద్వీపాంతర వ్యాపరం చేసాడు. తిప్పయ్యకు, శ్రీనాథునికి ఇక్కడే స్నేహం కుదిరి ఉండవచ్చు కాబట్టే ఆరుద్ర కాల్పట్టణం ఈ మోటుపల్లికి సుమారు 50, 60 మైళ్ల దూరంలో ఉండవచ్చు అన్నాడు. దాన్ని బట్టే కవిరాధా కృష్ణ మూర్తి ఈ కాల్పట్టణం లేదా కలిస్తాన్ కోటను ఒంగోలుకి తూర్పున సముద్ర తీరం లో గల కొత్త పట్టణంగా భావించారు.

నాయని సుబ్బారావు రాసిన 'జన్మభూమి' కావ్యానికి నాయని కృష్ణ కుమారి పీఠిక రాస్తూ పాకనాడు, అందలి శ్రీనాథుని జన్మస్థలం గూర్చి చర్చించారు. కృష్ణ కుమారి గారి పెదనాన్న నాయని నరసింహారావు పై వాదనలు అన్ని ఎరిగి వానికి భిన్నమైన, సముద్ర తీరంలోని పాదర్తి గ్రామాన్ని కాల్పాట్టణంగా నిర్ణయించారు. ఈ పాదర్తికి దక్షిణపు సరిహద్దే వీరేశలింగం , ఆరుద్ర, కవిరాధాకృష్ణ మూర్తి ప్రతి పాదించిన కొత్త పట్టణం ఉంది. ఈ పాదర్తికి చాలా ప్రాచీన చరిత్ర ఉందని, ఇక్కడ ఉన్న వ్యాపార కుటుంబాలు ద్వీపాంతర వ్యాపారం చేసేవారు అని, అక్కడి బలిజ నాయకుల వత్తిడి వలనా వ్యాపార కుటుంబాలు చెల్లాచెదరు అయ్యాయి. వారిలో కొందరు నాటి ఈ ప్రాంత పాలకుడు మందపాటి రాంచంద్ర రాజు అండతో 18వ శతాబ్ద ప్రాంతంలో అల్లూరు వొలిమేరలో ఒక గ్రామాన్ని నిర్మించుకున్నారు. ఆ గ్రామ మే కొత్త పట్టణం . శ్రీనాథుడు 18వ శతాబ్దానికి పూర్వుడు కాబట్టి (క్రీ.శ. 1385-1475) 18వ శాతాబ్దం లో ఏర్పడిన కొత్తపట్టణం కాల్పట్టణం కావటానికి వీలు కుదరదు. శ్రీనాథుడు పేర్కొన్న కాల్పట్టణం లోని కాలు పాదర్తిలోని పాద శబ్దానికి సమానార్థంగా నాయని నరసింహారావు భావించి పాదర్తి గ్రామమే శ్రీనాథుని జన్మస్థానంగా అభిప్రాయ పడ్డారు. పైగా కొత్తపట్టణానికి, పాదర్తికి మధ్య ఒక బజారు మాత్రమే అడ్డంగా ఉంది అని నాయని కృష్ణకుమారి పేర్కొన్నారు.①

ఈ పాదర్తి గ్రామ ప్రతిపాదనకు నాయని నరసింహారావు చారిత్రక ఆధారాలను చూయిస్తూ శ్రీనాథునికి తెలుగు రాయలకు గల అనుబంధాన్ని నిర్దేశించారు. కొండవీటి రెడ్డి రాజ్యానికి విద్యాధికారి శ్రీనాథుడు. పెదకోమటి వేముని మరణానంతరం రెడ్డి రాజుల ఆశ్రయాన్ని కోల్పోయి ప్రౌఢ దేవరాయల ఆస్థానం వైపు పయనిచటానికి వొదిలి పాలకుడు అయిన తెలుగు రాయలు కారణం అంటారు. సంబురాయల వంశం వారు

1. మాత్సకిలాలు. పీఠిక.

తొలుత రెడ్డి రాజులకు సామంతులు అయినప్పటికి విజయనగరం బలపడిన తరువాత వారికి సామంతులుగా మారి వొదిలి పరిసర ప్రాంతాలను పాలించారు.

తెలుగు రాయలకు, శ్రీనాథునికి బాల్య పరిచయం ఉన్నట్లుగా కనిపిస్తుంది. శ్రీనాథుని దృష్టిలో అవచి తిప్పయ్య ఎట్టివాడో, ఈ మొదటి తెలుగు రాయలు అట్టివాడే కాబట్టే వారిద్దరిని ఒకే తీరులో "అక్షయంబుగ సాంపరాయని తెనుంగాధీశ కస్తురికా బిక్ష దానము సేయరా!" "ఖసీ మీరన్ సుర రాణి సిండుకొలువై కూర్చున్నచో నీకరాభ్యనంబున్ నుతియించురా, అవచి తిప్పా!" అని సంబోధించాడు. ఈ సంబోధనలు పదవీభ్రష్టుడై రాజుల్ని వెదుకుతు అపరిచితులను సంబోధించినట్లుగా కనిపించదు. కాబట్టి తనకి తిప్పయ్య సెట్టితో ఉన్న సాన్నిహిత్యం , తెలుగురాయలతో ఉన్నట్లు స్పష్ట పడుతుంది అని నాయని నరసింహారావు భావించారు.[1]

ఈ తెలుగు రాయలు సంబురాయల కుమారుడు, దేవరాయల సామంతుడు. వీరి శాసనాలు వొదిలి పరిసర ప్రాంతాలలో లభించాయి. శ్రీనాథుని కాల నిర్ణయంకు ఆధారాలు చూపుతు కొర్ల పాటి శ్రీ రామ మూర్తి తెలుగు రాయలు సంత రావూరు, సింహాచలంలలో క్రీ.శ 1428లోనూ, నూతలపాడు గ్రామంలో , వేయించిన శాసనాలూ, తెలుగు రాయల సుకృతార్థం చెన్నయ క్రీ.శ. 1444లో సంతరావూరులో వేయించిన శాసనంలు పేర్కొన్నారు.[2] వీనిలోని సంతరావూరు, నూతల పాడు గ్రామాలు వేటపాలెం , పర్చూరు మండలాలలో ఉన్న గ్రామాలు. ఈ కాల్పట్టణం శ్రీనాథుని కావ్యాలలోనే కాక రండబల్లి శాసనంలోను కనిపిస్తుంది. కొమఱ్రాజు లక్ష్మణ రావు గారు శాసనాలు సేకరిస్తూ శ్రీనాథుని తాత ఊరు వారధి తటం ఉండాలని వెదికించారు. ఈ కాల్పట్టణము C.5 లో 27వ పంక్తిలో కల్పట్టనముగా కనిపిస్తుంది. రండబల్లి గుంటూరు జిల్ల బాపట్ల తాలూకాలోనిది అనీ, దీనికాలం

---

1. అదె.
2. కొర్లపాటి శ్రీరామమూర్తి . శ్రీనాథుడు. పు. 54.

క్రీ.శ 764-799 అని వారు గుర్తించారు[1] ఇక్కడి వేటపాలెం సమీపంలోని మోటుపల్లికి బాపట్ల పరిసర ప్రాంతాలు 20,30 కిలోమీటర్ల దూరంలో ఉంది.

శ్రీనాథుడు భీమేశ్వర పురాణంలో "నాకవిత్వంబు సిజము కర్ణాటక భాష" అని పేర్కొన్నాడు. ఇందులోని కర్ణాటక భాష పద బందాన్ని కొందరు విమర్శకులు కర్ణాటక ప్రభువులగు విజయనగరాధీశులకు లోబడి ఉన్న దేశంలో ప్రజలు మాట్లాడు భాషగానూ, మరికొందరు శ్రీనాథుని శైలిగాను భావించారు[2]

శ్రీనాథుని కాలంలో కొంత పాకనాడు, కొంత కమ్మనాడు కలిపి కర్ణాడుగా చెలామణి అయ్యేవని చెప్పవచ్చు అందుకే తన భాషా ప్రౌఢివల్ల సంస్కృతం , పలుకునుడికారం వల్ల తెలుగూ అయినా మొత్తం మీద తనది కర్ణాటక భాష ని శ్రీనాథుడు చెప్పుకున్నట్లుగా ఆరుద్ర కర్ణాట భాష పద బందాన్ని వివరించారు[3]

వేంగినాడులోని స్వచ్ఛమైన తెలుగు భాషకు భిన్నంగా అక్కడి షష్ఠితుల చిన్న చూపుకు లోనవుతూ వచ్చిన పాకనాటి సీమలో వాడుకలో ఉన్న తెలుగు భాష అనీ, కర్ణాట అధీశుల ఆధీనంలో ఉండటం వల్ల ఆ సీమలోని భాషకు ఆ వేర్పాటు కలగడం ఆ పేరు నిలిచి ఉంటుంది అని కర్నాట భాషాపదాన్ని నాయని కృష్ణ కుమారి వారు వివరించారు[4]

పాకనాటికి చెందిన కవులు శ్రీనాథుని మా పాకనాటి వాడు, మా యనుంగు దాత ని మావాడు, మా ప్రాంతం వాడు అని ప్రియంగా పిలుచుకున్నారు అని కవి రాధాకృష్ణ మూర్తి శ్రీనాథుడు ఈ ప్రాంతం వాడని ప్రతి పాదించారు. ఇంకా వీరు శ్రీనాథుడు బాల్యంలో నోమరాజు పల్లెలోని పిల్లల మట్టి పెద్దన వద్ద అవచి తిప్పయ్య, పంట మైలారు రెడ్డి (పైడిపాడు), వొదిలి తెలుగురాయలు, ఉదయగిరి మంత్రి పిస్సన్నతో కలసి చదువుకొని ఉండవచ్చు

---

1. బూదరాజు రాధాకృష్ణ. (శ్రీ చిలకమర్తి సాహిత్యం. పు: viii

2. జి. నా. తెలుగు సాహిత్య చరిత్ర. పు: 482.
3. ఆ. సం. ఉం. సా. (సం.(iii)) పు: 318
4. నా. సు. జ. భూ. పు: 10

అంటారు. శ్రీనాథుడు దగ్గుబాడు ఆడ పడుచుని వివాహం చేసుకున్నాడు అని అనేక ఉపపత్తులు చూయిస్తూ వారు శ్రీనాథుని జన్మ స్థలం కొత్తపట్టణం గా భావించారు.①

పైన పేర్కొన్న ఆధారాలను బట్టి కాల్పట్టణం , కందుకూరి వీరేశలింగం , ఆరుద్ర, కవిరాధకృష్ణ మూర్తి వంటి వారు పేర్కొన్న కొత్త పట్టణం గాని, నాయని నరసింహారావు పేర్కొన్న పాదర్తి గాని కావచ్చు.

15వ శతాబ్దం అంతా ఆవరించుకున్న యుగ కర్త శ్రీనాథుడు. శ్రీనాథుడు భారత, రామాయణ, హరివంశ ప్రభావం నుండి తెలుగు కావ్యాన్ని ముందుకు నడిపించి దానికి ప్రౌఢ కావ్య గౌరవాన్ని కల్పించాడు. ఆయన అనుకర్త కాడు పూర్వ యుగ ప్రవర్తిత ప్రక్రియలు అన్నిటికి కావ్య రూప ప్రయోగాలను సంతరించి పెట్టాడు. కావ్య స్పృహని బ్రతికించాడు. శ్రీనాథ యుగం కావ్య యుగంగా, శ్రీనాథుడు యుగకర్తగా స్థిరీకరించటం జరిగింది అంటారు జి.వి. సుబ్రహ్మణ్యం.② ఈ మాటలు తెలుగు సాహిత్యంలో శ్రీనాథునికి గల ప్రత్యేకతను, తెలుగు వారికి శ్రీనాథుడు అందించిన కావ్య ప్రక్రియను వివరించేవి.

శ్రీనాథుడు బహుగ్రంథకర్త బ్రహ్మోదత్త వరప్రాదుడై శృంగార నైషధము, హర విలాసము, భీమేశ్వర పురాణము, కాశీఖండము, శివరాత్రిమహాత్మ్యము, క్రీడాభిరామము, పలనాటి వీర చరిత్రము. లభిస్తున్న ప్రసిద్ధ రచనలు. వీనిలో క్రీడాభిరామ కర్తృత్వం వివాదగ్రస్తం.③

మరుత్తరాట్చరిత్ర, శాలివాహన సప్తశతి, పండితారాధ్య చరిత్రము, ధనంజయ విజయము నందనందన చరిత్రము, కామ శాస్త్రము, కాటమ రాజు కథ, వల్లభాభ్యుదయము, మానసోల్లాసము, రామాయణపు పాట శ్రీనాథుని అలభ్య కావ్యాలు.

---

1. ఆం. సా. చ. పు: 365, 366.

2. సా. చ. ప్ర: 109, 110

3. కే, కా. కృ. మూ. ప్ర. జి. ప్రా. క. పు. 370.

శ్రీనాథుని రచనలన్నింటిలో శృంగారనైషధం , హర విలాసం తలమానికం వంటివి. శ్రీనాథుని సిండు యవ్వనంలో శృంగారనైషధాన్ని రాసి మామిడి సింగన్నకు అంకితం చేసాడు అని ప్రారంభంలో చెప్పటం జరిగింది. శ్రీనాథునికి తొలిసారి కొండవీడుని పరిచయం చేసింది అవచి తిప్పయ. నాడు రాజ దర్శనం అయిందో లేదో కాని మంత్రుల దర్శనం మాత్రం జరిగింది అనవేమారెడ్డి వద్ద మంత్రులుగా మామిడి పెద్దన్న ఉన్నారు. ఈయనకు వేమనామాత్యుడు, ప్రెగ్గడన్న, సింగన్నలు కొడుకులు.

శ్రీనాథుడు తన బాల్యంలో రాసిన మరుత్తరాచ్చరిత్ర, పండితారాధ్య చరిత్ర కావ్యాలను "జగము నుతింపగ జెప్పితి , ప్రెగడయ్యకు నాయనున్గు బెద్దనకు గృతుల్" అన్న శృంగార నైషధ పద్య పాదాన్ని బట్టి ఆరుద్ర వాటిని మామిడి సింగన్న అన్నలు వేమయ, ప్రగ్గడయ్యలకు అంకితం చేసాడు అని నిరూపించారు. వీనిని బట్టి మామిడి వారి కుటుంబంతో శ్రీనాథునికి బలమైన అనుబంధం ఉంది అని చెప్పవచ్చు.

శృంగార నైషధంలోని నలదమయంతుల కథ ప్రఖ్యాతం . శ్రీ హర్ష నైషధ కావ్యానికి స్వేచ్చాను వాదం . శ్రీనాథుడు శృంగార నైషధం రాసేప్పటికి తెలుగు సాహిత్యంలో వీరశాంత రసాల వెనక శృంగార రసం ఉండేది. ఈయన శృంగార రసాన్ని మూడో వరస నుండి మొదటి వరుసలోకి లాగి నిలబెట్టాడు. అంగి రసంగా ప్రతిష్టించాడు. రసం శ్రీనాథుని రచనా ధ్యేయం, రీతి అతని మార్గం . రసోన్ముఖమైన విశిష్ట పద రచనా మార్గాన్ని మార్గ కవితకు చూపించి ఆంధ్ర సాహిత్యంలో నూతన దారులు, విశిష్ట పద్ధతిని వెలయించిన విద్వత్కవి శ్రీనాథుడు అని జి.వి.సుబ్రహ్మణ్యం అన్న మాటలు శ్రీనాథుని శృంగార నైషధం అందలి అతని శైలి తెలుగు సాహిత్యానికి తెచ్చిన నూతనత్వం గమనించవచ్చు.

హరవిలాసం తన బాల్య మిత్రుడు అయిన అవచి తిప్పయ్యకు అంకితం చేసాడు. శ్రీనాథుడు వీర శాంత రసాలను త్రోసి భక్తి, శృంగారాలను అంగి రసాలుగా ప్రతిష్టించాడు. కాబట్టే శివభక్తి ప్రధానమైన హరవిలాసం , భీమ ఖండం , కాశీ ఖండం, శివ రాత్రి మాహాత్మ్యం వంటి కావ్యాలు రాసాడు.హరవిలాసం విలాస కావ్యాల్లో మొదటిది. దీనిలో ఏక వాక్యత శైవ మతస్థుల జ్ఞాన సూత్రం అంటారు. జి.వి.సుబ్రహ్మణ్యం[1].

శ్రీనాథుడు క్షేత్ర పురాణ ప్రక్రియలో భీమఖండం , కాశీ ఖండం , శివరాత్రి మాహాత్మ్యం కావ్యాలు రాసాడు. ఈశ్వరార్చన కళాశీలుడై పై మూడు శివ పురాణాలను రాసాడు. వీనిలో భీమ ఖండాన్ని బెండపూడి అన్నయామాత్యునికి, కాశీ ఖండం వీర భద్రా రెడ్డికి శివ రాత్రి మాహాత్మ్యం ముమ్మడి శాంతయ్యలకు అంకితం ఇచ్చాడు.

శ్రీనాథుడుపలనాటి వీర చరిత్రలోని కల్లు ప్రతిష్ట, బాల చంద్రుని యుద్ధం అనే రెండు ప్రకరణాలు రాసాడట[2]. ఇందులో నలగాముడు జరగబోయే యుద్ధంలో తన పక్షం చేరమని ఆహ్వానించిన రాజులలో వొదిలి రాజుల ప్రస్తవన కావాలనే శ్రీనాథుడు తెచ్చాడు అని నాయని నరసింహా రావు వారు పేర్కొన్నారు.

'పల్నాటి వీర చరిత్ర'వలె కనిగిరిప్రాంతానికి చెందిన యాదవరాజు కాటమరాజు కథని గ్రహించి వీరగాథగా మలచాడు. దీనిని ద్విపదలో రాసినట్లు భక్తవత్సల కవి తన పద్య కాటమరాజు కావ్య అవతారికలో "శ్రీనాథుడను కవిశ్రేష్టుండు ద్విపదగా రచియించెఁగాటమరాజు చరిత గంగల పిన ఎల్లయ"శ్రీనాథువచన పద్ధతిని కాటమరాజు కథని రచించినాను అని తెల్పినారు అని వేటూరి, మల్లంపల్లి వారుపేర్కొనిన విధం జి.నాగయ్య తన ద్విపద

---

1. సా.చ.చ. పు:109.
2. తదే! పు: 469

వాఙ్మయంలో వివరించారు.

ఈ కావ్యాన్ని రాసినట్లుగా తిమ్మావజల కోదండ రామయ్య, బిరుదు రాజు రామ రాజు వంటి జానపద సాహిత్య పరిశోధకుల అభిప్రాయాలను కాటమ రాజు కథల గ్రంథకర్తలు పేర్కొన్నారు. కనిగిరి నేటి ప్రకాశం జిల్లాలోని చిన్న పట్టణం పాకనాటిలోన భాగం కాబట్టే తనకు సమీపంలోని తన ప్రాంతానికి చెందిన వీరగాథని గ్రహించి శ్రీనాథుడు కావ్యంగా మలచాడు అని చెప్పవచ్చు.

<u>శృంగార శాకుంతలము</u> :

పిల్లల మఱ్ఱి పిన వీర భద్రుడు ఈ శృంగార శాకుంతల ప్రబంధ కర్త. ఇతివృత్తం ప్రఖ్యాతం . భారత ప్రోక్త కథమూల కారణముగ/గాళిదాసుని నాటక క్రమము కొంత అని ఈ కృతిపతి చిల్లర వెన్నయామాత్యుని కోరిక మేరకు వ్యాస కాళిదాసుల కథలను అనుసరించి శృంగార రస ప్రధానంగా ఈ ప్రబంధాన్ని రూపొందించారు[1] ఇది నాలుగు ఆశ్వాసాలతో ఏడువందల ఇరవై రెండు పద్య గద్యాలతో కూడి ఉంది.[2] ఈపిల్లలమఱ్ఱి పిన వీరభద్రుని పూర్వులు నల్లగొండజిల్లాలోని పిల్లలమఱ్ఱి గ్రామానికి చెందిన వారు. వీరు ఏ కారణం వల్లనోఆ గ్రామాన్ని వదలి, పాకనాటికి వచ్చారో గాని శ్రీనాథుని బాల్య సఖుడు అయిన అవచి తిప్పయ్య సెట్టికి పిల్లల మఱ్ఱి పెద్దన్న అక్షరాభ్యాసం చేసాడు అని శ్రీనాథుడు తన హరవిలాసం పీఠికలో

పిన్ననాడు సత్కరుణ బిల్లలమఱ్ఱి మహాప్రధానొప
ద్దన్న గురూత్తముండు తగనక్షరశిక్షయు దైవమార్గసం
పన్న తయున్ వివేక పరిపాటియునుం గృపసేసె నర్థినే
యన్నకు నట్టి సెట్టి త్రిపురాంతకు సిందగు బ్రస్తుతించెదన్ అని

ప్రస్తుతించాడు.పిన వీరభద్రుని తండ్రి గాదిరాజుపీరి వంశంలోని వారందరుకవులే.[3]

---

1. ఉదే. పు: 245.
2. ఉ. సా. ఆం. సా (సం-IV) పు: 312.
3. కా. పు. మూ. పు: 352-354.

ఈ కృతి పతి చిల్లర వెన్నయ మంత్రి, ఇక్కడి కందుకూరు సమీపంలోని నోమరాజు పల్లె నివాసి. ఈయన స్థితి పరుడే కాని ప్రభువు కాదు. ఇది చాల చిన్న గ్రామం . కాని ఏ సామాన్య కవి వర్ణించని రీతిలో దాన్ని విశేషంగా వర్ణించాడు. కాబట్టి ఇది వారి స్వగ్రామమై ఉండవచ్చు అనికవిరాధాకృష్ణ మూర్తి భావించారు[1]. నెల్లూరు, బిట్రగుంట లేదా నోమరాజుపల్లెలోనో పిన వీరభద్రుడు ఉండేవాడు. అని ఆరుద్ర అభిప్రాయ పడ్డాడు. మిగిలిన ప్రాంతాలు ఏమోకాని శృంగార శాకుంతల కృతిపతి గ్రామం అయిన నోమరాజు పల్లెలో మాత్రం పిల్లల మట్టి పిన వీర భద్రునికి ఏవిధమైన సంబంధం లేదు అని చెప్పలేం.

ఈ నోమరాజు పల్లెకు సమీపంలో ఎట్టన జన్మ స్థలం అయిన గుడ్లూరు గ్రామం ఉంది. ఏ కారణం చేతనో కాని ప్రబంధ పరమేశ్వరుని తన కావ్య అవతారికలో పిన వీర భద్రుడుపేర్కొన లేదు. కాని ఆయన వలె అష్టరసాలను పేర్కొన్నాడు. క్రీ.శ.14, 15 శాతాబ్దాలలో ఈ ప్రాంతంలోని విద్వాంసులు అష్ట రస వాదులను కోవాలి. ఈయన పాకనాటికి చెందిన కవిసార్వభౌముని అడుగు జాడల్లో నడిచారు[2]. ఎట్టన, శ్రీనాథుడు, పిన వీర భద్రుడు అలంకారిక ప్రధానమైన ప్రబంధ రచనకు మార్గ నిర్దేశనం చేసారు. వీరు క్రమాను గతంగా ప్రభావం చూపిన వారు, అనుసరించిన వారు. పిన వీరభద్రుని అన్న పెద వీర భద్రుడు వీరుడు. సాళువ నరసింహరాయల వద్ద పెద్ద అధికార పదవిలో ఉన్నవాడు. కాబట్టే తన జైమిని భారతాన్ని నరసింహరాయలకు అంకితం చేసాడు.

మనుచరిత్ర :

అల్లసాని పెద్దన మనుచరిత్ర లోక ప్రసిద్ధమైన ప్రబంధం.దీని అసలు పేరు స్వారోచిషమను సంభవము.దీన్ని శ్రీకృష్ణదేవరాయలకు

1. ప్ర.జ.ప్రా.క. పు: 254.
2. ఆ,స.ఉం.సా. (సం.IV) పు: 310.

అంకితం చేసాడు. దీనికి పూర్వం హరికథాసారం అనే కావ్యాన్ని రాసి తన గురువు అయిన శఠగోపయతికి అంకితం చేసాడు. నేడు ఇది అలభ్యం .

అల్లసాని పెద్దన కృష్ణ దేవరాయలచే గండ పెండేరం తొడగించుకొని నోరార ఆంధ్ర కవితా పితా మహ అని పిలిపించుకొనిన మహాకవి. ఈయన చొక్కానామాత్యుని పుత్రుడు. నందవరీక బ్రాహ్మణుడు శఠగోపయతి శిష్యుడు.

ఈయన జన్మ స్థలం తెలుగు సాహిత్య చరిత్రలో వివాద స్పదం అయింది. కందుకూరి వీరేశలింగం , శిష్టాలక్ష్మీకాంత శాస్త్రి, చాగంటి శేషయ్య, వేటూరి ప్రభాకర శాస్త్రి, నేలటూరి వేంకట రమణయ్య, కొమఱ్రాజు లక్ష్మణ రావు వంటిపెద్దలు పెద్దన బళ్ళారి మండలంలోని దూపాడు పరగణాలలోని దోరాల గ్రామం అని చెప్పారు.[1]

తిమ్మా వజ్ఝల కోదండరామయ్య, టేకుమళ్ళ అచ్యుతరావు, ఆరుద్ర వంటి వారు విజయవాడలోని మల్లికార్జున దేవుని సన్నిధిలో చంద్ర గ్రహణం రోజు పెద్దనకు దానం చేసిన కోకటం గ్రామానికి సమీపంలోని పెద్దన పాడు గ్రామం అని భావించారు.[2]

ఈ రెండు అభిప్రాయాలను పరిశీలించి సుదీర్ఘ చర్చ చేసి కవి రాధాకృష్ణ మూర్తి అల్లసాని పెద్దన పాకనాడులోని దూపాడు మండలంలోని దోరాల ప్రాంతానికి చెందిన వాడని అభిప్రాయ పడ్డారు.

దూపాడు దుప్పి పాదగాను దోరాలను శ్రీశైలానికి వెళ్ళు యాత్రికులకు రక్షాబంధం కట్టి ప్రదేశంలో గ్రామం నిర్మితం అయింది. అది వాడుకలో తోరాల దోరాల దోరణాలగా రూపాంతరం చెందిది అని కవి రాధాకృష్ణ మూర్తి ఊహించారు. ఇది మార్కాపురం నుండి శ్రీశైలానికి వెళ్లే మార్గంలో ఉంది.

క, కా. కృ. మూ. ప్ర. ఆ. ప్రా. క. పు: 52,53.

ఆరుద్ర, సమగ్ర ఆంధ్ర సాహిత్యం (సం.1) పు: 132.

పు రో ప్ర్తి o. పు: 69

పూర్వం ఈ ప్రాంతం అంత అడవులతో నిండి ఉండగా కాకతీయ, రెడ్డి ఏంశాల ప్రభువులు అడవులు కొట్టించి జన వాసంగా చేసారు. ఈ ప్రాంత అభివృద్ధికి వారు బ్రాహ్మణులను రావించారు. అలా వచ్చిన వారిలో నియోగ, నంద వరీక, వైదిక శాఖలకు చెందిన బ్రాహ్మణులు ఉన్నారు.శ్రీశైలంలో అల్లసాని అన్నప ఆయప వేయించిన శాసనం ఒకటి ఉంది. క్రీ.శ. 13వశాతాబ్దానికి పూర్వం నుండే అల్లసాని వారు ఇక్కడ నివసించారు. పెద్దన విద్యాభ్యాసం చేసిన అహోబిలంలోని శఠ గోపయతి మఠం ఈ దోరాలకు సమీపంలో ఉంది. అక్కడి నుండి యుక్తవయస్సు నుండి రాయర్ల ఆశ్రయాన్ని పొంది అక్కడే మరణించాడు అని కవి రాధాకృష్ణమూర్తి భావించారు[1]

పదహారవ శతాబ్దంలోని ప్రబంధ యుగానికి తలమానికం వంటిది పెద్దన 'స్వారోచిషాను సంభవం '. పెద్దన ప్రబంధ యుగంలో మేరుపర్వతం వంటి వాడు. అతడు తన రచనలో పిల్లల మట్టి పిన వీర భద్రుని కంటే మిన్నగా రసవత్తరం అయిన ప్రకరణ వక్రతను పరిపోషించాడు. ప్రబంధ ధ్వని ప్రతీయ మానం అయ్యేట్లు కథా సంవిధానం చేయటం ఆయన రచనలోని విశిష్టత అని జి.వి.సుబ్రహ్మణ్యం అన్న మాటలు ప్రబంధయుగం లో పెద్దన కు గల స్థానాన్ని వివరించేవి.[2]

<u>నిరంకుశోపాఖ్యానము</u> :

ఈ కావ్యాన్ని 'కందుకూరి రుద్ర కవి' మల్కిభ రాముని కాలంలో రాసాడు. ఈ కావ్యంవల్ల వీరిది కందుకూరి సమీపం లోని చింతల పాలెం అని తెలుస్తుంది. వీరి వంశంవారు ఇంకా ఈ గ్రామంలో ఉన్నారని కవి రాధాకృష్ణ మూర్తి గారు రాసారు.

"ఇది శ్రీ మత్కాళీ వరప్రసాద లబ్ద వర్ణ వర్ణనీయ

---

1. ఆదే. పు. 354.
2. సా.చ.చ. పు: 148

కవిత్వ ధౌరేయ పెదలింగ నార్య గర్భార్జున పూర్ణి మాత్రేయ గురువానాచార్య పదారవింద మిళిందాయ మాన మాన సాశ్రయ పండిత మ్మన్య రాజేయ సకల విద్వజ్జన విధేయ రుద్రాయ నామధేయ ప్రణీతంబయిన నిరంకుశోపాఖ్యానంబ ను మహా ప్రబంధంబునందు" అన్న వచనంలో వీరి తండ్రి పెద లింగనార్యుడని గురువు గురువనాచార్యుడని, కాళికాదేవి వరప్రసాదం వలన కవిత్వం లభించిందని తెలుస్తుంది. వీరి తల్లి చిన్నమాంబ అని గ్రంథాంతంలో (4-37) కనిపిస్తుంది. వీరిది కంసాలి వృత్తి వీరు విశ్వ బ్రహ్మచారులని కంసాలి రుద్రయ్యని పిలిచేవారని తెలుస్తుంది. ఈ కావ్యం బట్టి దీన్ని కందుకూరులోని సోమేశ్వరునికి అంకిత మిచ్చాడు. అలాగే జనార్దనాష్టకాన్ని ఇక్కడి జనార్దునికే అంకితమిచ్చాడు. వీరి వృత్తి రీత్యా శైవాచారాలు గల వారైనా ఈయన శివ కేశవుల భేదం పాటించలేదు. ఈయన 'సుగ్రీవ విజయం', జనార్ధనాష్టకమనే క్షుద్ర కావ్యాలు రాసారు.

రుద్రకవి అన్న పేరుతో వీరి వంశంలో నలుగురైదుగురున్నారు. వీరిలో మొదటి వారు శ్రీ కృష్ణ దేవరాయల భువన విజయంలో ఈశాన్య దిక్కున ఉన్నాడని తెలుస్తుంది. అష్టదిగ్గజాలు ఎవరు అన్న ప్రశ్నలో ఈయన పేరు కూడా వోటీ కి నిలుస్తుంది. ఈయన రాయల కొలువులో ఉన్నపుడు చెప్పినవన్న పేరుతో కొన్ని చాటువులు దేశంలో చెలామణిలో ఉన్నాయి.[1] వీరి వంశంలో ప్రధానమైన ముగ్గురు రుద్ర కవులు కనిపిస్తున్నారు. గోల్కొండ నవాబు మల్కిభరాముడు చే సత్కరించబడి చింతలపల్లి గ్రామాన్ని పొందిన కవి "బాల్య చాపల్యం పెంపున స్వామికి విన్నపించెద"నని నిరంకుశోపాఖ్యానం లో చెప్పుకోవటం . ఈ కావ్యంలో విజయనగర పతనానంతరం సూచనలుండటం ద్వారా ఈ కావ్యం క్రీ.శ.1568 తరువాత అనగా ఈ కవి కి 30 సంవత్సరాల వయస్సులో రాసినట్లు భావించాలని, అప్పకవి సాక్ష్యం ప్రకారంక్రీ. శ.1620 వరకు ఈ కవి జీవించి ఉంటాడని ఆరుద్ర గారు భావించారు. మూడవ వాడు

[1] కె. నాగయ్య: తె. సా. స. (సం. 2) పు: 15, 16

గుంటుపల్లి భాస్కరుని సమకాలీకుడు. వీళ్ళందరు ఒక్కరవటానికి వీలు లేదు వీరు భిన్న భిన్న కాలాల్లో ఉన్న వారు. వీరిలో రెండో రుద్ర కవి మల్కిభరాముని కాలంలోని వాడే. ఈ నిరంకుశోపాఖ్యానాది కావ్యాలు రాసినవారన్నారు[1]

నిరంకుశోపాఖ్యానము నాలుగాశ్వాసాల సాంఘిక ఇతివృత్తం గల ప్రబంధం . దీనికి కథాసరిత్సాగరంలోని విక్రమార్క కథకు ఉప కథయైన తింతాకరాలుడు అను జూదరి కథ మూలమని, ఇది పాండురంగ మాహాత్మ్యమునుపోలి ఉంటుందని జీ.నాగయ్య గారు చెప్పారు. వీరే "ఔచిత్యము కొరకై ఎడనెడ కొన్ని మార్పులను గావించి స్వకపోల కల్పితమైన శృంగార ప్రబంధంగా ప్రౌఢ శైలిలో రుద్ర కవి నిరంకుశోపాఖ్యానం రాసాడు". అని అన్న మాటలు బట్టి ఇది శృంగార రస ప్రధాన ప్రబంధం అని చెప్పవచ్చు. తెలుగు

<u>మల్లన చరిత్రము</u> :

ఈ మల్లణ చరిత్రమును ఎడపాటి ఎల్లన రాసాడు. దీన్ని తెట్టు సంస్థానాధిపతి కృష్ణధ్వ్జుషికృపతి కృష్ణమరాజుకు (క్రీ.శ 1678-1693) అంకితం చేయాలనుకొని దాచాడు. కాని ఏ కారణం చేతనో సాటి గ్రామ కరణం అయిన చుండి కాళయ్యకు అంకితం చేసాడు[2] ఈయన కాలం , కావ్య కర్తృత్వం , జన్మ స్థలం వివాదస్పదాలు. ఎడపాటి పురాధిప యెల్లనార్య అని కావ్యంలో పేర్కొనటం ద్వారా ఎడపాడు గ్రామానికి కరణం కావచ్చు అని సాహిత్య చరిత్రకారులు భావించారు. ఈ కవి ఇంటి పేరు పెదపాడు అని కొందరు అనగా చాగంటివారు, ఆరుద్ర ఎడపాటినే సమర్థించారు[3]

వీరి పూర్వులు ఏలూరు ప్రాంతం వారు అని, అక్కడి నుండి వీరు నెల్లూరు ప్రాంతానికి మారేపుడు ఇంటి పేరు కూడా మారింది. ఇది ఈ కావ్యాన్ని అంకితం గ్రహించిన సమీపంలో ఉంది. అది ప్రకాశం జిల్లాలోని కందుకూరు సమీపంలో గల పెదపాడు అని ఆరుద్ర భావించారు.

---

1. వ్ర. ఉం.సా. (సంపుటి. V) పు: 304.
2. వ్ర.రా. వ్ర.మూ. ప్ర. జ. ప్రా.క. పు: 91,92.
3. పూర్వోక్తం. (సంపుటి : VIII) పు: 156, 157.

పెదపాటి జగ్గన అనే సంకలన కర్త పెద్దపాటి ఎఱ్ఱన రాసిన మల్లణచరిత్ర లోని తొలి రెండు ఆశ్వాసాల నుండి మూడు పద్యాలు ఉదాహరించారు. దీన్ని పెద్దపాటి ఎఱ్ఱన రాయగా ఎడపాటి ఎఱ్ఱన చుండి కాళయ్యకు అంకితం చేసాడు అని ఆరుద్ర పేర్కొన్న దాన్ని బట్టి ఇద్దరు ఎఱ్ఱనలు ఉన్నట్లు తెలుస్తుంది.

ఇద్దరు ఈ జిల్లాకు చెందిన వారే. రెండో ఎఱ్ఱన వీర శైవుడు కాబట్టే పండితారాధ్య చరిత్రలోని మల్లణ కథ ని గ్రహించి అతుకుల బొంతగా ఈ కావ్యాన్ని తీర్చి దిద్దాడు అని ఆరుద్ర సాధారణ కవి ఎడపాటి ఎఱ్ఱన కుమారనైషధం రాసాడట[1] కాని కవిరాధాకృష్ణమూర్తి వీరిద్దరు ఒకటే అని భావించారు[2] దీని కర్తృత్వం వివాదస్పదం అయినప్పటికి వీరు ఈ ప్రాంతం వారని ఆరుద్ర, కవి వారు భావించారు.

<u>తపతీ సంవరణము</u> :

ఈ తపతీ సంవరణ . ప్రబంధాన్ని అద్దంకి గంగాధరుడు క్రీ.శ.1550లో ప్రారంభించి క్రీ.శ.1565లో పూర్తి చేసాడు. ఈ కవి దీని ఆశ్వాసాంత గద్యంలో ఇది శ్రీ మద్గురు కృపా విశేషలబ్ధ సారస్వత పవిత్ర విలసదద్దంకి వీరయా మాత్య పుత్ర సరసగుణ సాంద్ర గంగాధర కవీంద్ర ప్రణీతంబైన తపతీ సంవరణంబను శృంగార కావ్యంబునందు[3] అని తన తండ్రి అద్దంకి వీరయామాత్యుడు, కేదారేశ్వర అనే శైవ గురువు వలన శివదీక్షతో పాటు సాహిత్య విద్య అబ్బింది అనవచ్చు.

ఈ కావ్యాన్ని గంగాధరుడు.ఇబ్రహీంకులీ కుతుబ్‌షా కు అంకితం చేసాడు. ఈ ప్రాంతంలోని కందుకూరు నుండి ఇబ్రహీం కొలువులో చేరిన కందుకూరి రుద్రకవి వలెనే ఈ గంగాధర కవి ఇభరాముని కొలువులో చేరి ఈ కావ్యాన్ని అంకితం చేసి ఉండవచ్చు అని కవిరాధాకృష్ణ మూర్తి ఊహించారు.[4]

---

1. ఆ. స. ఆం. సా. (సం. VIII) పు: 157
2. క, రా. పు. మూ., ప్ర. జి. ప్రా. కా. పు: 92-94.
3. అద్దంకి గంగాధరుడు. తపతీసంవరణము. పు.ii(పీఠిక)
4. పూర్వోక్తం. పు: 27, 28.

ఈ కవి ఇక్కడి అద్దంకి ప్రాంతానికి చెందిన వారని చాగంటి శేషయ్య, ఈ కావ్య పీఠికకర్త పాటి బండ్ల మాదవ శర్మ వీరి పూర్వీకులు అద్దంకి వాసులై ఉండవచ్చు అని భావించారు.[1] ఇది ఐదు అశ్వాసాల శృంగార ప్రబంధం , ఏక నాయకాశ్రయత్వం , వస్త్వైక్యం , నాటకీయత, అలంకారికత, అష్టాదశ వర్ణంలు ఆదిగా గల ప్రబంధ లక్షణాలతో అలరారుతుంది.

సూర్యుని కుమార్తె అయిన తపతి, హస్తినాపుర రాజు సంవరుణుడిని వివాహం చేసుకోవటం ఇందలి ప్రధాన కథ. మహాభారతం లోని ఆదిపర్వం సప్తమాశ్వాసంలో 68 వ పద్యం నుండి 90వ పద్యం వరకు గల 23 గద్య పద్యాలలో ఉన్న చిన్న కథని గ్రహించి, దాన్ని పెంచి ఐదు వందల గద్య పద్యాలు గల బృహత్ ప్రబంధంగా గంగాధరుడు రాసాడు. అద్దంకి గంగాధరుడు వస్తువు గ్రహించటంలో దాన్ని విస్తరించిప్రబంధంగా రూపొందిచటంలో విశేషమైన ప్రతిభని ప్రదర్శించాడు. ఇది తెలుగు సాహిత్యంలో సంయోగ శృంగారానికి, వివాహ, కుటుంబ వ్యవస్థకి పెద్ద పీట వేసిన ప్రబంధం .

<u>హంస వింశతి</u> :

అయ్యలరాజు నారాయణ కవి ఈ హంస వింశతి కృతి కర్త. వీరిపూర్వికులది కడప మండలం అయితే వారి కుటుంబంలోని సూరనార్యుడు లేదా ఇంకా పూర్వులో గోరుగుంత పాడు కరణంగా ఉండి ఉంటారు. ఈ గోరుగుంత పాడు కడప మండలములోని ఒంటి మిట్ట సమీపంలో ఉండి ఉండవచ్చని సి.వి.సుబ్బన్న హంసవింశతి పీఠికలో ఊహించగా. దీనికి పూర్వమే ఆరుద్ర ఇతనిది నెల్లూరు మండలం లోని గోరుగుంతపాడు అని స్పష్టపరిచారు. ఈ విషయాన్ని పేర్కొంటు కవి రాధాకృష్ణమూర్తి ఈ గోరుగుంత

---

1. ప్రతి : ii (పీఠిక)

పాడు వొదిలి తాలుకా తర్లుబాడు కు గుండ్లకమ్మ నదికి మధ్య మార్కాపురానికి 10 కిలో మీటర్ల దూరంలో ఉందన్నారు. ఈ గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామి పైన 'నఖ గర్త పురాంజనేయ నతజన గేయ' అనే మకుటంతో నారాయణ కవి శతకం రాసారు. ఈయన కావ్యంలో పేర్కొన్న వొదిలి,కందుకూరు, కంభం , తాళ్ళూరు, మార్కాపురం , దర్శి , పామూరు , కనిగిరి, కొండెపి, కూటగుళ్ల వంటి గ్రామాల్ని అధికంగా పేర్కొనటం ఈ ప్రాంతంలో ప్రవహించే గుండ్లకమ్మని వర్ణించటం . ఈ కావ్యంలో కవి ప్రయోగాల్లో అధికంగా మాండలికాలుండటం బట్టి ఈ కవిపూర్వులు కడప మండలంలో ఉన్నప్పటికి ప్రకాశం జిల్లాకి చెందిన వారిగా భావించవచ్చు.

హంసవింశతి శృంగార ప్రబంధం దీనిలో ఐదు ఆశ్వాసాలున్నాయి . చిత్ర భోగ మహారాజు కొలువుకి యోగిని వచ్చి వారి సంభాషణలో విష్ణు దాసుని భార్య హేమావతి అందాన్ని వర్ణించగా రాజు మరులుకుంటాడు. హేల అనే కుంటెనకత్తె హేమవతి వద్దకు వోయి ఆమె మనస్సు రాజు వైపు తిప్పుతుంది. హేమావతి రాజు వద్దకు బయలుదేరేపుడు ఆమె పెంపుడి హంస సాహసీకులైన జారుణులు ఇరవై మంది కథల్ని చెప్పటం , ఇరవైయ్యో రోజు విష్ణుదాసు రాకతో హేమవతి భర్తని కూడి సుఖించ టంతోకథముగుస్తుంది ఈకావ్యంలో సాంఘికవిషయాలు, ఆచారవ్యవహారాలు,శాస్త్రీయ విషయాలు ఎక్కువగా వర్ణించారు. చెడుచేయటానికి సాహసం , బొంకు అవసరం అవి లేనపుడు అటు వైపు వోకుండ ఉండటమే కుల స్త్రీలకి శ్రేయస్సంటారు. సాహిత్యంలో శృంగారానికి పీఠం వేసి దాని ద్వారా సంఘప్రయోజనాలని ఆశించిన కవుల్లో నారాయణ కవి ఒకరు. ఇలాంటి సాహిత్య ప్రపంచమంతటిలో కనిపిస్తుంది అని ఆరుద్ర వివరించారు.[1]

ఈ కవి తరిగోళ్ళ కదిరిపతి కావ్యాన్ని అనుసరించి

---

1. స. ఆం. సా. సం. VII (పు: 373- 381)

రాసినప్పటికి ఈ కావ్యాన్ని పిఙ్ఞాన సర్వస్వంగా తీర్చి దిద్దారని వారే చెప్పారు. ఈయన దశావతార కథాసంగ్రహం అనే కావ్యాన్ని కూడా రాసారు. దీనిలో పేర్కొన్న కాటమరాజు కథ ఆధారంగా నారాయణ కవి ఈ ప్రాంతం వాడు అనవచ్చు. కాటమరాజు తిరునాళ్ళు సుద్దుల గొల్లలు చేస్తారు. వీరి కుల దేవత దొనకొండ గంగ, పెద్ద అలవల పాడు దగర ఉన్న గంగ , కంభం నుండి చక్కగా పడమరకు వోతే పాపినేని పల్లె లోయ, వెలగల పాయలోయలు నల్లమల అడవులలోకి వోతాయి. వీటిని పర్వతాలు వేరు చేస్తున్నాయి . ఈ వెలగల పాయ లోయలోకి వోయెపుడు కాకర్ల గ్రామ సమీపంలో మారెళ్ళ అనే చిన్న ఊరు ఉంది ఇప్పటికి ఇక్కడ ప్రతి సంవత్సరం కాటమరాజు తిరునాళ్ళ పేరుతో జాతర్లు జరుగుతూనే ఉన్నాయి. కాబట్టి ఈ విషయాలు తెలిసిన కవి ఇందులో ఆ వీరుని చరిత్రని వొందుపరచాడు. కొరవి గోపరాజు 'సర్వజ్ఞుండు కాని వాడు సత్కవి అగునే' అన్న మార్గంలోనే ఈ కవి పయనించి తన కావ్యంలో ఎన్నో సమకాలీన విషయాలు తెలియ జేసి ఆంధ్ర దేశ సాంఘిక చరిత్రకు ఇతోధికంగా తోడ్పడ్డాడు.

చంద్ర పరిణయము :

ఆచార్యులకే ఆచార్యులనే ఉద్దేశంతో 'మహామహోపాధ్యాయ' బిరుదు ధరించిన తెలుగు సాహిత్య చరిత్రలో ఒకే ఒక వ్యక్తి ఎలకూచి బాల సరస్వతి. ఈయన మల్ల భూపాలీయము, రాఘవ యాదవ పాండవీయము అనే కావ్యాల్ని రాసారు. వీరు ఆంధ్ర శబ్దచింతామణి, కౌముదీ నాటకం , భాషా వివరణ బాహాటము, చంద్ర పరిణయము , వామన పురాణము, భ్రమరగీతి, అనేవి ఇతర రచనలు. భర్తృహరి సుభాషితాల్ని తెలుగులోకి అనువదించారు. ఇది మల్ల భూపాలీయము అని లోక ప్రసిద్ధి వహించింది. వీరి స్వగ్రామం ఎడవల్లి అగ్రహారం . వీరిది పండిత వంశం వీరి వంశంలోని కొందరు పూర్వీకులు విజయనగరంలో నివసించారు. వీరి తండ్రి

ఎలకూచి కృష్ణయ్య.ఇతనికి ఆదిత్యుడు అనే సోదరుడు ఉన్నాడు. బాల సరస్వతి అనేది ఇతని బిరుదు. అసలు పేరు వేంకట కృష్ణయ్య. ఇతని తండ్రి ,తమ్ముడు కవులే. ఈ కవి నివాసం గూర్చి భిన్నాభిప్రాయాలున్నాయి . ఎడవల్లి అనే పేరుతో కర్నూలు, గుంటూరు, ప్రకాశం , పశ్చిమ గోదావరి, మహబూబునగర్ జిల్లాల్లో సుమారు తొమ్మిది దాకా గ్రామాలున్నాయి .

ఈ కవి "పాకనాటి సుకవి పండిత ముఖ జనా/చార్యుడైన కృష్ణయార్య వర్యు

నకును లక్ష్మమాంబికకు నేను నాదిత్య/కవియు గల్గితిమి జగన్నుతులము" అన్న పద్యం బట్టి ఈకవి పాకనాటి వాడు. ఈ పాక నాడు నేటి ప్రకాశం జిల్లాలో అధిక భాగమని తెలుస్తుంది. అన్న ఆరుద్ర అభిప్రాయాన్ని సమర్థిస్తూ కవి రాధాకృష్ణమూర్తి ఈయన ఈ ప్రాంతం వాడని వివరించారు[1]

ఈ కవి నాడు ఆంధ్ర దేశంలోని పలు సంస్థానాలని దర్శించి, ఆయా సంస్థానాధిపతులకు తన కావ్యాల్ని అంకితమిచ్చారు. చంద్రికా పరిణయము అనేది ప్రబంధ ప్రక్రియ చెందింది. దీనిలో భీముడు నాయకుడు. కాశీ రాజు కూతురు చంద్రిక నాయిక. ఇది మహాభారతంలో ఆది పర్వం నుండి గ్రహించి ప్రౌఢ ప్రబంధంగా తీర్చాడు. ఇందులోని ద్వితీయాశ్వాసం వరకు మాత్రమే కల ఒక తాళ పత్ర ప్రతి మద్రాసులో ఉంది. ఇది శృంగార వీర అద్భుత రసాలతో కూడిన ప్రబంధం . దీన్ని సరస్వతీ దేవికి అంకితం చేసారు. ఇతని పూర్వికులలో ఒకరైన ఎలకూచి తిరుమలయ్య అళియ రామ రాయలని మెప్పించగా వీరికి బహుమానంగా ఎడవిల్లి గ్రామాన్ని ఇచ్చారట[2]

శంతన రాజు చరిత్రము :

ఈ శంతన రాజు చరిత్రము కృతికర్త అన్నమరాజు రమణ కవి త్రిపురాంతక మండలంలోని నరసాయపాలెం గ్రామానికి చెందిన

1. స.శీం.పా., సం.VII . పు: 22 – 31.
2. ప్ర . ఆ.క్రొం.క. పు: 95.

వారు. వీరు క్రీ.శ. 1720-1800 మధ్య కాలంలో జీవించారు. ఈ శంతన రాజు చరిత్రము ఆరు ఆశ్వాసాల శృంగార ప్రబంధం . ఈ కావ్యాన్ని రమణ కవి నోడుకుని మన మరాలి కుమారుడు చింతపల్లి పర్వతాలు విజయవాడ లోని అభినవ భారతి సంపాదకులు జాన పాటి పట్టాభి రామ శాస్త్రి కి ఇవ్వగా వారు దీన్ని 1945లో ముద్రించారు. ఇందులో ప్రదీపుని కథ, శంతనుడు గంగను పెండ్లి చేసుకోవడం వంటివి ఉన్నాయి. ఇది చిత్రకవిత్వంతో కూడి ఉంది. ఈ కవి ఒకే పదాన్ని పలుమార్లు ప్రయోగించి వింత వింత విరుపులు, మెరుపులతో రాసారు అని కవి రాధాకృష్ణ మూర్తి పేర్కొన్నారు[1] .

గజారణ్య సంహిత :

"ఇది శ్రీ సూర్య నారాయణ ప్రసాదలబ్ధ కవితా పాండిత్య రామ కవీంద్ర పుత్ర కవి ధాటి బలభద్ర ద్వినామక ప్రణీతంబైన గజారణ్య సంహిత పూర్వ ఖండాంబు నందు పంచమాశ్వాసము" అన్నా గద్యను బట్టి ఈ కావ్య కర్తకు కవిదాటి, బలభద్ర" అనే పేర్లు ఉన్నట్లు తెలుస్తుంది.

ఈ కవి ఈ కావ్యంలో కంబం పరిసర ప్రాంతంలోని చిన్న చిన్న గ్రామాలలో వెలసిన దేవుళ్ళను మనోహరంగా వర్ణించుట చేత కవి రాధాకృష్ణమూర్తి వారు కంబం ప్రాంతం వాడని ఊహించారు.

దీనికి మార్కండేయ మహాముని కృతం అయిన సంస్కృత గజారణ్య సంహిత, స్థానిక ప్రజలలో ప్రచారంలో గల కథలు ఆధారం . ఇది ఐదు ఆశ్వాసాల ప్రబంధం . ఇది దాదాపు మూడువేల పద్య గద్యలున్న మహాకావ్యం . పార్వతి కోరగా శివుడు మార్కాపురంలో వెలసిన చెన్నకేశవ స్వామి మాహాత్మ్యాన్ని వర్ణించడం ప్రధాన కథ. వీర బాహు, రంభాసంవాదం , వారి సంయోగం , వీర బాహుడు ముక్తి పొందటం చిత్రించారు. ఈ కవి శృంగారాన్ని వాచ్యం చేసాడు అని కవి వారు చెప్పారు. ఇందులో మార్కాపుర మాహాత్మ్యాన్ని

---

1. క, కా. కృ, మూర్తి ., (ప్ర - జి. ప్రా. క. , పు : 32 , 33.

2.

విపులంగా వర్ణించారు. వీరి కవిత్వం ధారాశుద్ధికి, శైలీ ఓజో గుణంతో ఒప్పుతుంది.

బిల్హణీయము :

మార్కాపురం సమీపం లోని చిత్రకవివారి పాలెం గ్రామానికి చెందిన చిత్రకవి సింగరాచార్యులు బిల్హణీయం కావ్య కర్త. వీరి మొదటి ఇంటిపేరు క్రొత్తపల్లి అ యినప్పటికి వీరికి చిత్రకవి అ న్న పేరు స్థిరపడింది.ఈ బిల్హణీయము మూడు ఆశ్వాసాల ప్రబంధం . దీని కృత్యాది పద్యాల్నతొలగించి వీరి కుమారుడు నరసింహకవి పండి పెద్ద కృష్ణ స్వామికి అంకితం చేసి ధనాన్ని ఆర్జించుకున్నారట.[1]

బిల్హణీయం శృంగార రస ప్రధానమైంది. అష్టాదశవర్ణనలతో కూ : ఉంది బిల్హణుడు రాజపుత్రికైన యామినీ పూర్ణ తిలకకు గురువుగా ఉండి చివరకు ఆమెను వివాహం చేసుకోవటం ఇందలి కథ. చిత్రకవి వారు ఇందులో చక్రబంధ, చిత్రకవిత్వానికి అధిక ప్రాధా న్యమిచ్చారు. నేడు ఈ కావ్యం లభించుట లేదు.

ఇది సింగరాచార్యులు వారి చక్రబంధానికి ఉదహరిస్తూ ఇందులో సింగరార్య, చన్నభూపతి పేర్లు ఉన్నాయి. వీని వలన కవి కుమారుని చౌర్యం వెలికి వచ్చింది అని కవి రాధాకృష్ణమూర్తి పేర్కొన్నారు. సింగరాచార్యులు వారు 'రాఘవ వాసుదేవీయము' అనే ద్వ్యర్థి కావ్యాన్ని కూడా రాసారు.

కందుకూరు ప్రాంతానికి చెందిన అద్దంకి శ్రీలయ వేమారెడ్డి సోదరుడు మల్లా రెడ్డి వంశంలోని 'శివలింగా రెడ్డి తత్వ ప్రకాశిక;' 'శ్రుతి సూక్తి మాల' 'చతుర్వేద తాత్పర్య సంగ్రహం' అనే కావ్యాలను రాసారు అని కవి రాధాకృష్ణ మూర్తి పేర్కొన్నారు.[2]

సాంబో పాఖ్యానము అనే ఐదు ఆశ్వాసాల ప్రబంధాన్ని రాసిన

1. క.కా.కృ.మూ. ,ప్ర.జి.ప్రా.క., పు: 181.

2. ఉదే. పు: 354.

మోచర్ల నన్నయ్య ఈ జిల్లలోని ఉలవ పాడు సమీపంలోగల తెట్టు గ్రామ వాసి. క్రీ.శ. 1650 ప్రాంతంలో మాధవామాత్యునికి,సింగమ్మలకి వీరు జన్మించారు అని కవి వారు పేర్కొన్నారు.

ఈయన మోచర్ల పురంలోని గోపాల స్వామికి కాశీ ఖండము అనే ద్విపద కావ్యాన్ని అంకితం చేసారు. ఇది అలభ్యం . శ్రీ కృష్ణుని కుమారుడు సాంబునికి దుర్యోధనుని పుత్రిక లక్షణలకు జరిగిన వివాహ వృత్తాంతం సాంబోపాఖ్యా ప్రబంధ మూల ఇతివృత్తం . ఈ జిల్లాలోని అద్దంకి సమీపంలో గల రాచపూడి గ్రామానికి చెందిన రాచపూడి వెంకయ్య పద్యాన్ని అప్పకవీయం లో పేర్కొనిన దానిని కవి రాధాకృష్ణమూర్తి ఉదాహరించారు.[1]

సౌగంధికాసుమ ప్రసవాపహరణము కావ్యాని రాసిన రత్నాకరం గోపాల రాజు వొదిలి సమీపంలోని కొచ్చర్ల కోట గ్రామ వాసి అని కవి రాధకృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ కావ్యాన్ని ఈ వొదిలి ప్రాంత పాలకుడు, సాహిత్యప్రియుడు అయిన రావెళ్ల లింగమ నాయకునికి అంకితం చేసాడు.[2]

ప్రసిద్ధ తెనాలి రామ కృష్ణకవిమేనల్లుళ్లు గా పిలవబడే లింగం గుంట రామ కవి, తిమ్మకవి స్వగ్రామం ఒంగోలు సమీపంలోని లింగం గుంట గ్రామం అని [illegible] ఈయన ఆనంద కానన మాహత్మ్యము, చతుర్వాటికా మాహత్మ్యము, వేంకట మాహత్మ్యము, మత్స్యపురాణము, వామన పురాణము రాసాడు. వీటిలో మొదటి రెండు తప్ప మిగిలినవి లభించుట లేదు.[3]

ఆనంద కాననమాహత్మ్యము కాశీ క్షేత్రాన్ని వర్ణించిన ప్రబంధం . దీనిని వేంకటేశ్వర స్వామికి అంకితం చేసాడు రామకవి.

ఇంకొల్లు సమీపంలోని చదలవాడ గ్రామాన్ని దివ్య క్షేత్రంగా వర్ణిస్తూ రాసింది చతుర్వాటికా మాహాత్మ్యము ఇవి రెండు అ ముద్రితాలు అని కవి వారు వివరించారు.[4]

---

1. అదే. పు: 307.
2. అదే. పు: 308.
3. అదే. పు: 314
4. అదే. పు: 315

లింగంగుంట తిమ్మకవి లక్షణ గ్రంథ కర్త సులక్షణ సారము, బాల బోధ ఛందస్సు అనే గ్రంథాలు రాసాడు. వీటిలోని సులక్షణ సారాన్ని చదలవాడలోని శ్రీరామునికి అంకితం చేసాడు అని కవి రాధాకృష్ణమూర్తి వారు పేర్కొన్నారు.[1]

కృష్ణకర్ణామృతము :

ఈ కృష్ణకర్ణామృతము కావ్యాన్ని ఒంగోలు తాలూకాలోని వెలగపూడి గ్రామవాసి అయిన వెలగపూడివెంకమాత్యుడు రాసాడు. ఇది సంస్కృతంలో లీలాశుకుని కృష్ణకర్ణామృతానికి అనువాదం . వీరి పద్యాల్ని లింగ గుంట తిమ్మకవి సులక్షణ సారంలో లక్షాలుగా గ్రహించాడని కవి వారు వివరించారు.[2]

విష్ణు మిత్రోపాఖ్యానము అనే ఐదు ఆశ్వాసాల ప్రబంధం రాసిన కొటికలపూడి సోమనాథుడు కొటికలపూడి వాడని ఆరుద్ర సమగ్రాంధ్ర సాహిత్యంలో పేర్కొన్నారు. ఇది అద్దంకి సమీపంలో ఉంది. తన కావ్యాన్ని గాటెపల్లి (గుంటుపల్లి) తిప్ప మంత్రికి అంకితమిచ్చారు. అపస్తంభ సూత్రుడు, నియోగి బ్రాహ్మణుడు ఆత్రేయ గోత్రుడు. సోమయామాత్య పాత్రుడు; కోటమ్మ కోటీశ్వర భట్టారక పుత్రుడు. ఈయన 15-16 శతాబ్దాల మధ్యా కాలంలో జీవించారు.

నరసింహ గురు చరిత్రము అనే ప్రబంధాన్ని రాసిన అద్దంకి అ మీ్మ రాజు ఇంటి పేరు ఊరు పేరు ఒకటే. కౌండిన్య గోత్రుడు. ఆపస్తంభ సూత్రుడు, ఆరువేల నియోగి బ్రాహ్మణుడు. 16వ శాతాబ్దం ఉత్తరార్ధంలో జీవించాడు. ఈ కావ్య నాయకుడు నరసింహుడు శ్రీవైష్ణవుడు ఇది వైష్ణవ భక్తి కావ్యం కవికి కలలో వేంకటేశ్వరుడు కనిపించి తన భక్తులైన తిరుమల పెద సింగరాచార్యుడు, మొదలు తిరు వేంగళాచార్యుని పర్యంతం జీవితాలను

---

1. తదే. పు: 315
2. అదే. పు: 322-324

గ్రహించి ప్రబంధంగా రాసి తనకి అంకితమియ్యమన్నారు. ఇది నాలుగు అశ్వాసాల ప్రబంధం . భాతంలోని ఉపఖ్యానాలవలె చిన్న చిన్న కథలున్నాయి. ఇందులో వీరు అతి సూక్ష్మం అయిన తత్వ రహస్యాల్ని చర్చించారు. నరసింహ గురు వంశ వర్ణన చేసారు.

ఈ కావ్యం వలనా చదల వాడ గ్రామ పూర్వ నామం చతుర్వాటి అని తెలుస్తుంది. అలంకార శోభితంగా రసమయంగా ఈ కావ్యం రాసారు. నరసింహ గురు వంశం మద్రాసు; కాంచీపురం; నెల్లూరు; చీరాల, ఒంగోలు, తక్కెళ్ళపాడు, ప్రాంతల్లో వ్యాపించిందట. ఈ విషయాన్ని కొమండూరి రామానుజా చార్యులు రాసిన వ్యాసం నుండి గ్రహించినట్లు కవి రాధాకృష్ణమూర్తి పేర్కొన్నాడు.[1]

శ్రీయలి వేలు మంగ నెద జేరిచి కౌస్తుభరత్న భూషణ
శ్రీయుతుడై మహా మహిమ చే జెలువొ భగవంతుడాదినా
రాయణుడార్యుడంజన ధరాధర ధాముడు వేంకటేస్వరుం
డాయనత సిత్య సౌఖ్యము దయామతి నీవుత భక్త కోటికిన్ " అన్న

వారి పద్యం భక్తి రస భరితం .

లక్ష్మీ చెన్న కేశవుల మహిమాను వర్ణము లేదా శివకేశవ విలాసము అనే మూడు అశ్వాసాల ప్రబంధాన్ని భరతుల వేంకట రామకవి రాసారు. వీరిది త్రిపురాంతకం సమీపంలోని ఎగువ పాలెం . దీన్ని పూర్వం వేంకటాద్రిపురం అని పిలిచేవారట. ఈ గ్రామం లో వేంకట రామ కవి క్రీ.శ. 1750-1815 మధ్య జీవించాడు. శ్రీవత్సగోత్రం , ఆపస్తంభసూత్రుడు, తెలగాణ్య వైదిక బ్రాహ్మణుడు. వీరి తాత కృష్ణార్యుడు. స్వామి శాస్త్రి, త్రిపురాంబ తల్లి దండ్రులు అని కవి రాధాకృష్ణ మూర్తి వివరించారు.[2] కావ్యాన్ని విజయ నగర

---

1. అదే. పు: 169-171.

2. అదే. పు: 20-26.

పాలకుల దండనాథులు. వెంకటాపురం పాలకులైన గోపాలుని వేంకనామాత్యునికి అంకితమిచ్చారు. ఇందులోని కథ మిశ్రమం . శ్రీ మహా లక్ష్మి మానవ మాత్రురాలిగా భూలోకంలో జన్మించి శివ పార్వతులను శ్రీశైలం పై వెలవమనగా వారు అట్లే చేయటం . వేంకటాద్రి పురంలోని శ్రీమహా విష్ణువుని చేరటానికి ప్రయత్నిస్తున్న శ్రీలక్ష్మికి భైరవుడు మార్గం చూపుట, ఆమె నీకు మార్గం ఎలా తెలిసింది అని భైరవుడిని అడిగితే శంకరనారాయణ వల్లని చెబుతాడు. ఈ శంకర నారాయణ సార్థక నామ ధేయుడు. శివకేశవుల సంగమం వల్ల జన్మిస్తాడు.

ఈయన త్రిపురాంతక మాహత్మ్యము, చిరమోసిపుర మహిమ అనే ద్విపద కావ్యాలు. పింధ్యాచల మాహాత్మ్యము, పాతాళగంగ పురాణము రాసాడు. వీనిలో పింధ్యాచల మహిమనే ప్రబంధం ముద్రితం . పాలూరి శేషయ్య శ్రేష్టి కవిరాధకృష్ణ మూర్తికి శ్రీ వేంకటాద్రి పుర పుణ్య క్షేత్ర మహిమ ప్రకాశిని, తాళపత్ర ప్రతిని ఇవ్వగా పరిశీలించి వారి వివరాలు అందించారు.చాటు కవిగా ప్రసిద్ధులైన బందా రమణప్ప కవిది ఒంగోలుకి తూర్పున ఉన్న కొత్త పట్టణ గ్రామం[1]

కనిగిరి తాలూకాలోని గోగుల పల్లె కు. చెందిన బచ్చల వీర వేంకట కవి 1750 ప్రాంతంలో జీవించారు. శ్రీ రంగకవి అన్న నామాంతరం గల భారతుల పేరయ్య శాస్త్రి త్రిపురాంతక మండలం లోని సముద్ర గ్రామవాసి.

ఇందులోని దోకుడు గడ్డి అనేది గరిక గడ్డిగల ప్రాంతాల్లోని మాట. ఈగరిక పట్టుకొని కొడవలితో కోయటానికి రాదు. కూర్చొని దోకుడు పారతో దోకాలి. ప్రకాశం జిల్లాలోని కొన్ని గ్రామాల్లో నేటిక ఈ పద్ధతిలో పశువులకి గడ్డి తెస్తారు. ఈయన బాల త్రిపురా సుందరిపై రాసిన చూర్ణికని రాధాకృష్ణ మూర్తి ఉదహరించారు[2]

---

1. ప్ర. సా.ప్రా.ఉ.క. పు: 270.

2. అదే! పు: 272.

రామకుమార విజయము రాసిన పేరుబొట్ల చిదంబర కవి కావ్యంలోని పలుకు బడిని బట్టి ఈ ప్రాంతం వాడంటారు కవి రాధాకృష్ణ మూర్తి.[1]

తిట్టుకవిగా ప్రసిద్ధులైన ఊరె నరస కవి, 1810-1877 మధ్య జీవించిన ఊరెవీరభద్రకవులది త్రిపురాంతక ప్రాంతం . వీర భద్ర కవి తల్లిదండ్రులు వేంకటనరసయ్య, సుందమాంబ, ఆరు వేల సియోగి బ్రాహ్మణుడు. బొమ్మలాపురం జమీందారు ఆస్థానంలో ఉన్నారు. ఈయన రాళ్ళబండి నృసింహ శాస్త్రికి లక్షణ శాస్త్రం బోధించాడట. ఈయన మిల్లెముపాలెం వేణుగోపాల స్వామిపై వేణుగోపాల శతకాల్ని సీస పద్యాల్లో రాసారు. కరణికోద్దరణి నుదంతా పరిణయము, మహర్నవమి పద్యాలు, శ్రీ త్రిపురా సుందరీ దండకము' వీర భద్ర స్వామిపై చెప్పిన పద్యాలు వీరి ఇతర రచనలు. వీరి శైలికి ఉదాహరణం .

నరహరి జలధి సుధా/కరుడగు కృష్ణమ సెట్టి గారి యనుజ్ఞన్
విరచించితి నూరెకులా/భరణం బనదగిన వీర భద్రహ్వాయుడన్

అని చెప్పు కున్నాడు.

భక్త లీలామృతం రాసిన మురుమాముల రామకృష్ణకవి ఈ ప్రాంతం వాడని ప్రకాశం జిల్లా ప్రాచీనాధునిక కవులు అన్న గ్రంథంలో కవి రాధాకృష్ణ మూర్తి చేర్చినప్పటికి స్పష్టపరచలేదు.[2]

సంపత్కుమారీయము అనే ప్రబంధం రాసిన "కవి సింహ" బిరుదాంకితులు కందుకూరు మండలంలోని కలికివాయి గ్రామ వాసి. వెక్కిరాల వీర రాఘవాచార్యులు. వీరిది పండిత వంశం . దీన్ని వేంకటేశ్వర స్వామికి అంకితమిచ్చారు. శ్రీ వైష్ణవుడు,భరద్వాజ గోత్రుడు.[3]

ఆయుర్వేదాన్ని పద్య కావ్యం గా రాసిన కవి వేంకట

---

1. ఉదె: పు: 262.
2. ఉదె: పు: 282 - 290
3. ఉదె: పు: 324-326

సుబ్బయ్య 1745-1785 మధ్య కాలంలో జీవించి ఉంటారు. విజయనగర సేనాధిపతులు శ్రీ కాళహస్తి పాలకులైన వేంకటప్పయ్య నాయని ద్వారా పామూరు సమీపంలోని వాకాపల్లి ని అగ్రహారం గా పొందారు. నేడుఈ పేరు మారింది, అలాగే వీరి గ్రంథం కూడా లభించుటలేదని తన తాత గూర్చి కవిరాధాకృష్ణమూర్తి పేర్కొన్నారు[1]

తెట్టు గ్రామ వాస్తవ్యులైన చాటు కవులు మోచర్ల వేంకన్న, దత్తప్ప సోదరులు క్రీ. శ.1695-1748 మధ్య కాలంలో జీవించారు. ఆశు కవిత్వం చెప్పటంలో దిట్టలు. వీరి సమస్యాపూరణలు దొరికినన్ని ఏ ప్రాచీన కవికి దొరకలేదు. తెలుగు సమస్యలు పేరుతో క్రీ.శ. 1880 వ్యావహార తరంగిణి ముద్రాక్షరశాల వీరి సమస్యాపూరణలని ముద్రించారు. వేంకటగిరి రాజు కొలువులో సంస్కృత పండితుడికి జరిగిన అవమానం తెలిసి సహించలేక వారు అడిగిన ప్రతి సమస్యకి తడుము కోకుండా పూరించి , రాజు వారిని ధైర్యంగా ఎదుర్కొని అతనిలో పశ్చాత్తాపం కలిగేట్లు చేసాడు వెంకన్న. వీరు కావ్యాలు రాసినట్లు తెలియటం లేదు.

ఓంకారం గురవరాజు 'గోపాల కృష్ణ ప్రశంస', 'శ్రీ కొణతము శరభా రెడ్డి గారి వంశ చరిత్ర' అనే రెండుపద్య కావ్యాలు రాసారు. ఈయన కొప్ప రపు సోదర కవుల శిష్యులు.

అక్షరానికే వేయిలర్పించు భూ|జాని భోజుడు ధాత్రిలేని కొరత
కవి వరేణ్యుల కృతుల్గాంచి ప్రేమించి స|న్మానించు రాయడు లేని రట్టు

పండిత కవి రాజు మండలి పోషించు| భూనాథులీనాడు లేని లోటు
కవులన్నచో బద్మ నాభవులుగా దిలకించు|లెక్కించు రాజులు లేని

---

1. ఉదా. పు: 160-161

యలతి.

దీర దివి సీమ తుమ్మల వారి వంశ|నీర నిధి నేడు సంపూర్ణ నీర జారి

బోలు గోపాల కృష్ణ భూపాలు మౌళి|యవతరించుట కవుల భాగ్యంబు గాదే.[1]

వడియ రాజుల చరిత్రము అనే లఘుకావ్యం శ్రీ పిఠాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి చరిత్రము అనే అ ముద్రిత ప్రబంధాన్ని పరవస్తు మాల్యాద్ర లక్ష్మీ నరసింహ సూరి రాసారు. కందులాపురం నివాసి కె.టి వేంకట స్వామి కోరగా సంగం చక్రవర్తి చరితని నీతి వృత్తంగా వడియ రాజుల చరిత్ర కావ్యం రాసారు.శ్రీ పిఠాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి చరిత్ర. ఐదు ఆశ్వాసాల చంపూ ప్రబంధం . పదిహేను వందల పద్య గద్యాలలో వర్ణించారు.

శ్రీరామ కథామృతము, చిత్ర శతకము అనే లఘు కావ్యాలని కృష్ణావజ్జల వేంకట నరసింహం రాసారు. వీరు శ్రీ మద్రామాయణ గాథని నూట ఎనిమిది కంద పద్యాల్లో రాసిందే శ్రీరామ కథామృతము. రామాయణాన్ని సూక్ష్మంగా , సరళ శైలిలో రాయటం దీని విశిష్టత. మూల రామాయణం లోని భాగాలని గ్రహించి బాల, అయోధ్య, అరణ్య, కిష్కింధ, యుద్ధ, ఉత్తర, ఫలశ్రుతి అన్న ఏడు ఉప శీర్షికలతో రాసారు.[3]

వాడిన సుమధామన దగుపూ

బోడియ పితయని, యాపె బోడాడిన

---

1. అదే. పు : 55.
2. అదే. పు : 140.
3. అదే. పు : 80

వ్వాడు దశానుడనీ, మన
గాడుపు కొడ కెంచి భద్ర గతి తానుండెన్

ఉప్పల వేంకట శాస్త్రి బహు గ్రంథ కర్త. భారతంలోని వివిధాంశాలను గ్రహించి కావ్యాలుగా మలచారు.1శ్రీ కృష్ణగీత, 2. హరి ధ్యానము, 3. ఖండ భారతము, 4. పులింద సుందరి, 5. విశ్వజ్యోతి, 6. కుమార విలాసము, 7. వైధర్బి, 8. ఉత్తర, 9. హరి హర నందన లహరి మొదలైనవి. వీటితో పాటు ఊర్మిళ, శ్రీశైల మాహత్మ్యం , జయదేవ చరితము, కవితాశ్రీ అనే ముద్రిత కావాలు రాసారు. వీసిలో కొన్నే లభిస్తున్నాయ్ .వీటిలోని విశ్వజ్యోతి ఖండ కావ్యం . కృష్ణుని రాయ భారం , గాంధారి ధృతరాష్ట్రుల మనోభావాలను చిత్రిస్తూ కృష్ణరాయభార ఘట్టం రాసారు.

అభిమ న్యుడు పద్మ వ్యూహంలో ప్రవేశించేప్పటి నుండి పరీక్షిత్తు రాజ్యాన్ని పాలించే వరకు గల కథతో ఉత్తర కావ్యాన్ని రాసారు.(1)

వేంకట శాస్త్రి కుమార విలాస కావ్యాన్ని సంస్కృత కుమార సంభవాన్ని అనుసరిస్తూ కొంత భాగాన్ని, పురాణ పద్ధతిలో కొంత భాగాన్ని రాసారు. దీనిని శ్రీకారంతో ప్రారంభించక పోయినా మిగిలిన ప్రాచీన కావ్య లక్షణాలు పాటించారు. రసభంగం కాకుండా ఔచితీ నిర్వహణ చేసి మూలానికి వన్నె పెట్టే విధంగా దీన్ని రాసారు అని కవినోదరులు నోదాహరణంగా వివరించారు.(2)

నలదమయంతుల ప్రణయ వృత్తాంతంలో కూడిన పద్యకావ్యం 'వైదర్బి' ఉప్పల వేంకట శాస్త్రి కవి స్వయంగా కాశీకి వెళ్ళినపుడు ఒక యోగి ముఖత వినన్న శ్రీశైల మాహాత్మ్యానికి చెందిన శ్లోకాలనూ పద్య కావ్యంగా మలచారు. ఈ శ్రీశైల మాహత్మ్య కావ్యంలో రెండు ఖండాలున్నాయి. ప్రథమ ఖండం లో భ్రమరాంబ, మల్లికార్జునులని చెంచులు సేవించటం , రెండవ ఖం డంలో శ్రీశైల క్షేత్రాన్ని, బసవేశ్వరుని, పార్వతి భ్రమరాంబగా అవతరించిన

---

1. కే. శం. సా., కే. కా. కృ. మూ., ప్ర. జి. కా. క. చ. పుట: 44.

2. అదే. పుట: 45.

విధానాన్ని వర్ణించారు. వీరు శ్రీశైల క్షేత్ర మాహత్మ్యాన్ని అద్భుతంగా వర్ణించారు .

ఉప్పలవేంకట శాస్త్రి శ్రీ రాఘవేంద్ర చరితము, నీలకంఠ విజయము, వసంతసేన, భారతోపకథా మంజరి, చతుర బృంద విలాసము, శల్య సారథ్యము, అస్త్ర ప్రధానము, జానకి మొదలైన ఎన్నో కృతులు రాసారు. ఇవన్నీ అముద్రితాలని కవి సోదరులు పేర్కొన్నారు[1]

పంచ ఫణి తాళ వృక్షము అనే పద్యకావ్యాన్ని సన్నపురెడ్డి వెంకట రెడ్డి రాసారు. ఇంకొల్లు సమీపంలోని తాటివారిపల్లె వద్ద ఐదుకొమ్మల తాటి చెట్టు పుట్టగా ప్రజలు దానిని పంచ పాండవులుగా భావించిపూజించటాన్ని ఇందులో వర్ణించారు. వీరి అ ముద్రిత పద్య కావ్యం తీర్థయాత్ర.

చౌడేశ్వరీ మాహత్మ్యము, ఆశేచనక రామాయణము అనే పద్య కావ్యాల్ని మేడవరము చెన్న కేశవ శాస్త్రి రాసారు అని కవి సోదరులు పేర్కొన్నారు[2]

శ్రీ శంకర విజయము అనే మూడు భాగాల పద్యకృతిని పసుమాముల వేంకట శాస్త్రి రాసారు. దీని మూడవ భాగం అముద్రితం . వీరే సంస్కృతంలో శ్రీ మధ్వాచార్యులు రాసిన పదహారు సర్గల శ్రీ భగవచ్ఛంకరాచార్య చరిత్రని అదే పేరు తో ఆరు ఆశ్వాసాలలో అనువాదం చేసారు. వీటిలో తను "చతుర్విధానిబంధ ప్రబంధ నిర్మాణ సాహితీ దురీణలడనని" చెప్పుకున్నాడు. ఇందులో అష్టాదశ వర్ణనలతో పాటుగా పుష్ప మాలిక, బంధ, చిత్రకవిత్వాలని ఆశ్వాసాంతాలలో కూర్చారు. వేదాంత విషయాలను సరళంగా, సుబోధకంగా అందించారు అని కవి సోదరులు పేర్కొన్నారు.[3]

---

1. అదే. పు: 47.

2. అదే. పు: 48.

3. అదే. పు: 148.

నలోపాఖ్యానము అనే నిర్వచన ప్రబంధాన్ని గ్రంథి రఘురామ గుప్త రాసారు.

శ్రీశైల చరిత్రము, భరత ప్రశస్తి, శ్రీ మధ్భాగవద్గీత వంటి కావ్యాలు కూరెళ్ల వేంకటేశ్వర్లు రాసారు. వీరు శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబల కథని శ్రీశైల చరిత్రము గా రాసారు(1)

కల్పిత ఇతివృత్తంతో కూరెళ్ల వారు రాసింది భారత ప్రశస్తి. స్వప్నంలో కవి దేవలోకం వెళ్ళగా అక్కడ భటులు వారిని బంధిస్తారు. ఎవరివని ఇంద్రుడు అడగగా తన గూర్చి చెప్పుకుంటాడు. వీరి రచనలపై జాతీయోద్యమ ప్రభావం ఉంది. సాంఖ్య, విషాద, కర్మ సన్యాస యోగాలను గద్య పద్యాత్మకంగా వీరు రాసిన కావ్యం "శ్రీ మధ్భగవద్గీత" .

నీరాజనము , యాత్రాశోభ , సురభీశ్వరి, అ నే పద్య కావ్యాల్ని రాయప్రోలు సుబ్బరామయ్య రాసారు . 'నీరాజనము' ఆంధ్రమాత , మనోవిక్రతి , శశిరేఖ , తెనాలికవి , వంటి ఇరవై ఐదు ఖండికల సంపుటిది . జాతీయత , ఆంధ్రాభిమానం ప్రకృతి సౌందర్యోపాసన , ప్రణయం వంటి భావకవిత్వం లక్షణాలతో కుడి ఉంది . 'యాత్రాశోభా' సాహిత్య అకాడమి సహాయంతో ముద్రించింది . దీనికి విశ్వనాధ వారు విపుల సమీక్ష రాసారు(2)

' మోదాల రంగయ్య ' తనతల్లి మరణానికి బాధపడుతు రాసిన పద్య కావ్యం 'రంగ విలాపము' . ఇందులోముప్పై ఒకటి పద్యాలు ఉన్నాయ్ . ' సూర్యచంద్ర సంవాదము మోదాల' వారి అ ముద్రిత పద్య కావ్యం(3)

కంబం చెరువు నిర్మాణం గురించి జీరెడ్డి బాలచెన్నా రెడ్డి రాసిన కావ్యం 'కంబ సోదరులు ' కంబం కి పేరురావటానికి

---

1. ప్ర. జి.రా.క. పు: 75.
2. అదే. పు: 192.
3. అదే. పు: 187.

కారకులు అయిన చిన్న కంబడు , పెదకంబడు అనేసోదరుల త్యాగాన్ని ఈ కావ్యంలో చిత్రించారు . ఖండ
కావ్యము పద్య కావ్యాన్ని జమ్ముల జేమ్ము రాసారు . ఇది ముద్రితం . ఇంకో అ ముద్రిత ఖండ కావ్యం ఉంది .

'శ్రీరామ చంద్రుడు' గండ్ర కోట సుబ్రాయ శాస్త్రి రాసిన పద్య కావ్యం . ఇతివృత్తంపీర్లశైలికి ప్రఖ్యాతం[1]

ప్రణయశ్రీ, చెలి వంటి పద్య కావ్యాల్ని రెంటచింతల రాధామోహన్ రాసారు. మొదటిది ముద్రితం . ఉమర్ ఖయ్యం భావాలు పోలింది.[2]చెలి పద్య కావ్యం .

చిలకల కృష్ణమూర్తి ప్రకృతి కృతి అన్న ముద్రిత పద్య కావ్యం రాసారు.

చీమ బారు చూచి చిరునవ్వు నవ్విన|అలసత వలదంచు నపియుబలికె

పక్షిమూక చూచి ఫక్కున నవ్వంగ|బానిసవను గుట్టు బయల పెట్టె

ప్రకృతి లోని జీవ జాలం నుండి మనిషి నేర్చుకోవాల్సింది చాల ఉందన్న నగ్న సత్యాన్ని తెలియజేస్తున్నరు. ఉదయ కాలంలో ప్రకృతి శోభ తిల కించుచుండగా అభవుని సృష్టిలోని విచిత్రాలు తెలిసాయి అంటారు[3]

నీరాజనాలు, హారతి, నోరెడ్డి పుల్లా రెడ్డి గారి ముద్రితాముద్రిత పద్య ఖండ కావ్యాలు. నీరాజనం , అశ్రు గీతాలు, రూపాయి , ప్రణయ వీధి మొదలైన ఖండికలు నీరాజనాలు కావ్యంలో ఉన్నాయి . రూపాయి ఖండికలో రూపాయి ని గురించి;

ఎక్కడ ఎప్పుడు జనించితొ భారత దేశమందు? నీ
చక్కదనాల రూపాయి తుషారి గిరీంద్రము - దక్షిణోదధీ

---

1. ప్ర. జ.కా. క. పు: 104

2. అదే. పు: 201.

3. అదే. పు: 111.

వొక్కుల మధ్య భాగమున పున్నమ చంద్రుని బోలె వెల్గెడిన్
నిక్కము నీవు మానవుల వధించెడి ఖడ్గ రాజమే" అని వర్ణించారు. హత్యలు, మానాలమ్ముకోవటం , ఉరి స్తంభాలకి ఎక్కటం వంటివి నీ వల్లనే జరుగుతున్నాయి అని నిందించారు. జీవ సమాధి ఖండికలో అనార్కలి గురించి వర్ణించారు.①

నీరాజనం ఖండికలో

శ్రీశైల శిఖరాగ్ర సెలయేటి మ్రోతలే|మంగళమ్మును పాడె మాత నీకు
క్ష్మా దండ తిరుపతి ఘంటారవమ్ములే| స్వాగతమ్ము బల్కె సాధ్వి నీకు
మహానంది చిటు టుంకె మారు మ్రోతల తతి| సుమ మాల కూర్చె సుదతినీకు
చారు మినారు కలారమ నవ్వులే| హారతుల్ సంధించెనమ్మ నీకు
గీ | తుంగభద్రా నదీ చూత తోరణాలు|కట్టె, గోదావరీ కాంత కనక పీఠి
భద్ర పరచెను పచ్చని పందిరికడ|రమ్ము తెలుగమ్మ, నీకు నీరాజనాలు

అంటారు.'హారతి' ఖండ కావ్యంలో సంధ్యా వెలుగు, హారతి, సమాధి మొదలైన
ఖండికలున్నాయి .

విప్పగుంట రాజగోపాల రావు 'క్షుభితవీణ' విర్ణశకుంతలం అన్న కావ్యాలు రాసారు.②

వర్ణ నాతీత వివిధాను భవ సమీర
వీచికా సముదయము హృద్వీధినెగసి

---

1. ప్ర.జి.కా.క. పు: 228-229
2. తదే.పు: 213.

పరగు లిడు చుండ నేదు దేవది దేవ

చోద్యము గనయ్యె నాహ్వాది క్షుభిత వీణ . రవీంద్రుని story binds కావ్యానికి భావానుసరణము, వికీర్ణ శకుంతలము. దీనిలోని ఒక పద్యము గమనించండి.

జాతి మత కుల వర్గ సంచయములనెడు|కుడ్యములు గల్గునట్టి సంకుచిత గృహము

నందు బంధించుకొని నరుడంతరాత్మ|తోడి బాంధవ్యములను బోర్లో లు కొనియె .

'పుళింద సుందరీ పరిణయము' అనే పద్య కావ్యాన్ని మునగపల్లి నాగభూషణ శాస్త్రి రాసారు. దీనిలో నూట ఒకటి పద్యాలు, తొమ్మిది శ్లోకాలున్నాయి . వీరు నృసింహస్వామి , పుళింద సుందరిల వివాహాన్ని ఇతివృత్తంగా గ్రహించి దీన్ని వ్రాసారు.

ఉత్తర గోగ్రహణము, పండిత నెహ్రూ జీవిత చరిత్ర, విశ్వలీల అనే పద్య కావ్యాన్ని గాడేపల్లి శివరామయ్య రాసారు మూడోది ఖండ కావ్య సంపుటి.

శాంతి రత్నాకరము నుండి జవహరనెడి|మేలిరత్నంబు యిలకు మేఘాలవలన

వచ్చినది కాని క్రమ్మర వార్ధి జేర్చి|వాహినీ రాజ్ఞుల భక్తి తోడ అంటూ నెహ్రూ జీవితాన్ని చిత్రించారు. పరవస్తు చిన్నయ సూరి జీవితం లోక ప్రసిద్ధమే. వీరి జీవితాన్ని పద్య కావ్యంగా మలచిన ఘనత పరవస్తు వెంకయ్య సూరి కి దక్కుతుంది. సూరి సాహిత్య మూర్తిని తెలుగువారికి అందించే క్రమంలో వీరి రచన నిరాటంకంగా సాగింది

ఈ విభాగంలో పరిశీలించిన రచనల్లో, తెలుగు సాహిత్యంలో ఉత్కృష్ట స్థాయికి ఉండాలిన ప్రబంధప్రక్రియ ఈప్రాంతం నుంచే మొదలైంది. పద్యకావ్యాలు, గద్యకావ్యాలు కూడా వెలువడ్డాయని తెలుస్తుంది.

మూడవ అధ్యాయం

ఆధునిక సాహిత్యం

ఆధునిక సాహిత్యం

భావ కవితోద్యమ ప్రచారకుల్లో ఒకరైన తల్లా వజ్జల శివశంకర శాస్త్రి ప్రకాశం జిల్లాలో నివసించారు. ఈయన 12-09-1982లో గుంటూరు జిల్లా కాజా గ్రామంలో జన్మించారు. బహు శాస్త్రాలు, బహు భాషలు బాగా ఎరిగిన పండితుడు.

సాహితీ సమితి, నవ్య సాహితీ సమితి సంస్థలకు అధ్యక్షులు. ఆంధ్ర సాహిత్య అకాడెమీ (1964-68) ఉపాధ్యక్షులుగా న్యూఢిల్లీ సాహిత్య అకాడెమీ, తెలుగు భాషా సమితి సలహాదారుగా ఉన్నారు, 1979లో దివంగతులైనారు.

1919, ఒంగోలులో సాహితీ సమితి స్థాపించి సమితి పక్షాన 'సాహితి' పత్రికను నడిపారు. ఒక తరం యువకులను ప్రోత్సహించి పాదులు తీసిన కృషీ వలుడు.

హృదయేశ్వరి, ఆవేదన వకుళ మాళిక, పద్మావతీ చరణ చారణ చక్రవర్తి, దీక్షిత దుహిత, మొదలైన వీరి కృతులు బహుళ ప్రచారం పొందాయి.

తీవ్రమైన భావోద్వేగం , అరుదైన కల్పనా శక్తి వీరి ప్రత్యేకత. ముద్దుకృష్ణ మాటాల్లో పండితుడు, హృదయం కలవాడు, ప్రేమించిన వాడు, బాధ పడ్డవాడు. జీవించిన వాడు, పూర్వపు సంస్కారమంతా బలాన్నే కురుస్తూ వుండగా తగిన నూతనత్వాన్ని ఆహ్వానించారు. నూతన పంథా తొక్కిన కవులలో చాలామందికి బలం హుషారు ఇచ్చి నూతన కవిత్వ స్థాపనకు తోడ్పడ్డారు.

తన ప్రేయసికి 'హృదయేశ్వరి' నిండు కావ్యం అల్లాడు. ఈ యుగంలో వీరి ఇల్లు కవులకు తీర్థయాత్రాస్థలం అంటారు.

సౌభద్రుని ప్రణయ యాత్ర :

నాయని సుబ్బారావు రాసిన 'సౌభద్రుని ప్రణయ యాత్ర' ఫల శ్రుతి భావ కవిత్వ ఉద్యమంలోని ప్రణయ శాఖకు చెందుతాయి. ఈయన 24-10-1899 రోజున ఈ జిల్లాలోని వొదిలి గ్రామంలో కృష్ణారావు, ఉదయమ్మలకు రెండవ కుమారునిగా జన్మించారు. వీరి తండ్రి తొలి రోజుల్లో వేంకటగిరి సంస్థానంలో పనిచేసాడు. వేటపాలెం పరిసర ప్రాంతాలు తిరిగి వొదిలి గ్రామంలో స్థిర పడ్డారు.(1)

ఈయనకు సాహిత్యాభిరుచి కలిగించింది వీరి పిన తండ్రి, వీరికి తెలియని జంగం కథలు లేవట. సుబ్బారావు గారు ఒంగోలు, బందరు, రాజమండ్రి పట్టణాల్లో విద్యాభ్యాసం చేసారు. పి.వి.ఆర్.పాఠశాలలో చదివేపుడు అక్కడి గురువుల సాహచర్యం వల్ల కవిత్వం పై ఆసక్తి కలిగింది.(2)

ఈ సౌభద్రుని ప్రణయ యాత్ర రచనకు పూర్వమే ఒంగోలులోని వీరి మిత్రుడు మార్కండేయ శర్మ తో కలిసి కొన్ని పద్యాలు రాసారు. వీరు రాసిన వ్రాత ప్రతులు రెండింటిని సరస్వతీ గ్రంథాలయంలో పెట్టారు.

చిత్తరంజన్ దాస్ మరణాన్ని పురస్కరించుకొని ఒంగోలులో జరిగిన సభలో 'సాగర సంగీతం 'పేరుతో మూడుపద్యాలు రాసి చదివారు. ఇవే వీరి తొలి పద్యాలు.(3)

భావకవిత్వంలోని ఆత్మాశ్రయ లక్షణాన్ని కలిగిన సౌభద్రుని ప్రణయ యాత్ర, ఫలశ్రుతి. 'సౌభాద్రుని ప్రణయ యాత్ర' ప్రముఖ కావ్యం . సుభద్ర కుమారుడు సౌభద్రుడు - అభిమన్యుడు. అతని [illegible] ప్రణయ యాత్ర సౌభద్ర ప్రణయ యాత్ర. ఈ కావ్యం శీర్షికను బట్టి ఆత్మాశ్రయ కావ్యం కాదని పిస్తుంది కాని ఇది నాయని ప్రణయమే.(4) ఈ కావ్యంలో నలభై ఆరు

1, 2, 3. అనుమాండ్ల, భూచయ్య. నాయని సుబ్బారావు కృతులు : పరిశీలన. పు: 8, 9.
4. ఆదే. పు: 47.

శీర్షికలున్నాయి. నాయని వారు నాయకుడైన సౌభద్రునిగా తనని సంభావించుకున్నారు. దీన్ని తన ప్రేయసి వత్సలకు అంకితం చేసారు.

ఇది కవి జీవన కావ్యం . ఆత్మీను భూతిని ప్రణయంలో విరహంలో , సంయోగం లో పండించి కవియే నాయకుడై భాసించింది. దీన్ని నాయని వారు ఒక్క సారిగా రాయలేదు. 1922-26 మధ్య కాలంలో కవి ఎక్కడ ఉంటే అక్కడ ఖండికలుగా ప్రాణం పోసుకొని, విశ్వరూపాన్ని పొందిన అ్రమలిన శృంగార కావ్యం సౌభద్రుని ప్రణయ యాత్ర. ఇందులోని దాదాపు సగం ఖండికలు ఒంగోలులో రాయటం విశేషం.[1]

ప్రణయ యాత్ర నాయికా నాయకులు వత్సలా సౌభద్రులు నిజజీవితంలో హనుమాయమ్మ, నాయని సుబ్బారావు, అభిమన్యు, శశిరేఖల ప్రణయ వృత్తాంతం . పౌరాణికంగా ప్రసిద్ధమే నిజ జీవితంలో తమ ప్రణయంతో సామ్యం ఉండడం వల్ల ఆ కథని గ్రహించి తన ప్రణయాన్ని వర్ణించారు. భావకవులు ప్రేయసిని దేవతగా ఆరాధించినట్లే తను వత్సలను ఆరాధించాడు.[2]

ప్రణయ దేవతను పొందడంలో అపారమైన దీక్షను పూని సాధించుకుంటాడు. నాయని, హనుమాయమ్మల వివాహం అయిన పిమ్మట ఫలశ్రుతి భాగాన్ని రాసారు. ఇదే మిగిలిన భావకవులకు వీరికి గల భేదాన్ని తెలిపేది. వీరికి తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. ఇందులోని మూల సూత్రం కుల పాలికా ప్రణయం . నాయని వారి ప్రేయసి ఊహా సుందరి కాదు. వీరి ప్రణయం కష్టాల ద్వారా పుటం పెట్టుబడి వివాహం ద్వారా ఫలవంతమైంది. ఈ విధంగా దాంపత్యం లోని మాధుర్యాన్ని వర్ణించారు. అది మర్త్య పరిధిని దాటింది. అది జీవాత్మ పరమాత్మల సంయోగంగా కూర్చబడింది. శృంగార భావం వెనుక వేదాంత భావం ధ్వనించింది. అయినా

1. జి.వి.సు.(సం) నవోదయ లవరి. ఎం. ఫా. సి. 1997 . పు:144.
నా, కై. కు.(సం) . నా.సు. న. జ. ప్ర.సం. పు: నోపచ్చ్రూం
2. అ.చూ. నా. సు. కృ. ప. పు: 56.

వీరు శుద్ధ లౌకిక దంపతుల వలె కనిపించే ఛాయలు ఇందులో లేక పోలేదు. అన్నా సి.నారాయణ రెడ్డి మాటలు. అందులోని లౌకిక, అధ్యాత్మికతని తెలిపేవి. ఈ కావ్యానికి తెలుగు సాహిత్యంలో ఎంత ప్రతిష్ట ఉందో వీనిని బట్టి తెలుస్తుంది.①

మాతృ గీతాలు :

ఆప్తులు ఎవరైనా వారి మరణం గూర్చి స్మృతి రూపకంగా రాసే కావ్యం స్మృతి కావ్యం. స్మృతి కావ్యాలు సాధారణంగా దు:ఖ స్మరణం నుంచి పుడతాయి. స్మృతుని సంబంధాన్ని వివరించడం , అతడు లేని లోటును సింపుకో లేని తనం అతని సంబంధంచ్చిన వస్తు జాలాన్ని చూచినపుడు కలిగే దుఃఖం స్మృతి కావ్య స్వరూపం②

నాయని సుబ్బారావు తల్లి ఉదయమ్మ సుగుణవంతురాలు. తల్లి వియోగాన్ని సహింప లేక, ఈ మాతృగీతాలు కావ్యం రాసారు. ఇది అరవై మూడు గీతాల విషాద కావ్యం . ప్రతి గీతంలోను నాయని వారి అశ్రువులు చిందాయని కరుణశ్రీ అంటారు.③

విషాద మోహనము :

నాయని సుబ్బారావు ఒక్కగానొక్క కొడుకు అయిన మోహన రావు చేతికి అందివచ్చిన ముప్పై అయిదవ ఏట చనిపోయాడు. అంది వచ్చిన పుత్రుడు వియోగమే "విషాద మోహనము' కావ్యం.

ఇందులో రెండు వందల ఇరవై అయిదు మధ్యాక్కఱలున్నాయి. మూడేసి పద్యాలకి ఒక విభాగం ఉంది. పుత్రుని మరణం వల్ల కలిగిన దు:ఖ తీవ్రత, అతని స్మృతి వల్ల కలిగిన దు:ఖం వర్ణించారు. ఈ రెండు దశల్లో పుత్రుని గూర్చి కవి చేసిన భావన, అతడు లేక పోవడం వల్ల జీవితంలో ఏర్పడ్డ లోటు

1. సి. నారాయణరెడ్డి. ఆధునికకాంత్రకవిత్వము సంప్రదాయములు: ప్రయోగములు. పు: 335.
2. అదే. పు: 450-452
అ, మూ. పు: 67, 68.
3. నా. కృ. కుటుంబా. సు. శ. జి. ప్రసం. పు: 77
పూర్వోక్తం. పు: 70.

చిత్రించారు. వ్యక్తి గతమైన దుఃఖం విశ్వజనీనమయ్యే విధంగా నాయని ఈ కావ్యం రాసారని అనుమండ్ల భూమయ్య అంటారు.[1]

వేదనా వాసుదేవము I

ఇందలి ప్రతి పద్యంలో తన దైన్యాన్ని, ఆవేదననూ, కన్నీళ్లనూ, మూటగట్టిలోకానికి అందించారు. ఇది బిడ్డలను పోగొట్టుకున్న తల్లి దండ్రులకూ కరుణ కావ్యాలు రాసిన రచయితలకు అంకితం చేసారు. ఇందులో 108 వృత్త, కంద, గీత పద్యాలున్నాయి. నాయని ప్రతి మానవుని వేదనను 'వాసుదేవుని'కి నివేదించారు. భక్తి, స్తుతి, వ్యాజస్తుతి, విరక్తి ఇందులో కనిపిస్తాయి.

వేదని వాసుదేవము :

దీన్ని నాయని సుబ్బారావు రాసారు. పూర్వం 1964లో ప్రచురించిన 'వేదనా వాసుదేవము' కి కొనసాగింపు ఈ శతకం . ఇది అసంపూర్ణం ఇందులో 58 శార్దూల, మత్తేభ వృత్తాలున్నాయి. దీనిలో తన ఆర్తిని వాసుదేవునికి విన్న పించుకున్నారు. తనకి వ్యాధి సోకటం , వంశవృక్షచ్ఛేదం కావటం ఆవేదన కలిగించింది. ఇందులో శరణాగతి రూపమైన భక్తిని వ్యక్తం చేసారు.[2]

జన్మ భూమి:

కన్న తల్లి స్వర్గం కన్న మిన్న అని ఎరిగిన నాయని సుబ్బారావు 'మాతృ భూమి' గీతాలు రాసి కన్న తల్లికి అర్పించారు. తను పుట్టిన వొదిలి గ్రామ ప్రాచీన వైభవాన్ని రసజ్ఞ మనోహరంగా జన్మభూమి కావ్యం రాసి జన్మభూమి ఋణం తీర్చుకున్నారు.

1. అ. భూ. పు: 74.

2. నా, పై. కృష్ణమాచార్యులు. నా. జీ. గ్రం. పు: 102, 107.
అ, భూ. పు: 222, 223.

జన్మ భూమిలో అవతారిక, ప్రకృతి ఖండం , తటాక ఖండం ధరణీధర ఖండం , శివ ఖండం , శక్తి ఖండం అనే ఆరు విభాగాలు ఉన్నాయి. సుమారు 1200 పద్యాలు ఉన్నాయి.

ఇది పురాణ ప్రక్రియ కి చెందుతుందని అనుమాండ్ల భూమయ్య నిరూపించారు. ఇది పురాణం అయినప్పటికి స్థల మాహాత్మ్యం , క్షేత్ర ప్రాశస్త్యం, స్థానిక గాథలు ఉన్నాయి .

తన జన్మభూమి వస్తువుగా కావ్యం రాయాలనీ కోరిక వీరు పద్య రచన ప్రారంభమైనప్పటి నుండి ఉంది. సుమారు ముప్పై సంవత్సరాలకు పైగా వీరి మనస్సులో ఇతివృత్తం తిరుగుతూనే ఉంది. అది హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో త్రిపురనేని గోపీచంద్ కోరిక పై వారి పత్రికకు నెలనెలా ఈ జన్మభూమి పద్యాలు పంపారు. ఆ విధంగా ఈ కావ్యానికి శ్రీకారం చుట్టారు. వీరి బాల్య స్మృతులు, స్థానిక కథలు కలిపి దీన్ని రాసారు.[1]

<u>సౌందర్య లహరి</u> :

సౌభద్రుని ప్రణయ యాత్ర రాసే రోజుల్లో నే నాయని సుబ్బారావు ఈ సౌందర్య లహరి ని రాసారు. ఇందులో పద్నాలుగు భక్తిరస భరితమైన పద్యాలున్నాయి. దేవీస్తుతి కావ్యమిది.[2]

<u>భాగ్య నగర కోకిల</u> :

నాయని సుబ్బారావు 1958-1964 మధ్య కాలంలో రాసిన , ఖండికల సమాహారమే ఈ భాగ్య నగర కోకిల అని భాగ్యనగర కోకిల, తోలు బొమ్మలాట, కర్షకోత్కర్షము, గాంధీ , సంస్కృతి, రేడియో, అవ్య, ఉచ్ఛిష్ట

1. అ, భూ. పు:115,116.
   నా, సు. జన్మభూమి. ఆ. 1939. పు:1
2. అదే. పు:81.

భారతము మొదలైనవి. దీనిలోని మొదటి ఖండికనే దీనికి శీర్షికగా పెట్టారు. భాగ్యనగరానికి వచ్చిన కొత్తలో రాసింది కాబట్టి దానికి ఆ పేరు పెట్టారు.

ఈ భాగ్యనగర కోకిల కూత కారణంగానే నగరం నిత్యవసంతంగా ఉంటుంది. ఈ కోకిల కుహూ.. కుహూ లకు ధనిక మధ్య తరగతి, పేదవారైన దంపతులు పొందిన మనధావస్థలను వర్ణించారు.(1)

1958-64 మధ్య దేశంలో జరిగిన వివిధ సంఘటనలని వర్ణించిన ఖండికలున్నాయి. జనవరి ఇరవై యాఱు గణతంత్ర దినోత్సవాన్ని, మనదేశాన్ని మన వారు పాలించడాన్ని మానవాత కంటకులు చైనా దురాక్రమణని 'డ్రాగన్ గీత', నెహ్రూ మరణాన్ని 'ఎఱ్ఱ గులాబీ నవకము! తరుణులను ! తరుణ గీత; 'కర్షకోత్కర్షము'లో కర్షకులను వర్ణించారు.

ఇవేగాక వీరు కొన్ని ముక్తకాలు రాసారు.(2)

<u>ధర్మజ నిర్వేదం</u> :

ఈ ధర్మ్రజ నిర్వేదం కావ్యాన్ని అంబడిపూడి వేంకటరత్న కవి రాసారు. మహాభారతం లోని శాంతి పర్వం ప్రధమాశ్వాసంలో వర్ణితమైన కథను గ్రహించి 56 పద్యాల్లో రాసారు. ధర్మజ విలాపం 18 పద్యాల్లో రాసారు. విశేషంగా శిఖిరిణి వృత్తం గ్రహించారు. కర్ణుని ప్రతాపాన్ని స్మరించి విలపిస్తున్న...

కేతనామున భయమ్మును గొనెడి కేసరిన్ గనక

భూతము లెల్ల పర్యులిడి పోవును రాజు రజ: ప్రధానుడై

భూ తలి నేలగా గలడు భూ ప్రజ కాతని యానలన్ వినన్

భీతిజనింపకున్న నన నీతి ధరాస్థతి తాండవింపదే...అంటూ ధర్మజునితో అర్జునుడు చనిపోయిన వారి గూర్చి బాధపడవద్దని ఓదార్చుతాడు.(3)

1. అ, భూ. పు: 216, 217.

2. నా, కృ. కుడ్యనా, సు.శ. జ. సం. పు: 81.

3. ని, సు. . శ. సా. పు: 96–98.

భారతదేశంలో ప్రాంతాలలో ఒక్కటే అందరు ఐకమత్యంతో ఉండాలని ఉగాది పండుగ సందర్భంలో 'చతుష్పాత్తులు' ఖండిక రాసారు. వీరిపై గల భావకవిత్వ ప్రభావానికి 'అవొత్తులు' ఖండిక ఉదాహరణ. దీనిలో ఏ నాటికైనా ధర్మమే జయిస్తుందంటారు. 'పట్టివేత' కవితలో సర్వత్రా భారతీయతే కనిపిస్తుందంటారు.

స్వాతంత్ర్య సముపార్జనలో బద్ధ కంకణుడైన గాంధీని గుర్తుచేసుకొంటూ పదకొండు పద్యాల్లో 'గాంధీ స్మృతి' రాసారు. గాంధీ మరణించినపుడు పద్దెనిమిది పద్యాల్లో గాంధీ నిర్యాణము శీర్షికన. సంస్కృతాంధ్ర, ఆంగ్ల భాషల్లో రాసారు. ఇది వీరి బహుభాషా పాండిత్యానికి, కవితా శక్తికి నిదర్శనమైన కవిత.

"ఏరిన పూలు' లో విశాల విశ్వంలో వింతలు ఎన్నో ఉన్నా భగవంతుడు లేనిదే మనజాలదంటారు. చందగామి, చైతన్య స్పృహ, జగద్దర్శనం , అనుభూతి మొదలైన ఖండికలున్నాయి. ఇవి 1969 అక్టోబరు 2న రాత్రి 7:46 నిమిషాలకు విజయవాడ ఆకాశవాణి నుండీ ప్రసారితమయ్యాయి.[1]

స్వర్గం కంటే కన్న భూమి గొప్పదంటు 'తెలుగు తల్లి' ఖండిక రాసారు. ఇది ఆంధ్ర సచిత్ర వార పత్రికలో 11-7-1956లో ప్రచురితంఅయ్యింది.

ఆధునికులు పంచ భూతాల్ని జయించాలంటున్నారు.అందు వలన ఇన్ని కష్టాలు వస్తున్నాయి అంటూ 'నవ్యాత్మ' ఖండికను రాసారు. కూజినామ పుష్పవిలాపం వంటి రచన.

<u>ఇంద్ర ధనువు</u> :

ఇది పూర్వం పత్రికల్లో ప్రచురింప బడిన యాభై ఒకటి ఖండికల సంపుటి దీన్ని అంబటిపూడి వేంకటరత్నం రాసారు. ఇది ఎక్కువగా ఛందో

1. అదే. పు: 99-105.

బద్ధమైన రచన, అక్కడక్కడ గేయాలు ఉన్నాయి. ఆధ్యాత్మికత, భావ కవిత్వంలోని దేశభక్తి, ఆంధ్ర కీర్తిని కొనియాడడం , పౌరాణికత, సామాజిక స్పృహ వీటితో కూడిన ఖండికలున్నాయి.[1]

<u>వన వాటి</u> :

విద్యాభ్యాసం తరువాత అంబటిపూడి వేంకటరత్నం సోదరులు మార్కండేయ శర్మ స్వర్గస్థులైనారు. సోదర వియోగ సంతాపంతో నిర్వేదం ఏర్పడింది. 1934లో శాంతిలేని హృదయంతో చారిత్రక క్షేత్రాలు దర్శిస్తూ నల్గొండ జిల్లా లోని మారుమూల గ్రామ మైన చండూరు అనువైన ప్రాంతంగా భావించి సాహితీ వనం ఏర్పాటు చేశారు. వారి స్మృతి చిహ్నాలే 'వనవాటి' ఖండ కావ్య సంపుటి రాసారు. దీనిలో పద్దెనిమిది శీర్షికలున్నాయి. ' అంధ భిక్షువు, తెలుగు బ్రతుకు' అనేవి గేయ రూపంలో ఉన్నాయి. మిగిలినవి సంప్రదాయ రూపంలో వృత్తలు తేట గీతుల్లో ఉన్నాయి. అవి 1. నాటినిశీధి 2.నేటి ప్రభాతము 3.అనుభూతి , 4.సాధన, 5.ప్రకృతి, 6.కవి సంహారము, 7.కావ్య ఋషి, 8.ఆంధ్రి, 9. ప్రణయిని, 10 అద్వైతం 11. యవ్వన జ్వాల 12. మౌఢ్యము 13.అరగన్ను, 14.నైతుచెఱ, 15.ఆకలి, 16.శారద అనే ఖండికలు ఉన్నాయి. అనుభుతి లో దుష్ట మానవుల పట్ల విముఖత ప్రకటించారు.

ఆధ్యాత్మిక విద్యలో అంబటిపూడి వేంకట రత్నం కవికి దృఢానురాగం ఉంది. భారతీయ ఆధ్యాత్మిక చింతనలో, వేద, ఉపనిషత్తుల రహస్యాలు రత్నకవికి కరతామలకాలు. ఈయన సంస్కృత బ్రహ్మసూత్రాల కి వ్యాఖ్య, పద్యానువాదం రాసారు.[2]

1. ఉం, వెం.శ. ఇంద్రధనుస్సు. సి. ఎక్కిరాజయ్యదారులు.

2. శ.వే. సు. 1994. పు:1-8

బ్రహ్మసూత్రాలు:
బాద రాయణుడు పరబ్రహ్మ తత్వాన్ని బోధించడానికి నాల్గు అధ్యాయాల్లో బ్రహ్మ సూత్రాల్ని రాసారు. వీటికి శంకర, మధ్వ, రామానుజులు అద్వైత, ద్వైత, విశిష్టాద్వైత పరాలుగా మంచి వ్యాఖ్యలు రాసారు.(1)

ప్రభుసప్తతి :

కృష్ణ ప్రభూ అన్న మకుటంతో 70 పద్యాల్లో ఈ కావ్యాన్ని వేంకటరత్నకవి రాసారు. వీరు రాసిన ఈ పద్యాలకి మిత్రుల కోరికపై ప్రతిపద్యానికి
తాత్పర్యాలు రాసారు. దీని చివర 'ఆర్తిపంచకం ' చేర్చారు.(2)

వత్సలుడు : ఈ పద్య కావ్యాన్ని 1938లో వేంకటరత్నం రాసారు. దీనిలో అమలిన శృంగారం నిక్షేపించినట్లు రాయప్రోలు సుబ్బారావు గారు చెప్పారు. ఇది ఐదు ఆశ్వాసాల పద్య కావ్యం . గీతాలు, వృత్తాలు, సీస కంద పద్యాలు ఉన్నాయి. అ మలిన శృంగార సిద్ధాంత ప్రచారంగా ఈ కావ్యం రాసినట్లు చెప్పవచ్చు.

మైనాదేవి: మైనాదేవి కావ్యం చారిత్రక తత్వ కావ్య ప్రక్రియకు చెందింది. ప్రథమ భారత సంగ్రామ (1857) సారథి అయిన నానాసాహెబ్ కూతురు మైనా దేవి. జన్మ భూమికోసం ఆమె చేసిన ఆత్మార్పణే ఇతివృత్తం . కవి యొక్క ప్రధానోద్దేశం దేశభక్తిని పునరుజ్జీవనం చేయటం , రామపాలునివంటి వారిలో చైతన్యం కలిగించటం .(3)

మొరాన్ కన్య : :

దీనికి జనవాణి పత్రికలో లో రాజైతేనేమి శీర్షికతో వచ్చిన కథా మూలం . ఈ కావ్య కర్త అంబడిపూడి వెంకటరత్నం . ఈ కావ్యం పూర్తిపేరు సామాజిక చైతన్యం ప్రబోధిక మొరాన్ కన్య ! మొరాన్ కన్య పాంచాల

1. ని, సు. ర. సా. లు: 111, 114.
2. అం. వెం. ర. ప్రభుసప్తతి హై. ప్లవ. లు: 1.
3. ర. మై. లు: 17-21.

దేశంలో గణిక. ఆమె సామాన్య కాని అందంలో , నాట్యంలో అసామాన్య. దీనిలో కథ చాలా చిన్నది. ఆ దర్భంలో పెద్దది. పాంచాల కేసరి రణజిత సింహుడు. రాజు అతను వీధి బడి మొగం కూడా చూడలేదు. అయన శత్రు భయంకరుడు పరిపాలనా దక్షుడు. ధర్మం తప్పక ప్రజల్ని పాలించాడు. ఈయన ఎప్పుడూప్రజలకి మతం పవిత్రం ఒక స్త్రీనే పెండ్లాడాలి అని బోధించేవాడు. కాని ప్రమాదో ధీమాతా అన్నట్లు మొరాన్ నాట్యం చూసినప్పటి నుండి కళాహృదయుడైన రాజులో ప్రేమ అంకురించి ఆమె పాణిగ్రహణం చేయించింది. ఈ విషయం తెలిసిన ప్రజలు రణజిత్తు కుడిభుజమైన పులసింహుని నాయకత్వంలో రాజుకు శిక్షవిధించుతారు. రాజు ఉదాత్తతలో ఆ శిక్ష అనుభవించటం ఇందలి కథ. దీనికి ప్రధాన మలుపు మొరాన్ని రాజు చూడటం మొహించటం కాబట్టి ఆమె పేరునే శీర్షిక గాపెట్టారు.(1)

<u>వీరాంజలి</u> :

దీని మూలం హిందీలోని ప్రేజనందన్ శర్మ గారి మోతీయోంకా హర్ ' గ్రంథం . దీనిలో దేశభక్తిగల వీరుల గాథలు ఏడింటిని స్వేచ్ఛానువాదం చేసి వీరాంజలి అన్న పేరు పెట్టారు వెంకటరత్న కవి. వీరు భావ గంభీరంగా రసాత్మకంగా కొత్త దనంతో అనువాదం చేసారు. మోతీయోంకాహార్ అంటే ముత్యాల సరాలని అర్థం . స్వదేశీయాలేకాక విదేశీయ ఇతివృత్తాలు కూడా గ్రహింపబడటం వల్ల ఇందులోని కథలు విశ్వజనీనతని చాటుతున్నాయి. దేశభక్తి పురుషులలోనే గాక స్త్రీ, బాలల్లోను కలదని ఉద్వేగపూరితంగా వారి త్యాగాన్ని చిత్రించారు.

హోడా రాణి: మేవాడలోని చాందావత్తుడు భార్య. ఈమె సౌందర్యానికి ముగ్ధుడై, ఆమె మైకంలో యుద్ధా నికి పోతాడు. యుద్ధం చేస్తు తనపైన

1. అదే. పు: 28-36.

ప్రేమతో ఉంటాడని తలచి యుద్ధంలో ఏకాగ్రత కలగటానికి ఉత్తరంతో పాటు తన తలని నరికి పంపిస్తుంది. ఈవిధంగా ఆమె వీరోచిత దేశభక్తిని చిత్రించారు. వీరమతి : దేవగిరి దుర్గాధిపతి రామదేవుడు అతని సేనాని కృష్ణరాయని భార్య వీరమతి. భర్త మొఘలసేనతో లాలూచి పడి దుర్గాన్ని అప్పగించటానికి సిద్దపడగా సైనికవేషంలో ఉన్న ఆమె తనకు భర్త, బిడ్డ కన్న దేశమే ముఖ్యమని భర్తని చంపి, తను కత్తితో పొడుచు కొని చనిపోతుంది.

జపాన్ రమణి : జపాన్ దుర్గ రక్షకుడైన తన భర్త ధనానికి అ మ్ముడు పోయి రూసు వారికి అ నుకూలంగా దుర్గ ద్వారం తెరవగా, శత్రువులు ప్రవేశించకుండా గంటని మ్రోగించి దుర్గాన్ని రక్షించు కుంటుంది. దేశ మాతని రక్షించుకోవటం ముఖ్యమని భావిస్తుంది.

కొరియా బాలుడు : కొరియా జపాన్ రాజ్యంలో ఏలుబడిలో ఉండేది. కొరియా బాలురు దేశరక్షణలో ఎన్నో త్యాగాలు చేసారు. వారి త్యాగాలని ఇందులో వర్ణించారు.

దేశ రక్షణలో తనకున్న ధనం త్యాగం చేసిన కథ భామా పాషా ఇటలీ సైనికులు పెట్టు బాధలకి తను అబిసీనియా వీరాటయోధుల రహస్యం చెబుతామేమోనని తన నాలుకని కోసుకున్న నీగ్రో బాలిక కథ. అబిసీనియా ఆడాపిల్ల. రాయల సూక్ష్మ మతిని తెలిపే కథ రాయల రాజార్హత ఈ విధంగా నాడు జాతిని ఉత్తేజితం చేయటానికి పద్య కావ్యం రాసారు.

"దేశమాత పరుల హస్తముల లోన/ బడి గులామయి ఇడుములగుడచుననెడి భావమా పెకు మిక్కిలి బాధగొలిపె / ద్రోహమూలక బుద్ధికి రొసినామె" అంటూ దేశభక్తి పూరితమైన వీరాంజలి కావ్యం రాసారు. ఇది శ్రీ కృష్ణ రాయాంధ్ర భాషా నిలయంలో ఆవిష్కరింప బడింది. రాయస్రీలు వారి

అధ్యక్షతన జరిగిన ఈ సభలో వారికి కవిరత్న బిరుదు తో పాటు గొప్ప సన్మానం జరిగింది.(1)

ప్రణయ వాహిని :

ఆంబడిపూడి వెంకట రత్నం రాసిన తొలి పద్య కావ్యంగా ఇది భావకవిత్వంలోని ప్రణయతత్వం , శాఖలోకి వస్తుంది. వీరి భావనా బలం , అభివ్యక్తి అద్భుతం

ఉదాహరణకు;

భానుడు చల్లనై యపర భామినితో సరసంబు లాడుచున్

మేనున మేనుజేర్పగ నిమీలిత నేత్ర పరాగ మందహా

సానన కాంతులన్ జిలికె నావృతమైన జగత్పదార్థముల్

వేనకు వేలు మై మఱచి వేడ్క జరించు సుఖాను భూతియై.

ప్రకృతిలో ప్రణయ తత్వాన్ని సింగి నుండి దిగి గంగ నేలపై ప్రాకులాడుతుంది ఎందుకు ప్రేమజలములలో తెఱింగి / వొంగిన సిచ్చు నబ్ధి నెఱింగి గాదె! అంటారు.(2)

గోపీ : తనువు పుడమి రాలుదాక స్మరింతు నా/తని ననుమరిపించి త స్పిన త స్పులన్ అంటూ గోపీ కావ్యం(35)లో అనటం ద్వార వారికి కృష్ణుని పైగల అపార భాక్తి భావం తెలుస్తుంది.(3)

1. ర. చే పు: 42-50.
2. ఆం, వె. ర. ప్రణయ వాహిని. పి. 1936. పు: —.
3. అదే. పు: 36
   ర. చే. పు: 80-89.

భౌతిక సుఖాలకి, మానసిక ఆనందానికి, ఆధ్యాత్మిక తత్వసిద్ధికి ముచ్చటైన ముడి వేసిన ముద్దులొలికే కావ్యం చంద్రశాల. ఈ ఖండ కావ్య రత్నం కవిరత్నం కిరిట కాంతి చంద్రశాల అని వారణాసి వీర నారాయణ శర్మ అంటారు.

దాంపత్యం కేవలం శారీక సుఖం కోసమే కాదని, వేద విహిత మైన సత్సంతాన ఫల ప్రాప్తికి నని తెలిపిన గ్రంథమిది.

దీనిలో వినూత్న ఛందో మార్గాలు అనుసరించినారు. భావం మారినపుడల్లా ఛందస్సు మారింది దేశి, వృత్తాలు, గేయాలు వచనాలతో నిండింది. ఇది వీరి కవితా ముద్రకి చిహ్నమైంది శైలీ రమ్యతకు

మల్లికవోలె; ఆ వొలతి మాలతి వోలె, మనోజ్ఞ మాధవీ

వల్లికవోవె, జిల్లుమను వల్లకి వోలె, మరాళమానినీ

తల్లిజ హ్లాల్లతా ప్రసవదంతుర వల్లరి వోలె, రా

గిల్లిన దేహవల్లి దులకించు ఘలంఘల రంగవల్లులన్

(ప్రణామకావ్యం. పు: 27)

దీన్ని వారు హిందీ, ఇంగ్లీషు భాషల్లో రాసారు.①

<u>శాంతి తీరాలకు</u> :

సాహితీ మేఖల చండూరు వారు ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంలో వెంకటరత్నకవి శాంతి తీరాలకు కావ్యాన్ని ముద్రించారు. దీనిలో 108 ఖండికలున్నాయి. ఉన్నత భావాల్ని సరళంగా వ్యవహారిక భాషలో వ్యక్తం చేసిన గద్యకవితా సంపుటి.

దీనిలో తెరచి ఉన్న పుస్తకం నుండి ఓ స్మృతీ వరకున్నాయి. ఇవన్ని ఆధ్యాత్మిక కవితా సంపదని అందిచ్చేవి.②

1. ర. తే. పు: 74 - 79.
2. అం, వెం.ర. శాంతి తీరాలకు. హై. 1970.

చీరాల పేరాల వనవాసము :

ఈ కావ్యాన్ని పిశుపాటి నారాయణ శాస్త్రి రాసారు. వీరిది పర్చూరు తాలూకా, నూతలపాడు మండలంలోని, పిడుపుల పాడు గ్రామం.

గాంధీ స్వాతంత్ర్యోద్యమంలోకి వచ్చి నాయకత్వం వహించిన తరువాత శాసనోల్లంఘన, సహాయ నిరాకరణోద్యమంలో విశేషంగా పాల్గొని దేశాన్ని తన వైపు తిప్పుకున్న గుంటూరు మండలం లోని పెద నందిపాడు, పల్నాడు, చీరాల ప్రాంతాలు. వీటిలో చీరాల-పేరాల పన్నుల నిరాకరణ ఉద్యమానికి సమర్థులైన దుగ్గిరాల నాయకత్వం అదనపు ఆకర్షణ. ఏ రచయిత అయినా సమకాలీన తని తప్పించుకోలేరు అనటానికి ఇదొక ఉదాహరణ. ఆంధ్రరత్న చీరాల పేరాల గ్రామాల వాసుల చేత గ్రామాల్ని ఖాళీ చేయించి రామనగరం ఏర్పాటు చేయగా రచయిత దాన్ని దర్శించి రాసిందీ కావ్యం . దీన్ని నలభై ఏడు పద్యాల్లో రాసారు. శ్రీతో సంప్రదాయపూర్వకంగా నే ప్రారంభించారు.

భారతీయులను చూసి నవ్వేవారి వొంగు ఎన్నాళ్ళుంటుందని నాడే స్వాతంత్ర్యం స్వేచ్ఛ గూర్చిన ఆశావాహ దృక్పథాన్ని ఈ కవి ప్రకటించారు.(1)

క్షయ వత్సర నిరసనము:

బూసం మల్లయ్య కవి వేటపాలెంలో పేద కుటుంబంలో జన్మించారు. నేత వృత్తి వీరిది. రాత్రి బడికి వోయి సంస్కృత, ఆంధ్ర భాషలు అభ్యసించి మధురమైన కావ్యాలు రాసారు.

క్షయవత్సర నిరసనము చేనేత పరిశ్రమ, గాలివాన, నీల లోహిత, చంద్రమతీ జనశ్రుతి,వేమన, మోటుపల్లి మొదలైనవి వీరి రచనలు.

1. పిశుపాటి, నారాయణశాస్త్రి . చీరాల పేరాల వన వాసము. చి1. 1922.

వీరి తొలి కావ్యం క్షయవత్సర నిరసనము . మొత్తం ఇరవై ఎనిమిది వృత్తాలున్నాయి. మకుట నియమం, ఛందో నియమం , సంఖ్యా నియమాన్ని పాటించారు.

సామాజిక స్పృహ ఏమాత్రం ఉన్నా కవియైనా తనముందు క్షామం కరాళ నృత్యం చేస్తుంటే చూస్తూ ఊరుకోడు. ఈ కవి తన సమకాలంలో వచ్చిన కరువుని అక్షరబద్ధం చేసారు. క్షయ వత్సరానికి పూర్వం 1832 నుండి 1925 వరకు అంటే క్షయవత్సరం వరకు వచ్చిన క్షామాలని గుర్తు చేసుకున్నారు. 1918లో ప్లేగు ప్రబలి ఎంతో మంది చనిపోయారు. అదే సంవత్సరం పన్నుల నిరాకరణోద్యమంలో భాగంగా ఆంధ్రరత్న చీరాల పేరాల రామదండు ప్రారంభించారు.

క్రమముగ నెల్ల వారికి స్వరాజ్యముపైనొ నయాస గొల్పిక
ప్పమునకు బంపి బాధ పిడమాడ్చిన దుర్మతి వత్సరాంబునే
మము దలపెట్టనేల చనుమాక్షయ వత్సరమా పిశాచమా (పు:6)

పేదల దగ్గర నుండి ప్రారంభించి ధనాడ్యులందరు పాల పడ్డరుగా క్షయవత్సర పిశాచమా (8) అంటూ ఆ సంవత్సరాన్ని నిరసించారు.①

<u>చేనేత పరిశ్రమ</u> :

1939 లో కుందెం సత్యనారాయణ మూర్తి నేత పరిశ్రమ మీద పద్య రచన పోటీ పెట్టగా మల్లయ్యకి మొదటి బహుమతి లభించింది. పదిహేను పద్యాల చిన్న పద్య కావ్యమిది. వీరు స్వయంగా నేత నేసేవారు. నేత పరిశ్రమపై వీరికున్న అభిమానం ప్రతి పద్యంలో కనిపిస్తుందని గొల్లపూడి ప్రకాశరావుగారన్నారు. నేత పరిశ్రమని పతివ్రతతో పోల్చిన పద్యం గమనించండి.

1. మానం, మల్లయ్యా క్షయ వత్సర నిరసనము. చె. పు: 1927.

మిల్లులు విస్తరించి బలిమి స్వి విధాంబరముల్ సృజించి రం
జిల్లుచు చేతి మగ్గములు జ్వేవనడంచుచు నుండెనెట్లు వ
ర్థిల్లు ను చేతి నేతల పరిశ్రమ మక్కట జారకాంత శో
భిల్లు ననేక వేషముల వీరపతివ్రతయట్టులుండునే(పు:1)

అడకత్తెరలో వోక చెక్క చందంగా నాటి నేత పరిశ్రమ ఉందని, ఎంత కష్టపడ్డా కూలి గిట్టదు , వడ్డి వ్యాపారులు, మిల్లులు రెండు వైపుల చేరి పరిశ్రమని మింగి వేసారు. తల్లికి దాదికిని దయ దొప్పనేని /శిశువు జీవింప గలదె యోజింప ధరణి (3) దేశపాలకులు కరుణతో ఈ పరిశ్రమని ఆదుకోవాలని, విదేశివస్త్రాన్ని బహిష్కరించాలని సమస్యని వాస్తవ దృష్టితో 'ఆత్మని ఉత్తేజ పరిచే రీతిలో ఈ కావ్యం రాసారు.①

<u>గాలివాన</u> : ప్రకృతిలో ఏ విపరీతమేర్పడి ప్రజలకు బాధ కలిగినా ఈ కవి హృదయం ఆర్ద్రమై కవిత్వ రూపంలో సాహిత్యక్షేత్రాలను తడుపుతుంది.②

ధాత నామ సంవత్సరంలో ప్రకాశం జిల్లా అద్దంకినబ్రోలు మొదలు గుంటూరు జిల్లాలోని అప్పికట్ల వరకు గాలివాన గ్రామాలనన్నిటిని చెల్లా చెదరు చేసింది. దీనిని దూషిస్తూ యాభై సీస పద్యాల్లో ప్రజల కష్టాలను చిత్రించారు. నూరు సంవత్సరాలకు పూర్వం బందరు పట్టణాన్ని తుడిచి పెట్టిన గాలివాన ప్రస్తావన ఉంది. ఇక పూరిళ్ళ సంగతి చెప్పలేం (పు: 45).

పెక పెక దెసల గొట్టుకొని వోడెడు వారు / దూది పింజల మాడ్కి జూలువారు

అడుగు నిల్పన్ లేక నట్టెట్టులగువారు త/ లక్రిందులై మట్టి దులుపువారు

1. గొ, ప్ర. కా. ప్ర.జి. సా.ప్ర.(సం.పు.3). పు: 17.
ఖా, మ. చోనేవ పత్రిక. చి. 1946.
2. పూర్వోక్తం. పు: 19.

పశులఆగెత్తుచును ముండ్ల బడి తపించెడువారు / దారి కానక చెట్ల దూరువారు

ఒక రాయి తగిలి వెల్లికల డొల్లెడు వారు/పడిలేచి తడబడి నడచు వారు

తమ గృహంబులు కూలి చిత్రములు కలగి / ప్రాణ భీతిని గట్టి కొంపల కు జేరు / ప్రజలు పడు పాట్లు తెగిన దారంబులోసి/ పూల విధమయ్యెనేమందు గాలి వాన

తల్లి బిడ్డ అని అలోచించకుండ దొరికిన వారిని దొరకిన చోటుకు చేరి తల దాచుకున్నారు. (5). ఇది పగలే వచ్చింది కీడులో మేలనట్లు (18).

అదే రాత్రి వచ్చినట్లయితే ఆ నష్టాన్ని ఊహించలేం[1] అంటూ.

మోటుపల్లి:

ఆంధ్ర దేశానికి ఆభరణమైన రేవు పట్టణాల్లో అగ్రగణ్యమైంది మోటుపల్లి. ఇక్ష్వాకుల కాలం నుండి మహా ఐశ్వర్యాలతో తులతూగింది. కర పట్టణం , మోహన గిరి పట్టణం , ముటఫిలియని మొదలైన వివిధ పేర్ల తో పిలువబడింది రత్నాలకి,, రవెల్లాలకి ప్రసిద్ధి వహించి. ఇటలీ, రుమేనీయా, గ్రీస్ మొదలైన విదేశాలకు అద్వితీయంగా పదిహేను వందల సవత్సరాలు వ్యాపారం సాగించి జగత్ప్రఖ్యాతి వహించింది.

13వ శతాబ్దం నుండి దొంగల వల్ల దోపిడీలకు గురై క్రమంగా తన వెలుగు నశించిపోయి నామ మాత్రవ శేషంగా మిగిలింది. కాల గర్భంలో కలసిన చరిత్రలో తనదైన ముద్రతో సిలిచింది. మార్కోపోలో అనే విదేశీయుడు మోటుపల్లి గూర్చి రాసిన గ్రంథాన్ని భావ రాజు వేంకటకృష్ణారావు అనువాదం

1. ఖూ, మ. గాలివాన. పు. 1937.

చేసారు. దీన్ని విద్వాన్ పరీక్షకు పాఠ్యగ్రంథంగా ఉండగా భూసం మల్లయ్య కవి చదువుకున్నారు.

మల్లయ్య ది ఈ ప్రాంతం కావటం వలన 'నాకు మహోల్లాసం కలిగి పెద్దల పలుక బడులలోగల నా పల్లె వైభవ విలాసములు శ్రద్ధాభక్తులతో నాలించి. నాకుగల కించిత్ జ్ఞానము వినియోగించి పద్యరూపంగా వ్రాయగలిగితిని అని వినయంగా తొలి పలుకులో చెప్పుకున్నారు. ఎవరో చెప్పింది విని అరువు దెచ్చుకున్న భావాలను రాయక స్వయంగా అనుభవించి తన అనుభూతిని అక్షరబద్ధం కావించారు (1,2).①

దీపావళి :

నరక చతుర్దశి నాడు అత్యంత ఉత్సాహంతో హిందువుల్లోని అన్ని వర్గాల వారు జరుపుకునే పండగ దీపావళి దీన్ని గూర్చి బూసం మల్లయ్య గారు 27 కంద పద్యాల్లో చిన్న కావ్యం రాసారు. దీనిలో దీపావళి పర్వమును నుతింపగ వశమా అనేది మకుటంగా కనిపిస్తుంది. ఒకానొక సమయంలో విద్యార్థులందరు వింటుండగా తరగతిగదిలో ఈ సమస్యని గ్రహించి అశువుగా చెప్పిన పద్యాలివి. విద్యార్థులు వీటిని రాసుకొని మల్లయ్య కవి పుత్రిక వియోగ సమయంలో వారిపైగల ప్రేమతో ముద్రించారు. దీన్ని వీరు కర్ణవీర నాగేశ్వరరావుగారికి అంకితమిచ్చారు.②

శింగరాద్రి మాహత్మ్యము :

శింగరాద్రి మాహత్మ్యము 580 పద్య పాదాల గీత మాలిక ఇది ఒంగోలుకి 40కిలోమీటర్ల దూరంలో ఉన్న శింగరాయ కొండ మీద వెలసిన నృసింహ స్వామి మాహత్మ్యాన్ని ఆదూరి వేంకటరామస్వామి అయ్యంగారు రాసారు. స్వామి మహిమోపేతుడని ప్రజలనమ్మకం .

1. బూ, మ. మో టు పల్లి. చూ. ప్రస్తుత- వైశాఖి.

2. బూ, మ. దీపావళి. బేవాంగపురి. 1944.

స్థల పురాణం మాదిరిగా సులభశైలిలో, సరళంగా కథ సాగుతుంది. వ్యాసుడు ఋషులకి ఈ పర్వత మహిమ చెప్పినట్లుగా ఉంది.(1)

సుమాహారం :

సుమాహారం పద్య కావ్యాన్ని రావుల లోకనాథం పంతులు రాసారు. ఈయన చరిత్ర ప్రసిద్ధి వహించిన చీరాల పేరాల గ్రామాలకి కరణం . బ్రిటీష్ చక్రవరి జార్జి V అధికారంలోకి వచ్చిన 25 సంవత్సరాలకి జరిగిన రజతోత్సవ సందర్భంలో ఆంగ్లేయులు భారత దేశానికి చేసిన మహోపకారాన్ని కీర్తిస్తూ ఈ కావ్యం రాసారు. వీరిపై నాటి భావకవిత్వ ప్రభావముంది.

దీనిలో 1.వంశాభి వర్ణనము, 2.అభినందనము, 3.ప్రభుత్వోపకారములు, 3.ప్రభుత్వోపకారములు, 4.రాజభక్తి, 5.గ్రామోద్యోగ ప్రాశస్త్యము, 6. , ఆకాంక్ష, 7) ఆశీర్వాదము, 8.వినతి అనే ఉపశీర్షికలున్నాయి జార్జి చక్రవర్తి వంశాధి వర్ణన చేసారు. ప్రభుత్వోపకారములు శీర్షికలో వైద్యశాలలు, కాల్వలు, రహదారులు, దారిదోపిడీ దొంగల అణచివేత, నిష్పక్షపాత బుద్ధి, విమానాలు, రైలుబండ్లు, విద్యుచ్ఛక్తి , బ్యాంకులు, ముద్రణాలయం , గ్రంథాలయం , వార్తా పత్రికలు మొదలైన సౌకర్యాల్ని వర్ణించారు (2)

తులసీదాస హృదయము :

హిందీ సాహిత్యంలో తులసీదాసు లబ్ద ప్రతిష్ఠుడు. ఇది వారి రామాయణానికి స్వేచ్ఛాను వాదం . కేవలం నూట ముప్పై తరగలనే అనువదించినట్లు తులసీ దాస హృదయములో బందా రామయ్య గారు చెప్పుకున్నారు.

1. ఆదూరి, వెంకట కామ స్థామి అయ్యంగారు. శింగరాద్రి మహాత్మ్యము. సం. 1931.

2. రావుల, లోకనాథం పంతులు. సం. 1935.

స్వతంత్రంగా చదివితే ఇంకొక పద్యానికి అనువాదంగా ఇది అని అనిపించకూడదు అదియే సరియైన అనువాదం అని వీరి భావం . హిందీ రామాయణం లోని సీతి బోధన వాక్యలకి ఆంధ్రానువాదం ఈ కావ్యం .

కవితావన సంచారికి / నవిరత శ్రీరామ సత్కధామృత లహరీ

ప్రవిమల నీర విహారికి / సువిచారికి దులసి దాస సూరికి వినతాల్

అని ఈ కావ్యాన్ని తులసీదాసుకే అంకిత మిచ్చారు. దీనిలో పద్యాలు తులసిదాసుండు వాక్యములు పలికె అన్న మకుటంతో ఉన్నాయి. గీత ఛందంలో రాసారు.

అ మృతం గూర్చి వినుచుందు - మంతె గాని

విషము దైనందినము సిందు - వెలసియుండు

హంసలను గూర్చి కథలలో - నాలకింతు

మెచట మానససరసిలో - నెసగునంచు

గాకములు దివాంధములెందు గాన బడివె

ఈశ్వరుని సృష్టివైచిత్ర్య - మిట్టులుండ

ననుచు తులసి దాసుండు వాక్యములబలికె (7)[1]

సత్యన్వేషణము :

స్వర్గీయ భారత ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణని ఆంగ్ల సూక్తులని గ్రహించి రోటారీ విద్వాన్ , శతావధాని బందా రామయ్య రాసారు. వీరు పీఠాలవాసులు శ్రీ తో ప్రారంభించి శ్రీకృష్ణునికి అర్పించటం ఇష్ట దేవత పూర్వ కవి స్తుతులు కంద పద్యాల్లో విషయాన్ని బోధించటం వీటిని బట్టి ఇది సంప్రదాయ బద్ధంగా సాగిన

1. బందా, రామ య్య. తులసీ దాస హృదయము. పే. 1౯౦.

రచనని చెప్పవచ్చు. దీనిలో వయఃపరిణామం , అనుభవం ప్రతి పద్యం లో కనిపిస్తుంది. భారతీయ ఆత్మని పతిష్ఠిస్తుంది. బాల్యము, గార్హస్థ్యము , వేదాంతము , మతం , శాంతి , జీవిత సమస్యలు వంటి శీర్షికలున్నాయి.

త్రివర్గము: ధర్మ కాండము:

ద్రవిడ పబంధంగా ప్రసిద్ధమైన తురుక్కుళ్ అనువాదం . కవి బందా రామయ్య సులభశైలిలో తేటగీతుల్లో అనువందిచారు. దీన్ని తెలుగులో చాలాఉంది అనుభవించారు. చతుర్విధ పురుషార్థాలపై హైందవ ధర్మ ఆధారపడి ఉంది. నేటి వ్యవస్థలో నాల్గో దానికి ప్రాధా న్యత ఇవ్వటం కామ వర్గాన్ని నీచంగా చూడటం కనిపిస్తుంది.

ధర్మ మార్గానికి మానవ సామాన్య ధర్మాన్ని, అర్థం క్రింద రాజనీతిని, కామ వర్గం క్రింద గృహస్థాన్ని గ్రహించి; గృహస్థానికి ప్రాధాన్య మిస్తూ మనోహరంగా , ఆచరణ శీలంగా తమిళంలో రాసిన కావ్యం తిరుక్కురల్. పంచమ జాతియుడైన తిరువళ్లువారు; క్కురళ్ అనే ద్విపద దేశీ ఛందస్సులో దీన్ని రాసారు. సుమారు 1300 క్కారళ్ ఉన్నాయి. శాశ్వత సత్యాలను మిక్కిలి సరళంగా తిన్నగా హృదయంలో ప్రవేశించే శైలిగల పలుకుల్లో వెల్లడి చేసారు. తిరువళునయనార్ జీవితాన్ని పద్యాల్లో రాసి ప్రారంభంలో చేర్చారు రామయ్యగారు. ఈయన మైలాపురం లో నేతపని చేసేవాడు. మధుర రాజ వంశం చివరిరోజుల్లో ఉన్నారు. 2000 సంవత్సరాలకు పూర్వం వాడు. పంచమ జాతిలో పుట్టిన వాసుకి ని వివాహం చేసుకున్నారు. ఈయన జీవితంలో అన్నం పరబ్రహ్మ స్వరూపమని నమ్మే వాడు. నీరు ఉన్న గిన్నెలో సూది వేసుకొని ఆహార0 తినేవాడు చనిపోయెపుడు భార్యకు క్రిందపడిన అన్నాన్ని సూదితో తీయవచ్చునని కారణం చెప్పేరు. తను చనిపోయిన తరువాత శరీరాన్ని పక్షులకి,

జంతువులకి అర్పించమన్నారు. దీనిలో 38 అధ్యాయాలున్నయి. దైవస్తుతి స న్యాస మాహత్మ్యం ధర్మ ప్రాశస్త్యం , గార్హస్థ్యం; శీలంగలిగి వొదుపునేర్చిన పడంతి ధర్మ పత్ని, పతిసేవ, పుత్రునికనటం మొదలైన సంప్రదాయ అభిప్రాయాలు చెప్పారు.[1]

ఆంధ్ర రత్న జీవితము :

బందా రామయ్య దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జీవితాన్ని చంపూ కావ్యంగా రాసారు. దీనిని చీరాల పేరాల ఉద్యమకర్త రామదండు నిర్మాత 1965లో ఆంధ్ర రత్న విగ్రహ ప్రతిష్ట సమయంలో రాసారు. రచయిత పేరాల వాసి.

దీనిలో జూన్ 2 1889న కృష్ణాజిల్లా నందిగామ తాలూకా పెనుకంచిప్రోలు పుట్టినప్పటి నుండి 10-06-1928 నాడు గుంటూరులో చనిపోయి. రామనగరం లో మృత సంస్కారం జరిపినంత వరకు గల చరిత్రని సంపూర్ణంగా వర్ణించారు.

గోపాలుని జీవిత విశేషాలు, శ్రీ రామ భక్తి, రామదండు నిర్మాణం , చీరాల పేరాల రుషం , నవ్య బ్రహ్మ ప్రచారం ; గోష్ఠి సంకల్పం , కాంగ్రేస్ రాజకీయాలు మొదలైన అంశాలు ఇందులో విస్తరించారు. రచన సరళంగా ద్రాక్షపాకంలో ఉంది. దేశభక్తి, వీరం , విషాదాంత జీవితాన్ని చక్కగా రాసారు. దీనిలో విషయాల్ని ఆంధ్ర విద్యా గోష్ఠి అధ్యక్షులు గుమ్మిడిదల వేంకట సుబ్బారావు గారి సహాయంలో గ్రహించి సప్రమాణంగా రాసారు. సాధన ఆంగ్ల పత్రిక స్థాపించారు (పు 50 51) వీటన్నిటి కంటే నూతన బ్రాహ్మణ ప్రచారం విశిష్టమైంది. సంఘ సంస్కర్తగా వానిని నిలిపేది గాయత్రి మంత్రం అందరిదని చాటారు.(పు:49) ఆయన మూర్తిని

రామనగర నరేంద్రాయని కృతి సల్పి

1. బు, రా. ఆంధ్రపర్వము-ధర్మనికాంతవము. వేటపాలెము. 1962

వర్ణించె చెక్కు భావములనెవడు

రామదాసుండేను రామదండును లేవ

దీసి, విప్లవము సాధించెనెవడు

రామ రహీము రయ నొక్కడేయంచు

మతబోధ సల్పె నీయము గనెవడు

చాణక్య తిమ్మరుసాది మహామాత్య/

వర్యుల కీర్తి బఱుగెనెవడు

గీ. ఘనతర్ రాంగ్ల ప్రభుత్వ రాక్షస విధాన / మంత మొందిపసత్యాగ్రహంబు బూన/

దేశమునకు ముందడుగు సాధించినట్టె / యాంధ్ర రత్నంబు నహరహం బభౌనుతింతు (పు:2) అంటూ చిత్రించారు.[1]

మల్లెపూలు :

మల్లెపూలు ఖండకావ్య సంపుటి భిన్న ఛందస్సులతో కూడింది. దీన్ని కర్లపాలెం కృష్ణారావు రాసారు. సుమారు ముప్పై ఖండికలున్నాయి. మల్లెపూలు, పాన పాత్ర, చిరంజీవి , కళాధర చక్రవర్తి ; అమ్మ, కొండ వీడు, రసాను భూతి, ఆధునికాంధ్రుడు, ఆంధ్రుల ఆడబిడ్డ, ముండ్ల రోజ, పాపాయి, శిశువు, మాతృప్రేమ, మహాత్ముని దివ్యదృష్టి, మౌఢ్యము, కబీరు గీతములు, నిశ్చయము, సంప్రార్థనము, సూత్రధారి, చెల్లికి, రంభ, నాడు-నేడు, పాడులోకము, కోదండరాముని చిత్ర పటము , పాతవిద్యార్థులకు ఉభయ

1. బు, రా. ఆంధ్రరత్న జీవితము. 3వ ముద్రణ. 1965

తారకము, ధీరోదాత్తుడగు రాజు, కన్నీటి కణము, రాధామధురోక్తులు, సాక్షాత్కారము, మనశ్శాంతి అనేవి. వీనిని భిన్న భిన్న ఛందస్సుల్లో రాసారు.

వీటిలో పాన పాత్ర ఉమర్ ఖయ్యాము రచనకు స్వేచ్ఛానువాదం (2-9); కబీరు గీతాలు, కబీరు రచనలకి, నిశ్చయము రవీంద్రుని గీతాంజలి భాగానికి అనువాదం . మిగిలినవి వీరి స్వకపోల కల్పనలు. ఈ కవితలు నవ్య భావాలతో అలరారుతున్నాయి. వీరు చీరాలలో సాహిత్యలత సాహితీ సంస్థ స్థాపించి తెలుగు భాషకి ఎంతో సేవ చేసారు.

భావకవిత్వంలోని ప్రణయ తత్వానికి నాడు - నేడు ఖండిక ఉదాహరణ ఇందులో ప్రేమధనం , ముద్దుల కుప్ప వంటి పదబంధాలు వీరి సొంతం. దీనికి పీడిక కవికోకిల దువ్వూరి రామి రెడ్డి రాస్తూ వీరి కవిత్వంలో శైలి చక్కని నడక, లలిత పదబంధురమైన కూర్పు, క్లిష్టంగాని భావప్రకటన ఉందన్నారు. దీనిలో మల్లె వాసనలతో పాటు అమృత ప్రాయమైన భావాలున్నాయి.(1)

గోమాత్ర రక్షణము : :

గోమాత్ర రక్షణము అన్న పద్య కావ్యాన్ని కర్ణ వీర నాగేశ్వర రావు రాసారు. వీరు ఈ జిల్లాలోని చీరాల పరిసర ప్రాంతాల్లో సాహిత్యోద్యమాన్ని పెంచి పెద్ద చేసిన మనీషి. విజ్ఞానం ప్రతిమానవునికి అత్యవసరమని భావించిన వారు. స్త్రీలకు చదువు సంధ్యలు చెప్పించక పోవుటం నేరమని తన కుమార్తెలిద్దరిని సంస్కృత, ఆంధ్ర , హిందీ భాష పారంగతుల్ని చేసారు. వీరనాగేశ్వర రావు గారు ఈ మూడు భాషల్లో పండిత కవి.

1. కర్ణపాలెం, కృష్ణారావు. ముత్యాలసరులు. 1935

గోమాతృ రక్షణము, మోతీలాల్జీ నిర్యాణము. అస్పృశ్యుల విజ్ఞప్తి, పడమర గాలి, ఆదర్శ వివాహము, కథా చతుష్టయము అనేవి వీరి తెలుగు రచనలు.

వాణీ వీణ, వజ్రపాత:, రాష్ట్రపతి శతకం మొదలైనాగు పదహారు సంస్కృత కావ్యాలు; ఆదర్శ వివాహం, కథామంజరి, దలితోంకి వినతి మొదలైన ఆరు హిందీ కావ్యాలు రాసారు .[1]

గోరక్షా దీక్షని ప్రచారం చేసే కావ్యం గోమాతృ రక్షణము. గాంధీ జాతీయోధ్యమం లో చేరి ప్రజలని ఉద్యమంలోకి ఆకర్షిస్తున్న రోజులు. భారతీయులకి పరిపాలనలో భాగస్వా మ్యాన్ని బ్రిటిష్ వారు ఒప్పుకున్నారు.

ఇందులో గోవులను హిందువులు మాతగా, ఆత్మగా వర్ణించారు. గోవు అభివృద్ధే దేశాభి వృద్ధి సర్వమతాలు పశు రక్షణని పోషణని బోధిస్తున్నాయి గదా 'రండు గోపాల నమునకు రండు రండు' అంటూ దేశీయుల్ని ఆహ్వానించారు. పాలు, పెరుగు, నేయి సేవిస్తే జీవం ప్రతిభ బుద్ధి హెచ్చుతాయంటారు

శ్రీ జహంగీరు తన తండ్రి చెప్పినటుల

నాది గురువారముల హత్యలన్ని మాని

యశము గాంచుడు నెఱు గని యార్య వర్యు

లుందురా? దేశమందున నొక్క రేని (15) మహమ్మదు ప్రవక్త నుండి బాబరు, జహంగీరు వరకు గోరక్షణ గూర్చి పాటు పడ్డారని అందరు గోమాతను కాపాడాలని బోధించారు.[2]

1. గో, ప్ర.ణ. ప్ర.ఖ. సా. ప్ర (సంపు: 4) పు. 35.
2. కర్ల, వీరనాగేశ్వరరావు. గోమాతృరక్షణకము. పే. గి36.

అస్పృశ్యుల విజ్ఞప్తి :

అస్పృశ్యుల విజ్ఞప్తి కావ్యాన్ని కర్ల వీర నాగేశ్వర రావు జాతీయోద్యమ ప్రభావం బాగా ఉన్న రోజుల్లో రాసారు. గాంధీజీ వేటపాలెం లోని సారస్వత నికేతన గ్రంథాలయానికి శంకు స్థాపన చేయటం తో ఆయన ప్రాభవం ఈ ప్రాంతం కవుల మీద పడింది. వారి సిద్ధాంతంలోని అస్పృశ్యతా నివారణ ని గ్రహించి ఈ వంద గీత పద్యాలు రాసారు. వంద సంఖ్య బట్టి ఇది శతకంగా భావించరాదు ఎక్కడ మకుటం ముక్తకాలు కనిపించవు. అస్పృశ్యత గూర్చి దీని విన్నపంలో కవి తన అభిప్రాయాలు కొన్ని తెలియ జేసారు. దీనిలో అస్పృశ్యులు తమ దీన స్థితిని సవర్ణులకు విన్నపించుకోవటం ప్రధానాంశం కావ్యాన్ని సంప్రదాయంగా విఘ్నేశ్వర పూజతో శ్రీ తో ప్రారంభించారు.

వీరిశైలికి ఉదాహరణం

మాలయనుటలో నీ చార్థమేలమీకు?

మాల యనినంత మీకేల భయము కల్గు?

మాలమీ హారమేకదా! మా న్యులార

అట్టిమాల తిరస్కారమాదరించె? (11) అంటారు - భావంలో గురజాడ మంచి అన్నది మాల అయితే మాలనే నవుతా అన్న స్థాయికి తీసుకుపోయారు.[1]

పడమర గాలి :

పడమర గాలి తేట గీతమాలికలతో అలరారుతున్న కావ్యం దీన్ని కర్ల వీరనాగేశ్వర రావు రాసారు. స్వాతంత్ర్యానంతరం దేశంలో వచ్చిన మార్పుని ఇందులో వర్ణించారు. ఇందులో సామన్య పాఠకుడికి కూడా అర్థమయ్యే

1. క.వీ.నా.రా. అస్పృశ్యుల విజ్ఞప్తి. పే. 1936.

ధారాశుద్ధితో పద్యాలను రాసారు. ఈ తేట గీత మాలికల్లో వీరి భావధార 20 నుండి 25 పాదాల వరకు ఒక్కొక్కసారి నలభై ఆరు పాదాల వరకు సాగింది.

'అ మర భాష', 'మాతృభాషలు', 'ఆంగ్లము', 'దారిద్ర్యము' , గురువులు', 'శిష్యులు', 'లంచము', 'మతము', 'కులములు' మొదలైనవి దీనిలోని శీర్షికలు. మెకాలె ఆలోచన వల్ల అ మర భాష సంస్కృతానికి తగ్గిన ప్రాధాన్యాన్ని ప్రభువుల సన్మానం కోసం ఆరు సవత్సరాల పిల్లల్ని ఆంగ్ల భాష నేర్పటానికి చెనటులై ప్రోత్సాహిస్తున్నారని ఆ భాషా ప్రభావంతో దేశీయ భాషలు తెలుగు, హిందీ , కన్నడం , మళయాళం , తమిళం చిన్న చూపుకి గురవుతున్నాయని మాతృభాషలు ఖండికలు తెలిపారు.①

కన్నీరు :

కన్నీరు పద్య ఖండికలని కర్ణ వీర నాగేశ్వర రావు కుమార్తె బాలభారతి బిరుదాంకితురాలు మోద ప్రసూనాంబ చనిపోయినపుడు హృదయ వేదనతో రాసారు.

నీదు శాంతి కొరకు నాదు కన్నీరు ను

నర్పణంబు సేయనహరహంబు

దాన నీదు కీర్తిన్ తద్దయు వెలుగొందు

చంద్ర సూర్యలకును సాటి యగును (పు 46) అని పిలపించారు. చివరలో నీదు స్వర్గ యాత్ర నాదుకోరికలన్ని / ద్రుంచి వైచె పుత్రి ' పరలోకము ' ఖండిక చదువు తుంటే ఎవరి కన్నులైనా చెమ్మగిల్లుతాయి.

వీరు రాసిన మరో స్మృతి కావ్యం 'మోతీలాల్జీ నిర్యాణము.' మోతీలాల్ మరణం వలన కలిగిన దు:ఖం ప్రతి అక్షరంలో వ్యక్త మవుతుంది.

1. కవి.నా.రా. పరమళగాని. చి.

వీరికి ముందు ఆంధ్రవేటకు చెందిన పింజల సుబ్రహ్మణ్య కవి చిత్తరంజన దాసు స్మృతికావ్యాన్ని పదిహేను పద్యాల్లో రాసారని, వారిని అనుసరిస్తు ఛందస్సు , సంఖ్య ఒకే లా భావ భేదంతో ఈ కావ్యం ఒప్పుకుందని ప్రకాశరావు గారన్నారు.[1]

జీవన జ్యోతి :

జీవన జ్యోతి రచయిత కడెము వేంకట సుబ్బారావు, వీరి స్వస్థలం పందిళ్లపల్లి. వేటపాలెం బండ్ల బాపయ్య హిందూ పాఠశాలలో ఉపాధ్యాయులు. ఆత్మ జ్ఞానాన్ని ప్రేయసిగా భావించి వీరు రాసిన ఖండకావ్యమిది. ఆత్మకు జీవన జ్యోతి అని దీనికి నామకరణం చేసారు.

భావకవిత్వోద్యమంలో భాగంగా రాసారు. మార్మికత విభాగానికి చెందింది. ఆర్థగౌరవం , పదలాలిత్యం , రసం , ధ్వని , ఔచిత్యం మొదలైన అంశాలు శోభిల్లుతున్న ఉత్తమ కావ్యం . భారతీయ సంప్రదాయం ప్రకారం భౌతిక సుఖాలకు కాక అంతర సౌందర్యానికి ప్రాముఖ్యత నివ్వటం ప్రధానం . ఈ సంప్రదాయాన్ని అనుసరించిన సాధకులీకవి కాబట్టి ప్రేమ తైలంలో తేజరిల్లు చున్నదీ జీవన జ్యోతి అని పీఠికలో జొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తి గారన్నారు. వీరి విన్నపం గమనిస్తే తనకు పదునాలుగు సంవత్సరాల ప్రాయంలోనే కవితా కన్యతో పరిచయం కలిగింది. మాయిద్దరి స్నేహలత క్రమ క్రమంగా అల్లుకొని మొగ్గ తొడగింది పూచింది. ఇపుడొక పువ్వు గా రూపొందింది రసజ్ఞులైన నీ చేతి కందిస్తున్నానని సవినయంగా చెప్పుకున్నారు. ఇందులోని పద్యాలన్ని1960 వరకు రాసినవి .

ఆత్మకు రూప, వయో, లింగాలు లేవు. ఐనా భక్తులు దానిని గుర్తించి రూపాదికం ఏర్పరచుకున్నారు అట్లేనేను. ఆత్మతత్వాన్ని ప్రియసఖిగా భావించింతిని. ఈ స్త్రీ భావన వేమనాదుల్లో కనిపిస్తుంది. కావున దీన్ని

1. కా.ప్ర.రా. ప్ర.జి.సా.ప్ర(సం4). పు:37

సాధకుడు - సాధ్యము అన్నా దృష్టితో చదవాలని సూచించారు. గ్రంథమంతా భావకవిత్వమనే భ్రాంతిని కల్పిస్తూ ఆత్మ జ్ఞానం నిండి ఉంది. వీరు సంబోధించిన స్త్రీ సంబోధనలన్నీ ఆత్మకు సంబంధించినవే. ఇవన్ని ఆలోచన రేకెత్తించేవి. ప్రతిదాన్ని తాత్విక దృష్టితో అన్వయం చేసుకోవాలి.

నేను పుష్పంబైన నీవు గంధమవు / నేను శబ్దంబైన నీవు నర్థమవు ఆధునిక శాస్త్ర నామాలతో సమ న్వయించారు. నీవు ప్రోటానైన నేనెలక్ట్రాను / నీవు ధ్రువంబైన నేను ఋుక్షమ్మును / నీ చుట్టు నేనును నీవు నన్నంటి / నిరతంబు మన మిట్లు తిరుగు చున్నాము.[1] (పు:4)

సుమారు ఇందులో నూట యాభై పద్యాలు పదహారు గేయాలు సంతరించుకున్నాయి. భావకవిత్వ శాఖల్లోని ప్రణయ తాత్విక దృక్పథం. ఉంది. రచయిత చెప్పినట్లు 'ఆత్మ పరమాణువుల స్పృహ లేకుంటే కావ్యం అర్థం కాదు.[2]

పుణ్య పురుషుడు :

పుణ్య పురుషుడు అనే కావ్యాన్ని కడెము వేంకట సుబ్బారావు రాసారు. ఈ శీర్షిక క్రిందనే బండ్ల బాపయ్య జీవిత చరిత్రని ప్రచురించారు. ఉదార హృదయుడు దాన శీలి మహోన్నత వ్యక్తిత్వం గల వారు బాపయ్య వీరి పేరు మీద వేటపాలెం పరిసర ప్రాంతాల్లో ఒకటవ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యాసంస్థలున్నాయి. ఆ కాలంలోనే లక్షకు పైగా వీటికి దానం చేసారు. గుత్తి వేంకట సుబ్బయ్య గారికి బాపయ్య జీవిత చరిత్ర రాయించాలని ఉండేది కాని వారి కోరిక తీరలేదు. వీరి అనంతరం వీరికుమారుడు 1971 లో దశమ వర్ధంతిలో ఆంధ్ర సంస్కృతి సంసత్ సంస్థ తరపున పుస్తక ప్రచురణ కావించారు.

కడెము వేంకట సుబ్బారవు . పుట్టుక ముందే బాపయ్య చనిపోయారు. వారి కుటుంబంతో పరిచయం కూడా లేదు. వీరి రచనలో గుత్తి

1. గా, ప్ర.రా. ప్ర.జీ.సా.ప్ర. (సం 1). పు: 62, 63
2. క, వె. సు. జ్యోత్స్నజ్యోతి. పే. 1164

నాగేశ్వర రావు గారు ప్రచురణ కర్త చరిత్ర సేకరణలో సహకరించారని వినయంగా రచయిత చెప్పుకున్నారు (పు: XVII)

లోకంలో అనేక విధాల వంచనతో ప్రజల్ని పీడిస్తూ పరాన్న భుక్కులు అధికంగా కనిపిస్తారు. దీనికి భిన్నంగా స్వార్జితాన్ని ప్రజాక్షేమానికి వెచ్చించేవారు అరుదు. బాపయ్య గారు ఈ కోవకే చెందిన వారు. వీరి చరిత్రని చదివి ప్రజాసేవకు పూను కుంటారన్న ఆశతో ఈ కావ్యాన్ని రాసారు. ఇందులో రెండు వందల తొంభై ఒకటి పద్యాలున్నాయి. (పు: XVIII)

వీరి పేరుతో బాపయ్య నగరు ఏర్పడటం ఈ ప్రాంత ప్రజలకి వారి మీద ఉన్న ప్రేమాభిమానాలకు చిహ్నం .

ఇది బాపయ్య చరిత్ర అయితే దీన్ని అందంగా, సులభశైలిలో రాసిన వేంకటసుబ్బారావు కవి గూర్చి ముందుమాటలో జంధ్యాల పాపయ్య శాస్త్రి; అబ్బరాజు సూర్యనారాయణల మాటలు గమనార్హం . ఇతడు సింహం, పాఠశాల రైలు బండి, కోరికల వేక మేడలు కూలి పోవటం వంటి రూపకాలు, సన్న జాజుల వంటి చక్కని వాకిళ్ళు, చందమామ వంటి చక్కని అ మ్మాయి వంటి ఉపమానాలు వీరి ప్రతిభని, ఉత్పన్నతని శ్లాఘించారు.

అన్య భాషా పదాలైన క్లారినట్, బ్యాండుమేళం , స్టేషను, ఫోజు, క్లర్క్ గారు , హయ్యర్, జూనియర్ మొదలైన పదాలు గ్రహించారు. అక్కడక్కడ ప్రబంధ పోకడలు ఇందులో కనిపిస్తాయి.

1. కొమ్ము వేంకట సుబ్బారావు. పుణ్యపురుషుడు. బా. 1974.

ఆత్మ శిఖరాగ్రము :

ఆత్మశిఖరాగ్రము తాత్విక కావ్యం దీనిలో మొత్తం 1271 (పన్నెండు వందల డెభై ఒకటి) గీత పద్యాలున్నాయి. దీన్ని కడెము వేంకటసుబ్బారావు రాసారు.

గురువే దైవం , దైవమే గురువు అనే ఉత్తమ సంస్కారం అలవడటం 'చేత'నాలో రెక్కలు' విప్పుకొని' దాదాపు 25 వందల గీత, ఆటవెలది పద్యాలు ఎగిరాయి. వీటిలో కొన్ని పూర్వుల అభిప్రాయాలు, కొన్ని గురువు భావాలు, ఇంకొన్ని ఏకాగ్రతతో స్ఫురించిన భావాలు. వీటిలో ప్రయత్నంలో కాకుండ సహజోత్పన్న పద్యాలెక్కువ. పూర్వం శంకరాద్వైతం సంప్రదాయంగా నల్గొండ జిల్లలోని నారాయణపుర వాస్తవ్యులు శివరామ దీక్షితులు బృహద్వాశిష్ఠ సంప్రదాయ పీఠాధిపతులై అంతకు పూర్వ దర్శనాలలోని లోపాలు సవరించి. అచల పరిపూర్ణ దర్శనాన్ని లోకానికి అందించారు.[1]

యమునా తీరం :

రాధాకృష్ణుల ప్రణయ వృత్తాంతం ప్రఖ్యాతం . కృష్ణుడు దక్షిణ నాయకుడు. యమునా తీరంలో ఎందరో గోపికలతో విహరిస్తాడు. కాని రాధ అతడినే తలచి, ఆతలపులోనే జీవిస్తుంది. దీనిలో ప్రాణం విడవడానికైనా సిద్ధమే. కృష్ణునికి ఈమెపై అరురాగం లేదనడానికి లేదు కారణం గోపికలతో ఉన్నా అతని మది నిండుగా రాధ గూర్చిన తలపులే. ఆమెకోపగించుకుందని వదలివచ్చి. ఎందుకు వదలి వచ్చానా ఆమె ఎంత బాధ పడుతుంతో అని విచారిస్తాడు.

వీరిద్దరిని రాధ చెలికత్తె అనుకూలురుగా చేస్తుంది. వారి వారి విరహ వర్ణన ద్వారా చివరికి ఒక పూవొదరింటిలో చేరి అహంకారం అణచి వేస్తాడు.ఇది ఈ కావ్యంలోని కథ. ఇందులో రచయిత రాధాకృష్ణుల ప్రణయ

1. క.వె.సు. ఆత్మశిఖరాగ్రము. వె. 1997.

కలహం విరహ తాపంతో పాటు సంయోగ శృంగారాన్ని వర్ణించారు. అధికంగా వారి విరహ వర్ణన చోటు చేసుకుంది. వారి సృజనాత్మకతకు . .

పూసికుంజములోన రాధిక

మోము వెన్నెల వెలిగెను

వెలుగులో శ్రీ కృష్ణుని మూర్తిని

కన్నులారగ కాంచెను

కాంచి యమునా జలము వలె అల

రారు కృష్ణుని చేరెను

చేరి కలువల కనుల వానిని

రాధికా మణి వలచెను (పు:41)

ఇందులో మోమువెన్నెల వెలగటం, ఆ వెలుగులో శ్రీ కృష్ణుని మోము గనటం రచయిత కన్నె కంటి రాజమల్లాచారి కున్న శక్తి కి ఉదాహరణ. అలాగే వారి విరహ వర్ణనని రాధ కృష్ణుని ఎడబాటుకి

రెండు కలువ పూలనుండి

ముత్యములు రాలెను (పు:29) ఇది

లక్షణా శక్తికి ఉదాహరణ. కన్నులని కలువల్లాగా, కన్నీరుని ముత్యాలుగా భావించారు. (1)

---

1 . కన్నెగంటి రాజమల్లాచారి . యమునా తీరం . 1967 .

అలలు - కలలు :

ఆరు పుటల చిన్న వాక్యం 'అలలు - కలలు' దీన్ని రాజమల్లాచారి రాసారు. ఇందులోని నాయకుడు స్వర్గానికి వెళ్ళి అక్కడున్న పారిజాత తరు లతలని, పువ్వులని దూసివోస్తూ ముందుకు సాగుతారు. అక్కడ దేవతాస్త్రీ సమూహం మధ్య ఇంద్ర తనయ కనిపిస్తుంది. ఆమె తెలుగు సినిమా నాయికల గుణాధిక్యతని సంతరించు కుందని. కనులు బి.సరోజలా, జయలలిత హొయలు, కాంచన నాసిక, రంజని చెవులు, విజయనిర్మల, లలితల నవ్వులు, పలు వరుస కృష్ణ వేణి, కుమారి తళ తళలు హేమలత బాహులతలు, భారతీ నాట్యం అంటూ వర్ణిస్తారు. ఇది ఆరు పుటల చిన్న కావ్యం కాని వీరి భావుకత్వాన్ని, కవితాశక్తిని పట్టి ఇచ్చేది.వీరు మంచి యౌవ్వనం లో రాసారు కాబట్టి శృంగారాన్ని వర్ణించటం సహజం .[1]

హరివిల్లు :

హరివిల్లు కావ్యాన్ని రాజ మల్లా చారి వారే రాసారు. ఇది గేయ కావ్యం . దీనికి పది పుటల సుదీర్ఘ పీఠికను విశ్వనాథ వారు రాసారు. ప్రబంధ ప్రక్రియకు, అభ్యుదయ దిగంబర మార్గాలకు మధ్య మార్గాన్ని రచయిత అనుసరించారు. నాయికా నాయకుల వర్ణనలో ప్రబంధ భావాలని, తీసుకున్న వస్తువులో అభ్యుదయ భావాలని పలికించారు. ఇది నాల్గు ఆశ్వాసాల వచన గేయాలతో కూడిన చంపూ కావ్యం ఇందులో వీరు ఛందస్సుని అధిగమించినప్పటికి శుద్ధ వచనంలో రాయలేదు గ్రాంధిక వాసనలు వీరిని పూర్తిగా వదలలేదు.

ఇతివృత్తం కల్పితం . సాంఘిక కథ. మంజుల నాయిక, రాజేంద్రుడు నాయకుడు. ఈమె బి.ఎ. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణయై ఉన్నత

---

1 . క,రా.చా . అలలు-కలలు . 1970 .

చదువులకి పట్టణం వస్తుంది. సప్త వర్ణాల కలయిక హరివిల్లు. పేరు పెట్టడంలోను, కథ నిర్వహణలు కవి ఔచిత్యం పాటించారు.

దీన్ని వచనంలో రాసిన వర్ణనలు కొన్ని ప్రబంధ పద్ధతిలో ఉన్నాయి. అట్లాగే కొన్ని సినిమా శబ్దాలున్నాయి. సమకాలీన సమాజ ప్రభావం రచయితపై ఉంది. రచయితకున్న సంగీత పరిజ్ఞానానికి ప్రాచీన ప్రబంధ సాహిత్యంలో ఉన్న అభినివేశానికి ఈ కావ్యం నిదర్శనం . కవి యొక్క యిష్టా ష్టాలకి సరదాలకి అన్నిటికి ఈ కావ్యం ఒక ప్రతిబింబం . రాజేంద్రుడు విరహంలో ఉన్నపుడు అతనిలో రాజమల్లా చారి గారు కనిపిస్తారు. వీరు ప్రాథమికంగా సాహిత్య విద్యార్థి.

ఈ కావ్యంలోని సందేశాన్ని, రచయిత ప్రతిభ గూర్చి విశ్వనాథవారు అన్న మాటలు గమనార్హాలు , ప్రేమ ప్రధానం, వర్ణం కాదు. స్త్రీ పురుష సంయోగం ఆనందహేతువు. అది వివాహానంతరం చేసుకున్నదే. వాళ్ళిద్దరు మానవులు.జారత్వం లేదు. వర్ణేతర వివాహాన్ని చేసుకున్నారు. భావాలు కొంత ఉదాత్తలు. కొంత సామాన్యులు, కొన్ని పలుకు బడులు, కొన్ని ఊహలు, కొన్ని శబ్దాలు మధురంగా ఉన్నాయి. కొంత సంస్కారం గలవాడు వ్రాసి ఉండక తప్పదు.

మనిషి స్వార్థ బుద్ధి రైలులో బయట పడుతుంది. దీన్ని గూర్చి దిగువారిని దిగనీయరు, ఎక్కే వారిని ఎక్కనియ్యరు, ఒకరినొకరు త్రోసుకుంటారు. స్వార్థంతో తన్ను కుంటారు. ఎక్కేంత వరకు కాళ్ళ వేళ్ళ బడి బతిమాలాడి ఎక్కిన వారు క్రొత్త వారిని రానీయరు (1) రైలు ప్రయాణం ప్రమాద భరితం . చావటానికి రైలు పట్టాలపై పడుకోవాల్సిన పనిలేదు రైలులో కూర్చుంటే చాలు. రెళ్ళ గ్రుద్దుకోవచ్చు, పట్టాలు తప్పవచ్చు. ఏదైన ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కావున సుఖంగా ఇంటికి చేరమని నమ్మకం. భారతీయ

సమాజాన్ని ఎక్కి రానీయని అభివృద్ధి కానీయని వర్ణ వ్యవస్థ ని అధిగమించడానికి రచయిత ప్రోత్సహించాడని చెప్పవచ్చు.(1)

శ్రీ కృష్ణ లీలా స్మృతి

శ్రీ కృష్ణలీలా స్మృతి పద్య కావ్యాన్ని బందా ఆది నారాయణ శర్మ శ్రీతో ప్రారంభించి సంప్రదాయ పద్ధతిని అనుసరించారు. శ్రీకృష్ణ,గణేష లక్ష్మి ఆదిగాగల దేవతలని వ్యాస, వాల్మీకి, కాళిదాసు, మాఘ సంస్కృత మహా కవులను, నన్నయ, తిక్కన, పోతన తెలుగు కవులని స్తుతించారు. వారి మార్గంలో ఈ కావ్యం రాసారు.

కృష్ణుని స్థిత ప్రజ్ఞత, ఆత్మ తత్వాలనుగూర్చి సులభశైలిలో రాసారు. యుద్ధం గూర్చి కవి చేసిన ఊహలు అపూర్వాలు. (34).

దీనిలో భారతం , గీతా ల మకరందాన్ని అందించారు. యోగ, ఉపనిషత్తు, బ్రహ్మ విద్యకు సంబంధించిన గీత బోధలు ఉపదేశించారు. దీన్ని ముద్రించిన సాహిత్యలత స్థాపకులు కర్ల పాలెం కృష్ణారావు గారు.ఈ కావ్య ముద్రణోద్దేశాన్ని గూర్చి 'నేటి యువత స్వధర్మా చరణ మాని, పాశ్చాత్య విద్య మోహితులై ఆత్మను శరీరాన్ని నాశనం చేసుకుంటున్నారు. వేదోక్తమైన జీవితాన్ని గడపాలంటే ఇటువంటి రచనల ఆవశ్యకత ఎంతో అవసరం'అంటారు.(2)

<u>సువర్ణ హారము :</u>

'సువర్ణ హారము' అనే ఖండ కావ్యాన్ని వేళ్ళ సాంబశివరావు రాసారు. ప్రేమ రహస్యం , వారతి, జీవయాత్ర , వీరుడు, కడలి, జిజ్ఞాస, స్మృతి, భక్తుడు, పూర్ణిమ, దీపావళి, సూక్తి రత్నములు, వేణి, ప్రబోధము, లోకానుభవము, ఆత్మ బలి, మనదారిద్ర్యము, దివ్య శక్తి, రామతీర్థ స్వామి, ఆనంద మఠము,

---

1. కే, కా. చూ. హరిఎల్లా. మా. 1973.
2. చరిత్ర, పోడినాకాయలు పద్మ. చి. 1939.

పూవుప్రాణి మొదలైన ఇరవై ఐదు ఖండికల సంపుటి. సరళ పదాలు భావనాశక్తి కలసిన శైలి వీరిది. దేశభక్తి పూరితలైన ఖండికలున్నాయి. భావకవిత్వ శాఖలు ఇందులో వ్యాపించాయి.

సూర్య గోళ గర్భంలో కాంతి, కోమల కుసుమాలలో తావి, పంచభూతాలలోని పరమ పురుషుని వలె విశ్వంలో ప్రేమ ఒప్పుతుందని ప్రేమతత్వం ఆకృతి సిద్ధమని ప్రేమ రహస్యం విప్పి చెప్పారు (పు:1).

కడలికి దేశదీన పరిస్థితులు విన్నవించారు. దేశభక్తిని ప్రబోధం ఖండికల్లో బోధించారు. సామా న్యులు పనులు లేక బాధ పడిన విధం ఇందులో వర్ణించారు.

ఆకటం చేతి పనుల్ నశించె నిటం దైన్న ధ్వాంతముల్ గ్రమ్మెగా
టక మెంతేనని వార్యమై చెలగె గాఢంవైన విశ్వాసమే
పికలంబై చెడిపోయె బ్రాక్తన గతుల్ వేళంబె పాటించు
సకలానర్థ దశస్మితద్యుతుల నుత్సాహంబు మై గూర్పుమా (15)

[redacted] ఆంగ్లేయులు అ న్యాయంగా దోచుకోవటంవల్ల పేదరికం సంభవించిందని చిత్రించిన ఖండిక (పు:19).

భువి స్వాతంత్ర్యమరంద పానమున్నకై .... ఆత్మబలి గావించాలని ప్రజలకి పిలుపునిచ్చిన ఖండిక ఆత్మబలి (పు:18) మొత్తంగా దీనిలో జాతీయ భావం జాలువారింది.[1]

నేత్రాజి:

జాషువా, విశ్వనాథ, కాటూరి, చుక్కా సుబ్రహ్మణ్య శర్మ, మల్లపల్లి సోమశేఖర శర్మ, దివాకర్ల వేంకటావధాని వంటి అతిరథ మహారథులైన తెలుగు కవులు, ఎందరో మివర్ళకులు, ఉడుదల మాల కొండా రెడ్డి గారి ప్రతిభని గుర్తించి

---

1. చేత్ర, సాంబశివ రావు. సుకవి హారము. చి. 1940

ప్రోత్సహించారు. మాలకొండా రెడ్డి గారిది కనిగిరి తాలుకా ఇన్మెర్ల గ్రామం , విశేషమేమిటంటే ఇంజనీరింగ్ శాస్త్ర విద్యార్థి, ఆ తరువాత ఆచార్య పదవిని అధిష్టించారు శాత్రవేత్త కవిత్వం రాయటం అనేది అరుదైన విషయం రెండిటిలోను తనకు తానే సాటి అని నిరుపించుకున్నారు.

నేతాజీ కావ్యాన్ని ఉండేల మాలకొండా రెడ్డి గారు చిన్నారి పొన్నారి చిరుతప్రాయమున,అంటే పదహారు సంవత్సరాల ప్రాయంలో ఈ పద్య కావ్యాన్ని రాసారు. దీనిలోని పద్య రచనా విధానం వర్ణలు, భావనా పటిమ నిజానికి ఆ ప్రాయం వారి ఆటకోయ తనానికి వ్యతిరేకం! మహాకవి ఎవరో విరి చాటున దాగి పలికినట్లున్నవి వేటూరి వారన్నారు. వారి అవగాహనకు, దేశభక్తికి ఈ కావ్యం నిలువుటద్దం.(1)

కాంతి చిత్రాలు :

ఉండేల మాలకొండారెడ్డిగారు రాసిన తొలి ఖండ కావ్యమిది. దీంలోని కాంతి చక్రాల ఖండికని ప్రధాన శీర్షిక గా పెట్టారు. కాంతి చక్రాలు అంటే సీమంతుని ముంజేతి గాజులు దీనిలోని ఒక్కొక్క ఖండ కావ్యం ఒక్కొక్క కాంతి చక్రం . దీని రెండు భాగాలు విభజించవచ్చు. మొత్తం ఇరవై అరు . ఖండికలుండగా పదమూడు పద్య ఖండికలు మొదటి భాగంగా పదమూడు గేయ . ఖండికలు ద్వితీయ భాగంగా చెప్పవచ్చు .

దీనిలో దేశభక్తి పూరితాలు, మహాంధ్రావతరణము (1), కృష్ణవేణి (1) ఆంధ్రాభిమానంతో నిండిన ఖండికలు. కాంతి చిత్రాలు, కోడిముత్తయిదువు, వస్త్రశిల్పి, హిమము, పువ్వులు, పుడమితల్లి, పసికూన వంటివి ..... విజ్ఞాన శాస్త్ర విషయానికి చెందిన విజ్ఞాన విహంగం (99), నవనాగరిక మానవుడు (102), అధిక్షేపం , హేళనతో కూడిన గుడ్డికొంగ, కడలి కావరము,

---

1. ఉండేల, మాలకొండారెడ్డి. నేతాజీ. పే. 1948.

కాళిదాస స్మృతి, కవి కోకిల నిర్యాణము, బాపూజీ భాష్పాంజలి మొదలైనవి. పెద్దలయెడల గౌరవ భావాన్ని ప్రకటించే ఖండికలు . ఇందులో ప్రతి ఖండిక వీరికున్న సూక్ష్మాతి సుక్ష్మమైన వాటిని పరిశీలించి చెప్పే దృష్టికి సక్ష్యాలు. మూడు దెసల నున్న ముక్కోటి ఆంధ్రులు వచ్చి కొత్త గడప తొకటం స్వర్ణ శకం (2) అంటు మహాంధ్రావతరణానికి ఆనందించారు. నల్గొండ, గుంటూరు జిల్లల మధ్య నాగార్జున సాగరు నిర్మాణం చేసే నీకు విశ్రాంతి సిస్తాము తెలుగు మాగాణమెల్ల నందన ముసుడు కీర్తి నీకొక్క తెకుతుకే (17) నీ స్వచ్ఛమైన జలాలతో పల్నాడు, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో సస్యశ్యామలం చేయమని గానం చేసారు. (1)

వివేకానందుడు :

భారతీయ తాత్విక సంపద ప్రతి రూపమైన వివేకానందుని జీవితాన్ని పద్య కావ్యంగా రాసారు. ఇది వీరి తాత్విక చింతనాసక్తికి సాక్ష్యంగా నిలిచింది. దీన్ని రెండు భాగాలుగా విభజించారు. తొలి భాగంలో వివేకానందుడు అ మెరికాకు ప్రయాణం కాక పూర్వం వరకు ఉంది. రెండవ భాగంలో సర్వమత సభలో తన ప్రతిభను చాటడం మొదలుకొని ఆతని జీవితాంతం వరకు ఉంది . జననం , పాఠశాల, రామ కృష్ణుని సాన్నిధ్యం , నరేంద్రుని కష్టాలు, రామ కృష్ణుని నిర్యాణము, దేశపర్యటనము, పశ్చిమ ఖండ యాత్ర. అనే ఎనిమిది శీర్షికలలో తొలి భాగం . సింహగర్జన, విశ్వమత మహా సభ, మాతృదేశాగమనము, మహా సమాధి అనే ఉపశీర్షికలు రెండవ భాగంలో ఉన్నాయి.

రచయితకు వివేకానందునిపై అతికూగం. అధికం నాయకుడు ఉదాత్తుడు. హైందవ వ్యాప్తి ఖండాంతరాల లో చేసాడు. వివేకానందుని జీవితంలోని రసవద్ఘట్టాన్ని చక్కని శైలితో హృదయాలకు హత్తుకునేట్టు రాసారు.

---

1. డం, మూ. శి. శాంతి చక్రాలు. హై. 1959.

వివేకానందుని స్మృతి స్థాపనలో కవిచేసిన వర్ణనలు హేతుబద్ధమైన ఉపన్యాసాలను చక్కని ధారతో ప్రవహించేనది లాగా సాగింది.[1]

జ్ఞానాభిమన్యు గీర్వాణ రత్నాకరం :

గాంధీ మహాత్ముని మరణానికి విలపించని వారు ఉండరు. కవి బాధపడితే రామాయణ మహా కావ్యం పుట్టినట్లు. గౌరీబత్తుని శంకర కవి బాధపడగా'జ్ఞానాభిమన్యు గీర్వాణ రత్నాకరం' అన్న కావ్యం వెలువరించింది. జాతిపిత మరణం ఒక కారణం కాగా, వీరి కుమారుడు జనకవరప్రసాద్ చిన్న నాటికే ఎంతో ప్రతిభావంతుడై మరణించగా (17-8-1946) అతని పనులు మరవలేక అతని పేరును మకుటంగా ఆఉకతం రాసారు. ఇది రెండు భాగాలు మొదటి భాగాన్ని చంపక, ఉత్పలమాల వృత్తాలలో 'ప్రసాదదేవతా' అన్న మకుటంతో; రెండవ భాగం గీతం కందం , ఛందస్సుల్లో 'జనగా' అన్న మకుటంతో రాసారు.

తనమాట వింటే చాలు కుమారునిపై అతనికిగల ప్రేమ అర్థమవుతుందని చెప్పారు. ఈ కావ్యానికి కారణం అన్న శీర్షిక క్రిందా సుమారు వంద పద్యాలు రాసారు. ఇది నాలుగు శతకాల పరిమాణంలో ఉంది. ఇందులో వీరి రచన సరళంగా గంగా ఝురవలె సాగింది. ఈకవిని బుద్ధుడు, క్రీస్తు, గాంధీల అహింసా సిద్ధాంతం బాగా ఆకర్షించింది. ఇందులో వీరి ముగ్గురిని కలపటానికి ప్రయత్నించారు. వీరు పద్యాన్ని అలవోకగా నడపగలరు - దీర్ఘ సమాసాలు లేకుండా సులభశైలిలో రాసారు ఉదాహరణకు.

క.. స్త్రీ దొరికిన సిరి దొరికిన/కాదని యెడి నరులుగలరె కాంచగ ధాత్రిన్/

---

1. గొ. ప్ర. కా. ప్ర.మా. సా. ప్ర.గ్రంథ.1) పు: 55.

వేదజ్ఞ లన్ని సున్నయె/మోద మెజయ మందు మనుజ మోక్షత జనకా (59) ①

నా శ్రీశైల యాత్ర :

నా శ్రీశైల యాత్ర పద్య కావ్యాన్ని చివుకుల పెద వేంకటచలపతి స్వయంగా యాత్ర చేస్తూ అందులో సాధక బాధకాలని అనుభవిస్తూ రాసారు. ఈ కావ్యం రాయక పూర్వం వీరికి ముగ్గురు బిడ్డలు పుట్టి పోయారు. వీరు స్వయంగా వైద్యులు , అతనకు దిక్కుతోచని స్థితిలో దేవుడేదిక్కుగా భావించి పుత్రార్థియై శ్రీశైల పరమేశ్వరుని దర్శనార్థం పయనమైనారు.

ఈ కవి మంచి భావుకులు పిననాటి వీడి వొమ్మనిన వీడక వెంట దపిలినదీ కవితాలతాంగి (52) అనటం చేత వీరు చిన్ననాటి నుండి సృజనాత్మక సాహిత్యం సృష్టిస్తూనే ఉన్నారని భావించవచ్చు. బసు బయలుదేరిన దగ్గర నుండి మల్లికార్జుని దర్శనం వరకు వర్ణించారు. దీనిలో ఆయా సందర్భోచితంగా శీర్షికలు పెట్టారు. 1)దర్శనాభిలాష, 2)దేవితో, 3)పయనము4) చెన్న కేశవ దర్శనము, 5) పర్వతారోహణము, 6) శిఖర దర్శనము, 7) మాతృదర్శనము, 8)మహాశివరాత్రి దినమున మల్లికార్జున దర్శనము 10) సెలవు అనేవి.దీన్ని నుటి అర్వై తొమ్మిది పద్యాల్లో రాసారు. ఈ కవి చిన గంజరి నుండి ప్రారంభమై గుంటూరు , మార్కాపురం , దోర్నాలనుండి శ్రీశైలం చేరారు.మొదటి మూడు ఖండికలు దర్శనాభిలాష తల్లితో విన్నవించు కోవటం గుంటూరు, మార్కాపురం మార్గ మధ్యములో జరిగిన సంఘటనలు మార్కాపురంలో చెన్నకేశవ స్వామి దర్శనంలో వర్ణించారు.

అన్నవు నీవు అంబికకు నాయమ భక్తుడనేను నేడు నీ

సన్నిధి జేరి యుం గనక చయ్యన బోవుదునేని యాంబమా

---

1. సౌశాలత్తుని, వంకేర కేతి · బ్రహ్మనాథి మన్నెం గోవ్వాణి రత్నాకరము. క్రీ. 1749.

యన్నకు మారకాపురం నందున సేమమో యన్న నాటకన్
దిన్నగ వెళ్ళ బెట్టిన మదిన్ మీసి యుగంద చెన్నకేశవా! (14)

ఈ ప్రయాణంలో తనకు సహాయం చేసిన ఎలకొండ గ్రామ వాసి

ఎద్దుల బండి యజమానిని(15) తలచుకోవటం వీరి సహృదయతకు నిదర్శనం.[1]

సాహిత్యకు సుమావళి :

గ్రంధి ఆదినారాయణ గుప్త ఈ గ్రంథం సాహిత్య కుసుమావళి దీనిలో నాలుగు పద్య ఖండికలు నాలుగు కథలు ఉన్నాయి.

1) లక్ష్మీ పెండ్లి 2) వెంకి తండ్రి 3) అభాగ్యజీవి 4) భరతమాత్ర సందర్శనం అనేవి కథలు. వీటిలో మొదటి రెండు స్త్రీ సమస్య తీసుకొని రాసినవి. లక్ష్మీ పెండ్లి ధనవంతుల బిడ్డ లక్ష్మీ వివాహం కోసం ఆమె తండ్రి ధనవంతుల కోసం వెతకగా ఎవరు లభించక విసిగి పోతాడు. అయితే విద్యావంతుడైన వానికిచ్చి చేయమని ఆమె అలగటంతో కండ్లు తెరచి క్షీరపురి వాస్తవ్యుడైన తులసీరాం గుప్తకి వివాహం చేయటం చూపుతుంది.

బాల్య వివాహం భర్త చనిపోవటం ఆదర్శవంతుడైన అన్న, పితంతు వివాహం చేయటం ఇతివృత్తంగా గలది వెంకితండ్రి కథ. అభాగ్య జీవి యువకుని తల్లి దండ్రులు వివాహం చేయాలనుకోవటం అతను బి.ఎ. తప్పటం మద్రాసు వోయి గుమస్తా ఉద్యోగంలో చేరారు.

1) సంపూర్ణ రామాయణం 2) ప్రణయ మహిమ 3) ఆశీస్సు 4) క్షీరపురి. రాముని పుట్టుక నుండి పట్టాభిషేకం వరకు గల కథని ఒక్క సీసంలో వర్ణించింది సంపూర్ణ రామాయణం.[2]

---

1. చిత్తకుల, వివి వెంకటచలపతి. నాశిశైల యాత్ర. సె. 1950
2. గ్రంధి, ఆదినారాయణాసుప్త. సాహిత్యకుసుమావళి. చి. 1943.

యశోధర :

ఈ యశోధర కావ్యాన్ని రాసిన, వంగవోలు ఆదిశేష శాస్త్రి వారిది నాగండ్ల గ్రామం . వీరు చిన్న నాటి నుండి రచనలు చేసారు. వీరి రచనలన్నింటిని బాల సరస్వతీ కుటీరము (నాగండ్ల) పక్షాన ప్రచురించారు. చిరుప్రాయంలో స్వతంత్ర్య కావ్యాలు రాసిన తరువాత అనువాదకావ్యాలు ఎక్కువగా రాసారు.

హరి స్మృతి వీరి బాల్య రచన. దీనిలో యాభై నాలుగు పద్యాలున్నాయి. శ్రీశుసభ్న పానివేశి దలతు అనేది మకుటం అభ్యుదయ శ్రీ, స్వతంత్ర ఖండ కృతి, తిలక్, నేతాజీ, అరవిందయోగి, బకించంద్రుడు మొదలైను వారిపై భక్తితో రాసింది వేంకటేశ ప్రభు సప్తతి స్వతంత్ర రచనయే.

వీరి తొలి అనువాద కావ్యం నీలకంఠ దీక్షితుల వారి 'ఆనంద రాగస్తవం'. వీరి రచనల్లో భక్తిభావం ఎక్కువ.

వీరి అనువాదం మూలానికి వన్నె బెట్టేది. వీరు దీన్ని అనువదించటం విశేషంగా మూల కర్త భావించారు. వీరి శైలికి బుద్ధుని మూర్తి చిత్రణకు పద్యం గమనించండి.

రాగ ద్వేష విదూరుడు

సాగర గంభీర హృదయ పారుడు నానా

శాగత విహగాశ్రిత శిరుఁ

డాగమ శీర్షార్థ ముద్రితాయత కరుడున్ (పు:27) ఇందులో మొత్తం రెండు వందల యాభై ఆరు పద్యాలున్నాయి. శాంత రసం అంగి, అద్భుత, శృంగార రసాలు అంగాలు.[1]

---

1. వం. ఆ. శే. శా. యశోధర. న. 1972.
ము.ప్ర. కా. (సంపు:3) పు:138.

మరుత్సందేశము :

ఇది శరభా చార్యుల సంస్కృత కృతికి వంగవోలు ఆదిశేషశాస్త్రి చేసిన అనువాదం , హనువత్సం దేశం ఆధారంగా గొని కాళిదాసు మేఘసందేశం రాయగా ఎన్నో సందేశ కావ్యాలు దేశంలో వెలసాయి. ఆ కోవలోసిదే ఈ మరుత్సందేశము. ఇందులో సందేశహారుడు, పంచభూత అగ్రేసరుడు హనుమంతుని తండ్రి గంధ వహుడు. ఇతివృత్తం కల్పితం శృంగార రసంతో కూడింది. చైన యుద్ధ సమయంలో లడక్ ప్రాంతంలో ప్రేయసిని కోల్పోయి ఒకానొక ఆంధ్ర యువకుడు కర్నూలు నుండి మారుతునితో తన ప్రియురాలికి రాయభారం పంపటం ఇతివృత్తం. సందేశాన్ని ఆసరాచేసుకొని కవి పాఠకున్ని దేశమంతా త్రిప్పారు.

ఈ సమకాలంలో జీవించిన అనేక మంది కవులని స్తుతించారు. కర్నూలు నుండి క న్యాకుమారి, కేరళా, మైసూరు, మహబూబ్ నగర్, వనపర్తి, భాగ్యనగరం ఒకటేమిటి ఎన్నో ప్రాంతాలను, ఆ ప్రాంతాల విశిష్టతను వర్ణించి దేశభక్తిని చాటారు. మూలకర్త శరభాచార్యులు ఇందులో సంఘ సంస్కరణని కోరుకున్నారు.

ఈశ్వర స్తుతి ఆదిశేషయ్య పద్య కావ్యం . అప్పయ్య దీక్షితులు సంస్కృతంలో రాయగా దీన్ని తెలుగులోకి అనువదించారు.

అభ్యుదయ శ్రీ వీరి ఖండకావ్యం . ఇందులో దేశభక్తి పరులైన తిలక్, నేతాజీ, అరవిందయోగి బకించంద్ర చటర్జీ మొదలైన తొమ్మిది మందిని కీర్తిస్తూ రాసినవి(1)

---

1. వం, ఆ.శే.శా. మరుత్సందేశము. సం. 1974.

అశ్రుధారలు :

అశ్రుధారలు బూదరాజు రాధాకృష్ణ యుక్తవయస్సులో రాసిన ఖండకావ్యం . వీరు భాషా శాస్త్ర వేత్తగా, విమర్శకులుగాప్రసిద్ధులు. ఇది రస తన్మయం చేయగల కావ్యం . ఇందు అతడు, ఆమె గతస్మృతి ఖండికలు, ఆటు పోట్లు అనే శీర్షికలున్నాయి. ఈ మూడింటికి ప్రధాన శీర్షిక అశ్రుధారలతో ఔచితమంతమైన సంబంధముంది.అతడు - ఆమెలో తనని నమ్మిన అమ్మాయిని మోసగించి వేరొకతెను వివాహమాడి ఆమెను అశ్రుధారల్లో ముంచెత్తటం . అటువంటి దుర్మార్గుని జీవితాన్ని చిత్రించింది.

చిన్న నాడే తల్లి చనిపోగా తల్లి శవాన్ని కూడా చూడనీయకుండా ఆమ్మ రేపు, మాపు వస్తుందని ఓదార్చిన బాంధవాళని తను పాఠశాలకు పోకపోతే తల్లి కాని ఇవ్వటాన్ని అడివొస్తే ముఖం గడికిన ఆతల్లి చల్లని చేతుల్ని నెమరువేసుకున్నారు.

ఎన్ని తుపానులో ఎఱుగ నీదురదృష్టునిజీవనమ్ముకా

పన్నత గూర్చె గాని నవ మాసములు నన్ను మోసి కాంచియిం

తన్నము పెట్టి పెంచితివి తల్లి! ఇకెట్లు దయా ప్రసన్నమూ

ర్తిన్నిను గూర్చి యేడువ రే యొక డుండును నిత్య కృత్యమే (2)

దీనిలోని ఆటుపోట్లు శీర్షికతో లఘుకావ్యమే రాసారు. ఆంగ్ల పాలకుల క్రూరత్వం , నుండి భారతీయులను రక్షించడానికి గాంధీ అహింస కాకుండా ఆజాద్, భగత్ సింగ్‌లవలె విప్లవ మార్గమే శరణ్యమని భావించిన అల్లూరి సీతారామరాజు చరిత్రని పోరాటాన్ని చిత్రించారు. ఇతివృత్తం చారిత్రక ప్రసిద్ధమే ఆంగ్లేయులకు

లొంగినట్లు నటించి, వారిపైన తిరుగుబాటు చేయటం ఇందులోని రచయిత చేసిన మార్పు రాజు, పడాలు, అగ్గిదొరలకి ఇందులో ప్రాధా న్యత ఉంది.

వీరిశైలి గౌతమీ ప్రవాహం వలె నిర్మలంగా ఉంది. ధరణీ భాగము సారవత్తరము, మేధాశాలురే కర్షకుల్/తరుగే యుండదు గౌతమీ నది జలాధారమ్ము గల్పించుటకై/ కరుణాహీన పర ప్రభుత్వ కృత దిక్కరమ్ములంగాక నెక్కరణిన్ గష్టముసేయు రైతులకు కల్లిక వచ్చుదొర్భాగ్యముల్?

ఇది వీరికున్న సామాజిక స్పృహకు అక్షరరూపం .(1)

కళాశ్రీ (ప్రథమ భాగం)

వేటపాలెం వాస్తవ్యులైన బండ్ల సుబ్రహ్మణ్యం పేర్వడ్డ ప్రాచీనాంధ్ర మహాకవులు, గాయకులు, శిల్పుల జీవిత చిత్రాంశ విద్యుల్లతలు సముచిత రీతి వర్ణించాలనే కోరికతో మూడు అంశాలను మూడు భాగాలుగా విభజించి కళాశ్రీ కావ్యాన్ని రాసారు. అందులోని మొదటి భాగం ముద్రితం , మిగిలినవి అ ముద్రితాలు.(2)

శ్రీ క న్యకా పరమేశ్వరీ చరిత్ర :

శ్రీ క న్యకాపరమేశ్వరి చరిత్ర కావ్యాన్ని సుబ్రహ్మణ్యం కవి రాసారు. 1953 ప్రాంతంలో నే దీన్ని రాయటం ముగించారు. దేశ ప్రజలకు ఆంధ్ర 'మహాభ్యుదయము' అందించాలన్న కోరికతో దీని మొదటి భాగం ముద్రితమైన తరువాత దీన్ని ముద్రింప జేసారు. సంప్రదాయ బద్ధంగా శ్రీతో ప్రారంభించినప్పటికి ఆశ్వాసాంతాలు లేద ప్రకరణాది విభాగాలు లేకుండా మూడువందల యాభై పద్య గద్యాలతో పూర్తిచేసారు.(3)

---

1. మాదరాజు, రాధాకృష్ణ. ఆంధ్ర పాఠాలు. చి. 1950.
2. బం, సు. కళాశ్రీ (ప్ర.భా) . చే. 1963.
3. బం, సు. శ్రీ కన్యకా పరమేశ్వరీ చరిత్ర. చే. 1967.

గెలీలియో :

సాధారణంగా జీవిత చరిత్రలను గద్యకావ్యాలుగా రాస్తారు. కాని గెలీలియో కావ్యాన్ని సుబ్రహ్మణ్య కవి యాభై పుటల చంపూ కావ్యంగా రూపొందించారు. పద్యంలో ఉన్న అందచందాలు , గాన అనుకూలత తనసిట్లు రాయటానికి ప్రోత్సహించిందంటారు.

పురాణ పురుషులు, జాతీయోద్యమ కారులపై వారు కావ్యాలు రాసిన అనంతరం గెలీలియో , న్యూటన్, మైకేల్ ఫేరడే, జగదీశ చంద్రబోసు వంటి శాస్త్ర వేత్తలపై కావ్యాలు రాసారు.[1] ఇందులో గెలీలియో జీవితాన్ని చిత్రించారు.

ఆంధ్ర మహాభ్యుదయము :

బండ్లా సుబ్రహ్మణ్యకవి రాసిన రెండవ కావ్యం ఆంధ్ర మహాభ్యుదయం . అ మరజీవి వొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర ప్రధానంగా రాసిన కావ్యమిది. ఇది రెండు భాగాల్లో విభక్తమైంది. మొదటి భాగంలో నాలుగు ప్రకరణాలు. రెండవ భాగంలో పండ్రెండు ప్రకరణాలు మొత్తం (5039) ఐదువేల ముప్పైతొమ్మిది పద్యాలున్న బృహచ్చంపూకావ్యమిది .

ఎంతటి అడ్డంకులు వచ్చినా, చెక్కుచెదరక, వెనుకంజ వేయక ప్రాణాలు బలిచేసి తెలుగు వారికి స్వాతంత్ర్యం తెచ్చిన యోధుడు వొట్టి శ్రీరాములు. అట్టి ఉదాత్త నాయకుని జీవితాన్ని ఆదర్శీకరిస్తూ రాసారు.

వీరు నన్నయ ఉత్పల మాల, తిక్కన కందం , ఎర్రన గీతం , శ్రీనాథుని సీసం , నోమనాథ ద్విపద, పెద్దన మత్తేభం , రాయల పల్కు, మూర్తి శార్దూలం , రఘునాథుని నడక , నన్నిచోడుని పదాలు, వేమన ఆటవెలది, పోతన అన్ని విధాలు, చేమకుర పానన జిందు రసము / సూరనార్యుని కల్పనా

---

1. బం, సు. గెలీలియో. 1968.

శుద్ధి ఘనము వారి వారి ప్రత్యేకత ఇందులో కనిపిస్తాయి. (పు:XXXiii) ఇందులో నేటి ప్రజా అభిరుచి ఆచార వ్యవహారాలు గ్రంథస్థం చేసారు. యుద్ధ వర్ణన మనోహరం వ్యావహారికి లోకోక్తులు కుప్పలున్నాయి.

వేమన :

వేమన పద్య కావ్యాన్ని బండ్ల సుబ్రహ్మణ్య కవే రాసారు. వీరిది వేటపాలెం గ్రామం . ఈ ప్రాంతం నుండి విద్వాన్ పట్టా పొందిన వ్యక్తి వీరు. వీరు నేత వస్త్రాల వ్యాపార కుటుంబంలో పుట్టి సాహిత్యం మీద మక్కువ తో ఉప న్యాస వృత్తిలో చేరారు. వీరు ప్రాథమికంగా నటులు. మంచి గాత్రం సంగీత పరిజ్ఞానం ఉన్న గాయకులు. ఈ కావ్య రచన చే తీగలు సాగిన భావుకులు.

ఈ కావ్యానికి ప్రత్యేకత ఉంది. రెడ్డి రాజుల కాలానికి చెందిన వేమనను తన కాలానికి తీసుకు వచ్చారు. మర్రి చెట్టు క్రింద శ్మసానంలో వేమన కనిపించినట్లు భావించారు. వేమన వలె పద్యాలు చెబుతానని అతనిపై గౌరవాన్ని ప్రదర్శిస్తూ (1716) పదిహేడు వందల పదహారు పద్యాలు రాసారు. వీనిలో పదిహేనువందల నలభై ఏడు పద్యాలు ఆటవెలది ఛందస్సులో పద్యాలు రాసారు. దీన్ని ప్రారంభించటానికి ముందున వేమన్న పై వచ్చిన రచనలను పరిశీలించారు.

వీనిలో ప్రకృతి, సమావేశము, తలపోత, సూక్తులు అనే ఉప శీర్షికలున్నాయి. ప్రకృతి రాత్రివేళ శ్మశానంలో బ్రహ్మ రాక్షసి వంటి ఊడల మర్రి చెట్టు క్రింద కవికి వేమన కనిపించటం (పు:1-8) వేమన యోగీశ్వరులా స్వామీ అంటూ ఆయనతో జరిగిన `సమావేశము' (9-15) కుండలిన వలన నీకు అష్టసిద్ధులు లభించాయా, కబీరు సంఘసంస్కరణకు పూని నట్లు నీవూ పూనుకున్నావయ్యా అంటూ `తలపోతలు'లో వర్ణించారు.

1. బండ్ల, సుబ్రహ్మణ్యము. ఆంధ్రమహాభారతము. సు. 1980.

నూట యాభై మూడు పద్యం నుండి సూక్తలు, నూట అరవై ఏడవ పద్యం నుండి విశ్వవినూత చర్య వేమనార్య! అన్న మకుటంతో రాసారు. ఈ భాగాన్ని శతకంతో పోల్చవచ్చు [redacted] ముక్తక నియమాన్ని పాటించారు. సమకాలీన సమస్యలు కూడా ఇందులో చోటు చేసుకున్నాయి. ఇవి వీరిలోకపరిశీలనాశక్తి, భావుకత్వానికి నిదర్శనం .

ఉదా: కొఱతలేని వాడు కోటికొక్కడులేడు/కొన్ని యున్న నేవొ కొన్ని లోటు

లందమైన మోదుగలరు నాతావితో/విశ్వ వినుత చర్య ! వేమనార్య (పు:53) ①

మాఘపురాణము :

మాఘపురాణాన్ని పోతరాజు లక్ష్మీనరసింగ కవి రాసారు . పురాణాలు మిత్ర సంహితాలు. పురాణ అంతర్గతమైన మాఘ మా హాత్మ్యాన్ని, మాఘ పురాణంగా తెలుగు వారికి అందించారు ఈ కవి. మూలంలో ముప్పై అధ్యాయాల దానిని పది ఆశ్వాసాలుగా స్వేచ్ఛగా ఆంధ్రీకరించారు. దీనిలో దివ్యాలు, అదివ్యాలు, దివ్యాదివ్యాలు అగు అనేక కథలు ఏకాదశి, తులసీ, హరిజాతోదుల ప్రభావం , నైతిక సాంఘికాది విషయాలు సతీ పుత్రాది ధర్మాలు ఎన్నో అంశాలు రెండు వేల పైచిలుకు పద్యాల్లో రాసారు.

ఇందులోని ప్రతి కథని వారు వేరు కావ్యాలుగా రాసారు. సుమతీ చరిత్ర , ముతుద్వజచరిత్ర , వీరి అముద్రిత రచనలు ఇందులో ముప్పాళ, నరసారావుపేట, కంబం , బనగానపల్లె మొదలైన చోట్ల చేసిన అవధానాలలోని సమస్యాపూరణలు ఈ పురాణం ముందు 35 పద్యాలు ముద్రించారు. ②

---

1. బం, సు. వేమన. చి. 1986.
2. పోతరాజు, లక్ష్మీ నరసింహ కవి. మాఘపురాణము. సం. 1955.

అమరగౌరవము:

ఆంధ్ర రాష్ట్ర సిద్ధికి ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు గారి త్యాగ జీవితాన్ని గూర్చి మోచర్ల రామకృష్ణ కవి రాసిందీ పద్య కావ్యం . ఇది మిశ్రే త్తి వృత్తంతో కూడింది. కథ మొత్తం స్వర్గంలో జరుగుతుంది. రచయిత స్వర్గానికి పోవటం కల్పితం . శ్రీ రాములు చేసిన త్యాగం ప్రఖ్యాతం . ఇందులో అ మరావతి, శ్రీరాములు, అతని భార్య, మాతాలి మొదలైన పాత్రలు. నాయక పరమైన భక్తి తో రాసిందీ కావ్యం .

యాభై రోజులు ఆమరణ నిరాహార దీక్షలో ప్రాణాలర్పించిన శ్రీ రాములు గారిని. అమరపతి సారధి మాతాలిని భూలోకానికి పంపి స్వర్గానికి తీసుకు పోతారు. స్వర్గానికి చేరిన నాయకుడు మార్గాయాసాన్ని తన భార్యని గూడి తీర్చుకుంటాడు. ఆ తరువాత అమరపతి ఆహ్వానం పై స్వర్గంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారు. ఆ సభలో పాల్గొన్న వారి వర్ణనలో మన దేశంలో క్రీ.పూ నుండి ఉన్న ప్రముఖులందరిని తలచుకొన్నారు. అశోకుని నుండి శ్రీకృష్ణదేవరాయల వరకు; గాంధీ, తిలక్, లజపతి రాయ్ మొదలైన జాతీయ నాయకులు; నన్నయ, ఎర్రన వంటి తెలుగు భాషా కవులున్నారు.

సాకేతము :

రామ నామం , రామ చరితం ఎంత రాసినా, ఎందుకు రాసినా, సాహిత్యానికి పుష్టి అని భావించి ఈ 'సాకేతము' కావ్యాన్ని అంబడిపూడి నరసింహ శర్మ రాసారు. వీరు వృత్తి రీత్యా గుంటూరు పట్టణంలో స్థిర పడ్డారు. పుట్టి పెరిగింది ఈ జీల్లాలోని ఏదుబాడు అగ్రహారం . రామాయణంలోని అయోధ్య కాండమే సాకేతము. ఈ కవి ఈ కాండలో వచ్చే ప్రతి పాత్రనీ సంభోధిస్తూ తన అభిప్రాయాలని వ్యక్తీకరిస్తూ కథని నడపించటం నూతన పద్ధతి. శ్రీరాముని అరణ్య వాసానికి కారణమైన మందరను.

---

1. మో, రా. కృ. అమర గౌరము. పే. 1953.

"అభిషేకోత్సవ చిత్ర లేఖ కుఁడ యోధ్యావాస పౌరాస్యముల్
విభవానంద విచిత్ర తంబులుగ జిత్రించెన్ గదే, కాని సి
ద్ధుభమౌ నీ ముఖ భిత్తి మృత్తికలపై వ్రాయంగ లేడయ్యెదు
ర్లభహాసాంకుర రేఖ యొక్క టియు క్రూర వ్యాళమా! మంధరా"

అంటూ దూషించారు. ప్రతి పాత్ర దూషణతో, భూషణకో గురయ్యింది మిగిలిన కాండాలు అముద్రితాలు.[1]

గిరి కుమారి :

నరసింహ శర్మ రాసిన పద్య కావ్యమిది. దీన్ని ప్రథమ వేది, ద్వితీయ వేది, తృతీయ వేది అనిమూడు భాగాలుగా కథని విభజించారు. ఇతివృత్తం ప్రఖ్యాతం నాయకానాయికలు పార్వతీ, పరమేశ్వరులు, శృంగారం అంగి, అద్భుతం , శాంతం , అంగ రసాలు. పార్వతి తపస్సు ప్రథమ బాగం . కపట వటుని రూపంలో పరీక్షించి ప్రత్యక్షమవ్వటం రెండవభాగం . మూడవ భాగంలో వివాహం . ఇష్టదేవతాస్తుతి, సుకవిస్తుతి శ్రీకారంతో కావ్యం ప్రారంభించుటం మొదలైన సంప్రదాయ లక్షణాలున్నాయి. కావ్యాన్ని వివుల వర్ణనలో దీపక కుదించి రాయటం సంప్రదాయ లక్ష్యం గా దీనిలో కనిపిస్తుంది.

సుకవిస్తుతిలో కవిత్రయంతో పాటు శ్రీనాథుని వివులంగా వర్ణించారు. ఆయన శివసంబంధ కావ్యాలు ఎక్కువ రాసాడనే ఏమో వీరి కావ్యంలో శ్రీనాథుని ప్రభావం కనిపిస్తుంది. ఉదాహరణకు కపట వటుని వర్ణన

జడ లు గట్టిన నిడుపు వెండ్రుక లొప్ప/ బూదిసరళరేఖలు సెలఁగ
సాత్విక బ్రహ్మ తేజము వికాసమునింప/మౌంజి మేఖల ర మ్యమై వెలుంగ/ యజ్ఞ సూత్రముక్ష మందున వ్రేలాడ/జపమాలచేతితో సరసమాడ

1.గ్రంథ ప్ర. రా.. సంపు:1. పు: 5.

తర్జని దర్భ ముద్రల యుంగరముగ్రాల/మదురాకసరులు సొరులను బెంప

చెవుల బటె కంపు వోగులు చవుల సింప /గిలుకు పావలు తొడిగి, కావుల ను గట్టె

మణి కమండలు పుంబట్టి మాణవకుడు/వచ్చెనొకొండు పార్వతీ వనితకడకు (పు:27) [1]

తెలుగు సిరి :

ఇది భావకవిత్వ శాఖలైన దేశభక్తి, ఆంధ్రాభిమానాలకు చెందిన కావ్యం .దీన్ని అం బటి పూడి నరసింహ శర్మ రాసారు. వీరిది ఏదుబాదు గ్రామం . [redacted]

విశాల ఆంధ్ర దేశాన్ని దేవతగా, మాతగా భావించి ఆమె స్వరూప స్వభావాల్ని గతం నుండి వర్తమానం వరకు ఊహించి భక్తిపూరకంగా , జననిసి సేవించినట్లు రాసారు.

భద్రాద్రి రాముడు, తిరుపతి వేంకటేశ్వరుడు, మంగళగిరి నరసింహుడు, శ్రీశైల మల్లికార్జునులు ఆదిగాగల ఆంధ్ర దైవాల్ని, క్షేత్రాల్ని శాతవాహనుల నుండి గజపతులు వరకు గల రాజుల్ని, నన్నయ నుండి శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి వరకు గల కవుల్ని, శిల్పుల్ని త్యాగయ్యాది గాయకుల్ని, గణపతి దేవుడు, రుద్రాంబ, కృష్ణదేవరాయలాది గా గల నాయకుల్ని, పల్లెల్ని, హైదరాబాదు నుండి చిత్తూరు మధ్య విజయవాడ, గుంటూరు, విజయనగరం ,

---

1. అంబటి పూడి, నరసింహశర్మ. గిరికుమారి. సం. 1961

నెల్లూరు, కర్నూలు ఆదిగా గల కృష్ణా గోదావరి నదుల్ని, పేరు పేరున నోరారగానం చేసారు.

పూర్వాంధ్ర రాజుల, రాజ్యాల ప్రభావం , అపూర్వ శోభా వైభవం , ఆంధ్ర భాషా మార్ధవం , అనితర సాధారణ గౌరవం లోకానికి అందించాలన్న వారి కోరిక ఈ కావ్యం ద్వారా తీరింది.

"అల గోదావరి హారయష్టికుచ్ఛై లగ్గమ్ము నన్ శోభలన్

మొల గృష్ణామణి కాంచి యున్ మెఱయ సమ్మోదమ్ముతోగ్రాలియం |

దెలు చిత్తూరున మోపి, భాగ్యనగరికా జెల్వొప్పకొల్వున్నయీ

తెలుగుం దల్లికి వందనమ్ము లిడరా - దీర్ఘాయువుల్ గాంచరా (పు:2)"

అంటూ ఆంధ్ర మాత మూర్తిని మనముందు ఉంచారు. ఆంధ్ర వీరుల వీరత్వాన్ని

"పిచ్చు కత్తులకె దెలుగు భండనరమ్మమందవి

వ్యచ్చులకైనడిన్ రిప్పుల వాహినులన్ సమయ్యువారియా

పుచ్చెలు వ్రచ్చెలై యెగిరిపోయి యనంత విహాయ సంబునం

దచ్చినగాయలయ్యె నదిరా! మృతి దేవికి నోరుగంటిలో (పు:17"

అంటూ శత్రువుల తలల్ని అచ్చన గాయలు ఆడారు అని చిత్రించారు. బాల చంద్ర , మంచాల, పల్నాటి వీరుల్ని, బొబ్బిలి, కాకతీయ, విజయనగర వీరుల వీరత్వాన్ని ఇందులో చిత్రించారు. తెలుగు భాషా మాధుర్యానికి అరవలు చెవులు కోసుకుంటారు అంటారు.(1)

---

1. అం, న. సిం. శ. తెలుగుసిరి. వై. 1975.

శ్రీశైల చరితము :

ఈ శ్రీశైల చరితము కావ్యాన్ని వాడేల శేషగిరి రావు రాసారు. కంభం సమీపంలోని రావిపాడు వీరి స్వగ్రామం . భక్తిరస ప్రధానంగా ధారాళమైన శైలిలో ప్రబంధ పోకడలు కలిగి ఉంది అని చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి వీరిని ఆశీర్వదించారు.

మొదటి భాగంలో శిలాదుడనే ఋషి సంతానం కోసం శివుని గూర్చి తపస్సు చేసి సఫలమనోరథుడై పర్వతుడు, నందీశ్వరుడనే కుమారు ల్ని పొందుతాడు(పు:3). ఎంగికి యక్క వయస్సురాగా మారి వివాహం గూర్చి ఆలోచిస్తుండగా పర్వతుడు తండ్రిని కలసి గృహస్థం కంటే సన్యసించి శివుడిని పూజించడమే తనకిష్టమని అడవులకు వెళ్ళి అక్కడ శివున్ని గూర్చి తపస్సు చేస్తాడు. శివుడిని ప్రత్యక్షపరచుకొని సకల జనక్షేమార్థం , అందరు కొలిచే విధంగా నీ సేవ చేసుకునేందుకు నాకు పర్వత రూపం ఇవ్వమంటాడు. శివుడు పర్వతుడు కోరిన కోర్కెలు తీరుస్తారు.

పర్వతుని వలె నందీశ్వరుడు తండ్రిని అనుమతి కోరి, మహేశ్వరుని గూర్చి తపస్సు చేసి, శివుని వాహనమైన నందిగా మారుతాడు (పు:18) తర్వాత కొంత కాలానికి సుమతి ఈశ్వరుని వేడి శాశ్వతంగా తన పేరు ఉండేట్లు శ్రీని కోరగా శ్రీ, పర్వతుని రూపమైన శైలం కలసి శ్రీశైలమై వర్ధిల్లుతుందంటారు కవి (పు:18).

రెండో భాగంలో శ్రీ నగరానికి ఉత్తరంలో ఉన్న మల్లికాపుర అనే పట్టణాన్ని రాజధానిగా చంద్రగుప్తుడు పాలిస్తున్నాడు. ఇతని భార్య విమలాదేవి ఎంత కాలానికి సంతానం కలుగకపోవటం చేత భర్తని శర్వుని గూర్చి తపస్సు

చేయమంటుంది. తన మనస్సులోని మాట భార్య అడిగినందుకు సంతోషించి తపస్సుచేసి, వరంగా సంతానం పొందటం కథ①

సీతారామ భూపాల విలాసము : దీన్ని కార్య ంపూడి రాజమన్నారు కవి రాసారు. భాషావైదుష్యం , పాండితీ విభవంలో ప్రాచీన ప్రబంధశైలికి తలపించే కావ్యమిది. ఆత్మకూరు సంస్థానాధీశ్వరుడైన శ్రీ రాజా సీతారామ భూపాలుని చరిత్ర ఇతివృత్తంగా గలది. తటాక, మృగయ, పురాది, అష్టాదశ వర్ణనలు ఇందులో కనిపిస్తాయి. ఒక్క ఉదాహరణం ..

"రంగదంభగ పావన తరంగ సమూహక వేరజానదీ
సంగము భక్త మానస విశాల సరోజ చరిష్ణు జిష్ణు సా
రంగము తప్త కాంచన విరాజిత గోపుర శృంగమైన శ్రీ
రంగము గాంచె నోమ సుతరత్నము యత్నము సిద్ధి బొందగనే"

అంటూ శ్రీరంగ పుర వర్ణన చేసారు.

శ్రీ సూర్యరాట్ భూ సందర్శనము : 1914లో పిఠాపురం రాజావారైన సూర్య రావు బహద్దూరు గారిని దర్శించినపుడు ఈ కావ్యాన్ని రాసి వారికే అంకితం చేసారు రాజమన్నారు దీనిలో ప్రత్యేక ఇతివృత్తంలేకపోయినా. రాజావారి అసాధారణ సాహిత్య పోషణ దీక్షాదక్షతని, పితరణ శీలతని వర్ణించారు.

శ్రీ సాయి మననము :

శ్రీ సాయి మననము పద్యకావ్యన్ని బాపట్ల హనుమంత రావు రాసారు. దీన్ని మూడు సర్గల్లు గా విభజించారు. సాయినామ నిర్వచనం

---

1. వాడేల, శేషగిరికాళ్ళ. శ్రీశైల చూతము. కాలిపాడు. 1958.

ఆయన ప్రశస్తి మొదటి సర్గ. సాయి మాహాత్మ్య రెండవ సర్గ, శరణాగతి, సాయి ప్రార్థన మొదలైన అంశాలు మూడవ సర్గలో వర్ణించారు.

విజ్ఞప్తిలో సాయి - స్వామి పద భావమని శాస్త్రీయంగా నిరూపించారు. అలాగే గురువుకి, బాబాకి, ఇంద్రజాలికులకు మధ్య భేదాన్ని భక్తులు గుర్తించాలంటారు. పుట్టుకతో జ్ఞానం పెరిగినట్లు బాబాకి శక్తులు అలవోక వచ్చాయి. వాటిని ప్రతి ఫలా పేక్ష లేకుండా ప్రజోపయోగం కోసం ఉపయోగించారు. కాని ఇంద్ర జాలికులు ధనాశతో చేసేవి. అసలు అవి ఇవి సమానమే కాదు అని దొంగస్వాములనీ నిరసించారు. భక్తులకు సరైన గురువు షిర్డి సాయినాథుడే అంటారు. ఆయన్ని ఆశ్రయిస్తే ముక్తి మార్గం చేరాలంటారు.

వీరి పద్యాలన్ని సులభశైలిలో రాసారు. ఉదాహరణకు

సకల భక్త జనాళి రక్షణముసేయు/నమల గోదావరీ తట మందు వెలసి

సగుణ బ్రహ్మమై వొగడొందు సాయినాథు మ్రొక్కువాడను, మటి మటి మ్రొక్కువాడ (పు:3) ①

పుండరీక చరిత్రము :

'పుండరీక చరిత్రము' ఇరవైరెండు పుటల చిన్న పద్య కావ్యం . దీన్ని బాపట్ల హనుమంతరావు తన ఇరవయ్యో ఏట 1924లో రాసారు. వీరికి గల పేదరికం వల్ల ఇది వెలుగుచూడలేదు. దీన్ని జీ.వి.శేషయ్య శ్రేష్టి 1964లో ప్రచురింపచేసారు.

---

1. బాపట్ల, హనుమంతరావు. శ్రీ సాయిమనసము. పూ. 1917

భూలోక వైకుంఠంగా భావించబడు పుండరీకపురం పండరీ క్షేత్ర మాహాత్మ్యం ఈ కావ్యం . లక్ష్మీ సమేతుడైన హరి వెలసిన విధానం, దైవం , క్షేత్రాల కన్నా తల్లి దండ్రుల సేవ మహోత్కృష్ట మైందని దీని మూల భావం . కవిగా వీరి సమర్థతకి చిహ్నమిది. సృష్టిలో తల్లి దండ్రుల ప్రేమ ఉన్నతమైంది. అనతటి ఉత్కృష్ట భావాన్ని ఇతి వృత్తంగా గ్రహించారు. జాహ్నుడు, సాత్యకికి పుండరీకుడు కొడుకు. చెడు సహవాసాల వల్ల చెడిన కొడుకుకి తండ్రి బోధలు చేసి సరియైన మార్గంలోకి మార్చటం, దీనికి చివర పాండు రంగ నక్షత్రమాల సీస పద్యాలని చేర్చి పండురంగని పైగల అంచంచల భక్తిని ప్రదర్శించారు.(1)

అ మృత కలశం :

అ మృత కలశము కావ్యకర్త మోచర్ల రామకృష్ణ కవి , దీన్ని 1943లో పులుగుండ్ల వేంకట కృష్ణయ్య గారు తొలిసారి ముద్రించారు. ముద్రణ దుర్భారామ మూర్తి. ఇది కృష్ణ భక్తి రస భరితమైన కావ్యం . తల్లి యశోదకు కృష్ణుడు విశ్వాన్ని దర్శింప చేయటంలో ప్రధానంగా అద్భుత రసాన్ని. యుద్ధం , వర్ణనలో వీర రసాన్ని అంగంగా పోషించారు.

పాత్రలు లేకుండా రచయిత కృష్ణ లీలలు గానంచేసారు. ఇది మొత్తం నాలుగు భాగలు గా విభజించవచ్చు, ఈ నాలుగు చిన్న శ్వాసాల వంటివి, చిన్న కావ్యం అయినప్పటికీ భక్తుల పాలిటి కల్పతరువు.

నాడు గోపాంగనలే తాన మాడునపుడు వొంచి తచ్చేలములు దొంగిలించినట్లు/నన్ను గ్రమ్మిన యావరణమ్ములూడ్చి/యేలు కొను మోయి బాలగోపాలకృష్ణ (పు:10), అని తనని గోపికతో పోల్చుకున్నారు.

వీరు కృష్ణ భక్తి తన్మయత్వంలో కృష్ణ నీ పాద ధూళినోకిన తలమ్ము/

---

1. బ్రా. హ. కా. పుండరీక చరిత్రము. చెన్నై 1964.

పిష్ణు లోకమ్ము నీ వాక్కు వేద ముక్కు అంటారు (పు:12)

రాస్తున్న కావ్యంలోని వస్తువు భక్తి రసం పురాణ కాలానికి చెందింది. రాసే రచయిత ఆధునికుడు కాబట్టే వీరి రచనల్లో కొన్ని కొత్త ఉపమానాలు చేరాయి. తన తల్లికి బ్రహ్మాండ భాండోజ్జ్వలా/స్ని పిచిత్రపు సినీమా చిత్రం లాగా చూయించిన మాధవా(పు:9).

ద్రౌపదీ వస్త్రాపహరణ సందర్భాన్ని గుర్తు చేస్తూ ఆమె కృష్ణ భక్తురాలు (పు:13) ఆపదలో ప్రార్థించగా నీవు విన్నావట రేడియో వార్తలు వినే వారికి మాకు పిచిత్రమే నంటారు (పు:14).①

కల్యాణ వాణీ :

రామకృష్ణ కవి అప్పుడప్పుడు రాసిన అనేక ఖండికలు పత్రికల్లో ప్రచురించారు. వాటిలో పదహారు ఖండికలు కలిపి సంపుటం గా వేసారు. గాంధీ, దుగ్గిరాల గోపాల కృష్ణయ్య, రమణ మహర్షి మొదలైన మహాపురుషుల మరణానికి చింతిస్తూ ఖండికలు, కొన్ని సుకవిస్తుతులు ఉన్నాయి. వీనితో పాటు అనువాద ఖండికలు ఉన్నాయి. వీనిలో అనువాదం చేసినవి ఉన్నాయి.

మాతృభూయశోగీతం , మొదటి ఖండిక. ఇది 25-1-1961 నాడు ఢిల్లీలో జరిగిన కవి సమ్మేళనం సందర్భంగా శ్రీధర భాస్కర్ వర్ణేకర్ చదివిన సంస్కృత కవితకు 13 పద్యాల్లో చేసిన అనువాదం . దీనిలో 'మరణ ఖేల నుండి, అసురభావం నుండి రక్షించమంటారు. తనకి కలిగిన వాక్కు, చూపు, తనువు, మనస్సు అన్నీ ఆ తల్లి ఊడిగంలో విశ్రాంతి నొందాలని భావించారు.

వ్యాస పూజ, కవికుల గురుస్తుతి, ల ఖండికల్లో వ్యాసుని, కాళిదాసు ని స్మరించారు (పు:4,7) సామాన్యులెవరు చేయలేని వేద

1. మో, రా. కృ. క. అమృత కలశము. పు. 1970 .

పిభాగం, గీత, భారత, అష్టాదశ పురాణాలను రాయటం వ్యాస భగవానుడి వలన సాధ్యం అంటారు.

కాళిదాసుని మర్త్య జీవితంలో సౌందర్యాన్ని ప్రత్యక్షం చేసుకున్న బుు షిపి అంటారు (పు:6). ఓం కృతి రూపిణి, గుణపయోనిధి అంటూ దేవీస్తుతి చేసారు. వోతన ఖండికలో ఆడంబరాలు, పట్టు సెల్లాలపై, కస్తూరిపై ఆసక్తి లేకుండా కవితా కుమారిని విక్రయించకుండా భక్తి రసాన్ని అందించ్చావు నీ రుణం ఎలా తీర్చుకోగలం (పు:10).

త్యాగరాజు శతవార్షికోత్సవాలని 1947 నెల్లూరి ఆంధ్ర సభ వారు నిర్వహించగా ఆ సందర్భంలో త్యాగరాజు ఖండిక రాసారు. దీన్ని జమీన్ రైతులో ముద్రించారు.

`శ్రీ చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి అభినందన ప్రసూనాంజలి', `ప్రభాకరాస్తమయం' ఆయా మహాత్ములకు సంబంధించినవి. కాగా, పురాణ గతమైన పాత్రలని ప్రతినాయకుని దృష్టిలో చూస్తూ రాసింది `ఉపా లంభము', రావణుడు విభీషణుని మోసాన్ని గర్హిస్తూ "ఒక్క కంచాన భుజయించి, యొక్క మంచ/మునెె పండైన వారము, మనసు భేదమైన మాత్రాన పగ వాని నాశ్రయించి/యిట్టి కుత్సిత మొనరింప హితమటయ్య." పాంచాలీ మాన సంరక్షణంలో ద్రౌపతి తరుపున రచయిత, ఏకవస్త్ర, రజస్వల, ఆమెని కూడదని కూడా తెలిసి రచ్చకీడ్చిన్ పాపఫలం కట్టె కుడుపక పిడుచునే కౌరవులనంటారు.(పు:13)

పాండవులు `దాశరథులు' ఖండికలో జూదరి బహుభర్తృత్వం వంటి (పు:13) దుర్బలత్వం పాండవుల వశం . వారు రాజ స్వభావులు మఱి వీరు/సత్వ గుణ విశుద్ధ సాధుమతులు (పు:31) అంటారు. శౌద్ర శక్తిని చూపి యండిక చుండ మా మకు పండేమము (పు:32) లుగుర్తించారు.[1] తిక్కా కవిత్వ మణి మంజూష' అన్న చారిత్రక పద్యకావ్యం రాశాడు[2]

---

1. ఎం. రా. కే. కృష్ణాని మాంజో. సం. 1971
2. ఎం. రా. కే. కృష్ణాకవిత్వమణి మంజూష. సం. 1971.

యోగచరిత్ర:

ఈ జిల్లా లోనే కరేడు గ్రామంలో తెలిసిన యోగ మహిమ మతం . దేవుని పై నమ్మకం కలిగించడానికి, విశ్వాసం పెంపొందించడానికి గొమూడి వేంకటరామి రెడ్డి గారీ కావ్యం రాసారు. వీరిది కరేడు సమీపం లోని పాకల గ్రామం . రెండు ప్రకరణాలతో కూడిన చంపూకావ్యమిది. 'శ్రీ' తో ప్రారంభిచటం ఇష్టదేవతారాధన వంటి సంప్రదాయ కావ్య లక్షణాలు పాటించారు.

సిరులకు నిలయమైనది కరేడు గ్రామం . భగవద్భక్తి పూరితమైన భక్త జనుల తోటి శాంతి జీవనం గడిపే ప్రజలతో విలసిల్లుతుంది. ఆగ్రామానికి రామ యోగి వచ్చి ఆధ్యాత్మిక బోధలు చేస్తున్నారు. కంభంపాటి నారాయణ విప్ర యోగి రామ యోగిని దర్శించి శిష్యుడిగా జేరుతారు. కరేడు గ్రామంలోనే నివసిస్తూ సామా న్యులకి ముక్తి మార్గం బోధిస్తాడు. ఆ గ్రామ విప్రులకి ఇతని పద్ధతి నచ్చదు. గ్రామస్థులు ఏది పెట్టినో భుజిస్తున్నారు, అనాచారంగా ఉన్నాడని, గుణపాఠం చెప్పాలనుకుంటారు. అతని తండ్రి మరణించినపుడు శ్రాద్ధం పెట్టడానికి ఎవరూ రారు, కాని దారిన పోయే ఎవరో విప్రులు వచ్చి భుజించి పోతారు. అది రామ యోగి మహిమగా భావిస్తారు అయితే కండువలో చేపలు కట్టుకొస్తున్నాడని, అటు వచ్చిన శంకరాచార్యులకి చెప్పగా, దాన్ని ఆచార్యునకి చూపించగా అందులో రామాయణం ఉంటుంది. అది ఆ తరువాత మత్స్యావతారం రూపం దాల్చగా ఆశ్చర్యపోతారు.

దీనిలో మత్తకోకిల, కవిరాజవిరాజితము, ఉత్సాహము, తరళము, భుజంగ ప్రయాతము వంటి అరుదైన ఛందస్సులు రాసారు.

భుజంగ ప్రయాతము

"జోహారుల్ సమర్పించుచున్ లోకమెల్లన్

మహానంద మొంద సుమానాటి భోగం

బహో! యేమి సెప్పంగనౌ గ్రామమెల్లన్

వహించెన్ మహా తేజవంతంబుఁ జూడన్" (పు:9) దీనిలో 'మానవ సేవయే మాధవ సేవ' అనే ఆర్యోక్తి, సర్వ, జీవ రాశిలోనూ భగవంతుడున్నాడనే ఆస్తికవాదంకు ఊతంగా రాసారు.①

భక్తి తత్వార్థ సారము :

భక్తి తత్వార్థ సారాము కావ్యాన్ని మైనం ఆది నారాయణ కవి రాసారు. దీనిలో ందపద్యాలు, గేయాలు కలసిన కావ్యమిది. వీరి స్వస్థలం ఒంగోలు. తండ్రికోటయ తల్లి రంగాంబ . వీరి పిన తండ్రి వీరి ఆధ్యాత్మిక గురువు రాఘవులు. ఈయన అద్వైతానుభవజ్ఞలు వీరికి వంశ సారం పద్యంగా దైవ భక్తి, విజ్ఞాన సంపద ఉంది.

దీనిలో సగుణ, నిర్గుణ బ్రహ్మతత్వాలు విపులీకరించారు. భక్తి, జ్ఞానం యొక్క పరమ రహస్యం ఇందులో నిక్షిప్తమైంది. ఇది సంసార తరుణోపాయామనుటలో అతి శయోక్తి లేదు. దీనిలో భగవదవతారం గూర్చిన ప్రశంస ఉంది. సూత్రోపనిషద్భాష్యాదులు, భాగవతం , సంపద అని వీరి గురువులు వావిలాల వేంకటేశ్వర శాస్త్రి 'ముందు మాట'లో ఈ కవి కృషికి ప్రశంసించారు.

దీనిలో కృతి కర్త, భర్తల వంశావళిని పండ్రెండు కంద పద్యాల్లో వర్ణించారు. పదమూడు నుండి యాభైనాలుగు వరకు (పు:13-54) నలభై ఒకటి గేయాలు, రాగ తాళ యుక్తాలై ఉన్నాయి. ఇవి సంగీత సాహిత్యాల్లో వీరికి గల అభినివేశానికి ప్రత్యక్షరసత్యాలు. అద్వైత భావం , పరమాత్మ రహస్యం గేయాల్లో వొందు పరచారు.②

---

1. గొళ్ళమూరి, వేంకటరామిరెడ్డి, యోగమవేమ. శిం. 1964
2. మైనంపాటి, నారాయణకవి భక్తి తత్వార్థసారము. చి. 1964

శ్రీ మద్గురు భాగవతము :

ఈ కావ్య కర్త మినికంటి గురునాథ శర్మ, వీరి గ్రామం అద్దంకి తాలూకా ఏల్చూరు గ్రామం . ఇప్పుడు పర్చూరు మండలంలో ఉంది. వీరు రాసిన గ్రంథాలు రెండు డజనలకు పైగా ఉన్నాయి.

భాగవతం బహుకర్తృత్వం కలది. పోతన తో పాటు ఏర్చూరి సింగన, గంగన వెలగపూడి నారయలు రాసారు. ఏకాదశ, ద్వాదశ స్కంధాలు అనువదించారు. వారి అనువాదాలు మొక్కుబడిగా ఉందని ఆరుద్ర, సిడదవోలు వంటి పరిశోధకులు అభిప్రాయపడ్డారు. అందువల్లనే ఈ రెండు స్కంధాలు తెలుగుకవులు భిన్న కాలాల్లో అనువదించటం ఆపలేదు. ఆధునిక కాలంలో ఈ స్కంధాలని మిన్నికంటి వారు అనువదించేసారు. శ్రీ మద్గురు భావగతము సుమారు మూడు వేల పద్యాలలో అనువాదం చేసారు. (1) వీరు ఏ రోజు ఏది అనువాదం చేసిందీ, పాఠ భేదాలున్న చోట ఏ ప్రతిమీద ఆధారపడింది మొదలైన విషయాలు అధోజ్ఞాపికలలో చూపారు.

మూల భాగవతాన్ని, వీరి అనువాదాన్ని పోల్చి చూసిన దుర్భా సుబ్రహ్మణ్య శర్మ రసవంతంగా ఉందని చెపారు. వీరి అనువాదం పోతన రాజు తల్పింప చేస్తుంది. ఈ రెండు స్కంధాలు శాస్త్ర సంబంధమైనవి. రసవంతంగా, హృదయ రంజకంగా రాయటానికి అవకాశం తక్కువ. దీనిలోని 'కపోత కథ, పింగళి' అనేది కావ్య వృత్తాంతం . వ్యాధుడు కృష్ణుని ప్రార్థించు సందర్భం . మార్కండేయుడుమాయ విభూతిని అనుభవించుట మొదలైన సందర్భాల్లో సహజ సుందరంగా వీరి రచన సాగింది. (2)

---

1. గాం.ప్ర.రా. ప్ర.జి.సా.ప్ర (సం3) పు: 73
2. మిన్నికంటి గురునాథ శర్మ. శ్రీమద్గురుభాగవతము. పె. 1954 శ

భాగవత మహిమ :

గురునాథ శర్మ కు భాగవంతం పై గల అపార ప్రేమకు, భక్తి భావానికి చిహ్నం ఈ కావ్యం . దీనిలో ఆరు అధ్యాలున్నాయి. దీనిలో భాగవత పఠనం పిన్న మోక్షాన్ని పొందుతారని చెప్పే కథ ధుంధు కారుడనే వానిది. ఆత్మ దేవుడు అతని తండ్రి, ధుంధువి తల్లి. ఈ కథ సహజసిద్ధంగా సాగింది. పిల్ల లచేష్టలని

కన్నీరు బుగ్గలగారుచున్నప్పుడే/బోసి నోరు దెరచి మురిసినవ్వు
చందమామా!రావె జాబిల్లి రావే య/నుచు మొదల్వెట్టగానోరుపిప్పు
కమ్మగానుండును బామ్మ ముద్ద యిదియ/నంగ గుటుక్కున మ్రింగుదాని
నరుగు చున్నారు నాయనగారనంగానె/యెత్తుకొమ్మని చేతులెత్తేయడ్డు
అ మ్మతాయెము కొనిపెట్టు మంచునేడ్చు/బాప!రా!యన బర్వెత్తి పైని బడును

బొమ్మలేవి యనుచు బొత్తములను లాగు/గొడుకు సుగమిట్టిదనియేరునుడువ గలరు?(1)

గౌరీ కళ్యాణం : గౌరీ మహేశ్వరుల వివాహాన్ని ఆరు అశ్వాసాలు ఆరు వందల అరవై ఆరు పద్యాల్లో రాసారు. గునాథ శర్మ వారు దీనిలోని హిమంతుడు మేనకల సంభాషణ పెండ్లి కాని ఆడపిల్లల తల్లిదండ్రుల సంభాషణే. వీరి రచనల్లో ఇటువంటి ఘట్టాలు వీరికి ఉన్న లోక పరిశీలనా దృష్టికి చిహ్నాలు. దివాకర్ల వేంకటావధాని ప్రతి పద్యాన్ని సమీక్షించి సమగ్రమైన ఉపోద్ఘాతం రాసారు. ప్రాచీన సంప్రదాయం , అధ్యాత్మిక సంపత్తి పిలసిత కావ్యం ఇది.(2)

---

1. ప్రసాదరాయ కులపతి. గురునాథ వాఙ్మయం. పుట: 146-147
2. ఉదే. పుట: 126-130

రామ రహస్యము : రామాయణంలోని ఎన్నో రహస్యాలని మూడు వందల పద్యాల్లో వివరించారు. రామ రహస్య కథలో రహస్యం దేవ రహస్యం కూడా. ఆది నుండి కళ్యాణం వరకు సీతని అడవుల్లోకి పంపటం అన్యాయంగా పాఠకులతో పాటు తను భావించి అ మ్మ పై సిందా అనే శీర్షికతో కొన్ని పద్యాలు రాసారు. సీత కష్టాలను శ్రీరాముని కఠిన హృదయాన్ని దూషిస్తారు. అయితే చివరిలో శ్రీరాముని పాదాల చె ప్రణమిల్లి తప్పు క్షమించమంటారు. ఆ ధర్మమూర్తికి తెలియని రహస్యాలు మన కేమి తెలుసంటారు. పరమ భక్తులుగా తన భక్తిని వ్యక్తపరచారు.

హరిహర దత్తస్తుతి: కావ్యాన్ని ఐదువందల పద్యాల్లో భక్తి రసభరితంగా మిన్నకంటి వారు రాసారు.[1]

అడవి పువ్వులు, సూక్తిసిధి కావ్యాలు వ్యంగ్యంగా ఎన్నో నీతుల్ని బోధించేవి వీరు స్వానుభవంతో వీటిలో హిత బోధ చేసారు.

ఇచ్చునది కూపముండగ/ బుచ్చుకొను నది నన బోడివొంతన యుండన్

గుచ్చి తపు గిలక నడుమ/స్పృచ్చిన తన కేమొ వాయ్ప్రగులగనట్టి మన్

వీరు పూర్వచార పారాయణులు, బాల్య వివాహాల్ని నిషేధించిన శారదా చట్టాన్ని తిరస్కరిస్తూ

బాల విధవలదలగింప బట్టు పట్టె

శారదా బిల్లు దిగెనేమి సంబరంబు

ఇంత సిండ బాతికముప్పదేండ్ల క న్య

---

1. అదే. పు: 130-132.

లెదుకు చుండి రాశా శూన్య దృష్టులలర" కాల ప్రవాహంలో సంప్రదాయాన్ని అనుసరించేవారు కాబట్టి వీరు ఇటువంటి అభిప్రాయాలు వెలిబుచ్చారు.

శ్రీమధ్భాగవత మహిమ :

శ్రీమధ్భాగవత మహాత్మ్యము పద్మపురాణోత్తర ఖండం 193వ అధ్యాయం నుండి 198వ అధ్యాయం వరకు ఉమామహేశ్వర సంవాద రూపం న6 అధ్యాయాలు ఐదువందల ఇరవై మూడు శ్లోకాలలో ఉన్న భాగాన్ని గురునాథ శర్మ అనువదించారు. ఇది స్వేచ్ఛానువాదం , మూలభావం చెడకుండా రాసారు. ఏడు సూర్యోదయ సూర్యాస్తమయాలను ఏడు విధాలుగా వర్ణించారు. ఇవి వీరి భావనాబలానికి చిహ్నం . సమయోచితంగా తెలుగు పలుకుబడులని ప్రయోగించారు.(1)

శివగీత : శివునిచే రామునికి చెప్పబడింది కావున శివగీత. ఇది భవద్గీతతో సమాన మైంది. ఇది పద్మ పురాణం లోనిది. భగవద్గీత వలె 18 అధ్యాయాలు 770 శ్లోకాలున్నాయి. ఇతర ఉపనిషత్తులనుండి 70 శ్లోకాలు చేరాయి. లేకుంటే భగవద్గీత వలె 700 శ్లోకాలుండేవి. జీవి పుట్టిన దగ్గర నుండి పునర్జన్మ లేకుండా చేసుకోవటానికి ఎలా ప్రవర్తించాలో వర్ణించారు. దేహం అందిలి విభాగాలు. జీవతత్వం , పూజలు, జపాలు, ఉపాసనలు మంత్రాలు మొదలైన వానిని వివరణ ఉంది. ఈ విషయాల్లో పాఠకుని సందేహ రహితంగా ఇతర గ్రంథాల లోనై ఉపపత్తులు గురునాథ శర్మ చూయించి చక్కని అనువాదం చేసారు.(2)

---

1. ప్ర.కు. గు.వా. పు: 120–126

2. ఉదే. పు: 130–134.

శ్రీనారాయణ కవచము: ఈ కవచం పదార్థనిర్మితం కాదు. మంత్ర నిర్మితం . దీన్ని త్వష్టి కొడుకు విశ్వకర్మ ద్వారా ఇంద్రుడు వొంది రాక్షసులని జయించారు. దీనివల్ల శత్రువుల ఆయుధాల దరి చేరవు. శ్రీమద్భాగవతం షష్ఠమస్కంధం ఎనిమిదవ అధ్యాయం లో వర్ణించిన దాన్ని అనువదించారు.(1)

నామ సంకీర్తనము : రామ నామ కీర్తనంలో రెండు వందల పద్యాలు రాసారు. ధ్యానం, అర్చనం, జ్ఞాన భక్తి మార్గాలు బేరీజు వేసారు. భక్తి ద్వారా నామ కీర్తనం చేయటం , మోక్షప్రాప్తి కి ద్వారం వంటిది అంటారు.(2)

శ్రీదత్త వ్రత కల్పము : శ్రీ సత్యనారాయణ వ్రతం చేసినట్లు దత్తాత్రేయ స్వామి వ్రతం చేయటానికి గురునాథ శర్మ ఈ దత్తవ్రత కల్పము రాసారు. సంకల్పము, కలశారాధన, ప్రాణప్రతిష్ట, పురుష సూక్తం ప్రకారం పూజాదులు రాసారు.

కథాశ్రవణం నాల్గు అధ్యాయాలు రాయగా కందుకూరు నివాసులైన గాదిరాజు సింహాద్రి రాజు. దీనిని ముద్రించారు. దీని ప్రేరణతో అలంకారం కోటం రాజు హరికథ రాసారు(3)' అ మ్మ' : 23-4-1960లో జిల్లేళ్లమూడి అన్నపూర్ణ అ మ్మని దర్శించి విద్యాదేవకుల పతి కోరికపై ముక్తక పద్ధతిలో కొన్ని పద్యాలు రాసారు. ఆ తరువాత గోపిందరాజు వేంకట దత్తాత్రేయ సేకరించిన విషయాన్ని మిన్నికంటి గురునాథ శర్మ కి ఇవ్వగా అది వర్ణిస్తూ వోగా పెద్ద గ్రంథమై యాభై రెండు పుటలకు పెరిగింది. ఇది పద్య కావ్యం . 28-3-1923లో సీతాపతి శర్మకు జన్మించిన దగ్గరనుండి జిల్లేల్లమూడిలో వెలయటం ఆమె బోధనలు మహిమలని కొనియాడారు.(4)

చేనేత ఖండ కావ్యము : ఈ చేనేత ఖండ కావ్యాన్ని కార్యంపూడి నాగభూషణం రాసారు. భారతదేశంలో అతి ప్రాచీనమైన పరిశ్రమలు వ్యవసాయం , చేనేత. ఇవి రెండు ప్రాచీన కాలంలో మన ప్రజలు సుఖ శాంతులతో జీవించడానికి

---

1. ఉదే. పు: 134-136.
2. ఉదే. పు: 137-139
3. ఉదే. పు: 174-176
4. మి.గు.శ. అమ్మ. గు. 1961

ఆధారమైనాయి. చేనేత పరిశ్రమ కారణంగా ఖండ ఖండాంతరాలలో ఆంధ్రుల కీర్తి పతాకాల రెపరెపల కాంతులు వ్యాపించాయి. దీనితో నాటి కార్మికులు సుఖ జీవనం చేసారని చెప్పవచ్చు. అంగ్లేయులు ఈ దేశంలో ప్రవేశించిన తరువాత మిల్లు వస్త్రాలు వచ్చాయి. తద్వారా మన వస్త్రాలకు పాముఖ్యత తగ్గి చేనేత కార్మికుల జీవితాలు మసి బారాయి స్వాతంత్ర్యం రాక పూర్వం స్వదేశీ ఉద్యమంలో భాగంగా విదేశీ వస్తువుల తో పాటు వస్త్రాలు తగల బెట్టటం కనిపిస్తుంది. గాంధీ మహాత్మునివంటి నాయకుల ఆశయాలు లభించి దాస్య శృంఖలాలు తెగిపోయాయి. కాని ఆంగ్లేయుల పాలన కు మించి మన వారి పాలనలో సామాన్య చేనేత కార్మికులు పరిస్థితి దుర్భరమైంది. మిల్లుపోటీ పెరిగింది. నేత పరిశ్రమ ప్రాచీన కళాజ్యోతులని ఆర్పివేసింది. చాలీ చాలని జీవన భృతి పనిలేక పోవటం , ప్రత్యామ్నాయ పని ప్రభుత్వం చూపించ లేక పోవటం చేనేత శ్రామిక వర్గాల్ని ఆత్మ హత్యల్లోకి నెట్టివేసింది. ఈ హత్యలు అధికంగా ప్రకాశం జిల్లా, వేటపాలెం , జాండ్రపేట ప్రాంతాల్లో సంభవించాయి. ప్రాచీన మోటుపల్లి రేవు పట్టణం ఈ గ్రామాలకి సమీపంలోనే ఉంది. ఒక వెయ్యి సంవత్సరాల్లో ఓడలు, బండ్లయి, నేడు కాలిబాటన బడి, ఆత్మ హత్యలకు దారి తీసిన వైనానికి సాక్ష్యంగా ఈ ప్రాంతం నిలచింది.

ఈ పరిస్థితులని ఈ ప్రాంతం వాడైన ఈ రచయితని కలచి వేసింది. పైగా తను అదే వర్గానికి చెందిన వాడు.ఆ పరిశ్రమకు చెందిన ఉత్తాన పతనాలు తెలిసిన వారు కాబట్టి ఈ కావ్యాన్ని బలంగా తన దైన అనుభూతిలో చిత్రం కట్టించారు.

చేనేత ఖండ కావ్యం పద్య కావ్యం . వీరు దీన్ని ఖండ కావ్యమని పేర్కొన్నప్పటికి ప్రధానంగా చేనేత కార్మికులకి, పరిశ్రమ కి జరిగిన, జరుగుతున్న

అన్యాయం అనే సూత్రం అన్ని ఖండికల్లో వ్యాపించింది. గురు ప్రశంస, పద్య రత్నాలు, కృతి స్వామి ప్రశంస, హెచ్చరిక కళాజ్యోతి, ఆవేదనము, సిట్టూర్పు, ఆవేశము, ప్రబోధము అనేవి ఖండికలు. తొలి మూడు ఖండికలకి పరోక్షంగా ఇతి వృత్తంతో సంబంధం ఉంది.

'చీమకుర్తి పద్మశాలీయ సంఘం' ఈ గ్రంథ ముద్రణకి సహాయం చేసింది. చీమకుర్తి నగరోద్భవ వెల్గు శ్రీ రాజగో/పాలస్వామి వరించె (పు:2) అని గోపాలస్వామికి అంకితం చేసారు. ఇందులో కృతి ముద్రణ సహాయ కర్తల ప్రశంస కూడా రచయిత చేసారు.

ఇందులోని ప్రధాన కథ నీ వస్త్ర సందోహ నిర్మాణ కుశలం అగ్గించినారు దేశాధిపతులు (పు:11) అంటూ హెచ్చరిక ఖండిక ప్రారంభంలోనే నేత పరిశ్రమ నేటి స్థితికి కారకులెవరో గుర్తించారు రచయిత.

"రమకు నెలవైన నీ కాపురంబునందు

తాండవం బాడె నాడు బ్రహ్మాండ నటిని

మారిపోయెను ప్రాచీన మహిమ నేడు

నిలుపుకొన వోయి మరల చేనేత బిడ్డ " అంటూ

ప్రాచీన వైభవం అందుకుంటానికి, దాన్ని నిలుపు కొనటానికి ప్రయత్నించమంటారు. వస్త్ర కార్మికా/హెచ్చిన మిల్లు వోటి చలియించిన నీ మృధు భావ వైఖరుల్ (పు:14) సదయుడు జహ్వారు పండితుడైన నీ స్థితిని మార్చటానికి ప్రయత్నిస్తాడు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో గుంటూరు, మదరాసు, రేపల్లె మొదలైన ప్రాంతాల్లో ఇక్కడి చేనేత కార్మికులు సత్యాగ్రహంలో పాల్గొన్నారని జీవించడానికి విజయ రథం సాగించమని ప్రబోధించారు (పు:15).

కళాజ్యోతి ఖండికలో చేనేత కళాకారుల నైపుణ్యం ద్వారా భారత, భారతీ, మకుట భవ్య మణీ గణదీప్తినిల్పారు అంటారు.(పు:17) పేరాల, భటిప్రోలు పద్మ శాలీయుల ప్రతిభని ప్రత్యేకంగా వర్ణించారు. ఆవేదనం ఖండికలో మిల్లు వస్త్రాలని ఆదరించడం వల్ల ఏర్పడిన దయనీయ పరిస్థితిని—

"అన్నము అన్నమంచును మహార్తిని ప్రాణము బాసిరయ్యయో
ఎన్నగ వస్త్ర కార్మికులు పృథ్విని కొందరు దేశ లక్ష్మికిన్
బున్నెము పండె నేమొ యిటుపుత్రుల కెగ్గిడియెన్ దలంచినన్
గన్నుల కోష్ణ బిందువులు గ్రమ్మ విచారము పిచ్చలింపగన్"
(పు:20) అంటూ

నేతకార్మికుల కుటుంబాలు చిన్నాభిన్నమైన విధానుఆకటి చిచ్చుకు కుమిలి చనిపోయిన వార్ని చిత్రించారు. ఈ పరిస్థితుల్ని చూసి రాతి హృదయాలైనా కరగవా అంటారు.

ఆవేశము, ప్రబోధము ఖండికల్లో వేయి సంవత్సరాల వస్త్ర పరిశ్రమ తిరిగి పొన్నత్యానికి చేరాలంటే స్వదేశీ ఉద్యమం రావాలంటూ నేటి స్థితిని వర్ణించారు. వీరికి గల జాతీయాభిమానానికి ఉదాహరణం ...

"తెనుగు వీడను నే నంచు ధిక్కరించి/పలుకుదువె నేటి యివేష మహిమతోడ

తెనుగు గుఱుతులు నీయందు తేట పడగ/ఘనత కెక్కు ముధరియిత్రి తెనుగు బిడ్డ"

ఇందులో కాళిదాసు, తిక్కన, త్యాగయ్య మొదలైన రచయితల్నీ, అమరజీవి పొట్టి శ్రీరాముల ఆత్మ త్యాగాన్ని తలచు కున్నారు. లంచగొండులు

అధికం కావటం వారిని పోషిస్తున్న దగాకోరు నాయకులని, తెలుగు జాతి, భారత జాతిని చేస్తున్న మోసాన్ని ఎదుర్కొమన్నారు.[1]

సుదర్శనము:

సుదర్శనము ఐదు ఆశ్వాసాలు గల పద్య కావ్యం . దీన్ని ప్రఖ్యాత ఇతివృత్తం గ్రహించి రాసారు. మహా భాగవతం లోని ప్రహ్లాద గజేద్రుడు మొదలైన భక్తుల సరసన చేరిన భక్త అంబరీషుని కథని గ్రహించి కార్యంపూడి నాగ భూషణం రాసారు. భాగవత గతమైన అంబరీషోపాఖ్యానానికి ఈ కావ్యానికి కథలో భేదం లేదు, భావ ప్రకటనలో పద ప్రయోగంలో లాలిత్యం నాగభూషణం రచనల్లో తనదైన ముద్ర స్పష్ట పడుతుంది. పద్య రచనలో ఎక్కడొకష్టపడినట్లు కనిపించదు. వీరి ప్రఖ్యాతి కారణమైంది. వీరి స్వకపోల కల్పనలే మూల కథకి వన్నె తెచ్చేపిగా హృద్యంగా ఉన్నాయి.

ఈ కావ్యం , భక్తి రస ప్రధానమైంది. భక్తుడు భగవంతుని లో కలవటం ఆత్మ పరమాత్మలో లీనం కావటం , సప్రదాయ ఆలోచనాధార ఉంది. భగవంతుడు అంగి, భక్తుడు అంగం సుదర్శనం దుర్వాసుని వెంబడిచేపుడు, అద్భుత భయాలు కనిపిస్తాయి. అంబరీషు అచంచల భక్తి దుర్వాసుని కోపం , సుదర్శన పరాక్రమం నాలుగు అశ్వాసాల్లో వర్ణించారు.

దుర్వాసుని మూడు లోకాలు త్రిప్పి, మూడు చెరువుల నీరు త్రాగించిన చక్రం అంబరీషుని ప్రార్థనాలకించి భక్త రక్షణలో తన బాధ్యత నెరవేర్చటం తో సుదర్శానానికి ప్రత్యేకత చేకూరింది.

ఈ కావ్యంలో రచయిత శక్తికి ప్రతి పద్యం సిదర్శనమే అయినప్పటికి వీరి ద్వితీయాశ్వాసం మధు వన వర్ణన రచయిత కీర్తికి మెరుగులు దిద్దుతుంది. చంద్రోదయ వర్ణన సీస పద్యంలో శ్రీనాథుని తలపిస్తున్నారు.

---

1. కార్యంపూడి నాగభూషణం. చైనాత ఖండ కావ్యం. పుం. 1955

కడలి రాయల తరంగాలపై, రతనాల/నారబోసెడి, కొత్తా బేరగాడు,

ముక్కోటి వేలుపు మొన గాండ్ర, కాసక్తి/నమృతంబు నొడ్డించు, అందగాడు

కలువరాణికి, వెండి కడియాలు గొని తెచ్చె/కులికించి సవరించు కోటిగాడు

పంట పొలాలలో, బంగారు పండించి/జీవుల బ్రతికించు సేద్యగాడు

భూతనాథుని మౌళిపై బూచు సుమము చలువ వెన్నెల మొలిపించు చందమామ

గగన మంటపమెక్కి లోకముల వంక / చిఱుత నగవుల తోడ వీక్షించుచుండె (పు:22)

ఇలాంటి వర్ణనలు ఈ భాగంలో చాలా ఉన్నాయి.

పంచమాశ్వాసంలో చివరిలో భగవంతుని గొప్ప దనాన్ని సృష్టి రహస్యం ఎవరికెరుకంటూ రచయిత అద్భుత, ఆశ్చర్యాలకు లోనై దుర్వాసుని నోటితో చెప్పిస్తాడు. ఈ మాటల్లో విశ్వకారకుని మహిమ తెలుస్తుంది.(1)

<u>మధుర భారతి:</u>

ఈ 'మధురభారతి' జాతీయాభిమానంతో రాసిన దేశభక్తి పూరితమైన ఖండ కావ్యం . దీనిలో మొత్తం 27 ఖండికలున్నాయి. నన్నయ దగ్గర నుండి 'సాక్షి' పానుగంటి వారు. వీరికి గల ప్రసిద్ధ కవులని ఇందులో పదిహేను ఖండికల్లో వర్ణించారు. త్యాగయ్య, పెద్దన, పుష్పాంజలి, దివ్య స్మృతి , తెలుగు కవిత, ఆంధ్ర ప్రదేశ్, ఆంధ్ర వాణి మొదలైనవి.

---

1. కా. నా. భూ. సుదర్శనము. సం. 1956

పౌరాణిక పాత్రలైన అజాత శత్రువు, ధర్మరజుని, సందేశం, దమయంతిలో నలదంపతుల్ని బాలచంద్రుడు, ఝాన్సీ రాణి ఖండికలని వీర రస స్ఫూరితంగా వర్ణించారు. 'బాల చంద్రుడు'లో తండ్రి బ్రహ్మన్న మర్యాద కాపాడటానికి కదన రంగంలో దూకి, కత్తితో కండలు, చెండి చండ శౌర్య సంపత్తి ప్రదర్శించి, వీర మరణం పొందటం (పు:17) వ్యాపారం కోసం వచ్చి ప్రజల్ని బానిసలుగా చేసి రెండువందల సంవత్సరాలు పాలించిన ఆంగ్లేయులకు వ్యతిరేకంగా కదన రంగంలో దూకి శత్రు సమారం చేసి నిల్చిన భారతనారి ఝాన్సీ లక్ష్మీ గూర్చి వర్ణించారు (పు:8).

ప్రత్యేకాంధ్రను సత్యాగ్రహంతో సాధించి ప్రాణాలర్పించి శ్రీరాముల త్యాగాన్ని ఆంధ్ర యోగి ఖండికగా రాసారు. స్థానికంగా ఏమైనా ఆపదలు వచ్చినపుడు పేద ప్రజల వైపు నిలచి సహాయం చేసిన, గాంధీ వారసత్వాన్ని సంతరించుకున్నారని ప్రగట కోటయ్య గారిని స్వాగతోపన్యాసంలో వర్ణించారు.

అక్కా నీ శుభాంస్ప్రిచ్యుతుల్/కనరావెచ్చట కాల గర్భమున భగ్నం బయ్యె కన్నీటితో అంటు రచయిత వేంకాయమ్మ మృతి సందర్భంగా ఆవేదన ఖండికలో స్మృతి గీతాలాపన చేసారు.[1]

మహారథి కర్ణ :

కార్యంపూడి నాగభూషణం రాసిన పద్య కావ్యాల్లో 'మహారథి కర్ణ,' 'ఖడ్గ తిక్కన,' 'రాణీమల్లమ్మ', వీర రస ప్రధానమైన కావ్యాలు. దేశభక్తి పూరితమై యువత సిద్రావస్థ నుండి మేల్కొలిపేవి.

---

1. కా.నా.భూ. మధురభారతి. సం. 1958.

మాహారధి కర్ణ ప్రఖ్యాత ఇతి వృత్తంతో కూడింది. ఇది 1961లో తొలి ముద్రణ పొందింది. ద్వితీయ ముద్రణలో తొలి రెండు కావ్యాలు కలపి వేసారు.

మహాభారత గతమైన మహా వీరుడు కర్ణుడు దీసిలోసి శైలి గూర్చి మహాకవి జాషువ మెత్తని పదాల్లో, తీయని భావాల్తో మనసుని కుదిపి, ఆనందం కలిగించే వృత్తి. పలుకుల వెలదికి వలపులనగ ఆపగాసుతుని చేత అర్ధరథుడైన కర్ణుని మీ కావ్యసుత మహా రథుని చేసి సత్యాన్ని ఉద్ఘాటించింది.

కర్ణుడు లేని మహా భారతం ఊహాతీతం , అసాధ్యం కాబట్టే ఆ పాత్ర ఎంతో ప్రాధా న్యత కలది. భారత కథ ఎంతో ప్రాచీనమైంది. అయినా నేటికి నూతనంగా భాసిస్తుంది. పెద్దల అకృత్యాలకి పిల్లలు శిక్షలనుభవించటం అనాధి నుండి నేటికీ ఉన్నదే. ఈ ఘటనకి, సందర్భ శుద్ధి చెడని పాత్ర కర్ణుడు. అతనిని కన్న దొకరు, పెంచిందొకరు, గౌరవించిందొకరు. కేవలం జన్మ కారణం చేత అడుగడుగున అవమాన దొంతరలు పెరిగిపోయి ఈ వ్యవస్థ కాటుకి బలి కాపించబడ్డాడు. ఆ పాత్రని ఏ కాలంలో తలచుకున్న హృదయం వీరత్వంతో ఉప్పొంగుతుంది. వితరణతో ఉదారమవుతుంది, దయనీయ స్థితికి కరిగిపోతుంది.

రచయిత శీర్షికతోనే తన ఉద్దేశ్యం తెలియ జేసి ఆ పాత్రకి జరిగిన వీర నిర్ణయంలోని అన్యాయాన్ని ప్రతి ఘటించారు. ఏదో సందర్భాన చిన్న ఆలోచనలతో తగ్గించి చూసిన స్వత:సిద్ధమైన వీరత్వానికి ఎటువంటి లోపం రాదని తెలియ జేస్తుంది ఈ శీర్షిక .

ఈ కావ్యంలో భీష్మ ద్రోణాదులు నేలకొరిగిన తరువాత కౌరవ సై న్యాధిపత్యాన్ని పట్టముగట్టు మీ క్షణము భాస్కరు పట్టికి సర్వసేనకున్/

దిట్టయతండుపాండవుల తేజమునెల్ల హరింపజాలువా/డు అంటూ అశ్వద్ధామ చేత పల్కించి రచయిత ప్రత్యేక దృష్టిని సారించారు.

కర్ణుని బాల్యం , శాపాలు మొదలైన అంశాలు ఆవేదనము, తిలోదకాలు అన్న శీర్షికలో కుంతి, ధర్మరాజుల మాటల్లో తెలుస్తాయి. శీర్షికకు అనుగుణంగా యుద్ధ రంగం వర్ణనతోనే ఈ కావ్యం ప్రారంభమవుతుంది. దీనిలో సేనాధిపత్యం , సారధ్యము, ఆదేశము, తిలోదకము, పట్టాభిషేకము అనే శీర్షికలుగా విభజించి కథని రచయిత నడిపించారు.

ధర్మ రాజు తిలోదకాలిస్తూ ముదురు వెన్నెల కాయు నీ భూరి కీర్తి అన్న మాటల్లో కర్ణుని శక్తి సామర్థ్యాలు ద్యోతక మవుతాయి. ధర్మజుని పట్టాభిషేకంతో కావ్యం ముగుస్తుంది. ధర్మజుడు కర్ణునిపై భాతృప్రేమతో ఒక్క రక్తములోపల నుద్భవిలుట/తెలియలేకున్న ప్రళయంబు కలిగెనేడు మాతృదేవి యె నీపాలి మరణదూత/యయ్యె - అన్యాయమైతి గదన్న కర్ణ (పు:32) అంటాడు.[1]

ఖడ్గ తిక్కన :

ఖడ్గతిక్కన వీరరస ప్రధానమైన కావ్యం. ప్రసిద్ధి చెందిన చారిత్రక గాథ. జానపదుల నాల్కలపై నాట్యమాడి సమరోత్సాహం నింపిన భావనిధి.

వీర రక్తమున్/ప్రన్నన తెలుగు నాళముల బర్వగ జేసిన ధీరమూర్తులన్/ గన్న వొలమ్ము సింహపురి అంటూ కావ్యారంభంలోనే నాగభూషణం కవి వీర రసావిష్కరణ చేస్తూ తన ఉద్దేశ్యాన్ని బలంగా తెలియ జేస్తున్నారు. సింహపురి నేల వీరులకు పుట్టినిల్లంటారు.

---

1. కా, నా.భూ. మహారథి కర్ణ-ఖడ్గతిక్కన. పు. 1989.

13వ శతాబ్దారంభంలో నెల్లూరి సీమలో పుల్లరి కారణంగా జరిగిన స్థానికీ యుద్ధం కావ్యేతివృత్తం. నెల్లూరు సీమ విభడు మనుమసిద్ధి, కనిగిరి సీమ పతి కాటమరాజు. ప్రక్క ప్రక్క రాజ్యాలు . వీరి సేనానులు ఖడ్గతిక్కన, బ్రహ్మరుద్రులు, వీరకిశోరాలు, ఇరువురు బ్రాహ్మణ వీరులు.

ఖడ్గతిక్కన కవి తిక్కన పెదతండ్రి కొడుకు. ఈ కావ్య నాయకుడు. జానపద సాహిత్యంలో యశ:కాయంతో జానపదులు ఎదిగిన వీరమాత, వీర పత్నిలు, వీర రసావతారం , భూమిని చూడ్డానికి వచ్చిన భాను మండలమొ? భారత ఫల్గునుండొ? అంటూ ఖడ్గతిక్కనను వర్ణిస్తారు (పు:59).

"బంగారు పండించు పంటల రాజ్యేప్రే/మాంకమందాడెడు నాడ బడుచు

కాల వాహినిలోన గండాలు గడచిము/ద్దులు మూటగట్టెడు కలికిమిన్న

కమ్మ కస్తురి తావి జిమ్ము ముక్తామణులన్/భువికి తెచ్చిన త్యాగుల పుట్టినిల్లు

సీమలకునెల్ల కనిగిరిసీమ మేలి / వజ్ర కవచమై యానాడు వన్నెకెక్కి" (పు:81)

అంటూ రచయిత కనిగిరి సీమని ప్రత్యేకంగా వర్ణించాడు. ఈ కనిగిరి సీమ ప్రాంతం ఇప్పుడు ప్రకాశం జిల్లాలో ఉంది. కంభం నుండి వెలగల పాయలోనికి వోయి ప్రాంతంలో కాకర్ల కి సమీపంలో నేటికి కాటమ రాజు తిరనాల స్థానిక ప్రజలు చేస్తున్నారు.

ఈ వీర గాథ నాడు పుల్లరికోసం జరిగిన విషాద యుద్ధం నేటికి ప్రజల్లో నిలచి వోయింది అనడానికి ఇది నిదర్శనం .

కనిగిరి ప్రాంతం లోని ఎరగడ్డ పాటికి ప్రధానంగా చేసుకొని కాటమ రాజు పాలిస్తున రోజుల్లో కరువు వచ్చింది. పశువుల కు మేత కూడ లభించని స్థితిలో, కాటమ రాజు మనుమసిద్ధికి పుల్లరి చెల్లిస్తానని చెప్పి పశువులని మేపుకొని చెప్పకుండ రాత్రికి రాత్రి తమ ప్రాంతానికి వెళ్లిపోతాడు. పుల్లరి విషయం మాట దప్పిన కాటముడిపై మనుమసిద్ధి కోపగించి కవితిక్కన సలహాపై పుల్లరి విషయం అన్నముడిని దూతగా పంపుతాడు. దానికి కోపగించిన కాటమ రాజు యుద్ధంప్రకటిస్తాడు. నెల్లూరి వారి వైపు నుండి సై న్యాధ్యక్షుడైన ఖడ్గతిక్కన సమరోత్సాహంతో సై న్యాన్ని నడిపించి కనిగిరి వీరులని పంచలింగాల మైదానంలో ఎదుర్కొంటాడు. ' ఉభయ సేనలు నవనవాభ్యుదయ విజయ/విప్లవధ్వని భేరీలపిసిచినారు(పు:95). అది బిడ్డదేఱిన పాలేటి ఒడ్డు.'

యుద్ధ రంగం నుండి తొలి సారి ఖడ్గతిక్కన పారిపోయి రాగా వీరవనితలైన చానమ్మ, ఫ్రోలమ్మలు తమ చేష్టలు, ప్రవర్తన ద్వారా వానిలో వీరరసం నింపుతారు. వడకు కాళ్ళతో స్నానానికి వెళ్లిన వానికి మంచం , జలకుండి దాని చాటున పసిడి తళ్కులు చిందెడు పసుపు ముద్ద (పు:105). తిండి దగ్గర కూర్చున్న వానికి అన్నంలో విరిగివోయిన పాలు వోసిన ఆ తల్లి తండ్రి తిక్కన్న! నీశౌర్యధాటివోలె/విరిగివోయెను దుగ్గమీ వేళయందు అన్న తల్లి మాట ఈ వీర వనితల స్ఫూర్తితో ర/క్త నదంబుల్ బరపించె యుద్ధమున దైత్యధ్వంసి మేనల్లుడె అభిమ న్యుని వలె, ప్రత్యర్థి బ్రహ్మారుద్రుని తో వోరుతుంటె మృత్యుదేవత దిశాగోళమ్ము కంపింపగా నొక్క మారుగ ఆ తెలుగు వీరులు మేదిని వ్రాలిరి (పు:112, 113) అని హృదయ విధారంగా వర్ణించారు. నిజానికి ఈ

యుద్ధం స్వజాతీయం . అంత:కలహం మనవారి ఆలోచనారాహిత్యానికి, అనైక్యతకి చిహ్నం అందుకే దీన్ని సమర్థించని రచయిత

"ఆంధ్ర పౌరుష లక్ష్మి కు గల/వేడి నిప్పుల్ గ్రక్కిన కేళయద్దీ

ఆంధ్ర జనయిత్రి సుతుల/యనైక మత్య దశకు కన్నీరు గార్చిన తరుణమద్దీ "

అని ఒక వైపు మన వీరుల పౌరుషాన్ని' భారత వినూతన జాతిపతాక భిన్నమై/ శిరమును వంచె తీరని నిశీధము లుద్భవమందె నాంధ్రికిన్ ' అని అనైక్యతని ఎత్తి చూపటం రచయిత నిబద్ధతకి తార్కాణం. రసపోషణలో, కథా నిర్వహణలో ఇంతటి ఉన్నత స్థాయిలో ఉంది కాబట్టే దీన్ని 1966-67 సంవత్సరాలకు మైసూరు విశ్వవిద్యాలయం వారు బి.ఎ., బి.యస్సీ విద్యార్థులకి పాఠ్య గ్రంథంగా నిర్ణయించారు. మన వారు గుర్తించక పోయిన రచయిత్రి ప్రతిభకి కర్ణాటక వారు పట్టం కట్టడం సంతోషించ దగింది. (1)

రాణీ మల్లమ్మ :

"వీర బొబ్బిలి మన్నీల పేరు విన్న/అరుల గుండెల చెలరేగు నగ్ని

ఆ ప్రదేశమ్ము త్రొక్కినయట్టి పిరికి/సందయును విక్రమ స్ఫూర్తి నందగలడు"

అంటూ తూర్పు తీరాంధ్రలో ఉన్న వోటు భూమి బొబ్బిలి గూర్చి వర్ణిస్తూ కార్యంపూడి నాగభూషణం,రాణీమల్లమ్మ కావ్యారంభం చేసారు.

ఇది చరిత్ర ప్రసిద్ధికెక్కిన కథ. రేచర్ల గోత్రం , పద్మ నాయక వంశం వారు కాకతీయ సామంతుల ధాటినుండి వారికి ఆంధ్ర దేశ చరిత్రలో ప్రాముఖ్యతని సంతరించు కున్నారు. బొబ్బిలి పాలకులో ఏడోతరం వాడు రాజగోపాలకృష్ణ రంగా రావు. ఈయన ఫ్రెంచీ సేనాని బు స్సీకీ, కళింగ విజయ

---

1. ఉదా.

నగర సంస్థానపతి పెద విజయ రామ రాజు (క్రీ.శ. 1717-1757)కి సమకాలీకుడు. చరిత్ర ప్రసిద్ధికెక్కిన బొబ్బిలి యుద్ధం వీరి కాలంలో జరిగింది. ఇతని ధర్మ పత్ని రాణీ మల్లమ్మ రాజసానికి, సాహసానికి పేరు పడ్డ తెలుగు ఆడబడుచు. రంగా రావు గారి తమ్ముడు ప్రసిద్ధుడైన వెంగళరావు. వీరి సేనాని శూరుడు తాండ్రపాపరాయుడు.

అప్పటికి ఫ్రెంచి వారు భారత దేశంలో స్థిరపడ్డారు. బుస్సీ వారి సై న్యాధక్షుడు, ఇతని నాయకత్వంలో ఆంధ్ర భూభాగాలపై యుద్ధం ప్రకటించగా అతనికి విలువైన ఆభరణాలు సై న్యం, స్త్రీలని కానుకలుగా విజయరామ రాజు సమర్పించి వారి మెప్పు పొందటానికి ప్రయత్నించాడు. కాని బొబ్బిలి వారు దీనికి ప్రతిగా తెలుగు వారి ప్రతాపాన్నిప్రదర్శించి చరిత్రలో చిర యశస్సుతో నిలిచారు. పాపరాయుడు కోటలో ఉంటే 'విజయం' లభించవని తెలిసి అతడిని బయటకు రప్పించగా వేరు మార్గంలో వచ్చిన విజయ రామ రాజు, గంగరాయ, వెంగళ రావులను సంహరిస్తాడు. ఇది తెలిసిన పాపరాయుడు విజయరామ రాజుని సంహరించటంతో కథముగుస్తుంది. బుస్సీ రంగా రావు కుమారుడు వేంకట రాముడిని రాజుగా ప్రకటి స్తాడు.

ఈ కావ్యంలో రచయిత పరిణత వర్ణనలు చేసాడు. ఈ కథ కొత్త కానప్పటికీ తన వర్ణనల ద్వారా వెలుగును ప్రసరించాడు. భాష సరళంగా ఉండటం ఒక వంతైతే, సూచన మాత్రంగా జరగబోయె కథని ప్రకృతిలో పెనవేసి వోల్చి వర్ణించడం ఇంకో ఎత్తు ఇదే వీరిలోని పరిణత కవితా శక్తికి శిల్పనైపుణ్యానికి నిదర్శనం .

"స్వల్ప జీవన పర్యవసన్నమైన/సదృశస్కుల మనుగడ సార్థకమ్ము
గాదె యని యెంచి యిప్పిరుల్ కల్పనమ్ము/జేసి మోదించె కాబోలు సృష్టికర్త"
(పు:8) కాల వశాన ఇనుడస్తగతుడగాక పుష్పాలు వాడిపోతాయి అలాగే ప్రాణ విభుడు లేకుండా ఏ సాధ్వీ లోకంలో పిలసిల్లుతుంది?

ఈ ప్రసూనాలు సకల ప్రాణుల శాంతి జీవన కళాస్వారస్యమున్ తెల్పుడు (పు:9)

అనటం జరగగోయె కథని మల్లమ్మ, రంగారాయల మరణాన్ని సూర్యుడు, పుష్పాలతో పోల్చటం ధ్వని పూరంగా ఉంది. తక్కువ కాలం జీవించిన పువ్వులు సౌరభంతో లోకానికి ఆనందాన్ని కలిగిస్తున్నాయి. అలాగే మానవులు, బొబ్బిలి వీరులు జీవించినది తక్కువ కాలమైనా చిరస్థాయి కీర్తిని అర్జించారంటారు రచయిత.

కోడి పందాలలో విజయ రామ రాజు ఓడిపోయాడని తెలిసిన మల్లమ్మ మనస్సు ఎందుకో క్షోభిస్తుంది. ఆ క్షోభని ఉత్తమ సతీత్వపుం ధర్మమూజ్జ్వలింప/నగ్ని సంకాశవైవెల్గు నతివలందు/ వొదలు తలపులు కాలంపునతివలదు/దిద్ది తీర్చెడు రాజముద్రికలుగారె" అంటూ ఇతివృత్తాన్ని వ్యంజిస్తున్నారు.

రజయిత లోని లోక పరిశీలనకు పరుల కలిమికి, విద్యకి, బలానికి, వారి కీర్తికి సంతోష పడేవారు కొద్దిమందే. ఏడ్చేవారే ఎక్కువంటారు (పు:16). ఈ కావ్యానికి రచయిత ఈ పేరు పెట్టటానికి కారణం యుద్ధం విషయంలోనూ, కొడుకుని కాపాడటంలోనూ, ఆమె ఊహల్లో భవిష్యత్తుని దర్శించటం ద్వారా ఆమె

సతీత్వం , వీరత్వం కనిపిస్తాయి. చివరికి భర్తతో సహగమనం చేయటం కారణంగా చెప్పవచ్చు.

లక్షణ బద్ధమైన ఛందో విన్యాసం ఆధునిక కావ్య నిర్మాణ శిల్పం . 'ప్రకరణోచిత పద ప్రయోగ పద్ధతి ఈ కావ్యంలో ముప్పిరి గొంటాయి' అన్న ధోణప్పగారి మాటలు వీరి ప్రతి రచనకి సరిపోతుంది.

నాగభూషణం గ్రహించిన ఎటువంటి ఇతి వృత్తంలోనైనా మకుట స్ఫూర్తి త్రిలింగ భూమి భరతక్షామౌళి శోభిల్లెడిన్ (రాణీ మల్లమ్మ· పు: 13) అన్నట్లుగా వీర ప్రసూతలయిన తెలుగు, భరతమాతల యశోగానం చేస్తూ జనంలో ఉత్తేజాన్ని కలుగజేస్తారు. గౌరవభావం , దేశ భక్తి కలిగిస్తారు. భావ కవుల్లో కనిపించే ప్రాచీన నాగరికత సంస్కృతి గానం దీనిలో కనిపిస్తుంది.

మహాకవి కర్ణలో "భవ్య భారత స్వరాజ్య భాగ్య వీధి
నిలువ నేరాదురా అవినీతిపరులు
విశ్వకళ్యాణ జాతీయ విజయలక్ష్మి
కంట బడరాదు కుటిల ముష్కరజనమ్ము" (పు:25)

కృష్ణుడు కర్ణుని చావుని నిర్దేసిస్తూ పలికిన మాటల లోనిది ఖడ్గ తిక్కనలో చానమ్మ గూర్చి వర్ణిస్తూ

తే|| భళి భళీ! య్యిట్టి యువతులు భరతభూమి/
కోటి కొక్కర్తు వెలసిన ఘ్రాటలోన
అభ్యుదయ నవ్యయుగ మహా యజ్ఞమందు
ప్రభావమందవె వీయూష భాండవితతి (పు:106).

ఆ.॥ రాణీ మల్లమ్మలో

సీ॥ ఆంధ్ర భారతి భారతాకృతి నవతరిం/చిన ధర్మ బద్ధ యజ్ఞయగృహమ్ము

పున్నెంపు గేతమినన్నయ్యకైతకు|వొంగి నర్తించిన రంగ భూమి

చాళుక్య భూపుల సామ్రాజ్య లక్ష్మికి/పరువమ్ము గూర్చిన పైడిగద్దె

రాజరాజ నరేంద్ర రమణీయకీర్తులు/కలికి వెన్నెల గాయు తెలుగు కోట

తే॥ రెడ్డి రాణుల దమ్మిల్ల రేఖలయందు/మేలిక్రొవ్విరుఁ ముడిచిన పూల తోట

ఇంద్రపురి బోలు నారణ్మ హేంద్రనగరి/బొలుపు వీరఁగ్ర దర్శించె బుస్సీ విభుడు (పు:14)

ఈ విధంగా అటు పౌరాణిక, ఇటు చారిత్రక ఇతివృతాలు గ్రహించి పద్య కావ్య వికాసానికి తోడ్పడ్డారు కార్యం పూడి వారు.[1]

మాంచాల :

పలనాటి వీరుల గాథలు శ్రీనాథుని ద్విపద కావ్యంలోనే తెలుగు నేలలో వెలిసాయి. నాటి నుండి ఎందరో కవులు వీరి చరిత్రకు సంబంధించి ఏదో ఒక ఘట్టాన్ని తీసుకొని జాతిలో వీరత్వాన్ని పెంపొందించటానికి ప్రయత్నించారు. ఆ క్రమంలోనే పింజల నోమశేఖర రావు 'మాంచాల' అన్న పేరుతో పద్య కావ్యాన్ని రాసారు. దీనిలో పలనాటి ప్రాభవాన్ని కొంత వివరించి మంచాల భర్త,

---

1 కా. నా. భూ. రాణీమల్లమ్మ. పు. 1980.

బ్రహ్మనాయుడును, కొడుకైన బాలచంద్రుని బాల్యంలోని అల్లరితో ప్రారంభించి వస్తు నిర్దేశం చేసారు. బొంగరాల ఆట ఆడు సందర్భంలో వైశ్య స్త్రీ చేత దూషింపబడి యుద్ధోన్ముఖుడై తల్లి ఐలంబ దీవెన కోసం వెళుతాడు. ఆమె భార్య కడకు వొమ్మంటుంది.

మంచాల వీర పత్ని మోహంతో వేశ్య సాంగత్యంలో ఇంతకాలం గడపి దేశం కోసం యుద్ధంలో పాల్గొనటానికి పోతూ ఆమె అందం చూసి అక్కడే ఉండి పోవాలనుకొనే బాలచంద్రునితో స్వసుఖం కంటె దేశ క్షేమమే ముఖ్యమని యుద్ధోన్ముఖుడిని గావిస్తుంది. అతను అభిమ న్యునివలే శత్రువుల తలలను బొంగరాలగా ఆడి వీర స్వర్గాన్ని అలంకరిస్తాడు. మాంచాల సహగమనం చేసి సతి అవుతుంది. ఈ కావ్యం భావకవిత్వంలోని ఆంధ్ర పరాక్రమం, దేశ భక్తి శాఖకు చెందుతుంది. ఐదు భాగాలను నూట అరవై పద్యాల్లో నిండుమనంబుతోడగని నిస్తుల మౌతన త్యాగ లక్ష్మికిన్/గుండియలొడ్డి గోసివ్యయించెను కీర్తికద్దిరా (పు:54) అని మాంచాల త్యాగాన్ని చాలా స్పష్టంగా ఆమె వ్యక్తిత్వాన్ని ఈ కావ్యంలో చిత్రించారు. దీనిలో వీరి శైలి మృదుమధురం , వీర రసం అంగి , జాతీయాలు, లోకోక్తులు, సంభాషణలు, వర్ణనలు, సూక్తులతో కూడిన ఉత్తమ బోధ ఈ కావ్యంలో చోటు చేసు కున్నాయని శివశంకర స్వామి దీన్ని గూర్చి అన్నారు. శబ్దాలంకారాలు, ఆర్థాలంకారాలతో అలరారుతుంది. యుద్ధానికి వొయె బాలచంద్రుని వొట్టేలుతో పోల్చినపుడు డకార వృత్యను ప్రాసతో ఔచీతవంతంగా వర్ణించారు.

అడుగులొమ్ముడివడినటువలె/వడివడి నడుగిడగ మడుగువడి చెడిన నడన్

బెడ బడుటలు దడంబడుటలు/వొడుగన బడుచుండ వచ్చు వొట్టేలదిగో అని

బాలచంద్రుని వర్ణన వీర రస భూయిష్ఠం . అతని మరణం (పు:33-.3) హృదయాన్ని ద్రవింప చేస్తుంది.[1]

శ్రీచౌడేశ్వరీ విలాసము :

శ్రీచౌడేశ్వరి విలాసము అన్న పద్య కావ్యాన్ని పింజల సోమశేఖర రావు వారేరాసారు. ఇది వ్యాసకృతమైన బ్రహ్మాండ పురాణ అంతర్గత మైన దేవాలుని చరిత్రకు స్వేచ్ఛానువాదం . దేవాంగుల కుల దైవం , రుద్రశిలాక్ష జన్య మైన దేవాలుని వృత్తాంతం , చౌడేశ్వరీ మహాత్యం రెండు అధ్యాయాలుగా రాసి తన కుల దైవం పైన ఉన్న భక్తి ప్రపత్తులని ప్రదర్శించారు. ఇది ప్రత్యేక కులానికి చెందిన పురాణ మైన లోకాలకి వస్త్రాలు సమకూర్చిన వాడు దేవాలుడు. ఆధునిక, ప్రాచీన పద్ధతుల్లో మృదుమధురమైన శైలిలో ఈ కవి రచన సాగింది.[2]

శ్రీదేవాంగ పురాణము:

పింజల సోమశేఖర రావు చౌడేశ్వరీ విలాసము లో దేవాలుని చరిత్ర రాయటంతో తృప్తి పడక దేవాంగుల కులముల తత్వాన్ని వెదుకుతూ బ్రహ్మాండ పురాణాంతర్గత మైన దేవాంగ పురాణము గ్రహించి అదేపేరుతో రాసారు. శుక మహర్షి శౌనకాది మునులకి చెప్పిన కథ. దీనికి పూర్వం బ్రహ్మ నారదునికి చెప్పగా దీన్ని శుకముని నారదుని నుండి గ్రహించారు.

ఇది రెండు భాగాలు పాదుర్భావ ఖండము, అవతార ఖండము ఒక్కొక్కటి తొమ్మిది ఆశ్వాసాలతో (పు:32-85) మూడు వేల రెండు వందల ఎనభై ఐదు గద్య పద్యాలతో ఈ పురాణాన్ని చంపూ పద్ధతిలో రాసారు.

---

1. కా.నా.భూ - వసుంధరాల. పే. 1958
2. పింజల సోమశేఖరరావు. శ్రీదేవాంగుల విలాసము. భూ. 1969

బ్రహ్మ సృష్టి చేసిన తరువాత తన సృష్టిలో స్త్రీ పురుషులకు మాన రక్షణకు లేక నగ్నం గా ఉండటం లోపంగా భావించి, సిగ్గు పడతారు. వస్త్ర లివ్వడం వల్ల కాక శివుని దర్శించి.

మానాభి మాన మొక్కటి/మానవతా ద్యోతకంబు మానదగునే

మాన రక్షణా లేమిని/ మానవుడిల మృగముతో సమానుండుగదా

అని అతడిని వేడగా ఫాలాక్షం నుండి అగ్ని పుట్టి అందులో నుండి పుట్టిన పురుషుడే దేవాలుడు. సర్వలోక వస్త్ర నిర్మాత జంబూ ద్వీపంలోని ఆమోద పట్టణం ప్రధానముగా ఎన్నుకొని విష్ణువు గూర్చి తపస్సు చేసి. తంతువులు సంపాదించి సర్వలోకాలకు వస్త్ర ధానం చేయటం పట్టాభిషేకం , చౌడేశ్వరి అక్షయ వస్త్ర నిర్మాణానికి కంకణ మివ్వటం సూర్యుని చెల్లెలు దేవదత్త, ఆది శేషుని కూతురు చంద్ర లేఖలతో వివాహం వారి వలన దివ్యాంగుడు, విమలాంగుడు, దవళాంగుడు, సుధర్మల్ని కనటం , దేవ రాక్షసులా యుద్ధంలో దేవతల పక్షం వహించగా రక్షాసులు దేవాలుని బంధించి వజ్ర దంష్ట్రుని చెల్లెలు అగ్ని దత్తునిచ్చి వివాహం చేయటం , ఆమె వల్ల శాల, హాలు, బల అనే కుమారులని కని, రాక్షసుల కు వస్త్ర నిర్మాతలని అందించుటతో ప్రాదూర్భావ ఖండం ముగుస్తుంది.

రెండవ భాగమైన అవతార ఖండంలో దేవాలుడు ఎత్తిన అవతారాలు పుట్టుకలు వివరించారు. పుష్ట దంతుడు (పు:317) వరరుచి (పు:120); చిత్ర యోగి (పు:432); శైవమత ప్రచారకుడు దైవశాలుడు (పు:480); వీర రుద్ర రాజుకి దేవదాసుగా పుట్టి శివాద్వైత ప్రచారం చేసిన విధం ఐదువందల అర్వై ఎనిమిది పుటల బృహద్గ్రంథంగా మహా పురాణం గా రాసారు. సృష్టి ప్రతిసృష్టి ఆదిగా గల పురాణ పంచ లక్షణాలు ఇందులో వర్ణించారు. దీనికి

నూట ఎనిమిది పద్యాల్లో అవతారిక రాసారు. నన్నయ్యకి నారాయణ భట్టు లాగా కడెం వేంకట సుబ్బారావు తనకి సహకరించారని సవినయంగా చెప్పుకున్నారు (పు:14). ఇందులోని కుల ధర్మం పాటించాలి.అన్య ధర్మం పాటించటం మృగ తృష్ణలో నీరు త్రాగినట్లేనని, కులవాదులు, నిష్కులు వాదులు లోకంలో బయలు దేరారు. ఏదైన గుణమే ప్రధానం అనటం తనకు కులంపై దురాభిమానం లేదు. తన పూర్వుల చరిత్ర ములాలని సంప్రదాయ బద్ధంగా వీరు చేసిన ప్రయత్నమిది.

"కులమేమి యెల్ల మా కవి/కులమును మెప్పింతు దీని గురించి కవితా

లలితా యశశ్చంద్రికలను/గలమునకు గూర్చుకొందు గలకాలమునన్" అంటూ నిండైన వ్యక్తిత్వంతో పలికారు. ఇష్టదేవతారాధన , గురుస్తుతి, సుకవి, షష్ట్యాంతాలు అశ్వా సాంత గద్య మొదలైన అన్ని నియమాలు పాటించారు. (1)

ఖడ్గ తిక్కన :

పింజల సోమశేఖర రావు రాసిన వీర రస ప్రధానమైన పద్య కావ్యాలలో "ఖడ్గ తిక్కనొకటి. ఇది నూట పది పద్యాల చిన్న కావ్యం. అయినగుణంలో పెద్దది. కవి తిక్కన, ఖడ్గ తిక్కన నెల్లూరి మనుమసిద్ధి ఆస్థాన మంత్రి, సైన్యాధిపతులు. వీరిద్దరు దాయాది పుత్రులు, సోదరులు. ఖడ్గ తిక్కన తండ్రి సిద్ధన మంత్రి, తల్లి ప్రోలమ్మ. కనిగిరి సీమ పాలకుడు కాటమరాజు పుల్లరి కట్టకుండా ఎగవేసి యుద్ధానికి కాలుదువ్వటం , వారికి జరిగిన యుద్ధంలో నెల్లూరు సేనలు తిరిగివచ్చిన తరువాత లోకులు సూటి పోటుమాటలతో రణ తిక్కన హృదయాన్ని వ్రయ్యలు చేస్తారు.

---

1. మిన్నగంటి సోమశేఖర రావు వాంగ్మయ చరిత్ర . పు. 1983

ఇంటికి వెడితే తండ్రి చావకుండా పారి వోయి వచ్చావని సిందించటం , స్నానానికి రమ్మని చానమ్మ పసుపు ముద్ద పెట్టగా, విరిగిన పాలు వోసిన అన్నం బెట్టి వ్రోలమ్మ తిక్కన హృదయాన్ని అవమాన భారానికి గురిచేసి యుద్ధోన్ముఖుడిని చేస్తారు. ఖడ్గ తిక్కన యుద్ధంలో పరాక్రమించి శత్రు సై న్యాన్ని ఓడించి ప్రాణాలు విడవటంతో ముగుస్తుంది.[1]

మాఘ మహా కవి :

సంస్కృత పంచ కావ్యాలలో ప్రసిద్ధి వహించిన బృహత్కావ్యం శిశుపాల వధ, దాని కర్త మాఘ మహా కవి. ఈతని జీవిత చరిత్రని తెలుగు వారికి అందించాలని సోమశేఖర రావు ఈ మాఘమహాకవి కావ్యం రాసారు. దైవ భాష నే మహావారాసికి ఈవల ఆవల ఒడ్డులు ఎరగిన వారు(పు:6.22) మాఘ కవి ఇతనిది భిన్నమాల దేశం ఆదేశ రాజు వర్మ లాఖ్యుని, మంత్రి ప్రభ దేవుని మనువడే మాఘుడు. ఇతని తండ్రి సర్వాశ్రయుడు వీరిది వైశ్య కులం . చిన్న నాడు జ్యోష్యులు చెప్పినట్లు మాఘుడు మహా ధాత అవుతాడు. ఇతని జీవితం లోకానికి అంతగ తెలియదు.

ప్రకృతి సిద్ధంగా మాఘునికి ధాత్రుత్వం వచ్చింది. మేఘాలు వర్షించినట్లు, నీడ నిచ్చే చెట్లు తాపం తీర్చడానికి పయరగాలి వీచినట్లు ఈయన ధానం చేసే వాడు (పు:23) కర్ణ, దధీచులు ఇతనికి సాటిరారు. బంగారానికి తావి అబ్బితే ఎంత మనోహరమో. ఈ కవికి గల ధాత్ర, తాత్వీక భావాలబ్బాయి. విబుధ జనము గా వ్యాలాప విభముచేత/వితరణము (పు:9.34) వల్ల లోకం సంతసించిందంటారు.

తండ్రి ఎంత చెప్పిన ధానం చేయుట మానడు. మాఘుని భార్య లక్ష్మి హృదయైక్యము, భావైక్యము కుదిరిన దంపతులు (పు:88-.329) కలిమిలో,

---

1 మొసొ.రా. ఇర్డలిచ్చిన. చి. 1987

లేమిలో భర్త దే లోకం , బిడ్డలు లేకున్న శిశుపాల వధ కావ్య కన్యక వారికి అజరామరమైన కీర్తి నార్జించి పెట్టింది. పైగా అతని ధాతృత్వం .

దీనిలో భోజరాజు మాఘుని చిన్ననాటి నెచ్చెలకాడని అతను స్వయంగా ఇంటికి వచ్చి శిశుపాల వధ కావ్యాన్ని పిని బహుమతులివ్వబోగా తిరస్కరించినట్లు భోజరాజాగమనము భాగంలో చిత్రించారు. మాఘుని ధాతృత్వాన్ని వ్యక్తిత్వాన్ని తాత్త్వికతని పెంచేవిధంగా మహా దాతగా మాఘకవి భాగంలో వర్ణించారు.

మాఘుని కవితా శక్తి ఉపమ, అర్థ గౌరవం , పదలాలిత్యంలో కాళిదాసు, భారవి, దండి ప్రసిద్ధులు వారి మూడు గుణాలు ఈయనలో చేరాయి (పు:48). అర్జునుడు శరాలు సంధిస్తే ఈయన పదాలు వేసిన సవ్యసాచి అని రచయిత సంబోధించటం (పు:48.). మూర్తులు వోయిన ఈ లోకంలో కీర్తులు నిలుపుతారని మహా మహుల గూర్చి నోమశేఖర రావు వర్ణించిన తీరు వారికి గల భావనాపఠిమకు పద్య రచనలో ఉత్తమ ప్రదర్శన మీ కావ్యం . వచనకవిత్వం వచ్చి ఆధునిక కాలంలో నీరస వంతమైన కావ్యాలొస్తున్నపుడు ఇటువంటి ధాన, వీర, కరుణ రస భూయిష్టమైన కావ్యాన్ని తెలుగు సాహిత్యానికి అందించటం తెలుగు వారి అదృష్టమని నాగభైరవగారు అన్నారు (XI) చక్కని శైలి సంభాషణా చాతుర్యం , సహజత్వంలో ఉజ్జ్వల రచనా సౌందర్యం తో దీన్ని రాసారని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ పేర్కొన్నారు. (VIII). తన చివరి కాలంలో మాఘుడు దుర్భర దారిద్ర్యంతో మ్రగ్గి చనిపోయాడు. పేదరిక తీవ్రతని చిత్రించిన విధం కవి కున్న లౌకిక దృష్టికి నిదర్శనం . మాఘుని నగరమైన శ్రీమాలానగరంలోని ప్రజలు అన్యోన్యంతో జీవిస్తారంటూ కులాలన్ని పట్టించుకోరు.

వరసలతో పిలుసుకుంటారని. అచట నన్నెకులాల వారన్నదమ్ము/లట్ల యొకరి కొకరు సాయమై చరింతు/రగ్గ జాతుల వారల . య్యధమ జాతి/నణగద్రొక్కుటయన్నది యచట లేదు (పు:2) అని వర్ణించిన తీరు వారి పట్టణంలో ఏమోగాని ఇక్కడి వేటపాలెం పరిసర ప్రాంతాల్లో దృశ్యమానమవుతుంది.[1]

రతీ మన్మథము :

దేశి కవితా మార్గంలో సాగిన ద్విపద కావ్యం రతీమన్మథము. సతి మరణించిన తరువాత జోగియై ఈశ్వరుడు తపస్సు చేయటం అసురుల నుండి సురులని రక్షించుటకు సైన్యాధికారి శివుని అంశలో జన్మిస్తానని చెప్పిన బ్రహ్మ వాక్కు అతని తపస్సు మా న్పటానికి ఇంద్రుని రెండవ ఆయుధమైన మన్మథుని ప్రయోగించారట. మన్మథుడు అనంగుడు అగుట, రతీ విరహం బ్రహ్మపై బాణాలు వేసి నిజసుత పై మరులు కొనినట్లు చేసిన నేరానికి అజుడిచ్చిన శాప ఫలితమిది. త్వరలో చేసిన కర్మ ఫలితం అనుభవించి వస్తాడు. (పు:41) అని వాసంతుడు చెబుతాడు. మరణయత్నం చేసిన రతిని ఓదార్చి శివుడు భర్త తిరిగి వచ్చే విధంగా వరమివ్వటంతో ముగుస్తుంది. శ్రీతో ప్రారంభించి, ఫల శ్రుతితో ముగిసింది. పాడటానికి అనుగుణంగా ఉంది. పండిత పామర జన హృద్యంగా పింజల సోమశేఖర రావు రాసారు.[2]

ఆనంద చేతన :

కేతవరపు వేంకట రామ కోటి శాస్త్రి రాసిన 'ఆనంద చేతన' కావ్యం భక్తిరసభరితమైనకావ్యం . దీనిలో శతాధిక పద్యాలున్నాయి. ఒక్కో పద్యం ఒక్కో కావ్యం వలె భాసించేది.

---

1. పింసోరా. మాభు మహాకవి. పే. 1988
2. పింసోరా. రతీ మన్మథము. పే. 1988

ఈ కావ్యంలో రామ కోటి శాస్త్రి కనిపించడు. ఆనంద చేతన శివాభావన, ఆత్మ భావన అనే మూడు భాగాలున్నాయి. దీనిలో ఒక విషయ విన్యాసముంది. 'నేను పునర్జన్మ కొరకు నన్ను సంసారంలో పడవేసావు మొహం పట్టింది. ఇది నాకు బంధం. ఈ బంధం నన్ను బాధించింది. శివా! నిన్ను చూపటయే లేదు? అటు ఇటు మధ్య స్రుక్కి పోతిని . నీ నుండి ఎంతో దూరమైతిని. చేతన మానసత ఏమో అనుకుంటిని మోస పోయితిని. అన్ని విధాల యత్నిస్తాను. ఈ జన్మకి నీవు వాకందెదవా?' అని ఆశానిరాశలతో భగవంతుని దర్శించి ప్ర యత్నించారు.

'ఆత్మపతీ వియోగ సుఖం భావిస్తాను. నీవు లేక నేను బ్రతకను. నేను లేక నీవు కృశింతువు. నీ చేర వచ్చితిని, నీవు విశ్వమ్మావల ఉన్నావు. నా జీవితం వ్యంధ్యమైంది. నాకు అహంకారం పట్టింది మన్నింపు. నీ దర్శనం లేక నేను విరాగినయితిని నిన్ను దర్శింప ఆత్మ చేతనమై ఆనంద బ్రహం అయింది. నన్ను నేను ఎరిగితిని స్వతంత్రుడనయితిని ప్రశాంతుడయితిని' (1-7)

ఈ కావ్యంలో ఎటువంటి కథ కనిపించదు. ఒక ధర్మోపదేశనం పద్య శరీరంలో కనిపిస్తుంది. అని జమ్ముల మడక మాధవ రామ శర్మ గారు చేతనానందం పరిచయ వాక్యాల్లో రాసారు. విస్సంది పాటించడం . లాలిత్యంతో పద్యాల్ని నడిపించటం ఈ కవి ప్రత్యేకత అని చెప్పారు. (1)

శ్రీకృష్ణ కర్ణామృతము :

శ్రీ కృష్ణకర్ణామృతము కావ్యాన్ని సంస్కృతంలో లీలాశుకుడు రాసాడు. ఇతడు ఆంధ్రుడని ప్రతీతి. తొలిసారి తెలుగులోకి వెలగపూడి వెంగనామాత్యుడు అనువదించారు. ఆయన ఈ ప్రాంతం వాడే. బాపట్ల

---

1 కేతవరపు రామకోటిశాస్త్రి. ఆనందచేతన. పు. 1969

హనుమంత రావు చిరుప్రాయంలోనే ఈ కావ్యం రాసారు. దీన్ని రాయటానికి కారణం పద్య రూపంలో కృష్ణ నామం కీర్తించాలనే కోరిక.

లీలాశుకుడు బ్రాహ్మణ వంశంలో జన్మించి సకల శాస్త్రాలు చదివిన పండిత కవి. కామాసక్తుడై చింతామణి వలలో చిక్కి చివరికి ఆమె వల్లనే సోమగిరి అనే గురువుని ఆశ్రయించి కృష్ణసాక్షాత్కారం పొందాడు. దీనికి సాక్ష్యంగా గ్రంథారంభంలో చింతామణీ, సోమగిరి, శ్రీకృష్ణులకి నమస్సులర్పించారు. ఈ విషయాలను విజ్ఞప్తిలో హనుమంత రావు వివరించారు.

శృంగార రసంతో కూడిన శ్రీకృష్ణభక్తి ప్రతి పాదిత మైంది శ్రీకృష్ణకర్ణామృత కావ్యం . ఇది మూడు ఆశ్వాసాల గ్రంథం. శ్రీకృష్ణుని సౌందర్యం , సౌకుమార్యం , హావభావవిలాసాలు మనోహరంగా వర్ణించారు. వీనిలో నెమలిపురి, మురళి లేని పద్యం చాలా అరుదు. గోపాలుడు ఆలంబనం గోపికలను ఆదర్శ ప్రేమమూర్తులుగా చిత్రించారు.

హనుమంతరావు దీన్ని గీతాల్లో అనువదించారు . దీన్ని మూడు బిందువులుగా విభజించారు. మొదటి బిందువులో పరతత్వం బాలకృష్ణుని రూపంలో గలదని నిరూపించుట, రెండవ బిందువు శ్రీకృష్ణుని లీలలు, మూడవ బిందువు బృంద సుందరీ పిటునకు వందనాలు అర్పించటం . లీలాశుకుడు తన కావ్యాన్ని గోపికా మోహనునిలో నెరపి జన్మ సాఫల్యం చేసుకున్నారంటారు కవి. ప్రాథమికంగా ఈ కవి భక్తుడవటం భక్తితో సహానుభూతి పొంది భక్తి రస భరితంగా ఈ గీతాలు రాసారు. వీరి మధుర భక్తికి ఉదాహరణం :

"పురిని సరిచేసి, చెదరిని కురులు దిద్ది/పిడిన చేలముబూసి, తవ్వెడలనీక

తిరుగు గొల్ల గుబ్బెత చేయి బిగువు ద్రోసి/మరుని సెజ్జ, బొసెడి కృష్ణ మది దలతు (పు:20) ①

---

1. ఛా.మం.రా. శ్రీకృష్ణకర్ణామృతము. గుం.దుర్ముఖి

పూజాపుష్పాలు :

'పూజాపుష్పాలు' అన్న పద్య కావ్యాన్ని బృందావనం రంగా చార్యులు రాసారు. దీనితో పాటు వీరు మురళి, బాలోబోధ గుహుడు మొదలైన పద్యకావ్యాలు రాసారు.

జిల్లేళ్ళమూడిలో వెలసిన 'అ మ్మ' వారికి అర్పించిన పూజాపుష్పాలు. దీని ముద్రాపకులు అగస్త్య రాజు వేంకట నారాయణ రావు చెప్పగా ఆమె ప్రశస్తిని పిని ఈ కావ్యం రాసారు.

మాతృశ్రీ అనసూయ దేవిని కొలుస్తూ ఆమెను శక్తి స్వరూపిణిగా చిత్రించారు. అ మ్మకు వివాహమయి బిడ్డలు పుట్టినప్పటికి భక్తుల పైనే ప్రేమ మెండు అంటారు. ఉదాహరణకు

సీ కోటి సూర్య ప్రభాపాటవమ్మేదా!జ
నమ్మ మనోనయనమ్ము దెరువ
అన వరతము మధు రాన్న దాన జలస్ర
వంతులు పంతాన బరుగులిడగ
ఏమిరా! యనెడి దివ్యేప్సిత సిద్ధిప్ర
దాయకవాణి ఆదరము లొలుక
తనివి తీరని నిరంత మనోజ్ఞ ప్రసం
గమ్ముల తీరు రాగమ్ము చెనుప (పు:8)

అనాయాస పద్యధారతో, లలిత పదయుక్తంగా సాగుతుంది వీరి శైలి. (1)

---

1. భృ. రం. చా. పూజాపుష్పాలు పు. 1961

మురళి :

బృందావనం రంగా చార్యులు ముద్రించిన మురళి రెండవ భాగమిది. ఇది ఇరవై ఖండికల సంపుటి. మూడు నాలుగు ఖండికలు తప్ప మిగిలిన వన్నీ దేశభక్తి పూరితమైనవి. వీరి మొదటి భాగం లభించలేదు అందులో గోపరాజు, త్యాగరాజు వంటి పరమ భక్తుల గాథలని మధురంగా కీర్తించారని పరిచయంలో ఈ జిల్లకే చెందిన కొల్లా సుబ్బారావు వివరించారు.

ఇందులో జన్మ భూమి, జాతీయ నాయకులైన గాంధీ, నెహ్రూ, బాబు రాజేంద్రప్రసాద్ మొదలైన వారిని, ఆంధ్ర రత్న, ప్రకాశం వంటి స్థానిక నాయకులను భక్తి పూర్వకంగా వర్ణించారు. శ్రీ ఆదిభట్ల , గురుదేవులో , రామకృష్ణ పరమ హంసని , ఉగాది, పౌష్యలక్ష్మి, బొజ్జ వేల్పులో వినాయక చవితి పండగలని వర్ణించారు.

జననీ జన్మ భూమిశ్చ , మాతృశ్రీ అనే రెండూ ఈ కావ్యానికి మొదటి చివరి ఖండికలు. దేశభక్తి పూరితమైనవి. మొదటిది సీస పద్యాల తో ను రెండోది కందాల్లో రాసారు. ఈ భూమిని పాలకులు ప్రజలని కన్న బిడ్డల వలె పాలించారు. వేద, పురాణ, కావ్యాలు ఇక్కడ పుట్టాయి. వీర పుత్రుని కన్న తల్లి, వీరులు ధర్మ వీరం ప్రదర్శించారు. ఎన్నో నదుల కలిగి సశ్యశ్యామలమైన సుందర స్వప్నం ఈ భూమి అని తొలి ఖండిక చిత్రించారు.

రెండో ఖండిక జనవరిరువదియారు : గణ తంత్ర దినోత్సవం స్వేచ్ఛతో, సార్వభౌమత్వంతో జరుపు కుంటున్నామంటే దీనివెనక ఎంతమంది నాయకుల త్యాగాలున్నయో వారినందరిని తలచు కొన్నారు. లాల్, బాల్, పాల్, గాంధీ ఆదిగాగల జాతీయనాయకులు, అంధ్ర కేసరి, దేశభక్త, విశ్వదాత, ఆంధ్ర రత్న వంటి ఆంధ్ర నాయకుల త్యాగాలను స్మరించారు. (1)

---

1. బృం, ఉ. చా. మురళి. పుటా. 1978

గుహుడు :

బృందావనం రంగాచార్యులుకి ఆధునిక కవుల్లో శాశ్వత కీర్తిని ఆర్జించి పెట్టిన కావ్యం గుహుడు. గుహుడు శ్రీరాముడు అరణ్యవాసానికి వెళ్లేటప్పుడు గంగా నదిని దాటించిన నావికుడు శ్రీరామ భక్తుడు. ఈ చిన్న ఇతివృత్తాన్ని గ్రహించి రెండు వందల అరవై అయిదు పద్యాల్లో లఘు కావ్యంగా తీర్చి దిద్దారు.

ఇందులో సందర్శనము, సమర్చనము, సంతరణము, సముప లాలనము అనే నాలుగు భాగాలున్నాయి. గుహుడు, రాముడు, లక్ష్మణుడు, సీత పాత్రలు. కాని రంగాచార్యుల భావనాబలం ,దార్శనీకత వల్ల పడవ, గంగానది, దాని పరిసరాలలో ఉన్న ప్రకృతి అంతా పాత్రలుగా బాసిస్తాయి. ఇది ఈ కవి నైపుణ్యాన్ని తెలిపేందుకు ఉదాహరణం . ఇది మిశ్రేతివృత్తం . ప్రఖ్యాత పాత్రలు, సన్ని వేశం అయినప్పటికి స్వకపోల కల్పన వల్ల విస్తృతం చేసి భక్తి రస భరితంగా తీర్చారు.

సందర్శనంలో కథ గుహుడు రాముని దర్శించి భక్తి భావంతో పాద పూజ చేయటం . అతను చేస్తున్న పాద పూజ వల్ల ప్రయాణానికి ఆలశ్యమవుతుందని లక్ష్మణుడు కోపగించటం వర్ణించారు. గంగా ప్రవాహాన్ని లక్ష్మణుడు హారాన్ని గుహానికి బహుకరించబోగా దాటించినందుకు దాన్ని అతను తిరస్కరిస్తారు. ఈ భాగం కావ్యానికి హృదయం వంటిది గుహుని ప్రత్యేకతని మూగ భక్తితత్వాన్ని తెలిపేది.[1]

ఉదయగిరి దుర్గ :

అగస్త్య రాజు సర్వేశ్వర రావు బహు గ్రంధ కర్త. వీరి చిన్ననాడు రాసిన కావ్యమే 'ఉదయగిరి దుర్గము' నేటి నెల్లూరు జిల్లాలో గల మండల కేంద్రం ఉదయగిరి. ఒకప్పుడు పల్లవ, రాష్ట్రకూట, చాళుక్యాది వంశీయుల పాలనలో

---

1. బృ.రం.చా. గుహుడు. పే. 1975.

చిన్న గ్రామం . గజపతుల కాలంలో విజయనగర సేన ఓరిమిని పరీక్షించిన గొప్ప దుర్గం . ఈ పేరుతో పదకొండు దుర్గాలున్నాయి. అందలి నగాగ్రమందలి కోట ప్రధానమైంది. అత్యవసర పరిస్థితుల్లో దాన్ని ఉపయోగించేవారు. ఈ కోటలో మూడు వందల అర్వై నాలుగు దేవాలయాఅలుండేవట. కోటలో గల రాజ సౌధం తప్ప మిగిలినవి సైనిక స్థావరాలు నేడు ఆవైభవం కనిపించదు అన్ని భగ్న కళా ఖండాలే. వీటిని చూసి స్థానికులు చెప్పిన కథలు, తన ఊహలు కలసి కావ్య రూపం దాల్చాయని మనవిలో అగస్త్య రాజు వారు చెప్పారు. ఉదయగిరి దుర్గం కి వోయినపుడు అక్కడ కనిపించిన అద్రిశిలపై కూర్చున్న దివ్య మూర్తి ని కలసి వెశేషాలు తెలుపమని గౌరవస్పూరంగా అడగటం అతను పై విషయాలు వివరించారు.(1)

శ్రీరామ సుధా తరంగిణి :

శ్రీ రామ సుధా తరంగిణి అగస్త్య రాజు సర్వేశ్వర రావు రాసిన శ్రీ రామ స్తుతి కావ్యం . జీవి బ్రహ్మైక్యాన్ని అభిలషిస్తూ భేదం లేని భక్తి కావ్యం . సిండుగా ఆధ్యాత్మిక భావం తో అలరారే కావ్యం .

ఈ కవి భార్యా వియోగం వొంది వైరాగ్యంతో ఆమె స్మృత్యర్థం రాసారు. దీనిలో కథతో పాటు పరతత్వ ప్రతి పాదనం కావించారు. అర్చన, అ ముఖము, అనుతాపము, సుధాస్నానము మొదలైన శీర్షికలతో విషయ విభాగం చేసారు. పాఠకులకు మోక్ష మార్గం చూపే చే తాత్వక విషయాలెన్నో ఉన్నాయి.

కర్మ జ్ఞాన విషయం స్పృశించిన భక్తి కే ప్రాధా న్యం ఇచ్చారు. నవ విధ భక్తి మార్గాల్లో ఒకటైన ఆత్మ నివేదనం ప్రధానంగా ఈ కావ్యం రాసారు.(2)

---

1. అగస్త్య రాజు, సర్వేశ్వర రావు. ఉదయగిరి దుర్గము. మే. 1965.

2. అ. స. రా. శ్రీరామ సుధా తరంగిణి. చెన్నై. 1986.

పురుషోత్తమ చరిత్ర :

వీరి ముద్రిత కావ్యాల్లో ప్రధానమైంది. పురుషోత్తమ చరిత్ర దీనిలో పది ఆశ్వాసాలు , పదిహేను ఉప శీర్షికలు 1225 పద్య గద్యాల తో కూడిన బృహత్తర చారిత్రక చంపూ కావ్యం . దీని కర్త, పురుషోత్తమరావు ఆదృష్ట మంటారు గొల్లపూడి ప్రకాశరావు గారు.

దీనిలోని ఇతి వృత్తం ప్రఖ్యాతం . చరిత్ర నెరిగిన ప్రసిద్ధ చక్రవర్తి ప్రపంచ విజేత అలెగ్జాండరు కాలానికి చెందిన కథ . చారిత్రక ఆధారాలు ఏ విధంగా ఉన్నా, ఏకారణాలచేత ఆయనా భారత దేశంపైకి దండెత్తినా, ప్రపంచాన్ని జయించాలన్న కోరిక, దానికి అతని గురువు అరిస్టాటిల్ ప్రోత్సాహం అని చెప్పవచ్చు మార్గ మధ్యంలో ఈ జిప్టు రాజును ఓడించి అతని కూతురు రుక్సానాను వివాహం చేసుకొని ఆ ప్రేమలో మునగగా, లక్ష్యాన్ని మరచిన శిష్యుడిని తిలక్ష్యం వైపు మళ్ళించుతాడు. ఆ కాలంలో జీలం నదికి ఇరువైపుల స్థానేశ్వరం రాజధానిగా పాటలీపుత్ర రాజ్యాన్ని పురుషోత్తముడు. తక్షశిల రాజధానిగా అంభి రాజ్యాలని పాలిస్తున్నారు. వీరిద్దరిలో అంభి అసూయపరుడు పక్కవారి ఉన్నతిని ఓర్చుకో లేడు. అలెగ్జాండరు తన కన్న బలవంతుడని గుర్తించి, దేశక్షేమాన్ని మరచి అంభి చెల్లెలు ప్రార్థన ఎంత వేడిన వినకుండా అలెగ్జాండరుని సామంతునిగా ఉండటానికి సిద్ధ పడతాడు.

ఈ కావ్య నాయకుడు ధీరోదాత్తుడు ఉదారగుణ సంపన్నుడు. ఇతని వీరత్వానికి దడిసి అంభి అలెగ్జాండరుతో చేతులు కలుపుతాడు.

రుక్సానా ఎంత వేడినా వినకుండా స్త్రీలోలత్వం నుండి బయట పడినట్లు, గురువు ఆజ్ఞ శిరోధార్యమని యుద్ధాలని కోరుకుంటారు. భర్తమీద ఉన్న ప్రేమతో ఆమె భటుని రూపంలో అలెగ్జాండరుని వెంటాడుతూ భారతదేశం

వస్తుంది. ముందుగా పాటలీపుత్ర రాజ్యంలోని గ్రామ సీమలు. పటిష్ఠ గ్రామీణ వ్యవస్థ, సంపదలు, మంచివ్యవసాయం రాజు పైన ప్రజలకున్న భక్తి నమ్మకాలు అలెగ్జాండరు పురుషోత్తముడని జయించలేడని ఎరిగి ముందుగా తన మాంగల్యం నిలుపు కోవటానికి ఆ సమయంలో రాఖీ పూర్ణిమ కు పురుషోత్తముడికి సోదరి లేదని తెలసి చెల్లెలు గా భావింది ఈ రాఖీని కట్టించుకోమని అడుగుతుంది. తను ఎవరైనది తెలియ నప్పటికి సోదర భావంతో పురుశొత్తముడు రాఖీ కట్టించుకొంటాడు. ఆ తరువాత ఆమె పతిభిక్ష కోరగా తన శత్రువైన అలెగ్జాండరు భార్య అని ఎరిగి ఉదారంతో సరేనంటాడు. ఇది కథకి చాల బలమైంది.

పురుషోత్తముడు ఏక పత్నివ్రతుడు ఇతనికి ఇద్దరు పుత్రులు , సమరుడు, అ మర సింహుడు. వీరి తల్లి సరళాదేవి , ప్రార్థన అన్న అంభితో గొడవపడి పురుషోత్తముని అండ చేరుతుంది. ఆ తరువాత సమరుడిని ప్రేమిస్తుంది. అ మరుడు అంభి సలహాపై రాత్రి జీలం నదిని దాటి దాడి చేసినపుడు అభిమ న్యుని వలె వోరాడి ఎందరినో శత్రువులను సంహరించి యుద్ధంలో చనివోతాడు. దీనికి ముందు పంచమాశ్వాసంలో పురుషోత్తముని శక్తిని అంచన వేయడానికి అలెగ్జాండరు స్వయంగా రాయభారానికి మారు వేషంలో వస్తాడు. ఇక్కడ పురుషోత్తముని ధర్మ దీక్ష, దైవభక్తి, ప్రజ్ఞ, ఉదారత్వం బయట పడుతాయి. వచ్చినవాడు తన శత్రువని తెలిసి హెచ్చరించి రాయభారిని సమరించటం ధర్మ కాదని వదలివేస్తాడు. ఈ సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితం

ఆతరువాత జరిగిన యుద్ధంలో అలెగ్జాండరు తనకి దొరికినా, సంహరించటానికి అవకాశం ఉన్నా సోదరిగా భావించి రుక్సానకిచ్చిన మాటకోసం ఎలాంటి అపకారం తలపెట్టడు. రుక్సానా కలుగజేసుకొని అలెగ్జాండరుకు

జరిగిన సంఘటనలని వివరించి, సైన్యాన్ని ఇంటిపై ప్రేమ అధికమైంది. యుద్ధం చేసే స్థితిలో లేరని పురుషోత్తముని వద్ద సెలవు తీసుకొని గ్రీకు దేశానికి వెళ్ళిపోతారు.

చివరిలో అంబి తన స్నేహాన్ని కోరి సంధికి ఒడంబడిన అలెగ్జాండరు సూచన మేరకు ఎన్నో ఆటంకాలు, కష్టాలు పెట్టినా హితుడిగానే భావించి గౌరవిస్తాడు. ఇది వ్యక్తిలోని ఉన్నత తత్వానికి పురుషోత్తమత్వానికి శిఖ రాయ మానం . సమరుని ప్రార్థన వివాహాల తో కావ్యం సుఖాంతమవుతుంది.

ఇందులో వీరరసం ప్రధానం , విజయదశమి రాఖి పండగల సందర్భంలో భక్తి; సమర , ప్రార్థనల కలయికలో ప్రణయంతో శృంగారం అలెగ్జాండరు అ మర సింహుడు, పురుషోత్తములతో చేసిన యుద్ధం బీభత్స, భయానకాలు ఉన్నాయి. రుక్సానా, అలెగ్జాండరు పాటలీపుత్ర రాజ్యాన్ని దర్శించి నపుడు ప్రకృతి వర్ణన చేసారు.

ఇందులోని ప్రార్థనా, రుక్సానా స్త్రీ పాత్రలు విశిష్టమైనవి రచయిత ఆ పాత్రల ప్రవృత్తులకి వారి ప్రియుల మీదా, వారివారి దేశం మీద ఉన్న భక్తి ప్రపత్తులకి, ఆత్మ గౌరవాలకి సిదర్శనాలు.

రుక్సానా ప్రేమలో పడి కర్తవ్యాన్ని మరచిన అలెగ్జాండరుకి హితబోధ చేస్తూ కాంతాలోలత్వం వల్ల నాశనమైన వారని హిందూ పురాణ గాధలు ఎరుక జేస్తాడు. మరి అరిస్టాటిల్ ఈ గాధలని చదివాడా వినాడ అని ప్రశ్నిస్తే అని అనుచిత్యంగా కనిపిస్తాయి. ఇంత కుమించి ఈ కావ్యం సుబోధంగా చక్కని శైలిలో అలరారింది. చివరికి ఇందులోని అన్నిపాత్రలు మంచి ప్రవర్తనలో మెలగటం ఒక విశేషం . దీనిచివర బందగర్భ, ముక్త పదగ్రస్త, అచ్చతెనుగు పద్యాలు రాసి కవి తనకున్న పాండిత్య పటిమని ప్రకటించారు.

వీరు ఈ కావ్యం ద్వారా కోరేది దేశ ప్రజల క్షేమం , అది శాంతి స్నేహాల తో కూడాలంటారు.

అన్నిటికి మూలకందమౌనట్టి శక్తి
తరచి చూసిన నొక్కటే ధరణిగలదు
మైత్రి సంగీభవించుటే మానవులకు
బెట్టనట్టి దుర్భేద్యమౌ పెద్ద కోట (పు:262)

ఎప్పటికైన భారత ఐక్యతని కూల్చేది మతం పేరిట జరిగే దుశ్చర్యలే దీన్ని ఒక కంట కనిపెట్టాలంటారు (88) ఈ కావ్యంలోనే.①

అమ్మ :

వృత్తి రీత్య వైద్యులు, సాహిత్యం ప్రవృత్తిగా గలవారు లోకంలో చాలా అరుదు. ఈ విధమైన కలయిక ఎక్కువగా కనిపించదు. పైగా పద్య కావ్యాలు రాయడం ఇంకా అబ్బురం . నారపరాజు శ్రీధర రావు పండిత వంశం లో జన్మించారు. స్వయం కృషితో సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషల్లో విశేష పాండిత్యం సంపాదించి తెలుగు సాహిత్యపు మాగాణిలో అ మ్మ నివేదన ఏటి కోళ్లు, చీరాల, మిత్ర భేదం , ఉషాకుమారి, చంద్ర శేఖర్ తారావళి, శ్రీవీరరాఘవ తారావళి అనే ముద్రిత కావ్యాలు, అ మ్మయతి కొండమీది ప్రసంగము, మధుర స్మృతులు, కవిత అనే కావ్యాల పంటలు పండించారు.

వీరి తాత రామ చంద్రయ్య కవి. రామలీలా సంగ్రహం అనే పద్య కావ్యం , సీతా రుక్మిణీ పరిణయ మనే దృష్టి కావ్యం రాసారు. వీరి పాండిత్యానికి రామచంద్ర నిఘంటు ఒక ఉదాహరణ ② శ్రీధరరావు తండ్రి, సీతారామయ్య చీరాల ము న్సిపల్ హైస్కూలులో తెలుగు పండితులు, వీరు వీర రాఘవ శతకం,

---

1. నారపరాజు, పురుషోత్తమ రాజు. పురుషోత్తమచరిత్ర. సం.1967.
2. గొ.ప్ర.రా. ప్ర.జా.సా.ప్ర.(సంపు:4). పు:69.

ఉత్తర భారతం , సంస్కృత స్తోత్రములు మొదలైన గ్రంధాలు రాసారు ఇవి నేడు అలభ్యాలు.

అ మ్మ కావ్యంలో అ మ్మ పరిచయము, అ మ్మ వాత్సల్యము,అ మ్మ విలాసము, అ మ్మ ప్రపత్తి, అ మ్మ మాయమ్మ అనే ఖండికలున్నాయి మొదటి రెండు, చివరిది గేయాత్మకం , మూడోది సీసం , ఛందస్సులో , నాల్గవది శార్దూల వృత్తంలో రాసారు. గుంటూరు జిల్లా వొన్నూరు సమీపంలో గల జిల్లేళ్లమూడి గ్రామంలో ప్రసిద్ధిచెందిన అనసూయ అ మ్మ వారిని దృష్టిలో పెట్టుకొని ఈ పద్య కావ్యాన్ని రాసారు.

ఇది భక్తి కావ్యమైన జెల్లెళ్ళమూడి పరిసర ప్రాంతాలని వీరు చిత్రించారు. ఉదాహరణకు బుగ్గరు మొలత్రాడు పాడిపంటలకు/ముంగిటవేల్పుల మురిపెంపు మొదవు/చిరకాల కీర్తి సేవధియైన/పరమాంధ్ర దేశంబు పరగుచునుండు. లోక రక్షణార్థం భువిలో వెలసిన ఆదిశక్తి భవాని గా అ మ్మ ని భావించారు(3).

ప్రేమలో నూఱ్ఱాతలూ పెదప్రేమలో బంధించి వేసెద

ప్రేమ సాగరమందు ముంచిన/కొండమైనను మా టివోవా (పు:27)

అంకితాంక పద్యంలో అర్కపుర సీమనవతరించిన అ మ్మకు ఈ కృతిని అంకితం చేసారు. (1)

వ్యాకృతి:

నారపరాజు వారు రాసిన వ్యాకృతి కావ్యం లోను అ మ్మ లీలనే వర్ణించారు. అయుర్వేదీసిలోని వ్యాకరణ సూత్రాలచే సమర్థించడానికి వీలైన పద ప్రయోగంలో అమ్మని స్తుతించటం ప్రత్యేకత.

---

1. నారపరాజు (శ్రీ భద్రరాచ్చ) అమ్మ. ఖా. 1967.

ఎచట పుచ్చుకోలు నెవ్వరాశింపరో
ఎచట సిచ్చుకోలె ఎపుడు జరుగు
నట్టిచోటు గలదయందువా? కలదద్ది
యాంధ్ర దేశమందు నమ్మ యొద్ద

ఏటికోళ్ళు:

శ్రీధర రావు విశ్వనాథ స్వామిని స్తుతిస్తూ రాసింది ఏటి కోళ్ళు. ఇది పద్య కావ్యం . ఇందులో ఆస్తిక వాదాన్ని స్థాపించటానికి ప్రయత్నించారు. భగవంతుడు ఉన్నాడా? లేడా? అనే ప్రశ్నలు ప్రతిమానవుని ఏదో ఒక సందర్భంలో వస్తూనే ఉంటాయి. ప్రకృతికే ప్రాధా న్యతనిచ్చిన చార్వాకులు పుట్టిన గడ్డ ఇది. ఈ రెండు వాదాల గొడవలెందుకని ఏటికోళ్ళు ఇస్తున్నారు. ఏటికోళ్ళంటే నమస్కారాలని దీని మనవిలో వివరించరు. దీన్ని ఆంధ్రులకే అంకితమిచ్చారు. ఎందుకయ్యా! అని ప్రశ్నిస్తే, ఆంధ్రులని సమస్త మానవ ప్రపంచానికి ప్రతీకగా గ్రహించాను, వారిలోని జీవం లేదా భగవంతుడి కే ఇది అంకితం అంటారు. దీనిలో మొత్తం రెండు వందల పద్యాలున్నాయి. మొదటి వందకి శత పత్రము, అన్న పేరుతో తేటగీతి చ్ఛందంలో, రెండవ వంద మాకదము అన్న శీర్షికలలో రాసారు. మానవత్వాన్ని ప్రభోధించే ఎన్నో నీతి పద్యాలున్నాయి.

ఆస్తి కుండె వండు? నాస్తికుండెవ్వడు? / ఇరువు రొక్క జాతి నరులు కారె/
అస్తినాస్తి పిడిచి అందఱ నొ ంటె / మనిషి సేవజేయ మనసు నిమ్ము (పు:32)

మతాల పేరుతో జరుగుతున్న అన్యాయాల్ని గూర్చి

మతముల పేరను నరులా

తతముగ రాకాసి పనులు దారొనరింత్రీ

మతములు లేకుండిన నరు

లతిసాదులు కారెయన్న నఘమే దేవా! (పు:46) దీనిలో కవిత్వానికి చెందిన అంశాలు కూడా ఉన్నాయి. (1)

మిత్రభేదము :

మిత్ర భేదం కావ్యాన్ని నారపరాజు శ్రీధర రావు రాసారు. ఇది 438 గద్య పద్యాలతో కూడిన ఏకాశ్వాస ప్రబంధం . మిత్ర భేదం అంటే మిత్రుల నడుమ విభేదాన్ని, విరోదాని కల్పించి. వారిని విడదీయటం అని అర్థం . ఒక అడవిలో పింగళకము అనే మృగరాజు వద్ద కరకటం , దమనకాలనే జంబుకాలు మంత్రులు. ఆ అడవి కి క్రొత్తగా వచ్చిన సంజీవమనే వృషభ మృగరాజుతో స్నేహంగా ఉంటుంది. వారి స్నేహాన్ని ఓర్చుకోలేక పింగళకునికి కోపం తెప్పించి సంజీవకుని చంపిస్తాయి, ఇది ప్రధాన కథ.

తెలుగు సాహిత్యంలో కేయూర బహు చరిత్రతో కథా కావ్యాల రచన ప్రారంభమైంది. ప్రత్యేకించి పంచతంత్రాన్ని ప్రాచీన తెలుగు కవులైన దూబగుంట నారాయణ కవి, బైచరాజు వేంకటనాధుడు, తోప్పయగారి భానుకవి అనే ముగ్గురు అనువాదం చేసారు. ఇవన్ని చంపూ కావ్యాలే. వీనితో పాటు గద్య కావ్యాల్లో పంచతంత్ర కథలు చోటు చేసుకున్నాయి. వీనిలో చిన్నయసూరి నీతి చంద్రిక ప్రసిద్ధి చెందింది. పాఠశాల పిల్లలకు నీతితో కూడిన క్రమశిక్షణ, భాషపై పట్టును వీని వలన కలగాలని రాసారు. ఈ నీతి చంద్రిక, నారాయణ కవి హితోపదేశం ఆధారంగా శ్రీధరరావు మిత్రభేదం కావ్యం రాసారు.

---

1. నా. శ్రీ. రా. ఏటి కొళ్ళు. చి. 1977.

ఇన్ని అనువాదాలున్న కవి ఈ కావ్యాన్ని రాయటానికి కారణం ముఖేముఖే సరస్వతి ఎవరి పద్ధతి వారిది. తన మనస్సు దేని మీద ప్రసరిస్తుందో దాన్ని వస్తువుగా గ్రహించి రాసే స్వేచ్ఛ కవికుంది. ఇందులో మొత్తం ప్రధాన కథతో పాటు పందొమ్మిది కథలున్నాయి. ప్రాణం వదలిన కోటి; తనకుమాలిన ధర్మం మొదలు చెడ్డబేరం అని తెలిపే చాకలివాని గాడిద; భేరి శబ్దం విని బెదిరిన నక్క, ఆషాడభూతి; దురాశ దు:ఖం చేటు, పోట్టేళ్ళ మీద్ధ్దూరి ప్రాణం విడిచిన నక్క ; ఉపాయంతో కార్య సాధనం చేసిన కాకిముత్యాల సరం ఉపాయశీల ఎండ్రి, కుందేళ్లు తెలియక చేరదీస్తే ముప్పు వస్తుందని చెప్పే చీరపేను నల్లికథ, దుర్జనుల వల్ల బాధ పడిన లొట్టి, నీచరాజుల వద్ద మంచి వారు చేరరు. సింహం - వడ్రంగి కథ , టిట్టిభ దంపతుల కథ; వినక చెడిన తాబేలు, చేపల కథ, సూచీముఖ కథ, నందిగుప్త సుదర్శన గుప్తుల కథ, మిధునము , ఇంద్ర పాలిక ధన గుప్తుల కథలు

ఈ కావ్యాన్ని వీరి తల్లి మహాలక్ష్మమ్మ గార్కి అంకితమిచ్చారు.

వీరికి గల స్వభావ చిత్రణకి కోతి వర్ణన గమనించ వచ్చు.

"ప్రాంత మహీరుహంబులను బ్రాకుచు, నూగుచు వ్రేలు కొమ్మలన్
గంతులు వేయుచున్, వితపికాండములన్ గుదిలించుచున్ నిజ
స్వాంత పరీత చాపల విశం కట వృత్తె విశృంఖ లంబుగా/ నంతట గోతులాడుకొనె, నందొక నేశ మతి ప్రబుద్ధమై (పు:9)

ఇందులో వీరు పద్య,గద్య రచనలకి సమ ప్రాధా న్యతనిచ్చారు. (1)

ఉషా కుమారి :

ఉషా కుమారి నారప రాజు శ్రీధరరావు రాసిన ముప్పై ఐదు పద్యాల లఘు కావ్యం . ఆంధ్ర సంస్కృతి సంస్థ వేటపాలెం వారు ముద్రించేప్పటిదాకా

---

(1) నా, శ్రీ. రా. మిత్ర క్షేత్రము. పే. 1978.

వెలుగు చూడలేదు. బాణాసురుని కూతురు ఉషాకుమారి ఆమెకు కలలో ఒక మోహనాకారుడు కనిపించి ముద్దుల వానతో, అరమరలు లేని చేతలతో కొగిట చేర్చుతాడు. ఆ స్వప్నప్రియుని మోహపు గాలంలో చిక్కుకొన్న మానసిక ప్రవృత్తిని, చేష్టా వికృతిని పరకాయ ప్రవేశం చేసి సహజసిద్ధంగా చిత్రించారు. ఉషా కుమారి విరహవేదనకి ఆ తియ్యని బాధని

ఏ విధమైన పాపముల నెన్న డిటుంగని నన్ను బట్టి నీ

వీ విధమైన వంతలకు నింతకులోకువ సేసినావు, నీ

లావును జెప్పగా వినగ లజ్జం ఘటించాను మానసంబులో

నో వర మోహనాంగ! వినవో వినరావో .... వేదనన్ (పు:6)

ఇది ప్రఖ్యాత ఇతివృత్తం , ఉష అనిరుద్దుల ప్రణయం శృంగార రస భూయిష్ఠం అయితే కావ్యంలో కవి నాయకుని పేరైన రాయలేదు. ఊహాసుందరుడు మాత్రమే.[1]

విధుత వీణ :

వృత్తి రీత్యా ఒంగోలు వచ్చి ఒంగోలు సి.యస్.ఆర్.శర్మ కాలేజీలో సంస్కృత ఉప్రన్యాసకులుగా స్థిరపడి ఇక్కడే 1964లో మరణించిన తల్లా వజ్ఝల కృతి వాస తీర్థులు విధుత వీణ కావ్యం రాసారు. దీన్ని తమ తల్లికి అంకితం చేసారు. వీరు సంస్కృత, ప్రాకృత, పాలీ, హిందీ, ఉర్దూ, వంగ భాషల్లో విశేష కృషి చేసారు. సాహితీ సమితి సభ్యులు. అలంకార శిల్ప, తత్వ శాస్త్రాల అభినివేశం కలవారు. వక్త, తత్వవేత్త, జ్ఞాన మార్గావలంబి.

---

1. నా, శ్రీ. శా. ఉషా కుమారి. పే. 1992.

దీనికి సింహావలోకనం రాసిన పుల్లెల శ్రీరామచంద్రుడు. వీరిపైన రవీంద్రుని, అతని ఛాయావాద, లేద రహస్య వాదాల ప్రభావం ప్రాచీనుల దృక్కోణం అలవడిందన్నారు. (1)

ఊర్మిళ :

రామాయణంలో, రఘువంశాది మహాకావ్యాల్లో ఏదో లేశమాత్రంగా ఉన్న అంశాన్ని గ్రహించి స్వకపోల కల్పనతో అనన్య సామాన్యమైన ఊర్మిళ అనే ప్రౌడ కావ్యాన్ని వావిలాల రామమూర్తి రాసారు. వీరిది పండిత వంశం . వీరి వంశీయులు తెలంగాణంలో వ్యాప్తి చెందారని గర్తపురికి ఎవరో ఒకరు వలస వోగా రుద్ర సముద్రంలో స్థిరపడ్డారని చెప్పుకున్నారు. రామయ్య, తులసీదేవి వీరి తల్లి దండ్రులు. వీరు సంస్కృత, ఆంధ్రాలలో గొప్ప పండితులు. వీరి కల్పనలు, సీసశార్దూలాది ఛందస్సుల్లో రాసిన పద్యపిద్య. ఎక్కడెక్కడో శబ్దాలు పండితులకే అందనివి తెచ్చి చేసిన వీరి కూర్పు సిదర్శనమని అభిప్రాయంలో విశ్వనాధ అంతటి వారు పలికిన తీరు రామమూర్తి గారి స్థాయిని తెలియ జేసాయి.

రామాయణంలో సీతాదేవి కున్న ప్రాధాన్యం , ఆమె సోదరీమణులకు లేదు. వీరిలో భర్తని వదలి పద్నాలుగు సంవత్సరాలు యోగనిద్రలో ఉన్న యోగిని ఊర్మిళ ధైర్యం , వినయం , సేవాసక్తి, పతిభక్తి సంపూర్ణంగా వివరించాలనే తలంపుతో రాసారు. వియోగం ఎంత దుర్భరమో ఆ ఉదాత్త ప్రతివ్రత జీవితాన్ని ఔచితీవంతంగా తీర్చారు.

ఆమెకు సాటి యామెయె, మహాక్షమ గొన్నది రూపమామెగా
నీ మహిమాదువుట్టు తరియించె ననుంగగు కోడలబ్బుటన్

---

1. తల్లావజ్ఝుల, కృత్తి వాస తీర్థులు. విద్యుల్లేఖ. పే. 1970.

మామనసుల్ హరియించినది నాయన! యా యమ లేచి లక్షణ

స్వామికి నీకు సీతవలె సౌఖ్యము, గూర్చిన జాలరా యనన్ (పు:55)

అంటు రాముని తల్లులు విరామెరుగక స్వామికి చేసి నట్లే మాకు సేవలు చేసింది. ఆమె ఓపిక ఎటువంటిదో అని రచయిత ఊర్మిళ మూర్తిమత్వాన్ని చిత్రించారు. దీనిలో 370 పద్యాలు రాసారు. ఇది స్థాపన, సమాధి, సాక్షాత్కారము, సింధురీము, సేవనము, సందేశము, సంగ్రామము, సామీప్యము, సైకతము, సౌభాగ్యము అనే ఉపశీర్షికలతో అలరారుతుంది.①

<u>వాసవదత్తా పరిణయము</u> :

సరసమైన వాసవదత్త, వత్సరాజుల ప్రణయ వృత్తాంతం వాసవదత్తాపరిణయము. సోమదేవభట్టు కథాసరిత్సాగరము , బాసుడు, హర్షుడు ఆదిగా గల గీర్వాణ కవుల కావ్యాల్లో గల కథ. తెలుగులో చాలా మంది అనువదించారు.

విక్రాలశ్రీదేవమ్మ కావ్యానికి వీటన్నిటితో పాటుగా కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావు గారి హిందూ దేశ కథా సంగ్రహం మొదటిభాగంలో ఒక్క పుటలో ముక్తసరిగా ఉన్న కథని గ్రహించి రాశానని మనవిలో చెప్పుకున్నారు. ఈ కావ్యం లో నాలుగు ఆశ్వాసాలు ఐదు వందల డెబ్భై ఎనిమిది గద్య పద్యాలు ఉన్నాయి. కథ ప్రఖ్యాతం శృంగారం , అంగి, వీరం , అద్భుతం అంగ రసాలు.

వారు ఆనందంగా కావురం చేయటం తో కావ్యం ముగుస్తుంది. దీనిలో కథ కథన శైలి వర్ణన రసనిర్వాహనం ముద్దు పళనిల సరసన చేర్చేవి. అడవులకు వెళుతూ తల్లుల దగ్గర సెలవు తీసుకున్నపుడు నీ మనసు యాస ఫలించు (పు:81) కోర్కితీరగ్రియను గొంచురమ్మ అని పంపటం ధ్వన్యాత్మకం , ఔచితీ నిర్వహణకి ఉదాహరణ.

---

1. వా. ఎలాల్ల రామమూర్తి. ఊర్మిళ. సం. 1971.

"సింహ మధ్యమ్ము శౌర్యంపు చేవ దెలుప/వీర శృమ్గార గాంభీర్య విభవుడగుచు

చారునవరత్న పీఠిపై గూరుచుండి అని ఉదయనుడి వీర శృంగార రూపం (పు:68)

చంద్ర/కాంత మణి వేది దు:ఖిత స్వాంతయగుచు/వ్రాలెపెన్ మూర్ఛలోమున్గి తేలుచున్న (పు:57). అంటూ శృంగార నాయిక మూర్తిని కనులముందు నిల్పారు. వారిద్దరి వివాహానంతరం వారి తొలి రాత్రి ప్రబంధనంతర యుగం నాటి శృంగార రస వర్ణన స్థాయిలో వర్ణించారు. ఉదాహరణకు..

శశి బింబమో వన జాతమాయిది యంచు/ననబోణి మోము చుంబన మొనర్చి

పవడమా యిది దొండపండా యటంచుసా/రహస్యముగా నధరమ్మునొక్కి

చెండులా దానిమ్మ పండులా య్యియంచు/కుల్కు గుబ్బల కొనగోరులుంచి

సైకతమ్ముల రథ చక్రమ్ములాయని/పిఱుదులనుత్కర్ష మెఱయ దడవి

మెఱుపుదీవియా లేక బంగరు శలాక/య యటంచును సకియ దేహమును జూచి

వొంగి యేదియుగాదు నా పూర్వపుణ్య/ఫలమిది యటంచు భోగి పణతి విభుడు (పు:119) [1]

---

1. తాతల, సుబ్బలక్ష్మి. వాసవదత్తా పరిణయము. పే.ది. 1971.

విష్ణు వాత్సల్యసుధావిప్రుషము :

శ్రీదేవమ్మ రాసిన శృంగార రస ప్రధానమైన కావ్యంరసిక శరణాగతి. ఇది శ్రీకాకుళ క్షేత్ర మాహాత్మ్యం ఆధార రాసింది. ఇది మచిలీపట్నానికి ఇరవై మైళ్ళ దూరంలోగల శ్రీకాకుళం . ఇదే ప్రధమాంధ్ర రాజధాని. ఇక్కడ వెలసిన ఆంధ్రవిష్ణువు, ఆంధ్ర నాయకుడు . ఈయననే శ్రీకృష్ణదేవరాయలు ఆముక్తమాల్యదలో వర్ణించారు. ఈ దేవాలయంలోని ఒక యువపూజారి సర్వ విద్యల నిధి అతి నీతి వర్తనుడు విద్యానిధి రోజు భక్తితో ఆ దేవదేవుని అర్చించేవారు. అయితే ఒక రోజు మరుని ఆరోబాణం అన్నట్లుండే చంద్రరేఖ అనే ముగ్ధ వేశ్యాంగన చూసి మోహిస్తాడు. ఆమె ఇంటికి వెళ్ళి ప్రణయంలో తేలి ఆడుతాడు. ఆ రాజ్యానికి చెందిన రాజులకి పంపె పూల మాలల్లో స్త్రీ తల కేశం వెళుతుంది. ఇదేమిటని అడగగా విప్రుడు భగవంతుడిదంటాడు. వాళ్ళ విగ్రహానికి ఉన్న వెంట్రుకలు పరీక్షకోసం తీయగా రక్తం కార్చి విద్యార్థి ని రక్షిస్తాడు. ఇదీ ప్రఖ్యాతం శృంగార రసం అంగి భక్తి అద్భుత రసాలు అంగాలు. వర్ణన కథా కథనతో కూడిన ఏకాశ్వాసకావ్యం . సంయోగ శృంగారం విపులంగా వర్ణించారు. కారణం నాయిక వేశ్యాంగన కావటమే. చివరిలో విప్రుడుతాను చేసిన పనికి పశ్చాత్తాపడతాడు.

పాపుడనేను నీవొ యఘభంజన మూర్తివి ఘోరదు:ఖ సం

తాపుడనేను దు:ఖ పరితాపవిదూరడవీవు గాన నీ

వే పరి రక్షసేయదగు విశ్రుత సంశ్రితరక్షణవ్రతా

నీపదపద్మముల్గనన్ సిల్వగ జాల దెలుంగు దేవరా(పు:53)

ఈమె భర్త విక్రాల శేషా చార్యులు గారు పుట్టిసింట మెట్టిసింట పండితవంశాలే. ఈమె రెండు కావ్యాలు ప్రాచీన కావ్య సంప్రదాయంలో రాసారు. పైగా బంధ

కవిత్వం రాయటం వీరి పాండిత్యానికి గీటురాయి. శ్రీవేంకటేశ్వర చిత్ర రత్నావళి అనే గర్భ చిత్రబంధ కవిత్వం . ప్రార్థనా లహరి , భక్తిరస భావాలు కావ్యం , ద్రైవలీల, వసుంధర వంటి నవలలు ఇంకా ఎన్నో అముద్రిత రచనలున్నాయి.

ఇన సందేశము :

ఇన సందేశము కావ్యాన్ని పూరిమిట్ల గ్రామస్థుడైన ఎడ్లపల్లి సామ్యూల్ కవి పుత్రుడు జోసఫ్ రాసారు. ఇది మూడు ఆశ్వాసాల పద్య కావ్యం . కాళిదాసు, మేఘసందేశం నుండి భారత భూమిలో సందేశ కావ్యాలు రాయటం వ్యాప్తి చెందింది. అయితే ఈ కవి సూర్యునితో సృష్టి కర్తకు సందేశం పంపటం ఇతివృత్తం . అది కవి ఉత్తమ పురుషలో ప్రకృతి గూర్చి జీవం గూర్చి వాని మధ్య సంబంధం గూర్చి ఎన్నో ప్రశ్నలు వేస్తాడు . జీవరాసికి మరణం తప్పించమని అశ్రుసందేశము పంపారు. రెండు మూడు ఆశ్వాసాల్లో వారి స్వగ్రామం పూరిమిట్ల , వీరి ముత్తాత వేంకటయ్య, ఎర్రన, శ్రీనాధ, దూర్జటాది ప్రాచీన కవులని, విశ్వనాధ, చెళ్లపిల్ల, గద్దల జోసఫ్ వంటి వారి గురువులని వీరి ముద్రిత కావ్యం మృత్యుంజయము (అలభ్యం) , చిక్కడు కావ్యాల ప్రస్తావన ఉంది. కట్టమంచి రామలింగా రెడ్డి, నెల్లూరు సీమ, హంపి, కొండవీడు మొదలైన ఆంధ్ర ప్రాంతాలని చూడమంటారు. చివరిలో షానామా రాసిన పిరదౌసి విషాద జీవితాన్ని చిత్రించి కావ్యాన్ని ముగించారు. ఇది సందేశ కావ్యమగుటవలన వర్ణనకి, తన అనుమానాలకి ప్రాధాన్యత ఇచ్చి ఇతివృత్త నిర్వహణని పట్టించు కోలేదు. ఇందులో రచన ప్రధానమై అన్వయ కాఠిన్యంతో కూడి ఉంది.[1]

మహా శీలవతి చుక్కి :

మహాశీలవతి చుక్కి కావ్యం నాల్గు ఆశ్వాసాల ప్రబంధం . దీనిని ఎడ్లపల్లి సామ్యూల్,ఎడ్లపల్లి జోసఫ్ లనే తండ్రి కొడుకులు కలసి రాసారు.

---

1. ఎడ్లపల్లి, జోసఫ్. ఇన సందేశము. పే. 1973.

కావ్యం ప్రత్యక్ష జ్ఞానంతో కవిత్వం నరుని జీవితానుభూతుల తో ఉద్భవిస్తుంది. కాబట్టి నాలుగు కాలాలు మన గలుగుతుంది. ప్రాచీన కాలం నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల కారణం వలన శృంగార ప్రబంధాలు వెలసాయి. కాని కాలం మారింది. పరదాస్య శృంఖలాలు పిడివోయాయి. రాజ్యాంగ పాలన వలన భారతీయ సమాజంలోని అట్టడుగు వారికి జీవితం కాస్తన్నో లభించింది . ఈ నేపథ్యంలో ద్రౌపతి, సీత, మాంచాల వంటి పౌరాణిక, చారిత్రక స్త్రీల గూర్చి,వారి ప్రాతివత్యానికి చెందని చుక్కి, చుక్కడు దంపతులను నాయికా నాయికలుగా చేసి ఈ కావ్యాన్ని రాసారు.

అస్పృశ్యులు చదువుకోవటం ప్రారంభించిన తరువాత వీరు సంప్రదాయ సాహిత్యంలో ప్రవేశించారు. కాబట్టే తమకు చెందిన వాతావరణాన్ని కావ్యలోకానికి అందించి నూతన వోకడలకు మార్గాలు వేసారు.

మతంగ జాత మాదిగ వంశానికి చెందిన మంగడు, సంగమాంబలకు దుగ్గ, దక్క, దున్న గుర్వడు, శిముడు,, జంగడు నరిగోడు, చిక్కడు అనే ఏడుగురు సంతానం చుక్కడు తప్ప మిగిలిన వారందరు రాజ్య రక్షణలో సైన్యం లో చేరి, మంగడితో సహా చనివోతారు. చుక్కడి భార్య చుక్కి, వీరిది రుద్రాక్ష పల్లె, ఆకాలంలో కరువు కరాళ నృత్యం చేయటం వల్ల పశువులకు మనుషులకు తినటానికి తిండి దొరకదు. కాపల కర్రసీడకే వణికేవారు, ఎప్పటినుండోగ్రామాలకి దూరంగా వెలివాడల్లో పూరిళ్ళలో జీవించే మాదిగలకి తిండి ఎక్కడ దొరుకుతుంది. చేయడానికి పనుల్లేక బాగా బ్రతికిన కుటుంబమైనప్పటికి తప్పని సరి పరిస్థితుల్లో అడుక్కొని జీవిస్తుంటారు. గోరు చుట్టుపై రోకటి వోటులాగా పిల్ల వాడు పాము కాటుకి మరణిస్తాడు.

గ్రామం వదలి వేరేప్రాంతం వోయి బ్రతకడానికి పయనమై దోమల గుండం చేరుతారు . ఆ రోజు రాత్రికి శివాలయంలో పడుకోగా గ్రామస్థులకి వీరు మాదిగలని తెలసి ఊరినుండి వెళ్ళ గొడతారు. ఆ రోజు తుఫాను వస్తుంది. అదివెలసి నడుస్తూ వోతుండగా గర్భవతి అయిన చుక్కికి నొప్పులు వస్తాయి. మంత్ర సాని కోసం ప్రక్కన ఉన్న పల్లెవాడకు చుక్కడు వోతాడు. ఈ లోపు ఆమెకు సుఖ ప్రసవం అవుతుంది. కాని కాళి భక్తులైన దొంగలు ఈమెను బలివ్వటానికి తీసుకువోతారు. వారిలో ఒకడు రాత్రి తనకు కాళిమాత కలలో చెప్పిందని ఆమె మైలపడింది పిల్లని బలివ్వండని నిర్ణయిస్తాడు. అయితే ఆ ప్రాంత రాజు వేటకు వచ్చి వారిని రక్షిస్తాడు, చుక్కికి ఆశ్రయం కలిపిస్తాడు.

పల్లెవాడకి వెళ్లినచుక్కన్ని దొంగని భ్రమించి గ్రామస్థులు బాగ కొట్టి వదలి వేస్తారు. వాడు చుక్కికోసం అంతా వెదుకుతూ చివరికి ఆమెను కలుసుకోవటంతో కథ ముగుస్తుంది.

ఈ కావ్యం ఈ కవుల ప్రతిభకి అద్దం పట్టేది. తీసుకున్న వస్తువునుండి దాని నిర్వహణ, సన్నివేశకల్పన, దయనీయ పాత్ర పోషణ వీరి నైపుణ్యానికి వన్నె పెట్టేవి. వీరు నమ్మిన సిద్ధాంతం అంబేద్కరుని ఆలోచనలు, ఏసుక్రీస్తు, గాంధీల జీవిత విధానం (పు:60-63).

భరత సామ్రాజ్యమొకనాడు భాసమాన/చరితదులదూచి యేలిన స్వాములైన/

పంచములు, నేడు నగ్రజు పంచనైన/సిలువ స్థల మింతయును లేదు నీతి లేదు (పు:37)

అనడంలో వీరికి మూలవాస సిద్ధాంతం , ఈ దేశానికి నిజమైన వారసులు కడ జాతులు, గిరిజనులేనని నమ్మారని తెలుస్తుంది. ఈ దేశంలో

సంపన్నులు పన్నీరులో జలకాలాడితే, మూడు పూటల తిండి లేక బ్రతికేవారు కోకొల్లలని అనటంతో వర్గ దృక్పథం కూడా రచయితలకుంది (పు:36). గ్రామాలకు చివరన పెట్టటం, కాపులనేమో దొర గోర్లు వీరిని అరితురి అని పిలవటాన్ని చుక్కి పాత్ర ద్వార నిలదీస్తారు. (పు:50).

దేశంలోని పంచముల స్థితి, అగ్రజుల చూపులో మార్పు వస్తుందా! అని

చ ; పశువుల వంటి పంచముల బాడొనరింపను దాస్య వృత్తిచే
నసువుల బిండి దీపితసమాహిత శక్తుల బుట్టుకుండగా
గుసగుసలాడు నగ్ర జుల కోప భయానక దృష్టి జాండపుం
దసుకు నశించు టెన్నడొ! గదా! భరతావని శాంతి జెందగాన్
(పు:36)

మాదిగ వాడల వాతావరణానికి, వారి ఆలోచనలకు, ఆచారవ్యవహారాలకు చక్కని చిత్రం ఈ కావ్యం . ఈ వెలవాడవారికే తెలిసిన పద ప్రయోగాలు, సామెతలు హాస్యం , ఇందులో చోటు చేసుకున్నాయి. ఉదాహరణకు గంజి, గటక, వారగోచి, బిళ్ళలు, వొన్నుగర్ర, చిందు కొమ్ము, పంబజోళ్లు, జమలిక, బైనీరు సుద్దులు, ఈలపాట మొదలైనవి. వెలవాడలలోని స్వభాలలో ముఖ్యలోపం వారిలో వారికి (మాల, మాదిగ) పడని తనాన్ని వీరు విమర్శించారు (పు:61).

దీనిలో దొంగలు కాళిని గొలుస్తూ కాళిదాసు, భీమకవి, రామలింగడులకు కవిత్వం అబ్బేలా చేసావని వారితో పలికిస్తారు. ఇది అనౌచిత్యమే.(1)

---

1. ఎడ్లపల్లి, సామ్యూల్, ఎడ్లపల్లి, జోసఫ్. మహాశిలువతిచుకోర్. న. 1776.

క్రీస్తు మహిమ :

క్రీస్తు మహిమ కావ్యాన్ని ఎడ్లపల్లి సామ్యూల్ కవి రాసారు. వీరిది పూరిమిట్ల గ్రామం. ఇది చంపూ ప్రబంధం . ఇందులో ఐదు ఆశ్వాసాలున్నాయి. ఇతివృత్తం మిశ్రమం . నాయకుడు క్రీస్తు. కరుణ రసం అంగి, అద్భుతం అంగ రసం - క్రీస్తు ఏసు మహిమని పరమ భక్తుడుగా కొని యాడారు. పూర్తిగా కథని బైబిల్ నుండి గ్రహించినప్పటికి కొంత ఊహావోహాల్ని జోడించి రాసారు.

కవి ఒక రోజు దివ్యకల కంటాడు. అందులో కవి ఇజ్రయేలు భూమికి వెళ్ళటం అక్కడి ప్రసిద్ధ షినాయి, గోషీమ పర్వతాలను పూర్వులైన ఆదాము,యోహాను, మోషే, అబ్రహాము, దావీదు, మాయే, యెషయ గాబ్రియేలు మొదలైన వారిని తలచుకుంటారు. ఆ కలలోనే సలోమాను రాజు కనిపించి క్రీస్తు మహిమంబును లోకము సంతసింపగా బూని రచించితేను అని సెలవివ్వ గా దీని రాసినట్లు చెప్పుకున్నారు (పు:10, 11). అక్కడి నుండి స్వర్గానికి వెళ్ళి యోహోవా దేవుని, స్వర్గన్ని అద్భుత రస భూయిష్టంగావర్ణించారు.

రెండవ అశ్వాసంలో గాబ్రియేలు యెహావా ఆజ్ఞతో పంపబడి, కంయయైన మేరికి వరమివ్వటం , అప్పటికే ప్రధానం చేయబడిన మేరి లోకపవాదాసికి దడవటం అలాగే యేసేబుకు గాబ్రియేలు ఇది దేవుని కార్యమని చెబుతుంది. జనాభా లెక్కలకోసం వారు బెత్లెహేముకు వస్తారు. అక్కడి పశువుల పాకలో ఏసుకి జన్మనిస్తుంది. గొల్లలు, జ్ఞానులు వచ్చి క్రీస్తుని దర్శించుకుంటారు. అప్పటి రాజు కుటిల నీతిలో జ్ఞానులను ఉపయోగించుకోవాలనుకుంటే దేవ దూత వారి దారి మళ్ళిస్తుంది. మూడు, నాలుగు ఆశ్వాసాలు యేసు ముప్పై సంవత్సరాల తరువాత జరిగిన కథ. అద్భుత

రసంతో ఆయన మహిమలు వర్ణించారు. ఆయన బోధనల్లో ముఖ్యమైన ధ న్యతలు ఏనిమిది అంశాలని, దేవుని రాజ్యంలో చేరాలను కునే వారు నీతి కొరకు కట్టుబడాలి, సాత్వికంగా జీవించాలని చెప్పిన వాటిని ఇరవై పద్యాల్లో రాసారు.

నాల్గు, ఐదు ఆశ్వాసాలు ఇస్రాయేలీ మతాధికారులకు వ్యతిరేకంగ బోధనలు చేస్తున్నాడని వారు కుట్రపన్ని ఏసు శిష్యుల్లో ఒకడైన యూదాకి డబ్బులు ఆశపెట్టగా, వాడు ఏసుని భటులకి పట్టిస్తాడు. ఫస్కా జంతుబలి పండగ ఆ రోజు రాజు నేరస్తులని వదులుతారు. కాని పుణ్యుడైన యేసుని వదల వద్దని శిలువ వేయమని పిలాతు వద్దకు పంపుతారు. అతను విచారించి ఇతనిలో ఏ తప్పు లేకపోవటం . జనం సిలువ వేయ మనటంతో సభకి అప్పగించుతాడు. ముళ్ళ కిరీటం బెట్టి, శిలువ మోపి, ప్రాణం పోకముందే కాళ్లు చేతులకు సీలలు గొట్టి సిలువకు వ్రేలాడ దీసారు. అయిన ఆ కరుణామయుడు వీరేమి చేయుచున్నారో, వీరికి తెలుయదు క్షమింపు మని యొహాను ప్రార్థించుతాడు.[1] తండ్రీ వీరు చేసిన పాపం క్షమించుము.

స్వామి వివేకానంద :

శనగపల్లి సుబారావు రుద్రవరం లో అన్నపూర్ణమ్మ , సత్యనారాయణ గార్లకు 1933 సంవత్సరంలో జన్మించారు. స్వాతంత్ర్యానంతరం ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులుగారు ఒంగోలు నియోజక వర్గంలో పోటీ చేసినపుడు. ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని స్థాపించి వారి విజయానికి వీరు అన్ని గ్రామాల్లో పర్యటించారు. గోదావరి వరదలపుడు బాధితుల సహాయార్థం కృషి చేసారు. ఈ విధంగా వీరు సామాజిక, రాజకీయ రంగాలలోనే గాక సాహిత్య రంగంలో కృషి చేసారు.

తొలినాళ్ళలో వీరి రచనలు ప్రజామత, ప్రజారథం , ప్రజాసేవ సాగృతి పత్రికల్లో ప్రచురించ బడ్డాయి. రాష్ట్రీయ స్వయం సేవక సంఘంలో వీరికి

---

1. యడ్లపల్లి, సామ్రాజ్యే. క్రీస్తుచరితము. పే. 1965.

అభిమానం . జాగృతి ఏర్పాటు చేసిన గేయ రచన పోటీల్లో 1971, 1972 లో వరుసగా బహుమతి సంపాదించారు. ఆర్.యస్.యస్ పై అభిమాన ఉన్నా ప్రజాప్రబోధం , సర్వోదయం , సమతా జం , సోషలిజం మొదలైన శీర్షికల గల కవితలను బట్టి సమసమాజ స్థాపనే వీరి లక్ష్యమని తెలుస్తుంది.(1)

బడిపంతులు :

బడిపంతులు పద్య కావ్యాన్ని మక్కెన రూబెన్ కవి రాసారు. దీనిలో మూడు ఆశ్వాసాలు సుమారు మూడు వందల పద్యాలున్నాయి. భాష సరళం , సరసం , సులభ గ్రాహ్యమై పాఠకులని ఆలోచింప చేసేదిగా ఉంది.

బడిపంతులు, వాస్తవిక చిత్రణలో హృదయానికి హత్తుకునేట్టు రాసారు. ప్రాచీన కాలం నుండి భారతదేశంలో, గురువు కీర్తింపబడ్డాడు. సంఘంలో పూజలందుకున్నాడు. ఈ కావ్యం రోసేనాటికి టీచర్లని బతకలేని బడిపంతులుగా ఏ ఉద్యోగం రాక అందులో చేరేవారిగా చిన్నచూపు ఉంది. అయిన వారు కాని వారు ఏం పంతులు!అని అగౌరవంగా పిలవటం ప్రారంభమైంది. ఓనమాలు రాని దౌర్జన్య వాది, అయ్యిన సర్పంచులకి తలవంచి బ్రతక వలసి వచ్చింది.ఇటు రాజకీయనాయకులు అటు అధికారులు అధ్యాపకులను చీమకన్న నీచంగా చూస్తున్నారు.

చవిటి హృదయా ల్లోని నిస్సారాని/ తీసి, సార విజ్ఞానాన్ని సౌరభం సింపే ఉపాధ్యాయుడిని(ప6) అతని మానసిక కష్టాల్ని గుర్తించ కుండ ఏదో గంట సేపు ఏదో ఒకటి వాగి, వందలకు వందలు స్వాహా చేస్తున్నా దోపిడి దారునిగా భావింటం ఈ దేశ దౌర్భాగ్యం(2)

---

1. శనగపల్లి సుబ్బారావు. జ్యోతి ఎకైకానంద. సం.1976.
2. గొ, ప్ర.రా.(ప్ర.జి.సా.ప్ర. సంచి:3. పు:43-44

తినటానికి తిండి, కట్టటనికి బట్ట, ఉండటానికి ఇల్లు, ఈ కనీస అవసరాలు కూడ తీరక ఆకలితో అలమటిస్తూ, పిల్లల మనస్సుని చుర గొనటం అంత చిన్న విషయం కాదు.

జొన్న వాడూరు గ్రామం నెల్లూరి సీమలోనిది. ఆ గ్రామ పాఠశాలలో కార్య దీక్ష, బోధనా పఠిమ, సచ్ఛీలత విద్యార్థుల బుద్ధి నెరగి వారిపై మాతృవాత్సల్యం చూపే దుర్గయ్య బడిపంతులు. వీని భార్య సుగుణ పేరుకు తగినట్లే సుగుణాల రాసి వారిది ఆదర్శ దాంపత్యం సీత, సావిత్రి వంటి వారు చిన్న బోయె పతిభక్తి పరురాలు. వారి కొచ్చే జీతం కుటుంబానికి చాలక పోవటం మధ్యలో వేరే ఊరికి బదిలి అవ్వటం . మార్గమధ్యమంలో తుఫాన్ లో చిక్కుకోవటం . నూతన గ్రామ సర్పంచి సుగుణని కామించుటం, దానికి ఆమె తిరస్కరిస్తుంది. దుర్గయ్యపై కక్షతో అయన టీచరు పట్టని రద్దు చేయిస్తాడు

ఆ సమయంలోనే వీరి బిడ్డ చనిపోతుంది. ఇన్ని కష్టాల్లో ఉద్యోగం పోతుంది. ధైర్యం చెదరిఉన్న భర్తకు మనలాగ ఎందరు ఉపాధ్యాయులు బాధ పడుతున్నారు ఈ దుర్మార్గాన్ని ఉపధ్యాయ ఫెడరేషన్ ద్వారా ఎదుర్కొండని ఉత్సాహ పరుస్తుంది. ఎందరో ఉపాధ్యాయుల సహాయంతో ఫెడరేషన్ తరుపున న్యాయవాది ద్వారా కోర్టులో కేసు పెడతారు. ఆ కోర్టు న్యాయమూర్తి దుర్గయ్య శిష్యుడు· గురువుగారిని వీరి శీలం తెలిసిన అతను నేరం లేదని తీర్పుచెబుతాడు. ఆ విధంగా భవిష్యత్తు విద్యార్థులకు మేలు చేసారు. ఇది కల్పిత ఇతివృత్తం . సమకాలీన సమస్యకి ప్రధాన్యత ఇచ్చి స్ఫూర్తివంతమైన కావ్యంగా తీర్చారు. ఉపాధ్యాయుల వ్యక్తిత్వాన్ని ఇనుమడింపచేసారు. ఉపధ్యాయుడంటే దుర్గయ్య లాగుండాలని కోరికని కలింగించారు.

దీనిలో వీలైనపుడు ఎన్నో వర్ణనలు చేసారు. ప్రథమాశ్వాసం ప్రారంభంలో పోతుగడ్డ నెల్లూరు సీమను, తుఫాను వర్ణనలో బీభత్సాన్ని, కూతురు చనిపోయినపుడు కరుణ రసాన్ని పండించారు. చివరిలో ప్రకాశం , పొట్టి శ్రీరాముల త్యాగాల్ని కొనియాడి. అలాంటి నాయకులను కనవేమిటి నీలో కామం తగ్గిందా ఆంధ్రమాతని నిలదీసారు. వీరిపై జాషువా కవి ప్రభావం ఉంది. అది శ్మశాన వాటిక ఖండిక ప్రభావంతో వీరు శ్మశాన వర్ణన చేసారు (పు:52-54)[1] బడిపంతులు పడే కష్టాలు, అధికారుల ప్రవర్తన తీరు, ఎంతి మనో భావాలు చిత్రించారు.

హిరణ్య హృదయం :

ప్రకాశం జిల్లాలో జన్మించి ప్రక్క ప్రాంతం పోయి స్థిరపడిన వారు రావినూతల శ్రీనాథరావు గారు హిరణ్య హృదయము వీరు రాసిన పద్య కావ్యం . ఇదిమిశ్ర ఇతివృత్తంతో కూడింది. పూర్వోత్తర హృదయాల పేరున రెండు భాగాలుగా విషయాన్ని విభజించారు. దీనిలో శ్రీమహావిష్ణువు ఆంధ్ర కవితాభిమాని. ఆయన వైకుంఠంలో కవి సమ్మేళనం ఏర్పాటు చేసి పూర్వ కవులందరిని ఆహ్వానిస్తారు. వారిని స్వాగతించడానికి జయుడిని నియమించగా రమా వద్దంటుంది. కారణం పూర్వం వారికి కలిగిన శాపం . దానికి ఆయన పూర్వ వృత్తంత భవిషత్తు దిద్దుబాటు కావని సర్ది అతడినే నియమించడం మొదటి భాగం .

రెండవ భాగంలో కవి సమ్మేళనానికి నన్నయ, తిక్కన, ఎర్రన, నాచన, సోమనాది కవులని ఆహ్వానించారు. వారిని పరిచయం చేయడానికి కోడలు అయిన వాణిని, లక్ష్మీ నియమించింది. ఆమె వారినందరిని పరిచయం చేస్తూ తెలుగు సాహిత్యంలో వారికున్న స్థానం స్థాయిలని వర్ణిస్తుంది. ఈ సమయంలో పోతన ద్వార భాగంలో వచ్చినిలబడగాకలకలమైంది. లక్ష్మీ స్వయంగా

1. మక్కెన, కూచేము. బడి పంతులు. సం. 1979.

వెళ్ళి అతడిని తీసుకొచ్చి సుఖాశీనుల గావించి సన్మానించటం రెండవ భాగం . ఇందులో ఈ కావ్య కర్త అద్వైతాన్ని, భాగవత తత్వాని ఆవిష్కరించారు. (1)

గంగావతరణ :

గంగావతరణము లేదా శివ తాండవం కొలకలూరి స్వరూపి రాసిన ద్విపదకావ్యం సరస్వతి పుత్ర పుట్టపర్తి నారాయణ చార్యులు అప్పటికే ఈ ప్రక్రియలో శివతాండవం రాసారు. సామాజిక స్పృహ ఉన్న రచయిత్రి ఈ విషయంలో కావ్య రాసావేమిటని అంటారని ముందుమాటలో నిజమైన ఆధ్యాత్మిక చింతన, సామాజిక స్పృహకు వ్యతిరేకం కాదంటారు (పు:12) ఇందు వంద ద్విపదాలు ఉన్నాయి.

ఇందులో దేవతల్లో శివుడు పేదవాడని ఆయన నివాస స్థలం స్మశానమని ఈ లోకంలో ఎవరికి లేని గుండె నిబ్బరం లేపే వాడుగా అర్ధనారీశ్వరునిగా , అమలిన ప్రేమజీవిగా చిత్రించారు. భార్య విషయంలో ఆత్మార్పణ చేసుకున్నవాడు. శ్రీహరి పాదాల చెంత పుట్టిన అస్పృశ్యత గంగను స్వీకరించిన ఆభ్యుదయ వాది (పు:13) నిరాడంబరంగా భుజం గాలని ఆభరణాలుగా, దున్నపోతును వాహనం గా గరళాన్ని గ్రహించి లోకాలు రక్షించినవాడు. కొడుకుకి అవయవమార్పిడి చేసిన వైద్య ప్రతిభాశాలి, బోళాశంకరుడు అంటూ స్వరూపరాణి శంకరుని మూర్తిని చిత్రించారు.

వ్యాఖ్యానం , కావ్యం , టీ కా తాత్పర్యం అనే మూడు పాయలు దీనిలో సాగాయి.(2)

---

1. రావినూతల శ్రీనాథకాచ్చు. హర రజ్జోహృదయము. కళ్యాణ దుర్గం. 1979.

2. కొ.స్వ.కా. గంగావతరణము. అనూచ్చాట్. 1979.

చంద్ర గ్రహణము :

'గలగ సామాజిక స్పృహన్ పలికినట్టి/పీడితులకు తాడితులకు ప్రీతి గూర్చు చంద్రగ్రహణ నవీన లసత్పురాణ' అని భరత వాక్యంలో రచయిత్రి తిలక, కొలకలూరి స్వరూపరాణి 'చంద్ర గ్రహణము' అనే పద్య పురాణం రాసారు.

గ్రహణం అనునిత్యం పీడించే దుష్టశక్తి. చంద్ర గ్రహణం చంద్రుడిని రాహువు బాధించుట పురాణ గాథ. దీనిలోని కథ మిశ్రమం. పురాణాలు ఆధునికథను కలిపి మేలిమి సమ న్వయంతో రాసిన కావ్యమిది. మానవుడు ఆలోచన జీవి నిరంతర న్వేషి మానవుని ఆలోచన పరిణామంలో భాగంగా ఉపగ్రహాల ప్రయోగం తెలిసిందే. భారత దేశంలో స్వదేశీ సాంకేతిక విజ్ఞానంతో తయారై చంద్ర మండలం పైకి పంపింది ఆర్యభట్టు . ఆర్యభట్టుకి చంద్రుడికి జరిగిన సంభాషణ కావ్య రూపం దాల్చింది. చంద్రుడు తన కథని ఆర్యభట్టుకు తెలుపుకోవటం . లక్ష్మితో పాటు పాలసముద్రం నుండి పుట్టిన విధం . చంద్ర బింబంకి రాహువుతో వివాహం , లక్ష్మీ సరస్వతుల సంవాదం, గంగా విలాపం , రక్షకాన్వేషణ ప్రకరణలో వినాయక దేవేంద్ర, బృహస్పతి, శివ ఆదిగా గల దేవుళ్లు; వసంత, జయంత ఆదిగాగల హితుల వర్ణన సమాజ గ్రహణ ప్రకరణం మొదలైన అంశాలు చోటు చేసుకున్నాయి.

సంప్రదాయ బద్ధంగా శ్రీతో ప్రారంభించి , వినాయక, సరస్వతీ , గురు, సుకవి స్తుతులు, దుర్జన తిరస్కారం వర్ణించారు. ఈమె సమాజంలోని అట్టడుగు వర్గం నుండి వచ్చిన కవయిత్రి. దళితురాలు కాబట్టి ఆంగ్లేయ ప్రభావంతో దేశంలో విస్తరించిన క్రీస్తు మతం జనాల్లో విస్తరించింది. దళిత వర్గ ప్రజలు ఆ మతం వైపు ఆకర్షితులయ్యారు. దాని ప్రభావం గూర్చి ప్రభుస్తుతి

చేసారు. ఇది ఈమె అస్తిత్వం నవ సమాజ నిర్మాణ ప్రణాళికలకు/ప్రాతిపదికయ్యేనే క్రీస్తు ప్రభుని బోధ (పు:7) అంటారు.

కథ ప్రారంభంలో ప్రాచీన భారతదేశంలో భాగాలైన ప్రాంతాలను పేదరికాన్ని రాచరికాన్ని స్తుతించారు. తెల్లటి పంది కొక్కులును తేరగ లోగొని కొట్టసాగె గా/దెల్ల వరాల బాగ్గెములు (పు:23) ఆంగ్లేయులని దేశ ప్రజల స్వతంత్రేచ్ఛ , ఆమెకుగల దేశ భక్తి తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ (పు:26)లో స్వయం సమృద్ధి శాస్త్ర సాంకేతిక విద్య అభివృద్ధిలో భాగంగా ఆర్యభట్టు ప్రయోగాన్ని వర్ణించారు (పు:29).

ఈమె కున్న వర్ణనా, భావశక్తికి సూర్యాస్తమయాన్ని ఆధునిక సమాజానికి అపాదిస్తూ కట్నం ఇవ్వకుంటె వధువుని వదలి వెళ్ళె పెళ్ళి కొడుకులాగ భావించారు.

"మనువున కట్నమెల్ల తన మామ యొకేపరి క్రక్కడంచుతా
శి నవల వైచియన్ విడచి లేజెలువన్ తరిలో చివాలునన్
జనువరుడో యనంగ మలు సంజ ముహూర్తములోన పద్మ కాం
తను నడియేటిలో వదలి తానరిగిన్ రవి పశ్చిమాశకున్" (పు:118)

ఇది ఈమె కున్న సామాజిక స్పృహకు గుర్తు. ఆర్యభట్టుకు చంద్రుడు వీడ్కోలు (236) చెబుతాడు, దివ్య సౌధాలలో, తివాసీలపై కదలాడీ వారిన కాకుండా చెట్టినీడకును సమ్రాట్టయి వంటిల్లు, భొజనశాల సర్వ , అదే అయిన వారిని, ఎమ్మిలి యాకుల యుమ్మును గూర్చెడి/మెతుకులకో సమాత తబలమున కుక్కలని నక్కలని త్రోలే ఆకలివీరు? లోకం లేకివారిగా భావించే వారిని అడిగానని చెప్పు.

ఎద్దు చాకిరితోడ గుర్తింపు లేని/యునికితో మానవాళికి య్యురు నిల్పు/యజ్ఞమున పాలి భాగస్తుడడగి తినని/చెప్పవయ్యా మరీ మరీ చిత్తమరల (పు:228) అంటారు ఎన్ని అణుపరిశోధనలు, ఆకాశ యానం చెయ్యి, దేశంలో కూడు, గూడు, గుడ్డ లేని సిరుపేదలుండిన మీకు యశంబె అని ప్రశ్నిస్తారు. ఇవి వీరి సామాజిక చైతన్యం. దీనిలో స్థానిక ప్రజల నోళ్లలో నానే పదాలు చాల ఉన్నాయి. భాగ్యమా బంగారమా (పు:67), దూనాబొడ్డ(పు:67), కాపురం గుట్టు రోగం రట్టు (77), కాలులేక కాదుకాలం కలసి రాక (82), వోసుకోలు, సంబడం (99) పేరు గొప్ప ఊరు దిబ్బ (100) తగుదునమ్మ (101), మిడిమేలంపు (199), సిక్కు (203), లెక (277), పైన పటారం లోన లొటారం (236) మొదలైన పదాలు స్థానిక దళితులు మాట్లాడుకునేవి. వినాయస్తుతిలోనే భావంకథని సూచ్యం చేసారు. స్పుత్నిక్‌లతో ఆకాశయానం చేస్తుంటే ఇంకా ఎలుక పైన తిరగటమేమిటయ్య అనటం వీరి శిల్పనైపుణ్యం.[1]

సౌమనస్యము :

సౌమనస్యము పద్యకావ్యాన్ని సూరం శ్రీనివాసులు రాసారు. సౌమనస్యం అంటే సౌమ్యభావం , రసజ్ఞత అని అర్థం . ఈ కావ్యంలో రసజ్ఞుడైన సుకుమార నాయకుడు ఉద్యాన వనంలోకి వెళ్ళి సుందరసుమాన్ని త్రుంచాలను కుంటాడు. కాని అతని హృదయం ఆసు మబాలని హత్య చేయటానికి ఒప్పుకోక, ఇంటికి తిరిగి వస్తాడు. ఆ రాత్రి సుమబాల సుకుమారుని స్వప్నంలో సాక్షాత్కరించి ప్రేమ సందేశం అందిస్తుంది. స్వార్థంతో కూడిన కామానికి, స్వార్థ రహితమైన ప్రేమ కూకల భేదం చెప్పుతుంది. తద్వారా మనస్సు మార్చుకోవటానికి పువ్వుని కోయటానికి వెళ్లినపుడు ఆ పిరిబాల నేల రాలి

---

1. కొ. స్వ. రా. చంద్రగ్రహణము సం. 1980

ప్రాణాలు కోల్పోయి ఉంటుంది. ఆ సుమ సుందరి ఆత్మ త్యాగం అతనిలో మానవత్వాన్ని మేల్కొలుపుతుంది. అది విశ్వప్రేమగా అతనిలో పరిణమిస్తుంది.

ఇది ఒక రకంగా పుష్పవిలాప కావ్యానికి వ్యతిరేకమైంది. (1)

గోదాదేవి :

భగవంతుని నాయకునిగా తనను నాయికగా భావించి భక్తుడు అనుసరించే భక్తి మార్గం మధురాద్వైత భక్తి భావనకి పట్టుగొమ్మ అని మధురాద్వైతము అనేది ముందు మాటలో జి.వి.సుబ్రహ్మణ్యం గారు వివరించారు.

గోదాదేవి వైష్ణ భక్తురాలు, ద్రావడ ప్రబంధాల ఆధారంగా శ్రీకృష్ణ దేవరాయల ఆముక్తమాల్యదనే కావ్యాన్ని రాసారు. దీవి రంగాచార్యులు గోదా దేవి కావ్యాన్ని మంజరీ ద్విపద గేయాల్లో రాసారు. దీనిలో నాయకుడు విష్ణువు, గొదాదేవి నాయిక, విష్ణు చిత్తుడు ఆమెని పెంచిన తండ్రి. ఈ కథ ప్రసిద్ధి చెందిందే. అయితే ఆముక్తమాల్యద కథకి ఇది కొంత భిన్నమైంది. గోదాదేవి భూదేవి, లక్ష్మీ దేవి అంశలో పుట్టిందని సంప్రదాయం . రాయలు భూదేవి ఆంశని భావించగా ఈ కావ్య రచయిత లక్ష్మీ అంశతో జన్మించిందని భావించారు. దీన్ని ఎనిమిది అధ్యాయాలుగా విభజించారు.

గ్రహించిన ఇతివృత్తం ప్రఖ్యాతమైంది. రచయిత తను చెప్పదలచిన విషయాన్ని ఆష్టాదశ వర్ణనలో కొట్టుకు పోక మధురభక్తిని సరసమైన శైలిలో చదివినంతనే అవగాహన కలిగే విధంగా రాసారు. ఇది భక్తిరస భరితమైన కావ్యం నాయిక భగవంతుడిపై మనస్సు నిలపడం వల్ల భగవత్ప్రతి ని వర్ణించారు. అంటే అంగముగా శృంగారాన్ని, విష్ణుచిత్తానికి విష్ణువు కలలో కనిపించటం అద్భుత రసాన్ని పోషించారు. (2)

1. సూరం, శ్రీవాసులు. సామాన్యము. పా. 1980.
2. దివి, రంగాచార్యులు. గోదాదేవి. సం. 1984.

గయ్యాళి :

ఈ సృష్టిలో అమృత సమానమైన వస్తువు స్త్రీ ఆమె చెల్లిగా, తల్లిగా, అక్కగా, ఎన్నో అవతారాలెత్తి పురుషునికి ఆనందం కలిగిస్తుంది. అలాంటి స్త్రీ లోకంలో విష ిందువు అనదగ్గది గయ్యాళి త ానం . దీన్నే ప్రధాన శీర్షికగా సుమారు ఐదువందల అర్ధవై ఏడు పద్యాలు రాసారు. ①

రసగుళికలు :

ఆకాశవాణి విజయవాడ కేంద్రంవారు కొన్ని సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న 'సమస్య పూరణ' కార్యక్రమంలో తను పాల్గొనిన వాటిని ఒక చోటికి చేరుస్తూ 'పార్థ సారధి రావు ముద్రించిన గ్రంథమిది. ఇదేవిధంగా వజ్రహారము పేర 1990 లో నే ఖండకావ్యాన్ని ప్రచురించారు. సమస్యాపూరణ, దత్తపది, నిషిద్ధాక్షరి అనే ప్రక్రియలకు చెందినవి ఇందులో ఉన్నాయి. కేవలం పాండిత్య ప్రకర్షకి, కసరత్తుల కోసం కాకునా రసవంతంగా, సామాజిక స్పృహతో పూరించటం ఇందులోని విశేషం.

వీటిలో ఎక్కువ భాగం పురాణాది ప్రాచీన కావ్యాల నుండి ఇతివృత్తం గ్రహించారు ఇందులో నాటి పురాణాలనుండి నేటి రాజకీయాల వరకు ఎన్నో విషయాలు చోటు చేసుకున్నాయి అని మనవి లో చెప్పుకున్నారు. సాధారణంగా సమస్య పూరణంలో సమయస్ఫూర్తి, చాలా అవసరం . ఇచ్చిన సమస్య నాల్గవ పాదం గా ఉంటుంది కాని వీరు ఈ విసియమాన్ని పాటిచకుండా రసానుగుణంగా సమస్యని మలచు కున్నారు.

ఉదాహరణకి :

---

1. సింగరసూరి, సీతారాములు. గయ్యాళి. చి. 1982.

సమస్య చదువుల నేర్పగుర్వులకి సంతసమయ్యేను శిష్యకోటికిన్
సదమల భక్తి విద్యలను ఛాత్రులు వేడిరి నాడు వారికిన్
చదువుల నేర్ప, గుర్వులకు సంతసమయ్యెను, శిష్యకోటికిన్
చదువు నేడు ఫేషనులు, సర్టిఫికేటులు వారి లక్ష్యముల్
చదువులు నేర్పుటిపుకడు సాహసకృత్యమునయ్య వార్లకున్

చూడాటానికిది సమస్య పూరణమునుపోనేటి సమకాలీన విద్య వ్యవస్థ దుస్థితి చిత్రితమైంది. ఇందులో మొత్తం నూట ముప్పైనాలుగు సమస్యా పూరణలు ఉన్నాయి. (1)

ఆణి ముత్తెము :

ఆణిముత్తెము అనే లఘు పద్య కావ్యాన్ని బొడుచర్ల రామచంద్ర రావు రాసారు. ఇతివృత్తం సామజికం , కల్పితం ఇది నాయికా ప్రాధా న్యం గల కావ్యం నాయిక పేరు నిర్మల నాయకుడు రమణ పేద కార్మికుడు. అదొక పల్లెటూరు, అందులో పేదకుటీరం . నిర్మల సౌశీల్యవతీ, జాబిలి మేను ఛాయలో అలరే అందగత్తె నిర్మల పేరుకే నిర్మలతని కూర్చుతుంది. పూవు కి తావి అబ్బినట్లు స్వధర్మపరాయణుడై కార్మికుడు. వారి ధ్రోపత్యఫలమైన ఇద్దరు బిడ్డలున్నారు. ఆమె భర్త సంపాదించిన దానితోనే కాపురం గుట్టుగా జరుగుతుంది. "శాంతమున కాలయము తోడి జనులకామె/భూమిదేవత, యాతల్లి మోముగనిన/చెల్లిగాంచిన గతి మనముల్లసిల్లు/స్త్రీ జనాదర్శమా యువతీలలామ" (పు:3) అంతటి గుణ వంతురాలు. ఆమె ముఖంచూస్తే చెల్లి ని చూసినట్లే మనస్సు ఆనందిస్తున్న వీరి మాట భవిష్య కథని తెలిపేది. అయితేఆ కుటుంబం పేదరికపు పాము దంష్ట్రానికి చిక్కి భర్త మృతి చెందుతాడు. నిర్మల కాలాన్ని ఎట్లో

1. చసుమర్తి, పార్థసారథి కావ్య రచనలు - చి. 1990 -

గడుపుతుంది. సంపాధించే ఒక్క ఆధారం పోయింది. బిడ్డల పోషించే దారి కనిపించదు. వారిని పట్టి బాధపడు తున్న దానిని చూసి ఇంటి ఎదుట ఉన్న పాపయ్య అనే వైశ్యుడు వారి బాధలకు సానుభూతి చూపిస్తున్నట్లు తనకున్న కామన్ని వెల్లడిస్తాడు. నీ బిడ్డల భారం మోస్తానంటాడు. ఆ రాత్రి ఆమె ఆలోచించి ఉదయాన్నే అతని వద్దకు వెళ్లి నాబిడ్డల కోసం ఈ శరీరం తీసుకో అంటుంది. ఆమెను చూసి నీవు నా చెల్లి వంటిదానవు. నీ బిడ్డల భారం నేను వహిస్తా, నామీద నమ్మకం లేకుంటే ఇప్పుడే ఆస్తి రాసిస్తా . కాశీకి వెళ్ళిపోతాను అంటాడు. ఆ మాటలు విన్న ఆమె మూర్ఛిల్లుతుంది. అతని పాదాలకు నమస్కారం చేయటంతో కథముగుస్తుంది. కథని నాల్గు భాగాలుగా విభజించి సరళమైన శైలో రాసారు.

వీరి పద్య రచనా శైలి రమనీయతకు ఉదాహరణం

నీతి యుండిన మానవజాతియండు/నీతి లేకున్న పశువులజాతియంద్రు

పశువులగ మానవులు గూడ మనలునాడు/సృష్టి చేసి బ్రహ్మమే సిగ్గు పడును

అనే ఈ సంప్రదాయ భావాలతో శీలవతీ అణిముత్యం అంటారు.(పు:10) ①

విధి విలాసము :

షేక్ అలీ కవి దీన్ని 1974లో రాసారు. దీనికి 1985లో పి.వి.యస్.పాత్రో చీపురుకట్ట శతకం ఆర్వీయస్ సుందరం సిద్ధాపుష్పం

1. బూదుచర్ల, కామచంద్ర కాళ్ళ. ఉత్తమ ముత్తేము. మా. 1990.

కావ్యాలతో పాటుగా కాట్రగడ్డ సాహితీ అవార్డు వచ్చింది. కాట్రగడ్డ లక్ష్మీ నరసింహా రావు గారు దీన్ని 1985లో ముద్రించారు.

కవి దొనకొండలో తెలుగు అధ్యాపకులుగా, ఉప న్యాసకులుగా పని చేసి వృత్తి విరమణ చేసారు.

సంస్కారం , శీలం సంపదలకన్న మిన్న అని విధిని ఎవ్వరు తప్పించు కోరని ఆశావాదాన్ని చెబుతాడు రచయిత

కలదు నాముడి పెండ్లి స్వర్గమ్మునందె/ నిర్ణయంబగు నరునకు నిశ్చయముగ/ నొకని ఇల్లాలు ధరణి మరొకని దౌట/ కల్ల యని యాస్తికులు మదినుల్లసిలిరి. ఎంత చదివిన లాభంలేదు, శీలమే ముఖ్యం , ధనం శీలవంతుని వద్ద నిలుస్తుంది. చెడ్డ ఆలోచనలు గలవాడు కష్టనష్టాల పాలు అవటం లోకంలో సహజం అంటూ శీలం అవశ్యకతని కట్న పిశాచిని విడనాడాలని యువతకు బోధించాడు రచయిత (పు:24). రాసిలో చిన్నదయినా వాసిలో దొడ్డకావ్యం విధివిలాసం జాతీయాలు, పలుకు బడులు, శైలిధార, ఆత్మీయత తనని దోసుకున్నవని నాగభైరవ ఆశీర్వదించారు.

ఈ కావ్యం చివర ఇతని జీవితం , ప్రవచన పద్యాలు ఐదు చేర్చారు. ఇతను 2-12-1935లో మస్తాన్ బీబీ, మహమ్మద్ ఖాసిం సాహెబ్లులకు కు పుట్టారు. వీరి తండ్రి ఉర్దూ తెలుగు భాషల్లో ఆధ్యాత్మిక గేయాలు రాసారు. రామాయణం 100 చరణాలలో గేయ రూపంలో రాసరు. వీరి గురుత్వం లో కావ్య రచన ఎరిగినారు. వీరి సాహితీ గురువు తెలుగులెంక తుమ్మల సీతారామమూర్తి గారు.

"న్యాయవలయు నాంధ్ర వాణికినవనవ/ క్రాంతి గూర్పదగినకవిత నీవు | నీ ప్రయత్నమునకు నిరతమల్లసాయ/పడునుగాక! సెల్పునీడునుగాక" అంటూ దీవించారు. వీరు అనేక గ్రంథాలకి పీఠికలు రాసారు.

గురు దక్షిణ, గురుని మాట, కోగంటి వారి సాహిత్య సేవ మొదలైనవి వీరి ముద్రిత గ్రంథాలు.

శారదా స్తుతి, గాంధి మాట, ఇస్లాం సూక్తి పినురబాబు, ఆకాశవాణి, దశమ గ్రహ తారావళి ఖండకావ్యం , భాగ్యనగరిమాట పసిడి మూట; ఇందిరా ప్రియ దర్శిని మొదలైనవి వీరి అముద్రిత రచనలు. వీరు అప్పికట్ల, చిలకలూరి పేటల్లో విద్యని ఆర్జించారు. నేడు చిలకలూరి పేటలో జీవిస్తున్నారు.

పండితుడు పామరుడు, బాలకుడు, బంటు అందరు త్రాగుతున్నారు. నేడు త్రాగటం రాజభోగమైంది అని త్రాగుడు గూర్చి అంటారు. భాగ్యనగరి మాట ప్రగతి బాట అన్న మకుటంతో ధీర ఆంధ్ర కేసరిని వర్ణించిన పద్యముంది. విద్యావశ్యకత గురించి నెలకొక్క సారి బడికి పంపితే ఏ విధంగా జ్ఞానం అబ్బుతుందని ప్రశ్నిస్తారు. మిగిలిన వీరి గ్రంథాలు లభించలేదు. వీరి రచనల్లో ఆంగ్లాది [illegible] భాషాపదాలు కనిపిస్తాయి.(1)

<u>శ్రీమదనంత వైభవము</u> :

జానకమ్మ పేట వాస్తవ్యులు అయిన వేదగిరి వేంకట నరసింహారాయ శర్మ ఈ శ్రీమదనంతవైభవము రాసారు. ఇది ఏకాశ్వాస కావ్యం . భవిష్యోత్తర పురాణ అంతర్గతం అయిన శ్రీమదనంత వ్రత కథని ఆధారం చేసుకొని ఈ

---

1. [illegible] ఎ. 1985.

పద్యకావ్యాన్ని రాసాను అని చెప్పుకున్నారు (పు:2). ఇది పద్య కావ్యం అని రచయిత చెప్పుకున్నప్పటికి అక్కడక్కడ చిన్న చిన్న గద్య పంక్తులు ఉన్నాయి.

దీనిని శ్రీకారంతో ఆరంభించారు. విఘ్నేశ్వర, వాణీ, దేవీస్తవాలు, ఇష్టదేవతారాధన, గురుస్తుతి, సుకవై భూషాణ ఆశ్వాసాంత గద్య మొదలైన సంప్రదాయ లక్షణాలు పాటించారు. ఇతి వృత్తం ప్రఖ్యాతం .

ఎన్నో కష్టాలకు ఓర్చి సోదరుల తోడి అరణ్యవాసం ముగించుకొని ఇంద్ర ప్రస్తానానికి వచ్చిన ధర్మ రాజు సూతముని దర్శించి శుభకరం అయిన వ్రతం సెలవియ్య మని వేడాగా సూతుడు శ్రీయనంత పద్మ నాభాఖ్యాపుణ్య వ్రతం చేస్తే అన్ని కష్టాలు పోతాయి అని చెబుతాడు. దానికి కౌండి న్యశీల వృత్తంతాన్ని సిదర్శనంగా చూపుతాడు. ఇందులో ఉచిత రీతిగ కథ వర్ణన చేసారు రచయిత. దీనిలో భక్తి అంగి , శాంత, అద్భుత, క్రోదాలు అంగ రసాలు. [1]

ధర్మ దీక్ష:

ఎన్, మార్కండేయులు వీర శివాజి జీవితాన్ని గ్రహించి భావి భారత పౌరులకు దేశభక్తిని బోధిస్తూ మాత్రా ఛందస్సులో రాసిన వీరరస పూరితమైన కథాకావ్యం . కొమఱ్ఱాజు లక్ష్మణరావు గారు రాసిన శివాజి జీవిత చరితం ఆధారంగా జేసుకొని ఈ కావ్యాన్ని రాసారు. వీరిది చీరాల ప్రాంతం శివాజి కన్నులు తెరిచేప్పటికే మొఘలు ఆదిగా గల తురుష్క రాజుల పాలనలో దేశముంది ఎటు చూసినా వారె·వారినందరిని ఎదిరించి హిందూ సామ్రాజ్య స్థాపన దీక్షపూని అందులో కృతకృత్యుడవటం ఇతివృత్తం, చారిత్రకం , ప్రఖ్యాతం· వీరరసం అంగి . ధర్మ దీక్ష అని శీర్షిక పెట్టటంలోను ఔచిత్యముంది. పదమూడు ఉప శీర్షికలుగా ఇతివృత్తాన్ని విభజించి తను చెప్పాల్సిన విషయాల్ని సూటిగా

1. వేదగిరి, వేంకట నరసింహ కాయ శర్మ. శ్రీమదనంత వ్రతైక్య వము. పే. 1988.

సులభశైలిలో చెప్పారు. కథా కథనంలో; శివాజి, జిజియా, సమర్థ రామదాసు వంటి పాత్రలను రూపొందించటంలో నైపుణ్యం కనిపిస్తుంది. దీని అంతర్లీనంగా దేశభక్తి ఉండటం స్పష్టం . దీనిలోని ఛందస్సు పండ్రెండు మాత్రలు ఒక పాదం చివరి పాదాల్లో పది మాత్రలున్నా గాన యోగ్యత గల గేయ ఫణితలో వర్ణించారు.

అతడు లౌకిక మూర్తిగ దోచు/అసమాన మేధావిగ దోచు/

ఆతడొనరించు కార్యము స/మ్మతముగ దోచు నీశ్వరునకును

ఆద్వితీయుడు బుద్ధిలోన/ ఆదర్శమూర్తి ధరణిలోన

ఈ మరాటమున శకపురుషు/డెలమినొక్కడు దయించెడినవి,అని

శివాజి మూర్తిని బొమ్మ కట్టించారు, షాజి, జిజియాలకు పుట్టిన దగ్గర నుండి ఎన్నో గెరిల్ల యుద్ధలు చేసి, రాజకీయ ఎత్తుగడలు వేసి రాజ్యాభిషక్తుడయ్యే వరకు గల సర్వాంశాలు వర్ణించారు. ఈ యన ధర్మదీక్ష, హిందూ ధర్మ పరి రక్షణ, గోబ్రాహ్మణ రక్ష అని భూతదయలో నిరూపించారు. శివాజి మత సహనాన్ని ఉదహరించారు. మరి ఆధునిక భారతంలో ఇటువంటి ఇతివృత్తాలు ముస్లిం, హిందువుల యుద్ధాలు వర్ణించటం అనౌచిత్యమనే చెప్పవచ్చు, లౌకిక భావాలకు బీటలు వారుతాయేమో! వీర రస పూరితం కావాల్సిందే. ఎప్పుడూ ఆలానే ఉండలేము గదా శాంతిని కాంక్షించాల్సిన బాధ్యత ఉంది కదా.[1]

శ్రీమద్రామాయణ కథా సుధా లహరి :

దేవుల పల్లి చెంచు సుబ్బయ్య రాసిన నిర్వచనాంధ్ర హృద్య పద్య కావ్యం శ్రీ మద్రామాయణ కథా సుధా లహరి. దీన్ని వాల్మీకి రామాయణాన్ని అనుసరించి రాసారు. వీరికి చిన్న నాటి నుండి రామ కథలో ఆసక్తి, దాన్ని కావ్యంగా రాయాలన్న కోరిక ఎక్కువ. దీనికి పూర్వమే వీరు శ్రీరామచంద్ర

1. యస్, మూర్తిండేయులు. భక్తి దీక్ష. తే. 1993.

సుప్రభాతం రాసి రికార్డు చేసి తెలుగు దేశం నాలుగు చెరగుల వ్యాపింప చేసారు.

ఇతివృత్తం ప్రఖ్యాతం ధీరోదాత్త నాయకుడు రాముడు. ధర్మ పీఠం ప్రధాన రసం శృంగార, అద్భుత, కరుణ రసాలు అంగాలు. అయోధ్యలో పుత్రకామేష్టి యాగం నుండి రామాదులు ఉద్భవించుట విద్యాభ్యాసం , వివాహం , పట్టాభిషేక ప్రయత్నం , కైక అడ్డు కోవటం , అరణ్యావాసం , సీత వియోగం , యుద్ధం , పట్టాభిషేకం అనే అంశాల చుట్టు కథ అల్లుకుంది. ఉత్తర రామాయణం రాయక పోవటం ఈ రచయిత వాల్మీకి రామాయణాన్ని అనుసరించారని చెప్పొచ్చు.

ఇది మొత్తం ఆరు కాండాలు, పండ్రెండు వందల ముప్పై పద్యాలతో అలరారుతుంది. శ్రీ తో ప్రారంభించి ఇష్టదేవత సుకవి స్తుతులు, స్వవంశం , కృ కర్త వంశం చిత్రించుట ఆశ్వాసాంత గద్య మొదలైన ప్రాచీన కావ్య లక్షణాలు. మూలానికి మెరుగు బెట్టిన వర్ణనలు ఉన్నాయి. ఉదాహరణకు

ము; పురకాంతల్ జలకంబులాడి మయిపై పూతల్ పటిరంబుగ

స్తురి బొట్టుల్ గుచ సీమనుండు పునుగున్ దోయం బులన్ జేరి బం

ధుర గంధంబులు వ్యాప్తి నొంద జలముల్ దోరంపు గుంభంబు లన్

గరితల్ గొంచును వత్తురా నడుము గుల్కన్ గుబ్బలల్లాడన్ (పు:5.)

సుందరకాండ పిపుల మైంది యుద్ధ కాండలో వానర విజృంభణ వీర రస పూరితం . దీనిలో వీరి రచన హృద్యంగా, భక్తి భరితంగా సాగింది.[1]

---

1. దేవులపల్లి, చెంచు సుబ్బయ్య. శ్రీమద్రామాయణ కల్పవృక్ష సుధాలహరి. ఉదాహరణ. 1992.

మహాత్మా! మళ్ళీరా!

ఈ మహాత్మా! మళ్ళీరా! పద్య ఖండ కావ్యాన్ని బీసీడి కృష్ణయ్య రాసారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ఒకటి చేసి, మనమంతా ఒకటి అని చాటి దేశం కోసం తన జీవితాన్ని తృణ ప్రాయంగా త్యాగం జేసిన గాంధీని నేడు దేశంలోని ప్రజలు మరచి పోతున్నారు అని ఇందులో ఈ కవి అన్నారు. చారిత్రక ఇతివృత్తం గ్రహించి, గాంధి తాత్వికతని, ఆలోచనలని లోకానికి చాటడానికి ఈ కావ్యం రాసారు.

మాహాత్ముడిని ఈ కవి మళ్ళీ ఎందుకు ఆహ్వానిస్తున్నాడు అంటే నల్ల దొరల పాలనలో పెరిగిన అవినీతి, అసమానతలు, బంధు ప్రీతి, రాజకీయ దురహంకారం , గూడు కట్టుకున్న ఛాందస భావాలు, గూండాయిజం , పెట్రేగి పోతున్న ఉగ్ర వాదం మొదలైన, ఈ దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలను రూపు మాపటానికి అని చెప్పవచ్చు.

దీనిలో మలుపు, మ్రోత, మార్మోత, మహోద్యం , మహాత్మా , మళ్ళీరా అనే ఆరు ఖండికలు ఉన్నాయి. భారత స్వతంత్రోద్యమంలో గాంధీ చేరటం ఉద్యమానికి మలుపు ఈ భాగంలో తలచు కున్నారు (పు:1). హరిజనోద్ధరణ, సమ సమాజ నిర్మాణం , అహింసా వాదం (పు:10). ఆయన ఆంగ్లేయుల దోపిడిని నిర్మాణాత్మకంగా ఎదుర్కోవటాన్ని చిత్రించారు. జాతీయోద్యమంలో ఆయన రాట్నం తో చేసిన్న మ్రోతకు రాష్ట్రంలో హనుమంతు, వీరయ్య, దుగ్గిరాల్, చెన్నప్ప రెడ్డి మొదలైన వారు చేసిన మార్మోతలని వివరించారు. క్విట్ ఇండియా, దేశవిభజన మొదలైన అంశాలు గాడ్సే దుస్సాహసానికి మహాత్ముడు బలి అవ్వటాన్ని, మహాత్మా లో చిత్రించారు.

ఒక్క బుద్ధుడు, క్రీస్తుండు, ఒక్క శంక/రుండు, వేరొక్క
గాంధీవరుండు మనుజ/

జాతి మానుష హీనత సల్పినట్టి/చేతలకు మలగి వెలుగు చిహ్నమైరి (పు:27) అంటూ మహాత్ముని ఔన్నత్యాన్ని చిత్రించారు. (1)

స్వర్గయానము :

స్వర్గ యానము పద్య కావ్యాన్ని దేవరపల్లి నాగయ్య రాసారు. ఇది మూడు అంకాల కల్పితేతివృత్తం గల కావ్యం . రచయిత యే నాయకుడు. అద్భుత రస భూయిష్ఠం

ఈ కవి ఒక నాటి కలలో ఆకాశానికి నిచ్చెన వేసి చాలా ఎత్తు ఎక్కి జారి ఒక మేఘంపై పడతాడు. ఒక దేవ భృత్యుడు ఈయనకు దర్శనమిచ్చి స్వర్గానికి తీసుకు పోతాడు. మార్గ మధ్యంలో ఆకాశ గంగలో స్నానమాడుతాడు. చంద్రాది గ్రహాలు, పింతలు చూసి స్వర్గం లో ప్రవేశిస్తాడు. అమృతాన్ని సేవిస్తాడు. స్వర్గ సౌందర్యాన్ని వీక్షిస్తూ గాంధీని, ఇందిరా గాంధీ ఆదిగా గల నాయకులకి దర్శిస్తాడు. వారికి దేశంలోని రాజకీయ దుస్థితిని "రాజకీయ రంభ వేశ్య అయింది, హత్య చేయకున్న ఆనరబులు గాదు" (పు:75)అంటూ వివరించారు.

సత్యాగ్రహాన్ని స్వార్థంకోసం ఉపయోగించటాన్ని (పు:76), రాజకీయాల్లో పెరిగిన కులం , డబ్బు పాత్రని నివేదించారు. ఖాకీల దురాగతాలు, నక్సలైట్ల గోల, వేర్పాటు వాదం , జాత్యహంకారం ఎక్కువైందంటారు(పు:86).

జాషువా కనిపించినపుడు 'రాముని రాజనీతి, బలరాముని తమ్ముని గీత బోధలన్/కామన వల్లెవేయు, మతగాములొనర్చిన దేది మైత్రి కిన్ అని ప్రశ్నిస్తూ సమకాలీన సమాజంలో అస్పృశ్యత దృష్ట్య కొంత మార్పు వచ్చిందంటారు.

---

1. బోగాది, కృష్ణమ్మ. మహా ఆత్మ! మళ్ళీ రా! పు.192.

వీరు మూర్తి చిత్రణలో నైపుణ్యం ప్రదర్శించారు.

సుందరమైన ముక్కు, కడు సుందరమైన విలోకనంబుతో

ముందఱ జుట్టులో మెరసి పోయెడి తెల్లని కేశ పంక్తితో

కుందనంపుం జరిన్ గల సిదుకూల సరీవృతమస్తకంబుతో/

నొందిర గాంధి కానబడె సిద్దరు భామలతో హసించుచున్ (పు:84)

వీరు ఈ కావ్యంలో మానవత్వాన్ని బోధించారు.దీనిలో సుమారు ఐదువందల యాభైకి పైగా పద్యాలున్నాయి. (1)

ధర్మ సామ్రాజ్యం :

సుగుణ సంపద లేక వచ్చునె ప్రశాంతి?

శాంతి కొరవడ్డ ఫిలుచునె సౌఖ్య గరిమ

ప్రజకు సుఖమిచ్చుటయె కదా! ప్రభుతకు విధి?

దాని నొడ గూర్చునది ఒక్క ధర్మ పథమె (పు:281)

అశాంతి జీవితాలు అశోకంలో జీవించాలంటే సంఘం శరణం గచ్ఛామి , అహింస, సహనం ఎంతో అవసరం అని చెప్పే ఈ ధర్మా సామ్రాజ్యం లేదా ధర్మా శోకము అన్న కావ్యాన్ని అల్లాడి దినమణి బౌద్ధ మత ఇతివృత్తం తో రాసారు. దీనిలో మొత్తం (1349) పదమూడు వందల నలభై తొమ్మిది పద్యాలున్నాయి.

అల్లాడి వంశం తెలుగు వారు కారు తమిళులు అక్కడి నుండి వచ్చి నెల్లూరు, కావలి ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వీరి బాల్య విద్యాభ్యాసం నెల్లూరు

1. దేవరపల్లి వాసుదేవ్. స్వర్ణయానము. సం. 1943.

ప్రాంతం లోనే గడిచింది. యుక్త వయస్సులో తెలుగు భాష నేర్చుకొని అందులో కవిత్వం చెప్పటం ప్రారంభించారు. అదీ ఛందోబద్ధ పద్య రచన వీర పద్యం చూస్తే నిజంగా తెలుగు వారు ఈర్ష్యపడ వలసిందే. అంతటి సరళశైలి వీరిది.

మానవ జీవిత మహాలక్ష్యం ఆశోకం . దు:ఖం లేక వోవటం దు:ఖ మంత బాధ మరొకటి లేదు అశోకమంత ఆనందం ఇంకోటి లేదు. అందుకే రచయిత దీనికి ధర్మాశోకమని పేరు పెట్టారు.

దీనిలోని ఇతివృత్తం చారిత్రకం . ప్రఖ్యాతం. క్రీ.పూ.200-300 మధ్య కాలంలోనిది. మౌర్య చక్రవర్తి అశోకునికి . చెందింది. నాయకుడు అతడే ధీరో దాత్తాది నాలుగు లక్షణాలు. నాయకుని అవస్థలే ఈ అవస్థలన్ని ఈ పాత్రలో కనిపిస్తాయి. యుద్ధ సమయంలో ఉద్ధత పరిపాలనలో ఉదాత్తత; వాసవదత్తతో కలిసినపుడు వారి ప్రణయంలో లాలిత్యం . యుద్ధానంతరం జీవిత వైరాగ్యం శాంతత కనిపిస్తాయి. అశోకుడు, వాసవదత్త, ఉప గుప్తుల జీవితాలలో ఆల్లిందీ కథ. పాటలీ పుత్రం , ఉజ్జయిని, కళింగ భూమి ప్రాంతాల్లో ఇతివృత్తం జరుగుతుంది. అధిక భాగం పాటలీ పుత్ర కథకు అధారం .

భావాన్ని ఎన్నో మెలికలు త్రిప్పుతు పద్యాన్ని తీగలుగా లాగగలడు కవి అంటూ డా.. రామచంద్ర చౌదరి ధర్మ తిలకంలో కేవలం ఎడో కథని అల్లడమేకాక దానికి ఒక తాత్విక దృష్టి ఉండాటం దాన్ని తేటగా పద్య రచన చేయటం . మడత పేచీలు, మెలికలు, మలుపులు లేకుండా గద్య రచన వలె తేటగా అర్థం అవుతుంది అంటూ వివర్శకులు దివంగత సంజీవదేవ్ గారన్నారు.

పదాలుకాని, భావాలు కాని, పరివృత్తని సహించని స్థితి, వారి రచన్నల్లో కనిపిస్తుంది. అది వర్ణనమైన, కథ కథనమైనా ఏదైనా మార్పుని

అంగీకరించని రచన వ్యర్థ పద ప్రయోగం , పాద పూరణ తాపత్రయం , ఏదో ఒక భావశకలాల్ని చెప్పటానికి పద్యాన్ని ప్రారంభించి ఆపై ఏం చేయాలో తెలియక పద్యం పూర్తయ్యినిపించటం , శైలి కుంటు పడటం వంటివి, దిన మణి గారి రచనల్లో కనిపించవు. కవిత్వాన్ని రాస్తూ, ఆ భావాన్ని వివరిస్తున్నట్లుగ , చిత్రకారుడి చిత్రాన్ని గీస్తున్నట్లు ఉండటం . పద్యం రాయటం ఇంత సులభమా అనిపించటం ఇతనిలోని ఉత్తమ శైలికి నిదర్శనాలు అని సూరం శ్రీనివాసులు గారు అన్నారు.

వ్యక్తి ప్రేమ తత్వం నుండి విశ్వ ప్రేమ తత్వానికి ఎదగాలన్న ఆదర్శం . సన్నివేశా కల్పనలో స్వాభావికత, ప్రకృతి కవులుగా భావించటం వాటిని పాత్రలుగా చిత్రించటం రసానికి అనుగుణంగా ప్రకృతి వర్ణన చేయటం . పద్య రచనలో నూతన ఒరవడిని తెలుగు వారికి అందించటం అశోకాన్ని అల్లుకున్న మల్లెతీగని (పు:3) చిత్రించటం భావి కథ సూచనం . ధ్వనితో కూడి ఉంది. అశోకం అశోకునికి, తీగ వాసవదత్తలకు చిహ్నంగా చెప్పవచ్చు. ఇక్కడే శిశిరాన్ని స న్యాసి కవిగా భావించటం ఉపగుప్తుని సూచనకే ఇది ఈ రచయితకున్న ఔచితీ నిర్వహణకు ఉదాహరణగా చెప్పవచ్చు. శాంత రస స్థాపనకే ప్రధానం . అహింసకు మిగిలిన వాని వలన శాంతి కలుగును కదా బుద్ధ దేవుని కథ తో వచ్చిన వాటిలో విశిష్టమైంది ఈ కావ్యం .

వీర రసానికి

తన కత్తి ఇడు తళత్తళలు విరోధులు/ప్రాణాలపై మిత్తి పాటు కాగ

సిగుడించు ఉచ్ఛ్వాస నిశ్వాసములు వీర/స్వర్గగాములకు వీవనలు కాగ | తాగుడియించురక్తపు జల్లు కాళింగ/జనయిత్రి కమృత సేవనము కాగ|తన చేతి మనుజ భోజనము కాళీమాత/కడుపార సిండి వెక్కసముగాగ

సిళ్లు తిరుగుచు దారులు చీల్చు కొనుచు/వొగలు లేపుచు అంతలో ఎగసి పడుచు/

కడలి మద్దించు మందరాగమ్ము నటుల/కలచె నారాజు సైన్య సంఘముల పెలుచ స (పు:115-510)

బుద్ధదేవుడు పుట్టిన భూమి నీది/లేదె కారుణ్య మొక లవలేశమైన

రాక్షసులు మనిరిపూర్వ కాలాన అనుచు/పింటి మెరుగము నేటికి నుంటి రనుచు (పు:128) ①

నారాయణ మహత్యము :

ప్రాస కోసం యతి కోసం వెదకి, గణాల గూర్చి ఆలోచించి రాస్తే పద్య కవిత్వం కాదు పాఠకుడు పద్య పఠనంలో కవి పాడే ప్రయాసని గమనించకుండా ఆనందించ గలిగిన నాడే కవి సత్కవిత్వం రాసినట్లు నమ్మేవారు మధ్దుపల్లి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి అందుకే...

పామరుడుల్లసిల్లవలె బాలుడు కేళిని దేలగావలెన్

గోకుపి మోహమందవలె గోపిందుడుం దలయూపగావలెనే

స్వామి యు బ్రీతి జెందవలె జక్కనిశైలిని బద్య మల్లుచో

---

1. అల్లా ది, దిన మణి. థర్డ్ సాహ్రా జ్యోము చి. 1997.

నేమిటికో మఱెవ్వరికి సింహొన గూర్పని పద్య జాలముల్" తన అభిప్రాయం గౌరవిస్తూ రచనలు చేసారు. వీరు 1)నారాయణ మహత్మ్యం 2) కుక్కల మెఱు 3) కవితా వినోదము 4) అమృత సందేశము 5) సుభాషితాలు 6) పెండ్లి రాయభారము మొదలైన పద్య కావ్యాలు రాసారు.

నారాయణ మాహత్యములో సత్యనారాయణ వ్రత సందర్భంలో చెప్పుకునే కథలు ఉన్నాయి. ఆడి తప్పిన కష్టాలు పొందిన వైశ్యుని కథ. స్వామి వారి ప్రసాదాన్ని తృణీకరించె పుత్రుల కోల్పోయిన రాజు కథ. మొదలైన కథలు నైమి శారణ్యలో సూతుడు చెప్పారు. దీనిలో నైమిశారణ్యం , కాశీపుర వర్ణనలు చమత్కార వంతమైనవి. ఇది భక్తి కరుణ రసాల సమ్మేళనం . కాశీపుర బ్రాహ్మణుని దారిద్ర్యాన్ని, సర్వస్వాన్ని కోల్పోయిన వైశ్యుడి జీవితాలు కరుణ రస పూరితాలు. లోకంలోని పిసినారులకు వైద్యుడు ప్రతీక, దేహి అన్నవారికి లేదంటే సంపదలు నశించి పోతాయని సందేశాని చ్చారు. "అన్యాయమని యెంచకప్పి చ్చి యొకరీతి/వడ్డికివడ్డి చే పట్టికొంత దోహ" భీతికినోహటిల్లక మించి/తలకొక్క బేరంబు సలిపి కొంత. ఈ విధంగా దొంగ వ్యాపారం చేసే దోపిడి దార్లను శిక్షించాలనటం . భక్తిని చిత్త శుద్ధితో ఉండాలి అలా ఉంటే ఈ మోసాలు జరగవు అని చెప్పే ఈ కావ్యం అభ్యుదయ భావమే అంటారు గొల్లపూడి ప్రకాశారావు.

కుక్కల మొఱు మానవుల సమానత్వం కోసం సమసమాజ సామ్య వాదులు కోరుకుంటే వీరు జంతు జాలం తోనందం జీవించాలని కోరుకుంటారు. ప్రభుత్వం కుక్కలను పట్టి చంపుతుంటే భూత దయ దృష్టితో మనసుని కరిగించే విధంగా కరుణ రసస్ఫోరంగా ముప్పై నాలుగు పద్యాల్లో రాసారు.

సర్వ సమంబుగా జరిగింపవలెనన్న / జాతీయ వాదులే చాయగల రొ?

సమదృష్టితో జూడ సాగింపవలెనన్న/సమదర్శినేతలేజాడగల రొ?

దీనోద్ధరణ దీక్ష బూనగా వలెనన్న/దీన పాలకులు నే దెననుగలరొ?

ప్రాణి హింసదనము మహాపాప మనియన్న/జీవకారుణ్యలే త్రోవగలరొ?

కుదురు కూలుచునున్న యీ యదను నందె/అందఱును . మమ్ము పిడనాడ న్యాయమగునె?

మమ్ము జంపుట ప్రాణి హింసనము గాదో/మాయెడ్ల సమ దృష్టి యేమాన య్యె?

అంటూ మానవులకి, సమానత్వం పేరుతో ఉపన్యాసాలిచ్చే నాయకులని నిలదీస్తున్నాయి.①

అ మృత సందేశము : :

శాస్త్రి గారికి గల సమకాలీనత సామాజిక స్పృహగల కావ్యమిది. ఇందు వర్షాలు పడక కరువు కాటకాలు విహారం చేస్తుంటే మేఘ, ఇంద్ర, సూర్య చంద్ర, అగ్ని వాయు, కుబేర, బ్రహ్మ, భూదేవి , సముద్ర ఆదిగా గల దేవతలని ఉపాలంభిస్తున్నారు. శ్రీ తో ప్రారంభించి శీర్షికలకు ఆయాదేవతలు పేర్ల నే ఉంచారు. అవసరమైన చోట వరింప కుండా, లేని చోట పడటాన్ని నిరసిస్తున్నారు.

పాలముఖ్ నిల్పున మాడి వోయేనని కాపుల్ మొట్టి వెట్టంగ జి

న్కాలయన్ బిట్టు బిగించుకొందొ? యిక వద్దో దేవుడా! యన్నతా/వులలో నిల్వెడు ధారతో వఱుదలా? వోసిమ్ము, సత్యమ్ముగా/

నలుపంబెంచని దెన్న డో తెలుపవయ్యా? యింక మమ్ముల్ దొరా!.②

---

1. గొ, ప్ర. రా. ప్ర.జి. సా. ప్ర.(సంపు.3) పు.49.
2. కుద్దిపల్లి, వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి. వంశోల. 1954

కవితావినోదము: వీరు అష్టావధాని కాకపోయినా సమయ సందర్భాన్ని బట్టి పద్యాలు చమత్కారం గా చెప్పేవారు. దీనిలో ప్రతిపద్యానికి పూర్వపర సందర్భాలు, వ్యాఖ్యానాలు చేర్చారు. తెలుగు పంతుల్లకు ఒకప్పుడు తక్కువ వేతనం ఉండేది. వీరికి ప్రభుత్వం ఏదో మేలు చేస్తానంటె అనుమానంతో

జలకణ మాన జేసి కొన సాగిన కోరిక మోర సాచి మి

క్కిలి కుతుకంబు తోడ దమకించి నభంబున సిల్చు వానకో

యిల వదనంబు నన్ జినుకులే పడునో? వడగండ్లె రాలునో !!

యెల మిలయింపుగా బిడుగులే పడి యొక్కట రూపు మాయునో ! (1)

2. కాఫీ హోటళ్లపై, బీడీ కట్టపై, క్షౌరశాలలపై భగవన్నామం వెలసింది. వేంకటేశ్వర హెయిర్ కటింగ్ సెలూన్ లాంటి సైన్ బోర్డులు వెలువటాన్ని దేవుళ్లు ఇలా బయటికి రాకూడదంటారు. (పెండ్లిళ్లల్లో చదవటానికి అనువుగా పెండ్లి రాయభారము జనార్ధన నాయుడు మరోగా రాసారు.) శాస్త్రి సంస్కృతం లో సత్యనారాయణ సుప్రభాతం రాసారు. వీరు పండిత కవులుగా లబ్ద ప్రతిష్ఠులు. పండితులైనపుడు విమర్శక దృష్టి పెరిగి కవిత్వం , భక్తినాశక్తి తగ్గిపోవచ్చు కాని వీరు చక్కని కవులనడానికి ఈ కావ్యాలు నిదర్శనాలు.

పితృణము :

ప్రితృణమనే పద్య కావ్యాన్ని కోన వేంకట సుబ్బరాయ శర్మ రాసారు. వీరి తండ్రి ఆంజనేయ ప్రసాదుకి ఎన్నో మంచి గుణాలుండేవని, వాటిని ఈ కావ్యంలో మననం చేసుకున్నారు. ప్రజల్లో పితృభక్తి పెరగాలని ఈ కావ్యం ద్వారా ఆశిస్తున్నారు.

---

1. గ్రా. ప్ర. కా. ప్రా. జి. సా. ప్ర. (సం: 3) పు: 55.

తండ్రి మాటకోసం , ఆయన్నైగల భక్తితో ఏ మాత్రం సంకోచించకుండ రాజ్యాన్ని త్యజించి అడవులు పట్టిన రాముడు ఆదర్శం అంటారు. వీరి తండ్రి గూర్చి

మారుతి యంశ చే జనన మందిన తండ్రివి ఆంజనేయ మీ

ధీరములైన కార్యముల ధీగరమన్ తగ జెప్పబూనగా

భారములయ్యె నా ప్రధిత భారసుదీర్ఘ మహోర్ణవోర్మికల్

నేరము లేమిటో యెరుగనేరును మీరను నాదు ధర్మముల్ (పు:16)

వీరు అగస్తేశ్వర మాహత్మ్యము, చెఱుకూరు చరిత్ర (గధ్య కావ్యం) రాసారు వీటిలో మొదటిది లభించలేదు. [1]

ఆనంద యోగిని :

ఆనంద యోగిని కల్పిత ఇతివృత్తం కల కావ్యం . శృంగార, అద్భుతాలు అంగాలు గా దేశభక్తి ప్రధానీకరిస్తూ రాసిన కావ్యమిది. దీనిలోని కథని ఇరవై ఒకటి భాగాలుగా విభజించారు. కథా గమనం , సిద్ధ దర్శనం , సాధన, దేశాటన, కామకౌముది, ప్రణయపూజ, అనుభూతి, ప్రేమదీక్ష, ప్రజ్ఞప్తి, వ్యామోహ మోహినీ, అ న్వేషణ విచారధార, దుర్మద విహారము, ఆవాహన, శ్మశాన తంత్రం , మారణహోమము, ఉపదేశం , విప్లవ ధర్శనము, యుగ సంధ్య ఆనంద యోగం , తప స్సిద్ధి అనేవి.

ఆంధ్రుడైన ఆనందుడు తన యౌవ్వన దశలో శ్రీపర్వత విహారానికి వెళతాడు. అక్కడ శ్రీగిరేశ్వర సిద్ధుడిని అనుకోకుండా దర్శించగా, ఆతనికి కుర్రవాన్పై దయకలిగి నాగమంత్రోపదేశం చేసి, దాన్ని ధ్యానించమని

---

1. కోన వెంకట సుబ్బరాయ శర్మ వివరాలు ఏ..

చేయవలసిన కార్యం భవిష్యత్తులో చాలాఉంది, అవసరమైనపుడు కనిపిస్తానని అంతర్ధాన మవుతాడు.

ఆనందుడు మంత్ర సిద్ధి పొంది తను సాధించిన శక్తులని ప్రజోపయోగ కార్యాలు చేస్తాడు. ఒక నాటి వెన్నెల రాత్రి కామిని పిశాచి తన తీవ్ర శక్తులచే ఆతడిని ఆవహించి సంగమిస్తుంది. దానివల్ల అతని శక్తులు అణగి పోతాయి . మనస్సుకలత చెంది దేశాటన చేస్తూ బెజవాడ కనక దుర్గా గుడికి చేరుకుంటారు. అక్కడ పుజారి రూపంలో పూర్వ సిద్ధుడు దర్శనమిచ్చే బొట్టు పెట్టగా పోయిన శక్తులు తిరిగి వస్తాయి. ఆనాటి రాత్రి అతన్ని కూడటానికి వచ్చిన కామిని దరిచేరలేకపోతుంది. ఆమె మోహంలో పడి చింతాక్రాంతుడైన ఆనందునికిదేవి స్వప్న దర్శన మిచ్చి మొత్తం మోహాన్ని తొలగిస్తుంది.

మరలా ప్రజల సేవకు అంకితమైన ఆ నందునికి నూతన రాజు దుర్మార్గ చేష్టలతో ప్రజల్ని బాధిస్తాడు . అతని అరాచకాలకి ప్రజలని పిచారించమని ఎంత బోధించిన వారు ఉలకరు. ఈ స్థితిలో శ్మశానంలో రాజుని సంహరించటానికి హోమం తలపెట్టగా సిద్ధుడు వారించి తళుడు తిని చచ్చువానికి కాలకూట విషం పెట్టి చంపాలనుకోవటం వెర్రికాదా (పు:98) అని ప్రబోధించి ప్రజల్ని చైతన్య వంతుల్ని చేయమంటాడు. గురువు ఆజ్ఞ మేరకు కృషిచేయగా ప్రజలు తిరుగుబాటు చేసి రాజుని చంపుతారు. సక్రమ పరిపాలన ఏర్పడుతుంది తన పూర్వ కామిని గూర్చి బృందావనం వెళ్ళి తపస్సుచేసి సిద్ధిపొందుతాడు. ఆమె పూర్వజన్మలో అతని భార్యని సిద్ధుడు చెబుతాడు.

ఈ కావ్యానికి హృదయం వంటివి ఉపదేశం , విప్లవదర్శనం , యాగ సంధ్య అన్న భాగాలు. కవి పరమోద్దేశం ఆనందయోగి కామినిల ప్రణయ వృత్తాంతం కాదు. ఈ భాగాల్లో చాల స్పష్టంగా వాచ్యంగానే తన లక్ష్యాన్ని

నిర్దేశించారు. నాలేఖని నటరాజు భ్రూవిభ్రాన్ననయనాగ్ని జాలా పరిణామముతో నర్తించును. ఆర్షధర్మ విరోధులని అణచి వేసే విప్లవం కావాలి, క్రూరతని, ద్వేషాన్ని రెచ్చగొట్టే దుష్టులని కూల్చే శక్తి కావాలి అంటారు (109).

ఇంకా క్రమం తప్పిన వర్గధోరణులపైనా, పక్షపాతమ్ముగల ప్రభుత్వం పైన కత్తి దూసిన వీర సంఘాల కెపుడూ స్వాగతం .ఇందులోని వీర సంఘాలు ఏమిటో?

ఉపదేశంలో గురువు శిష్యునితో మంత్ర తంత్రక్షుద్ర పూజలతో కాక పాలకుల పాపం పండిన రోజు ప్రజలె సింహాలైసంహరిస్తారు దాని కోసం కృషి చేయాలంటారు (97).

విప్లవ దర్శనంలో రచయిత భావతీవ్రత తను నమ్మిన ఆదర్శాలకి లక్ష్యంగా కనిపిస్తుంది. తన లక్ష్యదర్శనమే విప్లవ దర్శనం . మన దేశ రాజకీయ నాయకులు మహా శంబర మరీచులు (104). వీరు మహా నటులు, నవ్వుల పువ్వులలో చిత్తాలని చిత్తు చేస్తారు. మాటలగారడీలతో, నయ భయాలతో పని తీరుస్తారని ఘాటైన విమర్శలు చేసారు (104).

నేటి నాయకా మణులు సంప్రదాయం , సంస్కృతి, జాతి, నీతి లేని చచ్చు పుచ్చు వారు. నాటికి నాల్గు రూకలెటులో గడియించినంత, నీతులు వల్లించువారె. మాటలకి, మనస్సుకి సబంధం ఉండదు స్వార్థమే తప్ప ఇంకోటిలేదు.

ధర్మ ద్వేషులను గాంచి తపియించిన కోపించిన
నాగుండెలలో మండిన నాదాగ్నులధూమ ములిపి
పావన భారత సవిత్ర పాపట సింధూర రేఖ
చెరుప బూను కొన్న దుష్ట శిరముద్రొక్కు పాదము (పు:106)

సూక్తుల్లాంటి మాటలు కొన్ని కనిపిస్తాయి. వట్టిమాటలు ఎన్నైన చెప్ప వచ్చు గట్టిమాట పై నిలబడటం కష్టం . ఆనంద సమయంలో అందరూ ఆత్మీయులే , అవసరంలో ఆదుకొనెడి ఆప్తులు కొందరె జగాన (పు:106). అయితే ఈ కావ్యంలోని ప్రభువుల దుష్టత్వం సిరూపించక పోవటం . ఆ ప్రభువు ప్రజల్ని ఎలా కష్టపెట్టారు? ఆనందుడు ఏ ప్రజలకు ఏ విధమైన మేలు చేస్తానేవి? ఇక్కడి ప్రశ్నలు. ఏ రాజకీయ నాయకులు చెడుగా ఉన్నారు? దేశంలోని అన్ని పార్టీల వారా వీరు పరోక్షంగా అన్నా , వ్యక్తిగతంగా అన్నా ఉద్దేశం స్పష్టపరచితే ఇంకా బాగుంటుంది.[1]

శ్రీమార్కండేయ జననము :

శ్రీమార్కండేయ జననము అనే మూడాశ్వాసాల ఛంపూ కావ్యాన్ని బండారు వేంకట సుబ్బయ్య రాసారు. చీరాల సమీపంలోని దేవాంగపురి వీరి స్వస్థలం . ఆశ్వాసాంత గద్యను బట్టి ముత్యాలంబ, కోటి నాగయ్యలు తల్లిదండ్రులు. ఇందలి కథ ప్రసిద్ధం మృకండ, మరుద్వతీ పుత్రుడు. మార్కండేయుడు ఇతను శివ వర ప్రసాదం . శ్రీతో ప్రారంభించి సంప్రదాయ బద్ధంగా తీర్చారు. సూత మహర్షి శౌనకాది మునులకు శివుని గొప్పతనం , మార్కండేయుని భక్తి తత్వాన్ని చెప్పమని అడగగా చెప్పింది.[2]

పుష్పాంజలి :

పుష్పాంజలి కావ్యం పద్నాలుగు ఖండికల సంపుటి. దీన్ని గుంటూరు హిందూ పాఠశాలలో ఆంధ్రోపాధ్యాయులుగా పనిచేసిన పోతరాజు పురుషోత్తమ రావు రాసారు. తనకు ఉద్యోగం ఇచ్చి ఆదరించిన పాలక మండలికి కృతజ్ఞతలతో వారిపై కొన్ని ఖండికలు రాసారు. అన్నం పెట్టిన వారిని తలచుకోవటం లోక సహజం గదా. ఇంకా విద్యార్థులు, ఉపాధ్యాయులు,

---

1. ప్రసాదకాయ కులపతి. ఆనంద యోగికి. సం.

2. బండారు వెంకట సుబ్బయ్య శ్రీ మార్కండేయ జననము చూ.

ఉపాధ్యాయ సంఘం మొదలైన వారికి చెందిన ఖండికలు, ఇందులో చోటు చేసుకున్నాయి. తన మిత్రులు ఆంజనేయులు చనిపోగా వారి స్మృత్యర్థం అశ్రుధార ఖండిక రాసారు. (1)

చిత్ర ప్రకృతి :

చిత్ర ప్రకృతి కావ్యం పెద్దిభట్ల రామచంద్ర రావు రాసారు. దీనిని ఒంగోలు సాహితీ సమితి ముద్రించింది. వీరు 1919 నుండి సాహితీ సమితి ప్రాథమిక సభ్యులు. వీరు స్వాతంత్ర్య సమర యోధులు. వీరి గ్రామం వల్లూరు. 1922లో ఉపాధ్యాయ వృత్తిని, 1926లో న్యాయవాద వృత్తిని చేపట్టారు. 1942-44 మధ్య జైలులో ఉన్నారు.

చిత్ర ప్రకృతి అంటే చింత్రించిన ప్రకృతా? చిత్రించబడిన ప్రకృతా? అంటే! చిత్రించబడింది. దీనిలో ఐదు వందల ఇరవై గీత పద్యాలున్నాయి. వీనిలో చాలా చోట్ల పాటలోని పల్లవి లాగా మరళా మరళా రావటం కనిపిస్తుంది. ఈ పద్య కావ్యాన్ని 1-56, 57-90, 90-140 పుటల ప్రకారం మూడు భాగాలు గా విభజించవచ్చు అయినా ఇది అఖండ కృతి. ఇంత సుదీర్ఘంగా భావకవిత్వ ఛాయలో నడిపించిన కవి ప్రతిభ తెలుస్తుంది.(2)

ఇహ పరములు :

వావిలాల రామమూర్తి గారు రాసిన రెండవ కావ్యం ఇహపరములు ఇది పద్య కవితా ఖండికల సంపుటి. ఊర్మిళతో కలసి రెండింటిని సాహితీ సమితి ఒంగోలు వారు ముద్రించారు (ఈ సాహితీ సమితి 1919లో ఏర్పడింది.)

వీరి ప్రధాన శీర్షికను బట్టే. భక్తి రసంతో కూడిన శివసనము, వేమ్నేశ్వర, ఆచార్య స్వామి వంటి పరలోకానికి చెందిన ఖండికలు. స్వాతంత్ర్యాది

1. పావురాలు, పురుషోత్తమకావ్యం. పుష్పాంజలి. సం. 1966.

2. పెద్దిభొట్ల, రామచంద్రరావు. చిత్రప్రకృతి. సం.1966.

్సోత్సవము జవహరు జ్యోతి, పరిత్యాగము, శాంతి సందేశము (గాంధీ గూర్చి), ఎన్నికల సందడి వంటి ఇహలోకానికి చెందిన ఖండికలున్నాయి. ఇరవైరెండు భిన్న ఖండికలు, శాంతి సందేశము, రాణీ సంయుక్త అనే దీర్ఘ ఖండికలు కలసి మొత్తం ఇరవైనాలుగు ఖండికలు . చివరిపి రెండు ప్రత్యేక లఘుకావ్యాలంటారు గొల్లపూడి ప్రకాశరావు గారు.

నవఖలిలో హిందు ముస్లిం లకు జరిగిన గొడవలు చిత్రించింది శాంతి సందేశం.దీన్ని తన తండ్రి బల రామయ్యకు అంకితం చేసారు. దీనిలో ఆక్రందనం , అభిశస్తి, అభిశోభనము , ఆలంబనము , బోధామృతం , పరివర్తనం , పరిణామం అనే ఉప శీర్షికలున్నాయి. ఉభయ పక్షాలా , స్త్రీలకు జరిగే అన్యాయానికి ఆక్రోసించారు.

భావి భారత భాగ్యోదయావసరము/ప్రతినరుడను భావించి తీరంగవలయు

సమతగూడి యుచ్ఛ్వాస సి సమును/సలుప వలయును దనసాటి జనుని గాంచి (పు:130) ఇది వీరి విశాల దృష్టికి నిదర్శనం .

ఘోరీ దాడిలో డిల్లీ,అజ్మీర్, కనోజ్ రాజ్యాలు నశించటం చరిత్ర ప్రసిద్ధి చెందిన రాణీ సంయుక్త లఘు కావ్యంలో రాసారు. దీన్ని వీరి అల్లుడు కృష్ణమూర్తికి అంకితం చేసారు. జయచంద్ర, పృధ్వీరాజు, ఘోరిల వ్యక్తిత్వాలని మనలో మనం కలహించు కోవటంవల్ల పరులు దాన్ని ఉపయోగించుకొన్న తీరు కనిపిస్తుంది.

మూడువందల దాస్య శృంఖలాల నుండి విడివడి స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని స్వాతంత్ర్య దినోత్సవము ఖండికలో వర్ణించారు. ఆనందంతో పాటు దేశాభివృద్ధి కి ఇవి జీవన దుల్ క్షేత్రములవి/ఇవి ఖ

సిజంబులు యంత్రములని /అవిరళమగు కృషి జరుగవలెన్/ వివిధ వస్తు తతి వెలయ వలెన్ వివిధ వస్తువులతో కృషి జరగాలంటారు (43). వీరికున్న సామజిక స్పృహకి ఎన్నికల సందడి, దూర్తకాలము ఉదాహరణలు, ఇహపరము రెండవ భాగం , ప్రేమలహరి, విమర్శన వ్యాసాలు , పాండుర మహత్యముకు (తృ.ఆశ్వ) సమగ్ర వ్యాఖ్యలున్నాయి. (1)

అ మృత ధారలు :

అ మృత ధారలుని భట్ట వెంకట సుబ్బయ్య రాసారు. దీన్ని రచయిత ఖండకావ్యాల సంపుటిగా పేర్కొన్నారు. దీనిలో ప్రశంసధార, కళ్యాణ ధార, కవితా ధార, విమర్శధార అనే నాలుగు భాగాలున్నాయి. అందువల్ల దీనికి అమృత ధారలు అనే పేరు పెట్టారు.

క్షణ కాలం తీరిక లేని ఉపాధ్యాయవృత్తిలో ఉండి రసాశ్రితమైన కావ్యం రాయటం ఈ కాలంలో కుదరదు. అయితే వారు ఆయా సభల్లో చదివిన ఖండికలని ప్రశంసా ధారగా పేర్కొన్నారు. ఈ భాగంలో 15 ఖండికలున్నాయి. ఇవన్ని చీరాల వేటపాలెం పరిసర ప్రాంతాల్లో జరిపిన సభల్లో చదివినవి.

అంజలి, అభినందనము అన్న ఖండికలు 1949లో తిరుపతి వేంకట జంట కవుల్లో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి గారికి జరిగిన సన్మాన సభలో చదివినవి. ఉదాహరణకు..

గంటకు నూఱు పద్యాలు ఖండముగా బచరించునటి యో
జంట కవీంద్రులారా! మన సార కరంబులు సాచి సాచి మీ
కంటెను దిట్టయెవ్వడు జగాన గవిత్వమునందు నంచు జే
గంటలు గొట్టు చుండిరి ప్రగాఢపుభక్తి ని వేంకటేశ్వరా (పు:9)

---

(1) పాటిబండ్ల రామమూర్తి. ఇహపరములు. సం. 1968.

1955లో తెనాలి సమీపంలో వడ్లమూడి గోపాలకృష్ణయ్యకు జరిగిన సన్మాన సభలో తొమ్మిది పద్యాలు చదివారు.

దీనిలోని రెండో భాగం కళ్యాణ ధార-చీరాల చుట్టు ప్రక్కల గల ప్రముఖ వైశ్యుల బిడ్డల వివాహాల సమయంలో ఆశీర్వదిస్తూ చెప్పిన ఖండికలివి 1959-69 మధ్య రాసినవి.

ప్రబోధము భారతావతరణము సడలింపకు నీ ధైర్యం/విడనాడకు నీ లక్ష్యం (పు:68) నీరక్తం దానం చేసి/సరిహద్దుల ప్రాణాలొడ్డి అరివీరుల గుండెలు చీల్చు (పు:69) అంటూ జాతీయ భావాన్ని యువతలో పెంపొందించడానికి రాసారు. ఇవి వీరిలోని జాతీయ సమాజిక, రాజకీయ స్పృహని తెలిపేవి.

నిరంకుశ నైజాము ఖండిక శీర్షికను బట్టి చెప్పిందేమిటో తెలుస్తుంది. ఉదాహరణకు 1948లో జరిగిన పోలీసు సంఘటన సందర్భంలో

-- అల నిజాము నవాబు ధనంధకార/బందురుండై రజాకార్ల పాప భీతి/ కాని ఘోరకృత్యాలు వారింపడయ్యె/నను భవింపడె యుద్ధానంతగు ఫలంబు

- ఏ నిరంకుశ రాజ్యమందైన గాని/పాలు చిందెడు సినుగల బట్టి చిత్ర/ యొనర్చెడి కాని న్య హృదయుగాన/మదినిజాము నవాబు రాజ్యో న గలిగె (పు:78,77). ఈ భాగములో చివరిది శారదావతరణము అనే ఖండిక. ఇది ఆనందగజపతి ప్రభువు ఇచ్చిన సమస్యని నలుగురు కవులు పూరించినట్లుగా తానే రాయటం . దీనిలో రచయితకు పాత్రోచిత భాష, పాత్రల నిర్వహణలో గల నైపుణ్యం తెలుస్తుంది. ఈ పైన చెప్పిన మూడు భాగాలు ఛందో బద్ధమైనవి.

చివరిది నాల్గోధార విమర్శధార దీని ఆధారంగా వీరికిగల పాండిత్యం తెలుస్తుంది. చెప్పే విషయం సూటిగా, స్పష్టంగా చెప్ప గలరు. వీరికి

ఛందస్సు పై గల పట్టు ఇందులోని నాలుగు వ్యాసాల ద్వారా వెల్లడి అవుతుంది. ఇవి భారతి 1960 ఆగష్టు, ఆంధ్ర ప్రభ 1960 1-5 సంచికల్లో ప్రచురించ బడ్డాయి. ఈ వ్యాసాలు వీరికున్న పరిశీలన దృష్టిని తెలుపుతాయి. చప్పట్లు తప్పట్లు (117) పదాల పుట్టుకని ఈ వ్యాసంలో నిరూపించడానికి ప్రయత్నించారు.[1]

విశ్వ ప్రకాశము :

స్నేహశీలి, నిగర్వి, సత్వగుణశాలి, రసజ్ఞుడు, స్వభావంచే సరళమైన వారు అని మిత్రుల చేత సాహితీ బంధువుల చేత పిలవబడే మల్ల వరపు జాన్. ఈ విశ్వ ప్రకాశము రాసారు. వీరిది చీమకుర్తి గ్రామం . వీరి సాంసన్-డెలీల నాటకం క్రైస్తవ ఇతివృత్తంతో కూడింది. క్రైస్తవకవిగా ముద్రపడకుండా మానవతా వాదిగా ఆభ్యుదయ మార్గాన పయనించారు. వీరు రాసిన రచన లన్నిటిలో మానవతని మేల్కొల్పాడు. వీరి ప్రతి కావ్యం అనుభవావేశం నుండి వచ్చినవే. విశ్వప్రకాశము, అతుకుల బ్రతుకులు, భావ విపంచి అనేవి వీరి ఖండ కావ్యాలు.

ఎంతటి ఝటిల భావమైనా అలవోకగా మధురంగా ఛందస్సులో ఇమిడి పోతుంది. ప్రాచీన మాధ్యమాన్ని ఎన్నుకున్న తిరోగమన భావాల్ని చెప్ప లేదు. ఈయన ఆధునికుడు. పద్యాన్ని వస్తు పరంగా ఆధునికం చేసిన జాషువా మార్గంలో పయనించాడు.

---

1. చప్పట్లు తెలుగులో సుబ్బలక్ష్మి - ఉమ్మెత్తధారలు . పే. 1969

విశ్వప్రకాశం ఇరవై ఖండికల సంపుటి. ప్రధాన శీర్షిక క్రీస్తుని వర్ణించేది (23-25) దీనితో పాటు యేసుప్రభు ఏడుమాటలు (36-37), ఆహుతి (43-45), అనేవి ఆ కరుణామయుని జీవితాన్ని బొధలని త్యాగమయత్వాన్ని వర్ణించారు.

వీరిలోని భావ కవిత్వ ఛాయలు ఈ సంపుటిలో కని పిస్తాయి. దేశభక్తి, రాష్ట్రగానం , మహాపురుషుల ఆదర్శాలని కీర్తించటం మొదలైన ఆంశాల చుట్టు వీరి భావాలు తిరిగాయి. హరిజనోద్ధర కనిపిస్తుంది.

బుద్ధుని బోధలు మరచి యుద్ధానికి కాలు దువ్వీన చైనీయుల సంకుచితత్వాన్ని దేశరక్షణ (10-13) ఖండికలో వర్ణించారు. ఆంధ్ర మాత (పు:1-5) తెలుగు తల్లి (పు:38-40), ఆంధ్రజాతి ఔన్నత్యాన్ని, త్యాగాన్ని, దేశభక్తిని, కవుల్ని, పట్టణాల్ని, నదుల్ని, దేవతల్ని గానం చేసారు. మాతృ భాష పై తగ్గుతున్న ప్రేమని, అనైతిక చర్యలకు పాల్పడే ఉద్యోగుల్ని అధిక్షేపించారు.

సంగీత సహిత్య భక్తి రస భరితంగా 'త్యాగరాజు' (పు:14-18), స్వార్థ రహిత మైన దేశభక్తి పూరితమైన ఆదర్శంతమైన నాయకత్వాన్ని దేశానికి పంచిన 'ఆంధ్ర కేసరి' (పు:26-27), అలీన ఉద్యమ కర్త, విశ్వామానవుడిని మన నెహ్రు ని 'తొలి ప్రధాని' (46-47), ఉపాధ్యాయుడి నుండి రాష్ట్రపతిగా ఎదిగిన తత్వ వేత్త 'రాధాకృష్ణ పండితుడు' (పు:56-57) ఖండికల్లో చిత్రించారు.

తనకి సాహిత్య గురువు 'జాషువా మరణించినపుడు' కృతులలో కలకాలంబు బ్రతుక గలవు/అన్న! జాషువా! నీకు శ్రద్ధాంజలిదియె అంటూ 'అశ్రు ధారలు' (పు:48-50) ఖండికలో వర్ణించారు.

వీరి సామాజిక స్పృహని, తాత్వికతని అందించే ఖండికలు 'అస్పృశ్యత'(పు:6-9), 'గురుదక్షిణ'(పు:28-32). ఈయన నిమ్న కులానికి చెందిన

వాడవటం వల్ల వారి సాధక బాధల్ని ప్రజల కోసం అని చెప్పి వంచిస్తున్న ప్రజాస్వామ్య వ్యవస్థలోని దగాకోరు తనాన్ని చాలాస్పష్టంగా చెప్పింది, అస్పృశ్యత. నిమ్నజులని జంతువుల కన్నా హీనంగా చూడటం, గ్రామాలకి వెలుపల పెట్టి, వారి కష్టాలాన్ని దోచుకునే వారిని చూసి చైతన్యం కమ్మంటున్నారు. మాల మాదిగలలోని అనైక్యత మరచి ఐక్యంగా పోరాడమంటున్నారు. సామాజికంగా ఎదగాలంటే ఆర్థికంగా, విద్యాధికులుగా ఎదగాలని బోధించారు. ద్రోణుని ద్రోహాన్ని ఏకలవ్యుని త్యాగాన్ని చిత్రించిది 'గురుదక్షిణ'.(పు:28-32)

కాలికి చెప్పుం దొడికి కాయము దాచక బట్టనేసిలో
కాలకు తిండి బెట్టి, చిరకాలము పస్తులతో దపించు నీ
మాలలు మాదిగల్ పశు సమానులు హీనుల టంచు నగ్ర జుల్
కాలము కర్మ మెంతు; రుపకారికి జేసిడి మేలిదే గదా! (పు:17)

నిమ్నజాతులు వాస్తవ జీవిత చిత్రణ చేసారు. వీరు ధైర్యంతో

కలదొక సందేహము నా/తలపున మొలకెత్తి; కులము తక్కువ వారల్

పిలు పిద్య నేర్వతగరా?/తొలగక వివరింపుమయ్య ద్రోణాచార్య! (28) అంటూ ద్రోణుడిని నిలదీసారు.

'సుప్రభాతము','దీపావళి' ఖండికలు గొప్ప భావుకత్వానికి చిహ్నాలు. 'ఎందుకు కన్నారు?' (పు:19) ఖండిక, జనాభా సమస్యపై రాసింది. గ్రామపంచాయతీలవలనకలిగిన సౌకర్యాల్ని 'పంచాయతీ రాజ్య లక్ష్మి' (పు:51) లో వర్ణించారు. 'బాల సూక్తులు' (58)లో జాతి నాయకుల్ని కీర్తించారు, రతనాల మాలిక చివరి ఖండిక దీనిలో ఇదొక్కటే గేయ ఖండిక.[1]

---

1. మల్లవరపు, జాషువ. విశ్వప్రకాశం. పు. 1973

అతుకుల బ్రతుకులు :

ఇది 'అతుకుల బ్రతుకులు', 'అత్తసరి పరిస్థితి', 'వరకట్నము', 'బుద్ధ జయంతి', 'త్రాగుబోతు', 'తెలుగు సంస్కృతి', 'ఉపాధ్యాయుడు', 'సమానత్వము', 'ఉగాది', 'హరిజనాభ్యుదయము' అనే పది ఖండికల సంపుటి. ఇది భాషలో సంప్రదాయాన్ని, భావంలో ఆధునికతని ఇముడ్చుకున్న ఛందోమయ పద్య ఖండకావ్యం. దీనిలో ఆధునిక సమకాలీన జీవితాంశాలని బలంగా చెప్పారని కేతవరపు రామకోటి శాస్త్రి, దాశరథి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి బి.వి.నరసింహారావు, గొల్లపూడి ప్రకాశ రావు తమ అభిప్రాయాలు తెలిపారు. వారు ఇది అభ్యుదయ మార్గాని నడిచిందన్నారు. 'అతుకుల బ్రతుకులు' (పు:1-17), 'త్రాగుబోతు' (పు:37-45) కథాత్మక ఖండికలు. జూదం, త్రాగుడు అనే మానవ బలహీనతలకు ఉపదేశాల వంటివి. వీటిలోని పాత్ర చిత్రణ, సంఘటనలు హృదయాన్ని కలచి వేస్తాయనటంలో సందేహం లేదు. జూదం మోజులో పడి సర్వస్వం కోల్పోయి, డబ్బు కోసం కన్న కోడుకు కాలు విరిచి ఆడుక్కోవటానికి వెనుకాడని తండ్రి జోగులు, కొడుకుని కాపాడే తల్లిగా సీతాలు 'అతుకుల బ్రతుకులు' ఖండికలో పర్శించారు.

మిత్రుల బలవంతం వల్ల మత్తుకు బానిసైన మూర్తి, పెళ్లాం రాధని చంపుకొని ముగ్గురు కొడుకులకి దూరమై, ఉద్యోగం పోగొట్టుకున్నాడు. పరువు పోయె రుణమ్మ పాలబడితి/యాచకుడనైతి నారోగ్యమంతరించె మేను పిడువనుంటిని పగవానికేని/వలదు వలదయ్య మద్య సేవనము వలదు అంటూ సందేశమిచ్చి మరణిస్తారు. ఇది కరుణతో కూడిన భీభత్స (పు:45) వర్ణన.

'వరకట్నం' (పు:24-30), 'సమానత్వము' (పు:63-72), 'హరిజనాభ్యుదయం' (పు:77-79); అనేవి సమస్యాత్మకాలు. బుద్ధ జయంతి

(పు:31-36); 'తెలుగు సంస్కృతి' (పు:46-52); 'ఉగాది' (పు:72-76) అనేవి సంస్కృతి పరమైన ఖండికలు.

1977లో ఇందిరా గాంధి అత్యవసర పరిస్థితి విధి ంచినపుడు దేశానికి జరిగిన మేలుని అత్యవసర పరిస్థితిలో , సమానత్వము లో ఇరవై సుత్రాల వల్ల సామా న్యు ల;కు గుర్తింపు వచ్చిందని,ధరలు అందుబాటులో ఉన్నాయని , నోరు గొట్టి బ్రతికే వారిని పట్టుటలో ప్రభుత్వానికి సహాయ పడమని సలహా ఇచ్చారు. నానాటికి మరు'తున్న నైతిక విలువలు మాతృభాషప్రేమ రాహిత్యాన్ని తెలుగు భాషా సౌందర్యాన్ని 'తెలుగు సంస్కృతి'లో చిత్రించారు.

అమ్మని మమ్మి యసినన్/సమ్మతమగు డాడి అనసిన జనకుడు మెచ్చున్

కమ్మని నీనొమ్ముందిని/ఆమ్మేటికి గ్రుద్దుచుందురో?

తెలుగమ్మా? అంటూ బాధని వ్యక్త ం చేసారు(పు:48).[1]

భావి విపంచి :

మధురకవి బిరుదాంకితులు లబ్ద ప్రతిష్ములైన మల్లవరపు జాన్ కవి రాసిన 'భావవిపంచి' మూడవ ఖండ కావ్యం. ఇందులో 19 పద్య ఖండికలున్నా యి వృత్త ఛందస్సులో వీటిని రాసారు. ఈ కావ్యంలోని ప్రతి ఖండిక సమకాలీన సామాజిక, రాజకీయ స్థితిగతులకు అద్దంపడుతాయి.

---

1. మ,చౌ. ఉమాకులు(స్త్రీమకులు - పుం. 1981

సుమస్వరాలు:

గౌరా. త్రుని వెంక టేశ్వర రాచ్చ రాసిన ఈ కొవ్వంలూ భావ, అభ్యుదయము కలిగుండడి. వీరు ఈ ఖండికల సంపుటికి పేరు పెట్టిన ప్పటి నుండి, భావాల్లో, ఆ భావాలని వెల్లడించిన ఛందస్సులోను భావకవిత్వానికి దగ్గరగా ఉన్నారు. ఇందులో పద్యాలుగు ఖండికలు ఉన్నాయి. ఇవి అన్ని పద్యమయాలు. దైవప్రార్థన, కవిస్తుతి, సారంగలీల, తోటమాలి, కమ్మ తెమ్మెర, బుద్ధ దైవం , స ముద్రుడు, కోయిల, పాంచాలి, పుష్య లక్ష్మి, అభిమ న్యు అనే ఖండికలు వృత్తాల్లో రాసారు. సారంగలీల, తోటమాలి, కమ్మతెమ్మార, పుష్యలక్ష్మి అనే ఖండికలు భావకవిత్వంలోని ప్రకృతి ఆరాధనకి చెందినవి. (1)

జాతీయ నాయకులు :

జాతీయ నాయకులు ఖండ కావ్యాన్ని సింగ్గసూరి శ్రీరాములు రాసారు. ఇందులో మొత్తం ముప్పై ఖండికలున్నాయి. పతాకవందనము, తెలుగు తల్లి అనే మొదటి రెండు కాక మిగిలిన వాని జాతీయ నాయకులపై రాసారు. మొత్తం ఖండికల్లో జాతీయాభిమానం ఉంది.

నీ దయావీక్షనలగదా, నిఖిల రాజ్యములను భరత ప్రభుత్వంబు మీ గడబడుట

వందనములందుకొమ్ము మువ్వన్నెల సిడమ నిన్ను పూజించి

(4)

స్వాతంత్ర్యాన్ని సాధించారు, నేటి ప్రజా పాలకులు నీనీడన వెలుగుతున్నారు. భారత ప్రజలు మధురానుభూతి పొందుతున్నారు. నీ మహోజ్వల కీర్తి దారుణ వెలయి దేశాభివృద్ధికి శ్రమిస్తాం అంటూ జాతీయ పతాకాన్ని

---

1 - గొలుగొత్తుని వెంకటేశ్వరరావు - సుమస్వరాలు - 1976

కీర్తించా రు. తెలుగు తల్లిలో స్వాతంత్ర్యానికి ముందు త ర్వాత పిరజిల్లిన విశ్వాధాత, ఆంధ్ర కేసరి, ఆంధ్ర రత్న, శ్రీ రాములు వంటి త్యాగధనులను స్మరించారు . స్వార్థ రహితులైన నాటి నాయకుల వ్యక్తిత్వాన్ని ఉత్పలమాలలో వ్యక్తీకరించారు.

ఏ విధమైన పార్టిసిత హించిన దేశపురోభివృద్ధినే
భావమునందు గోరి తన స్వార్థముకై ప్రజ నోరు గొట్టకన్
జీవితమంత మాతృ భూమి సేవకు నొడ్డెడు నాయకాళిసు
శ్రీ విభవాఢ్యవై కనుము చేతు నమస్కృతి తెల్గు తల్లిరో! (6)

మహాత్మ గాంధి (7) నెహ్రు (12) లాలబహదూర్ శాస్త్రి (14), శ్రీ ఇందిరా గాంధి (17), పటేలు (20), మొరార్జి దేశాయ్ (21), సుబాష్ చంద్ర బోస్ (23) అశ్రుతర్పణం (24), లోకమా న్యుడు (26), విశ్వదాత (28), ఆంధ్ర కేసరి (30), అ మరజీవి (32), ఆంధ్ర రత్న (33), కొండావేంకటప్పయ్య (35), అల్లూరి సీతారామరాజు (36), కాసు బ్రహ్మానంద రెడ్డి (38), కాకాని వేంకట రత్నం (29), పట్టాభి (41), దేశబంధు (42), దాదాబాయి నౌరోజి (43), అజాద్ (44), లాలాలజపతిరాయ్ (45), సరోజిని నాయుడు (36), మాళవ్య(52), రాజేంద్రప్రసాద్ (47), గోఖలే(50), నీలం సంజీవరెడ్డి (53), జలగం వేంగళరావు (56) వంటి 28 మంది జాతీయ నాయకులపై పాఠకుల్లో జాతీయ భావం పెంపొందించేల వారి జీవితాల్లో ముఖ్య సంఘటనలు ఏరి ఛందో బద్ధం చేసారు.

ఆంధ్ర రత్న దుగ్గిరాల దేశభక్తిని గాందర్వ విద్యని, సాహిత్య విజ్ఞానాన్ని వాక్కు సుధారసాన్ని కొనియాడారు.ఆయన ఆగ్ర చూస్తే అధికార్లు కంపించేవారు. పల్కువింటే ప్రజలు ఒక బాటన నిలిచేవారు.[1]

కళ్యాణ వాణి :

భారతీయ సంస్కృతి మిగిలిన ప్రపంచ సంస్కృతితో భిన్నిస్తూ తన దైన వ్యక్తిత్వాన్ని నిలుపుకుంది. మన సంప్రదాయంలో కుటుంబం ఓనికి మూలమైన వివాహ వ్యవస్థ విశిష్టమైంది. ఈ వివాహ వ్యవస్థ గూర్చిన సమగ్ర వివరణ ఉంది. వేద కాలం నుండి వస్తున్న సంప్రదాయం అందులోని సంస్కృత శ్లోకాలు, మంగళకర మంత్రాలను చక్కని గద్యంలో అందించారు. దీన్ని గొల్లపూడి హరిరామమోహన రావు గారి వివాహం సందర్భంగా ముద్రించారు.

ఇందులో ప్రధానంగా ఆశ్రమాలు, పురుషార్థాల సంబంధించిన వివరణ ఉంది. అన్ని ఆశ్రమాలకు ప్రదానమైంది గృహస్థ ఆశ్రమం (1), తల్లి నాశ్రయించి ప్రాణికోటి జీవిస్తున్నట్లుగా గృహస్తు నాశ్రయించి ఇక్కడి జీవులందరు జీవిస్తున్నారంటారు (3), భార్యాభర్తలు వేరు వేరు శరీరం గల వారైనప్పటికి ఏకోన్ముఖమైన అనుభవం గలవారు గానే ఉంటారు. (పు:3).

మన వివాహ వ్యవస్థ చాలా విస్తృతమైంది. జనానికి అనుకూలమైంది. ఇందులో ఎనిమిది విధాలున్నాయి. అవి [1] బ్రాహ్మము [2]

---

1. సింగరసూరి, శ్రీరాములు. చౌతీయనాయకులు. చి, 1978.

దైవము, [3] ఆర్షము, [4] ప్రజాపత్యము [5] అసురము, [6] గాంధారము [7] రాక్షసము [8] పైశాచికం . వీనిలో స్నాతకం మధుపర్కం , తలపాగ (పు:9) వరపూజ, ప్రాణిగ్రహణం , లిగ్నాష్టకాలు, క న్యాభిషేకం, , క న్యాదానం , మంగళసూత్రం యజ్ఞోపవీత పూజ, అక్షతోరణం లేదా తలంబ్రాలు, బ్రహ్మ బంధనం , సప్త పది, మేజువాణి అప్పగింతలు మొదలైన అంశాలను సూక్ష్మంగా చేసుకోవడం విశేషం .[1]

ఆంధ్ర గీతాంజలి :

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి కృతికి స్వేచ్ఛానువాదం ఆంధ్ర గీతాంజలి రవీంద్రుని ఆంగ్ల రచనని అగస్త్యరాజు సర్వేశ్వరరావు తేటగీతుల్లో అనువదించారు. దీనిలో పరమాత్మ యే నాయకుడు. ఆంగ్లంలో నూట మూడు, వంగ భాషలో నూటయాభై ఏడు కవితల సంపుటి.. తెలుగులో ఎన్నో అనువాదాలు ఛందోబద్ధంగా , వచనంలో రాసారు. గుడిపాటి వేంకటాచలం గారు వచనంలో రాసారు. ఈ కవి మూలానికి దగ్గరగా అనువాదం అనిపించకుండా, శుద్ధి కలిగి, పఠనీయంగా , సుబోధకంగా రచన చేసారు. వీరు ప్రతి కవితకు శీర్షిక పెట్టారు. దీన్ని వీరు 1956లోనే రాసారు. చలం అనువాదం వీరి అనువాదం . రవీంద్రుని ఆంగ్లానువాదం . మూల వంగ భాషని దగ్గర పెట్టుకొని పరిశీలించి దాశరధి కృష్ణమాచార్య ముందు మాటల్లో వీరి రచనని ప్రశంసించారు . వీరు వంగ భాష నుండి కాకుండా ఆంగ్లంలోని ప్రతిని అనుసరించటానికి మూల సౌందర్యం రాదేమోనని, రవీంద్రుడే ఆంగ్లానువాదంలో కొన్ని వదలి వేసారట. ఉదాహరణ : రాతోర్ హర్

---

1 బ్యూ, రం. చా. కళ్యాణ్ కె మాత్రే. చి. 14

(రత్నహారము) bondage of finery శృంగార శృంఖల అని ఆగస్త్య రాజు గారి అనువాదం .

The great fair of common human life. అన్న దానికి విశ్వ జోనేర్ మేలా అని మూలం (విశ్వ జనుల తిరునాళ్ళు) అయితే వారు సరవమానవజీవనోత్సవం అని అనువదించారని దాశరథి గారు ఉదాహరించారు (పు:). ఇవి వీరి శక్తిసామర్థ్యాల పరిణతతత్వానికి దీనిలోని అంశాల గూర్చి కవి సర్వేశ్వర రావు. రవీంద్రుడు దురవగాహనమైన తత్వాన్ని అవగాహనకలిగించటం విశ్వాత్మ,జీవాత్మల కు కూర్చిన బంధం . ఆ బంధం పాఠకునిలో ఆత్మీయతను కలిగిస్తుంది. గీతము - గానము; పఠిత - శ్రోత అనే అనేకత్వం నుండి ఏకత్వాన్ని సాధించిన ప్రతి భావంతులు.

అహంభావము : ఇదిగొ భ్రష్టుల భాగ్యులు హీనులున్న/ చోట నీ పాద పీఠ ము చోద్యమో! నిల్పు దిచటనె నీపాద నీరజముల/ఎంత యభిమానమో వారియెడల నీకు (పు:9)

ఈ కావ్యాన్ని అగస్త్యరాజు సుబ్బారాయుడికి అంకితమిచ్చారు.[1]

పూచిన పూలు :

ఈ పూచిన పూలు కావ్యాన్ని అగస్త్య రాజు సర్వేశ్వరరావు రాసి తన తల్లి శేషమ్మకు అంకితం చేసారు.

దీనిలో నివేదన, మేము మానవులము, ఇట్లెందుకు... ? నిదానము, నీవు నేను; పరిదేవనము, సాక్షాత్కారము, శ్రీదేవి పంచదశీస్తోత్రము, శ్రీదేవీవ్యపరాధక్షమాపణ స్తోత్రము, సక్షాత్కారము,

---

1. ఆ, సే. రా. ఆంధ్రశ్రీమాంజలి. పుం. 1984

మహాభినిష్క్రమణము అనే పదకొండు ఖండికలున్నాయి. ఇది పరిమాణంలో చిన్న దైన ప్రభావంలో మిన్న, భావ భారం అధికం ఏకాంశంతో కూడిన ఖండికలు ఆత్మాశ్రయ రీతిలో కవిత్వం సాగింది.

అద్వైత భావాల భారతీయుల ప్రత్యేకత. వేదాంత పరిజ్ఞానం లేని సామా న్యునికి గహనమైన జ్ఞానాన్ని అలతి, అలతి పదాలతో సూటిగా అ న్వయ క్లిష్టత లేకుండా ఈ కవి అద్వైత చర్చగావించారని గుండవరపు లక్ష్మీనారాయణ, మంచి కంటె సీతారామారావులు అభిప్రాయాలు తెలిపారు.

పరిచయం రెండు భాగాలు మొదటి భాగం గూర్చి, రెండవ భాగం ఏనిపుడ గస్త్య రాజుని అంటు తన జీవితం గూర్చి వివరించారు. పీడితులు వారి భద్రత నా లక్ష్యం అని చాటారు (11.24). ఈ కవికున్న సామాజిక స్పృహకు, సమకాలీనతకు నివేదన ఉదాహరణ.

"పేదలు పేదల్ చునికు/పేదలు నిత్యము వృద్ధి జెందనే/ శీఘ్రగతి భాగ్య వివర్దమైన ధనవంతులు, స్వార్థ పిశాచ నిశాత దంష్ట్రికా స్వార్థంపై దండెత్తారు" (14.6). బియ్యంలో రాళ్ళు, బిడ్డలు, చక్కెరలో ఉక్కుముక్కలు పాలులో నీళ్ళు కలిపే వ్యాపారుల స్వార్థాన్ని ఖండించారు. మిగిలిన వానిలో ఆత్మ తత్వాన్ని ప్రకటించారు. చివరి రెండు స్తోత్ర ఖ ండికలు సంస్కృతం నుండి స్వేచ్ఛనువాదాలు. మహాభినిష్క్రమణము తల్లి చని పోయినపుడు "కంటికి రెప్ప వలె కాచావు. నీ తుది శ్వాస మీ హృదయ నీరజముద్రిగులంగ నశ్రు సం / పాతము గూడె కన్నుల" అంటూ విలపిస్తూ ఆర్ద్రహృదయం తో రాసింది ఇది స్మృతి కావ్య ప్రక్రియ స్థాయికి చేరిన రచన.

---

1. ఆ, సే. రా. ప్రాచీన ప్రాంతాలు. గుంగకి

మహా ఖండ కావ్యం :

మహా ఖండకావ్యం మొదటి భాగాన్ని దాసరి లాజరస్ రాసారు. ఇది మొదటి భాగం , దీనిలో మొత్తం నలభై ఒకటి ఖండికలున్నాయి. వీరు భారతీయ వర్ణ వ్యవస్థలోని నిమ్నజాతులకు చెందినకవి. వృత్తి రీత్య క్రైస్తవ మత బోధకుడు. దీనిలోని కొన్ని ఖండికలు దీర్ఘాలుగా ఉన్నాయి. కాబట్టి మహా ఖండ కావ్యం అని పేరు పెట్టారు. దాదాపు దీనిలోకి ప్రతి ఖండికలో ఆకలి, అనాధలు, అభాగ్యుల ఆక్రందనలు వినిపిస్తాయి. అస్పృశ్యతకు , వారి దీన స్థితికి వీరికలం విలపిస్తుంది. సమసమాజం రావాలని, ఆట్టడుగుని ప్రజల స్థితి మెరుగు పడాలని కవి ఇందులో ఆశించిన సందర్భాలు చాలా ఉన్నాయి. హరిజన కవులే స్పృశించ గలిగిన కోణాలు, వారికే ప్రత్యేకమైన వాటిని రచయిత దర్శింప జేసారు. ఈ కావ్యాన్ని భక్తిపూర్వకంగా క్రీస్తు రక్షకా నీకు ఖండ కావ్య మిస్తున్నానని క్రీస్తుకి అంకిత మిచ్చారు.

దీనిలో ఖండికలు అస్పృశ్యతకు, స్త్రీలకు సబంధించిన సమస్యలు, వేదరికం ; భక్తి నీతి బోధకాలు, దేశభక్తి, కవికావ్యం ఇతరాలు అనే ఎనిమిది శాఖలుగా చూయించవచ్చు.

ఆకలి లేకుంటే జగతికి పురోగతి లేదు పరిణామం లేదు. కాని ఆధునికకాలంలో ఆకలిమంట లేని వారికి తీవ్రమై సుఖసంతోషాలకు దూరంగా జీవిస్తున్నారు."మంటలన్నంట నాకలి మంట మిన్న"(31) అని రోగియైన బిచ్చగాడు ఖండికలో వేదలు మరింత వేదలుగా, బిక్షగాల్లుగా

పొందటాన్ని గుర్తించారు. లోకరక్షకా లోకరక్షణలో దానికి కారణం నీకైనా తెలియదని భవంతుని వేడు కొంటున్నారు.

పేద భారతీయుడు లో గాంధి నెహ్రూ వంటి మహానుభావుల ఆదర్శాలు ఏమైనాయని ప్రశ్నిస్తున్నారల

" చెమ్మట గార్చి యోర్చి, కృషి జేసి యహర్నిశల శ్రుదారలన్
జిమ్మ చుక్షత్పపాలకు జిక్కి తపించు సతిన్ సుతావళిన్
నెమ్మది లేని జీవిత వసిన్నాల బెట్టి, నిరాశ్రయుండనై
ద్రిమ్మరుచున్న నేనొక దరిద్రుడనో జనయిత్రి ప్రోవుమూ"

అంటూ భరతమాతకు కర్షకుని నివేదన.

చందమామ ఖండికలో వారి శాస్త్రీయ దృష్టి కనిపిస్తుంది "ఒకప్పుడు నీవు మామవు రాహువు సిన్ను మింగుతాడట, మరి నేడు నీవు శిలవు బాగానే ఉంది నీవు ఇలలోని వారందరికి మామవుకదా నీకొక ప్రశ్న వేస్తాను ఈ భూమి మీద అంటరాని తన మెక్కువ, ఎన్నో కుల్లాలున్నాయి. ఇటువంటి భిన్నత్వంలో నీవెలా వరుస అవుతావని అంటారు"(28). చివరిలో నీవు మా తల్లికి భూదేవి తమ్ముడివి అందుకే సిన్ను మామ అంటున్నారు .

వరకట్నంతో పేద కన్నె వాదులాట (33), పేద ఇంటి కోడలి గోడు (69) మొదలైన ఖండికల్లో సమస్యల్ని చర్చించారు.

"కొందరు మాత్రమె యిండియ

యందు ధనికులు; వరకట్నమా! కనుగొనవే?

మందలు మందలు పేదలు

ఎందుకు నిర్భాగ్యులనాటు లేడ్పించెదవ్?"(పు:36) అని స్త్రీ వరకట్నంతో వాదులాడుతుంది. వివాహానికి ముందు పెళ్ళి అయిన తరువాత అత్తామామలు, భర్త ఆదరణ కరువు కావడం, అధిక సంతానంతో బాధలు అధికమవుతాయి. వివాహం ఎందుకు చేస్కున్నానని బాధ పడుతుంది. సిరి మెపుడుండదో అప్పుడు జీవితమందు విరక్తి కలిగె అంటూ వీటన్నిటికి కారణం ధనం లేకపోవటమని కవి గుర్తించారు. (పు:71).

దీనిలోని నాతల్లులు (15), భరతమాతకు సుస్వాగతము (3) వాణీ (10), ఓ వీరభరత మాత (37) జనని హితోపదేశం (38), అపుడు భరతమాత సంతసించును (4), గాంధీజీ (5), ఇదేనా స్వదేశం (7), కీర్తి శేషుల ప్రశంస (18), స్వరాజ్యము ఇహలోక స్వర్గము (22), మొదలైన ఖండికలు దేశంలోని వాస్తవ స్థితిని నాటినాయకుల త్యాగ నిరతిని, మాతృభక్తి, దేశభక్తి తో రాసారు.

వాణి ఖండికలో రచయిత సరస్వతిని స్తుతిస్తున్నారు. అయితే ఈ కవి అస్పృశ్యుడు కాబట్టి కొన్ని ప్రశ్నలడిగారు. "నీకు కులమత భేదాలు లేవుకదా. వాణి కవననీమంతిని, నన్గైకొనిప్రేమించెను. (12). నేను ఆధునిక కవి నాధు డిని నిన్ను ఏ విధంగా నైనా శోధిస్తాను, సాధిస్తాను.

కలదే!? ఓ పలుకు జెలీ! కులభేదమనీ కు గూడ కువలయమందున్ /కలదేని, నను వరించిన/పాలతుక కవి క న్యక కుల మన్ జెప్పమికన్ అంటూ నన్ను వరించింది. వివాహమాడింది ఎక్కడికి పోతావు. అయిన నీకులమేమిటో చెప్పంటారు. జాషువా, జి.జోసఫ్ కవులను గాంచిన ఈ కావ్యకాన్నె నన్ను గాంచనేమో? అనిమొదట ఆశ్చర్యపడ్డారు.'' వీరి దేశభక్తపూరిత ఖండికల్లోనూ గోడల నీడల్లో నిద్రించేవారు, ఆకలి కోసం బిక్షాటనం చేసేవారు. హరిజన, గిరిజన, కార్మికులు శ్రమల వేదికలపై పిలపిస్తున్నారు వారిపైన దృష్టిసారించమని భరతమాతకు సుస్వాగతము (3) పలుకుచున్నారు. పర పరిపాలకులని తరిమిన భరతమణిని, ఇదేనా స్వదేశము (7), ఎగురవే , ఆడవే, మూడువన్నెల జెండా! లలో అంటారు. జనని హితోపదేశము (38) ఆలకింపుము ప్రియమైన మిత్రా(58), గురూపదేశము, సమాజానికి బోధించిన నీతి పద్యాలు. ఈ కవి క్రీస్తు భక్తుడు కావున, పాపిపశ్చాత్తపము (77), డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ (24), దేవుడైన యెహోవా (66), ఆత్మ (60), యేసు పైగల భక్తిని భక్తులని తలచిన ఖండికలు.

కవి; ఓ కావ్య కన్యకా అనే రెండు ఖండికల్లో కవి ఋషి వంటి వాడని, బ్రహ్మతో సమానమని, రవి ని మించిన వాడన్న ఆర్యోక్తులని తలచుకున్నారు. భావనారమ్మాన - పరిటీలు, గొట్టిన /కావ్య సుందరి నన్ను గరుణ గనవే అంటూ కావ్యకన్నెని ఆవాహనిస్తున్నారు (పు:54).

పాడకే కోయిలా! (67), ఓ తుమ్మెద (86), రెండు ఖండికలు ప్రకృతి ఆరాధనగా శీర్షికలు కనిపించినా జాషువా కవి భావుకత్వం , సంఘ

సంస్కరణ, హేతుబద్ధత కనిపించేవి. వీటితోపాటు మరి శ్రీ కృష్ణదేవరాయలు (90), రాయల కీర్తిని గానం చేసింది. ఇది వీరి నైజానికి విరుద్ధమైంది. కారణం వర్ణ వ్యవస్థ ప్రధానమైన మధ్యయుగంలో తన రాజ్యాన్ని గూర్చి తను పోషించిన కవుల రాసింది ఈ కవి కవి పోషకుడుగా ఆయన్ని కీర్తించారు. ఆదర్శంగా భావించటం ఈ కాలంలో కవి పోషకులు లేరనటం మరి పజాస్వామ్యం మంచిదని పేద ప్రజలు అధికారంలోకి వస్తారని వైరుద్య పూరితమైన అంశాలు ఇందులో కనిపిస్తున్నాయి.[1]

వేగు చుక్క :

ఈ కవి వేగుచుక్క అనే నానార్థ పద పద్యమాల రాసారు. దీనిలో మొత్తం నలభై పద్యాలున్నాయి. ప్రతి పద్యానికి అర్థ తాత్పర్యాలని పొందు పరచటం విశేషం . వీరి ఉద్దేశంలో పిల్లల వ్యుత్పన్నతకి సహకరిస్తుందని రాసి ఉంటారు. ఇది వీరి పాండిత్యానికి ఉదాహరణగా చెప్పవచ్చు.

ఉదాహరణకు:

"కళ్యాణిని ప్రమోదంబున/కళ్యాణి వలసి పాడ గా పరుగిడియున్

కళ్యాణి పైన బండెను/కళ్యాణి కదంబకమును - ఖమ్మున వినుచున్"(2.3)

1) పార్వతి దేవి 2) కళ్యాణి రాగం 3) నేలమీద 4) ఆవుల గుంపు. పార్వతి దేవి కళ్యాణి రాగం ఆలపిస్తుంటే ఆయా స్థలాల్లో ఉన్న ఆవులు పరుగెత్తుకొని వచ్చి ఒక చోటా పండి వినుచున్నాయి అని అర్థతాత్పర్యాతాలు వివరించారు.[2]

క్రీస్తు రెండవ రాకడ :

ఇది నూట ఇరవై నాలుగు చరణాల సుదీర్ఘమైన పాట. నందామయా గురుడ నందామయ పద్ధతిలో పాడుకోడానికి అనుగుణం గా క్రీస్తు

---

1. డాసరి, లాజరస్ . మకాఖండకావ్యం. పా. 1951
2. దా, లా . వేగుచుక్క. మా. 1989

గూర్చి పుట్టిన దగ్గరనుండి చనిపోయెవరకు గల ఘట్టాలని అనేక రీతుల వర్ణించింది. దీని చివరిలో బిచ్చగాని పాట పేదవాని జీవితాన్ని. అతని ఆకలిని చిత్రించారు.[1] (పు:14)

<u>ద్వాదశ అపోస్తులులు :</u>

గనిపె, సమూయేలు జాన్ త్రిపురాంతక నివాసి. క్రీస్తు యేసు భక్తుడు. క్రొత్త నిబంధనలో కనిపించే క్రీస్తు శిష్య వర్గ జీవితాల్ని ఒక చోట చేర్చారు. 1.సీమోను పేతురు 2.ఆండ్రియ 3.యాకోబు 4.యోవాను 5.ఫిలిప్పు 6. బర్తలోమయి 7. మత్తయి 8.తోమా 9.అల్పయి కుమారుడగు యాకోబు 10.యాకోబు కుమారుడైన యూదా 11.కనానేయుడైన సీమోను 12. ఇష్కరి యేతుయూదా అన్న ఖండికలు. దేశీ, వృత్త ఛందస్సులో రాసారు. దీనిలో ఈ భక్తుల విశేష జీవితాలని, వారి భక్తి విధేయతని, వేదాంత ఆలోచనధోరణులని వివరించారని డి.ఎమ్.సిఎల్ బెనర్జి గారు ముందు మాటలో రాసారు ఉదాహరణకు:

" భిన్న మనస్క శిష్యులను పీఠిచిన రీతి తలంచి వేదసం
పన్న సువార్త భాగముల భక్తి నినేపఠియించి సంగ్రహిం
చున్నత భావముల్ గరచి వున్న విధంబున వ్రాయగల్గితిన్
యెన్నిక యేసునాధు కృప యెవ్వరి కెయ్యెది కూర్చునోథరన్ "

కావ్యాలోచన లో కవి చెప్పుకున్నారు. ప్రభునిమిత్తం కూడు, గూడు, గుడ్డ లేకున్న సాక్షమివ్వడానికి జంకలేదు. విశ్వాసులైనారు (41). దీని చివరిలో ప్రభు ప్రసంగంలో క్రీస్తు బోధనలు చేర్చారు.[2]

---

1. డా. ఎం. క్రీస్తు కెండవరాకర. పుట. 1991
2. గనిపె, సమూయేలు జాన్. ద్వాదశ అపోస్తులులు. సం. 1994

ఉపమానములు :

ఈ పద్య కావ్యం సమూయేలుజాన్ రెండవ ముద్రిత గ్రంథం . ఇది బైబిల్లోని నలభై ఐదు ఉపమానాలతో నిండి ఉంది. ఉపమానం అంటే పోలికగా గ్రహించే వస్తువనే కాని బైబిల్లో కొన్ని తాత్వీక విషయాలు చెప్పేపుడు సామాన్య జనాలకి అర్థం అవడానికి వివరణాత్మకంగా ఒక కథ చెబుతారు అలా చెప్పినవి ఉపమానాలు. స్రాతనిబంధన గ్రంథములోనివి, 1.బాలకు శోధన 2.స్థిరత్వం 3.సూక్తులు 4. విప్పుడు కథ 5.తీర్పు 6.కారు ద్రాక్షాలు అనేవి. విత్తువాడు నుండి యుద్ధం వరకు గల ఖండిక కథలు క్రొత్త నిబంధన గ్రంథం లోనివి.

ఉదాహరణకి విత్తువాడు అనే ఉపమానం మత్తయి (13 : 1-23); మార్కు (4:2-20) లూకా (8: 4-15) అనే పుస్తకాల్లో ఉన్న కథ. "విత్తనాలు విత్తేవాడు చేయెత్తి విత్తనాలు చల్లగా అందులో కొన్ని మొలకెత్తక రోడ్డు ప్రక్కన; రాతి నేల పైన; ముండ్ల తుప్పలపైన, సత్తు నేలలో పడ్డాయి. రోడ్డు ప్రక్కన పడినవి పక్షులు తిన్నాయి., రోడ్డు మీదవి సూర్యరశ్మి కి రంగు మారిపోయాయి. ముళ్ళపొదలోవి కొంత పెరిగాయి, కాని సత్తువ నేలలోవి ఏపుగా అడ్డంకి లాకుండా బాగా పెరిగాయి." ఇందులోని తాత్వీకత. విత్తనాలు విత్తేవాడు ప్రభువు. విత్తులు ఆయన మాటలు, ఇందులో రోడ్డు ప్రక్కన పడిన ఆయన మాటలు వినక పెడచెవిన పెట్టిన వారికి, ముండ్ల పొదల్లో పడినవి మోకరిల్ల మనస్సు పెట్టక, ఇహబాధలలో ఉండే వారికి మంచి నేలన పడినవి మా న్యమతికి ప్రతీకలు.

"విత్తు వాడు ప్రభు విత్తులు ప్రభుపల్కు/విత్తంబడిన చోట్లు వివిధ మాతులు
శ్రోవబడిన విత్తు జీవ వాక్యము విని /మతి బెట్టు కోనట్టి మందమతులు.
రాతినేలను గింజ నీతి గై కొనువాడు/వేరులేని కతన విడిచి పెట్టు

ముండ్ల వొదల గింజ మోకరిల్లెడుమతి/ఐహిక బాధల దణచబడును
మంచినేలను పడువిత్తు మా న్యమతుడు/వాక్యము వినిగ్రహించి ప్రవర్తిలునిల
సఫలుడగు నూరు రెట్లు గా స్వామి కృపను/లోక పరలోక రాజ్యాల నేకగతిని "
తాత్వికాంశాలను శులభశైలిలో గుర్తించుకొనుటకు అనువుగా భక్తి రస భరితం
గా రూపుదిద్దిన కావ్యమిది. (1)

కవితా మంజరి :

కవితా మంజరి ఖండ కావ్య సంపుటిని దేవులపల్లి విశ్వానాథం పద్య రూపంగా రాసారు. ఆంధ్ర సంస్కృతి నుండి విశ్వ శాంతి వరకు ఇరవై ఐదు ఖండికలున్నాయి. నేటి సమాజంలో ఉన్న సాంఘిక సమస్యలు పోవాలన్న సంస్కరణ భావన, ప్రాచీన కళ ఔన్నత్యం విశ్వశాంతి మూడు పాయలు ఈ కావ్యంలో ప్రవహించాయి.

కృషీవలుడు, కార్మికుడు, ఉపాధ్యాయుడు, విద్యార్థి, మహిళ, వైద్యుడు, వరకట్నం , మద్యపానము , కుటుంబ నియంత్రణ, అబలల ఆర్తనాదం , ఆకలి కేకలు, ఓటు విలువ మొదలైన ఖండికలున్నాయి. సమాజంలోని ప్రాముఖ్యత వహించిన వ్యక్తులు, దేశ సౌభాగ్యం కోసం నిత్యం పని చేసే శక్తుల ఔన్నత్యాన్ని చిత్రించారు. అదే విధంగా సమాజాన్ని పట్టి పీడిస్తూ, ఎదుగూబొదుగు లేని జీవితాలలో చావ లేక బ్రతుక్కున్న సామా న్యుల జీవితాల చిత్రణ చేసారు. ప్రతి పద్యంలో సామాజిక స్పృహ, దేశభక్తి,, కనిపిస్తాయి. ధారాళమైన పద్యశైలి, సరళం , సుందరం గా ఉంది.

---

1. గ, స. చెరి. ఉపమానములు - గు.

వీరి నాయకుడు కృషివలుడు, కర్షకుడు, అన్నార్తులు, అభాగ్యులు. ఇదే వీరి సామాజిక చైతన్యానికి నిదర్శనం . చదువు లేకున్న సంస్కారి, ధనం లేకున్న సధర్మ పరుడు, పరులకు ఉపకారం చేసేవాడాంటారు.

జనాభా సమస్య, మధ్యపానం , వరకట్న సమస్యలు పోయ్నపుడు భారత దేశం బాగుపడుతుందంటారు. వీరి దృష్టి స్త్రీల సమస్యల వైపు మరలటం గమనిస్తే భావకవిత్వంలోని సంఘ సంస్కరణ. స్త్రీ ఔన్నత్యం శాఖకు చెందుతారని చెప్పవచ్చు. మహబూబునగరు, రాయలసీమల్లో ఎప్పుడు వచ్చే క్షామాన్ని ఆకలి కేకలు లో (49) చిత్రించారు. సమాజంలో బాధ్యతాయుతులైన ఉపాధ్యాయులని, విద్యార్థులని, వైద్యుల మూర్తి చిత్రణ చేసారు. స్వార్థం మితి మీరి పోయిన నేటి భారతం (పు:65) ఇందిరా మరణాన్ని అమరజీవి (పు:63)లో 1985లో ఎర్రన పీఠం ఒంగోలులో ఏర్పాటు చేసినపుడు చదివిన –

ఖండిక ఆంధ్ర సంస్కృతి ఆకాశవాణి సరస వినోదిని సమస్యపూరణలు సరసవినోదిని ఖండికలో విశ్వశాంతి కోరుకుంటూ ఈ కావ్యాన్ని పోషించారు.

ప్రకృతి పర్యావరణ పరి రక్షణ సమతావాదంగా ఉన్న చాల సమస్యల్ని పేర్కొనటంతో పాటుగా వాటికి పరిష్కారం మార్గాన్ని ఇందులో చూయించారు.

" నవోదయం ఖండికలో
కూడు గూడుల గల్పించి గోడు బాపి
దళిత జాతుల యిక్కట్లు తక్షణంబ
రూపుమాపగ యత్నించి ప్రాపు గూర్చ
రయమున నవోదయంబగు భయము దొలగు ''

భారతాభ్యుదయానికి మార్గం చూయించారు. కాని నేటి నరకాసురుల లాంటి స్కాంల రాజకీయ వినాయకులున్న వ్యవస్థలో కవిగారి ఆశలు నెరవేరాలని కోరుకోవటం అత్యాశ. అయిన మనిషి ఆశా జీవికదా ...[1]

కావ్యశ్రీ :

కావ్యశ్రీ ఖండ కావ్యాన్ని వేదగిరి వేంకట నరసింహ రాయ శర్మ పద్య రూపంలో రాసారు. ఇందులో పద్దెనిమిది ఖండికలున్నాయి. భావకవిత్యంలో భాగంగా వీటిని భావించ వచ్చు. దేశభక్తి, రాష్ట్రగానం ప్రాంతీయాభిమానం తెలిపేవి . భరతమాత, తెలుగు తల్లి, కదుకూరు సీమ, గుడ్లూరు, గాంధీజి, ఆంధ్ర కేసరి అనే ఖండికలు. గుప్తాది రాజుల శౌర్యాన్ని, కాళిదాసాది కవుల కమనీయ కల్పనలని తలచు కున్నారు. భరతమాతలో (4) తెలుగుతల్లి, భక్తి, వీర, రస భూయిష్టం ఖడ్గతిక్కన, మాంచాల, బొబ్బిలి వీరులు, రెడ్డి రాజులు, పౌరుషాన్ని గుమ్మెట కథల్లో ఘోషిల్లుచున్నవని జానపద కళని పేర్కొన్నారు (5) నన్నయ నుండి పోతన్న వరకు గల కవులని తలచు కున్నారు. తెలుగు ప్రతిభకి

" కవి తిక్కనార్యుడు కనుపింపబోడింక/వేదగాథల జాటు పిబుధుడెవడు?

పుట్టబోడు జగాన బొబ్బిలి బెబ్బులి/పౌరుషంబున జాటు ప్రభుడెవండు?

దివి నుండి రాయలు దివికి దిగి రాడుభువికింక/గవులను బూజించు ఘనుడెవండు?

రాడు రాడిక త్యాగరాజు రాముని వీడి/మధ్దుర గీతము బాడు మా న్యుడెవడు?

పుట్ట బోరేమె? యటువంటి పుత్రి లింక/పూర్వగాథల మది దలపోయుచుండ

గలము ముందుకు సాగదు కతమదేమొ/తెలుపగదవమ్మ నను గన్న తెలుగు తల్లి "
(7)[2]

---

1. దేవులపల్లి విశ్వనాథం. కవితా మంజరి. గుం. 1987

2. వేదగిరి, వేంకట నరసింహరాయశర్మ. కావ్యశ్రీ. నె. 1990

జీవిత సత్యాలు :

జీవిత సత్యాలు పద్య కవితల సంపుటిని పసుమర్తి పార్థసారథి రావు రాసారు. దీనిలో ముప్పై రెండు ఖండికలు ఉన్నాయి. వీటిలో ధర్మ విజయం ఖండిక గేయాత్మకమైంది. దీనికి పూర్వం వీరు నగ్న సత్యాలు ముద్రించారు. అది ఈ పరిశోధకునికి లభించలేదు. వీరు శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన వారు, వీరి అబ్బాయి నరసింగరావు పేరాలలో విజయలక్ష్మి కా న్వెంట్ నిర్వహిస్తున్నారు. వీరు ఉపాధ్యాయ వృత్తి విరమణ అనంతరం శేష జీవితాన్ని పేరాలలో గడుపుతున్నారు.

వీరికి వీరి వృత్తి సద్వర్తనం నేర్పింది. లోకాన్ని చూసి విశ్లేషించే ప్రత్యేక దృష్టి నిచ్చింది. జీవితం సత్య బద్ధమై ఉండాలన్న ప్రగాఢ కాంక్ష వీరి రచనకి హేతువు.

ఈ కావ్య ప్రారంభంలో మహారాష్ట్ర లాతూర్ లో 1994లో సంభవించిన భూకంప నష్టాన్ని సానుభూతితో చిత్రించారు. తనది సమకాలీన సామాజిక దృష్టి అని చాటారు.[1]

జీవితరంగాలు :

జీవితరంగాలు కావ్యాన్ని సోమ నరసింహం రాసారు. దీనిలోని విషయం , దీని రూపం భిన్నత్వంతో కూడి ఉంది. రచయిత తనకున్న జాతీయభావంతో నేటి భారత జాతి దుస్థితికి చింతిల్లి ఆవేదనతో దీన్ని రాసారు. తనకి ఛందస్సు రాదు అని, తన అనుభవంతో దేశ పరిస్థితులని పండితుల కంటే సామరులకు తెలియ జేయాలన్న తపన ఈ రచనకు పురి కొల్పింది అని వినయంగా చెప్పుకున్నారు. వీరు గుంటూరు జిల్లా ఖాదీ గ్రామోద్యోగ్ సంస్థ మేనేజరుగా పనిచేసారు. వీరి స్వగ్రామం చీమకుర్తి గ్రామం .

1. పసుమర్తి పార్థసారథిరావు. జీవితసత్యాలు. 1993.

సమాజంలో పట్టాల రూపంలో వచ్చే చదువు కన్న అనుభవంతో లభించిన జ్ఞానాకికి ప్రాముఖ్యం ఉంది. అది సమకాలీన పరిసారాల ప్రభావంతో వస్తుంది. ఈ కావ్యంలో రచయిత దేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం వచ్చిన తరువాత ఉన్న అనేక సమస్యలపై తన దృష్టిని సారించారు.

తనకి చేనేత పరిశ్రమకి, కార్మికులతో ఉన్న బందం వలన వారి దయనీయ స్థితి కదలి వోయి ఆంధ్ర చేనేత ఆర్తనాదం శీర్షిక క్రింద పద్యాలు రాసారు.

"కనుపించదేమినాటి చీరాల పేరాల చేనేత

ప్రగతి నేడు దేవాంగపురి హస్తినాపుర్ పందిళ్ల

పల్లి ప్రాంతము ఈ పురి పాలెం ప్రాంతము పిని

పించదేమి ఆనాటి నాడెల సవ్వడినేడు"(పు:11)

అంటూ పదిళ్ళ పల్లి నుండి ఈపురుపాలెం తనకు గల చేనేత పరిశ్రమదుస్థితికి పిలపించారు. ఇంటిల్లిపాది అందరు కలసి పని చేసినా కడుపు నిండని దుస్థితికి కారణం పెరిగిన నూలు ధరలు, తరిగిన కూలి అంటూ సమస్య మూలాలకు వోయి చిత్రించారు.

దేశంలోని అన్ని సమస్యలకి మూలం పెరుగుతున్న జనాభా అంటారు. పురుషులని వేసక్టమి చేయించు కొమ్మని సలహాఇచ్చారు[1] (15).

పూజ :

అస్పృశ్యతని, కులాల కట్టు బాట్లపైన మార్కండేయులు సంధించిన అక్షర తూణీరం పూజ పద్య కావ్యం. దీని చివర అక్షర జ్యోతి (18) 2. సారాయి పిచ్చి (గేయ రూపకం) (33) ఎ.కులదురాభిమానం (గేయ రూపకం)(38) 4.

---

1. సోమసుందరసింహాచారి. జీవితరంగాలు. పుట. 1994

కుటుంబ నియంత్రణ (గేయ రూపకం - 41) 5. మానవతా సౌరభములు క్రింద వేంకట పార్వతీశ్వర కవులు, బ్రహ్మ భట్ల పట్టాభిరామ శర్మ గారు, తుమ్మల సీతారామ మూర్తి గురజాడల కావ్యాల్లో అస్పృశ్యత పై గల కవితా పాదాలని ఉదాహరించారు.

పూజ కావ్యం కవిత్వ, గేయ సంపుటి; థీసిలోని అన్ని శీర్షికలు సమకాలీన సమస్యలకు సామాజిక స్పృహ, చైతన్యం గలవి.[1]

<u>జీ.వి.యస్. మధురాద్వైతం</u> :

ఈ కావ్యం జి.వి.సుబ్రహ్మణ్యం వారి షష్టిపూర్తి సందర్భంలో వారి కవితలు అన్నిటిని కూర్చిన సంకలనం . దీనిని వీరు మల్లెమాలకు అంకితం చేసారు. సుబ్రహ్మణ్యం నిజాం కళాశాలలో విద్యార్థిగా చేరినప్పటి నుండి ఇటీవల వరకు రాసిన వివిధ ప్రక్రియలకు చెందిన కవితలను జీ.వి.యస్. మధురాద్వైతం సంకలనంగా ప్రచురించారు.

దీనిలో రాగవల్లరి, భావ సౌరభం , ఫల ప్రధానం , భక్తిరస మాధురి అనే నాలుగు విభాగాలు ఉన్నాయి. రాగవల్లరిలో మధురాద్వైత పద్య కావ్యం ఉంది. దీనినే ఈ సంకలన గ్రంథం ప్రధాన శీర్షికగా పెట్టారు. ఇందులో నూట ఎనిమిది పద్యాలు ఉన్నాయి. ఇది ఆత్మాశ్రయ రీతిలో సాగిన శృంగార రస ప్రధాన కావ్యం . దీన్ని వీరి తరుణ వయస్సులో రాసారు. అచ్చమైన ప్రేమికులకు అ మృత స్థితికి చేర్చే ప్రణయ సిద్ధి అని సి.నా.రె. పద్య ప్రక్రియ చేపట్టిన కవులు కూడా జీవిత మాధుర్యాన్ని ఇంతగా అందించలేదని బోయి భీమన్న. ఈ యన విమర్శకుడే కాదు ప్రౌఢ విద్వత్కవి ఇప్పుడు దొరకాడు దొంగాఅని శేషేంద్ర శర్మ (పు: XXi) ఈ కావ్యం గూర్చి కృతికర్త గూర్చి చెప్పారు. ప్రేయసి ప్రియుల

---

1. యువ సాహిత్య సమితి ప్రచురణ. 1995.

మధురమైన అద్వైత ప్రణయ భావన ఇందులో స్పష్టపడుతుంది. దీన్ని తన సఖికే అంకితం చేసారు కవి.

వీరు యువ భారతి సాహిత్య సంస్థలో వివిధ పదవులని అధిష్టించి దాని పుష్టికి తోడ్పడ్డారు. ఆ సంస్థ ప్రచురించిన అనుభూతి కవితా సంకలనానికి ప్రధాన సంపాదకులుగా ఉండటమే గాక ఆంధ్ర జనతకు నవతకు (యువతకు) అంకితమ్ము అన్న శీర్షికతో ఒక సీస పద్యాన్ని రాసారు.(1)

భావకిరణాలు :

చేగిరెడ్డి చంద్రశేఖర రెడ్డి రాసిన భావకిరణాలు అన్న కావ్యంలో తొమ్మిది ఖండికలున్నాయి. ఆధునిక భావవిప్లవాన్ని వస్తువుగా స్వీకరించి నవ్య మార్గానికి దారులు తీసారు. వీరు దేశియ ఛందస్సులైన ఆటవెలది, తేటగీతుల్లో వీలైనన్ని సామాజిక, రాజకీయ, ఆర్థిక, నైతిక అంశాలను సమాజానికి చుపారు.

వేమన నాటిన భావ విప్లవ వృక్షానికి, వేమన మార్గంలో పాదు చేసి అది ఫలబరితమయ్యేందుకు కృషి చేస్తున్నారు. భావం, ప్రక్రియ రెండిటిలో వేమన అడుగు జాడల్లో నడిచారు. ఈ భావ కిరణాల వెనుక హేతువాద ప్రబోధం చేసారు. ప్రకరణం చివర ప్రతి మనిషి అనుసరించవలసిన ప్రబోధం ఉండటం ప్రశంసనీయం .విరులు - నరులు అనే శీర్షికలో నరుల్లో నాటుకు పోయిన దుర్గుణాల్ని. విరుల్లో పిచ్చుకున్న సద్గుణాల్ని చక్కగా తెలియజేసి, నరులకన్న విరులే గొప్పవన్న నగ్న సత్యాన్ని ప్రతి పద్యంలో పొందు పరచారు. ఇందులో 19 పద్యాలున్నాయి.

జంతువులు, పక్షుల్లోని పరహిత తత్వాన్ని గ్రహించి జీవించ మంటు సుకృతము వికృతము అన్నా శీర్షికలోను రాసారు. పులుగులు ఆకులలములు తిని

---

1. జి.వి.సు. జి.వి.అయ్యా. మధురాద్వైతం. పై. 1996.

హాయిగా జీవిస్తుంటే కాని పనులు చేసి గడ్డి కరచదవేల (పు:38) మానవత్వం మంట గలిసిందాని ప్రశ్నిస్తారు. "కల్ల కపటం లేకుండా కోకిల పంచమ స్వరంతో పాడుతుంది. ముద్దు ముద్దుగా చిలుక పలుకుతుంది. నీ మాట కటువు, మనసు విషం" అని మానవ స్వభావాన్ని ఆవిష్కరిస్తారు (పు:39.40) పక్షవాతం వస్తే పావురాన్ని కోసుకుంటావు. దాని చేతనే ప్రేమలేఖల రాయభారాలు పంపుతావు, స్నేహంచేయలేలవు చెరపచూపుతావు ని నైజం ఇంతే కదంటారు. అలాగే కుక్క, పిల్లి, కోడి, చీమ, పాము ఆదిగా గల జంతువుల నైజాన్ని మనిషి ప్రవర్తన కన్న మేలైందని తన పరిశీలనా దృష్టితో నిరూపించారు. మనలోని లోపాలను ఎత్తి చుయించి దానవత్వం వదలి దయా, క్షమ, ప్రేమ, త్యాగం వంటి గుణాలు పెంపొందిచుకో అంటారు.①

ఆంధ్ర బాల :

ఆంధ్ర బాల అన్న పద్య కావ్యాన్ని చేగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తేటగీత ఛందస్సులో రాసారు. 1995లో ఆంధ్ర భారత కవిత్రయం మీద, కవిసార్వభౌమ శ్రీనాధుని పై రెండు ప్రత్యేక కావ్యాల్ని ముద్రించారు. అయితే 1996లో ముద్రించి ఈ కావ్యంలో ముందు రెండింటిని కలుపుకొని ముద్రించారు. ఇది కవుల చరిత్ర. సాధారణంగా కవుల చరిత్ర గద్యం లో రాస్తారు. ఈ విధంగా పద్యంలో కవుల గూర్చి ప్రత్యేకంగా రాయటం సాహిత్యంలో కొత్త కాదు. అవతారికలో పూర్వ కవిస్తుతిలో ఆయా కవుల మేలైన మార్గాలను పేర్కొనటం వాని పునాదుల నుండి భవిష్యత్ నూతన మార్గాలను వెతకటం కవి కులానికి సహజమే.

ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా కవుల చరిత్రను తొలి సారిగా పద్య రూపంలో ఘనత బండ్ల సుబ్రహ్మణ్యం గారికి దక్కుతుంది. కళాశ్రీ అన్న

---

1. చేగిరెడ్డి, చంద్రశేఖరరెడ్డి. ఛాయకిరణాలు. చి. 1996.

కావ్యంలో నన్నయ నుండి పోతన వరకు గల ప్రముఖ తెలుగు కవుల గూర్చి గానం చేసారు. ఇది ప్రథమ భాగం . మిగిలిన భాగాలు వెలుగు చూడలేదు.

చంద్రశేఖర్ తెలుగు, చరిత్ర విభాగాలలో ఎమ్.ఎ. పట్టాలు పొందిన వారు. కాబట్టి మల్లియ రేచన నుండి పర్వూరి సింగన వరకుగల డెబై నలుగురు తెలుగు కవుల చరిత్రని పద్య కావ్యంగా మలిచారు. వీనిలో కవుల పుట్టు పూర్వోత్తరాలేగాక, వారి గ్రంథాలని, వారి వారి కవితా రీతులని అక్షర బద్ధం చేసారు. ఇంత మంది కవులను నూట పదిహేను పుటలు మూడువందల పద్నాలుగు పద్యాల్లో కుదించారు. ఆయా కవుల మీద వున్న వాదోపవాదాలను వదలి; తెలుగు సాహిత్యానికి వారు చేసిన కృషిని వారికి సాహిత్యంలో ఉన్న స్థానాన్ని పిల్లలకు తెలిసే విధంగా రాసారు. దీనికి ఆంధ్ర బాల అనే మకుటంతో రాసారు.(1)

ఓ తెలుగు బిడ్డా!

ఓ తెలుగు బిడ్డ అనే ముక్తక కావ్యాన్ని నాగభైరవ దేశింగ రావు రాసారు. వీరు నాగభైరవ కోటేశ్వర రావు సోదరులు. వీరి రచనలు కొన్ని పత్రికలలో ప్రచురితాలు. ఆరుద్ర రాసిన కూనలమ్మ పదాల వలె, ఈ యన ఓ తెలుగు బిడ్డ అన్న మకుటంతో రాసిన పద్యాలను అదే పేరుతో ఆయన మరణానంతరం నాగభైరవ కళా పీఠం వారు ముద్రించారు. ఇందులో యాభై ఎనిమిది పద్యాలు ఉన్నాయ్. దాదాపు అన్ని నీతి బోధకాలు.

గాంధీ మరణం నుండి బీజింగ్ లో జరిగిన మహిళా సదస్సు వరకు గల ఎన్నో అంశాల పై రచయిత దృష్టిసారించారు. రాజకీయనేత లోఫర్సు, అధికారులు డాపర్సు అందురే బోఫర్సు (2) అంటూ స్కాముల స్వాములన్ని

" ఐదేండ్రల కొక తడవ

---

1. చి. చం. శే. రై. ఆంధ్రబాల. జి. 1996

అడుగు ఓట్లను భడవ

తగలేయు నీ పడవ"అని ఎలక్ష న్ల వల్ల దేశ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని చిత్రించారు (పు:3).

గ్రామంలో పాడి పంటలు పట్నాలకి తరలి పోతున్న సత్యాన్ని (పు:4), అధికారాన్ని శాసిస్తున్న గూండాలని (పు:7) ఖండించారు. అధిక సంతానం అన్నిటికనర్థము. ~~ఆది~~దేశద్రోహం అని జనాభా సమస్యని (పు:8) నేడు దేశం ఎదుర్కొటున్న ప్రధాన సమస్య విద్యుత్తు దీసిని

" విద్యుత్తులో కోత

వినియోగి తలరాత

బిల్లేమో పెను మోత "అంటూ వాస్తవ చిత్రణ చేసారు. వీరి దృష్టికి వచ్చిన ప్రతి సమస్యని చిన్ని పద్యంలో అద్భుతంగా వెలువరించిన విధం అబ్బురం . ఈయన కొన్ని గేయాలు, సింహం పెళ్ళి అనే కథానిక రాసారు (1) (పు:16).

రసవాహిని :

రసవాహిని ఖండ కావ్య సంపుటి పోతరాజు వంశంలోని డా: ప్రసాద రాయకులపతి రాసారు. వీరు దార్శనికులు వీరు అనేక ప్రాంతాల్లో మంత్ర యోగ దీక్షలో తపస్సు చేసారు. ఆధ్యాత్మిక విద్యతో పాటు మల్ల, ముష్టి, భారోద్ధరణ విద్యలో (బాక్సింగ్ , రెజిలింగ్) ప్రావీణ్యం కలవారు. ప్రముఖ అవధాని, ఆశుకవి కేసరి, ప్రౌడభారతి, కవిమల్ల, సరస్వతీ కంఠాభరణ మొదలైన బిరుదులు ఉన్నాయి. వీరెంత గంభీరులో అంత సౌ మ్యులు పోతరాజు వంశంలోని

---

1. నాగభైరవ, వేశంగరావు. ఓ తెలుగు బిడ్డా! సుబ్బన్నపల్లి. 1995.

పాండితి ప్రకర్ష ధారశుద్ధి వీరి రూపం దాల్చిందని గొల్లపూడి ప్రకాశరావు గారన్నారు.[1]

రసవాహిని శీర్షికని బట్టి కవిత్వం రస రూపంలో ప్రవహించిందని వీరి కవిత్వం రస రూపంలో మూర్తీభవించిందని భావించవచ్చు. దీనిలో ఇరవైఐదు ఖండికలున్నాయి. ప్రతి ఖండిక శైలీపి న్యాసంలో పిలసిల్లుచున్న ప్రౌడకావ్యమిది. సమర్చన తన సోదరుడు ఆంజనేయ ప్రసాదుని నాపై నీకున్న ప్రేమ ఎంతటిదో ఈ సాహిత్యం ఈ కళలు ఊహించడానికి చాలవంటారు (పు:8). అది మహాసౌందర్యమది భావదేవత/అది స్వాప్నికానందమది మనోజ్ఞ తన కావ్యాన్ని సమర్పణ కావ్య కంయకకు అర్పించారు (పు:2).

కావ్యదేవి, ప్రణతి, ఆదర్శము,కాంతి కైశికి, సుమనోంజలి, భావదేవి, కవిత భావార్చన, గీత అనే ఖండికల్లో భావాన్ని, కవిత్వాన్ని, రసాన్ని గూర్చి రాసారు.

సుమనోంజలిలో;

"పదవే భావకురంగీ / పదముల సాగింపు మాట పాటలతోడన్ ( ) ఉద్రేక భారమిది - ఓర్వగ లేను దేవీ ( ) అంటూ భావాదేవి"అనంటం బట్టి గ్రహించ వచ్చు.

పాశు పతాస్త్ర సాధన కోసం వోయె పిజయునికి పిజ యోస్తు మాధర్మ రాజేంద్ర తమ్ముడె అంటూ అర్జునుడిని గూర్చి కీర్తించింది. గంగా దేవి పవిత్రతను గూర్చి భగీరథిలో, మహాభారతం లో అధికభాగం అనువాదం చేసిన తిక్కన మూర్తిని కవిబ్రహ్మ ఖండికలో చిత్రించారు. పింత ప్రకృతి, సందేశము ఖండికల్లో కుకవులను రంధ్రా న్వేషణ చేసి విమర్శకులను అధిక్షేపిస్తూ సూటిగా

---

1. గొ. ప్ర. రా. ప్ర. జి. సా. ప్ర. (సం 2) పు: 142

విమర్శిస్తూ రాసారు. వీరి ప్రతిభని, కావ్య నిర్మాణ శైలిని, ధారా శుద్ధిని ఎవరు ప్రశ్నించరు, ఉదయాంధ్రము (ఆత)

మహాంధ్ర నిర్మాణానికి మంత్రి తిమ్మరుసు ప్రజ్ఞని కీర్తించారు శైలికి

" పెద్దన్నయ్యను మోసపుచ్చి యెదియో ప్రేలించి లాలించి ఆ
ద్రౌద్దామాయల మారి - ధ్రౌపదిని కొప్పుం బట్టి కన్గీటి తా
నెద్దేవా యొనరించినాడు సభలోనే వస్త్రముల్ దీయుచూ
రద్దం జూచిన భర్తలైదుగురు లేరా? వారు సైరింతురా? (1) (20)

ఐంద్రీ సాహస్రి :

ప్రసాదరాయ కులపతి కలం నుండి జాలువారిన పద్య కావ్యాలు శివసాహస్రి, అం బికాసాహస్రి; ఐంద్రీసాహస్రి అనేవి. వీటిలోని సాహస్రిని బట్టి వేయి పద్యాలున్నాయి చెప్పవచ్చు. శివ సాహస్రి శివ స్తుతికి చెందింది. మూడువందల శ్లోకాలు, ఏడువందల పద్యల్లో పరమేశ్వరుని ప్రార్థించారు. శివసాహస్రి, అంబికా సాహస్రి ఈ పరిశోధకునికి లభించలేదు. ఐంద్రీ సాహస్రి కావ్యంలో దివ్య భూమిక, అనురీసప్తశతి, ఆంధ్రీత్రిశతి అనే మూడు అంశాలున్నాయి.(2)

బాపూజీ :

ఈ బాపూజీ కావ్యాన్ని సంస్కృత ఆంధ్ర, ఆంగ్లభాషల్లో విశేష పాండిత్యం గల వోలూరి హనుమజ్జానక శర్మ రాసారు. వీరు కందుకూరి మండలం ఉప్పల పాడు గ్రామంలో జన్మించారు. వీరు ఆధునికత కంటె ఆర్షధర్మాన్ని అభిమానిస్తారు. వీరి బాల్యం గుంటూరు మండ లం లోనూ, విద్య

---

1. ప్రసాదరాయకులపతి చ.సహస్రాబ్ది గు.
(2) ప్ర.కు. ఐంద్రీ సాహస్రి గు.

ఉద్యోగాలు నెల్లూరు మండలంలోను జీవించారు. ఈయన కవి, నాటక కర్త, విమర్శకులు. వీరికి దేశాభిమానం ఎక్కువ కాబట్టే వీరు ఝా న్సీ లక్ష్మీబాయ్, బాపూజీ కావ్యాలు రాసారు.

మాతృ దేశ దాస్య శృంఖలాల్ని త్రుంచిన అహింసా వీరుని కరుణ రసపూరితమైన జీవిత గాథ బాపూజీ. ఇది పద్య కావ్యం హిందూ ముస్లిం సఖ్యతని ఆశించిన రామ రాజ్య ప్రవక్తకుడిని హిందు వే కూల్చి వేసాడు. ఆయన మరణాన్ని తెలుగు నేలలోని కవులు వర్ణించారు. ఈ క్రమంలోనే హనుమజ్జానకి శర్మ కన్నీరు కార్చారు. ఆ కన్నీరు ఈ కావ్య రూపం దాల్చింది. దీనిలో నూరుపద్యాలున్నాయి. దీన్ని రెండు భాగలుగా విభజిస్తే మొదటి భాగంలో బాపు చివరి రోజులు మరణం . రెండో భాగంలో బాపుకొసగిన అశ్రుతర్పణం .

ఈయన సాంఘిక ఇతివృత్తం గ్రహించి 12 ఖండాలుగా నాలుగు వందల పద్యాలతో నాయకోదయం కావ్యం రాసారు. ఈయన రాసిన వాటిలో గుణంలో, పరిమాణంలో ఎన్నదగింది నలచరిత్ర. ఇది శ్రీనాథుని శృంగార నైషధం వలె పరిణయంతో ఆగక జీవిత మొత్తాన్ని సంపూర్ణంగా రాసారు.[1]

నాతో పదిమంది :

నాగభైరవ ముద్రించిన రచనల్లో ఈ పద్య కావ్యం చివరిది. ఆంధ్రుల చరిత్రని రాస్తున్నారని పినికిడి. ఇందులో నన్నయ, తిక్కన, ఎర్రన, శ్రీనాథుడు, పోతన, వేమన, గురజాడ, శ్రీశ్రీ, సినారె అనే తొమ్మిది మంది ప్రాచీన ఆధునిక కవులపై ఖండికలు రాసారు. వీటిలో మాత్ర, దేశీ, వృత్త ఛందస్సుల్లో రాసారు. ఒక్కొక్క ఖండిక ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాలకి నిలువుటద్దం .

ధరణి నీయంత నష్ట జాతకుడులేడు (పు:13) అని శ్రీనాథుని మూర్తిని బొమ్మ కట్టించారు. ఇవన్ని వీరి అనుభవం నుండి పుట్టినవి.

---

1. గా.ప్ర.రా.ప్ర.జీ.సా.ప్ర. (సం 2). పు: 152-152

వీరు తెలుగు అధ్యాపకులు కావటం సాహిత్య చరిత్రని పద్యాల్లో రాస్తే ఎలా ఉంటుంది అంటే ఇదుగో ఈ కావ్యం నిదర్శనం .

ఏ మాత్రం అవకాశం దొరికిన స్థానికతని వదలరు కోటేశ్వరరావు "గుండ్లకమ్మ తరంగములపై/కొనగదేహమదెంతగ మురిసెనో/యను నాదు భావన/ముంచి వేయును తన్మయమ్మున"(పు।10) అని తన్మయత్వం చెందుతారు. ఆటవెలదుల్లో వేమన తత్వాన్ని, ముత్యాలసరాల్లో, గురజాడని యుగ కర్తగా చిత్రించారు.

" తన ఎత్తుకి/జ్ఞాన పీఠాలు చిన్నవి

తన లోతుకి/విశ్వంభరలు వొట్టివి"(23) అని సినారె ఔచిత్యంగా చిత్రించారు.(1)

గేయ సంపుటి :

నాగి శెట్టి వేంకటేశ్వర్లు ఉముద్రిత కావ్యమిది దీనిలో 26 గేయాలున్నాయి. ప్రధానంగా ఓటు వేటు ఏడుకొండలవాడు, మధుర మరణం , నిర్వచనాలు, డబ్బు పై రాసిన గేయాలు ఉన్నాయి.

ఇందులోని గేయాల్ని సమకాలీనత, సామాజిక స్పృహతో అలరారుతున్నాయి. ఉదాహరణకు డబ్బులో

" డబ్బు డబ్బోయని కలువరిస్తాం చివరకు

డబ్బు లేని వానిని దూరపు చూపు చూస్తాం

డబ్బంటే చాలు దొమ్మిమైన చేయిస్తాం

కాసు రూపపు డబ్బు కావలె కాని

1. నాగభైరవ, కోటేశ్వరరావు. నాతోపడిమంది. గు.ప 1996.

ఆధ్యాత్మిక డబ్బు కూడ అవసరమెంతో

కలకాలముండే డబ్బు కీర్తియే "

కావున కావాలి పరిమితి ఈ డబ్బు పిలువకు.... అవసరమైన వరకే డబ్బుండాలంటారు.

జ్వాలా ముఖి:

జ్వాలాముఖి గేయ ఖండికల సంపుటిని రెంటచింతల రాధా మోహన్ రాసారు. వీరు శ్రీశ్రీ వంటి ప్రముఖ వచన కవులపై పోటీగా ఈ కావ్యం రాసారు. ఇందులో అక్కడక్కడ వీరు పరనిందకు దిగారు అని ప్రకాశరావు గారన్నారు.

" గేయమనుచాన స్వాభావకీయమనుచు

బట్లను విప్పి నగ్నమై వచ్చి నిలిచె

చవుక బారైన ప్రజల కుత్సవము కలిగె

పాపమేమి సేయును శాస్త్ర బద్ధ కవిత నిండు ముసుగున తలవంచి నిలచి యుండె"అంటూ వచన కవిత్వాన్ని నగ్న సుందరితో పోల్చారు.

" గేయకవీ ఇక సెలవు

నలుగురు చదవాలని - చదివి తన్ను మెచ్చాలని

మేకతోలు కప్పాలని - మీచుట్టు తిరుగుతాడు

వద్దన్నా - వినిపించుకోడు

1.

గేయాల గొండ్రాసిగాడు

వాడే తెలుగు కవిగాడు" అని తన సమకాలీన గేయ కవులను అధిక్షేపిస్తూ సూటిగా విమర్శకు దిగారు. సమత ఖండికలో "ప్రణయ మకరంద దేవి కవనం గానం చేసారు. 'మన పూర్వ కవుల గుంపు, వర్గ కలహాల పేరుతో నేటి వారు సమత సమతంటు చత్తురేల/నీవు చచ్చిన సమత రాదంటారు. వీరు మానవతా వాదులు.[1]"

రామలీల :

శ్రీరాముని మహిమని వర్ణిస్తూ కామ రాజు వెంకట కృష్ణయ్య రామలీల కావ్యాన్ని రాసారు. భక్తి ఉద్యమంలో భాగంగా శైవవైష్ణవ భేదాల్ని వదలి వాటి సమ న్వయానికి ఇందులో ప్రయత్నించారు.

దీనికి తులసీ దాసుని రామచరిత మానస్ కొంత వరకు అధారం . ఇది పదమూడు వందల కు పైగా గద్య పద్యాలతో, తొమ్మిది ఆశ్వాసాల తో కూడిన బృహత్తర చంపూకావ్యం.

పేరుకి ఇది రామలీల అయినా శివలీల లే అధికం . స్వయంగా పరమేశ్వరుడే పార్వతితో శ్రీరామ మహిమని వివరించటం ప్రధాన కథ. తొలి మూడు ఆశ్వాసాల్లో సతీ చరిత్ర, కామదహనం , పార్వతీ పరిణయం వర్ణించారు. సప్తమ, అష్ట మాశ్వాసాల్లో రావణుని చరిత్ర ఉంది. ప్రతి ఆశ్వాసంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా శ్రీరాముని గుణ విశేషాలు కీర్తనం కనిపిస్తుంది. ఇది రామ భక్తి భావంతో నిండిన కావ్యమే గాని రామాయణం కాదు.

---

1. క,శం.శా.క,రా.వ్య.మూ. ప్ర.జి.రా.కే.చ. పు: 203-204
గా,ప్ర.రా. ప్ర.జి.సా.ప్ర.(సం 1) పు: 77-78.

దీన్ని రాసిన కవి దక్షిణ భారతీయుడు. దీనికి ఆధారం తులసీదాసకృతి కాబట్టి దీనిలో ఉత్తర, దక్షిణ భారత సంస్కృతుల వారధిగా నిలుస్తుంది.

భారతాభ్యుదయం శబరబాల అనే కావ్యాన్ని కోట సుబ్రహ్మణ్య శాస్త్రి రాసారు. వింధ్యా రణ్య ప్రాంతంలో ఆటవిక దాడికి లోనై తల్లి దండ్రుల్ని కోల్పోయిన ఇద్దరు పిల్లల్ని ఇద్దరు వ్యక్తులు పెంచారు. వారిలో బాలుడిని సద్బ్రాహ్మణుడు, బాలికని ఆ అరణ్యానికి అధిపతి పెంచారు. కథని బట్టి శబరబాల కథా నాయకుని శాంత స్వభావం , తపశ్శక్తిని బట్టి, భారతాభ్యుదయం ఔచితీ వంతాలని చెప్పవచ్చు. ఈ కావ్యం పరిమాణంలో చిన్నది. అయినా పాఠకుల చేత చదివించే గుణం దీనికి జీవ గర్రా అని వేటారి శివరామ శాస్త్రి అనటం వల్ల దీన్ని ఉత్తామ శ్రేణికి చెందిన కావ్యమ్గా చెప్పవచ్చు.

కవి శబరబాల ముగ్ధ ప్రణయాన్ని వర్ణించారు. వీరిద్దరు తొలి చూపులోనే పరస్పరం ప్రేమించుకుంటారు. కాని వ్యక్తం చేసుకోరు. వీరిద్దరిని చూసి ఈడుజోడుగా భావించి వివాహం చేయటంతో కథ సుఖాంతమవుతుంది. శాంత, శృంగార రసాల మేలి కలయిక ఈ కావ్యం . స్వభావ సుందరమైన వర్ణనలున్నాయి. ముని కుమారుని శబరులు కాళికి బలివ్వటానికి తెచ్చినపుడు "పండు సిప్పులుచల్లు చండ దృక్ప్రసరంబు/క్షీరాబ్ధి తరగల జిందులాడె నంజనా చలకాంతి నదలించు తనరుచుల్/కనకాద్రి తటి దాకి వెనుక కొదిగె మింటి రిక్కల రాల్చు మేటి యా శేరోష్ణ/శాంతాబ్ధి పై కొన జడతబూనె/ నద్రుల నెగజిమ్ము, నౌదాత్యపుబిశాచి / పరతత్వ దృష్టికి జడత బూనె. భూత సంతతిలో గ్రొత్త పొలువుపొడమె/తన్ను దామోసగించిన తలపు పుట్టె/ మేరుగిరి పొంత దానున్న తీరుదోచె/దన్నుదామోసగించిన తలపు పుట్టె"అంటూ వారి స్వభావాల్ని వర్ణించారు.

దీనిలోని తొలి భాగం శబర పతికి, రెండవ భాగంలో ముని స్వభావాన్ని చిత్రించారు.

రామనామ తారకమంత్రాల సమ్మేళనంతో భక్తులకి సుఖం కలిగే విధంగా శ్రీరామ తారకము అనే కావ్యాన్ని. సుబ్రహ్మణ్య శాస్త్రి రాసారు. బాలకాండమాత్రమే రాసారు. కాని వీరు మూలాన్ని యథాతథంగా అనుసరించ లేదు. దీనిలో ని ఐదు ప్రధాన ఘట్టాల్ని ఖండాలుగా విభజించారు.[1]

తెలుగు సహిత్యంలో బుద్ధ చరిత్రతో తిరుపతి వేంకట కవులు బౌద్ధ సిద్ధాంతాన్ని వ్యాప్తిచేసారు. వీరిని అనుసరిస్తూ గిద్దలూరి వేంకటేశ్వర్లు ధర్మ గీతా రాసారు బుద్ధుని వన విహారంతో ప్రారంభమై ప్రబోధంతో ముగుస్తుంది. శృంగార శాంత రసాల సమ్మేళనం . బుద్ధుని బోధల్ని ప్రధానీకరిస్తూ రాసారు. వన విహారం చేస్తున్న హంస పేదల కష్టాల్ని వర్ణించుట, చెన్నడు తానే నగర సందర్శనం చేయించి వైరాగ్యం వైపు మనసు మల్లేట్లు చేసే ఘట్టాలు మూలకథకి చేసిన మార్పులు భర్తతో వనవిహారం చేసే వసుంధర వర్ణన మనోహరంగా చేసారు.

"జింక యొక్కటి యువరాజ్ఞ జింక కనులు
గాంచి సిగ్గున తలవంచి కాలికొలది
గాలితో పందెమున్ వేసే గారణమ్ము
సుంత నిశదమ్ము కాదేమి చోద్యమొక్కో?" హంస ద్వారా సామ్యవాదాన్ని చెప్పించటం ఆ సిద్ధాంతంపై కవికిగల గౌరవాన్ని తెలుపుతుంది.

చెన్నడు పేదసాదల పక్షం వహించి వాదిస్తాడు

---

1. గా.ప్ర.రా. ప్ర.జి.సా.ప్ర.(సం।) పు: 127-129.

"తలక్రిందై ప్రణయాబ్ధి వీచికల చింతన్ గ్రొత్త స్వర్గమ్ములన్
మొలవన్ జేయుచు రిత్తకోరికల సాముల్ సేయవా విప్లవ
ప్రళయోష్ణప్రతిభా ప్రగాఢ జనిత ఘ్రోగ్భాగ వాతావళుల్
జలధిన్ ముంచెలెనావతోడ మిముఁరాజా! కొంచెమూహింపుమా! "

సమసమాజ నిర్మాణం పట్ల వీరికి గల గౌరవాన్ని ఈ కావ్యం తెలుపుతుంది. పాడుబడిన గోడలు, సిట్టాడి కొంప దానికి బొంత రేకుల తలుపు, పాడుబడిన కుండలు మొదలైనవే మాసంపదన్న పేదల దుస్థితిని ఇందులో చిత్రించారు.[1]

నాయక మణి కావ్యాన్ని రామచంద్రుని పార్వతి రాసిన చారిత్రక కథా కావ్యం . ఈమె రామచంద్రుని వేంకట శేషయ్య సతీమణి. శింగరాయ మండలం లోని పాకల గ్రామం .

శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి ప్రఖ్యాత కథ ఇది. పాండ్య చోళ రాజులు విజయనగరానికి సామంతులు. చోళరాజు పాండ్య రాజ్యాన్ని అధర్మంగా ఆక్రమించాడు. పాండ్య రాజు రాయల తో మొరపెట్టుకోగా, తన సేనాని నాగమ నాయకుని పంపి పాండ్య రాజ్యాన్ని ఆక్రమింప చేస్తాడు. కాని నాగమ నాయకుడు అధికార కాంక్షతో పాండ్య, చోళ రాజ్యాల్ని ఆక్రమించి పరిపాలన చేస్తాడు. రాయలు దీనికి కోపించి నాగమ నాయకునిపై అతని పుత్రుడు విశ్వనాథ నాయకుని పంపాడు. విశ్వనాథ నాయకుడు తండ్రిని జయించి రాయల అనుగ్రహాన్ని పొందటం ప్రధాన కథ.

దీన్ని రాజ్యాపహరణము, స్వామి ద్రోహము, ధర్మపాలన అనే మూడు భాగాలుగా విభజించి రాసారు. ఈ కవయిత్రి గ్రంథ ప్రారంభంలో తన

---

1. ఆంధ్ర. (సం ప్ర 2). పు: 15,16

భర్త. సాహచర్యం వల్లనే కావ్యాన్ని రాయగలగానని అది తన అదృష్టమని అంటుంది. కుంటుపడనిశైలీ వీరిదంటారు గొల్లపూడి ప్రకాశరావు.

" నేనేమి వొరపాటు లేసియట్లుగ లేఖ/జదివితినే యను సందియంబు

నాకు నమ్మిక పుట్ట నడచిన సేనాని/వెడగయ్యెనే యను విస్మయంబు

ఆతని వ్రాలగునాతథ్యముగసిది/కాకున్న నెవరిదన్ కళ వళంబు

కొండొక డెవడెన్ని గుండెలతోనెట్లు/వ్రాయ గల్గు నటన్న రాజనమ్ము

స్వామి కీ గతి దోహంబు సలిపినట్టి/కుమతి గూల్పక విడనన్న క్రోధ భరము

తనను హృత్కంధయందున బెనుతుఫాను/రేప నెద్దియు దోపక భూ పుడుండ "

అంటూ రాయల హృదయ విష్కరణ చేసారు. వీర రస ప్రధాన కావ్యం దేశభక్తి పూరితం .

చిలక పాటి సీతాంబ అష్టాదశ వర్ణనాది ప్రాచీన ప్రబంధ పద్ధతిలో పద్మినీ పరిణయ ప్రబంధం రాసారు.

పద్మ నాయక తేజము లేదా బొబ్బిలి బెబ్బులి అనే చారిత్రక కావ్యాన్ని సుకన్య పరిణయము అనే పౌరాణిక కావ్యాన్ని యాచమనేని మాధవ రావు రాసారు.

కందుకూరి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర పుర గ్రామ వాసి ఓంకారం వేంకట రాజు, తులసీ దాసు జీవిత చరిత్ర భక్తి బావంతో రాసారు. వీరి పద్య రచన సరళంగా ఉంటుంది. ఉదాహరణకి

"దవళ్లాయతాక్షుని దర్శించు మానవ/జన్మము జన్మమౌ జగతిలోన
జలజాక్ష నాకుబు జెపియింస జాలని /నోరు నోరే గాదు ఊరగుంట"

భార్గవ రామ చరిత్ర మహా కావ్యాన్ని అనుముల వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి రాసారు. దీన్ని రెండు వేల పద్య గద్యాలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. వాయు పురాణ, మహా భారతాదుల సహాయంతో చారిత్రక దృష్టితో రాసారు. పౌరాణిక పాత్రకి చారిత్రక దృష్టి అద్దారు. ఈ కావ్యాన్ని హరిహర నాథునికి అంకిత మివ్వటం విశేషం . వీరికి తికన అభిమాన కవి అని కావ్య అంకితాన్ని బట్టి చెప్పవచ్చు.

దేశకాల మర్యాదల్ని అనుసరించి ఒకానొక సామరస్య స్వభావంతో కవి కావ్యంరాయటానికి వీరి ఉద్దేశంగా దీన్ని బట్టి చెప్పవచ్చు.

ఒకప్పుడు భరతఖండంలో పండెండు సంవత్సరాలు వర్షం కురియక క్షామం వచ్చి కరువు కరాళ నృత్యం చేసింది. ముసిజనులు

మాంధత్రడనే రాజు వద్దకు వెళ్ళి వేడగా ఆయన మేఘునిపైకి నారి సారించాడు దానికి భయపడిన మేఘుడు వర్షాన్ని కురుపించాడట.

"జలందముల్ ముని తప: ఫల సంచయమునట్ల/కార్కొని పిను వీధిగ్రాల దొడగె
నుత్తుములు కుపితర్షి హూకారముల యట్ల/కడు కొని చెవుల జీకాకొ పటిచె
మెత్తువులు నృపుదృగున్మిషరంశుతతులట్ల/గిటికొని దెసలు గ్రిక్కిరయనెరసె
కరువలి మాంధాతృ వరకటాక్షమునట్ల/గురుకొని ప్రజల యాదరము పెనిచె
చిట పటుల తొడ నల్లన వొటమరించి/తటతట ధ్వని నంతంతదళముకొనుచు
తాపసశ్రేణి సుకృతామృత స్రవంతి/వొరలి పడినట్లు పెంవాన గుటియ దొడగె"

అని వర్ష వర్ణన చేసారు.

గులాబి విలాపం :

పుష్ప విలాపం ద్వారా కరుణశ్రీ జీవకారుణ్యాన్ని ప్రచారం చేయటం ద్వారా వారి ప్రభావితులైన అరుణ శ్రీ ఈకావ్యాన్ని రాసారు. వీరిది కందుకూరు ప్రాంతం . ఇందులో గులాబి తనని జవహర్ లాల్ ధరించ లేదని విలపిస్తుంది. జవహర్ మరణంతరువాత ఒక గులాబి బాల తన తల్లితో తన బాధని చెబుతుంది. తల్లి నుండి జవహర్ జీవిత గాథలు విని వొంగి వోతుంది. ఇది కరుణ రసభరిత గాథ. ద్రాక్షపాకంలో సులభశైలిలో రాసారు. వీరిపై కరుణశ్రీ, జాషువా వంటి కవుల ప్రభావం ఉంది. జావహర్ అస్పృశ్యతా నివారణకు చేసిన కృషిని చిత్రించారు. ఉదాహరణకు;

తొట్టెంపూడి కోటయ్య మేఘాలపై తొమ్మిది పద్యాలు రాసి నవమేఘ మాలిక అన్న పేరు పెట్టారు. కర్షకుల పై జాలి చూపమని మేఘాల్ని అడగటం వీరికి గల మానవతా దృష్టికి నిదర్శనం .

శోభరాల సత్యనారాయణ స్నేహమయి, రాగమయి అనే రెండు కావ్యాల్ని రాసారు. వీరిది పేరాల గ్రామం . స్నేహమయిలోని కథ కళాశాలలో సాగిన ప్రేమికుల ప్రణయ వృత్తంతం . ఇందులోని నాయకుడు తన క్లాస్ మేట్ నాయికకు మలయానిలునితో సందేశం పంపుతాడు. పంపిన సందేశం ఏమవుతుందో నన్న భయం . సందేహం మనస్సులో పొడచూపుతుంది. దీన్ని సందేహాడోల భాగంలో వర్ణించాడు. పూర్వం పంపిన సందేశనికి సమాధానం రాక పోయేప్పటికి పుంస్సందేశం పంపిస్తాడు. ఈ కావ్యమంతా ప్రణయాన్ని వర్ణించారు. నిర్మల హృదయంలో ఉద్భవించిన పవిత్ర ప్రేమభావ పుంజం . నాయకుని వేదనకి ఈ క్రింది పద్యంలో మనోహరంగా చిత్రించారు.

" పున్నమ రేలలో వలపుష్కించి ఫలించు వినోద వేళలో
కన్నియ సుప్రసన్న మగు కమ్మని వెన్నెల పాల వెల్లిలో
తిన్నగ కేలు కేలు గొని తీయముగా విహరింపకుండినిం
కెన్నిది నాలుసీవచట నేసిచటన్ దపియించి పోవలెన్. "

వారి ప్రేమకి కుల భేదం ప్రతి బంధకంగా కనిపిస్తుంది. కులాలు ప్రేమకు ఆటంకం కారాదని కులవ్యవస్థని నాయకుడు విమర్శిస్తాడు. కులం గిలం అనుకోవాల్సిన పని లేదు శిలా, మధ్య యుగాల్లో ఏ కులాలున్నాయి? ఆ తరువాత పుట్టిన కులాల్ని తెలివిగల వారు తమ స్వార్థానికి ఉపయోగించి గొప్ప వారమని 'గోతులు గోసిరి జ్ఞాన హీనులన్' అంటారు.

రాగమయి అంతస్థు అనేది ప్రేమకు ఏవిధంగా ఆటంకం అవుతుందో నిరూపించిన చారిత్రక కథ కావ్యం . రామప్ప, మహారాజ్ఞి రుద్రమ నాయకనాయికలు రామప్ప ఆస్థాన శిల్ప కారుడు. అతని ప్రతి శిల్పంలో రుద్రమ గోచరిస్తుంది. రుద్రమ యువరాణి అని తెలిసి దేశం వదలి ఎటో వెళ్ళి పోతాడు. రుద్రమ ఆతని ఎడబాటుకి చింతిస్తుంది. దీనిలోని చారిత్రక సత్యం మనం నిరూపించలేం. నందీశ్వరుడు, కాముని పున్నమి, నిరీక్షణ, శిల్పదర్శనము, నిర్వేదము, అనుతాపము అనే ఆరు భాగాలుగా ప్రధాన కథని విభజించారు. వీరి ప్రేమ వైవాహిక దుర్విధ కారణం . వీరిద్దరిలో త్యాగం చూస్తే కర్తవ్యోన్ముఖమైన రుద్రమదే ఉదాత్తమైంది. వీరి రెండు గ్రంథాల్లో పిప్రలంభ శృంగారాన్ని వర్ణించారు.

"విరులవి యెన్ని యున్న గనుపెట్టె మధురవ్రతమేల పద్మినీ
పరత బరిభ్రమించు? శతపత్రము మిత్రుని జుచినన్ వికస్వరమగునేల? యేల కలువల్ వికసించు గలానిధిన్ గనన్
బరగ బరస్పరానుగత భావరహస్య మెఱుంగవచ్చునే ."

మేఘసందేశము :

వేంకటసుబ్బయ్య రాసిన అనువాద కావ్యం ఈ మేఘసందేశం . మహాకవి కాళిదాసు సంస్కృత భాషలో దృశ్య, శ్రవ్య కావ్యాలు చేపట్టి రెండింటిలో అద్భుతమైన రచనలు చేసారు. వీరి మేఘశందేశం భావాత్మకమై, ఊహాలోకంలో విహరింప చేస్తుంది. అందులో మొదటి భాగం రసవంతం . వీరి ఈ భాగాన్ని ఆంధ్రీకరించారు. ఇది స్వేచ్ఛానువాదం కాదు. అనుకరణ సంస్కృతాంధ్ర భాషలో వీరికి గల పాండిత్యానికి ఇది నిదర్శనం .

అనంగపేల:

అనంగపేల సంస్కృత సాహిత్యంలో శృంగార ప్రధానమైన పంచ బాణ విలాసము, శృంగార తిలకము అనే కావ్యాల సౌందర్యాన్ని తెలుగులో ప్రతిష్ఠించటనికి కేతవరపు వేంకటరామ కోటి శాస్త్రి అనువదించారు. శృంగార తిలకం కేవలం ఇరవై రెండు పద్యాల లఘు కావ్యం . లోకంలో దీన్ని కాళిదాసు రాసాడని వాడుక కాని పరిశోధకులు అర్యభట్టు రాసాడని స్థిరీకరించారు.

వీరి అనువాదం గూర్చి పరిచయం రాసిన చలమచర్ల రమ్గాచార్యులు గారు మూలాన్ని కాదనని అతి స్వేచ్ఛ కాన రాదు. మూల విధేయం , స్వభాషలో సారళ్యంగా విషయాన్ని అందించుట అనే లక్షణాలు ఇందులో ప్రస్ఫుటం (4).

ఇది సంభోగశృంగారం ప్రధానమైన కావ్యం . శ్రీకృష్ణుని, గోపికలతో గావించిన శృంగారం వర్ణించారు. సంభోగ శృంగారమైనప్పటికి భక్తి పూరితమగుట వలన అశ్లీలత స్ఫురించదు. ఏ విధంగానైన భగవంతునిపై బుద్ధిని నిలుపుట ముక్తికి హేతువు అంటారు (8) ఉదాహరణకు ;

"చెదరిన కేశపాశ మొక చేతను వేఱొకటన్ కుచమ్ములన్
కదులయి జారుపయ్యటను పట్టుక అంకితవేశ చందనం
బొదిలిన మేన రాగమహితోజ్జ్వల మౌ అధరంబు తోడ అ
మ్మ దవతిసాగు దెంచెడిని మన్మధ దేవుని రాజ్య లక్ష్మినా"(19)

నంద కుమారుని కూడి మన్మథ క్రీడలు సలిపి వస్తున్న గోప విలాసిని కేళీ గృహం నుండి వచ్చుటను నిరూపించారు. ఈ కావ్యంలో ప్రతి పద్యానికి ప్రారంభంలో కొంత వ్యాఖ్యానం రాసారు రచయిత.

---

1. కేతవరప్ప, వేంకటరామకోటి శాస్త్రి. అనంగపేల, సి. 1962

శ్రీ సాయి కబీరు సూక్తులు :

శ్రీ సాయి కబీరు సూక్తులు ద్విపద కావ్యాన్ని బాపట్ల హనుమంత రావు గారు రాసారు. 1955 సంవత్సరంలో ఒక మిత్రుడు (2006) రెండు వేల ఆరు సాఖీలున్న కబీరు సూక్తుల్ని ఇవ్వగా, వానిలో రెండువందల సాఖీలని అనువదించారు.

వీటిని అనువదించటనికి కారణాన్ని విజ్ఞప్తిలో తెలియ చేసారు. ఉత్తర హిందూ స్థాన్ లో ఏ కేశ్వరోపాసకుల్లో కబీరు సంత్ మార్గానికి ఆది ప్రవక్త. ఈ మార్గాన్ని అతని పేరుతోనే కబీరు పంథా అని పిలుస్తారు (పు:); పుట్టుకతో హిందువై, ముస్లింగా పెరిగిన వీరు రెండింటిలోని గుణాధిక్యతని గ్రహించి లౌకిక భక్తితత్వాన్ని లోకానికి చాటారు. కుల, మత భేద భావాలు పోవాలని తన భావాల్ని సాఖీలుగా రాసారు. వీనిని తెలుగు పాఠకలోకానికి అందించాల్సిన అవసరం ఉందని నమ్మారు.

భగవంతుడొక్కడె అతడిని ఆరాధించడానికి అందరు అర్హులే. కర్మ, అహింసా పరమోధర్మ అన్న వైదిక సత్యాల్ని శ్రీరామ నామంలోని మాధుర్యాన్ని లోకానికి చాటారు (8). వీటిని 1955లో రాసినప్పటికి ఇవి 1961-62 సంవత్సరంలో శ్రీ సాయి లీలామృతము అన్నా పత్రికలో ప్రచురించారు. ఆ తరువాత గ్రంథ రూపం పొందాయి.

గురువు, సాధువులు, ఐక్యము, సాధనము, సార్థక జన్ముడు, ప్రబోధ, కాలము - అస్థిరత్వము; వ్యర్థ ప్రయాసలు; కాల చక్రము, పిడవబడు మార్గము, ఆత్మ సుస్థిరత; లౌకిక అలౌకిక విషయాలు; పలుకు పొంకము; ప్రభువు సమర్థత; శ్రీ సాయి కృప; మౌనము, జీవన్ముక్తుడు; చరమ సూక్తి అనే పదిహేడు శీర్షికలున్నాయి.

---

1. చా, మా. రా. శ్రీసాయి కబీరు సూక్తులు. వై. 1965

లక్ష్మీ కటాక్షము :

ఈ లక్ష్మీ కటాక్షము కావ్యాన్ని మోచర్ల రామకృష్ణకవి రాసారు.

ఈ కావ్యానికి పరిచయం దీపాల పిచ్చయ్య శాస్త్రి రాసారు. వారు దీనిని ఇంచు మించు అనువాదగ్రంధమని మూలంతో పాటు వీరి అనువాద పద్ధతిని చక్కగా ఉదాహరించి చూపారు.

దీనికి శ్రీ శంకర భగవత్పాదుల కనక ధారా స్తవము, శ్రీ సూక్తము, వేంకటాధ్వరి లక్ష్మీ సహస్రము ఆధారాలు. లక్ష్మీ సహస్రము శ్లేష యమకాది అలంకార బంధురమైన ప్రౌఢకావ్యం . దీనిని అనుసరించే మోచర్ల రామకృష్ణ వారి అనువాదముందని నిరూపించారు. లోక వ్యవహారంలో విద్యావంతుని కంటే విత్తవంతుడు అధికుడు. శారదా ప్రసాదం సంతరించుకున్న రామకృష్ణయ్య లక్ష్మీ ప్రసాదం అభిలషిస్తూ ఈ లక్ష్మీ కటాక్ష కావ్యాన్ని రాసారు.

దీన్ని వీరు 1965 డిసెంబరు 26న ప్రారంభించారు. అచిరకాలంలోనే దక్షిణకాళి కటాక్షం వల్ల పూర్తి చేసి 9-9-1966 నాడు తెన్ కాళికి అంకితమిచ్చారు.

ఇంతకాలం శారద కొలువు చేసి ఇప్పుడు నన్ను ఆశ్రయించా వంటావేమోనని "శారదా ప్రసాద సంప్రీతమంతుల దృక్పథమునందయారె, పడితి నిప్పు/డని యుపేక్ష సేయ కరసి కటాక్షించి/ యభయమిచ్చి కావు మద్ది తనయ" అంటారు (8). ఇందులో 108 పద్యాలున్నాయి. మకుట నియమం

పాటించలేదు. లక్ష్మీస్తుతి ప్రధానం . భక్తి రసం తో కూడిన వీరి శైలీ రమ్యతకు ఉదాహరణం.

"అరయ శ్రీవత్సభాగితహరి భుజాంత/రశుభ గోష్ఠస్థలై శ్రీత వ్రాతములకు/ నమృతమిడు కామగలిని సిన్నాశ్రయించి/నాడ క్షీరాబ్ధిజాత యానందరూప! "

ఇందులో విష్ణుమూర్తి వక్షం గోశాలగా, అవక్షంలో ఉండే లక్ష్మీ, ఆశాలలో కట్టి వేయ బడిన కామధేనువుగా, అక్కడ ఉండే శ్రీవత్సారం కామధేనువు దూడగా, లక్ష్మీ ఆశ్రీతుల కోర్కెలనొసగుట/ పాపిచ్చుటగా రూపింపబడింది.పాల కడలి పుట్టటం, అర్థుల అభీష్టాలు తీర్చటం కామధేనువుకి, లక్ష్మీ కి సమాన ధర్మంగా రచయిత మనోహరంగా ఊహించారు.[1]

కన్నీరు:

ఆధునిక హిందీ సాహిత్యానికి యుగ కర్తగా ప్రసిద్ధికెక్కిన కీర్తి శేషులు శ్రీ జయ శంకర ప్రసాద్ రాసిన ఆంసూ అనే ముక్తక కావ్యానికి అనువాదమే ఈ కన్నీరు. ఈ రచయిత కావ్య సాధనకి ప్రయోగానికి కన్నీరు మెరుగులు దిద్దింది. కీర్తి ఆర్జించింది.

వీరికి ఉభయ భాషల్లో సమాన పాండిత్యముంది. కవిత్వం చెప్పగలరు. హిందీ, తెలుగు భాషలకు వన్నెలు దిద్దారు. వీరి అనువాదంకి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ఉత్తమ అనువాద గ్రంథంగా గుర్తించి బహూకరించటమే నిదర్శనం .

వీరి శిల్పానికి భావకత్వానికి ఉదాహరణం

---

1. మో. రా. కృ. కే. లక్ష్మీ కటాక్షము. సె. 1967

"ముసురుకొన్నవి మధుపములు ముం/గురులవలె
హృదయంబు జంబును
కారినవి పూదేని వలెక/న్నీరు విశ్వాసమున కలియుచు"(13)

ఇందులోని ప్రతి ముక్తకంలోని పాదాల్లో మూడు x నాలుగు x మూడు x నాలుగు మాత్ర గణాలున్నాయి కాబట్టి ఇది ముత్యాలసరమని చెప్ప వచ్చు. కాని చివరి పాదం లో స్వతంత్రించారు.

జయశంకర్ ప్రసాద్ గారికి మంచి పేరు తెచ్చిన 'కామయాని' కావ్యాన్ని తెలుగులోకి అనువదించారు. జ్ఞానపీఠ్ వార్డు గ్రహీత సుమిత్రానందన పంత్ గారి చిదంబర కావ్యాన్ని ఆంధ్రీ కరించారు. కాని ఇవి ఈ పరిశోధకునికి లభించలేదు.

జాతి సమాన్ని అభిలషిస్తూ భిన్నత్వంలో ఏకత్వాన్ని సంతరించుకొని ఆయా భాషలకి, ప్రజల మధ్య వారధిగా నిలిచారు.(1)

చిదంబర సంకలనము :

చిదంబర కావ్యానికి 1969లో సుమిత్రానందో పంత్ గారికి హిందీ భాషకి జ్ఞానపీఠ్ అవార్డు వచ్చింది. దీనిలోని యాభై ఖండికల్ని దేశీయ భాషల్లోకి తేవాలన్నా సంకల్పంతో తెలుగు భాషలోకి ఇలపావులూరి పాండురమ్గా రావు అనువదించారు. మూలచిదంబరంలో నూట తొంభై ఆరు ఖండికలున్నాయి. దీన్ని పంత్ గారు 1937-57 మధ్య రాసారు.

ఇది పంత్ గారి ఆధ్యాత్మిక, మానసిక, బౌతిక, సాంఘిక మనఃపరిధులకి దర్పణం . వారి ఆత్మని తెలుగులో ప్రతిష్టింప బూనటం తెలుగు వారి అదృష్టమే. వీరి రచనలన్ని అభ్యుదయ పదంలో సాగినవే.

---

1. ఇలపావులూరి పాండురంగారావు - చదివినారు. వి. 1962.

దేశంలోని సాహిత్యంలో ఇచ్చే అత్యున్నత బహుమతి పొందిన కావ్యాన్ని అనువదించటం , కవి ఆత్మని యధాతధంగా ప్రతిష్టించటం సామాన్యం కాదు. రెండు భాషల్లో సమ పాండిత్యం , భావుకత్వం , భావ ప్రకటన కలవారే చేయగలరు. ఇదంతా పాండురంగా రావు గారికి వెన్నతో పెట్టిన విద్య.

దీనిపై రచయిత మూలం వలె అనువాదం ఛందోబద్ధంగానే నడిచింది. సాధ్యమైనంతవరకు కవి వాడిన ఛందస్సులే అనుసరించాడు. అక్కడక్కడ తెలుగు వోకడకి అనుగుణంగా ఉండదని తోచినప్పుడు మూలానికి దగ్గరగా ఉండిన భావగతికి తగిన ఛందస్సుని వాడటం జరిగింది. భాషాస్వరూపం నేటి తెలుగు కవిపుంగవులకు అభిలషణీయమైన శిష్ట వ్యావహారికం మనోరంజకంగా ఉండటానికి ప్రయత్నించాను అని చెప్పుకున్నారు.[1]

చతుర్వింశతి :

పాండురంగా రావుకి బహుభాషల పరిచయంతో గూడిన వారి సంస్కారం చాల గొప్పది. ఈ కావ్యం పేరుని బట్టి ఇరవై నాలుగు విభిన్నంశాలతో కూడిన ఖండికలున్నాయి. వీటిలో అధికభాగం స్వతంత్రాలు కొన్ని అనువాదాలు.

ఇందులోని ఖండికలని మాత్రాగణాలతో గేయాల్ని, వృత్తాలు, గీతమాలికలు, గీతవృత్త మిశ్రాలున్నాయి. ఛందం ఏట్టిదైనా దానిని ధారాశుద్ధి శోభితలంగా హృద్యమ్గా శ్రవణశుభంగా నడిపించటంలో వీరుకుశలురు.

---

1. ఇ, పాం.శ.రా. చతుర్వింశతి సంకలనము. పై. 1969.

వీరు గ్రహించిన వస్తువులో కొన్ని భక్తిపూరితాలు, భావనా ప్రేరితాలు, సంస్కృతి పూర్వకమైనవి కొన్ని, కొన్ని తాత్వికాలు. తొలి పలుకుల్లో రచయిత ..... చక్కగా వివరించారు.

దృశ్యమాన జగత్తులోని వస్తు కార్య సన్నివేశాలన్ని భగవంతుని కల్పితాలని ..... ఖండిక సారాంశం . ఆరాధనా , నాసామి, స్వాగతం , పసిడి నౌక అనే ఖండికలు రవీంద్రుని భావలకి అనువాదాలు. లోకంలో ఏది వ్యర్థమైంది లేదని వారి భావం . సాక్షాత్కారం జయశంకర్ ప్రసాద్ (హిందీ కవి) కామ యాని కావ్యంలోని గేయానికి అనువాదం .

ఎందుకు అనేది మానవలోకంలో భవంతుని జననం గూర్చి కారణాన్ని వెదికేది కామేశ్వరి ఘనత. వారి కున్న ఉపనిషత్తుల్లోని పరిజ్ఞానానికి నిదర్శనాలు . సృష్టి స్థితి, లయలకు కారణం కామేశ్వరి. ఆమె వల్లనే సర్వ సంప్రదాయాలు ఏర్పడుతున్నాయి.

జిజ్ఞాస, కీనో పనిషత్తు, దివృక్ష ఈశా వాస్యం ఉపనిషత్తులని వివరించే గేయాలు తెలియనిది ప్రకృతి వర్ణన. పరబ్రహ్మని తెలిసికొమ్మని బోధించేది. తొలికోడి (1949) మానవ కర్తవ్యాన్ని స్మరింప చేసేది. జీవితం స్వల్పం . ఈ చిరుకాలంలోనే పరమార్థం కోసం ప్రయత్నించాలి. అహంకారంతో విర్రవీగరాదు అని గుర్తు చేసేది. 25 గీత పద్యాలున్నాయి.

"పినుము జగమున పింపించు పింతలెల్ల/కోడికంఠంబు వినిపించు పాడి పాడి విషము పీయూష మగును స్రవించు శిలలు / కొక్కోరోయని తొలికోడి కూయగానే"(25)

దేవుడిని త్రికరణ శుద్ధిగా పూజించాలి లంచమిస్తే ఆయన లొంగరంటు "లంచగొండి యని తలంచి యీశ్వరునకు/మ్రొక్కుచుందు పిచ్చి మ్రొక్కులెల్ల లోక -ాయకుండు లొంగున్ కొబ్బరి/కాయల్కు తీపితాయములకు'(28).

నాకు తెలుసు ఖండికలో కామదహనాన్ని పుండరీకం లో సుఖదుఃఖ -ాల కతీతంగా కాలం ..... "అపూర్వాలని భావించేవన్ని పూర్వాలేనని చేసే పునరుక్తి"(56) జ్ఞానం అనంతమని తత్వాన్ని తెలిపేది పునర్జన్మ మాధవి మార్మిక గేయం మీమాంస హిందీ కవితకి స్వేచ్ఛానువాదం .

సంస్కృతి సంప్రదాయానికి చెందింది సంక్రాంతి సారస్వతానికి సంబంధించిందిత్రివేణి . ఇందులో సంస్కృతాంధ్ర హిందీ ల మేలికలయిక కావాలని కవి ఆకాంక్ష.

త్యాగరాజు స్మృతి త్యాగరాజుకీర్తించింది. స్వాతంత్ర్య సంస్కృతి భారతదేశ స్వాతంత్ర్య శోభని వెల్లడించేది. దేవభక్తి పూరితమైంది. నాయకుల్ని తలుచుకున్నారు.①

---

1. ఇ,హాం.రు.రా . చతుర్వింశతి.వి. 1971

అరుణ కమలం :

ఇది బొగ్గర పు రాధా కృష్ణమూర్తి రాసిన ఖండకావ్యం . 'అరుణ కమలం 'చైతన్యానికి ప్రతీక', 'ముందడుగు', 'మరో యుగం' లోకి, కాలం మారుతుంది. కన్నెలు - కన్నీళ్ళు, ధృవతారలు, అమర గాంధి, అనుకోలేదు, తప్పదు వంటి ఇరవై ఖండికలున్నాయి. వచన కవిత్వం బలంగా వస్తున్న రోజుల్లో శ్రీ శ్రీ, దాశరధి, సినారాయణ రెడ్డి వంటి వారి ప్రభావంతో ఈ కావ్యం రాసానని చెప్పుకున్నారు.

దీనిలో నేటి భారతీయ సమాజంలో పెరిగిన అన్యాయాలు, అక్రమాలు, తరిగిన శాంతి, మమత, మానవత్వం మొదలైన అంశాలు చోటు చేసుకున్నాయి. వీరికి గల సామాజిక చైతన్యానికి ఈ కావ్యం ప్రతీక. 'చైతన్య జ్వాల' వీరు రాసిన మరో ఖండకావ్యం . 'లేబర్ని' వీరి ముక్తక కావ్యం , 'స్వరలహరి' వారి గేయ కావ్యం ఇవి ఈ పరిశోధకునికి లభించలేదు. (1)

పురాణ పురుషులు :

ఈ 'పురాణ పురుషులు' కావ్యాన్ని భట్ట వేంకట సుబ్బయ్య రాసారు. దీనిలో ఏడు పురాణ కథల్ని ప్రశంసిస్తూ, అశాస్త్రీయ విషయాల్ని పేర్కొన్నారు.

1.గర్వభంగము 2.తారాశశాంకము 3.అ మాయకుడు గౌతముడు 4.తపోభంగము , 5.వ్యాస సంభవము 6. తులసి అగ్ని ప్రవేశము, 7. శృంగభంగము అనే ఏడు పురాణ కథలతో ఇది కూడి ఉంది. ఆధిక్యత గురించి బ్రహ్మ విష్ణువుల వివాదం , వారికి శివుడు పోటీ నిర్వహించుట, వారి గర్వభంగం తొలి ఖండికలోని ఇతివృత్తం (2)

---

1. బొగ్గరపు, రాధా కృష్ణమూర్తి. అరుణకమలం . కనిగిరి . 1977.

2. భట్ట, సుబ్బయ్య. పురాణ పురుషులు . చి. 1985.

అద్వైతం :

అల్లాడి దినమణి రాసిన అద్వైతం . ఇరవై ఎనిమిది వచన ఖండికల సంపుటి.(1)

హేమాద్రి

అద్దంకి ప్రాంతంలో చిన్న వయస్సులో కలం పట్టి కవితా కృషి చేసిన వారిలో కొండకావూరి హేమాద్రి శివ శర్మ ఒకరు. తన పేరులోని హేమాద్రిని ప్రధాన శీర్షికగా పెట్టారు. 'బ్రహ్మ' ఖండికలో ఈ లోకంలో మనీ అనే మహా భూతాన్ని సృష్టించి నరమేధానికి నాంది పలికితే,/ నీ మంత్ర దండమివ్వు ప్రతి సృష్టి చేస్తా అంటారు. (పు 6) స్వార్థం అసలు తత్వం వెలుకుటే, స్వార్థం ఖండిక. పూరి గుడిసెలలో దీపం ,/ ధనవంతుడి ఇంటిలో దీపం వెలుగు ఒక్కటే, చీకటి పార ద్రోలుటకు లక్ష్యం . కాని మనిషికీ మనీ యే లక్ష్యం . అంటూ దీపం తో పోల్చారు. ఈ ఖండికల్లో చివరిది 'ప్రేమ'. పరిచయంతో పుట్టి /పలకరింపుతో పెరిగి/ ఎదురు చూపులతో ఎదిగి/ హృదయాలలో ఒదిగే ప్రేమ తత్వాన్ని దాని కోసం తపించి ప్రాణాలర్పించే ప్రేమికులని చిత్రించారు.(2)

సత్యాంజలి :

సత్యాంజలి కవితా సంకలనాన్ని యెని శెట్టి సాంబశివరావు రాసి మాజీ ఆర్థిక మంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య కు అంకితం చేసారు. వీరు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి కళాశాలలోని తెలుగు శాఖాధిపతి. వీరు పుట్టింది గుంటూరు జిల్లా

---

1. తిన్నకుటి . అద్వైతం . పే. 1993 .
2. కొండకావూరి, హేమాద్రిశర్మ . హేమాద్రి . అద్దంకి . 1993 .

వేరేచర్ల లో (11-3-1941) అయినా చీరాల, మార్కాపురంలో 33 సంవత్సరాలు అధ్యాపక వృత్తిలో ఉన్నారు.

తన యుగంలోని సత్యాల్ని సంపూర్ణంగా చూసిన, చూపిన దార్శనీకులు రామరాజ్య ప్రవక్తకులు సాంబశివరావు ప్రభు చెప్పిన మృదు సత్యాన్ని పలుకు మైక్ కవి (పు 11) అని 'ఈనాడు' ఖండికలో అనటం . ప్రతి ఖండికలో ప్రభుకి అంటే పరమాత్మకి నివేదించటం .

సృష్టి సత్యం సృష్టికర్త సత్యం అని నమ్మిన వీరు సత్యా న్వేషణకు సాహిత్యాన్ని వాహికగా చేసుకొని సంస్కార, సంప్రదాయ సుస్థిరతకు పూనుకున్నారు. వీరి ప్రతి కవితలో తాత్వికత, మానవతా విలువలు గోచరిస్తాయి. దీనిలో మొత్తం ముప్పై ఐదు ఖండికలున్నాయి.

కాస్త ఆగు ప్రభూ (పు 1) నీవున్న గృహము (21) తెలిసి తెలియని వాణ్ణి (27) స్మృతి (29) వంటి కవితల్లో ప్రేమ, శాంతి, జ్ఞానం , ఆనందం , ఆత్మరక్షణ జీవిత అవగాహనని వర్ణించారు.

ప్రాణ స్నేహితుడు (18-19) వెనక గోతులు తీసే వారికి, కాళ్ళు పిరగొట్టే స్నేహితుల తత్వాన్ని అధిక్షేపించారు. అలాగే ఇష్టమైతే సరి (25) తో మూఢత్వాన్ని నిరశించారు.

సై న్స్ బిడ్డ టెస్ట్ ట్యూబ్ బేబిలపైన ఇక్కడ నిరుద్యోగం , ఆకలి ఎదురవుతుంది అని కొత్త తమ్ముని పాత అడ్రస్ లో ఆచరణ గూర్చి ఆలోచించక ఉచిత సలహాలిచ్చేవారిని కుక్కపీకులాటలో(28) రాసారు. గాంధీ తత్వాన్ని, దేశ భక్తిని మనవారి ఐక్యతని పండగ(31), గుండె కలిగి ఉండుమురా (35) లో వర్ణించారు.

హరికథా శ్రవణం ఎందరో ఆధునిక తాత్వికులు నాయకులు, వేదవాని క్షేమాన్ని బోధిస్తే ఈ ప్రజ బుద్ధి మలుపు కోదేం (17) ఫిలాసఫి కాదంటే పిచ్చాసుపత్రిగా మారుతుంది అంటారు.

రెండో సూర్యుడు, (పు 40 - 41) తిలక్ వలె మానవతా వాదంతో రాసారు. అలాగే రోడ్డు ప్రక్క రవి వర్మ (పు 43). రోడ్డు మీద బొమ్మలు వేసే కళాకారుల గూర్చి రాసింది. కొమ్మకు కడుపుతో ఉన్న అ మ్మ (పు 41) గిజిగాడు అనే చిన్న పక్షి జీవితం నుండి మానవత్వాన్ని బోధిసున్నారు. పిత్తనం , చెట్టు ల గూర్చి పచ్చని చీకట్లో విచ్చిన శాంతి!! (పు 48-51) ఇవి అద్భుత అభివ్యక్తి కలవి.

కండెలోని దారంలా కలియుగాన్ని చుట్ట గల నేర్పరి

ఇంకా రావలసిన కవి ప్రభో (పు 10)

కాలి క్రింద నేల పగిలి ముక్కలౌతున్నా

సిబ్బరంగా నిజం చెప్పే కర్మిష్టుడు

సమాజంలోని కలుపు మొక్కల్ని సున్నితంగా

పీకి పారేసే రైతు కవి! (పు 9) రావలసిన కవి ఖండికలో భవిష్యత్తు గూర్చి ఆశావాదంతో ఉన్నారు. ఇది ఉదాత్తభావాలు, మృదుమధుర శైలి, గుండెను తాక గల అభివ్యక్తి, ఆధ్యాత్మిక భావాలతో అలరారు తుంది.(1)

అగ్ని శిఖలు మంచు జడులు :

ఏ సాహిత్య చరిత్రలోనైనా యుగ కర్తలు, ఉద్యమ నేతలు తక్కువ ఉంటారు. తెలుగు సాహిత్యం అనిశ్చితిలో ఉన్నపుడు. 1965 ప్రాంతంలో

---

1. యెన శెట్టి. సాంబశివరావు. సత్కారం జలి . పి. 1995

దూసుకొచ్చిన ఉద్యమం దిగంబర కవిత్వం . దీనికి ఆరుగురు నాయకులు, వారిలో ఒకరు కమ్మి శెట్టి వేంకటేశ్వర్లు , వీరి కలం పేరు ' మహాస్వప్న వారి స్వగ్రామం కనిగిరి తాలూకా లోని లింగసముద్రగ్రామ సమీపాన గల జంగారెడ్డిపల్లె. ఇది కందుకూరు మొగిలిచెర్ల దారిలో ఉంది. నేటికి వీరు ఈ గ్రామంలో నివసిస్తున్నారు. ఈ పరిశోధకుడు వారిని కలిసినపుడు కవిగా తను ఎదగటానికి గల కారణాలు వివరించారు. మహాస్వప్నగా ప్రసిద్ధి చెందే నాటికే 1964లో అ మర సాహితి హైదరాబాదు వారు వీరి అగ్నిశిఖలు , మంచు జడులు కావ్యాన్ని ముద్రించారు.

ఈ సంకలనంలోని కవితల్లో గల ప్రధాన భావాన్ని వెల్లడించేట్లుగా అగ్నిశిఖలు: మంచు జడులు అన్న పేరు పెట్టారు. అగ్ని శిఖలు వేసవికి, మంచుజడులు శీతాకాలానికి ప్రతీకలు. జీవితంలో సుఖాలు తక్కువ, దు: ఖాలు ఎక్కువ. కాబట్టి కష్టాలకు, కన్నీళ్ళకు ప్రతీకగా ఈ పేరుని ప్రధాన శీర్షికగా పెట్టారని చెప్పవచ్చు.(1)

మనిషి నానాటికి దిగజారి పోవటాన్ని సంపుటిలో చిత్రించారు.

దీనిలోని భాష భావకవిత్వం నాటి వర్ణనలతో ఎంతో హృద్యంగా, భావుకత్వంతో తొణికిసలాడుతుంది . సామాన్య, మధ్య తరగతి మానవుల గాయాలని చిత్రించారు గాని అప్పటికి స్పష్టంగా పరిష్కార మార్గం వైపు పయనించలేదని చెప్పవచ్చు అని ప్రకాశ రావు అన్నారు.(2)

తెలుగు సాహిత్యంలో మైలురాయి అన దగ్గ కవితా సంకలనం రాత్రి. ఇది 1965 ప్రారంభంలో కమ్మిశెట్టి వేంకటేశ్వర రావు ఆధ్వర్యంలో వచ్చింది. 30 సంవత్సరాలు నిండని యువకుల కవితలతో ప్రచురితమైంది. అంతకు ముందున్న

---

1. గో,ప్ర.రా. ప్ర.మా.సా.చ(సంపు) పు: 72
2. చరి. పు: 73.

కమ్మిశెట్టి, వెంకటేశ్వరకావ్యం. అగ్ని శిఖలు: మంచు జడులు: హై
- 1964.

కవితాధోరణల్ని నిరసిస్తూ అత్యాధునికంగా ఉన్న వాటిని మాత్రమే ఇందులో చేర్చారు.

ఇది చాలా వివాదాస్పదమైంది. ఆంధ్ర జ్యోతి లో 1965లో ఆచంట జానకీరామయ్య తొలి సమీక్ష రాసారు.

ఈ రాత్రి సంకలనం ఆధునిక తెలుగు సాహిత్యంలో ఒక భయోత్పాతాన్ని కలిగించింది.

యుటిలిటి పోయిట్రీ, పోయిట్రీ కాదనే వారు, అదే పోయిట్రీ అనే వాదాలు, వివాదాలు రేగాయి. భీమన్న వంటివారు దీన్ని పట్టుకోవాలంటే నాకు భయమేస్తుంది అన్నారట.

దిగంబర కవులు తొలి సంకలానికి ముందు ఈ రాత్రి సంకలనం వచ్చింది. దానికిది వేదిక లాంటిది. వైతాళిక సూచన లాంటిది. రాత్రి కవితా సంకలనం రావటానికి నగ్న ముని సహకారం ఎంతో ఉంది. అగ్ని శిఖలు మంచు జడులు నాటికే వీరిద్దరు, మానేపల్లి బుషికేశ వరావు మంచి స్నేహితులు. ఈ సంకలనం జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. దిగంబర సూర్యోదయానికి వేగుచుక్క రాత్రి కవితా సంకలనం . మహా స్వప్న, నగ్న ముని వివేక వర్ధని కాలేజిలో కలసి చదువుకున్నారు.

ఈ జిల్లాకి చిర కీర్తిని ఈ రాత్రి, కవితా సంకలనం తెచ్చింది. ఈ సంకలన కర్త కమ్మిశెట్టి వేంకటేశ్వర రావు కారణంగా భావించవచ్చు. మహా స్వప్న, నగ్నముని కులమత, వర్గ రాజకీయాల కతీతమైన సర్వతోముఖవిప్లవం రావాలని ఆశించారు. మనం మనంగా చచ్చిపోతూ మారు పేరుతో ఒక ఉద్యమాన్ని స్థాపించాలనుకున్నారు. దాని ఫలితమే దిగంబర కవితోద్యమం .

ఆబిడ్స్ లోసిఓరియంట్ హోటెల్ (నేటి ఓరియంట్ షాపింగ్), ఇ.పి.సుబ్రహ్మణ్యం గారి ట్రూప్ బజార్ లోగల అద్దె ఇల్లు వారికి సెంట్రల్ పాయింట్ , నగ్న ముని, మహాస్వప్న ముందు మిత్రులు ఆ తరువాత మిగిలిన నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, భైరవయ్య, చెరబండ రాజు లు చేరారు. మొదట నగ్నముని ఆలోచన ప్రకారం 'మేం ఆర్గురం' పేరుతో కవితా సంకలనం తీసుకురావాలనున్నారు . . కాని తరువాత నగ్నముని అచ్ఛాదనాల్ని , నగ్న సత్యాల్ని మాట్లాడదాం అన్న లక్ష్యంతో naked poets అన్న పదాన్ని వాడగా దానికి దిగంబర కవులు అని మహాస్వప్న సూచించారు. అదే తరువాతి కాలంలో నిలిచింది.[1] నిఖిలేశ్వర్, నగ్నముని, మహాస్వప్నల చొరవ వల్లనే 1965లో మేము దిగంబర కవులుగా ముందుకు వచ్చాం అని అన్నారు.[2]

ఆ రోజుల్లో వీరు ఎంతో సంచలనాన్ని సృష్టించారు ఆంగ్ల , తమిళ, మళయాల బెంగాలీ, తెలుగు భాషా పత్రికలు ప్రముఖంగా వీరి రచనల గూర్చి చర్చించాయి.

దిగంబర కవులు మూడు సంపుటాలు 1965 మే 6, 1966 డిసెంబరు 18, 1968 సెప్టెంబరు 14 లలో ఆవిష్కరించారు. మొదటి సంపుటంలో పాతికేళ్లనాడు ఈ కల కళ్ళు తెరిచింది, నెల్లూరు జిల్లా లింగసముద్రం లో (ఇది నేటి ప్రకాశం లోసిది) కావలి, హైదరాబాదు లోని ఆకాశాన్ని భూమిని చదువు కున్నాడు. దౌర్భాగ్యనగరం గుండెల మీద బూట్ల తో గీతాల్ని రాసే ఇతన్ని చూసి సడన్ బ్రేకు వేసుకుంటాయి కార్లు, భళ్ళున తెరుచుకుంటాయి బార్లు. బ్రేకుల్లేని పుకార్లతో ఇతడి షికార్లు. ఈ ప్రపంచం వేసుకొన్న ముసుగుని చీల్చ డానికే పుట్టానంటాడు అంటూ మహా స్వప్నని పరిచయం చేశారు.

---

1. ఉదయం . ది. ప. (ది. 6.) మే . 1990.

2. నగ్నముని ఇంటర్వ్యూ. ఉ. (ది. 6. 8) మార్చి. 10. 1990.

3. నిఖిలేశ్వర్ ఇం - ఉ. (ది. 6. 8) ఫిబ్రవరి. 20. 1990.

తన ఉద్దేశంలో కవిత్వం పండిత పామరుల్ని సమానంగా ఉర్రూత లూగించాలి. భావం అర్థమైనా కాకున్న వేగంతో, వూపుతో కల్లోలం సృష్టించాలి. అంతేకాక కవిత్వానికి సామాజిక ప్రయోజనం ఉండాలి. ఎవరికి ఉన్నా లేకున్నా కవి అన్నవాడికి క్యారెక్టర్ ఉండాలంటారు. మహాస్వప్న ఇక్కడ క్యారెక్టర్ అంటే సిజాయితీ. ప్రస్తుతం వీరు లింగసముద్రంలో జీవిస్తున్నారు. ఎన్ని కారణాలున్నా వీరిని ఉద్యమం నుండి సాహిత్య స్రవంతి నుండి వెనక్కిరప్పించింది వారి స్వగ్రామం ఓయాసిస్ :①

ఈ కవితా సంకలాన్ని నాగ భైరవ కోటేశ్వర రావు రాసారు. వీరు ఇక్కడి రావిపాడు గ్రామానికి చెందిన వారు ఆధునిక కాలంలో ఈ జిల్లా ఏర్పడినప్పటి నుండి, ఇక్కడ నుండి అధికంగా కవిత్వం రావడానికి నాగభైరవ కోటేశ్వర రావు కృషి ప్రశంసనీయమైంది. జిల్లా రచయితల సంఘం (ఒంజిరసం) ఏర్పాటు చేయటంలో వీరి సేవ అ మూల్యమైనది. 1963లో కలం చేపట్టి నేటికి ఆ కలాన్ని దించక భిన్న కాలాల్లో విభిన్నమైన ఉద్యమాల్లో తన దైన శైలిలో గళాన్ని పలికించారు. ఈ జిల్లాలో వర్థమాన కవులు ఈయన ప్రభావానికి లోనుకాని వారు లేరనే చెప్పవచ్చు. నిజానికి ఇక్కడి కవులకి పెద్ద దిక్కు. ఎన్నో ఆటుపోటులకు లోనైనా ఒక సంస్థలా జీవితాన్ని నెట్టుకొస్తూ నెగ్గుతూ, ఆప్యాయంగా పలుకరించే మానవతా వాది ప్రముఖ అభ్యుదయ కవి. నాగభైరవ కోటేశ్వరావు ప్రకాశం జిల్లా వారు కావటం అదృష్టంగా భావిస్తారు. మహావృక్షాల నీడన చిన్న చెట్లు ఎదగవు. కాని వీరి నీడనే పెరిగి మ్రానులై చేవదేరిన కవులు వున్నారు.

ఈయన 1963లో "రంగాజమ్మ" కావ్యం రాసి ముద్రించిన నాటి నుండి నేటి వరకు మడమ తిప్పక కవితా వ్యాసంగం చేస్తున్నారు. నాలుగు కథాకావ్యాలు పది కవితా సంకలనాలు. రెండు నాటకాలు. ఒక నవల రాసి ఆయా

---

1. నా, కో. కా. ఓయాసిస్. సం. 1969.

ప్రక్రియలలో తెలుగు తల్లి నుదుటిన సింధూర పాపట దిద్దారు. ఇంకా సినిమా స్క్రిప్టులు, పాటలు రాసారు. ఇంకా విశిష్టమైన విషయ మేమిటంటే సాగర ఒంగోలు వాడ అనే గేయం రాసి ఈ జిల్లా రచయితల్ని ప్రోత్సహించారు.

1.రంగాజమ్మ(1963) 2.కన్నీటి గాథ (1970) 3. గుళ్ళకమ్మ చెప్పిన కథ (1986) 4.కన్నె గంటి హనుమంతు(1993). వీరు రాసిన కథా కావ్యాలు.

ఈ జిల్లాకు చెందినంతవరకు వీరు అభ్యుదయ కవుల్లో అగ్రస్థానంలో నిలచారు. కర్షక కుటుంబంలో పుట్టి, అధ్యాపక వృత్తి చేపట్టి, కవి కుటుంబంలో మెట్టిన మనిషి నాగభైరవ. ఉన్నతమైన భావనా శక్తి, ఉదాత్తమైన అభిప్రాయాలు, ఆలోచనా ధార, ఉచితమైన శైలీ విన్యాసం గలకవి.1

ఒయాసిస్ నాగభైరవ వారి తొలి కవితా సంకలనం . దీనిలో ఇరవై ఒకటి ఖండికలున్నాయి. కవి తన బాధలని పాఠకుల హృదయాల కి హత్తు కునే లాగా కరుణరస స్ఫూరితంగా రాసారు. నేటి వ్యవస్థలోని సాంఘిక, ఆర్థిక అసమానతల క్రూరత్వమే ఇతివృత్తం . జీవితం ఒక చీకటి గుయ్యారంలా, ఎడారిలా దర్శనమిస్తుంది. జీవతం మానవుణ్ణి పిరికిపందలా మార్చుతుంది. జీవతం ఉద్యమింప చేస్తుంది. జీవితంలో ఏర్పడిన నిరాశను నివారించడానికి ద్వేషాన్ని రగుల గొల్పని పద్ధతి వీరిది. ఆశావాద కవిత్వం సహార ఎడారి మధ్య సరోవరం ఉందేమో నన్న నమ్మకం (పు 11).

బకాసురుడు బ్రతికేఉన్నా / నరకాసురుడు నాశానం కాకున్నా/ చీకటి కలకాలం ఏలబోదు రాజ్యాలను అన్న ఆత్మ విశ్వాసం ఉంది. మనిషంటే ప్రీతి , మంచి తనం మీద అనురాగం , భావానికి అనుగుణంగా ఛందస్సు, వచన కవిత్వం చెప్పగల నేర్పు, ఓర్పు , హృదయాన్ని ఎదిగించి, సంస్కారాన్ని పాదుకొల్పాలన్న నమ్మకం ఒయాసిస్ లో కనిపిస్తుంది. అని ఆరుద్ర (పు vi)

అప్పుడే అభ్యుదయ భావాలు పరిపక్వత సాధించాలని సూచించిన మార్గంలో నాగభైరవ పయనించాడు. తరువాత ఆయనే అభ్యుదయ భావాల వెలుతురు సమాజం మీద ప్రసరింపచేసారు. 1 అని ఆవేశం అరిస్తే అది నాగ భైరవ అని ఒప్పుకున్నారు.

దీనిలోని తొలి కవిత 'ఒక్క వినతి' లో పాత గాథల్ని తిరస్కరిస్తూ మానవుని ఒక దేవదేవుడిగ/ మలుచు పాట లు నాకు కావలె (పు 2) మానవత్వానికి శాంతిని నడపగల ఒక్క రచన చాలని కొత్త దనం మంచిదే, మందికి జేర్పించితే (పు 6) ఒక ప్రశ్నతో ఈ ప్రపంచ శాంతి రావాలంటే లోకోద్ధారకుడు బుద్ధుడు, జీసస్, రాముడు, భగీరథుడు, గాంధి వంటి వారు రావాలని ఆశిస్తున్నారు(పు.9) కారుమబ్బు కడుపునందు / కాంతి రేఖగలదేమో(పు 11) మానవతకు మమతకు మంచి రోజులు రావచ్చునని తీర్పు చెప్పు ఖండికలో ఆశావాదం వ్యక్తపరిచారు. బ్రతుకు బరువైందని, అందులోని విషాదాన్ని చిత్రించారు. దీన్ని చేదించాలంటే భావ విప్లవం రావాలి. ఒకడు ప్లస్ ఒకడులో (పు 20) కలసి ఐక్యంగా సజీవ నదీ తీరానికి ప్రయాణం చేయాలంటారు (పు 52) భావ విప్లవం వస్తే / పగులు నోయి బండరాళ్ళు (పు 49)

'కాలంతో' కవితలో నాటి కవిత కొఱకు నేటి కవిత జనత కొఱకు/ నాటి కవిత కళాస్ఫూర్తి / నేడు కవిత ప్రజామూర్తి (పు 32) స్పష్టంగా సామాన్య జనానికి తన కవిత్వంలో నాయకత్వ మిచ్చారు. అయితే స్వాతంత్ర్యం వచ్చి ఇప్పటికి ఇరవై వసంతాలు అయినా వారి జీవితాల్లో మార్పు రాక పోవటాన్ని స్వరాజ్యమ్మ జవాబు (పు 47) లో చిత్రించారు.

ఉషోదయం తో పాటే / ఒయాసిస్సు కనిపించును.

మానవతా సంగీతం / మరల మరల వినిపించును (పు 63) అని అభయ హస్త మిస్తున్నారు.①

వెలుతురు స్నానం : దీనిలో మొత్తం ముప్పై ఒకటి ఖండికలున్నాయి. ఈ కావ్యాన్ని కత్తి చంద్రయ్య అనే దళిత I.A.S. అధికారికి అంకిత మిచ్చారు. దీనిలో ఖండికలన్నీ ప్రముఖ పత్రికల్లోను, ఆకాశవాణి, విజయవాడ కేంద్రంలో ప్రసారితమైయ్యాయి.

దీని చివరి ఖండిక వెలుతురు స్నానం ప్రధాన శీర్షికగా ఎన్నుకోవటం రచయిత ఔచితికి, ఉన్నత స్థాయి భావుకత్వానికి ఉదహరణ ప్రాయం . 'తమ సోమా జ్యోతిర్గమయ' అన్న ఉపనిషత్తోక్తి వలె చీకటి నుండి వెలుగులోకి ఇది మానవ ప్రయాణం . ఈ కవి జ్ఞానం వెలుగులో స్నానం చేయించి సంఘం మానసిక మాలిన్యం కడిగి వేస్తున్నారు. నా హేతువాద వాహిని / మీ సంప్రదాయ ఎడారుల్లో యింకి పోదు అంటూ హేతువాద సూర్యుని వెలుగులో కులాల, మతాల అడ్డు గోడల్ని పడగొట్టి పరిపూర్ణ మానవత్వాన్ని తన లక్ష్యంగా అదే వెలుగు, జ్ఞానం గా ప్రకటించారు. పైగా ఈ చరిత్ర నాతోనే ప్రారంభం (పు 68) అంధ కారాన్ని, అజ్ఞానాన్ని పూజించే వారు అక్కడే ఆగి పోండి. తెల్లారకముందే (బ్రతుకు) వేకువ వచ్చేసింది తొందరగా వచ్చి వెలుతురు స్నానం చేయ మంటారు (పు 61-62).

తన కవిత్వంలోని పదాలు "నాపదాలు వేదాలు / అందాల అనువాదాలు / అనుభవాల నాదాలు అనుభవం నుండి పుట్టేవని ఎక్స్ క్యూజ్ మీ (పు 4 2) లో అంటారు .

వడ్డీ వ్యాపరస్తుల్ని, మధ్య తరగతి చిన్న ఉద్యోగస్తుల్ని, విద్యార్థుల్ని, ఉపాధ్యాయుల్ని ప్రతి ఒక్కరి మీద తన అక్షర తూణీరం వేసారు. చిత్ర నాయకుల సంఘాలు కట్టే యువత శ్లేష్మంలో పడివోయిన చక్కని మిడత (పు 34)

---

1. నా, కా.కా. ఓయాసిస్. సం. 1989.

అనగలిగారు. డబ్బు, కుర్చీలు క్రింద ప్రతిభా, ఔన్నత్యం పిగ్మీ (పు 26). లంటారు.

ఈ దోపిడీ వ్యవస్థ సమాజ చిధ్రాలని చీల్చి వేసి విప్లవాన్ని ముద్దాడి ప్రశాంతి ని లోకానికి పంచుతానంటారు (పు 28). తెలుగు టీచర్ని గూర్చి 'జీవన వ్యాకరణం' లో తీర్జన అర్థానుసారం / ఆస్తి పూర్ణా నుస్వారం /. కష్టాలు ఆదేశాలు / కన్నీళ్ళు ఆగమాలు / జన్మంతా నాది కాని / పరాయిదైన తత్సమము కాదంటే తద్భవము / కాలేజిలో నా వేషం దేశ్యం (పు 48) చక్కని భావ చిత్రం వేశారు ఇందులో కొన్ని మినీ కవితలు ఉన్నాయి .[1]

తూర్పు వాకిళ్లు :

ఇది నాగ భైరవ గారి నాల్గవ కవితా సంకలనం మొత్తం ఇరవై రెండు కవితలున్నాయి.

ఎప్పటికైన తూర్పు నుండే వెలుగు రావాలి , తూర్పుని జ్ఞానానికి ప్రతీకగా గ్రహించారు. తూర్పు నా ఉదయం / తూర్పు నా హృదయం /, తూర్పు మోసుకు తెచ్చు మార్పు నా ఘోష (పు 7). దీన్ని 'రాత్రి' ఖండికలో పగలు ప్రగతికి ప్రతీక / రాత్రి రాక్షసత్వానికి పతాక అని వాచ్యంగా చెప్పారు. రాత్రి చీకటి లో సంచరించే అ సాంఘిక శక్తులు చేసే విధ్వంసాన్ని భయానక వాతావరణానికి నీడలు. పగలు రూల్లుకు అతుక్కొని / రాత్రి పిచ్చల పిడిగా తిరిగే నయ వంచకుల చేతుల్లో అన్యాయం , అక్రమాలు ప్రళయ నృత్యం నర్తిస్థాయి . ఈ వాతావరణం మారాలని ఆశిస్తారు కవి. అది తుపాకులు రక్త పాతాలు తేలేని మార్పు / కన్నీళ్ళు కాసారాలు ఈదలేని ఓర్పు / మానసిక పరివర్తన ఇస్తుంది తీర్పు / అదే ఈ రాత్రిని తెల్ల వార్చే తీర్పు (పు 14). దీని సాధన మార్గాలు ఎవరికి వారు అ న్వేషించాలి, ఎవరికి వారు సంస్కారవంతులు కావాలి.

---

1. నా. కో. రా. మొదటి ముద్రణం. సం. 1980.

అందరికిని తెచ్చుకున్న / మందార మాధుర్యం / కొందరే హక్కు భుక్తం చేసుకొని / విందులు కుడుస్తున్నపుడు (పు 38) స్వాతంత్ర్య ఫలం ధన స్వాములు దోచుకోవటాన్ని నా దేశంలో మనుషులు / రెండే రెండు రకాలు / ఒకటి చెమటోడ్చి బతికే రకం రెండు చెమట ఊడ్చి బతికే రకం (పు15) స్పష్టంగా వర్గ దృష్టి (తూర్పు పడమరలు) జన చైతన్యాన్ని నా దేశ శరీరానికి /శుభాల నెత్తురు మోసుకు వెళ్ళే ధమని (పు 40) అపజయాలు మెట్లు జేసి / ఆశయాలు సాధింతును అని ఆశావాద దృక్పథం ప్రకటించారు.(1)

నా ఉదయం :

ఈ కవితా సంకలనం నా ఉదయం లో మొత్తం 18 వచన కవితలున్నాయి. దీని మొదటి ఖండికే ప్రధాన శీర్షికగా పెట్టారు.

పెదాల్లోంచి, పదాల్లోంచి కాదు/ హృదయాల్లోంచి పుడుతుంది. నా ఉదయం మనసు మార్పులోంచి పుడుతుంది (పు 9) అని మానవతా వాదానికి అనంత పీడిత తాడిత జనితోజ్జ్వ లోచ్ఛ్వా స నిశ్వాసాలు ఊపిరిగా అస్తమయం కానిది నా ఉదయం (పు 10) అంటారు.

మాట కాదు ప్రతి మనీషి / మారుటయే మన గమ్యం / మంచితనమొక్కటే లక్ష్యం (పు 26). సమ సమాజ నైతికత్వ సంపద పెంపొందించాలి (పు 28). పేదల కన్నీరు తుడవటం పెరిగిన స్పర్థలు, స్వార్థాలు తుంచటమే నీతి (పు 31). ద్వేషాలను తుంచి దేశాన్ని ప్రేమించమంటారు. పురిటి కబురు (పు 38) లంచగొండి తనాన్ని, వర్తమానంలో మేడి పండు వంటి స్వాతంత్ర్యాన్ని వర్ణించాడు . (2)

---

1. నా, కో. కా. తూర్పు వాకిళ్ళు. సం. 1982.
2. నా, కో. కా. నా ఉదయం. చి. 1983.

సంతకం:

దీనిలో ఇరవైఆరు ఖండికలున్నాయి. ఈ సంకలనంలో సంతకం తొలి ఖండిక. సంతకం కవితాత్మకతకు ప్రతీక గా గ్రహించారు. మొన్న / అందని / ఇతిహాసం మీద / నిన్న / రాజులు వలచిన / అందగత్తెల నగ్న దేహాలమీద / ఇవాళ / తూర్పులో నా వీలునామా / చైతన్యం చేవ్రాలు (పు 1). దీనిలో ప్రజా చైతన్యాన్ని ఎక్కువగా చిత్రించారు. తాడనలో పీడనలో / తపియించే గుండెల్లో (పు 2) అగ్ని నగం , భయం చూపి, బరువు చూపి / బానిసగా బ్రతుకు చూపి అదే అదే ... పదే పదే. నిరాశ గీతం ఖండికలో వర్గ దృష్టిని ప్రదర్శించారు. ఈ అణచివేత పీడనకు ఉప్పెనలు నోళ్ళు తెరుస్తాయి / ఉప్పరాల కాళ్ళు పిరుస్తాయి (పు 10). ఉప్పెనలో జన చైతన్యానికి జన సమీకరణకు తిరుగుబాటుని ప్రతీకరించారు.

ధనస్వామ్య దోపిడి పోయి శాంతి రావాలని కోరారు ' నీతి సీతని / రాజకీయ రాక్షసులు ఎత్తుకుపోతే / ఏడుస్తూ కూర్చున్న రామున్ని' (పు 15-17). న్యాయ వ్యవస్థ దుస్థితికి వాస్తవ చిత్రం గీసారు.

ఒక్కరి కోసం ఖండికలో ఇరుకు వాడలకు విశాలతని / కరకు గుండెలకు కరుణతో కడిగే భావ విప్లవం కోసం నిరీక్షిస్తున్నారు (పు 35). పండితులు గతం తవ్వి తలకెత్తుకుంటుంటే సాహిత్యం సరదాకా / సామాజిక స్పృహ కొరకా (పు 31) అంటూ ఒంగోల్లో ఉప్పెన ఖండికల్లో రాసారు. 'ది గేమ్' ఖండికలో వేశ్యల దయనీయ జీవిత చిత్రణ చేసారు. 'అపుడు నవ్వెర నేను మళ్లీ'లో ధనస్వామ్య మేధో వలసని నిరసించారు. 'త్రిదశకుడు' (పు 41) లో ఆరుద్ర కవిని వర్ణించారు. 'అక్షరాల తిరుగుబాటు' ఖండికలో అక్షరాలు సైనికులై పీడితుల గూర్చి లాంగ్ మార్చ్ చేసాయి/ సమసమాజాన్ని నిర్మిస్తాయి అంటారు(పు 34). పర్వదినాలు కాలాన్ని బట్టి కాక హృదయాల / లోతుల్లోంచి రావాలంటారు 'ఉగాది' ఖండికలో (పు 45).

పూజారంభం ఖండికలో గొప్ప దివ్వెలా వెలిగి / చీకటిని కాలుస్తాను / శోకాన్ని వ్రేలుస్తాను అంటూ చైతన్యం తో పీడితులకి అభయమిస్తున్నారు (పు 67).[1]

పతాక శీర్షిక :

ఇది నాగభైరవ వారి ఎనిమిదవ కవితా సంకలనం . ఈ కావ్యంలోని వన్ని దీర్ఘ కవితలే. 'పునరావృతం' నుండి 'చిన్నప్పటి మా వూరి ఉదయం' (పు 68) వరకు మొత్తం ఇరవైనాలుగు కవితలున్నాయి. భావుకత్వంలో, అభివ్యక్తిలో వీరి పతాక శీర్షిక ఉత్తమమైన సంకలనం . దీనిలో అంతర్లీనంగా తాను నమ్మే, ఆచరించే 'భావ విప్లవ' భావ జాలం , పల్లెటురి వాతావరణం చిత్రించారు. సమకాలీన భయానక వ్యవస్థ, దళిత స్పృహ ఈ సంకలనంలో అదనంగా కనిపిస్తాయి.

కలం కొన్ని అక్షరాలని / అందంగా ప్రసవిస్తుంది / అవి పక్షుల గుంపులై పైకి వోయి / దిక్కులకి సంగీతం దానం చేస్తాయి (పు 15). వాటిలో కొన్ని గాలి కర్తవ్యాన్ని, అనుభవాల, వేదాల ఆవిరులై / పైకి వోయి ప్రబోధ వర్షాలు కురుస్తాయి.

'భాగ్యనగరం గడియారాలు' నగర జీవితానికి అద్దం పట్టే కవితా ఖ ండిక. లేచిన దగ్గర నుండి నిద్దర వోయే వరకు ఎన్ని రూపకాలు, భావ చిత్రాలు, ఉత్ప్రేక్షలు కలిపి రసాలు, పాలు, టీ గా మారటాన్ని 'పాల పిట్టలు / వాకిట్లో నుంచి గ్యాస్ స్టవ్ మీదకు చేరి / రంగు మారి, గొంతులో వెచ్చటి గుటకలవుతాయి (పు 17), ఎంతకీ రాని భర్త కోసం ఎదురు చూసే భార్యని 'రెండు వడ్డించని కంచాలు / రెండు కన్నీటి కల్వారాలు / మౌన విరహ గీతాలై / ఎదురు చూస్తుంటాయి (పు 19) పిల్లలు ఎదురు చూచి చూసి 'నిద్రని మునీశ్వరులై ముసుగుల్లో / తపస్సు చేస్తుంటారు' అని వాస్తవ చిత్రణ చేసారు.[2]

---

1. నా, కో. కా. సంతకం. పు. 1985.

2. నా, కో. కా. పతాకశీర్షిక. పు. 1992.

కథా కావ్యం :

ప్రాచీన కావ్యాలకి కథ, రసం ప్రధానం . ఈ రెండింటిని, సంప్రదాయాన్ని వెనక్కి నెడుతూ భావ కవిత్వం వచ్చింది. సన్నివేశాన్నో, భావాన్నో, సంఘటననో ప్రధానీకరిస్తూ కావ్య రచన సాగింది. కథా రహిత కావ్య నిర్మాణ కాలంలో కథా సహితంగా రాసిన కావ్యాలు కథా కావ్యాలన్న వ్యవహారం లోకంలో వాడుకలోకి వచ్చింది. ఇది ప్రాచీన ప్రబంధాలకి భిన్నమైంది. ఇది రచనా విధానంలో ఆధునికతను చూపించి ఏక కథనో, కథాంశాన్నో కలది. వీటిలో చారిత్రకాలు, జన ప్రసిద్ధాలు, కేవలం కల్పితాలు అనే ఇతివృత్త వైవిధ్యం కనిపిస్తుంది. ఇంకా సామాన్యుల కష్టాల్ని, వారి జీవిత సాఫల్య, వైఫల్యాలని, ప్రకృతి భీభత్సాలని స్వీకరించిన కావ్యాలున్నాయి. దీనిలో నీతి ఉపదేశంతో పాటు రస భావాలు పోషింపబడినాయి కవుల ఆత్మీయతా ముద్ర పాత్రలలో కనిపిస్తుంది, శృంగార, వీర రసాలతో పాటు కరుణ, శాంత రసాలకు ప్రాధాన్యత నివ్వడం కనిపించే అంశాలు.

ఈ విధమైన కథా కావ్య ప్రక్రియలో కట్టమంచి, విశ్వనాధ, సీ.నా.రె. ప్రసిద్ధులు. వీరిని అనుసరిస్తూ నాగభైర కోటేశ్వరరావు తన దైన శైలి లో 1.రంగాజమ్మ 2. కన్నీటి గాధ 3. గుండ్లకమ్మ చెప్పిన కథ అనే మూడు కథా కావ్యాలు రాసారు. వీన్పై ఈ జిల్లాకు చెందిన వొలుకుల శివ శంకర రావు తెలుగు విశ్వవిద్యాలయం లో పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించారు.①

రంగాజమ్మ :

స్వల్ప చారిత్రకాంశం కలిగి శృంగార రస ప్రధానమైన విషాదాంత కావ్యం రంగాజమ్మ . అసంధర్భాలకి,అనుచితాలకి తావివ్వకుండా చేసిన కల్పనలు, సన్నివేశాలు పరస్పరం పోషకాలై పిడదీయటానికి వీలు కానంతగా ఈ కథా కావ్య

---

1. వొ, శి. కా. నాగభైరవకథాకావ్యాలు. పిం. 1992. పే: 1-34

సృష్టి చేసారు. దీనికి ఈ పేరు పెట్టడంలో రంగాజి వ్యక్తిత్వమే కారణం . దీన్ని మాత్రా ఛందస్సులో గేయ పద్ధతిని రాసారు. సంయోగ శృంగార విషయంలో సంయమనం పాటించారు. ఈ కథని ఊటూకూరి లక్ష్మీకాంతమ్మ 'ఆంధ్ర రచయిత్రులు' , మల్లాది వసుంధర 'తంజావూరు పతనం ' అన్న నవలలనుండి గ్రహించారు.

ఇది పది ప్రకరణాల కథా కావ్యం .[1]

కన్నీటి గాధ :

ఇందులో ఒక పేద రైతు తుఫాను భీభత్సానికి తల్లడిల్లి మానవత్వంతో ఒంటరిగా నిల్చిన విధానాన్ని చిత్రించారు. ఇది నాలుగు ప్రకరణాల గేయ కథా కావ్యం . తొలి ప్రకరణంలో శ్రీపర్వతం , గోదావరి కృష్ణా నదులు, కాకతీయుల ఘనత మొదలైన ఆంధ్రులకు సంబంధించిన వైభవాన్ని , భక్తిని, కళాసక్తి ని చిత్రించారు. అన్నపూర్ణ అయిన ఆంధ్ర దేశంలో గుండ్లకమ్మ నదీ సమీపంలో గల ఓక చిన్న గ్రామం లోని ప్రజలు కులాలాతో కాక వరుసలతో పిల్చుకోవటం వారి సంస్కారానికి చిహ్నం అంటారు. జంతు జాలం అంతా ప్రకృతికి లొంగి ఉంటే మానవుడు మాత్రం ప్రకృతిని జయించాలని ప్రయత్నం చేస్తున్నాడు. పంచ భూతాలలో ఏవైన రెండు కలసి విజృంభించి పుట్టి ముంచివేయటం మనం గమనిస్తాం . 1969లో ఈ. జిల్లాలో వచ్చిన తుఫానులో ఒక రైతు తల్లి, తండ్రి, భార్యా, బిడ్డల్ని పోగొట్టుకొని వరదలో అసరాగా దొరికిన చెట్టు కూలిపోగా వంటరిగా నిలిచిన నిర్భాగ్యుడ్ని రెండు, మూడు ప్రకరణాలలో చిత్రించారు.

స్వార్థం తో కులం , ధనం చూసుకునే మనుషులు/ప్రకృతికి అందరూ సమానమే ' తారతమ్య మిచట లేదు / ధన గర్వమ్మిచటకు రాదు / జీవులంతా సమానమను / సిద్ధాంతమ్మిచట గలదు 1. అంతా కోల్పోయి ఏడుస్తుంటే శవాలపై

---

1. ఉదా. పు: 37 – 119.
నా, జో, రా. నాద శైవ కవితాకదంబం. సం. 1988. పు: 40, 90.

గల నొమ్మ్ము దోచుకునే వారు , ప్రభుత్వమిచ్చే సహాయం గ్రహించే అధికారులు, ఆహార పొట్లాల కోసం కుక్కల కాట్లాట అంతా చూస్తాడు. ఇందుకోసమా తను బ్రతికింది అని నిరాశ పడక, తనకు దొరికిన దానిలో ప్రక్క వానికి పెట్టే మానవుని చూసి ఇంకా ఈ లోకంలో మానవత్వం బ్రతికే ఉంది. వానలో, వరదలో ప్రాణాలు లెక్క చేయక ఇతరులని రక్షించిన త్యాగుల్ని , తమ కున్నంతలో ఆర్తులకు పంచే వారిని సంఘ సేవకై ధనం , కాలం వెచ్చించే వారిని చూసి అందుకే బ్రతికున్నానని, ప్రాణం మీద తీపికన్నా మానవత్వం కోసం బ్రతకాలన్న ఆశావాద దృక్పధాన్ని ఇందులో చెప్పారు. ఇది పూర్తిగ ఆత్మాశ్రయ రీతిలో సాగిన కావ్యం . ఈ జిల్లాలో ఇటువంటి తుఫానులు సహజం . ఆ దృశ్యాలకి స్పందించి ఈ కావ్యాన్ని నాగభైరవ వారు రాసారు. ఇది కరుణ రస ప్రధానం కావ్యం .[1]

మానవతా సంగీతం :

మానవతా సంగీతం లేదా గుండ్లకమ్మ చెప్పిన గాథ నాగభైరవ కథాకావ్యాల్లో మూడోది. ఇతి వృత్తం స్థానికం . రచయిత గుండకమ్మ నీళ్ళు తాగిన వారు. అంకితం పుచ్చుకున్న కాకాని పాపయ్య అద్దంకి శాసనం అయిన తొలి తెలుగు పద్య శాసనాన్ని అందించిన వారు. ఎర్రా ప్రగడ సాహితీ సమితి అద్దంకిలో 1981 లో స్థాపించారు. ఇది వారి ద్వితీయ ముద్రణ.

ఇది 'లోకల్ లెజెండ్' - ఆధునిక కాలంలో పద్య కవిత రాయటం తక్కువ . సామాజిక అన్యాయాన్ని ఖండిస్తూ; సామాజిక ప్రయోజనాల్ని ఆశించే కథ వున్న పద్య కావ్యాలు రావటం మరీ అరుదు (10). చారిత్రక కథని గ్రహించి. పద్య కావ్యంగా అదీ ఆధునికతని సంతరించుకొనట్లు; సామాజిక స్పృహ చైతన్యంతో రాయటం అభ్యుదయ పదాన్ని చూపించటం ఈ ప్రాంతంలో వారికి కోటేశ్వర రావు

1. నా, తా. రా. నా. కె. క. పు: 119, 136, 137.

ఆధ్యులు. దీనిలో ఐదు ఖండాలున్నయి. ఎక్కువగా తేట గీతులు, సీస పద్యాల్లో కావ్యాన్ని నడిపించారు.

ఆటవిక జాతులైన చెంచులు, ఎరుకలు సామాజికంగా స్థాయి . . జీవించే ప్రాంతం , ఒకటైనా, ఆచారాల్లో వారి వారి ప్రత్యేకతలని నిలబెట్టుకున్నారు. ఇరు తెగలు సంచార జాతులే కాని గుళ్ళకమ్మకు అటు ఇటు శ్రీశైల సానువుల్లోని నల్లమల అడవుల ప్రాంతం వీరి నివాసం . ప్రకృతిలో కలసిపోయి జీవించే జాతులవి.

స్థిరంగా ఉండటం గిరికి, నిలువక పోవుట నీటికి, ఆకుపచ్చదనం అడవికి వాటిని అక్కడ జేర్చటం విధికి, నొగసు చిందుతుంది (పు2). అంకి చెంచు కన్నె నాయకి, అద్దడు ఎరుకల వీరడు, నాయకుడు. పులి తరమగా స్పృహ తప్పిన అంకిని అద్దడు రక్షిస్తాడు. తొలి చూపులోనే ప్రేమించుకుంటారు. కులము - వలపునకడ్డుగా నిలువబోదు / జాతి అనురాగ మరికట్ట జాలదెపుడు / తెగలు - ప్రేమలతీ నేల ద్రెంచ లేవు / భేద మెరుగదు ప్రేమ అనాది నుండి (15) వారి ప్రణయం ఎలాంటి ఆటంకం లేకుండా కాలంలో మోసులెత్తి మొగ్గతొడిగి ఫలిస్తున్న సమయంలో . అంకి కులంలోని పెద్దలు వీరి ప్రేమని నిరాకరిస్తారు. పెత్తనం కోసం గీసిన గీతల వల్ల మానవులందరు ఒక్కటే అయినప్పటికి జాతికొక నీతి ఉన్నాయి. గాలి, నీరు, పూల స్వచ్ఛమైన సేవా భావం మనుషుల్లో ఎందుకు లోపించింది, ఆ కారణం వల్లనే ఒకటిగా దొరికిన అద్దడు, అంకి లను బాణాలతో కొట్టి చంపుతారు. అగాయిత్యానికి ప్రకృతి కోపించింది, శోకించిందంటారు. తీసుకున్న ఇతివృత్తం నుండి దీనిలోని భావాలు నిత్య నూతనాలు. అభ్యుదయ ప్రధాన మానవతా వాదాన్ని పలికించిన కావ్యం , మానవతా సంగీతం .①

---

1. నా, కో. రా. మానవతా సంగీతం. పు. 1972.

అగ్ని సంగీతం :

అగ్ని సంగీతం కవితా సంకలనాన్ని టి.శంకరనారాయణ రావు రాసారు. ఈ కావ్యాన్ని తన గురువైన రాజమల్లాచారికే అంకితమిచ్చి తన భక్తిని చాటుకున్నారు.

తెలుగు సాహిత్యంలో అప్పటికే అగ్ని వీణ లొచ్చాయి. ఈ కవి అగ్ని సంగీతం శీర్షిక పెట్టటానికి 1973లో విశాలాంధ్ర జన్మదినోత్సవంలో సి.నారాయణ రెడ్డి గారి అభినందన కవితలో అగ్ని సంగీతం అన్న మాటని గ్రహించి దానినే ప్రధాన శీర్షికగా పెట్టారు. దీనిలో మొత్తం పదిహేడు ఖండికలున్నయి. ఇతోధికంగా గురజాడ, శ్రీశ్రీ, సి.నారాయణ రెడ్డి, దాశరథి, ఆరుద్ర, గజ్జెల మల్ల రెడ్డి వంటి వారి ప్రభావం తన మీద ఉందని చెప్పుకున్నారు.

ధ్వని విలాస కావ్యమ్ములు / జనఘోషను మొదలెడితే

రవి గాంచని మధు భాండం / కవికలాన అందిస్తే(పు1), అగ్ని సంగీతం ఖండికలో ఉండే ప్రతి అంశం ధ్వనిమయం చేస్తానంటాడు, జనఘోషను వ్యంగ్యంగా పలుకుతానంటాడు. ప్రగతి వాదం ఈయనకు వేదం . కళలన్ని ఏ కొద్దిమంది కోసం కాదు జనం కొరకని, అవన్ని అస్పృశ్యతని తొలగించాలని , అతి సామాన్య దళిత జాతుల పక్షం వహించి వారి అభివృద్ధి కాంక్షిస్తున్న ఈ రచయిత సాంఘిక చైతన్యం అనన్య సామాన్యం . వైతాంగం బయలు దేరి పెత్తం దార్లను అణచి వేయాలని. శ్రమ శక్తికి ఫలం హెచ్చాల. సంపదంత జనుల మధ్య పంపకం కావాలని కోరుకోవటం . 'అగ్ని మధుర గానంలో / భగ్న మగు ప్రాచీనం (పు;5). వీరి అగ్ని సంగీతం వేద వైతులు, కార్మికులు, కర్షకులు, దళితుల కోసం అని స్పష్టం . వీరి కవిత్వంలో ఆటం బాంబులు,

డైనమైటులు, పాత గుంట నక్కలు, గతకాలం గబ్బిలాలు, టెంపరేచర్, రంగులవల వంటి ఎన్నో ప్రతీకలున్నాయ్.

'చితికి పోయిన మనస్తత్వం తో / జీవిత కారాగారంలో

చిరకాలం బందీనై / ఆశాపాశాల పందిళ్ళలో / సి(రా)శాపాశాల పందిళ్లలో

.... చావుతో చదరంగమాడలేక! గంపెడంత ఆకటి చీకటిని వెంట బెట్టుకొని'

వంటివి గమనిస్తే ఆకలికి భావ చిత్రాలు గీయగల శక్తికి (6-8) ఉదాహరణ. కవితా విహారం , అనే పద్య కావ్యం , విశ్వ వీణ వీరి అ ముద్రిత రచనలు. (1)

పిరిసీ పిరియని మొగ్గలు :

ఈ జిల్లాలోని కందుకూరు ప్రాంతంలోతొలినుండి సాహిత్య కృషి చేస్తున్న కవులున్నారు. ఇక్కడ ఉన్న కళాశాలలో టి.కె.కృష్ణస్వామి తొలి ప్రిన్సిపాల్ గా ఉన్నపుడు రచయితల సంఘం ఏర్పాటు చేసారు వారి స్మృత్యర్థం ఈ 'పిరిసీ పిరియని మొగ్గలు' కవితా సంకలనం ముద్రించారు. దీనిలో పద్నాలుగు ఖండికలున్నాయి. దీని సంపాదకులు ఆర్.అనంత పద్మనాభ రావు.

ఈ ఖండికల్లో అధిక భాగం మధ్య తరగతి, సామాన్య మానవుని చిత్రణ చేసారు. సమాజం భయానకంగా మారటాన్ని వర్ణించారు. ఇది ప్రయోగంలో, భావ వ్యక్తీకరణలో కళాత్మకతని సంతరించక పోయినా సమస్యల, సామాజిక స్పృహని అంది పుచ్చుకొంది. సామాన్యుడిని నాయకునిగా ప్రకటించింది. (2)

---

1. టి. శంకర నారాయణ రావు. అగ్ని సంగీతం. మా. 1974.
2. ఆర్, అనంత పద్మనాభరావు. ఎర్రని పిరియని మొగ్గలు. కం. 1973.

డైనమైటులు, పాత గుంట నక్కలు, గతకాలం గబ్బిలాలు, టెంపరేచర్, రంగులవల వంటి ఎన్నో ప్రతీకలున్నాయ్.

'చితికి పోయిన మనస్తత్వం తో / జీవిత కారాగారంలో

చిరకాలం బందీనై / ఆశాపాశాల పందిళ్ళలో / సి(రా)శాపాశాల పందిళ్లలో

.... చావుతో చదరంగమాడలేక! గంపెడంత ఆకటి చీకటిని వెంట బెట్టుకొని'

వంటివి గమనిస్తే ఆకలికి భావ చిత్రాలు గీయగల శక్తికి (6-8) ఉదాహరణ. కవితా విహారం , అనే పద్య కావ్యం , విశ్వ వీణ వీరి అ ముద్రిత రచనలు. (1)

విరిసీ విరియని మొగ్గలు :

ఈ జిల్లాలోని కందుకూరు ప్రాంతంలోతొలినుండి సాహిత్య కృషి చేస్తున్న కవులున్నారు. ఇక్కడ ఉన్న కళాశాలలో టి.కె.కృష్ణస్వామి తొలి ప్రిన్సిపాల్ గా ఉన్నపుడు రచయితల సంఘం ఏర్పాటు చేసారు వారి స్మృత్యర్థం ఈ 'విరిసీ విరియని మొగ్గలు' కవితా సంకలనం ముద్రించారు. దీనిలో పద్నాలుగు ఖండికలున్నాయి. దీని సంపాదకులు ఆర్.అనంత పద్మనాభ రావు.

ఈ ఖండికల్లో అధిక భాగం మధ్య తరగతి, సామాన్య మానవుని చిత్రణ చేసారు. సమాజం భయానకంగా మారటాన్ని వర్ణించారు. ఇది ప్రయోగంలో, భావ వ్యక్తీకరణలో కళాత్మకతని సంతరించక పోయినా సమస్యల, సామాజిక స్పృహని అంది పుచ్చుకొంది. సామాన్యుడిని నాయకునిగా ప్రకటించింది. (2)

---

1. టి. శంకర నారాయణ రావు. అగ్ని సంగీతం. మా. 1974.
2. ఆర్, అనంత పద్మనాభరావు. విరిసీ విరియని మొగ్గలు. కం. 1973.

పరి వాదిని :

వారణాసి కలం పేరుతో ఈ పరివాదిని కవితా సంకలనాన్ని ఒంగోలులోని సి.యస్.ఆర్. శర్మ కళాశాల ఉపన్యాసకులు ఎమ్.పి.యస్.శర్మ రాసారు. ఈ ప్రాంతంలో వీరు ఆభ్యుదయ భావాల పిత్తనాలు చల్లిన వారిలో ప్రముఖులు.

ఈ పరివాదిని సంకలనాన్ని ప్రకాశం జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ప్రచురించింది. అ. ర.సం . ఉద్యమంలో ఈ సంకలనం ఒక సమిధ.

పరివాదిని అంటే ఏడు తీగల వీణ. ఇది ఏడురంగులుగా మారిన సూర్యకాంతి, కవిత్వం సూర్యకాంతి వంటిదే. అది తెలిసిన వారికి కనిపిస్తాయి. తెలియని వాడికి ఒకే రంగు . అప్పుడే మానవలోకాన్ని నవలోకంగా కవి విలోకించగలడు అని మేళవింపుగా ఈ వాక్యాలు పలికిన ఆరుద్ర ఈ కావ్య వీణ సి మీటారు. నాదాన్ని ఆస్వాదించారు.

దీనిలో నిశ్శబ్దం (పు 9); కాంతి చీకటి (పు 10); పరావరాలు (పు 13), స్వప్న సుఖం (పు17), వ్యంగ్య చిత్రం (పు19), విప్రతీపం (పు21), నేనాదేవి(పు25), పిచ్చుక కుంటు సంగీతం (పు45), ప్రేమలేఖ (పు49), భ్రాంతి (పు 53) మొదలైన పండ్రెండు ఖండికలున్నాయి. దీన్ని నాయని నరసింహా రావుగారికి అంకిత మిచ్చారు.[1]

---

1. వారణాసి, పరివాదిని. పు. 1974.

పర్జన్యం సమాజంలోని బాగోగులని పరిశీలిస్తూ బాగుపక్షాన్ని అనుసరిస్తూ, ఓగును నిరసిస్తూ సాగింది ఈ సంకలనం . రోగ గ్రస్తమైన సమాజానికి కవి వైద్యుడు కాక తప్పదు. మానవుడిలోని దానవుడిని తరిమి మూఢ విశ్వాసాలు క్రానిక్ జబ్బులని నయం చేస్తాడు. పర్జన్యం కవితా సంకలాన్ని ఈమని దయానంద రాసారు. దీనిలో మొత్తం 18 వచన కవితలున్నాయి. పర్జన్యం దీనిలోని తొలి ఖం డిక దానినే ప్రధాన శీర్షికగా పెట్టారు. భావనాబలమున్నదల్ల / కవితాంశమేనని భావిస్తారు (పు: 5)

దయానంద గారికి హేతువాదం, మానవతావాదం రెండుకళ్ళు, ఎన్ని కష్టాలైనా దున్నువాడాసామి / ఇకపై నుండ రాదు భూస్వామి (పు 24) కొల్ల గొట్టే వాళ్ళ ఆటగట్టించాలి/ సాటి వాళ్ళింకొకరు దోచుకోరాదురా (పు:27). బలహీన వర్గాల బ్రతుకు పండించాలని వీరు అనటంతో రచయిత పీడిత వర్గం పైపు ఉండి వారి అభ్యున్నతి కోరుతున్నారు . పర్జన్యం (పు1) 'ఇదిచేదుమందు సేవించు ముందు' (పు 23) ఖండికలో జన్మ భూమిని మరచి పోవద్దని గాంధీజీ కన్న కలలని నిజం చేయమంటారు (పు 25)

మానవత మానవత యని ప్రతి / మానవుడు వల్లించు సూత్రం మరపురానిది మాటమాత్రం / మనిషిలో అది నామమాత్రం (పు:14) సమాజంలో ఎక్కడ చూసిన దానవత్వమే. బుద్ధుడు, జైనులు, క్రీస్తు, గాంధీ, కెనడీ, లుమాంబా వంటి మానవతా వాదుల బోధనలు కాలగర్భంలో కలిసాయి కులమత భేదాలు, నిరుద్యోగం, కక్షలు, పెరిగాయి. పక్షి, జంతువుల్లో ఉన్న సమత, మమత మనిషిలో తగ్గుతుంది. సర్వ మానవులకు సౌఖ్యమందాలని(పు:19) కోరటం ద్వారా ఈయన మానవతావాదాన్ని చెబుతారు.

---

1. ఈమని, దయానంద-పర్జన్యం. పీం. 1976.

కవితా ప్రవచనం :

గుడి నారాయణ బాబుది నెల్లూరు జిల్లాలోని సాల్ట్ ఇసుకపల్లి గ్రామం . వీరు ఉపాధ్యాయ వృత్తి చేత కందుకూరు మండల ప్రాంతంలో పని చేసారు. దీనిలో నాలుగు మినీ కవితలు, ఏడు వచన కవితలున్నాయి.

ఈయనకి గల సామాజిక స్పృహ ప్రతి కవితలో ప్రతిఫలిస్తుంది. వీరి కవితా ప్రవచనం మొత్తంలో కళ్ళతో చూచింది / కళ్ళకు కట్టేలా కవితలో చెప్పాలి వాస్తవ జీవితాన్ని కన్నులకు కట్టినట్లు చిత్రించాలంటారు.

అందుకే రత్నాలు రాసులు వోసి / రాచ వీధుల్లో అ మ్మే / రోజులు కావు - రాళ్ళు కలిపిన బియ్యం / రహస్యంగా అ మ్మే / రోజులు అంటూ నగ్న సత్యాన్ని చూడగలిగారు. సత్యభామ సాంత్వనంకోసం కల్ప వృక్షాలు (9) తేవటం కాదు సిరుద్యోగుల పాలిట కల్ప ధ్రుమాలైన కర్మాగారాలు సిర్మించాలంటారు (11) అరలీటరు కిరోసిన్ కి అరమైలు క్యూలో నిల్చోటం ఎంత దౌర్భాగ్యం "మందహాసం" ఖండికలో తల్లిదండ్రులు లేని అనాథ ఆత్మ హత్యని చిత్రించారు (12) దళిత జాతి (15), మహాజ్వాల (16) ఖండికల్లో.

'పుట్టుకతో నీవుకూడా / పరమేష్ఠి సృష్టే నోయ్ / పట్టు బట్టి పై(సా)స్వాములు / మట్టు బెట్టి నారోయ్ సిను !! / ధనస్వాముల దోపిడికి గురయిన అంటరాని అభాగ్యుల జీవితాన్ని చిత్రించారు.

దోపిడీ నాయకుల చిత్రమైన జీవితాలని, కప్పదాటు వ్యవహారాన్ని, అడ్డమైన గడ్డి తినటాన్ని, పదవొస్తే వెనకాముందు చూడకుండా వెనకేసుకొనె స్వాతంత్ర్యం ఆ నాయకులకే చెల్లుతుంది (17) అంటారు.①

ప్రబోధము :

ప్రబోధము కవితా ఖండికల సంపుటిని కొలకలూరి స్వరూప రాణీ రాసారు. ఇందులో దీర్ఘ కవితలు, మినీ కవితలు, యాభై ఎనిమిది ఉన్నాయి. వీటిలో కొన్ని మాత్రం ఛందస్సు గల గేయ, వచన కవితలు కలగల్సి ఉన్నాయి.

ప్రతి ఖండికలోను సామాజిక స్పృహ, హేతువాద భావాలు కనిపిస్తాయి. ఈ కావ్యానికి ప్రబోధం అని పేరు పెట్టటంలో సమాజానికి నైతిక సందేశం ఇవ్వాలనే. ఈ పేరుతో పెద్ద ఖండిక ఉంది. ఇదే ప్రధాన శీర్షిక అయింది. ఈమె దళిత కవయిత్రి కావటం వల్ల అటు స్త్రీలు, దళితుల సమస్యలని 'దీపాన్ని', 'కర్మభూమి', 'దేవుడికి లేఖ', 'రికమెండేషన్', 'హెచ్చరిక', 'జాతులు - మతములు', 'గాలిపటం', 'మృత్యు రాక్షసీ', 'బిరుదు', 'పదండి పోదాం' మొదలైన ఖండికల్లో చిత్రించారు.

తరతరాలకు తరగకుండ / నరనరాలకు జీర్ణమైన.....

హేతు వాదపు / డైనమైటుకు 'ఢాం' అంటూ / దద్దరిల్లాలి (62)

కులసమస్య గుర్తింపు, తిరుగుబాటు నవ సమాజపు సౌధమునకు / నాంది వేయాలి. గుండె గుండెకు మధ్య మమతల/ బ్రిడ్జికట్టాలి / అని సమస్యకు పరిష్కారం చూయించటం వీరి కవితల్లో కనిపిస్తుంది.

---

1. గుడి, నాగాయమ్మ బాయి. కవితాప్రవచనం. పే. 1975.

ప్రభుత్వపు నిధులు జీతంగా తీసుకుంటూ ప్రజలకి సేవచేస్తామని వేపర్లతో, మిత్రులతో సమయంవృధాచేసే డాక్టర్ల చిత్రణ 'సమిధ' ఖండిక.

'అభ్యుదయం', 'కర్మ భూమి', 'మత కల్లోలం', 'నాప్రియుడు' వంటి ఖండికల్లో మానవతా వాదం, సామ్య వాద భావజాలాలున్నాయి. మతాల కొట్లాటల గూర్చి మమతను చంపే మతములెందుకు (30) అంటారు.

చిరుగులు లేని బట్ట లెరుగరు / గంజిలో మెతుకులెరుగరు. గనుల్ని తవ్వి / కొండల్ని తొలిచి / రత్నాలను వెలికి తీసే / రాక్షసులు మా శ్రామికులు, కార్మికులు - దేవతల విలాస చేష్టల / ఫలితాన్ని అనుభవించక తప్పించు కోలేని కర్మలు - అందుకే నాదేశం కర్మ భూమి. ఇది కర్మ భూమిలో పీడితులు, కార్మికులు శ్రామికుల పక్షం వహించిన దేశంలో జరుగుతున్న దోపిడి అసమానతలని గుర్తించారు.①

<u>తొలి రేఖలు</u> :

అద్దంకి లో ఉదయించిన ఒక అరుణ రేఖ బీరం సుందర రావు ఈయన రాసిన తొలి కవితా సంకలనం 'తొలి రేఖలు' దీనిలో నలబై ఒకటి ఖండికలున్నాయి. సుమారు ఇరవై దీర్ఘ కవితలు ఇరవైకి పైగా మినీ కవితలున్నాయి.

ఇందులో ఈయన కవిత అభ్యుదయ మార్గాన పయనించింది 'నాకవిత' అనే ఖండికలో స్పష్టంగా వర్గ స్వభావాన్ని ప్రదర్శించారు.

---

1. కొలకలూరి, స్వరూపరాణి. ప్రజాకవులు. పే. 1981.

వీరు రాసిన మినీ కవితలు 'అరుణ రేకుల తళతళలు', రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన 'సంకేతం'/ అభ్యుదయాన్ని కోరే ఎర్ర జెండా గూర్చి భావ చిత్రం గీసారు.

'నాల్గు మార్గాల కూడలిలో / ఎర్రలైటు వెలిగితే ఆగండని అర్థం

నలుగురు కలసి / ఎర్ర జెండాలెత్తితే సాగండని అర్థం'

సమాజ ఆక్రందనా నాదం అంటూ 'నావేదం' ఖండిక రాసారు.

వీరికున్న పరిశీలనకు, అవగాహన శక్తికీ, అభివ్యక్తికి 'వాళ్ళు మన వాళ్ళు' ఖండిక ఉదాహరణ

పట్ట పగలు అంతా దోచుకొని / అర్ధ రాత్రి స్వాతంత్ర్యం ఇచ్చారు.

నిశిరాత్రి స్వాతంత్ర్యం పుచ్చుకొని/ నిషాతో కులుకుతున్నారు మన వాళ్ళు

ఇది స్వాతంత్ర్యం కుముందు, తరువాత దోపిడిలోని నగ్నత . వచ్చిన స్వాతంత్ర్యం అందరికి కాదన్న నిజాన్ని 'త్రయి లోకంలో', ఫ్యాషన్ లతో కొట్టుకు పోవద్దు అంటూ 'యువతరానికి సందేశం ' ఖండికల్లో రాసారు. ఈ కావ్యంలో ఉపదేశం ఆనందంతో కూడి ఉంటుంది.

నా హృదయం / రసమయ జగతిన / విగళిత వేద్యానంతర మవుతుంది. సమాజాన్ని చూస్తే / స్పందించినట్లే/ సౌందర్యాన్ని చూసినపుడు కూడా / నా హృదయం లో కవితా గీతం పలుకుతుంది. అని తొలి రేఖలు (2) లో ప్రకటించిన వీరు దాన్ని లక్ష్యంగా "చైతన్యం నాచిరునామ " అనే రెండవ కవితా సంకలనం ముద్రించారు.(1)

---

1. బోరం, సుందరరావు. తొలి రేఖలు. ఎ. 1981.

చైతన్యం నా చిరునామా :

సమాజంలోని అసమానతలు, అస్తవ్యస్తతే ఈ తరం కవులకి వస్తువు. సామా న్యులే నాయకులుగ ఒక నవ చైతన్య స్రవంతి వీరి ప్రాణం . దీని భావనలోను, అభివ్యక్తిలో స్పష్టమైన అభివృద్ధి కనిపిస్తుంది. తొ లి సంకలనంలో వర్గ దృష్టిని ప్రదర్శించిన ఈయన ఇంకా బలంగా 'మరణాన్ని శాసించ గలవు గాని / కిరణాన్ని శాసించలేవు. అధికార మదాంధ కారులని, ధనిక స్వాములని, అహంకారంతో నువ్ / పాటలను చంపాలనుకొని / బుల్లెట్ల ను ప్రయోగిస్తే వాళ్ళు / బిగించిన పిడికిలితో / మూడోకన్ను తెరచిన రుద్రులై / శివమెత్తి శిరశెత్తి అడుగులేస్తే / ఆ చైతన్యం నా చిరునామ పీడిత వర్గ పిడికిళ్ళలో పుట్టిన చైతన్యం చిరునామా' అంటూ ధైర్యంగా ప్రకటించారు.

రుద్రుడు పాల సముద్రాన్ని మధించగా పుట్టిన హాలా హలాం నుండి లోకాలను - రక్షిస్తే - సామాన్యుడే హాలహలంగా మారి అపర రుద్రుడై ధనిక స్వామ్యాన్ని బూడిద చేస్తారని 'రుద్ర మూర్తి' ఖండికలో అంటారు.

భాష్ప ధనుస్సు a rain bow is a tear drop అన్న సంజీవ దేవ్ ఆగ్ల ఖండికకి స్వేచ్ఛానువాదం. కాలం కంటే వేగంగా వడ్డీలు పెరిగి ఈ ప్రాంత పత్తి రైతుల ప్రాణాలు పురుగు మందులు త్రాగుతుంటే ఆర్ద్రమైన హృదయంతో 'నాచూపు వేకువ వైపు' ఖండిక పుట్టింది (పు:46). కవిరాజు త్రిపురనేనిని దేశంలో పెరిగిన మూఢ విశ్వాసాల నుండి కాపాడటానికి మళ్ళీ రమ్మని 'వెలుతురుకు నా ఆహ్వానం' లో ఆహ్వానిస్తున్నారు (పు:53)

దీనికి పీఠిక రాస్తూ సంజీవ్ దేవ్ గారు సుందర రావు కవిత్వంలో కృష్ణ శాస్త్రి, శ్రీశ్రీ లలోని ఆనంద ఉపదేశాల మేలికలయి ఉందన్నారు.

ఆకులు / బాకులుగా / చిగురాకులనే / ఎర్రజెండాలెత్తి / మరో ప్రకృతి కోసం యుద్ధంచేస్తుంది. అంటూ చెట్టుని చైతన్యంగా చూపించటం పై మాటలకి నిదర్శనాలు.

స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా ఆ ఫలాలు సామా న్యుడికి అందలేదన్న ఆవేదన నుండి 'నొతంత్రం వచ్చిందట /నొంత ఆస్తులు పెంచిందట / పెద్దవాడి గడప దాటి / పేదవాడి ముంగిట్లో / నొతంత్రం అడుగు పెట్టలేదు / కుతంత్రం కొడి గట్టలేదు' (31) 'బూడిద' ఖండికలో స్పష్టంగా జరిగిన మోసాన్ని దోపిడిని గుర్తించారు. ఇది వ్యావహారిక భాష స్థానిక ప్రజల భాష. పాఠేసుకున్న బాల్యం లో ప్రతి ఒక్కరి బాల్యాన్ని చిత్రంగా గీసారు.

ఈ కవిస్పష్టంగా అభ్యుదయ మార్గగామి. ఈ కావ్యాన్ని మానవతా వాది అభ్యుదయ కవి నాగభైరవ గారికి అంకిత మిచ్చారు.[1]

<u>రెప్పలు రాల్చిన స్వప్నాలు</u> ;

బీరం సుందరరావు మూడవ కవితా సంకలనం 'రెప్పలు రాల్చిన స్వప్నాలు' దీనిలో మొత్తం పదిహేను వచన కవితలున్నాయి. మధ్యతరగతి జీవితాన్ని వర్ణించిన కవితలు ఎన్నో ఉన్నాయి .

రైళ్ళె, బస్సులై, కాలమై / కంప్యూటర్లతో పరుగులు తీసే మనకు / పాట వినిపించదు / పాటలోని బ్రతుకు సూత్రం కని పించదు. (9) పాట పుట్టిన చోటా ఆధునిక వ్యాపార .బిజీ ..... జీవితంలో జారి పోయిన బ్రతుకును చూసి స్పందించింది.

---

1. బీ. సుం. రా. చైతన్యం నా చిరు నామా. ఉ. 1983.

'గొడుగులోడు','పిత్తనమై మొలకెత్తాలి' ఖండికలు వారి బలమైన భావ కత్వానికి, అభివ్యక్తి కి ఉదాహరణలు. 'తపాల బంట్రోతు'లో తిలక్ చిత్రించినట్లుగా మానవతా దృష్టితో గొడుగులోడు గొడుగు (ఛత్రి) లు బాగు చేసేవాడు. వర్షాకాలంలో మాత్రం వాడికి పని ఉంటుంది. అదీ చాలా తక్కువ.పని అయిన తరువాత మనం జేబులో నుండి రూపాయి తీయగానే / వేయి చేతులు చాచిన ఆకలి / వీధి మలుపు దాకా నడచి టీ కప్పులో కరిగి పోతుంది .. బతుకు పెట్టెకు తాళమై వేలాడు తోడు (14) ఎంత వాస్తవ చిత్రణ చేసాడు.

ప్రైవేటైజేషన్ తరువాత పెట్టుబడిదారులు, కార్పోరేటు సంస్థలు దేశంలోని అన్ని రంగాల్లో ప్రవేశించినట్లే, వ్యవసాయ రంగంలోకి రావటాన్ని గుర్తించి. వారి వల్ల కలిగే ప్రమాదాన్ని పిత్తనమై మొలకెత్తాలి లో నేటి గ్రామీణ రైతు దయనీయ జీవితాన్ని పేటేంట్స్ కి / టెర్మినేట్ పిత్తనాలకి బలైపోవటాన్ని చిత్రించారు.

ఆడపిల్ల గురించి వర్ణి స్తూ ... సంబంధాల కోసం తిరిగే అ మ్మ నాన్నలు/ గాడి వొయ్యిలో కాలి పోతారు. అంటారు ఎప్పుడు భార్యల్ని అనుమానించే పురుష పుంగవుల గూర్చి హేతువాద దృష్టితో సతీ సహగమనం దగ్గరే ఆగి పోయిన / సన్నాసుల్లారా! / ఇపుడు జరగాల్సింది / సీత అగ్ని ప్రవేశం కాదురా! / చేతగాని రాముడి సజీవ దహనం (32) అంటారు.

గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నమై ఈర్ష్య అసూయలు పెరిగి పోయి, కక్షలు, కొట్లాటలకు దిగి ఫ్యాక్షనిజానికి (ముఠాతగాదాలు) పాలుపోసుకొని కొట్లేపించుకుంటుంటే 'మావూరు మరణించింది' ఖండిక రాసారు. దీని నిండా స్థానికత కారణం . 'కుందూరు గ్రామం ఈ జిల్లాలోనిది. పరస్పరం గొడవలకు దిగి బాంబులు విసురుకొని ప్రశాంత వాతావరణాన్ని దెబ్బ తీసినపుడు. ఇవాళ ఊరుకున్నారు కాదు / నెత్తురు పులుముకున్న పులినోరు / రూపెత్తిన శోక దేవత /

ఎవడి చావు వాడే రాసుకుంటున్న / రక్త సిక్త రణ రంగం (19) అంటారు. దీనిలోని 'గోచీ తడుపుకోవటం , బెచ్చాలాట వంటి పదాలు స్థానికతని తెలిపేవి.[1]

బలి రక్కసి :

'బలి రక్కసి' కవితా సంకలనాన్ని ఐ.యస్.గిరి రాసారు. దీనికి రచయిత్ పెట్టిన పేరు కిరణాలు your attention please అన్న ఖండిక క్రింద ఒక చిరుదివ్వె ప్రసరించిన కిరణాలే ఈ గీతికలని చెప్పుకున్నారు. కాని దీనికి చివరి మాట రాసిన శ్రీశ్రీ "ఈ కవికి గల సామాజిక స్పృహకి కిరణాలు సరియైన న్యాయం చేకూర్చదని నేననుకున్నాను అందు చేత దీనికి బలి రక్కసి అనే పేరు నేనే సూచించాను." అని పేర్కొన్నారు

బలి రక్కసి వొదలు గూర్చి అందరికి తెలుసు. వాటిని నరికే కొద్ది పెరుగుతూనే ఉంటాయి. 'బలి రక్కసి' మనం జీవిస్తున్న సమాజానికి ప్రతీక ఇక్కడో ఆకు కోసి, అక్కడో కొమ్మ నరికి ఈ రాక్షసిని రూపుమాపలేము .మొత్తం వ్యవస్థని సిర్మూలించాలి. అదే పనిగా అహింసా మంత్రాన్ని జపించటం వల్ల, ఐదేళ్ళకో సారి ఎన్నికల తంత్రం వల్ల ఈ వ్యవస్థ కడతేరదు. ధన స్వామ్యమే ప్రజా స్వామ్యమని భ్రమించే వాళ్ళు అసలీ వ్యవస్థలోపల భూయిష్ఠమంటే సుతరాము అంగీకరించరు. సామాన్యుని ఈతి బాధలు వీరికి కనిపించవు అంటూ దీని గూర్చి ,దీనిలోని రచయిత లక్ష్యాన్ని మహాకవి శ్రీశ్రీ వివరించారు.

ఇందులో కవితలు నాలుగు పాయలుగా పారాయి. 1. స్మృతి గీతాలు 2. కవితలు 3మినీకవితలు 4. పాటలు / గేయాలు.

స్మృతి గీతాలు చెరబండ రాజు (పు 1); కథల గుండె (పు 3) అన్న రెండు ఖండికలు. రెండో భాగంలో పందొమ్మిది ఖండికలున్నాయి. అవి నెత్తుటి

---

1. బొ, సు౦.కా. రెప్పలు కాచిన స్వప్నాలు. ఓ౦.1999.

దీపం (పు 4); కష్టజీవి (పు 5), సగటు మనిషితో సం-సం. (పు 6)ఫర్ సే ల్ (పు 7); ఉత్తమ నటుడు (పు 9); హింసా హింసలు (పు 10); కొండనుతవ్వి .. (పు 11) ఇదీ భారతం (పు 12); సర్వరోగ నివారిణి (పు 13); నిజం దారి (పు 14); ఆహ్వానం (పు 15); ప్రశ్నోత్తరాలు (పు 16); బొమ్మ బొరుసు ((పు 19); (పు 17); సుభాషితాలు (పు 18); షరామామూలే (పు 19); సర్వోదయం (పు 20); జూన్ 18 (పు 22); ఆ ! (పు 23); నేను (పు 24) అనేవి.

మినీ కవితలు పదిహేడున్నాయి. ఇంద్రవెల్లి (పు:25); రైలు పెట్టె సోషలిజం (పు:26); చిట్కాలు (పు:27); హరిశ్చంద్రులు (పు:28); జై (పు:28); ఆచరణ (పు:29); బెగ్గర్స్ (పు:30); చట్టం ; డిటో (పు:30); ఎన్నికల్లో (పు:31); నరజన్మ ఉత్తమత్వం (పు35); క్యూ (పు:32) వాస్కోపిజం (పు:36); ఓర్నీ (పు:37); తేడా (పు:38) అనేవి.

ఈ సంపుటిలోని ప్రతి ఖండికలో సామాజిక స్పృహ, అభ్యుదయం కనిపిస్తుంది. రాక్షస సాలె గూడు లాంటి సామాజిక వ్యవస్థ దాని అణచి వేతకు సామా న్యుడిని పీల్చి పిప్పిచేసే విధం కవి నిర్భయంగా చిత్రించారు. చాలా ఖండికలు భారత రాజకీయ నాయకులు చేస్తున్న దుర్మార్గపు పనులు, వారు పోతున్న దుర్మార్గపు దోరణులని అధిక్షేపిస్తున్నాయి.

స్మృతి గీతాల్లో;

"భౌతికంగానీరూపు మాసినా / ఉద్యమాల్లో, ఉషోదయాల్లో

పోరాటం పిలుపుల్లో / పేద ప్రజల తలపుల్లో చెరగిపోవు చె. రా. / బ్రతికుంటావ్ భాస్కరా!"

దిగంబర; విప్లవోద్యమాల్లో చైత న్యం సింపిన చెరబండ రాజు చనిపోయినపుడు కవిత్వం ద్వారా ఆదర్శీకరించారు. అతను లేకున్నా వారి పోరాటాన్ని సిద్ధాంతాలని ఆదరించే వారున్నారంటూ 'చెరబండ రాజు' కవిత రాసారు.

'నెత్తుటి దీపం నుండి', 'నేను' అన్న ఖండికలను పరిశిలిస్తే రచయిత సమగ్ర దృక్పథం విప్లవమనే తేలుతుంది. దాని ద్వారానే పతితలు, భ్రష్టులు, బాధా సర్పదష్టులకు మేలు జరుగుతుందని తెలుస్తుంది.

విప్లవ సూరీడు ఖండిక**లో** రచయిత**పేదల** కోసం ఈ కాలంలో ఎందరో విప్లవ వీరులు తమ రక్తాన్ని చిందిస్తున**ట్లు**చెప్పి**చీకటి** తుపాకి పేలింది / వెలుతురు పువ్వు వేలాడింది / రాల్చాయి అడవి చెట్లు / ఆకుల కన్నీటి బొట్లు / అస్తమయం రేపటి ఉదయానికే / ఓటమి తుదివిజయానికి అని 'నెత్తుటి దీపం' ఖండికలో కమ్యూనిజమ్ దాని సాధనలో విప్లవ కారుల త్యాగాలని చిత్రించారు. ఇది గొప్ప భావ చిత్రం ఇలాంటివి ఈ సంపుటిలో చాలా ఉన్నాయి.

'ఎద్దు పుండు నీదు కష్టం / పేర్‌సైట్ కాకులకు యిష్టం ' అంటూ పరాన్న భుక్కులైన రాజకీయ నాయకులు 'కష్టజీవి' ని కాకుల్లాగా పొడుచుకు తినటాన్ని భావ చిత్రం లో బంధించారు. ఈ కష్ట జీవి ఖండికలో ఎంత కష్టపడ్డా మిగిలేది కడగండ్లు; కర్మ సిద్ధాంతం కాదు మండే గుండెలు, ఎండే డొక్కలు, మరిగే రక్తం , కరిగే కండ లు ఇవన్ని నిజాలేకదా ఈ వ్యవస్థ మారాలంటే నెత్తుటి దీపాన్ని 'విప్లవ సూరీడుని' వెలుగు బాటలో నడవ మంటారు.[1]

శ్వేత కవోతం :

శ్వేత కవోతం ' వచన కవితా సంపుటిని తాళ్ళూరి ఆంజనేయులు రాసారు. వీరిది తిమ్మ సముద్రం . ఆ వూరిలోని ఓరియంటల్ కళాశాలలో

1. పి, యస్. గారి. ఖని రచనలు. చూ. 1982.

ఉపన్యాసకులు.నిషాదయిష ,అరుణాంజలి , ఆకాంక్ష , అప్రజాస్వా మ్యం అణువు - ఆత్మకథనం , శ్వేతకపోతం , మొదలైన నలబై ఏడు కవితలున్నాయి .

వీనిలో కొన్నింటిని గమనిస్తే రచయిత తాత్వీక దృష్టి లక్ష్యం తెలుస్తాయి. వీనిలో 'ఉగాది యువిద '(పు:22) కవిత ఒక్కటి మాత్రం భావకవిత్వ స్థాయిలో రాసింది. ఉగాదిని స్త్రీతో పోల్చింది. మిగిలిన వన్ని ఆయా సందర్భాల్లో సన్నివేశాల్లో స్పందించి రాసినవి.

ఆదికాలం నుండి మనిషి ఆశాజీవి, ఆశతోనే ఎన్నో సాధించాడు. ఈ కవి 'నిద్రిస్తున్న సింహాన్ని / కొరడాతో ఝుళిపించాలని/ ఉదయించిన రాకా సుధాకరుని / నాకుటీరపు గూటిలో దీపంగా మలచుకోవాలని..... ఆ నీతిలేని రాజ నీతిని నెత్తిన బెట్టుకొని ఊరేగాలని బాంబులని నిమిషంలో నిర్వీర్యం చేయాలని 'నిషాదయిష' ఖండికలో ఆశిస్తున్నారు. (పు:1).

ఆకల పర్వతాల్లో పుట్టి ; కోపంతో ఉన్న శ్రామిక ఐరావత సింధూరం దాల్చి దోపిడీ చీకట్లను పారద్రోల టానికి ఈ భూమి మీద నిలుస్తున్న విప్లవానికి స్వాగతం సుస్వాగతం అంటూంది 'అరుణాంజలి' ఖండిక.

సామాన్య , సగటు మనిషి స్థితికి, వంచితుల ఆకలి బాధలని తీర్చ గలిగి నపుడు ; వాటాలు వేసుకున్న నాయకులు కుక్కల్లా కాట్లాడు కున్నపుడు; ప్రభుత్వ ఖజాన పేదల వైపు చూసినపుడు; ప్రపంచం ఎటు పోతుందో ఆకలితో ఉన్న వారికి అర్థమైనపుడు ; రోడ్డు మీద బొమ్మ వేసు కొనేవారు పెద్ద వాళ్ళయ్యే రోజు కోసం 'ఆకాంక్షా' ' లో చిత్రించారు.

పదవుల కోసం పెదవుల కోసం / కవితలల్లటం నావల్లకాదు

పరపతి కోసం కాదు నాకలం / పరహితం కోరి సాగుతూంది హలం

నలుగురి కోసం నాకవిత్వం అంటూ తన లక్ష్యాన్ని బాధార్థుల హృదయాల్లోకి తన చూపుని సారిస్తానంటూ రాసారు. (7).

'శ్వేతకపోతం' ఈ ఖండికే ఈ కావ్యానికి ప్రధాన శీర్షికైంది. ప్రగతి శీలంతో కలం హలం పట్ట కవితా సేద్యం చేయ బోతే నగరాలు ఎందుకు పనికి రాలేదు, గ్రామాలే ఆలంబన మయ్యాయి. పంట పండటానికి చెరకు నీటి సెలయేరు కంటే పల్నాటి బావుల్లాంటి కళ్ళలోని నీరే నయం అంటారు. నాపంట అందరి లాంటిది కాదు / పంట గింజలన్నీ పావురాళ్ళై ఎగరాలి/ వాటి నీడల్లో విశ్వంభర మేల్కొనాలని / ఎదురు చుస్తున్నానంటూ తను దర్శించిన చైతన్యం అందరికి పంచాలంటారు.(పు:14, 15).

నేటి మోసపూరిత సమాజాన్ని చిత్రించింది 'సంకేతాలు' ఖండిక (పు:17). పూర్వం అచ్చాదన కోసం ఆకులు కప్పుకుంటే, ఆకాశమంత బట్టలున్నా పిప్పితిరుగుతున్నారు నేడు. నవ్వుతూ పలకరించటం, నట్టేట ముంచడం నేటి ఫ్యాషన్ అంటారు. వీరి సమ కాలీనతకు సిదర్శనం ఈ సంకలనం.[1]

'విప్లవ జ్వాల'

ఊరంత ఒక దారయితే ఉలిపికొట్టెదొక దారని సామెత. ప్రపంచం, దానిలో భాగం మనం అణు యుగాన్ని దాటి కంప్యూటర్ యుగం, సమాచార సాంకేతిక యుగాల్లో కి ప్రవేశిస్తుంటే సామాన్య జనం, చదువుకున్న మూర్ఖులు కొందరు మానసికంగా, తాత్వికంగా ఆదిమ యూగాల్లోకి తిరోగమిస్తున్నారు. అంధ మత విశ్వాసాలు పండిత పామరుల్లో పెరిగి మతం మత్తు మందు చల్లి ప్రశ్నించే తత్వాన్ని చంపివేస్తున్నారు. దేవుడు చూచిన చూయించి, కర్మ సిద్ధాంతం, మూఢ నమ్మకాలు, కుల కంపుల శ్లేష్మంలో ఈగల్లాగా కొట్టు మిట్టాడు తున్నారు. వీటికి వ్యతిరేకంగా నేటి రచయితలు జనతకి సాంఘిక చైతన్యం, శాస్త్రీయ

---

[1] తాళ్ళూరి, ఆంజనేయులు. శ్వేత కపోతం. చి. 1987.

వైజ్ఞానిక, హేతువాద దృక్పథం కొత్త రక్తాన్ని నరాల్లోకి పంపాలి. సాంస్కృతిక మహా విప్లవాన్ని తేవాలన్న అవలోకనం లో సి.పి. రాసినట్లు గా ఈ వి.ఎస్. భట్ట[1] విప్లవజ్వాల కావ్యం రాసారు .

దీనిలో 1.వానర నరుడు, 2.దుందుభితో అయిదు సిమిషాలు, 3.మహా వీరులు సింధీయనులు, 4. రాష్ట్రావతరణ పర్వం, 5. ఆలస్యాదమృతం విషం, 6. ఏమి చేయుచుంటివయ్యా / ఆలయంలో, 7. ఉపదేశము, 8.పాపం సంతాన దేవుడు, 10. తెలుగు పండితుడు, 11 విప్లవ శంఖారావము 12.అతి ప్రమాదకర మృగము అనే పండ్రెండు ఖండికలున్నాయి. ప్రతి ఖండిక లోను హేతువాద భావ సరణి ప్రస్ఫుటం గా కనిపిస్తుంది, ఈ కవి ప్రతి ఖండికకుముందే వ్యాఖ్యానం రాసారు. (1)

సాంధ్యవేళ:

'సాంధ్య వేళ' వచన కవితా సంపుటిని పింగళి పాండురంగా రావు రాసారు. ఒంగోలు ఎ.బి.యమ్. డిగ్రీ కళాశాల ప్రి న్సిపాల్ గా పదవీ విరమణ చేసారు. వీరు 'సాహితీ మంజరి' సంస్థని ఒంగోలులో స్థాపించి కార్య నిర్వహణ అధ్యక్షులుగా ఉన్నారు. వీరి కూతురు పింగళి మాధవీలత వ్యవస్థాపకులు. ఈ సంస్థ తరపునవీరు ఎనిమిది గ్రంథాలని అచ్చొత్తించారు.

1.నీరాజనం (గేయ సంపుటి), 2.మహాభి నిష్క్రమణ (ఇందిరా గాంధి సంస్మరణ కవితా సంపుటి సంకలనం) 3.స్మృతి సుధ (కవితా సంపుటి), 4. నిష్కృతి (కవితలు) 5.సాంధ్య వేళ (కవిత సంకలనం) అనే ఐదు పాండురంగారావు రాసిన కవిత్వం. 'బైరాగి కవితా శోభ' వారి సమీక్షా వ్యాసాలు, ఈ సంస్థ తరుపున పైడిశ్రీ పైడి తిరేష్ బాబు 'శరసంధానం ' కవితలు, రావెల సాంబశివరావు 'గోరు ముద్దలు'; బాల విజ్ఞాన కవితలు ముద్రితాలు.

---

1. ఎ, యస్. భట్ట. విప్లవ జ్వాల. చిత్తూరు. 1982.

పాండురంగారావు గారి ఐదు కవితా సంపుటిల్లో చివరిది మాత్రం వేటపాలెం సారస్వత నికేతనంలో లభించింది, దాని ఆధారంగా వారి సాహిత్య దృష్టి, ఆశయాలు గమనించవచ్చు. ప్రకృతి ప్రేమి కవికి ఎక్కువఈ శీర్షికకు పెట్టిన తీరులో కనిపిస్తుంది. వీనిలో ఎక్కువ కవితలు వీరి తొలి దినాల్లో రాసినవి. కాలానుగుణంగా తెలుగు సాహిత్యంలో వచ్చిన భావ, అభ్యుదయ దోరణు ల్ని, ఇందులో అనుసరించారని పురాణం సుబ్రహ్మ ణ్యమన్నారు.

ఈ సంపుటిలో మొత్తం ముప్పై అయిదు ఖండికలున్నాయి. అక్షరార్చన(పు:8); ఇంకెన్నటికి(పు:19); శేషప్రశ్న(పు:22); విజయ సింధూరం (పు:27); సమత విరిసెనా (పు:37) పెద్ద కవితలు. వీరు సుదీర్ఘంగా చేసినఆలోచనాధారకు ఇవి నిదర్శనాలు

అక్షరార్చన; విజయ సింధూరం ఆరుద్ర గురించి రాసినవి . ఎర్రన పీఠం ఏర్పడినపుడు జరిగిన కవి సమ్మేళనంలో 'ఈ భువిలో నీ జన్మ స్థలిలో' జరుపుకునే ఈ ఉత్సవాలు చూడు ఎర్ర నార్య/ ఒక్క మారిటు చూడు అంటూ చేసిన అర్చనే అక్షరార్చన క్రీ. శ. 15-09-1985 నాడు చీరాలలో ప్రకాశం జిల్లా రచయితల సభ జరిగింది. అందులో ఆరుద్ర గారికి షష్టి పూర్తి ఉత్స వాలు చేసారు. ఆరుపదుల ఆరుద్రని హృదయ పూర్వకంగా పూజించారు.

మోహన వంశీ, మణిదీపాలు, భేదం, విరిబోణి, చిరుదివ్వె, మోదం ఖేదం , జారిన తెర, అంతరంగాలు, వేదనాసుఖం శిధిల కిరీటం వంటి సుమారు పదహారు కవితలు భావకవిత్వ ఛాయలోసివి.

నాచిర స్వప్నం , వివేచన, ప్రజాహితం ; స్వేచ్ఛ తీరని, విప్లోక్రసి వంటి పద్నాలుగు కవితల్లో, సమకాలీన సమస్యల్ని పాఠకుల ముందుంచారు. ఇవి వారి అభ్యుదయ భావాలకు చిహ్నం . ఓట్లు వేసిన తరువాత ప్రజల్ని పట్టించుకోని

స్థితిని 'శేష ప్రశ్న'లో చిత్రించారు, రాజకీయ నాయకునిదోపిడిని ప్రజాహి(హ)తం ఒక భావ చిత్రాన్ని గీసారు. వారిని పాములతో పోల్చారు. కువలయ వ ల్మీకం లోని / కోటి అవినీత భూరిభుజంగాలు / కట్ట బట్ట లేని నిరుపేదల్నింకా / కుత్సిత దంష్ట్రాలతో కాటు వేస్తూనే ఉన్నాయి(18). ఇలాంటివి ఎన్నో ఈ సంపుటిలో ఉన్నాయి.

వీరి కున్న సామాజిక స్పృహ, అభ్యుదయ భావాలకు ఉదాహరణ 'సమత విరిసేనో!'దీనిలో 1985 జూన్ 6న జరిగిన కారంచేడు దురంతాన్ని చిత్రించారు. ఆనాటి పదిరికుప్పం, కృష్ణపురం / ఈ నాటి కంచిక చర్ల, కారం చేడులో కులరక్కసి క్రూర పరిహాసాగ్నికి / అనుక్షణం ఆహుతి అవుతూ ఇరవయ్యో శతాబ్దపు అనాగరికతని, కుల రక్కసి క్రూరతని హృదయ విధారకంగా వర్ణించి కారంచేడుదళిత ఉద్యమాన్ని అందుకున్నారు.

శర సంధానం :

ఈ 'శరసంధానం ' వచన కవిత సంపుటిని పైడి తెరేష్ బాబు అభ్యుదయ భావ స్ఫురకంగా రాసారు. ఒంగోలు దగ్గర మంగమూరు వీరి గ్రామం. ఇక్కడ 'అరసం ' సభలు జరిగిన పది సంవత్సరాలకి ఈ కావ్యం వచ్చింది. దీన్ని పింగళి పాండు రంగారావు గారు 1985లో ముద్రించారు.

మొత్తం పదిహేను ఖండికలతో కూడిన వచన కవితా సంపుటిది. ఒంగోలు, చీరాల లోను, ఆకాశవాణిలోను జరిగిన కవితా గోష్ఠులలో వారు చదివిన కవితలు ఒక చోట చేర్చి 'శర సంధానం 'పేరుతో ముద్రించారు. ఈ కవి చిన్న వయస్సులో 'వచన కవిత్వం పై, పదాలు, నాదాలు, భావాలు, పద చిత్రాలు, భావ శిల్పాలు వాటివెనుక సిండుగ నిలబడ్డ ఆలోచన, ఆవేశం , తపన ఇందులో

కనిపిస్తుంది. ఇతను పదాల రంగు , రుచీ, వాసన తెలిసిన కవితా పథికుడని నాగభైరవ ఆశీర్వదించారు.

ఇందులోని ప్రతి కవితలో సామాజిక స్పృహ కనిపిస్తుంది. దినం జరిగే అక్రమాలు ఇతడిని కదిల్చి వేసాయి, కాబట్టి పాఠక లోకం సహృదయుల పై ఈ శరసంధానం సంధించిన ఏకలవ్యుడు పైడిశ్రీ . 'శర సంధానం' తొలి కవిత . ఇందులో తన లక్ష్యాన్ని సమ సమాజ నిర్మాణం , దానికి ఎన్నుకున్న మార్గం అభ్యుదయ పథం. 'కులమతాలు, యుద్ధాలు, అబద్ధాలు లేని రోజు కోసం , చీకటిని, ఛిద్రాన్ని, దర్పాన్ని, దరిద్రాన్ని లయించి సామాన్యుణ్ణి సామ్రాట్టుగా చేయడం కోసం ఈ శర సంధానం . అయితే కాని కానీ ప్రాణం పతనం అంటూ ప్రాణ త్యాగానికైనా సిద్ధమంటారు (3).

వీరిలోని కవిత్వ దాహానికి కులతత్వాలు, మత మౌఢ్యాలు / వాగ్దాన విష బాణాలు గద్దెనెక్కితే ఎక్కనీ / అది చిరం తన తమస్సులకు భరత వాక్యం (పు:54) అంటూ 'విలోమం ' ఖండిక రాసారు. మౌఢ్యం , వాగ్దానం ఎలా గద్దెనెక్కుతుంది చెప్పే విషయాన్ని వాచ్యం కాకుండా వ్యగ్యంగా అని కల వాళ్ళ నేటి రాజకీయ నాయకులని ధ్వనించేట్లు చెప్పారు. అది చీకటితో పోల్చుతు శాశ్వతం కాదంటారు.

వీరి శరసంధానం అన్యాయం మీద, ఆక్రమాల మీద వంచన మీద కవితాశర సంధానం . కాలం నన్ను కఠినంగా వంచించింది / బ్రతుకు పుస్తక పు బంగరు పేజిల్ని చించేసింది / దళితలు వంచనలకు గురవ్వటాన్ని; ఆ వంచనాలని త్రుంచాలి / ఆత్మ వంచనను వంచించాలనివారిలో ధైర్యాన్ని నూరి పోసారు శర సంధానం ఖండికలో. ఇది పూర్తిగా అభ్యుదయ ఉద్యమ ప్రభావంతో రాసింది.(1)

---

1. పైడిశ్రీ. శరసంధానం. పు. 1985.

దీపకళిక :

దీపకళిక కవితా సంపుటిని జంపు నాగేశ్వర రావు రాసారు. ఈ యన తెలుగు అధ్యాపకులు, వీరి గ్రామం బ్రాహ్మణ సిడమనూరు. ఇది వీరి తొలి సంకలనం దీనిలో సమకాలీన అసమానత సమాజాన్ని ఇతివృత్తంగా గ్రహించి అభ్యుదయ బావధారలో దర్శించి మానవతా సంగీతం పలికారు.

ధన దాహం , అధికార వ్యామోహం, దరిద్రం , జాతిమత వైష మ్యం, యుద్ధవాతావరణం , నిరుద్యోగం , దోపిడి వంటి వాటికి స్పందించి మాత్రా ఛందస్సు, వచన కవితల్లో అభివ్యక్తీకరించారు. సమాజంలోని చీకట్లలోకి కాంతిని ప్రసరింపజేసేవీ కవితలు కాబట్టి దీప కళికలన్న పేరు పెట్టారు.

నావాక్యం ! ఓ కావ్యం ! నా అక్షరాలు తిమిరం పై తిరగబడే విస్ఫులింగాలు .... బాధలు తీరే మార్గాన్ని / శోధిస్తాను / సాధిస్తాను. చైతన్య జ్వాలని రగుల్గొలపటమే తన లక్ష్యం అని' ధ్యేయం' (పు:1) ఖండికలో స్పష్టంగా ప్రకటించారు

మరుభూమి(పు:3), గ మ్యం (పు:8); గాలి పటం (పు:26) ఖండికల్లో మానవులంతా ఒకటే, అందరు ఒక్క చోటకు పోయేవారు. పోతూ ఏమి తీస్కుపోరన్న గ్రామీణ ప్రజల తత్వాన్ని జీర్ణించుం కొని మరుభూమి రాసారు. శ్రామికుడిని మనిషిగా చూడ మంటారు. జీవితం గాలిపటం గా సాగుతుందంటారు.

ఇంత పరిణామం చెందిన మనిషిలో మానవత్వం నశించి గుండె 'రాతి గుండె' (పు:4) గా మారి పోయింది. గుణంలో దానవులం ..... పెద్దవాడు గద్దెనెక్కి / పేదవాణ్ణి పీడిస్తూ ఓర్చుకోలేడు. ఎంత చదువుకొన్న శ్రామికుని కడుపు నిండటం

లేదని హృదయ దర్పణం (పు:27) స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా ఉన్న నిరుద్యోగం పోలేదు / లేని ఉద్యోగం రాలేదు (పు:10) నిరుద్యోగి విలాపంలో చదువు నెంత నమ్ముకొని / సర్వాన్ని అమ్ముకొని /దిక్కు తోచని విద్యార్థుల్ని చెప్పమంటావా (పు:35) అంటారు . భర్త చనిపోగా ఎవరు ఆదరించక ఆకలికోసం మానాన్ని విపణిలో అ మ్ముకొనే స్త్రీని' వేశ్య' (పు:22); 'ధ్రువతార'లో గాంధీ ని (పు:11) వర్ణించారు.

ధన స్వామ్య దోపిడిని క్రాంతి (6); ఎక్కడ (12); డైనమైట్స్ (13), కన్నీళ్లే (15); 'ఎన్ని మైలు రాళ్ళో ఖండికల్లో ప్రతి బింబించారు. పరుల ధనాన్ని / మానాన్ని దోచుకొనే పెద్ద మనుషులకి /పెద్ద పీట వేస్తుంటే (12) బీదవారి కన్నీరే ఆ వెచ్చని కన్నీరే మున్నీరై /లో యెడద నుండి పెల్లుబికిన / రుధిరంతో సంగమించి / ఘనీభవించాయి రాళ్ళుగా / నీ సమాధికి పునాది రాళ్ళగా(15) అని స్పష్టంగా విప్లవాన్ని ప్రకటించారు.[1]

ప్రభాతం :

ప్రభాతం ' కవితా సంకలనాన్ని చీరాల ప్రభుత్వ స్త్రీల కళాశాలలో 1987లో బి.ఏ.ప్రథమ సంవత్సరం చదువుతున్న కూకట్ల పద్మజ రాసారు. అంత చిన్న వయస్సులో కలం పట్టి కవిత్వం రాసి ముద్రించటం గొప్ప విషయం.

ఈ మెకు ప్రభాతం , కష్టజీవుల చమట బిందువుల్లో / శ్రమ జీవుల రాతి కండల్లో / కూలి వాని వాడని చేతల్లో ఎప్పుడు కనిపిస్తుంది. దీనిలో మొత్తం ఇరవై ఒకటి ఖండికలున్నాయి. తను శ్రమ జీవుల,పీడితుల పక్షమని పైదాన్ని బట్టి తెలుస్తుంది. అయితే

---

1. ఖండ్రు, నాగేశ్వర రావు. జోహార్లు. పు. 1987.

కాపిటాలిస్టుల కేకల్లోనూ

నోషాలిస్టుల స్లోగ న్లల్లోనూ

కంయూనిస్టుల కోరల్లోనూ

టెర్రరిస్టుల టేస్టుల్లోను.... ధనిక స్వాముల ఇళ్ళల్లో కాదు ప్రభాతం , కూలివాని చేతిలో అంటారు. మయూరి, ఆంధ్రప్రభ, ఆంధ్ర జ్యోతి వంటి పత్రికల్లో అప్పటికే వీరి కవితలు వెలుగు చూసాయి.

నేటి స్వాతంత్ర్యం అమాయక ప్రజల మీద కుతంత్రం స్వాహాతంత్రం అంటూ 'నగ్న చిత్రాలు' (స్వతంత్రం - కుతంత్రం (11) గీసారు. నేడు దేశంలో ఊరూర పెరిగిన బకాసురలను సంహరించడానికి ప్రతి స్త్రీ, పురుషుడు సత్య కృష్ణులు గా మారాలని కర్తవ్య బోధ చేస్తు 'తొలగించు శోకావళి' (12) రాసారు.

వర్షాలు లేక ఎండిపోయిన పంటలు / ఆకలితో అలమటించే పేదజనాలు నేటి సంక్రాంతి ఆహ్వానించారు. ఇంకా పొష్యలక్ష్మి ఎక్కడ (పు:19). అంటరానితనం మచ్చరా మనకి మనం వేసుకున్న శిక్షరా దేశ మాత గుండె కార్చిచ్చురా అంటూ అస్పృశ్యత మచ్చ గా అభివర్ణించి దళితుల పక్షం వహించారు. (పు:20). ఇది ఈమెకున్న సామాజిక స్పృహ, విశాల ధృక్పథంతో ప్రకృతి మన పాఠ శాల / విజ్ఞానంతాపుతుంది / ప్రకృతి మన పాఠశాల / సుకృతాలను నేర్పుతుంది. 'ప్రకృతియే ప్రథమ పాఠశాల' అన్న దీర్ఘ కవిత రాసారు. మొత్తం మీద నేటి సమాజంలో పెరిగిన దోపిడికి, వినాయకులని, శ్రమ జీవుల ఆకలి కేకలకి ఈకావ్యం అద్దం పడుతుంది. (1)

---

1. కొంకట్ల, పద్మజ. ప్రభాతం. ఏ. 1987

వెలుగు :

విప్లవ కవితోద్యమంలో; ప్రజానాట్య మండలిలో చెరుకుండరాజు, శివ సాగర్, గద్దర్ ల వంటి ప్రముఖుల సరసన చేర్చదగిన ఈ ప్రాంత కవుల్లో ముఖ్యులు రుద్ర జ్వాల. (పి.సుబ్బారావు)వీరుకూడా చెరుకుండరాజులాగే ఎనిమిది వచన కవితలు పదిహేడు గేయాలున్నాయ్. లోకంలో శ్రమించే వారు, వారి శ్రమను దోచుకొని సుఖించేవారని రెండు వర్గాలు ఉన్నాయి. ఈ సామాజిక అక్రమానికి రాజ్యాధికారం సంరక్షణ . మనిషికి తన శ్రమ శక్తి దక్కదు. అది చేతి నుండి తప్పుకు పోవటమే కాదు సరుకు గా మారు తుంది. తన సృష్టే తనని అణచివేసే వస్తువు అవుతుంది. పరాయీకరణని ఎదుర్కోవాలంటే మనిషి ఉద్యమించాలి. దీని పర్యావ సానం మనిషి కోల్పోయిన తన తనాన్ని తెచ్చుకోవటం .ఈ మహత్తర లక్ష్యం కోసం ఈ సంకలనం లోని గేయాలు, కవితలు రాసారు. అనేక దేశాలు తిరిగి, అనేక జాతులు వారి భాషా సాహిత్యాలని అవగాహన చేసుకొని తను గొప్ప పండితుడైనప్పటికి కావ్య భాషని వదలుకొని, పామర జన భాషను, జానపదుల బాణీలకు, తన ప్రగతిశీల బావాలు తొడిగి, ఆశయ సాధనలో బందూకుపట్టారని ప్రముఖ విమర్శకులు కె.పి.రమణారెడ్డి ఆశల రుతువు అనే పరిచయ వాక్యాల్లో రాసారు. దీనిలోని తొలి ఖండికలో 'వెలుగు'ని ప్రధాన శీర్షిక గా పెట్టారు.

'రూపన్ పూర్'లో సైనిక చర్య జరిపి చనిపోయిన వారిపై పశ్చాత్తాప దండలు, పీడితజన రక్త ధారాభిషేకోత్సవాలతో , వర్గ పాలన చూయించి ద్వంద్వ నీతిని పాటించటాన్ని (25) శ్రీ కాకుళం యాసలో రాసారు. యమర్జన్సీలో కుటుంబ నియంత్రణ పాటించమని అనటానికి వెళ్ళిన యువజన కాంగ్రేస్ నేతలకు రైతులు చెప్పిన సమాధానం బుల్లి బుల్లి కాలుసేతులు (33).

కూలి పెంచమని జనతా ప్రభుత్వాన్ని అడిగిన శ్రామికులని 'ఆయ్' లో ఆస్థాన కవి విదేశి పర్యటనని నిరసిస్తూ 'పుష్పక విమానం' (పు:38) 1979లో వచ్చిన మధ్యంతర ఎన్నికల సందర్భంలో తెలంగాణా లోని కరీం నగర్, ఆదిలాబాదు లలో పోలీసులు, సైనికులు చేసిన దాడుల్లో తప్పుకొన్న విప్లవకార్లు వాహనాల ని తప్పుకుంటూ(పు:47) గోండులతో కలసి జగిత్యాల ప్రాంతంలో అన్నలు తిరుగుతున్నా రంటారు. అ నౌ న్స్ మెంట్(పు:50), ఎక్స్కిపిస్ట్(పు:52), సహాయం (పు:53) ఇదే పద్దతిలో సాగాయ్

భూమి బిడ్డల కోసం ఎర్ర పంట (పు:85); రాజ్యం రాబందై వేటాడుతుంటే పల్లెలు, పట్నాలు / 'కష్టజీవి కటకటాలవుతుంటే' అడవిరాజ్యమవుతున్నది (పు:89) అంటూ ఉద్యమం అవసరాన్ని దాని వ్యాప్తిని వివరించారు. ప్రపంచ కార్మికోద్యమాన్ని 'తీరం నుంచి తీరానికి' (పు:95)లో చిత్రించారు. అప్పటికే 'అనంతం' లో కాషాయం , ఖద్దరుపడుగు పేకలే నంటారు.

స్త్రీ సమస్య మీద 'అ మ్మ' , 'రూప్ క న్వర్ రూపాంతరాలు', 'నారి సారించు' అనే కవితలు రాసారు. దేశంలో ని ప్రతి శ్రామిక, రైతు కూలీ తల్లుల్ని అ మ్మలో చూస్తున్నారు. స్త్రీ శ్రమని పడగ విప్పి పయిబడే పాములా / బుసగొడుతున్న పాము ముందు / ముంగాళ్లు ముడుచు కుంటూ సెగల గాట్లు సహిస్తూనే / ఇంటింట నోటి లోయల్లోకి / ముద్దల వొద్దుగా జారిపోతున్న ప్రతి యిల్లాలి శ్రమ శక్తిలో / సిన్ను వోల్చుకుంటున్నాను (పు:6) ఈ ఖండిక ఈ కవి భావుకత్వానికి అభివ్యక్తికి, వాస్తవ చిత్రణకి, సమస్య తీవ్రతని రూపకాలతో చెప్పటాన్ని వీరి శిల్పానికి ఉదాహరణ గా చెప్పవచ్చు. సతీ సహగమనం చేసిన ఆధునిక స్త్రీ రూప్ క న్వర్ బాధామయ జీవితాన్ని గూర్చి ఏ ఆటవిక సాంస్కృతిక ప్రోత్సాహం యాత్రీకుల కానుకలకు / వ్యాపారం మందిరంగా మార్చిందో మాకు తెలుసు (పు:9) అంటారు.

ఈ అణచివేతని శ్రమని పురుషులు దోచుకోవటాన్ని సహించలేక నారి సారించు (పు:99) అని స్త్రీలని ప్రోత్సహిస్తున్నారు.

చిరంజీవి (పు:79) కొడవటి గంటి కుటుంబరావు గూర్చి,మహాకవి శ్రీశ్రీ (పు:98) కవుల గూర్చి రాసినవి. దీనిలో 17 గేయాలున్నాయి. అన్నీ విప్లవాగ్ని రవ్వలే. కొన్ని విప్లవ వీరుల స్మృతి గీతాలు వస్తున్నాం (పు:23) చాగంటి భాస్కర (పు:26), కా|| రంగయ్య (పు:54); విప్లవ కళ్యాణం (పు:57); ప్రజల సత్యానికి (పు:71) లాల్ సలాం (పు:80) అరుణాంజలి (పు:93) అనేవి.

హైలెన్సో (35), నీల్ల వోత రైతన్న (41), రైతుపాట(60), పత్తి కూలీపాట(63), బస్సు వోనరోడా (79), ఊడ్పుల పాట (82) అనేవి శ్రమని చిత్రించిన శ్రామిక గేయాలు. ఈ విధంగా కావ్యం మొత్తం నమ్మిన లక్ష్యానికి కట్టుబడి ఉన్న నమ్మకం రాయించింది.[1]

దేశం కాలి వోతుంది! :

ఏది కవిత్వం కాదుఅంటే?

ప్రజల బాధలు ప్రక్కకు నెట్టి / యదార్థాన్నిమరుగు పరిచేది

ఎన్నటికి ఎన్న దగ్గ కవిత్వం కాదు!

ఏదికవిత్వ మంటే ? జనం బాధల్ని, వారి గాధల్ని / నిరంతరం నిర్భయంగా /

వెలికి తీసేవిశిష్టత్వం వెలుగు సింపి వేకువ తేవాలి (13) అని స్పష్టంగా సామాన్య ప్రజల పక్షం వహించి 'దేశం కాలి వోతుంది' కావ్యాన్ని రాసారు.

---

1. రుద్రభ్రోల. వెలుగు. చే. 1988.

పాటిబండ్ల శ్రీమన్నారాయణ ఈ కవితా సంపుటిలో ఓ తపన, ఓ ఆవేదన ,ఓ హృదయ స్పందన. నేటి సమాజంలో చైతన్యం గల కవి హృదయావిష్కరణికి వాస్తవ చిత్రణ ఈ సంపుటి.

ఈ కవితకి ప్రాణం ప్రగతిశీల దృక్పథం , హేతువాద దృష్టి.దీనిలో మొత్తం డెబ్భై ఒకటి చిన్న,పెద్ద ఖండికలున్నాయి. ఏది ఒక పుటకు మించి లేదు. భావంలో అణువులని పేల్చి కొన మెరుపుల్తో ఓ కుదుపు కుదుపి, గుండెల్ని తాకే ముద్ర వేయటం మినీ గేయ లక్షణం అని, దీనిలో మినీ కవితలు ఎక్కువని మైనేని వేంకట రత్నం అన్నారు (పు:10) ఈ కవి ఐక్య ఉపాధ్యాయ ఉద్యమంలో కార్యకర్త నమ్మిన దాన్ని ఆచరించే వారు. ఆ ఉద్యమం వీరికి సామాజిక దృక్పథాన్నిచ్చింది. పీడితుల పక్షం వహించేట్టు చేసింది. దీని తొలి ఖండిక 'దేశం కాలిపోతుంది.'

దేశం , రుణాలు, కులమతాలు, కుంభకోణాలు, అవినీతి, మూడనమ్మకాలతో ఆరోగ్యం చేయి దాటి పోయి , దేహం కాలి పోతుంది, ధర్మమీటర్ సైతం పేలి పోతోందని నేటి దేశ చిత్రాన్ని, సమస్యని చూయించింది. మాతృమూర్తిని కాపాడటం మన కర్తవ్యం . దేశాన్నికాపాడటం అందరి బాధ్యత అంటారు. 'సాంఘిక న్యాయం' ఖండికలో పక్షులపాలిటి జ్ఞానం ధనవంతుల కులేదు ఎన్ని తరాలకు సరిపోనున్న ఇంకా ఏడుస్తున్నా రంటారు.

సంక్రాంతి తెలుగు వారి ముఖ్యమైన పెద్ద పండగ . పూర్వకాలం పౌష్యలక్ష్మీ నేటి సంక్రాంతికి మారిన సందర్భం చిత్రించింది 'నేటి సంక్రాంతి లక్ష్మి' విషాద చిత్రణ (11) 'ఇదేం వేద భూమి'? లో 'స్త్రీని దేవత అని / నిత్యం పూజించే పుణ్య భూమిలో అడుగడుగునా అవమానాలే (20) స్త్రీ భోగవస్తువని / మాట్లాడే జంతువని రాతల రోతలు (23) ఘోరకలి ఖండికలో సతీసహగమనాన్ని మనుషులు సాధించిన అభ్యుదయం కారాదు బూడిద పోసిన పన్నీరంటూ ఈ

దేశంలో స్త్రీల స్థితిని చిత్రించారు. ఈ దేశంలో కుళ్ళినకంపు కొట్టే , " కులం కుళ్ళు మరక్కి / క స్పించడం లేదు ఏరిమూవర్, రిమూవర్ లోసిరుద్యోగ సమస్యని సిరాశ జీపి ఖండికలో చిత్రించారు. విప్లవోద్యమం నశించి పోతుందనే వారికి, పూడి పోయిందంటే అంకురమై అవతరిస్తుంది/ మానై నీ ఎదుట సిలుస్తుంది (16) అని ఉద్యమ ఆవిష్కారణ చేసారు. ఈ దేశ దుస్థితికి కారణమైన పినాయకులని ఇందులో చిత్రించారు. సున్నిత వ్యంగ్యం , హేతువాద దృష్టి, సామాజిక స్పృహ, సామాజిక చైతన్యం ఈ కావ్యం సిండా ఉన్నాయి.

ఈ కావ్యాన్ని చైతన్యానికి చిహ్నంగా మాదాల రంగారావు గారి ఎర్ర మల్లెలు సినిమాలో టీచరు పిల్లలకి ప్రదర్శించారని రచయిత పరిశోధకునితో అన్నారు. ఈ ప్రాంత అభ్యుదయ కవుల్లో బలమైన గొంతు వీరిది. దీనిలోని ఖండికలు ఏదో పత్రికలో అప్పటికే ముద్రితాలు.

నేటి పాఠశాలలని బానిసత్వ ఫ్యాక్టరీలుగా చిత్రించారు.[1]

<u>కోయిలా ఓ కోయిలా!</u> :

చాట్ల రవీంద్ర సాగర్ రాసిన 'కోయిలా ఓ కోయిలా' కవితా సంపుటి నేటి భారత దేశంలోని సామాన్యులైన కార్మికులు, కర్షకులు, పీడిత దళిత జాతుల , స్త్రీల దుస్థితికి నగ్న చిత్రం .

దీని ప్రధాన శీర్షిక చూస్తే భావకవిత్వమేమో అనిపించినా వీరిది ప్రగతి శీల కవిత్వం . దళిత జాతి ఉన్నతి కోరే సామాజిక చైతన్యం వీరి కవిత. కోయిల సంపన్నులకు ఆ వర్గానికి కొమ్ము కాచే కళాకారులకు ప్రతీకగా రచయిత గ్రహించాడని ముంగర జాషువ పీఠికలో గుర్తించారు (6) ఆ కోయిలని దళిత వాడలకి ఆహ్వానిస్తున్నాడు. ప్రతి వసంతంలోను అదే పాత పాడకు. రాగం మార్చి

---

1. పాటిబండ్ల, ప్రేమన్నకాయకా . దేశం కాలిపోతుంది . ఎ .1989 .

కొత్త భావం చేర్చి నూతన గీతం అందుకో మైలనోకుతుందని / సందేహించక మా పల్లెకు వోదామ్/ నీ కిష్టమైతే మాతో భుజించు సిప్పుల చెరిగే ఎండల్లో / చెమటోడ్చి బ్రతికే వాళ్ళు / రెక్కలమ్ముకొని జీవించేవాళ్లు .... కడుపున అగ్ని సిప్పుని దాచుకున్నోళ్లు (5) మాల మాదిగలు నీకు ఎదురవుతారు. ఈ దేశం అణుపిజ్ఞానంలో ఎంత అభివృద్ధి చెందిన మా పల్లెకు / మా కళ్ళకు / కాంతి రాలేదు / శాంతి లేదు . అంటూనేటి దళితుల జీవిత చిత్రం గీసారు. కాడి దించన ఎద్దుల్లా ఎల్లలు లేని దుక్కెల్లో / కుంట చేనుకు నోచుకోని ప్రగతి సూర్యులు మా శ్రమ జీవులు.

సూరీడు,సంకేతాలు, వ్యవస్థను మార్చేవాడు, ఆకలి చావులు, ఎండ మావులు, చిరుద్యోగి, విముక్తి, ఈ స్వాతంత్ర్యం ఎవరి కోసం? వంటి ఖండికల్లో ఈ వ్యవస్థలో ఆ మార్పుని ఆకాంక్షిస్తూ నూతన వ్యవస్థ ఆవిర్భావానికి వోరాటమేమార్గం అంటారు. బలరాములా (10) ధ్వజమెత్త మంటారు.

మహిళా! ఓ మహిళా! స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం వోరాడండి. పాతకాలపు పాతివ్రత్యాన్ని మంట గలపండి అంటూ బోధించారు. 'శాంతి కోసం' వంటివి మానవత్వాన్ని ప్రచారం చేసిన ఖండికలు.[1]

లోయలో మనిషి :

, లోయలో మనిషి వచన కవితా కావ్య కర్త నోమేపల్లి వేంకటసుబ్బయ్య, చదివింది కామర్స్ (ఎమ్.కామ్), చేసే వృత్తి రెవి న్యూ అధికారి గా. వీరిది ప్రకాశం జిల్లలో యద్దనపూడి మండలం , గన్నవరం గ్రామం . చదువుకి ఉద్యోగానికి మధ్య కాలంలో వ్యవసాయం , ఆంధ్ర జ్యోతి పత్రికలో ఉపసంపాదకులుగా పని చేసారు. ఈ కాలంలోనే సమాజాన్ని చూసే దృష్టిలో మార్పు వచ్చింది. వృత్తిలో కి వోయిన తరువాత పరమ చండాలంగా ఉన్న సమాజం కవిని చేసింది అంటారు .లోయలోని

1. చాల్ల, రవీంద్ర సాగర్. కోయిలా ఓ కోయిలా. హై. 1992.

మనిషి చుట్టూ దీనిలోని కవిత్వం తిరిగింది. ఈ నాటి మనిషి దిగజారిన నైతిక విలువలతో, స్వార్థం , అమానుషత్వంతో; మానవీయ విలువల నుండి జారి పోతూ మనిషి లోయలో పడిపోతున్నాడన్న భావంతో ప్రధాన శీర్షిక పెట్టారు.

దీనిలో ఎక్కువగా మినీ కవితలున్నాయి. ప్రతికవితా సామాజిక స్పృహతో కూడి ఉంది. ప్రగతి శీల దృక్పథం . ఉన్న పాదాల్లో సమతూకం పాటించటం కనిపిస్తుందని అద్దేపల్లి రామమోహన్ రావు (పు:14) అన్నారు. సమకాలీన సమాజంలోని సామాన్యుడి దుస్థితి, దోపిడికి గురి అవటం, చావు బ్రతుకుల్లో కొట్లాడు తున్న రైతుల్ని చిత్రించారు.

అటు అప్పుల బాధ / ఇటు ఆకలిపోరు/ఆటూ పోటూ తట్టుకొనే స్థయిర్యం లేదు / చావో బ్రతుకో తేల్చుకో లేక చచ్చి బతుకుతున్నాడని "చావు బ్రతుకులు '(25) లో బక్క రైతుని వర్ణించారు.[1]

<u>ఆశల సముద్రం</u> :

వృత్తి రీత్యా ఆయుర్వేద వైద్యులైన ధేనువుకొండ శ్రీరామ మూర్తి ప్రవృత్తి కవిత్వమల్లటం . వీరు ప్రచురించిన తొలి సంకలనం 'ఆశల సముద్రం' . ఈయన మనిషిని మించిన కవి, కవిని మించిన తాత్వికుడు. సంప్రదాయనే పద్యం, ఆధునిక దృష్టి మేలికలయికతో అరుదైన కవిత్వం చెప్పగల ప్రతిభావంతుడైన కవి అని నాగభైరవ కోటేశ్వరరావు అన్న మాటలు గమనార్హం .

ఈయన రాసిన 'నిర్వాణ సంకేతం' ఖండికలో ఈ ప్రాంతం లోని వేటపాలెం పరిసరాలలోగల చేనేత కార్మికుల వెతలు చిత్రించారు.

---

1. పాతేపల్లి, వెంకట సుబ్బయ్య. లోయలు మనిషి . చాగంటిపల్లి సూరం . 1997 .

ఈ ఖండిత అంగుళీ ముద్రలే / అప్పటి రాచరికపు మేలిము సుగుల్ని/ అగ్గిపెట్టెలో భద్రపరిచాయి. అంటూ ప్రాచీన వైభవాన్ని, నైపుణ్యాన్ని చెప్పి దు:ఖానుభవ దోసిళ్ళు / వెన్నంటిన కడుపులో జాకర్డుప్రేవుల మోత (పు:12) అంటూ వ్యదార్థ ఆకలిని చిత్రించారు.

జరిగిన సంఘటనల ఆధారంగా సావిత్రీ సత్య వ్రతీయం లో పోయిన భర్త ప్రాణాన్ని ప్రాచీన సతీ సావిత్రి యమునితో పోరి తీసుకువస్తే రోడ్డు ప్రమాదంలో భర్త మృత్యువు అంచుకు పోయినపుడు సమయానికి వైద్య సహాయం అంది బ్రతికిన స్నేహితుని గూర్చి రాసింది (పు:10).

నేటి రాజకీయ నాయకుల శైలికి ప్రస్థాన ద్వయం (పు:23,24) మెదడు లేని రాజకీయం / జాతి లోని జీవధాతువుని / జలగలా పీల్చేసి / ప్రభుతను యాచించమని / కూల్చిన కులాలకు కుళ్లు రంగు పులిమింది / యాచనే జాతికి రాజకీయం / యాయావారమె జీవనాధారం (పు:23) అంటూ ..... విదేశీ రుణాల మీద ఆధార పడే ప్రభుత్వాలని అధిక్షేపిస్తున్నారు. దీనిలోని నిజాలని నిగ్గు దేల్చి ప్రశ్నించేవారిని పారిపోతుంటే కాల్చేశాం అని (24). ఫేక్ ఎన్ కౌంటర్స్‌ని ప్రశ్నించారు అలాగే పెద్దలైన మీరు ఖండిక (27).

వీరికున్న అభ్యుదయ వాదానికి, మానవత్వానికి, అందరు సుఖించాలని చీరాల చిరుగాలి ఖండికలో చావును దగ్గరగా చూసిన దండధరుడవు / అన్నం తిన్నావో? లేదో? కలిసి తిందాంరా! ... సర్వజనామోదిత రహదారుల్లో కలిసి వెళదాంరా అంటూ విప్లవ వీరుల్ని ఆహ్వానిస్తున్నారు.

ఈ కవి శిల్పానికి తృణీకృతితో సహస్ర బాహువునై నేనున్నాగాని / ఒక్క చేయీ నీకందించను / నువ్వంటే అసహ్యం / చెప్పేదొకటి చేసేదొకటీని వ్యంగ్య

చిత్రం వీరి తాత్వికతకి ఆలోచనాప్రవాహానికి ఆశల సముద్రం (14) ప్రధాన శీర్షిక కవితని చెప్పవచ్చు దీనిలో మొత్తం ఇరవైతొమ్మిది ఖండికలున్నాయి.[1]

గొంతుకు మేకప్ :

గొంతుకు మేకప్ కవితా సంపుటి శ్రీమతి యశశ్రీ రంగనాయకి రాసారు. వీరి తండ్రిఎనిశెట్టి సాంబశివరావు తెలుగు ఉప న్యాసకులు, కవి.అయితే ఈ సంపుటిలో వీరి ప్రభావం కంటె తిలక్, సి.నా.రె. నాగభైరవ, ఆధునిక అభ్యుదయ కవులు; స్త్రీవాద కవుల ప్రభావం బలంగా ఉంది. దీనిలో ముప్పై ఒకటి ఖండికలున్నాయి. దీనిలోని ఖండికలన్ని వ్యక్తి వర్ణనలు , కదిలే శిల్పం , పసిడి నవ్వు, ప్రకాశం పరిమళం , రాజ్యసభ రాయంచ , ప్రణయ గీతాలు - 2) మనసు ఆకలి, కన్నీటి కానుక, ఎదురు తెన్నులు, అనామిక, గాయం , పరాజిత ..... విరహ గీతాలు. 3) నేటి అభ్యుదయ, స్త్రీ వాద ఉద్యమాలతో కలిసి గొంతెత్తినవి , మార్కాపురం పలక , షోబాయ్, బాల కార్మికులు, సర్కస్ కళ, పూజాపుష్పం , ఆడపిల్ల, జారిన సంధ్య, గజడదబలు, చీకటి చేవ్రాలు. 4) వ్యక్తిగతం : అమ్మానాన్న, 5) కల్లోల ప్రపంచ చిత్రం , శాంతి స్వప్నం , 6) విచిత్రానుభూతి , గొంతుకు మేకప్ 7) పర్యావరణ చైతన్యం , ఉగాది ల్యామినేషన్ 8) వైరాగ్యం - బూడిద కిచ్చిన ఇంటి నెంబరు 9) మాతృ భాషాభిమానం, బై మమ్మీ, 10) దేశభక్తి, మూడురంగుల మహోదయంగా గుర్తించవచ్చు. దీనిలోని చాలా కవితలు చైతన్య కవితలో ముద్రించబడ్డాయి. ఈమె ఉన్నత విద్య చదివే రోజుల్లోనే తన కలానికి పని కల్పించారు.[2]

తిలాగే చూసిన బ్యాక్ పేజీ.

1975 నుండి 1998 సంవత్సరాలమధ్య ఇరవైమూడు సవత్సరాల కాలంలో ముప్పై ఆరు కవితల సంకలనం సలీం ప్రారంభించి దీర్ఘకవితల వైపు

---

1. దేవులపల్లి, శ్రీరామమూర్తి. ఆశల సముద్రం. చా. 1997.
2. యశశ్రీ, రంగనాయకి. గొంతుకు మేకప్. మా. 1998.

పయసించారుకవి. ఇందులో భావచిత్రాలను ప్రతీకలను కలిపి మిశ్రమ రూపాలను కవి ఆవిష్కరించారని 'మానవతా కవితాభి వ్యక్తి' అని ముందు మాట రాసిన రాహసం వేంకటరామయ్య గారు అన్నారు. వీరు మానవతా వాదానికి కట్టుబడే ఈ రచన చేసారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఈ సంపుటిలో లభిస్తాయి. అబ్బాయినుంచి ఉత్తరం (4) సముద్రం , చలిచీమలు (16), కిటికి (19), స్వేచ్ఛ (23), నిజం (25), రెక్కలు లేని రిక్కలు (29), నిరీక్షణ (32), నీవు-నేను (39), అబిడ్స్ కూడలి (43).

'స్వాగతం' ఉగాది గూర్చిన కవిత (30), దీపావళి అనే (37) రెండు తొలిరోజుల్లో రాసినవి. భావ కవిత్వం లోని విరహ వేదన కనిపిస్తుంది కలయిక(2), చేదు(3), సంగం (5) మొదలైన వాటిలో భగ్న ప్రేమికుడు కనిపిస్తాడు.

ఈ కవిలో ఉన్న సామాజిక స్పృహకి, సమకాలంలో జరిగిన అన్యాయాలకి ఎప్పటికప్పుడు స్పందిస్తూ భావ కిరణాలు ప్రసరింప చేసాడు. జీవితంలో జాలువారే చేదు నిజాలు వానిలో కనిపిస్తాయి.[1]

<u>దళిత కవిత్వం :</u>

సామాజిక ఆర్థిక దోపిడిలపైన కరుడుగట్టిన హిందూ అణచివేత, వర్ణవ్యవస్థకు వ్యతిరేకంగా వచ్చింది దళిత కవిత్వం . దీనికి అంబేద్కర్ ఆలోచనాధార తాత్విక పునాది. స్వాతంత్ర్యం సమానత్వం , సౌభాతృత్వాల పునాదుల మీద సమాజాన్ని పునర్నిర్మించాలనేది దళితుల నమ్మకం .[2]

ఈ నేపథ్యంలో రాష్ట్రమంతటా కలం పట్టిన ప్రతి కవి తమ బాధలని, ఆవేదనని, వెతలని కవిత్వీకరించారు. ఆ విధంగా ఈ ప్రాంతంలో పైడి తెరేష్ బాబు, కోయి కోటేశ్వరరావు, ఎన్.రవి కుమర్, జి.వి. రత్నాకర్ వంటి కవులు

---

1. సలం. నీలాకాశం. పక్షం. కై. 1999.
2. జి, వి. రత్నాకర్. మట్టి పలక. 1999. పు: xv

ఆవిర్భవించారు. దళిత కవిత్వ వికాసానికి వీరి రచనలు తోడ్పడ్డాయి. వీరిలో పైడి తెరేష్ బాబు, జి.వి.రత్నాకర్లు తమ కవితలని సంకలనంగా తెచ్చారు. మిగిలిన ఇద్దరు ఎన్నో కవితలు, వ్యాసాలు, కథలు రా సినప్పటికి ఆర్థిక కారణాల వల్ల తమ రచనలని సంపుటాలుగా తేలేక పోయారు.

అల్ప పీడనం :

ఈ అల్పపీడనం కవితా సంకలనాన్ని పైడి తెరేష్ బాబు రాసారు. దీనిలో ముప్పై ఖండికలున్నాయి. వీరిది ఒంగోలు పట్టణం . ఇవన్ని 1993, 1996 మధ్య ఆయా సందర్భాల్లో, ఆయా సంఘటనలకి స్పందిస్తూ రాసినవి.

మదము + ఆంధ్రము + మహాభారతము = మదాంధ్ర మహాభారతము/సంధికుదిరిందో లేదో సందేహమేనన్న పార్యా/యుద్ధం అత్యవసరమైనపుడు సంధికుదరక పోవడమే మంచిది (15) అంటూ తిరుగుబాటును ప్రకటించారు. "అణచే చేతిని నరికే ఆయుధమే దళిత కవిత" అంటారు (26).

తెరేష్ బాబు కవిత్వంలో దళిత స్త్రీల వెతలని తల్లి హృదయంతో హత్తుకుంటారు.

మాదిగ పిల్లా మాదిగపిల్లా మరొక్క మానభంగం సహించవూ!

మా మగ పిల్లలు కూడా రజస్వలలవుతున్నారు

దొరబాబూ దొర బాబూ వాళ్ళని బానిసలు గా కట్టేసు కోండే! (61)

మా సంభోగాల కోసం శవాలమౌతూ (43)

యుగాల తరబడి నాచీరల్ని చీలికలు పేలికలు జేసి జంధ్యాలుగా చుట్టుకున్న వాళ్ళు ఎంతమంది లేరంటావ్' (23) వంటి వాటిల్లో స్పష్టపడుతాయి. ఐదోతనం , మట్టి బలపం , కుక్క కరిచిన వార్త మొదలగు ఖండికలు దళిత స్త్రీ స్పృహతో రాసినవి.

వీరు "హిందూ మహా సముద్రం" అన్న కవిత రాసి దాన్ని కేసెట్ రూపంలో మార్కెట్లో వదిలారు. ఒది దళిత స్పృహతో వచ్చిందే.[1]

మట్టిపలక :

జి.వి.రత్నాకర్ రాసిన దళిత కవితల సంకలనం ఈ మట్టి పలక వీరిది ఇక్కడి కొండపి గ్రామం . ఇది 'ఆయమ్మ' కవితతో ప్రారంభమై 'నొమితాత' ఖండికతో ముగిసింది. మొత్తం యాభై ఆరు కవితలు ఉన్నాయి.

దళితుల జీవితం అనుభవించిన వ్యక్తిగా ఆ సమూహంలో ఒక్కడిగా అతని జ్ఞాపకాలు, చేదు అనుభవాలను అతని యాసలో చెప్పిన కవితలు ఇవి.

అట్టడుగు జీవితంలో తారసపడే, వస్తువుల్ని,జంతువుల్ని, తన సొంత గొంతుతో, చిన్న చిన్న వాక్య నిర్మాణంలో అని అనిపించని కోపంతో మాట్లాడుతాడు. (viii, ix).

ఇందులోని భాషలో కింది కులాల రోజువారీ మాటలో కాస్తంత ప్రకాశం జిల్లా యాస కనిపిస్తాయి (ix). సమకాలీనత, సామాజిక స్పృహ, దళిత చైతన్యం వీరి కవితలో కలగలిసాయి. ఉదాహరణకి;

---

1. పై, తెలుగు భాష. అల్ప వీడనం. పై. 1996.

ఏనుగును/సిలబెట్టిన గడ్డి వోచలు/ఏరుబందరమైతున్నాయి/

ఆ ఊరలు/ఊళ్ళోనే కాదు/ ఊరెల పలి పల్లెలో/కూటి పల్లెంలో (14)

అంటూ అన్న మాటలు దళితుల అనైక్యతని తెలిపేది. ①

కవితా శిఖరం :

కవితా శిఖరం కవితా సంకలనం లో కవితలు, కథలు మొదలైన ప్రక్రియలకు చెందిన అంశాలు ఉన్నప్పటికి కవితలదే ఆధిక్యం . ఇవన్ని ఆకాశవాణి మార్కాపురం కేంద్రం డైరెక్టర్ కె.పి.హనుమంతరావు గారి ప్రోత్సాహంతో జరిగాయి. వారి చొరవతో ఇది 1995 సంవత్సరంలోనే పుస్తక రూపం సంతరించుకుంది. ఈ ప్రాంత కవులకి ప్రోత్సాహం అందిచాలనే లక్ష్యంతో కె.పి.హనుమంత రావు గారు ఈ సాహిత్య కృషి చేశారు.

వీసిలోని ఎక్కువ కవితలు, కథలు సమాజంలోని స్వార్థ పర శక్తుల వైపు ఎక్కుబెట్టిన కవితా రవి కిరణాలు సామాజిక స్పృహ, సమస్యలపై అవగాహనకు ఇవి ఉదాహరణలు ఈ సంకలన వచన కవితలు, పద్య కవితలు, కథల మేలి కలయిక. ②

చీరాల చిరుగాలి :

ఈ చీరాల చిరుగాలి ఇరవై ఐదుగురు కవుల , ఇరవై తొమ్మిది కవితల సంపుటి. ఇది చీరాల సాహితీ వేదిక తొలి ప్రచురణ. దీన్ని శ్రీశ్రీ జయంతి సందర్భంగా ప్రచురించారు.

---

1. పి, ఎ. ర. మ. ప. హై. 1999.

2. కె, రా. మ. చా. యస్, పాండు రంగారావు. (సం.మం). కేవీఆశీశ్వరం. మా. 1995.

ఇందులో అభ్యుదయ భావాలు స్థానిక చీరాలతో పెనవేసుకున్న, కవితలున్నాయి. ఇది ఎన్యేకె రాసిన 'అ మ్మ చెట్టు ఆక్ర ందనతో ప్రారంభమై, 'స్త్రీ' అనే పి.విజయశ్రీ ప్రసాద్ కవితతో ముగిసింది.(1)

కవితా ప్రకాశం :

ఈ కవితా ప్రకాశం - 99 అన్న కవితా సంకలనాన్ని ప్రకాశం జిల్లా రచయితల సంఘం ప్రచురించింది. ఇందులో యాభై ఎనిమిది మంది ప్రకాశం జిల్లా కవులు రాసిన కవితలున్నాయి. నాగభైరవ, ఈమని దయానంద, మధురవాణి మార్కండేయులు, కన్నెగంటి రాజ మల్లా చారి, భూసురపల్లి, వేంకటేశ్వ ర్లు, సత్రం మల్లీశ్వర రావు, బీరం సుందరరావు, దేవి రంగాచార్యులు వంటి ప్రసిద్ధులు, ఎలీషా యాదవ్, జఘ్గుల అర్జున్, యశశ్రీ రంగనాయకి, శాంతికుమార్ వంటి యువకవులు, కవియిత్రుల కవితలు ఇందులో ఉన్నాయి.

'ఎలక్షన్‌కి ముందు రాత్రి' అన్న నాగభైరవ కోటేశ్వర రావు కవితతో ప్రారంభమై 'మంచుపువ్వు' అన్నా బి.హనుమా రెడ్డి కవితతో ఈ సంకలనం ముగిసింది.

ఆర్థిక సరళీకరణల వల్ల దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయి. దీని ప్రభావం అధికంగా వ్యవసాయ రంగం పై పడింది. ఒక వైపు ప్రకృతి, ఇంకో వైపు దళారుల దోపిడి. వీని మధ్య రైతుల దీన స్థితిని ఇందులో రచయితలు చిత్రించారు.

---

1. చీకాల సాహితి వేదిక. చీరాలచిరుగాలి. చీ. 1995.

ఇంటర్నెట్ లో రైతు శవం , పి.పి.కృష్ణ (26, 27), నాగేటి చాళ్ళు, బీసీడి కృష్ణయ్య (28,29), వాన యు దేవపాలన (38, 39), కాలం పిసిరేసిన వాళ్ళు ఎమ్.పి.నాగ ప్రసాద్ (43), మెట్ట రైతు యన్ మార్కండేయులు (54, 55), జై కిసాన్ పిన్ని వేంకటేశ్వర్లు (83), మరణం శరణం గచ్ఛామి , పాలూరి శివప్రసాద్ (93), రైతు భాగోతం (ఎమ్.పి.యస్. హరనాథ రావు (106) ఖండికల్లో రైతు జీవితాన్ని వర్ణించారు.

ఉదాహరణకు : ఆయన నుదుటి మీద గీతలు

నీరులేక ఎండిన వొలం గుండెపగుళ్ళలా (106)

ఎవ్వని చేయూత లేని వాడు - ఎవ్వని చే జనిస్తేనేం ... మరణానికి మాత్రం మంచం అయ్యాడు.

అన్నం గింజల మీద అక్షరాలు చెక్కే శిల్పి అతగాడూ .... అక్కడ కనిపించే రైతన్నలు సమాధి మొక్కలు

(107)

చాలా స్పష్టంగా రైతు జీవితాన్ని గీసిన చిత్రమిది.

టి అరుణ, యశశ్రీ రంగనాయకి, కొలకలూరి స్వరూప రాణి, ఎ.సుధ అనే నలుగురు కవయిత్రుల రచనలు ఈ సంపుటిలో ఉన్నాయి.

కన్నీటికి కవల పిల్ల ని/గుర్తొచ్చానా...?

వంశాంకురాన్ని కోరావని... / మూడో మారు కూడ వెన్నువంచి

మూడుపదుల కే పవిత కేశాన్నైన అంటున్నారు .

స్త్రీవాదం నేపథ్యం గల రచయిత్రి యశశ్రీ రంగనాయకి (62), పొరటమై జన్మించబోతున్నా (20) అని టి.అరుణ భవిష్యత్తు దర్శించారు. స్త్రీ బ్రూణ హత్యల్ని నిరసిస్తూ గడుపూడి కృష్ణ 'మమ్మల్ని చంపొద్దు నాన్న' (24) ఖండిక రాసారు.

హేళన చేస్తే వాడొక కర్ణుడు/

జాలిగ చూస్తే వాడొక జూబాలి

వెర్రిగ ప్రశ్నిస్తే వాడొక బడబానలం అంటూ దళిత చైతన్యాన్నెంతో మల్ల వరపు రాజేశ్వర రావు (59) 'ఎంగిలి పీక' ఖండిక రాసారు.

ఇందులో మానవతావాదానికి పెద్ద పీటవేసిన ఖండికలు ఉన్నాయి.

సముద్రం మంచు పువ్వై పరిమళించింది/

నాపై ఆవిరి అక్షరాల్ని చల్లొద్దని/

అంతరిక్షగవాక్షాన్ని అర్థించాను (111)

మంచుపువ్వు ఖండికతో ఈ సంకలనం ముగిసింది. ఈ విధంగా ఎన్నో సమకాలీన సమస్యలను, ఉద్యమాలను ఈ కవితా సంకలనం ప్రతిబింబిస్తుంది.

ఈ విధంగా ప్రకాశం జిల్లాలో ఆధునిక కవిత్వాన్ని రాయడంలో సమకాలీన అంశాలని ప్రధానంగా తీసుకొని రాసారని తెలుస్తుంది. ఆధునిక కవిత్వం వచనం లో రాసినప్పటికి కొంత మంది సాంప్రదాయ భావాలని రాసిన

కవితలు కనిపిస్తున్నాయి. ఆధునిక కవిత్వాన్ని మొత్తంగా పరిశీలించినపుడు ఈ జిల్లాలో అభ్యుదయ దృక్పథం , పత్తి రైతుల సమస్యల పట్ల ఆవేదన దళితుల జీవన ప్రతిఫలనం ప్రధానంగా కనిపిస్తా ఉంది . పరిశోధనా పరిధిని దృష్టిలో పెట్టుకున్నపుడు జిల్లాలో ఇంకా అనేక మంది ఆధునిక కవుల కవితలు ఉండే అవకాశం లేకపోలేదు. కాని సాధ్యమైనంత వరకు ప్రధానమైనటువంటి కవులని, కవితలని, కవిత సంపుటలను పరిశీలించి ఆధునిక కవులు సాహిత్యానికి దాని వికాసానికి ఏ విధంగా తోడ్పడ్డారనేది పరిశీలించానని భావిస్తున్నాను. నా పరిశోధనలో ఆధునిక కవులు కూడా సమకాలీన అంశాలని స్పృశిస్తూ తమ వంతు సాహిత్య కృషిని చేసారని పరిశోధనల ద్వారా వెల్లడవుతుంది.[1]

---

1. ప్ర. పొ. రచయితలసంఘం. కవితా ప్రకాశం. ఏం. 2000.
   దినపత్రిక. ఆంధ్రప్రభ. (ఆ.ప). 1-5-2000.

నాల్గవ అధ్యాయం

శతక ప్రక్రియ

తో, చారిత్రక సన్నివేశాలతో స్వీయ, జీవిత చరిత్రలతో నింపడానికి ఎన్నో ప్రయోగాలు చేశారు. మకుటాన్ని కూడా తొలిగించిన ప్రయోగాలు ఉన్నాయి. స్వరూప స్వభావం ఇంత వైవిధ్యం కనిపించడానికి కారణం కవి ఆత్మాభివ్యక్తికి ఉన్న ఆనంతమైన అవకాశమే. శతకంలో స్వరూపంతోనే అధికమైన మార్పులు వచ్చాయి అని జి.వి.సుబ్రహ్మణ్యం గారు శతక ప్రక్రియ వికాస కారణాలు విపులంగా వివరించారు.(1)

ఈవిధంగా శతక ప్రక్రియ ఆత్మాశ్రయత్వంతో విస్తృతంగా ఆంధ్రదేశంలోని అన్ని ప్రాంతాల్లో వికసించింది. ప్రకాశం జిల్లాలోను ఈ ప్రక్రియ బాగొవ్యాప్తి చెందింది.

'నన్నెచోడుడు' నుండే ప్రకాశం జిల్లాలో శతకప్రక్రియ ప్రారంభమైంది.కాబట్టి తెలుగు సాహిత్యంలో శతకప్రక్రియ ఆరంభ దినాల నుండే దాని మూలాలు బలపడటానికి ఈ ప్రాంత కవుల కృషి ఎంతో ఉంది. ప్రాచీన తెలుగు కవుల్లో వెన్నెలకంటి జన్న మంత్రి 'కృష్ణ', దేవకీ నందన శతకాలని', పైడిపాటి నృసింహకవి 'రామ చంద్ర శతకాన్ని' అయ్యలరాజు నారాయణకవి ఆంజనేయ శతకాన్ని; ఎలకూచి బాల సరస్వతి 'మల్ల భూపాలీయాన్ని'; కందుకూరి రుద్రకవి 'బలవధరీ శతకాన్ని'; రావిపాటి త్రిపురాంతకుడు 'అంబికా శతకాన్ని'; పావులూరి మల్లన్న 'భద్రాద్రి రామ శతకాన్ని' రచించారు. వీరందరు నేటి ప్రకాశం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసించినవారు. లేదా ఈ ప్రాంతంలో పుట్టి వేరే ప్రాంతాల్లో సాహిత్యకృషి సల్పినవారు. వీరే కాక ఆధునిక కాలంలో కవులు ఈ ప్రక్రియను చేపట్టి, ఈ ప్రక్రియ వికాసానికి ఇతోధికంగా తోడ్పడ్డారు.

ఇందులో భక్తి శతకాలు శైవ,వైష్ణవ,దేవీ విభాగాలుగా విభజింపబడ్డాయి. వైష్ణవభక్తి శతకాల్లో కృష్ణ,రామ ఆదిగాగల విష్ణావతారాలు, ఆంజనేయునికి సంబంధించినవి చేర్చడం జరిగింది.

---

1. జి.వి. సుబ్రహ్మణ్యం - సాహిత్యంలో చర్చనీయాంశాలు. పు. 148

శైవభక్తి శతకాలు :

శ్రీ గిరీశ శతకం.

శ్రీగిరి కవి ఈ శ్రీ గిరీశ శతకం రాసారు. ఇతనికి అద్దంకి పాలకుడు ప్రోలయ వేమారెడ్డి క్రీ.శ.1315 సంవత్సరంలో ఇచ్చిన దాన శాసనం దొరికింది అని, అందులో నాటి హైందవ వీరులకు ఈ కవి ఉత్సాహం రేకిత్తించేవారు అని కవి రాధాకృష్ణమూర్తి పేర్కొన్నారు.[1]

చాగంటి శేషయ్య తన కవి తరంగిణిలో శ్రీ గిరి, శ్రీ గిరి అయ్యంగారు అనే ఇద్దరు వ్యక్తులు ఉన్నారు అన్నారు. వీరిద్దరు వేరు అయినట్లు అయితే శ్రీగిరి శతక కర్త అయిన శ్రీగిరి అద్దంకి వాసి అవుతాడు అని రాధాకృష్ణ మూర్తి భావించారు. ఈతని శతకం, వంశ చరిత్ర నేడు లభించడం లేదు. మడికి సింగన సకల నీతి సమ్మతంలో ఈ శతకంలోని సీస పద్యాన్ని ఉదాహరించారు.

సీ జీతంబు గిలి బిలి చిలుకులు దూరంబు
వహి జూడ నది వొల్లు వ్రాతకల్ల
అపరాధములు కోటి నృప జంప డనుపాటి
మాన్యత వెడ వెడ మాట బొంకు
కోపంబు ముమ్మడి కోలాసనలు మడి
సత్యమారజ మీగిజమలి తొట్టు
ఆచార మెడ దప్ప నాశ్రమ మట్టట్టు
దొర తనంబది పూత దురము లేత

గీ చరితమెల్ల నింద్ర జాలంబు తల పెల్ల
నెల్ల దంబు మాటలెల్ల దంభ
మిట్టి కుమతి గొలిచి యెవ్వాడు మననోపు
జిరతర ప్రకాశ! శ్రీగిరీశ![2]

---

1. కృ.రా.కృ.మూ ప్ర.జి.ప్ర.క. పు: 354
*. బులుసు వేంకటరమణయ్య. ఆంధ్రకవి సప్తశతి పు: 273
2. కృ.రా.కృ.మూ. ప్ర.జి.ప్ర.క. పు: 355.

రామలింగేశ్వర శతకం.

కంభం నమీపంలో కాకర్ల గ్రామానికి చెందిన సన్నపు రెడ్డి చిన్న వేంకట రెడ్డి రాసారు. కాకర్ల గ్రామంలో వెలసిన రామలింగేశ్వరుని స్తుతిస్తూ, 'రామలింగేశ్వరా' అనే మకుటంతో శార్దూల, మత్తేభ వృత్తాల్లో ఈ శతకాన్ని రాసారు. ఇందులోని కొన్ని పద్యాలు శిథిలం కావటంతో లభించిన అర్ధవైరెండు పద్యాలకు తోడు మిగిలిన వాటిని వారి శ్రీమతి జీరెడ్డి బాల చెన్నారెడ్డితో రాయించి ముద్రించారు.(1)

ఈ శతకంలో లోపించిన భాగాన్ని పూర్తి చేసిన జీరెడ్డి వారిది పొర్కాపురం సమీపంలోని 'జంగంగుంట్ల' గ్రామం.భక్తిరస భరితమైన వారి రచనా విధానానికి ఉదాహరణం.

||మ|| కరుణాధీశ మహేశ నీ పదములన్ గాఢానురక్తుండనై
శరణం బొందెదనన్న షట్పదియె రాజద్దివ్య పీయూషనా
దరమా వైభవ ముల్లసిల్లగను మద్వక్త్రంబు జాతంబునన్
స్థిర సాంగత్యము జేయ వేడెదనినున్ ! శ్రీ రామలింగేశ్వరా!(2)

నాగలింగేశ్వర శతకం:

పింజల సుబ్రహ్మణ్యం 'నాగలింగేశ్వరా' అన్నా మకుటంతో శార్దూల,మత్తేభ వృత్తాల్లో ఈ నాగలింగేశ్వర శతకాన్ని రాసారు. వీరి స్వగ్రామం వేటపాలేం పరిసర ప్రాంతం . శివతత్వాన్ని, శివమహిమని తెలిపే కథలతో పింజల వారు ఈ శతకాన్ని రాసారు. వీరి శైలికి ఉదాహరణగా

|శా| అంభోజాక్షుడు వేయి పద్యముల సిన్నర్చింప నుద్యుక్తుడై
యంభోజంబొకడల్పమౌట గని నిత్యంబైన భక్తిన్ స్వనే
త్రాంభోజంబు బెకల్పమెచ్చి కరుణైకయత్త చిత్తుండవై
గంభీరంబగు చక్రమిచ్చితివి భర్గా!నాగలింగేశ్వరా!(3)

---

1. క్ర.శం.శా.క.రా.వ్ర.ముం. ప్ర.జి.రా.కే.చ. పు: 221
2. అదే. పు: 118
3. గ్రా.ప్ర.రా. ప్ర.జి.సా.ప్ర (సం.4) పు: 78

రామలింగేశ శతకం :

పృథ్వినీ చెంచు పున్నయ్య సీస పద్యాల్లో 'రామ లింగేశ' శతకాన్ని రాసారు. ఇందులో దశావతారాలు, సప్తసంతానాలు, మన్మధావస్థలు, దశదానాలు, సప్తవ్యసనాలు వంటి వానిని చిత్రించారు అని గొల్లపూడి ప్రకాశరావు పేర్కొన్నారు[1].

శ్రీ నోమశేఖర శతకము :

శ్రీ నోమశేఖర శతక కర్త ఇక్కడి క్రొత్తపట్నం గ్రామ వాసి అయిన జవంగుల యల్లమంద దాసు. వీరు హరికథకులు. దీనిలో 108 పద్యాలతో సంఖ్యా

నియమాన్ని, నోమశేఖరా అదే మకుటంతో మకుట నియమాన్నీ, ముక్తకనియమాలను పాటించారు. దీనిని చంపక, ఉత్పల మాలావృత్తాల్లో రాసారు.

దీని ప్రారంభంలో ఇష్టదేవతారాధన చేసి గురువులని తల్లిదండ్రులని తలచుకున్నారు. ఈశ్వరుని భార్యాపుత్ర సమేతంగా వచ్చి ప్రత్యక్షమవాలని ఇందులో నిలదీశారు. నోమేశ్వరుని రూపాన్ని, ఓర్పును ఈ క్రింది పద్యంలో వర్ణించారు.

||ఉ|| కంట భయంకరానలము - కంఠమునందున గాల కూటమున్
మింట జరించుగంగతల - మీదను, జల్వల దాటు మేనిపై
నుంట మహా భరంబయిన - నోపిక దాల్చుట గాక యింటిలో
దంటల దంట నేలుబడి - దంపమగండవు నోమశేఖరా

ఇందులో హరిహర అభేదాన్ని పాటించారు. పేదధనిక వర్గాల మధ్య భేదాలని, పేదవారి నికృష్ట జీవితాన్ని చూసి చలించి వారిని బాగుచేయమని ఈశ్వరునికి నివేదించారు. ఇందులో అధిక భాగం సామాజిక అంశాలు వ్యాపించాయి. తను భారతీయుడు, ఆంధ్రుడు అందులో హైందవుడు

---

1. ఆచె. పు: 80-81

అయినందుకు గర్విస్తాను అని దేశభక్తి పూర్వకంగా చెప్పుకున్నారు. ఇది ప్రౌఢశతకం అయినప్పటికి సులభశైలిలో వ్రాసిన పద్యాలు ఉన్నాయి.[1]

శంభులింగ శతకం :

వేట పాలెం వాసి అయిన మేళ్ళ చెరువు ఆంజనేయశర్మ ఈ శంభులింగ శతకాన్ని రాసారు.'మృగయపురవాస శంభులింగ అనే మకుటం, నూట ఒకటి తేట గీతుల్లో దీనిని రాసారు. వీరు బహుముఖ ప్రజ్ఞాశాలి. వీరు వేట పాలెంలో లలిత కళాసమితిని స్థాపించారు.

ఆంజనేయశర్మ ఎక్కడా శిక్షణలేదు. కాని వారిలో ఒక ఆవేదన, సహజ కవితాధోరణి ఉన్నాయి. వేటపాలెంలోని శంభు లింగేశ్వర ఆలయాన్ని దర్శించి ఆస్వామి సన్నిధిలోనే ఈ శతకం రాసారు.

తనకున్న ఆధ్యాత్మికానుభవాన్నీ,జీవితానుభవాన్ని మేళవించి ఈ శతకాన్ని సంతరించారు అని ఆర్.వసంతలక్ష్మి అన్న మాటలు శతక సాహిత్యంలో దీనికి గల ప్రత్యేకతని తెలుపుతాయి. వీరికి గల భక్తి తత్పరత, చిత్తశుద్ధి ఇందులో సిండుగా కనిపిస్తాయి. ఇది ఆత్మార్పణ ఆత్మనివేదన,లీలలు, మొదలైన వర్ణనల్లో కూడి ఉంది. వీరి భక్తిరసపూరితమైన రచనా విధానానికి ఉదాహరణ.

గీ|| గళము గరళాన సెగలెత్తికాలుచుండ
పాపజేడులు నొడలెల్ల బ్రాకుచుండ
నిశ్చల తపమొనర్చు మునీశ్వరుడవు (భు: 4)[2]

మధురాంజలి:

ఉద్యోగ నిమిత్తం నెల్లూరి నుండి కసిగిరిలో స్థిరపడిన విప్పగుంట రాజగోపాలరావు స్థానిక మార్తాండలింగేశ్వరునికి ఈ 'మధురాంజలి' ఘటించారు. దీనిని మత్తేభ, శార్దూల వృత్తాలురాసి వృత్తనియమాన్ని,ముక్తక, సంఖ్యా

1. జవంగుల, యుల్లమంద రామ. శ్రీసోమశేఖరశతకము. 1964
2. మేళ్ళ చెరువు, ఆంజనేయశర్మ. శంభులింగ శతకము. 1965

నియమాలని పాటించారు. వీరు 'మకుటం విషయంలో స్వతంత్రించి 'మార్తాండలింగేశ్వరా','సర్వలింగేశ్వరా' అన్నా మకుటద్వయాన్ని వాడారు.

ఈ శతకం నిండా శివుని మహిమలు, భక్తిభావంతో కూడిన నివేదనలు ఉన్నాయి. ఇందు ఎక్కడికుంటుపడని ధారా శుద్ధితో పద్య రచన సాగింది. ఉదాహరణకు

గురు పత్నిన్ గవ యంగ జాలిన ఘనున్ గోటీర్కభాగంబు నన్
స్థిరమౌ చిత్తములేని గంగను శిరస్సీమంబునన్ దాల్చుటన్
పరమౌదార్యమెలర్చభ్రష్టుల దమిన్ బాలించు నీ ధర్మసూ
క్ష్మ రహస్యజ్ఞతకున్ నిదర్శనమగున్ మార్తాండలింగేశ్వరా |(పద్య : 67)[1]

<u>శ్రీధర్మేశ్వర శతకము:</u>

అద్దంకి సమీపంలోని 'ధర్మవరం' గ్రామానికి చెందిన గాదెధర్మేశ్వరరావు శ్రీధర్మేశ్వర శతకాన్ని రాసారు. వీరు అమరావతి లోని కళాశాలలో ఉపన్యాసకులుగా పని చేస్తున్నారు. కాబట్టి వీరూ ఈ ప్రాంతంలో పుట్టి వేరే ప్రాంతానికి వెళ్ళి సాహిత్యకృషి చేస్తున్నావారిలో ఒకరు. వీరు 'ధర్మేశ్వరా' అన్న మకుటంతో కంద పద్యాల్లో ఈ శతకాన్ని రాసారు. వీరి స్వగ్రామంలోని 'ధర్మేశ్వర స్వామి' దేవాలయం పాడుపడగా వీరి తండ్రి పాపరాజు బాగుచేయించి సందర్శన యోగ్యం చేసారు. రావు గారు కవులు అగుటచే తండ్రి చేసిన కార్యాన్ని శతకంగా రాసారు.

దేవాలయాన్ని బాగుచేయించక పూర్వం ఆలయదైన్యస్థితిని
కప్పులు బెకబెకలాడుచు
గుప్పులుగానుండు వానకురిసినవేళన్
తెప్పలుతొణికిస లాడుచు(పద్య : 12)

---

1. విప్పగుంట, రాజగోపాలరావు. మధురాంజలి. పే. 1966.

అని కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. ఈ శతకం ఒక విధంగా క్షేత్రమాహాత్మ్యం అని చెప్పవచ్చు.[1]

శ్రీకాశి విశ్వేశ్వర రత్నమాల:

కర్త ముక్తినూతలపాటి సీతారామయ్య. వీరిది ఒంగోలు. పెరిగింది, చదివింది ఈ ప్రాంతంలోనే. వృత్తిరీత్యా గుంటూరులో నివసించారు. శివకథాసుధారసము. కథ ఆధారంగా మత్తేభ,శార్దూల వృత్తాలలో స్తోత్రరూపంలో దీనిని రాసారు. శ్రీ తో ప్రారంభమై ఫలశ్రుతితో ముగిసింది.ఇందులో మొత్తం యాభైరెండు పద్యాలు ఉన్నాయి. దీనికి "వంగవోల్ నగర వాసాకాశివిశ్వేశ్వరా" అనేది మకుటం. సతీమరణం, పార్వతి వివాహం తారకాసుర వధ, శ్రీకాళహస్తి,భక్తశిరియాళ మొదలైన శివ సంబంధ కథలను ఇందులో వర్ణించారు. భక్తిరసభరితమైన వీరిశైలికి ఉదాహరణ.

చెలగన్ బార్వతి గంగ శిగపై జెల్వొంద రుద్రాక్షమా
లలు కంఠంబున గ్రాల భూతి నొసటన్ లాలిత్యమున్ గూర్పభా
సిలు కైలాసమునన్ వశింతువుశివా! సేవింతు నెవ్వేళవ
త్సలతన్ బ్రోవుము వంగవోల్ నగర వాసాకాశి విశ్వేశ్వరా!(పు:1)[2]

శ్రీత్రిపురాంతకేశ్వర శతకము

ఈ శతకాన్ని ఎర్రగొండ పాలెం సమీపంలోని నరసాయ పాలెం గ్రామానికి చెందిన దేవులపల్లి విశ్వనాధం రాసారు. సంప్రదాయంగా శ్రీ తో ప్రారంభించి ఫలశ్రుతితో ముగించారు. దీనిని చంపక,ఉత్పల మాలా వృత్తాలతో శ్రీత్రిపురాంతకేశ్వరా అనే మకుటంతో, నూటతొమ్మిది పద్యాలలో రాసారు.

విశ్వనాథం వారు శ్రీశైల ప్రాచీనద్వారమైన త్రిపురాంతక క్షేత్రాన్ని వర్ణించినపుడు అసంకల్పితంగా వారిలో కలిగిన దివ్యానుభూతి ఈ శతక రూపం

---

1. గొడె, ఛత్రేశ్వరరావు. శ్రీ ఛత్రేశ్వర శతకము. సం 1970
2. ముక్తి నూతలపాటి, సీతారామయ్య. శ్రీకాశి విశ్వేశ్వర రత్నమాల. పు. 197

దాల్చింది. కారణం ఆది దంపతుల కరుణాకటాక్షాలే అని తొలి పలుకుల్లో చెప్పుకున్నారు.

వీరు ఇందులో త్రిపురాంతక క్షేత్రమాహా త్మ్యాన్ని వర్ణించేపుడు పురాణాల్లోని అంశాలతోపాటు, చారిత్రక అంశాలను జోడించి రాయటం శతకప్రక్రియ వికాసానికి తోడ్పడేది. భక్తుడిగా వీరు తన భక్తి భావాన్ని ఆవేదనని, వ్యక్త పరచిన చాలా పద్యాలు దీనిలో ఉన్నాయి . ఈయన శివ మహిమని విధానానికి ఉదాహరణకు

పదముల బట్టితిన్ వదల బాలను ముంచిన నీటముంచినన్
గదలను గోపమేల ననుగావగ దోషములన్ని దీర్చియా
పదలను గూల్చినకెపుడు బాసటగా నిలువంగ కోరెదెన్
మదినిను లీనమై తలతు మాన క శ్రీత్రిపురాంతకేశ్వరా!(పు:89)

(పు.89)

మడి ఛాందసాన్ని, కులభేదాల్ని ఇందులో సిరసించారు. ఎటువంటి క్లిష్టభావమైనొ అలవోకగా పద్యరూపాన్ని పొందటం ఇందులో గమనించవచ్చు[1]

శ్రీదేవాలబ్రహ్మ శతకం :

ఈ శ్రీదేవాలబ్రహ్మ శతకాన్ని పింజల నోమశేఖరరావు రాసారు. వేట పాలెం సమీపంలోని రావూరిపేట గ్రామానికి చెందినవారు. వీరు పదహేనుకు పైగా శతకాలు రాసి శతక ప్రక్రియ వికాసానికి తోడ్పడ్డారు.

శ్రీగిరిమల్లికార్జున, శ్రీకాశి విశ్వేశ్వర, శ్రీసర్వేశ్వర, ఆనందకంద సహస్రము, శ్రీకాశి విశ్వనాధ యెగమాల, మధురాక్కరలు, శ్రీ రామలింగ చౌడేశ్వరీయము అనే శతకాలు వీరు రాసిన శైవ సంబంధ శతకాలు.

---

1. దేవులపల్లి, సుబ్బానాథం. శ్రీత్రిపురాంతకేశ్వర రత్నమాల. పుం. 1973.

శ్రీదేవాలబ్రహ్మ పింజల సోమశేఖరరావు తొలి శతకం. వీరి కుల మూల పురుషుడు దేవాలుని పేరుతో, శ్రీ దేవల బ్రహ్మమా అన్నమకుటంతోనూ, శార్దూల మత్తేభ వృత్తాల్లో ఈ శతకాన్ని రాసారు. బ్రహ్మాండ పురాణ అంతర్గతం అయిన దేవాలుని కథ ఆధారంగా దీన్ని రాయ పూనుకున్నాను అంటారు.(పు:4) దేవాంగుల్లో మత విజ్ఞానం కలిగి వారు ధర్మబద్దంగా నడిచే విధంగా చేయమని సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నారు. (పు:19-21) దేవాలుని సప్త అవతారాలు, ఆయన చేసిన వస్త్రదానం, గురుపరంపర, హంపిరాజు దేవాంగులకు చేసిన అన్యాయం మొదలైన అంశాలు ఇందులో చిత్రించారు. సరళశైలిలో దేవాంగుల బాధలను వర్ణించిన తీరుకి ఉదాహరణం

ప్రజవోలెంబ్రజనేలగాదగిన భూపాలుండె కోపంపు బెన్
రుజతో బాలిత కోటినిట్లలు గులంగ్రుమ్మించి నాడయ్యయో
నికమే సామెత చెప్పినట్టులుగ జేనెగంచెయే మేసెబో
నిజ సంతానము మ్రింగె బెబ్బులియుదండ్రీ! దేవాలబ్రహ్మమా (పు:9)[1]

శ్రీగిరి మల్లికార్జున శతకము

ఈ శతకంలోని మహేశ్వర, ధూర్జటి, సాంబ, పురహర, అంటూ శివుని సంబోధిస్తూ ఆయన లీలల్ని 'సోమశేఖరరావు' వర్ణించారు. నీవు ఏఏ రూపంలో ఉంటావో నీదికానిదేముంది సర్వకాల సర్వాంతర్యామివి అంటారు. (పు:5) వేదాది ఎన్ని శాస్త్రాలు చదివిన నీపై భక్తిలేకున్న ముక్తి లభించదు. శివుని వీరత్వాన్ని , దయారూపాన్ని చిత్రించారు.(పు 9)

శ్రీశైల శిఖర దర్శనం వల్ల భవతాపాలు తీరుతాయి. ఎన్ని యుగాలు గతించిన అందరిని ఆశీర్వదించావు గదా. (పు:14) వేమన వెర్రి పుచ్చకాయలు వేస్తే బంగారు పుచ్చకాయలు, వంగనారు వేస్తే శివ లింగాలయ్యాయట. నీమహిమ ఎన్నతరమే. కావున నేను నూట ఎనిమిది ఉత్పల, చంపకాలతో దండగూర్చి

1. పింజల, సోమశేఖరరావు: శ్రీదేవాల బ్రహ్మ. బా-పు/1970

వేస్తున్నాఫణామణి ప్రక్కన వింతకాంతులీనుతాయి "శ్రీగిరిమల్లికార్జునా" (పు:21) అంటూ వర్ణించారు.

కమ్మనికైతనిచ్చితివి కారుణికోత్తమ, నాదు నియ్యదృ
ష్టమ్మునకెంతొ వొంగుచును జానుతెనుంగున నీకు వృత్త బం
ధమ్ములు గూర్చి పాడుదును తప్ప నా కొనగూర్చు ముక్తి మా
ర్గమ్ములు కర్మబంధనహరమ్ములు శ్రీగిరిమల్లికార్జునా (పు:3) (1)

శ్రీకాశివిశ్వేశ్వర శతకము

దీనిలో 'సోమశేఖర' రావు' తనకి కవితా ప్రతిభ "కాశీవిశ్వేశ్వరుని" వల్ల కలిగిందంటారు. రావూరిపేటలో వెలసి పౌరజనాన్ని కాస్తున్న కాశి విశ్వేశ్వరుని, భక్తి పూర్వకంగా వర్ణించిన శతకమిది. కాశినుండి ఎవరో భక్తుడు ఈ ప్రాంతంగుండా వెళుతూ లింగాన్ని నేలమీద పెట్టి దాన్ని తీయడం వల్లకాక వదిలివెళ్ళరట. సహస్రకుంభాలతో లింగాభిషేకం చేయగా వర్షం కురిపించావట. చాళుక్యులు, చోళులు ఈ ప్రాంతాల్లో ని దేవాలయాలు ప్రతిష్టించారు. ఇక్కడి వీరశైవులు గండ కత్తులతో ప్రార్థించేవారట. జీర్ణమయిన దేవాలయాన్ని బండ్ల బాపయ్య పునరుద్ధరించగా. నీ అంబరాలైన మత్తేభ, శర్దూలాలతో నిన్ను అర్చిస్తాను అంటూ దీన్ని ఆవృత్తాల్లోనే రాసారు. నన్ను నీసేవలో వినియోగించుకో. వీరికి ద్వాదశ జ్యోతిర్లింగాలని దర్శించాలనే కోరిక ఉన్నా నాకు ఇల్లు కైలాసం దౌర్బల్యంవల్ల యాత్రలు చేయలేను కరుణించు అంటారు. (2)

శ్రీ సర్వేశ్వర శతకము

స్తుత్యాత్మకమైన శ్రీకాశీ విశ్వేశ్వర శతకం పూర్వభాగం కాగా ఈ శతకం ఉత్తర భాగం, ఉపదేశాత్మకం అని మున్నుడిలో కవి చెప్పారు. దీనికి 'సర్వేశ్వరా' మకుటం. (3)

శ్రీకాశీ విశ్వనాథ యోగమాల మధురాక్కరలు

---

1. పీం, సా. శే. కా. శ్రీ గిరి మల్లికార్జున శతకము. పు. 1915
2. పీం, సా. శే. కా. శ్రీ కాశి విశ్వేశ్వర శతకము. పు: 1986
3. పీ, సా. శే. కా. శ్రీ సర్వేశ్వర శతకము. పు. 1986

ఈ కావ్యాన్ని దేశి ఛందస్సుల్లో రాసి సోమశేఖర రావు తన భక్తిని ప్రకటించారు "వాడివోసివి, ... నాకై తలపువులు నవనవములు తెలుగు తీయమ్మ దేశ కవితలోన సీసముల నేడివి స్వీకరింపు?" నీపాదపూజకు నాపద్యపాదాలు చేకొనుమంటూ సీసపద్యాల్లో శ్రీకాశీ విశ్వనాథ యోగమాల రాసారు. యోగం అంటే ధ్యానం, అపూర్వవస్తుప్రాప్తి సర్వేశ్వరుని పదపద్మాలే అపూర్వవస్తువులుగా భావించి రాసారు. మాగురువు మాఊరిదైవం మాపూజల్ని గ్రహించి నన్ను శివకవిగా దీవించు. నీ ఆస్థాన కవిగా, నీ భక్తునిగా వినియోగించుకో (పు:5) అంటారు. ఈలోక విద్యలు ముక్తికి పనికిరావు ఏమిఎరుగని అవివేకిని, ముక్తిని ప్రసాదించు తండ్రి (పు:10) అంటారు.(1)

మధురాక్కర లు:

ప్రాచీన, ఆధునిక కాలంలో ఈ చందస్సు గ్రహించి కావ్యం రాసిన వారు అరుదు. 'నన్నయ్య,విశ్వనాథల రచనకు ప్రభావానికి లోనై మధురాక్కరల్లో సోమశేఖర కవి ఈ శతకాన్ని రాసారు. 'జాను తెనుగులోన కొన్ని మధురాక్కరలు పాడుకొందురా విశ్వనాథ అంటు శివుని మహిమ కొనియాడారు. చీమ,దోమ వంటి జీవికి పడుగు పేకలతో బట్టలు అల్లినట్లు పద్యాలు అల్లుతాను అనటం వారిపై గల వారి కులవృత్తి ప్రభావానికి గుర్తు. (పు:21) వీరి ప్రతి రచనలో శైవ కవుల్లో ఒకరిగా చేరాలని తపన కనిపిస్తుంది. అందుకే ఇన్ని శతకాల్లో శివుని వర్ణించింది. దీనికి 'విశ్వనాధ' అనేది మకుటం.(2)

శ్రీరామలింగ చౌడేశ్వరీ-యము

సోమశేఖరకవి దీనిని ఎప్పుడోరాసినా 1995లో ముద్రించారు వీరు స్వకుల అభివృద్ధి కోరేవారు. శ్రీ రామలింగేశ చౌడాంభిక శతకాలకు, ముందు శ్రీ రామలింగేశ్వర సుప్రభాతము, చౌడమ్మ మేలు కొలుపు "శరణాగతి, అష్టకము జయవచకం ఇందులో చేర్చారు.

1,2. పి, సా.శే.రా. (శ్రీ కాశీ విశ్వనాథ యోగమాల, మధురాక్కరలు. పి. 1992.

అణు సరంబులతోడ మారణ మహా ధ్వ
రములు రగిలింప గుండముల్ త్రవ్వు కొనెడు
పికట మానవ మేధస్సు పిఱుచి వేయ మేలుకోవె
చౌడమ్మ! మేలుకోవే అంటు మేలికొలుపుల్లో ఆధునిక భావాల్ని ప్రతిష్టించారు (పు.12) (1)

శ్రీరామలింగేశ శతకము:

మృగయా పురిలో అంటే వేటపాళెం లో వెలసి తమ కులాన్ని ఉద్ధరించిన రామలింగేశ్వరుని మహిమని ఈ శతకంలో కొనియాడారు. రామలింగేశ మృగయాపుర ప్రకాశ అనేది మకుటం. తేటగీతి ఛందస్సులో రాసారు. ఈ శతకం వారికున్న సామాజిక స్పృహకి మానవతాదృష్టికి సిదర్శనం. "ఆత్మవత్సర్వ భూతాని" అని వేదాలు ఘోషిస్తుంటే స్వపర భేద భావనేల? కోటికులాలు,మతాలు ఉన్నా ఆత్మ ఒక్కటేనంటూ సర్వమత సమానత్వాన్ని చాటారు. విశ్వశాంతి కోరుతున్నారు.

ఉదాహరణకు

కులభేదాల గోడలుకూల్చి వైచి
మతకలహమహా వ్యాధులు మాన్పివైచి
సమత మమతల చదువులే సాగజేయు
రామలింగేశ! మృగయాపుర ప్రకాశ (పు.40) (2)

చౌడాంబిక శతకము:

దేవాంగుల కులదేవత చౌడాంబ'ని మదిలో తలుస్తూ, ఆత్మనివేదన చేస్తూ రాసింది శతకం . 'చౌడాంబికా' అన్న మకుటం చంపకోత్పల మాలికలతో సాగారు. శతకం రాయటానికి నీకుమారుడైన నాకే అధికారం ఉంది. నీ అనుగ్రహ నికి పాత్రుడ నేనంటారు. (పు.50) నేను ఏది రాసిన సమాజం కోసమే

1. పీం, సాత్రే. రా. శ్రీరామలింగ చౌడేశ్వరీయము. చె? 1986.
2. అదే.

రాసాను. నావాక్కుకు కలిగిన శక్తి అంతా నీప్రసాదం అంటారు. దీనిలోనూ కులతత్వంపై సామాజిక స్పృహతో పద్యాలు రాసారు. సమాజంలో పెరుగుతున్న భేదభావాలకు రాజకీయాలే కారణమంటారు.

వృత్తులవల్ల ఏర్పడ్డ కులాలు, వృత్తులు పతనమైన వోలేదంటారు. దేశంలో దేవాలశైవతత్వం పెరగాలంటారు. ఉదాహరణకు

నాకులమెంత వెన్నబడి నాయని వేదన మానరానిదై
నాకుల వృత్తముంది పిచినాడ పురాణ మటంచువ్రాసి, యి
స్సీ, కులగాధలేలయిన చెత్త కులానిని యెత్తిగంగలో
నూకిన సంససించెదన నూనముగామది- 'చౌడాంబికా' (పు.58)

నీలకంఠ శతకము:

ఈ నీలకంఠ శతకం అనేకృతిని వోతరాజురామకవి రాసారు. ఈ కవి స్వగ్రామం పర్చూరు సమీపంలోని యేల్చూరు. వీరు దీన్ని సీస పద్యాలలో రాసారు. భక్తిరస భరితం అయినా ఈ శతకానికి "నిత్యనందిత వైకుంఠ దైత్యలుంఠ నిరుపమోత్కుంఠ యేర్చూరి నీలకంఠ అనేది మకుటం.[2]

భీమేశ్వర శతకము:

గిద్దలూరు సమీపంలోని "కృష్ణం సెట్టిపల్లె" వాసి గొబ్బూరి సుబ్రహ్మణ్య శాస్త్రి భీమేశా మకుటంతో కంద పద్యాలలో భీమేశ్వర శతకాన్ని, శివస్తవాన్ని రాసారు. ఈ శతకంలో నూట తొమ్మిది పద్యాలు ఉన్నాయి.

వీనిలో భీమేశ్వరుని భక్తితత్వం, శివ సాక్షాత్కారాన్ని కనులకు కట్టేట్లు వర్ణించారు. వీరి పద్యరచన విధానానికి ఉదాహరణ

2. గొ, ప్ర. కా. ప్ర. జ్ఞా. సా. ప్ర. (సం.2) పు: 134

కం|| కొంటిపి పుక్కటి జలమును
తింటిపి కరకుట్లు ప్రీతి తిన్నడొ సగినన్
ఉంటిపి యూరక వాదము
కంటికి నోకినను భక్తుగని భీమేశా! ①

వైష్ణవభక్తి శతకాలు:

దేవకీనందన శతకం:

దేవకీనందన శతకాన్ని వెన్నెలకంటి జన్నమంత్రి రాసారు. ఈ శతకం కర్తృత్వం గూర్చి ఆంధ్రపరిషత్తులోగల ప్రతి, అడయారు లైబ్రరీ ప్రతి (32-1-44 సంఖ్య గలది) చివరి పద్యం "సదయ స్ఫూర్తి ఘటించి కవి రక్షశ్రేష్టుడా నీదియై" (1104 పరిషత్ నెం:2347 వ్రాతప్రతి) పద్యంలోని 'కవి రక్షశ్రేష్టుడొ' అన్న పేరుని బట్టి ఈతనికర్తృత్వం సందేహింప వలసి వస్తుందని వంగూరి సుబ్బారావు జన్నమంత్రి కర్తృత్వాన్ని అనుమానంగా ఒప్పుకున్నారు.

జన్నమంత్రి కొడుకు పేరు తాతపేరు సిద్దన్నే. ఈతని కొడుకు సిద్దన్నకు 'జక్కన' విక్రమార్క చరిత్ర మనే ప్రబంధాన్ని అంకితమిచ్చారు. ఈ కావ్యం పీఠికలో 'సిద్ధన్న' పూర్వచరిత్రని చెప్పారు. ఈ విషయాన్ని స్పష్టం చేస్తూ 'విక్రమార్క చరిత్ర' ఆధారంగా ప్రసిద్ధి చెందిన 'దేవకీనందన' శతకకర్త జన్నమంత్రి అని ఆరుద్ర నిరూపించారు. ( ) ఈ జన్నమంత్రి దేవరాయల కొలువులో ఉద్యోగం చేశారు. ఇతని ఊరు కందుకూరు సమీపంలోని 'గుడ్లూరు'. హరిసతగోత్రుడు ఆపస్తంబసూత్రుడు, ఆరువేల నియోగి. ఇతడు నన్నయ గంధవారణుడను రాజుకి మంత్రి. ఇతని సోదరుడు మంత్రి భాస్కరుడు.ఇతని కొడుకులు సిద్దన్న, భైరవన్నలు, సూరమాంబ తల్లి, అచ్చమాంబ ధర్మపత్ని. ఇతని కాలం క్రీ.శ.1360-1420 మధ్య అని ప్రసిద్ధుల రచనల వలన తెలుస్తుంది.

కృష్ణా!దేవకీనందనా! అనే మకుటంతో, మత్తేభ, శార్దూల వృత్తాలతో సంఖ్యా నియమంతో ఈ శతకాన్ని రాసారు. దీనిలో కవిత్వం మనోజ్ఞమై భక్తి శృంగార రసమైన ద్రాక్షాపాకంతో విరాజిల్లుతుందని, కవి రాధాకృష్ణమూర్తి తన గ్రంధంలో చర్చించారు. ఈ శతకానికి కృష్ణశతకమనే నామాంతరం వ్యవహారంలో ఉంది. ఇందులో కృష్ణతత్వం సూచ్యంగా శృంగార క్రీడలు విపులంగా వర్ణించారు తెలుగులో రాధాకృష్ణుల ప్రణయాన్ని, శ్రీకృష్ణుని శృంగార లీలన్ని వర్ణించిన శతకాలలో ఇది మొదటిది. ఈతనిశైలిని, భావాలను అనుకరిస్తూ ప్రసిద్ధ కవులు కావ్యాలు రాసారు.

ఈ కవి అనుకరించిన అధిక్షేప విధానం అనంతరకాలంలో వెలువడిన అధిక్షేప శతకాలకు మార్గదర్శకమైందని కె.గోపాలకృష్ణారావు వివరించారు.

ఈ శతకంలో కనిపించే కూడీకూడని, వండే నేర్పులు, అడిగితే వంటి పదప్రయోగాలు లక్షణవిరుద్ధమని వంగూరి సుబ్బారావు కె.గోపాలకృష్ణారావు వంటి వారు భావించగా, ఆరుద్ర ఈ కవి పద్యంలో శిష్ట వ్యావహారికం వాడిన శతకకర్తని సమకాలీన భాషా ప్రయోగాల్ని కాపాడిన వాడని ప్రశంసించారు.[1]

ఈ కవిలోని రసికత్వానికి

ఇలగోవర్ధన మెత్తితీ వనుచు బ్రహ్మేంద్రాదు లెంతోసినుం
బలుమారు న్నుతులొప్ప జేసెవరు పద్మాక్షాకు చాగ్రంబునం
జులుకన్నెత్తిన రాధ నెన్నరిదిగో నొంపొంద సత్కీర్తిని
శ్చల పుణ్యంబున గాక చోప్పుడునె కృష్ణా || (పు.15)

---

1. వం, సు. కా. శ.కృ.చ. పు: 125 – 129
ఆ, సా. ఆం.సా. (ప్రబంధ:111) పు: 270 – 279
ఇ, దా.కృ.కా. ఆం.సా.చ. పు: 132 – 136
ఈ, కా.కృ.మూ. ప్ర. జి. ఉ.కా. పు: 316 – 318

ఈ శతకాన్ని ఈ కవి జీవితాన్ని బాగా అనుభవించిన తరువాతనే రాసినట్లుగా చెప్పవచ్చు.

ఇందులో వంద పద్యాలు ఉన్నాయి. వీరు దీసిని మత్తేభ శార్దూల వృత్తాలలో రాసారు. (వెన్నెలకంటి, జన్నమంత్రి దేవకీనందన శతకము. శ్రీరామ బుక్ డివో , సికింద్రాబాద్ - 1977).

బలవదరీశతకము :

ఇక్కడి కందుకూరు గ్రామానికి చెందిన 'కందుకూరు రుద్రకవి' కుతుబ్ షాహీల వంశంలోని మల్కిభరామునిచే ఆధరింపబడినారు. ఈ కవి బలవదరీ శతకాన్ని రాసారు. ఈ కవి రాసిన కావ్యాలను స్కందపురిలోని దేవుళ్ళకు అంకితమిచ్చారు. ఈ కావ్యంలోని పద్యాలు 'చాటుపద్యమణిమంజరి' రెండవ భాగంలో వేటూరి ప్రభాకరశాస్త్రి ఉదాహరించినవే మిగిలినవి లభించలేదు అని ఆరుద్ర పేర్కొన్నారు.[1]

రామశతకం:

18వ శతాబ్దికి చెంది, ప్రకాశం జిల్లాలోని పావులూరు గ్రామంలో జీవించిన పావులూరి మల్లన భద్రాద్రిరామశతకం రాసారు. గణితశాస్త్ర మల్లన కంటే ఇతను భిన్నుడు. 'శ్రీమద్భద్రాద్రిరామ!' 'శ్రీరఘురామా' అన్న మకుటంతో ఈ శతకాన్ని రాసారు. ఇది కందపద్యపాదం. ఈ కవి దీసిలో తొలి నలభై పద్యాల్లో రఘునామస్మరణ చేశారని కవి రాధాకృష్ణమూర్తి అన్నారు.

రామచంద్ర శతకం:

మన్నారు కృష్ణ శతకం:

రామచంద్ర మన్నారు కృష్ణ శతకాలను పైడిపాటి వేంకట నృసింహకవి రాసారు. వీరు తన గూర్చి తను పుట్టి పెరిగిన గ్రామం గూర్చి

---

1. ఆ. సా.ఆం.సా. (సంపు:5) పు: 301, 314
   కే.కా.కృ.మూ. ప్ర.పో. ప్రా.కే. పు: 134
2. అదే. పు: 230 – 231.

తెలియచేసిన కవుల్లో వీరొకరు. ఈ కవి తన ఊరు, తమ పూర్వీకులకు గోపరాజు రామప్రధాని కరణీకం ఇప్పించిన విషయాలని గ్రంథస్థం చేసారు.

సీ|| క్షితి తలంబున నొప్పు కృష్ణా పినాకినీ / దివ్యనదీ మధ్య దేశ భూమి
గడు బూర్వ వార్ధికి బడమట యోజన / దూరమై తగు గందుకూరు మటియు
నదియె సీమ నామమై యొప్పు కందు/కూరికి దనరు బాయువ్యదిశను
బాలేరు దానికి బౌరు దానికి బౌలస్త్య దిశ బైడి/ పాడొప్ప దానికి పశ్చిమమున
గీ|| నెగడు, జతకుపాడు నిబుతివేంపాడు / జెలగు గాడ్పుమూల సిలవరయన
నమరు పురచతుష్టయంబివి తృణ కాష్ట/ జలసమృద్ధి సిరుల నలరుచుండు
గీ|| గ్రహణవేళ గోపరాజు రామన గోల/కొండ ప్రభువు చేతగోసిన దాన
మహిమ దుష్టమతుల నుడియించి స్థావర/, జీవనముల ద్విజుల జేర్చెమున్ను [1]

ఈ కవి పేరుని ఆరుద్ర పైడిపాటి వేంకటనరసయ్య అని పేర్కొనగా, వంగూరి సుబ్బారావు,కవి రాధాకృష్ణామూర్తి, పైడిపాటి నృసింహకవి అని రాసారు.ఆరుద్ర నరసయ్య కవి మేనమామ హంసవింశతి కర్త అయ్యలరాజు నారాయణ కవిని అనుకరించి రాసారు అని పేర్కొన్నారు.

ఈ కవి కామక్రోధాలు లేనివాడు,పండితుడు. "నన్ను గైకొను మహేంద్రా రామచంద్రాహరీ" అన్నమకుటంలో రామచంద్ర శతకం రాసారు. దీనిని భద్రాద్రిరామునికి అంకితం చేశారు. ఇందులో పదకొండు దశకాలు ఉన్నాయని ఆరుద్ర పేర్కొన్నారు. [2]

---

1. వం, సు. రా. గ. క. చ. పు: ౧౯౬, ౨౦౦.
2. ఆ. స. ఛం. సా. (సంపు: 7) పు: 386-388.

దీనిలోను దశక విభాగం ఉంది. 'తొలి దశకం'లో పాదపాదానికి ముక్తపదగ్రస్తం వాడారని ఆరుద్ర అన్నారు.[1] గోపన్నని వెంకటనరసయ్య కవి అనుసరించారన్నారు. ఈ శతకానికి 'మకుటం "చారుతర మందహాస వోతారి వాస, వారితామిత కృష్ణ మన్నారు కృష్ణ "అనేది. ఇందులో ప్రతిదశకం నుండి ఒక పద్యాన్ని వంగూరి సుబ్బారావు శతక చరిత్రలో ఉదహరించారు.

దాసస్తుతి, పితృ, మాతృ, బాల, చోర, నీతి, జౌర, గోపాల, దుష్టనిగ్రహ శిష్ట ప్రతిపాలన' అనే దశకాలునాయి అని, నీతివరకు గల వానికి ఆరు పద్యాల్ని ఉదాహరించారు.

సీ|| ప్రక్కలో నిడుకొని పలుమారు జోకొట్టి/జోకొట్టి పుణుకుచు జోలపాడు
వోరుపెట్టిన భుజంబున, జేర్చి చిచ్చోసి/, చిచ్చోసియని ప్రేళ్లు చిచ్చిగొట్టు
హ యిరే యనుచునయ్యాల నుంచి లాలించి/, లాలించి మెల్లమెల్లన గదల్చు
బూచి వచ్చెనటంచు బుసవెట్టి బెదరించి/బెదరించి మీగాళ్ళు బెట్టియూచు

గీ|| సిన్ను సిన్ని విధంబుల నిద్ర బుచ్చి
బుచ్చి శిశువంచు తల్లి పాలిచ్చు లేపి
చారుతర .....[2] అంటూ మాతృప్రేమని అద్భుతంగా చిత్రించారు.

వేణుగోపాల శతకము :

వేణుగోపాల శతక కర్త ఊరె వీరభద్రకవి. ఈయనది త్రిపురాంతకము. కాలం కీ.శ. 1870 - 1877. ఈయన రచనలు బట్టి సంస్కృతాంధ్ర భాషల్లో పండితుడని తెలుస్తుంది. బాల్యం నుండి కొంత కాలం తపస్సు చేసి ఉపాసన శక్తిచే ముఖంపై ఉత్తరీయము కప్పుకొని ఆశువుగా పద్యాలు చెప్పేవారట ఈ విషయం చూసిన స్థానికులు చెప్పిన వాటిని కవిరాధాకృష్ణమూర్తి గ్రంథస్థం చేసారు. వీరి తండ్రిగారు వేంకటనరసయ్య. వీరి

1. ఆ. స. ఉం. సా. (సంపు:7) పు: 386–388
2. వం, సు. కా. స. కె. చ. పు: 110–

ఊరె నరసకవియై ఉండ వచ్చని రాధాకృష్ణమూర్తి అభిప్రాయం. బొమ్మలాపురం జమిందారు. కందాళ్ళ కోయనే అప్పన్ రామానుజాచార్యస్వామి ఆస్థానంలో పోషింపబడ్డారు.

ఈ వేణుగోపాల శతకాన్ని పాలుట్లవేంకట నరసయ్య మొదలగు వారు 1964లో ముద్రించారు. వీరభద్రకవి కృష్ణ చరితను వేణుగోపాలుని పేరున రాసారు. దీనికి భక్త సురసాల! మిల్లెముపల్లె ఖేల వేణుగోపాల ! త్రిజగత్పవిత్రశీల" అనేది మకుటం. ఇందులో 'నిందాస్తుతి' తో కూడిన సీసపద్యాలు చాలా ఉన్నాయి.

ఉదాహరణకు

సీ|| ఇల్లిలు దిరిగి మాయిండ్లు గుట్టెఱిగిమా
పెరుగు మీగడలకు మరిగినాడు
ఉంచిన దుంచినట్లుంచన్ యెప్పుడో
వంచించి భక్షించి వచ్చుచుండు
పట్టబోయిన బట్టువడడు పట్టినపట్టు
పిడడు దుండగమున దుడుకు బనులు
మానడు నీ పాదమాన నీ కొడుకుకా
పురముల గుత్తయై పుట్టినాడు

గే|| యమ్మనేనోల్ల ననుచు మీయమ్మ తోడ
బడతులననిన యేమియు జడియ వీవు శ్రీ కృష్ణుడు చిన్నవాడు
గోపికా జనాలతో చేసిన శృంగార లీలను గూర్చి,
పాలు, పెరుగు, వెన్న, నేయి అంముతు వచ్చిన వారిని
గుట్టుమట్టును లేక గట్టిపడితి
పిట్టిపనులకు నీయట్టి దిట్ట యెవరు?

అంటూ నిందాస్తుతి చేస్తారు.[1] ఈ పద్యంలో గ్రామీణ జనుల శృంగార జీవితాన్ని చిత్రించారని చెప్పవచ్చు.

సీతారామ దేవోత్తమ శతకము:

దీని కర్త అభినవ నన్నయ భట్టారక బిరుదాంకితులగు రాళ్ళబండి నృసింహశాస్త్రి. ఇది నూటతొమ్మిది పద్యాలతో కూడిన సంపూర్ణ శతకం . వీరు బహుగ్రంథకర్తలు. ఈ శతకమొక్కటే వీరి రచనల్లో ముద్రితమయింది. దీనికి "భద్రగిరీంద్రధామ సీతారామ దేవోత్తమా!" అనేది మకుటం. దీనిని మత్తేభ, శార్దుల వృత్తాలతో రాసారు. ఇందులో శివ, విఘ్నేశ్వర, బ్రహ్మ, సరస్వతి, దశవతారాదాది దేవతలను స్తుతించారు. దీనిని సాంప్రదాయ బద్ధంగా సర్వలక్షణాలతో రాసారు.

"చిత్తభ్రాంతితో దుర్వృత్తెం గవుల్ కుక్కకై
మత్తేభేంద్రము సిచ్చెనటొరుల కమ్మంజూతురా"

ఈ కావ్యాన్ని ఆవిధంగా "అన్యులకి అ మ్మను సమ్మోదంతో నైకొనుము రామా ", అంటూ దీనిని రామునికే అంకితమిచ్చారు.[2]

కోదండరామ శతకము :

కోదండరామ శతకాన్ని బద్వేటి వేంకట నరసయ్య సీస పద్యాల్లో రాసారు. వీరు పెద్ద ఆరవీడు గ్రామ నివాసి. దీనికి "విభుడనుత నామ శ్రీ యారవీటి ధామ దండి తారాధిభీమ కోదండరామ!" అనేది మకుటం. ఈ మకుటంలోని ఆరవీడు ఈ కవి జన్మభదలమైన పెద్దఆరవీడు గ్రామం . కోదండ రాముడిని స్తుతిస్తూ రాసిందీ శతకం. ఇందులోని

నీలమేఘచ్ఛాయనేలు దేహము వాడ
కనకాంబరములు కట్టువాడ
కౌస్తుభ శ్రీవత్స కవిత దేహము వాడ

1. క, సం. సా. క, రా. క్ష. మూ. (ప్ర-ళి. రా. కే. చ. పు: 86-90.
2. అదే. పు: 195

ఘన కిరీటము తలగలుగువాడ
కరుణారసము జిమ్ము కందోయి కలవాడ
బలుపిలు మూపున బరుగువాడ
పరమకాంత స్వరూపంబు దాల్చినవాడ
తాపసులకు దారి చూపువాడ
గీ|| భక్తజనముల దీనుల పాలివాడ
కరుణనన్నేలు కౌసల్యకన్నవాడ/ కోదండరామ

అంటూ రాముని చిత్రణ, భక్తజన పాలకత్వాన్ని వర్ణించాడు.

"బలముగల వారిపై పక్షపాతమును | నీవనాతీల సమదృష్టినేలు గలవె"

అంటూ రాముని ప్రశ్నించే సందర్భాలు ఇందులో ఉన్నాయని కవి రాధాకృష్ణమూర్తి ఉదాహరించిన పద్యాల వలన తెలుస్తుంది.(1)

<u>తత్తూరి రంగనాయక శతకం:</u>

ఉప్పల పిచ్చయ్యశాస్త్రి ప్రసిద్ధ అష్టావధానులు, ఉభయభాషా ప్రవీణులు. గద్వాలాది సంస్థానాలను దర్శించి గౌరవపురస్కారాలు పొందారు. వీరు నోమేపల్లి నివాసి. ఈ కవి రెండు శతకాలు రాసారు. అవి 1.తత్తూరి రంగనాయక శతకం 2. జానకీ నాయక శతకాం. వీనిలోని మొదటి శతకం మాత్రమే ఈ పరిశోధకునికి లభించింది. అందులోని :లలితకృపానిశాల" దుర్జయుడై సమస్తనృపతుల్" అన్న పద్యాలు 'కవి' సోదరుల తమ గ్రంధంలో ఉదాహరించారు.

వీటిని బట్టి దీనికి 'తత్తూరి రంగనాయకా' అనేది మకుటం దీనిని ఉత్పల, చంపకమాల వృత్తాల్లో రాసారు. ముక్తక లక్షణాన్ని పాటించారు. ప్రసిద్ధులైన ఈ కవి శేఖరుల పద్యశైలికి ఉదాహరణ

"లలిత కృపావిశాల, మృ. గ లాంచన బింబ సమానపాల, సి

---

(1) అదే. పు: 164.

స్తుల సుగుణాలవాల, కటిశోభిత కాంచనచేల, మౌని హృ
జ్జలరుహఖేల, దుష్టరిపు జాల విపాల దరస్మిత ప్రభా
కలిత కపోల, నానతుల గైకొను తత్తురి రంగనాయకా (1)

చెన్నకేశవస్తవరాజము:

చెన్నకేశవస్తవరాజము కృతికర్త కాశవజ్ఝల రామకోటి శాస్త్రి. ఈ కవి మార్కాపురం వాసి. దీనికి 'చెన్నకేశవ' అనేది మకుటం . ఇందులో మొత్తం ముప్పై ఆరు పద్యాలున్నాయి. వీరి పద్యరచనా విధానానికి ఉదాహరణ

రాముడ వందునో పరశురాము జయించిన మేటి వౌఘన
శ్యాముడ వందునో సురల సారనుతుల్ చవిగొన్ని జానకీ
రాముడ వందునో మునుల రమ్యమనంబు భ్రమింప జేయనా
కాముడ వందునో యిపుడు క్రన్నన నీ మహి చెన్నకేశవా! (2)

శతక రాఘవము:

వడ్డెంగుంట అంకయ్య రాసిన 'శతకరాఘవము' అన్న గ్రంధంలో రాఘవ శతకం, వేంకటేశ్వర శతకం అనే రెండు శతకాలు ఉన్నాయి.

రాఘవ శతకం 'శ్రీ' తో ప్రారంభమై మంగళాంతంతో ముగిసింది. మకుట, సంఖ్యా, ముక్తక నియమాలు ఉత్పల, చంపకమాలా వృత్తాల్లో రాసి వృత్తనియమాల్ని పాటించారు.

ఈ శతకం వైష్ణవ భక్తిని పూర్తిగా నింపుకున్నది. దీని విశిష్టత ఈ కవి ఇంతకు పూర్వం ఏ కవి వాడని మకుటాన్ని వ్రాసి, నూతనత్వానికి ప్రయత్నించారు. 'సీతకు జెప్పెదనోయి రాఘవా' అనేది మకుటమ్. ఈ శతకం రాఘవం వైష్ణవభక్తి పూరితం. విష్ణువు దశావతారాల్లో ఒకటి 'రాముని' అవతారం. పిలిచిన పలికే దేవుడని పెద్దలంటారు. మరి పల్కవేమి (పు|) పుట్టటం, చావడం, ఈ లోకంలో ఎందుకు ఈ బాధలు ఈ విషయం గూర్చి నేచావక ముందే చెప్పు,

1. అదే. పు: 41, 42.
2. అదే. పు: 72, 73.

లేకుంటే సీతమ్మకు చెప్పుతాను అని గడుసుగా వీరిలో భక్తుడు భగవంతుని బెదరిస్తున్నారు.

ఎన్నిదినంబు లిట్లునిను నిమ్ముగ బూజలు సేయువాడ నా
పన్నుని నన్ను గాచుటకు బంతము లేలర నీకు నాపయిన్?
మిన్నక యుండి నాడ వికమీదట జూడుము రాముచంద్ర నా
చిన్న తలంపు తప్పకిక సీతకు జెప్పెదనోయి రాఘవా (పు.4)

"చలమున వేదసాదలకు సాయము సేయగ శక్తినిమ్ము" అంటూ వీరు తన దృష్టి వేదసాదలపైకి ప్రసరింపజేసిన సందర్భాలు కూడా ఇందులో ఉన్నాయి. (గొల్లపూడి, ప్రకాశరావు ప్రకాశం జిల్లా సాహిత్య ప్రసాశిక (సం.3) పు: 141 - 143)

<u>ఆవేదన:</u>

ఈ ఆవేదన శతకకర్త కందూకూరు సమీపంలో ఆనందపురం గ్రామవాసి అయిన తలపనేని చెంచయ్య. ఇందులో నూట ఇరవై తొమ్మిది కందపద్యాలు ఉన్నాయి. ముక్తక, మకుట, ఛందో నియమాలను పాటించారు. 'కృష్ణా' అనేది మకుటం. 'నారాయణ, దామోదర, యాదవవంశ నంద నందన' అని కృష్ణ లీలలని వర్ణించి నప్పటికి ఆధునిక కాలంలో జీవించటం సామాజిక స్పృహకల కవి అవటం వల్ల సమాజంలో కనిపించిన ప్రతి అసమానతని, దోషాన్ని సునిశితంగా అధిక్షేపించారు. ఇది భక్తినీతి, సంస్కారాలను వివరించు ఉత్తమ కృతి అని దీని ముందుమాటలో కొమండూరి రామానుజాచార్యులుగారన్నారు.

మన ప్రాచీనులు సత్యం,ధర్మం, శాంతి పరోపకారం నెలకొల్పి ప్రజల సుఖజీవనానికి పాటుపడినారు. కాని రానురాను ప్రభుత్వాలు మారి నాస్తికత ప్రబలి తన సంపాదనే వృత్తిగా మారి వర్ణ వ్యవస్థ ప్రజల జీవనమే దుర్భరమైంది. ఇటు చూసిన దుర్మార్గత తన ఆవేదనకి కారణమని 'మనవి' లో చెప్పుకున్నారు.

వీరు తను పుట్టిన ప్రాంతంపై గల అభిమానంచే "కందు కూరి మండల పాకనాటి చరిత్ర", "ప్రచ్ఛన్న క్షత్రియులు", అనే గ్రంథాలు రాసారు. (తలపనేని,చెంచయ్య. ఆవేదన కందూకూరు దందుభి, ముక్కోటి.)

సీతారామ శతకం:

ఈ సీతారామ శతకం కృతికర్త అన్నావజ్ఝల వేంకటరమణయ్య. దీనిలో మొత్తం నూటతొమ్మిది కందపద్యాలు ఉన్నాయి. దీనికి 'సీతారామా' అనేది మకుటం. ఇది భక్తిరసభరితమైనది. మొదటి యాభై పద్యాల్లో రాముని జీవితాన్ని వర్ణించిన తరువాతనే ముక్తక నియమాన్ని పాటించారు. సుమారు 15 పద్యాల్లో దశావతారస్తుతి చేశారు. ఆ తరువాత పద్యాల్లో 'రామనామ' సంకీర్తనలో ముక్తి ఉందని,దాని మహిమని కొనియాడారు.

కొన్ని పద్యాల్లో తను ఉన్నఊరు టంగుటూరిని అక్షరబద్ధం చేశారు. ఉదాహరణకు

త్యాగయ్య వోతనలవలె
ద్యాగంబులు సేసి యెఱుక దత్పర మతినై
వేగంబుగ దయ జూపుచు
సేగిని తొలిగింపుమయ్య సీతారామా! (పు:1)[1]

బాలగోపాల శతకము:

'బాలగోపాల శ్రీలోల! భక్తపాల!' అన్న మకుటంతో మోక్షగుండము నాగభూషణయ్య సీసపద్యాల్లో భాగవతాన్ని ఏ స్కంధానికాస్కంధం స్వతంత్రంగా సంగ్రహించి రాసారు. ఇందులో చాలా భాగం శిధిలమైపోగా, వీరి అల్లుడు గరుడాద్రి సత్యనారాయణ రుక్మిణి ఘట్టంలోని నూట ఎనిమిది పద్యాలను 'బాలగోపాల శతకం' పేరుతో ముద్రింప చేశారు. ఇవి భక్తిరస ప్రధానాలని, వీనిలో ఛందోదోషాలున్నాయని కవి రాధాకృష్ణమూర్తి పేర్కొన్నారు. వీరి గ్రామం గిద్దలూరు

1. అన్నావజ్ఝుల, వెంకట రమణయ్య. సీతారామ శతకం. కా. 1977

సమీపంలోని మోక్షగుండం. బాల సుబ్బమ్మ చిన్న చెలమయ్యగార్లు వీరి తల్లిదండ్రులు. వీరిది భక్తి తత్పరతో కూడిన సులభశైలి.[1]

కొప్పుకొండ వేంకట రమణ శతకం:

ఎర్రగొండపాలెం సమీపంలోని కొప్పుకొండపై నూతనంగా వెలసిన వేంకటేశ్వర స్వామిపై రెండురోజుల్లో పాలుట్ల మృత్యుంజయరావు ఈ 'కొప్పుకొండ వేంకటరమణ శతకాన్ని' రాసారు. దీనికి "పినుతగుణా కొప్పుకొండ వేంకటరమణా", అనేది మకుటం. ఈ శతకాన్ని కందపద్యాల్లో రాయడం ఆద్యంతం ప్రాసస్థానంలో 'న' కారాన్ని పాటించడం ఈ కవి పాండిత్య ప్రకర్షకు నిదర్శనం. కవిగారిశైలికి ఉదాహరణ

నిను వేడుచు నీయాలయ
మున నీ యెదుటన్ వివాహములు సల్పుననం
జను గాదె శేషగిరియన
పినుతగుణా! కొప్పుకొండ వేంకటరమణా!

ప్రపంచంలోని 'మంచి,చెడు,సుఖదుఃఖం, కలిమిలేమి' వంటి ద్వీదాప్రవృత్తిని ఈ కృతిలో చిత్రించారు.[2]

చెన్నకేశవ శతకం:

బొడ్డుపల్లి రామకృష్ణ, పాలుట్ల మృత్యుంజయరావు అనే జంట కవులు కలిసి 'రామకృష్ణ మృత్యుంజయ కవులు' అనే పేరుతో 'చెన్నకేశవ' శతకాన్ని రాశారు. దీని మకుటం 'చెన్నకేశవా'. దీన్ని చంపక, ఉత్పలమాలిక వృత్తాల్లో రాసారు. ఇందులో దశావతారాలు, ధర్మం, నీతి, ఆధునిక విషయాలు చిత్రించారు. ఇందులో పద్యాలు సుభాషితాల్ని తలపింపచేస్తున్నాయి.

వీరిశైలి సులభసుందరంగా, అన్వయ కాఠిన్యం లేకుండా హృద్యంగా ఉంది. ఉదాహరణకు

---

1. కే, సం.సా. కే, రా.కృ. మూ. ప్ర. పీ. రా. కే. చ. పు: 188, 189.
2. ఉదే. పు: 153, 154.

వాసనలేని పూలు, ఫలవంతముగాని వొలాలు, దానమ
భ్యాసములేనికేలు చెడువానికి జేసిన మేలు బూదిలో
వోసినపాలు యుద్ధమున బూ స్చిన బోసి గుఱ్ఱాలు భక్తిపి
శ్వాసము లేసియాలు, భువి వ్యర్థము లౌగద చెన్నకేశవా (1)

మాధవ శతకము:

మాధవ శతకాన్ని మేడవరపు చెన్నకేశవశాస్త్రి రాసారు. మర్కాపురం, గిద్దలూరు మార్గమధ్యంలో 'తురిమెళ్ళ' గ్రామం ఉంది. అక్కడ ఏటా ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలలో "శ్రీలక్ష్మీ మాధవ స్వాముల", వారిని దర్శించిన కవి హర్షపులకి తాంగుడై "శ్రీతురిమెళ్ళ మాధవా" అన్న మకుటంతో ఈ శతకాన్ని రాసారు. ఇందు పూర్వచరిత్ర, మూర్తి వర్ణన, వాహనవర్ణనం అనే భాగాలున్నాయి. వీరికి అనుప్రాసపై ప్రీతి మెండని వీరి పద్యాలని గమనిస్తే తెలుస్తుంది. ఉదాహరణకు

చ|| సరసులు లేసియూరు జనసన్నుతి గాంచని పేరు, సర్వదా
యురుగతి లేని యేరు, గమనోచిత చక్రములేని తేరు, నీ
పరమ పవిత్ర నామమును బల్కని నోరును వ్యర్థమే సుమీ,
నరసిజ సంభవాద్యమర సన్నుత శ్రీ తురిమెళ్ళ మాధవా?

ఈ కవి 'సుమతీ' కారునివలె నీతిని బోధించారు. ఇవి కవి అనుభవానికి, లోకపరిశీలనకు, భావవ్యక్తీకరణకు, సులభసరళమైన శైలికి సిదర్శనాలు. (2)

జానకీపతి శతకము:

సురభి వేంకట హనుమంతరాయు శాస్త్రి జానకీపతి, తిరుమల వేంకటేశ్వర శతకాలను రాసారు. వీరిది 'ఎర్రగొండపాలెం ' సమీపంలోని 'ఒడ్డుపాలెం' గ్రామం. 'జానకీపతి' అన్న మకుటంతో ఉత్పల, చంపక మాలావృత్తాలలో జానకీపతి శతకాన్ని రాసారు. ఇందులో రచనకు ఆంగ్లపదాలు

1. అదే. పు: 153.
2. అదే. పు: 183, 184

అడ్డుకాలేదు. అక్కడక్కడా వాటిని యథేచ్ఛగా ఉపయోగించారు. ఈ పదాలు అలవోకగా దొరిలినవే కాని కావాలని తెచ్చి వేసినవికావు. ఇది ఈ శతకంలోని ఒక విశేషాంశం .

<u>తిరుమల వేంకటేశ్వర శతకం:</u>

సురభి వేంకట హనుమంతరాయ శాస్త్రి రాసిన రెండో శతకం ఈ తిరుమల వేంకటేశ్వర శతకము. శార్దూల, మత్తేభ వృత్తాల్లో రాశారు. దీనికి మకుటము "తిర్మల విభూశ్రీ వేంకటేశ ప్రభూ" వీరికున్న భక్తి ప్రపత్తులకు ఉదాహరణ

శా|| హలమత్స్య ధ్వజశంఖ చక్రకులిత వ్యక్తంబులై చారు కో
మల రక్తోత్పల తుల్యమై ద్యుమణి సంభాస్వన్మణీ కంకణో
జ్జ్వలమై యార్త శరణ్యమై యభయ మివ్వంజాలు మీ హస్తముల్
చెలియన్ బ్రోచెడి మమ్ము తిర్మల తిర్మల విభూ! శ్రీ వేంకటేశ ప్రభూ! ①

<u>అచ్యుతానంద గోవింద శతకాలు:</u>

అద్దంకి తిరుమల దేశికాచార్యులవారు 'అచ్యుతా,నంద గోవింద' అన్నపేర్లతో మూడు శతకాలను కలిపి 'అచ్యుతానంద గోవింద' శతకం పేర ముద్రించారు.

అచ్యుతుని చంపకమాలలతో, ఆనందుని గీతాలతో గోవిందుని కందాలతో కీర్తించారు. ఈ మూడు శతకాలు ఒకే దేవుడిని గూర్చి రాసినవి కాబట్టి భావాలు పునరావృతమయ్యాయని ప్రకాశరావు పేర్కొన్నారు. అచ్యుత శతకం వ్యాజస్తుతితో సాగింది ఆనంద శతకం భగవన్నుతి ప్రధానమైంది కాగా శ్రీ కృష్ణుని లీలలే ప్రధానంగా గలది గోవింద శతకమని వివరించారు. ②

<u>నృసింహ నవరత్న మాలిక:</u>

---

1. క, శం, శా. క, కా. వ్రా. మూ. (ప్ర. జి. వా. కే. చ. ప్ర: 222 - 224

2. గొ, (ప్ర. కా. (ప్ర. జి. సా. (ప్ర. (సంపు. 1) ప్ర: 22 - 25.

ఈ స్తోత్రకావ్యాన్ని సీసపద్యాల్లో అద్దంకి దేశికాచార్యులు రాసారు. ఇందులో బంధ, గర్భ కవిత్వంతో తనప్రౌఢత్వాన్ని ప్రదర్శించినప్పటికి మనస్సుకి ఆహ్లాదం కలిగించే పద్యాలు ఉన్నాయి.

వీరు 'దశావతారాస్తవం'అన్న కావ్యం కూడా రాసారు. ఇందులో బుద్ధావతారాన్ని పేర్కొనలేదు. (1)

పద్మనాభ శతకం:

పద్మనాభ శతకాన్ని ఇలపావులూరి శేషగిరిరావు పద్మనాభప్రభూ' అనే మకుటంతో రాసారు. భక్తుడు భగవంతుణ్ణి రక్షించమని ఆర్తితో వేసిన కేకలు గొంతు నుండి దూసుకొచ్చి పద్యరూపం దాల్చాయి. భక్తులు ఏ రూపంలో ధ్యానించినా ప్రార్థనలన్నీ అనంతునికే చెందుతాయంటారు. ఈ కవి విశాల దృష్టితో సుందర సుకుమారశైలిలో దీన్ని రాసారు. కాని ఇందులో

కవితా వస్తువు లెన్ని గల్గవు జగత్కళ్యాణ, వి
ప్లవరూపాలు, క్షుధావ్యధార్త జనతాపాలున్, తపోభంగనం
భవశాపాలు విదేశశత్రుకృత పాపాల్, వానికైవోక, మా
ధవ, నిన్నే భజయించు లేఖిసి, అనంతా! పద్మనాభప్రభూ!"

అంటూ అభ్యుదయ కవిత్వాన్ని నిరసించారు. (2)

శ్రీ దర్శిజానకి రామ విచిత్ర నక్షత్రకంద గర్భాష్టోత్తర శతకం:

గాదెపాపరాజు చెప్పిన గర్భకవితాత్మకమైన శతకం 'శ్రీదర్శి జానకి రామ విచిత్ర నక్షత్ర కంద గర్భాష్టోత్తర శతకం' నక్షత్రం అనటం చేత ఇది ఇరవైఏడు పద్యాల కృతి. కాని అది అష్టోత్తర శతకమెలా అయ్యింది? అంటే ఒక్కో కందపద్యంలో నాలుగు కందపద్యాలు బంధించబడ్డాయి. 27 X 4 = 108 ఇలా అష్టోత్తర శతకమైంది.

ఉదాహరణకు

---

1. గొ, ప్ర. కా. ప్ర. వా. సా. ప్ర. (సంచి:1) పు: 22-25.
2. అదే. పు:47.

శ్రీలోల సుజన రంజిత
సాలా భూమి సరిపాల భవ హరనామా!
లీలా వినోద నయగుణ
జాలా! సామంత దర్శి జానకి రామా!

ఇందులో రెండవపాదం రెండోగణం నుండి ప్రారంభించి రెండవపాదం మొదటి గణం వరకు చదివితే ఒక పద్యం అవుతుంది. మూడవపాదం మొదటినుండి రెండవపాదం వరకు ఇంకోపద్యం. నాల్గోవపాదం రెండో గణంనుండి నాల్గవపాదం మొదటిగణం వరకు చదివితే నాలుగో పద్యం వస్తుంది. ఇలా ఒక్కో పద్యంలో నాల్గుపద్యాల్ని దర్శించవచ్చు. ఈ విధంగా దర్శి జానకి రాముని పేర చెప్పబడిందని ప్రకాశరావు విపులీకరించారు.(1)

<u>అపదుద్ధారక శతకము</u>:

అపదుద్ధారక శతకకర్త పాలపూడి నృసింహశాస్త్రి. ఈ కవి స్వగ్రామం కనిగిరి సమీపంలోని 'వెలిగండ్ల'. ఈ కవికి అగ్రహ రభూములు ఉన్నా అవన్ని ఎందుకూ ఉపయోగపడనివి అగుటచేత బళ్ళారి జిల్లాలోని 'హరవనహళ్ళి' గ్రామానికి వెళ్ళి ఉపాధ్యాయులుగా పనిచేశారు.

ఈ 'అపదుద్ధారక శతకం' ప్రాచీన కవుల శతకాలలోని భాషా వైదుష్యానికి శైలీరమ్యతకు, ధారాశుద్ధికి తీసిపోనిది. భక్తిభావ విలసితమై, శ్రీరామ, శ్రీకృష్ణ లీలావిలాసాలు ప్రతిపద్యంలో నింపుకొని, కవి భృంగాలకు మానసోల్లాసాన్ని కలిగిస్తుందని కవిరాధాకృష్ణమూర్తి దీని విశిష్టతని వర్ణించారు. ఇందులో గర్భబంధాలతో పద్యాలు రాసి తన పాండిత్యాన్ని వెల్లడి చేసారు. ఉదాహరణకు

మ|| ముని నాథుండరు దేర నీజనకు డే పూజించి సిన్నివ్వ గా
చని యాగఘ్నుల తాటకాదులను చంచద్బాహు వీర్యంబునన్
వని పాల్జేసితి వీవకావె ముని రాడ్వాక్యంపు సారంబు నీ

---

1. గొ, ప్ర. రా. ప్ర. ఆ. సా. చ. (సం:1) పు: 47

మనసారం గ్రహియించి నందునను రామా!
యాపదుర్దారకా! ①

శ్రీలక్ష్మి చెన్నకేశవ స్తుతి:

ఈ లక్ష్మి చెన్నకేశవస్తుతి శతకాన్ని పరాంకుశం వేంకట శేషాచార్యులు రాసారు. దీనిలో శ్రీచెన్నకేశవ శతకం, శ్రీలక్ష్మి నక్షత్రమాల అనే రెండు కృతులు ఉన్నాయి.

శ్రీచెన్న కేశవ శతకం శ్రీ తో ప్రారంభమైంది. ఫలశ్రుతి వర్ణన తో ముగిసింది. భక్తి భావంతోనే దీన్ని రాసానని మనవి చేసుకున్నారు. దీనిలోని భావాలన్ని చెన్న కేశవ స్తుతి రూపాకాలే. దీనిలో చెన్న కేశవుని లీలలు, నారద, రామదాసు, పెరియాళ్వారు, విప్రనారాయణ ఆది గాగల భక్తులు విష్ణువుని పూజించి ఫలిత మనోరథులు అయ్యారని కొనియాడారు. దశవతార స్తుతి, గోపూజ, తులసి పూజలను (పు: 32,33) వర్ణించారు.

ఇందులో పరుల మేలుకొరకు, భార్యలను వీడి పరసతులను కోరి జారత్వంలో ముసిగిన వారిని (పు: 74) అతిధి పూజ సల్పని వారిని (పు: 68) సిందించారు. ②

శ్రీకేశవస్తవము:

కర్కక కవి దేవినేని పెద్దకోటయ్య చౌదిరి ఈ కేశవస్తవము ను రెండు భాగాలుగా రాసారు. తొలి భాగంలో కేశవుడిని సిందాస్తుతి చేసి, రెండవ భాగంలో క్షమాపణానందం వర్ణించారు.

రౌద్రనామ సంవత్సరంలో ప్రకాశం జిల్లాలోని కనిగిరి ప్రాంతం వర్ష భావంవల్ల కరువు కోరల్లో చిక్కుకుంది. పశువులకు తినటానికి గడ్డి కరువు అయింది. ఇటువంటి పరిస్థితులని తరువాత చూసిన కోటయ్య తొమ్మిది వేలసార్లు శనిజపం చేసారు.

క, శం.సా. క, కా. కృ. మూ. (ప్ర.మా. ప్రా.క. పు: 231 - 235

1. పరాంకుశం, వేంకట శేషాచార్యులు. సం. 1971

దీనిలోని మొదటి భాగం శ్రీతో ప్రారంభమైంది. విశ్వమయుడవుమము బ్రోవ 'విష్ణుదేవ' అన్న తేటగీతి పద్యపాదం దీని మకుటం. వీరు కేశవుడిని నిందాస్తుతి చేసినదానికి ఉదాహరణగా క్రింది పద్యాన్ని గమనించండి.

తెలిసి తెలిసియు జేటింత దెచ్చుకొంటి
పికను మేల్కొని కురిపించు మొకటి జల్లు
వాన లేకున్న కేశవ వాదు నీకు
విశ్వమయుడవు మముబ్రోవ విష్ణుదేవ. (పు: 10)

ఇందులో మాంసాహారులు, వ్యభిచారులు, లంచగొండితనం మొదలగు అంశాలను గురించి రాసారు.

17-10-1980లో ఇక్కడ వర్షం పడిన తరువాత కేశవస్తవము రెండవ భాగం రాసారు. ఇందులో ఇరవై పద్యాలున్నాయి. మొదటి భాగంలో చేసిన నిందని క్షమించమని వేడుకున్నారు.[1]

<u>రాఘవేంద్ర శతకము:</u>

మంత్రాలయంలో జీవించి అక్కడే జీవ సమాధి అయిన రాఘవేంద్రస్వామిని స్తుతిస్తూ ఉదయగిరి పెదవేంకటనరసయ్య ఈ రాఘవేంద్ర శతకాన్ని రాసారు. వీరి స్వగ్రామం కంభం . దీనిని మంత్రాలయాధిపతులు ముద్రించారు. ఈ శతాకానికి రాఘవేంద్ర అనేది మకుటం. ఇందులో ఈ కవికిగల విష్ణుభక్తి తత్పరత కనిపిస్తుంది. సరళమైన పద్ధతిలో సాగిన వీరి పద్యరచనకు ఉదాహరణం.

వసుధ భక్త ప్రహ్లాదుండ వైతి వీవు
వ్యాస రాయ గురుండవై వరలి పిదప
పూజ్య రాఘవేంద్రుడుగ పుట్టితీవు

---

1. దేవినేని, వెంకట కోటయ్య. మూలాంధ్ర గ్రంథము: 1981

రమ్య గుణ సాంద్ర యోగీంద్ర రాఘవేంద్ర [1]

<u>ఆపదుద్ధారక శతకము:</u>

బాపట్ల హనుమంతరావు 'రామా! ఆపదుద్ధారకా' అనే మకుటంతో ఆపదుద్ధారక శతకం రాసారు. ఈ కవికి దాశరథిపై గల అచంచల భక్తి విశ్వాసాలకు ఈ శతకం ఉదాహరణం. కవి స్వతంత్ర కాంక్షతో శతకలక్షణాలకి తగిని ఇతివృత్తం అయిన రామాయణ కథా ఘట్టాలని ప్రవేశపెట్టి భక్తిరస పూరితంగా రాసారు.

శా|| లలనా రత్నము సీత దోయిలిని దాల్పన్ గెంపులన్ గేటి నీ
తలపై నిల్పగ గుందసూనముల యందంబున్ విడంబించి శ్యా
మలగాత్రంబును నోకి నీలమణులై మాంగల్యముల్ గూర్చునీ
యల ఘోద్వాహపు సేసలన్ దలతు రామా! ఆపదుద్ధారకా! [2]

<u>శ్రీ గొడ్రాలికొండ తిరుమలనాథ శతకం:</u>

"పెద్ద దోరణాల" పరిసరప్రాంతంలో ఉన్న 'గొడ్రాలికొండ పై వెలసిన తిరుమల నాథునిపై 'తిర్మలేశ్వరా' అనే మకుటంతో శ్రీ గొడ్రాలికొండ తిరుమలనాథ శతకాన్ని కూరెళ్ళ వెంకటేశ్వర్లు రాసారు. దీనిని ఉత్పల, చంపకమాలావృత్తాల్లో రాసారు. వీరు చిన్న నాటినుండి పద్యాలు అల్లేవారట. వీరు స్వయంగా సాహిత్యంలో అభినివేశం సంపాదించారు. వీరి పాండిత్యానికి, శైలికి ఉదాహరణకు

ఉ|| శ్రీపతి పద్మనాభ, బుధసేవిత, నీలశరీర శ్రీహరీ
పాపవిదూర, భక్తజనపాల మునీశ్వర సేవ్యమాన, న
ర్వోప గతుండ దీన జనయుద్ధవ లక్ష్మీనివాస మోహనీ
రూప పరాత్పరా కలుషరూప విలుంతన తిర్మలేశ్వరా! [3]

<u>వేంకటేశ్వర శతకం :</u>

---

1. క,శం.సా. క,కా.క్ష. మూ. ప్ర.జి. రా.క.చ. పు: 40.
2. గొ,ప్ర.కా. ప్ర.జి.సా.ప్ర.(సంపు:3) పు: 13,14
3. పూ.పో.క్ష.ము. పు: 76.

పంచాగ్నుల వేంకట శివదీక్షితులు ఈ వేంకటేశ్వర శతకం రాసారు. తిరుపతిలో వెలసి, ఆర్తుల కోరికలను తీర్చే వడ్డికాసుల వానిగా శ్రీనివాసుడిని పూజించారు. వీరిది వొదిలి గ్రామం. వీరు నిస్వార్థ భక్తులు. 'వేంకటనగాధిపతీ పిలాసత్క్రపామతీ' అనేది దీని మకుటం. పది పద్యాల్లో దశావతారాలని ఇందులో వర్ణించారు.

ఈకవి వేంకటేశ్వరుడు కలియుగంలో హరిజనుల కోసం గాంధీమహత్మునిగా జన్మించారని భావించారు. ఇందులో నూట ఇరవై మూడు పద్యాలు ఉన్నాయి.

అర్చకుల మోసాలతో పాటుగా, సమకాలీన సామాజిక సమస్యలను చిత్రించారు. ఈకవి సామాజిక స్పృహకు,శైలికి, మాదిరికి ఒక పద్యం ..

కులభేదమ్ముల నెంచి హీన కులులంగోపించి దేవాలయిం
బులకుం బాపిన వైష్ణవార్చకుల తప్పుల్చూపి చెప్పంగ దీ
నులదేవాలయంపుప్రవేశమున సంతోషింపగా జేయనీ
పిలలోనం జనియించి నాడవుగ గాంధీ వేంకటేశప్రభో! (1)

<u>శ్రీవేంకటేశ్వర హంసయాన మంజరి:</u>

ఈ 'శ్రీవేంకటేశ్వరహంసయాన మంజరి' శతకాన్ని కార్యంపూడి నాగాభూషణం రాసారు. శ్రీతో ప్రారంభించి మంగళాంతంగా ముగించారు. ఇందులో 'వేంకటేశ్వరా' అనేది మకుటం 'హంసయానం' అనే అరుదైన ఛందస్సులో దీన్ని రాసారు. ఇది సర్వ శతక లక్షణాలతో కూడి ఉంది.

ఈ శతకం స్వభావ రమణీయమై అలరారుతుంది. ఇందులో కలియుగ దైవం, భక్తజన వరప్రదాతయై ఏడుకొండల పైన కొలువైన వేంకటేశ్వర స్వామి కళ్యాణ గుణ కీర్తనం, దశావాతార సంకీర్తనం, ఆర్తజన పరాయణత్వం , వేదాంతార్థ ప్రబోధం మొదలైన అంశాలను వర్ణించారు.

---

(1) గొ.ప్ర.రా. ప్ర.ఆ.సా. ప్ర. సంపు:2 . పు:100-103.

కార్యంపూడి నాగభూషణం 1970 ప్రాంతంలో తిరుపతిని దర్శించారు. అపుడు తనని కుదిపి వేసిన భావం ఈ శతక రూపం ధరించింది అని 'నివేదన'లో భక్తి పూర్వకంగా చెప్పుకున్నారు. సరళమైన వీరి శైలికి ఉదాహరణ:

లేడు దైవ మొక్కరుండు లేచివచ్చి యాపదల్
వీడజేసి సాకువాడు వెంకటేశుడొక్కడే
ఏడు కొండలందు నిల్చి యిజ్జగమ్ము లెల్లకా
పాడు నంచు దెల్పుదున్ కృపాళు, వేంకటేశ్వరా! (పు: 27)[1]

శ్రీవేంకటేశ్వర శతకము:

ఇది తిరుమల వేంకటేశునిపై భక్తితో కార్యంపూడి నాగభూషణం రాసిన రెండవ శతకం. వీరికి అరవై సంవత్సరాల ప్రాయంలో అనారోగ్యం కలిగింది. ఈ ఆపద నుండి బయటపడిన తరువాత 1994 ఏప్రిల్, మే నెలల్లో, సుమారు ఇరవై రోజుల్లో దీన్ని రాసారు. వీరు దీన్ని చంపక, ఉత్పలమాలా చందస్సుల్లో రాసారు. నూట ఎనిమిది పద్యాలు ఉన్నాయి. ఈ శతకం సర్వ లక్షణ సమ న్వితం ఈయన వేంకటేశ్వరుని విష్ణు అంశగా భావించి ఈ శతకంలో వర్ణించారు.

ఇందులో భక్తితో సమకాలీన సమస్యలను పరమేశ్వరునుకి నివేదించారు. భక్తుల పట్ల పూజారులు, ప్రజలపట్ల రాజకీయ నాయకులు చేసే మోసాలని చూస్తూ ఎలా ఊరుకుంటున్నావయా అని భగవంతుడిని ప్రశ్నిస్తున్నారు.

లేమిడిలో అప్పు తీసుకుంటే వారిని లోకం చులకనగా చూస్తుందని అంటారు. వీరు పేదల దీన స్థితిని ఈ క్రింది పద్యంలో వర్ణించిన తీరు వీరికిగల సామాజిక స్పృహకు ఉదాహరణ

నేటికినన్న వస్త్రములు సిండుగలేని యభాగ్యులెందరో
పూటకు పూట పస్తులను బుచ్చుచు నుందురటన్న - నెన్నడీ

1. కార్యంపూడి, నాగభూషణం. శ్రీవేంకటేశ్వర హంసయ్యన చుంజరి. పు: 1982

మాట వినంగ నట్టి పెనుమార్పులు దేశము నందు గల్గునో
హాటక రత్నగేహ! దయనాదు కొనంగదె - వేంకటేశ్వరా! (పు: 11)

ఇందులో స్త్రీల ఇక్కట్లు చిత్రించారు. భర్తలే భార్యలను హింసించటాన్ని, కట్నాల కోసం పీడించడాన్ని నిరసించారు. పూర్వం కీచకుడు ఒక్కడే, నేటి సమాజంలో కీచకులు ఎందరో కాని వృకోదరులను సమాజంలో చూడలేం అంటారు. (పు:14) ①

మ్రొక్కుబడి:

ఈ మ్రొక్కుబడి కృతికర్త పింజల నోమశేఖరరావు. దీనిని 'వేంకటేశ్వరా' అనే మకుటంతో, చంపక, ఉత్పలమాలా వృత్తాలలో రాసారు. సంఖ్యా ముక్తక నియమాలు పాటించారు. వీరికి గల దృక్పధానికి "ఈర్ష్యాదులు మాని సర్వసతతాత్మకత బెంచుకొనంగ లేనిచో లేదిల సార్థకత" అనేది నిదర్శనం.(పు:3)

మతకలహాల గూర్చి, అందులో హిందూమతంలోని 'శైవవైష్ణవాలు' భేదాలు, వాటిని పోగొట్టడానికి 'విష్ణురూపాయ నమ:శివాయ' అంటూ 'హరిహరనాథ'తత్వాన్ని భోదించిన 'తిక్కన' ను ఇందులో తలచుకున్నారు. దేశంలోని వివిధ భక్తులు వారివారి భాషల్లో తమ ఆవేదనను నీకు నివేదిస్తే నీవు "పలుభాసలెరిగి భక్తుల ఈప్సితార్థాలు తీర్చుతున్నావు ప్రభూ", (పు:14) అంటూ వెంకటేశ్వరుని సర్వశక్తిమంతునిగా కీర్తించారు. వీరికి గల అచంచల భక్తి తత్పరతకి.

చెఱకు రసంబులోన ఒక చేరెడు చక్కెరవోసి త్రాగుచో
మఱిమఱి త్రాగుబుద్ధియగు మాట నిజంబగు వేయెట్టు లా
చెఱకు రసంబు మించినది శ్రీ కరమౌ భవదీయ నామమే
మఱువక చింతసేయుదును మాపులు రేపులు వేంకటేశ్వరా!

---

1. కా, నా. భూ. (శ్రీ) వేంకటేశ్వర శతకము. తిరుచ్చాపి. 1995.

అనేది (పు: 18) ఒక ఉదాహరణం.[1]

<u>తిరుమల నాథీయము:</u>

ఇక్కడి 'గంజేరుగుళ్ళ' గ్రామానికి చెందిన కవిరాధాకృష్ణ మూర్తి ఈ 'తిరుమల నాథీయము' కావ్యాన్ని రాసారు. వీరు వ్యాధి గ్రస్తులైనపుడు కన్నులు కనిపించని స్థితిలో సంఖ్యానియమం, మకుట నియమం పాటించక తనభావం సాగినంతవరకే వోసిచ్చి, అనవసర వర్ణనలకు వోక ఈ కావ్యాన్ని రాసారు. దీనిలో భక్తి అర్థి, కృతజ్ఞత, ఆత్మనివేదన మొదలగు సున్నితభావాల వర్ణనలు ఉన్నాయి. రచన సరళమై, స్వచ్ఛమై, భావన్వోరకంగా, సహజసిద్ధంగా ఉందని నివేదనలో ధారా రామనాథశాస్త్రి అన్నారు.

వేంకటేశ్వర స్వామి కలియుగదైవమని భక్తజనం కొలుస్తారు. ఈ స్వామి, ప్రకాశం జిల్లానుండి చిత్తూరు జిల్లాలోకి వ్యాపించిన 'వెలుగొండ' పర్వతశ్రేణిపై వెలసారు.

కంబం తాలుకాలోని 'కోనపల్లె' లో 'వృషాద్రి' పై గల చిన్న గుట్టకు బొల్లికొండని పేరు. దానిపై శ్రీవారు వెలసారు. సంక్రాంతి సందర్భంగా ఈ ప్రాంతంలోని కోనపల్లెతో కలసి గలిజేరుగుళ్ళు, రావిపాడు, సిగసాని పల్లెలు నాలుగు వారాల పాటు ఉత్సవాలు చేస్తారు. ఈ పల్లెల ప్రజలు శ్రీవారి భక్తులు.

వీరి పద్యరచనకు ఉదాహరణ

ఆలింపుము నామొఱ లిక
చాలింపుము మౌనముద్ర సదమల హృదయా
పాలింపునన్ను నీదయ
దేలింపుము శ్రీనివాస తిరుమల నాథా![2]

<u>శ్రీసత్యనారాయణ శతకము:</u>

---

1. పి, సా. వే. రా. త్రైమాస పత్రిక. చి: 1989.
2. కే, రా. కృ. మూ. తిరుమలనాథీయము. సి. 1988.

ఈ శ్రీ సత్యనారాయణ శతకాన్ని కవిశంకరశాస్త్రి కవిరాధాకృష్ణమూర్తి సోదర కవులు రాసారు. ఈ కావ్యం వీరికి గల భక్తి, భావావేశానికి, సామాజకస్పృహకు సిదర్శనం. దీనికి 'శ్రీసత్యనారాయణా' అనేది మకుటం. దీనిలో ఇష్టదేవతారాధనా, సంస్కృత ఆంధ్రకవుల స్తుతి, గురుస్తుతి చేసారు. మత్తేభ శార్దూల వృత్తాల్లో దీనిని రాసారు.

ఇందులో సత్యనారాయణ వ్రత విధానాన్ని, స్వామి పాదాలను దీర్ఘంగా వర్ణించారు. తల్లిదండ్రులు బిడ్డలకు దూరంగా ఉండనట్లే నీవు మా దగ్గరగా ఉండు అంటారు.

దేశంలో పెరుగుతున్న జనాభావలనా ప్రజలకు కూడు, గూడు, బట్టలు లేక అల్లాడుతున్నారు. దయతో నీ ఈ సృష్టి సిల్పు అంటారు. (పు:35) జనంలో స్వార్థం పెరిగింది, నీకు లేని కుల మత భేదాలు పెరిగాయని అంటారు. ఇందులో వీరు స్త్రీల సమస్యలను చర్చించారు. ఉదాహరణకు

నీ ఈ సృష్టికి మూలమైన మగువే నిర్దేశ కట్నంబులే
కీయ వ్యక్తుని నైన జేసి కొనలేదదీనాడు (పు:40) అంటారు.

పిన్నల్లో పెద్దల పైన గౌరవభావం పోయింది, విస్పంఖలత్వం పెరిగిందీ వాటిని తీసివేయమంటారు. కులాలమధ్య అంతరాలు పోవాలంటున్నారు కాని ధనికుడు, దరిద్రుడు అన్న భేదభావం అయినా సమాజంలో సిలుస్తుంది గదా అంటారు. బీదల కష్టాలను తీర్చటానికి నీభార్య ధన లక్ష్మిని వారివద్దకు పంపు అంటారు.

కులమే లేదుమ తంబునుంగనవుని ష్కూటంబుగా నుందువే
వలపక్షంబును లేదు కాని ధరణీ పొత్కాదు లేమమ్ము నీ
వలె గాకుండను బెక్కు భేదములతో వర్తిల్లగా జేయుచుం
జెలగాటంబులొనర్చుచుంటివి కదా! శ్రీ సత్యనారాయణా (పు:36) (1)

1. క,శం.సా. క,కా.కృ. మూ. శ్రీసత్యనారాయణశతకము. మా.1979.

తిరుమలేంద్ర శతకము:

'కందుకూరు' వాసి అయిన మంచిరాజు మాధవరావు ఈ 'తిరుమలేంద్ర శతక' కర్త. ఈ శతకం ముక్తక రూపంలో సాగక కథాన్వయంతో సాగింది. కావ్య విభాగాలవలే దీనిని పదకొండు ఖండాలుగా విభజించి ఆయా అంశాల్లో వేంకటేశ్వర స్వామిని దర్శించి ఆర్చించి, పూజించి, భజించి, కీర్తించి, స్తుతించారు. దీనికి 'దివ్య గుణసాంద్రమమ్మేలు తిరుమలేంద్ర' అనేది మకుటం.

ప్రతి సంవత్సరం శ్రీవారిని దర్శించి భగవంతుని కటాక్షంతో ఈ కావ్యం రాయగలిగానని చెప్పుకున్నారు. దీని ప్రతి భాగంలో భక్తుల హృదయాల్ని ఆకట్టుకునే పద్యాలు ఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు

రూపమే లేని నీకొక రూపునిల్పి
వాక్కుల నేమించు సిను గూర్చి వ్రాత వ్రాసి
గొప్పలన్ చెప్పు చుంటిని నాతప్పు సైపు
దివ్యగుణ సాంద్ర మమ్మేలు తిరుమలేంద్ర (పు:5)

ఇందులో తిరుమల ఆలయ మర్యాదలు, బ్రహ్మోత్సవాలు, వాహన వివరాలు, తేరు తెప్పలు, వేదపఠనోత్సవాలు, పవ్వళింపులు, ఏకాంత సేవ మొదలగు వానిని సవివరంగా వర్ణించాడు.[1]

ఆంజనేయ శతకము:

అయ్యలరాజు నారాయణ కవి ప్రసిద్ధుడు, సూరపామాత్యుడు, కొండమాంబల పుత్రుడు.[2]

నఖగర్తపు రామాంజనేయనతజనగేయా' అనే మకుటంతో ఆంజనేయ శతకాన్ని కందపద్యాల్లో రాసారు. ఈ కవి స్వగ్రామాన్ని ఈ మకుటంలో నిక్షిప్తం చేసి ఈ ప్రాంతాన్ని శాశ్వతీకరించారు. వీరి గ్రామంలో ఆంజనేయస్వామి గుడి ఉంది. బాల్యంలోనే నారాయణ కవి ఈ శతకం రాసారు.[3] ఈ విషయాన్ని ఆరుద్ర కూడ

1. వంశీ రాజు, మాధవ రావు. తిరుమలేంద్ర శతకం. సం:1997.
2. అయ్యల రాజు, నారాయణామాత్యుడు. హంసవింశతి. పు: ii
   వం, సు.కా. శ.కే.చ. పు: xxiv
3. ఆ.స. ఉం. సా. (సం:7) పు. 1970.

పేర్కొన్నారు. తన గ్రామం పేరు హాయిదాగా లేదని 'గోరుగుంతపాడు' ని సంస్కృతీకరించి 'నఖగర్తపురం' చేసి ఈ శతక మకుటంలో నిక్షిప్తం చేశారని రాసారు. ఈ శతకం లభించలేదని పేర్కొన్నారు. నారాయణకవి స్వగ్రామ విషయం గూర్చి తనకు పూర్వం వచ్చిన విమర్శన గ్రంథాన్ని ఉదాహరిస్తూ కవికృష్ణమూర్తి 'పొదిపి తాలూకా తర్లుబాడు మండలం గుండ్లకమ్మ సమీపంలో చింతకుంటకు కమలకోటకు సమీపంలోను మార్కాపురంకు 10కిలోమీతర్ల దూరంలో ఈ గోరుగుగుంతపాడు' ఉందని నిర్దిష్టంగా నిరూపించారు. (1)

<u>మారుతీ శతకము:</u>

ఈ మారుతీ శతకాన్ని పాలుట్ల మృత్యుంజయరావు రాసారు. దీనిని చంపక,ఉత్పల మాలా వృత్తాలలో రాస్తారని కవి రాధాకృష్ణమూర్తి గ్రంధంలో ఉదహరించిన పద్యాల వలన తెలుస్తుంది. (4) దీనికి 'మారుతీ' అనేది మకుటం. ఈ కావ్యంలో భాస్కర శతకం వలె దృష్టాంతాలతో పద్యాలున్నాయి. ఈ శతకం అంతట 'రేఫ' ప్రాసని పాటించారు. ఉదాహరణకు

చ|| పరిపరి రూపకల్పన లపారముదంబున సల్పి పేరులన్
బరిబరి రీతులన్ నిలిపి ప్రార్థన జేసిడి దైవమూర్తులం
దరు జగదీశు రూపములె, తథ్యము బానలు ముంత మూకుడుల్
మెరిసెడి రూపుటెట్లయిన మృత్తిక యొక్కటికాదె మారుతీ! (అదే.పు. 154.) (5)

<u>ఆంజనీ శతకము:</u>

ఈ శతకాన్ని పరవస్తు మాల్యాద్రి లక్ష్మీనరసింహసూరి రాసారు. ఇది భక్తిరసపూరితమైన శతకం. దీనికి 'కంబపురి భక్తసుపూజిత అంజనీసుత' అనేది మకుటం . దీన్ని ఉత్పల, చంపక మాలా వృత్తాల్లో రాసారు.

ఉ|| సీతను దెచ్చునాటికె నశించెను నీదు తప: ఫలంబుపై

1. ర. నా. కం. ఎం. (దీక్షిత) పు: 101 పు: ii
క,శం.సా.
4, కె.కె.కా.కృ.మూ. (ప్ర.జ్ఞా.రా.కే.ఎ. పు: 154

పాతక పుంజమే నిలువ బడ్డది యింక సుఖింపలేవు, ఆ
సీతయె నీకు మృత్యువని చెప్పితి వందరిలో విభీషణ
భ్రాత వినంగ, కంబపురి భక్త సుపూజిత! అంజనీసుతా. (1)

శ్రీహనుమచ్ఛతకము:

'శ్రీహనుమచ్ఛతకము' ను అన్నదానం చిదంబరశాస్త్రి రాసారు. వీరు వేటపాలెంలో నివసిస్తున్నారు. 'శ్రీ' తో ప్రారంభమై చిరయశమిమ్ము' అంటూ ఆశీస్సులు కాంక్షిస్తూ ముగించారు. 'హనుమా' అనేది మకుటం. సంఖ్య ముక్తక లక్షణాలు దేశీఛందమైన కందంలో రాసి, శతక నియమాలని చక్కగా పాటించారు. చిన్నపుడు ఒక పరిక్షరాసే సమయంలో ప్రశ్నాపత్రం వదిలి శతక కావ్యాన్ని రాసారట. ఈ విషయాన్ని గుంటూరు ఓరియంటల్ కళాశాల ప్రిన్స్‌పాల్ చతుర్వేదుల సత్యనారాయణ ఈ కవికిచ్చిన 'ఆశీస్సులు' లో పేర్కొన్నారు.

ఈ కవికి చిన్ననాటి నుండి హనుమంతుడు ఇష్టదైవం. హనుమంతుని వలే ఇతను రామపాదపూజార్చితుడు. ఇందులో చిత్ర, బంధ కవిత్వంతో కొన్ని పద్యాలు రాయడం ద్వారా కవికున్న పాండిత్యానికి ఇది నిదర్శనంగా నిలచింది. గీతగర్భకందం (ప.37) సర్వలఘుకందం (ప.60), సర్వగురుకందం(ప.61), ఆటవెలది గర్భకందం(ప.62), ఏకాక్షరకందం(ప.73), ద్వ్యక్షరకందం (ప.78,97), ముక్తపదగ్రస్తం (ప.81), ఏకపదకందం(ప.78) వలన భక్తిరసానికి భంగం కలుగకుండా ఉండటం ఈతని కవితాధారకు చిహ్నం. వీరి పద్యాలు శబ్దాలంకారాలకు నిలయమై ఆలరారుతున్నాయి,.

మురహరరూపుడు రాముడు
దొరకడు నేనుగని జాలు దొందరగా నీ
పరమ పవిత్ర పదంబులు (2)

---

1. అదే. పు: 140

2. అన్నదానం, చిదంబర శాస్త్రి. (శ్రీ హనుమచ్ఛతకము. ఓం. 1969.

దొరకొన సేగువాడు తుదకట హనుమా! అంటూ హనుమపై భక్తిని ప్రకటించాడు. (అన్నదానం , చిదంబరశాస్త్రి. శ్రీ హనుమచ్చతకము. ఒంగోలు 1969.)।

హనుమా!

ఈ శతకకర్త ఇలపావులూరి సుబ్బారావు. వీరిది ప్రకాశం జిల్లాలోని చక్రాయపాలెం గ్రామం. ఆద్దంకి పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న 'సింగరకొండ' ప్రసిద్ధక్షేత్రం. ఈ కొండపైన నృసింహస్వామి ఆలయం , 'భవనాసి' నది గుండ్లకమ్మలో కలిసే ప్రాంతానికి సమీపంలో 'ప్రసన్నాంజనేయస్వామి' ఆలయం ఉన్నాయి. ప్రసన్నాంజనేయుడు ఈ ప్రాంతంలో భక్తుల కొంగుబంగారం అయి కోర్కెలను తీర్చుతారని ప్రతీతి.

హనుమా!' అనేది మకుటం సంఖ్యానియమం పాటిస్తూ, కంద పద్యాల్లో రాసినదీ శతకం. దీనిలో సుమారు అర్వై పద్యాలు, హనుమాన్ చాలీసా, సుందరకాండలో అంశాలను ఆధారంగా కథాత్మకంగా రచన సాగింది. మిగిలిన పద్యాలు ముక్తకాలు హనుమంతుని మహిమ, లీలలు నివేదన రూపంలో రాసినవి. వీరి రచనా శైలి సులభంగా, సరళంగా ఉంది.[1]

శ్రీవీరరాఘవ తారావళి:

ఈ 'శ్రీవీరరాఘవ తారావళి' కృతికర్త నారపరాజు శ్రీధరరావు. వృత్తి రీత్యా వైద్యులు. వీరి ఇంటికి ఎదురుగానే శ్రీవీరరాఘవస్వామి దేవాలయం ఉంది. స్వామికి ఒక తారావళి దండగా వేయదలచాను అంటారు. శతకాలను చదవటానికి పాఠకులకు తగిన సమయం తీరిక ఉండకపోవడం వల్ల చిన్న కావ్యం హృద్యంగా ఉంటుందని ఈ తారావళి కావ్యాన్ని రాసారు.

వీరికి శ్రీరామునిపై ఎంతభక్తి అంటే 'శ్రీరామ క్లినిక్' అని తన వైద్యశాలకు పేరు పెట్టుకోవడం ద్వారా తెలుస్తుంది. వీరు ఈ తారావళిని

1. ఇల పావులూరి, సుబ్బారావు. హనుమా అద్దంకి.

సీసపద్యాలలో అల్లారు.. దీనికి 'నిత్యలక్ష్మీవిలాస! నిర్మిద్ర భాస! వీరరాఘవ! వేదాంత వేద్య విభవ' అనే మకుటంతో రాసారు. ①

శ్రీరామ తారావళి:

ఈ శ్రీరామ తారావళి కృతి కర్త రావూరి వేంకటేశ్వర్లు. ఈయన యద్దన పూడి వాసి. చిన్న వయస్సులోనే దీనిని రాసి, ముద్రింపక పూర్వమే అకాల మృత్యువాత పడ్డారు. ఆతరువాత ముప్పై సంవత్సరాలకు వంగవోలు ఆదిశేషశాస్త్రి పురాణ ప్రవచనానికి ఆగ్రామానికి వెళ్ళినపుడు ఈ తారావళి శాస్త్రిగారి కంటపడింది. దీని ప్రథమ నవకం అజాగ్రత్తవల్ల పోయింది లోపించిన భాగాన్ని వంగవోలు వారు పూరించి ముద్రించారు.

ఇది శ్రీతో ప్రారంభమై ఫలశ్రుతితో ముగిసింది.ఇందులో, వీరి హృదయం నిండా శ్రీరామనామం నిండి ఉంది. నాకేలదర్శన మీయవు అని అక్కడక్కడ నిలదీస్తూ దీనిని రాసారు. వృత్తాలు,జాతి,ఉపజాతులు ఛందస్సుల్లో ఇందులో పద్యాలు రాసారు. చిన్న వారు అయినప్పటికి పరిణతి చెందిన వీరి పద్యరచనశైలికి ఒక ఉదాహరణం

ఒక బాణం బొకమాట యొక్కసతి నీవొక్కండవన్నింటస
ళ్ళకరంజిట్లు నుతిమక్షత్రియ గృహస్థ స్వీయ ధర్మకృతిన్
సుకృతీ నిన్ను కృపాప యోధి వనుచున్ శుద్ధాంత రంగంబునన్
ప్రకటించున్ భవదీయ దాసతతి శ్రీభద్రాద్రి రామప్రభూ! (పు: 24) ②

శ్రీ ఆంజనేయ తారావళి:

శ్రీ ఆంజనేయ తారావళి కృతికర్త కడెము వేంకట సుబ్బారావు. ఇది ఇరవై ఏడు ఉత్పల, చంపకమాలా వృత్తాంతో అల్లిన తారావళి. 'ఆంజనాసుత' అనే మకుటం కలిగి సర్వలక్షణాలతో కూడి ఉంది. ఆంజనేయ జీవితంలో ముఖ్య సంఘటనలని, నిత్యరామనామామృత ఆనందాన్ని అనుభవించే భక్తుడుగా,

1. నారపరాజు, శ్రీధరరావు. శ్రీ వీరరాఘవ తారావళి. వేంకాల 1978
2. రావూరి, వేంకటేశ్వరులు. శ్రీరామ తారావళి. చి. 1967

రామరావణ సంగ్రామంలో రాముని బంటుగా చేసిన సేవల్ని, ఆయన మహిమల్ని తలచుకుంటూ వర్ణించిందీ తారావళి. వీరి రచనా విధానానికి ఉదాహరణం

తొలకరి మబ్బురాముడయి తోచిన నీవ సికుంజమై మెయిన్
పులకల మొగ్గలెత్తెదవు: పూర్ణ రసాకృతి పూచి సిండవే!
ఆలరు మయూరమై పిరుసె ఆడన? మంజుల గీతి పాడనా?
సలలిత సృష్టిదృశ్యముల ఛాయను వేడన అంజనాసుతా! (ప.7)

అంటూ తనకు అంజన సుతునిపై గల భక్తి తత్పరతను భావస్ఫారకంగా వర్ణించారు. ①

ప్రపంచశాంతి తారావళి:

ప్రపంచశాంతి తారావళి కృతికర్త ఇంకొల్లు వాసి అయిన ఎన్.వెంకట్రాయుడు. ఇంకొల్లు కవులు ఆస్తికులైనప్పటికి హేతువాదంతో కూడిన మానవతా వాద ధోరణులు ఎక్కువ. ప్రపంచశాంతి కలుగజేయమని ఈ కవి లక్ష్మీశ్వరునికి మనవిచేసు కుంటున్నారు.

'లక్ష్మీశ్వరా' అనేది దిసి మకుటం. శార్దూల, మత్తేభం వృత్తాలతో ఇరవై ఏడు పద్యాలు రాసి తారావళి ప్రక్రియ సియమాలను పాటించారు. ఈ కవి ప్రపంచశాంతి అన్న నూతన భావజాలాన్ని ప్రవేశపెట్టి ఆ ప్రక్రియ వికాసానికి తోడ్పడ్డారు. ప్రాచీన కాలంలో యుద్ధం అంటే ఎవరో కొంతమందికి లేదా కొన్ని వేలమందికి పరిమితం. ఈ ఆధునిక కాలంలో అణుబాంబుల యుగంలో జీవిస్తున్నాం అని యుద్ధ భయాన్ని వ్యక్తపరిచారు. ఈ అణ్వాయుధాలు ప్రపంచశాంతికి ముప్పు. యుద్ధాన్ని నిషేధించండి అంటూ ప్రపంచ శాంతి ని కోరుతున్నారు. మానవత్వంతో కూడిన వీరి పద్యరచనా విన్యాసానికి ఉదాహరణం

శాంతి జెందవు బూరి నాయకుల ఆశాపూర్ణభావావళుల్

---

1. కే. వెం. సు. రా. (శ్రీ వింజమూరి వెంకటేశ్వరరావు) వి. 1987.

క్రాంతి బొందవు పేద బాధితులకున్ కామ్యార్థ సంతానముల్
భీతిం బూనవు రక్త దాహకుల దోర్వీర్య ప్రతాపాదులున్
వంతల్ మానవు సర్వలోకములకున్, స్వార్థంబు, లక్ష్మీశ్వరా! (పు:4) (1)

దేవీభక్తి శతకాలు:

విభిన్న తత్వాలని సంప్రదాయాలను అనుసరించి సంస్కృతంలో దేవీస్తుతులు వెలువడ్డాయి. వానిని అనుసరిస్తూ తెలుగులో శతకాలు వచ్చాయి. కవులు భక్తులు పరబ్రహ్మ స్వరూపుడగు పరమాత్మని త్రిమూర్తుల రూపంలో దర్శించారు. త్రిమూర్తుల భార్యలు అయిన సరస్వతి, లక్ష్మీ, పార్వతులను ఆది శక్తి స్వరూపిణులుగా పూజిస్తున్నారు. ప్రకృతి పురుషతత్వాన్ని అనుసరించి ఆదిశక్తి ప్రకృతి స్వరూపిణి. కాలక్రమాను సారంగా వివిధ దేవతారాధనా సంప్రదాయం ప్రబలి ఈ ఆది శక్తిని త్రిమూర్తుల భార్యలుగా గ్రామ దేవతలుగానూ ఆరాధించడం ఆరంభమైంది (2)

ఈ ఆది శక్తి బింబ ప్రతి బింబాలని, గుణ, రూపాలను స్తుతిస్తూ భక్త కవులు శతకాలను రాసారు. ఈ ప్రాంతంలోని కవులు భక్తిశ్రద్ధలతో ఆదిశక్తిని అర్చిస్తూ శతకాలు రాసారు.

అంబికా శతకము:

తెలుగు సాహిత్యంలో తొలి తరం కవి అయిన రావిపాటి త్రిపురాంతకుడు ఈ శతక కర్త. ఈ కవి త్రిపురాంతకగ్రామ వాసి అని కవి రాధాకృష్ణ మూర్తి పేర్కొన్నారు.(3) దీన్ని 'అంబికా' అనే మకుటంతో, ఉత్పల చంపకమాలా వృత్తాల్లో రాసారు.

అలంకార మర్యాదని అనుసరించి శృంగార, భక్తిరసాలు విరుద్ధ రసాలు కాని ఈ కవిలోకోత్తరులు అయిన అంబికా, శివుల శృంగార మయ జీవితాన్ని భక్తి శృంగార రసోన్నతిచే వర్ణించారు. ఇందులో రసాభాస అనేది ఎక్కడ

1. ఎన్. వెంకటరాయుడు. ప్రపంచ సాహిత్యం - తాంత్రిక. ఇం. 1996.
2. కే. గో. కృ. కా. ఆం. శ. సా. చ. పు: 159.
3. కృ. కా. కృ. మూ. ప్ర. జి. ప్రా. కె. పు: 309.

కానరాదు అని మానవల్లి రామకృష్ణ కవి, వంగూరి సుబ్బారావు, ఆరుద్ర వంటి వారు పేర్కొన్నారు.[1] శ్రీనాథుడు అంతటివాడు తిప్పన్నను గురుభావంతో స్తుతించాడు. వీటన్నిటి బట్టి రావిపాటి త్రిపురాంతకుడుకి తెలుగు సాహిత్యంలో గల స్థానం స్పష్టపడుతుంది.

ఈ కవికి ప్రతిభ అపారం, పాండిత్యం, భక్తిభావం, శృంగార శాస్త్రంలో గల అభినివేశానికి ఉదాహరణం.

ఉ॥ వ్రాలిన కన్ను ముంగురులు వాదెర కెంపు మెరుంగు జంటిపై
గ్రాలెడు తార హారములు కంకణచారు కరంబుడాపలన్
దూలుచు నున్న పయ్యెదయు దోచిన కన్నులు మోడ్చి మోడ్చినీ
పాలగు నీశుమేను సగపాలు మనంబున జేర్చు నంబికా అడేసు 67[2]

చౌడీశ్వరీ శతకము:

వేట పాలెం గ్రామవాసి అయిన కట్టా అచ్చయ్య కవి ఈ 'చౌడీశ్వరీ' శతక కర్త దేవాంగ జనాల హృదయాలకు ఆనంద జనకమై, భక్తి జ్ఞాన వైరాగ్య సంపదలకు ఆలవాలమై ఒప్పుతుంది ఈ శతకం అని కే.గోపాలకృష్ణారావు పేర్కొన్నారు. చౌడీశ్వరీ దేవి దేవాంగులని రక్షించిన గాథని డెబై పద్యాలలో వివరించారు. ఈ తల్లికి కాత్యాయని, పార్వతి, శక్తి, భవాని మొదలగు పేర్లున్నాయి. భక్తి జ్ఞాన మార్గాల ద్వారా ఆతల్లి అనుగ్రహం పొందవచ్చు ఎలాంటి ఆపదల నుండి అయినా ఆతల్లి మనల్ని రక్షిస్తుంది అంటారు.[3]

శ్రీ త్రిపుర సుందర శతకము:

కంబం సమీపంలో రావిపాడు గ్రామానికి చెందిన వాడెల శేషగిరిరావు శ్రీత్రిపుర సుందరి శతకాన్ని రాసారు. శ్రీశైల తూర్పు ద్వారం అయిన త్రిపురాంతకంలో వెలసిన 'బాలాత్రిపురసుందరి' ప్రభావంతో ఆమెపై ఈ శతకాన్ని

1. వం, సు. కా. గ. సా. చ. పు: ౬౬ – ౬౭.
క, కా. కృ. మూ. ప్ర. ఖం. సాం. క. పు: 309 - 311.
ఆ. స. ఖం. సాం. (సం: 111) పు: 66, 67.
2. ఆ. స. ఖం సాం (సం: 111) పు: 67.
3. కో. గో. కృ. కా. ఖం. శ. సాం. ఎ. పు: 159.

రాసారు. దీనిని 'సురసుత వాగ్దేవీత్రిపుర సుందరిమోక్ష కరీమహేశ్వరీ' అనే మకుటంతో, నూట ఎనిమిది చంపక, ఉత్పల మాలా వృత్తాలలో రాసారు.

ఇందులో త్రిపురసుందరి మాతను విశ్వరూపిణి, శ్యామకరీ, శాంభవీ, ఇందుమండల, ఆదిశక్తి, ప్రకృతి మాత మొదలైన పేర్లతో స్తుతించారు. ఆది దంపతులు వధూవరులు అయినపుడు కన్నులపండుగా ఉంటుంది అంటారు. త్రిపురాంతకం లోని త్రిపురసుందరి దేవాలయం, శిఖరం, తటాకం, చీకటి మిద్దె మొదలైన వానిని వర్ణించి శతకప్రక్రియలో స్థల మాహాత్మ్య వర్ణనలను ప్రవేశ పెట్టారు.

నీవు రజతాద్రికి, వెండికొండలకు మారుగా త్రిపురాంతకంలో వెలసావు తల్లి. హరిహర భేదంలేని త్రిమూర్తి రూపం, సర్వగుణాలు ఈశ్వరునిలోలయించగా నీవు ప్రకృతి మాతవు, ఆదిశక్తివి అని ప్రార్థించారు. భక్తి రస భరితమైన వీరి పద్యరచన విధానానికి ఉదాహరణం.

హరువుగ వెండికొండ మలయందు గలట్టి నిలింపవర్గము
ర్వరగల బండకొండ త్రిపురాంతకమందు గొల్వుచేరుచో
గొరవయికేమి, భక్తితతి కోయన గోట్లకు నుందు రంబికా
సురసుత వాగ్దేవీ త్రిపుర సుందరి మోక్షకరీమహేశ్వరీ! (పు: 14)

చౌడేశ్వరీ శతకము:

చీరాల ప్రాంతానికి చెందిన గొరాబత్తుని వేంకటేశ్వర రావు 'చౌడేశ్వరీ' అన్న మకుటంతో మత్తేభ, శార్దూల వృత్తాలలో ఈ 'చౌడేశ్వరీ' శతకాన్ని రాసారు. దీనిలో మొత్తం నూరు పద్యాలు ఉన్నాయి. దీనిలో 'చౌడేశ్వరీ' మాత గుణ గణాలు, లీలలు అతితక్కువగా వర్ణించారు. ఇందులో అధికభాగం సత్కవి ప్రశంస ఉంది అని గొల్లపూడి ప్రకాశరావు వివరించారు.

కైతం జెప్పిడి వాడు కాన బడినన్ గామించి భూపాలక

వ్రాతంబుల్ పెను కా న్కలిచ్చి మఱి వస్త్రంబుల్ సువర్ణాది భూ
షాతండంబుల జేతికిచ్చి పువులన్ శ్లాఘించి లోలాత్మలై
చేతో మోదము గూర్ప రేకపికి వాసింగాంచ చౌడేశ్వరీ! ①

పందిళ్ళమ్మ శతకము:

ఈ పందిళ్ళమ్మ శతక కర్త కట్టా అచ్చయ్య. వేటపాలెం సమీపంలో గల 'పందిల్ల పల్లి' గ్రామంలో వెలసిన 'పందిళ్ళమ్మ' ను ఇందులో కీర్తించారు. దీనిలో మొత్తం నూట ముప్పై పద్యాలు ఉన్నాయి. ఈ గ్రామంలోని భక్తులు టెంకాయలు, పొట్టేళ్ళబలి వంటివి సమర్పించి ఆరాధించుతారు. ఒంగోలు పరిసరప్రాంతాన్ని పాలించిన 'మందం పాటి చినరాజు ఈ తల్లిని సేవించి ఆలయం చుట్టు మామిడి తోపును నాటించారు.

ఇందులో అప్పుల బాధలని, పెండ్లిలు చెడ గొట్టే వారిని, రసికతలేని మూర్ఖులకు కృతులు అంకితం ఇచ్చేకవులను, స్వార్థ పరులని నిశితంగా విమర్శించారు.

శ్రీ పమిడిపాటి మహాలక్ష్మి శతకము:

ఇక్కడి అనంత వర అగ్రహా రానికి చెందిన గౌరావర్తుల రామకృష్ణ శాస్త్రి, సీతారామ శాస్త్రి సోదరకవులు ఈ శతకాన్ని రాసారు. వీరు పమిడి పాడు గ్రామాన్ని సందర్శించినపుడు అక్కడి శ్రీమహాలక్ష్మి తీరునాళ్లని చూసి, స్పందించి 117 పద్యాలని శార్దూల, మత్తేభ వృత్తాల్లో రాసారు. ఈ శతకానికి పైడిపాట్పుర మహా లక్ష్మి! త్రిలోకావనీ అనేది మకుటం.

శ్రీమహా లక్ష్మి మొదట పైడిపాడు గ్రామ సమీపంలోని నూజిళ్ళ పల్లి గ్రామంలో వెలసింది. కాని ఆమెకు ఆ ఊరిలో ఉండటం ఇష్టంలేక పైడిపాడుకి వచ్చిందనే ఐతిహ్యం ఉంది. ఈ తీరునాళ్ళ వారం రోజులు జరుగుతాయి. ఈ వారం రోజుల సంఘటనలని వర్ణించారు.

1. గొ, ప్ర. కా. ప్ర. జి. సం. ప్ర. (సం 0:4) పు: 46, 47.

వీరికిగల భక్తికి లోక పరిశీలనా శక్తికి ఉదాహరణగా క్రింది పద్యాన్ని గమనించవచ్చు.

ఘన శైలంబులబోలు నెద్దుల నలంకారంబుగా గట్టినూ
తన వస్త్రంబుల జుట్టె పగ్గముల హస్తంబందునంబట్టి
వాద్య నినదంబు జెలంగగాబ్రభలు నీయగ్రంబు
న వచ్చు వోళను గాంచ న్వలె పైడిపా..... (పు:8)

<u>ఆనందకంద సహస్రము:</u>

ఈ వేయి కంద పద్యాల కర్త పింజల సోమశేఖర రావు. ఈయన పండితకవి. ఈ ఆనందకంద సహస్రంలో ఇష్టదేవతలను, కుల దైవాలను, గురుదైవాలను ఉద్దేశించి రాసారు. ఇందులో గణపతి శతి, శివత్రిశతి, సూర్యశతి,చౌడాంబ ద్విశతి,గాయత్రీశతి, మనశ్శతి, గురుశతి అనే శతకాలు ఉన్నాయి. ఈ కవి తన జీవితంలో పడిన భంగపాటులు, వొరపాటులను దైవ లీలాస్తుతులతో దైవానికి ఈ ఆనందకంద సహస్రము లో మనవి చేసుకున్నారు. తను ఏది చెప్పినా విశ్వ శ్రేయస్సుకేనని నమ్మి పద్యాలు రాసారు.

వీరు గణపతిశతిలో అంబాసుతా, విద్యలకు దొరవీ బుద్ధిని ప్రసాదించేవాడివి నీవే 'విఘ్నేశ్వరా' అంటూ కవితా పుష్పాలతో అర్చించారు. కవిత్వం, రసం , కవి శక్తి వంటి విషయాలను ఈ శతకం ప్రారంభంలో సుమారు యాభై పద్యాల్లో వర్ణించారు.

దీనికి 'గణపతీ' అనేది మకుటం. ఇందులో వీరు భక్తితత్వాన్ని అంత:స్రావంగా ప్రవహింపజేసారు. ఉదాహరణకు.

కాలము మారినదని ఉం | డ్రాలనుగాకుండ ఇడ్డెనలు తెమ్మనెదీ ?
వోలగ నుతింపచందో | వైలక్షణ్యంబు లేల? స్వామీ గణపతీ! (పు: 16)

శివత్రిశతి లో మూడు వందల కందపద్యాలతో శివార్చన చేసారు. శివభక్తిలేని పుట్టుక తావి లేని పూవు వంటిది అంటారు.

హర అనెడి నీనామం హరియించు నాతప్పులన్ని అంటారు. (పు:20). నాచిట్టి వొట్టియెదలో /పూచిన పూదోట కన్నెపూలివి (పు:27) అని ఈ కంద పద్యాలన్ని నీకే అర్పిస్తున్నానంటారు.

కలము హలముగా కైతల
వొలమును పండించి రాసి వోసి కృతులు తె
ల్గుల తలపుల పేదటీకం
బిలపై దొలగించు పున్నెమీవయ్య శివా (పు:46)

ఈ విధంగా బీదరికాన్ని వోగొట్టే శక్తి నివ్వమని ఈశ్వరుని ప్రార్థించారు. పరపీడనం, పరకాంతా వ్యామోహం, ధనానికి ప్రాముఖ్యత పెరగటం, స్వార్థ పరుల ధనకాంక్షవంటి వాటిని చిత్రించారు.

లోకమ్మున మాన వాతా
లోకనమే శూ న్య మయ్యె లోకేశ్వర! యీ
లోక స్థితి యేమౌనా? వి
లోకింపగ దారి తెన్నులును లేవ శివా! (పు:58)

సూర్య శతకాన్ని సంస్కృతంలో మయూరుడు రాయగా నేను కందాలలో రాస్తున్నాను, తప్పులు ఉంటే క్షమించు రవీ అని 'సూర్యశతి' రాసారు. దీనికి 'రవీ' అనేది మకుటం. సూర్య భగవానుడు లోకాలకు చేస్తున్న మేలుని ఇందులో వర్ణించారు. ఉదాహరణకు

నీవగుదు జగము చుట్టము
నీవగుదువు జగముగన్న నీరజ బంధూ
నీవేలేకుండిన యపు
డీ ఎన్న నీడ ల్ల స్రుద్ది దో యెనె రవి (పు:75)

డీ విశ్వమిదెల్ల గ్రుడ్డిదే యౌను రవీ! (పు:75)

'చౌడాంబద్విశతి' లో పింజల నోమశేఖర రావు తమ కులదైవమైన చౌడాంబను రెండు వందల పద్యాలతో అర్చించారు. వేటపాలెంగ్రామంలో వెలసిన తల్లీ, దేవాంగ కులారాధిత, అంబాదుర్గా, భ్రమరాంబా అంటూ ఆమెలీలను, అవతారాలను ఇందులో వర్ణించారు. దీనికి 'చౌడాంబా' అనేది మకుటం.

నీపూజకు - పూవులకని
ఏపూదోటలకు వెదక నేగెదహృదయం
బేపూవుగనర్పించెద
నాపూజకనుగ్రహింపు నను 'చౌడాంబా' (పు: 105)

ఇది నోమశేఖర రావుకు తమ కుల దైవంపై ఉన్న అచంచల భక్తికి నిదర్శనం.

వేదమాత గాయత్రీని ప్రార్థిస్తూ పింజలవారు గాయత్రీ శతిని రాసారు. శివమంత్రం, గాయత్రీమంత్రాల పఠనంవల్ల తనకు కవితాశక్తి అబ్బిందంటారు. ఈ శతకానికి గాయత్రీ అనేది మకుటం మనిషికి వచ్చే కష్టాలు నష్టాలు, లాభాలు, మంచిచెడు మొదలైన వాని అన్నింటికి 'మనస్సు' ప్రధాన కారణమని మనస్సుని ప్రాధానీకరిస్తు పింజల వారు రాసిన శతకం మనశ్శతి. దీనికి మనసా అనేది మకుటం. ఇందులో తనని 'శివకవిగా' ఉంచమని మనస్సుకు నివేదించారు. మనస్సుపై ఈ విధంగా శతకం రాయటం తెలుగు శతక సాహిత్య చరిత్రలో అరుదనే చెప్పవచ్చు. ఉదాహరణకు

మంచి మనస్సు మల్లియగా
కొంచెపుజెడు మనస్సు ముండ్ల గోరింట యగున్
మంచి చెడులు మనుజులకువి
ధించెడు కర్మానుగతిని దిరుగ క మనసా పు:137

గురూ అనేది మకుటంగా పింజలవారు రాసింది 'గురుశతి' గురువుని ప్రధానీకరిస్తూ శతకం రాయటం కూడా చాలా అరుదు. ఉదాహరణ.

గురువాచకమున పూర్వా | క్షర మజ్ఞాన తిమిరాంధ సంకేతముగా
పరమగు రుకారమదిత | త్సరి హర రవి ప్రతీప్తి భాసమ్ము, గురూ !

(పు: 152) ①

<u>శ్రీవీరబ్రహ్మ సుప్రభాతమ్:</u>

ఈ శ్రీవీరబ్రహ్మ సుప్రభాతం కృతికర్త కన్నెగంటి రాజ మల్లాచారి. వీరిసివాసం మార్కాపురం . దీన్ని వీరు రాసే నాటికే సంస్కృతంలో వీరబ్రహ్మంపై కొమండూరి వీరరాఘవాచార్యులు, కొండవీటి వెంకటకవి రెండు సుప్రభాతాలు రాసారు.

తెలుగులో వీరబ్రహ్మంపై వచ్చిన సుప్రభాతాలలో మొదటిది ఈ సుప్రభాతమే. వీరు దీనిని వ్యావహారిక తెలుగుభాషలో రాయటం విప్లవమార్గం అని కందిమల్లాయ పల్లె పీఠాదిపతులు అన్నారు.

వీరబ్రహ్మంపై ఉన్న భక్తి రాజమల్లాచారిచే ఈ కావ్యాన్ని రాయించింది. ఇందులో సుప్రభాతం, స్తోత్రం ప్రపత్తి మంగళశాసనం మొదలైన అంశాలతో పాటు వీరబ్రహ్మేంద్ర గద్య కీర్తనలు, కాలజ్ఞానం ఉన్నాయి. ②

<u>శ్రీవీరబ్రహ్మేశ్వర శతకం:</u> ఈ శ్రీవీరబ్రహ్మేశ్వర కృతికర్త ముత్తులూరి వీర నారాయణాచార్యులు 'వీరబ్రహ్మసర్వేశ్వరా' అనే మకుటంతో మత్తేభ, శార్దూల వృత్తాలలో ఈ శతకాన్ని రాసారు. ఇందులోని పద్యశైలిలలితంగా, లోక సంబంధ నీతులతో కూడి ఉందని కవి సోదరులు అన్నారు. ఉదాహరణకు

||మ|| పరయోగీశ్వర గీయమాన చరణాబ్జా తాయసుజ్ఞానం
దర రూపాయ! పరాత్పరాయ! శ్రుతి పర్యం తైక వేద్యాయ! యా
దర ణీ యాశ్రిత వత్సలాయ విమల ధ్యానైక గమ్యాయ! దు

---

1. పి. సా. శే. కా. ఆనంద కంద సహప్రము. చి. 1991.
2. కే, కా. మ. శ్రీ వీర బ్రహ్మ సుప్రభాతము. మా. 1992.

ర్భర షడ్భర తమోహరాయ! జయ వీరబ్రహ్మ సర్వేశ్వరా! (1)

శ్రీసత్యసాయి బాబా శతకము:

శ్రీ సత్యసాయిబాబా శతకం కృతికర్త అద్దంకి ప్రాంతానికి చెందిన సూరపరాజు లక్ష్మీ నరసింహ రావు. దీనిలో భగంవంతుని ఉవాచాలు, స్తోత్రాలు, నీతులు ఉన్నాయి. దీనికి 'సత్యసాయి బాబ ! శరణు! శరణు!' అనేది మకుటంతో, ఆటవెలది ఛందంలో రాసారు. సంఖ్యా, మకుట నియమాలను పాటించారు. సత్యసాయిని శ్రీకృష్ణుని అవతార రూపుడవు అంటూ వర్ణించారు.

వెన్నదొంగ వీవ - పిమల వటుడ వీవ
రాముడీవ పరశు - రాముడీవ
యవతరింతుపిట్లుహరియి పధర్మంబు (పు: 13)

ఇందులో ఆయన దీన జనులకు చేస్తున్న సేవని వర్ణించారు. (2)

శ్రీకాంతిసాయి శతకము:

ఈ శ్రీకాంతిసాయి శతక కృతిని యెసిశెట్టి సాంబశివరావు కేవలం పదిరోజుల్లో రాసారు. వీరు మార్కాపురంలో నివసిస్తున్నారు. దీనిలో శతకలక్షణాలు అన్నిటిని పాటించారు. తేటగీతి ఛందంలో'గాంధిమార్గానుయాయి శ్రీక్రాంతిసాయి' అన్న మకుటంతో దీనిని రాసారు.

ఇందులో పుట్టపర్తి సాయిబాబ లీలలు, వారి ప్రశాంత నిలయం, విద్యా, ఆరోగ్యసేవాసంస్థలు, సర్వమత సమతాదృష్టి ప్రాకృశ్చిమ భక్త జనుల భక్తి విశ్వాసాలను సులభసుందరశైలిలో సాంబశివరావు రాసారు.

వీరు తెలుగు సాహిత్యంపై గాంధీ ప్రభావాన్ని గురించి పరిశోధన చేసారు. గాంధీ మార్గం పై ఉన్న నమ్మకం, బాబా పైగల భక్తిని మేళవించి ఈ శతకాన్ని రూపొందించారు వీరి మకుటం కూడా ఈ ఉద్దేశాన్ని తెలియ జేసేదే వీరు నీవే మధర్ ధెరిసా, క్రీస్తు, మహ్మదు, బుద్ధుడు, బ్రహ్మ, విష్ణువు అని బాబాపై తన

1. కే, శం.శా. క, కా.కృ. మూ. ప్ర.ము. కా.కే.చ. పే: 180
2. సూరప రాజు, లక్ష్మీ నరసింహారావు. శ్రీ సత్యసాయిబాబా శతకము. అద్దంకి, 1992.

భక్తిని ప్రకటించారు. ఇందులో భక్తితో పాటు సమకాలీన సమస్యలు అన్నింటిని స్తుతించారు. వీరి పద్యరచనా విధానానికి ఉదాహరణం

మతములన్నియు నొకటను మర్మ మెరిగి
మానవుల మధ్య ప్రేమ సుమాలు విరియ
శాంతి స్థూపమ్మె సాక్షిప్ర శాంతి సిలయ. (పు: 5) (1)

షిర్డిసాయి శతకము:

కందుకూరు గ్రామానికి చెందిన మంచిరాజు మాధవరావు ఈ షిర్డిసాయి శతక కృతికర్త. ఇందులో నూట యాభై తొమ్మిది ఆటవెలది పద్యాలు ఉన్నాయి. షిర్డిసాయి చరిత్ర చదివిన తరువాత వీరు ఈ శతకాన్ని పదిరోజుల్లో రాసారు. దీనిని సాయి స్తోత్రం,సూక్తులు,లీలలు,మంగళ హారతి, కవిప్రభోధాలు అనే ఐదు భాగాలుగా విభజించి రాసారు. సర్వమతాల సారం షిర్డినాథునిలో లభించాయని వర్ణించారు.

ఏసునీవె 'అల్ల' ఈశ్వరుండవు నీవె
సర్వమతము లొసగు సార మీవె
సమత మమతల కిల సాక్షి సత్వగుణుడ (పు:6) అంటూ వర్ణించారు. సర్వశాంతికి, సర్వకష్టాలు పోవడానికి, ఆత్మ పరమాత్మ మొదలైనవి అన్ని సాయి నామంలో ఉన్నాయి అంటారు. (2)

యేసునాయక శతకము:

ఈ యేసునాయక శతక కృతికర్త కంబం సమీపంలోని బొరంగబాదు గ్రామానికి చెందిన కూకటపల్లి ఇస్రాయేలు.దీనిని ఉత్పల,చంపక మాలా వృత్తాలలో, పతిత పావన నాయక యేసునాయకా అనే మకుటంతో రాసారు. ఇది అముద్రితం అని కవి సోదరుల గ్రంథం బట్టి తెలుస్తుంది.

---

1. యెన్ని శెట్టి, సాంబశివరావు. శ్రీ కాంతి సాయి శతకము. మా. 1993
2. మంచిరాజు, మాధవరావు. షిర్డి సాయి శతకము. కం. 1993.

భారతదేశానికి పాశ్చాత్యుల రాకతో అందులోనూ ఆంగ్లేయుల వలన క్రీస్తుభావజాలం ప్రవేశించింది. దేశంలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన దళితులు, హిందూమతంలోని కులతత్వాన్ని, అస్పృశ్యతా భావానికి తట్టుకోలేక క్రైస్తవ ం వైపు ఆకర్షితులు అయ్యారు. నేటి క్రైస్తవుల్లో అధికులు దళితులే. వీరిలో ఈ కృతికర్త ఇస్రాయేలు ఒకరు.

వీరు యేసుక్రీస్తుని మకుటంగా చేసి రాయటానికి ఇంటిలో తల్లిదండ్రులు అనుసరిస్తున్న మతం, ఈకవి స్వయంగా భక్తులు కావటం, క్రీస్తు బోధనల సంకలనం అయిన బైబిలు ప్రభావం వీరిపై బలంగా ఉండటమే. వీరి పద్యరచన విధానానికి ఉదాహరణం.

||ఉ|| లోకుల నుద్ధరింప పరలోక ప్రభుండవు కృపాంతంగుడే
కైకప్రియాత్మజుం బసిచెగా భువి పాతని బంధనస్థ పూ
ర్వీకుల లేఖనం బునెర వేరంగ కన్యకు జన్మ మెత్తిన స
త్వాకుడ వైతివో పతిత పావన నాయక యేసు నాయకా! (1)

<u>నీతి శతకము:</u>

వేదమే ధర్మానికి మూల c . సదాచారమే నీతి అంటారు కె .గోపాల కృష్ణా రావు.(2) నీతి శతకాలు పూర్వగ్రంధాలను, లోకానుభవం ఆధారంగా చేసికొని ఇహలోక జీవితాన్ని పురస్కరించుకొని రాసినవి అని .నాగయ్య అంటారు. వీనిలో రాజనీతి, గృహనీతి, ప్రవృత్తి నీతి ముఖ్యమైనవి. వీటిలో లోకనీతి అతి ముఖ్యమైంది.(3) [illegible] లోక నీతి లో లోక వృత్తం, సంఘపిమర్ష, సమకాలీన జీవితం చోటు చేసుకుంటాయి కాబట్టి ఈ ప్రాంతంలో వెలసిన నీతి శతకాలు చాలా వరకు ఈ విభాగానికి చెందినవి అని చెప్పవచ్చు. ఎలకూచి బాల సరస్వతి నుండే ఈ ప్రాంతంలో నీతి శతక రచన ప్రారంభమైంది.

---

1. క, శం. శా; క.రా. క్రీ. మూ. (ప్ర.ము. రా. క.చ. పు: 73,74.
2. కే, గో. కృ. రా. ఆం. శే. సా. చ. పు: 354
3. జి, నా. తె. సా. స. పు: 568.

నృకేశరి శతకం :

పోతరాజు రామకవి ఈ నృకేసరి కృతికర్త. వీరిది పండిత వంశం. ఈ కవి గారితో వీరి వంశం వెలుగులోకి వచ్చింది. దీనికి 'నృకేసరి' అనేది మకుటం . వీరు దీనిని చంపక, ఉత్పల మాలా వృత్తాలలో రాసారు.

ఇది శ్రీ తో ప్రారంభమై ఆశ్రితైక రక్షా కలితాంత రంగుడు అన్న ఆశీస్సు పూరక పద్యంతో ముగిసింది. ఈ శతకం చివరి పద్యంలో "రామకవీంద్రుడ నీతి పద్యముల్ నీకొసగి విన్న పించితి" అని చెప్పిన దానిని బట్టి ఇందులోని ప్రధానాంశం నీతి అని చెప్పవచ్చు. ఈ రామకవి కుమారుడు లక్ష్మీనరసింహకవి తను రాసిన డెబ్భైపద్యాలను దీనికి చివర చేర్చారు. కాబట్టే ఈ శతకంలో మొత్తం నూట డెబ్భైపద్యాలు ఉన్నాయి.

నరసింహకవి రాసిన భాగంలో సంఖ్యా, మకుటం, ముక్తక నియమాలను పాటించలేదు. రామకవి తన గ్రామం "ఏర్పూరి'లో వేంచేసి ఉన్న నృసింహస్వామినే 'నృకేసరి' అని సంబోధించారు. వీరి కుమారుడు కేసరి, నృహరి , నృసింహా అని సంబోధించారు. నిత్య జీవితంలోని సంఘటనలకు ఎన్నో ఉపమానాలు జోడించి ఎన్నో నీతి వాక్యాలు చెప్పారు. ఇది సుమతీ, సుభాషితాల కోవలో వెలసింది. పండిత, పామర జనాలకు ఆనందం కలిగించేశైలి వీరిది.

ఉదాహరణకు

చూడడు పాకముల్ మచులుక్కు ద్భుధితుం డుధన ప్రలోభితా
జూడడు దేశికున్సఖుని జుట్టము విద్దె గడించు వాడుతా
జూడడు నిద్రయు న్సుఖము సూన శరార్తి దపించు వాడుతా
జూడడు లజ్జయున్ భయము జొప్పడుకీడును శ్రీనృకేసరీ! (ప:14)

లక్ష్మీ నరసింహకవి రాసిన భాగం వృత్తాలతో, దేశి ఛందస్సులలో రాసారు. ఈ భాగం స్వేచ్ఛాభావజాలంతో నిండి ఉంది. ఇందులో వీరు చాతుర్వర్ణ ప్రాధాన్యతని చాటారు.

ధనం , బాంధవ్యం, ఈడు, పని, విద్య గృహంలో గురువుల వలన క్రమంగా లభిస్తాయి. ఇవి ఒక దానికి ఒకటిమించుతాయి. వీటన్నిటికి విద్యార్జనం ముఖ్యం అంటారు. విద్య తల్లిలా పోషిస్తుంది, తండ్రిలా హితం చేస్తుంది. విద్య కోరిన వన్ని ఇచ్చేవేల్పుటావు. విద్యలేనివాడు వింత పశువు. విద్య గుప్తధనం, విద్యదేవియై రక్షిస్తుంది, కవచం వలె కాపాడుతుంది. అంటూ విద్యా ఘనతని (ప: 49 - 51) చిత్రించారు అదే సమయంలో ఎంత విద్యావంతుడైనా, గుణవంతుడు కానట్లయితే గొప్ప మణి ఉన్న పాముని విషదంష్ట్రలు ఉన్న కారణం వలనా విసర్జించవలెను గదా అని గుణహీనుడిని పాముతో పోల్చిన విధం (ప:52) అబ్బురం.

పోతరాజు రామకవి 'నిరోష్ఠ్య నరసింహ' శతకాన్ని రాసి పండిత కవి అని నిరూపించుకున్నారు. (1)

ముకుంద శతకము:

ఎరగుడిపాటి వెంకటాచలం ఈ శతక కర్త. సంబోధ పూర్వకం అయిన 'ముకుందా' అనేది మకుటం. నూట తొమ్మిది కంద పద్యాల్లో ఎన్నో నీతులను వీరు బోధించారు. గురుబోధకున్న ప్రాధాన్యతని తెలిపే పద్యం సుమతీ కారుడిని తలపింపచేస్తుంది అంటూ గొల్లపూడి ప్రకాశరావు ఒక పద్యాన్ని ఉదాహరించారు. అది

గురుబోధలేక కాంచడు
పర మార్థము నరుడు బుద్ధి పాటవమున్నన్
శర మెంత వాడి యైనను
గురిద్రుంచు నె వెల్లు నూత గొనక ముకుందా! (2)

---

1. పోతరాజు రామకవి. పోతరాజు లక్ష్మీ నరసింహకవి. నైకేశ్వరీ శతకము సుం. 1960.
2. గొ. ప్ర. కా. ప్ర. జీ. సా. ప్ర. (సం:1) పు:58,59.

బాలశ్రీ శతకం:

ఈ బాలశ్రీ కృతికర్త పరవస్తు వెంకయ్యసూరి. దీనిని 'పరమ సుగుణశీల తెలుగుబాల' అన్న మకుటంతో గీత పద్యాలలో నీతిని బోధిస్తూ రాసారు. ఇందులో దేశభక్తి పూరితమైన పద్యాలు ఉన్నాయి. భారత జాతిలో భాగమైన తెలుగు వారిని గూర్చి సంబోధిస్తూవారు రాసిన పద్యాన్ని కవినోదరులు ఉదాహరించారు

అది

"భరతమాత పుష్ప వనములో నాటిన
తెలుగు జాతి పూల మొలకవు నీవు
పూవు పరిమళంబు వోనీక వెదజల్లు
పరమ సుగుణ శీల భరత బాల" ఇది ముద్రిత శతకం. ఇది ఈ పరిశోధకునికి లభించలేదు. (1)

సుభాషిత రత్నాకరము:

ఈ కృతికర్త పింజల సుబ్రహ్మణ్యం. ఇందులో తొమ్మిది వందల తొంభై ఆరు గీత పద్యాలు ఉన్నాయి. వీరికి ఉన్న లోకానుభవంతో ప్రతి పద్యాన్ని దృష్టాంత సహితంగా మలచారు. ఎన్ని విద్యలు నేర్చిన సత్ప్రవర్తన అవసరం. మంచి ప్రవర్తన కలగాలి అంటే నీతిబోధ అత్యంత అవశ్యకం అనే ఈ రత్నాకరాన్ని రాసారు. వీరి పద్య రచనా విన్యాసానికి ఉదాహరణం

జగతిలో దుర్జనులును సజ్జనులు గూడ
నేక గర్భము నం జనయించు చుంద్రు
అరయగా నాడు క్షీరసాగర మునందు
గాలకూటా మృతంబులు గలుగ నొక్కొ (2)

సూక్తిసాగరం:

---

1. కే. శం.సా. కే. రా.కృ. మూ. ప్ర. జీ. రా . కే. చ. పు: 141,142.
2. గొ. ప్ర.రా. ప్రజా.సా.ప్ర.(సంపు:4) పు: 81, 82.

ఆటవెలది ఛందస్సులో మూడువేలతో కడెం వేంకట సుబ్బారావు సూక్తి సాగరం కృతిని రాసారు. వేమన శతకం వలె ఈ శతకం మకుటం ఆత్మ సంభోధనతో "సుజన వర్య! కడెము సుబ్బయార్య' అలరారుతుంది. ఉదాహరణకు

సకల జీవులందు సమదృష్టిగలవాడు
ఇంద్రియ తత్వమెఱుగువాడు
తప్పు దెలియు వాడు. దైవసమానుండు
సుజన వర్య! సడెము సుబ్బయార్య (పు: 30) (1)

నీతి శతకము:

అద్దంకి ప్రాంత వాసి అయిన భూతపాటి కిరణశ్రీ ఈ కృతికర్త. దీనిలో వీరు మకుటాన్ని పాటించలేదు. ఇది అముద్రితం అనీ, దీన్ని కందాలలో రాసారు అనీ కవినోదరులు చెప్పారు. ఉదాహరణకు

మిన్నిరిగి మీద పడినను
మన్ననతొ సహించగలరు మానవులరయన్
పన్నుగ ప్రియాను బంధము
భిన్నించిన బ్రతుక లేరు పృధిలో కిరణా (2)

గురుని మాట శతకం:

ఈ 'గురుని మాట' కృతికర్త షేక్ అలీ. వీరు పుట్టింది గుంటూరు జిల్లాలో అయినప్పటికీ వీరికి సాహిత్యంలో అస్తిత్వాన్ని ఇచ్చింది ప్రకాశం జిల్లాలోని కంబం ప్రాంతం . వృత్తి రీత్యా వీరు ఈ ప్రాంతంలో చాలా కాలం నివసించారు. ఇది వీరి ముద్రిత శతకం . 'గురుని మాట యశము గూర్చుబాట' అనే మకుటంతో, నూట ఎనిమిది ఆటవెలది పద్యాలలో దీనిని రాసారు. సరళ సుందరంగా ఇందులో వీరు పద్యరచన చేసారు. ఉదాహరణకు

1. అదే. పు: 30.
2. క,శం. శా.క, కా. క్ర మూ. (పు.ఇ. కా. క.చ. పు: 176,177.

పండితుండు త్రాగె పామరుడును త్రాగె
బాలకుండుత్రాగె బంటు త్రాగె
త్రాగుడిపుడు రాజభోగంబుగా మారె
గురునిమాట యశము గూర్చు బాట.

ఇంకావీరు గురుదక్షిణ, ఇస్లాము సూక్తి, గాంధీమాట అనే శతకాలను రాసారు.[1]

మేలిబాట:

మేలిబాట శతకాన్ని ఆలపాటి వారు రాసారు. వీరిది చీరాల ప్రాంతం. ఇందులో వంద ఆట వెలది పద్యాలు ఉన్నాయి. దీనికి ఆలపాటి మాట మేలిబాట అనేది మకుటం. ఇందలి ప్రతి పద్యం నీతినీ, హితాన్నీ బోధిస్తున్నాయి. దీనికి ముందు మాట రాస్తూ వీరి ఆటవెలదిలో అభ్యుదయం ఉందన్నారు. ఆధునికాలంలో మనిషి భోగ లాలసుడై మానవత్వాన్ని మరచిపోవడాన్ని వ్యంగ్యంగా చిత్రించారు. గాంధీ పేరు చెప్పి ప్రజల్ని మోసం చేసే నాయకుల్ని విమర్శించారు.

గాంధి లేడు, లేదుగాంధిజి మిచ్చట
గాంధి టోపి గలదు గాంధి పేర
గాంధి బ్రతికియున్న గాబరా పడివోడ
ఆలపాటి ..... పు: 3

మనిషిని నమ్మక పోవటాన్ని, బాధ్యతల్ని విస్మరించటాన్ని, సమాజంలో పెరుగుతున్న స్వార్థాన్ని ఇందులో ఖండించారు.[2]

సుబ్బరాయ శతకము:

ఇంకొల్లు నివాసి అయిన మురకొండ నాగేశ్వరరావు ఈ సుబ్బరాయ శతకకర్త. ఫలసాయం లేని వ్యవసాయం వృత్తి, ఫలవంతమైన సాహితీ సేద్యంప్రవృత్తి అని తన గూర్చి చెప్పుకున్నారు. దీనికి 'సుబ్బరాయ' అనేది

1. అదే. పు: 217, 219.
2. ఆలపాటి. మేలిబాట. చీ. 1973.

మకుటం. వీరు ముక్తకలక్షణాలు గల నూట ఒకటి ఆటవెలది పద్యాలలో దీసిని రాసారు.

ఈ కవి తన కుమారుడు సుబ్బరాయుని ఉద్దేశించి నీతివాక్యాలను, గార్హస్థ్య జీవిత సత్యాలను, లోకంలోని మంచి చెడులను వివరిస్తూ రాసారు. దీసిని చదివిన వారు జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని బోధించారు. పెడమార్గం పడుతున్న యువతను హెచ్చరించారు. (పు: 1,2)

జనాభా సమస్య, లంచ గొండితనం, కృతకంగా మారిన కోర్టుల్లోని న్యాయం, వొగత్రాగటం వంటి వానిని ఖండించారు. పిల్లలు పెద్దలని ఆదర్శంగా తీసుకోవాలి, పెద్దలు పిల్లలకి మార్గదర్శకులుగా ఉండాలని ఉపదేశించారు. (పు:7) శీలసంపద పెంపొందించుకో అంటారు. (పు:12,13) ఇందులో వీరు స్త్రీ, పురుష సమానత్వాన్ని బోదించారు.[1]

<u>శ్రీ సుగుణా శతకము:</u>

ఈ శ్రీ సుగుణా శతకకర్త, తర్లుబాడు ప్రాంతంలోని 'ముష్ట గంగవరం' గ్రామవాసి అయిన దేవినేని పెద్ద కోటయ్య చౌదిరి. దీనిని శ్రీతో ప్రారంభించి ఫలశ్రుతితో ముగించారు. దీనికి 'సుగుణా' అనేది మకుటం. ఇందులో నూట నాలుగు కంద పద్యాలున్నాయి . సమకాలీన . సమస్యల్ని వ్యావహారిక శైలిలో చెప్పారు. నైతిక విలువలు స్నేహం మొదలైన అంశాలను వర్ణించారు.

పల్లెలను పాఠశాలల
మెల్లగ బ్రోచెడి గురు జను మేలుగు భువిలో
చల్లని ఛాయల వృక్షము
వెల్లెడి జనులకును నీడ విధిగురు సుగుణా (పు:19)

---

1. ముదకొండ, నాగేశ్వర రావు. సుబ్బరాయ శతకము. చీ: 1992.

వైద్యవ్యవస్థలోని కుళ్ళుని, తపాల శాఖ వారి అజాగ్రత్తలని పట్టణ వాసంలోని కృత్రిమత్వాన్ని అధిక్షేపించారు (పు:21,24)①

<u>శాంతిదూత శతకము:</u>

కర్ణ వీరనాగేశ్వర రావుగారి పెద్దకూతురు బండ్ల ఆదిశేషభూషణాంబ ఆటవెలది పద్యాలలో "శాంతి దూత నీకు స్వాగతంబు" అన్న మకుటంతో శాంతిదూత శతకాన్ని రాసారు. దీని మకుటం గాంధీని సంబోధిస్తుంది. మోసాలు నేర్చిన వినాయకులని సిందిస్తూ, నీతిని ఉపదేశిస్తూ దీన్ని రాసారు. వీరి పద్యరచన విన్యాసానికి ఉదాహరణం

"గాంధిటోపి ఘనత కాంగ్రెసు వాదులే
బూది పాలు చేసి వొరలినారు
తప్పులెక్కువైన ముప్పులు తప్పవు
శాంతి దూత నీకు స్వాగతంబు "

<u>మేలిపసిడి శతకము:</u>

అర్దవీడులో జన్మించి గుంటూరులో నివసిస్తున్న మిట్టపల్లి రామనాథము ఈ మేలి పసిడి శతక కర్త.దీనిని 'పసిడి మూట మిట్టపల్లిమాట' అనే మకుటంతో, ఆటవెలది ఛందస్సులో రాసారు. సమాజంలో ధర్మ మార్గం పెంపొందాలి అని ఇందులో కోరుకున్నారు. ఇది అనుభవంతో కూడిన వీరి పరిశీలనా దృష్టికి, సరళమైన వీరిశైలికి ఉదాహరణం

ప్రాతక్రొత్త యనుచు పరిహసింపగబోకు
క్రొత్తపైన మోజు కూడనీకు
ప్రాతక్రొత్తలు కలువంగ మేలు కలుగు
పసిడి మూట మిట్టపల్లి మాట

---

1. దేవిదేవి, పెద్దకోటయ్యచౌదరి. శ్రీసుగుణాశతకము. సం:1984

శ్రీ వేంకటేశ్వర శతకము.

ఈ శ్రీవేంకటేశ్వర శతక కర్త వడ్డెంగుంట అంకయ్య. ఇది శ్రీతో ప్రారంభమై, ఫలశ్రుతితో ముగిసింది. 'విశ్వ విఖ్యాత తిరుమల వేంకటేశ' అన్నా మకుటం, తేటగీతి ఛందం, ముక్తక లక్షణాలు, సంఖ్యానియమాన్ని పాటించారు.

దీనిని సంఘ విమర్శక శతకం అని గొల్లపూడి ప్రకాశరావు పేర్కొన్నారు. సంఘనీతిని బోధించిన ఆధిక్షేప శతకం ఇది. బహుముఖమైన అవినీతిని ఇందులో అధిక్షేపించారు.

నిజం చెప్పిన నమ్మనివారు ఎక్కువైనారు, చెప్పేదానికి చేసేదానికి పొంతనలేని విషయాన్ని, మోసకారి రాజకీయ నాయకులు, మతం ముసుగులో జరుగుతున్న మోసాలని డబ్బున్న వాడికే జరిగే న్యాయన్ని, ఆధిక్షేపించారు. ప్రతి పద్యంలో ఏదో ఒక విమర్శ, నీతి ఉన్నాయి. ప్రతి పద్యంలోని మూడవ పాదం వీరి భావుకతకి లోకానుభవానికి, పరిశీలనాశక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. ఉదాహరణకు తిట్టులకు నేటి పెద్దలు దిట్టయ్య, (పు:2) చెప్పగలరుగాని యరుదురు చేయువారు (పు:4) కష్టజీవికి నేడు రోజులుకావు కావు (పు:7), పొట్టనింపు కొనుబరుల పొట్టకొట్టె (పు:7) కాలు జారిన తర్వాత గలదెముక్తి మొదలైనవి(పు:25) ఎన్నో ఈ శతకంలో ఉన్నాయి. వీరి పద్య రచనా విధానానికి

మాట తియ్యగ నుండిన మనసు విషము
మనసు మంచిదిగానున్న మతము విషము
మతము మంచిది యైనచో నతడు విషము (పు:4)

అంటూ మనిషిలోని కలుషాన్ని చిత్రించారు. పురుషుని పక్షపాత దృష్టిని ఖండిస్తూ

పరుల కాంతలగని పరవశుద్రొక్కు
పరులు తనదు కాంతను జూడ పండ్లు కొత్తకు

జగత్తనియెఱుగడు (పు:25) అంటూ వర్ణించారు. ఏ సమస్యను అయినా సరళంగా స్పష్టంగా చెప్పగలనేర్పు ఈ కవికి పుష్కళం అనిచెప్పటానికి ఈ శతకం నిదర్శనం.[1]

శ్రీ గోపాల చూడామణి శతకము:

ఈ శ్రీగోపాల చూడామణి శతక కృతి కర్త దిట్టకవి శ్రీనివాసాచార్య. వీరు పుట్టింది నంద్యాల వారి వంశంలో కాని దిట్టకవి నరసింహాచార్యులు, సుబ్బమాంబలు దత్తు తీసుకున్నారు. వీరు మేడపి, త్రిపురాంతక ప్రాంతంలో నివసిస్తున్నారు.

వీరు దీనిని శార్దూల మత్తేభ వృత్తాలలో నూట ఎనిమిది పద్యాలలో, గోపాల చూడామణి అనే మకుటంతో రాసారు. ముక్తక లక్షణాన్ని పాటించారు.

నేడు సమాజంలో ప్రతి రంగంలో చీడ పురుగుల వంటి పరాన్న జీవులు ప్రబలి నానాహింసలు పెడుతున్నారు. నీతిమంతులు లేరని కాదు. కానీ దుష్టమానవుల్ని శిక్షించమని 'గోపాల చూడమణీ' స్వామికి ఇందులో నివేదించారు.

దీనిలో వీరు తిట్టకుండ తిట్టినా తిట్టులు పడిన వారికి తిట్టినట్టు అనిపించక పైగా నవ్వు తెప్పించే అధిక్షేపాత్మకం అయినా రచనా విధానాన్ని పాటించారు.

ఈ శతకంలో పద్యరచన విధానం సులభంగా, అ న్వయకాఠిన్యం లేకుండా సాగింది దీనిలో అ న్యదేశీయ పదాలు పాఠకులకు అర్థం అయ్యేందుకే ఉపయోగించారు. అవిమన పదాలుగా మన గలుగుతున్నపుడు, నిత్యవ్యావహారంలో ఉన్నపుడు ఉపయోగించడంలో తప్పులేదు అంటారు. దీనిలోని ప్రతి పద్యం సామాజిక స్పృహని సింపుకుంది. ఉదాహరణకు ---

కుతుకమ్మెప్పగ పంచదార, కిరోసిన్ గోధుమలన్ బ్లాకులో
నతిగా నమ్మియు సర్కులేదనుచు నన్యాయముగా బల్కుచు

---

1. పడ్డంగుంట, అంకయ్య (శ్రీ వేంకటేశ్వర శతకము : 1969
• గొ, ప్ర. రా. (ప్ర. ము. సం. ప్ర (సంపు:3) పు:143

న్సతముం గల్లలనాడు డీలరు లమోసాలన్ని గుర్తించి యుం
గుతుకం గోయుచు సమరింపగదవే గోపాల చూడామణీ (పు:16) (1)

శ్రీనివాస శతకము:

గుడ్ల దొనగ్రామ వాసి అయిన గుడ్లదొన శ్రీనివాసరావు ఈ శ్రీనివాస శతకాన్ని రాసారు. ఇది శ్రీతో ప్రారంభమై మంగళాంతమైంది.

దీనిని 'శేషగిరినివాస శ్రీనివాస' అనే మకుటంతో, ఆటవెలది ఛందంలో రాసారు. ముక్తక నియమాన్ని పాటించారు. ఇందులో నూట ఒకటి పద్యాలు ఉన్నాయి. ఇందులో వీరి పరిశీలనా దృష్టి, అనుభవ సారం స్పష్టంగా కనిపిస్తుంది. మాతృ పితృభక్తిని, దైవభక్తిని పిల్లలకి, పెద్దలకి ఎన్నో ఉపదేశాలు చేసారు. (2)

ప్రకీర్ణ శతకము:

వస్తునియతిని ఒక క్రమంగా పాటించక విభిన్న అంశాలను ఒకచోట చేర్చి రాసిన శతకాలని ప్రకీర్ణ శతకాలని కే.గోపాలకృష్ణ రావు, జి,నాగయ్యలు చెప్పారు. (3) తనకు తోచిన అంశాలను వస్తువుగా గ్రహించి శతక పద్యాలను చెప్పిన వారిలో ఆద్యుడు వేమన అని గోపాలకృష్ణారావు గారు అభిప్రాయం వెల్లడించారు.

వేమన ప్రకాశం జిల్లాలోని వొదిలి మండలంలోగల 'మూగచింతపల్లి'లో జన్మించారన్నే అభిప్రాయానికి కవిరాధాకృష్ణమూర్తి తన ప్రతిపాదనలు జోడిస్తూ చెప్పారు. (4) కాని పై పెద్దల అభిప్రాయాలను పూర్వ పక్షం చేస్తూ యస్.సుభాని తన పరిశోధనలో పల్నాటి సీమలోని కార్యంపూడి సమీపానగల 'మూగచింత పల్లె వేమన జన్మస్థలంగా భావించారు.

లోక సంచారియైన వేమన తన చివరి రోజుల్లో మాత్రం ఈ జిల్లా కనిగిరి సమీపంలోని పామూరు కొండగుహల్లోని ఒక గుహలో ప్రవేశించి సిద్ధి వొందినట్టు ఆరుద్ర, యస్.సుభాని, వంటి వారు నిరూపించారు. కాబట్టి వేమన

---

1. దిట్టకవి, శ్రీనివాసాచార్య. శ్రీ గోపాల చూడామణి శతకము. మూ. 1987
2. గుడ్లదొన, శ్రీనివాసరావు. శ్రీశ్రీనివాస శతకము. మూ. 1969.
3. యస్, యం. సుభాని. వేమన జీవితం: సాహిత్యం సమగ్ర పరిశీలనము. పొ. 1998. పే. 98, 106
4. కె, జో, కృ. రా. ఆం. వ. సా. చ. పే: 564
5. వి, నా. వె. సా. స. (ప్రాం) పే: 576

ఇక్కడ జన్మించక పోయినా ఈ ప్రాంతంలో సంచరించినట్లుగా చెప్పవచ్చు. ఈ ప్రాంతంలోనూ ప్రకీర్ణ శతకాలను రాసి ఈ ప్రక్రియ వికాసానికి తోడ్పడిన రచయితలు ఉన్నారు.

ముక్తక దీపాలు:

`విశ్వధర్మమర్మ విశ్వకర్మ'అనే మకుటంతో ఆటవెలది ఛందస్సులో ఈ ముక్తక దీపాలు కృతిని కన్నెగంటి రాజ మల్లాచారి రాసారు. ఇందులో ఐదు వందల పదకొండు పద్యాలు ఉన్నాయి. దీనిలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అవతారం అయినా వీరభోగి వసంతరాయలును సంబోధించారు రాజమల్లాచారి. వీరిపై వీరబ్రహ్మం, వేమనల ప్రభావం బాగా ఉంది.

ఈ పంచశతిలో సమకాలీన సమస్యలు ఎన్నింటినో చిత్రించారు.

వీరి పద్యరచనా విన్యాసానికి ఉదాహరణం :

గురువు చేయిబట్టి యరుగును సినిమాకు
కల్లుత్రాగి తినుచు కలసి యుండు
ఇట్టి సుగుణ వార్థి ఇప్పటి విద్యార్థి (పు: 428)
చూచి చదువలేడు, చూచి వ్రాయలేడు
బదులు చెప్పలేడు ప్రశ్న వేయ (పు:431) అంటూ ఉపాధ్యాయ, విద్యార్థి సంబంధాలను, విద్యార్థుల దుస్థితిని, చిత్రించారు.[1]

భవ్య గుణ పవిత్ర భరతపుత్ర :

'పేరాల' వాసి అయిన ఫణిదపు ప్రభాకరశర్మ ఈ భవ్యగుణ పవిత్ర భరతపుత్ర కృతిని రాసారు. దీని మకుటాన్నే ప్రధాన శీర్షికగా పెట్టారు. దీనిని మూడు భాగాలు రాసారు. రెండు భాగాలు ముద్రితాలు. దీనిలో నూట తొంభై ఒకటి 'ఆటవెలది' పద్యాలు ఉన్నాయి.

---

1. కే, రా. మ. ముక్తక దీపాలు. న. 1984.

ఈ కవి పెరిగిన వాతావరణంలో తనకున్న లోకానుభవంతో, సమకాలీన సమాజంలోని అసమానతలను ప్రజల దృష్టికి తీసుకువోవటానికి ఈ కావ్యాన్ని రాసారు.

ఈ రెండు భాగాలలో నలభై ఆరు ఉప శీర్షికలు ఉన్నాయి. అవి దైవస్తుతి, చైనా దురాక్రమణ, అ మ్మ , భక్తుడు - భగవంతుడు, గోల్డుకంట్రోలు - బర్తు కంట్రోలు, దొంగ సాములు, స్వేచ్ఛా - శాంతి, మంత్రసాని, అణువు, స్త్రీ, పరిమిత సంతానం, గురువు, పాపి, సాయిషట్కం, బైబిలు మొదలగునవి. ఈ రెండు భాగాలు మంగళాది, మంగళాంతాలు.

ఇందులో గురువుకు పెద్దపీట వేశారు. త్రిమూర్తుల స్వరూపమే గురువు అంటారు. వీరికి గల సంఘ సంస్కరణాదృష్టికి ఉదాహరణం

విధవ యయిన నేమి? విజ్ఞానవతియైన?
వయ్యుగల్లదైన వరుస యయిన
పెండ్లి చేసి కొనగ బెంబేలు పడనేల (పు:76) అంటారు.

ఈ శతకాన్ని భారతీయులకు అంకితం చేయటం విశేషంగా చెప్పవచ్చు.[1]

పింత శతకము:

ఈ పింతశతకము కృతిని చందలూరు గ్రామవాసి అయిన యార్లగడ్డ వెంకటేశ్వర్లు పంతులు రాసారు. దీనికి 'పింత పింత కవిత వేంకటేశ' అనేది మకుటం. ఇందులో ఆటవెలది ఛందస్సులో నూట ఎనిమిది పద్యాలు ఉన్నాయి. ఈకవి సమకాలీన సమస్యల్ని స్పృశించి ఆలోచింప జేసారు. ఎన్నో దృష్టాంతాలు సామాజిక దృష్టితో అ న్వయించుకున్నారు. దీని ప్రారంభంలో పూర్వకవులలో ఒక్క వేమనను మాత్రమే తలచుకున్నారు. వీని బట్టి వీరిపై వేమన ప్రభావం బలంగా ఉంది. వీరు వేమన వలె ఎన్నో సత్యాలను సామాజిక సమస్యలని

---

1. శతకోదయము, ప్రభాకరశర్మ. భవ్యసుధా ప్రచురణలు భారత ప్రభుత్వ. 1990.

చిత్రించారు. వీరిదృష్టిలో మతానికి, కులానికి పెద్ద ప్రాధాన్యత లేదు. మానవుల్లో కులమత భేదాలు అవసరం లేదు 'సమతే' మతంగా ఉండాలంటారు. (పు:17)

ఇందులో వీరు స్త్రీని చిన్న చూపు చూసారు. వేశ్యలని భర్తలపై అధికారాన్ని చెలాయించే స్త్రీలని చాలా పద్యాల్లో గర్హించారు. కాసులివ్వకున్నా కాంతలే చిక్కునా (పు:19), గుణంతప్పి తిరిగే గుడిసేటి లంజతో తిరిగితే తాటి క్రింద తాగిన కల్లు అవుతుంది అన్నారు. (పు:8)

జారత్వానికి స్త్రీలు, పురుషులు సమానంగా బాధ్యులు అయినప్పటికీ వీరు మాత్రం స్త్రీలనే బాధ్యులుగా ఇందులో చిత్రించారు. 'జీవాల పుట్టలో జిహ్వకో రుచి గదా అని' పురుషుల జారత్వాన్ని సమర్థిస్తారు.

సంఘ సంస్కర్తలు వితంతు వివాహాన్ని పవిత్రంగా భావిస్తే వీరు దీనిని వక్రీకరిస్తూ 'మళ్ళి పెళ్ళి ఆడి మగనితో నుండెనే ఎంత పింత' అని రాసారు. (పు:83)

వీరి పద్యరచనా విధానానికి సరళమైన శైలికి ఉదాహరణం

మట్టిలోన పుట్టి మట్టిలో గలుయును
జన్మమెక్కడుంది చచ్చినాక
వెళ్ళినోడు ఏడి వెర్రిమాటల్ గాని (పు: 87) అంటూ పునర్జన్మని పశ్నించారు. (1)

హనుమచ్ఛతకము :

ఈ హనుమచ్ఛతకము కృతికర్త కాకాని పాపయ్య. వీరు అద్దంకి గ్రామానికి చెందిన వారు. దీనిని హనుమా అన్న మకుటంతో, ఆరువందల కంద పద్యాలలో రాసారు. తనకు డెభై సంవత్సరాలు దాటిన తరువాత దీనిని రాయటం విశేషంగా చెప్పవచ్చు.

---

1. యార్లగడ్డ, వెంకటేశ్వర్లు పంతులు. వింత శతకము. పుం. 1990.

అద్దంకి సమీపంలోని 'శింగరకొండ' లో వెలసిన హనుమంతుని పై గల భక్తిభావంతో దీనికి 'హనుమా' అనే మకుటం పెట్టారని చెప్పవచ్చు.
నలభై ఐదు పద్యాలలో లంచగొండుల దుశ్చర్యలను చిత్రించారు. ఇందులో వేశ్యా సమస్యని స్త్రీ శక్తిని వర్ణించారు. ఈ కావ్యంలోని ప్రతి పద్యం ఏదోఒక సమస్యని మన దృష్టికి తెచ్చి ఆలోచింప చేసేదే. 'హనుమా' అని సంబోధించినప్పటికి ఆద్యంతం ఎన్నో నీతులను బోధించారు.

సమకాలీన విద్యావ్యవస్థని అధిక్షేపించిన విధానానికీ, సరళమైన వీరిశైలికి ఉదాహరణం

గురు శిష్యుల పరమార్థము
తరతరము తరిగి విరుద్ధ తత్వము పెరుగన్
ఇరువురు వృత్తికి మాత్రమె
గురుతుగ విద్యకు నుగొట్టె గుడ్ బై హనుమా! [1] (పు:90)

<u>మధురవాణి శతకము:</u>

ఈ మధురవాణి కృతికర్త ఎన్.మార్కండేయులు చీరాల నివాసి. ఈ శతకాన్ని 'రాడికల్ హ్యుమనిజం' తాత్విక దృష్టితో రాసారు. వీరికి 'ప్రాచీన సాహిత్యం మీద మక్కువ ఎక్కువ, కాని మానసిక సంఘర్షణ మాత్రం ఆధునిక సమాజం మీద' అని సత్రం మల్లేశ్వరరావు అన్నారు. ఆట వెలదుల్లో ఛందోబద్ధమైన సంప్రదాయ కవిత్వం రాసారు. అయితే దీనిలో ఉండేవి నివేదనలు, ప్రబోధాలు, వేడు కోవటాలు, మేలుకొలుపులు ఉండవు. లక్షప్రశ్నలు, సవాలక్ష ఆలోచనలు, క్రొత్త ఊహలు ఉంటాయి. అవి మనల్ని ఆలోచింప చేస్తాయి. ఉక్కిరి బిక్కిరి చేస్తాయి అని నాగభైరవ కోటేశ్వరరావు (పు:8) అన్న మాటలు ఈ శతకం ప్రతి పద్యానికి వర్తిస్తుంది. [2]

---

1. కాకాని, పాపయ్య. హనుమచ్ఛతకము. ఇం. 1992.
2. ఎన్, మార్కండేయులు. మధురవాణీ శతకము. చీ. 1993.

అగ్గిపూలు:

ఈ అగ్గిపూలు కృతికర్త నల్లూరి వెంకట్రాయుడు. ఇంకొల్లు సమీపంలోని జరుబుల వారి పాలెం వీరి జన్మస్థలం. ఈ అగ్గిపూలతో పాటు వీరు పుణ్యభూమి (1994), వేదన - నివేదన (1995) అనే ప్రకీర్ణ శతకాలు రాసారు.

ఈ కవి కర్రపట్టిన చేత్తో కలం పట్టాడు. సేద్యం చేసిన వాటంతో పద్యం వ్రాసాడు. జీవితాన్ని శోధించి ఆత్మీయతను రంగరించిన బ్రతుకు కావ్యం. వీరికావ్యంలో దార్శనికత ఉంది, దర్పం లేదు. సందేశం ఉంది, సంక్లిష్టత లేదు. హేతువాద భావ వాహిని ఉంది అదిసిజాలకు సిలువుటద్దం అని నల్లూరి వారి సాహిత్య, సామాజిక సేపద్యాలను నాగభైరవ కోటేశ్వరరావు అంచానా వేసారు (పు: iii -iv) వారు చెప్పిన ప్రతి అంశం వీరి శతక కావ్యాలన్నింటిలో దర్శించవచ్చు.

ఇది శ్రీతో ప్రారంభమై 'ఆవల పారగొట్టు' అన్న నూట ఎనిమిదవ పద్యంతో ముగిసింది. దీనిని 'తెలుగువాడ-కీర్తివెలుగువాడ' అనే మకుటంతో ఆటవెలది ఛందస్సులో రాసారు. ఛందో బద్దంగా ఈ కావ్యాన్ని రాయటానికి తక్కువై పోతున్న వన్యప్రాణులను సంరక్షించుకుంటునట్లు పద్యకవితను బ్రతికించుకోవాలి అంటారు. సమాజంలోని అస్తవ్యస్థ పరిస్థితులే ఇందలి వస్తువు. స్త్రీల సమస్యలు (పు:6,18), కులం (పు:2) స్వార్థపరులు (పు:5) స్త్రీ పరుషుల సంబంధాలు (పు:10,11), విద్యావ్యవస్థ (పు;16,17), చైతన్న అవస్థలు మొదలైన అంశాలు ఇందులో ఉన్నాయి.

వీరి పుణ్యభూమి, వేదన - నివేదన కావ్యాలు ముక్తక కావ్యాలు. ఈ రెండిటిలో ముక్తక, సంఖ్యా నియమాలను పాటించారు. పుణ్యభూమి లో నూట ఎనిమిది పద్యాలు. వేదన-నివేదనలో నూట ఒకటి పద్యాలు ఉన్నాయి. రెండిటిలో మకుటనియమం పాటించలేదు. పుణ్యభూమి కావ్యాన్ని చంపక, ఉత్పల, మత్తేభ, శార్దూల వృత్తాలలో రాయగా, తేటగీతి ఛందస్సులో రెండో కావ్యాన్ని రాసారు.

'పుణ్యభూమి'లో ఆధునిక మానవుని ఆలోచనలు మానవుడు మానవత్వానికి తనకు తాను దూరం కావటాన్ని దారి తప్పిన యువత స్త్రీల పట్ల పెరుగుతున్న చులకన భావం, అధికార కాంక్ష, అహంభావం మొదలగు ఎన్నో సమస్యల కు స్పందిస్తూ, ఆవేదన పూరితంగా సాగిన ఆలోచనలు ఉన్నాయి. ఇంకా భౌతికజ్ఞానానికి, సామాన్యజీవనం మధ్య సమతుల్యం సాధించాలంటారు. పెత్తందార్ల అణచివేతను, పనిదొంగలను, మోసకారి తనాన్ని చిత్రించారు. (1)

సూక్తిసుధాలహరి:

కంబం నుండి అర్దవీడు వోయేమార్గం మధ్యంలో గల మొహద్దీన్ పురవాసి చేగిరెడ్డి చంద్రశేఖర్ ఈ సూక్తిసుధాలహరి కృతికర్త. ఈ లహరికి చేగిరెడ్డి మాట సిరుల మూట అనేది మకుటం. దీనిలో నూట అరవై ఒకటి ఆట వెలదులు ఉన్నాయి. వీరు స్వగ్రామంలో ఉన్నపుడు సంప్రదాయ భావాలు కలవారే. కాని వృత్తి రీత్యా ఇంకొల్లు గ్రామంలో స్థిరపడిన తరువాత హేతువాద సిద్ధాంత ప్రభావితులై ఆవెలుగులో సాహిత్యం సృష్టించారు. కావ్యాన్ని జ్ఞాన వృద్ధులు, హేతుబద్ధులు అయిన ఇంకొల్లుపుర పెద్దలకి అంకితం చేయటం శతక ప్రక్రియలో నూతన మార్గం.

జగతి సుగతి కొరకు, జన జాగృతి కొరకు
సంఘ ప్రగతి కొరకు, సమత కొరకు
హేతు భావముల రహితము గోరి యెడద
పిప్పి సూక్తి సుధల గుప్పినాడ ..... అని దీని వినతిలో స్పష్టంగా

ఈ కావ్యాన్ని ఎందుకు రాస్తున్నారో చెప్పినారు చేగిరెడ్డివారు.

సామాజిక పరిశీలనా దృష్టి, వినయ విధేయతలు గల కవి. కాబట్టే "పండితుడిని కాను, భాషాపటిమలేదు, కవిని కానేకాను, జనుల సామెతలను, జాతీయాలను ఏరి, ఈ శతకాన్ని కూర్చాను అని వినయంతో చెప్పుకున్నారు.

---

(1) నల్లూరి, వెంకట్రాయుడు. అగ్నిపూలు. ఇం. 1997

ఇందులో సూక్తి సుధలు, హితోక్తులు, రైతురాజు, అమ్మ, కత్తి-కలము, తల్లి-తండ్రి-గురువు, బడి-గుడి, నీవు-నేను-మనము,హలము-కలము-బలము, రైతురాజు మోదలైన ఉపశీర్షికలు ఉన్నాయి.

చిత్తశుద్ధి, శీలం, మంచిబుద్ధి, విద్యకలిగిన వాడే సర్వోత్తముడు. సర్వప్రాణుల యెడ సమదృష్టితో ఉండాలి. బీదల ఎడ ఆదరం చూపించాలి, అదే సమసమాజానికి మార్గం అవుతుంది. (పు:21)[1]

సూక్తి చంద్రిక:

సూక్తులు మనిషిలో కల్మషాన్ని కడిగి వేసే నీతిధారలు వేదవాఙ్మయం,ప్రాచీన కావ్యాలు, ఆయా భాషల్లో చెప్పిన సూక్తులకు తన అనుభవాన్ని లోక పరిశీలనా దృష్టిని జోడించి దిట్టకవి శ్రీనివాసచార్య చెప్పిన సూక్తులు ఈ 'సూక్తి చంద్రిక' కావ్యం. దీనిలో వంద పద్యాలు ఉన్నాయి. దీన్ని తేటగీతి,కందం, ఆటవెలది ఛందస్సులో రాసారు.

ఇందులో వీరి పద్యరచనా విన్యాసానికి ఉదాహరణం

సంస్కృతి యనగ జ్ఞానంబు, సహన గుణము
కరుణ కల్గిన హృదయంబు గరిమ కల్గు
హర్షమును గూర్చ శక్తియునట్టి సంస్కృ
తికిని మూలంబులై తోచు ప్రకటముగను (పు:4)[2]

సూక్తి శతకము:

ఈ సూక్తి శతకాన్ని మల్ల వరపు జాన్ కవి రాసారు. పేరుకి శతకం అయినప్పటికి దీనిలో రెండు వందల ఎనిమిది ఆటవెలది పద్యాలు ఉన్నాయి. దీనికి 'సజ్జనాను రక్తి జాను సూక్తి' అనేది మకుటమ్.

---

1. చొరిరెడ్డి, చంద్రశేఖరరెడ్డి. సూక్తి సుధాలహరి. ఖం. 1992.
2. దిట్టకవి, శ్రీనివాసాచార్య. సూక్తిచంద్రిక. మా. 1992.

దీన్ని శ్రీతో ప్రారంభించక పోవటం, దేవతాస్తోత్రం చేయకపోవటం ఈ కవి సంప్రదాయాన్ని వదిలి నూతన పోకడలు పోయారని చెప్పవచ్చు. వేమన ఆలోచనాధార, పండిత పామర జనానురంజకంగా ఆటవెలదుల్ని చెప్పటం, వానిలో మూఢ విశ్వాసాల్ని వ్యంగ్యంగా, సూటిగా దుయ్యబట్టటం తనని బాగా ఆకర్షించాయి అనీ, వేమన ఉద్యమాన్ని విస్మృత పరచడానికీ, ఆయన ఆడుగు జాడల్లో నడిచాను అని ఇందులో నివేదించారు. (పు: xvi)

సంజీవదేవ్, నాగభైరవ, వంటి వారు వీరిశైలిని, పద్యంలో వీరుపోయిన నూతన పోకడలని ప్రశంసించారు. ఈ శతకం శతక ప్రక్రియ వికాసానికి బాగా తోడుపడేది. ఇందులో ఎన్నో పద్యాలు మనస్సులో పదిల పరచుకో తగినవి ఉన్నాయి. తన లక్ష్యం వేమన వైపు పయనం. ఈ మార్గంలో ఈ కవి ఫలిత మనోరథుడే.

సమకాలీన సమాజంలో జరిగే అన్యాయాలు, అల్లకల్లోల పరిస్థితులు సామాన్యమానవుని జీవితాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. నైతిక జీవనం పతనమై దిక్కుతోచటంలేదు. వేగం...వేగం...ప్రతి విషయం వేగ వంతమై ఊపిరి తీసుకోటానికి కుదరటం లేదు. సహృదయులు అయిన ఈ కవిని దారి తెన్నులేని ఈ సమాజం కలచి వేసింది. ఈ నేపధ్యం నుండి పుట్టిన సుధలు ఈ శతక రూపం పొందాయి.

పేంటు జారి పోయె పిఱ్ఱల పై నుండి (ప: 158) ఇవన్ని వీరు వేమన్న మార్గంలో నడిచారని చెప్పటానికి నిదర్శనాలు. ①

---

1. మల్ల చరణ్, జాన్. సూక్తిశతకము. పి. 1998.

ప్రియశతకం:

ఈ శతక కర్త ఆరు మళ్ల సుందర రావు రాసారు. ఈయన స్వగ్రామం అద్దంకి సమీపంలోని బడ్డువాని పాలెం. వీరు ఆర్.ఎం.పి. డాక్టరుగా స్వగ్రామంలోనే వైద్యసేవ చేస్తున్నారు. ఈయన క్రీస్తు భక్తుడు. తాను ఏసు క్రీస్తు భక్తుణ్ణని చెప్పుకున్నారు.

దీనిలో నూట నాలుగు పద్యాలున్నాయి. 'ప్రియుడా' అనేది మకుటం. పదమూడు శీర్షికలుగా దీన్ని విభజించారు. దీని ఆది అంతాల్లో బైబులు ఆధారంగా క్రీస్తునాధుని గూర్చి రాసారు. సృష్టి, విగ్రహ రాధనా, బైబులు మహత్తర వేదం (పు: 5) నిజరక్షణ (పు:7), క్రీస్తు చెప్పిన మాటలు (పు:8) యేసుని ఆకారము (పు:10), క్రీస్తు మహిమ (పు:12) బైబిలుకు చెందినవి. (1)

వరాల మూట:

ఈ వరాల మూట కావ్యకర్త గౌతవరం గ్రామానికి చెందిన దమ్ము తానయ్య సమకాలీన సంఘంలో గల అసమానతలని సునిశితంగా ఇందులో విమర్శించారు. ప్రబోధం, ఆధిక్షేప ధోరణిలో సాగిందీ ఈ గేయ శతకం. ఆధునిక తెలుగు సాహిత్యంలో మాత్రా ఛందస్సులో గేయకవిత్వం అధికంగా వచ్చింది. కాని దీనిలో "దమ్మువారి మాట యదార్థమ్ము! అది వరాల మూట" అనే మకుటంతో మకుట సియమాన్ని పాటించి రాయటం అరుదు. ఈ విధంగా తానయ్య రాసి శతక ప్రక్రియ వికాసానికి తోడ్పడ్డారు.

వీరు తీసుకున్న ఛందస్సులో, భావజాలంలో ఆధునికతను, సామాజిక స్పృహను పాటించారు. ఈ శతకం సమకాలీన సమాజంలోని కుళ్ళును బట్ట బయలు చేస్తుంది. చెప్పదలుచుకున్న అభిప్రాయాలతో పాటు చెప్పే తీరు కూడా మంచి తూగులో ఉండటం వల్ల ఈ గేయాలకు మంచి బిగువు ఏర్పడింది అని సి.నారాయణ రెడ్డి దీన్ని గూర్చి చెప్పారు. దీనిలో నూరుగేయాలు ముక్తక లక్షణం కలిగి ఉన్నాయి. (2)

---

1. ఆరు మళ్ళ, సుందర రావు. ప్రియ శతకము. పం.
2. దమ్ము, తానయ్య. వరాలమూట. పై. కోలక (ముక్తకశతకాంశాలు)

జాగృతి శతకము:

మేలుకొనుడు ఆది యాంధ్రులు మేలు కొనుడు' అన్నా మకుటంతో దమ్ము తానయ్య గారే ఈ జాగృతి శతకాన్ని రాసారు. దీనిలో నూట పదకొండు తేట గీతి పద్యాలు ఉన్నాయి. ప్రతి పద్యంలో ఏదో ఒక అనుభవాన్ని, సత్యాన్ని ప్రకటిస్తూ తానయ్య ఈ శతకాన్ని రాసారు. ఎన్నో సమస్యల్ని ఇందులో చిత్రించనప్పటికి హరిజన సమస్య కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది.
అగ్రవర్ణాల వారి లొసుగులను ఎండ గట్టాలి అంటే ముందు హిందూ మత గ్రంథాలు చదవండి ఆది ఆంధ్రులారా అని బోధించారు ఉదాహరణకు

హిందు మతగ్రంథములలోతు కెరుగ కున్న
యిన్నినాళ్ళుగ మిమ్ము హింసించు చున్న
తులువలతో పోరి వాదించి గెలుచుటెట్లు అంటారు. (1)

మహిళ:

ఈ 'మహిళ' కృతిని వేటపాలెం వాసి కర్ణవీర నాగేశ్వరరావు కవి కుమార్తె మోదప్రసూనాంబ రాసారు. తొలి నుండి తెలుగు సాహిత్యంలో కవయిత్రులు తక్కువ. శతక ప్రక్రియ చేపట్టిన వారు ఇంకా తక్కువ. స్వాతంత్రోద్యమ కాలంలో, ఆంగ్ల ప్రభావంతో స్త్రీలకు విద్య చెప్పించటం ప్రారంభమైంది. కర్ణవారు పుత్రులతో సమానంగా తన ఇద్దరు కుమార్తెలకు సమానంగా విద్య చెప్పించారు. వీరిద్దరు శతకాలు రాసారు. ప్రసూనంబకు చిన్నపుడే కవితా గందం అబ్బింది. కలం పట్టిన తొలినాళ్ళలోనే మహిళా సమస్యలపై 'మహిళ' అన్న పేరుతో శతకం రాయటం అబ్బురం.

ఇందులో వీరి ప్రకటించిన భావాలు పురుష సమాజాన్ని సిలదీస్తాయి, ప్రశ్నిస్తాయి, ఆలోచింప చేస్తాయి. ఇది సర్వలక్షణ సమ న్వితం. దీనిని

---

1. గొ. ప్ర.కా. (ప్ర.ము.సా.ప్ర.(సం.2). పు: 49, 50.
కే.శం.సా. కే.కా. వ్యా.మూ. పు: 129.

"మహిళ సిన్నుమించు మహిమ గలదె" అనే మకుటంతో ఆటవెలది ఛందస్సులో రాసారు.

సర్వజగత్తుకి స్త్రీ శక్తి ప్రధానం. స్త్రీ లేకుంటే లోకం నీరసం. ఆలనా, పాలనా, అష్టసిద్ధులు స్త్రీలే. భాషలోసి పసయునీవె (పు:1) అంటారు. పిరికిగా ఉండవద్దు ఆదిశక్తికి భయపడి శంభుడు అర్ధ దేహమిచ్చాడు. దుర్గలాగ పిజ్ఞంచ్ము స్వాతంత్ర సంగ్రామంలో మనకి పిజయం సిద్ధిస్తుంది అని బోధించారు.

నీదు శాస్త్ర మసిన నీదుశక్తి యసిన
పగ తురకును గుండె వ్రక్కలగును
అట్టి నీదు సత్వ మడుగంటే బూర్తిగా
మహిళ సిన్ను మించు మహిమ గలదె? (పు: 5) . ఈమె తన పదహారవ ఏటనే మరణించటం వల్ల తెలుగు సాహిత్యం ఒక కవియిత్రిని కోల్పోయింది. ①

ముక్తి శతకము:

ఎర్రగొండ పాలెం సమీపంలోని 'గడ్డమీద పల్లె' గ్రామానికి చెందిన గాడేపల్లి శివరామయ్య ఈ 'ముక్తి శతకాన్ని రాసారు. ఇందులో సీస పద్యాలలో నీతిని బోధించారు. ఉదాహరణం

పాషాణ మొనరించి బాధించి నెంచితో
మయ శిల్పి నందిగా మార్చుననను
సిటలాక్షమును పిప్పి సిప్పుకల్ పిసరెదో
భస్మమై యందు నీపాల మందు
హాలహలాబ్ధి యందడుగునద్రోతువో
తేలి నీ గళమందు స్థిరతగాంతు
అ మరగంగా తరాళమునన్ బడద్రోయ

---

1. రత్న, మొదటి ప్రచురణాంబి. మహిళ. విజయనగరము. 1946.

ధ న్యతన్ గాంతు నీ తలను జేరి
||గీ|| దండనది యెట్టిదైన సిద్దమ్మెగాని
స్వార్థ విద్రోహ కాలుష్య భరిత జగతి
మాన నుండనై యిక మన లేనునేను
ముక్తి కలిగింప ప్రార్థించు భక్తితోడ

ఈ శతకం అ ముద్రితం అని, గీత పద్యంలోని చివరి మూడు పాదాలు మకుటం అని కవినోదరులు పేర్కొన్నారు. (1)

<u>నాగానంద శతకము:</u>

వేట పాలెం సమీపంలోని 'రావూరి పేట' వాసి దేవన నాగానందస్వామి ఈ శతకాన్ని రాసారు. దీనిని *'నాగానంద సత్యానందా'* అనేది మకుటంతో, కంద పద్యాల్లో రాసారు. ఇందులో ఈ శతకంతో పాటు నాగానంద వేదాంత కీర్తనలు, నాగానంద కందార్థాలు, దేవన వారి గురువులు హాస్సేన్ బ్రహ్మానంద యోగి వారి గురువులు అన్నావధూత స్వాముల తత్వ కీర్తనలు, జ్ఞానాష్టకాలతో కలిపి సంపుట రూపంలో ముద్రించారు.

ఈ శతకంలో భక్తిరస పూరితం కాని వాక్యమే లేదు అంటారు గొల్లపూడి ప్రకాశరావు. ఉదాహరణకు

దాసరి వేషము వేసిన
మోసము లేగాని ముక్తి మొరిగిన గలదా
వాసుని గూడిన ముక్తికి
శాసన మిది నాగ నందసత్యానందా (2)

<u>శ్రీప్రభాకరా:</u>

---

1. కే, శం.నా. కే, రా.క్ష్మీ. మూ. (ప్ర.ము. దా.కే.చ. పు: 91, 92.
2. గి, ప్ర.రా. ప్ర.ము.సా. (ప్ర. (సంపు: 4) . పు: 60, 61.

ఫణిదపు ప్రభాకరశర్మ దేశభక్తి, సూర్యస్తుతి మిళితంగా ఈ 'శ్రీప్రభాకరా!' శతకాన్ని రాసారు. ప్రపంచంపై సూర్యుని ప్రభావాన్ని, సూర్యునిపై పతివ్రతల ప్రభావాన్ని ఇందులో వర్ణించారు. భారతదేశం పైకి ద్రోహంతో చైనా దండెత్తి రావటాన్ని ఆవేదనా, ఆవేశాలతో సూర్యునికి నివేదించారు.

అహింస సిద్ధాంతానికి మూలమైన బౌద్ధధర్మాన్ని చైనా ఎప్పుడో స్వీకరించింది. నేడు అది హింసని కాంక్షిస్తూ యుద్ధానికి కాలు దువ్వటాన్ని నిరసించారు. ①

మూర్తిత్రిశతి:

ఈ మూర్తి త్రిశతి కృతికర్త వావిలాల రామమూర్తి. ఇది శివస్తవము, మారుతుస్తుతి, శ్రీవేంకటేశ్వర స్మరణము అనే మూడు శతకాల సంపుటం. ఈ మూడింటిని శ్రీతో ప్రారంభించారు. సంఖ్య,ముక్తక,మకుట,ఛందో ఆదిగాగల శతక లక్షణాలు పాటించారు.

మహేశ్వరుని లీలలు, మహిమలు, భోళా శంకరునిగా శివస్తవము రాసారు. దీనికి శివా! దయజూడుమయా మహేశ్వరా! అనేది మకుటం. దీనిని ఉత్పల మాల వృత్తాలలో రాసారు. చిన్న తనం, యౌవ్వనంలో నీభక్తికి దూరమయ్యాను నేడు నిన్ను నమ్మి వచ్చాను నన్ను బ్రోవరా (ప:40) తన బీదరికాన్ని (ప:87) పోగొట్టమని శివుడిని వేడుకున్నాడు.②

అనువాద శతకము:

కాలక్రమంలో ఆంధ్రకవులు సంస్కృత ప్రాకృత శతకాలను అనువాదం చేసి శతక సాహిత్యాన్ని పరిపుష్టి కావించారు. పూర్వ అధ్యాయంలో చెప్పినట్లు శ్రీనాథుడు ఈ ప్రాంతంలో జన్మించాడని భావించినట్లయితే ప్రాకృత శాలివాహన సప్తశతిని తొలిసారి తెలుగులోకి తీసుకొచ్చాడు. సంస్కృతంలోని

---

1. గొ. ప్ర. రా. ప్ర.జ. సా. ప్ర. (సంపు:2) పు: 155.
2. వావిలాల, రామమూర్తి. మూర్తి త్రిశతి. ఏలూరు. 1971

భర్తృహరి సుభాషితాలను ప్రథమంగా ఆంధ్రీకరించిన ఎలకూచి బాలసరస్వతి[1] ఈ ప్రాంతంవాడు.

శాలివాహన సప్తశతి హాలుడు సంకలనం చేసిన గాథాసప్తశతికి అనువాదం శ్రీనాథుడు తన యౌవన ప్రాయంలో అనువాదం చేసాడు. ఈ ఏడు వందల గాథలని శ్రీనాథుడు తెలుగుచేసే ఉంటాడు. కాని అవి నష్టమైనాయి. వాటిలో మూడు మాత్రమే లభ్యమవుతున్నాయి అని ఆరుద్ర తన సమగ్ర ఆంధ్ర సాహిత్యంలో వానిని ఉదాహరించాడు.[2]

ఆధునిక కాలంలో ఆయా ఆయా భారతీయ భాషల్లో గల ముక్తక కావ్యాలను తెలుగులోకి ఈ ప్రాంత కవులు తెచ్చారు.

<u>మల్ల భూపాలీయము:</u>

భర్తృహరి సుభాషితాలను తొలిసారి తెలుగు వారికి అందించిన కవి 'మహా మహోపాధ్యాయ' ఎలకూచి బాలసరస్వతి. వీరిది పండితవంశం. 'ఎడవిల్లి' అగ్రహారం వీరి స్వగ్రామం. వీరు పాకనాటి వారని ఆరుద్ర పేర్కొన్నారు.[3] ఈ కవి అసలు పేరు ఎలకూచి వేంకట కృష్ణయ్య.

జటప్రోలు సంస్థాన అధిపతి మూడవ మాధవ రాయులు వీరిని ఆదరించారు. మాధవరాయుల కోరికపై వారి తండ్రి ముమ్మడి మల్లానాయుడి పేరు మీద ఎలకూచివారు సుభాషితాలను అనువాదం చేసారు. దాని పేరే 'మల్ల భూపాలీయం'. ఇందులో వీరశైలి చాలా ప్రౌఢంగా ఉండటం వలన ఇది అంత ప్రసిద్ధం కాలేదు అని ఆరుద్ర అంటారు.[4]

<u>సౌందర్య లహరి:</u>

సంస్కృత సాహిత్యంలో ప్రసిద్ధి చెందిన శంకరాచార్యుల వారి 'సౌందర్యలహరి' కృతిని రావినూతల గ్రామానికి చెందిన రావినూతల శ్రీధరరావు అనువాదం చేసారు. వీరు వృత్తిరీత్యా వకీలు అయినప్పటికి సంస్కృత,

---

1. కే. గో. కృ. కా. ఆం. శ. సా. ఏ. పు: 732.
2. ఆ. స. ఆం. సా. (సం:3) పు: 286, 287.
3. అడే. (సం పు: 7) పు: 23+29.
   క. కా. కృ. మూ. (ప్ర. జిప్రా. క. పు: 97, 102.
4. పూర్వోక్తము. పు: 27.

ఆంధ్ర,ఆంగ్లభాషల్లో మంచి పండితులు. ఈ కావ్యాన్ని నాటి భారత రాష్ట్రపతి రాధాకృష్ణ పండితునికి అంకితం చేసారు. మూలంలోని వంద శ్లోకాలని అనువాదం చేసారు. సరళమైన వీరి శైలికి ఉదాహరణం

మహిత సుధా సింధు మధ్య భాగమున
సుర వృక్ష వాటికా పరివృత మగుమ
ణి ద్వీపమున యందు నీ వోపవన స
హితము చింతా మణి గృహ సీమలోశి
వాకార మంచమ్మునందున నొప్పు
పరమ శివుని యొక్క పర్యంకమునను
మానితయైన చిదానందలహరి
గొందతు ధ న్యులు గొలుతురు సిన్ను (పు:3) ①

ఇంకా శ్రీధరరావు మోచర్ల రామకృష్ణయ్య సంస్కృతంలో రాసిన 'శారదాప్రసాదము' కావ్యాన్ని అనువాదం చేసారు.②

శ్రీమదాంధ్ర శివానందలహరి:

శంకరాచార్యుల వారి 'శివానందలహరి'కి దేవులపల్లి చెంచు సుబ్బయ్య చేసిన అనువాదమే శ్రీమదాంధ్ర శివానందలహరి మూలం. అనువాదం, ప్రతి పద్యానికి తార్పర్యం అనేక్రమంలో ఈ కృతిని కూర్చారు.

దేవుల పల్లి వారి పద్య రచన శైలికి ఉదాహరణం

నీపద పంకజంబులను నిశ్చలమౌగతి నంతరింద్రి యం
బేపుగ నిల్పి యోగ మగు నిట్టుల నిల్పిన వాడె యోగి యౌ
నాపర మార్ద సత్సుఖము నాతని కబ్బు గృహా గృహాద్రి బా
హ్యాపరి వహ్ని నీరముల నూరక నుండిన నేమి కల్గెడున్?(పు: ౨౪)③

---

1. గొ, ప్ర. రా. ప్ర. జ. సా. ప్ర(సంపు:3) పు: 114-116.
2. రావినూతల, శ్రీనాథశర్మ. సారస్వత విజయము. నిజామాబాదు.
3. దేవుల పల్లి, చెంచు సుబ్బయ్య. శ్రీ మదాంధ్ర శివానంద లహరి. ఆకో ని. 1988.

వివేక చూడామణి:

సంస్కృత వాజ్మయంలో ప్రసిద్ధి చెందిన ఈ వివేక చూడామణి గ్రంథాన్ని ఆది శంకరాచార్యులు రాసారు. దీనిని కనిగిరి సమీపంలోని చింతవూరులో జన్మించిన అనుమల వేంకటశేషకవి టీకాతాత్పర్యాలతో పాటుగా పద్యానువాదం చేసారు.

ఈ వివేక చూడామణి ఆద్యంతం వేదాంత విజ్ఞాన రహస్యాలు ఇముడ్చుకున్నది. దీనిలో ఐదువందల ఎనభై ఒకటి శ్లోకాలు ఉన్నాయి. విశిష్టమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని తెలుగువారికి అందించాలని వేంకటశేషకవి దీన్ని రాసారు. సులభశైలిలో సాగిన వ్యాఖ్యానం, పద్యరచన వీరి ప్రతిభకి, ఆధ్యాత్మిక జ్ఞాన సంపదకల పండిత కవి అనటానికి నిదర్శనం.

చతుర్విధ పురుషార్థాల్లో 'అర్థకామాలకి ప్రాముఖ్యం పెరిగిన రోజుల్లో జనం దృష్టి' ధర్మ మోక్షాల' వైపు మళ్ళించడానికి దీన్ని రాసారు. స్థూలసూక్ష్మ శరీరాలు, దేహం/దేహి, కర్మ, జ్ఞానం ఇంద్రియాలు, గుణత్రయం, శబ్దశక్తులు, పంచకోశాలు వంటి వానికి వివరణలు లభిస్తాయి. ఇందులో శంకరాచార్యులు ఆత్మ యొక్క శాశ్వత తత్త్వాన్ని ప్రతిపాదించారు. ఆత్మ అనంతం, దానికి దేశ, కాలాలతో బాహ్యశుద్ధి అక్కరలేదు అంటారు. వీరు బహు గ్రంథకర్త. తారాశశాంక విజయము, సమాజ ఘోష, అంబాదేవీ నాటకాలు; స్వీయ సుఖం నవోఢ, మొదలైన కావ్యాలు, తెలుగురాణి నవల, ఇంకావ్యాఖ్యాన గ్రంథాలు, స్థల మాహాత్మ్యాలు రాసారు. కాని ఇవేవి పరిశోధకునికి లభించలేదు.

చారుచర్య:

సంస్కృతంలో ప్రసిద్ధ అలంకారికుడు అయిన క్షేమేంద్రుడు 'చారుచర్య' ముక్తక కావ్యాన్ని ఇలపావులూరి సుబ్బారావు తెలుగులోకి అనువాదం చేసారు. ఇలపావులూరి వారు అద్దంకి గ్రామానికి చెందినవారు.

మూలగ్రంధం 'అనుష్టుప్' ఛందస్సులో ఉంటే దీన్ని వీరు 'ఆటవెలది' ఛందస్సులో రాసారు. ఇందులో వంద హితోక్తులు ఉన్నాయి. ఈ పద్యాల్లో పూర్వార్థం హితాన్ని ఉత్తరార్థంలో ఆ హితాన్ని అచరించడం ద్వారా లాభపడిన కథల్ని ఉదహరించారు. వీరి అనువాదం సరళంగా రమణీయంగా ఉంది.

శ్లో|| సంబంధు సంబంధి దూషయేన్నాపి వర్జయేత్
దక్ష యజ్ఞక్షయా యాభూత్ త్రినేత్రస్య విమాననా||

దీనికి వీరి అనువాదం

దూషణంబు చేసి దూరముంచరాదు
సోదరులను హితులజుట్టములను
అక్కసించి యెగసి ముక్కంటి నవమాన
పరప దక్ష వాటి భగ్న మయ్యె (పు:8) ①

కులశేఖరాళ్వారుల ముకుందమాల:

కులశేఖరాళ్వారుల 'ముకుందమాల' భక్తి రసానికి ఊటబావి వంటిది. యావద్భారతంలో దీని ప్రభావంతో ఎందరో భక్తకవులు భక్తి రచనలు చేసారు. శ్రీవైష్ణవులపై విశేషమైన ప్రభావం చూయించిన కావ్యమిది. దీనిని కందుకూరు గ్రామానికి చెందిన చక్రవర్తి రామానుజాచార్యులు తెలుగులోకి అనువాదం చేసారు. అనువాద పద్యానికి తాత్పర్యాన్ని కూడా అందించారు రచయిత.

భక్తకబీరు సుభాషితాలు:

హిందీ సాహిత్యంలో కబీరు ధ్రువతార. యుగకర్త, సత్యా న్వేషి,, నేటి మానవతా స్వరూపాన్ని ప్రజల భాషలో ప్రవచించిన ప్రవక్త. సమాజానికి

---

1. ఇలపావులూరి, సుబ్బారావు. చారుచర్య. పై. 1994.
2. చక్రవర్తుల, రామాను జాచార్యులు. కులశేఖరాళ్వారుల ముకుందమాల. పై. 1997

బ్రహ్మోపాసన చూయించినవాడు. ఉత్తరభారతదేశంలో మధ్యయుగంలో తనది అయిన ముద్రవేసి, 'కబీరు పంథాగా' ప్రసిద్ధిచెందిన సంప్రదాయాన్ని స్థాపించినవాడు భక్తకబీరు. కబీరు మార్గాన్ని అనుసరిస్తూ ఆయన వెలువరించిన సత్య వాక్కులను ఈమని దయానంద ఈ భక్త కబీరు సుభాషితాలు పద్యకావ్యం రాసారు. ఇందులో మూడువందలఒకటి ఆటవెలది ముక్తక పద్యాలు ఉన్నాయి.

ఇందులో మత మౌఢ్యాన్ని నిరసిస్తూ సర్వమత, సర్వమానవ సమతత్వాన్ని కబీరు మార్గంలో ఈమని దయానంద రచన చేసారు. మూలాన్ని అనుసరిస్తూ తెలుగు నుడికారంతో వీరి పద్యరచన సాగింది. అంటూ వేమూరి ఆంజనేయ శర్మ ఈ కవిని ప్రశంసించారు. వీరిశైలీ విన్యాసానికి ఉదాహరణం

మనుజు లెందరున్న మతములన్ని గలవు
వేష భాషలెన్న వేరు వేరు
సర్వదేహులంద నిర్వచనీయమై
దాగి యుండు పరమ తత్వ మరయ

అంటూ మానవత్వాన్ని చాటారు.

నీదుదైవ మెపుడు నీయందెవసియించు
పూవు లోన తావి పోలయు నట్లు
గడ్డి పరకలన్ని గాలించు కస్తూరి
మృగము వోలె వెదుక దిగునె జగతి

అనీ దైవ మర్మాన్ని వెల్లడి చేసారు. (1)

~~ఈ విధంగా ప్రకాశం జిల్లాలో గల శతక సాహిత్య ప్రక్రియావికాసాన్ని~~ పరిశీలించవచ్చు. సామాజిక, నైతిక, ధార్మిక అంశాల్ని స్పృశిస్తూ ఈ శతకాల కూర్పు కొనసాగిందని పరిశోధన వలన తెలుస్తుంది.

---

1. ఈమని, దయానంద. భక్త కబీరు సుభాషితాలు. పేం. 1990.

ఐదవ అధ్యాయం

నాటకం

నాటకం

నాటకం సమాహార కళ. తెలుగు లిఖిత సాహిత్యం తొలినుండి సంస్కృత సాహిత్యపు నీడలో పెరిగినప్పటికీ అందులోని నాటక ప్రక్రియ స్థాయిని అందుకోలేకపోయింది. ఆంగ్ల సాహిత్య ప్రభావం తోనే తెలుగులో నాటక ప్రక్రియ వికసించింది. క్రీ.శ. 1860 వరకు తెలుగులో దృశ్య కావ్యం వెలువడ లేదు. లిఖిత వాఙ్మయంలో నాటకం ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ ప్రయోగంలో ముందు వరుసలో ఉంది.[1] ఈ నాటక ప్రక్రియ ప్రవాహానికి ప్రకాశం జిల్లా లోని రచయితలు ఏ విధంగా తోడ్పడ్డారన్న విషయం ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది. రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల వలెనె ఈ ప్రాంతంలో కూడా ప్రసిద్ధి చెందిన కవులు నాటకాలను నటులు నేర్చుకొని ప్రదర్శించారు. స్థానికంగా భావనా బలం ఉన్న కవులు రాసిన నాటకాలు ప్రదర్శించడం జరిగింది. ఇక్కడ నాటక ప్రక్రియ వికాసం చెందటానికి ఇటు రచయితలు, నటులేకాక అటు రసహృదయులైన ప్రేక్షకులతో పాటు నాటక సమాజాలు కూడా ఇతోధికంగా తోడ్పడ్డాయి.

మొదటి పౌరాణిక, చారిత్రక ఇతివృత్తం కల నాటకాలను ఆ తరువాత సాంఘికేతివృత్తాలు గల నాటకాలను గ్రహించడం జరిగింది. ఈ జిల్లా కు ప్రత్యేక స్థానం ఉంది.

దొరుకుతున్న ఆధారాలను బట్టి క్రీ.శ. 1886-87 సంవత్సరాల ప్రాంతంలో పూనా కంపెనీ వారు ఒంగోలు వచ్చి హిందీలో 'ప్రేమీలా స్వయంవరం', 'పేష్వా నారాయణరావు కథ', 'ఉషా పరిణయము', 'కీచకవధ' మొదలైన నాటకాలు ఆడారు. వాటిని నేను చూసాను. వాటిని అనుసరిస్తూ నాటక ప్రదర్శన చేయాలనే సంకల్పం మాలో కలిగింది[2] అంటూ ప్రకాశం పంతులు గారు స్వీయ చరిత్రలో చెప్పుకున్నారు. వీరిగురువుగారు ఇమ్మానేని హనుమంతరావు నాయుడు సహాయ సహకారాలు ఎప్పుడు ఉన్నాయి. వీరూ

---

1. గండవరప్ప, సుబ్బరామిరెడ్డి. ఆధునిక తెలుగునాటకం. పు: 10, 11.
2. భూసురపల్లి, వేంకటేశ్వర్లు (ప్ర.సం) రజతోత్సవసంచిక 1971 పు: 50

కళాకారులే. అదే సంవత్సరం ఉద్యోగ నిమిత్తం రాజమండ్రి వెళ్ళి అక్కడ చిలకమర్తి వారి తో కలసి 'హిందూ నాటక సమాజాన్ని(1889)' స్థాపించారు.

ప్రకాశం జిల్లాలో నాటకాలపై మక్కువ పెరగడానికి 'తిరుపతి' కవుల 'పాండవోద్యోగ విజయాలు', చిలికమర్తి వారి 'గయోపాఖ్యానము', బలిజేపల్లి వారి 'హరిశ్చంద్ర' కాళ్ళకూరి 'చింతామణి' నాటకాలు కారణం . ఇప్పటికీ అయా పర్వదినాల్లో, ఉత్సవాలు, జాతర్ల లో టిక్కెట్టు డ్రామాలు నడుస్తున్నాయి.

పౌరాణిక నాటక రంగంలో సి.యస్.ఆర్. ఆంజనేయులు, ధారా వేంకట సుబ్బయ్య, యమ్. వేంకటేశ్వర రావు, యమ్. లక్ష్మీనరసింహారావు, తూములూరి పుల్లయ్య, చీరాల బాలకృష్ణమూర్తి, బండారు రామారావు, చెంచు రామారావు, అద్దంకి మాణిక్యాలరావు, డాల్ బెంజమెన్, కామిక్ సుబ్బయ్య, డి.వి.సుబ్బారావు, కరవది రంగారావు, జహన్గీర్, సాబ్జాన్, చెరుకూరి శ్రీరాములు, చీమకుర్తి నాగేశ్వరరావు, బండారు సుశీల, బండారు రవి కుమార్, మిరియాల వేంకటేశ్వర్లు, రంగయ్య నాయుడు, బాబురావు, వోడవరం సూరిబాబు, మోదుకూరి సుబ్బారావు మొదలగు వారు నటులుగా ప్రసిద్ధులు.

వీరందరూ పద్యనాటకాల్లో లబ్ద ప్రతిష్టులు, భావస్ఫూర్తితో పద్య పఠనం చేయుట ధారా వారి ప్రత్యేకత. తూములూరి పుల్లయ్యది దర్శి సమీపంలోని పతకమూరు. వీరు వివిధ నాటకాలల్లో ఎన్నో పాత్రలు పోషించారు.

1979-80 దశకాల్లో 'హరిశ్చంద్ర' నాటకాన్ని వేలాది ప్రదర్శనలిచ్చి 'కాటిసీను'లో హరిశ్చంద్ర పాత్రకు సజీవ రూప కల్పన చేసి 'జాషువా పద్యాలకు' అపురూపమైన రాగాలు కట్టి 'once more' లతో ఆబాల గోపాలాన్ని అలరించిన 'కలియుగ హరిశ్చంద్ర' గాన కోకిల బిరుదుగల బండారు రామారావు గారు నటనకే వన్నె తెచ్చినవారు.

అద్దంకి మాణిక్యాల రావు బహుముఖ ప్రజ్ఞావంతుడైన నటుడు అద్దంకి సివాసి. నక్షత్రకుడు, విశ్వామిత్రుడు వంటి పాత్రలు పోషించారు. వీరు ఇద్దరూ పాఠశాలలో తెలుగు పండితులు కావటం విశేషం . పోతవరం వాస్తవ్యులైన చెంచు రామారావు చారిత్రక పాత్రల పై గల మమకారంతో 'బొబ్బిలి యుద్ధం' పల్నాటి యుద్ధం' నాటకాల్లో తాండ్ర పాపారాయుడు, బ్రహ్మనాయుడు వంటి పాత్రలు పోషించారు. వేట పాలెం గ్రామానికి చెందిన డి.వి.సుబ్బారావు, బండారు రామారావు తరువాత రాగాలాపనకు కొత్తఒరవడిసి పెట్టిన వారు. వీరి అనంతరం అద్దంకి మాణిక్యాల రావు గారి శిష్యరికంలో చీమకుర్తి నాగేశ్వరరావు నేటికీ హరిశ్చంద్ర' పాత్ర పోషిస్తూ పండిత పామర జనామోదం పొందారు.

ఈ విధంగా పై చెప్పిన నటుల గాన సంపదతో ప్రకాశం జిల్లా లోని తీర ప్రాంతం నాటకాలకు సంబంధించి ఒక మంచి వాతావరణం ఏర్పడింది. దీని ప్రభావంతో స్వతంత్రంగా పౌరాణిక, చారిత్రక నాటకాలను రాసి తెలుగు నాటక ప్రక్రియ వికాసానికి తోడ్పడిన రచయితలు ఎందరో ఉన్నారు.

పౌరాణిక నాటకం

సతీ శృంగార వతి

దగ్గుబాడు గ్రామ వాసి అయిన నెమ్మాని వేంకటరామ శర్మ ఈ సతీ శృంగార వతి నాటక కర్త. ఇందులో మదన మాలిని మానపాలుర ప్రేమ మయ జీవితాన్ని వర్ణించారు. ఇది ఐదు అంకాల నాటకం. ఇతివృత్తం కల్పితం. అంగి రసం శృంగారం .

శ్రీ కృష్ణతులాభారము

ఈ నాటకాన్ని మద్దూరి సాంబయ్య రాసారు. వీరు పర్చూరు లోని కంపెనీలో గుమాస్తాగా పని చేశారు.

ఇందులో కృష్ణుడు, రుక్మిణి, సత్యభామ, నారదుని పాత్రలు ఇవేమీ ప్రవేశపించకుండ కేవలం ప్రదర్శకుడే ప్రదర్శిస్తాడు. అన్నీ తనలో నుండే వస్తాయి. ఇందులోని మంజరులు, వృత్తాలు, జాతులు మనోహరంగా ఉన్నాయి.(1)

శ్రీ రామ పట్టాభిషేకము:

నట్టూరి వేంకట్రాయుడు దీని కర్త ఇతి వృత్తం ప్రఖ్యాతం ఏడు అంకెల నాటకం. వీర రసప్రధాన మైంది. శ్రీరాముని నాటకంగా మలిచారు. దీన్ని రచయిత "తూమాటి దోణప్ప' గారికి అంకితమిచ్చారు. నాంది నుండి భరత వాక్యం వరకు గల లక్షణాలు రచయిత పాటించాడు.

ఏడు అంకాల్లో రామాయణంలోని ప్రముఖఘట్టాల్ని రసవత్తరంగా నాటకీయంగా వర్ణించటం రచయిత ప్రతిభకు తార్కాణాలు.

పౌరాణిక నాటకం :

హరిశ్చంద్ర నాటకము

దీని కర్త నాగినేని వేంకట కవి వీరిది అ మ్మనబ్రోలు ఈయన నాటక లక్షణాలైన నాంది ప్రస్తావనాదులతోపాటు గా శ్రవ్య కావ్యానికి మాత్రమే పరిమితమైన షష్ఠ్యంతాలని ఈ దృశ్య కావ్యంలో ప్రవేశ పెట్టారు.

తాను పదునెన్మిది సంవత్సరాల ప్రాయంలో శ్రీహరి కరుణతో జగన్మోహిని శృంగార పదాలని, తారాశశాంక, శ్రీకంఠ మోహినీ విలాస, శ్రీకృష్ణ రాయబార నాటకాలను రాసినట్లు చెప్పు కున్నారు. వీరి రచనలలో ఈ పరిశోధకునికి లభించినవి హరిశ్చంద్ర, రామజననం , అనే నాటకాలు ఈ రెండు ప్రఖ్యాత ఇతివృత్తాలు.

---

1. మద్దూరి, సాంబయ్య/ శ్రీ కృష్ణతులాభారము : బాపట్ల. 1936.

"హరిశ్చంద్ర" ఐదు అంకాల నాటకం. ఇతివృత్తం కంటే రచయిత ప్రస్తావనాదులల్లో సూత్రధారుడు కటిల సంభాషణలు గమనిస్తే, నాటక సమాజాలపై నాటి వ్యవస్థలో ఉన్న చిన్న చూపు, సంస్కారవంతులు, కుటుంబ స్త్రీలు ఇందులో పాల్గొనరనే చారిత్రక సత్యానికి ఉదాహరణగా చూప వచ్చు. 1950లో ఇది ముద్రించబడింది. దీన్ని బట్టి నాటి సమకాలీన సమాజంలో నాటక సమాజాలు, నాటకాలపై సామాన్యుల అభిప్రాయాలని, గ్రంధస్థం చేసినట్లుగా భావించవచ్చు.

వీరి సంభాషణలు పాత్రోచితం గా ఉండి రచయిత సమాజ పరిశీలనా శక్తికి అద్దం పడుతున్నాయి.

వారి సంభాషణల్లో వచ్చే తల్లి ముండ మొయ్య, (పు.సమ్. 11) రావోసి నాయాల కాన (పు. 20) సతై సంపన్నులు, పెబుత్తనికి, కట్టాలు (పు.20) సామే, కత్తులైన, హరిశ్చంద్రయ్యో! తీసుకోవయ్య మొదలుగు పదాలు గమనిస్తే వీరు ఒంగోలు పరిసర ప్రాంతంలో జీవించే స్థానిక పామర ప్రజల భాష ని గ్రహించినట్లు చెప్పవచ్చు.

<u>శ్రీరామ జననం :</u>

ఇది నాలుగు అంకాల నాటకం ఇది శృంగార రస ప్రధానమైనది. రాముడు జగదేక వీరునిగా, ఏక పత్నీవ్రతునిగా, ఆదర్శ పురుషునిగా రూపొందడానికి కారణం అతని జన్మ రహస్యమేనంటారు. కాబట్టి అతని పుట్టుక వరకు గల కథను గ్రహించి నాటకంగా మలచారు రచయిత.

అయితే సామాన్య భాషని, సమకాలీన రైతు సమస్యలని స్పృశించటం రచయిత సామాజిక స్పృహకి నిదర్శనం. ఉదాహరణకి అంగరాజ్యంలో కరువు అధికం అయినపుడు ఆ రాజ్య మంత్రి 'నాగిశెట్టి' ని పిలిచి పన్నుల గూర్చి అడగగా అతని మాటల్లో 'యేమి చెప్పేదండి, యా యే డు బేరాలు,

సారాలు, వేపు మిరప కాయలు..... వోయినవండి, పత్తి బేరంలో యిత్తుల సలెత్తినవి. ముండాదండోయి. పంట కళ్ళములో పదిమానికెలు కొంటే యిపుడవి అయిదు మానికెలు అగుతుండాయి" వంటి మాటలు ఆ కాలంలో వచ్చిన స్థానిక కరువు కే పంటల పరిస్థితితులే కారణాలు పత్తిని రాముని కాలంలో కూడా పండించటం రచయితకు గల సమకాలీనతమే నిదర్శనం.[1]

కుమార విజయము (పద్మాసుర)

ఇది ఏడు అంకాలు చ్రవన్నాటకం. ఇతివృత్తం, ప్రఖ్యాతం . వీర రస ప్రధానమైనది. దీని కర్త బండ్ల సుబ్రహ్మణ్య కవి దీని నాయకుడు శివపార్వతుల కుమారుడైన కుమార స్వామి. ప్రతి నాయకుడు పద్మాసురుడు.

త్రిలోకపతులనుండి అస్త్రశస్త్రాలను వరాలుగా వొంది, గర్వంతో విర్రవీగే పద్మాసురుణ్ణి సంహరించడానికి కుమారస్వామి జన్మించడం, చివరికి పద్మాసురుని గర్వాన్ని అణచి, తన వాహనం, 'నెమలి'గా మార్చుకోవటం అనేది కథ.

ఇందులో నాంది మొదలైన నాటక లక్షణాలతో గ్రాంథిక భాష పాత్రోచిత భాషతో, పాత్రల స్వభావానికనుగుణముగా రాసారు. వాతాపి, ఇల్వలులు, బోయ వాండ్రుగా ఉండటం లక్ష్మీ విష్ణువుల సంభాషణల్లో యుద్ధానికి వచ్చిన రాక్షసులు వలలు పట్టి వేటకు వచ్చిన జాలరిల్ల ఉన్నారనటం . రచయితపై గల స్థానిక ప్రభావానికి నిదర్శనం గా చెప్పుకోవచ్చు.

ప్రహ్లాద నాటకము

దీనిని అయిదు అంకాల్లో బండ్ల సుబ్రహ్మణ్య కవి రాసారు. ఇతివృత్తం ప్రఖ్యాతం 'హిరణ్యకశిపుడు' విష్ణు ద్వేషి గాను, అతని కడుపున

---

1. నాగినేని, వేంకటసుబ్బయ్య. శ్రీకాకుళ జనపదసాహిత్యం. తెనాలి. 1926.

జన్మించిన ప్రహ్లాదుడు మహాభక్తుడుగా ఉన్న కథని చాలా చక్కగా , శిష్ట వ్యావహారిక భాషలో రాసారు. అంకాలని ప్రదర్శనా యోగ్యంగా రంగ విభజన చేసాడు. ఇందులో లోకోక్తులు, నూతన కల్పనలు ఉండి చివర వరకు చదివించే విధముగా ఉంటుంది. పాత్ర పోషణలో రచయిత నైపుణ్యం కనిపిస్తుంది. భక్తి తత్వానికి నారదుడు, ప్రహ్లాదుడు, లీలావతి, వీర రసానికి ప్రతీకగా బలగర్వితునిగా హిరణ్యకశిపుని రూపుకట్టారు. నాంది నుండి భరత వాఖ్యం వరకు అన్ని నాటక లక్షణాలు ఇందులో పాటించటం రచయిత ప్రౌఢత్వాన్ని తెలియజేస్తుంది.

ఆంధ్ర మహాభారతము:

ఈ నాటకకర్త ఆదిపూడి ప్రభాకరామాత్య కవి. వీరిది పర్చూరు సమీపంలోని ఆదిపూడి గ్రామం . వీరి కాలం 1871 - 1933. తన గూర్చి వీరు.

సీ : అధిప నాదాదిపూడ్యహ్యాయ గ్రామమా
యూరి పేరే ఇంటిపేరు నాకు
విప్రమర్ణం చారుకాల సియోగి వంశంబు
శాండిల్యగోత్రంబు నాది వినయాది గుణముల పెట్టియ నాతండ్రి
బుచ్చి వెంకన మంత్రి పున్నవుడు
సాక్షన్మహాలక్ష్మి సత్యవ్రత సుశీల
సతి రామ లక్ష్మాంబు జనని నాకు

గే : ప్రాజ్ఞులయిన వేంకటరాయనోమ
నాథులన్నలు గోపాలనాయుడనుగు
తమ్ముడు అర్దాగ్ని కామేశ్వరమ్మ నాకు
నార్యులార! ప్రభాకరాఖ్య కవిని నేను'

అని తన తల్లి తండ్రులు , సోదరులు, అర్ధాస్గి గురించి వివరించారు. వీరి తండ్రి మైసూరు రెసిడెంటుగా 'కబ్బను' దొరగారు కోరఘు వారి కొలువు నిమిత్తమై బెన్గళూరు వెళ్ళి 1877 షిరస్తాదారుగా పని చేశారు. వారికి కన్నడంధ్ర సంస్కృతాలలో పాండిత్యముంది. ఈ కవి తండ్రి గారు చనిపొయేనాటికి 16 సంవత్సరాలలో ఆర్ధిక పరిస్థితులు తారుమారగుట వలన వీరు పిన తండ్రి సుబ్బారావు గారి వద్దనుండి హైదరాబాదులో ప్రభుత్వ పాఠశాల పర్యవేక్షకునిగా, గద్వాల సంస్థానాధీశుని శ్రీ రామ భూపాలుని ఆస్థానకవిగా (1892-1896) పని చేశారు. ఈ సమయంలో తిరుపతి వేంకట కవులను కలుసుకున్నపుడు వారు ఈ కవికి గల పాండిత్య, కవితాశక్తిపై పద్యాలు చెప్పారు. (నానారాజు దర్శనం) 1900-1908 మధ్య పిఠాపురం రాజా వారి ఆస్థాన ప్రధాన లేఖకునిగా 1908 నుండి 1918 వరకు పోలవరపు జమిందారు కొచ్చర్ల కోట వేంకటకృష్ణారావు గారి ఆంతరంగిక కార్యదర్శి గా పనిచేశారు. ఆ తరువాత గద్వాల సంస్థానాధీశునికి ఆంతరంగిక కార్యదర్శిగా పనిచేశారు.

ఈ కవి రచనలను వీరి కుమారుడు విద్వాన్ ఆదిపూడి వేంకట సుబ్బారవు నాలుగు సంపుటాలుగా ముద్రించారు. అవి 1) భారతము - దృశ్యప్రబంధము 2) గద్వాల ప్రభాకరము - గద్వాల సంస్థాన సంబంధి ప్రాస్తావిక పద్యములు-చాటువులు 3) కవి రాజ దర్శనము - ఆంధ్రీకృత పరాశర స్మృతి 4) ఖండకావ్యములు, ఉప న్యాసములు, చాటువులు అనేవి. వానిలో భారతము - దృశ్యప్రబంధంలోని 'ఆంధ్ర మహాభారత' నాటకం నాకు లభించింది:

ఈ కవి ఎంతమంది వద్ద పని చేసినా తన వ్యక్తి నిలుపుకున్నవాడు. వీరి రచనల్లో ఈ నాటకం అమూల్యం . మొత్తం భారత కథని 176 పుటలు, ఏడు అంకాలు గల బృహద్ధ్రంధంగా తీర్చిదిద్దిన తీరు తిక్కనని తలపింపచేస్తుంది. ఇందులోని ఇతివృత్తం ప్రఖ్యతం. భారతంలోని ముఖ్య కథాంశాలనే గ్రహించి

రసపాత్ర పోషణకు ప్రాధాన్యతనిచ్చి భావగంభీరాలైన రసవద్ఘట్టాన్ని చేర్చి నాటకాల్ని సహృదయానంద కరంగా దిద్దారు.

ఏడవ అంకంలో అశ్వత్థామ, వ్యాసుల సంభాషణాత్మక సంఘర్షణా వంటివి వీరి కల్పనలు. రాజ్యాభిషేకంతో నాటకం సుఖాంతమవుతుంది. ఇది వీరరస ప్రధానమైన నాటకం. రౌద్ర, భీభత్స రసాలు అంగ రసాలు. ఇందులో సంభాషణ, సందర్భానుగుణంగా పద్యరచన, ప్రదర్శనా యోగ్యమైన సన్నివేశ కల్పన, అవ యవకాఠిన్యం లేని కథాకల్పన ఒక్క ఊర్ణపాత్రకు దక్క అన్ని పాత్రలకు ప్రాముఖ్యమివ్వడం, మాణవకా, సంజయ పాత్రలని ఉపయోగించుకోవడం ఈ కవికి గల రచనాశక్తికి నిదర్శనం..[1]

చంద్రికా పరిణయము:

దీని కర్త గురునాథ శర్మ. ఈ రాతప్రతి నాటకాంతంలో 1-9-1914 అని ఉంది. ఆరంకాల నాటకమిది. రామాయణ అంతర్గతమైన ప్రఖ్యాత ఇతివృత్తం కవి కల్పన ఎక్కువ. మూలంలో హేమచంద్రుని కొరకు 'సుచంద్రుడు' అన్ మాత్రమే ఉంది. ఈ సుచంద్రుని చుట్టు కథ అల్లారు. దీన్ని సురభి మాధవరాయ ప్రణీతంబైన 'చంద్రికా పరిణయము' అను సరించి రాసారు. అప్పటి వారి వయసు 16 సంవత్సరాలు మాత్రమే. అంకాలని రంగ విభజన చేసి ప్రదర్శన యోగ్యత పెంచారు. శ్లేషతో, ప్రబంధపోకడలతో ప్రౌఢంగా పద్య రచన చేశారు.

సుచంద్రుడు, చంద్రికల ప్రణయ పరిణయం ఇందులోని కథ. ఇది శృంగార రస ప్రధానమైన ఉత్తమనాటకంగా చెప్పవచ్చు.

వామాక్షి:

మిన్నికంటి గురునాధశర్మ ఇంటూరు హైస్కూలులో పనిచేసినపుడు విద్యార్థుల కోరికపై 'కుచేలుని' ఇతివృత్తాన్ని గ్రహించి నాటకంగా రాసారు. దానికి

---

1. ఆదిప్రోడి, ప్రభాకరశాస్త్రి/కవి. ఆంధ్రమహాభారతము. పిఠాపురం. 1931.

కుచేలుని భార్య అయిన 'వామాక్షి' పేరు పెట్టారు. ఈ పేరు భారతంలో ఎక్కడ _ సిపించదు. గట్టు పర్భువు రాసిన కుచేలోపాఖ్యానం లోని దానిని గ్రహించారు.

కుచేలుడు అనేదిచిరుదు అసలు పేరు 'శ్రీదాముడు. ఇది పౌరాణిక నాటిక భక్తిరస భరితం అయింది. సద్గురు శ్రీలు సద్విద్యార్థుల గూర్చిన చర్చ ఇందులో ఉంది.

శ్రీకృష్ణ దేవేంద్ర యుద్ధము:

ఈ నాటకకర్తలు కవి శంకరశాస్త్రి, కవి రాధాకృష్ణమూర్తి. ఇది ఐదు అంకాల పద్యనాటకం . నాంది నుండి భరతనాక్యం వరకు సల్లక్షణాలతో వర్దిల్లుతుంది. ఇతిశ్రీ త్రప్రఖ్యాతం . నంది తిమ్మన పారిజాతాపహరణ ప్రభంధంలోని కథని గ్రహించి, నాటకీయతకోసం కొన్ని మార్పులు చేర్పులు చేసి, వీరరస ప్రధాన దృశ్యకావ్యంగా తీర్చిదిద్దారు. ఇందులో పద్యాలు అధికభాగం వీరురాసినా, కొన్ని సందర్భోచితంగా పారిజాతాపహరణం లోనివి ఉపయోగించుకున్నారు. పద్య రచనలో సంభాషణలో శైలి సుభమై హృద్యమై లోకోక్తులతో కూడి రమ్యంగా రసవంతంగా ఉంది. ఇది ప్రదర్శించడానికి యోగ్యమైనది. చదివినప్పటికి రసోదయం కలుగుతుంది. ఇది ఎనభై రెండు పుటల బృహన్నాటకం .①

శ్రీ పురూరవ చక్రవర్తి నాటకము:

కొత్తపట్టణ వాసి పిన్న రామదాసుగారు ఈ నాటకాన్ని రాసారు. వీరు 'రఘుకులగోత్ర సూర్యవంశ పవిత్ర పెదనోమయాసుధీతనయ

---

1. క/శం. నా. క. రా. ప్ర. మూ. శ్రీకృష్ణదేవేంద్రయుద్ధం. మార్కాపురం. 1983

పిదితంయ వోలురమాంబ గర్భశుక్తి ముక్తాఫలాయమాన' అని నాటకంలో గద్యంలో తనవంశం తల్లిదండ్రుల పేరు చెప్పుకున్నారు.

దీనిని రచయిత పౌరాణిక నాటకమని పేర్కొన్నప్పటికి దీనిలో సంప్రదాయ నాటకలక్షణాల్లో ప్రఖ్యాత ఇతివృత్త గ్రహణంలో తప్ప మిగిలిన అంకాది విభాగం, నాందీ ప్రస్తావనాది లక్షణాలు పాటించలేదు. ఇది జానపద ప్రక్రియలైన యక్షగాన, హరికథల కోవకు చెందుతుంది. దీనిలోని కందర్ధాలు, తోహరాలు, మంజరులు మొదలైన వాని చివర మకుటసమానమైన చెన్నకేశవ మదిని దలచి 'కొత్త పట్టణవాసి' వంటివి రాసారు. దీని ద్వారా కొత్త పట్టణం , అక్కడ వెలసిన చెన్నకేశవుని ప్రశస్థిని శాశ్వతీకరించారు.

పౌరాణిక పురూరవుడు ఊర్వశి మోహితుడు. కానీ ఈ రచయిత చేతిలో ధర్మబద్ధుడు, గాంధర్వగాన ప్రవీణుడు, సరస్వతీ ప్రసాదం చేత కష్టకాలంలో అన్నం ఆరగించిన అదృష్టవంతుడు. ఇందులోని పాత్రల, సన్నివేశకల్పన రచయిత కల్పనా శక్తికి, జానపదుల కథనాశక్తికి నిదర్శనం . నాటకంలో ధర్మ, వీర రసాలను అద్భుతంగా పోషించారు.

పురూరవుని దొంగతనం నేరంపై కాళ్ళుచేతులు నరికించిన జయంత మహారాజు చేత కాళ్ళు కడిగించి కన్యాదానం చేయించడం , సరస్వతి సహాయం పొందడం రచయిత కల్పన శక్తికి నిదర్శనం . ఈ రచయిత పెరిగిన వాతావరణం బట్టి నాటకంలో, పని చేసేజానపదులు ఆహారం తినేపుడు 'దుత్తలన' వర్ణించడం. ఇవి ఈ ప్రాంతానికి పరిమితమైనది. మట్టికుండలో పున్నీళ్ళతో అన్నం కలిపి పొలం తీసుకువెళతారు. దీన్ని

నాటకంలో ప్రతిష్టించడం తన సమాజాన్ని మరువకపోవడమే. 'బటువాఢదినం ' అన్న పదం కూడా ఈ ప్రాంతంలోనిదే. వారం రోజులు పనిచేసిన తరువాత చివరి రోజు యజమాని ఇచ్చిన డబ్బుని పంచుకునేదినం అని అర్థం .[1]

దీనిలోని ప్రతితోహారలకు, మంజరిలకు, గేయాలకు రచయితే సంగీతం, దర్వు, రాగాలు కూర్చారు.

ఉషాపరిణయము:

పింజల నోమశేఖరరావు ఈ నాటకాన్ని రాసారు. ఇది ఐదంకాల నాటకం . ఇతివృత్తం ప్రఖ్యాతం . శృంగార , అంగి , వీర, హా స్య, అద్భుతరసాలు అంగ రసాలు.

ఇందులో నాంది ప్రస్తావనాది లక్షణాలు పాటించబడలేదు. కేవలం ఇతివృత్తాన్ని అంకాలుగా విభజించారు. సంభాషణాచాతుర్యం , చక్కని పాత్రపోషణ , రసనిర్వహణ, హృద్యమైన పద్యాలతో అలరించారు. ఆకాశయానం , తిరస్కరిణి విద్య, రాజపుత్రుల యువరాణిల చిత్రాల పొత్తులు రచయిత కల్పనాశక్తికి నిదర్శనం . దీనిలోని శృంగారరస పోషణకు ఉదాహరణ.

దేవాల మహర్షి :

ఈ నాటకాన్ని కూడా పింజల నోమశేఖర రావు రాసారు. వీరిది దేవాంగుల కులం . ఈ దేవాల మహర్షి వల్లనే తన కులం ఏర్పడిందని నమ్మి, దేవాల తత్వానికి ప్రాచుర్యం కలిగించాలని పురాణ, శతక ప్రక్రియల్లో దేవాలముని చరిత్రని వర్ణించారు. అదేవిధంగా దేవాలుని

---

1 పింజ, రాముదాసు శ్రీ పురూరవ చక్రవర్తి నాటకం . 1986

పేరుతో ప్రఖ్యాత ఇతివృత్తం గ్రహించి ఈ నాటకాన్ని వ్రాసారు. ఇందులో ఏడు అంకాలు ఉన్నాయి.

దేవాలుడు శివుని ఫాలనేత్రోద్భవుడు. అతని పుట్టుక, అభ్యున్నతి, దేవదానవులకు వస్త్రాలొసగిన విధానాన్ని నాటకంగా తీర్చి దిద్దారు. ఇది సర్వనాటక లక్షణాలతో ఒప్పుతుంది. ఇందులోని ఇతివృత్తం , సందేశం ఎట్లున్నా దీనిలోని యుద్ధవర్ణనలు, రంభా దేవాలుని సంవాదం, శివపార్వతులతో, విష్ణువుతో కూడిన సందర్భంలో భక్తిరసపూరితంగా ఉన్నప్పటికి ఇందులో అధిక భాగం వీరరసం అంగిగాను, భీభత్స, హాస్య, అద్భుతరసాలు అంగాలుగా భాసిస్తున్నాయి. దీనిలో కొన్ని నీచ అసురపాత్రల సంభాషణలో గ్రామ్యభాషని ప్రయోగించారు. సన్నివేశకల్పన, దేవాలుని పాత్ర రూపు కట్టడం, శివునితత్వం, అతని మహిమను ప్రదర్శించడంలో ఈ రచయిత నైపుణ్యం కనబడుతుంది.

అనురంభా! అను యెన్ని యన్నను సరే ఆవేశమున్ చెందిని
న్నన బోనేమియు ఒక్కటే ననెద అ న్య స్త్రీ రతిభ్రాంతియె
వ్వనికిం గూడ పాపమూలముగదా! ప్రాల్మాలినన్నారకం
బున కగ్గంబయి పొందలైన ఫలితంబుల్ చెప్పగాశక్యమే

సీతా కళ్యాణం :

పింజల సోమశేఖరరావు దీని కర్త. ఇది ఐదు అంకాల నాటకం. ఇతి వృత్తం ప్రఖ్యాతం. వీరరస ప్రాధాన్యం గల నాటకం . ఇందులో శ్రీరాముని అవతారం మొదలు సీతా వివాహం వరకు గల కథని గ్రహించారు.

దీనిలో సూత్రధారాది పాత్రలు లేవు. మొదటి అంకంలో నాయకుని పాత్ర లేకున్నా నారదుడు, రావణాదిగా గల అసుర ప్రముఖుల సంభాషణల ద్వారా నాయకాభ్యుదయం కనిపిస్తుంది. విశ్వామిత్రుని యాగరక్షకులుగా రామలక్ష్మణుల నియామకం , రాక్షస సంహారం , స్వయంవరంలో రావణాది వీరుల పరాభవం , రాముడు విశ్వామిత్రుని ప్రోత్సాహంతో శివధనుస్సు విరుచుట, సీతారాముల కళ్యాణం ఇందలి ప్రధాన అంశాలు. ఇది వీరరస ప్రధానంగా నడచినా విశ్వామిత్రుని శిష్యులైన పైలవుడు, గాలవులు మధ్యమపాత్రలు. అకట, లికటలనే రాక్షస నీచ పాత్రల ద్వారా హాస్యరసాన్ని పోషించారు. శత్రువుల సైనికులు కూడా పాత్రోచిత భాష, సన్నివేశకల్పన రాముని వీరునిగా తీర్చడం వీరి ప్రతిభకు నిదర్శనం .

ఈ రచయిత నాటక రచన, ప్రదర్శనపై ఎంతో నమ్మకం ఉంది. కారణం దేని ప్రాముఖ్యం దానిదేనంటారు. నాటకంలో ఉన్న విలక్షణత్వం , కాల్పానికతాసేకరణ, తదాత్మ్యం వ్యక్తులను బట్టి రచయితను బట్టి, నటులను బట్టి ఏర్పడుతూంది. ఇంత విలక్షణత్వం సినిమాకు లేదంటారు. వీరు చెప్పిన దానిలో సత్యం ఎంతో ఉంది.

సుయోధన విలాపం :

దీని రచయిత కల్లూరు రామారావు. ఇది మూడు రంగాల నాటిక. చనిపోయేముందు అధిక శాతం ప్రజలు దేవుడిని తలచుకుంటారు. సుయోధన సార్వభౌముడు తన చివరి గడియల్లో గతించిన జీవితాన్ని తలచుకుని విలపించడం ఇందులోని ఇతివృత్తం . ఇది పౌరణికం

అయినప్పటికి భాషా విషయంలో రచయిత గ్రాంధిక, వ్యవహారికాలు కలసిన మిశ్రమ పద్ధతిలో రాసారు.[1]

మహాభారత యుద్ధం :

ఈ నాటకాన్ని కట్టా అచ్చయ్యగారు రాసారు. ప్రసిద్ధ ఇతివృత్తం గ్రహించారు . ధర్మరాజు రాజసూయ నుండి పట్టాభిషేకం వరకు కథ ఇందులో ఉంది. వీరరస ప్రధానమైంది. ద్రౌపది భీష్ముని పతిభిక్ష కోరడం , పతి కోపానికి ఆజ్యం పోయడం రచయిత కల్పనలు.[2]

మాయామోహిని:

కడెం వేంకట సుబ్బారావుగారు దీన్ని ఐదు అంకాల నాటకంగా రాసారు. ఇతివృత్తం ప్రఖ్యాతం . క్షీరసాగరమథనం ఇందులో కథ. ఇందులో రాక్షసులు సమసమాజనిర్మాణ స్థాపనకి ప్రయత్నించిన వారన్న అభిప్రాయాన్ని రచయిత వ్యక్తం చేయడం సంప్రదాయభావాల్లో విప్లవాత్మకమైన మార్పును ఆశిస్తూ రచయిత కల్పించినట్లుగా తోస్తుంది. ఇటువంటి ఆలోచన నూతనమైనదిగా చెప్పవచ్చు.[3]

వీరు రాసిన 'కర్ణ కుంతీ సంవాదం' అనే ఏకాంకికలో ఇతివృత్తం ప్రసిద్ధమైంది. సాధారణంగా ఏకాకింకలు సాంఘికేతివృత్తంతో కూడినప్పటికి రచయితకు గల నేర్పుతో హృదయానికి వేదనాభరితమైన కర్ణుని జీవితాన్ని ప్రధానీకరిస్తు రాసారు.[4]

శ్రీరాముని స్తుతిస్తూ 'పాదుకాపట్టాభిషేకం ' నాటకాన్ని అద్దంకి తిరుమల దేశికాచార్యులు 5, కృష్ణమాయ - కూరెళ్ళ వేంకటేశ్వర్లు 6

---

1. గొ.ప్ర.కా., ప్ర.జి. .సా.ప్ర. సం.1. పు: 95
2. తదే. పు: 95
3. తదే. పు: 31.
4. తదే. పు: 33

శ్రీమదాంధ్ర నాటక మహా భాగవత కల్పతరువుని గాదెపాపరాజు 7 కుమారవిజయం చేబ్రోలు బసవయ్య 8 మొదలైన వారు పౌరాణిక నాటకాలు రాసి తెలుగు సాహిత్యంలో నాటకవికాసానికి ఈ జిల్లా రచయితలు ఇతోధికంగా సేవ చేసారు.

'భూతలపాటి కిరణశ్రీ' బసవపురాణంలోని 'మడివేలు మాచయ' కథని అధారంగా అదేపేర్తో నాటకంగా తీర్చారు. ఇది ముద్రితమని కవి సోదరులు పేర్కొన్నారు.①

రాళ్ళబండి నృసింహశాస్త్రి 'సూర్య వివాహం' నాటకం రాసారు. దీనిలో సూర్యునికి, ఛాయాదేవికి జరిగిన వివాహం ప్రధాన ఇతివృత్తం ఇది అలభ్యం. ఈ రచయిత పెంపుడు కొడుకు అందులోని పద్యాన్ని చెప్పగా కవిసోదరులు ఉదాహరించారు.

ఉ: శ్రీ రజితా చలాగ్రమున జెన్నగు క్రొన్నెలరాల మేడలో
గౌరిని కౌగిటింబొదవి గబ్బిమిటార పుటుబ్బుగుబ్బ లిం
పార గబట్టిశైలనుత వౌట కనంబడెనంచు నవ్వుచుం
గేరడమాడ శంకరుడు కేవల సంపదలిచ్చు గావుతన్
ఇది నాటకం లోని నాందిపద్యం.②

చూడాల:

ఈ నాటకకర్త అంబడపూడి వేంకటరత్నం జీవితంపై పిరక్తుడైన శిఖిధ్వజుడనే రాజుని మార్చి మరలా రాజ్యాన్ని పాలించేటట్లు చేయడం, సంసారి యైనప్పటికి ఇంద్రియాల్ని జయించి మోక్షం సాధించ వచ్చని, యోగిగా బ్రతకవచ్చని చేసే బోధనలు ఇందలి ఇతివృత్తం.

---

1. కృ. శం. సా. కృ. రా మూ., ప్ర. రా. కృ. చ., పు: 174

2. అదే. పు: 197

దక్షిణ :

అంబడిపూడి వారు రాసిన దక్షిణ ఐదు అంకాల నాటకం . ఇతివృత్తం ప్రఖ్యాతం . మహా భారతంలోని ఉదంకోపాఖ్యానం దీనిలోని కథవస్తువు. ఇతని గూర్చి ఆది, అశ్వమేధ పర్వాల్లో ఉంది. అంబడపూడి వారు నాటకాన్ని అశ్వమేధపర్వం అధారంగా రాసారు. అంబడపూడి వారు నాటకాన్ని అశ్వ మేధం ఆధారంగా రాసారు. ఈ నాటకాన్ని రచయిత తన తండ్రికే అంకితమిచ్చారు. ఉదంకుడు గానోకోకోవిదుడుగా వర్ణించడం , సంభాషణలో కర్త, కర్మ, క్రియ తెలుగు వాక్య నిర్మాణాన్ని మార్చి నూతన పోకడలు పోవడం రచయిత నైపుణ్యానికి నిదర్శనం . కాగా గురుభక్తి, స్వచ్ఛమైన ప్రేమని వర్ణించడం నాటక ఉద్దేశంగా కనిపిస్తుందని ప్రకాశరావుగారు వివరించారు.[1] వేంకటరత్నం గారు అకృతజ్ఞోనరం , ఇందిరావిజయం వంటి సంస్కృత నాటకాలు కూడా రాసారు.

శ్రీదేవాలమనుబ్రహ్మ:

ఈ గద్య కావ్యాన్ని కడెం వేంకటసుబ్బారావు రాసిన తరువాత దానిలోని నాటకీయ శైలిని మిత్రులు ప్రశంసిస్తే అదే కథతో పౌరాణిక నాటకంగా మలచారు. బ్రహ్మాండ పురాణాంతర్గతమైన చరిత్రని గ్రహించి తొంబైనాలుగు పుటల పెద్దనాటకాన్ని రాసారు. ఇతివృత్తం ప్రఖ్యాతం . నాయకుడు సాత్వికుడైన దేవలుడు. కథని రంగ విభజన చేసి ఆధునిక నాటక ప్రయోగాన్ని గ్రహించారు. పద్య రచన కంటె సంభాషణలు వచనంలో వ్రాసి ప్రాచీనాధునిక మార్గాల రెండింటినీ మేళవించారు. దీనిలో మొత్తం తొమ్మిది రంగాలున్నాయి. 'శ్రీమదివ్యము శ్రీశివాత్మకమునై' అన్న

1. గొ. ప్ర. రా. , ప్ర. జి. సా. ప్ర. సం. , పు: 9,10.

నాందీ నాయకుడైన దేవాలుడు 'పృథివిసన్యోత్తరీయమ్మ' అని ప్రజలు సుభిం చాలని చదివిన భరతవాక్యం ఆదిగాగల ప్రాచీన లక్షణాలున్నాయి. అయితే ప్రస్తావన, సూత్రధారులను వదలి నారదుని పాత్ర చేత బ్రహ్మసృష్టి ఆదిగాగల అంశాలు తెలియజేస్తారు. ప్రదర్శనాయోగ్యమైన నాటకమిది. పాత్రోచిత భాష పాటించారు.

శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాములు :

కడెము వేంకటసుబ్బారావుగారి మరొక నాటకము, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములు' నూ ద్వైనాలుగు పుటలు, పద్నాలుగు రంగాల బృహన్నాటకమిది. వీరబ్రహ్మం చారిత్రక పురుషుడైనప్పటికి ఇందులో విష్ణువు అవతారంగా భావిస్తాడు. తాను చెప్పుకుంటాడు. నాంది, భరతవాక్య లక్షణాలు, పద్యాలు రాయటం వంటి ప్రాచీన నాటక లక్షణాలు పాటించారు. సంభాషణలు, ఇతివృత్తాన్ని రంగవిభజన చేయడం . ప్రస్తావన, సూత్రధారుడు వంటివి లేకపోవడం ఆధునికం రెండు నాటకాలు ఒకేవిధంగా రాసారు. ఇది భక్తి భరిత, శాంత రస భూయిష్ఠమైనప్పటికి అద్భుత, హాస్యరసాలతో అలరారుతుంది.

నారాయ్ , సూరాయ్ గొర్రెల కాపర్లు, వీరు సాహెబు, కక్కడు, శాస్త్రి సంభాషణల్లో హాస్యం తొణికిసలాడుతుంది. సామాన్య జనంలోని జీవిత సత్యాలు, వారి అనుభవాలు సామెతల రూపంలో; గ్రామీణ ప్రజలు జీవితాన్ని హాస్యంగా తీసుకునే తత్వం దీనిలో ఉంది. పద్యాలు, గేయాలు బ్రహ్మం గారి తత్వాలు ఉన్నాయి. పాత్రచిత్రణ, గ్రామీణ సంభాషణ,

పాత్రోచిత భాష పాటించారు. ముఖ్యంగా పీరు సాహెబు, కక్కుడు సంభాషణలు కొన్ని ఊతపదాలు వాడకం 'గిద్దలూరు' ఊరుపేరు (పు 62) రాబట్టటం , నా చెప్పుతింటావా?' 'నేను చెబుతాపింటావా?' (పు 85) మొదలైనవి. ఇక్కడే ఆకాలంలో లేనివి, సామాన్యులకి తెలియని బ్రాంది చుక్క వంటి పదాలు వాడారు . కుల మత వైరుద్యాలతో కూలిపోతున్న సమాజానికి సజీవమార్గం చూపారు (పు 46). మూఢనమ్మకాల్ని ప్రోత్సహించడాన్ని, సమాజంలో విశ్వాసం , ప్రేమ, అన్యోన్య సహకారం ఐక్యమత్యం కలిగి ఉండటం (పు 56) చదువు సంస్కారాలలో శీలాన్ని పోషించుకోవడం , సంఘధర్మాన్ని పాటిస్తు వ్యక్తి గౌరవానికి భంగం కలగకుండా చూడాలి, ధనవంతుడు, బీదవానికి, జ్ఞాని,అజ్ఞానికి సహాయ పడాలి, 'బహుజనహితాయ, బహుజన సుఖాయ' అనే బోధనలు చేసిన వీరబ్రహ్మం చరిత్రని నాటాకంగా, కాలానుగుణమై న మార్పుల్ని సాహిత్య భాషలో రాయడం మనోహరంగా ఉంది. దీనిని జవంగులవారి కథల ఆధారంగా గ్రహించి స్టేజినాటకంగా రాసానని విన్నపంలో చెప్పుకున్నారు.

వీనిలో గోవిందమ్మకు ఎరుక చెప్పేపుడు తన స్వగ్రామం పందిళ్ళపల్లి గ్రామదేవత పేరు పందిళ్ళమ్మ కాళి తో పాటు పలుకమంటుంది. ఇది స్థానికతని వదలకపోవటానికి (పు 29) నిదర్శనం .

కుండమీద, ముండమీద సూపుండేవాడు ఏమెదుగుతాడురా (పు 19)

పదిమంది బ్రతికిన బ్రతుకే బ్రతుకు (పు 25)

గుండెల్లో గునపం , కొండనాల్కి మందిస్తే ఉన్న నాల్కె పడ్డట్టు వాడ్ని కన్నాం కాని వాడి రాత కన్నామా, కడుపు చించుకుంటె కాళ్ళమీద పడతాది (పు 72), మెడికి గుదిబండ (పు 75), పైనపటారం లోన లొటారం (పు 75) మొదలైన సామెతలు, జాతీయులు స్థానికాలివి.

గాటు పేరుతో మోటి సరసమే బాగుంటుంది లేయే (పు ; 93)

నెమలి కంటికి నీరుగారితే వేటగాడికి ముద్దు (పు.107)

నీలల్లో జారి పడ్డాడికి గడ్డిపరక చిక్కిందట (పు 106)

నేతిబీరకాయలో నెయ్యి పిండటం, పెరుగు తోటకూరలో పెరుగు రాల్చడం (పు; 108)

'శశిరేఖాపరిణయము' అనే నాటకాన్ని రాయప్రోలు సుబ్బరామయ్య,[1] 'సైరంధ్రి' నాటకాన్ని గండ్రకోట శివయ్య శాస్త్రి, రాఘవేంద్రస్వామి జీవత చరిత్ర, శ్రీనివాసకన్యకాపరమేశ్వరి, శకుంతల అనే నాటకాన్ని మిడంసల నాగభూషణం , కృష్ణమాయ నాటకాన్ని కూరెళ్ళ వేంకటేశ్వర్లు గంగిశెట్టి వేంకటేశ్వర్లు మానవ కళ్యాణము నాటకాన్ని రాసారు.

చారిత్రక నాటకం :

చరిత్రలో ప్రసిద్ధులైన వ్యక్తుల జీవితాన్ని లేదా ప్రత్యేక సంఘటనలను, సందర్భాలని నాటకీకరించిన దాన్ని చారిత్రక నాటకం అనవచ్చు. ఈ నాటకాలలో పాత్రలు సాధారణంగా ఆదర్శ వంతమైన జీవితాన్ని గడిపిన ప్రముఖులు. ఇతివృత్తం ప్రసిద్ధం .

---

1. ఫ్ర. శం. శా. క్ర.రా. ఫ్ర. మూ., ప్ర. జి. రా. క. చ., పు: 52, 53.

దేశభక్తి, జాతీయ భావనాన్ని పెంపొందించడం అంతర్లీనంగా ఉంటుంది. ఏమైనా తీసుకున్న ఇతివృత్తం చరిత్రకి సంబంధించింది కాబట్టి దాన్ని చారిత్రక నాటకం అనవచ్చు. వీనిలో మిన్నకంటి గురునాధ శర్మ, కర్లపాలెం కృష్ణారావు, పింజల సోమశేఖరరావు మొదలైన వారు తమ రచనల ద్వారా ఇక్కడి నాటకరంగానికి మెరుగులుదిద్దారు. ఇక్కడి చారిత్రక నాటకాల రచయితలు బ్రహ్మం గారు, జీవనమూర్తి వంటి మునుల జీవితాన్ని నాటకీకరించారు.

అర్గళరాణి:

దీనిని 1929లో మిన్నకంటి గురునాధ శర్మ శాంతి నికేతనంలో పనిచేసినపుడు రాసారు. 'భారతి' మాసపత్రిక, ఇది చాలా ముచ్చటగా ఉందని సమీక్షలో రాసారు. దీనిలో మూడంకాలున్నాయి. ఇది వీరరస ప్రధానమైంది.సుల్తాన్ దురాక్రమాన్ని ఎదిరించి, అర్గళ కోటను కాపాడటం, రసవత్తరంగా ఉండటాన్ని శృంగార సన్నివేశాలను అభయ మిత్రుడు పూర్ణిమల పాత్రల ద్వారా రసవంతం చేశారు. ఇది రాజ పుత్రుల వీరత్వాన్ని వర్ణించిన నాటకం .

ఇది రచయిత 1929 ప్రాంతంలో రాయడం , వీరరసాన్ని ప్రధానీకరించడం , చారిత్రక ఇతివృత్తాన్ని గ్రహించడం ఉద్దేశపూర్వకంగా చేసిందే కారణం నిర్వీర్యమైన జాతిలో వీరత్వాన్ని ప్రభోదించడం , అధికారంలో ఉన్న సుల్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అస్తిత్వ వ్యక్తిత్వాలను కాపాడు కోవడానికి రాజపుత్రులు తిరుగుబాటుచేయడం గమనించాల్సిన విషయం .

వివేకానంద :

ఈ వివేకానంద నాటక కర్త కర్లపాలెం కృష్ణారావు. ఇది అపూర్వ పద్ధతిన సాగిన రచన. ఇది మృదుమధుర శైలిలో, హృదయాహ్లాదంగా భక్తి, జ్ఞాన వైరాగ్యాలను ప్రబోధించుచు మానవజీవిత రహస్యాల్ని తెలిపేది.

ప్రాచీన నాటక లక్షణాలైన నాంది, ప్రస్తావనలక్షణాలను, అంక విభజనను వదలి తీసుకున్న ఇతివృత్తాన్ని రంగాలుగా విభజించటం దీనిలో కనిపిస్తుంది. మొత్తం 9 రంగాలుగా విభజించారు. ఇతివృత్తం సమకాలీనం , చారిత్రక ప్రఖ్యాతి గాంచిన 'స్వామీ వివేకానంద' జీవితాన్ని సంపూర్ణంగా వర్ణించారు. కేవలం ' శిష్టవ్యవహారికంలో ఎలాంటి అ న్వయ కాఠిన్యం లేని సంభాషణశైలి, నాటకీయ రీతిలో రాసారు.

రామయ్య, 'భారతసత్య దర్శనం ', 'చరిత్ర నారాయణీయం ', అనే రెండు నాటకాలు ఎక్కిరాల రామయ్య నాటకాలు రాసారు. ఇవి రెండు ముద్రితాలని కవిరాధాకృష్ణమూర్తి పేర్కొన్నారు. భారతసత్య దర్శనం లో రామాయణంలోని శూద్రముని శంబూకుని ఇతివృత్తం గ్రహించి రాసారు. ఇది శైలిపరంగా సరళమైంది.

'దారిద్ర్య నారాయణీయం ': ఇది హేతువాద, అభ్యుదయ భావసంపన్నమైన నాటకం. వీరు స్వయంగా స్వతంత్ర సమరయోధులు. జాతీయోద్యమంలో భాగంగా దీనిని రాసారు. వ్రతాలు పూజలకంటే పేదవారి ఆకలే ముఖ్యమని గుర్తు చేస్తున్న నాటకం. [1]

---

1. అదే. పు: 52, 53.

పలనాటి వీరభారతం:

ఈ నాటకాన్ని పింజల నోమశేఖరరావు రాసారు. ఇది నూట ఎనభై (180) పుటల పెద్ద నాటకం . దీనిలోని ఇతివృత్తం ప్రఖ్యాతం . చారిత్రకేతివృత్తం . పలనాటి వీరభారతాన్ని గ్రహించి, శ్రీనాథుని అనుసరించి రాసారు. నాంది పద్యంలో ఒక్క శ్రీనాథునే రచయిత పేర్కొన్నాడు. దీన్ని బట్టి శ్రీనాథుడిని అనుసరించి రాసాడనవచ్చు.

అది వెయ్యేండ్ల క్రితం జరిగిన వీరగాథ. ఆంధ్ర పౌరుషం పెల్లుబికిన దాన్ని వీరరసభూయిష్ఠంగా ఒడలు గగుర్పొడిచే విధంగా చక్కని సన్ని వేశాలు కల్పించి ప్రదర్శక యోగ్యంగా రాసారు. దీన్ని వేట పాలెం పరిసర ప్రాంతాల్లో నలభై అయిదు సంవత్సరాలకు పూర్వం ప్రదర్శించినట్లు రచయిత పీఠి కలో చెప్పారు. ఇది సుమారు యభై సంవత్సరాలకు పూర్వం 'మగువ మంచాల' పేర అడుసుమల్లి శ్రీనివాసరావు. (గ్రంధాలయ మహాసారధి) కోరిక పేర చిన్న నాటకం గా రాసారు. కొంత కాలం తరువాత 'పలనాటి వీర చరిత్ర' పేర యక్షగానం రాసారు. వీనికి 'నాయకురాలు నాగమ్మ' అలరాజు రాయబారం , పలనాటి వీరపతనం . అని వీరు విడివిడిగా రాసిన వాటిని సంపుటీకరించారు.

దీనికి నాటక లక్షణాలు చాలా వరకు పట్టవు. కారణం రచయిత స్వతంత్రించి కొత్తదారులు తీసారు. అంకవిభజనకంటే, విషయ విభజన వలనే ప్రదర్శన యోగ్యత ఉంటుందని విషయ విభజన చేసారు.

ఈ నాటకంలో నాయకురాలు నాగమ్మ. అన్న భాగంలో నాగమ్మ మంత్రి పదవి - గురుదేవుడు గోపన్న - బ్రహ్మన్న స్వగతం - మాలిదేవులవేరుపాటు - బ్రహ్మన్న త్యాగం - బాలచంద్రుని హత్యా యత్నం - సంక్రాంతి ఆహ్వానం - కుక్కుట ద్యూతం - మలిదేవుల ప్రవాసం అనే అంశాలున్నాయి.

గురజాల, మాచర్ల, వీరమేడపి, కార్యంపూడి మొదలైన చారిత్రక ప్రదేశాలలో కథనడుస్తుంది. ఇరవై పురుష పాత్రలు, నాలుగు స్త్రీ పాత్రలు ఉన్నాయి. కథని వేగవంతం చేయటానికి, ప్రదర్శనా యోగ్యత కల్పించటానికి మూడు విష్కంభాలు సృష్టించారు రచయిత. దీన్ని వీరు చిన్న వయస్సులోనే రాసారు. ఇందలి నాటకీయశైలి, పాత్ర పోషణ, చారిత్రక పాత్రలకి మెరుగు పెట్టేవే.

వీరుల రక్త తర్పణాన్ని, రక్త ప్రోక్షణని రచయిత హృదయాన్ని కలచివేసే విధంగా వీర రస భూయిష్ఠంగా వర్ణించారు.

ఈ రచయిత ఈ ఇతివృత్తాన్ని గ్రహించి రాయటం యాదృచ్ఛిక మైంది. ఇందులో మలిదేవులకి వనవాసంలో ఆశ్రయమిచ్చి సైన్యాభివృద్ధికి తోడ్పడిన 'వీర మేడపి ప్రకాశం జిల్లాలోని చిన్న గ్రామం . అది వీరుల పుట్టిల్లు. నేటికి బ్రహ్మన్న నిర్మించిన చెన్నకేశవ ఆలయాలు ఈ జిల్లాలో అక్కడక్కడ కనిపిస్తాయి. ముఖ్యంగా మార్కాపురంలో పెద్ద దేవాలయం ఉంది. బ్రహ్మన్న ప్రభావం వలనే చెన్నయ్య, కార్యంపూడి వంటి పేర్లు ఇక్కడ వ్యక్తులకి కనిపిస్తాయి.

జాతి నిర్వీర్యమై యువకులు పతనావస్తకు దారితీసే, దురలవాట్లకు లోనైనప్పుడు కర్తవ్యోపదేశంలో భాగంగా మాంచాల, బాలచంద్రుల కథ నేటికీ ఉత్తేజవంతమైనది.ఆమె అబలకాదు సబల వీరపత్ని, వీరురాలు.విషయలోలురుగాకుండా వీరత్వాన్ని భర్తకు నూరిపోసి ప్రాణాన్ని ఫణంగా బెట్టిన గొప్ప దేశభక్తురాలు. నేటికి ఇది ప్రదర్శన యోగ్యమైంది.

ఆర్య చాణక్య:

ఈ ఆర్య చాణక్య నాటకాన్ని గుర్రం వెన్నారెడ్డి రాసారు. ఇందులో ఏడు రంగాలు ఉన్నాయి. ఇతి వృత్తం ప్రసిద్ధం . చంద్రగుప్తుని అలెగ్జాండరు ముందు ప్రవేశ పెట్టడం , సెల్యూకస్ వద్ద యుద్ధతంత్రాలని నేర్చుకోవటం దీనిలోని ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఇందులో మొత్తం పన్నెండు పాత్రలు ఉన్నాయి.

ఇందులో రచయిత చాణుక్యుని అవమాన తీవ్రతని సుదీర్ఘ సంభాషణల ద్వారా తెలియ జేసారు . వీరి స్వీయ దర్శకత్వంలో ఈ జిల్లాలోని పలుచోట్ల ప్రదర్శించారు. నందుని నిర్బంధించినపుడు, సెల్యూకస్ ని చుట్టు ముట్టినపుడు, వీరబలుని తనకు అనుకూలంగా మలచినపుడు, నందుని సంహరించినపుడు, కాత్యాయుని మంత్రిగా నియమించినపుడు కౌటిల్యుని నీతిని స్పష్టంగా రచయిత ప్రదర్శించారు. ఇది గద్య నాటకం. అయినా ఇందలి సంభాషణ, భాషా నైపుణ్యం . పాత్రల స్వభావానుగుణంగా రచయిత రూపొందించారు.[1]

కవి బ్రహ్మ :

తిక్కన జీవితాన్ని ఆరు అంకాలలో ఈ 'కవి బ్రహ్మ' నాటకంగా ప్రసాదరాయ కులపతి రూపొందించారు. చరిత్ర రచనకి సాహిత్యం కూడా మూలాధారమే. తిక్కన రచనలు, ఆయన సమకాలీకులు అయిన కేతన, మారన, మల్లన వంటి వారు తిక్కనను వర్ణించిన సందర్భోచితంగా ఈ రచయిత ఇందులో ఉపయోగించుకున్నారు.

ఇది సర్వ లక్షణబద్ధమైన నాటకం . నాందీ, ప్రస్తావన, సూత్రధారుడు, అంకవిభజన, విష్కంభం , చూళిక, భరత వాక్యం వంటి బహిర్లక్షణాలు పాటించారు.

తిక్కన శిష్యులు, శ్రేయోదారులు భారత రచన చేయమని అడగుట, ఆయన మహాభారత రచనకు పూను కోవడంతో నాటకం ముగుస్తుంది.

---

1. గుర్రం, వెన్నారెడ్డి . ఆర్య చాణక్య . గుంటూరు . 1951

ప్రతి భారతీయ స్త్రీ సుమంగళిగా భర్త చేతుల్లో తుది శ్వాస పిడువాలి అని కోరుకుంటుంది. అదేవిధంగా ఈ నాటకంలోనూ తిక్కన భార్య ఆనంద గౌరి ప్రాణాలు పిడుస్తుంది. వారి అ న్యోన్య దాంపత్య ఆనందాన్ని శాశ్వతీకరిస్తాను అని భారత రచన లోకానికి అందించాడు అంటారు రచయిత. ప్రసాదరాయ కులపతి వారి కల్పనాశక్తికి, వాస్తవ చిత్రణకు ఈ నాటకం గుర్తుగా నిలుస్తుంది. (1)

వీరబ్రహ్మేంద్ర విలాసము :

ఈ నాటకాన్ని గోనుగుంట కోటయాచార్య రాసారు. నాంది, ప్రస్తావనాది సర్వ లక్షణ సమ్మిళితమైన నాటకమిది. ఇది పది అంకాల సంపూర్ణ నాటకం . ప్రఖ్యాత ఇతివృత్తం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నాయకుడు. ధర్మనిరతుడు. గోవిందాంబిక నాయిక చిన వీరయ్య, మల్లమలకి దైవానుగ్రహం వలన స్వామి లభించినప్పటి నుండి చిన్న నాటి విద్య, లీలలు సిద్ధయాది శిష్యబృంధం . గోవిందాంబికతో వివాహం , జీవసమాధి వంటి విషయాలు ఇందులో చేరాయి. ఇది 1939 నాటికే రాసి ముద్రించారు. పాత్రోచిత భాష, హాస్యరస సమ్మేళనంగా పోషింపబడింది . దీనిలో 'భక్తి' ప్రధాన రసం . ఆకాశ భూషణం , చూళిక వంటి నాటక లక్షణాలు, లయగ్రాహి, ఉత్సాహమానిని వంటి అరుదైన ఛందస్సు ప్రయోగించటం , మల్లన, వెంకన వంటి గ్రామీణుల కాపుల భాష మొదలగునవి రచయిత పాండిత్యానికి, పరిశీలన దృష్టికి, సామాజిక స్పృహకి నిదర్శనం .

అర్థంలేని ఆచారాల్ని ఇందులో ఖండించారు, శూద్రులు, ముస్లింలు కూడా వేదాల పఠనం చేయవచ్చన్న సిద్ధాంతాన్ని బాగా ప్రచారం చేసారు. (2)

---

1. ప్రసాదరాయ కులపతి. కవిబ్రహ్మ. హైదరాబాద్
2. గోనుగుంట, కోటయ్య., వీరబ్రహ్మేంద్ర విలాసము. 1939.

సంభవామి యుగే ! యుగే !!

దీని కర్త కన్నెగంటి రాజమల్లాచారి. వీరు పల్నాటి సోదరకవులని ప్రసిద్ధి వహించిన వారిలో రాజలింగా చార్య గారి కుమారుడు. ఈ నాటకం ఏడు అంకాలతో ప్రఖ్యాత ఇతివృత్తంతో భక్తిరస భరితంగా ఉంది. నాందీ, ప్రస్తావన ఆది నాటక లక్షణలు రచయిత చక్కగా పాటించారు.

కాలజ్ఞాన కర్త వీర నారాయణ, వీరభద్ర స్వామి, వీరబ్రహ్మ వంటి పేర్లతో ప్రసిద్దుడు. వోతులూరు నివాస స్థానంగా ఉండి ఆధునికకాలం తెలుగు సాహిత్యంలో తత్వాల పేరుతో సాంఘిక న్యాయాన్ని ఆశిస్తూ వేమన వలె కృషిచేసిన వాడు. వోతులూరి వీరబ్రహ్మం. వారు నివసించిన వోతులూరు భక్తజనానికి యాత్రాస్థలం - గృహస్థాశ్రమంలో ఉండి తన వృత్తిని ఆచరిస్తూ భక్తి యోగాన్ని వంటబట్టించుకొని 'అహంబ్రహ్మ' అనే వేద సత్యాన్ని అనుసరించిన వారు. వీరిజీవితాన్ని రాజమల్లాచారిగారు నాటకం గా రూపొందించారు.

శృంగార , కరుణ రసాలు అకట్టినంత త్వరగా భక్తి, శాంతిలు జనులకి ఎక్కువ. కాని రచయితకి గల నైపుణ్యం చేత ఇందులోని పాత్రలని రూపొందించారు. అర్థ వంతమైన సన్నివేశాలు ఎన్నో సూచక క్రియలు చేసిన బ్రహ్మం గారి జీవితం వలె అద్భుతంగా ఈ నాటకం హృదయాన్ని ఆకర్షిస్తుంది.

ఇందులో సంస్కృత శ్లోకాలు గేయాలు ఉన్నాయి. సిద్ధయ్య, కక్కయ్య, గోవిందమ్మ మిగిలిన ప్రధాన పాత్రలు. ఈ నాటకం మొత్తం శిష్ట వ్యవహారికంలో ఉన్నప్పటికి కక్కయ్య, ముత్తి, కర్నూల్ నవాబ్ ఆస్థానంలోని ఉద్యోగుల సంభాషణలల్లో పాత్రోచిత భాషని ప్రయోగించారు.

అనుముల పల్లె జీవన మూర్తి జివిత మాహత్యము

ప్రకాశం జిల్లాలోని రాచర్ల మండలంలోని అనుముల పల్లె గ్రామ వాసి అయిన యేలం , పుల్లయ్య. ఈ అనుముల పల్లె జీవన మూర్తి జీవిత

మాహత్మ్యము నాటకాన్ని రాసారు. ఇది భక్తి, జ్ఞాన, వైరాగ్య భావాల కు త్రివేణి సంగమం . ఆస్తికులకు నిధి.

ఈ నాటకంలో తొమ్మిది అంకాలు ఉన్నాయి. ఇది పదిహేను పురుష, ఐదు స్త్రీ పాత్రలు గల బృహన్నాటకం . ఇందులోని నాయకుడు గుంటూరు జిల్లా గురజాల మండలంలో ముత్యాలమ్మ పాడు గ్రామానికి చెందిన కాశిమయ, నాంచారమ్మల పుత్రుడు, జీవకారుణ్య ముని వర ప్రసాదిుడు అయిన 'జీవన మూర్తి'.

నాటకంలో పద్యాలన్ని చక్కని శైలిలో ప్రదర్శనకు అనుగుణంగా వెంటనే అర్థం స్ఫురించేటట్లు సరళంగా ఉన్నాయి.

రాజయోగి :

ఈ రాజయోగి నాటక కర్త అంబడి పూడి లక్ష్మీనరసింహం . వీరు ఏదుబాడుగ్రామ వాసులు అయిన లక్ష్మీనరసమ్మ, రామకృష్ణయ్యల పుత్రుడు. ఈయన హరికథలు చెప్తుంటారు.

భగవద్గీతలోని రాజయోగాన్ని అనుసరించి, దైనందిన జీవితంలో ఒకరిపైన ఆధారపడకుండా, స్వవృత్తిని కొనసాగిస్తూ గృహస్థ ధర్మాన్ని పాటిస్తూ, ఆధ్యాత్మిక చింతనలో ధ్యాన సమాధిలో ఉండి ఎన్నో శక్తులను సంపాదించిన రాజయోగి వీరబ్రహ్మం వారు. ఎంతో ప్రయాసకోర్చి రచయిత చారిత్రక ఆధారాలను ప్రోవుచేసి, అనవసర వర్ణనలు లేకుండా, పాత్రోచిత భాషను పాటిస్తూ దీన్ని రాసారు.

ఇందులో వీరబ్రహ్మం , సిద్ధయ్యలకు మాత్రమే పద్యాలు, గేయాలు రాయటం , దీన్ని రంగ విభజన చేయటం , రచయిత ఈ నాటకానికి ప్రదర్శనా యోగ్యతను పెంచారు. నాటకలక్షణాలను పాటించారు. మొత్తం ఆరు రంగాలు ఇందులో ఉన్నాయి.

లోకంలో 'నందామయ గురుడనందామయ' అనే పల్లవితో వీరబ్రహ్మం , ఆయన శిష్యుడు సిద్ధయ్యల తత్వాలు ఎన్నో ప్రచారంలో ఉన్నాయి. ఇందులో ఈ రచయిత స్వయంగా ఎన్నో తత్వాలు పద్య, గేయాత్మకంగా రాసారు. ఇందులో పదమూడు పాత్రలు ఉన్నాయి.

వీరబ్రహ్మం అవతార పురుషునిగా, ముస్లిం మతస్థుడయిన సిద్ధడు, పంచమ జాతివాడు అయిన కక్కడులను శిష్యులుగా జేర్చుకొని సర్వమానవాళి ఒక్కటే అనే విశ్వనరునుగా ఇందులో చిత్రించారు. ఇందులో వీరబ్రహ్మం వారి పుట్టుక నుండి జీవ సమాధి అయ్యేవరకు గల కథని వర్ణించారు. రచయిత.

సిద్ధయ్య తండ్రి ఫకీరయ్య, ముస్లిం నవాబులు, బ్రాహ్మణుల మాటలతో పాత్రోచిత భాషని వాడారు. దీనిలో శాంత రసం అంగి , హాస్యం, అద్భుతాలు, అంగ రసాలు. ఈ రాజ యోగి నాటకం గృహస్థాశ్రమమే ఉత్తమోత్తమం అని బోధిస్తుంది.

క్రైస్తవ భక్తి నాటకాలు :

క్రైస్తవులకు పవిత్రమైన బైబిల్ లోని కథలని గ్రహించి ఎందరో కవులు నాటకాలు రాసారు. బైబిల్ మతగ్రంథమైనా అందులోని నగరాలు, వ్యక్తులు చారిత్రకాలు. ఆయా వ్యక్తుల జీవితాలను గ్రహించి మనోహర నాటకాలుగా రూపొందించారు. వీరు సాధారణంగా హిందూ సమాజంలోని అట్టడుగు వర్గాల నుండి వచ్చిన వారు. ఆయా సామాజిక, రాజకీయ, ఆర్థిక కారణాలవలన ఒక చారిత్రక అవసరంలో క్రైస్తవాన్ని స్వీకరించారు. విద్యకు దూరంగా ఉండిన, వీరు విద్యా వంతులై కవులుగా రూపొందిన తరువాత మెరుపులు మెరిపించారు. ఆయా ప్రక్రియలపై తమదైన ముద్ర వేసారు.

ఈ నేపథ్యంలో ఆదర్శవంతమైన క్రీస్తు జీవితాన్ని 'బైబిల్' లొని పూర్వభాగమైన ప్రాతనిబంధనలోని వీరగాథలని గ్రహించి నాటాకాలు రాసారు. క్రైస్తవ మతాన్ని నమ్మి, దాన్ని ఆచరిస్తూ, దాని వ్యాప్తికోసం నాటకకళకోసం వీటినిరాసారు. ఈ విధంగా ఈ జిల్లా నాటక కర్తలు రాసిన నాటకాలున్నాయి.

సాంసను - డెలీలా :

బైబిలుకు సంబంధించిన ప్రసిద్ధి చెందిన ఐతిహాసిక కథల్లోని సాంసన్ ఇతివృత్తాన్ని గ్రహించి మల్లవరపు జాన్ నాటకంగా రాసారు. ఇది ఐదు అంకాల నాటకం . దీనిలోని ఇతివృత్తం ప్రఖ్యాతం . ఇది విషాదాంత నాటకం సాంసన్ ఇస్రాయేలియుల నాయకుడు. యొహోవా దేవుని వరప్రసాదం వలనా మనోహ, మనోరమలకు పుట్టిన వాడు. స్వజనోద్ధరణ కోసం ప్రాణాలు అర్పించిన వీరుడు.

ఫిలిస్థీయులకు, ఇస్రాయేలియులకు జన్మాంతర వైరం . ఈ సాంసన్‌కుఫిలిస్థీయులతో వైరం సంక్రమిస్తుంది. దైవబలం వల్ల సర్వ శక్తి సంపన్నుడుగా , సాటి యువకులు అందరిలో గొప్ప యుద్ధ వీరునిగా గుర్తింపు పొందుతాడు.

ఆద్యంతం వీరత్వాన్ని ప్రదర్శించిన సాంసన్ విధి వశాన తన స్వయంకృత అపరాధంతో డెలీలా చేతికి చిక్కి చావుకి దగ్గరవుతాడు. ఈ విధంగా ఇది విషాదాంత నాటకం .

నాయకుని తల్లి మనోరమ, సాంసన్ భార్య సరోజ, సేవకుల్లోని మీరాఖాన్ పేర్లు మూలంలో లేనివి. సత్యవాది రచయిత కల్పనా శక్తికి నిలువుటద్దం . అహింసకు అతను ప్రతిరూపం .

దీనిలోని గద్య, పద్యాలు, గేయాలు, హృద్యమాలు, లలితాలు అని స్వామి శివశంకర స్వామి అంటారు. ఇందులో రచయిత ఫిలిస్తీయుల దౌర్జన్యం , సాంసన్ స్వజన దాస్య నిర్మూలన వాంఛ, సత్యవాది ధర్మ తత్పరతని చిత్రించారు. స్త్రీలోలత్వం , జారత్వం వల్ల కలిగే అనర్ధ తీవ్రతని ప్రేక్షకులకి ఇందులో బోధించారు. (1)

నవోదయం :

ఈ నవోదయం రచయిత గుట్టం చెన్నా రెడ్డి. వీరిది కంభం సమీపంలోని రంగాపురం వీరి నివాసం మాచర్ల. ఇది ఐదు అంకాల నాటకం . భక్తిరస ప్రధానమైంది.

నాస్తికత్వం - దైవత్వాల పట్ల గల సంఘర్షణను ఈ నాటకంలో వర్ణించారు రచయిత.

ప్రతాపుడు, అతని గురువు, ప్రేమపాలుడు, విక్రముడు, చివరలో విజయసింహుని మాటలు ఈ నాటకం భక్తిరస భరితమని తెలుపుతాయి. వీర, భయానక, బీభత్స, హాస్యాలు, అంగ రసాలు. దీనిలో గీతం , ఆటవెలది, సీస, వృత్తాలు మొత్తం నలభై పద్యాలు, ఏడు పాటలున్నాయి. అలతి సంభాషణలు, అవసరమైన చోట దీర్ఘ సంభాషణలు ఉన్నాయి

అరణ్యవాసి :

ఈ నాటకాన్ని కూడా గుట్టం చెన్నారెడ్డి రాసారు. ఇది ఐదు అంకాల నాటకం . ఇతివృత్తం బైబిలు గతమైంది. ప్రఖ్యాతి చెందింది.

ఈ యెహాను క్రీస్తుకి పవిత్రమైన బాప్తిస్మిచ్చి , జ్ఞాన స్నానం చేయించాడు. ఇతను మానవాళికి జ్ఞానోదయం కలిగించి, దైవపథ నిర్దేశం చేసాడు. మహోన్నత, ఆదర్శవంతమైన జీవితం జీవించి, నమ్మిన సిద్ధాంతం

---

1. మల్లవరప్ప, జాన్సన్. సాంసను-దెలీలా. కర్నూలు 1967

కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి. కాబట్టి వీరి చరిత్రని తెలుగు ప్రేక్షకులకందించానంటారు రచయిత గుట్టం చెన్నారెడ్డి. నాటకం చివరికి విషాదంతో ముగుస్తుంది ఆవిషాదంలోనూ యోహాను గొప్పతనం బయటపడుతుంది. ఒకరోజు స్త్రీలోలత్వానికి గురైతే ఎలాంటి దుష్టపనులు చేయనివారినా వెనుకాడడనే దృష్టాంతాన్ని హేరోను - హేరోదియాల సంబంధాల వల్ల తెలుస్తుంది.

ఇందులోని సన్నివేశాలు, సంభాషణ, పద్యాలు ప్రదర్శనానుకూలమైనవి. రచయిత స్వీయ దర్శకత్వంలో దీన్ని చాలా సార్లు ప్రదర్శించారు.

విముక్తి :

ఈ విముక్తి నాటక కర్త రావూరి రత్నకవి. తను తెలుగు పండితుడు కానప్పటికి ఈ రంగానికి తనని ఆహ్వానించింది దళితుల బాధలు, సాంఘిక దురాచారాలు,జాతి, మత వైషమ్యాలు, అప్పుడప్పుడే ప్రచారంలోకి వచ్చిన అంబేద్కరు మహాశయుని ఆలోచనాధారా అంటారు రచయిత. (పు:2).

రత్నకవి దీన్ని 1933-43 మధ్యలో రాసి ఉంటారు. దీని ద్వితీయ ముద్రణ ప్రతి రూపమే ఈ పరిశోధకునికి లభించింది. దీని రెండవ ప్రతి ముద్రణకు యేలూరి ప్రసాదరావు 1983లో ఆర్థిక సహాయం చేసారు. ఈ ప్రసాదరావు 'యథార్థవాది' అన్న శీర్షిక క్రింద క్రీస్తుని హేతువాద దృష్టితో అతనికి ఆదిమ విప్లవాదని, అతని పున రుద్ధానం నిజం కాదని, పేద జనుల ఉద్ధరణే ఆయన లక్ష్యమని మొదలైన అ మూల్య అభిప్రాయల్ని వ్యక్తపరిచారు.

ఈ నాటకంలో ఐదు అంకాలు ఉన్నాయి. తొమ్మిది పురుష, రెండు స్త్రీ పాత్రలు ఉన్నాయి. దీన్ని రచయిత సాంఘిక నాటకంగా పేర్కొన్నాడు. ఇతివృత్తం కల్పితం అంగీరసం భక్తి. దీనినే రంగ విభజన చేసాడు. క్రైస్తవ

నాటకాలలో కనిపించే ప్రార్థనా గీతం , మంగళ గీతం ఇందులో ఉన్నాయి. ఇది సాంఘిక ఇతివృత్తం అయినప్పటికి ఇది పద్యనాటకం .

ఆంగ్లేయులు భారతదేశాన్ని ఆక్రమించి క్రైస్తవమత ప్రచారానికి పూనుకొనిన రోజుల్లో ఇందులోని కథనడుస్తుంది. అధికభాగం కథ రాజ సమావేశ మందిరం , జైలు, యువరాజు శయనాగారంలో జరుగుతుంది.

కాని సుగుణశీల అహింసా సిద్ధాంతానికి సిలయమైన క్రైస్తవా న్ని స్వీకరించటం వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధించమని రాజు ని ప్రార్థిస్తుంది . చివరకు జయసేన, సుగుణశీల వివాహ లతో నాటకం సుఖాంతమవుతుంది.

దీని రచన కాలం , రచయిత సమకాలీనత కు చెందిది. ఆంగ్లేయులు భారతదేశాన్ని ఆక్రమించిన సంస్థానాధీశులు పరోక్ష అధికారులుగా సర్వ సౌఖ్యాల్ని అనుభవించారు. వారు హిందువులు కావటం. మతాధికారులు తమ స్వార్థప్రయోజనాలకు పంచములకి, శూద్రులకి చేసిన అన్యాయాన్ని స్వామిదాసు శరభాచారి సంభాషణ ద్వారా మొదటి అంకంలోనే రంగ స్థలం మీదకు తెస్తాడు రచయిత. ఈ జాతిలో తరతరాలు మోసగించబడిన జనుల విముక్తి కి మార్గం సుగమం చేసింది క్రైస్తవమంటారు.

శరభాచారి అస్పృశ్యత వర్ణం అనేవి శాశ్వతాలంటే దేవదాసు

సీ : తిరునాళ్ళ త్రోపిడిన్ తికతికలాడుచు/ వైద్యన నాప నోపాలు పడి
కాకుయానంబున కంగారు నెందుచు/ వొగ బండి దొడులో బొగిలివోయి
అధికార వృషభమంభాయన్న బెదురుచు/ జార చోరులంబేజారునొంది
మధ్య సుందరి మ్రోల మాగన్ను వేయుచు/ తేనీటి కప్పున తేలివోయి
వాలు చూపుల వెలడిచుంబనములోన/ మాల యెంగిలితిను గేదెపాలలోన

కాలి చెప్పున బొత్తుగా కనులు మూసి హడలి వోవుటలేదె యీయంటు వ్యాధి? పు:10

అని అస్పృశ్యత ఎన్ని ప్రాంతాల్లో ఏవిధంగా మంట గలిసిందో చెబుతాడు. ఈ పద్యంలోని ఆపనోపాలు, అంభా అనటం , బేజారు, మాగన్నువేయటం , వంటి పదాలు నేటికి ఒంగోలు, చీరాల, అద్దంకి ప్రాంతాల్లో విరివిగా ఉపయోగిస్తారు. స్థానిక జీవద్భాషని రచయిత భావవ్యక్తీకరణకు చక్కగా ఉపయోగించారు. ఇందులో రంగి, రంగడు, అల్లీఖాన్ పాత్రలకు గ్రామీణ భాషని ఉపయోగించారు. క్రైస్తవ్యానికి ఉన్న శక్తి, మహిమని ఈ నాటకం ద్వార రచయిత ప్రకటించారు. 'శ్రీ రామ నాట్య మండలి', ఒంగోలు వారు దీన్ని రాసిన నాటినుండి రాష్ట్రమంతట ప్రదర్శించారు. రావూరి రత్న కవి గారి ఈ విముక్తి నాటకంలో ఎన్నో పద్యాలు భావయుక్తంగా, సరళ శైలిలో రాసారు. వీరు 1.విముక్తి ప్రధాత, 2.అసూయ, 3.బిచ్చగాడు క్రిష్టియన్ లిటరేచర్ సొసైటి వారు ముద్రించిన రచనలు. 1.కుసుమకోమలి, 2.రామరాజ్యం 3.పిచ్చిమారాజు 4.మహారాణి తార అ ముద్రిత రచనలున్నట్లు ఈ నాటకం ముందుమాటలో రాసారు. ఇవేవి ఈ పరిశోధకునికి లభించలేదు. విముక్తి నాటకాన్ని బట్టి 'భావనాశక్తి, బలమైన వ్యక్తీకరణ కల ప్రతిభావంతుడైన రచయితగా చెప్పవచ్చు. ఈ ప్రాంతంలో ' నాటకం ' నటులకి ఒక ఆలంబనగా ఇది తోడ్పడిందనటం సత్యం.(1)

క్రీస్తు జననము :

క్రీస్తు జననము అనే నాటకాన్ని దేవరపల్లి నాగయ్య రాసారు. ఇందులోని ఇతివృత్తాన్ని బైబిల్లోని మత్తయి, లూకా గ్రంథాలనుండే గ్రహించారు. ఇతివృత్తం ప్రఖ్యాతం . ఐదు అంకాల నాటకమిది. అంకాలని రంగ విభజన చేసారు రచయిత. ఇందులో ఒక స్త్రీ పాత్ర, ఒక దేవతా పాత్ర తప్ప మిగిలిన వన్ని పురుషపాత్రలు. హీరోదు, మంత్రి, సేనాని, చమూపతి, గురువు వేదాచారి, పరమ దివ్య కాలజ్ఞానులు, మారన్న, సూరన్న, చిన్నాలు, యేసేపు, మరియలు ఇందులోని పాత్రలు.

---

1. రావూరి, రత్నం. విముక్తి. 1983.

వీటిలో యోసేబు, మరియమ్మ, హేరోదు పేర్లు బైబిల్ గతమైనవి. నాగయ్య మిగిలిన పాత్రలకు దేశీయం అయిన పేర్లు పెట్టారు. జ్ఞానులు, గొర్రల కాపరుల సంభాషణలు పాత్రోచితంగా నడిపించారు. ఇది భక్తిరస భరితం అయిన నాటకం గొర్రల కాపరుల సంభాషణల ద్వార హాస్యాన్ని, దేవదూత, ప్రత్యక్ష సందర్భాలలో అద్భుతాన్ని, హేరోదు ప్రాంగణంలో రౌద్రాన్ని, భీభత్సాన్ని పోషించారు.

నాందీ, భరతవాక్య పద్యాలకు బదులుగా 'శ్రీకర ! నీకేస్తుతి మహిమ", ఎన్నగతరమె నీ లీల! అనే గీతాలను రాసారు. ఈ రెండింటిలోనూ లోకం మేలుని ఆశించారు నాగయ్య.

యోసేబు, మరియల నిశ్చితార్థం . వారి ఇరువురికి దేవతా సాక్షాత్కారం క్రీస్తు జన్మాది వివరాలు చెప్పటం , జనాభా లెక్కల నిమిత్తం బెత్లేహేముకు జేరటం పశువుల తొట్టిలో క్రీస్తు జననం . ఆకాశంలో క్రొత్తగా పుట్టిన నక్షత్రాన్ని అనుసరించి జ్ఞానులు రావటం , హేరోదుని కలసి యూదుల రాజుని గూర్చి వివరిస్తారు. దేవదూత గొర్రల కాపరులకు, జ్ఞానులకు ప్రత్యక్ష మవుట వారు క్రీస్తుని దర్శించటంతో నాటకం ముగుస్తుంది. ఈ నాటకాన్ని నాగయ్య శిష్టవ్యావహారికంలో పద్య మయంగా రాసారు. పద్యాలు పాండిత్య ప్రకర్ష కోసం కాక సంధర్భోచితంగా రాసారు. దీన్ని వీరు 1972లో రాసారు. అప్పటినుండే ప్రదర్శించారు.(1)

---

1. దేవరపల్లి, నాగయ్య. క్రీస్తు జననం. మద్రాసు. 1984

పశ్చాత్తాపము :

దేవరపల్లి నాగయ్య రాసిన నాటకాల్లో ఇది రెండవది . ఈ పశ్చాత్తాపము లోని కథని బైబిలు నుండి గ్రహించారు. పరిశుద్ధ బైబిలు గ్రంధంలోని లూకా సువార్త 15వ అధ్యాయం 11 నుండి 32 వచనాల వరకుగల క్రీస్తు ప్రోక్తం తప్పిపోయిన కుమారుడు అనే ఉపకథని గ్రహించి రాసాను అని రచయిత నాటక ఆరంభంలో చెప్పుకున్నారు (పు:1,2) చిన్న కథని గ్రహించి ఐదు అంకాల నాటకంగా పెంచి రాసారు. ఇందులో పదకొండు పాత్రలు ఉన్నాయి. ఇదీ పద్య నాటకమే.

కథ బైబిలు లోనిదే అయినప్పటికి ఈ నాటకంలోని పాత్రల పేర్లు, సన్నివేశాలు సమకాలీన సమాజానికి అ న్వయించు నట్లుగా నిర్దేశించుకొని రాసారు రచయిత.

ఇందులోని కథ బైబిలుకు చెందినప్పటికి వ్యసనాలకు బానిసలు అయిన యువతకు నైతిక పిలువలు బోధించారు రచయిత. యువత తాము దిగ జారిన స్థితినుండి పశ్చాత్తాప హృదయులు కాక అహంకారంతో మరణానికి పాల్పడుతున్నారు. తండ్రులు ఎవరైనా పశ్చాత్తాపులై క్రుంగిన బిడ్డల్ని ప్రేమతో ఆదరిస్తారు. దేవుడు దారితప్పి తిరిగి మరల సక్రమ మార్గంలో నడిచిన వారినే ప్రేమిస్తాడు అనే బైబిలు నీతికి ఈ నాటకం ఉదాహరణ.

ఇందులోని కుమారస్వామి ఒక బ్రోకరు. రవిచంద్ర, రత్నాంజలి సంభాషణలలో గుంటూరు, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, చిలకలూరి పేట, మార్టూరు, చీరాల ప్రాంతాలు వస్తాయి. పైచెప్పిన ప్రాంతాలలో పత్తి, పొగాకు కంపెనీలు రావటం వల్ల గ్రామీణుల్లో విషయ లౌల్యం ఎక్కువ అయింది అని కుమారస్వామి, రత్నాంజలి పాత్రల ద్వార రచయిత చెప్పిస్తాడు. ఈ విషయం ఇంతగా రచయిత చెప్పటానికి కారణం సమకాలీన సామాజిక లొసుగులను, అదీ

తనకు సంబందించిన జాతిలో కలుగుతున్న దిగజారుడు తనాన్ని గర్హిస్తాడు రచయిత.

చింతామణి నాటకంలోని చింతామణి లాంటిది రత్నాంజలి. అయితే ఈమెకు దైవభక్తి లేదు ధనంపై అనురక్తి ఎక్కువ. రవిచంద్ర కంటె ఈమె బారిన దేవరాజు పడి భవాని శంకరం లాగా మార్పుచెంది తన అనుభవంతో సందేశమిస్తాడు.

నాటకంలో ప్రయోగించిన పద్యాల్లో ఆంగ్ల పదాలని ఛందస్సుకి అనుగుణంగా మలచిన రచయిత నైపుణ్యం గణనీయ మైంది.

ఇందులో ఈ ప్రాంత ప్రజల విశిష్టతల జీవితాన్ని ఉన్నత, నీచ కులాల తారతమ్యత లేకుండా రచయిత సోదరత్వాన్ని ప్రోత్సహించారు. ఇందలి వాతావరణం , సంభాషణలోని భాష అంతా ప్రకాశం జిల్లాకు చెందింది. ఇది వీరి పరిశీలనా దృష్టికి , జాతినిర్వీర్యతకి , అక్రమ సంబంధాల్ని చూసి ఓర్చు కోలేక వేసిన చురకలు ఎన్నో ఉన్నాయి.

దావీదు విజయము :

ఈ దావీదు విజయము దేవరపల్లి నాగయ్య రాసిన మూడవ నాటకం . దీనికి బైబిలులోని మొదటి సమూయేలు, రెండవ సమూయేలు గ్రంథాలు ఆధారం . ఇస్రాయేలియులు ఫిలిష్తీయుల అధికారం నుండి వేరుపడి కానాను దేశం జేరి రాజ్యం కూడగట్టుకొను రోజుల్లోని కథ ఇది.

ఇందులో ఐదు అంకాలు ఉన్నాయి. వాటిని రంగ విభజన జేచారు. తొమ్మిది పురుష పాత్రలు, రెండు స్త్రీ పాత్రలు ఉన్నాయి.

ఇది వీర రస ప్రధాన నాటకం . అంగ రసం అద్భుతం , భక్తి రసాలు. సమూయేలు గొప్ప ప్రవక్త, భవిష్యద్దార్శనీకుడు. దావీదు సౌలు మరణానంతరం మాత్రమే పీఠాన్ని అధిష్టించడంతో నాటకం ముగుస్తుంది.

దావీదు మంచి గాయకుడు, తంబుర వాద్యకాడు కాబట్టి సందర్భోచితంగా నాగయ్య గేయాలు రాసాడు.[1]

శిలువధారి :

ఈ కవి తండ్రి ప్రేమ, రాణీ ఎస్తేరు, మృత్యుంజయుడు, క్రీస్తు పుట్టుక, పతిత - పావనుడు, మతం , హతసాక్షి, శివులధారి మొదలైన క్రైస్తవ నాటక, నాటికలు, హీరోదు ఏకపాత్ర, గ్రామదండు అనే సాంఘిక నాటకం రాసారు. ఇవన్ని అ ముద్రిత నాటిక నాటకాలు. వీటన్నిటిలో ఈ పరిశోధకునికి ఈ శిలువధారి ముద్రిత నాటకం ఒక్కటే లభించింది. ఈ నాటకం ఒక్కటే చాలు కొర్రపాటి జే మ్స్ నాటక రచనలో ఎంతటి సమర్థులో చెప్పటానికి.

ఇందులోని ఇతివృత్తం ప్రఖ్యాత బైబిలులోని క్రొత్త నిబంధన నుండి గ్రహించారు. తన రక్తంతో జగత్కాలుష్యాన్ని కడిగిన కరుణామయుని పవిత్ర చరిత్రని దృశ్యకావ్యంగా రూపొందించారు.

ఈ నాటకంలో యేసు ఆయన శిష్యులైన పేతురు, యాకాబు, జాన్, యూదా, ఇస్రాయేలియ మతాధిపతి కైఫాస్, ఆయన మామ అన్నాస్, రోమన్ క్యురేటర్ పిలాతు, బాప్తిస్మ మిచ్చు యోహాను, భటుడు మల్కు, గువ్వల వ్యాపారి ఎల్యాకీము, యేసుతల్లి మరియ, ఆమె భర్త యోసేపు, గాబ్రియేలు దేవదూత, గ్రుడ్డివాడు, గొట్టెల కాపరులు మొదలైనవి పాత్రలు.

ప్రదర్శనానుకూలత కోసం నాటక ఇతివృత్తాన్ని పదకొండు రంగాలుగా విభజించారు. దీనిని 'శ్రీకరము పావనము దివ్యప్రేమమయము' అన్న ప్రార్థనా గీతంతో ప్రారంభించి, అదిరి పరిగిడె మరణము హల్లెలూయ అనే గీతపద్యంతో ముగించారు. ఇవి రెండు నాందీ, భరతవాక్య ప్రాయమైనవి. సూత్రధారుడు, ప్రస్తావన, అర్థోపక్షేపకాలు ఇందులో వీరు పాటించలేదు.

---

1. దే. నా., దావీదువిజయం. మద్రాసు 1987

ఇందులో యేసు క్రీస్తు పుట్టుక, ఆయన రక్తప్రోక్షణ, పునరుత్థానం వంటి అంశాలు ఉన్నాయి. ఇందులో నాయకుడు యేసుక్రీస్తు శాంత మూర్తి.

ఈ నాటకం కరుణారస భరితం అని ముందుమాటలో కరుణశ్రీ అన్నప్పటికి ప్రధాన రసం శాంతం అని చెప్పవచ్చు. క్రీస్తు పుట్టుక పూర్వమే బైబిల్ లోని లేఖనాలు ఆయన రక్త ప్రోక్షణ పునరుత్థానం ద్వారానే నరులకు ముక్తి లభిస్తుందని చెపుతున్నాయి. ఈ విషయాలు ఆయన మాటలోను స్పష్టంగా తెలుస్తుంది. శాంత మూర్తి అయిన క్రీస్తుని పెట్టిన కష్టాలు కరుణ రస భరితాలే ఆయన మరణాన్ని జయించి తెరిగి లేచినపుడు ప్రేక్షకునిలో ఆనందం కలుగుతుంది. మనస్సు శమిస్తుంది. కరుణ, అద్భుత, హాస్యరసాలు అంగాలు.

దీన్ని వీరు 'కరుణామయుడు' సినిమా కంటే పూర్వమే రాసారు. ఈ నాటకం స్థానికంగా జరుగు ఈస్టర్ పర్వదినాన ఇప్పటికి ప్రదర్శిస్తున్నారు. ఆయా నాటక సమాజాలు దీన్ని రాష్ట్రమంతట, మద్రాసులోనూ ప్రదర్శించారు. రచయితకు ఇది కీర్తి ప్రతిష్టను తెచ్చింది. ఇందులోని ప్రేతిపాత్రని బైబిల్ కి అనుగుణంగా ఎంతో నైపుణ్యంతో తీర్చి దిద్దారు. సాత్వికం , లలితం అయిన సంభాషణలు, మృదుమధురం అయిన పద్యాలు ఈ నాటకానికి అదనపు అలంకరణలు. ఇప్పటికి తెలుగు నేలలో ప్రదర్శనకి నోచుకోవటనికి ఇవే ప్రధాన కారణాలు వీరు శ్రీ యేసు నాధ ప్రభోశతకము, క్రీస్తుశిలువ బలిదానము అనే కవితాసంకలనం రాసారు. ఇవి అముద్రిత కావ్యాలు.

అనువాదనాటకం :

తెలుగు సాహిత్యానికి అనువాదం క్రొత్త కాదు. ఎక్కడ గుణాధిక్యత ఉన్న దాన్ని అనుసరించటం లో తప్పులేదు. తెలుగు నాటక రంగం ప్రారంభమే అనువాదం తో ప్రారంభమైంది. సంస్కృత , ఆంగ్ల భాష నాటక అనువాదాలు ఎక్కువ వచ్చాయి.

కాని ఇక్కడ రచయితలు మాత్రం 'సంస్కృత' సాహిత్యంలో నాటకాలను మాత్రమే ఎక్కువగా అనువాదం చేసారు.

అభిజ్ఞానశాకుంతలము :

మోచర్ల రామకృష్ణకవి స్థిరపడి, కవితావ్యాసంగం సాగిస్తుంది నెల్లూరులో. వీరి పుట్టుక మాత్రం ప్రకాశం జిల్లా ఒంగోలు తాలుకా ప్రాంతం . వీరికి సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల, భాషల్లో చక్కని ప్రావీణ్యం ఉంది. వృత్తిరీత్యా న్యాయవాది , ప్రవృత్తి కవిత్వం . బహుముఖ ప్రజ్ఞాశాలి ఇరవైకి పైగా కావ్యాలు రాసారు.

ఏ భాషలో ఉన్నా మంచి గ్రంథాలని, కవిత్వాన్ని అనువదించు కొని మన సాహిత్యాన్ని సుసంపన్నం చేసుకోవాలనేది మన నన్నయ దగ్గర నుండి అనుసరిస్తున్న మార్గం . జ్ఞానానికి, భాషాపుష్టికి , సంస్కృత భాష మూలమయింది. సంస్కృత సాహిత్యంలో సూర్య సమాన తేజస్సుతో వెలిగేవాడు కాళిదాసు. ఎందరో ప్రముఖులు వారి నాటకాలు తెలుగులోకి అనువదించనప్పటికి 'ముఖేముఖే సరస్వతి' అని పెద్దలమాట. వీరు అభిజ్ఞాన శాకుంతమలము , విక్రమోర్వశీయము , మాలవికాగ్నిమిత్రము మూడు నాటకాలని అనువదించారు.

రస సమ న్వయం తగ్గకుండా ఈ రచయిత నాటకం పెద్ద అక్షరాలతో ముద్రించారు. చిన్న అక్షరాలతో ఉన్నదానిని వదిలివేసి పెద్ద అక్షరాల్లో ఉన్నది ప్రదర్శిస్తే మూడు గంటల సమయం పడుతుందని పీఠికలో సూచించారు. ఈ విధంగా మిగతా రెండు నాటకాలలో పాటించలేదు. ఈ నాటకాలను అనువదించడానికి వీరికున్న ప్రధాన లక్ష్యం తెలుగువారు మూల రూపకంలోని రస, భావ, రమణీయకం గ్రహించి ఆనందించటనికి అంటారు.

వీరు దీన్ని 1953కి ముందునుంచే అనువదించడం ప్రారంభించారనటానికి కారణం దీని తొలి ప్రదర్శన 24-10-1953. నెల్లూరులోని

'ఆంధ్ర సభాసభ్యులు' ప్రదర్శించారు. వారే ముద్రించారు. ఈ కవి గురువు 'దుర్భసుబ్రహ్మణ్య శర్మ' కవి, పండితుడు, రామకృష్ణ కవి కన్నా ముందు శాకుంతలం అనువదించడం ప్రారంభించినప్పటికి పూర్తి చేయలేదు. శిష్యుని అనువాదం చూసిన పిమ్మట పూర్తి చేశాడట. అది ప్రౌఢం అని తన విజ్ఞప్తిలో రామకృష్ణ కవి రాసారు. ప్రఖ్యాత ఇతి వృత్తం . సర్వలక్షణ సమ న్వితమైంది.

సమూలకంగా అనువదించారు. చిన్న చిన్న పదాలతో అ న్వయ కాఠిన్యం లేకుండా రస భావ స్ఫోరకంగా నాటకాలున్నాయి. వీరి నాటకాలని చదివినా, ప్రదర్శన చూసినా ఈ అభిప్రాయం కలుగుతుంది. ఒకే శ్లోకాన్ని రెండు రకాలుగా అనువదించినపుడు 'పద్యాంతరమని' ఆ పుటకింద సూచించారు.

వైఖానసులు చక్రవర్తి కాగల పుత్రుని బడయమని దీవించడంతో నాటకానికి బీజం ప్రారంభమైంది. అది శకుంతల దర్శనంతో ప్రోత్సహించబడి విదూషకుని సహాయం వలన వ్యాప్తి చెందింది. వారి గాంధర్వ వివాహం , దుర్వాసుని శాపం , దుష్యంతుని తిరస్కారం , మేనక తీసుకువోవడం , మరీచముని ఆశ్రమం లో అయన సంరక్షణలో ఉంచడం , దేవేంద్రునికి సహాయంగా వెళ్ళి తిరిగివస్తూ ఆశ్రమం లో దిగి భరతుని చూడటం , అతనిపై వాత్సల్యం పొంగుకు రావడం , దుష్యంతుని హృదయం ఆశతో కొట్టుకోవడం, చివరకు శకుంతలతో పున: సమాగమం కావడం . కథ ఎక్కువ భాగం ఆశ్రమాల్లో నడుస్తుంది.

చతుర్థాంకంలో 'కణ్వముని' శకుంతలని కాపురానికి పంపుతూ సామాన్య మానవునిగా వర్ణించడం లోకంలోని అప్పగింతలనే సామాన్య విషయాన్ని కవి ఎంతో ప్రతిభతో వర్ణించారు. తోటి సఖీజనమేకాదు తన పెంపుడు జంతువులు, వృక్షాలు విలపిస్తున్నాయని అనడం కాళిదాసుకి ప్రపంచ ప్రఖ్యాతి సంపాదించాయి శకుంతలకు ఆవనానికి, ఆశ్రమానికి ఉన్న సంబంధాన్ని తెలిపేది. హృదయాన్ని

పిండిచేసే సన్నివేశాలు, అనుగుణమైన మాటలు ఈ నాటకాన్ని రక్తి కట్టించాయి. అనుభవం రంగరించిన సత్యవచనాలు ఇందులో ఎన్నో ఉన్నాయి.[1] ఉదాహరణకు;

విక్రమోర్వశీయము :

మహాకవి కాళిదాసు సంస్కృతంలో రాసిన విక్రమోర్వశీయము నాటకాన్ని మోచర్ల వారు రెండవ నాటకంగా అనువాదం చేసారు. అనువదకుల్లో యధాక్షర అనువాదకులు, మూల శ్లోకార్థం తెలుగులో ఇమిడినంత వరకు గ్రహించి స్వకీయ కల్పనలతో పద్యాన్ని పూరించాలనుకునేవారు. ఈ రెండు వర్గాలకు చెందిన మధ్య మార్గగామి. మూల విధేయతే వీరి అభిమతం . అయినా యధాక్షరం కావాలనే పట్టుదల వీరికి లేదు. సహజ మనోహరం అయిన వీరి శైలి స్వతంత్ర రచనలందు వలెనే ప్రసన్నమై, చెవికిని చిత్తానికి ఇంపుగొల్పు అనువాదం అన్న పింగళి లక్ష్మీకాంతం మాటలు బట్టి వీరు చేసిన ప్రతి అనువాదం పండితుల అభిమానాన్ని, పాఠకుల చిత్తాలని చూరగొన్నదని గ్రహించవచ్చు.

ఈ నాటకంలోని విదూషకుడు 'మాణవకుడు' తెలివైన వాడు. దూరం అయిన స్వర్గ వాసిని సాధించటంలో ఎన్నో మెళుకువలు చెప్పిన మిత్రుడు. మూలన్ని అనుసరిస్తూ ఈ పాత్ర ద్వారా మోచర్ల వారు హాస్య రసాన్ని పండించారు.

ఉదాహరణకు స్వర్గం గూర్చి ఇతని అభిప్రాయం స్మరింప దగినవి స్వర్గమునందేమున్నవి? తినుట లేదు, త్రాగుట లేదు, చేపలవలె తెప్పలార్పక చూచుటతప్ప ఏ మున్నది స్వర్గంలోకమున? (పు.50)

సంయోగ శృంగారం అంగీరసం . దీనిలోని చతుర్థాంకం మేఘ సందేశ కావ్యానికి సోదర ప్రాయం వంటిది. భావప్రధానమైంది. విప్రయోగ వ్యాకులిత చేతస్కుడైన నాయకుని విరహం శుద్ధ కవిత్వంగా రూపు కట్టింది. ఇదే ఈ నాటకంలోని ప్రత్యేకత.

---

1. మోచర్ల, రామకృష్ణకవి, అభిజ్ఞాన శాకుంతలము. వెల్లూరు. 1985 1954

మాళవికాగ్ని మిత్రము :

ఐదు అంకాల మాళవికాగ్ని మిత్రము నాటకాన్ని మోచర్ల వారు అనువాదం చేసారు. ఇతివృత్తం ప్రఖ్యాతం చారిత్రకం . అగ్నిమిత్రుడు నాయకుడు. మాళవిక నాయిక. ఇది కాళిదాసుని నాటకాలలో మొదటిది. ప్రయోగదృష్టి చూసినా అభూత కల్పనలు లేక అగ్రగణ్యమైంది.(1)
రామకృష్ణగారి అనువాదంలో సముద్ర గృహ సన్నివేశ కల్పన వీరి ప్రతిభకు తార్కాణంగా నులుస్తుంది.

కామశుద్ధి :

ఈ కామశుద్ధి ఏకాంకికని మోచర్ల రామకృష్ణ కవి అనువాదం చేశారు. ఇది ప్రఖ్యాత ఇతివృత్తంతో కూడింది. సంస్కృతంలో దీసిని వి.రాఘవన్ గారు రాసారు. వీరు ఇతి వృత్తాన్ని కుమార సంభవం నుండి గ్రహించారు.

ఇందులో పరమేశ్వరుడు ఫాలనేత్రాగ్నిచే కాముని దహించటం ప్రధాన కథ. ఇందులో రతి, మన్మధులు వారి స్నేహితుడు మధుడు, పరమేశ్వరుడు, నంది, ధర్మ సంవర్ధిని, అర్థసఖి, ఇద్దరు చెలికత్తెలు ప్రధాన పాత్రలు. మోచర్ల వారు బహుముఖప్రజ్ఞాశాలి. సంస్కృతాంధ్ర భాషల్లో ప్రావీణ్యంగలవారు. మృదుమధురం అయిన శైలితో శాంతరస ప్రధానంగా మూలాన్ని అనుసరిస్తూ అనువాదం చేశారు.(2)

కామోదతి :

ఇది ఎనిమిది నాటికల సంకలన గ్రంథం . రచయితలు అంబడపూడి వేంకట రత్నం . వీటిలో కొన్నిటికి సంస్కృత, ఆంగ్ల భాషలు మూలాలు, కొన్ని స్వతంత్రాలు. ఇవి గోలుకొండ, ప్రజామిత్ర, సుజాత పత్రికల్లో ముద్రించబడ్డాయి. అవి 1) మేలిముసుగు, 2) కుమ్మరిసాని 3) స్వర్ణకారుడు 4)

---

1. మో. రా. కృ. క. (అనువాదం) మాళవికాగ్నిమిత్రము. నెల్లూరు. 1972.
2. " కామశుద్ధి. మద్రాసు. 1951

అహోరాత్రులు 5) విద్యాసాధన 6) నరుడికంటె మృగం నయం 7) ఎవరు తక్కువ 8) ఆజ్ఞారాధన.

మేలిముసుగు నాటికలో భూలోకంలో సౌఖ్యం గలదని అనుకోవటం భ్రమ, ఇక్కడ మానవులు ప్రేమని వదలి స్వార్థంతో జీవిస్తారు. స్వార్థం లేనివారికి స్వర్గం లభిస్తుంది. మానవుడు పుట్టుకే స్వార్థపు ముసుగును కప్పుకునే పుడతాడు. దీన్ని వదలటనికి ప్రాణాలు అంగీకరించవని బోధించారు. అ మర, అజాత, పద్యోమృత అనే పాత్రలున్నాయి.

కుమ్రున్నిసా - ఈమె కోసం ఆరుగురు యువకులు పోటి పడగా వారికి పరీక్ష పెడుతుంది. కావ్యాన్ని రాసి పది రూపాయలు సంపాదించాలన్నది పరీక్ష. దీనిలో నెగ్గి హల్లాజ్ ఆమెను వివాహం చేసుకుంటాడు. ఇది ఫలించిన ప్రేమకు ఉదాహరణ.

స్వర్ణకారుడు - ఇది జీవిత సత్యాన్ని, నిజజీవితాన్ని వివరించే నాటకం . బదరీ, సాగర్, కార్మికుడు అనే పాత్రలున్నాయి. బదరీ సాగర్ ల అనురాగం వర్ణించాడు.

అహోరాత్రులు - ఇందులో బౌద్ధ, వైదిక భావాల మేళవింపు ఉంది. నాలుగైదు సన్నివేశాలతో మార్చిన చిన్న నాటిక. భావగీతాల వలె పఠనయోగ్యమైంది.

విద్యాసాధన - అరుణ్ అనే అతను తన కుమారుడు శ్వేతకేతునికి విద్యలన్ని నేర్పి దేశాటనం చేయమంటాడు. ఇతను దేశాటనం చేస్తూ పాంచాల దేశరాజు ప్రవహాణునితో విద్య చర్చ జరుగుతుంది. అందులో శేతకేతు ఓడి తండ్రి వద్దకు వెళ్ళి చెబుతాడు. దానికి కారణం పంచాగ్ని విద్య అని తెలిసి అరుణి రాజువద్ద విద్యను అభ్యసించి కుమారునికి నేర్పటంతో నాటిక ముగుస్తుంది.

నరుడి కంటె మృగం నయం - రాజు నగరంలో సంచరించేపుడు ఒక భవనం పైనున్న స్త్రీ చేతిలోని బిడ్డనుండి నొంగ వచ్చి అతనిపై పడుతొంది. దానికి కోపించి

బిడ్డని సింహానికి ఆహారంగా వేయమంటాడు. అయితే సింహం పిల్లవాడిని నాకుతుంది, పిల్లవాడు దాని మీసాలతో ఆడుకుంటాడు. ఇది చూసిన సభికులు నరుడి కంటె మృగం నయం అనుకుంటుండటంతో ఇది ముగుస్తుంది.

ఎవరు తక్కువ - నేటి ఆధునిక ప్రపంచ దేశాలు స్వార్థంతో పరస్పరం కలహించు కోవటాన్ని పురాతన పాత్రల చేత చెప్పిస్తాడు. రచయిత అధిక్షేపానికి ఇందులో అధిక ప్రాధాన్యతనిచ్చారు. త్రిమూర్తులు పరస్పరం ఆధిక్యత కోసం ఎవరు గొప్పని గొడవ పడతారు. వీరి యుద్ధంలో అటామిక్, కాస్మిక్, హైడ్రోజన్ శక్తులతో సన్నద్ధమై గొడవపడతారు.

ఆజ్ఞారాధన - మంత్రి చెప్పిన అజ్ఞిడనేకవి మూర్ఖ రాజుకు కవిత్వం చెప్పటానికి ప్రయత్నించి భంగపడిన ఇతివృత్తం గా గ్రహించారు. ఇందులో కవి చివర ప్రాణత్యాగం చేస్తాడు. ఇది పురుష పరీక్ష సంస్కృత నాటకానికి అనువాదం

వీరి నాటికలన్ని ప్రదర్శన యోగ్యత లేనివని, గొల్లపూడి ప్రకాశ రావు గారు వివరించారు. 1 అయినప్పటికి ఇవన్ని రచయిత ప్రతిభకి , కల్పనా శక్తికి నిదర్శనంగా చెప్పవచ్చు.

యయాతి చరిత్ర :

సంస్కృతంలో ఈ యయాతి చరిత్ర నాటకాన్ని కాకతీయ ప్రతాపరుద్రుడు రాయగా, కేతవరపు రామకోటి శాస్త్రి 1967 లో పూనాలో దీని ముద్రణ ప్రతి చూసి అనువాదానికి పూనుకున్నారు. రఘువంశంలోని ప్రఖ్యాతి చెందిన యయాతి ప్రణయ జీవితాన్ని గ్రహించి ప్రతాపుడు నాటాకంగా మలచాడు. దీనిలో పదకొండు పురుష పాత్రలు, ఎనిమిది స్త్రీపాత్రలు ఉన్నాయి. నూటయాభై ఎనిమిది పుటల పెద్ద నాటకమిది.

యయాతి నాయకుడు శర్మిష్ఠ నాయిక. శృంగారం అంగి రసం . దేవయాని, శర్మిష్ఠ , యయాతిల మధ్య ఇతివృత్తం జరుగుతుంది. నాందీలోనే గౌరీ సనాథుని ధ్యానించి భవిష్య కథని వ్యంజింప జేసారు రచయిత.

దేవయాని, శర్మిష్ఠ మంచి మిత్రులు. వీరు వేసుకున్న పందెం వల్ల శర్మిష్ఠ సేవికగా, దాసిగా పని చేస్తుంది. దేవయాని పట్టమహిషిగా ఉంటుంది. ఈమె భయం వల్ల యయాతి శర్మిష్ఠని ముందు ప్రేమించినా ఆమె వైపు చూడడు. మిత్రుడు అయిన విదూషకుని సహకారం తో ఆమెను ఉద్యానవనంలో కలుస్తారు.(1) వారిలో ప్రేమ జనించి, వియోగంతో వేగి పోతారు. యయాతి కి శుక్రాచార్యుని శాపం వల్ల అకాల వృద్ధాప్యం వస్తుంది. శుక్రాచార్యుని పాదాలు తాకగా అతనికి పూర్వ రూపం సిద్ధిస్తుంది. దేవయాని, శర్మిష్ఠలు పూర్వ కలతలు మాని కలసిపోవటంతో ఇది సుఖాంతమవుతుంది. నాటకం ఆద్యంతం ఉత్సుకతతో సాగుతుంది. మూలాన్ని అనుసరించినట్లు కేతవరపు వారు చెప్పుకున్నారు (పు 12). వీరి పద్య రచనా విధానానికి ఉదాహరణం .

రాగ వర్ణిక చేత రూప చిత్రణము
సుసాధ్యమగును - హృదయ ఫలకమ్ము నందు
కామతూలిక చేత చిత్రింపబడిన
అయిన నది సావ శేషమ్ముగనే తోచు (పు 57)

---

1. గో. ప్ర. రా. , పు. జి. సా. ప్ర. సం. ప్ర. , పు : 11

సాంఘిక నాటకం :

దేశమంతట కాలానుగుణంగా వచ్చిన మార్పు ఒంగోలు జిల్లాలోనూ వచ్చింది. ఆధునిక కాలంలో యువకులు, ఔత్సాహికులు, సాంఘిక ఇతివృత్తం గల నాటక, నాటికల పై మోజు చూపారని కప్పగంతుల మల్లికార్జునరావు గారన్నారు. తన చిన్న నాడు 'ఎదురీత' అనే నాటకం ఈ ప్రాంతంలో ప్రదర్శించిన తొలి సాంఘిక నాటకమంటారు. ఆ కాలంలో ఒంగోలు ప్రాంతంలో ఎక్కువ సాంఘిక నాటకాలు ప్రదర్శించిన వారు నీలంరాజు శ్రీనివాసరావు, జి.రామకృష్ణారావు, నీలంరాజు శేషగిరిరావు, జి.సుబ్బారాయుడు మొదలైన వారు. వీరందరు కలసి 'వివేకవర్ధిని' సమాజం స్థాపించి ఆ రోజుల్లో ఎన్నో సాంఘిక నాటకాలాడారని. వీరిలో నీలం రాజు శ్రీనివాసరావు నటుడు, రచయిత, దర్శకుడు, వారి నేతృత్వంలో ఈ సమాజం బాగా పని చేసిందని పి.యస్.కామేశ్వరరావు ఈ పరిశోధకునితో అన్నారు. అయితే వారి రచనల వివరాలు లభించుటలేదు.

ఈ ప్రాంతంలో ప్రముఖ రచయితల్లో భారతుల మార్కండేయ శర్మ, వీరు ఉపాధ్యాయునిగానే గాక ఎందరో విద్యార్థుల్ని నటులుగా తీర్చిదిద్దారు. స్వయంగా భాసుని నాటక అనువాదాలు, చంద్రగుప్త, నాయకురాలు, శ్రీకృష్ణదేవరాయులు వంటి పౌరాణిక, చారిత్రక నాటకాలతో బాటు, విచిత్ర, విచారణ, చీకటి-చంద్రోదయం , అగ్ని పరీక్ష, మాస్టర్ సి.ఐ.డి. మొదలైన సాంఘిక నాటకాలు రాసారు. వీరి 'చంద్రగుప్త' రాష్ట్రమంతట అనేక ప్రదర్శనలకు నోచుకుంది.(1)

వీరు నాటక సిద్ధాంతాలను పద్యాల్లో రాసారు. 1950-60 దశకంలో సాంఘిక నాటకాలు ఆనాడు పల్లెటూర్లలో ప్రారంభమయ్యాయి. ఆ కాలంలో ఈ ప్రాంతంలో కమ్యూనిజ ప్రభావం అధికమైంది. దీనికి ప్రధాన కారకులు నల్లూరి వేంకటేశ్వర్లు, కె.వి.రమణా రెడ్డి వంటి వారు.

'వంగ పండు' రాసిన 'భూభాగోతం ' నృత్యనాటికను యండమూరి రుద్రవీణ'ను తెలుగు నాటక రంగ స్థలంపై గ్రామాల్లోనూ వందల ప్రదర్శనలిచ్చారు'

---

1. ప్ర.జ.సా., ప్ర. ప్ర. గొ. సంప్ర. 3. ప్ర: 35-37

ఈ కాలంలో భూషణబాబు 'స్వతంత్ర భేరి, ధర్మదీక్ష, అమృత హస్తం ' వంటి ప్రసిద్ధ నాటకాలు ప్రదర్శించారు. కరవాది రంగ కవి ఆధునిక లోకం , జావో ఢిల్లీ, అందరూ అందరే' నాటకాల్ని రాసి ప్రసిద్ధులైనారు. వీరు ఈ ప్రాంతంలో నాటకరంగ వికాసానికి ఎంతో తోడ్పడ్డారు. వీరి రచనల్లో 'భూసమస్య' అధికంగా చోటు చేసుకొంది. వీరి 'అందరూ అందరే' నాటకాన్ని టిక్కెట్టు డ్రామాగా ఒంగోలులో ప్రదర్శించారు.

నాటక రంగంలో ప్రకాశం జిల్లా కీర్తిని నాటి ఔత్సాహిక కళకారులు ప్రసిద్ధి చెందిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు స్థాయికి తీసుకు వెళ్లారు.[1]

మొక్కపాటి కృష్ణమోహన్, కరవది రంగారావు, శ్రీమతి సుశీల, తైలం లక్ష్మీనారాయణ, విశ్వనాధం , వాపిలాల హరిప్రసాద్ వీరందరు కె.వి.రమణారెడ్డి గారి ప్రోత్సాహంతో 1960 ప్రాంతంలో 'నవ్యకళా సమితి'గా ఏర్పడి ప్రదర్శనలు చేసారు. వీరే ఆచార్య చింతపల్లి హనుమంత రావు గారి నాటక, నాటికల్ని ప్రదర్శించారు. చింతపల్లి 'నుడిగుండాలు', కప్పగంతుల మల్లికార్జునరావు 'జ్వాల' ఆ రోజుల్లో బాగా ప్రజాదరణ మొందాయి. ఈ నవ్యకళ సమితి లోని కప్పగంతుల, ముదిగొండ శివప్రసాద్ వంటి ప్రముఖులు నటులని తెలుస్తుంది.

1970లో ప్రజా నాట్య మండలి స్ఫూర్తి తో 'అభినయ' పేరుతో ఎమ్.పి.యన్.హరనాథరావు గారు ఒక నాటక సంస్థ ఏర్పాటు చేసి 'జగన్నాథరథచక్రాలు, క్షీరసాగర మథనం , పాపం సుబ్బారావు ఒక్కడే వంటి నాటకాలు రాసి, స్వీయ దర్శకత్వంలో పరిషత్తుల్లో ఎన్నో బహుమతులు పొందారు.

ఒంగోలు 'జాగృతి' కళా నిలయం స్థాపించిన పి.యస్. కామేశ్వరరావు నాటకాలు రాసి, నటించి, దర్శకత్వం వహించి తెలుగు నాటక రంగంపై తనవంతు ముద్ర వేసారు.

ఇసుకపల్లి మోహనరావు, మనో విశ్లేషణాత్మక సిద్ధాంతం నేపథ్యంగా చేసుకొని నాటకాలు రాసి ప్రదర్శించారు. సంభాషణల్లో, సన్నివేశాల్లో, ప్రేక్షకుల్ని ఆకట్టుకునే విధంగా రాసి మెప్పించిన రచయిత పాటిబండ్ల ఆనందరావు. ఈయన

1. మ. సు. ప్ర. జి. స. ము. మ. పు: 239-241

స్పందన ఆర్ట్స్ పేరుతో సంస్థ స్థాపించారు. వంశీ నాటక సమాజం స్థాపించిన ఆర్.కె.కఠారి మృగతృష్ణ వంటి నాటికలు రాసారు.

తొలి తరంలో ధారా రామనాథ శాస్త్రి, తల్లావజ్ఝల పతంజల శాస్త్రి గార్లు ఎన్నో నాటకాలు రాసి ప్రదర్శించారు. పతంజల శాస్త్రి కుమారుడు సుందరం తెలుగు విశ్వవిద్యాలయం లో పని చేస్తున్నారు. వీరు నాటకరంగానికి అనేక ధోరణులు ప్రయోగాల రుచి చూయించారు. ఈ జిల్లాకు చెందిన ప్రసిద్ధ నాటిక రచయితలు. వీరందరు ఇప్పుడు ఇంకా నాటకాలు రాస్తూ నాటక రంగ వికాసానికి తోడ్పడుతున్న వాళ్లు.

అటో ఇటో :

ఈ నాటక రచయిత కరవాది రంగకవి. వీరి జన్మ స్థలం తమ్మవరం వీరి పూర్వీకులది కరవది. వీరుతన చివరి రోజుల్లో తెనాలిలో నివసించారు. అభ్యుదయభావాలు కలవారు. వీరు అటో ఇటో, కరువు కాపురం , రైలుకందని ప్రయాణీకులు, పరిష్కారం వంటి నాటికలు రాసారు.

దేశభక్తితో 'అల్లూరి సీతారామరాజు' చారిత్రక నాటకాన్ని రంగ కవి రాసారు. ఇందులో నారాయణమ్మ అనే పాత్రని సృష్టించారు. వీరు రాసిన ప్రణయ నాటిక లైలా మజ్ను , దీన్ని ఆతరువాత కాలంలో పెంచి నాటకంగా రాసారు. ఇది విషాదాంత ప్రణయ నాటకం .

వీరి కీర్తికి పతాక మన దగినది. అందరూ అందరే నాటకం లోకంలో బలిసిన స్వార్థంకి పరాకాష్టని ఇందులో చిత్రించారు. పురుషుల స్వార్థానికి స్త్రీ ఏ విధంగా బలయి పోతుందో నిరూపించారు. అమాయకురాలైన కామేశ్వరిని గర్భవతిని చేసి తన స్నేహితుడైన దయానంద్ కి కట్టబెట్టలేని చూస్తాడు గంగాధర్ . ఈ విషయం తెలిసిన శేఖర్ తన నొక్కసారైనా సంతృప్తి పరచనిదే ఈ వివాహం జరగదంటారు. వీరికి ఎత్తులు పైఎత్తులు కామేశ్వరి మరణంతో శమించవు.

ఆధునిక లోకం నాటకంలో ధనికుల దౌర్జన్యాలు పేదల కడగండ్లను చిత్రించారు జగదేశం లక్ష్మీపుత్రుడు. ప్రజాహితం పేరుతో డబ్బు వసూలు చేసి

ప్రజల్ని మోసం చేస్తూ ఉంటాడు. ఈ విషయం గమనించి ప్రజానాయకుడు చైతన్య ఎదిరిస్తాడు. నాటకాంతంలో జగదేశం మారినట్లు చిత్రించారు.

వేశ్య వ్యవస్థ గురించి రాసిన నాటకం 'ఎండమావులు'. పెళ్ళి అయినా శోభాదేవి భర్తని వదలి వేరే ప్రాంతానికి వచ్చి పరిస్థితుల వల్ల వేశ్యగా మారుతుంది. నరమాంస వ్యాపారంపై బ్రతికే రాబందులు, రౌడి మల్లయ్య, రామకోటిలు, పగబట్టిన శోభాదేవి భర్త ఆమెను చంపటంతో నాటకం ముగుస్తుంది.

వీరి 'అందరూ అందరే' నాటకం టిక్కెట్టు పెట్టి ఒంగోలులో ప్రదర్శించారట. రంగకవి ఏ ఇతివృత్తం గ్రహించిన అభ్యుదయ భావాల్ని వదలలేదు. ఇది సిద్ధాంతం పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనం[34] వీరు కర్ణ, రావణ, బాలచంద్ర, కట్ట బ్రహ్మన, బిచ్చగాడు, మాయల ఫకీరు వంటి పౌరాణిక చారిత్రక సాంఘిక ఏక పాత్రలు 12 రాసి ప్రదర్శించారు.

మంచి వాళ్ళెవరు :

ఈ నాటక కర్త కర్లపాలెం కృష్ణా రావు, ఇందులో అయిదు అంకాలు 106 పుటల సాంఘిక నాటకం . దీనిలో రచయిత వేశ్యా సమస్యని గ్రహించి రాసాడు. ఇందులో అనుభవ సారమైన పలుకులకి పద్య రూపాన్నిచ్చి గీత, ఆటవెలది, సీస పద్యాలను మనోహరంగా రాసారు. రచయిత శ్రీదేవి పాత్ర ద్వారా రచయిత పరిసరాలు అనుకూలంగా లేకున్న, చెడ్డగా ఉన్న వ్యక్తి మనసు పవిత్రంగా ఉంటే మంచిగా జీవించవచ్చని చెప్పారు. సన్నివేశాలకల్పన, శిష్టవ్యావహారికం పాటించారు.

వస్త్ర నిర్మాత :

పింజల సోమశేఖరరావు ఈ వస్త్ర నిర్మాత నాటకాన్ని రాసారు. తను ఉన్నటువంటి వాతావరణం , తరతరాలుగా వచ్చిన కులవృత్తి, చేనేత కార్మికుల నాటి నేటి కడగండ్లు వీరి చేత ఈ నాటకం రాయించింది . వీరు సంప్రదాయ బద్ధులైన నాటకాలు, శతకాలు, పురాణాలు, కీర్తనలు వంటి ప్రక్రియలను చేపట్టి స్వజాతి మూలాలను దర్శించి దేవాంగులకు ఒక అస్తిత్వాన్ని చూయించిన కవుల్లో వీరొకరు. అయితే గతంలోని గొప్పదనాన్ని ఎంత పాడినా దయనీయ స్థితి పోదు

గదా. ఖద్దరు స్వదేశీ ఉద్యమానికి ఊపిరై పరాయి పాలకుల గుండెలు అదిరేలా చేసాయి. ఎంతో ఆశించి మిల్లు వోటి నుండి కాపాటి విరుద్యోగాన్ని వోగొట్టి ఇంత పని కల్పిస్తారనుకుంటే స్వజాతీయులు, నల్లదొరల పాలనలో నేత ఆది చేతి వృత్తుల వారికి నేటికి వరిగింది ఏమీ లేదు. గ్రామీణాభివృద్ధి దేశాభివృద్ధికి పట్టుగొమ్మని గాంధీ ఎంత చెప్పినా మన రాజకీయ నాయకులు నానాటికి నాగరికత పేరుతో పట్టణాలను విస్తరించు కుంటూ భౌతిక సుఖాలను అలవాటు చేస్తూ జాతిలోని కళాత్మకతని, గ్రామీణుల జీవన భృతిని దెబ్బ తీసారు, తీస్తున్నారు. ఈ వాతావరణంలో నాటక రంగంలో లేదా నాటక ప్రక్రియలో ప్రాచీన ఆధునికతలకు మధ్య విశేష ప్రయోగం తో రాసిందీ నాటకం .

తీసుకున్న ఇతివృత్తం , రంగ విభజన, సంభాషణ, వాతావరణం అంతా ఆధునికం . అయితే ఇందులో పద్యాలను రాయటం ప్రాచీనతకు ఉదాహరణ పుర్తిగా నవ్యత కాకుండా ప్రాచీనత గాకుండ రెండింటి మేలిమి ఇందులో కవి ప్రదర్శించారు. ఎనిమిది రంగాల విషాదాంత నాటకమిది. అప్పటికే పేద వారి జీవితాలని గ్రహించి కావ్యాలు రాయటం తెలుగు సాహిత్యంలో ప్రారంభమైంది. కుల దేవత, దేవాలుని గూర్చి రాసిన కవి. అతని వారసులు కాకతీయాది రాజుల కాలంలో , ఆంగ్లేయుల మిల్లు బట్ట రాక పూర్వం వ్యాపారస్తులకే అప్పిచ్చే స్థితిలో ఉండేవారు. 17వ శతాబ్దంలోని పారిశ్రామిక విప్లవం నుండి వీరి జీవితాలలో పెద్ద మార్పులు చోటు చేసుకున్నాయి. రాజు కింకరుడగు అన్నట్లు, ఓడలు బండ్లవుతాయన్న సామెతలు వీరి జీవితాల్లో నిజమైంది. చేనేత ప్రాచీన భారత చరిత్రలో ప్రధాన పరిశ్రమ. వ్యవసాయంతో బాటు నేతలోని వీరి నైపుణ్యం విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించింది. విదేశీయుల మనస్సులని ఆకట్టుకుంది. అయితే మిల్లు వోటీతో వీరి వృత్తిలో అవకాశాలు అడుగంటి సిరుద్యోగం చోటు చేసుకుంది. దరిద్ర దేవత ఇనుప గజ్జలతో కార్మికుల ఇల్లలో నాట్యమాడి వారిని ఆకలి చావులకు నెట్టింది. దినసరి ఖర్చులకు జరగని స్థితిలో అప్పులు తీసుకోవటం . అవి తీర్చలేక వోతే పేద కార్మికుల ఆస్తులు జప్తు చేసారు. ఒక వర్గం విలాసాల్లో కులాసాగా ఊరేగుతుంటే, ఆకలితో పట్టెడన్నం

కోసం పిలపించే వారు ఇంకో వర్గం . రచయిత తనకు తెలియ కుండానే నేతవారిని కార్మికులు పీడితులుగా, సుధాకర్ రావు, ప్రభాకర్ రావు, వీరయ్య, పేరమ్మ పాత్రలని చిత్రించారు. వీరి రక్తాన్ని జలగల్లా పీల్చుకొని మిద్దెలు కట్టిన వారికి చిహ్నంగా సుబ్బరాజు, అతని గుమాస్తా గోపిందు పాత్రలు కనిపిస్తాయి. ఇందులో మూడు స్త్రీ పాత్రలున్నాయి , సత్యవతి, సుబ్బరాజు కూతురు, బాల్య వివాహ వ్యవస్థ వల్ల విధి చేత కాటు వేయబడి వీనాసి తండ్రికి తప్పి పుట్టిన చదువుకున్న, సంస్కార హృదయం గల వితంతువు.

నాటకం జయలక్ష్మి గేయంతో ప్రారంభమై దరిద్ర దేవత బారత దేశాన్ని వదలి వెళ్ళు అంటూ రాసిన ఉత్పల మాలతో ముగుస్తుంది. నేతకార్మికులు చనిపోతే అప్పటికే రాజు రాజకీయ, నాయకులతో, మిల్లు యజమానులతో చేతులు కలిపిన అధికారులు వారి చావుని ఆకలి చావులుగాక ఆత్మహత్య లా చిత్రించటాన్ని రచయిత మరచిపోలేదు. ఎలాటి అభూత కల్పన లు లేకుండా సమకాలీన సమస్య ని గ్రహించి నాటకంగా సోమశేఖర కవి రాసారు. పేరయ్య కుటుంబ చిత్రణ కరుణా రస భూయిష్ఠం . హృదయాలని ద్రవింప చేస్తుంది. ఇప్పటికిఈ పాత్రలు సిల దీస్తాయి. అలోచింపచేస్తాయి. కాల, ప్రాంత పరిస్థితులలో పుట్టిన నాటకమిది.

మల్లికార్జునరావుగారు రాసిన నాటకాలు 1.నీలినీడలు, 2.యాచకులు, 3.దూరపుకొండలు, 4.సప్తపది, 5. మారని మనిషి, 6. రథచక్రాలు, 7. పట్టాభిషేకం చివరిది తప్ప మిగిలినవి ముద్రితాలు.

నీలినీడలు:

దీని ముందు మాటలో 'నాటకంలో సంభాషణలు నడిపేతీరు నాటకానికి గాని, నాటికగాని జీవనాడి వంటిది. ఈ రచయిత సంభాషణలు నడిపించటంలో సాధించిన సౌలభ్యం మిక్కిలి గణనీయ మైంది. అని పెద్దిభొట్ల సుబ్బరామయ్యగారు అన్నారు.

ఇది 88 పుటల పెద్ద నాటకం దీనిలో మొత్తం నాలుగు రంగాలున్నాయి,. మాధవరావు, కృష్ణమోహన్, పిచ్చిరాజు, పరబ్రహ్మం , రవి , జగన్నాధరి , లక్ష్మయ్య , సబ్ ఇన్‌స్పెక్టర్, హేమలత అనే తొమ్మిది పాత్రలున్నాయి.

ఇది తెలుగు నాటక రంగానికి మెలో డ్రామా ప్రక్రియని పరిచయం చేసింది మెలో డ్రామాలో ఉద్రేక పూర్వకమైన సుధీర్ఘ సంభాషణలుండటం సహజం . ఇది నటనా దృష్టితో రాసింది. దీని రచన ఒంగోలు లో ప్రారంభమై, కర్నూలులో ముగిసిందని రచయిత చెప్పారు.

హేమలత ధనవంతుల బిడ్డ, మాధవరావు అన్న కూతురు. ఇతని కొడుకు కృష్ణమోహన్. రవి, హేమలత ప్రేమించుకుంటారు. వీరి పెళ్ళికి మాధవరావు అభ్యంతరం చెబుతాడు. కాని కృష్ణమోహన్ చెల్లి మీదగల ప్రేమతో ప్రేమికుల ఇద్దరిని కలిపి చనిపోతాడు. తండ్రి ఎంత షా॥రినా వివాహంచేసుకోడు కారణం కురూపి. ఇందులో సంభాషణకే ప్రాధాన్యత. దీని ముద్రకు పూర్వం సత్య కళానికేతన్, విజయవాడ వారు ఎన్నోసార్లు ప్రదర్శించారు.(1)

మనిషిలోని అనుమానం , భయం అనేవి చిన్నగా ప్రారంభమై భూతాలుగా మారి, మనిషిని ఎలా వెన్నంటుతాయనేవి, ఆత్మ న్యూనత వంటి మనస్తత్వ చిత్రణ గల నాటకమిది.

యాచకులు: ఇందులో మొత్తం మూడు రంగాలున్నాయి. పైన చెప్పిన పాత్రల్లో వినోదం , సన్నాసి, యీరాసామి బిచ్చగాళ్లు. శ్రీపతి ధనవంతుడు, గరటయ్య పాలేరు, వేణు శ్రీపతి సుపుత్రుడు. శ్రీపతి బిచ్చగాళ్లని అడ్డంపెట్టుకొని వారి పైన లాభార్జిస్తాడు.

ఇది 1962 ఏప్రిల్ 29 న 23 వ 'ఆంధ్ర నాట కళా పరిషత్' ఉత్సవాలు అనంతపురంలో జరిగినపుడు సికింద్రబాదు 'విజయ కళా సమితి వారు తొలి ప్రదర్శనిచ్చారు. విజయవాడ, హైదరాబాదులో గల ఎన్నో పరిషత్తులు దీన్ని ప్రదర్శించాయి.(2)

1. కప్పగంతుల, మల్లికార్జునరావు. 'నీలినీడలు' విజయవాడ. 1965

2. ,, 'యాచకులు' రా. 1967

దూరపు కొండలు:

పాశ్చాత్య నాగరికతావ్యామోహ సికి, ప్రాచ్య నాగరికత పిలువలకు మధ్య స్పర్ధ ఇందులోని ప్రధాన కథ. అర్థం పర్థం లేని వ్యామోహాలకి లొంగి పోరాదంటూ మన సంస్కృతి ఔన్నత్యాన్ని యువతకు తెలియ జేస్తున్న సందేశాత్మక నాటకమిది.

సప్తపది :

ఇది మూడు రంగాల నాటకం . ఇందులో శేఖరం , సీతాపతి, శారదా, గోపయ్యలు ముఖ్య పాత్రలు. ఇది 116 పుటల పెద్ద నాటకం. ధనవంతుల, పేదవారి మధ్య వివాహ సంబంధాలు జరిగితే కలిగే ఘర్షణలు, పర్యవసానాలు దీనిలో చెప్పారు. ఆదర్శాలు వల్లె వేయటానికి కాదన్నట్లుగా వక్రమార్గాలు పట్టటాన్ని ఈ నాటకంలో రచయిత సీతాపతి పాత్రని ఉపయోగించు కున్నాడు. తను చెప్పాల్సిన సందేశాన్ని సూటిగా బలంగా వినిపించారు.

మారని మనిషి:

ఇది సంఘసంస్కరణాత్మకమైన నాటకం . సంఘ వ్యతిరేక శక్తులనబడె వర్గాలు సమాజంలో ఉన్నారు. వీరు త్రాగుబోతులు, తిరుగుబోతులు, జూదరులు, హంతకులు మొదలగు వారు. ఈ శక్తులన్ని దరిస్తానికి, వీరి ఆగడాలని అడ్డుకోడనికి మనకి యంత్రాంగం ఉంది. కాని ఇవి స్వతంత్ర శక్తులు కావు. ఈ చిన్న దుష్ట శక్తుల్ని నడిపించే పెద్ద శక్తులుంటాయి. ఆ పెద్ద శక్తిని పసిగట్టి వెలికి తీసి మారిస్తే సమాజం బాగుపడుతుంది. అంటే సమస్య ఎక్కడ ఉందో దాని మూలాల లోకి వెళ్ళి పరిష్కరించాలంటారు.

నిజాయితి పరులైన వారు సాధారణ దుష్ట శక్తుల్ని మార్చవచ్చు. కాని సమాజంలో పెద్దమనుషులుగా చలామణి అయ్యేవారు నీతులు వల్లిస్తూ, రహస్యంగా దుష్ట శక్తుల్ని నియంత్రిస్తూ వారిని పోషిస్తూ పయోముఖ విష కంభం లాంటి వ్యక్తుల మార్పుని ఆశిస్తూ రాసారు. ఈ స్వభావానికి వాసుదేవరావు, వీరిని మార్చాలనుకుని ప్రయత్నించి భంగపడ్డ కరుణాకరం , రాజయ్య, ఆంజిగాడు, గోవిందు, పార్వతీశం , కనకం పాత్రలు. కరుణాకరం ప్రయత్నించి ఒక్క అంజిగాడిని స్వగలిగాడు. కాని

అతను చివరిలో తెలుసుకున్నది 'మారని మనిషి' వాసుదేవరావు, సమస్య అక్కడుందని గుర్తిస్తాడు. కాని వారు మారరు.

ఇది ఉపంయాస ధోరణిలోను, పాత్రల మధ్యలో వచ్చె ప్రేక్షకులకి ప్రశ్నలని ప్రక్క పాత్ర ద్వారా అడిగించటం ఇందులోని నూతన ప్రయోగం . పాత్రౌచిత్యాన్ని పాటించరు. దీన్ని కె.సత్యనారాయణ దర్శకత్వంలో చాలా చోట్ల ప్రదర్శించారు.[1]

సహారా :

ఇతివృత్తంలో కథా సంవిధానంతోను, పాత్ర చిత్రణలోను, సన్నివేశ కల్పనలో, పాత్రనామ నిర్దేశంలో ప్రత్యేక వాదం అద్భుతం గా పోషించబడి అనేక పరిషత్తుల్లో ఎన్నో బహుమతులు పొందిన నాటకం 'సహారా' దీని రచయిత పాటిబండ్ల ఆనందరావు. రాజకీయ సమస్యపై గల అవగాహనకు, వ్యక్తీకరణలోగల నైపుణ్యానికి ప్రతిభావంతుడైన పరిణత రచయితగా ఆనందరావు కనిపిస్తారు.

ఎంతో పెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. ప్రజల చేత, వారికోసమే ఏర్పడింది. ఆశయం , ఉద్దేశ్యంలో ఎలాంటి భేదంలేదు. కాని ఆచరణ లోనే పూర్తిగా అపహాస్యం పాలైంది. ఇక్కడ అర్హులైన వారికే పీఠం . కాని రాజరికంలోగల వారసత్వపు పోకడలు ప్రజాస్వామ్యం ముసుగులో బ్రతుకుతున్నాయి. ప్రజాస్వామ్యంలో అధికారం ఎప్పటికి లభించే హక్కు కాదు. పైగా స్వార్థ రహిత మైన సేవా దృక్పథం గల వారే నాయకత్వ పగ్గాలు చేపట్టాలి. జరుగుతున్న వ్యవసలో అధికారం కోసం, దాన్ని స్థిరపరుచుకోవటంలో వేసే ఎత్తులు, చేసే గమ్మత్తులు, డబ్బులు, కండబలం, మోసం, కులం, మతం, మొదలగు ప్రజల బలహీనతలపై స్పారీచేస్తూ ఆనందరావు ప్రజాస్వామ్యం అందించిన అదికారాన్ని అనుభవిస్తున్నారు. ఈ రాజకీయ ఎత్తుగడలను, పదవీ వారసత్వాన్నిదాని కోసం చేసే మోసాలని చక్కగా చిత్రించారు రచయిత.

ఇందులో స్వామి, కౌటిల్య, త్రిశంకు , చిలకమ్మ , నంది, వారి తల్లి ధరిత్రీ దేవిపాత్రలు. ఇతివృత్తం కల్పితం . ప్రస్తుత ప్రజాస్వామ్యం కథ. ఇందులో

---

1. క.మ.రా. మారనిమనిషి. రా. 1970.

కుట్రలు, కుతంత్రాలు , మాటలు, సన్నివేశాలు అన్ని ప్రజాస్వామ్యంలో ని డొల్లని ప్రజాస్వామికతని వెల్లడిచేస్తాయి. రచయిత పైకి వాచ్యంకాకుండా గూఢంగా చెప్పాల్సిన విషయాన్ని ప్రేక్షకులకు చక్కగా అందించారు. పూర్తిగా ప్రతీక వాద ధోరణిలో సాగిన నాటకం పైగా బాగా ఎన్నో నాటక సమాజాల్లో ప్రదర్శించబడి బహుమతులు పొందింది. ఇందులో ధరిత్రీ దేవి భరతమాతకు ప్రతీక.

ఇక అక్షయ పాత్ర దేష సంపద, శ్రమశక్తి, రాజ్యాంగం, పదవికి ప్రతీకగా గ్రహించాలని. కందిమళ్ళ సాంబశివరావు గారు తన సిద్ధాంత గ్రంధంలో పేర్కొన్నారు.1 ఇందులో సుమారు 12 పుటల విశ్లేషణ చేసారు.

పాటి బండ్ల ఆనందరావు నాటక సంపుటి ఇందులో మానస సరోవరం , కాదు సుమాకల నీతి చంద్రిక అనే నాటకాల సంపుటిది (1)

మానస సరోవరం :

ఈ నాటకాన్ని పాటి బండ్ల ఆనందరావు రాసారు. వీరు రాసిన నాటకాలు చాలా వరకు పెదకాకాని గంగోత్రి సంస్థవారు ప్రదర్శించారు. 9-4-1990 నుండి 16-5-1993 వరకు రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లోని పరిషత్తుల్లో ప్రదర్శించబడింది.

మేనరిక వివాహాల వలన జన్యు సంబంధ వ్యాధులు రావటానికి ఎక్కువ అవకాశం ఉందని, కుటుంబ జీవితానికి విలువివ్వకుండా విచ్చలవిడిగా జీవితాన్ని అనుభవించి చివరకు అందరుండి తన వారంటు ఎవరూ లేకుండా మిగిలి పోవటం ఎంతో దయనీయం. ఇది ఇందులోని ప్రధాన వస్తువు. ఈ నాటకంలో కుటుంబ జీవనం ఆవశ్యకతని చిత్రించారు. అలాగే మేనరికాల వల్ల కలిగే లోపాలని ఎత్తి చూపించారు. సంభాషణల్లో, సన్నివేశల్లో చక్కదనం రచయిత నైపుణ్యానికి నిదర్శనం .(2)

కాదుసుమా కల :

ఇది పాటి బండ్ల ఆనందరావు రచించినదే. ఇందులో నాలుగు సీన్ లున్నాయి.ప్రకాశం సుభద్రలు మధ్య తరగతి దంపతులు. ప్రకాశం గుమాస్తా పని

---

1. కా. సా. ర., తె. న. నూ. దో. పు. (?)

2. పాటిబండ్ల, ఆనందరావు, మానససరోవరం.

చేస్తుంటాడు. మధ్య తరగతి ఫాల్స్ ప్రిస్టేజికి ప్రతి రూపం ప్రకాశం . మధ్య తరగతి కుటుంబ జీవితాన్ని ఇందులో విశ్లేసించారు. అమాయకురాలుగా కనిపించే సుభద్రలో స్త్రీ పరిపూర్ణ లక్షణాలు, వక్తిత్వం , అస్తిత్వ నిరూపణ నిండుగా ఉన్నాయి. నేటి స్త్రీవాదం సుభద్ర పాత్రలో ప్రతిఫలిస్తుంది. స్త్రీ పురుషుల సంబంధాల్లో ఉండాల్సిన అన్యోన్యతను చాటి చెప్పిన నాటకం .(1)

నీతి చంద్రిక :

దీని రచయిత కూడా పాటిబండ్ల ఆనందరావు. ఇందులో అయిదు సీన్ లున్నాయి.మధ్య తరగతి అత్యాశ, వ్యవస్థాగతమైన లోపాల్ని ఆసరాగా తీసుకొని మానసిక బలహీనతల్ని ముఖ పరిచయం ఉన్న వ్యక్తుల అవకాశవాదం చేసే ఎంతటికి దారి తీస్తుందో, కుటుంబం ఎంతగా అతలాకుతలం అవుతుందో నని విశ్లేషణాత్మకంగా రచయిత సందేశమిస్తాడు. ఈ విధంగా రచయిత ఇందులో వాస్తవ జీవితాన్ని చిత్రించారు. ఈ మూడు నాటకాలలో రచయిత ఫ్రీజ్ టెక్నిక్ ప్రయోగించారు. అంటే ఒక సన్ని వేశంలో ఒక విషయం ఒక పాత్ర చెప్పిన తరువాత సంతోషంగా కాని, విషాధంగా కాని, ఆశ్చర్యంగా కాని కలిగిందనుకోండి అప్పుడు పాత్రలన్ని ఎలా ఉన్నవి అలా బిగుసుకుపోయి కావాలసిన భావాన్ని కలుగ చేస్తాయి. దీన్ని ఉపయోగించి నీతి చంద్రికలో పుణ్య బలరాములు నిర్మల సద్గుణరావులు గా నటించడం ఇది నాటకాన్ని బలోపేతం చేసే సన్నివేశాలు సంభాషణలు ఉత్సుకతని కలిగిస్తున్నా పాఠకుని లేదా ప్రేక్షకుడిని ఆలోచింపచేస్తుంది.(2)

సిషిద్ధాక్షరి :

పాటిబండ్ల ఆనందరావు ఈ సిషిద్ధాక్షరి నాటకాన్ని 1987 తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన నాటక పోటీలకోసం రాయగా ప్రథమ బహుమతి వచ్చింది. ఇది ఆధునిక రంగంలో అద్భుతమైన విజయాలు సాధించిందని కందిమల్ల సాంబశివరావు తన సిద్ధాంత గ్రంధంలో అభిప్రాయం వెలిబుచ్చారు. దీన్ని ప్రతీకాత్మకతతో రాసారు. దీనిలోని పేర్లు సన్నివేశాలు ప్రతీకాత్మకాలే.

---

1. అదే.

2. కం.సా.రా.తె.వ.మా.దో.ప్ర: కం

కుల మత ద్వేశాలని, విభేదాలని సమాజం అనే సిఘుంటువు నుండి తొలగించాలని బోధిస్తూ రాసిందీ నాటకం . నాటాక ప్రదర్శనలో కూడా ప్రతీక ధోరణి కనిపిస్తుంది. ఇందులోని అవకాశరావు పచ్చి అవకాశవాద రాజకీయ నాయకుల కు ప్రతీక. నాటక ఆరంభంలో ఇతను వొగ వస్తున్న కుంపటి తో వచ్చి దీన్ని ఆర్పమని గగ్గోలు పెడతాడు. ఆ కుంపటిలో ఉన్న సమిదలు మనుషుల కాళ్ళు, చేతులు పైగా వొగని మాత్రమే ఆర్పమని చేతులతో వొగని తీసి బయట వోస్తూ ఉంటాడు. ఎంత వొగ తీస్తే అది ఆరుతుంది. వొగ రావటనికి కారణం అయిన సమిధలని ఒక వ్యక్తి తీస్తే ఆ కుంపటిలో అలా కాలు తూనే సామాన్యులుండాలి వొగ మాత్రం రాకూడదు. ఈ కుంపటి ఏమిటంటే ఇది కులం కుంపటి ఏ పల్లె చూసినా ఏ జిల్లా వోయినా ఏ రాష్ట్రంలో పిన్నా ..... బడుల్లో ..... ఆస్పత్రుల్లో ..... యూనివర్సిటీల్లో ... చివరకు పార్లమెంటులో కూడా ఈ కులాగ్ని గుండం మండుతూనే ఉంటుంది. రగులుతున్న ఈ కుంపటి మన కుల వ్యవస్త కు ప్రతీక. ఇందులో వచ్చే వొగలాంటిదే అస్పృశ్యత అని మిత్రా అనే పాత్ర ద్వారా ఇందులో వాచ్యం చేస్తారు రచయిత.

ఈ నాటకంలో ఎవరైతే సమస్యను రగిలిస్తారో వారే ఏమీ ఎరుగనట్లుగా గుండెలు బాదుకునే వారు. సమస్య పరిష్కారానికి ముందుకు వచ్చినవారిని నిర్వీర్యం చేసే వారు ప్రతిబింబిస్తారని సాంబశివరావు ఈ నాటకం గురించి తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. ఈ పరిశోధకునికి ఈ నాటక ప్రతి లభించలేదు. కందిమల్ల వారి సిద్ధాంత గ్రంధం నుండి అభిప్రాయాలు సేకరించడం జరిగింది.[1]

తొలివొద్దు :

ఈ తొలివొద్దు నాటకాన్ని జి.కళ్యాణ రావు రాసారు. ఇందులో ఆరు అంకాలు, నూటా ఆరు పుటలతో కూడిన పెద్ద నాటకం . దీన్ని విరసం ప్రకాశం జిల్లా యూనిట్ తరపున ముద్రించారు.

ఇందులో వర్గ సంఘర్షణని, పేడక, పీడిత వర్గాల మధ్య జరిగే పోరాటనికి విప్లవ పంథాలో దిశ నిర్దేశం చేసారు. ఇందులో పీడిత వర్గం నుండి పుట్టిన

---

1. అదే. పు: 403-405

నాయకుడు గోపి. అతని నోటి నుండి ఆ వర్గ ప్రజల మాటలు పలికిస్తాడు రచయిత, రక్తానికి రక్తమే సమాధానం, భూసమస్యను గ్రహించి రచయిత దాని లోతులోకి వోయి ఎన్నో అంశాలు స్పృశించారు.

రాళ్ళు రప్పలతో బీటలు బారిన ఈ బంజరు కోసం నీ బ్రతుకు దారవోసావు. తిన్నావో, తినలేదో ఎవరికి తెలుసు.... ఈ వొలం సాగు చేసావు వొలం మీద ఆశలు చిగురించాయి, కానీ, నీ నోటి కాడ ఇస్తరి కాకులు చించేస్తున్నాయి. (పు. 14)

ఇంగ్లీషోడు ఈ దేశాన్ని పాలించేప్పుడు పది ఎకరాలుంది భూమి, వాడు వోయాడు నీ వాడొచ్చాడు రాజ్యానికి. పదెకరాల ఆసామి రెండెకరాలకి ఎలా దిగి వచ్చాడు. ఇది దోపిడీదార్ల రాజ్యం. ప్రణాళికల్లో బలహీన వర్గాల రక్షణ, ఆచరణలో ఆ వర్గాల భక్షణ పేద వాడు మరీ పేద వాడు గా ఉన్న వాడు మరీ ఉన్నవాడుగా ఎందుకు మారుతున్నారు? (పు 40,41)

ఏటి క్రింది వొలాలు ఒకప్పుడు ఇందంతా మన తాతలది, తండ్రులది.... ఇంత పిశాల భూ భాగం మనది కాకుండా వోవడానికి ఎంత కుట్ర జరిగి వుండాలి - ఎన్ని దొంగ కాయితాలమీద మన పేద తల్లి, తండ్రుల నెత్తుటి వేలు ముద్రలు పడి ఉండాలి. (పు 84)

అలాగే ఎన్నికలు గూర్చి సిన్ను దోపిడి చేయడానికి అయిదేండ్ల కొక సారి నీ సమ్మతి సి తీసుకోడానికే ఈ ఎన్నికలు..... దోపిడి వర్గం వాడికి పనికి వచ్చేది వాడు గెలిచి నీకు న్యాయం చేస్తాడా? వాడి వర్గ ప్రయోజనాలని కాపాడు కుంటారు. మరి ఆలాంటప్పుడు అవి మనకెందుకు. ఇవి సిరుపేద కోసం కాక భూస్వాములకి, వారి ఏజెంట్లకి మాత్రమే. అందుకే ఈ బూటకపు ఎన్నికల్ని బహిష్కరిద్దాం . మనల్ని దోపిడీ చేయడానికి వాళ్ళను పీఠం ఎక్కించే ఈ విధానానికి స్పష్టి చెబుదాం. (పు 41, 42)

పీడిత వర్గ ప్రయోజనాలు కాపాడాలి అంటే మధ్య తరగతి రైతులు, పేద రైతులు, భూమి లేని రైతులు, వ్యవసాయ కూలీ లు కుల మత అతీతంగా ఒకటే

కావాలని ఆశావాహ దృక్పథం ప్రకటించారు రచయిత. గోపి, రాజయ్య, కాంతయ్య, పిచ్చయ్య పీడిత వర్గానికి కామయ్య, అతని అంగ రక్షకుడు రత్తి గాడు, సుబ్బులమ్మ, సెక్రెటరి దోపిడీ వర్గానికి చెందిన వారు. గోపి భార్య గౌరి వీరిద్దరి అనురాగపూర్వితం అయిన కల్మషం లేని జీవితాన్ని చక్కగా చిత్రించారు కళ్యాణరావు.

ఇందులో పిచ్చయ్య పాత్ర కి ఒక ప్రత్యేకత ఉంది, అతను పుట్టుక తో పిచ్చి వాడు కాదు, కామయ్య చర్యల వల్ల అతని వత్తిడి వల్ల మార్చ బడిన పిచ్చి వాడు. వాడి కామానికి బలికాగా పిల్లలు చెట్టుకొకరు, పుట్టకొకరు వోగా పిచ్చయ్య పిచ్చి వాడు అవుతాడు. ఈతని స్థితిని రచయిత చక్కని గేయ రూపం కల్పించారు.

ఏటి కేతం బట్టి / ఏయ్ పుట్లు పండించి
కూటిలో మెతుకెరుగరన్నా / నేను గంజిలో మెతుకెరుగరన్నా
కాల్జేయి కడుక్కోని / కట్ట మీద కూసుంటే
కాకి తన్ని వోయెరన్నా / కాకి పిల్ల తన్ని వోయె రన్నా
ఎట్టి చాకిరితోడ / మట్టి కలిపిన కూడు
ఎమి చేప్పేదిరన్నా / నా ఇంట్లో ఆడది
డబ్బులడిగిందాని / డొక్కలో తన్నాడురన్నా
సిండు చూలాలనే సూడడన్నా
సిండూ చూలాలది
నా యింటి ఇల్లాలు / నా వల్లో వాలింది రన్నా
తల్లీ వెళ్ళీ వోయె రన్నా / కడుపులో పిల్ల కరిగి వోయె రన్నా
//ఏటి కేతం పట్టి// (పు15 - 17)

ఇది పిచ్చయ్య జీవితం. ఇలాటివి ఎన్నో మన బ్రతుకులు పిచ్చయ్యలా కావద్దనే గోపి తిరగబడ్డాడు. రచయిత దీన్ని శ్రీకాకుళం సత్యాగ్రహానికి అంకితమిచ్చారు. దీనికి ముందు మాట ప్రజలనే రాయమంటారు రచయిత. వీరికి ఉన్న పరిశీలన శక్తి, సంభాషణా నైపుణ్యం సమస్య ని వ్యక్తీకరించటంలో రచయిత పరిణత కి ఈ తొలి పొద్దు నాటకం నిదర్శనం గా నిలుస్తుందని చెప్పవచ్చు.[1]

---

1. జి. కళ్యాణరావు. తొలిపొద్దు. ఒంగోలు. 1984.

రథచక్రాలు :

కప్పగంతుల మల్లికారున రావు రాజమండ్రి వెళ్ళిన తరువాత వారికి కె.బి.యం. హనుమంతరావు అనే అడ్వకేటు పరిచయ మయ్యారు. వారి కోరికపై ఈ రధ చక్రాలు నాటకం రాసి ఇచ్చారు.

ఇది ప్రతీకాత్మక నాటకం . కుటుంబం దేశానికి ప్రతీక ప్రతివాడు దాన్ని తలా ఒక వైపు లాగు తుంటారు. దేన్నయినా ఒక వైపు లాగాలి. అలా లాగినప్పుడే అది ప్రయాణిస్తుంది. ఈ ఉద్దేశంతో ఒక కుటుంబాన్ని గ్రహించాడు ఇందులో రచయిత. ఈ నాటకం ద్వారా దేశంలోని ప్రజలకు అంకిత భావం , సమైక్యత భావం ఉండాలని బోధించారు రచయిత. ఈ నాటకానికి ఆంధ్ర నాటక కళా పరిషత్తులో ఎన్నో బహుమతులు వచ్చాయి.(1)

స్వతంత్ర భేరి :

ఈ స్వతంత్ర భేరి నాటకాన్ని భూషణ బాబు రాసి ప్రజా వాహినికి అంకిత మిచ్చారు దీని ద్వారా తనకు గల స్వతంత్ర్యేచ్ఛ ని, సామాజిక స్పృహ ని చాటారు. దీనిలో నాలుగు రంగాలు పది పాత్రలు ఉన్నాయి.

ఈ నాటకంలో విప్లవం అంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడటం కాదు? మనకు రావలసిన హక్కుల్ని తగవులాడి సంపాదించు కొని, మానవ జీవితాన్ని సుఖవంతంగా నడపటమే విప్లవ సందేశం అంటారు రచయిత. పీడిత ప్రజ సర్వ హక్కుల్ని పెట్టుబడి దారులకు ప్రభుత్వానికి తెలిసే విధంగా చేయటం వారికి మానవ సమాజ ధర్మాలు తెలియజేయాలంటారు. పై వర్గం నుండి మానవ హక్కులు వొందే వారకు, వారు గుర్తించే విధంగా చేయటం పీడితులకు శ్రేయోదాయకం అంటారు. ఈ రెండు వర్గాల మధ్య జరిగే సంఘర్షణ పూర్తయినప్పుడు సుఖ సామ్రాజ్యం వర్ధిల్లుతుంది అంటారు.

ఈ నాటకానికి రాం షా ప్రవేశిక రాస్తూ ' అణచి ఉంచటానికి సర్వ విధాల ప్రయత్నించే భౌతిక శక్తుల కిరాతకత్వంలో, కొన ప్రాణంతో తన అసమ్మతి ని సూచిస్తూ వేసిన వొలి కేక యే ఈ స్వతంత్ర భేరి నాదం. దీనికి ఆ గౌరవం ఉంది

---

1. క.మ.రా. రథచక్రాలు .

అన్న వారి మాటాలను బట్టి రచయిత పీడిత వర్గ కష్టాల వైపునుండి మాట్లాడేవాడుగా స్పష్ట పడతాడు. రచయిత ఆశావాద దృక్పథానికి , రక్త రహిత విప్లవ వాదిగా , మిత వాది గా ఈ నాటకం మన ముందు నిలుస్తుంది. వీరు మార్పుని ఆవ్వానించే వారని ఇందులోని పాత్రల ద్వారా కనిపిస్తారు. ఇందులోని స్త్రీ పాత్రలు కేవలం ఏంటింటికే కాక క్రియా శీలకంగా పురుషపాత్రలకి చేదోడు వాదోడుగా తోడ్పడ్డాయి.

ఇందులో రచయిత సందర్భోచితంగా, అర్థవంతంగా సన్నివేశాలు, సంభాషణలు చిత్రించారు. దీనిలో పదహారు గేయాలున్నాయి. బిక్షకుడు, కుర్రవాడు పాత్రల ద్వారా రచయిత తన అభిప్రాయాలను వ్యక్త పరచారు . ఈ నాటకం బిచ్చమేయండి బాబు తో ప్రారంభమై ధనా ధనా మని స్వతంత్ర భేరీ మ్రోగింది (పు 68) తో ముగుస్తుంది. స్వతంత్ర భారతంలో పేదలకు స్వాతంత్ర్యం నేతి బీరకాయలోని నేతి చందం అని నిరూపిస్తూ, 'ధర్మ చక్రం దొర్లుచూ వచ్చి దరిద్రులనణచింది స్వతంత్ర మిచ్చిందా?

స్వతంత్ర మంటే ఇదియే నంటు సాధుల పీల్చిందీ
పెద్దల స్వతంత్ర మా? /పేదల మాడ్చిందీ
పేదలు నిలిచే స్వతంత్ర బాటను
భేరీ మ్రోగిందా.....
కష్టా జీవులకు కారాగారాల్
సత్య జీవులకు చావును బ్రతుకును
సృష్టించే ఈ ధర్మ చక్రం దొర్లింది, క్రిందకు దొర్లింది
//ధర్మ చక్రం//

అంటూ పీడిత ప్రజల పక్షం రచయిత నిలిచాడు. (1)

భూషణ బాబు స్వతంత్ర భేరితో బాటు ధర్మ దీక్ష, అమృత హస్తం ఏంటి ముద్రిత నాటకాలు రాసారు. ధర్మాన్ని ఉద్ధరించడానికి పట్టిన దీక్ష వలన తన నాటకానికి ధర్మ దీక్ష అని పేరు పెట్టారు. దీనిలో నాయకుడు ప్రసాద్. గ్రామాల్లో రాజకీయ నాయకులు ఆడే అన్యాయాలకి అడ్డు తగలటమే దీక్ష గా వహించాడు. ఈ

1. భూషణబాబు. స్వతంత్ర భేరి. ఒంగోలు. 1951.

కార్య నిర్వాహణలో ఇతని ప్రేయసి రమ తోడ్పడుతుంది. దీనిపై తన అభిప్రాయాలను వ్యక్తీ కరిస్తూ గోపీచంద్ ' ఈ నాటకం వీరి తొలి ప్రయత్నమైనప్పటికి కథ నడపటంలో గాని రంగ విభజనలో, సంభాషణలో సిద్ధ హస్తులు నడిపినట్లు నడిపారన్నారు.

భూషణ బాబు కోస్తా ఆంధ్ర ప్రాంతంలో జన్మించినప్పటికి ప్రత్యేక తెలంగాణాని అకాంక్షిస్తూ తల్లీ బిడ్డలు అనే మరో నాటకాన్ని రాసారు. ఇందులో తెలంగాణా గ్రామాలలోని ప్రజల్ని నైజాం నవాబు పీడించిన విధానాన్ని హృదయం ద్రవించే విధంగా చిత్రించారు. ఇందులో రచయిత ఒక తల్లి కడుపున పుట్టిన వారందరు ఒకే విధంగా ప్రవర్తించరనే human element ని చిత్రించారు. శాంతమ్మ కొడుకులు ఇద్దరు దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాడితే, మూడవ వాడు అధికారుల అడుగులకి మడుగులొత్తుతాడు. ఇందులో ప్రాణ స్నేహితులలో గల నిస్వార్థ స్నేహాన్ని చిత్రించారని గొల్లపూడి ప్రకాశ రావు అన్నారు. వీరి అ మృత హస్తం చారిత్రక ఇతివృత్తం గల నాటకం. శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి కథ.[1]

క్షీరసాగర మధనం :

ఈ క్షీరసాగర మధనం నాటకాన్ని ఎం . వి. ఎస్. హరనాథ రావు రాసారు. కుల మతాలు కూలిపోతున్న ఈ రోజుల్లో ఇంకా బ్రాహ్మణ్యాన్ని పట్టుకు వ్రేలాడే సంప్రదాయ, పూర్వాచార పారాయణులు ఉన్నారు. వీరికి అడుగడుగున అన్ని కష్టాలే వారనుకున్నట్టు జీవించలేరు, సమాజంలో కలవలేరు. కాలానుగుణంగా జీవితాన్ని మార్చుకోవాలి. అలా రాజీ పడలేని వారి జీవితాలు విషాదాంతాలు అవుతాయి, అనే నేపథ్యంలో ఈ నాటకం రాసారు. సంప్రదాయాన్ని గూర్చి, కులం కట్టు బాట్ల గూర్చి సుదీర్ఘ చర్చ జరపకుండా రచయిత తనకున్న ప్రతిభతో బలమైన సన్నివేశాలు, సంభాషణా నైపుణ్యంతో కళాత్మకంగా ఇతి వృత్తాన్ని తీర్చారు.

1972, 1982 మధ్య ఈ నాటకం ఆంధ్ర దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రదర్శించారు. తెలుగు నాటక రంగంలో క్షీరసాగర మధనం

---

1. గొ.ప్ర.కా., ప్ర.జి.ఈ.ప్ర.(సం).పు: 38-42.

సంచలనాలని కలిగించిన నాటకం. దీనికి 1982లో ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు లభించింది అని సుబ్బరామ రెడ్డి గారు పేర్కొన్నారు.(1)

హరనాథ రావు ఒంగోలు లోని శర్మ కాలేజిలో చదివే రోజునుండే మంచి నాటకాలను తెలుగు నాటక రంగానికి అందించారు. 'వీరు చక్కిలిగింతలే కాదు, చెళ్ళున చరిచే కొరడా దెబ్బల వంటి మాటల తూటలను శరసంధానంగా ప్రయోగించినవారని కందిమళ్ళ సాంబశివరావు అన్నారు.

హరనాథ రావు ఈ నాటాకంతో పాటు జగన్నాథ రథ చక్రాలు, బూచి, జనారణ్యం వంటి నాటకాలు, లేడి పంజా, నైవేద్యం , అంతం కాదిది ఆరంభం వంటి నాటికలను రాసారు. వీరు తన నాటకాలలో ప్రధాన పాత్ర పోషిస్తూ, దర్శకత్వం వహిస్తూ అయా పరిషత్తులలో ప్రదర్శనలు చేసారు. వీరి రచనలలో జగన్నాథ రథ చక్రాలు, యక్షగానం చిరస్థాయి గల యశస్సును అందించాయి. వీరు తెలుగు సినిమా దర్శకులు అయిన టి.కృష్ణ తో కలిసి పని చేసారు. వీరు కూడా సినిమా రంగానికి వోయి ఆయా సినిమాలలో పాత్రలు ధరించటంతో పాటు, కొన్ని కథలు, మాటలు అందించారు.

<u>డియర్ ఆడియన్స్ సిన్సియర్లీ యువర్స్:</u>

ఈ నాటక ప్రక్రియలో మనో విశ్లేషణాత్మక పద్ధతిని ప్రవేశపెట్టి కృతకృత్యులైన ఇసుకపల్లి మోహన రావు ఈ జిల్లాకు చెందిన వారు. వీరు ఏడు నాటకాలు రాసారు. అవి ; 1.ఓబూతు 2.డియర్ ఆడియన్స్ సిన్సియర్లీ యువర్స్ 3.ది గేమ్, 4.పురుషార్థం 5.తర్జన 6.మర్యాదస్తులకో నాటకం 7.శ్వాస ఇందులో దిగేమ్, శ్వాస అ ముద్రితాలు. ముద్రిత నాటకాలు అందుబాటులో లేవు , వారికి సంబంధించిన అంశాల్ని రచయిత స్వయంగా చెప్పినవి. అలాగే ఆయా పరిశోధనల్లో లభించిన ఆధారాలను ఈ పరిశోధకుడు గ్రహించాడు.

వీరి రచనల్లో పరమోత్కృష్టమైంది 'డియర్ ఆడియన్స్ సిన్సియర్లీ యువర్స్'. దీన్పై జీన్ పాల్ సాత్రే ప్రతిపాదించిన అస్తిత్వ వాద ధోరణి, మనిషి వ్యక్తిగతమైన మానవ స్థితి, భౌతిక జీవితం కలిపిన ఉనికి వాదం తో పాటు

---

(1) గుం.సు.రె., ఆ.తె.నా. పు: 218-219.

అర్థక్లిష్టత..... అన్యోన్యకాఠిన్యంతో ఉండే మనస్తత్వ శాస్త్రాన్ని నాటక ఇతివృత్తంలో చొప్పించి నూతన ప్రయోగం చేసి తరువాత వారికి మార్గ దర్శకమైనారు.

రచయితగా ఇసుకపల్లి వారి విశ్వరూపం ఇందులో బయట పడుతుందని కందిమళ్ళ సాంబశివరావుగారు పేర్కొన్నారు. నాటకం ఆద్యంతం ప్రేక్షకుల్ని ఆలోచింపచేస్తుంది. దీనిలో రచయిత మహతి మనస్సులో జరుగుతున్న అంతర్మథనం , భావ సంఘర్షణ పాత్రలుగా రూపుదిద్దుకున్నాయి. మానవ ప్రవర్తన చాలా విచిత్రమైంది. క్షణక్షణానికి మారే భావాలు అతినీచమైన హేయమైన ఆలోచనలు ఎంత ప్రమాద స్థాయికి తీసుకువెళతాయో ఇది వివరిస్తుంది. స్త్రీని ఆట బొమ్మగా చూస్తె వాడు మృగ తుల్యుడని కామవాంఛ పరదాల చాటున స్వార్థతత్వం , రాక్షస ప్రవృత్తి కలసి ఉండటం , కుటిలత్వం , క్షణానికి మారే రంగులు స్వభావం కలగలిపిన ద్వంద్వ ప్రవృత్తి అతని నైజం . తను సుఖపడడు ఇతరులని సుఖ పడనివ్వని తత్వం ఇటువంటి అంశాలన్ని ఇందులో నిబిడీకృతమయ్యాయి.[1]

ఓ బూతు :

ఇసుకపల్లివారు 1976లో 'ఓ బూతు' అనే పేరుతో నాటకం రాసారు. ఇది తెలుగు నాటక రంగంలో సంచలనాన్ని కలిగించింది. మనస్సు అంతర పొరల్లోని సుషుప్తావస్థలో ఉన్న కోరిక ను మనో విశ్లేషణ ద్వారా తీసుకొచ్చే మనస్తత్వ ప్రధాన నాటక మిది.

యవ్వనోద్రేకంలో యువతీ యువకులు పరస్పరం ఆకర్షించబడితే సంఘం స్త్రీ వైపే వేలెత్తి చూపిస్తుంది. పురుషుణ్ణి పట్టించుగోదు. సమాజం , నీతి స్త్రీ, పురుష భేదం లేకుండా ఇద్దరికి వర్తింప జేయాలనే ఉత్తమ సందేశంతో పాజిటివ్ దృష్టితో సమస్యను, స్త్రీ ప్రాధాన్యతని వ్యక్తీకరించిన నాటకమిది. ఇందులోని స్త్రీ పాత్ర వరలక్ష్మి ఆమె మాటల్లో మీరు పెళ్ళి, భార్య అనే మాటలకిచ్చే గౌరవం ఆడదానికి ఇవ్వలేరు. మగవాడు శీలంగల ఆడది భార్య కావాలని ఎంత నిష్ఠగా ఉంటాడో అంతే పట్టుదలతో శీలం చెడని భర్త కావాలని ఆడదీ కోరితే ఈదేశంలో 75 శాతం మగవాళ్ళకు పెళ్ళిళ్ళుకావు. మిగతా ఇరవై ఐదు శాతం అవకాశంలేని వాళ్ళు,

---

[1] కందిమళ్ళ, సాంబశివరావు. తె. నా. ను. దో. ప్ర. , పు: 522-523.

పిరికివాళ్ళు, నపుంసకులు. అలాంటి వారు నీ శీలం చెడి పోయిందని నా చుట్టు చేరి నానాగోల చేస్తూ నా వ్యక్తిత్వాన్ని, సాంఘిక అలవాటుగా తీర్చమని ఆ ఇద్దరి వెధవల కాళ్ళ మీద పడమంటున్నారు. అలాంటి వాళ్ళు కట్టె నామ మాత్రపు మాంగల్యం లేకుండా నేను బ్రతక గలను అంటుంది. పక్షపాతంతో మీరు గడిపిన మీ అనుభవాల తప్పులను ఒక్కసారి నెమరు వేసుకోమంటున్నాను..... స్త్రీ పురుష భేదాలు ఒక్క శరీరాకృతిలోనే తప్ప ..... ఆలోచనల్లో కాదని గుర్తుంచుకోమంటున్నాను. ఆనందాన్ని పొందడానికి ఇద్దరు కలిసి చేసిన పనిని వర్తమానపు వ్యవస్థ భయంవల్ల పక్షపాతంలో ఒకరిని మాత్రమే హీనంగా చూడవద్దు అంటున్నాను. ఈ విధమైన ఇతివృత్తం పరంగానే గాక సన్నివేశకల్పనలో, సంభాషణ నైపుణ్యంతో కొత్త ధోరణికి నాంది పలికి తరువాత వారికి మార్గ దర్శకమైంది. ఇది ఒక సంవత్సరం పాటు అన్ని పరిషత్తుల్లో జైత్రయాత్ర జేసింది.[1]

దిగేమ్:

ఆదిమానవుడు, మానవి దగ్గర నుండి అధికార వ్యవస్థ (power structure) ఎలా మారుతూ వచ్చిందన్న విషయం ఇందులో చెప్పారు. ఇందులో మూడు రంగాలున్నాయి. మొదటి రంగం అడవిలో జరుగుతుంది. ఆ కాలంలో స్త్రీ ఆకలితో జంతువుని కొట్టి చంపినపుడు ఇద్దరూ పంచుకొని తినటం . రెండవ రంగంలో బలవంతుని దే రాజ్యం అన్నమాట్రానికి కట్టు పడిన రాచరిక వ్యవస్థని చూయించారు. ఇక్కడ జరిగిన పని విభజన పాత్రలని అలాగే గ్రహించి ప్రతీకాత్మకంగా బలం గలవాడు, కీర్తికాంత, మూర్ఖంగా పనిచేసి అబుద్ధుడు; స్వార్థపరుడు, వాణిజ్యుడు, అస్త్ర విధుడు మూడవ రంగంలో అధికారం ప్రజాస్వామ్యం వైపు పయనించినప్పటికి అది అందరికి అందు బాటులోనికి రాకపోవటాన్ని వివరించారు.

ఇందులో స్త్రీపై మగవాడి అధిక్యత ప్రారంభమైనప్పటినుండి, ప్రజాస్వామ్యంలో కార్మికుల కోసం ఏర్పడిన ట్రేడ్ యూనియన్ లు వాటి లీడర్లు అ స్ముడు పోయి కార్మికులని మోసం చేయటాలు ఉన్నాయి. నేటి పాలకులు పాలితుల

1. సం, సు. రా. రె. ఉ. తె. నా. పు: 218.

క, మ. రా. స్త్రీ. మా. పు: 23

క, సాం. రా., తె. నా. మూ. దో-ప్ర., పు: 522

స్థితుల్లో కాస్ట్యూంస్, మారాయి. అంతే కాని లీడర్ల బట్టి కాకుండా స్వతహాగా ఆలోచించి వ్యక్తి నిర్ణయం తీసుకోవాలంటారు. నేటి మానవ మనుగడను విశ్లేషణాత్మకంగా వివరించారు. ప్రతిదానికి ఏదో ఒక కార్డు కావాలి, కులం కార్డు, ఎంప్లాయి కార్డు, బ్యూరోక్రసి బలంకోసం ప్రతీకగా నాయకుని అనుసరించటం , బూర్జువా మనస్తత్వం , అలాగే డిగ్రీలు , ప్రతిభా జనాల్ని మోసం చేయటానికి వాహకాలుగా మారాయి అని ఇందులో విమర్శించారు.

పురుషార్థం :

ప్రాచీన కాలం నుండి భరత దేశంలో వ్యక్తి జీవిత కార్యక్రమాన్ని చతుర్వేద పురుషార్థాలు నిర్దేశించాయి. కానీ ఆదునిక కాలంలో ధర్మ, అర్థ, కామ మోక్షాల్లో అర్థానికే ప్రాధాన్యత పెరిగి, మిగిలినవి తెరవెనక్కై వోయాయని పురుషార్థం అన్న నాటకంలో చిత్రించారు. ఇతివృత్తం స్టార్ హోటల్ లో జరుగుతుంది.

తర్జని :

కన్యాశుల్కం నుండి కట్న సమస్యని ఏదో విధంగా రచయితలు ఖండిస్తూనే ఉన్నారు. ఈ విషయాన్ని గ్రహించి నూతన పద్ధతిలో రచయిత ట్రీట్ చేయటం ద్వారా కళాసాగర్ త్రైవార్షిక అవార్డు 1982లో తర్జనికి లభించింది. సముద్రయ్య (తండ్రి) చలపతి (కొడుకు) అతని తమ్ముడు శివుడు మొదలైన పాత్రలున్నాయి. మొత్తం మూడు రంగాల నాటకమిది.

"మర్యాదస్తులకు ఓ నాటకం " ఇందులో నాలుగు రంగాలున్నాయి దీనిలో ప్రధాన సారాంశం మానవ సంబంధలు ఆర్థిక సంబంధాలు గా మారి కుళ్ళి వోవటం , ఒక ఇంట్లో సంపాదించేవారు ఒక్కరుండి ఆరుగురు అతనిమీద బ్రతికే ఆడపిల్లలుంటే జరిగేది. దీన్ని ఆమె సినిమాగా ఇ.వి.వి.సత్యనారాయణ (దర్శకత్వం) తీసారు. దీనికి మాటలు ఇసుకపల్లి వారే రాసారు.

ఇక వీరి చివరి నాటకం నమ్మకమే ప్రధానమంటు "శ్వాస" నాటకాన్ని రాసారు. వీరు ప్రాధమికంగా నటులు. ప్రముఖ దర్శకుడు స్వర్గీయ టి.కృష్ణ క్లాస్

మేట్ . చైతన్యా ఆర్ట్స్ లో వీరు పని చేసారు. కృష్ణగారిది ప్రకాశం జిల్లాలోని కారుమంచి గ్రామం .

హరనాథరావు, ఇసుకపల్లి, టి.కృష్ణ, మాదాల రంగారావు వంటివారు ఒంగోలు శర్మ కాలేజి రంగ స్థలం నుండి కళాకారులుగా వచ్చి ప్రఖ్యాతి గాంచిన వారని భావించవచ్చు.

సాలెగూడు :

కప్పగంతుల మల్లికార్జున రావు ఈ సాలెగూడు నాటకాన్ని రాసారు. వీరు నటులుగా జీవితాన్ని ప్రారంభించి ఒంగోలు శర్మ కళాశాల, ముఖ్యంగా గుంటూరు హిందు కళాశాల రంగస్థలం ఆసరాగా ఎదిగారు. ఆ రోజుల్లో వీరికోసం ప్రత్యేకంగా స్కాలర్ షిప్ ఇచ్చారట, కారణం పేదవారు కావటం . వీరిది ప్రకాశం జిల్లా లోని కారు మంచి. వీరికి గల నటనానుభవం అప్పటికే అడపాదడపా కథలు రాయటం , అవి ఆంధ్ర ప్రభ, భారతి వంటి పత్రికల్లో ముద్రితమయ్యాయి. వీటి ప్రోత్సాహంతో సాలెగూడు నాటకం రాసారు. ఇది 1960 మార్చి, భారతిలో ముద్రితమయ్యింది . అప్పటికే ఆ నాటక పరిషత్తుల్లో ప్రదర్శనకు నోచుకొని ఎన్నో బహుమతులు అందుకుంది.

దీన్ని చింతపల్లి హనుమంతరావు విషవలయం వలె వీరూ వేశ్య సమస్య ను గ్రహించి రాసారు. ఒంగోలు లోని కోర్టు టౌనులో ఉన్న వ్యభిచారులని చూసి, ఆ ప్రభావంతో ఈ నాటకం రాసారు. దీన్ని కర్నూలు అభ్యుదయ కళా సమితి వారు అనేక చోట్ల ప్రదర్శించారు.

వీరి విద్యాభ్యాసం కారుమంచి, ఒంగోలు, గుంటూరులో జరిగినా పేదరికం వల్ల తన తొలి రోజుల్లో చినగంజాం రైల్వే బ్రిడ్జి వద్ద సూపర్వైజర్ గా దినసరి రూ. 1.25 పైసలకు కూలికి పనిచేసారట. ఆ తరువాత వీరికి వివాహం జరగటం . ఉద్యోగ నిమిత్తం కడప వెళ్లటం జరిగింది. చిన్న నాటినుండి తను అనుభవించిన దారిద్ర్యాన్ని, పరిస్థితుల్ని, అనాటి అనుభవాల్ని, ప్రాంతాన్ని ఇప్పటికీ మరువేసుకుంటారు ఈ రచయిత. వీరికి విద్య పైగల జిజ్ఞాసవల్ల ఆ తరువాత

చరిత్ర శాఖలో ఉన్నత విద్యనభ్యసించి కళాశాలలో ఉపన్యాసకులుగా చేరి పదవి విరమణ చేసారు. వీరు ఉపన్యాస వృత్తిలోకి రాకపూర్వం ఎదురైన ఎన్నో అనుభవాలు, వచ్చిన ఆలోచనలని నాటికలుగా మలిచారు.

మంటల్లో మల్లెపూలు :

దీన్ని బీసీడి కృష్ణయ్య 1978లో రాసారు. దీన్ని కౌరవ సామ్రాజ్యం పేరుతో 1990లో సినిమాగా తీసారు. ఇందులో అయిదు రంగాలున్నాయి.

ఇది మాతంగ వ్యవస్థపై ఎక్కుబెట్టిన బాణం . మాతంగ వ్యవస్థ పుట్టిన విధానాన్ని ఆధారంగా చేసుకొని ఇది పుట్టిన పవిత్ర ఉద్దేశాన్ని స్వార్థపరులు వికృతంగా మార్చిన విధం . దాన్ని రిఫార్మేషన్ చేయాల్సిన అవసరం ఉందంటారు. ఈ నాటకం రాసింతరువాత వ్యవస్థని నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం చేయడం విశేషం . ఒకనాటి అవసరం నేటి అవసరం కాదు. మారుతున్న సామాజిక విలువలు మారుతాయి. ఆయా వస్తువుల పవిత్రత వాటి కుంటుంది. మాత అంగి కలసి మాతంగి దేవాలయంలో తలని జాతర్లలో దేవున్ని కొలుస్తారు. జమదగ్ని భార్య రేణుక. వీరి కుమారుడు పరుశురాముడు. తండ్రి కోరికపై తల్లి తల నరకగా మాదిగవాడలో అది పడిందని అప్పటినుండి వారు ఆమెను కులదేవతగా కొలుస్తారు. ఇందులో భారతి, చైతన్య , రాయుడు, పాపారావు , శెట్టి, దత్తుడు, మాదిగ కోటిగాడు, ఫాదర్, చెన్నడు అనే పాత్రలున్నాయి. ఇది మూడు గంటల నాటిక దీన్ని వీరి మిత్రులు నాటక, సినీ దర్శకులు టి.కృష్ణ కు అంకితమిచ్చారు.

దేవాలయం :

ఇది నాలుగు రంగాల నాటకం , 1996 లో రాసారు. ఇందులో పోలీసు వ్యవస్థని ఇతివృత్తంగా బీసీడి వారు గ్రహించారు. మన రక్షణ కోసం ఏర్పడిన (కంచలాటి) రక్షకభట వ్యవస్థ నేడు దాని నుండి రక్షించుకోవాల్సిన అవసరం వచ్చింది. ఇందులో S : I, H.C, P.C.; అవతారం , రాజకీయం , గూండా బాబాయ్ అని ఏడు పాత్రలున్నాయి. స్త్రీ పాత్రలేదు. నిజాయితిగా తన వృత్తిని నిర్వర్తించాలను కునే S.I. నాయకుడు. అయితే ఈ రోజు పోలీసు వ్యవస్థని నమ్మే

స్థితిలో సమాజం లేదు. గూండాకిచ్చిన గౌరవం తనకి లేని స్థితిని గమనింపుప్రజల్లో తన వృత్తి పట్ల గౌరవం పెంపొందించడానికి అతను పడే సంఘర్షణ అతనిపై ఉండే రాజకీయ ఆధిపత్యం వంటివి చిత్రించారు. ఇది అ ముద్రితం . ఎన్నో ప్రదర్శనలకు నోచుకుంది. ఇందులోని పాత్రలు ప్రతీకాత్మకాలు.

మరో సత్యాగ్రహం :

ఈ నాటకాన్ని బీసీడి కృష్ణయ్య రాసారు. ఇందులో మూడు రంగాలు , స్త్రీ పాత్రతో కలసి ఏడు పాత్రలు ఉన్నాయి. ఒక నాడు గాంధీ సత్యాగ్రహంతో స్వాతంత్ర్యం సాధించి సత్యాగ్రహం అనే ఆయుధం ఇచ్చాడు. ఆ స్వాతంత్ర్య ఫలాలు అందకుండా సత్యాగ్రహాన్ని నేడు అశాంతి సృష్టించడానికి ఉపయోగిస్తున్నారు. ఒకనాడు స్వాతంత్ర్యం కోసం చేసిన సత్యాగ్రహాన్ని నేడు శాంతి కోసం చేయాల్సిన అవసరం ఉంది. ఇందులోని పాత్రలు అన్ని ప్రతీకాత్మకాలు. సత్యం , శివం , ధర్మారావు , ప్రజాపతి, రాజకీయం , శాంతి మొదలైనవి.

ప్రశాంత జీవితాల్లో వ్యక్తి స్వార్థం సమాజ స్వార్థాన్ని నాశనం చేస్తుంది అని అనైతికతకి తావిస్తే అశాంతి మిగులుతుంది అని ఇందులో వివరించారు.

కవన విజయం :

దీని కర్త, ప్రయోక్త నాగ భైరవ కోటేశ్వరరావు ఆధునిక తెలుగు సాహిత్యంలోని విభిన్న ప్రక్రియల్ని సామాన్య మానవునికి పరిచయం చేయటానికి కల్పింపబడిన రూపకం . రెండు వందలకు పైగా ప్రదర్శనలు చేసారు. పండిత, పామర ప్రశంసలకు పాత్రమైంది. ఆరుద్ర, దాశరధి, బెజవాడ గోపాల్ రెడ్డి వంటి వారు దీన్ని మెచ్చు కున్నారు.

కవన విజయం సంప్రదాయ భావ, అభ్యుదయ, దిగంబర, విప్లవ కవిత్వాలు సినిమా గేయాలకు సమ న్వయ వేదిక. కవితా రచన అంటే సిద్ధాంతాల, రాద్ధాంతాలు కావని, సగటు మనిషికి అర్థమయ్యేలా కవితారచన చేసి సామాజిక శ్రేయస్సుని కాంక్ష కవన విజయం బోధిస్తుంది.

జీ.వి.యస్ రూపకాలు :

జీ.వి.సుబ్రహ్మణ్యం విమర్శకుడుగా తెలుగు సాహిత్యంలో చిర పరిచితులు. 'నేను అధ్యాపకుడిని, విమర్శకుడిని, పరిశోధకు ణ్ణి కాక వోయినట్లయితే తప్పకుండా నాటక రచయితను, నటుణ్ణే అయిఉండేవాణ్ణి' అంటారు.

ఈ రూపక సంకలనంలో ఇరవై దృశ్య, శ్రవ్య, గేయ, నృత్య రూపకాలున్నాయి. ఆయా ప్రక్రియలో సంభాషణల్లో, పాత్ర వోషణలో వీరి ప్రతిభకు అద్దంపట్టేవి. వీరు చూసే ప్రతి చూపు, మాట వెనకాలా తను పుట్టిన ప్రాంత ప్రభావం ఉంది.

దీనికి వారి మాటల్లో 'నాలోని నాటకాభిమానానికి నారు వోసింది నా బాల్య జీవితం , ఉన్నత పాఠశాలా జీవితం . నేను పుట్టిన ఊరు ఆదిపూడి, నా చిన్నపుడు ప్రతి యేట వీధి భాగవతులు, మావూర్లో నాటాక ప్రదర్శనలు ఇచ్చేవారు. మాటిలో భక్త మార్కండేయ, భక్త ప్రహ్లాద నాటాకాలు నా హృదయం మీద చెరగని ముద్ర వేసాయి. మా వూళ్ళో భజన కూటాలు పండుగ రోజుల్లో రామదాసు కీర్తనలతో రాత్రంతా గడిపేవారు. వీటితో పాటు తోలు బొమ్మలాట బృందాల వారు అప్పుడప్పుడు ప్రదర్శలిచ్చేవారు. ఆ రూపక ప్రయోగాలు, కళా ప్రదర్శనలు చూస్తుంటే రాత్రిళ్ళు అలాగే కరిగి వొయేవి.

వీటి తో పాటు హృద్యంగా హరి కథలు చెప్పే అన్న విద్వాన్ గూడా లక్ష్మీనారాయణ శర్మ, ఉత్తర గోగ్రహణం నాటకం రాసిన పెద నాన్న కొడుకు. గూడ శంకర శర్మ, మావూళ్ళో ప్రాధమిక పాఠశాలలో ని ఉపాధ్యాయులు వేసిన పౌరాణిక నాటకాలు, మా ఇంట్లోని అన్నయ్యల పద్య పఠనం , నాన్న వేద పఠనం , అ మ్మ, అక్కల గాన మాధుర్యం , భజనలు, భాగవతులు, బొమ్మలాటలు వెరసి నాలో అభినయ బీజాన్ని మొలకెత్తింప చేసాయి.[1]

వీరు మూడవ ఫారం నుండి ఎస్.ఎస్.ఎల్.సి. వరకు పర్యారు ఉన్నత పాఠశాలలో చదివారు. నాటి ప్రధానోపాధ్యాయులు చివుకుల వేంకటేశ్వర్లు గారి ప్రభావం తన్నై ఎక్కువగా ఉందని చెప్పుకున్నారు. ఆయన గాంధేయ వాది.

1. జ్ఞ.వి.సు. జి.వి.యస్., రూపకాలు. హైదరాబాదు. పు: xiii

విద్యార్థుల్లో జాతీయ భావాలతో పాటు లలిత కళాభిమానాన్ని పెంచి పోషించారు. ఆ తరువాత ఈ పాఠశాల ఆవరణలో టిక్కెట్ సాంఘిక నాటకాల పోటీలు జరిగాయి. చివుకుల వారి బోధనలు వినకుంటే కమ్యూనిష్ట్ అయ్యేవాడిని. కమ్యూనిష్ట్ ఉద్యమ మిత్రులతో నాకు గాఢాను బంధం ఉంది. ఆ ఉద్యమంపై సానుభూతి కలగటానికి కారణమైంది. నిజాయితితో బ్రతికే వ్యక్తిత్వం , ప్రవర్తనకు బీజం అక్కడే పడింది.

ఇక్కడే నాలోని కవి పుట్టాడు. కళాకారుడు కదలాడాడు ఇక్కడనే నేను పాటలు పాడటం , రాయటం నేర్చాను. నాలో నటున్ని, చిత్రకారుడిని, మానవతా వాదిని, దేశభక్తుడిని చివుకుల వారే మేల్కొలిపారు. నాడు దేశాభక్తి పూరితమైన సుభాష్ చంద్రబోస్, స్వాతంత్ర్య సంగ్రామం , ఝా న్సీ రాణి మొదలైన నాటకాల్లో నేను నటించిన పాత్రలు నా నట జీవితాన్ని వికసింప జేసాయి. నాకు బహుమతులు కూడా సంపాదించాయి.

వీరు 1950 తరువాత హైదరాబాదుకి వచ్చారు. నిజాం కళాశాలలో చేరి తన ప్రతిభకి, నాయకత్వ లక్షణాలకి మెరుగులు దిద్దుకున్నారు. స్టేజి, రేడియో నాటకాల్లో పాల్గొన్నారు. నార్ల వారి భంగపాటు ని 1951-52 సంవత్సరంలో వీరు చేసిన ప్రదర్శనకి, ఆంధ్ర అభ్యుదయోత్సవాల బహుమతి, ఆత్రేయ 'నాటకం'లోని రామానుజం పాత్రకి ఉత్తమ నటుడు బహుమతి పొందారు.

1957లో భువన విజయం ' లో తిమ్మరుసు పాత్ర, 1957-58లో సిటీ కళాశలలో పార్ట్ టైం లెక్చరర్ గా చేస్తూ మానవత్వం నాటిక రాసారు. ఇది వీరి తొలి నాటిక, నాటక కర్త గా ఇది వీరి ప్రస్థానం.[1]

షష్టి పూర్తి సమయంలో ప్రచురించిన రూపకాల సంకలనంలో ఆరు రంగస్థల నాటకాలు, ఆరు రేడియో నాటికలు ఓ దృశ్య శ్రవ్య రూపకం . ఏడు పిల్లల కోసం చేసిన రచనలు, ఉన్నాయి . పై చెప్పిన అంశాలను బట్టి వీరు మొదట నటుడు, తరువాతే నాటక కర్త. నాటకానుభవం ఉన్న రచయిత రంగ స్థల ప్రయోగానికి ప్రదర్శన యోగ్యానికి అనుకూల మైన నాటకాలు రాయ గలరు. వీరి నాటకాల్లో ఈ

1. ఉదే. ప్ర : XLIV

జీవలక్షణం అధికంగా ఉందనటానికి ఒక్క "మెరవని కుంపటి" తప్ప స్త్రీ పాత్రలు లేకుండానే నాటకాలు రాసారు. ఇది వీరి ప్రయోగవాస్తవిక దృష్టికి నిదర్శనం.[1]

పగిలిన గోడలు :

ఇది జి.వి.సుబ్రహ్మణ్యం రాసిన తొలి నాటకం కాకపోయినా , వీరికి నాటక కర్తగా గుర్తింపు తెచ్చింది. దీన్ని 1960లో రాసారు. ఇతివృత్తం సమకాలీనమైంది. పైకి ఒక కుటుంబంగా కనిపించినా ప్రతీకలమయం . విశాల కాన్వాస్ పై గీచిన భారత దేశ పటం అని కప్ప గంతుల మల్లికార్జున రావు అంటారు.

ఈ నాటకంలో బాబూజి ఇల్లు భారతదేశానికి ప్రతీక. భారతీయ ఆత్మకు బాబూజీ ప్రతీక. స్వాతంత్ర్య భారతదేశంలో పెరుగుతున్న స్వార్థ చింతనకి అతని పెద్ద కొడుకు నరసింహం శాంతి కాముకత్వానికి, ఆదర్శానికి రెండో కొడుకు వాతాపి, అయితే పరిస్థితుల్ని చక్క దిద్ద లేని వారు. స్వాతంత్ర్యానంతర దేశ నాయకులకి ప్రతీక. డబ్బు కోసం వేషాలు వేసే వాడికి వరదయ్య, ట్రేడ్ యూనియన్ తత్వానికి రహీమ్, ఎక్కడి నుంచో ఊడిపడ్డ కథకి సంబంధం లేనట్లు కనిపించి రచయిత మనో వాక్కుల రూపకంగా కనిపించే పిచ్చోడు.

బాబూజీ గాంధేయ వాది. శంకరయ్య అతని అనుచరుడు బాబూజీకి ముగ్గురు కొడుకులు. నరసింహం , వాతాపి, సుందరం , సబ్ ఇన్ స్పెక్టర్, డాక్టర్ ప్రధాన పాత్రలు. దేశ సమైక్యతకి పిచ్చి వాడి మాటలు నేటికి ఆదరణీయాలు. మానవతకు మారు పేరు పిచ్చివాని పాత్ర. ఇతని ద్వారా రచయిత దేశంలోని పరిస్థితుల పై వ్యంగ్య బాణాలు సూటిగా వదలుతారు. నీతి నిజాయితీలను మంటగలిపి జాతి సహజీవనాన్ని ధ్వంసం చేస్తున్న స్వార్థపరులైన రాజకీయ నాయకుల పైకి సంధించారు. 1960లో ఆంధ్ర నాటక కళాపరిషత్తు నుండి ఉత్తమ నాటకంగా ఎన్నికైంది. అప్పుడు వీరు వరంగల్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి పాల్గొన్నారు. దీనిలోని రహీం పాత్రధారి త్యాగ రాజు. ఈయన తరువాత చిత్ర సీమలో విలన్ గా పేరు తెచ్చుకున్నారు. ఇది మెలో డ్రామా సన్నివేశం . సహజ సుందరంగా , నాటకీయంగా మెరుపుల్లాంటి సంభాషణలతో ఆసాంతం సాగింది. దీనితో పాటు

1. జి.వి. సుబ్రహ్మణ్యం. సాహిత్య సమాలోచనం. పు : 130

మానవత్వం , ఆట పిడుపు, మెరవని మేఘం , ఏకోదరులు అన్న నాటకాలు రాసారు. (1)

మానవత్వం : సుబ్రహ్మణ్యం వారి తొలి రచన. 1958 లో వరంగల్లు లో ఉన్నప్పుడు రాసారు. ఇది గాంధి క్షమ ద్వారా సంస్కారం అన్న అంశం తీసుకొని రాసారు.

ఆట పిడుపు : దీన్ని పగిలిన గోడలకు ముందు 1959లో రాసారు. వరంగల్లు కళాశాల విద్యార్థులు ప్రదర్శించారు. వరదయ్యకు ప్రభు, కాంతారావు, సీతారం , పిచ్చోడు నలుగురు కొడుకులు. శరభయ్య ప్రభు మామ, గురవయ్య వడ్డీవ్యాపారి. పోస్ట్ మాన్ మొదలైనవి మిగిలిన పాత్రలు. పెద్ద కొడుకు మీద కుటుంబ భారం పెట్టగా అతను మోసం చేస్తాడు. ఇందులోని పిచ్చోడి పాత్ర లోకంలో పిలపిల్లాడై మానవత్వానికి ప్రతీక.

మెరవని మేఘం : ఇది ఏకాంకిక. దయానంద్ డాక్టర్ , సరళ అతని భార్య. మర్మం లేని సంఘ సేవకులు. ఆమె క్లాస్ మేట్ నాగరాజు సరళ కుటుంబంలో చిచ్చు పెడతాడేమోనని దయాకర్ మామ పాలేరు రమణయ్య ప్రవేశంతో మెరుస్తున్నదనుకున్న మేఘం మెరవనిదవుతుంది. (పు 121-138)

<u>ఏకోదరులు</u> :

నరసింహం పంచాయితీ ప్రసిడెంట్, స్త్రీలోలుడు. భర్త పోయి అక్కదగ్గర ఉన్న రంగమ్మ పై అత్యాచారం చేయబోతాడు. ఉంచుకున్న గౌరమ్మకు గుళ్ళో దేవతల నగలు దోచి పెడతాడు. పేదల భూముల్ని స్వాధీనం చేసుకుంటాడు. అధికారులని లంచం తో కొంటాడు. అయితే చివరికి ఆ అధికారులే ఆటకట్టిస్తారు. రంగమ్మ కొడుకు మాణిక్యరావు . డాక్టర్ గా ఆవూరికి వచ్చి సదానందం ఏకోదరులని తెలిసి నరసింహాన్ని ఆట ఆడిస్తారు. దయానంద్, పున్నయ్య, ఎల్లయ్య, బి.డి.వో. పాఠశాల రాయుడు మొదలగు పాత్రలున్నాయి.

తీరని వాంఛితం : ఇది తూర్పు చాళుక్య రాజ వంశ నేపథ్యంలో రాసిన నాటిక. ఊహాత్మక సంఘటనల కూర్పు. సాహిత్య, చారిత్రక, ప్రశ్నకు సమాధానాన్ని దృశ్యీకరించే ప్రయత్నం ఉంది. నన్నయ్య వొషించిన రాజరాజనరేంద్రుని తరువాత

---

1. సి.వి.సు. , 'ఏ.వి.యస్. కూపకాలు', పు: xxi

అతని కుమారుడు కుళోత్తుంగ చోళుడు మహా భారత రచనని ఎందుకు కొనసాగించలేదు? నాటి రాజకీయ అనిశ్చితే కారణం అంటారు. దీనిలో మానవత్వం , మత సహనం , సమకాలీనత జోడించారు. (పు 161-175 & 1979 -189)

ప్రథమాంధ్ర మహా పురాణం : సెప్టెంబరు, 1973, ఆకాశవాణి హైదరాబాదు నుండి ప్రసారితం . ఇది వీరి పరిశోధనాంశం . నాటకీకరించారు. తిక్కన శిష్యుడు కేతన దీన్ని కాకతీయ ప్రతాపరుద్రునికి అంకితమివ్వటం ఇతివృత్తం .

కవి సార్వ భౌముడు : దీన్ని జనవరి 27, 1965లో వివేక వర్ధని కళాశాలలో ప్రదర్శించారు. శ్రీనాథ, పోతన, తిప్పయ్య శెట్టి ప్రధాన పాత్రలు. శ్రీనాథునిగా జి.వి.యస్ నటించారు. ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో దృశ్యీకరించారు.

పారితోషికం : ఇది నాట్య కళ పత్రికలో ప్రచురితం . ఆకాశవాణి హైదరాబాదు కేంద్ర ప్రసారితం . చిన్నా దేవిని ప్రేమించినా, తిరుమల దేవిని పట్ట మహిషిగా గ్రహిస్తాడు శ్రీకృష్ణదేవరాయులు. చిన్నాదేవి ని తిరుమల దేవి సోదరిగా పరిచయం చేయటం ఇతివృత్తం . అప్పాజీ, పెద్దన మొదలైనవి ఇతర పాత్రలు.

భువన విజయం : ఈ నాటకం 1965లో రాసారు. ఆంధ్ర సారస్వత సమితి ఆంధ్ర సాహితీ దర్శనం కార్యక్రమంలో 1965 జనవరి 27న ప్రదర్శించారు. శ్రీకృష్ణదేవరాయలు సాహితీ సమరాంగణం , భువన విజయం అందరికి తెలిసిందే. రాయలు తిమ్మరుసు, అష్టదిగ్గజ కవులు సాహితీ గోష్టి చిత్రించారు. దివాకర్ల వేంకటావధాని నాయకత్వంలో సుమారు 400లకు పైగా దేశ విదేశాల్లో ప్రదర్శించారు. దీనిలోని తెనాలి రామకృష్ణ పాత్రని జి.వి.యస్ గారు పోషించారు. (పు 223-240)

లోకంలో ఎన్నో విధాల ప్రచారంలో ఉన్నా వేమన జీవితాన్ని విభిన్న రీతిలో యోగి వేమన నాటిక రాసారు (పు 241-248) వేశ్య, భార్య, గురువు, వేమన అనే నాలుగు పాత్రలు కుటుంబంలోని అసంతృప్తి, ఆయన అసమర్థత, సత్యం కోసం లోక అన్వేషణ, గురుబోధ ముఖ్యమైన అంశాలు. నాకుల వృత్తి నిలవడానికి మీ వంటివారే కారకులు అన్న ఆమె మాటలు వ్యవస్థలోని లోపాన్ని ఎత్తి చూసేది ఈ

లోకానికి మనస్సు నొప్పించటం మాత్రమే తెలుసు అన్న వేమన పాటలు వేమనతత్వానికి అంది పుచ్చుకొన్నారనటానికి సిదర్శనం , దీనిలో ఒక సంఘసంస్కర్తగా కనిపిస్తారు రచయిత.

ఈయన ప్రభుత్వ విధానాల ప్రచారానికి రాసింది "గ్రామపంచాయతీలు చైతన్యం ", అయితే దేశపాలన అర్థవంతమవుతుంది అని 'కొత్త పిలుపు' గేయ నాటిక రాసారు (పు 249-267)

హైదరాబాదు శివంలోని బాల వికాస్ బాల బాలికలు ప్రదర్శించిన ప్రేమ మూర్తి భగవాన్ సత్యమేవ జయతే నృత్య నాటికలు. ప్రేమమూర్తి భగవాన్ లోని ఇతివృత్తం కుచేలోపాఖ్యానం . కాని అంతర్లీనంగా సామాన్య భక్తుల విషయంలో సాయిబాబా లీల రూపంగా, ఓ ఆధ్యాత్మిక సాధనంగా నిలుస్తుంది(పు 268-284).

ఈయన 1950 సంవత్సరంలో హైదరాబాదు వచ్చిన తరువాత వీరి అన్న బిరుదు వేంకట శేషయ్య గారి 'మేధావి' పత్రికలో పనిచేసారు. మారుపేర్లతో వ్యాసాలు రాసారు. నాడు ఆత్మ విజ్ఞాన కళాశాలలో దోమలగుడా యువజన సమాఖ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. అతడు పిల్లల కోసం మూడు నాటికలు రాసారు. అవి 1955లో 'గర్వభంగం ', 1957లో 'దేవ రహస్యం ', 1979లో 'దాన కర్ణుడు ' అనేవి రాసారు. కర్ణ విషయిక ఇతివృత్తంలో రాసారు. యుద్ధంలో ఓడినవాడు జీవితంలో ఓడినట్లు కాదు (పు 394), ఆపదలో అదుకున్న వారు నిజమైన బంధువు. కులం కంటె గుణం గొప్పది. గుణం తెలిసినవారే గొప్ప వారు, మాట ఇచ్చి తప్పటం మరణంతో సమానం . చావంటె పిరికి పందగా బ్రతకటం , బ్రతుకంటె వీరునిగా చావటం . అవకాశవాదిగా కాకుండా నిజాయితీగా ఆపదలో మిత్రుని ఆదుకున్నాడు ఈ చీకటి బ్రతుకులో వెలుగునా కీర్తి. నా కీర్తిని మెచ్చికాలం నాకు కిరీటం పెడుతుంది అన్న కర్ణ మాటల్లోని నిజాయితి స్నేహశీలత సత్య దృష్టి స్పష్టపరచారు. ఇవి వీరు పాత్రలోపరకాయ ప్రవేశం చేయ గలరనటానికి ఉదాహరణలు. 1979లో "దాగుడుమూతలు" "బాలానందం" రూపకాలు రాసారు. అందులో పిల్లలు అవ్వల ప్రేమని కోల్పోతున్నారని చిత్రించారు (పు 313).

ఎండమావులు :55 దృశ్యాల స్క్రీన్ ప్లే ఉన్నత, సిమ్ము తరగతుల అంతర్యాల్ని జీవితి వైరుధ్యాలని చిత్రించారు. సందేశాత్మకం దీని చివరిలో సత్య సాయి గీతాలు చేర్చారు. ఇవి వీరికి గల సంగీత జ్ఞానానికి ఉదాహరణలు.

వ్యాపార నాటకం :

నాటక వాఙ్మయ వికాస చరిత్రలో వ్యాపార నాటకానిది ఒక శాఖ. దీన్ని 'వ్యాపార నాటకం' అని పేర్కొనటానికి ఇవి పరిషత్తుల్లో ప్రదర్శించబడక పోవటం , సాహిత్య విలువలు అంతగా లేకపోవటం , సినిమాల్లో వలె వీటిల్లోను కృత్రిమమైన భాషణ, పాటలు ఉండటం. ఈ పాటలు సాధారణంగా సినిమాల్లోనివై ఉంటాయి. వీటిలో క్లబ్ డ్యాన్సులు ఔత్సాహిక నాటక సమాజాలు స్వతంత్రంగా చొప్పించటం కనిపిస్తాయి. మూసలో ఒకే విధంగా ఉంటాయి.

అయితే ఇవి సమాజంలోకి వెళ్ళినంతగా కళాత్మకమైన నాటకం , నాటికలు వెళ్ళలేదు. కారణం వీటిలో వ్యాపారాత్మక విలువలుండటం , ఇంకా కొన్ని అశ్లీల సంభాషణలు చోటు చేసుకోవటం . ఈ పై అభి ప్రాయాన్ని దృష్టిలో పెట్టుకుంటే బైనపోయిన వేంకటేశ్వర్లు రాసిన అన్ని నాటకాలు ఈ కోవలోకే వస్తాయి.

1.కిరాయి మనుషులు 2.దేవుడా పారిపో 3.ముగ్గురూ ముగ్గురే 4.అగ్ని - జమదగ్ని 5.పగబట్టిన త్రాచు 6.రుద్ర జ్వాల 7ప్రేమ పిపాసి 8. ప్రేమకు సంకెళ్ళు 9.ఆరని మంటలు ఇవి ఈ పరిశోధకుడికి లభించిన నాటకాలు. వానిలో అయిదు ముద్రిత ప్రతులు దొరికాయి, వీరి నాటకాలన్ని ముద్రితాలె. ఈ కాలంలో కూడా వీరి నాటకాలన్ని ముద్రితమై అ మ్ముడు పోతున్నాయంటే వీరిని కించ పరచినట్లు కాదుకానీ, వీరిలోని సాహిత్య విలువలని మించిన వ్యాపార విలువలే కారణం . వీరి నాటకాలని సామాన్య గ్రామీణులు అందులోను నాటకాలపై ఆసక్తి ఉన్న వారు సినిమాలని అనుకరిస్తూ వచ్చిన ఇటువంటి రచనలవైపు మొగ్గు చూపి ప్రాచుర్యం కలిగించారని చెప్పవచ్చు. ఒకప్పుడు సమాజం సినిమాని ప్రభావితం చేస్తే నేడు సినిమా సమాజాన్ని ప్రభావితం చేసింది, చేస్తుంది అనటానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

బైనబోయినగా ప్రసిద్ధి చెందిన ఈ రచయిత ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు గ్రామానికి చెందినవాడు. వీరి రచనల్లో ఈ పరిశోధకునకు లభించినవి 1.కిరాయి మనుషులు 2.అగ్ని-జమదగ్ని 3.పగబట్టిన త్రాచు 9. ప్రేమకు సంకెళ్ళు 5.ఆరని మంటలు అనేవి.

కిరాయి మనుషులు :

ఇందులో పదకొండు పాత్రలున్నాయి. గోపి, రాధ ప్రేమికులు. రాధ ఉన్నత వంశం , డబ్బుగల జగపతి కూతురు. ప్రవీణ్ అనే యువకుడు జగపతి పనుల్లో భాగస్వామిగా ఉంటాడు. అయితే రాధపై కన్నువేస్తాడు. అ మర్ కార్మిక నాయకుడు. ఇతడిని, గోపిని చంపిస్తారు. రాధ శీలాన్ని ప్రవీణ్ కాటు వేస్తాడు. చివరికి తన సొంత చెల్లెలని తెలిసి బాధపడి మార్పుతో ప్రాణాలు విడుస్తాడు. ఇది విషాదాంత సాంఘిక నాటకం . ఇందులో చిట్టిబాబు C.I.D. చివరిలో జగపతిని అరెస్టు చేయడంతో ముగుస్తుంది.

అగ్ని-జమదగ్ని :

ప్రదీప్, ఇతడే కథాపరిణామంలో చీకటి శక్తుల్ని చెండాడటానికి అగ్నిగా రూపాంతరం పొందుతాడు. అసమర్థ మంత్రి మహా ంకాళయ్య కూతురు, ఈ తరం అభ్యుదయ మహిళ అర్చన, ప్రదీప్ అర్చనలు ప్రేమించుకుంటారు. నాగేంద్ర, మహా ంకాళయ్య తోటి మంత్రులతో చట్టాన్ని ఆటలాడించే చీకటి శక్తి ఇతని వద్ద శ్రీకాంత్ అనుకూలంగా పనిచేస్తాడు. సొంత మరదలిని కూడా తార్చేవాడు. అర్చన విషయంలో అడ్డు వస్తున్నాడని ప్రదీప్ని చంప ప్రయత్నించగా ముసుగు మనిషి రక్షిస్తాడు. అతనే అగ్నిగా తరువాత రంగ ప్రవేశం చేసి నాగేంద్ర పనులకి అడ్డుతగులు తాడు. అలాగే జమదగ్ని కూడా. అయితే ఇతను నాగేంద్ర మాటలకి లొంగి అతనికి సహాయం చేస్తాడు. యుగంధర్ నీతినిజాయితి గలవాడు, భీమరాజు, కనకరాజు, పోలీసులు వీరి మాటల్లో హాస్యం పొషించారు. చివరిలో నాగేంద్ర గుట్టు బయట పెట్టటంతో నాటకం ముగుస్తుంది. నక్సలిజం లేదా రౌడీలు, గుండాలని వ్యవస్థ సృష్టిస్తుందని చెబుతారు. సుమారు 130 పుటల నాటకమిది.

పగబట్టిన త్రాచు :

ఆనంద్ సాత్వికుడు ధనవంతుడు తను ప్రేమించిన యువతి సుమతి ని జగన్ అనే స్మగ్లర్ దారుణంగా రేప్ చేసి చంపుతాడు. ఆనంద్ సుమతిల పివాహానికి ఎలాంటి ఆటంకాలుండవు. కాని జగన్ ఆమెని కామించటం అనంద్ తో ఉన్న పూర్వపు గొడవల వల్ల చంపేస్తాడు. ఊరిలో ఆనంద్, వేణు ల పేరులు మాసి పోయిన తరువాత పగబట్టిన త్రాచుగా ఆనంద్, ఖైది కన్నయ్యగా 'వేణు' పేరు మార్చుకొని 'జగన్' చేసే చీకటి వ్యాపారాన్ని అతని అనుచరులు జానీ, చాకుబరొ వంటి వారిని మట్టు పెడతారు. అయితే వాడు సురేష్ అనే C.I.D. , సరోజ చెల్లెలు రోజా సహాయంతో ఈ పని సాధిస్తారు. కనక రాజు, సునక రాజు పోలీసులు రంజని క్లబ్ డ్యా న్సర్ మొదలైనవి మిగిలిన పాత్రలు.

ప్రేమకు సంకెళ్ళు :

అస్పృశ్య వీరయ్య కు రవి, భాస్కర్ ఇద్దరు కొడుకులు. రవి చదువుకున్న సంస్కారవంతుడు. భాస్కర్ కార్మిక నాయకుడు. ఆ ఊరి ధనవంతుడు గజపతి స్వార్ధపరుడు. ఇతనికి కృష్ణ, పద్మ అనే పిల్లలు. ఇద్దరు అభ్యుదయ భావాలు కలవారు. స్వంత నిర్ణయాలు తీసుకునే కృష్ణ ఎంతో ఆస్తి వున్నా స్వయం కృషి పై ఆధారపడి ఉద్యోగార్ధి అయి వెళతాడు. పద్మ రవిలు ప్రేమించుకుంటారు. వీరి ప్రేమని సహజంగానే గజపతి ఒప్పుకోడు. పైగా తన మేనల్లుడు ప్రతాప్ కిచ్చి పెళ్ళి చేయాలని నిర్ణయించు కుంటాడు. చివరకు కార్మికుల కోరికలని అడిగినందుకు భాస్కర్ని, పద్మ ని ప్రేమించినందుకు రవిని చంపిస్తాడు. ఇందులో పద్మ కూడా చనిపోతుంది. ఇది విషాదాంత నాటకం . అయితే స్వంత కొడుకు కృష్ణ ఎస్.ఐ. అయి గజపతిని బంధిస్తాడు. ఇందులో సుందరం అనే కొజ్జా పాత్ర ద్వారా అశ్లీల శృంగారాన్ని చొప్పించారు.

ఆరని మంటలు :

ఇందులో ఉన్నత వంశానికి చెందిన ధనవంతుడు నాగభూషణం . ఇతనికి లేని దుర్గుణాలు లేవు. ఇతనికి ప్రహ్లాదుడు లాంటి 'రాజ' కొడుకు.

అరుణ రాజా ప్రియురాలు. కుమార్ అరుణ అన్న. చెల్లెలంటే పంచ ప్రాణాలు. తక్కువ కులం వారు. సత్యం కార్మిక నాయకుడు. ఎప్పుడు నాగభూషణంతో గొడవలు పడతారు. రాజా, అరుణల ప్రేమ తెల్సి ఎక్కడ ఎస్.ఐ. ట్రైనింగ్ కి పోనంటాడని, కొడుక్కి నమ్మి బలికించి వివాహం చేస్తా నంటాడు. కాని రాజా అటుపోగానే కుమార్ ఇంటికి వెళ్ళి బెదిరిస్తాడు. అప్పటికి అరుణ రాజాలు శారీరకంగా కలుస్తారు. తనని మోసం చేసాడాని భావించి ఆమె ఆ ఊరు వదిలి పోతుంది. చెల్లెలు చనిపోయిందని భావించి కుమార్ బందిపోటు బలరాం సింగ్ గా మారి దోపిడి చేస్తూ నాగభూషణం ఆట కట్టిస్తాడు. అయితే అరుణ, ఇంకో వ్యక్తి చేత మోసగించబడి తప్పని సరి పరిస్థితుల్లో రమణి అని పేరు మార్చుకొని వేశ్యగా మారుతుంది. చివరిలో బలరాం సింగ్ పడక సుఖం కోసం రమణి వద్దకు వెళ్ళి చెల్లెలుగా గుర్తించటం, అతడిని వెతుక్కుంటూ వచ్చిన రాజా అరుణని గుర్తుపట్టడం . వారి మధ్యన ఉన్న అవగాహనారాహిత్యం వల్ల వారిద్దరు కాల్చుకొని ముగ్గురూ చనిపోవటంతో నాటకం విషాదాంత మవుతుంది.

వీరు రాసినవి ఈ పరిశోధకునికి లభించిన ఈ ఐదు వాటకాలు ఉద్యాన వనం లో ప్రారంభం కావటం, హాస్యం కోసం పోలీసు పాత్రలు, కొజ్జా, అలాగే చెవుడు, నత్తి వంటి అంగ వికలురిని ఉపయోగించుకోవటం, ముద్దులు, కౌగిలింతలు ప్రత్యక్షంగా ఆహ్వానించటం తద్వారా అశ్లీల శృంగారాన్ని పోషించటం బైనబోయిన రచనల్లో కనిపిస్తాయి. వీటిలో ఆలోచనాత్మకం ఉపదేశాత్మకం కంటే, వినోదాత్మకానికే అధిక ప్రాధాన్యత నిచ్చారు. సాధారణంగానే ఇటువంటి వ్యాపారాత్మక విలువలున్న నాటకానికి ఆదరణ అధికమే. గ్రామీణులు, ఈ ప్రాంతంలోని వారు ఇప్పటికీ వీటిని ఆడుతున్నారు. ఈ విధంగా ఇవి ఒక రకం నటులని, ప్రేక్షకులని సంతృప్తి పరచినట్లుగా చెప్పవచ్చు.

వీధినాటకం

రంగ స్థలాలు లేని గ్రామాల్లో నాటికి నేటికి ప్రతి వినోద కార్యక్రమం వీధుల్లో జరిగేవి. గ్రామాల్లో జరిగే తగాదాలు, పంచాయితీలకు వీధులే రంగస్థలాలు. ఊరేగింపులు, ఉత్సవాలు, ఆటలు, పాటలు అన్నీ వీధుల్లోనే జరిగేవి. నాడు వీధికి అంత ప్రాముఖ్యముండేది. వీధుల్లో నాటకాలు ఆడేవారు కనుక వీధినాటకాలని ప్రదర్శించే వారిని భాగవతులని పిలిచేవారు. నాటి జనానికి అదే ముఖ్యమైన వినోద సాధనం. వీటిని చూడటానికి నాడు కాకితో కబురంపితే జనాలు తండోపతండాలుగా వచ్చేవారు.① భరతుడు నాట్య శాస్త్రంలో దేశి రూపకాల వర్ణనలో దీనిని పేర్కొన్నాడు.②

భారతంలోని 'ఉత్తరగోగ్రహణం' భాగవతంలోని వామన చరిత్ర మొదలైనవికొన్ని ఇతివృత్తాలను తీసుకొని వానికి గేయాలు కలిపి చక్కని రసవచ్చిలిలో హరికథలుగా చెప్పటానికి. నాటకము ప్రదర్శించడానికి అనువుగా ధేనువుకొండ వెంకయ్య గారు రాసారు. వీరిది ఒంగోలు సమీపంలోని ధేనువుకొండ. వీరి తమ్ముడు చిన్నయ్య గారు గొప్ప సంగీత విద్వాంసుడు. ఆయన కొడుకు ధేనువుకొండ సుబ్బారావు వీధినాటకాలలో అర్జునుడి పాత్రలు ధరించడంలో ప్రవీణుడు. వీరు కొంతకాలం తరువాత సినిమా రంగం లో ప్రవేశించారు. చక్కగా పాడి ఆనందింపగల సమర్థుడు. వీరి కుటుంబం ఈ కళకు అంకితమైంది. వీరు ఈ ప్రాంతంలోనే కాక రాష్ట్రంలో పలు ప్రాంతాలలో యశస్సును ఆర్జించారు.③

ఇక్కడి తమ్మవరం కాపురస్తుడైన. వేంకటస్వామి కొందరు స్త్రీలను తయారు చేసి వారితో కలిసి నాటకాలాడేవారు. స్త్రీ పాత్రలు స్త్రీలే ధరింపచేయటం నాటక చరిత్రలో సురభివారితో పాటు వీరి పేరు చిరస్థాయి నిలిచి పోతుంది.④

నాట్యావధానం :

అవధాన ప్రక్రియ తెలుగు వారికి క్రొత్తది కాదు. ధారా రామనాథ శాస్త్రి. తెలుగు దేశంలో పుట్టక పోతే నాట్యావధానం అన్నా ప్రక్రియకు ఈనేల మీద అస్తిత్వమే ఉండేది కాదు. ఈ కళకి లక్ష్యం , లక్షణం ధారా రామనాథ శాస్త్రి. వీరు వృత్తి రీత్య ఉపన్యాసకులు. ప్రవృత్తి మాత్రం నటన. చిన్న నాటినుండి నాటకాల్లో పాత్రధారణ చేసారు. అది వారికి వారసత్వంగా సంక్రమించింది.

అవధానం అంటే చిత్తం యొక్క ఏకాగ్రత. నటన అర్థంలో నాట్యం గ్రహించి. నాట్యావధానం అన్న నామకరణం చేసారు. ధారావారు. నాట్య విద్యలో చిత్తై కాగ్రత ప్రధర్శించబడుతుంది. కనుకనే దీన్ని నాట్యావధానం అనటం జరిగింది.

నాట్యంలో వాచిక, ఆంగిక, ఆహార్య, సాత్వీక అభినయాలు అనే నాలుగు విభాగాలున్నాయి. ఈ నాలుగు భాగాలు సద్యస్కాలంతో ప్రధర్శితాలు అవుతాయి కనుక ఈ పేరు సార్థకమని భావించి పెట్టారు.

అన్ని అవధానాలకు వలెనే దీనికి పృచ్ఛకులు ఉంటారు. అంటే ప్రశ్నిచేవారు. వీరు ఎలాంటి వారై ఉండాలి అంటే సాహిత్య పరిజ్ఞానం , రసజ్ఞత, నాటకీయ సన్నివేశాన్ని, ఊహించే నైపుణ్యం , సహృదయత కల వారై ఉండాలి. ఇటువంటి లక్షణాలు ఉన్నవారు ఉత్తమ శిక్షకులు. ఏ లక్షణం లోపించిన రక్తికి భక్షకులు అవుతారు. నాటకీయ సన్నివేశాన్ని సమరూపంలో పృచ్ఛకుడు కాగితం మీద రాసి ఇస్తాడు . అలా రాసి ఇచ్చిన చీటీలను పాత్రల వయస్సు క్రమాన్ని బట్టి ప్రధర్శన ప్రారంభ మవుతుంది.

ధారావారె పాత్రకి ఉచితమైన, తగిన అలంకరణ చేసుకుంటారు. అది సామాజికుని రససిద్ధికి దోహదం చేస్తుంది. వేషం వేసుకుంటూ వంటి మీద

ఆ పాత్రను ఆవాహనం చేసుకొని మనస్సులో రంగ నిర్వహణ తాలుకు రేఖా చిత్రం గీసు కోవటం జరుగుతోంది. రంగ స్థలం మీదికి వచ్చాక, వానికి అనుగుణమైన నటన ప్రారంభమై క్రమంగా సన్ని వేశ గౌరవాన్ని బట్టి ఘాటకీయ శిల్ప నిర్వహణ, రూపోషణ సాధించబడతాయి. ఈ విధంగా వాఙ్మయ సృష్టి, నాట్య విన్యాసం ఒకే కాలంలో జరిగే ఈ పని అసిధారావ్రతం . స్త్రీ పాత్రలు, సమకాలీన ప్రముఖులు తప్ప ఈ ప్రక్రియను ఏ నిషేధం లేదు.

ఈ విధమైన ఈ ప్రక్రియ 1954కు పూర్వమే పుట్టింది. వీరు 1952 మద్రాసులో (ఎమ్,ఏ) ఉన్నత విధ్య అభ్యసించే రోజులు ఒక సాయంకాలం సముద్రపు ఒడ్డున నడుస్తున్నపుడు ఒక మెరుపులాంటి ఊహ మనస్సులో మెదిలింది. రచయిత నాటకం రాస్తున్నాడు. దర్శకుడు శిక్షణ ఇస్తాడు. మేకప్ మేన్ రంగు అద్దుతున్నాడు. నటుడు నటిస్తున్నాడు. ఈ అన్ని పనులు ఒక్కడే చేస్తే... అని ఆలోచించి, తన గదికి వచ్చిన తరువాత మిత్రులను పిలిచి వారు కోరిన సన్నివేశాలను కొద్దిపాటి మేకప్తో ప్రదర్శించారు. ఇది వీరి తొలి ప్రధర్శన.

ఈయన 1954లో సి.యస్.ఆర్.శర్మ కళాశాలలో తెలుగు ఉపన్యాసక వృత్తి చేపట్టారు. ఆ సంవత్సరం మిత్రుల సమీక్షలోను, గుంటూరు దండయ్య పంతులు హాలులో బహిరంగ ప్రధర్శనలు ఇచ్చారు. అప్పటి నుండి వెనక్కి తిరగలేదు. తన ప్రతిభతో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో ప్రధర్శనలు ఇచ్చి చిరస్థాయి అయిన యశస్సును పొందారు.

ఈ నాట్యావధానం దేనికి అనుకరణ కాదు ఇది ధారా వారి అంకుశిత దీక్షతో కూడిన సాధనకు సాక్షాత్కారం. అప్పటికే వీరు యాభై అరవై నాటకాలలో నటించిన అనుభవం, సాహిత్య విద్యార్థిగా, వంశ పారంపర్యంగా అంది వచ్చిన సాహిత్య పరిజ్ఞానం . భరతముని, రష్యాకి చెందిన స్టానిస్లవస్కి

వంటి ప్రాచ్య, పాశ్చాత్య రంగస్థలానికి చెందిన మేధావుల సూచనలతో ఈ నూతన ప్రక్రియ సృష్టించారు.

1960-64 సంవత్సరాల మధ్య ఈ ప్రక్రియకు ప్రేక్షకులనుండి విశేష ఆదరణ, ప్రాచుర్యం , ప్రోత్సాహం శాస్త్రి కి లభించాయి. ఆకాశావాణి, సంగీత నాటక అకాడెమీ వంటి ప్రభుత్వ సంస్థలు ధారా వారిని ఆహ్వానించి ప్రదర్శనలు ఇప్పించి సహృదయులకు పరిచయం చేసాయి.

దేశీయంగా వీరు బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, భిలాయ్, మద్రాసు వంటి నగరాలలో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. ఆయా సందర్భాలలో వీరి అవధానం తెలుగు భాషలో సాగినా 'అభినయానికి' భాష అడ్డురాదు అనటానికి వీరి ప్రదర్శనలు నిదర్శనం. అక్కడి సహృదయ ప్రేక్షకులు వీరి ప్రతిభకు జేజేలు పలికారు. ఆశీర్నమస్క్రియా పూర్వకమైన నాందీ ప్రవచనంతో ప్రారంభమై సంప్రదాయబద్ధంగా మంగళాత్మకమై 'నృసిప్రజాభ్యాం' శ్లోకంతో ప్రదర్శన ముతుస్తుంది.

జమ్మలమడక మాధవ శర్మ, ఎక్కిరాల, వాపిలాల, వాకాటి, గుమ్మడి, దాశరధి, పింగళి, విఖ్యాత వీణా వాద్య నిపుణుడు రవిశంకర్, మహకవి హరీన్ భట్టో, సినీ నటుడు జైరాజ్ వంటి ప్రముఖులు పృచ్ఛకులుగా ఉన్న రంగ స్థలంపై తన ప్రదర్శనలను పండించారు. ఈ నాట్యావధానాన్ని తొలి రోజుల్లో ధారా వారు ఒక్కరే ప్రదర్శించినప్పటికి రాను రాను వీరి సోదరులు అయిన రాధా కృష్ణమూర్తి, సత్యనారాయణలు ప్రవేశించారు. ఈ ప్రక్రియ పుట్టుక వికాసానికి ప్రకాశం జిల్లా రంగ భూమిగా నిలిచింది. రామనాథం వారికి రంగ స్థలంగా , నటనలో ప్రవేశానికి తోడ్పడింది.

ఆరవ అధ్యాయం

నాటిక

నాటిక

భరతుడు పేర్కొన్న ఉపరూపకాలలో నాటిక ఒకటి. ఆధునిక నాటికకు నాట్య శాస్త్రంలో పేర్కొన్న నాటికకు లక్షణాల్లో పోలిక లేదు. ఆంధ్ర దేశంలో ప్రదర్శితం అవుతున్నే నాటికకు భూమిక లేదా పునాది పాశ్చాత్యుల సాహిత్య ప్రక్రియల్లో ఒకటైన one act play. దీన్ని తొలి రోజుల్లో ఏకాంకిక, ప్రహసనం అని పిలిచారు. ఆధునిక నాటిక వలే ఏకాంకికకు భరతుని ప్రోక్తమైన ఏకాంకికకు లక్షణాల్లో భేదాలున్నాయి. (1)

ఏకాంకిక నాటికలకు సమాన లక్షణాలున్నాయి.(2) రెండింటిలో అంకం ఒకటి అయినప్పటికి రెండు మూడు లేదా అంతకంటె ఎక్కువ రంగ విభజన ఉంటుంది. కాల పరిమితి ఎక్కువ. స్థల మార్పు ఉంటుంది. నాటికకు 1930 తరువాతనే సమగ్ర స్వరూపం ఏర్పడింది.(3)

ప్రహసనం ఏకాంకిక, నాటికలలో మొదటి రెండింటికి కాల దోషం పట్టి వాటి స్థానాన్ని నాటిక ఆక్రమించింది. అయినప్పటికి వీటి మధ్య ఎల్లలు గీసి స్పష్ట పరచడం కూడా కష్టమే.

నాటక, నాటిక ప్రక్రియల్నీ స్పష్టపరచాలంటే గంటా రెండు గంటలు అనే తేడా ఒక్కటే ఆధారం అవుతుంది.(4) అని గండవరపు సుబ్బరామి రెడ్డి అంటారు. దీన్ని బట్టి రెండు ప్రక్రియల అన్యోన్యత , సారూప్యత ఎంత బలమైనదో గమనించ వచ్చు.

తెలుగు నాట క సాహిత్యక్షేత్రంలో ఎందరో నాటక కర్తలు నాటికల పంట పుష్కలంగా పండించారు. రచయితలు నాటకాల కంటే నాటికా రచనకే ఎక్కువ ప్రాధాన్యత సిచ్చారు. తక్కువ వ్యవధి, ఎక్కువ ప్రయాస పడకుండా ప్రదర్శనా సౌలభ్యం అధికంగా ఉండటం నాటికా రచన విస్తృతంగా సాగటానికి

1. గండవరపు, సుబ్బరామిరెడ్డి. ఆధునిక తెలుగు నాటకం. హై. 1989
2. కురుగుంటి, సీతారామయ్య. సవ్యాంధ్ర సాహిత్య వీధులు (ద్వి.భా) హై. 1994. పు: 275-277
3. గ, సు.రె. ఆ.తె.నా. 1989. పు: 34.

కారణం . ఔత్సాహిక సమాజాలు నాటకాల కంటే నాటికలకే అధిక ప్రాధాన్యమిచ్చి ప్రోత్సాహించాయి. వీటితో పాటు ప్రేక్షకుల్లో పెరిగిన సమయాభావం . ప్రేక్షకుడు రెండు, మూడు గంటలు కూర్చోని ఒక నాటకాన్ని చూసే ఓర్పు సన్నగిల్లింది.(1)

చింతపల్లి హనుమంతరావుతో నాటిక ప్రక్రియా వికాసం ఈ ప్రకాశం జిల్లాలో ప్రారంభమైంది. పూర్వం పౌరాణిక నాటకాల వాతావరణం జనంలో నాటకాలపై ఆసక్తి పెంచింది. పరిషత్తులు రావటం . వాటి పోటీల్లో పాల్గొనే వృత్తి నటులు నాటక సమాజాలు, వారి కోసం రాసే రచయితలు ముందుకు వచ్చారు. అక్కడ విజేతలైన నాటికలను ఔత్సాహిక నాటక సమాజాలు ప్రదర్శించటం ప్రారంభించారు. ఈ విధంగా ఈ ప్రాంతంలో నాటిక రచయితలు వారి నాటికలను ప్రదర్శించే నటులు, వాటిని చూసే సహృదయ ప్రేక్షకులున్నారు.

చింతపల్లి హనుమంతరావు తరువాత నాటకాలు రాసిన కప్పగంతుల మల్లికార్జున రావు, ఎం .వీ.యస్ , హరనాథరావు, వి.యస్. కామేశ్వరరావు, పాటిబండ్ల ఆనందరావు, కఠారి, ఐ.యస్.గిరి, కొమ్మా ప్రసాద్, రుద్రజ్వాల, ఏసుపాదం , రాజశేఖర్, భరద్వాజ, బీసీడి కృష్ణయ్య వంటి వారు నాటిక ప్రక్రియని చేపట్టారు.

సమకాలీన సాంఘిక సమస్యలు, నాటక రంగంలో వస్తున్న ఎన్నో ధోరణులు, ప్రయోగాలు, సాహిత్యంలో వచ్చిన ఉద్యమాలు ఈ ప్రాంత రచయితల రచనలో ప్రతిబింబిస్తాయి. తద్వారా తెలుగు సాహిత్య ప్రధాన స్రవంతి బలపడడానికి వీరి రచనలు తోడ్పడ్డాయి.

---

1. ఉదే. పుట 33

సాంఘిక నాటికలు :

జ్వలిత జ్వాల

దీని రచయిత నాటక బహ్మ బిరుదాంకితులు కీ.శే. ఆచార్య చింతపల్లి హనుమంతరావు గారు. రచయితగా వారికి పేరు తెచ్చి, ఆంధ్ర నాటక రంగానికి చిరపరిచితుల్ని చేసింది ఈ నాటిక. వీరు ఔత్సాహిక నాటక సమాజాలకు నాటకాలందించారు. వీరు ఒంగోలులో జీవించటం వల్ల ఈ ప్రాంతంలో నాటక ప్రక్రియ వికాసానికి తోడ్పడ్డారు. సాంఘిక నాటక, నాటికలు వెలసి ఆంధ్ర దేశాన్ని ఉర్రూతలూగించిన 20 సంవత్సరాల (1950-1970) కాలంలో ఇక్కడ నుండి తెలుగు నాటక ప్రక్రియ అభివృద్ధి కి కృషిచేసారు. వీరి ప్రభావంతో కొందరు నటులుగా, రచయితలుగా ఎదిగారు.

గండవరపు సుబ్బరామిరెడ్డి గారి పరిశోధన గ్రంథమైన ఆధునిక తెలుగు నాటక రంగంలో ప్రత్యేకంగా 'జ్వలిత జ్వాల' కున్న గొప్పదనాన్ని విశ్లేషించారు. వీరు 1950-60 దశకంలో తెలుగు నాటక రంగానికి స్వర్ణయుగమన్నారు. (1) ఈ కాలంలో వచ్చిన నాటికలు డ్రాయింగ్ రూం సెట్ కి చెందిన రచనలు ఎక్కువగా వచ్చాయన్నారు. ఈ 'జ్వలిత జ్వాల' ఇదే కోవకు చెందుతుంది. ఇందులో 'విశ్వం' అతని భార్య విశాల(సరోజ), అతని స్నేహితుడు శేఖరం , విశ్వం కూతురు చిట్టి, సరోజ పేరు మార్చుకున్న విశాల జతగాడు శేషు ఇందులోని ప్రధాన పాత్రలు. ఇది రంగ విభజన లేని ఏకాంకిక దీనిలో సుమారుగా 44 పుటలున్నాయి.

ఇందులోని కథంతా శేఖర్ మేడ రెండో అంతస్తు డ్రాయింగ్ రూంలో జరుగుతుంది. ఈ నాటకంలో రచయిత ప్రతిపాదించిన ప్రధాన విషయం . ధనం కోసం కాపురాన్ని పాడు చేసుకోవటం , ధనం ప్రేమను ,

1. గం, సు. రా. రె. ఆం. తె. నా. రం. పు: 98

అనురాగాన్ని సంపాదించలేదు. ధనం కోసం పరిగెత్తితే ఇవి దూరమవుతాయి. ప్రేమ ఉండి ధనం లేకున్నా కొంతలో కొంత ఆనందంగానే బ్రతకవచ్చు. ప్రేమ లేక కేవలం ధనం కోసం జీవించడం అసంబద్ధం . ధనం కోసం బ్రతికిన వ్యక్తిగా విశ్వం , భర్తకి ఆసరాగా చేదోడుగా ఉండాల్సిన భార్య తుచ్ఛమైన శారీరక సుఖం కోసం పురిట్లోని పిల్లని, భర్తని వదలి శేషుతో లేచి పోతుంది.

విశ్వం కీర్తిగల రచయిత భార్యా వియోగంలో తన తప్పును తెలుసుకొని ఆ బాధలో మత్తుకి బానిసై అందులో బ్రతుకీడుస్తాడు. తన కూతురు చిట్టిని మిత్రుడు శేఖర్ బిడ్డగ పెంచమని అతని వద్దనే జీవితాన్ని గడుపుతుంటాడు. కారణం తాగుబోతు తండ్రి లేచిపోయిన తల్లి వంటి వ్యక్తుల నీడలు పిల్ల మీద పడరాదని పిల్లకి బాబాయిగానే మిగిలి పోతాడు.

శేఖర్ రాజకీయాల్లో పాల్గొని మంత్రి అయిన తరువాత విశాల సరోజ గా పేరుమార్చుకొని శేషు పథకం ప్రకారం శేఖర్ వడిలో పడినట్లుగా ఫోటోదిగి బ్లాక్ మెయిలుకి దిగుతారు. వీరు లక్షకు పైగ డబ్బు డిమాండ్ చేయగా అందుకు శేఖర్ నిరాకరించటం వారి సంభాషణ విని బయటికి వచ్చిన విశ్వం పరువు ముఖ్యమని చెప్పి చెక్కురాసి ఇస్తూ తీసుకొనే చేయిని చూసి అది విశాల చేయని గమనించి ఆమెను గర్దించగా నిజం ఒప్పుకుంటుంది. తన కూతురిని ఒక్కసారైనా చూపించమంటుంది. పిల్లను చూపించేపుడు పిల్లని తన హృదయానికి హత్తుకోబోగా విశ్వం నిరాకరిస్తాడు. ఆ బాధ, గుండెకోతను భరించలేక మేడ పై నుండి దూకి మరణిస్తుంది. సరోజ పేరుతో వచ్చినవిశాల ఆమె తన భార్యని శేఖర్ కి చెప్పి విశ్వం మరణిస్తాడు.

ఈ ఇతివృత్తం ఆధునిక కాలంలో దాంపత్య జీవతంలో డబ్బుకి పెరుగుతున్న ప్రాధాన్యం , అర్థం పర్థం లేని జీవితాలు గడుపుతూ పవిత్ర

దాంపత్యాన్ని కాలరాస్తున్న యువతకు ప్రబోధం . ఇంకా దాంపత్యం లో లోపించిన అనురాగానికి ధనం అనే ఎండమావి వైపు పయ్నించేవారికిది గొడ్డలి పెట్టు.

సంఘటనలు సంభాషణలు రచయితా నైపుణ్యానికి నిదర్శనాలు. గ్రహించిన ఇతివృత్తం అందులోని హ్యూమస్ ఎలిమెంట్ కథకి జీవం . దీని ప్రాచుర్యానికి సక్సెస్ కి కారణంగా చెప్పవచ్చు. ఈ నాటిక ప్రారంభంలో గేయం రాసారు దీనితోనే ఇతివృత్తం ఆరంభించారు.

ఈ నాటికతో పాటు హనుమంతరావు 1.సమిధ 2. విషవలయం 3.అనాథ 4.దేశంకోసం 5.కోరికల కోనలు 6.కాలహేల అనే నాటికలు రాసారు. అయితే ఇందులో సమిధ, కోరికల కోనలు ఈ పరిశోధకునికి లభించలేదు. మిగిలిన ముద్రితాలు వాటి గూర్చి క్రింద వివరింప బడింది.

అనాథ : ఈ నాటికని హనుమంతరావు 1961 ముందే రాసారు కారణం 1961లొ ఒంగోలు లోని ప్రేమీ మండలిలో దీని ప్రదర్శనకి రూ.116 బహుమతి లభించింది. దీనికి ఆధారం రవీంద్రుని ఒక కథ. చిన్న కథని ఏకాంకిక నాటికగా తీర్చిదిద్దారు. ఇది 1965లో ముద్రించారు. ఇది డ్రాయింగ్ రూం సెట్ పద్ధతిలో రాసింది. దీని సంఘటనా స్థలం పల్లెటూరు ఉన్నత కుటుంబం . వారి ఆవరణలో ఆరు గంటలకు ప్రారంభమై అనాథ మరణంతో ముగుస్తుంది.

సీలాకాంత్ అందంగా , ఆడపిల్లలా సున్నితంగా ఉంటాడు. వీడిని బెంగుళూరు రోడ్ల వెంబడి ఆడుక్కుంటుంటే చూసి బిడ్డలు లేని కిరణ్మయి భర్తతో పోరి ఇంటికి తేవటానికి ఒప్పిస్తుంది. సీలు అంటే కిరణ్మయి కి ఎంతో ఇష్టం . ఈమె భర్త శరత్ బాబుకి, మరది సతీష్ చంద్రకి, పనిమనిషి దాసుకి సీలు అంటే ఇష్టం లేకపోగా సాటి మనిషి అన్న మానవతా భావం కూడా ఉండదు. పైగా వారి పెంపుడు కుక్క కన్నా నీచంగా చూస్తారు. దీనిని బట్టి కిరణ్మయికి తప్ప మిగిలిన ఏ పాత్రకి సీలు పట్ల కనీస సానుభూతి ఉండదు.

ఇటువంటి ఇంట్లో వ్యక్తిత్వం ఉన్నా ఏ వ్యక్తి జీవించడు, జీవించ లేడు. ఉంటే మాటల శూలాలతో చంపివేస్తారు. నీలుకి అభిమానమే ధనం . స్వర్గంలో దాస్యం చేసే కన్నా నరకంలో స్వేచ్ఛనే కోరుకుంటానంటాడు. అంతటి అభిమానవంతుడిని చిన్న చిన్న కారణాలు, దొంగతనాలు మోపి మానసికంగా హింసిస్తారు సతీష్, దాసులు. పైగా కిరణ్మయి, నీలుల మాతృత్వ ప్రేమకి దూరం చేయాలని ప్రయత్నిస్తారు. అయితే ఒక సందర్భంలో మిగిలిన వారి అనుమానాలు తీరుద్దమన్న ఉద్దేశంతో కిరణ్మయి నీలుని పెట్టెతాళాలు అడుగుతుంది. దానితో హతాశుడైన నీలు ఇంత వరకు తనకున్న ఒకే ఒక్క ఆశ తను నమ్మిన వ్యక్తే అనుమానిస్తుందన్న భావాన్ని ఇముడ్చుకోలేక జీవితం మీద విరక్తి చెంది 'నా గుండెలు చీల్చి చూసుకో అని సెలవు తీసుకొని సుడులు తిరుగుతూ పారుతున్న ఏరులో పడి చనిపోతాడు.

ఈ నాటిక స్త్రీ, పురుషులు అనాధల్ని చూసే చూపుల్లో ఉన్న తేడాని పివరిస్తుంది. మాతృత్వం అధిక్యత, ప్రేమకి గల స్థానం, గొప్పదనాన్ని రచయిత పట్టం గడతారు. దీనిలో రచయిత వస్తువుని వ్యంగ్యంగా అందించారు. రచయిత శిల్పానికి, నైపుణ్యానికి స్థానికంగా ఉన్న జనుల్లో ప్రచారంలో ఉన్న సామెతల్ని సందర్భానుసారంగా ఉపయోగించారు. ఇంటి దొంగని ఈశ్వరుడూ పట్టలేడు, ఎంత ముద్దుగా ఉన్నా ఎలుక ఎలుకే గాని చిలుక కాదు, తవుడు తినే తహసిల్దారుకి మీసాలొత్తేవాడొకడు వంటివి ఆశ చచ్చిన నీలు దుస్థితిని యీ బ్రతుకు ఇసుక తుఫానులో పికిలి పిట్టలా గిజగిజ లాడి పోతుంది అని ఆతని బాధని చాలా బలంగా చెబుతారు రచయిత.(1)

విషవలయం : :

దీని కర్త కూడా చింతపల్లి హనుమంతరావు, ఈ నాటకం తొలి సారి 1961లో ఒంగోలు హైదర్ జంగ్ క్లబ్ లో ప్రదర్శించారు. దీని ప్రధాన కథకి

---

(1) చింతపల్లి, హనుమంతరావు. ఏ నాథ. పి. 1975

మూలం ఒంగోలు లోని ఒక వేశ్య. ఈ విషయం దీసి కృతజ్ఞతలో పివరించారు , అది 1961 నెల తారీఖులు గుర్తు లేవు ఆనాడు మాత్రం ఆదివారం రోమారోలా మానవుడు చదవటం ముగించి టీ త్రాగటం కోసం ఒంగోలు జయరాం టాకీసు దగ్గరకు బయలుదేరాను, కోర్టు దాక వచ్చేప్పటికి అక్కడి దృశ్యం నా కాళ్లని నడవనీయలేదు. ఎదురుగా ఉన్న పతిత యువతుల బజారు నుండి పోలీసు వాళ్ళు జారీణులని తీసుకెళుతూ ఉచ్ఛ నీచాలు లేని నోళ్ళతో ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారు. వాటినేమి పట్టించుకోకుండా వాళ్ళు ఎర్రటోపీల వెనక నడచి పోతున్నారు. వాళ్ళకు సిగ్గెయ్యటం లేదూ అనిపించింది సిగ్గుని అమ్ముకునేవాళ్లకి సిగ్గేమిటి? అయినా నాకు మాత్రం జాలి వేసింది. ఎందుకిలా అయి పోతున్నారు, ఏ విస్మృతి వాళ్ళని పెడ మార్గాలను పట్టిస్తోంది అని పించింది.

వాళ్ళు నన్ను దాటి పోతున్నారు చివరకు పోతున్న పచ్చని, నాజూకైన అ మ్మాయి నా కళ్లకగుపించింది పేరయితే తెలియదుకాని ఇంటికి చేరుకున్నాక గౌరి అని ఆమెకు పేరు పెట్టాను నా ఊహతో. ఈ నాటిక పూర్తి చేసే వరకు ఆమెను ఎప్పుడు చూడలేక పోయాను. కాని ఊహలో ఎప్పుడు నాతోటే ఉండేది. ఎన్నో కబుర్లు చెప్పేది. ఆ కబుర్లన్ని కూర్చి ఈ నాటిక లో రాశాను అంటారు.

రాధ, గౌరీ తమ్ముడు. వీరి తల్లి తండ్రులు రాధ చిన్న నాడే చనిపోగా రోడ్డున పడి తమ్ముడిని ఎలా పోషించాలనే దిక్కు తెలియని స్థితిలో ఉంటుంది. ఇటువంటి సమయంలో నాగు ఆశ్రయం కల్పించి ఆమెకు దగ్గరవ్వటానికి ప్రయత్నిస్తాడు. వివాహం చేసుకుందామని మోసం చేస్తాడు. ఆ తరువా• తార్పుడు గాడుగా మారి ఆమెను మధుమూర్తి అనే ధనవంతుడికి తార్చుతాడు. ఆమెకు తెలియకుండా ఆమె చేత విష ఆహారం ఇప్పించగా

మధుమూర్తిని గౌరి ఇంట్లో చనిపోతాడు. అప్పటి నుండి కావాలనే నాగు ఆమెను బ్లాక్ మెయిల్ చేస్తూ ఆమె రాబడి మీద బ్రతికే పరాన్న జీవిగా తయారవుతాడు.

గౌరీ మాత్రం తను విషవలయంలో చిక్కుకున్నానన్న స్పృహతో ఉంటుంది. తమ్ముడు రాధ పై ఈ నీడలు పడకూడదని దూరంగా వేరే పట్టణంలో పెట్టి చదివిస్తుంది. సెలవులకి కూడా ఇంటికి రానివ్వదు. అనుకోకుండా ఒక సారి ఇంటికి వచ్చిన రాధ పరిస్థితి చూసి అక్కని సిలదీస్తాడు. నాగు వల్ల ఆమె తనకు జరిగిన అన్యాయం తన కిష్టం లేక పోయినా ఇందులో దిగినవైనం వివరిస్తుంది. ఇందులోని రాంబాబు, రచయిత, నాగులతో మాట్లాడే సందర్భంలో కూడా బయటకి రావాలన్న స్పృహ ఉంటుంది. శేషగిరి అనే కాలేజి విద్యార్థి గౌరి పక్క భాగంలో ఉంటూ ఆమెను ప్రేమిస్తాడు వివాహం చేసుకుంటానంటాడు. అయితే చివరిలో ఆమెను నాగు ఈ కారణం వలనే చంపివేస్తాడు.

స్త్రీ వాదులు గూడా అలోచించలేని ఎంతో లోతు లకి వెళ్ళి ఈ సమస్యకి 1960ల నాటికే విశ్లేషించ గలగటం రచయిత పరిశీలనా దృష్టికీ, వారిని కలచి వేసిన సమస్య తీవ్రత దానికి ఆయన స్పందించిన తీరు అబ్బుర పరుస్తుంది. ఇందులో ఒంగోలు ప్రాంత మండల భాషకు ఈ నాటిక దర్పణం. (1)

దేశం కోసం :

దీనికి యుద్ధోన్మాది రూపకం అనే పేరుంది. దీన్ని చైనాదురాక్రమణ రోజుల్లో రాసారు. కాళిదాస కళారాధన సమితి 1963 అక్టోబరు లో ప్రదర్శించారు. ఎల్.వి.కృష్ణారెడ్డి గారి ప్రేరణతో చింతపల్లి వారు ఒక్క రాత్రిలో రాసిన నాటికిది. దీన్ని గూర్చి దురాక్రమణదారులు దేశాన్ని కబళించాలన్న వ్యర్థ ప్రయత్నం చేస్తున్నారు. మన జవానులు దేశ సమైక్యతను, స్వాత్రంత్ర్యాన్ని రక్షించేందుకు ఎన్నెన్నో త్యాగాలు చేసున్నారు. దేశంలో పుట్టిన

---

1. చిం, మ.రా. విషవలయము, 1965.

ప్రతివాడు దేశానికి ఎంతో ఋణపడి వున్నాడు. వారి వారి స్థాయిని బట్టి వారి వారి ఋ ణం తీర్చుకో వలసి ఉంది. రచయితగా జనావళిని ఉత్తేజపరచి కర్తవ్యాన్ని ఉద్బోదించడం నా భాధ్యత. అందుకే దీన్ని రాసాను అంటారు.

మాతృ దేశం కోసం సైనికులు చేసే త్యాగాలు, ప్రతి ఒక్కరు సమిధలైన విధం . ధర్మ యుద్దానికే విజయం అని చెప్పిన తీర్పు, భాషా సంఘటన చిత్రణ ఒకే రంగంలో దేశభక్తి వివరించటమే. చినతపల్లి వారు అనుకున్న విషయాన్ని స్పష్టంగా చెప్పటం దేశం కోసం అన్న శీర్షిక మొదలు ముగించే వరకు స్పష్ట పరిచారు. ఇందులో సత్యం అనే పాత్రని ప్రతీకాత్మకంగా సృష్టించారు. ఈ సత్యం చైనా సైనికులతో మాట్లాడినపుడు అతను బలవంతంగా ఆ వృత్తిలోకి వచ్చినట్లు చెప్పుకుంటాడు. ఇందులో ధర్మ జీవతం గూర్చి సత్యం పాత్ర వివరిస్తుంది. (1)

కాలహేల :

ఇది ఏకాంకిక, డ్రాయింగ్ రూం సెట్ పద్ధతికి చెందింది. ఇది ఆదర్శవంతమైన, త్యాగవంతమైన, సంస్కారవంతమైన జీవితాల దర్పణం . దీనికి స్పందన ముందుపాటలో ఎప్పటికప్పుడు సంస్కారం ప్రగతి ముందుకు పోతుందేకాని వెనక్కి పోదుగా! అన్న చింతపల్లివారి ఆలోచన పాత్రలకి ప్రగతి వైపు నడిపించే శైలికి, మనిషిలోని సంస్కారవంతమైన మనో వైఖరులని చిత్రీకరించారు.

స్త్రీ పాత్ర ప్రధానంగా గల నాటిక, ఆమె చుట్టు కథ అల్లారు. ఆమె జీవితమే ప్రధానం . సంధ్యా, కృష్ణలు వర్ణాంతర వివాహం చేసుకుంటారు. వారిది ఆదర్శ దాంపత్యం అయితే కృష్ణకు గుండె జబ్బు, చనిపోయేలోగా ఆమెకి మరో జీవితం ప్రసాధించాలని ప్రేమికుడిగా భర్త బాధ్యతగా భావిస్తాడు. వేణు ఈమే చిన్న నాటి ప్రేమికుడు, ఇతను ప్రవేశించటం చివరిలో వేణుకి సంధ్యని

---

1. చిం.మా.రా. దేశం కోసం. కా. 1965.

అప్పగించి కృష్ణ చనిపోతాడు. ఉదాత్తమైన, ఆదర్శవంతమైన ఇతివృత్తాలు గ్రహించి హనుమంతరావు గారు తరువాత తరం వారికి మార్గనిర్దేశకులైనారు. నాటిక రంగ వికాసానికి తోడ్పడ్డారు.(1)

1.సాలెగూడు 2.ఉద్ధారకులు 3.పరిష్కృతి 4.నూట పదహారు 5.చరిత్ర హీనులు 6.జ్వాల 7.క్షంతవ్యులు 8.నయన తార 9.మబ్బు వీడింది 10.దాగుడు మూతలు 11.శిక్ష 12. ఆశయ బద్ధతే లోకే 13.బ్రహ్మచారులకు మాత్రమే 14. తడిమంట వొడి నీళ్ళు 15.సిగరెట్లు తాగరాదు నాటికలను రాసి నాటిక ప్రక్రియ కు తన వంతు సేవచేసారు కప్పగంతుల మల్లికార్జున రావు.

వీరి రచనా ప్రారంభ దినాల్లో వేశ్యా సమస్య పై రాసింది సాలెగూడు. దీన్ని భారత పత్రిక ముద్రించింది. వీరికి బాగా కీర్తి నార్జించి పెట్టిన నాటికలు ఉద్ధారకులు, పరిష్కృతి ఇతివృత్తంలో, ప్రయోగంలో నూతనత్వానికి మానవత్వానికి వీరు తన రచనల్లో పెద్ద పీట వేశారు వీనిలో ఉద్ధారకులు, పరిష్కృతి కలిపి ఒకే గ్రంథంగా కొండపల్లి ముద్రశాల వారు ప్రచురించారు. ఇవి రెండు డ్రాయింగ్ రూం సెట్ పద్ధతికి చెందినవి.(1)

పరిష్కృతి :

స్త్రీ పాత్ర లేని నాటికిది. దీని సంఘటనా స్థలం జైలు గది. రచయిత తన చూపుని చీకటి గోడల మధ్య బ్రతికే ఖైదీల అంతరంగాలలోకి ప్రసరింపజేసి వారి అనుభవాలని చిత్రించారు. దీనికి ప్రయోక్తమాట వీరి మిత్రులు సహ విద్యార్థి పెద్ది బొట్ల సుబ్బరామయ్య రాసారు. వారి మాటల్లో 'అది ఒక జైలు బలమైన కొండరాళ్ళతో నిర్మించ బడిన ఆ నాలుగు గోడల మధ్య భయంకర ప్రపంచముంది. అది నరకానికేమి తీసిపోదు. అక్కడి ప్రతి శిక్ష నుండి నిర్దాక్షిణ్యం , క్రౌర్యం జాలువారుతుంది. బాహ్య ప్రపంచంలో ఉండే చల్లటిగాలి, వెలుతురు, ప్రశాంతత, తృప్తి ఏమి ఉండదక్కడ, అందులోకి లాగవడిన జీవుల

---

1. చం,మా.రా. కాలమాల ముద్రిత నాటిక.

గురించి తాము చేసిన అపరాధాలకు శిక్షింపబడీ మరికొందరు గత్యంతరం లేక అక్రమాలకు శిక్షించబడి మరికొందరు. చట్ట విరుద్ధమైనప్పటికి తాము చేసిన పని న్యాయమని ఎంచుతూ శిక్షకు కుమిలి పోతూ పగని పెంచుకుంటుంటారు?' అని అందులోని వ్యక్తుల మనస్సుని, అక్కడి వాతావరణాన్ని వివరించారు.

జైలులోని ఖైదీలందరు మొత్తానికి జీవచ్ఛవాలే. బ్రతకలేక తప్పక మరణాన్ని ఆహ్వానిస్తారక్కడ. 'చెప్ప గల శక్తి లేదు గాని అక్కడి ప్రతి అణువు ఒక్కో హృదయ విదారకమైన కథ చెప్పగలవు'అని అంటారు.

ఇందులో రచయిత తీసుకున్న ఇతివృత్తం , సంభాషణా నైపుణ్యం , సన్నివేశ కల్పన సమ పాళ్ళలో కుదిరిన గొప్ప నాటికిది. దీన్ని రవీంద్ర భారతిలో ప్రదర్శించిపపుడు నార్ల వేంకటేశ్వరరావు చూసి పత్రికలో సమీక్ష రాసారట. కాని రచయిత దీన్ని ఒక రాత్రిలో కూర్చొని పూర్తి చేసారు. (1)

నూట పదహారు :

పోలీసు శాఖలో కానిస్టేబులు నీతికి నిలబడి తన ధర్మాన్ని తు.చ. తప్పకుండా నిర్వహించాలనుకున్నపుడు కాల ప్రవాహాన్ని ఎదురీద వలసి వస్తుందో ఈ కాలంలో అది ఎంత కష్టమో ఈ నాటిక నిరూపిస్తుంది. నేడు సమాజంలో పోలీసు వ్యవస్థ పై నీచమైన దృష్టి ఉంది. కాని ఈ నాటిక ఆ వ్యవస్థలో ఇంకా మిగిలిఉన్న సత్యానికి 116 ప్రతీక, ఆ పాత్ర మాటల్లో 'నేను సాధారణ పోలీసు కానిస్టేబుల్ని నా కొచ్చేజీతంతో పెళ్ళాం బిడ్డల్ని పోషించు కోలేనని తెల్సు అందుకే పెళ్ళిచేసుకోలేదు. ప్రకృతిలో గల ఏ వస్తువునైన వదలుకో గలను కాని ఆత్మానందాన్ని మాత్రం వదలుకో లేను. నాకు తిండి లేకున్నా నాబాధ్యతని చిరునవ్వుతో నిర్వర్తిస్తానంటాను"అంటాడు.

---

(1) కప్పగంతుల, మల్లికార్జునరావు ఉద్ధారకులు - పరిశీలన

చరిత్రహీనులు:

ఇది నిరుద్యోగ సమస్య పై రాసిన నాటిక. 40 పేజీల నాటిక. నూట పదహారుతో కలిపి దీన్ని 1968లో ముద్రించారు. స్త్రీ పాత్ర లేని నాటిక.

జ్వాల :

1964లో దీని దర్శకులు కె.యస్.ఎన్.మూర్తి గారి సలహాతో మల్లికార్జున రావు రాసారు. ఇది తెలుగు నాటక రంగంలో మెలో డ్రామా పద్ధతిలో ప్రదర్శించిన తొలి నాటకం దీని ప్రభావం తరువాత రచనలపై ఎంతో ఉంది.

రచయిత ఉదాత్తమైన కథని గ్రహించారు. పురుషోత్తమరావు, కమల, రఘులు ముఖ్య పాత్రలు. రఘు, కమల ప్రేమికులు, అనివార్య కారణాల వలన వృద్ధులైన పురుషోత్తమరావుతో కమల వివాహం జరుగుతుంది. వీరి విషయం తెలిసిన పురుషోత్తమరావు వారి ప్రేమకు అడ్డంగా ఉన్నానని భావించి తను కట్టిన తాళిని తెంచి చనిపోతాడు. ఇది 38 పుటల నాటిక. ప్రేమకు చిహ్నమైన వారు ప్రేమకే దూరమైతే ఎలా అనే సందేశాన్నిచ్చారు.

క్షంతవ్యులు :

స్త్రీ పాత్ర లేని 86 పుటల పెద్ద నాటిక. దీన్ని తొలిసారి నాగార్జున నవ్య కళా మండలి (నాగార్జున సాగర్) రిపబ్లిక్ డే రోజున (26-01-1971) ఒంగోలులో ప్రదర్శించారు. ఇందులో బుచ్చిరామయ్య, కొండలరావు, శ్రీనివాసులు, రంగారావు , అర్జునరావు ముఖ్యపాత్రలు.

నయన తార :

దీన్ని 1968లో పెద్ది భొట్ల సుబ్బరామయ్యతో కలసి రాసారు. వీరిద్దరు ఒంగోలు జిల్లా వారే. ఇది సమీక్ష కాలంలో వెలువడిందని, ఇందులో తాత చక్కటి మనవరాలిని ఎత్తుకోవాలని ఆమెకు పెళ్ళయి మంచి పిల్లలు గలగాలని,

ముని మనుమలతో ఆడుకోవాలనే కోరిక గల వ్యక్తి మనస్తత్వ చిత్రణ ఉందని గండవరపు సుబ్బరామిరెడ్డి ఆధునిక తెలుగు నాటక వికాసంలో [illegible] పేర్కొన్నారు.① అయితేఇక్కడ వీరు రచయిత ఇంటిపేరు పందిరి అని రాసారు, ముద్రణలో తప్పు దొర్లి ఉంటుందనుకుంటున్నాను. వాస్తవానికి దీని రచయిత కప్పగంతుల వారు. ఈ నాటిక ముద్రిత ప్రతిని ఈ పరిశోధకుడు చూసాడు. మిగిలిన నాటికల ప్రతులు ఈ పరిశోధకునికి లభించలేదు కాబట్టి వివరించ లేక పోయాను. రచయిత వద్ద కూడా అవి అలభ్యాలు. కాల గర్భంలో కలిసి పోయాయి.

ఆశయబద్ధతే లోకం :

మల్లికార్జున రావు దీన్ని వంకాయల సత్యనారాయణ మూర్తి కోరికపై రాసారు. రంగ స్థలం పోలీసు స్టేషనులో జరుగుతుంది. జై ఆంధ్ర ఉద్యమ నేపథ్యంలో రాసారు. ఆ రోజుల్లో జరిగిన ఒక సంఘటన ఆధారంగా దీన్ని సృష్టించారు. ఉద్యమం జరుగుతున్నపుడు రహదార్లు స్తంభించగా ఆరోజు లంచగొండి హెడ్ కానిస్టేబులుకి ఏమి గిట్టుబాటు లేకపోవటం , కూతురు పెళ్ళి దగ్గర పడి డబ్బులు అవసరం అయిన సమయంలో ధైర్యస్తుడైన లారీ ఓనరు తన లారీ నడపకుండా మార్గంలో ఎదురైన ప్యాసింజర్లని ఎక్కించు కొని వస్తాడు. అను కోకుండా దానికి యాక్సిడెంట్ అవుతుంది దాంట్లో ఒక యువకుడు చనిపోతాడు. రాత్రి సమయం,ఆ శవాన్ని స్టేషనుకి తెచ్చి హెడ్ కి లంచం ఇస్తాడు. దానికి ఖుషీ అయిన హెడ్ అతని మీద ఎఫ్.ఐ.ఆర్. రాయడు. తెల్లవారినాక శవాన్ని చూస్తే అతను తన సొంత కొడుకే. హెడ్ హృదయ విదారకంగా ఏడవటంతో నాటిక ముగుస్తుంది. ఇందులో ఉదాత్తమైన ఇతివృత్తం గ్రహించారు. స్పెషల్ ఎఫెక్ట్స్, మైం ద్వారా లారీ పోయినట్లు, కానిస్టేబులు కలలు చూపించటం దీని ప్రత్యేకత.

---

①గం, సం.రా.రె . ఆం.వె.సా.చ. పు: 195 .

'శ్రీమండలి' ఇట్లాజి నాటికలు:

తల్లావజ్ఝల , కృత్తివాస తీర్థులు రాసిన నాటికల సంపుటమిది. ఇందులో శ్రీమండల, గాలి గోపురం , కాంచన మాల అనే మూడు నాటకాలున్నాయి.

శ్రీమండలి :

ఒకే అంకంగల నాటికిది. శ్రీమండలి అనేది ఒక మఠం దాని అధిపతి స్వామీజీ. పితంతువైన ఊర్మిళ, సరళ యువతులు. రోహిణి, ఇందిర, శర్మ, శాస్త్రిల భార్యలు. గోపికలు గోపాలుని చేరిక కోసం అలమటించినట్లు స్త్రీలందరు స్వామీజీ కొసం అలమటిస్తారు. తల్లి దండ్రుల నుండి, భర్తల నుండి తప్పించుకొని రావాలని ప్రయత్నం చేస్తారు. ఇది ఆధ్యాత్మిక ఆకర్షణతో కూడిందిది.

గాలి గోపురం :

ఇదీ ఏకాంకిక అయినప్పటికి పరిమాణంలో పెద్దది. ఇతివృత్తం కల్పితం , నాటకలక్షణాలేవి వొసగని ఆధునిక నాటికలివి. విఠ్ఠలనాథుడనే శిల్పాచార్యుడు, అతని భార్య, బిడ్డ, శిష్యుడి భిన్న భిన్న అభిరుచులే ఇందులోని కథ. శిల్పాచార్యుడు గొప్ప గొప్ప గోపురాలు నిర్మిస్తాడు. తన భార్య సరోజ ఎంత వారిస్తున్నా నొంత ఇంటిని కూల్చి ఎత్తైన గోపుర నిర్మాణానికి పూనుకుంటాడు. ఇతని కూతురు శేఫాలిక, శిష్యుడు ఈశానదేవుడు. వీరిద్దరూప్రేమించుకుంటారు. అభిప్రాయాలు కలుస్తాయి. ఈశానదేవుడు పేదలకి అతి తక్కువ ఖర్చులో ఇల్లు నిర్మించాలని భావించి కృషి చేస్తాడు. వీరి ప్రేమని విఠ్ఠలనాథుడు అంగీకరించడు. అతని కోరిక కనుగుణంగా గోపుర నిర్మాణం చేసి అక్కడ నుండి హంసనందిని నృత్యం చూస్తూ క్రింద పడి చనిపోతాడు. ఇతని జీవితం గొప్ప గుణపాఠం , 'నేల విడిచి సాము చేయ వద్దు'అనెడి సందేశం .

కాంచన మాల :

ఇది చిన్న చారిత్రాత్మకమైన నాటిక. అది అశోకుని కాలం అతని చివరి భార్య తిష్యరక్షిత . అతని పెద్ద భార్య కుమారుడు కూణాలుడు. ఈ కూణాలుని భార్య కాంచనమాల. వారి మధ్య జరిగే కథ ఇది. తిష్యరక్షిత కూణాలుడిని కామంతో కోరుతుంది. తిరస్కరించిన అతడి పై అత్యాచార నేరం మోపుతుంది, అతనిని దేశ బహిష్కరణ, అంగ విచ్ఛేదన వంటి శిక్షలు వేయిస్తుంది. కాంచన, కుణాలుల దంపతులు బుద్ధ భగవానుని పూజిస్తూ కాలం గడుపుతాడు. తిష్య రక్షితలో కలిగే మార్పు రచయిత ఆశించింది.(1)

చీకటింట్లో నల్ల పిల్లి :

ఇది కృత్తివాస తీర్థుల వారి నాటికాసంపుటి. దీన్ని వేటపాలెం సారస్వత నికేతనం గ్రంథాలయం ముద్రణాలయం ముద్రించింది. ఈ గ్రంథాలయం నాటి అధ్యక్షులు ఊటుకూరి వేంకట సుబ్బాయ శ్రేష్ఠి గారికి దీన్ని అంకితమిచ్చారు.

ఇందులో 1.చీకటింట్లో నల్ల పిల్లి, 2.హేమంత రథ 3.సుగాత్రీ శాలీనులు 4.చండీదాసు అనే నాలుగు నాటికలున్నాయి.

ఇందులోని పాత్రలు ప్రతీకాత్మకాలు. సాంఖికేతి వృత్తం . ఆరు రంగాల్లో రాసారు. నాయకుడు విద్య వాచస్పతి ఇతను ప్రాక్, పశ్చిమ తత్వ శాస్త్రాల్లో ప్రవేశమున్న శాస్త్రజ్ఞుడు , నక్షత్ర శాలలో పరిశోధకుడు. ఇతను ఊహలోకంలో విహరించి ఎక్కడో మణిదీపంలో ఉన్న పిల్లి కోసం వెతుకుతాడు. ఈ పనిలో పడి భార్య మణికర్ణిక ఎంత మొత్తుకున్నా పిసిపించుకోడు. ఛాయ ఇతడిని ఆశ్రయించి స్నేహం చేస్తుంది. అభివృద్ధి నిరోధకురాలు, అజ్ఞానానికి ప్రతీక, విజ్ఞానానికి వాచస్పతి ప్రతీక. మణికర్ణిక వాస్తవానికి సంతోషం ,

1. ఉన్నవ లక్ష్మీనారాయణ శ్రీ మండలి ఇతివృత్తి నాటికలు. పే. 1970

ఆనందానికీ. మల్లికాదులు, ఆశాలత ఇతని నావను నడిపే ఆశ అనే చుక్కాని. దీని ద్వారా రచయిత వాస్తవాన్ని వదలి 'ఊహల్లో విహరించే వారిని విమర్శించారు.

హేమంత రథం :

ఇందులో ఐదు రంగాలున్నాయి. కాలం బుద్ధుని సమకాలీనం . మరణాన్ని ఎవరు తప్పించుకోలేరు అన్న సందేశంతో బోధించే నాటికిది. హే మంత రథంలో నీహారిక అనే మరణ దేవత వస్తుంది. ఆమెకు రక్తం కావాలి, మానవాశ్రులతో జలక్రీడ ఆడుతుంది. సుప్రియకు ఉమాపతి తండ్రి. ఆమెకు పర్ణ అనే బిడ్డ ఉంటుంది. నీహారిక ఈమె బిడ్డని కోరుతుంది. సుప్రియ బుద్ధుని వేడగా ఈ రథం రాని ఇంటినుండి పిడికెడు ఆవాలు తీసుకురమ్మంటాడు (పు 10). ఎక్కడా ఆమెకు సమాధానం లభించదు. ఇందులో శాఖ్యముని విజ్ఞానానికి, సుప్రియ అజ్ఞానానికి, నీహారిక కాలం , మృత్యువుకి ప్రతీకలు ఆధ్యాత్మిక ధోరణిలో సంభాషణలు, సన్నివేశాలు కల్పించారు.

సుగాత్రీ శాలీనులు :

ఈ నాటికలో తొమ్మిది రంగాలున్నాయి. సుగాత్రీ, ఆమె తల్లి, చెలికత్తెలు, కింశుక, రుచిర, శాలీనుడు ప్రధాన పాత్రలు. శాలీనుడు సహజ సౌందర్యోపాసకుడు. సుగాత్రీ ధనవంతుల బిడ్డ. వీరిద్దరికి వివాహం అవుతుంది. ఆభరణ ధారి అయినపుడు ఆమెను దేవతగా భావించి ఆమెను తాకనైనా తాకడు. అందుకు అతడిని తోట పనికి వినియోగిస్తుంది అతని అత్త. అయితే తొలిసారి ఆభరణాలు లేకుండా సుగాత్రీని, చూసి మోహితుడవుతాడు. ఆ తరువాత ఆభరణాలు ధరిస్తే ముట్టనయినా ముట్టడు. సుగాత్రికి ఇతను సహజ సౌందర్యోపాసన తెలిసేంత వరకు వీరికి ఎడబాటు కలుగుతుంది. అనవసర ఆభరణాలు వ్యర్థాలే కదా.

చండీ దాసు :

ఇది ఒకే అంకంలో ఉంది. రెండే పాత్రలతో నాటికను నడిపించారు. అవి రామి, చండీదాసు. చండీ దాసు బ్రాహ్మణుడు, రామి రజక స్త్రీ. వారి ప్రేమని బ్రాహ్మణ అగ్రహారం తిరస్కరిస్తుంది. వారి సంకేత స్థలానికి ఎంతకి చండీదాసు రాకపోతే ప్రాణత్యాగానికి సీటిలోకి దిగగా అక్కడ చండీ దాసు పడి ఉంటాడు. కారణం అగ్రహారీకుల వడ్డనయే. ఇందులో విరహ, సంయోగ శృంగారాల్ని భావకవిత్వ ధోరణిలో రాసారు. వీరి నాటికల్లో ప్రదర్శనా యోగ్యత తక్కువనే చెప్పవచ్చు.

ఆట బొమ్మలు :

ఆట బొమ్మలు కె.చిరంజీవి రాసిన ఎనిమిది నాటికల సంకలనం . ఈయన స్వగ్రామం ప్రకాశం జిల్లాలోని 'వైదన'. స్వగ్రామంలో విద్యా సౌకర్యాలు లేక పోవటం వలన తెనాలిలోని మేనమామ ఇంటిలో ఉండి చదువు కున్నారు. తెలంగాణా విమోచనోద్యమం విరమించి కమ్యూనిష్టులు జన జీవన స్రవంతిలోకి వస్తున్న రోజుల్లో వీరికి క్రాంతి థియేటర్ పరిచయమైంది. ఇది వీరి జీవితాన్ని మలుపు తిప్పింది. నాటి నుండి వీరి జీవితం నాటకాలు - సాహిత్యం - కమ్యూనిజం అన్న అంశాలతో ముడి పడింది. రాశి కన్న వాసికి ప్రాముఖ్యం ఇచ్చేవారు. కాబట్టే మంచి రచనలు చేసారు.(1)

తొలినాళ్ళలో నవశక్తి, యువ పత్రికల్లో, 1961 నుండి ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో పని చేశారు. వీరు గొప్ప మానవతావాది.

1. పై మల్లికార్జున్ చిరంజీవి రచనలు పరిశీలన
(అముద్రిత సిద్ధాంత వ్యాసం. కేంద్రీయ విశ్వవిద్యాలయం)
పై. ప్ర. 37

ఈ ఆటబొమ్మలు నాటిక సంపుటికి ఉద్దేశ పూర్వకంగానే ఆ పేరు పెట్టారు. ఆట ద్వారా మనిషి తాను నిర్వర్తించాల్సిన ధర్మాన్ని తెలుపుతాడు అనే సత్యానికి సూచనగా పెట్టారు.[1]

దీనిలో 1.నీలి దీపాలు 2.నోనార్ బంగ్లా 3.పోలిట్రిక్స్ 4. నర్తనబాల 5. దేవుడెరుగని నిజం 6.మహా నిష్క్రమణ 7.ఇక్కడ పెళ్ళి చేయబడును 8.ప్రేమ పక్షులు అనే నాటికాలున్నాయి.

నీలిదీపాలు :

ఇది 1976 లో రేడియో నాటికగా రాసారు. బీళ్ళు తిరగబడుతున్నాయి అనే పేరు మార్చి దృశ్య నాటికగా రచయిత తీర్చి దిద్దారు. దీనిలో ప్రధాన కథ ఫ్యూడల్ వ్యవస్థలో ఋణం పేరుతో మాల మాదిగల వంటి దళిత పీడిత జనాన్ని బానిసలుగా పందుల కంటే హీనాతి హీనంగా చూసే వ్యవస్థని చిత్రించారు. వీరదాసు దీనిలో విషాద నాయకుడు. రాముడయ్య ఫ్యూడల్ వ్యవస్థ ప్రతినిధి, ఇంకా తెలంగాణాలో ఉన్న ఫ్యూడల్ వ్యవస్థ ప్రతినిధుల పై చెయ్యి కాబట్టి ప్రజల్ని సంఘటిత పరచి, చైతన్యాల్ని చేసిన మరణం తప్పని పరిస్థితులని చిత్రించారు. ఇందులో రాయుడు దళిత కులాల మధ్య చిచ్చుపెట్టి పీడ దీయటం వారిని సారా మహమ్మారికి బానిసల్ని చేయటంతో బాటుగా సారా ద్వారా ఆరోగ్యాన్ని, శక్తిని, రక్తాన్ని, డబ్బుని జలగలా పీలుస్తాడు. ఈ దోపిడి తక్కువ కులాల మీదేనంటే ఉన్నత కులాల్లోని పేదల పై కూడా అత్యాచారాలు చేయటాన్ని బట్టి వర్గం అనేది ఇందులో స్పష్టపడుతుంది. అంటే ఉన్న వారిది ఒక వర్గం లేని వారిది ఒక వర్గం . ఇందులో రచయిత నాటకాల శిల్పం , పాత్రలో ప్రేక్షకులు తాదాత్మ్యం చెందటం వాటిపై తన దైన ముద్ర వేయటం రచయిత పరిణతకి నిదర్శనాలు.

---

1. అదే. పు: 105, 202.

సోనార్ బంగ్లా :

దీనిలోని ఇతివృత్తం ప్రత్యేక స్వతంత్ర రాజ్యంగా బంగ్లాదేశ్ ఏర్పడిన నేపధ్యం . ముజిబుర్ రహ్మాన్ నాయకత్వంలో మాతృభూమి విముక్తి కోసం పోరాటాన్ని గ్రహించి రాసారు. ప్రొఫెసర్ మౌలానా, అక్రం ఖాన్, బీ అ మ్మీ వంటి చారిత్రక పాత్రలతో నాటకాన్ని తీర్చి దిద్దారు.

ప్రపంచాన్ని, దేశాన్ని కబళించిన ప్రముఖ సంఘటనల్నీ సాహిత్యానికి వస్తువుగా గ్రహించటం భాధ్యతగ గుర్తించిన రచయిత చేసేపని ఒక వంక చరిత్రకు కట్టుబడి ఉండాలి. మరో వంక సజీవ పాత్ర పోషణ చేయటం కత్తి మీద సాము లాంటిది. చారిత్రక సత్యాలకు కట్టుబడి ఉంటూనే సార్వ కాలీనతను ఇందులో రచయిత సాధించాడు. ఇలాంటి సంఘటనలు తెలంగాణా ఉద్యమాల్లో కనిపిస్తాయంటారు.మల్లికార్జున[1] (పు 199).

పోలిట్రిక్స్ :

ఇది ప్రయోగాత్మకంగా , ప్రతీకాత్మకంగా నేటి రాజకీయాలు విశ్లేషిస్తూ రాసిన నాటిక. దీన్ని దేశి రాజు హనుమంతరావు దర్శకత్వంలో ప్రజానాట్యమండలి హైదరాబాదు శాఖ నూటయాభై ప్రదర్శనలకు పైగా ప్రదర్శించారు. భావిలో పడిన భారతమ్మను బయటకు తీయడానికి గ్రామస్తులు ప్రయత్నించగా గూండా అడ్డుకోవటం . ఆయా పార్టీల కు చెందిన నాయకులు వచ్చి తమదైన శైలిలో మహోపన్యాసాలు ఇస్తారు. కాని ఎవరూ భారతమ్మని బయాటకి తియ్యరు. చివరకు యువకుడు ఒకడు ముందుకు వచ్చి ఆమెను బతటికి తీయటంతో కథ ముగుస్తుంది. ఇందులో భారతమ్మ నేడు ఆర్థికంగా

---

1. ఉదే. పు: 175-202.

క్రుంగిపోయి, రాజ కీయ నాయకులు, గుండా నక్కలతో దోసుకో బడుతున్న భారత దేశానికి ప్రతీక. ప్రయోజనాత్మకంగా సాగిన ప్రయోగం నేటి భారతదేశం స్థితికి, రాజకీయాల పై వేసిన కార్టూనుగా చెప్పవచ్చు[1]

మహా నిష్క్రమణం :

ఈ నాటకం ఒక ఫాంటసీ అద్భుత కల్పన. దీనిలోని పాత్రలన్ని కల్పితాలే. ఏ పాత్ర లోను స్థిరత్వం , మానవత్వం , స్వచ్ఛమైన ప్రేమ కూడా లేదు. స్త్రీ పురుషుల మన: ప్రవృత్తులు ఇలా ఉండకూడదని, సమాజానికి శ్రేయస్సు కాదని ఉద్దేశించి సామాజిక ప్రయోజనాల్ని స్త్రీ పురుషుల సంబంధాలు ఆరోగ్య కరంగా ఉండాలంటూ రాసిందీ నాటకం . దీనిపై పరస్త్రీ గమ్యం నుంచి నివృత్తి కలగటం గమ్యాగమ్యాలు అవగతం చేయటానికి స్థితిని బందన హేతువైన వివాహ వ్యవస్థని సుదృడం చేయటం ఈ నాటకం అని చిరంజీవిగారు ఈ నాటకం చివర చెప్పుకున్నారు. దీని ఇతివృత్తం రాజుల కాలంది కాని మానవ సంబంధాలు శాశ్వతమైనవి. పైగా వివాహ వ్యవస్థలో ఒకరిపై ఒకరు అనురాగ పూర్వకంగా ఉండాలి. రాజు తపస్సుకు లభించిన జీవఫలం తన భార్యకిస్తే అది ఎందరో చేతులు మారి చివరికి రాజుకు చేరడం ఇతివృత్తం . కాని ఆరాతీసి చివరికి విషయం తెలుసుకొని దార్మిక జీవనంలోకి వెళ్ళి పోతారు. కల్పనకి, విస్పంఖ ల ప్రణయాలకంటే దార్మిక ప్రణయం అత్యంత ఆవశ్యకతని రచయిత భావించారు. దీన్ని 1991లో రాయగా అదే సంవత్సరం 22-19-1991లో శ్రీమతి శారదా శ్రీనివాసన్ నిర్వహణలో హైదరాబాదు రేడియోలో ప్రసారమైంది[2]

నర్తన బాల :

ఇది ప్రయోగాత్మకంగా సాగిన నాటకం . రాధ అనే అమ్మాయిని మురళి, మూర్తి, అమ్మాయి బావ ఏడుకొండలు ప్రేమిస్తారు. ఒకరి కోసం ఒకరు త్యాగం చేసుకోవటం చివరికి ఎవరి ప్రేమ ఫలించదు. రాధ కాల్చుకుంటే మురళి

---

[1] ఉదే, పు: 203-208

[2] ఉదే, పు: 214-221

ఆమె కాదన్నదని ఆత్మ హత్య చేసుకుంటాడు మూర్తి అది చూసి పిచ్చివుతాడు. రాధ ఏడుకొండలు చేతిలో పడటంతో నాటకం ముగుస్తుంది. ఇందులో ఒక అంతర్నాటకం ఉంటుంది. అది పాత్రల జీవితానికి అనుబంధంగా ఉంది. ఈ నాటకంపై మహా సిష్ట్రమణ ప్రభావం ఉంది. అది ప్రాచీనమైనది. ఇది నవీన కాలానికి చెందిందిగా చెప్పవచ్చు.①

దేవుడెరుగని నిజం :

ఈ దేవుడెరుగని నిజం లోకంలో డబ్బుకి గల ప్రాధాన్యతని చిత్రించిన ప్రయోగాత్మక నాటిక. ధనస్వామ్య యుగంలో డబ్బుకు మించిన పిలువలేదని చెబుతారు. డబ్బు వల్ల మిత్రుల మధ్య ఆర్థిక అగాధాలు ఏర్పడడం , అనర్థాలకు దారి తీయటం , మరణాలకు కారణమవడం చూపిస్తాడు (పు 223).

ఇక్కడ పెళ్ళి చేయబడును :

ఇది హాస్య వ్యంగ్య నాటిక . నేటి సమాజంలో వివాహం అవసరమా? కాదా? అనేది పెద్ద ప్రశ్న. ఈ విషయాన్ని వస్తువుగా గ్రహించారు. అతి తగాదాకు దిగి, విడాకుల దాకా వెళ్ళి భార్యాభర్తలు సునాయాసంగా కలిసి పోవడం , ఇందులోని ఇతివృత్తం . చిన్న తగాదాలను కూడా విడాకుల అవసరం లేదుగదానే మధ్య మార్గం లో నడుస్తుంది కథ.②

ప్రేమ పక్షులు :

చదువు సంధ్యలు లేక ఉద్యోగాలు దొరక్క తగిన వ్యాపకం లేక 'ప్రేమ ప్రేమ' అంటూ తిరిగే రోడ్ సైడ్ రోమియోలకి తగిన గుణ పాఠం చెప్పటం దీసిలోని వస్తువు. ఇది వైకుంఠం , కైలాసం , నారాయణ అనే ముగ్గురి మిత్రుల మధ్య జరిగే కథ. నారాయణ మిగిలిన ఇద్దరు మిత్రులకి బుద్ధి చెబుతాడు.③

రేడియో నాటకాలు :

1. తదే, పు: 214-221.
2. తదే, పు: 222-225
3. తదే, పు: 229-232

కావ్యభేదాలైన దృశ్య శ్రవ్య కావ్యాల్లో దృశ్య కావ్య భేదంలో ఒకటిగా వచ్చిన రేడియో నాటిక నూరుపాళ్ళు శ్రవ్య నాటిక. ఇది అత్యాధునిక రూపక ప్రయోగ విభాగం . రేడియో కనిపెట్టిన తరువాత ఆంగ్ల సాహిత్య ప్రభావంతో ఇది తెలుగులోకి వచ్చింది. అక్షరాస్యతతో సమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు వినే ఆనందిస్తారు. దీన్ని దృశ్య నాటక భేదంలో ఒక భాగంగా భావించిన నేటి దృశ్య నాటిక, ఏకాంకికల కంటే స్పష్టమైన భేదం ఉంది. రేడియో నాటిక పూర్తిగ శబ్ద ప్రసారం మీద ఆధార పడింది.

రేడియో నాటక, నాటికలు రాసేవారు అసంఖ్యకంగా ఉన్నప్పటికి తొలి తెలుగు రేడియో నాటిక 1938 జూన్ లో ప్రసారమైంది. అది అనార్కలి. దీన్ని ఆచంట జానకీరాం సంగీత నాటికగా రూపొందించారు. దీనిలో సలీంగా కృష్ణ శాస్త్రి గారు పాల్గొన్నారు (పు 238) ఈ ప్రక్రియలో చేయి దిరిగిన తొలితరం గోరాశాస్త్రి, కొడవటి గంటి, అ మరేంద్ర , విశ్వనాథ, బుచ్చిబాబు, దేవుల పల్లి పాలగుమ్మి, మల్లం పల్లి, ఆరుద్ర, కె.చిరంజీవి, యండమూరి, ఆదివిష్ణు వంటి ప్రముఖులు ఈ ప్రక్రియను చేపట్టారు. దీన్ని 1.పౌరాణిక 2.చారిత్రక 3. సాంఘీక 4.ఊహాచిత్రాలు గా అమరేంద్ర విభజించారు.

(అ మరేంద్ర , రేడియో నాటకాలు (వ్యా) భారతి, 1952 (కు.సం) పు 391-397)

కె.చిరంజీవి రేడియో నాటక రచయితగా, ప్రయోక్తగా, నాటుడిగా ప్రసిద్ధం చెందిన వారు. ఈయన హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో పనిచేసి పదవి విరమణ చేశారు. వీరి నాటికల్లో అధిక భాగం ప్రసార యోగ్యతకు నోచు కోవటమేకాక పలు జాతీయ స్థాయి బహుమతులు సంపాదించాయి. పలు భాషల్లోకి అనువదించ బడ్డాయి. వీరు మొత్తం ఎనిమిది రేడియో నాటికలు రాసారు. ఇవి సంకలనాలుగా వచ్చాయి. అవి 1.వంశాంకురం 2.బీళ్ళు

తిరగబడుతున్నాయి 3.శాంతి సమరం 4.శ్రీకృష్ణ శిరోభారం 5.కొక్కొరొకో 6. ఆకలి మందు 7. కాల యంత్రం 8.ఊరోల్లు మేల్కొంటున్నారు. అనేవి.

వంశాంకురం : :

1975 ఏప్రిల్ 18న శాన్ ఫ్రాన్సిస్కో క్రానికల్ అనే పత్రికలో వచ్చిన ఒక ప్రకటన ఆధారంగా తను కదలివోయి దీన్ని రాసానన్నారు. ఇందులోని పాత్రల పేర్లన్ని ప్రతీకాత్మకాలు. ధర్మా రావు సంప్రదాయ ధార్మికుడు. పావని పవిత్రతకు, దేశికాచార్యులు సంప్రదాయానికి అతీతమైన మానవతా వాదానికి, జేమ్స్ దంపతులు ఆధునిక విజ్ఞానానికి సుందరమ్మ సాధారణ స్త్రీకి ప్రతీకలు. ఇందులోని ఇతి వృత్తం అత్యంత ఆధునిక మైన టెస్ట్ ట్యూబ్ బేబి లకు చెందింది. ధర్మా రావు భార్య సుందరమ్మ ఈమె లోని లోపం వల్ల పిల్లలు కలగరు. జే మ్స్ దంపతుల ద్వారా ఆధునిక విజ్ఞానం గూర్చి విని ఒక అజ్ఞాత క్షేత్రం కోసం వెదకటం అందుకు దేశికాచార్యులు తన భార్య పావనిని నిష్కామన పాపిత్ర్యాన్ని చెప్పి ఒప్పిస్తారు. ధర్మారావు కర్మోటకుడు అయినా సంప్రదాయవాది. పావని అతన్ని ప్రేమిస్తుంది. పెళ్ళిలిటి శాతం వారి కుటుంబంలో లేదనే పెళ్ళికి తిరస్కరిస్తాడు. చివరికి అతని బీజానికి తను క్షేత్రమవుతుంది. ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన తరువాత ఆమె ఆత్మహత్య చేసుకుంటుంది. ఆడపిల్లలవటం వల్ల ఏ ఉద్దేశంతో పిల్లలల్ని కన్నదో పురుషాధిక్యతతో పిల్లల్ని అనాథలుగా వెలి వేస్తాడు. ఆనాథ పిల్లలైన వారిని, పేపర్ బాయ్, దేశికాచార్యులు మానవత్వంతో దగ్గరికి తీస్తారు. దీని ద్వారా క్షేత్రం బీజం కంటే స్థితి పరిస్థితులు ముఖ్య మని బోధిస్తారు రచయిత (పు 256-266).

బీళ్ళు తిరగబడుతున్నాయ్ ; శాంతి సమరం :

ఈ రెండు నాటికల్లో, లోకంలో సుఖ, దు:ఖాల వలె, మానవత్వం , దానవత్వం , త్యాగం , స్వార్థం , సంస్కృతిలో నాగరికత అభ్యుదయం -

ఆటవికత వెనక్కి లాగుతుంది. సమాజంలోని కన్నీరు, బీదరికం , బాధలు, బానిసత్వానికి బాధ్యులు ఎవరు. భాధ్యత ఎవరిది? వీటన్నిటికి ప్రజలు వారి వారి పాపాలకి ఫలితంగా అనుభవిస్తున్నారా? మరి వారిని దోచుకొని బాధించేవారు, దుర్మార్గులు కారా? వారికి శిక్ష ఏమిటి? అది ఏదో లోకంలో పడుతుందా? అంటూ కర్మ సిద్ధాంతం చెప్పుకుంటూ కూర్చోవలసిందేనా? అని వీటికి సమాధానంగా రెండు నాటికలు రాసారు. మొదటిది 1976 ఫిబ్రవరి 19న ప్రసారమైంది. ఇది నీలి దీపాలని దృశ్య రూపకంగా తరువాత తీర్చిదిద్దారు. ఇది వీరి చిన్న నాటి జీవితంలో చూసిన దృశ్యాలకు చిహ్నంగా , ఆ ప్రాంత ప్రజల జీవన విధానాన్ని, పరిస్థితుల్ని చిత్రించారు. శాంతి సమరం 1976 మే 20న తొలి ప్రసారం చేసారు. వీటిపై మాలపల్లి నవల ప్రభావముందని మల్లికార్జున గారు విశ్లేషించారు.

శ్రీకృష్ణ శిరోభారం :

ఈ నాటిక 1976 నవంబరు 18న ప్రసారమైంది, శుద్ధ రేడియో నాటిక యిది. దీనిలో కృష్ణునికి శిరోభారం రావటం కారణం తెలియక అతని భార్యలు, అనుచర వర్గం కంగారు పడుతుంటే అప్పుడు అక్కడికి వచ్చిన నారదుడు దివ్య దృష్టి ద్వారా ఎరుకల పిల్లకి స్వేదవ్రణాలు రావడనికి కృష్ణుని శిరోభారానికి కారణమని తెలుసుకొని శివుని ప్రార్థించి ఆ పిల్ల వ్రణాలకు కారకులైన వారిని వధించటంతో శిరోభారం తగ్గుతుంది. ఇది రక్తి కట్టడానికి సౌండ్ ఎఫెక్ట్స్ చాలా అవసరం కారణం ఇతివృత్తకాలం పౌరాణికం . దాన్ని సృష్టించాలంటే ఇది తప్పనిసరి, ఇందులో పురాణ గాథలతో పాటు సామాజిక కథాంశం కూడి ఉండటంతో ఇదొక ప్రయోగాత్మక మని చెప్పవచ్చు[2] 2 . శ్రీరంగం నారాయణ బాబు కపాల మోక్ష ప్రభావం దీని మీద ఉందని మల్లికార్జున వివరించారు.

---

[1] అదే, పు: 267-281

[2] అదే, పు: 282-294

కొక్కొరొకో :

ఇది 1975 సెప్టెంబర్ 15వ తేదిన రేడియోలో ప్రసారమైంది. ఇది ఇందిరా గాంధి కాలంలో ప్రకటించిన అత్యవసర పరిస్థితి, 20 సూత్రాల ఆర్థిక విధానాలని సమర్థిస్తూ రాసింది. మత విప్లవోన్ముఖులు ఒక వైపు, అవకాశవాద రాజకీయులు, బ్లాక్ మార్కెట్ దారులు ఇంకో వైపు చేరి దీన్ని పీల్చి పిప్పిచెస్తారు. ప్రతి పౌరుడు ఇది నాది, నాదేశం , నాకోసమనే తత్వంతో ముందుకు సాగాలని ఉద్బోదిస్తారు. నయా సనేర పేరిట దేశంలోని అన్ని ప్రాంతీయ భాషల్లో 1975 డిసెంబరు 25న ప్రసారమైంది. ఇది శ్రామికుల ప్రాలిటి తొలి కోడి కూత సంకేతమని దాశరథి రంగాచార్యగారు వ్యాఖ్యానించార్ఠి (పు 5) .

ఆకలి మందు :

ఇదొక సైంటిఫిక్ ఫాంటసీ ఇతివృత్తం తో కూడింది. అయినా ఇందులో అభ్యుదయ భావాన్ని నేర్పుతో చొప్పించారు. రేడియో నాటికలు ఇలా ఉండాలి అన్నట్లుగా లక్షణ ప్రాయంగా రాసారు. శైలిలో శిల్పంలో పాత్రల నిర్వాహణ లో, సన్నివేశ కల్పనలో చాలా గొప్పగా ఉంది. సైంటిస్ట్ రాంజోషి . ఆకలి మందు కనిపెట్టి దాన్ని ఒక నిరుద్యోగికి అమ్ముతాడు. దాని అసలు ఖరీదు వంద రూపాయలు, లేని వారు, ఉన్న వారు చేసిన అల్లర్లు, దాన్ని హస్తగతం చేసుకోవటానికి పేటెంట్ రైట్ కోసం ప్రయత్నించే బడా వ్యాపార వేత్తలు ఈ గొడవని ఆపటానికి సైంటిస్ట్ని పట్టుకోవటనికి పోలీసులు రావటం తో ఇది ముగుస్తుంది. కాని ఇదంతా పేవ్ మెంట్ మీద పడుకున్న ఒక నిరుద్యోగి కలగా వాడిని పట్టు కోటానికి పోలీసులు రావటంతో నాటిక ముగుస్తుంది. దీని ద్వారా రచయిత చెప్పేది సై న్స్ వికృత ప్రయోగాలు కాకుండా ప్రయోజన వంతమైనవి చేయాలి అంటారు. ఇలాంటి రచనే 'కాల యంత్రం ' ఇది ఫాంటసీ సై న్స్ ఫిక్షన్ . హెచ్.జి.వెల్స్ , ది టైం మిషన్ ప్రభావం ఉంది. విజ్ఞాన శాస్త్రం ఎంత ఎదిగిన

16వ్రే, పు : 294-298

మానవత్వం లేకుంటే ఫలితం ఉండదు అంటారు. ఇవి మంచి ప్రయోగాత్మకమైనవి. రెండో దాని పాత్రల పేర్లు కూడా సైన్స్ పద్ధతిలో పెట్టారు. ఆకలి మందు 1979లో , కాలయంత్రం 1982 జూలై 15న ప్రసారమయ్యాయి[1]

ఊరోళ్లు మేల్కొంటున్నారు :

చిరంజీవి నాటిక నాటకాల్లో ప్రయోగం కంటే ఇతి వృత్త వైవిధ్యానికే అధిక ప్రాధాన్యతనిస్తారు. వీరి రచనల్లో అభ్యుదయ దృక్పథం ప్రధానంగా ఉంటుంది. ఈ నాటిక స్త్రీ ఉన్నతని ఆకాక్షించింది ఎవరైతే బాధలకు గురవుతున్నారో వారి దగ్గర నుండే ప్రతి ఘటన రావాలంటారు.

ఇందులో వరమ్మ అనే పాత్రని ప్రధానంగా చేసుకొని వరకట్న సమస్య, పురుషాధిక్యానికి; అధికారం , గూండాయిజం తోడైతే స్త్రీల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో చిత్రించారు. బాల రాజు సమాజంలోని అరాచక పురుషునికి, దైన్య స్థితికి వరమ్మని ప్రతీకగా చూయించారు. చివరిలో భార్య చెల్లెలిని రేపు చేయటానికి ప్రయత్నించి పని పిల్లవాడితో ఆమెకు రంకు అంట గట్టతారు. ఆమె తిరగ బడుతుంది. ఆమె ఎదురు తరగటాన్ని సహించని బాలరాజు చెట్టుకు కట్టివేసి ఒక కన్ను పోయేట్లు కొడాతాడు. ఆమె మూల్గులతో గ్రామం మేల్కొని వాడికి బుద్ధి చెప్పటంతో కథ ముగుస్తుంది. మార్క్సిస్ట్ దృక్పథంలోని సమిష్టి చైతన్యానికి రచయిత సహజంగానే పెద్ద పీట వేసారు. ఇది 1986 అక్టోబరు 16 వ తేదీన ప్రసారమైంది[2]

యక్షగానం :

ఈ యక్షగానం నాటికని యమ్.వి.యస్.హరనాథరావు రాసారు. వీరు రాసిన వివిధ నాటాక, నాటికల్లో ఈ పరిశోధకునికి లభించిన నాటిక ఇదొకటే.

1. ఉదే.ప్ర.299_ 307

2. ఉదే. ప్ర. 308 – 316

యక్షగానం తెలుగు నేలలో ప్రసిద్ధి చెందిన జానపద కళారూపం . సినిమా, నాటకం , టీవీలు రాక పూర్వం జానపదులను యక్షగానం , తోలు బొమ్మలాటలు వంటి కళా రూపాలే అలరించాయి. ప్రేక్షకులు మంచిగా ఆదరించినపుడు కళాకారులు తమ బ్రతుకుల గూర్చి ఆలోచించలేదు. కళే తమ జీవితం అనుకున్నారు. దాని ద్వారానే జీవన యానం చేసారు.[1]

దేశంలో నాగరికత బలసి ప్రచార మాధ్యమాలు అశ్లీల ప్రదర్శననే కళగా భావిస్తూ, ప్రచారం చేస్తున్న రోజుల్లో ఈ యక్షగాన, తోలుబొమ్మలాటల కలాకారుల జీవితాలలో కలిగిన మార్పుని ఈ యక్షగానం నాటికలో హరనాథరావు చిత్రించారు.

కళాకారుల ఆర్థిక దుస్థితి, దరిద్రం ఆస్థిగా గల భట్టు యక్షగాన కళని బ్రతికించాలనే పట్టుదల కలవాడు. కనుమరుగవుతున్న సంప్రదాయ కళాకారులకి ప్రతీక. ప్రేక్షకుల ఆదరణలేక దిగజారిన ఆర్థిక పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కోల్పోయి మరణంతో పోరాడి రంగస్థలం మీదనే మరణించిన భట్టు కొడుకు ప్రహ్లాద, భట్టు చుట్టు అల్లుకొని జీవితాన్ని గడిపే నంది, మృదంగ వాద్య కాడు మద్దెల సుబ్బయ్య, తన దరిద్రాన్ని వదలు కోవటానికి సినిమా రంగానికి ఎగ బ్రాకిన భట్టు సోదరుడు మారిన పరిస్థితుల్లో బ్రతక నేర్చిన కేశవ వర్మ, తోలు బొమ్మలాటలో ప్రసిద్ధి చెందిన కలాకారుడు, తను చేసే ప్రదర్శనకు ప్రేక్షకుల ఆదరణ లేక భిక్షాటనకోసం తనకు వచ్చిన కళని ఉపయోగించు కొనే కేతిగాడు ప్రధాన పాత్రలు. సత్యభామ, యక్షుడు, వినాయకుడు మిగిలిన పాత్రలు.

ఇతివృత్తం కల్పితం . కరుణ రసం అంగి , హాస్యం , భయానకం , అంగ రసాలు. భట్టు మూఢంగా తను నమ్మిన ఆదరణలోపించిన యక్షగానం తనకి బ్రతుకిస్తుంది అని దాని కోసం తపిస్తాడు. తనకి దినసరి ఖర్చు , కు దారి లేదు తనని ఆశ్రయించి ఉన్న నంది, మద్దెల సుబ్బయ్య, నానాటికి

1. హరనాథరావు. యక్షగానం. 1981 విజయవాడ

ఆరోగ్యం కోల్పోతున్న ప్రహ్లాదల జీవితాలు మరింత దయనీయంగా ఉంటాయి. వారికి యక్షగాన కళ మీద అభిమానం ఉన్నప్పటికి కాలానికి ఎదురీదలేం కాబట్టి దాన్ని వదలి వేరే వృత్తి చేపట్టాలని బలంగా నమ్ముతారు.

కాలంతో పాటు వచ్చిన మార్పుని, దానిని గమనించిన ప్రహ్లాద 'ఈ దేశంలో తిండీ సంపాదనకే మనిషికి సమయం చాలడం లేదు. ఇక మీ ప్రదర్శనలు ఎవరు చూస్తారు. ఎందుకు ఆదరిస్తారు. ఉన్న వాడి సరదాలకి మీ సంప్రదాయం పనికి రాదు. లేనివాడి ఆకలిని మీ కళా స్వరూపం తీర్చలేదు మరెవరికీ కళ? అని ప్రశ్నిస్తాడు. నాకు కళ కంటే జీవితం ముఖ్యం (పు 16) భ్రమల్లో బ్రతుకుటంకాదు అనీ కళాకారుల వాస్తవ జీవితాన్ని స్పష్టంగ ప్రహ్లాద పాత్ర ద్వారా చెప్పారు హరనాథరావు. చివరిలో భట్టు కూడా మరో ప్రదర్శనకు బ్రతికుండను ఇంత అన్నం పెట్టగల మహానుభావుని కోసం జోలె పడతారు.

హేరామ్:

ఈ దేశాన్ని పట్టి పీడుస్తున్న కుళ్ళు రాజకీయ నాయకుల అసలు రూపుని ఎండగట్టటానికి, గొప్ప సామజిక, రాజకీయ స్పృహతో వి.యస్ కామేశ్వరరారు రాసింది ఈ నాటిక. వెలసి పోయిన ఈ జాతి పిత విగ్రహం నీడన గడచి పోతున్న మసి బారిన బ్రతుకులు (పు సం 16) ఈ రచయితకు ష్టమైన ఇతివృత్తాలు.

పాత్ర పోషణలో, సన్నివేశ చిత్రీకరణలో వీరికి వీరే సాటి, ఇందులోని పాత్రలన్ని ప్రతీకాత్మలే సమాజంలోని ఆయా ప్రవృత్తుల, వర్గ స్వభావానికి అవి ప్రతీకలు. ఎక్కడో మూలన ఉన్న చిన్న సమస్యని జనరలైజ్ చేయటం కాకుండా సమాజంలో ఉన్న ప్రధాన సమస్యల్ని తీసుకొని వాటిని ప్రజల దృష్టికి తీసుకురావటం , సమస్య పై ప్రజలని విద్యావంతులని చేయటం రచయిత దృష్టిగా భావించవచ్చు.

సంభాషణ శైలిలో, పాత్రోచిత భాషా ప్రయోగంలో ప్రత్యేక శైలి రచయిత కుంది. ఇందులోని బసవ రాజు పాత్ర ద్వారా హాస్య రసాన్ని పోషించాడు. చిన్న చిన్న పదాలతో బరువైన భావాన్ని చెప్పగలగటం రచయిత నైపుణ్యానికి, శక్తి వంతమైన రచయితగా గుర్తింపుని తెచ్చాయి.

బలమైన రచనా శైలికి సమస్య పై వీరికి గల అవగాహనకు, దానికి కట్టుబడి నిజాన్ని, నిర్భయంగా చెప్పే సూటి తనానికి వేదికల మీదనుంచి. ఇంద్ర ధనుస్సులను చూపి నిజాన్ని మభ్య పెడ్తున్నారు. నినాదాల ఎండ మావుల్లో పేదవాడ్ని దప్పిక తీర్చుకో మంటున్నారు వాగ్దానాల కాగితపు పడవల్లో సామాన్యున్ని కష్టాల కడలి దాట మంటున్నారు. పేదరికాన్ని పారద్రోలుతాం , పేదవాడ్ని ఉద్దరిస్తాం , అని ఉపన్యాసాలిస్తూ, వారి జీవితాలను యింకా యింకా అధోలోకాలకు తొక్కి పారేస్తున్నారు. ఇది నేటి రాజకీయ వినాయకమణుల మీద సంధించిన అస్త్రం .

తీర్పు :

ఇది నూతన ప్రయోగం 'డ్రాయింగ్ రూం సెట్' పద్ధతిలో సాగిన ఏకాంకిక. అయినప్పటికి గ్రహించిన ఇతివృత్తం దాన్ని నడిపించిన తీరు అపూర్వం . ప్రదర్శనా యోగ్యం నాటకాల ప్రధాన లక్షణమైన కన్యా శుల్కం వంటి నాటకాలు దృశ్యకావ్య గౌరవాన్ని పొందాయి. కారణం అందులోని పాత్రలు, వాని సంభాషణలో జీవత్వం తొణికిసలాడటం . ఇటువంటి లక్షణాలు వి.యస్.కామేశ్వరరావు గారి నాటకాల్లో స్పష్టంగా కనిపిస్తాయి.

ఇందులోని కొన్ని స్టేట్ మెంట్లు రచయితకు గల బలమైన అభివ్యక్తికి ; శక్తి వంతమైన వారి శైలికి గుర్తు. డాక్టర్లో మార్పు వచ్చిన తరువాత రోగుల తరుపున మృత్యువుతో పోరాడా వలసిన సైనికుడిని రానేను అని సైనికుడితో పోల్చుకోవటం . కోర్టులపై సామాన్యులకుగల అభిప్రాయానికి సుమతి మాటల

ద్వారా 'నాకు తెలుసు మీరు చట్టం రంగుటద్దాల లో నుంచి మాత్రమే న్యాయాన్ని చూడగలరనటం '.

పురుషాధిక్య సమాజంలోని స్త్రీల స్థితిని వారికే ఆపాదించిన పవిత్రతని కోర్టులో సుమతి కడిగి వేస్తుంది. ఈ దేశంలో సీతను, అహల్యను, అనసూయను పుస్తకాల్లో పొగుడుతున్నారు. పూజాగృహాల్లో పూజిస్తున్నారు. కాని ప్రతి పురుషుడు తన భార్యలో, తల్లి లో మాత్రమే చూడగలుగుతున్నారు. కాని ఎదుటి స్త్రీలలో చూడగలుగుతున్నారా! ప్రతివ్రతల్ని పుస్తకాల్లో వర్ణించి, పూజా గృహాల్లో బంధించి పూజిస్తూ ఎదుటి స్త్రీ లలో మాత్రం రంభనో, ఊర్వశినో చూసే మగవాళ్ళున్నంత వరకు ఇవి రచయిత లోతైన ఆలోచన సరళికి, పరిశీలనకు, ఉదాహరణగా చెప్పవచ్చు.

సర్పయాగం :

ఈ 'సర్పయాగం' నాటిక కామేశ్వరరావు కు బాగా కీర్తినార్జించి పెట్టింది. గ్రహించిన ఇతివృత్తం సమాజంలోని అట్టడుగు జాతి అయిన యానాదుల జీవితం . పోలిగాడు, పిచ్చితల్లి, యానాదులు. వీరు కష్టించి 'ఎంకటేశ్వర్లు'ని చదివిస్తారు. అతను సిరుద్యోగి, అతన్ని ఆవహించి కాటేసిన విషసర్పాల హోమమే ఈ సర్పయాగం మధ్యఆంధ్ర లో జీవిస్తున్న ఈ యానాదుల భాషలోనే దీన్ని రాసారు. ఒంగోలు జాగృతి కళానిలయం , రచయిత దర్శకత్వంలో; ఎ.యస్.కె. సమాజం మల్లాది శివ దర్శకత్వంలో ప్రదర్శించిన ప్రతిచోట ఎన్నో బహుమతులని పొందారు.

సర్వేజనా: :

ఈ నాటిక ప్రదర్శనా పరంగే విజయవంతం కాలేదని. రచనగా అద్భుతమైందని అని కందిమళ్ళ సాంబశివరావు గారు పేర్కొన్నారు[1] ఇది

1. తె. నా. సూ. ధో-ప్ర., పు: 97-98

ప్రతీకాత్మకంగా రాసిన నాటిక. సంభాషణలో నా ప్రయోగంలో అధునీకుల్లో ముందు వరసలో ఉండే వారు కామేశ్వరరావు అంటారు.

ఇందులో ప్రతీక వాద ధోరణి, అంతర్లీనంగా కనిపిస్తుంది. వీధి ప్రపంచపు దేశంతో పోల్చ వచ్చు, దాని చుట్టు అనేక ఆంశాలు కల్పించారు. బాహ్యంగా నీటి సమస్య, ధ్వని పూర్వకంగా దేశ స్థితి గతులకు ఇది ప్రతీక.

మనిషి అనుభవం కన్న భావంలోనే కష్టాల్ని సుఖం గొప్పగా ఉంటాయని 'నత్వం నోచితోమర్హాసిత్' అన్న నాటికను గ్రామీణ వాతావరణాన్ని గ్రహించి ముఠా తగాదాలు, కులాలు వంటి వి సమైక్యతకు పిచ్చిన్నతకు గల కారణాలు నిరసిస్తూ 'ఈ మంటనార్పండి' నాటకం రాసారు. దీన్ని టి.కృష్ణ గారి దర్శకత్వంలో వీరే మాటలు రాయగా వందేమాతరం అన్న సినిమాగా తీసారు, అందుకు గల 'ఈ కేసు కూడ' హాస్య నాటిక (1985) 'మాంగళ్యం తంతునా' నాటికలు వీరి ఇతర రచనలు.

దర్పణం :

న్యాయ వ్యవస్థలోని లోటు పాట్లను ప్రతీక ధోరణితో పాటి బండ్ల ఆనందరావు రాసిన నాటికిది. ఈ కోణంలో వచ్చిన రచనలకు ఒక ఒరవడిని సృష్టించిందని కందిమళ్ళ సాంబశివరావు గారు పేర్కొన్నారు[1] అంటే ప్రతీకాత్మకంగా న్యాయ వ్యవస్థని కూలంకషంగా విశ్లేషణ చేసిన, చేస్తున్న వాటిలో ఇది మొదటిది. ఆనందరావు ఈ నాటిక ద్వారానే ఈ రంగంలోకి ప్రవేశించారు.

రచయిత సమాజంలో ఎంతో ప్రాముఖ్యత, పవిత్రమైన న్యాయ వ్యవస్థ ప్రహసన ప్రాయంగా నిర్వీర్యంగా మిగిలి పోవటాన్ని సహించ లేక భావుకుడుగా, న్యాయ వ్యవస్థపై చక్కని విశ్లేష చేసారు. నేటి సమాజానికి ఈ దర్పణం దర్పణం అని దీని ముందుమాటలో మైత్రే యి అన్నారు. ఇందులోని

1. తిదే. పు: 382

పాత్రలు, సన్నివేశాలు, సంభాషణలు పూర్తిగా ప్రతీకాత్మకాలు రచయితకు ఇది తొలి నాటిక అయినా ఎంతో పరిణతని ప్రదర్శించారు.

పంట : :

ఈ నాటిక రచయిత రుద్ర జ్వాల వీరు దీన్ని జగిత్యాల, సిరిసిల్లా పోరాట అ్రమర యోధులకు అంకితం చేసారు. నక్సల్స్ సమస్యపై విప్లవ కవిత్వం వచ్చినంతగా నాటకాలు, నాటికలు అంతగా రాలేదనీ చెప్ప వచ్చు.

ఈ సమస్యని రచయిత గ్రహించడానికి వీరు 'నక్సల్బరీ ' ప్రభావంతో తెలుగు అనే నాటాకాలు' అనే వ్యాసం రాసారని దీని ప్రస్తావనలో కాకరాల చెప్పారు. మంది కోసం మంచి నాటిక అన్న శీర్షికలో ఈ నాటిపై వెలుగును ప్రసరింప జేసిన కె.వి.ఆర్ మాటలు గమనిస్తే. ఈ రచయితకు సమస్య పై గల అవగాహన, తాదాత్మ్యం అర్థం మవుతాయి. ఒక సమస్యని ఆధారంగా, దాన్ని సమగ్ర జీవితంలో భాగంగా సజీవంగా స్పష్టిస్తారు. పంట అట్టడుగున ఈనాడు అలలుగా సాగుతున్న మూల పోరాటాన్ని అద్దంలో చూపటానికి చిత్త శుద్ధితో ప్రయత్నించింది.

పీడిత ప్రజాకోటిలో వర్గ భేదాలు, దోపిడి, దొరత నానికి, వీటి మధ్య గల పీట ముడి ఆశించేంత తేలిగ్గా ఊడదనీ, రక్త ధారలు, ప్రాణత్యాగాలు వర్గాల కార్య దీక్షకు ద్వారాలు తెరవాలనీ, వ్యవసాయక విప్లవాన్ని రైతులు, కూలీలు చైతన్యవంతులై పోరాట శీలురై సాధ్యం చేయగలరనే ఉపదేశాత్మకంగా ఉంది నాటిక. మొత్తం తొమ్మిది పాత్రలున్నాయి. ఇందులోని కథ తెలంగాణా జిల్లాలో కనిపించే వాస్తవ జీవితానికి అద్దం పడుతుంది. ఇక్కడ పుట్టిన మాల మాదిగలు అగ్రకుల, భూస్వాముల చేతుల్లో దోచుకోబడటం , పంచములుగా పుట్టటం కర్మ గా భావించటం కనిపిస్తుంది. అయితే ఇందులో నక్సల్బరీకి ముందు వెలసిన తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రతీకగా, స్మార్తిగా అబ్రహం తాత

క్షణ్ణపిస్తాడు. ఇతను ఈ కాలం వారికి ఆదర్శంగా జీవించి ప్రాణ త్యాగం చేస్తాడు. ఇందులో భూమి సమస్య దళతుల భూమి, శ్రమ వీరిదే ఫలితంగా వచ్చిన పంటని మాత్రం భుజంగరావు లాంటి వారు అనుభవించటం , సహించలేక తిరుగుబాటు నే మార్గంగా ఎన్నుకోవటం . వీరు బాటలోనే నాటిక మొత్తం జరుగుతుంది. రచయిత పరిణతకి, ఈ నాటికలోని ఇతి వృత్తాన్ని, సంభాషణని వ్యంగ్యం గా చెప్పటాం వీరికి గల కళా దక్షతకు సిదర్శనం అంటారు. కె.పి.ఆరు ఇందులో .యాలారో ఈ మాదిగలబ్రతుకు గద్దర్ పాట చెరబండ రాజు పాటలున్నాయి.

పునరంకితం :

దీని రచయిత రుద్రజ్వాల. దీని నేపథ్యం కూడా నక్సల్బరీ ఉద్యమమే. ఎర్రజెండాలో కొడావలై ఎదుగుతూ.... / కత్తుల సంజెలో అస్తమించిన ఎందరెందరో గిరిజన భాస్కరులకు అంకింతం చేసారు[1]

ఇది అదిలాబాద్ గిరిజనుల జీవితం . వారు పడుతున్న కష్టాలని చిత్రించారు. న్యాయం , చట్టాలు మందుకు కూడ దొరక్కుండా సామాన్యులకు అందని మ్రాని పండులుగా వేలాడుతుంటే, రక్షించాల్సిన రక్షకులు భక్షిస్తుంటే జరిగేది విప్లవం , తిరుగుబాటు. వీటిని ఏడు దృశ్యాల్లో , జంగు , భిక్య , రుక్కుబాయి, రాంసావు , రామయ్య చౌకీదారు, ఖాకీ , యువకుడు, కళాకర్ అనే ఎనిమిది పాత్రల ద్వారా నాటకాన్ని నడిపించారు.

మొదటి దృశ్యం మాత్రం పట్టణంలో జరుగుతుంది. అది నేటి కళకారుల మత్తులో జోగుతు ఊహాసుందరుల ఒడుల్లో ఒరిగిపోతూ, పలవరిస్తూ సృష్టించే కళలు కళాకారులని ఆ చట్రాల నుండి బయటకి వచ్చి వాస్తవ సమాజాన్ని చూడమని, సామాన్య జనుల పరిస్థితుల్ని, దుస్థితిని చూడమని దిశ నిర్దేశం

1. రుద్రజ్వాల , పునరంకితం. 1991. చీరాల

చేయటం కనిపిస్తుంది. మిగిలిన భాగమంతా జంగు గుడిసె ముంగిలిలో డ్రాయింగ్ రూం పద్ధతికి అతి దగ్గరగా జరుగుతుంది.

ఇందులో జంగు , భిక్య, రుక్కుబాయి. ఈమె అన్న రాంసావులు గిరిజన తెగలకి, పీడిత వర్గానికి ప్రతీకలు. రామయ్య వలస వచ్చి శిలాశాసనాలు చేసే వడ్డీ వ్యాపారి, చౌకీదార్ అటవీ అధికారి కాగా ఖాకీ, పోలీసు వ్యవస్థ. అక్కడ భూమి అంత గిరిజనులది. అందులోని సంపద వారికే కాని వారిమీద ఎన్నో ఆంక్షలు విధిస్తారు ఇంట్లో మంచం కలప కూడా ప్రభుత్వానిదే అని గుంజుకోవటం దీనికి పరాకాష్ఠ కళాకర్ నేటి వ్యవస్థలోని కళాకారులకి, యువకుడు ఉద్యమంలో పాల్గొనే యువకునికి ప్రతీకలు. వీరు పట్నాలనుండి వచ్చి గిరిజనులని చైతన్యవంతుల్ని చేస్తారు. రుక్కుబాయి భిక్య భార్య, మామ జంగు , భర్త భయపడుతుంటే ఉద్యమం వైపు వారిని నడిపించి పోరాటం వల్లనే మన హక్కులు సాధించుకోగలమని బోధిస్తుంది . ఇందులో 1) రేలా రే / రేలా రే.... అడవీ తల్లికి దండాలు / 2) రండిరో గోరన్న సంఘం పెడదాం అన్న ప్రసిద్ధి చెందిన గద్దర్ గేయాలు సందర్భోచితంగా ఉపయోగించు కున్నారు. వీరు స్వయంగా రాసిన గేయాలు ఇందులో ఉన్నాయి.

పంజా :

దీన్ని చీకటి విశ్వవిద్యాలయాల్లో , శాస్త్రీయ సూర్య గోళమై జ్వలించి మత దురహంకారానికే, పోలీసు గుండాయిజానికే, అశ్రువులు అర్పించిన విప్లవ విద్యార్థి, అ మరుడు - జార్జి రెడ్డికి అంకితమిచ్చారు[1] యూనివర్సిటిల్లోని అసమానతలను, అణచివేతను, వర్ణ వివక్షతను ఎదుర్కొన్న నాయకుడు జార్జి రెడ్డి. ఆయనకంకితమిచ్చిన ఈ నాటికలోని ఇతివృత్తం విద్యార్థుల్ని రాజకీయ నాయకులు ఏ విధంగా తమ స్వార్థానికి ఉపయోగించుకుంటారో విమర్శనాత్మకంగా రాసిందీ నాటిక. రావి శాస్త్రి దీన్ని సమీక్షిస్తూ "దోపిడీ వర్గాల

1 ఐ.యస్.బికి. 1975. విజయవాడ.

పులి పంజా కింద నలిగే జనం ఆ పులి పంజా మీదకి సిప్పుల పంజా విసిరితేనే విమోచనం కలుగుతుందని" ఈ నాటిక సిరూపిస్తుందన్నారు.

ప్రస్తుతం పెద్దలు ఎన్నికల పేరుతో కులం , మతం ఏదో పేరిట జరిపించే నాటకాలు. జనాన్ని దోచుకునే అవకాశాల కోసం పెద్దలు ఎలా జగడాలాడు కొంటారో, ఆ జగడాలు మొదటికే ముప్పు రానీయకుండా ఎలా సమాధాన పడుతుంటారో, యువతరాన్ని మాయ మాటల ద్వారా, ఏ దొంగ చేష్టల ద్వారా ఎలా చీల దీయ ప్రయత్నిస్తారో మొదలైన విషయాలు దీనిలో కనిపిస్తాయి.

ఎవరిది హింనో, ఎవరిది ప్రతి హింనో, మేకలు తిరగబడితే హింస హింస అని అరిచే దొంగ పులులు మోసం దీని ద్వారా మనకి తెలుస్తుంది. పెద్దలకుట్ర ఏమిటో దాన్ని చటాఫట్ చెయ్యడానికి సరైన మార్గం ఏమిటో ఈ నాటిక సూటిగా చూపెడుతుంది.

ఇది ఏకాంకిక డ్రాయింగ్ రూం సెట్ కి దగ్గరగా ఉండేది. దీని ప్రధాన ఉద్దేశ్యం పాక్షిక సమస్యలకే పరిమితం కాక, పీడితులందరు బానిస సంకెళ్ళు తెంపి ఆకలికి శోకానికి తావులేని సమతా ప్రపంచాన్ని ప్రభవింప చేయాలి (46). ఇది వీరి లక్ష్యం . దీనికి అనుగుణంగానే ఈ నాటిక సాగింది.

దీనిలో అణచివేత పంజాని, దోపిడి గుండెల్ని ఆ వర్గ శత్రువు రక్తంపై పంజా ఎరుపెక్కింది పంజా ఎరుపెక్కింది . దీనిలో రచయిత యువతని సాయుధ పోరాటానికి ప్రోత్సహిస్తున్నాడు శ్రామిక, కారికులు సిన్నటి వరకు నోమరి దొరబాబుల వొలాల్లో ఎరుపుగా, ఫ్యాక్టరీల్లో ఇంధనాలుగా మారిన చేతులు సాయుధ విప్లవ పాణి గ్రహణానికై మనల్ని ఆహ్వానిస్తున్నాయి.

"ఆప్ కా బరే - నక్సల్బరీ

హమ్. కా బరే - నక్సల్బరీ

సబ్ కా బరే - నక్సల్ బరీ" ఇవి వీరి సినాదాలు.

రచయిత జార్జి రెడ్డి జీవితాన్ని ఆదర్శీకరిస్తు విద్యాలయాల్లోని రాజకీయ పరిస్థితులపై అధిక్షేపంగా దీన్ని రాసారు.

ఈ నాటక కర్త అయిన ఐ.యస్.గిరి విశ్వదాభి రామ, రాఖి అనే రెండు నాటకాలు గోడమీద పిల్లి, దిష్టిబొమ్మలు 203 అనే ఏక పాత్రని రాసారు.

విశ్వదాభిరామలో చెడు అనకు, కనకు, వినకు అనే సూత్రాన్ని చెడు 'చెయ్యకు,' 'చెయ్యనీయకు' అనే క్రియాశీలకం వైపు ఆలోచనల్ని మలుపుతూ రాసింది. మతసామరస్యం , కార్మిక సమస్యల్ని గ్రహించి హిందూ, ముస్లింలలో సోదర భావం పెంపొందిస్తూ రాఖి నాటకం రాసారు. ఇవి అ ముద్రితాలు. గంటన్నర సమయం పైగా పట్టేవి. చీరాల, ఒంగోలు పరిసర ప్రాంతాల్లో ప్రదర్శితాలు. అలాగే వీరు రాసిన గోడమీది పిల్లి, పార్టీ ఫిరాయింపుల వర్తమాన రాజకీయ వినాయకులను అధిక్షేపిస్తూ 20 నిమిషాల నాటిక రాసారు.

203 ఏకపాత్రలో లంచగొండి వ్యవస్థని సిరసిస్తూ అధిక్షేపాత్మకంగా ఉపంయాసధోరణిలో సాగింది. విసుగు లేకుండా ఎన్నో పరిషత్తులో రచయిత స్వయంగా ప్రదర్శనలిచ్చి ఎన్నో బహుమతులు అందుకున్నారు.

దిష్టిబొమ్మలు : :

ఇది ఒక గంట సమయం పట్టే నాటిక. యాచక సమస్యని గ్రహిస్తూ రాసింది.

యజ్ఞఫలం :

బీసీడి కృష్ణయ్య రాసిన యజ్ఞఫలం బడుగు జనులపై జరిగే దోపిడిని ప్రతీకాత్మకంగా చిత్రించారు. దీని గూర్చి "చక్కని కథా గమనం , చిక్కని పాత్ర చిత్రణ - అద్భుతమైన సింబాలిజం యిందులోని ప్రత్యేతకత. ప్రయోగంలో విశిష్టత, ప్రదర్శనలో నవ్యత, సన్నివేశంలో పటిష్ఠత, సందేశంలో స్పష్టత వెరసి ఈ సమాజానికి ఏం కావాలో ఈ నాటికలో చెప్పటం జరిగింది". అని ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలికి చెందిన వారు, ఈ ప్రాంతంలో నాటక కళ వికాసానికి తోడ్పడిన నల్లూరి వేంకటేశ్వర్లు (అన్న) తన అభిప్రాయాల్ని వ్యక్తీకరించారు. (6).

ఏ రచనైతే మనల్ని ఆలోచింప జేస్తుందో, ఉక్కిరి బిక్కిరి చేస్తుందో, ఊపిరాడనీయకుండా నిలదీస్తుందో, ప్రశ్నిస్తుందో, పరీక్ష పెడుతుందో అదీ ఉత్తమ రచన. అందువలన కృష్ణయ్య యజ్ఞఫలం ఉత్తమ రచనంటారు. నాగభైరవ కోటేశ్వరరావు గారు. వారే ఈ నాటికలో అనితర సాధ్యమైన శిల్పం వుంది. డైలాగ్ లో సింప్లిసిటి ఉంది. ఆ సింప్లిసిటి లోనే డైనమైట్ల చప్పుడు ఉంది (5) అన్నారు.

యజ్ఞఫలం అనేది ఒక ప్రతీక ఇందులోని యజ్ఞం గూర్చి రచయిత భుక్తి కోసం - శక్తి కోసం - విముక్తి కోసం మానవుని నిరంతర పోరాటమే ఒక యజ్ఞం అంటారు.

తరాలు మారినా, మారని అంతరాలు, మార్చురాని అంతరంగాలు, మార్పు లేని తలరాతలు తరం , తరం నిరంతరం , సాగిస్తున్న నిత్య అ న్వేషణకు ఫలం ఏమిటి? ఎవరికి అందుతోన్నదా ఫలం? ఎవరికి చెందాలి ఆ ఫలం ? అందవలసిన వారికి అందనపుడు, అందుకోవాలని ఆర్తితో అనుసరించే మార్గం ఏమిటి?

హింసా , అహింసాల మధ్య శాంతి నశించి సమాజం అస్తవ్యస్తమై మానవత్వం మంట కలుస్తుంది. శాంతి కోసం - నూతన సమాజం కోసం - సామాజిక పరమైన - మానవతా విలువలతో కూడిన మార్పు కోసం కూర్చింది. యజ్ఞఫలం అని బీసీడి వారు నాటిక శీర్షికకు విశ్లేషణతో కూడిన తన అనుభూతుల్ని వ్యక్తీకరించారు.

దీన్ని బట్టి రచయిత పరమ ఉద్దేశం స్పష్టమవుతుంది. పూర్వకాలంలో యజ్ఞాలు చేసేవారు. అవి జ్ఞానపరమైనవి, హింసతో కూడినవి. ఇందులోని యజ్ఞం మత పరమైంది. పని చేయగా వచ్చిన ఘర్మ జలాన్ని నైవేద్యంగా, ఆర్ఘ్యంగా యజ్ఞ గుండంలో వేయగా వచ్చిన ఫలమిది.

ఇందులోని వృక్షం సమాజానికి ప్రతీక. ఇది కనిపించకుండా మాట్లాడుతుంది. ఇతివృత్తం , సంభాషణ అంతా సమాజంలో జరుగుతుంది. కాబట్టి ద్వారాలు ఉండవు. పాత్రలు చెట్టువెనక నుండి అంటే సమాజం నుండి వచ్చి అందులోకి నిష్క్రమిస్తాయి.

ఇది వీరికి బాగా పేరు తెచ్చిన నాటిక ఇప్పటికి పరిషత్తుల్లో ప్రదర్శించబడుతుంది. రచయిత దీన్ని అం బేద్కర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా అం బేద్కరుకి ఈ యజ్ఞ ఫలాన్ని అంకితం చేసాడు.

<u>మమజీవన హేతునా</u>:

సార్వజనీనమైన వివాహ వ్యవస్థను అది హిందూ వివాహ పద్ధతిని. దానికున్న విలువలని చక్కని విశ్లేషణ మమజీవన హేతునా నాటిక . దీని కర్త బీసీడికృష్ణయ్య. సాధారణమైన అంశాన్ని అసాధారణంగా చెప్పటానికి ప్రజ్ఞ ఉండాలి. పెళ్ళి అనే సాధారణ అంశన్ని అసాధారణ రీతిలో దాని మూలాల్లోకి వోయి ప్రయోగాత్మకంగా ఈ నాటిక రాసారు.

ఇందులో రచయిత మను ధర్మాన్ని సమర్థించడానికి వెనుకాడాలేదు, ఆధునిక ధర్మాన్ని ప్రబోధించాల్సి వచ్చినపుడు తప్పించుకోలేదు. కథాబలంతో పాటు గుండెను పిండే డైలాగ్ బలం ఉన్న నాటిక ఇది అని నల్లూరి వేంకటేశ్వర్లు వివరించారు.

రచయిత తీసుకున్న ఆంశం మీద అ మిత్రమైన ఆర్ద్రత అనురాగం ఉన్నాయి. ప్రపంచంలో మగవాడు కృతజ్ఞత చూపవలసిన మొదటి ప్రాణి మగువ అన్న మాటల్లో వ్యక్తమవుతుంది.

ఈ దేశ కుటుబ వ్యవస్థ, భారతీయత బ్రతికి బట్టకడుతున్నాయంటే నాది నావాళ్ళు అనుకుంటు, జాతికి నిత్యనూతనత్వానికి పురుళు పోస్తున్న సమిద మహిళామా తల్లుల వలన అని బలంగా నమ్మి అత్యాధునికులమని భావించే స్త్రీవాదులకంటే స్త్రీల సమస్యని చూడగలిగిన నిశితమైన పరిశీలన దృష్టి వీరి కుంది.

'మమజీవ హేతునా' అనేది వివాహ సమయంలో పురుషుడు స్త్రీని ఉద్దేశించి అనేమాట. అంటే నా జీవనాధారమైన అని అర్థం అంత గౌరవంగా, ప్రాణప్రదంగా భావించిన స్త్రీ సమాజంలో కాని దానిగా భావించ బడటం జరుగుతుంది. అది కేవలం తంతుగానే మిగిలి పోతుంది.

స్త్రీ మేధం :

ఎక్కడ స్త్రీ పూజింపబడుతుందో అక్కడ దేవతలు నర్తిస్తారని నమ్మేచోట పురుషాధిక్య సమాజం గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు వంటి వాటికి పాటు పడుతున్నారు. దీన్ని సిరసిస్తూ ఇది స్త్రీ మేధం కాదు నరమేధం ఎలానంటే ఈ పరీక్షల ద్వారా స్త్రీల సంఖ్య గణ నీయంగా తగ్గితే, స్త్రీ పట్ల వివక్షత చూయిస్తే

భవిష్యత్తు ఏమిటి? ఫలితాలు ఎలా ఉంటాయి? వంటి ఆలోచనలని కలిగిస్తూ పురుషాధిక్య సమాజం పై సంధించిన విమర్శనాస్త్రం ఈ నాటిక.

రాజు తన భార్య రమణి గర్భంలో పెరుగుతుంది ఆడపిల్ల అని స్కానింగ్ ద్వారా తెలుసుకొని గర్భస్రావానికి ఆజ్ఞ జారీ చేయగా ఆ అ మ్మాయి ఆత్మ తండి అంతరాత్మ తో సంఘర్షిచటం , జ్ఞానోదయం కలిగించటం . స్త్రీ భ్రూణ హత్యకు పాల్పడరాదనే సందేశాన్ని సామాజానికి అందించటం ఇందులోని సారాంశం.దీన్ని బీసీడి కృష్ణయ్య 1995లో రాసారు. ఒకే రంగం. విశాఖపట్నం లో ఎ.ఎస్.ప్రకాశ్ దర్శకత్వంలో అనేక ప్రదర్శనలిచ్చారు. ఇది బహుభాష జాతీయ నాటిక పోటీల్లో ఎంపికైంది. ఇందులో సందేశాన్ని సమాజానికి, వైద్య రంగానికి చురకలంటిస్తుంది. ఇండియా థియేటర్ ఒలింపియాడ్ 96 పేరుతో జరిగిన ఇంటర్నేషనల్ థియేటరు ఫెస్టివల్ లో ఈ స్త్రీమేధానికి బంగారు పథకం లభించింది. ఇందులో రష్య,పి న్లాండ్,ఇటాలీ, గ్రీస్, నేపాల్, ఉక్రేయ్న్ వంటి దేశాలు పాల్గొనటం వలన తెలుగు వారి ప్రతిభకి దీని ద్వారా అంతర్జాతీయ ఖ్యాతి లభించింది[1]

పునరర్ఘం :

ధర్మోరక్షితి రక్షిత: అలాగే సమాజాని సీవు కాపాడితే సమాజం సిన్ను కాపాడుతుంది. ఈ లక్ష్యంతో 1997లో ఒకే రంగంతో తేజ, ప్రసాద్, వేంకటేష్, ఓబయ్య, శాస్త్రి, యస్.ఐ. పాత్రలతో దీన్ని బీర్శీడి వారు రాసారు.

సమాజం కొంతమందికి అన్ని రకాల అవకాశాలిచ్చింది. కొంతమంది వాటిని ఉపయోగించుకొని అభివృద్ది సాధించుకుంటున్నారు. సమాజం ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోలేసివారు ఆ సమాజాన్నే తప్పుపడుతున్నారు. సమాజం అందిచ్చిన ఫలాల్ని అనుభవించిన వాడు దానికి ఏమిస్తున్నారో, అని నేడు ఎవరు ప్రశ్నించు కోవటం లేదు. ఎవరైన ప్రశ్నించిన దానికి

1. ఆంధ్రభూమి (దినపత్రిక) 27 డిసెంబరు 1996

తిరిగి సమాధానం చెప్పే స్థితిలో లేరు స్వార్థ పూరితమైన వ్యక్తిగత స్వార్థం మింగేసిన విధానాన్ని చిత్రించారు.

ధర్మ యజ్ఞం :

దీన్ని విశాలాంధ్ర వారు ముద్రించారు.ప్రతులు ఇప్పుడు దొరకటం లేదు.ఇది ఈ పరిశోధకునికి లభించలేదు. ఒకేరంగంలో నడిచిన నాటికిది. సమస్యని చూపించటంతో తన పని అయిపోయిందనుభావించక పరిష్కారాన్ని సూచించే క్రమంలో సాగిందీ నాటిక ఇది న్యాయ వ్యవస్థ ప్రాధాన్యతని పెంచేది. వీరు మృగయా, రండిరో రండన్నా! అనే నాటికలు రాసారు వాటి వివరాలు లభించలేదు. రచయిత వద్ద ప్రతులు కూడా లేవు.

దండోర :

ఈ నాటిక ఆంధ్ర దేశంలోని పేరెన్నికగన్న పరిషత్తుల్లోను, కోస్తాంధ్రలోని చాల గ్రామాల్లో నేటికి ప్రదర్శింపబడుతున్న నాటిక. దీని ద్వారా రచయిత 'దండోర' దాసుగా ప్రసిద్ధులు అయ్యారు. వీరి స్వీయ దర్శకత్వంలో కందుకూరు లో ఏర్పడిన సమాజంతో ఎన్నో ప్రదర్శనలిచ్చారు. రచయితకి పాత్ర ధారులకి ఎన్నో అవార్డులని అందించిందీ కళా సమాజం .

రచయిత తీసుకున్న ఇతివృత్తంలో ప్రధానంగా ఆర్థికాంశాలతో పాటు దళిత సమస్యని చక్కగా ప్రదర్శించారు. వారి దృష్టిలో పేదల కండల కరిగించి, వారి కష్టార్జితంతో కడుపునింపుకొని, దాన్ని పెంచుకొని పెద్ద పెద్ద భవనాల్లో నివసించే ధనవంతులు, భూస్వాములు, ఆ పేద ప్రజలనే హేళన చేస్తూ. దళిత వర్గాలపైకి దాడులు చేస్తున్న సంఘటనలు, నవనాగరికత తలదించుకునేట్లు నేటికి జరుగుతున్నాయి.

---

1. ఏసుదాసు. యస్. దండోర. 1986. విజయవాడ

పేదవాడు పెదవి విప్పేకాలం కష్టజీవి కన్ను తెరచేకాలం పీడకుల భరతం పట్టేకాలం తొందరలోనే ఉందన్న ఆశావహ దృక్పథాన్ని రచయిత సురవోగు ఏసుదాసు 'దండోర' వేసారు. దళిత సమస్యని వారి దయనీయ స్థితిని కనులకు కట్టే విధంగా చిత్రించారు. మాభూమి, ముందడుగు వంటివి భూమి సమస్యని తీసుకొని ముందుకు వస్తే, ఈ రచయిత దళిత సమస్యని గ్రహించి తెలుగు నాటకరంగంలో చిరకీర్తిని ఆర్జించారు.

రచయిత దీర్ఘ దృష్టి కల వాడు కారణం కారంచేడు, చుండూరు వంటి సంఘటనలు జరగకపూర్వమే 1983లోనే దీన్ని రాసారు. 1983 పూర్వం దేశంలో దళితుల పై జరిగిన దారుణ సంఘటనలని గ్రహించి. ఆరు పాత్రల ద్వారా సమస్యని సమర్థవంతంగా చిత్రించారు. ఇది స్త్రీ పాత్ర లేని నాటిక . కథనంలో సన్నివేశాకల్పన లో పాత్రల మూర్తి మత్వ నిర్వహణలో రచయిత పరిణతని కనపరిచారు. గ్రామీణ వాతా వరణాన్ని రాజకీయాల్ని, అణచివేతని మన కనుల ముందు నిలిపారు.

సురవోగు ఏసుదాసు దండోర తో పాటు తూర్పార, కల్కి, తిరకాసు అనే నాటికలు రాసారు. ఇవి అముద్రితాలు. వీరి వద్ద లిఖిత ప్రతులున్నాయి.

తూర్పార :

ఇది రెండు రంగాల నాటిక 1986కి ముందు మూడు చోట్ల దీన్ని ప్రదర్శించటం కూడా జరిగింది. ఇది నేటి రాజకీయంపై అధిక్షేపంగా రాసింది. దీనిలో మూలాంశం చైతన్యం అనే గాలితోటి సమాజంలోని చెత్త చెదారాన్ని పారద్రోలి, నిజమైన గట్టి గింజలాంటి మంచితనం కోసం పాటు పడమంటారు, పచ్చగా ఉండాల్సిన పల్లెల్ని, వెచ్చటి రక్తపు మడుగుల్లో తడవొద్దంటారు. ఉమ్మడి

కుటుంబాలు విడిపోవటం దానికి రాజకీయాలు కారణాల్రవ్యటాన్ని రచయిత విమర్శించారు.

కల్కి : :

ఒకే రంగంలో ముగిసే నాటికిది. ఇది దళిత సమస్యని గూర్చి. దళితుల అనైక్యతని గురించి రాసింది. ఇందులో హరి, వేమన, శరభుడు, పాప కరణం . ప్రధాన పాత్రలు. దీని పేరు పెట్టటం లోనే రచయిత ఔచిత్యాన్ని చక్కగా పాటించాడు. కల్కి అనేది విష్ణువు దశావతారాల్లో పదోది. ఇది కలియుగంలో పెరిగిన అధర్మాన్ని నిర్మూలించడానికి ఎత్తవలసిన అవతారం . ఎప్పుడో కల్కి వస్తే నేటి సమస్యలకది పరిష్కారం కాదని భావించి. ఎప్పటికపుడు సమస్యలన్నింటిని ఎదుర్కొనుటకు కల్కి అవతారం. అది మండేగుండెల్లో, కాలే కడుపుల్లో నుండి వస్తాయి. భారత , రామాయాణాది ఆది కావ్యాలని రాసిన వారు. భగవంతులుగా పూజించ బడే వాల్మీకి, వ్యాస, కృష్ణ, అరుంధతి మొదలగు దళితులు, వారి జాతులు నేటికి అపృశ్యులుగా ఉండటంలో అర్థమేమిటని రచయిత ప్రశ్నిస్తాడు. ఇందులోని హరి బ్రాహ్మణుడు తెలివిగలవాడు. అయితే ఇతను జందెం తీసి వేసి తన అభ్యుదయాన్ని చాటుతాడు. పాప పవిత్రమైన పసితనానికి. వేమన, శరభుడు, అనైక్యతగా ఉండే మాల మాదిగలకి ప్రతీకలు.వీరు ఐక్యంగా కరణం మీద తిరుగుబాటు చేస్తారు. భూస్వామిని చంపుతారు.

తిరకాసు:

తల్లిదండ్రులు బిడ్డల్ని కనేపుడు మగవారికోసం , ఆడవారికోసమని గంపల కొద్ది కనటం . పుట్టిన వారిలో తల్లిదండ్రుల్ని చూడటంతో ఆడపిల్లనే నయం అని వాస్తవ చిత్రణ చేసారు దాసు గారు. స్త్రీల అభ్యున్నతిని ఇందులో కోరారు రచయిత.

ముద్రా రాక్షసం :

సంస్కృత భాషలో ప్రసిద్ధి చెందిన శూద్రకుని రచనల్లో ముద్రారాక్షసం నాటకం ముఖ్యమైంది. అక్కడ రచయిత ముద్ర అంటే అంగుళి నందుని మంత్రి రాక్షసుడు, చాణుక్యునికి ప్రతిగా వేసిన ఎత్తులు, పై ఎత్తులు రాజకీయ లక్ష్యంతో రాసాడు.కాని కందిమళ్ళసాంబశివరావుగారు ఈ పేరుని ఎన్నుకోవటానికి కారణం బాధ్యతతో ప్రవర్తించే ఓ సామాన్య పౌరుడిని, చట్టం , న్యాయం , వైద్య వృత్తులకు ప్రతీకమైన ఎస్.ఐ. , డాక్టర్, పి.పిలు రాక్షసంగా ప్రవర్తించి మానవత్వానికి చోటులేని విధంగా వారి బాధ్యతలు మరచి నేరస్తుడిగా ముద్రవేయటం ఇందులోని కథ. ఇది ప్రతీకాత్మకంగా సాగింది. ప్రధాన పాత్రలు ఎనిమిది. ఇది స్త్రీ పాత్రలేని నాటిక. ఒకే రంగంలో నాలుగు సీనుల్లో జరుగుతుంది.[1]

నడింపల్లి సీతారామరాజు అనే బాధ్యత గల వ్యక్తికి అధికార యంత్రాంగం ఎలా కష్టాలు తెచ్చాయి అన్న దానిని ప్రధానంగా చిత్రించారు. రామ రాజు వోతున్న మార్గంలో ఒక కారు ఒక వ్యక్తిని గుద్ది వందరూపాయలు రాజు చేతిలో పెట్టి వోతాడు. సాటి మనిషిగా సహాయం చేయాలని ఆ వ్యక్తిని తీసుకొని ప్రభుత్వ వైద్యలయానికి వోతే డాక్టర్ పేరు దయాసాగర్ నిర్దయతో శవాలను పీక్కుతినే రాబందు. ఎంత బ్రతిమిలాడినా ప్రమాదంలో ఉన్న వ్యక్తి వైపు కదలనే కదలడు. కాంపౌండర్ సలహాతో చూడటానికి ప్రయత్నించి ఇంజక్షన్ చేస్తాడు. అయితే అది కాలం చెల్లిన పె న్సిలిన్ దెబ్బతిన్న వ్యక్తి శరీరంలో అది ఎక్కుతూ ప్రాణాలు హరించి వేస్తుంది. ఈ సంఘటనని ఇముడ్చుకోలేని రామరాజు వోలీస్ స్టేషన్ కి వోయి బాధ్యతగా ఎస్.ఐ.కి రెవోర్ట్ చేయగా దాన్ని తమ మధ్య ఉన్న పూర్వ్ గొడవలకు కక్ష సాధింపుకి ఉపయఓగించుకొని డాక్టర్ ని బెదిరిస్తాడు. పిపి వారి మధ్యకు వచ్చి కొంత డబ్బు ఇప్పించి కేసు మాఫీ

1 కందిమళ్ళ, సాంబశివరావు ముద్రా రాక్షసం. ఆంధ్రప్రభ.1996

చేయిస్తాడు. అయితే ఈ విషయం గ్రహించి సిలదీసిన రామరాజు కి లంచం ఎరవేస్తారు. కాని అతను ఒప్పుకోకపోగా ఎదురు తిరగటంతో ఎస్.ఐ. అతన్ని కొట్టి సెల్లో పెడతాడు. ముగ్గురు కలసి ఆ వ్యక్తి చావుని రామరాజు పై పాత కక్షలతో హత్య చేసినట్లుగా సాక్ష్యాధారాలతో కోర్టులో రుజువు చేస్తారు. అయితే శిక్షించే ముందు జడ్జి రామరాజు ని చెప్పుకోవాల్సింది ఏమైనా ఉందాని అడినపుడు జరిగిందంతా చెప్పటంతో ఆ వ్యక్తి చావులో తన భాగం ఉందని జడ్జి గమనిస్తాడు. కారణం ఏక్సిడెంట్ చేసింది జడ్జి. చివరిలో అతనిలో మార్పురాగా మేధావి బాధ్యతారాహిత్యం పదిమంది నియంతల దుర్మార్గం కన్నా భయంకరమైంది . మనలాంటి మేధావుల బాధ్యారాహిత్యం పడగ పిప్పితే..... ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో ఈ కథ చక్కని ఉదాహరణ అంటూ నైతికంగా జడ్జి పదవి నుండి తప్పు కోవటంతో నాటిక ముగుస్తుంది.

అయితే ఈ నాటిక అప్పజోస్యుల - విష్ణుభొట్ల ఫౌండేషన్ (అ మెరికా) - ఆంధ్ర ప్రభ సచిత్ర వార పత్రిక సంయుక్తంగా 1995లో నిర్వహించిన పోటీలకి 119 నాటికలు రాగా ప్రథమ బహుమతి దీనికి వచ్చింది. దీన్ని ఆంధ్ర ప్రభ సచిత్ర వార పత్రిక 17 జనవరి 1996 నుండి 30వ జనవరి 1996 వరకు వచ్చిన రెండు సంచికల్లో ముద్రించారు.

ఇందులో ఎస్.ఐ. హెడ్కానిస్టేబుల్, డాక్టర్ కాంపౌండర్ ల సంభాషణలమధ్య రచయిత చక్కని హాస్యాన్ని పండించారు. ఇందులో మంచికోసం సంఘర్షణ ఉంది. పాత్రలని తీర్చటంలో రచయిత పరిణతని ప్రదర్శించారు. చక్కని సందేశాన్ని తెలుగు లోకానికి అందించారు. వైద్య రంగం పోలీసు, రాజకీయ,న్యాయ వ్యవస్థలపై సమాజంలో పెరిగి పోతున్న అయిష్టతని, వ్యక్తీకరిస్తూ అయా సందర్భంలో చక్కని వ్యాఖ్యానం చేసారు కందిమళ్ళ సాంబశివరావు.

సారా సంహారం :

భారత దేశంలో ఈ నాడు మనిషిని పట్టి పీడిస్తున్నాయి సప్త వ్యసనాలు. అందులో మద్యపానం తీవ్ర స్థాయిలో హానికలిగిస్తుంది. ఇల్లు, ఒళ్ళు, దబ్బుని గుల్ల చేస్తుంది. మానాభి మానాల్ని హత మారుస్తుంది. మనిషిని హీనుడిగా, దానునిగా మార్చి బజారుపాలు చేస్తుంది. పతితుడిగా, నీచుడిగా, గూండాగా మార్చి చేయరాని పనులు చేయిస్తుంది.

మానవత్వంపై ఏ మాత్రం ఆసక్తి ఉన్న వ్యక్తులైనా ఈ దుర్వ్యసనాన్ని అడ్డుకోవటానికి ముందుకొస్తారు. సాధారణంగా ఉద్యమాల్లో పురుషులు అధికంగా పాల్గొంటారు. సారాని పానం చేసే స్త్రీలు చాల అరుదు. త్రాగి వచ్చిన పురుషులు స్త్రీలని కష్టపెట్టటం దారుణం . అలోచించి చూస్తే స్త్రీలే నాయకత్వం వహించి దూబ గుంట నుండి రాష్ట్ర రాజధాని వరకు సాగిన వైనం అద్భుతం . వారికి కలిగిన అసౌకర్యానికి పడిన బాధలకి స్పందన. మద్య పాన నిషేద ఆందోళన ఉద్యమాలు గొప్ప ప్రవాహంలా తాకి ప్రభుత్వం చేత నిషేధించే స్థాయికి ఎదిగాయి. కాని మాటనిలకడలేని నాయకుల వల్ల ఉద్యమ స్ఫూర్తిని నీరుగార్చారు.

వ్యక్తుల స్పందన ఒక అంశమైతే ఆలోచన శీలి, సృజనాత్మక సృష్టికర్త, ఉద్యమానికి స్పందించి దానికి అక్షరరూపమిచ్చి, మెదళ్లనికదలించి, సామాజిక సద్వర్తనకి పురిగొల్పటం మహత్తర కార్యక్రమం . దీనిలో భాగంగా ప్రాథమికంగా నటుడు, నట సమాజ నిర్వాహకుడు, దర్శకుడు రచయిత కందిమళ్ళ సాంబశివరావు సారా సంహారం నాటిక రాసి ఉద్యమానికి తన వంతు సహాయ పడటం అభినందనీయం . సామాజాన్ని సత్పంథాలో నడిపించాలనే సద్భావంతో ఈ నాటికను వందల ప్రదర్శనలివ్వగా . దీన్ని విశాలాంధ్ర వారు ముద్రించి. దీని వ్యాప్తికి కృషి చేసారు.

---

1. కందిమళ్ళ, సాంబశివరావు. 1993. హైదరాబాదు.

ఇందులోని పాత్రలు సారాదేవుడు, గురువు, శిష్యుడు, దాసు, సారాకొట్టు యజమాని, వ్యక్తి, రౌడి, పెళ్ళికొడుకు. దాసు భార్య, కూతురు ఇవన్ని ప్రతీకాత్మకాలే.

దాసు దంపతులకి ఒకే కూతురు. చక్కగా కాపురం చేసుకుంటారు. సారాదేవుని ఆకర్షణ, గురువు, శిష్యుల బోధనల వల్ల సారాకి బానిసై తన కూతురు రజస్వల అయినప్పుడు జరపాల్సిన కార్యానికి కూలి డబ్బులతో మిత్రులకి సారా పోయిస్తాడు. అలాగే సారా కొట్టులో అప్పుతీసుకోవటం సారా తాగిన మత్తులో భార్య శీలం పోయినా శవంలాగా పడుకుంటారు. వాడితో కాపురం చేసేకంటె మానం పోయిన తరువాత ప్రాణాలుఎందుకని ఆత్మ హత్య చేసుకుంటుంది. అయినా ఆమె గూర్చి పట్టించుకోకుండా, పెళ్ళికి ఎదిగిన పిల్ల ని ఇంట్లో పెట్టుకుని వివాహం గూర్చి ఆలోచించకుండా ఆమె సంవేదనని దోచుకుంటాడు. పెళ్ళి అయిపోతే తనకు తాగటానికీ డబ్బులు ఉండవని వెచ్చే సంబంధాలను చెడగొట్టటానికి కూడా వెనుదీయడు . అయితే పెళ్ళికొడుకు ఆ అమ్మాయి మంచితనం నచ్చి పెళ్ళికి ఒప్పుకొని వివాహం చేసుకుంటుంటే చక్కగా మెరిసే తాళిని అవమానకరంగా దొంగతనం చేస్తాడు. ఈ విధంగా దాసు పాత్ర ద్వారా సారాకి అలవాటుపడితే మానవుని ప్రవర్తనలో కనిపించే దిగజారుడు మానవ విలువలు స్పష్టపరచారు.

ఇందులోని పాత్రల సంభాషణ, స్వభావాలు మనకు నవ్వుని, విషాదాన్ని రెండు కలగలిసిన ఒక విచిత్ర పరిస్థితుల్లోకి నెట్టి వేస్తాయి. వాస్తవ మానవ జీవిత చిత్రణ, బలమైన సంభాషణ ఈ నాటికకి ప్రాణభూతమైంది. దాసు పాత్ర దిగజారుడు తనాన్ని గేయ రూపంగా చిత్రిస్తూ ఒక్కొక్క విలువని కోల్పోయెప్పుడు రాస్తూ వచ్చారు.

ఉదాహరణకి....

సారామత్తులో మునిగావంటే

బాధలుండవని తలచేవు

ఆనంద ముందని భ్రమసేవు

క్షణిక సుఖమని మరిచేవు (21) ఇందులోని సారదేవుడు లోకంలో ప్రత్యక్షమయ్యే దేవుళ్ళకంటే భిన్నమైన వాడు. వీడి వాహనం నరవాహనం వీడికి లోనైన వాడు చావటమే గాని బ్రతకడు. సమకాలీన సమాజం , ఉద్యమ స్ఫూర్తి ఇందులో స్పష్ట పరిచే పాత్ర దాసు కూతురు. తల్లి ప్రాణం పోవటం దాసు ప్రవర్తన ఆ మెను ఉద్యమానికి పురికొలుపుతుంది.

రూట్ ఆఫ్ ఈవిల్ :

కన్నెగంటి రాజమల్లా చారి రాసిన రూట్ ఆఫ్ ఈవిల్ ప్రయోగరీత్య వీధి నాటిక. వీధుల్లో ఎలాంటి ఆర్భాటం లేకుండా ప్రదర్శించవచ్చు. ఈ సమాజం లో పెరిగి పోతున్న విష భీజాలు. సిరుద్యోగం , దోపిడి, దొంగతనం , కట్నం , లంచగొండి తనం అనే విషసర్పాలు సమాజమనే వృక్షాన్ని కాటేస్తున్న ఈవిల్స్ వీటికి ప్రాధమిక కారణం స్వార్థం . సమస్యాత్మక సుడిగుండాల్లో పడి అల్లాడుతున్న జీవితాల్ని చూసి కళాకారులు ముఖ్యంగా రచయితలు తమ బాధ్యతని గుర్తెరిగి సుఖాన్ని, శాంతిని సమాజం పొందే మార్గాల్ని ఆచరణాత్మకంగా బోధించాలంటారు. అభివృద్ధి మార్గం వేయాలంటారు. దీన్ని 1987 నుండి శ్రీయోజనా నాట్యమండలి మార్కాపురం వారు ప్రదర్శిస్తున్నారు.

ఇది ప్రతీకాత్మకమైన వీధి నాటిక. ఇందులొని ప్రతి పాత్ర సమాజంలోనివే కాబట్టి ఇక్కడ సమాజానికి ప్రతీకగా పాత్రధారులందరు చెట్టుగా ఉంటారు. రచయిత వచ్చి చూయించాల్సిన సమస్యని బట్టి కలంతో వారిని పొడవగా వారు వచ్చి ప్రదర్శించి చెట్టులోకి వెళ్లిపోతారు.

---

1. రాజమల్లాచారి, 1993. మార్కాపురం.

మొదట నిరుద్యోగం సమస్యకి గురైన వారు ఎమ్.ఎ. తెలుగు చదివిన వ్యక్తి దొంగ గా మారటం అనేదాన్ని, అస్పృశ్యత సమస్యలో ఎప్పుడు ప్రగతి గ్రామాల్లమని పత్రికల్లో వ్యాసాలు రాసేవారు తమ జీవితంలో అలా ప్రవర్తించక పోవటాన్ని ప్రశ్నిస్తారు. వరకట్నం ఆశించి కోడలిని బలిగొన్న అత్తామామలు గూర్చి ఇందులో ఎన్నో ప్రశ్నలు లేవనెత్తారు. సమస్యల ములాల్లోకి వెళ్ళి పరిశోధించారు. కొన్ని సందర్భాల్లో హాస్య రసాన్ని సమస్యకి అనుగుణంగా ఉపయోగించుకున్నారు. రచయిత ప్రతిభకి ఇదొక ఉదాహరణ. వీరు పృథ్వీరాజు, అర్పణ, సంభవామి యుగే, సింహ గర్జన, శకుంతల, అగ్ని సంగీతం అనే ఆరు నాటకాలు. ఉసుళ్ళు, యత్రనార్యస్తు పూజ్యంతే, పుడమితల్లికి పురిటినొప్పులు, సన్మానం , ఉరి కథ, పాశుపతాస్త్రం , మర్మ యోగి, మేడిపండు, రూట్ ఆఫ్ ఈవిల్ అనే నాటికలను యోజనా మండలి ప్రదర్శించారు.

శ్యాం నాటికలు :

ఇది 1.నాలుగు స్తంభాలాట 2.స్టూడెంట్ రూమ్, 3.ప్రేమ చెల్లించిన మూల్యం , 4. బహిష్కారంతో పరిష్కారం , 5. మోహినీ భస్మాసుర అనే ఐదు నాటికల సంపుటి. దీని రచయిత బూదరాజు శ్యామసుందర్ . వీరు ప్రకాశం జిల్లా వేట పాలెం లో జన్మించినప్పటికి 1966 నుండి అంధ్రా సైంటిఫిక్ కంపెనీలో ఉద్యోగిగా మచిలీ పట్నంలో స్థిర పడ్డారు. వీ రు ఆంధ్రభూమి, ప్రజాశక్తి, ఆంధ్రజ్యోతి వంటి దిన పత్రికల్లో సంపాదకులు గా పని చేసారు. వీరి నాటికల్ని కలిపి మచిలీపట్నం లోని సాహితి సమాఖ్య ప్రచురణ వారు ముద్రించారు.

నాలుగు స్తంభాలాట దీన్ని 1950లో రాసారు. ఇది కళలకు ప్రాణ ప్రదమైంది. కళాకారునిలో కలిగే స్పందన. అది ఎలా కలుగు తుందని. అది కళాకరులకు ఎంత ప్రాణ ప్రదమైందని నిరూపిస్తూ రాసిందో నాటిక; రాం ,

---

1. శ్యాంసుందర్, శ్యాంనాటికలు. 1981. మచిలీపట్నం.

కాంత్, కిరణ్, శశికళ, వీరే నాలుగు స్తంభాలు. కలుషితమవుతున్న ఆధునిక సమాజం , అభ్యుదయ భావాల చర్చ ఇందులో సాగింది.

స్టూడెంట్ రూం : 1951లో దీన్ని రాసారు. ఆంధ్ర సారస్వత సమితి వారు ప్రథమ బహుమతి ఇచ్చారు. ఇది హాస్య రసస్ఫోరకమైంది. దీని శీర్షికనుబట్టి విద్యార్థులు రూంలలో ఎలా ఉంటారు. వారి మధ్య జరిగే సంభాషణ వంటి వాటిని చక్కగా చిత్రించారు.

ప్రేమ చెల్లించిన మూల్యం : ఇది 14 పుటల చిన్న నాటిక చారిత్రక ఇతి వృత్తం గ్రహించి రాసారు. ఇది ప్రదర్శన యోగ్యం కానిది. రేడియో నాటికగా బాగుంటుంది. అశ్వఘోషుని జీవితంలోని ఒక సంఘటనని గ్రహించి రాసారు. ఆర్ష ధర్మం పేరుతో వర్ణ సంకరానికి ఒప్పుకోకపోవటాన్ని మూఢత్వాన్ని ఖండిస్తూ, ప్రేమతత్వాన్ని ఇందులో చిత్రించటం రచయిత పరిణతకి నిదర్శనం .

బహిష్కారంతో పరిష్కారం : దీన్ని 1955లో తొమ్మిది పుటల సిడిపిలో రాసారు. మతం పేరిట మడికట్టు కొని, మానవధర్మాన్ని విస్మరించటాన్ని, ఒక దానికే కట్టు బడితే కళాకారుని పరిధి ఎలా పరిమితమవుతుందో నన్న విషయాన్ని వివరించారు.

మోహినీ భస్మాసుర : 1961లో వీరు రాసిన నృత్య రూపక పౌరాణిక నాటికిది. శాస్త్రీయంగా , సాంప్రదాయపూర్వంగా రాసారు.

సహనం తిరగబడింది :

సహనం తిరగబడింది నాటికని కొమ్మ ప్రసాద్ రాసారు. వీరిది ఒంగోలు సమీపంలోని ముక్తినూతల పాడు గ్రామం . ఈ నాటికని సినీ కళాకారుడు పెండెం కోటేశ్వరరావు గారికి అంకిత మిచ్చారు. గుంటూర్ సృజనా ఆర్ట్ థియేటర్ వాళ్ళు గూడూరు, జాండ్రపేట మొదలైన ప్రాంతాల వారు 1979

నుండి రాష్ట్రంలోని ఎన్నో పరిషత్తుల్లో ప్రదర్శించి బహుమతులు పొందారు. ఒక గంట సమయం పట్టే నాటికిది ఇందులో ఆరు పురుష పాత్రలు ఒక స్త్రీ పాత్ర ఉన్నాయి.

సహనం తిరగబడింది అన్న శీర్షికను బట్టి రచయిత ఉద్దేశం తెలుస్తుంది. శ్రామికులు, కర్షకులు, పీడితులు సహజంగానే సహన శీలురు. పిల్లిని ఇంట్లో పెట్టి అన్ని మార్గాలు మూసి కొట్టటానికి ప్రయత్నిస్తే మార్గాంతరం లేక పులిగా మారినట్లే వీరు ఆర్థిక, సాంఘిక, అధికార అనచివేతకు గురై తప్పని సరి స్థితుల్లో, ప్రాణరక్షణార్థం , అవకాశవాదంతో భూస్వాములు బలుస్తుంటే సహనం సిజంగానే తిరగ బడుతుంది. తన ఆత్మ గౌరవాన్ని కాపాడుకుంటుంది.

ఇందులో చంద్రయ్య వ్యక్తిత్వం గల కూలి సంఘనాయకుడు అతనికి సరైన జోడి అభిమానవతి లక్ష్మి. ఆవూరి మోతుబరి నరహరి. వీడి పేరుని నరుల్ని హరించే వాడని వ్యాఖ్యానిస్తే బాగుంటుంది. ధనంతో, అధికారంతో అన్ని విధాల అణచి వేయాలని ప్రత్నిస్తాడు. ఇతనికున్న అదనమైన దుర్గుణం చంద్రయ్యనుఅణచివేయటానికి లక్ష్మి ని లొంగదీసుకొని, అతని నైతికతని దెబ్బతీయాలన్న కోరిక ఉండటం .

కూలి సంఘానికి చంద్రయ్య నాయకత్వం వహించేంతకాలం తను అనుకునేవి జరగవని వారిలో వారికి గొడవ పెట్టటానికి దళారి వేంకటప్పయ్యని ప్రయోగిస్తాడు. లక్ష్మి అన్న నోమయ్యకి ధనాశ చూయించి నాయకత్వం కోసం పోటీ పడేట్టు చేస్తాడు. పండగరోజు తినటానికి ఏమీలేక అప్పుకోసం నరహరి వద్దకు పోయిన లక్ష్మిని బలాత్కరించబోగా ఆమె కష్టించే చేతులతో నెట్టి తాళిని కిరాణ కొట్లో పెట్టి సరుకులు తెస్తుంది. ఈ విషయం తెలియని చంద్రయ్య, ఇంట్లో వాళ్లు ఆమె శీలాన్ని అనుమానిస్తారు. చివరిలో నరహరి ఈమెను

బలవంతం చేయబోవటం అదే సమయంలో చంద్రయ్య, సోమయ్యలు రావటం అసలు విషయం తెలిసి నరహరి పై కూలీలు తిరగబడటంతో ఇది ముగుస్తుంది. ఇందులోని కూలీలు చంద్రయ్య, ఆదిగాగల వారు సమస్త కూలీలకి ప్రతీకలు. జనం తిరగబడితే ఎలాంటి విషవృక్షాన్నైనా పెరికి వేయగలరు. వీరు నిత్యం వొలాల్లో పని చేసేవారు. వీరికి తెలిసినంతగా కలుపు మొక్కల గూర్చి వేరే వారికి తెలీసే అవకాశం లేదు కాస్త ఆలస్యం గానైనా నరహరి, వేంకటప్పయ్యల నే వారిని ఏరటానికి పూనుకోవటం కూలీలకున్న సహనం తిరగ బడటం చక్కగా చిత్రించారు.

రచయితలోని సామాజిక స్పృహ, పరిశీలనాదృష్టి, ఎన్నుకున్న సమస్యని, ప్రదర్శించటం , సంభాషణల్ని నడిపించటంలో నైపుణ్యం ఇందులో కనిపిస్తాయి. కాబట్టి దీనికి ఎన్నో పరిషత్తుల్లో, సమకాలీన సాంఘీకనాటికల్లో తనకంటూ స్థానం లభించింది.

సిరుద్యోగమా నీకు నూరేళ్ళు :

ఈ జిల్లాలో జన్మించి ఇక్కడ నాటక రంగానికి సేవ చేస్తూ రాష్ట్రంలోని అనేక నాటక పరిషత్తుల్లో బహుమతులు వొందిన దర్శకుడు, నటుడు, రచయిత రాజశేఖర్ ఈ జిల్లా ప్రాముఖ్యతని చాటు తున్నారు. వీరు ఒంగోలులో పుట్టి పెరిగారు..

వీరు ఎనిమిది నాటికలు రెండు నాటకాలు రాసారు. వానిలో చదువు ప్రభుత్వ ఉద్యోగాల కోసమన్న భ్రమలో తమ శక్తులన్ని ఇంకివోగా సిరుద్యోగాన్ని మనమే పెంచి వోషిస్తున్నామన్న భావంతో, యువతకు సందేశాత్మకంగా 1. సిరుద్యోగమా నీకు నూరేళ్ళు : కూలి చేసి జీవించే అ మ్మాయి రమీజాబీ పై పెత్తందార్లు చేసిన అత్యాసారాన్ని చిత్రిస్తూ 'మరో సంఘటనను, 'అభినవవేమ'లో హిందూ, సిక్కు, క్రిస్టియన్, బౌద్ధ, ముస్లిం

వంటిపి కావు మన మతం మనది భారతమతం అన్న జాతీయ తత్వాన్ని చెప్పింది. ఇది స్త్రీ పాత్ర లేనిది.

పిచ్చికుక్క అస్పృశ్యతమీద రాసింది అంటరాని తనం ధనవంతుల అవసరాల కోసం సృష్టించబడింది. దేవుడు చూడాలనే తరతరాల ఆశ పిచ్చిగా మారి ఒక మనిషిని (హరిజనుడిని) పిచ్చికుక్కగా మార్చటాన్ని ఖండించారు. స్త్రీ పాత్ర లేని నాటికిది.

<u>నగుమోము:</u>

'నగుమోము' కుల వ్యవస్థని పెంచి పోషిస్తున్న రాజకీయాల్ని, నాయకుల్ని నిరసిస్తూ రాసింది. విద్యా సంస్థల్లో ప్రవేశించిన కుల రాజకీయాల్ని విమర్శిస్తారు. స్త్రీ పాత్ర లేదు. ఎనిమిది పాత్రలున్నాయి. భరత్ శాంతి కళాశాల విద్యార్థి, ఇతడిని రెండు కుల సంఘాలు హత్య చేసి అతని కుల గూర్చి వెతుకు తుంటాయి. ఇది భరతుని కులం కోసం భావి భారత పౌరుల పరిశీలనని రాజకీయ నాయకులు కులం కోసం చేసే వెతుకులాటని చిత్రించారు.

ఉద్యోగ పర్వం : ఇది స్త్రీ పాత్రతో ఉంది. భారతంలోని ఉద్యోగ పర్వానికి ప్రతీకగా ' అర్జున్, ధర్మ రాజు, కృష్ణమూర్తి, ఉత్తర కుమార్, శాంతమ్మ, వైద్యుడు అనే ఆరు పాత్రలున్నాయి. అయితే నేడు వారు చేసిన (ఉద్యోగం) ప్రయత్నానికి పని దొరికింది. నేడు ఎంత ప్రయత్నించిన పరిపాలకుల్లో చిత్త శుద్ధి లేక పోవటం వల్ల ఉద్యోగాలు దొరకటం లేదంటూ నిరుద్యోగ సమస్య గూర్చి రాసారు.

రాజ శేఖర్ గారికి బాగా పేరు తెచ్చిన నాటికలు పునరపి, నేషనల్ హైవే'లు . ఈ నేషనల్ హైవే స్త్రీ పాత్ర కల నాటిక. అర్ధ రాత్రి స్వేచ్ఛగా ఆడది తిరగ గలిగిన రోజు గూర్చి గాంధీ కలలు కన్నారు. కాని యాభై

సంవత్సరాలనంతరం ఈ దేశంలో 'నేషనల్ హైవే' మీద మనుషులు కూడా తిరగలేని పరిస్థితిని ప్రశ్నించారు.

భంగిమ : ఇది రెండు గంటలు ప్రదర్శించగల నాటకం నాలుగు రంగాలున్నాయి. రాజన్న, విశ్వనాథ్, ఝా న్సీ, విరూపాక్షయ్య, హోటల్ సర్వర్, కానిస్టేబుల్ వంటి పాత్రలున్నాయి. కళాశాలల్లో జరిగి ఉద్యమాల నుండి పుట్టే నాయకుల గూర్చి రాసారు.

స్తన్యం : ఇందులో 18 పాత్రలు, నాలుగు రంగాలు, సుమారు రెండు గంటాల సమయం పట్టే నాటాకమిది. ఇది రాజీవ్ గాంధి హత్య నేపథ్యంతో రాసారు. వ్యక్తి గత ప్రయోజనాల కోసం, డబ్బు కోసం , దేశాన్ని పణంగా పెట్టడం తల్లి పాలు తాగి తల్లి రొమ్ము గుద్దు చందమంటూ విమర్శిస్తారు. ఈ రచయిత ఆధునిక రంగ స్థల టెక్నిక్కులు అర్థవంతంగా ఉపయోగించుకొని కొనసాగుతున్నారు.

సీటు వోయింది : ఈ నాటికను పిన్ని చక్రపాణి రాసారు. ఈ యన కందుకూరు సమీపంలోని గుండాయ పాలెం లో జన్మించి, శింగరాయకొండ సమీపంలోని ఉలవపాడులో నివసిస్తున్నారు. వీరు బహుముఖ ప్రజ్ఞాశాలి. సుమారు రెండు వందల యాభైకి పైగ వచన కవితలు. ఎనభైకి పైగా భక్తి గీతాలు, పదిహేను వరకు నాటికలు రాసారు. ఇవేవి పుస్తక రూపం పొందలేదు. వీరి కవితలు మాత్రం ఆంధ్ర ప్రభ, ఆంధ్ర పత్రిక, రుద్ర వీణ, నవోదయ, జనత, పండిత, భారతి వంటి దిన, వార, పక్ష, మాస పత్రికలలో ప్రచురితాలు.

వీరు రాసిన నాటికలు అన్ని అ ముద్రితాలే. ఈ సీటూ వోయింది. వీరి తొలి నాటిక నిజాయితీతో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి ఇంటర్లో చేరటానికి సీటు రాక వోవటం చేత నిస్పృహకి లోను అతను కావటం , అంతని

తండ్రి ఆవేదన, అక్రమ మార్గాలలో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థుల జీవితాలను, దానికి కారణం అవుతున్న విద్యావ్యవస్థని చిత్రించారు.

ఇంకా వీరు విద్యా వ్యవస్థలో ని వివిధ లోపాలను ఏండగడుతూ వికసించని కుసుమాలు, యువశక్తి మేలుకో, రండహో, నాటికలు రాసారు.

తల్లి తండ్రుల అధుపు, ఆజ్ఞ లేక ఇష్టం వచ్చినట్లు తిరిగే విద్యార్థుల గుంపు, అకారణంగా గురువు పై చేయి చేసుకోవటం , భావి జీవితంలో వారు పడిన కష్టాలు, గురువు గారి ప్రేమ, ఔదార్యాన్ని వికసించని కుసుమాలు నాటికలో వర్ణించారు.

తమ స్వశక్తిని కాక తాయత్తులు, జోస్యాలనే మూఢ నమ్మకాలు ఆధారంగా పరీక్షలు పాస్ కావాలనే విద్యార్థులకు కలిగే భంగ పాటును యువ శక్తీ మేలుకో నాటికలో చిత్రించారు. విద్యా వ్యవస్థలో కార్పోరేషన్ విధానం ప్రారంభం అయిన తరువాత విద్యా వ్యాపార వస్తువుగా మారటాన్ని, అంతగా విద్యని దిగజార్చిన పరిస్థితులను విశ్లేషిస్తూ చక్రపాణి స్త్రీ ల సమస్యల్ని, మనిషిలోని స్వార్థతత్వాన్ని, అసూయద్వేషాలని, నిరుద్యోగ సమస్యని మానవతా దృష్టితో ప్రధానీకరిస్తూ రాసారు.

వీటిలో 'అంతా హుళుక్కే' హాస్య నాటిక, కావాలనే ఆడపిల్ల వేషం వేసుకున్న అబ్బాయి వెనుక నిజమైన అమ్మాయిగా భ్రమించి అబ్బాయిలు పడే టన్ని చిత్రించారు.

శకుంతల, ధ్రువతార, చంద్రతార, వరూధిని, అలెగ్జాండర్, మయూరి, స్వయంవరం వంటి ఆరు సంగీత నృత్య నాటికలు, నటన , కన్నీరు, పేరి శాస్త్రి వంటి సాంఘిక నాటికలు రాసి రవీంద్ర భారతిలో ప్రదర్శింప జేసిన రెంట చింతల కృష్ణ శాస్త్రి, చాణక్య ప్రతిజ్ఞ నాటిక రాసిన రాయప్రోలు

సుబ్బరామయ్య, వందేమాతరం , కుక్క నక్క, సిల్వర్ జుబ్లీ, సెలవ్ సెలవ్, గమనించండి నాటికలు, కళ్యాణ పర్వం అనే రేడియో నాటిక రాసిన మిడతల నాగ భూషణం ఈ ప్రాంతం వారు.

ఆకాశవాణి విజయవాడా కేంద్రంలో, ప్రదర్శితమైన శంతన గంగ , వరూధిని ప్రవరాఖ్యం , బడి, బంగారు లేడి వంటి రేడియో నాటికలు, పరిషాత్తుల్లో ప్రదర్శితమైన జనారణయం , అపుత్రస్యగతిర్నాస్తి , యువర్స్ ఫెయిత్ ఫుల్లీ - సాచ్చికం , దాడి, బూచాడమ్మా బూచాడు, బైండ్ లా , బడి వంటి నాటికలు రాసిన భరద్వాజది ఇక్కడి కొత్త పట్టణ గ్రామం .

ఈ పూవు వికశించదు, ఆనంద హేల, ఆపండి గోల, ప్రేమిస్తే ఏ మవుతుంది నాటికలు రాసిన తిప్పగుడిశె రత్తయ్య.

గావు, డిజైర్, మారుతున్న సమాజం , మారని మనిషి , ది వైఫ్ అనే నాటికలు రాసిన పిన్ని వేంకటేశ్వర్లు.

నవచైతన్యానికి నాంది, మేధావులారా! ఏకం కండి , కథ అడ్డం తిరిగింది, అతివృష్టి, సిప్పులేని వొగ, శ్రీమతికో ప్రేమ పరీక్ష, ఓటు పిలువ, వన పిలాసం అనే నాటికలు రాసిన వేంకటరత్నం .

భలే పెళ్ళి అనే నాటిక రాసిన పాటి భండ్ల శ్రీమన్నారాయణ త్యాగరాజు నాటిక రాసిన భూసురపల్లి వేంకటేశ్వర్లు మొదలైన వారు ఈ ప్రాంతంలో నాటిక ప్రక్రియను సుసంపన్నం చేసారు.

మరియు నీకు శుభమగుగాక పేరుతో భూతపాటి కిరణశ్రీ గారు పద్య నాటికను రాసారు.

ఏడవ అధ్యాయం

హరికథ

హరికథ:

ఆంధ్ర వాగ్గేయకారుల్లో లక్ష్యకర్తల చరిత్ర అన్నమాచార్యులతోనే ప్రారంభమవుతుందని చెప్పాలి. పదకవితా మార్గదర్శి పితామహుడు అన్నమయ్య. ఇతని తరువాత 'సుగ్రీవ విజయ' కర్త కందుకూరి రుద్రకవి. రుద్రయ్య వంటి భామాకలాప 'యక్షగాన' కవులూ వాగ్గేయకారులే.[1]

నాయక రాజుల అనంతరం అధికారంలోకి వచ్చిన మహారాష్ట్ర రాజులు శహాజి శరభోజి వంటి వారు ఆంధ్రవాగ్గేయ సంప్రదాయాన్ని పోషించడమేగాకుండా స్వయంగా తెలుగులో యక్షగాన ప్రబంధాల్ని రాసి ఆంధ్ర సరస్వతిని అర్చించారు. ఈ యుగంలో త్యాగరాజు, శ్యామ శాస్త్రి, దీక్షితులు కర్నాటక సంగీత రత్నత్రయంగా వెలిసారు.

దక్షిణాదిలో త్యాగరాజు శిష్యపరంపరలో ఎందరో ఆంధ్రేతరులు తెలుగు కృతులు చేసారు. సభా సంప్రదాయాలతో పాటు సంగీత సంప్రదాయాలు పెరుగుతూ, మారుతూ వచ్చాయి. శృంగార పదాలు జావళ్లు రాసిన వాగ్గేయకారులు ఎందరో వెలిశారు. 19,20 శతాబ్దాల్లో యక్షగానం క్రమంగా హరికథాకాలక్షేపంగా రూపొందింది. విజయనగరం, బొబ్బిలి, పెద్దాపురం మొదలైన సంస్థానాల్లోని సంగీత విద్వాంసులు, కవి పండితులూ, హరికథకులుగా రూపొందారు. వీరితోపాటు పామరజనంలో కాలజ్ఞాన తత్వాల్ని బోధించే గేయ కర్తలు పుట్టుకొచ్చారు.[2] పైచెప్పిన ప్రముఖుల్లో కందుకూరి రుద్రయ్య, త్యాగయ్య, శ్యామశాస్త్రి వంటివారు ఈ ప్రకాశం జిల్లా ప్రాంతానికి చెందినవారు.

1. బాలాంత్రపు, రజనీకాంతరావు. ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము. పు: 10
2. అదే. పు: 16.

హనుమద్విజయము:

మద్దిపాటి వీర రాఘవయ్యగారు మద్దిపాటిలో స్కూలు మాష్టరుగా పని చేసారు. ఇందులో హనుమంతుని సీతా న్వేషణ ప్రధానాంశం. ఆంజనేయుడు లంకకు వెళ్ళడం, ఆశోకవనంలో సీతను చూడటం, లంకాదహనం మొదలైన అంశాలు చోటు చేసుకున్నాయి.

రాఘవయ్య కథకులు కారు. అయినప్పటికి ఆరోజుల్లో దీనికి మంచి ఆధరణ లభించింది. ఎందరో కథకులు నేర్చుకొని రంగస్థలంపై చెప్పటం జరిగింది. దీన్ని నేడు స్వయంగా నేర్చుకోలేము. గురుముఖంగా నేర్చుకోవల్సిందేనంటారు రావిహరి చౌదరిగారు.(1)

శ్రీకృష్ణావతార మహాభారతము:

కట్టా అచ్చయ్య వేటపాలెం సమీపంలోని పందిళ్ళపల్లి. మహాభారతాన్ని ముప్పైరోజులు హరికథగా చెప్పేవారు. ఈ హరికథలని 1940లో ఒక భాగాన్ని ముద్రించారు. 'శ్రీకృష్ణావతార మహాభారత యక్షగాన ప్రబంధంబున యందు ద్వితీయ పర్వము సమాప్తము' అని కావ్యాంత గద్య.దీన్ని బట్టి, ఇది రెండవ భాగమని చెప్పవచ్చు. ద్రౌపదీస్వయంవరం నుండి పాశుపతాస్త్రం సాధించే వరకు ఇందులో కధలున్నాయి. కాబట్టి పాండవులు బాల్య విశేషాలు, వంశాది వర్ణనలు మొదటిభాగంగా గుర్తించవచ్చు. అయితే అదిముద్రితమైంది. దీన్ని ముప్పన నోమ రాజుకి చౌడవాడ సంస్థానాధీశ్వరునికి అంకితమిచ్చారు.

వాగ్గేయ కారులు కానిదే హరికథ రాయలేరనేది సత్యం. 'వాగ్గేయకార హర్యక్ష 'అనేది వీరికున్న సార్థక బిరుదు. అవతారిక ఇష్టదేవత,

1. మద్దిపాటి వీరరాఘవయ్య హనుమద్విజయము సం. 1924

గురుస్తుతి, సభని స్తుతించుట శ్రీతో ప్రారంభించుటం మొదలైన సంప్రదాయ పద్ధతుల్ని వీరు పాటించారు. నారాయణదాసు వీరి గురువుగారు. భరద్వాజుని సంహరించటానికి పాకశాసన కుమారుని వరింప ద్రుపదుడు గిరిజాధినాయకుని గూర్చి పుత్రకామేష్టియాగం చేసారు. (పు:17) వ్యాసుని పంపుతో కౌంతేయులు స్వయంవరంలో ప్రవేశించటం పాండవమధ్యముడు బ్రాహ్మణ వేషంలో మత్స్యయంత్రం కొట్టటం అడ్డువచ్చిన క్షత్రియులను ఓడించి తమని తాము ప్రత్యక్షీకరించుకొని తల్లి ఆజ్ఞ చేత ద్రౌపదిని వివాహం చేసుకోవడంతో కథ ముగుస్తుంది.

సుభద్రాపరిణయం, నరకాసురవధ (పు:66), పాండవరాజ సూయము, (పు:94) ద్రౌపదీ మాన సంరక్షణము (పు:132), పాశుపాతాస్త్రము (పు:164) అనేవి మిగిలిన కథలు. వానిలో కొన్ని ఉపకథలున్నాయి. ద్రౌపదీ స్వయంవరానికి పాండవులు కాంపిల్య నగరాన్ని సందర్శించినపుడు నగరం లోని వివిన్న వర్ణాల ప్రజల స్వభావాన్ని సమకాలీన జాతీయెద్యమానికి అనుకూలంగా వర్ణించారు. ఇతివృత్తం ఏదైన సమకాలీనతని ఎవరు తప్పించుకోలేరనటానికి ఇదొక ఉదాహరణ

మిడి మేలుపు గౌరవ పదవులకై దేవులాడక దేశ భక్తి పరాయణులై, దీన జనోద్ధరణంబె స్వాతంత్ర్య సౌధంబునకు సోపానంబని సర్వమానవ సేవా జీవనులై విదేశ వస్తు బహిష్కరణ దీక్ష దక్షులై వృత్తులను గల్పించు భూస్వాములన్ (పు:31) కాపులు, బ్రాహ్మణులు, భాగవతులు మొదలైన వారిని, వారి స్వభావాలని చిత్రించి తనవంతు స్వాతంత్రోద్యమానికి జనంలోకి తీసుకు పోవటానికి హరికథని మాధ్యమంగా ఉపయోగించుకున్నారు.

మంజురులు,వచనం, వృత్తులు, జాతులు,ఉపజాతులు దేశీయ మాత్రా ఛందస్సులోని అయా ఛందో రీతుల్లో ఈ కావ్యాన్ని రాసారు. దీనిలో "అంతస్సూత్రం"గా కృష్ణస్తుతి, ఆయన లీలలు వర్ణించారు. సరళం, సుందరమైన ద్రాక్షాపాకంతో వారిశైలి అలరారుతుంది. వీర రసం ప్రధానంశృంగారాది మిగిలిన రసాలు అంగాలు. (1)

భారతమాత్ర వికాసము:

వస్త్రకళ స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా జాతీయ వాదోద్యమంలో భాగంగా రాసిందీ కావ్యం. గురువు నారాయణదాసుని ఇష్టదేవత, కులదేవత 'చౌడేశ్వరీ' ని నన్నయాది పూర్వ కవులస్తుతి చేసారు.

"తనకున్ వచ్చెడి లాభం | బును పోయిన పోవనీ | యెపుడును బరుల మే

లున కేపాటు పడెడు కా | శివ వేంకటరత్నము వెల జెప్పగ వశమే? (పు:8)"

అని బండారులంక కాశిన వేంకటరత్నం అంకి తమిచ్చారు.

ప్రాచీన ఔన్నత్యం, ఉద్యమ తీవ్రత, గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి నాయకుల నాయకత్వం జాతీయ ఉన్నతిలో 'వస్త్ర నిర్మాతల పాత్ర వంటి అంశాలు ఇందులో చోటు చేసుకున్నాయి.

గోపాలుని గోవులు,కాపు నాగలి కర్ర, మాదిగ ఆరె, కుమ్మరి సారె, వడ్రంగి బాడిసె, పడుగరి యూడిత,మంగలి కత్తి, కుమ్మరి కొలిమి,తిత్తి చేస్తున్నవి దేశేవ. ఇవి క్షత్రియ బలానికి నియోగి కలానికి సమానమైన సేవలే అని నమ్మిన వారు (పు:25) ఇందులో గాంధీ ప్రభావం కనిపిస్తుంది. ఈకవి 'దేవాంగ'

1. కట్టా, అచ్చయ్యన్న శ్రీకృష్ణావతార మహా భారతము.

కులానికి చెందిన వారు కావటం స్వయంగా బ్రాహ్మణాధిక్యత వర్ణ విభజనని " అద్వైతులు ద్వైతులు, మఱి విశిష్టాద్వైతులున్ గూడనొ | క్కనిలో జేరు దురెందు కేకులము లెక్కన్" అంటూ ప్రశ్నిస్తారు.

అస్పృశ్యులైన మాలమాదిగలు | కష్టజీవులై దేశసేవ చేస్తుంటే

వారిని అస్పృశ్యులని తెగడటాన్ని చూసి (పు:20) భరతమాత పరితపిస్తుందంటారు. అస్పృశ్యుల వల్లనే హరిజనులు క్రైస్తవులుగా మారారంటున్నారు. ఏమిది? యంటరానితనమే మము నేచుచునుండె నంటి మెం

తే మొఱి లాలకింప డొకడేనియు మాకిక నేటికిట్టిహిం

దూమత మంచు పంచములు దూఱుచు క్రైస్తవులైరి సంఘమే

యేమరి యేడు కోట్ల ప్రజనిప్పుడు దూరము జేసికొన్న దే (పు:21)

అంటూ స్పష్టంగా సరయిన కారణంగానే క్రైస్తవులుగా మారాలని గుర్తించారు మూఢవిశ్వాసాల ముండ్లకంచె మన అభివృద్ధికి నిరోధకమంటారు. ప్రకాశం సి.ఆర్ రెడ్డి, కొమర్రాజు, త్రిపురనేని మాళవ్య, ఈశ్వరచంద్ర వంటి ప్రముఖుల దేశభక్తిని పేర్కొన్నారు.

దేశసేవలో ప్రాచీన కాలం నుండి వ్యవసాయదారులతో సమానంగా వస్త్ర నిర్మాతల సేవ గుర్తింపదగింది. ప్రాచీన పరిశ్రమ ఇది. 'అన్న వస్త్రా' లిచ్చిన వారే నిజమైన దాతలు నాగలి పట్టిన రైతు, సారె పట్టి నేత నేయు, వస్త్రకారులు ఆ పని చేస్తున్నారు. వీరినిజమైన సేవకు లయిన వీరికి సరైన గుర్తింపు రాలేదని బాధపడ్డారు. (పు:45)

"చనకేయూరికి చేరకే పరుల పంచన్ దాస్యమున్ జేయకే

తనయుల్ గూతులు నూత దోడ గతి యందున్ గుండెలన్ జుట్టని

పెనయన్ వస్త్రమునే యు నేతరి గృహంబే చిత్ర వస్తుప్రద

ర్శన శాలా ప్రతి బింబమైనయిన పర్వం చెంత యో కూర్చుదే (పు:42) అంటూ సుకుటుంబానికి పనికల్పించే కుటీరపరిశ్రమ చేనేత ఆ వృత్తిమిల్లు ప్రభావం వల్ల నానాటికి క్షీణించి పోయింది. స్వదేశీ ఉద్యమంలో ఈ పరిశ్రమ సినాదం ఎంతగా ప్రభావం చేసిందో తెలిసిన విషయమే కూటికి,గుడ్డకి శాసనం చేయటాన్ని సిరసించి 'భవ్యసంభీభావాన్ని' కీర్తించారు. 'నవ్వీన నాప చేను పండినట్లుగా ఉద్యమ ప్రారంభంలో నవ్వీన వారిని చూసి స్వాతంత్ర్యరథం దగ్గరికి వస్తుందని ఆత్మస్థైర్యంతో 'రాగలదు మనకింక స్వరాజ్యమంచు' పలికారు. (పు:33) హరికథాకావ్యం సిండా వీరి దేశభక్తి తొణికిసలాడుతుంది. (1)

పున్నయ్యశాస్త్రి / ములుకుట్ల.

'బూద వాడ జన్మభూమి - పున్నయ్య శాస్త్రి

యండ్రునన్ను - కన్న తండ్రి. రామ

సేవ నారతుండు : శ్రీరామ శాస్త్రి - మా

అమ్మ సుబ్బమాంబ : ఆలులక్ష్మి' అంటూ తన తల్లితండ్రులని స్వస్థలాన్ని మహత్మగాంధీ జీ అన్న హరికథలో చెప్పుకున్నారు. పున్నయ్య, దేశభక్తి సంబంధించిన రచనలు చేసారు. మహాభారతాన్ని 30 కథలుగా రాసారు. జంధ్యాల పాపయ్య శాస్త్రిగారు వీరిగూర్చి అంధ్రదేశంలో పేరుప్రతిష్టలు'

1. కట్టా, అచ్చలిక్ష్మి. భారతమాంధ్ర వికాసము. పే. 1949.

సంపాదించిన నలుగురైదుగురు హరికథకుల్లో వీరొకరు. అంటూ పేర్కొనటం గమనార్హం.

హరికథలు కేవలం ఆనందానికి, వినోదానికి, భక్తికోసమే కాకుండా వాటితోపాటు సంఘసేవ, దేశభక్తి ప్రచారానికి తద్వారా యుగాభ్యుదయానికి ఉపకరించాయి. మారినకాలంతో పాటు ప్రజల అభిప్రాయలు, ఆలోచనలు అభిరుచులు మారాయి. ఈనాడు 'మోహిని రుక్మాంగద', 'రుక్మిణీ కళ్యాణాది కథలు [illegible]వారికి నేటి కథలు కావాలి, నవశక్తిని ప్రసాదించే యువకథలు కావాలని గుర్తించిన వారు కాబట్టి ములుకుట్ల పున్నయ్యగారు దేశభక్తి పూరితమైన రచనలు చేసి ప్రజల్లో వీరరసాన్ని నూరివోసారు.

1.రాణా ప్రతాప సిం హచరిత్ర 2.శ్రీకృష్ణ దేవరాయులు 3. ఛత్రపతి శివాజి

4.భక్త వోతన 5.వేమన 6. త్యాగరాజు వంటి చారిత్రక పురుషుల జీవితాలని చిత్రించినవి. వీటిలో మొదటి మూడు వీరరస ప్రాధా న్యాలు. మిగిలిన వానిలో భక్తివోతన, త్యాగరాజు భక్తిరస ప్రధానంగలవి.

స్వాతంత్రోద్యమ కాలంలో వీరు జీవించి ఉన్నారు. వీరిపై జాతీయోద్యమ ప్రభావం బలంగా ఉంది. తనకు వచ్చిన హరికథ ప్రక్రియలో దేశభక్తిని ప్రకటించారు. వీరి మహత్మగాంధీ, క్రిప్పు రాయభారం జాతీయతాభి మానానికి, కాలధర్మాన్ని అనుసరించిన విధానానికి ఉదాహరణలు.

రాణాప్రతాప సిం హచరిత్ర :

చారిత్రక వీరులైన చంద్రగుప్త, రాణా ప్రతాపుడు, శివాజీ వంటి వారి జీవితాన్ని దేశభక్తి పూరితంగా రాసారు. ఈ దేశభక్తి భావకవితోద్యమంలో ఒక శాఖ ఈ

క్రమంలో ములుకుట్ల పున్నయ్య రాసిందే రాణాప్రతాపసిం హ హరికథ వీరరస ప్రధానమైంది. (1)

వేమన యోగి:

అప్పటికి ప్రచారంలో లభించిన అధారాలబట్టి ఈ హరికథని రాసారు. వేమన కొండవీటి రాజకుటుంబంలో కుమారగిరి రెడ్డి కుమారులైన అన వేమారెడ్డి, వేమారెడ్డిలలో ఈ రెండవవాడు కథానాయకుడని రచయిత పున్నయ్యఅభిప్రాయం. చిన్న వయస్సులో తల్లిదండ్రుల మరణం, అన్న అన వేముడు, వదిన నరసాంబ పెంపకంలో పెరిగాడు. గారభం వలన బాల్యంలో చదువుపై శ్రద్ధ వహించక పోవటం, యుక్త వయస్సులో 'మాధురి' అనే వేశ్యవలలో తగుల్కొని ఆమె కోర్కెలు తీర్చడమే ధర్మంగా భావించి వంశ ప్రతిష్టని మంటగొలుపుతాడు. ఆమెకోరికపై వదిన ముక్కుపుడకని వదినని అడగగా అది ఇస్తూ వేశ్య దిగంబర రూపాన్ని చూడమంటుంది. అలా చూసి మాధురిపై విరక్తి కలిగి దినచర్యల్లో పాల్గొంటాడు.

వేమారెడ్డి అంతఃపురంలోని అభిరామయ్య అనే విశ్వ బ్రాహ్మణుని వద్ద కాలం గడుపుతుంటాడు. అతను అపుడపుడు ఆలశ్యంగా వచ్చేవాడు. అతన్ని కారణం అడగ్గా పూజవల్ల ఆలశ్యం అవుతుందని అంటాడు. అయితే అతని సమాధానం వల్ల సంతృప్తి పడని వేమన ఒకరోజు అతడిని అనుసరించి వెళ్ళినపుడు అభిరామయ్య ఒక గుహలోకి వెళ్ళి అక్కడ మునిపూజించడం గమనిస్తాడు. 'ఆముని రేపుతప్పకరా నాయనా' అని అడగటం, అది విన్న వేమన్న వదిన 'వడ్డాణం' చేయాలని అతనికి పనిగల్పించి అభిరామయ్య శిష్యుడినని చెప్పి మునివద్దకు వెళ్ళడం ఎంతకీ అభిరామయ్య రాకపోవడంవల్ల వేమన్నకు

1. ములుకుట్ల, పున్నయ్య. రాణాప్రతాపసింహచరిత్ర. 1949

మంత్రోపదేశం చేసి చనిపోతాడు. అప్పటి నుండి వేమన్నలో మార్పు వస్తుంది. అతను అంతఃపురానికి వచ్చి గురువుగారి పాదాలపై పడి జరిగింది చెప్పి క్షమించమని అడిగి సుఖాలని త్యజించి స న్యసిస్తాడు. ఆతరువాత దిగంబరియై లోక సంచారం చేస్తూ తన అనుభవంలోని వచ్చిన అభిప్రాయాలకు పద్యరూపం కల్గిస్తూ, శిష్యులకు బోధనలు చేస్తూ కతారి పల్లెలో మరణించాడు. వీరి పద్యాల్ని శిష్యులు ఎప్పటికప్పుడు రాసారని రచయిత భావించారు. అయితే ఇతని వంశం పుట్టిన ప్రదేశం, అంతా వివాదస్పదమే.

ఈ హరికథ ప్రసాద గురుభూష్ఠం. దేశ, మార్గ ఛందస్సులని కలిపి రాసారు. ఇందులో పాత్రోచిత భాషను పాటించి సంభాషణ సాగింది. 'నరసాంబ' కొడుకువంటి మరిదితో వేశ్య సంపర్కం వల్ల కలిగే నష్టాల్ని చెబుతుంది.

ఈ హరికథ ద్వారా వేమన చరిత్ర తోపాటు వేశ్య సమస్య నుండి రచయిత సమాజంలో మార్పుని ఆశించాడని భావించవచ్చు. (1)

<u>శ్రీమహాత్మగాంధీ:</u>

జాతీయోద్యమం తెలుగు సాహిత్యంలోని ఎన్నోప్రక్రియల్ని ప్రభావితం చేసింది. ఈ ఉద్యమం ప్రభావంతో ఈ ప్రాంతం నుండి హరికథ ప్రక్రియలో కృషి చేసినవారు ములుకుట్ల పున్నయ్య శాస్త్రి. వీరు శ్రీమహాత్మ గాంధీ క్రిస్తు 'రాయభారం'వంటివి రాసారు.

1920 నుండి జాతీయోద్యమాన్ని ఒంటి చేతితో నడిపించిన మహాత్ముని జీవిత గాథ 'శ్రీమహాత్మగాంధీ' 1949 నాటికి గాంధీ హత్య అనంతరం రాయటం జరిగింది. నాయకుడు ధీరోదత్తుడు సమకాలీన వాస్తవ

1. ములుకుట్ల పున్నయ్య - వేమన యోగి - ఏ. 1949

ఇతివృత్తం దేశభక్తి పూరితమై నాయక గానం ఉన్నప్పటికి విషాదాంత హరికథ. గాంధీని పురాణ పురుషునిగా దైవాత్మగా చిత్రించారు.

సత్యశోధనలో గాంధీ తీసుకున్న నిర్ణయాలు, పాటించిన నియమాలు ఏకాలంలోని యువకులకైన అనుసరణీయాలు, ఆదర్శప్రాయాలు. అహింసకు కట్టు బడటం, ధర్మంకోసం చిన్ననాడే జంధ్యాన్ని వదిలివేయటం, హరిజనోద్ధరణ, సుస్థిరత స్థాపనకోసం దేశ విభజనకు వెనుకాడే ప్రదర్శించిన ధీరత్వం. 'సత్యం ధర్మం' ఈ కాలానికి ఇది సరిపోయిందని భావించి, ఆచరించి ఆదర్శవంతమైన, ఆర్ద్రపూరితమైన బాపూజీ జీవితాన్ని సమగ్రంగా హరికథగా మలచటం విశేషం. దీనిలోని మంజురులు, మాలికలు, దేశీఛందస్సు కలగలసి హృద్యంగా, ద్రాక్షాపాకంలో రాసారు. దీన్ని విన్నా చదివిన, గాంధీ మహాత్ముని విషాదమరణం హృదయాన్ని కదిలిస్తుంది. ఆయన వ్యక్తిత్వం కనులముందు కదలాడుతుంది.

పున్నయ్యశాస్త్రి కున్న రాజకీయ పరిజ్ఞానానికి అచంచల దేశభక్తికి, ఉదాహరణ క్రిప్పు రాయబారం. వంచనని తేటతెల్లంచేసారు. సమకాలీన అంశాలని రాయడం దేశభక్తిని ప్రజల్లో పెంపొందించడం రచయితకున్న నిబద్ధతకు పరిపూర్ణనైపుణ్యానికి నిదర్శనం. (1)

కాళిదాసు:

ములుకుట్ల పున్నయ్యశాస్త్రి గారు సంస్కృతం, హిందీలోని ప్రముఖ కవులైన రామకృష్ణుడు, కాళిదాసు, భక్తకబీరులపై వారిపేర్లమీద మూడు హరికథలు రాసారు.

---

1. ము. ప్ర. శ్రీ మహాత్మా గాంధీ. పె. 1949

'కాళిదాసు' హరికథలోని ఇతి వృత్తం భక్తి రసభరితం ప్రఖ్యాతం. మాళవదేశారణ్యంలో ముని కఠోర తపస్సు చేస్తుంటాడు. ఎందరు దేవవేశ్యలను పంపినా అయన కనులు తెరవడు. 'మనోరమ' అనే దేవవేశ్య అతని అనుగ్రహం కోసం నిరీక్షించి సాధిస్తుంది. వారిద్దరికి ఒక పిల్లవాడు పుడతాడు బిడ్డల బాధ్యత తండ్రిదేనని, బిడ్డ ను వదిలెసి,

'మనోరమ' దేవలోకానికి వోతుంది. ముని ఒక్కొక్క బొట్టు తేనె పిల్లవాని నోటిలో పడేటట్టు తేనెతుట్టెను కట్టి వెళ్లిపోతాడు. ఆమార్గంలో వోతున్న 'దొమ్మరివారు' పిల్లవాడిని చూసి తీసుకు వెళ్ళి పెంచుతారు. ఏమి తెలియని మూర్ఖుడుగా పెరుగుతాడు. ఆదేశానికి రాజు ధర్మపాలుడు. అతని కూతురు ;మంగళ' అందగత్తె తెలివిగలది. గురుముఖంగా సర్వవిద్యలు నేర్చుకుంటుంది. అయితే గురువు ఆమెను కామించి వివాహం చేసుకోమని అడుగుతాడు. అతనికోర్కెను తిరస్కరించి వెళ్ళిపోయిన యువరాణి పై పగబట్టి ఆమేను పరాభవించాలని ఒక మూర్ఖుని తెచ్చి వివాహం జరిపిస్తాడు. పునస్సంధాన సమయంలో భర్తమూర్ఖత్వం ఎరిగి అది గురువు పని అని తెలుసుకొని బాధ పడుతుంది. అయితే భర్తకి 'కాళికామంత్రోపదేశం' చేసి కాళికాలయానికి పంపుతుంది. దేవిప్రత్యక్షమై అతని నాలుకపై బీజాక్షరాలు రాస్తుంది. నాటినుండి ;కాళిదాసు' గా మారిపోతాడు. ఇంటికివచ్చి మంగళను గురుతుల్య వైన సిన్ను | ఆలి గానెట్లు గైకొందునమ్మ అంటూ ఆమెను విడిచి భోజరాజు ఆస్థానంలోని నవరత్నాల్లో చేరుతాడు.

దీని చివరిఘట్టంలో 'కాళిదాసుని' శ్లోకాలనే ఉదాహరించారు. భోజుడు,దండి,భవభూతి, బాణుల కంటే కాళీదాసును మిన్నగా చూసేవారని వర్ణించారు. కథ ఆసాంతం మధురంగా, సరళశైలిలో సాగింది. కాళిదాసు

జీవితానికి సంబంధించిన ఎన్నో పుక్కిటపురాణాలు ఉన్నా, ఈ కథ వ్యాసనీయంగా కొన సాగించడం వీరి ప్రత్యేకత. [1]

భక్తపోతన:

బమ్మెర పోతనకవి జీవితాన్ని గ్రహించి హరికథగా మలచారు పున్నయ్యశాస్త్రి. పోతన జీవితం దీనిలో ని ప్రధానేతి వృత్తం. వీరి 'తెనాలి రామకృష్ణ' హరికథ లభించలేదు. [2]

భూకైలాసము: ఇది 36 పుటల హరికథ. బొంబాయి సమీపంలో ఉన్న కార్వాండ జిల్లాలోని హుబ్బళికి సుమారు వంద మైళ్ళదూరంలో భూకైలాసం ఉంది. నేడు దీని పేరు మారిపోయి గోకర్ణం ఒక క్షేత్రంగా ప్రసిద్ధిచెందింది. రావణాసురుని శివభక్తిని ఇందులో వర్ణించారు. దీనిలోని వీరి రచనాశక్తిని గూర్చి అవంచమాణిక్య శర్మగారు (కర్నూలు)

కను గొంటిన్ జుమి తవకీనమగు భూకైలాస గ్రంధంబున్

వని యోగంబున వ్రాసియుంటిపి కడున్ వర్ధిల్లు సారస్వత

బున చెక్కండ్ర శ్రమించి వ్రాసిన నెందుం వ్రాతలో నుంచుటే

పనిగా జూతురు మెచ్చనౌ ను గదనీ ప్రజ్ఞోన్నతిన్ ధీమణీ

---

1. ముద్రణ. కాళిదాసు. రాజమండ్రి. 1952
2. ముద్రణ. భక్తపోతన. వి.

విప్రనారాయణ:

పున్నయ్య శాస్త్రి కేవలం రాజకీయా, చారిత్ర కాంశాలనేగాక పురాణ కథలను గ్రహించి హరికథలు రాసారు. కేవలం భారతానికి సంబంధించి ముప్పై కథలు రాసారని తెలుస్తుంది. వీరి రచనలే కాదు ఈప్రక్రియలో వచ్చిన పురాణ కథల్లో విప్రనారాయణ ప్రసిద్ది చెందింది. ఇందులో తన స్వంత కల్పనలతో పాటుగా వైజయంతీ విలాసం, కృష్ణకర్ణామృతంలోని పద్యాలను సందర్భానుసారం చేర్చారు.

ఇది వైష్ణవ భక్తికి సంబంధించింది. విష్ణువు లీలలను స్తుతిస్తూ రాసింది. హరికి సంబంధించిన గాథ ఇది. ఒకనాడు దేవదేవుళ్ళు అందరు చేరి శ్రీమహావిష్ణువుని పూజిస్తూ ఉండగా రంభ మనోహరమైన నృత్యం చేస్తుంది. దానికి మెచ్చి ఆమెకు తన వక్షస్థలం మీద ఉండే వైజయంతీమాల ఇవ్వబోగా నారద ప్రేరితు రాలైన లక్ష్మి సమ్మతించదు. ఆమె అజ్ఞానికి విచారించి ఇంటివోరు, ఆడిన మాట తప్పాడన్న అపప్రధ రాకుండా త్వరలో వారికోరికలు నెరవేరు తాయని సెలవిచ్చి సభను చాలిస్తారు. ఆతరువాత రంగస్థలం భూలోకంలోని కావేరినదీ సమీపంలోని మండగుడి గ్రామంకి శ్రీరంగపట్టణానికి మారుతుంది. ఆగ్రామంలోని నారాయణా చార్యుడు, లక్ష్మిదంపతులు విష్ణు భక్తులై కాలాన్ని సుఖంగా గడుపుతుంటారు. అయితే వారికి ఎంతకీ సంతానం కలగదు. ఈ విషయంలో చింతిస్తున్న ఆదంపతులకు కలలో విష్ణువు కనిపించి వైజయంతిమాల ఇస్తాడు. అనతి కాలంలో కొడుకు పుట్టగా అతనికి విప్రనారాయణ అనే పేరు పెడతారు. అచిరకాలంలోనే వాళ్ళు మరణించగా విప్రనారాయణ శ్రీరంగానికి చేరి స్వయంగా తోటపెంచి ఆతోటలోని పూలతో విష్ణువుని అర్చిస్తుంటారు. శ్రీనివాసుడనేవాడు శిష్యునిగా చేరుతాడు.

శ్రీరంగ పట్టణంలోని వేశ్యస్త్రీలైన మధురవాణి, దేవదేవి అనే అక్కచెళ్ళెల్లు తోటవైపురావటం వారిమధ్య విప్రనారాయణ గూర్చి చర్చ అతని బ్రహ్మచర్యవ్రతాన్ని చెడగొడతానని దేవదేవి ప్రతిన భూనటం అందుకు ఫణంగా జీవితాంతం అక్కకు సేవకిగా ఉంటాననటం. శ్రీరంగని భక్తురాలుగా పరిచయం చేసుకొని విపుల మనో రధికావటం ఆతరువాత విప్రనారాయణుడు కూతురుగా భావించిన ఆమ్మాయి కనిపించక పోయేప్పటికి విచారిస్తుంటారు అది గమనించిన శిష్యుడు శ్రీనివాసుడు వైశ్యమాత ఇంటికి తీసుకొనిపోగా తిరస్కరిస్తుంది. శ్రీనివాసుడు గుడిలోని బంగారు పళ్ళెం వేశ్యమాతకు ఇవ్వగా ఆమె వీరి ప్రవేశానికి అనుమతిస్తుంది. కాని పూజారులు పోయిన పళ్ళెం గూర్చి పోలీసులకు చెప్పగా వేశ్యమాతని, ఆమెకిచ్చిన దాన్నిబట్టి విప్రనరాయణుని బంధిస్తారు. న్యాయమూర్తి దొంగతనానికి నీవే కారణ మా? అనగా నాకు సంబంధంలేదు దీనికి సాక్షిగా రంగనాథుడే అనగా . . .

శా|| ఈ పాపంబున మంచి చెడ్డలను నీవికొల్వుకూటంబునన్

నాపక్షంబున ధర్మ నిర్ణయము సేయన్ రమ్ము రాకుంటివా

జీవంబులన్ నీపాదాబ్జ యుగంబు చెంత బలిగా వింతున్ ప్రభో!

మాధవా (పు:31) ''

అంటూ పిలవగా మాధవుడు ప్రత్యక్షమై జరిగిన సంఘటనలు చెప్పి దేవదేవి రంభ అని మాధవుడు ఆమేకోరిక నేరవేరుస్తాడు. వైష్ణవ భక్తిపూరితమైన ఈ కథని రాసి రచయిత తనకు గల భక్తిని ప్రకటించారు.

సామా న్యజనంలో ఉన్న అభిరుచిని అనుసరించి మన యువ కవులు తమ కలాలను నూతన రీతుల్లో నడిపిస్తున్నారు. పున్నయ్యశాస్త్రి గారు ఉత్తమశ్రేణికి చెందిన కథకులు. సమకాలిన సమాజ అభిరుచిని గ్రహించిన ప్రజ్ఞాశాలి. వీరికున్న సామాజిక స్పృహకి వీరి రచనలే ఆదర్శం. వీరికి మధురమైన సంగీతం, మంజులమైన స్వరం ప్రకృష్టమైన భావసంపద. వానిని వ్యక్తపరచగల ఉదాత్తమైన సూక్తి వైచిత్రి, వెరసి శ్రోతల్ని ముగ్దుల్ని చేసి, వారి హృదయాల్ని దోచుకుంటారు. వీరి కవిత్వంలో మాధుర్య, ప్రసాద గుణాలు చోటు చేసుకున్నాయి. భాషా సులభశైలి, ధారాళంగా మధురంగా నడుస్తుందని వీరు స్వయంగా కథకులు కావటంవలనా వంపుటాలొంపుతా బిగింపుటా ఎంతో ముచ్చటగా మలవటం చేరి ప్రతిమంజరి, ప్రసూన మంజరిలాగ గుభాళిస్తుందని 'కరుణశ్రీ గారు' అన్నమాటలు అక్షరసత్యాలు. (1)

<u>రుక్మిణీ విజయము:</u>

దీనిరచయిత వెంకటరామిరెడ్డి. వీరి స్వగ్రామం పాకల. రుక్మిణీ విజయంతో పాటు, భక్త అంబరీష అనే హరికథను రాసారు. 'ఉష, చిత్రాంగి' వీరి ముద్రితనాటకాలు.

ఇందులోని ఇతివృత్తం ప్రసిద్ధం. శ్రీకృష్ణతులాభారం లోక ప్రసిద్ధిచెందింది. ఈ రచయిత తనదైన దృష్టితో ఈ ఘట్టానికి రుక్మిణి విజయమని పేరు పెట్టారు.

భక్తలోలురు చివరికి రుక్మిణి భక్తివల్లనే తులసి ఆకుని తక్కువైపోవటాన్ని హరి లీలలను హరికథగా మలిచారు రచయిత.

---

1. ముందుమాట విష్ణునారాయణుడు పే. 1954.

సీ|| ఇతడేకదా దయామతి కరి రాజు ప్రా / ణా సిలంబులగాంచిన ట్టివాడు

ఇతడేకదా ధరాపతి అంబరీషభ / క్త త్రాణులడై పేర్మి దనరినాడు

ఇతడేకదా శతధృతి గర్వహరణుడై / గోవకుల రూపుగొన్నవాడు

ఇతడేకదా బహుకృతి సల్పిపాంచాలి / బన్నంబు బడక కాపాడినాడు

గే|| ఇతడేగదా సర్వదిజాధి పతిసియుక్త | కఠిన వర్ష భీకర మహర్తి

గిరి ధరత్వంబుచే బాపి మెఱిసినాడు | ఇతని గొనరండు కొనరండు వెతల నీఱు (పు:26,77)

ఇందులో భక్తిరసంతో పాటు నారద పాత్ర ద్వారా హాస్యరసాన్ని చక్కగా పోషించారు. నారదుడు కృష్ణుని దానంగా గ్రహించినపుడు అతనిచేత నృత్యం చేయిస్తాడు, "కొనుడు బృందారక కోటినిత్యము సల్పు / గురు సేవలనునందు కొనెడి వాని"ని అని అ మ్మజూపుటం ఇందుకు ఉదాహరణ. రచయిత ఈప్రక్రియ చేపట్టటం సకల కళల, నవరసాలతో బాగాపరిచయముంది. ఇందు రచన సులభశైలితో సాగింది. ①

<u>భక్త అంబరీష:</u> (వెంకటరామిరెడ్డి, గోళ్ళమూడి 1963, నెల్లూరు.)

పౌరాణికమైంది, ప్రఖ్యాతి చెందిన కథ హరికథ రూపం గాపించగలరు. ఇది అనేకమంది హరికథకుల ఆదరణ పొందిన హరికథ. గద్య పద్యాల్లో నిర్దుష్టమైన వ్యవహారిక భాషనే వాడారు.

---

1. గోళ్ళమూడి వెంకటరామిరెడ్డి రుక్మిణీ పరిణయము. పే. 19

శృంగి శాపం వల్ల తనకి వారంలో మరణం సంభవిస్తుందని తెలిసి మోక్షమార్గా న్వేషణలో శుకముని వలన భాగవత శ్రవణం వలన పుణ్య లోకాలు సంభవించ గలవని, భాగవతకథశ్రావణం వింటూ ప్రహ్లాదాది భక్తవరుల కోవకు చెందిన అంబారీషుని కథ వినాలన్న తన బలమైన కోరికని వ్యక్తపరచగా అ మ్మునిని కథని వినిపిస్తాడు.

హరికి సంబంధించిన భక్తుని కథ. భక్తునికి భగవంతుడు ఎప్పుడు కట్టుబడి ఉంటాడని అంబారీషునికథ గొప్ప ఉదాహరణ. ఈ హరికథలో స్థానిక జానపద కళలైన బుర్రకథ, వీథిభాగవతం, వంటి వర్ణన చేసారు. సమకాలీన సమాజాన్ని ప్రతిబింబించారు. నారదుడ్ని 'వోరోగి రపుతిండి వోతని విశేషణం వేయటం. కథ సులభంగా వ్యవహారికశైలిలో సాగింది. (1)

శ్రీ శింగరికొండ అంజనేయ కళ్యాణము:

ఈ శింగరికొండ ఆంజనేయకళ్యాణము గూర్చి ముందు మాటలో శంకరప్రసాద్ తన అభిప్రాయాన్ని తెలిపారు. ఇందులో నడక, తళుకు బెళుకులతో, మృదుమధుర వాక్యరచన విశ్వాసంతో మనోహరంగా కావ్యాన్ని అల్లారు. దీని అంతర్లీనంగా కనిపించేది భక్తిభావం. దీని కథనం కుంటుపడక సిరాఘాటుగా సాగింది. రసభరితమైన శయ్యా సౌభాగ్యం కలిగింది.

ఉత్పల మాలాది వృత్తాలు, కందం, సీసం, రగడ, కీర్తనల వంటి దేశీఛందస్సులు చోటుచేసుకున్నాయి. వీరి పద్యాన్ని అలవోకగా నడిపిస్తారు. అందులో ఆంగ్ల నాగరికత వల్ల సమాజంలో కలసివోయిన పదాలు సందర్భాల్లో అలవోకగా అ మరి వోవటం రచయిత శక్తికి నిదర్శనం.

---

1. గో. వెం. రా. రె. భక్త ఉంబళేష పే. 1963.

ప్రధాన ఇతివృత్తంలో హనుమంతుని జన్మాదిగా గల సంఘటనలు, పెరిగిన వాతావరణం, భాస్కరునివద్ద గడిపిన విద్య, సువర్చలాదేవితో జరిగిన వివాహం, సుగ్రీవునకు మంత్రిగా నియమించ బడటం, రాముని బంటుగా లంకకు పయనం, భరతభూమికి ఆమె చేరికకుగల అంశాలు ఉన్నాయి.

ఈ శింగరికొండ అద్దంకి సమీపంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. అక్కడ వెలసిన స్వామి పై ఈ కావ్యం రాసారు.

ఇందులో 35 రగడలున్నాయి. వీరు కీర్తనలకి స్వయంగా (సంగీత) రాగాల్ని కూర్చారు. కొన్ని సినీ సంగీత బాణీల్లో రాసారు. దీని ప్రారంభంలో

సీ|| రహిపైడి పాటి ప్రసిడెంటు గానుండి / ధర్మాను వర్తియై దనరితీవు

వంతెనల్ రోడ్లను వసతిగా వేయించి / ప్రజలచే మెప్పుల బడసితీవు

నిగడు గోల్డెను కంపెనీలోన గొప్పవై / బీదల కన్నంబు బెట్టినావు

మంత్రి సామంతాది మా న్యుల మెప్పుకై / యాహ్వానముల్ చేసి యలరినావు

పంట కాల్వ కరెంటు ప్రజకు సౌఖ్యముగల్గ / జీవో నుష్యాను చేయించినావు

అర్ది జనుల నెంతో యాదరించుచునుండి / పార్టీని కడుబలపరచినావు

గీ|| భళిర! నీకీర్తి దిశలందు ప్రజ్వరిల్లె | అలసి యగునె కీర్తింపగానజునకైన

సింగరాద్రి మారుతి కడుసిరుల నొసగి | క్షితిని లక్ష్మి కోటయ్య! రక్షించునిన్ను

అని వీరు రాసిన పద్యంలో ఎన్నో ఆంగ్లపదాలు చోటు చేసుకున్నాయి. ఆధునిక కాలానికి తగినట్లు ఎంత అలవోకగా సులభశైలి, సీసాన్ని నడిపించారో ఇవి రచయితకున్న ప్రతిభకి ఉదాహరణం.(1)

బుద్ధ చరిత్ర:

యక్షగానం గేయ రూపాల్లో ఒక భాగం అయినప్పటికి ప్రక్రియ పరంగా పద్య, గేయ, వచనాల సమాహారం. హరికథ, బుర్రకథ, వీధి భాగవతం ఆదిగాగలవానికి ఒక విధంగా పూర్వ రూపమని చెప్పవచ్చు.

ప్రయోజనపరంగా చూస్తే యక్షగానం ప్రధానంగా పామరజన రంజకం. పౌరాణిక, చారిత్రక, రాజకీయ, సాంఘిక గాథల్ని, ఉద్యమాల్ని విశేషాల్ని సామా న్యజనానికి తెలియజేసి, ధర్మబోధ చేయటం ఈ దృశ్యకావ్యం బాధ్యత.

భారత స్వాతంత్ర్యోద్యమానికి ముందువెనక రెండు ప్రపంచ సంగ్రామాలు ప్రపంచాన్ని అతలాకుతలం చేసాయి. ప్రజలు భయభ్రాంతులుకాగా వారిమనస్సులో శాంతి, దాన్ని సాధించటానికి అహింసని రచయితలు బోధించాల్సివచ్చింది. ఈ ఉద్దేశానికి సరైన లక్ష్యం బుద్ధచరిత్ర. భారతీయుల్లో చాలామంది గాథోపగాథలు స్వాతంత్ర్యానికి సర్వమానవ సమతాప్రబోధానికి మార్గదర్శకమైన బుద్ధుని జీవితాన్ని గానం చేసారు. మానవత్వానికి నిలయమైన సంఘటనలు సన్నివేశాలు, కథలు బౌద్ధ సాహిత్యంలో కోకొల్లలు.

నిజ తపశ్శీ అయిన బుద్ధుని పుట్టుపూర్వోత్తరాలు, సాటి రాజులు వలె కాక దయకలిగిన వాడై జరా, మరణం,ముసలి తనం, లేమిడి వంటి

1. అడుగుల సుబ్బయ్య చూడాలి. తిరుగరకొండ పండితులను చేశాడాయన.

లక్షణాలు తొలిసారి చూసి తనలో తను కుమిలి పోయి. ఈలోకంలోని భవబంధాల నుండి రక్షించే విధంగా రూపొంది, (ధర్మచక్రపరివర్తన) నిర్మాణం చెందేవరకు గల కథ ఇందులో ఉంది.

దీని ప్రారంభంలో గణపతి, పార్వతి, ఈశ్వరి, సరస్వతి, విష్ణు, ఆశీస్సు, భరతమాతకు సంబంధించిన పద్యాలున్నాయి. "పరమభక్తి గొలుతు బ్రాచేతసుని వ్యాసుని | భాసు దండి - కాళి దాసు భోజు" అన్న ఆటవెలదిలో సంస్కృత కవుల్ని (పు:3) "నన్నయోత్పమాల చెన్నుమీరుచు నుండు | తక్కిన కందంబు తీపిమెండు..... పోతన యస్నిటితో పోత పోయు | లందఱు నొక్క వందన మాచరించు" అంటూ తెలుగులోని ప్రాచీనకవులని సీసపద్యాల్లో కీర్తించారు. ఇందులో మృదుమధురమైన, అనర్గళంగ సాగిన శైలి కనిపిస్తుంది. ఇది రచయితకు గల ప్రతిభకి ఉదాహరణ. వీరు రాసిన 'రగడ'లకు (సంగీతం) రాగాల్ని సూచించడం విశేషం.

ఈ రచయిత భారతదేశంలో సంప్రదాయంగా వస్తున్న కథని అనుసరించి "దశావతారా"ల్లో భగంగానే బుద్ధుని గ్రహించారు. కాబట్టి ప్రారంభంలో దేవతాస్తుతికి ప్రాధా న్యత నిచ్చారు. అలాగే ఆయనకు కలిగిన వైరాగ్యం ఈశ్వరాజ్ఞ వల్లనే అంటారు.

బుద్ధునికి కలలో " లేరా మానవా సంఘ సంస్కరణ కై లీలా విలాసమ్ముగా

వోరా ఘోరాగుహా విహార రతి సద్బుద్ధిన్ తపస్సిద్ధిచే

రారా బుద్ధునివై త్వదీయ మహిమన్ - రక్షింపరాలోకమున్ "

అన్న ప్రబోధ గీతం వినిపించగా జనులకి శాశ్వత సౌఖ్యం కోసం తపస్సుకు వెళ్ళాడంటారు. అలా వెళ్ళిన బుద్ధుడు మహర్షుల వల్ల బ్రహ్మోపదేశం పొందాడంటారు. ఇవన్నీ హేతు బద్ధం అనిపించవు. అయితే ఇందులో 'శాంత' రసాన్ని చక్కగా పోషించారు.

ఏ రచయిత పైన అయినా సమకాలీన సమాజ ప్రభావం ఉంటుందనడానికి వీరి కథలోని కొన్ని సంఘటనలు ఉదాహరించవచ్చు. వీరి కులవృత్తి నేత. కాకతీయుల రేవు పట్టణంగా ప్రసిద్ధి చెందిన మోటుపల్లి సమీపంలో వేటపాలెం ఉండటం ఆకాలంలో మనదేశప్రధాన ఎగుమతి వస్త్రాలు కావడం చారిత్రక సత్యం. అయితే ఈ కథలో బుద్ధుడు నగర సంచార సమయంలో చేసిన నగర వర్ణనలోఈనాటి పట్టణాలు స్ఫురిస్తాయి. అలాగే నగరానికి కొంచెం దూరంలో ఉన్న పూరిళ్ళలో నేతపని వారున్నారని కార్మికులకు సరైన ధనం లభించక కుమిలిపోతున్నట్లుగా బుద్ధునికి కనిపిస్తారు. కూలిచేసిన జాలక బ్రతుకులు - కుమిలిపోవుచుండ (పు:21) ఇంకా పేదకర్షకుల శ్రమని, దయనీయమైన వారి జీవితాలని, కొంపలని కండలుగరగగ మేడిపట్టు - కష్టించెడివారు | అన్న రగడలో వర్ణించారు.

అందులోనే 'మంచి యనెడి సింహాసన మెక్కును - మహినేలగ దాను

కొండకు వచ్చిన ఇతరుడెవ్వడును - కుడువ కుండ చోడు' (పు:20)

అంటూ వారి లోగల సహాయ ప్రవృత్తిని, మంచిని పాఠకులముందుంచారు. ఈ చిత్రణ భారతదేశంలోని ప్రతి పల్లెలో ఉన్న పేదరైతులది అయితే వీరిపై వేటపాలెం పరిసర గ్రామాలు ప్రభావం బలంగా ఉందని ఈ వర్ణన ద్వారా తెలుస్తుంది. (1)

---

1. బండ్ల, సుబ్రహ్మణ్యము. బుద్ధచరిత్రము. పే. 1972

శ్రీకృష్ణ రాయభారం:

ఇది దేశీయ ఛందస్సులైన రగడలు, కందం, కీర్తనలతో కూడిన ప్రక్రియ. ఇది హరికథ, యక్షగానం, బుర్రకథలకి దగ్గరగా ఉంది. భారతంలోని ఉద్యోగం పర్వంలోని 'కృష్ణ రాయబారం కథ దీనిలోని ప్రధాన ఇతివృత్తం. పాండవుల కోరికపై కౌరవ పాండవుల మధ్య సంధి చేయటానికి చేసిన ఉద్యోగం ఇది. కృష్ణుని యత్నం భగ్నం, అతని లీలన్ని అద్భుత వీరరసాల మేళవింపుతో రాసారు. కర్ణుని జన్మ వృత్తాంతం, కృష్ణుడు మాటల తిరస్కృతి చోటు చేసుకున్నాయి.

ఇది హరికథవలె రసభావ యుతమైన ప్రక్రియ. అవసరమైనపుడు పాడటానికి అనుగుణమైన కీర్తనలు, రగడలు కథని రక్తికట్టించాయి. వాగ్గేయకారులవలె కీర్తనలకి (సంగీత) రాగాల్ని చేకూర్చటం విశేషం. ధారాపాతంగా సాగే వచనలు ఉన్నాయి. ఉదాహరణ ప్రాయమైన రగడలు ఎన్నో ఉన్నాయి.

భండన మన పాండవులు సుయోధన భయపడియెదరే

ఉండిరె భండన మెప్పుడెప్పుడని పెండ్లికి జనువారే

గంగ సుతుండు శిఖండి పాలు రణకుశలుడే యతడు

మంగళ తరశరుడౌ ద్రోణుని బరిమార్చు ద్రుపద సుతుడు

అందఱు రాసుతులాజలోన అభిమ న్యుని పాలు

రాధేయుని సుర రాజ కుమారుడు రమ్మనెదన పాలు అంటూ వర్ణించటం భారత వీరుల మరణాన్ని తలచుకుంటున్నాడు రచయిత ఇది దేశీ ఛందస్సులో ఉండటం వల్ల పామరజన రంజికమైందని చెప్పవచ్చు. (1)

ఉషా పరిణయం:

దీని రచయిత చెంచు సుబ్బా రాము. యక్షగానాల్లో దీనికి ఎంతో ప్రసిద్ధి ఉందని దీనిలోని పదాలు ఎలాంటి వారైనా కలిసి ఆడవలసిందే నని రావి హరిచౌదరిగారు చెప్పారు. ఇందులోని కథ ప్రసిద్ధం ఉషా, అనిరుద్ధుల ప్రణయం, పరిణయం. అయితే తనదైన దృష్టిలో వీరివర్ణనలు హృద్యంగా సాగాయి. (2)

శ్రీరామలింగేశ్వర మహిమ:

ఈ శ్రీరామలింగేశ్వర హరికథని రావిహరిచౌదరి రాసారు. రావివారు బహుముఖప్రజ్ఞాశాలి. వీరు హరికథలు చెప్పటం, రాయటంతో పాటు బుర్రకథ,నాటకం, విచిత్ర వేషాలు కోలాట. , యక్షగానం వంటి పలు జానపద కళారూపాలలో అభినివేశం కలవారు. వీరు కళాకారులై ఉండి కళాసేవా దృక్పథంతో ఎందరో కళాకారులను తయారు చేసారు.(3) అది తన పేరునే స్థాపించిన హరిచౌదరి గురుకులం ద్వారా సాధించారు. నిరాడంబర జీవితం, సాటి కళాకారుల పై ప్రేమాభి మానాలతో పాటు సముచిత రీతిలో గౌరవించి కళామా తల్లి చుమ్మలూరగా సేవచేస్తునే ఉన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో కళా విన్యాసం చేసి కళాహృదయుల నెయ్యమందారు.

---

1. వానాల లక్ష్మీ నారాయణ రెడ్డి. శ్రీకృష్ణదాయుచూరమ్మ. నె.
2. తిరువీధి, చెంచు సుబ్బాదాసు. ఉషాపరిణయం. నె. 1980.
3. తెలుసా తెలుసులు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపతరగతి ద్వితీయ వార్షికోత్సవాలు 1986 నాటి. తెలుగు విశ్వవిద్యాలయం. పే. 17.

వీరు 1942 నుండే హరికథలు చెబుతున్నారు. 14 సంవత్సరాల ప్రాయంలో సంపూర్ణ రామాయణం కథ చెప్పి బాలభాగవతారీగా ప్రసిద్ధులయ్యారు. సంత మాగలూరు మండలంలోని పట్టెపాడు గ్రామంలో 42 రోజులు రామాయణం చెప్పారు. అలాగే వలపర్ల, తెనాలి తాలుకాలోని నంది వెలుగు చెరకుపల్లి గ్రామాల్లో హరికథలు చెప్పారు. 1942 ఆగష్టు 1 న బొప్పూడి లో గండపెండెరం తొడిగారు ఆసభకి మహాకవి వెంకటప్పయ్య శాస్త్రి (పల్నాటి భారత రచయిత) అధ్యక్షత వహించారు. సుమారు 200 సెవర్ల బహుమతి లభించింది. వీరు పాల్గొన్న వీధి భాగవతాల్లో 'ఉషాసుందరి'లో చిత్రాంగి పాత్ర వేసారు. ఆరోజుల్లో వీధి భాగవతానికి వీరు 140 రూపాయిలు డిమాండు చేసారట. వీరితో పాటు నాతని వెంకటప్పయ్య, బాణాసురునిగా, దేశి వెంకట సుబ్బయ్య 'శివుని' పాత్రలు ధరించిన ప్రసిద్ధులు.

రావి చౌదిరి సుమారు ముప్పైకిపైగా హరికథలు రాసారు. అవి 1.గణేశ్వర రాయభారం 2. గణపతి కళ్యాణం 3. గణపతి లీలలు 4. వికటచక్ర వినాయకుడు అనేవి గణపతికి చెందినవి.

5. శ్రీ కృష్ణాంజనేయ సంగ్రామం 6.అంజనేయుని గూర్చి గానం చేసినవి

7.అంజనేయ జననం 8.ఆంజనేయ విద్యాభ్యాసం

9.భక్త సులోచన కళ్యాణం శివుని గూర్చి, శక్తి స్వరూపిణి గూర్చి గానం చేసినవి.

11.త్రిపురాసుర సమరం . 12. మహాదేవి విశ్వరూపం

13.శ్రీశైల మాహత్యం 14.అ మర లింగ చరిత్ర

15.క న్యాకాపరమేశ్వరి	16. సంగీతాంధ్ర దిగ్గజాలు
17. శకుంతలాకళ్యాణం	18. ఆహల్యా కల్యాణం
19.వీరబ్రహ్మేంద్రపా దుకా పట్టాభిషేకం	20.వీరబ్రహ్మేంద్ర కళ్యాణం
21.షిరిడీసాయి బాబా మహిమ	22.ఏసు జీవిత చరిత్ర
(5 రోజుల కథ)	(5 రోజుల కథ)

అనేవి ఇతరములు. వీరికి గల మత సహనానికి పరమత ఆధరణకి చివరి రెండు హరికథలు తార్కాణాలు

ఈ రచయిత స్వాతంత్రోద్యమ కాలంలో 1942 నుండే కథలు చెబుతున్నారు. కేవలం పౌరాణికాలకే పరిమితం కాకుండా 23. ఝాన్సీ లక్ష్మీ భాయి 24. మహాత్మగాంధీ నిర్యాణం 26. కస్తూరిభా పెళ్ళి వంటి రాజకీయాలతో కూడిన, జాతిని వీర్యవంతం చేసే రచనలు చేసారు. అయితే వీరి రచనల్లో శకుంతల కళ్యాణం, శ్రీరామలింగేశ్వర మహిమ అనేవి మద్రణకు నోచుకున్నాయి. 'షిరిడిసాయిబాబా మహిమ' ముద్రణ ప్రయత్నంలో ఉన్నారు. మిగిలినవి అ ముద్రితాలే.

శ్రీరామ లింగేశ్వర మహిమ హరికథలో శివలింగొనికి గల మహిమని కొని యాడుతూ భక్తి పూర్వకంగా రాసారు. రాముడు శివలింగాన్ని ప్రతిష్టించాడు కాబట్టి అది రామేశ్వరమని విభీషణుడి కోరికపై వారధిని రాముడు సముద్రంలో కలిపాడు కాబట్టి ధనుష్కోటియని పేర్లు వచ్చాయని పరమేశ్వరుడు

చెప్పినట్లురాసారు. రచయిత ఇందులో దేశీ మార్గ, ఛందస్సులు, కీర్తనలు హృద్యంగా సరళంగా సంగీతసామర జనరంజకంగా ఉన్నాయి.

సీత తనగూర్చి ...

"క్షితిలో నిందను మోసితి | చ్చితి దూకియు బ్రతికి యుంటి చెరచికులంబున్

బ్రతికి యులాభంబేమిక | క్షితి భారముగా నిలచి జెడితి సుగతిగన్" అంటూ

చింతిస్తుంది

రాముడు హనుమకున్న శక్తిని గూర్చి చేప్తూ ...

'భువనత్ర యమ్ము లెల్ల యెదిర్చి నిల్చినన్ జమ్మెడి శౌర్య సంపదల

గ్రమ్ము బలాఢ్యుడవవు లెమ్ము కమ్మని జీపితంచెను (పు: II) ఇందులో హనుమంతుని తమ్ముళ్ళలో తమ్ముడుగా భావించాడు. అలాగే పుత్రప్రేమని ప్రకటించాడు. (1)

హరిచౌదరి ఈప్రాంతంలో ప్రాచీన కీర్తనలు స్వంత కీర్తనలు చాలా భాణీలు అలపిస్తారు. నేడు వీటికి అనుగుణంగా తాళం వేసేవారు అరుదంటారు. ఆ విషకాలాలు, చిటిక, ఆతాళం, వింయాసం, గతులుజతులు మార్చి కీర్తనలు పాడుతూ నృత్యంజేస్తూ పాడేవారు. ఇప్పటికి వీరిస్థాయి నందుకున్న శిష్యులు లేరు ఆంటూ హరిచౌదిరిగారు చెప్పారు.

భజనంటే జత· మూడు నాలుగు గంటలు పట్టేది. 'కులుకంటే' నృత్యం జానపద నృత్య మని చెప్పవచ్చు. నృత్యానికి ప్రాథమిక

1. రావి హరిచౌదరి. శ్రీరామవిజేశ్వర మహిమ. 1973

కళారూపం. దీనికి రంగస్థలం ఉండదు. గ్రామం మధ్యలో కాని, ఆలయాల్లో ప్రజలు, జాతర్లలో ప్రదర్శిస్తారు. ఇందులో పద్యాలు, కీర్తనలు అంటే 'దేశి' ఛందస్సులో నడిచేది. దీన్ని చూస్తారని ఆకాలంలో ప్రజలు 'చద్ది' మూటకట్టుకొని దూరప్రాంతాలనుండి కూడా వచ్చేవారట. వీటినే జంగందేవర్లు, మాల దాసర్లు వీధి భాగవతాలుగా గ్రామాల్లో ప్రదర్శిస్తూ ధా న్యం అడుక్కునేవారు. ఈ కులుకు భజనను ప్రదర్శిం చేవారిలో ఎర్రకుంట 'అక్కయ్య' అద్దంకి నివాసి ఈ ప్రాంతంలో చాలా ప్రసిద్ధుడు. ఇతని విద్య కలవలక్కునే చదువంటూ తెలిపాడు హరిచౌదరి. అయినప్పటికి అసమానమైన నైపుణ్యం గలవారంటారు.

ఇస్తాళ్ల హనుమాన్ దాస్ ' వీరిది బోలల పాలెం చిత్రనళీయములో నలుడు, హరిశ్చంద్ర లో హరిశ్చంద్రుడు, కీచకవధలో 'కీచకుడు', ఉత్తరగోగ్రహణములో అర్జునుడు వంటి పాత్రలు ధరించేవారు.

దొడ్డవరపు వెంకటస్వామి విజయనగర సమీపంలో గుడికట్టించారు. శేషయ్య అద్దంకి సమీపంలోని కొండమూరు గ్రామ వాస్తవ్యులు. కులుకు భజన, వీధినాటకం, హరికథ వాంటి ప్రక్రియల్లో ప్రతిభను కనబరచిన హరికథ కంఠీరవ నాతాని వెంకటప్పయ కోరిశపాడు మండలములో జన్మించారు. ఈ మండలానికే చెందిన ఎడవల్లి అంకయ్య వీధిభాగవతంలో, కులుకు భజన బుర్రకథలు చెప్పేవారు. చిన్న గంజం గ్రామానికి చెందిన యానాది లింగన్న / కిమిడి పాడు గ్రామానికి చెందిన రావి హరి చౌదరి ఈ యనే ఈ అంశాలని తన అనుభవాల వొరలనుండి వ్యక్తపరిచారు.

బంటు ఓబులేదాసు (అద్దంకి) లంకాదహనం యక్షగానం రాసారు. రావినూతల వరద రామదాసు, భక్త రామదాసు రాసారు.

వీరు 5 వాయిద్యాలు వాయించేవారు. వీరిది పమిడిపాడు. ఈతముక్కల గ్రామానికి చెందిన జవంగుల యల్లమందదాసు. ఈ జిల్లాకు చెందిన హరికథలు, చెప్పినవారు, రాసినవారు నాతాని వెంకటప్పయ్య; మహాకథకులు కుందుర్తి రామమూర్తి భాగవతార్. (పోతవరం), నందనయార్, కృష్ణలీలా తరహాలు వీరుచక్కగా గానం చేసేవారు.

భక్త సక్కుబాయి భక్త ప్రహ్లాద వంటి హరికథలు రాసి చదలవాడ తిరునాళ్ళలో (కృష్ణ జిల్లా), రఘునాథ స్వామి ఆలయంలో గానంచేస్తూ కృష్ణా అంటూ కృష్ణ సన్నిధి చేరారట. సంస్కృత పండితులు హరికథా కంఠీరవ మయినంపాటి నరసింగరావు టంగుటూరు నివాసం, నరహరి రామాయణం రాసి కథాగానం చేసారు. వీరినోదరులు హనుమంతరావు కథకులే. 'ఆలకూరపాటి దాదా సాహెబ్' (ఆలకూరపాడు), పి.వెంకటరత్న (ఒంగోలు నివాసం), ఈ ఓవూరు పాలెంకి చెందిన కోవూరి రామమూర్తి మంచి కీర్తికాయులు ఉమాకాన్తా భాగవతార్, సాలిశెట్టి, సాంబుని కళ్యానం. వీరి రచనలు వేట పాలెంకి చెందిన కట్టా అచ్చయ్య సంపూర్ణ భారతాన్ని యక్షగానం హరికథలుగా రాసారు.

బుర్రకథలో పందిళ్లపల్లి బాలకృష్ణదళం, రాపర్ల, మాచవరంకి చెందిన 'యల్లాజిరావుదళం, కనపర్తి శారదా బుర్రకథ దళం.

మద్దిపాటి వీర రాఘవకవి ఉపాధ్యాయులుగా పనిచేసారు. వీరు హనుమద్విజయం రాసారు. వీరిది మద్దిపాడు. కోట సచ్చిదానందశాస్త్రి, అక్కిపెద్దిశ్రీరామశర్మ అద్దంకి నివాసులు హరికథకులు.

రామలీల, హరిశ్చంద్ర, రామదాసు, కమ్మ కులభ్యుదయం రాసిన .... వేంకప్పయ్యగారు భజన యక్షగానాలు, మేజువాణి భోగం మేళంలో ప్రసిద్దులు

(అమ్మనబ్రోలు) ఆంధ్ర మృదంగ టైగర్ సింగశెట్టి చంద్రశేఖర్. దొడ్డవరం కృష్ణలీల స్తుతులు అలపించేవారు. ధేనువుకొండ చెన్నయ్య కుమారులు సుబ్బారావు 'భీష్మవిజయం' యక్షగానం రాసారు. వీరిది ధేనువు కొండ గ్రామం.

హేలార్జునీయం:

పాండవ వనవాస సమయంలో చండి ఆలయం దగ్గర అర్జునిడికి హేలావతి కంపించి ప్రేమించిన కథ "హేలార్జునీయం చిన్న కథని గ్రహించి స్వకపోల కల్పనలతో రసవంతమైన ప్రబంధస్థాయికి చేర్చారు రచయిత ఇందులోని పద్యాలు వచనాలు మంజరులు గురుగుకందార్ధాలు ఆలతి అలది పదాలతో ఒప్పు తున్నాయి.

ఇందులో హాస్యం కోసం 'లింగి లింగ' పాత్రలు చొప్పించారు.(1)

శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి పాదుక పట్టాభిషేకము:

శ్రీవిరాట వోతులూరి వీరబ్రహ్మం అహింసా ఆధ్యాత్మిక తత్వంద్వారా అస్పృశ్యతని అంతరింపచేసి సమసమాజ స్థాపనకు కృషి చేశారు. ఈయన జీవితాన్ని ప్రధానంగా 'పాదుక,' 'వోతులూరయ్య' 'శాప విముక్తి' 'ఈశ్వరీదేవి చరిత్ర' బుర్రకథలుగా రాసారు. వీటిలో 'వీరబ్రహ్మేంద్ర స్వామి' 'పాదుక పట్టాభిషేకం' ముద్రితం.

నలభై రగడలు సుమారు ఏడు కీర్తనలతో 44 పుటల కావ్యమిది. కంది మల్లయ్య పల్లిలో వీరబ్రహ్మం ఇహ లోక వాంఛలని త్యజించి సిద్ధుడై సజీవ సమాధి అనంతరం కథ ప్రారంభమవుతుంది. ఇందులోని ప్రధాన పాత్ర బ్రహ్మం గారి శిష్యులలో ప్రధానుడైన సిద్ధయ్య సజీవ సమాధి సందర్భంలో గురుని

1. ధేనుకొండ, చుంగొరు రాచు హేలార్జునెయము. ఓం.

పూజార్థం పూల కోసం వోయి వచ్చేటప్పటికి గురువు జీవ సమాధి అయివోగా ఆత్మ త్యాగానికి పూనుకుంటాడు. గోపిందమ్మ రాజ యోగం గూర్చి బోధ చేయగా జ్ఞానయై గురువు పాదుకలు గ్రహించి స్వగ్రామమైన మూడుమాల ప్రయాణమవుతాడు. మధ్యలో దొంగలు బంగారమని పాదుకలని అపహరించి సిద్ధయ్య మహిమ గ్రహించి తిరిగి ఇవ్వటం , పాదుకలని స్వగ్రామంలో పట్టాభిషేకము చేయటంతో కథ ముగుస్తుంది.

గురువాత్మ, గురు ప్రశస్థి, గురుపాదుకా పట్టాభిషేకము వంటివి గమనిస్తే అచల సిద్ధాంతాన్ని అనుసరిస్తూ రాసినట్లు గా చెప్పవచ్చు ఇది భక్తి రస ప్రధానమై ఆధ్యంతం మంచికథనశైలిలో ఉంది. (1)

<u>ప్రహ్లాద నాటకము:</u>

సకల సుజనాహ్లాదకరంబుగా రాసింది ఈ యక్షగానం. దీనిలో కంద, ద్విపదలు, సీసం, మంజరి వంటి దేశీయ ఛందస్సులు చాలా ఎక్కువ అక్కడక్కడ వృత్తాలు సంస్కృత శ్లోకాలు కూడా ఉన్నాయి. రచయిత దీనికి ప్రహ్లాద నాటకం అని పేరు పెట్టినప్పటికి నాటకానికి ప్రధానమైన అంక విభజన నాంది, సూత్రధారది నియమాలని అనుసరించలేదు. పైగా హరికథ యక్షగానం వంటి దేశీయ రూపకాల లోవలె ఇష్టదేవతారాధన, మంజురులు, ద్విపదలకు (రాగం,తాళం) సంగీతాన్ని కూర్చారు. ఇటు , సాహిత్య, సంగీతాన్ని సమ్మిశ్రం ఈ యక్షగానం.

ఇందులో హిరణ్యకశివుడు, ప్రహ్లాదుడు, సుశీల, భూదేవి, కటికవాడు, గోడివాడు వాంటి చిన్న పెద్ద పాత్రలున్నాయి. అక్కడక్కడ 'చూశిక' ప్రయోగించబడింది. <u>ప్రహ్లాదుని పుట్టుక</u> నుండి హిరణ్యకశివుని మరణంతో

1. అ,సు.చూ. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పాదుకా పట్టాభిషేకము

ముగుస్తుంది. విష్ణుమహిమ, ప్రహ్లాదుని భక్తి వర్ణించాడు రచయిత.(1)

మాయామహేశ్వరీ:

పిడిగుద్దుల వెంకటరత్నం కల్పిత గాధతో ఈ హరికథ రాసారు. రచయిత ప్రతిభకి ఇదొక్కటి చాలు. పరమ సౌశీలవతులు యిట్లాండ్ర | పైకి కాలుదువ్వ కుమా చేట గు " (పు:5) అంటూ శివుడుని హెచ్చరిస్తాడు నారదుడు. పతివ్రతా స్త్రీల ఔనత్యాన్ని శక్తిని కీర్తిస్తూ రాసాడు.

మంజురులు, ద్విపదలు, వృత్తాలు మొదలైన వానికి సంగీతాన్ని కూడా కూర్చాడు రచయిత. ఈవిధంగా వాగ్గేయకార స్థాయిని అందుకున్నారు. ఇది పూర్తిగా కల్పితగాధ ప్రతివ్రతల గొప్పదనాన్ని వ్యక్తీకరించేగాధ.(2)

శ్రీమన్నరహరి రామాయణము:

కరుణ రామాయణము హరికథగ గూర్చి

తనకు బోధింపుమని నేడు తనయగాంచి (పు:8)

రచయిత వాల్మీకి ప్రోక్తమైన రామాయణాన్ని హరికథగా రాయటానికి పూనుకొని బాల, అయోధ్య కాండలు ముగిసిన పిదప ముద్రించారు. మిగిలిన భాగాలు ఈ పరిశోధనకు లభించలేదు.

ఇందులో మంజురులు,ద్విపదలు, కందాదిగల దేశీయ ఛందస్సుతోపాటు వృత్తాలను రాసారు. గేయాలకు సంగీతం గూర్చి వాగ్గేయ కారులయ్యారు.

---

1. చాగంటి శర్మ, సుబ్బకవి. ప్రహ్లాద నాటకము. పు.
2. పిడిగుద్దుల, వేంకటరత్నం మాయామహేశ్వరి. పు. 1979
3. మైపంపాటి నరసింగరావు. శ్రీ మన్నరహరి రామాయణము. పు. 19

గయోపాఖ్యానము:

ధేనువకొండ వెంకయ్య, చిన్నయ్య అనేవారు నాటికాలంలో ప్రసిద్ధులైన హరికథలు , బుర్రకథ, కులుకు భజనాది జానపద కళల్లో ప్రసిద్ధులు వీరి ప్రదర్శనలు చూడటానికి జనం చద్దికట్టుకుని వచ్చేవారట.

వీరిది 'ధేనువుకొండ గ్రామం' భారతంతార్భాగ' పిరాటపర్వం, యక్షగానంగా వానిని ముద్రించారు. 'పాండవ వనవాసం' వీరి కులుకు భజన. 'ఉత్తర గోగ్రహణం' భజన నాటకం, అట్లే కీచక వధ కూడా. అయితే ఇవేవీ ఇపుడు లభించటం లేదు.

నాకు లభించిన 'గయోపాఖ్యానం' ప్రఖ్యాత ఇతివృత్తం కలది. భారతాంతంలోని కథ. ఇందులో రగడలు ద్విపదలు, తేటగీతి, ఆదిగాగల దేశి ఛందస్సు, లయబద్ధమైన వచనంతో కూడి ఉంది. ఉన్నా గేయాలు అన్ని దేశీయమైన ప్రక్రియ ఉన్న గేయాలకు, రగడలకు సుధీర్ఘమైనవి వానికి సంగీతాన్ని కూర్చి వాగ్గేయ స్థాయికి ఎదిగారు రచయిత.

ఇందులో శ్రీకృష్ణార్జునుల యుద్ధాన్ని వీరరస భరితంగా వర్ణించారు.

ఉదాహరణకు...

రమాష మాయ మాటలన్ని దాచి పెట్టు మచ్చుతా

ప్రమోద మంత మాను నాడు బెగ్గడిల్లు తామసం

బ మోహంబు తెమల్చుచున్న దాచనొక్క కొలచె

సమారమాంత మొత్తిసిన్ సముద్రమంచు వెచెదన్ అంటూ అర్జునుడు అన న్య సామాంయమైన విక్రమాన్ని ప్రదర్శించి విషయాన్ని చిత్రించారు. (1)

శ్రీ వరద రాజీయం:

హరికథ ముద్రితం. ఇందులోని ఇతివృత్తం స్థానికమైంది. కంబరు చెరువుకి చెందింది తీసుకోని హరికథగా రూపొందించాడు.

విద్యానగరంలోని చాతుర్వర్ణనని సీసపద్యంలో బ్రహ్మములును

వేదశాస్త్ర పురాణ విద్యా విధుల యందు | బ్రహ్మ నైనను గెల్చు బ్రహ్మణులను

ధైర్యగాంభీర్య చాతుర్య జయంబుల | సవ్యసాచిని మించు క్షత్రియులును

ధనము గడించియు ధనదుని మెచ్చక | ప్రఖ్యాతి గాంచిన వైశ్యవరులు

హలమును గైకొని హర్ష సమేతులై | హలినైన మెచ్చని హళి కులును

గీ|| దైవ ప్రభుగురు భక్తుల దప్పనట్టి |

మాతృపితల సేవలు మాననట్టి

జనులచే సిప్పి కృతయుగ మానగకెల్లె

బద్వేటి వెంకట కృష్ణయ్య గురు రుక్మహద (2)

1. ధీసువ్రకొండ, వెంకయ్య, శంకొపాఖ్యానము. ము.

2. కళింశా. క, రా.వ్ము. ప్ర.జీ. రా.కే.చ. ప్ర:39

చిత్రాంగదాపరిణయము అనే వీధి రూపకాలు, కాళీయమర్దనం, పారిజాతాపహరణం, ముద్రిత అలభ్య హరికథలు. సత్యభామపలాయనం కంయకాపురాణం, శశిరేఖా పరిణయం మొదలగు ముద్రిత హరికథలు వీరిరచనలు.①

శ్రీ దత్తమహిమ:

శ్రీదత్తమహిమ వచనంలో మిన్నికంటి గురునాథ శర్మ ద్వారా రాయించుకున్నారు. గాదిరాజు సింహాద్రి రావు కందుకూరు ప్రాంతవాసి అయిన అలంకారం కోటంరాజు ఆకావ్యాన్ని చూసి దత్త మహిమను హరికథగా రాసారు.

దీన్ని శ్రీతోప్రారంభించలేదు. వృత్తాలు,కీర్తనలు,వచనం, అక్కడక్కడ ఉపనిషత్తులు కావ్యాల్లోని శ్లోకాలతో ఈ హరికథ సాగింది. వీరిది సరళమైన శైలి అన్వయ కాఠీన్యం లేదు.

ఇతివృత్తం ప్రాఖ్యాతం పురాణ గతమైంది. పైలుని సుతుడు వేదధర్ముడనే ముని. అతని శిష్యుడు దీపకుడు. వేదధర్ముడు దత్తుని మహిమని శిష్యునికి చెప్పటం ప్రధాన కథ. అయితే దీనిలో భాగంగా పూర్వజన్మ పాపంవల్ల పోగొట్టుకోటానికి కాశిలో కుష్టిరోగిగా వేదధర్ముడు మారటం. దీపకుడు తన ఇష్టప్రకారమే శిష్యరికానికి ఒప్పుకొని గురువు పెట్టినకష్టాలు లెక్కచేయక సేవచేస్తాడు · రుద్రుడు పురుషోత్తముడు ప్రత్యక్షమైన గురువు బాగు కోరటం వేదధర్ముడు ఇరవై ఒక్క సంవత్సరాల తరువాత బాగుపడటం పూర్వకథ.

ప్రతిస్థానపురంలోని కేశికుడనే కుష్టిరోగి బ్రహ్మణుని విచిత్ర కోరిక అయిన వేశ్య సంగమాననికి సమ్మతించి అతని బార్య సుమతి వేశ్య సేవచేయటం అత్రిభార్య అనసూయ చేత అతని రోగం ఉపశమించటం. అనసూయని

① ఉదే. పు: 161.

త్రిమూర్తుల భార్యలు నారదుని చేత పరీక్షించుట అత్రి అనసూయలకు త్రిమూర్తులు సోముడు, దత్తుడు, దుర్వాసులుగా జన్మించట దత్తుని లీలావతారం 17 అవతారాలు యోగిరాజు దేవదేవుని వర్ణన తో ఈ హరికథ ముగుస్తుంది.

సుమతి వేశ్య వాటికలోని వేశ్యను కలసినపుడు ఆమె నీవేందుకమ్మ ఇక్కడికి వచ్చావు సంఘతిరస్కృతులం, బహిష్కృతులం అని అనిపించటం రచయిత్రుగల సామాజిక స్పృహ సమకాలీనతకు నిదర్శనం.(1)

మోక్షగుండ రామాయణం:

వేమూరి యజ్ఞ నారాయణ హరిదాసుగారి ప్రోత్సహంతో 'మోక్షగుండం' లోని జ్ఞానాంబ, కృష్ణయ్య పుత్రుడు తాళ్ళూరి లక్ష్మీ నారాయణయ్య మోక్షగుండ రామాయణం రాసారు. దీన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు 1976లో పునర్ముద్రించారు.

ప్రస్తుతమున నాకు వాస్తవ్యమైయొప్పు

మోక్షగుండ నామ పురమునందు

భవ్య రాఘవోత్సవమును విరంబివ

త్సరమునందు దనరు చైత్రమందు

అంటే 1898 సంవత్సరంలో ప్రారంభించి నట్లు తెలుస్తుందని కపిరాధాకృష్ణమూర్తి శంకరరావు గార్లువారి గ్రంథంలో రాసారు.

1. ఓలంకారం, కోటిరాజు. శ్రీదత్తమహిమ. సం. 1994

ఈ రామాయణం గూర్చి ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో దివాకర్ల వెంకటావధానిగారు ఉదహరించడాన్ని బట్టి దీని ప్రశస్తి తెలుస్తుంది. బంగారం ఎవరు ఎన్ని విధాలుగా నొమ్ములు చేసిన వన్నెవచ్చినట్లుగానే రాముని తను మోక్షగుండ రాముని గూర్చి రాసానన్నారు.

ఇది హరికథ లక్షణాలన్నింటి పాంటించి పండితపామర మన్ననలందింది. సంభాషణ, పాత్రపోషణ తక్కిన నాటకీయ శైలిని తలపింపజేస్తుంది. వీరి భావన పటిమకు ఆశోకవన వర్ణన గమనించండి.

నానా పక్షి మృగాకులంబు నవరత్న స్థాపిత మూల్యనో

పాన బ్రాజిత వాపి యుక్తమలా ప్రాసాద రమ్యంబు నా

నా సూనద్రుమ శోభితంబు సురదైత్య స్త్రీ సమాకీర్ణము

ద్యానంబందున వాయుజుండు వెదకెన్ హర్షంబునన్ జానకిన్

ఈ మోక్షగుండ రామాయణంతో పాటు మొత్తం పది హరికథలు తాళ్ళూరి నారాయణ గారు రాసారు. దీనిలోని తొమ్మిదింటిని సద్గురు విలాసము తప్ప మిగిలిన వానిని హరికథ సర్వస్వంలో తూమాటి దోణప్పగారు పేర్కొన్నారు.

1) కల్యాణీయం 2) బ్రహ్మోత్తరఖండము 3) వాసవీ కన్యకా పరమేశ్వరీ

4) తారా శశాంకము 5) సుభద్రా పరిణయము 6) హనుమజ్జననము

7) హనుమత్ ప్రతాపము 8) సద్గురులీవాసము 9) హనుమత్సం దేశము అనేవి ఇవన్ని ముద్రితాలే. అయితేవివరాలు నాకు లభించలేదు. ప్రకాశం జిల్లా

రాయలసీమ కవుల చరిత్రలో హరికథ సర్వసంలో నామమాత్రంగానే పేర్కొన్నారు.(1)

మేధన రాముని చరిత్రము:

దీన్ని రాముని చరిత్రమును రావుల శ్రీరాములు రాసారు. వీరి స్వగ్రామం పేరాల. లక్ష్మీదేవమ్మ, సుబ్బయ్యశాస్త్రులు తల్లిదండ్రులు. రావుల వారు పేరాల కరణీకపుమిరాశి దారులు.

శ్రీరాములు గారు పరమ శివభక్తులు. ఈ గ్రంథంలో ఎక్కడ చూసిన వీరి భక్తి పాతల వెనక ఉండి నడిపించింది. శివుని సేవ చేసిన అంగాలే సార్థకత పొందుతున్నయని నమ్మినారు. ఈ కావ్యాన్ని ప్రాచీన సంప్రదాయ పద్ధతిలో దైవ, గురు, వినాయక, సరస్వతీ ప్రార్థనలతో ప్రారంభమైంది. వీరికి సంస్కృతాంధ్రల్లో విశేషమైన ప్రవేశం కలదన దానికి ఇందులో గురుస్తవం కీర్తనలు, (15) మంగళ రస్సులందు (21) కనియెన్ మేదన రాముడు మొదలగు వారి కవిత్వ ధారకు నిదర్శనాలు.

దీనిలోని పద్యాలు ప్రబంధ శైలిని, శైలిని స్ఫురింప జేస్తున్నాయి. జాతీయ లు, సామెతలు వీరికి తెలుగు దనం పై గల పట్టుని తెలియజేస్తాయి బ్రహ్మచారికి బిడ్డలు తెలుపుమన చర్యలేదు (17).

ఇతివృత్తం ప్రఖ్యాతం పురాణాలలోని కథని గ్రహించి రాసారు. మహాభక్తుడైన మేధన రాముని సర్ది చెప్పటానికి శ్రీశైలభ్రమరాంబ అతని సోదరి యని మల్లికార్జునుడు బావ అని చెబుతుంది. బలుడైన అతడుమనస్ఫూర్తిగా నమ్మి అక్కబావలని ఇంటికి పిలవడనికి శ్రీశైలం వెళతాడు. మూఢభక్తితో అతను

1. క.శం.చా. క.రా.వ్య.మూ. ప్ర.జీ.రా.క.చ పు: 124-125

ప్రార్థి ంపగా ఆ దయాసాగరుడు, ఆ తల్లి, కుమారుల ఆతిథ్యం స్వీకరించి వారికి ఈహ పర సౌఖ్యాల్ని కలిగించుట.

32 పుటలోని సూర్యాస్తమయ వర్ణన వారి భావుకత్వానికి నిదర్శనం హరికథలు రాయటానికి కేవలం కవిత్వమే సరిపోదు. నాటక లక్షణాలు, సంగీత శాస్త్ర పరిజ్ఞానం ఎంతైన అవసరం ప్రదర్శనలకు అనుగుణంగా (ఇది సమాహార కళ) రాగతాళాన్ని తోహర, కీర్తనలకి, మంజరలకి మార్చాడు.

క : నీరాంజనమిదె సాంబా/గారమున నంబతో ..... కొనుమయ్యా

మా రాముని బ్రోవుము ఫణి/హారా! మల్లేశ యాస్థితాత్మ విహారా! (35)

కీర్తనలహరి - ఆదితాళము

పూజసేతు శివగౌరులకు సుర స్నాన పూల //పూజ//

పుజసేతు శివగౌరులకు పూజసేతు తమ్మిపిరుల

భోగీంద్ర భూషణునకు జాజి మల్లెలు త్రిలోక జనని యో పార్వతికి //పూ//

పేరాల పురాశ్వరునకు సారసాక్ష భ్రమరాంబకు

మారేడు దళంబులచే శ్రీరామశర్మ వలె //పూజ//

అక్షాబద్ధం చేసి స్థిర స్థాయిని కల్పించారు. (35)

శ్రీ రావుల వంచ వారసిధ రత్నములై వెలుగొందు నారలే
భూషయంబునన్ వివిధ భోగములన్గయి కొందు గాకిసు
శ్రీ విభవంబు సంపదలశీఘ్రముగా తగ నొందు గాకయా
దేవుడు మల్లికార్జునుడు తేకువతో దయజూచుగావుతన్ (45) ①

మిన్నికంటి గురునాధ శర్మ రుక్మిణి పెండ్లి, సత్యాగ్రహము, హరిహరనాధ కథ, సాయి బాబా హరికథ అనే నాలుగు హరికథలు రాసారు. ఇవి అముద్రితాలు అయితే వీసిగూర్చిన వివరాలు గురుబోధవాణిలో పేర్కొన్నారు.

రుక్మిణిపెండ్లి : దీన్ని వీరు 1916లో తన 18వ ఏట ఏల్చూరి సుబ్బయ్యగారి ప్రోత్సాహంతో రాసారు. మామూలు పద్యాలతో పాటు తోహరలు కీర్తనలు కూడా రాగతాళ యుక్తంగా రాసారు.

అనియించె నొక ముద్దు బిడ్డ - రేని - చానకు ముదమొరవనిడ్డ అంటు దర్బారు రాగంలో కీర్తన రాసారు. శైసవం , బాల్యం , యవ్వనం లో కృష్ణుని ప్రేమించుట. తను స్వయంగా లేఖ రాసి అగ్నిద్యోతుని విప్రుని ద్వారా పంపుట వారి వివాహం వర్ణించారు. శృంగారం అంగి వీరం , అంగ రసములు.②

సత్యాగ్రహము :

29-12-1941 నాడు గురునాధ శర్మ కూతురు సత్యవతి సంగీతం చేప్పే నర్రాజు పెద అంజనేయ శర్మ గారగా రాసారు. నాడు ప్రజల్లో గాంధి సత్యాగ్రహం వ్యాపించింది. కాని ఈ సత్యాగ్రహం జాతీయోద్యమకారు సత్య అనగా సత్యభామ అని ఆగ్రహామని మిక్కిలి పట్టుదల అని భావం . ఇది

1. రావుల, శ్రీరాములు. మేధసరాముని చరిత్రము. కా. 1967
2. మి.గు.శ. గురునాధ వాక్కు. పు: 47-50

ప్రఖ్యాత ఇతివృత్తం పారిజాతాపహరణ కథ ముక్కుతిమ్మన ప్రబంధం వలెకాక చివరిలో కృష్ణుని సోదరునిగా భావించి పారిజాత వృక్షాన్ని ఇంద్రుడు ఇచ్చి పంపుతాడు. వీరిద్దరు యుద్ధం చెయ్యరు. హరనాథ కథ నార్రాజు హరిచేష్టని రెండు చోట్ల ప్రదర్శించారు. (1)

హరనాథ కథ :

నర్రాజు వాణి కోరిక ప్రకారం 1942లో రాసిచ్చారు. హరి గూర్చిన గాథని ఎవరో వ్యక్తుల గూర్చి రాయ మనటం ఏమిటని ప్రశ్నిస్తే నేడు బాబాల పైకి ప్రజలకి గాలి మళ్లింది. ఏదో కడుపు కోసం కథలు చెప్పుకుంటాను అని అడగ్గా మిత్రుని కోరిక కాదనలేక 1865లో జన్మించిన హరనాథుని జీవితాన్ని హరికథగా రాసిచ్చారు. అలాగే సాయి బాబా కథ కూడా. దీన్ని 1943లో ఒక గంటలో రాసారట (2)

1. అదే. పు: 55 - 57

2. అదే. పు. 57-60

ఎనిమిదవ అధ్యాయం

గేయం

గేయ ప్రక్రియ :

త్యాగయ్య కృతి :

కాకర్ల త్యాగరాజు సుమారు ఇరవై నాలుగు వేలకు పైగా కృతులు రాసారు అని పరిశోధకులు అంటారు.[1] కాని వీసిలో ఏడు వందల పదకొండుకృతులు మాత్రమే దొరికాయి అని ఇలపావులూరి కామేశ్వరరావు పేర్కొన్నారు.[2]

త్యాగయ్య రామ బ్రహ్మం , సీతమ్మ దంపతులకు క్రీ.శ.1767 మే 4 న తిరువారూరులో జన్మించారు. ఈయన ఆంధ్ర వాగ్గేయ కారుల లోనే కాక కర్ణాటక సంగీత రత్న త్రయంలోనూ సుప్రసిద్ధుడు. వీరి పూర్వీకులు అయిన పంచనద బ్రహ్మము. ఈ జిల్లాలోని కంబం సమీపాన గల కాకర్ల గ్రామం నుండి క్రీ.శ.1600 తిరువారూరు కి వలస వెళ్ళి స్థిరపడ్డారు. ఈయన సంతానంలోని గిరిరాజ బ్రహమం సంగీత సాహిత్యాలలో ప్రవీణుడు. ఈ గిరిరాజ సంతానంలోని వాడే త్యాగరాజస్వామి తండ్రి రామ బ్రహ్మం.[3]

త్యాగరాజుకు తండ్రి నుండి సాహిత్యం , తల్లి నుండి సంగీత జ్ఞానం అబ్బింది. చిన్ననాడే త్యాగయ్య సంస్కృత రామాయణ శ్లోకాలను రాజ సభలో చదివే వాడు. పూజాసమయంలో వీరి తల్లి జయదేవుడు, పురం దర దాసు వంటి మహనీయుల భక్తి గీతాలను ఆలపించేది. ఈ వాతావరణమే త్యాగయ్యకు సంగీత సాహిత్య విద్య అయింది.

త్యాగయ్య శొంఠి వేంకట రమణయ్య వద్ద సంగీతాన్ని, వీణకాళహస్తయ్య వద్ద వీణ, సంగీత శాస్త్రాలని అభ్యసించారు. ఈయన గొప్ప

1. క, రా. కృ. మూ. ప్ర. జీ. ప్రా. కి. పు: 164
2. ఇ, కా. తె. వై. శ్లో. పు: 21
3. అదే. పు: 7-9.

గాయకుడు, జ్యోతిష్యం , గణితం , మంత్రాది శాస్త్రాల పరిజ్ఞానంతో పాటుగా సంస్కృత, ఆంధ్ర భాషల్లో విశేష పరిచయం ఉన్న ప్రతిభావంతుడు. కర్ణాట సంగీత రత్నత్రయంలో శివ స్థానాన్ని అధిష్టించినవాడు.(1)

విమర్శకులు, పరిశోధకులు ఈ త్యాగయ్య కృతిని ప్రత్యేక ప్రక్రియగా గుర్తించారు. ఈ కృతులు భావాంశ, సంగీత శక్తి మీద ఆధారపడి ఉన్నాయి. సంగీత పరంగానూ, సాహిత్య పరంగానూ పరిపూర్ణ రసానుభవం కలిగించే సహజ స్వభావం కలిగి ఉండటం త్యాగయ్య కృతి ప్రత్యేకత. సంగీతంలో జాలు వారే త్యాగయ్య కృతుల్లో సాహిత్యాంశ భక్తి భావ తీవ్రతకు ప్రాతినిధ్యం వహించటం చేత సాహితీ పరులు కృతులను సాహిత్య ప్రక్రియగా సన్మానించకుండ ఉండలేక పోతున్నారు, అని జి.వి.సుబ్రహ్మణ్యం(2) పదకవిత శాఖలో త్యాగయ్య కృతికి గల స్థానాన్ని, ప్రత్యేకతని వివరించారు.

ఈ కృతులకు త్యాగరాజనుత అనేది మకుటం . తంజావూరు షహాజీ ఆస్థానంలోని యక్షగాన రచయితలు అయిన గిరిరాజ కవి, అతని తమ్ముడు వేంకట గిరి త్యాగరాజు పూర్వికులు అని, కాకర్ల వాసులని కవి రాధాకృష్ణమూర్తి భావించారు.(3) కాని ఈ గిరిరాజు, త్యాగరాజు తాత గిరిరాజు భిన్నులు. వీరిద్దరు ఒకే కాలంలో తంజావూరులో ఉండాటం వలన, రాజాస్థానం లోని గిరిరాజు ప్రసిద్ధుడు కావటం వారిని త్యాగయ్య పూర్వికులుగా పరిశోధకులు పొర పడ్డారు. వారి ఇంటి పేర్లల్లో, గోత్రాలలో తేడా ఉంది అని ఆరుద్ర సప్రమాణంగా నిరూపించారు.(4) కాబట్టి షహాజీ ఆస్థాన యక్షగాన కర్తలు ఈ పరిశోధన పరిధిలోకి రారు.

త్యాగ రాజు స్వామి 'ప్రహ్లాద' భక్త విజయము', 'నౌకా చరిత్రము' అనే ప్రసిద్ధి చెందిన యక్షగానాలు రాసారు.

---

1. ఎ, హరినారాయణాచార్య, (ఎ.వా) త్యాగయ్య. N.B.T. ప్రచురణలు. న్యూఢిల్లీ. 1967. పు: 6
2. ఆ. వి. సు. సాం. చ. పు: 307, 308
3. కె, కా. కృ. మూ. ప్ర. ఆ. త్యా. క. పు: 160, 167.
4. తె. సా. సం. సా. (సం.పు): VIII) పు): 134.

శ్యామ శాస్త్రి కృతులు :

కర్ణాటక సంగీత త్రిమూర్తులలోని శ్యామ శాస్త్రి పూర్వీకులు బళ్ళారి మండలం లోని కంబం గ్రామానికి చెందిన వారు. వీరి తండ్రి విశ్వనాథ శాస్త్రి తంజావూరు రాజు తులజాజీ ఆశ్రయాన్ని పొందారు.(1)

శ్యామ శాస్త్రి సుమారు మూడు వందల కృతులు రాసారట. వీరికి శిష్యబ్బందం తక్కువ అగుటచే వీరి కృతులకు ప్రాచుర్యం లభించలేదు అని కవి రాధాకృష్ణ మూర్తి వివరించేరు. తను మరణాంతం వరకు తిరువారూరులో నివసించారు. కర్ణాటక సంగీత రత్నత్రయంలోని త్యాగరాజు, శ్యామ శాస్త్రి ఇరువురు తిరువారూరులో జన్మించి స్థిరపడినప్పటికి వారి మూల స్థానాలు మాత్రం నేటి ప్రకాశం జిల్లాలోని కాకర్ల, కంబం గ్రామాలు. వీరు తెలుగు వారని గుర్తించి వారి గౌరవార్థం 1978లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆయా గ్రామాలలో పీఠాలు స్థాపించి, ఆరాధనోత్సవాలు జరుపుతుంది.(2)

త్యాగరాజు కంటే శ్యామ శాస్త్రి వయస్సులో పెద్దవారు. శ్యామశాస్త్రి అంటే త్యాగయ్య ఆదరాభిమానాలు చూపేవాడట

శ్రీమాన్ బొమ్మ రాజు సీతారామ దాసు కృతులు:

ఈ సీతారామ దాసు కృతుల కర్త బొమ్మ రాజు సీతారామ దాసు. వీరు బ్రాహ్మణ సిడమానూరు గ్రామ వాసి. ఈ కృతులతో పాటు రుక్మిణీ పరిణయం . భక్త ప్రహ్లాద నాటకాలు, సీతారామాయణం ఆదిగాగల హరికథలు

---

1. క, రా. కృ. మూ. ప్ర. జీ. త్రి. క. పు: 387-390.
2. అజే. పు: 387.
• జీ. వి. సు. సా. చ. చ. పు: 304.

రాసారు. శ్రీ కృష్ణ లీలా తరంగ కాలక్షేపాలలో వీరు నిష్ణాతులు. వీరి గాన సంపదకి శ్రోతలు భక్తి భావ తరంగిణిలో ఓలలాడేవారు.

బొమ్మరాజు వారికి నరసింహ దాసు, వేంకట రంగయ్య, పురుషోత్తమ దాసుల సాంగత్యంలో సంగీత, సాహిత్యాల్లో పరిజ్ఞానం లభించింది. వీరి కిష్టదైవం చదలవాడలో వెలసిన రఘునాథ స్వామి. వీరు ఎక్కడ ఉన్న గ్రామోత్సవ సమయంలో చదలవాడ గ్రామానికి వచ్చి నారాయణ తీర్థ తరంగాలు, స్వకీర్తనలు ఆలపించేవారు. స్వంత బృందం తో రాస క్రీడాది దృశ్య రూపకాలు ప్రదర్శించేవారు. వీరికి బమ్మెర పోతన కవిత్వం పై ప్రేమ ఎక్కువ.

వీరు 1886 ప్రాంతంలో రాసిన 'రుక్మిణీ కళ్యాణము' నాటకాన్ని 1911లో వావిళ్ళ వారు ముద్రించారు. ఈయన 15, 16 సంవత్సరాల చిరు ప్రాయంలో మాధవానన్ద్రోవ సమయముర కీర్తనలు రాసారు. భక్తి ఆవేశంలో గద్యపద్య కీర్తన రాసారు (xviii) వీరి కుమారులైన సుబ్బరాయుడు, శేషగిరిరావు, గోపాలకృష్ణమూర్తి, శ్రీ రామచంద్ర మూర్తులు తరంగ కాలక్షేపం చేసేవారే. ఇది దాసు వారి చిత్తశుద్ధికి నిదర్శనం . తను నమ్మిన దానికి తన కొడుకుల చేత ఆచరింపచేసారు. చదలవాడ రఘునాథుని ఉత్సవాలలో 'పూరయమమకామం కీర్తనన" ఆలపిస్తూ దైవ సన్నిధి చేరారు.

శ్రీశైల యాత్ర :

శ్రీశైల యాత్ర పింజల సోమశేఖర రావు చిరుప్రాయంలో రాసిన కీర్తనల సంపుటి. తాను స్వయంగా పోయి శ్రీశైలం దర్శింపకున్న బూసం మల్లయ్య కవి వలన యాత్రలోని విశేషాలను తెలుసుకొని ఈ కీర్తనలు రాసారు. వీరు వేటపాలెం సమీపంలోని పందిళ్ళ పల్లిలో బయలుదేరి పినకొండ, త్రిపురాంతకం

---

1. బొమ్మరాజు, సీతారామదాసు. (ప్రచురణ) బొమ్మరాజు సీతారామదాసుకృతులు. ఒంగోలు. 1983.

మొదలైన ప్రాంతాలని చూస్తూ, అడవి, పర్వతారోహణంలో మల్లి కొర్రుసని పూజిస్తూ. మార్గ మధ్యంలో కలిగిన ఆయాసాన్ని మరచి పోవటనికి ఈ కీర్తనలు రాసారు.(1)

చిరంజీవి పాటలు :

ఈ 'చిరంజీవి' పాటలని ఊట్ల కొండయ్య రాసారు. దీనిలో 22 పాటలున్నాయి. ఈ పాటలని ప్రణయ, పిల్లల గీతాలుగా విభజించవచ్చు.

నిస్పృహ, ఆహ్వానం , ఇంతేనా?, ఆ నీవె; రాగ కలసి ఎన్నాళ్లు? తుది యూర్పు ఎవరవో; ఎనాడో?; అతడు - ఆమె మొదలైనవి ప్రణయ గీతాలు, తొలిపాట ఆత్మానందం మొదలైన పిల్లల పాటలు.

ఐనవారు, కానివారూ! అడచి నారా! వొడిచినారా అంటూ సమాజంలోని వాస్తవాన్ని సాక్ష్యనం లో (9) చిత్రించారు.

ఏ నొకడ నీ మహా విశ్వమెల్ల గడచి/కడచి, కనరాని యొక కల్పనకమ్మునీడ

దీవనై, పూవునై వితతావియునయి/కాని కాలేని ఎన్నెన్నో కలలు గంటి (6)

'నేను ఒక్కడే' అనే ఖండికను మాత్రం తేటగీతుల్లో రాసారు.(2)

జాతీయ చేనేత గీతావళి :

ఈ జాతీయ చేనేత గీతావళిని పేరాల గ్రామ వాసి అయిన దామర్ల నాగేంద్ర కవి రాసారు. దీనిని ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రేస్ వైజ్ఞానిక శాఖా వారు ప్రథమ కుసుమం గా ప్రచురించారు.

---

1. పీం. సా. శే. కా. శైశైల యాత్ర. చీ. 1936.
2. ఊట్ల, కొండయ్య. చిరంజీవి పాటలు. ఏ. 1945.

ఇందులో ప్రార్థన, జాతీయ స్వరాజ్యపు జెండా, గాంధీజీ జోహార్లు, చేనేత ప్రజా జీవనం ప్రదాతా! జోహార్లు, ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రేస్, పస్తులా, మేలుదాసి అవస్థ, పూర్వ వైభవము, అడ్డుకొంటారా, పిలుపు, చేనేత యువకుడా, మార్చింగు సాంగు, ముద్రణ, చేనేత సమరము, 'నిద్ర లేవోయ్' వంటి గీతాలు ఉన్నాయి.

స్వాతంత్ర్యం వచ్చిన నెల ఒక రోజుకి దీన్ని ప్రచురించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన ఆనందం ఒక వైపు, తద్వారా నేత కార్మికుల కష్టాలు చెల్లి పోతాయని భావించి దీన్ని ముద్రించారు. పందిళ్ల పల్లి నుండి ఈ పురుపాలెం వరకు గల గ్రామాలలో కొన్ని వేల నేత కార్మికులు జీవిస్తున్నారు. పద్మ శాలీలు, దేవాంగులు, మాల, మాదిగలు, దూదేకులు మొదలైన కులాల వారు ఈ వృత్తిని నమ్ముకొని బ్రతుకుతున్నారు. 1980 దశకంలో ప్రకాశం జిల్లాలోని పలుచోట్ల ఆకలి బాధలకు తట్టుకోలేక నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. జాతీయోద్యమ లక్ష్యం , జాతీయ నాయకుల ఆశయాలు ఎప్పుడో పిఫలమైనాయనటానికి ఈ నేత కార్మికుల దయనీయ జీవనం కనిపిస్తుంది.

ఈ జాతీయ చేనేత గీతావళిలోని ప్రతి గీతం చేనేత కార్మికుల దారుణ బాధలు దారిద్ర్యాన్ని చిత్రించింది. ఇంటిల్లిపాది ఆరుగాలలు కష్టపడి పనిచేసినా డొక్కలు నిండవు, ఒక్కో సమయంలో పనే దొరకదు. పనే లేక ఆకలి బాధ తీరక అష్ట కష్టాలు పడే జనం జీవణ చిత్రం ఈ గీతావళి.

ఇందులో దేశభక్తిని మరవక జాతి సంకెళ్ళు తెగిపోవాలని ఆశించారు. గాంధీ మార్గాన్ని అవలంభించి నేత కార్మికులందరు జాతీయోద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రేస్ ను ఏర్పాటు చేసి నేత కార్మికుల కోసం పోరాడిన పెండెము వేంకట్రామం నాయకత్వాన్ని దామర్ల వారు

కొనియాడారు. గాంధీ చేతి వృత్తులను గుర్తించి గ్రామీణ ప్రజల ఔన్నత్యానికి పాటు పడ్డారని కీర్తించారు.

వీరి శైలికి ఉదాహరణం :

'కల్ల పాలన ద్రోలి

ఢిల్లీ కోట పైకెరిగి' అని మూడువన్నెల జెండానె కీర్తించారు. (2) ఈ గీతాలకి వీరే సంగీతం కూర్చారు. ①

గీతావళి :

ఈ గీతావళీ కథా గేయాలని తల్లా వజ్జల కృత్తివాస తీర్థులు రాసారు. దీనిని గంజాం రాఘవాచార్యుల షష్టి పూర్తి సందర్భంలో వారికి అంకితం చేసారు.

ఇందులో చండీదాసు, చీకటింట్లో నల్ల పిల్లి, జేబున్నీసా కన్నీరు, హేమంత రథము, ఖండిత రాధిక , మీరాబాయి అనే గేయాత్మకం అయిన గాథలు ఉన్నాయి. ఇవన్ని 'చీకటింట్లో నల్ల పిల్లి' అన్న వీరి నాటికల సంపుటిలోని వానికే, గేయ రూపం కల్పించారు.

చీకటింట్లో నల్ల పిల్లిలో ఛాయాదేవి, కన్యత్రయం , వాచస్పతి ప్రధాన వ్యక్తులు. వారి హృదయాల్ని గేయ రూపంలో ఆవిష్కరించారు. ఛాయాదేవి ఆగుమోయి తెరువరీ

---

1. దామర్ల, నాగేంద్రకవి. భారతీయ చారిత్రక గీతావళి. చి. 1947.

ఆగుమోయి తెరువరీ

కరకురాలు, కంటకాలు

కత్తిమీద సామదేల?
కలల ప్రతుకు నిష్పల చ్చు.
కాంచెదేలశ్యూన్యమ్మును //ఆగు//

జేబున్నీసా కన్నీరులో విషాద జేబున్నీసాను చిత్రించారు (13).

అంతట నీరూపమేరా/సిండె నాయెడదలోన!

నీరూపు కాంతి పుంజములె/సిండెనాగుండెలోన

నెలవంక చిరు నోనలై/అవధులేలేని వాడా/అంతటా నీ రూపమేరా? (16)

మృత్యుదేవ భయంకర రూపాన్ని హేమంత రథంలో ఎద పాషాణమె/

ఓ రథ చారిణి/మాగుండెలు నీ/మార్గములటే (10) అని వర్ణించారు.

మోసగింపబడిన ఖండిత నాయికని ఖండిత రాధికలో చిత్రించారు. రాధిక హృదయ విరహాన్ని ఆవిష్కరించారు. ①

<u>శ్రీ వేంకటేశ్వర ఆహ్వాన కీర్తనలు:</u>

ఈ శ్రీ వేంకటేశ్వర ఆహ్వాన కీర్తనలు రాసిన టంగుటూరి గంగా భవానీ దేవి వారిది కనిగిరి సమీపంలోని పెదారికట్ల గ్రామం . ఈ కీర్తనలని రెండు భాగాలుగా ముద్రించారు. మొదటి భాగం 1965లో ముద్రించారు. ఇది ఈ పరిశోధకునికి లభించలేదు.

---

1. ల, కృ. తో. గీతావళి. పే. 1970.

రెండవ భాగంలో శ్రీ వేంకటేశ్వరుని శ్రీరామ, శ్రీకృష్ణాది దేవతలగానే గాక నూట ఎనిమిది దివ్య దేహాలతో ఉండే శ్రీమూర్తులుగా భావించి అష్టోత్తరాలతో, సహస్ర నామాలతో పూజించారు.(1)

అ మృత వర్షిణి :

చీరాలలోని వి.ఆర్.యస్.వై.ఆర్.ఎన్. కళాశాలలో ఆంగ్ల శాఖ అధ్యక్షులుగా పని చేసిన చింతగుంట సుబ్బారావు రాసిన లలిత గీతాల సంకలనం ఈ 'అ్రమృత్రవర్షిణి 'ఇందులో భావగీతాలు రాగవిరాగ సమ్మేళనంతో గూడి ఆనందంతో బాటు ఆధ్యాత్మిక ధోరణిలో, ఆత్మావలోకనకు ఆదర్శప్రాయంగా ఉన్నాయని భానుమతీ రామకృష్ణ, కల్మషం లేని సాహిత్యం , సుస్వర ప్రధానమైన సంగీతం కలదని బాలసుబ్రహ్మణ్యం (8) ఆచార్య తిరుమల చింతగుంట వారిని వాగ్గేయ కారులుగా గుర్తించటం (10) వీరి ప్రతిభకు నిదర్శనం .

ఈ సంకలనంలో నూట ఆరు గేయాలున్నాయి. వీటిని భక్తి గీతాలు, భావ గీతాలుగా విభజించారు. వీటిలో నలభై రెండు భక్తి గీతాలు, అరవై నాలుగు భావ గీతాలున్నాయి. వీటిని ఆకారాది క్రమంలో కూర్చారు. దీనిలోని ధ్యానమెవ్వరికొరకు అన్న గేయం వీరి తొలి రచన. దీనిని వీరు 1954లో రాసారు (62) వోరా వోరా సూరీడా గేయాన్ని 1985లో రాసారు (122). ఇది ఇందులోని వీరి చివరి గేయంగా చెప్పవచ్చు. వీటన్నిటికి రాగ, తాళాలని సూచించారు.

వీరు 1963లో రాసిన నీ కొండకు నీవే రప్పించుకో, ఆపదమొక్కులు మాచే యిప్పించుకో (75) అన్న గేయాన్ని ఘంటసాల వేంకటేశ్వర రావు 1969లో హిట్ మాస్టర్స్ వాయిస్ పేరు తో తీసిన గ్రామ్ ఫోన్ రికార్డులో గానం చేసారు.

---

1. గొ, ప్ర.కా. (ప్రజాసా.ప్ర.(సంపు:2) పు: 32-33.
2. టంపు టూరి, గంగాభవానీ. శ్రీవెంకటేశ్వర ఆధ్యాత్మిక కీర్తనలు. కే.ం. 1978.

ఎవరికి తెలుసును దేవరహస్యం

దేవుడే యెరుగు దేవ రహస్యం "(36) అంటూ తత్వాలు ఆలపించారు. మనవి చేసుకొందునా (94), మహాత్ములన్న మాటలో (96) మళ్ళీరాబాపూ!(98) మొదలైన గేయాలలో మానవతా వాదాన్ని గానం చేసారు.

"ఒకేకులం మనది

ఒకే జాతి మనది

మాటొక్కటే

మననొక్కటే

మానవత్వమూ ఒకటే"(96) అంటూ లౌకిక తత్వాన్ని, మానవుని బధ్యతలతో మసలుకొమ్మని ప్రబోధించారు.

ఇందులో వీరు రాసిన మేలుకొనండి గేయం సంస్కృత శ్లోకానికి అనువాదం . దీనిలో అరిషడ్వర్గాల్ని వోగొట్టుకోవాలని చెప్పారు. (99)

"మోము జూచు నంత లోన

మోదాశ్రులు చిందునేమొ

నిండు గర్వ భారమ్మున

గుండె వ్యయ్యలగునేమో"(101) అన్న గేయం రవీంద్రుని గీతానికి అనువాదం అని రచయిత ఆగీతం క్రింద పేర్కొన్నారు. భక్తి, భావగీతాల చక్కని సమ్మేళనం ఈ అ మృతవర్షిణి సంకలనం [1]

1. చింత సుంచు, సుభాకాచు. అమృత వర్షిణి. పే. 1985.

కవితా కల్పలత :

అర్వై ఆరు గేయాలు గల కవితా కల్పలతని కొల్లిపర పాండురంగా రావు రాసారు. వినాయక స్తుతి నుండి శివతాండవ లీల సాగె వరకున్నాయి. దీనిని శ్రీ తో ప్రారంభిచారు.

పాండురంగా రావుకి విద్యావాచస్పతి, లలిత కళానిధి బిరుదులున్నాయి. ఈయన బహుముఖ ప్రజ్ఞాశాలి. వీరి రచనల్లో భావుకత్వం , భాష, దేశభక్తి వీరి చేత సామాన్యుల పై కవితలల్లించింది.①

దివ్య దేశ సంకీర్తనలు :

నీలమ రాజు ఆదినారాయణ దాసు ఈ దివ్య దేశ సంకీర్తనలు రాసారు. వీరి స్వగ్రామం కోరిసిపాడు, వీరు జన్మించింది మేనమామ (19-11-1898)న (19-11-1898) గర్నెపూడి వేంకటప్పయ్య పంతులు గారి ఇంట్లో.

వీరి తల్లి దండ్రి రాఘవాంబ, వేంకట నృసింహార్యులు. వీరి విద్యాభ్యాసం ఒంగోలులో, అనంతరం త్రోవగుంట గోపాల కృష్ణయ్య గారి వల్ల ప్లీడరు గుమాస్తా శిక్షణ పొందారు.

తిరుమల తాతా చార్యుల అయ్యవార్ల ప్రశిష్యులు దామోదర రాధా గోపాల కృష్ణమాచార్య స్వామి వద్ద శిష్యరికం చేసి, శ్రుత పాండిత్యం సంపాదించారు. వీరు పరమ భక్తులు మానవ సేవయే మాధవ సేవయని నమ్మే విశాల హృదయం , దూరదృష్టి కలవారు. వీరు దేశంలోని ముఖ్యమైన క్షేత్రాలు (1957-1959 వరకు) దర్శించి ఎంతో లోకానుభవం , తమ భక్తికి ఆదిక్యతను జోడించి అప్పటికప్పుడు

1. కొల్లిపర, పాండురంగారావు. కవితా కల్పలత. చి. 1990

తనకు కలిగిన భావాల్ని చక్కని కీర్తనలుగా రాసారు. వీరికి మొదట్లో వీటిని ముద్రించాలని లేకున్నా భారతుల మార్కండేయ శర్మ గారి వంటి మిత్రుల ప్రోత్సాహం చేత ఈ గేయ సంపుటిని ముద్రించారు. జగమును రంగ స్థలమనుట ఈ కృతాలు పెక్కు చోట్ల కలదు అన్న శర్మ గారి మాటలు.

సంగీతం మన హృదయంలోని విరహ వేదనని మేల్కొలుపు చుండును భగవంతుడు ప్రియుడై, ప్రేయసినైనను నన్నింతకాల మెందులకు విడచి ఉన్నాడు అన్నది ఉదార భక్తి వీరి కీర్తనల్లో కనిపిస్తుంది.

ఈ గ్రంథంలో ఐదు ప్రకరణాలున్నాయి. దివ్యదేశ యాత్రాకాలం లో రాసినవి. కోవెలకు సబంధించినవి ముప్పై కీర్తనలు దీనిలో ఉన్నాయి. జయలక్ష్మీనాథ - (శ్రీ పాండురంగా రావు) (52) వరకు. రెండవ ప్రకరణంలో కళ్యాణోత్సవము మొదలు ఉపచారముల [illegible] వరకు పండ్రెండు కీర్తనలు. వీటిని తిరువారాధన మూర్తుల యుత్సవాది కైంకర్యోపయోగార్థం రాసినవి.(1)

దళిత చైతన్య గీతాలు :

భూపతి రాజా రావు రాసిన దళిత చైతన్య గీతాలు పూర్తిగా దళిత తత్వంతో, దళితుల్ని చైతన్యవంతం చేసేవి. దోపిడికి వారు గురవ్వటన్ని, అంబేద్కరిజంతో దాని ఎదుర్కోవాలని వారు సమస్యని, పరిష్కారాన్ని సమగ్రంగా ఈ గీతాల్లో చిత్రించారు.

ఓ రన్న వీరదళితన్న అన్న కోరస్ తో జాగృతి గేయం సుమారు 27 పేజీల దీర్ఘ గేయం రాసారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆలోచించక దరిద్రం, సాంఘిక బాధలు పోవటానికి సమైక్యతతో పోరాడమని చైతన్య పరిచారు (1). నీ జాతి దొడ్డది, దేశ భక్తులెందరో పుట్టారు. కాని జాతికి కుల జాడ్యం పట్టిందిరా (5),

1. నీలంరాజు, ఆదినారాయణదాసుడు. ద్వాక్షాదేశ సంకీర్తనలు. 1967.

అరుంధతీయులు, ఆది ఆంధ్రులు ఒకటిరా. ఆస్తులు లేవు విద్యా త్రినేత్రంతో దారిద్ర్యరేఖను దాటరా (5) విగ్రహాలు నిలపటం కంటే అంబేద్కర్ ఆశయాలకు కట్టు బడరా! అంటూ బోధించారు. ఇంత పెద్ద గేయం రాయటం వీరిలోగల సుదీర్ఘ భావుకత్వానికి ఉదాహరణ.

శ్రద్ధాంజలి గేయాలు దళిత ఆదర్శమూర్తి (27), కారణ జన్ముడు (47), దళిత రాజ జయము, కృతజ్ఞత దర్పణం (63), మీరులేని కారణాన్ని దళితులు దిక్కులేని పక్షులయ్యారు అంటూ అంబేద్కర్ కి నివాళులు అర్పించారు.

రాతి యుగం నుండి రాకెట్ యుగం వచ్చిన కులతత్వం మతతత్వం పోలేదులే అని సాంఘిక వ్యవస్థ వాస్తవ చిత్రణ చేసారు (31). ఆదిమ జాతులదీ దేశం అంటూ ఇదా రాజయం గేయంలో (34) ప్రకటించారు. పది మంది పాలకుల కోసం ఉన్నపుడు రాజ్యం ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది. ఎనభై శాతం పై బడ్డ ప్రజలు అధికారం లోకి వస్తేనే అది ప్రజా రాజ్యం అవుతుందంటారు (37)

కంచికచర్ల, కారంచేడు వంటి చోట్లా దళితులపై జరిగిన దాడుల్ని దలుతులపై హత్యలెందుకు?(39) లో ప్రశ్నించారు. దళితులు అభివృద్ధి కాలేదు అధికారం హస్తగతమే అని ప్రకటించారు (46), నేటి రాజకీయ నాయకుల్ని కుల రాజకీయ దగా కోరులంటారు (47). దీన్ని ఎదుర్కోవాలంటే అంబేద్కర్ చైతన్య రథంలో పయనిచాలంటారు (59).

కట్టుకొను గుడ్డలేని జనం అంబేద్కర్ పుణ్యాన గుడ్డ కడుతున్నారు. ఒంగోలులో అంబేద్కర్ పేరున గ్రంథాలయం స్థాపించాలంటున్నారు. కులం పేరుతో అభివృద్ధి అయిన దళితుల్లారా సహకరించండి (72,73) అని పిలుపునిచ్చారు. ఇందులో యువత చెడు మార్గం పట్టింది అంటారు. చదివిన దళిత

స్త్రీలు సినిమా మోజు వీడి సాంఘిక సమరం చేయ మంటారు (33) పూలే భార్య సావిత్రిభాయి ని తొలి ఉపాధ్యాయినిగా పరిచయం చేసారు (91). జాషువా తనకు నచ్చిన కవి (54,55) చివరిలో దళిత సమస్యల్ని చిత్రించారు. జాగృతి నుండి కులతత్వ ప్రాధాన్యత సాహిత్యానికి సంగీతానికి ఇవ్వలేదు. వీరి ఉద్దేశ్యంలో సమస్యని ఆవ గాహన అవటమే ప్రధానంగా భావించారు. గాన యోగ్యత తక్కువే అని చెప్పవచ్చు.①

---

1. భూపతి, రాజారావు. దళిత చైతన్యగీతాలు. పు.1996.

తొమ్మిదవ అధ్యాయం

నవల-కథ

నవల-కథ

అళియ రామరాయలు:

తెలుగు నవల ఆంగ్ల ప్రభావంతో వచ్చిన ప్రక్రియ . ఈ ప్రక్రియలో కృషి చేసిన రచనలను స్పృశించడం జరుగుతుంది. ప్రసిద్ధమయిన చారిత్రక సత్యాలు, చారిత్రక పురుషుల హుణశీలాలు, శౌర్యాలు సహృదయ రంజకంగా రాయటం కత్తిమీద సాములాంటిది. అభూత కల్పనలకి అవకాశం తక్కువ. వడ్డెంగుంట అంకయ్య గారు గ్రహించిన ఇతివృత్తం 15-16 శతాబ్దాల నడిమికాలంది. దీనిపై అప్పటికే చిలుకూరు వీరభద్రరావుగారు నవల రాసారు. అయిన స్వంత భావనా బలంతో నూతనంగా ఈ నవలరాసారు రచయిత ఇందులో 19 భాగాలు ఉన్నాయి.

ఇందులో ఇతివృత్తం మూడు పాయలుగా పారింది. రామరాయల రాజ్యపాలనా ముస్లిం ప్రభువులైన కుతు బ్ షాహి, ఆదిల్షాహి , నిజాం షాహి ఆల్ బెరీద్ తాయలు కువ్యతిరేకంగా కూటమిగా ఏర్పడుట ఇది రాజకీయాలకు చెందింది.

రామరాజీవం రాసి రామరాయలకే అంకిత మిచ్చిన అందుగుల వెంకయ్య జీవితం అభ్యున్నతి. సాహిత్య శూరసింహ గుల్జార్ బేగంల ప్రణాయం ప్రేమకాసారం వీటిమేలి కలయిక ఈ చారిత్రక నవల.

రామ రాజీవం రాసిన అందుగుల వెంకయ్యాది రాయల సీమలోని అందుగుల గ్రామం అదినేడు గిద్దలూరు సమీపంలోఉంది. ఆ ప్రాంతవాసి అయిన అతను కరువువల్ల సరస్వతి కలలో ప్రోత్సహించగా రాయల ఆస్థానంలో చేరి రాయల మనస్సు చూరగొంటారు. భట్టుమూర్తి ఇతడిని సోదరునిగా భావించారు. 3,4,8 భాగాలు వీరి గూర్చి వర్ణించారు. 8 వభాగం రామరాయలు అదిల్ షాహి, విజయ నగరం వారి వారి ప్రాచీన చరిత్ర. భట్టుమూర్తి వెంకయ్యల సంభాషణల్లో తెలుస్తుంది.

ఈ నవల చదివితే ప్రపంచ ప్రఖ్యాత విజయనగర సామ్రాజ్య వైభవం రామరాయలు చేసిన ఒకటి రెండు స్వయంకృతాపరాధాల వల్ల పతనం అవటం. విచారాన్ని కలుగజేస్తుంది. విధివశాన నాయకుని పతనం ట్రాజెడిల్లో కనిపిస్తుంది. ఆటువంటి కథే ఈ నవల రచయిత సులభశైలిలో దీన్ని రాసారు.

కొన్ని ప్రాచీన శ్లోకాలు అంకయ్య పేరున ఇందులో నాలుగు పద్యాలు ఇందులో చేర్చారు. (1)

కవితాకల్లోలిని

మర్కాపురంలో నివసిస్తున్న కన్నెంగంటి రాజమల్లాచారి ఈ కవితా కల్లోలిని అన్న చారిత్రక నవలని రాసారు. దీన్ని వీరి సాహితీ గురువు పి.వి.రమణారెడ్డికి అంకితమిచారు.

ఈ కవితా కల్లోలినిలో ప్రముఖ చారిత్రక పురుషుడు, సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవ రాయల సాహనోపేతమైన జీవితాన్ని ఇతివృత్తంగా గ్రహించారు. విజయనగర సామ్రాజ్యచరిత్ర మీద ఎందరో రచయితలు వీరికి పూర్వం ఆయా ప్రక్రియలలో రచనలు చేసారు. ఈ కవితా కల్లోలినిలో రాయల చరిత్ర సరసమైన సాహిత్యముతో అత్యంత రమణీయంగా న న్వయ సిద్ధా బడసింది. ఇది విజయనగర నవలా చరిత్రలో ఒక నూతన ఘట్టము అని ప్రముఖ చారిత్రక పరిశోధకులు సిడదవోలు వేంకటరావుగారు ప్రశంసించారు.

ఇది నామమున నవలయయ్యు స్వభావముచే ప్రౌఢమైన గద్యకావ్యము వలె విరాజిల్లుచున్నది. కళాశాలలో పాఠ్యగ్రంధంగా ఉండుటకు సర్వ విధాల తగింది. అని విమర్శగ్రేశ్వరులు అయిన దినాకర్ల వెంకటావధానిగారు దీని ప్రాముఖ్యతని వివరించారు. (2)

1. వడ్డెం గుంట, అంకయ్య. అళియ రామరాయలు. సుం. 1967.
2. కె. రా. ము. కవితాకల్లోలిని. మా 1978.

రుచీదేవి

ఈ నవలని పరమస్తు వెంకయ్యసూరి రాసారు. ఈయన కంభం గ్రామానికి చెందిన వారు. వీరు చిన్నయ సూరి వంశీకుడు.

ఇందులోని ఇతి వృత్తం 15వ శతాబ్దానికి చెందింది. అవి శ్రీకృష్ణదేవరాయలు ఆంధ్ర కర్ణాటక ప్రాంతంలో సిలద్రొక్కుకుంటున్న రోజులు. అప్పటికే ఆంధ్రదేశంలోని ఉదయగిరి, కొండవీడు, కొండపల్లి, రాజమహేంద్రవారం వంటి ప్రసిద్ధి చెందిన కోటలు కళింగ దేశంలోని కటకం రాజధానిగా పాలిస్తున్న ప్రతాపరుద్రగజపతి పరిపాలనలో ఉండేది.

ఈయన కుతూరే రుచీదేవి రామచంద్రదేవుడు, వీరభద్ర గజపతి ఈమె సోదరులు. ఈమెకు అన్నపూర్ణ, తుక్కా, రుచీదేవి అనే పేర్లున్నాయి. ఈమె ఈ నవల ప్రధాన నాయిక.

ఇందులో రాయల విజయం వివాహం తుక్క, బహిష్కరణ ఒక ఎత్తు అయితే కంభం చెరువు నిర్మాణం కంబం సోదరుల ఆత్మార్పణ ఆమె వియోగం ఇంకొక ఎత్తు. రచయిత తను పుట్టిన ప్రాంతాన్నిరచనచుట్టు ఉన్న చారిత్రక అవశేషాలను నవలా రూపమిచ్చి శాశ్వతీకరించారు. ఇందులో సన్నివేశాలు, పాత్రలు, గ్రామాలు అన్ని చారిత్రక సత్యాలే . ఆనాటి సామాజిక సేవ, వారి ఔదార్యం ఆదర్శవంతంగా చిత్రించి చారిత్రక నవలా గౌరవాన్ని ఆప్రక్రియ విస్తృతికి వెంకయ్య సూరి తోడ్పడ్డారు. అని చెప్పవచ్చు వీర కరుణ శృంగార రసాలను పోషించారు. కంబంసోదరుల మరణం దేశభక్తి పూరితం.[1]

1 పరమస్తు, వెంకయ్య సూరి. రుచీదేవి. కంభం. 1956

జీ.వి.యస్. నవలలు కథలు:

రాగమంజరి:

రాగమంజరి చారిత్రక నవలని జి.వి. సుబ్రహ్మణ్యం రాసారు. దీని కథాకాలం విజయనగర సామ్రాజ్య పతన దశ. రఘునాధుడు, యాచమ నాయకుడు రాగమంజరి, రాయదేవరాయలు ప్రధాన పాత్రలు. ఈనవలకి కీలక మలుపు రాగమంజరి అనే వేశ్య ద్వార కలుగుతుంది కాబట్టే ఆపేరు పెట్టారు.

దీన్ని 1958 లో దివాకర్ల వెంకటావధాని ప్రోత్సాహంతో రాసారు. ఆ సంవత్సరం దీన్ని ఇంటర్మీడియట్ విద్యార్థులకి ఉపవాచకంగా పెట్టారు. ఈ నవల ఆసాంతం చదివించేది. దేశకాల పరిస్థితుల చారిత్రకత. గతచరిత్ర ఫలితంగా ఆనాటి సమాజం, అలా ఉందని, ఆదేశపు చారిత్రక పరిణామ క్రమంలో అది ఒకదాసని, పాఠకుడికి అనుభూతిని కలిగిస్తుంది. చరిత్రలోని కాలక్రమ మార్పు స్పృహలోకి వస్తుంది. ఈ నవల భూత వర్తమాన శక్తులకు జరిగే సంఘర్షణని చిత్రించింది. ఇందుకు నిదర్శనం దీనిలోని దేశభక్తకూటమి స్వాతంధ్రోద్యమానికి ప్రతిబింబం వంటిది. అని జి.వి.యస్ అభిప్రాయం.(1)

నవమల్లిక: హరి, మధు,హేమ, మల్లిక అనేవి ఇందులోని ప్రధాన పాత్రలు మూడు రకాల మనస్తత్వాలకి ప్రతీకలు. వీరు కాలప్రవాహానికి ఎదురీదుతారూ సంస్కృతిని సాంప్రదాయాన్ని వీడకుండా పిలువల్ని కాపాడటం ఇతివృత్తం.(2)

కథలు: ఈ గ్రంధంలో 1. అంతలోనే మార్పు 2.ఏది ప్రజాసేవ 3. వ్రతశీల 4. రెండు మూళ్ళు 5. పుట్టిన రోజు 6. నామకరణం మొదలైన కథలు చేర్చారు.

1. జి.వి. కథా నవలలు, కథలు పై 1976 పు. LXII

2. అదే. పు. 293 - 335.

జీవితరేఖపై టార్చిలైటు వేసి చూసినకథ. భార్యని అనుమానించి, తను అనుమానించిన వ్యక్తుల ఎలాంటి వారో తెలిసికొని తను చేసిన తప్పుదిద్దుకున్న సత్యనారాయణకథ అంతలోనే మార్పు ఇది ఆగష్టు 15,1951 మేధావి పత్రికలో ముద్రితం.

నిరామయ జీవితం గడుపుతూ, ఉచిత ప్రజాసేవ చేస్తూ ఆదర్శజీవితం గడిపే డాక్టర్లు మదన్ మోహన్, సరళ జంట. వీరిని స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం ప్రోత్సహించే ఇతివృత్తంతో 1951లోనే 'ఏది ప్రజాసేవ' కథ రాసారు.

గృహిణిగా విధి నిర్వహణలో కార్యేషుదాసీ, కరణేషు మంత్రీ అన్న ఆర్య సూత్రాన్ని అక్షరాల ఆచరించే ఆధునిక స్త్రీని వ్రతశీల కథలో (1957) చిత్రించారు. అలాగే భార్యాభర్తల మానసిక ఐక్యతకు అద్దం పట్టిన రెండు మూళ్ళు (1976), పుట్టినరోజు (1966), నామకరణం (1976) సమకాలీన జీవితాన్ని చిత్రించిన కథలుగా వారిశైలికి అద్దం పట్టేవిగా నిలుస్తాయి. ఇంకా 'సుశీల' కథలు కథాప్రక్రియలో వీరికున్న నేర్పుకి నిదర్శనాలు.(1)

పంజరకీరాలు:

ఈ పంజరకీరాలు నవలని పవని నిర్మల ప్రభావతి రాసారు. వీరు పుట్టింది ఒంగోలులో, మెట్టింది కందుకూరు మండలంలోని మొగిలిచర్ల గ్రామం. ఈమె నవలలు, కథానికలు, వ్యాసాలు,భక్తి పూరితం అయిన గద్యగ్రంథాలు రాసారు.

1 అనే. పు. LXIII

భారతీయ సంప్రదాయం ప్రభావతి గారికి మిక్కిలి ఇష్టమైంది. స్త్రీలు వంటింటి నుండి చంద్రమండలం పైకి పోవటానికి సిద్ధ పడుతున్న రోజుల్లో స్త్రీలు కోరుకునే సమాన హక్కుల్ని ఇందులో ప్రశ్నించటంతో తిరోగమత్వం అర్థమవుతుంది . స్వేచ్ఛ పేరుతో పిచ్చలపిడి తనాన్ని ఎవరు అంగీకరించరు. నైతిక విలువల పతనాన్ని హర్షించరు. అందుకోసం వంటింట్లోనే ఉండాలని ఆధునికులు అనరు. నైతికత ఏదైనా స్త్రీపురుషులకు సమానమే అంటారు. ఈ పంజర కీరాలు నవల గురించి విశాలాంధ్ర వారు స్త్రీలని వెయ్యేళ్ళు వెనక్కి నడిపించే నవల గా సమీక్ష రాసారట. వీరి రచనలన్ని పరిశీలనా దృష్టితో చదివితే వీరొపైన ఈ అభిప్రాయం కలుగదు.[1] వీరి గ్రంథాలలో సంఘంలోని లోపాలూ మానవమన స్తత్వాల్లోని భేదాలు, ఉన్న వ్యవస్థలోని లోటుపాట్లు వాటిని సరిదిద్దాలనే కోరిక అత్యాశలకి పోయే వారిని చూసి వేదన, బలహీనతలకు లోనై వారి పట్ల సానుభూతి కనిపిస్తాయి.

పావని నిర్మల ప్రభావతిగారు సుమారు అరవైకి పైగా చిన్న పెద్ద నవలలు రాసారు. నేడు ఇవన్ని లభించడం లేదు. ఈ పరిశోధకుడు స్వయంగా రచయిత్రిని కలసినపుడు వారి వద్దనే రచనలు లభించలేదు.

శేషప్రశ్న ప్రభావతి వారి నవల సమాజంలోని కొందరు వ్యక్తులు ఎదుర్కొంటున్న కష్టాలని భార్యని పరపురుషునికి అప్పగించేవారు, ఆత్మ హత్యలు చేసుకునే వారు ఈ నవలలో కనిపిస్తారు.

మానవుడు తలచిన విధంగా జీవితాలు సాఫీగా జరగవనే దోషం చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదనీ వర్ణించినవి శలభాలు, శాపగ్రస్తులు

1 గొ. ప్ర. రా. (ప్ర. జి. సా. (ప్ర (సం-పు. 2) పు. 116.

నవలలు వర్ణాంతర వివాహాలను సమర్థిస్తూ ప్రభావతి గారు రాసిన నవల సప్తవర్ణాలు.

సహనానికి స్త్రీ మారు పేరని వీరి నవలల్లో కొన్ని పాత్రల ద్వారా తెలుస్తుంది. అలాగే అసూయాద్వేషాల కు ప్రతీకగా కొన్ని పాత్రలు కనిపిస్తాయి. యువకులు ఈ సంఘాన్ని ద్వేషించి నక్సలైట్లుగా ఎందుకు మారుతున్నారో మొదలైన అంశాలను ఇది భూత(తా)ల స్వర్గమా నవలల్లో పవని నిర్మల ప్రభావతి వారు చిత్రించారు. వీటిని బట్టి వీరు కేవలం వ్యాపార దృష్టితో కాక సమాజంలో మార్పు రావాలన్న ఆశతో దీన్ని రాసినట్లు చెప్పవచ్చు. వీరి నవలలో పాత్రల సంఖ్య ఎక్కువ అక్కడక్కడ ఉప కథలు వస్తాయి. చదివించే గుణం కూడా ఎక్కువ అని ప్రకాశరావు గారు అన్నారు.[1]

ముక్తి :

ఈ ముక్తి నవలని పెద్దిభోట్ల సుబ్బరామయ్య రాసారు. ఇది సమకాలీన మధ్య తరగతి, దిగువ తరగతుల జీవితాలకి వాస్తవికతకు అద్దం పట్టేది.

సిటీ జీవితాన్ని ఇది ఒక పెద్ద అడవి... అరణ్యం . ఇక్కడ సాధు జంతువులు బ్రతకలేవు. ఎంత సేపటికి ఇతర జంతువుల మీదకి ఒంటి కాలి మీద లేచి చంపితినే దుర్మార్గపు జంతువులే బతగ్గలవు. ఆ దుర్మార్గపు జంతువులున్నాయే అవి ఒకదాని జోలి కొకటి వోవు. అవి కూడ బలుక్కొని కలసి బతుకుతూ ఉంటాయి అని (15) నాయక పాత్ర అయిన వేంకటాద్రి తో రత్నం అన్న మాటల్లో అణచివేత, దోపిడి తత్వాన్ని తెలుపుతాయి.

1 (పై. పే. 118

మంచి, చెడులు బ్రతుకు పోరులో పడే ఘర్షణ చూపించారు. వేంకటాద్రి, చంద్రమ్మ, రత్నం వరాలు; మంచికి, సింహాచలం , పాపారావు, బాబురావు, రత్నమ్మ చెడుకి ప్రతి రూపాలు. వీరి మధ్య అప్పారావు వారధి.

అక్రమ మార్గంలో సంపాదించి భవిష్యత్తు తరాలకి సంపదని అందించాలుకునే ముందు తరాల వారిని గురించిన దిగులు మన కనవసరం. మన మెలా బ్రతుకుతున్నామో వారు అలాగే బ్రతకలేక పోరు. కాకపోతే మన కంటె మరింత సుఖ పడాలని కోరుకోటంలో తప్పు లేదు. అందుకు గడ్డి తినాల్సిన పనిలేదు కష్టార్జితం చాలు అని తన సందేషాన్ని ఈ నవల ద్వారా అందించారు. సమాజ అభివృద్ధి సక్రమ మార్గంలో ఉండాలనే వీరు రాసారు. ధ్రువ తార, చేదుమాత్ర, పంజరం , అంగార తల్పం , కాలుతున్న పూలతోట సూర్యోదయం వీరి నవలలు.①

బోలో స్వతంత్ర భారత్ కి జై :

కె.చిరంజీవి రాసిన ముళ్ళగులాబి, అనంత యాత్ర ఎక్కడికీ ప్రస్థానం , చీమ మనుషులు తో పాటు ఈ బోలో స్వాతంత్ర భారతికి జై నవల రాసారు. ఈయన రాసిన నవలలు అన్నిటిలో ఇది ప్రధాన మైంది. ఈయన దీన్ని 1962-1987 మధ్య కాలంలో రాసారు.

వీరి సాహిత్యంలో కొంతైన మారిన ఫ్యూడల్ సంస్కృతి ఆచార వ్యవహారాలు, వాటి పునాదుల మీద లేచిన నూతన ఆర్థిక, సామాజిక , రాజకీయ సమస్యలని చిత్రించారు.① రాజకీయ నాయకుల స్వార్థంలో నూతనంగా తలెత్తుతున్న కుల తత్వం , స్త్రీలు ఎదుర్కొంటున్న కట్న సమస్య, పురుషాధిక్య

1. పెద్ద బాబ్స, మిస్సరామయ్య. ముద్రక. పే: 1977
2. కె. చిరంజీవి. బోలో స్వతంత్ర భారతికి జై

అవమానాలు, ఆధునిక మానవునిలో పెరుగుతున్న మూఢనమ్మకాలు వంటి సమస్యలకి తన నవలల్లో వర్ణించారు చిరంజీవి వారు.

చిరంజీవి వారికి వస్తువు సమాజం అందులోని అభాగ్యులు. వీరి నవలల్లో హీరో, విలన్ అన్నీ సమాజమే. ఒకే వ్యక్తి చుట్టు కథ అల్లటం వీరికి ఇష్టం ఉండదు.

బోలో స్వతంత్ర భారతికి జై నవల 1947 ఆగష్టు 15తో ప్రారంభించి 1983 ఆగష్టు నెల వరకు మూడున్నర దశాబ్దాల కాలంలో దేశంలో రాజకీయంగా , ఆర్థికంగా , సామాజికంగా , సాంస్కృతికంగా జరిగిన పరిణామాలని డాక్యుమెంటరీ ఎవిడెన్స్ సవిమర్శకంగా ప్రదర్శించిన నవల . స్వాతంత్ర్య అనంతరం దేశ చరిత్రను పలు కోణాల నుంచి చూసి అనేక సజీవ పాత్రలతో రూపు కట్టించిన నవలది. దీనికి బహుమతి ఇచ్చిన విజయలక్ష్మి స్మారక ట్రస్టు వారు ముద్రించారు. 1985లో దీనికి తెలుగు విశ్వవిద్యాలయం వారు ఉత్తమ నవల బహుమతిచ్చి గౌరవించారు.

ప్రధానంగా ఇది రాజకీయ నవల. దీనిలో దేశ రాజకీయాలు, కుట్రలతో పాటు సామాజిక జీవితంలోని వివిధ రంగాలతో ఇతివృత్తం పెనవేసుకుంది.

తామర కొలను గ్రామంలో అచ్చమ్మయ్య రైతు కుటుంబంలో పుట్టడంతో నవల ప్రారంభం అవుతుంది. ఈ గ్రామంలో రాజకీయాలకు జెండా సైకిల్ జోగయ్య శ్రీకారం చుడతాడు. ఇతను గాంధేయ వాది. జీవితాంతం దేశ సేవలో గడపిన ఆయన దేశభక్తుడు జోగయ్య.

అమ్మయ్య నాటకాల పిచ్చితో చిన్న తనంలోనే చదువుకి స్వస్తి చెబుతాడు. ప్రజానాట్య మండలిలో చేరి, వేశ్య కుటుంబంలో పుట్టిన చంద్రవదనతో కలసి భార్యాభర్తలు గా జీవితం సాగిస్తారు. వీరిద్దరు కమ్యూనిష్టు పార్టీ అభిమానులై సంఘ సంస్కరణ, వర్ణాంతర వివాహాలను ప్రోత్సహిస్తారు. ఈ క్రమంలో అ మ్మయ్య తన అన్న కూతురు పార్వతి, కొడుకు ప్రకాశరావుకు పార్టీ సభ్యులైన నారాయణా చార్యులు, సంతోషం లతో వర్ణాంతర వివాహాలు చేస్తారు.

జాతీయోద్యమం తరువాత కాంగ్రెస్ లో వచ్చిన మార్పులు, కాంగ్రెస్ పాలన అవినీతికి అలవాలం కావటం గమనించిన జోగయ్య జాతీయ జెండాని ముక్కలు ముక్కలుగా చించుతాడు.

ఈనవలలో స్వాతంత్ర్యం స్వార్థపర వర్గాల చేతిలో ఎలా పనిముట్టుగా మారిందీ, జాతీయయోద్యమం లక్ష్యం ఏవిధంగా విఫలమైందీ, దేశంలో పోషింప బడుతున్న పెట్టుబడిదారి విధానం,

క మ్యూనిష్టు పార్టీ చీలటం, అనంతరం వచ్చిన ధోరణులు నక్సలైట్ ఉద్యమంలో వచ్చిన మార్పులు ఈనవలలో ఆవేదనతో చిత్రించారు. సమైఖ్యంగా సాగిన చల్లపల్లి భూపోరాటం, అదిచూసిన ఆదర్శం గూర్చిన ప్రశంసతో నవల ముగుస్తుంది.

పెట్టుబడిదారీ వ్యవస్థ పేదవాడిని మరింత పేదవానిగా, ధనవంతుడిని మరింత ధనవంతునిగా మార్చి మానవ సమాజాన్ని అభివృద్ధి పధంలో పయనించకుండ ఆడ్డగిస్తుంది. కాబట్టి ఆవ్యవస్థపై సంఘటిత పోరాటం

జరపాల్సి ఉందనే సందేశం ఈనవలలో పినిపిస్తుంది. అని కె. చిరంజీవి సాహిత్యంపై పరిశోధన చేసిన మల్లికార్జున్ తన పరిశోధన గ్రంధంలో వివరించారు.

ఎక్కడికీ ప్రస్థానమ్:

మంచికల పూడి అనే గ్రామాన్ని కార్యరంగంగా గ్రహించి కె.చిరంజీవి రాసిన నవల ఎక్కడికీ ప్రస్థానం స్వచ్ఛమైన గ్రామీణ వ్యవస్ద స్వార్ధ రాజకీయాలకు ముఠా కలహాలకు గురై భగ్నమంటున్న నేపథ్యం దీనిలోని కథ. కమ్యునిష్టు కాంగ్రెస్ పార్టీ వైష మ్యాలు, కులతత్వాలు, ద్వేశాలు, వర్గ వైష మ్యాలు, స్త్రీలసమస్యలు ఇందులో చోటు చేసుకున్నాయి.

దీనిలో పెత్తందార్లు ఏవిధంగా బడుగు వర్గాలవార్ని బానిసలుగా చేస్తూ వానిని ఉపయోగించటాన్ని చిత్రించారు. కొన్ని అవసరాలకోసం క మ్యూనిష్టు పార్టీల్లో చేరారు. అవకాశాదుల వంటి వారివల్ల పార్టీకి అ న్యాయం జరుగుతుందంటారు. అలాగే దేశానికి నిజమైన చీడపురుగులు వేదాంతం వల్లించి కర్తవ్యాన్ని వదిలివేసేవారంటారు. ఈరోజు ప్రతిగ్రామం పల్నాటి యుద్దంలాగా మారటానికి ప్రధానకారణం ఈ రాజకీయపార్టీ లేనంటారు.

అనంతయాత్ర :

ఇందులో పాత్రలు ప్రతిరోజు మనకు పల్లెటూర్లో కనిపించేవే. వీరి అలోచనలు ఆచారాలు ప్రేమలు ద్వేషాలు, కొట్లాటలు అన్ని పల్లెటూరి ప్రజాజీవితానికి చాలా దగ్గరగా కె.చిరంజీవి చిత్రించిన నవల అనంతయాత్ర దీన్ని చదువుతున్నంత సేపు మనకు తెలిసిన వాతావరణంలో

తెల్సిన మనుషుల మధ్య ఉన్నట్టు అనుభూతి పొందుతాం అని ఈ నవలగూర్చి మల్లికార్జున్ గారు వివరించారు.

ఈ అనంతయాత్రలో దళితుల ఉన్నతిని ఆకాంక్షించాడుకవి. అయితే ఈ యాత్రకు తొలి అడుగే అన్‌ంతయాత్ర ఇందులో సన్నకారు రైతు కుటుంబాన్ని చిత్రించారు. ఇది 1933లో వచ్చిన పెద్దగాలివాన తరువాత కథ ప్రారంభమై వెంకటరెడ్డి, చంద్రమ్మలకు మూడో సంతానంగా పుట్టిన కోటిరెడ్డి ఉన్నత విద్యకు పట్నం పోవటానికి రైలు ఎక్కటం అనంతయాత్రలో తొలి పురోగమన అడుగుతో ముగుస్తుంది. ఆర్థిక సంబంధాలు మానవ జీవితాల్లో ఎంతో ప్రాధాన్యత వహిస్తాయో ఇది నిరూపిస్తుంది. గ్రామంలో ఎన్ని గొడవలున్న ఎన్ని కులాలున్నా వారు చక్కగా వయోభేదంతో వరసలతో మామ, అన్న, అని పిలుస్తూ, చివరితోకల్ని మరచి జీవిస్తారో అటువంటి జీవితాన్ని రచయిత చక్కగా చిత్రించాడు. నర్సరావు పేట సమీపంలోని గుడిపాడు, కోటప్పకొండ కొప్పరపాడు వంటి గ్రామాల పేర్లు అక్కడి రైతుకుటుంబాలు, గ్రామాల వాతావరణాన్ని చక్కగా చిత్రించి నట్లు చెప్పవచ్చు. ఇవన్ని ఈ రచయిత స్వగ్రామం వైదినకు సమీపంలోని అద్దంకి నరసరావు పేట మధ్యగల గ్రామాలు.

చిన్ననాడే పిల్లల్లో కులతత్వాన్ని ఎలా నూరిపోస్తారో అన్నవిషయాన్ని ఇందులో చిత్రించారు. ఈనవల యొక్క పరమోద్దేశం గ్రామీణ వాతావరణ చిత్రణ అందులోని అసమాన లతలు పోవాలని తెలిపి గలవాడు ఏపరిస్థుల్లోనైనా ప్రోత్సాహకర వాతావరణం ఉంటే అభివృద్ధి సాధిస్తాడని కృష్ణయ్య పంతులనే బ్రాహ్మణ పాత్ర ద్వారా రచయిత చెప్పిస్తాడు.

ముళ్ల గులాబి:

స్త్రీ పురుషుడి అహంకారానికి కాని దౌర్జన్యానికి కాని లొంగి పోయి అతడిని బానిస కావటంలేదు. ఆమెలోని ఆర్ద్ర ప్రవృత్తి కారణంగానే ఆమె అతనికి, అతడు సమర్దిస్తున్న వ్యవస్థకి బానిస అయి పోతుందని 'చలం' చెప్పినమాటల్ని తలచుకుంటూ ఈ అభిప్రాయంతోనే ఈ నవలకి ప్రధాన పాత్రయిన సుబ్బులు బతుగుతుందంటారు. మల్లికార్జున గారు కారణం ఇది స్త్రీ వాద దృక్పథంతో రాసింది. పుట్టగానే తల్లిని, తరువాత పెంచిన తాతని కోల్పోయి తండ్రి తల్లిని వదిలి ఎటో వెళ్ళిపోగా ఎంత విషాదంగా ముగిసిందో చూపటం ఇందులోని ఇతివృత్తం.

రచయిత ఈనవలకు పెట్టిన పేరు ముళ్ళ గులాబి ఇది ఒక విచిత్రమైంది. సుకుమారం, సువాసన, అందం అన్ని ఉన్న ముళ్ళ మధ్య ఉన్నట్లుగా ఈమెకు అన్ని ఉన్నాయి. అయితే ఆముళ్లకే ఈమె బలి కావటం ఇందులో కనిపిస్తుంది.

అమె చదువుకున్నది, సంస్కారవంతురాలు, తెలివి గలది, సంగీతం బాగానే వచ్చు అన్ని ఉన్నాయి. కాని ఆమెలోని నిజాయితీ, మానవతాదృక్పథం ఆమె బలహీనతలుగా మిగిలి ఎన్ని అవకాశాలు వచ్చిన వదులు కొని చివరికి రైల్వేస్టేషన్‌లో మరణిస్తుంది. తండ్రి చేతనే రేపు చేయబడుతుంది.

రచయిత ఈనవలకు పెట్టిన పేరు ముళ్ళగులాబి. ఇది ఒక విచిత్రమైంది. సుకుమారం, సువాసన, అందం అన్ని ఉన్న ముళ్ళ మధ్య ఉన్నట్లుగా ఈమెకు అన్ని ఉన్నాయి అయితే ముళ్ళకే ఆమె బలి కావటం ఇందులో కనిపిస్తుంది.

ఇందులో మాణిక్యమ్మ నే విశిష్టమైన పాత్ర అక్కమ్మ వంటి పేర్లు నైజం కూడ ఈప్రాంతానికి చెందిందిగా స్పష్టంగా చెప్పవచ్చు.

చీమమనుషులు:

ఇది యధార్థంగా 1978 మార్చిలో హైదరాబాదులో జరిగిన ఒక సంఘటన ఆధారంగా తనకుగల నైపుణ్యాంతో చిత్రించిన నవల దీన్ని ప్రముఖ దిన వార పత్రికలు ప్రచురించలేదు. జ్యోతి అనే పత్రిక దీన్ని ముద్రించగా పరశు అనే పత్రిక ఒరియాలోకి అనువదించింది.

రిక్షలాగిబ్రతికే రాములు వెంకటలక్ష్మి సినిమాకి వోయివస్తు వాడిక విరోచనాలైతే ఒంతెన క్రిందకు వోగా వోలీసులు నైట్ డ్యూటీలో వచ్చి వెంకటలక్ష్మిని పట్టుకెళ్ళి ఆమె అన్నా అని ఎంత బ్రతిమిలాడిన వినక మానభంగం చేయటం ఆతరువాత రోజు రాములుని పట్టుకు వోయి జైలులో పెట్టి ఆమెపై బ్రోతల్ కేసు బనాయించి వాడిపై లాటీలతో వీరవిహారం చేసి 300 లంచం అడిగి దాన్ని ఇస్తామని ఒప్పుకున్నకే వాడి దగ్గర గల డబ్బు గుంజికొనివాడిని లాకప్ లో చంపటం. కోర్టులో కూడా ఈ కేసుని దారి మళ్ళించడానికి వొరె సిస్క్ ప్రొఫెసరు వంటివారు ప్రయత్నించటం చివరికి న్యాయస్థానంలో న్యాయం నిరూపించబడటం వోలీసులకు శిక్ష పడటంతో నవల ముగుస్తుంది. దీనిలో వోలీసులు చట్టం, అధికారులు అందరు ఒ కవర్గంగా తయారై క్రింది వర్గాన్ని అణచివేయటానికి చివరికి వ్యభిచారిగా లాకప్ డెత్ ని సహజ మరణంగా చిత్రించటం కనిపిస్తుంది. వ్యవస్థలో ధర్మ బద్దంగా ఉండే చైత న్యవంతుల వలన న్యాయం జరగటం పైగా స్త్రీకి న్యాయం జరిగిందని ప్రజలందరు కలసికట్టుగా రావటంతో మనుషుల్లో చైతన్యం గలదని నమ్మ వచ్చు వోలీసు వ్యవస్థలో ని లోపాలు, లంచగొండితనం వంటి వాటిని ఇందులో దుయ్యబట్టారు. ఇటువంటివి ఎన్ని వచ్చినా లాకప్‌డెత్‌లు పెరుగుతూనే ఉన్నాయి. హాస్పిటల్, పోలీస్ స్టేషన్, కోర్టు ప్రాంతాల వర్ణన సమర్థవంతం గా చేసారు. దీనిలో రచయిత పరిపక్వత దళిత స్త్రీ వాదాల కంటే ముందు ఎంతో విశాల దృక్పథంతో ఆ ఉద్యమాలకు మార్గదర్శనం వంటి రచనగా దీన్ని చెప్పవచ్చు.

జీవన జ్వాల

ఈ రచయిత్రి యర్రమిల్లి విజయలక్ష్మి 13-12-1941లో పరమేశ్వరి, నరసింహారావులకు జన్మించారు. వీరి స్వగ్రామం తణుకు. వీరు ఎం.ఎ. విశారద ఉత్తీర్ణులైయ్యారు. ఈమె బాల్యం తణుకులో గడిచింది. చిన్న నాటినుండి వచన రచనలు చేసారు. కథలు నవలికలు రాసారు. కథ నవల నాటక సాహిత్య ప్రక్రియల్లో పేరు సంపాదించారు. దాదాపు అన్ని ముద్రితాలే. ఎక్కువ లభించుట లేదు. అయినప్పటికి వారిద్వారా వివరాలు సేకరించటం జరిగింది.

తణుకులో ఉన్నపుడు బాల సాహిత్యం ఎక్కువగా రాసారు. 1960 నుండి '80 మధ్యకాలంలో 1.ద్రౌపది స్వయంవరం (1970) 2.కథామాల (1962) 3.ముసలిరాజు ఇతరకథలు (1962) 4. మహావీర కర్ణ మొదలగునవి. మొదటిది చివరిది మహాభారతానికి చెందిన గాథలు ఒకటి నాటి రాజకీయాల్ని రాజనీతిని, ధర్మాన్ని రాజు;ు స్వార్థాన్ని చెప్పటానికి ప్రయత్నించింది. విశిష్టమైన పాంచాలి పాత్రని చిత్రించింది.

మహావీర కర్ణ స్నేహానికి త్యాగానికి, దానానికి మొదలగు ఉత్తమ లక్షణాలు గల ఆయన పాత్ర స్ఫూర్తిని పిల్లలకి అందించడానికి వీరురాసిన నవలికలు.

1980 నుండి వీరు ప్రధానంగా వ్యాపార నవలలు రాసారు.

1.జీవన జ్వాల 2.మోడల్ గర్ల 3.స్వీట్ సెవెంటీన్ 4.ప్రణయ వసంతం 5.ప్రణయరాగం 6.రేపటి వెలుగు 7.ప్రియతమా అనేవి. ఇవన్ని వీరు ఈజిల్లాలోని చీరాల నుండి రాసినవి. ఉద్యోగ నిమిత్తం ఇక్కడే స్థిరపడ్డారు.

జీవనాక్షిలో జీవన సత్యాల్ని, మధ్యతరగతి జీవితాల్ని హృద్యంగా సూటిగా తెలియ జెప్పే నవల 208 పుటలు పెద్దనవల మూర్ఖంగా ఒ క మనిషిని నమ్మి మోసపోయిన అ మ్మాయికథ. ఇది మనో విశ్లేషణాత్మక నవల. ప్రేమకి ఎక్కువ ప్రాధా న్యత సిచ్చారు. ఇందులో ప్రాధానపాత్ర పావని తండ్రి వ్యసన పరుడు. భార్యని, పిల్లల్ని వదిలి, ఆస్తినమ్మి సిటీకివెళతాడు.

సిటీలో ఒ కతని మోసానికి అతనుబలై పోతాడు. కుటుంబ భారం పావని పై బడుతుంది. ఈమె ఇంటికి పెద్దబిడ్డ. స్నేహితురాలి ద్వారా ఉద్యో గం దొరుకుతుంది. తల్లి, తమ్ముడి కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తుంది. ఈమె ఒకనిచేతిలో ఫ్యాష న్స్ కి లొంగి మోసగించబడుతుంది.

ఈనవల ద్వారా నేటి యువత ఫ్యాష న్స్ కి లొంగిపోయి వాస్తవానికి దూరంగా కలల ప్రపంచంలో జీవిస్తున్నారు. యువతని ఆలోచింపజేసే సాంఘిక నవల జీవన జ్వాల.[1]

మోడల్ గర్ల్:

జీవితం నేలను మొలచిన చిరుపువ్వుతే - ఆశగగనాన పూసిన తారాదీపం. బ్రతుకు దరిదాపు తెలియని నడి సంద్రపు నావైతే పేదరికం నావన్ ముంచే ప్రళయ తరంగం. ఆశలవెల్లువలో కొట్టుకొనుపోతూ ఆశయ సిద్ధి కోసం తపించి లక్ష్యాన్ని చేరుకున్న అనీల ఒక్కసారి వెనిక్కి తిరిగి చూసుకుంటే ఏముంది. తప్త హృదయం మౌన వేదన.

1 యద్దనపూడి సులోచనారాణి, విజయలక్ష్మి, ప్రకాశన వార్తల సంవత్సరం 1953

వరమో, శాపమో తెలియని సౌందర్యంతో ఎక్కడో పుట్టి పట్టుదలతో పెరిగి, పేదరికాన్ని అధిగమించి అనిరంతర తపస్సుతో తనవన్ని వోగా ఏకాకిగా మిగిలిన మోడల్ గర్ల్ కథ ఈనవల రచయిత్రికి మంచి పేరు తెచ్చింది. ఇదే మద్య తరగతి జీవితాన్ని చిత్రించిన నవల.

అనీల అందమైన అ మ్మాయి. ఈమె తల్లి సంప్రదాయ సంగీతాన్ని నేర్పే టీచర్ తండ్రి కుటుంబం పట్ల భాద్యత తీసుకోడు తల్లే కుటుంబ బరువు మోస్తుంది. ఇల్లు వదలి వోతాడు. ఈమె కుటుంబంలో పెద్దది చిన్నప్పటినుండి తనూ భాద్యత వహిస్తుంది. ప్రసాద్ ఈమెతల్లి శిష్యుడు. మోహన్ వారాలబ్బాయి. వీరిద్దరు ఈమెను ప్రేమిస్తారు.

అనీల మోడలింగ్ కంపెనీకి స్నేహితురాలిద్వారా పరిచయమవుతుంది. తల్లి చనిపోవడంతో ట్యూషన్స్ చెబుతుంది. మోడలింగ్ లో పెద్ద పేరు సంపాదించుకోని స్టార్ అవుతుంది. తన లక్ష్యాన్ని చేరుకుంటుంది. ఎంత కీర్తి సంపాదన ఉన్న మనిషికి కావల్సిన ఆత్మీయత, అభిమానం అన్నవి ఆరెండు అందించ లేవని తెలుసుకుంటుంది. అవి మనుషులద్వారా వొందవలసినవి.[1]

స్వీట్ సెవెంటిన్ :

వివాహం ఒక జైలు,భర్త జైలర్. ఇక వైవాహిక జీవితం శాశ్వత శిక్ష. బంధాలు బంధనాలు తెంపుకొని నభో వీధుల్లో ఎగిరి వోయే విహంగ తరంగం ప్రేమ. అభిమానాన్ని నమ్ముకున్న ప్రియా ఇందులో ప్రధాన పాత్రలు. వీరిద్దరికి పదహాడు సంవత్సరాల ప్రాయం. ప్రియా, ప్రేమ అన్నదమ్ముల పిల్లలు. ప్రియ తల్లిదండ్రులు చిన్ననాడే వోగా ప్రేమ తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా

1. యు. ఎ. ల. మోడలేగర్ల్స్ ప: 1753

పెంచుతారు. భౌతికంగా అలవాట్లు ఇద్దరు ఒకేలా ఉండగా ఆలోచనల్లో ఎంతో వైరుధ్యం ఉంటుంది.

ప్రేమ స్వేచ్ఛ ఎక్కువగా ఉండాలని, నచ్చిన విధంగా జీవించాలని, చదువు పూర్తయిన తరువాతనే వివాహమని భావిస్తుంది, ఆచరిస్తుంది. హేమంత్ తో పెళ్ళినిశ్చయమయిన తరువాత ఈవిషయం ఉత్తరంలో రాస్తూ చదువయిన తరువాత. అప్పటి వరకు ఆగితే పెళ్ళి చేసుకుంటానంటుంది. హేమంత్ తల్లి అప్పటికే మంచంపట్టేడుతుంది. ఆమె చివరి కోరిక అతనికి పెళ్ళి చేయటం. దీనివల్ల పెళ్ళి విషయంలో పట్టు పడతాడు. కాబోయే కోడలిగా ప్రియని చూపిస్తారు. అతని తల్లి నమ్ముతుంది చనిపోతుంది. ఈకారణం వల్ల ప్రియకి కృతజ్ఞతలు చెబుతాడు. ప్రియ రెడిమేడ్ షోరూంలో పనిచేస్తుంది. గొడవపడి పని మానివేస్తుంది. హేమంత్ ఏదన్నా పని ఇప్పిస్తానంటాడు. ఆమె తన కాలేజి అల్లరి మిత్రులతో తిరిగి జైలుకి కూడా పోతుంది. ఆమెను విడిపించి తిడతాడు. చివరికి ప్రియని వివాహం చేసుకుంటాడు. ప్రేమ హాప్పీకల్చర్ ని కోరుకుంటుంది. ఈవిధంగా టీనేజ్ అర్థంలేని మానస్తత్వానికి ఆలోచన ధోరణికి ప్రణాళికాబద్ధం కాని జీవితాలకు అద్దం పడుతుంది ఈనవల.①

ప్రణయ వసంతం:

ప్రణయ, వసంత్ ల జీవితం వీరిపేర్లను కలిపి నవల శీర్షిక పెట్టటం రచయిత్రి ప్రతిభకు నిదర్శనం. ప్రణయ తండ్రి (నాటకాల్లో) డ్రామా ఆర్టిస్ట్ సంపాదనంతా నాటకాల్లో కోల్పోతాడు. అతనిశిష్యుడు వసంత్ చిన్ననాటినుండి ఒక చోట పెరగటం వల్ల ఇద్దరు ప్రేమించుకుంటారు. వివాహం చేసుకుంటారు. తండ్రిలాగే వసంత్ నాటకాలో కూరుకు పోవటం ఆమెకు నచ్చదు. ఎంత చెప్పిన

1 ఎం.వి.ల ప్రైవేట్ సెక్రటరీలోకి వి 1954

పిసిపించుకోడు. అందులో బాగా మునిగి పోతాడు. చివరకు అతనంటె ఆమెకు పిముఖత వస్తుంది. తనపై ప్రేమ ఉంటే నాటకాల వ్యాపకాన్ని మానమంటుంది. కాని మానడు. ప్రవృత్తి ఏదన్నీ చేయాలన్నా కాంక్ష అందులో ఎవరిని చివరికి భాగస్వామిని కూడా పట్టించుకోని తత్వం. మనిషిని మోలాడుకు మించిన ప్రవృత్తి పనికిరాదని బోధించేది ఈనవల. (1)

ప్రణయ రాగం:

అపతికే పివాహామై పిడాకులు తీసుకున్న బంధువుని ప్రేమించి పివాహం చేసుకోవాలన్న కోరికతో ఉన్న ఆమెకథ ఇది. భరత్ అనే డాక్టర్ తన తల్లి పుట్టిన ఊరులో వైద్యశాల ప్రారంభించి తల్లి కోరిక ప్రకారం సేవచేస్తాడు. సినిమా నటి ఇతడిని ప్రేమించి పివాహం చేసుకుంటుంది. కాని గ్రామాలకి వెళ్ళి జీపించటం ఇష్టముండదు. వృత్తి ప్రవృత్తి రిత్యా ఇద్దరికి పడదు. ఈమె డబ్బు సంపాదన ప్రధానంగా భావిస్తుంది.

తల్లి పుట్టున వూరులో కొద్ది రోజుల్లోనే గ్రామ ప్రజల అభిమానాన్ని సంపాదిస్తాడు. తల్లి తరుపున చుట్టాల్లో పద్మ అనే అ మ్మాయి ఉంటుంది. ఆమె పెద్దగా చదువుకోలేదు. అప్పుడప్పుడు భరత్ వారి ఇంటికి వస్తూ పోతూ ఉంటుంది. పద్మ అతన్ని పేమిస్తుంది. పద్మ తండ్రి భరత్ తల్లి అన్న పద్మకి భరత్ మేన బావ. భరత్ తల్లి చనిపోతూ పద్మని అప్పగించుతుంది.దీనితో నవలముగుస్తుంది. పద్మ బావని తెలియక ప్రేమించటం ఇందులోని అంశం. (2)

1 యు, వి. ల. ప్రణయ వసంతం వి. 1985.
2. యు, వి. ల. ప్రణయ రాగం. వి. 1986.

రేపటి వెలుగు:

సుధాకర్ ఒక ఫ్యాక్టరీ కార్యదర్శి సిస్ట్రార్థ జీపి. వ్యక్తిత్వం గలవాడు. అందరికి తలలో మెలగుతాడు. మద్యతరగతి జీపి కష్టమే అతనిబలం. ఆఫ్యాక్టరీ మేనేజర్ కూతురు లలిత ని పెండ్లిచేసుకుంటాడు. సైకలాజికల్ ఫ్లో ఉన్న పాత్ర. ఇతని ప్రతి పనిని తప్పుపడుతుంది. వ్యక్తిగా ప్రేమిస్తుంది. అతనితో అపరిపక్వత వల్ల ఘర్షణ పడుతుంది. అతని భావాల్ని ప్రేమించదు. ఫ్యాక్టరీ ప్రాబ్లమ్స్ లో నిరాహారదీక్షలో కూర్చుంటాడు. యజమాని మంచివాడు వారి సమస్యలని తీరుస్తాడు. ఆసమయంలో ఆమెకు పిల్లవాడు పుడతాడు. అప్పటికే ఆమె అతనితో గొడవపడుతుంది. తండ్రి ఆమెకు చివాట్లు పెట్టి సుధాకర్ వద్దకు పంపుతాడు. వ్యక్తులని అభిమానించేవారు వారి ఆశయాలను కూడా అభిమానిస్తే పేరు స్థిరపడుతుంది. అపుడే ప్రేమకు సంపూర్ణత. ఇందులో సుధాకర్ సమస్యల పోరాటానికి ప్రతీక. (1)

ప్రియతమా:

తీనేజ్ యువత ప్రేమ మోజులోపడి, ఆ సమస్యలో ఏర్పడిన గూర్చి అభిప్రాయాలతో కలల్ ప్రపంచంలో విహరిస్తారు. ఊహా లోకంలో జీవిస్తూ మోసగించబడతారు. ఈ వయస్సులో ప్రేమ తప్ప ప్రపంచంలో ఏది కనిపించదు. గుడ్డితనం వారిని కమ్మివేస్తుంది. ఇటువంటి పాత్రలు శ్రీశుభ, నీరజలు. ఇటువంటి వారిది తన అవసరాలకు ఉపయోగించుకునే ఆవకాశవాదులకు ప్రతీక కార్తిక్. ఇతను మోసానికి స్వార్థానికి చిహ్నం.సమాజంలో చావకుండా ఇంకా బ్రతికి ఉన్న మంచి అరవింద్. ప్రతీక నేటి సమకాలీన సమాజానికి మానవత మస్తత్వానికిఈనవల అద్దంపడుతుంది. (2)

1. యు.వి.ల. రేపటివెలుగు పే. 1991

2 యు.వి.ల. ప్రియతమా పే. 1992

శ్రీశుభ కార్తిక్‌ని ప్రేమిస్తుంది. ఈమె టీచర్ తమ్ముడు కార్తిక్ తల్లిదండ్రులకి చెప్పకుండా అతని అడ్రస్ పట్టుకొని వెళ్ళుతుంది. అప్పటికే అతను వేరే స్త్రీతో ఉంటాడు. అది చూసి పారిపోతు అరవింద్ స్కూటర్ క్రిందపడుతుంది. ఆమెను హాస్పిటల్ లో చేర్చుతాడు. నీరజ అరవింద్ పని మనిషి కూతురు. అరవింద్ ఇంటికి నీరజ కోసం తిరుగుతుండగా కార్తిక్ కి శ్రీశుభ కనిపిస్తుంది. ఆమెను మళ్ళీ తన మాయమాటలతో లోబరుచుకోవాలని ఆమెను బంధిస్తాడు. వాడు అప్పటికి సమాజంతో సంబంధం కలిగి ఉంటాడు. గల్ఫ్ కి అ మ్మాయిలని ఎగుమతి చేస్తాడు. ఈవిషయం పోలీసులకు అరవింద్ చెప్పగా కార్తిక్ ని మళ్ళీ పట్టుకొని శ్రీశుభని విడిపిస్తాడు. ఆమెను అరవింద్ వివాహం చేసుకుంటాడు. నీరజ శారీరకంగా శ్రీశుభ మానసికంగా వాడిచేత మోసగించబడతారు. చిన్న చిన్న ఆకర్షణలకి పొగడ్తలకి లొంగిపోయో నేటి మధ్యతరగతి యువత మ నస్తత్వాన్ని చిత్రించిన నవల.

వీరి నవల లన్నింటిలో మధ్యతరగతి టీనేజ్ అ మ్మాయిలు వారి ఆశలు వాటిలో చిక్కుకుపోయి తమ మాన ప్రాణాలని కోల్పోవటం వంటి అంశాలని చక్కగా చిత్రించారు. ఆధునిక వ్యవస్థ దాని ద్వారా వచ్చిన నూతన తరగతి మధ్యతరగతి యువతుల మనస్తత్వాలకి అద్దం పట్టే నవలలు రాసారు. (1)

<u>నవరసాలలో చిరు జల్లులు:</u>

ఈ ప్రకాశం జిల్లా ప్రాంతంలో నవల రాసిన వారి అరుదు. అటువంటిది కవయిత్రులు, రచయిత్రులు తెలుగు సాహిత్యంలోనే తక్కువ ఆధునిక కాలంలో కథ నవల బాగా ప్రచారం పొందిన సంపాదించుకున్నాక

1. (1).

పాఠకులుగా ఉన్నవారే రచయిత్రులుగా మారటం మనకు కనిపిస్తుంది. నేటికి సాహిత్యానికి సాంఘిక నవల బాగా ప్రచారంలో ఉన్న ప్రక్రియ. ఈప్రక్రియను ఈప్రాంతంలో చేపట్టిన అతి తక్కువమందిలో కరణం రామతులశర్మగారు ఒకరు. వీరు తిమ్మ సముద్రం గ్రామంలో బొడ్డపాటి ఆంకమ్మ చౌదిరి నాగరత్నమ్మ గార్ల ముద్దుబిడ్డ. 1928 అక్టోబరు 25 జననం. ప్రాధమిక విద్య ఈమెకు అన్నలు రంగయ్య వెంకటేశ్వర్లు, తుర్లపాటి వెంకటశేషగిరిరావు పంతులుగారి వద్ద ప్రాధమిక విద్య నభ్యసించారు. 1961 సాం|| చెంచులక్ష్మి సినిమాహాలుకి ప్రొప్రయిటరుగా ఉండి 1980 తరువాత అల్లుడికి భాద్యతలు అప్పగించారు. విశ్రాంతి కాలంలో 1. నవరసాలతో చిరుజల్లులు 2. ఓయువతీయువకుల్లారా మేల్కొనండి 3. కాలం కాటేసింది. అనే నవలలు రాసారు.

వీనిలో మొదటి రెండు లభించాయి. మూడవది అలభ్యం అయినా వీరి రెండు నవలలు పఠించిన తరువాత ఆధునిక కాలంలో, వ్యక్తి జీవనంలో సమాజంలో ఉన్న సమస్యలని చక్కగా చిత్రించారు. ఇవి వీరికున్న లోతైన దృష్టిని సమాజ పరిశీలనని అందిస్తాయి.

ఈ నవల మొత్తం గ్రామీణ వాతావరణంతో కూడి ఉంది. రాజకీయ నాయకుల కల్లిబొల్లి కబుర్లు, స్త్రీలు కలిసినపుడు దొర్లే హాస్యం (పు: 31,32), స్త్రీ నాయకరాండ్రు సమకాలీన రాజకీయాలు (పు: 33,34). వ్రాయటం.

రామలక్ష్మి, సావిత్రమ్మ వేదనలపై బ్రహ్మణాది పత్యం, అధిక్యాన్ని ఇందులో వీరు ప్రశ్నిస్తారు. (పు:69) వివాహాల్లో కట్నం కన్న ప్రేమ ముఖ్యంగా ఉండాలని బోధిస్తారు. (పు:80)①

① కరణం, రామతులశమ్మ గారి రచనలు వీరి వద్దలు. పే. 1984

కాలుజారితే

అరిటాకు, ముల్లు సామేత ఏవిధంగా చూసిన స్త్రీకే నష్టం అనే దాన్ని సమాజానికి ఉన్న పాక్షిక దృష్టిని అందులోని హేతుతత్వాన్ని నిలదీస్తారు. (పు:84) వివాహం మూడు ముడులతో బందించటం కారాదు. ప్రేమ బంధం కావాలంటారు. (పు:94) గ్రామాలు ప్రత్యేకించి కృష్ణకాలువ (బంకింగ్ హోం నెవాల్) పరివాహక ప్రాంతం లో స్త్రీలకు మరుగుదొడ్లు లేకపోవటం చాల దయనీయమైన స్థితి "మగవారు నడుస్తుంటే సిగ్గు బిడియం వదిలి గుంజీలు పెట్టవలసిందే అంటూ స్త్రీనికి సమస్యని ఉటంకించారు.

ఈనవలలోని వాతావరణం ఒంగోలు, చీరాల, కడవకుదురు, కోటప్ప కొండల మధ్య నడుస్తుంది. వీనిలో కోటప్పకొండ తప్ప మిగిలినవన్ని ఈప్రాంతలోనివే.

రచయిత్రి ఈ ప్రాంత వాతావరణాన్ని స్థానిక సమస్యలతో బాటు విభిన్నతని చక్కగా చిత్రించారు.

యువతీ యువకుల్లారా మేల్కొనండి:

దీన్ని ప్రధానంగా కట్నం నిరుద్యోగకుల సమస్యలపై సంధించారు. ప్రభుత్వ ఉద్యోగాల కంటే స్వయం ఉపాధి కల్పన ముఖ్యం అంటారు. స్వేచ్ఛా ప్రియులు ప్రభుత్వం పైన బ్రతకాలని భావించరు. ఎవరి కాళ్ళమీద వాళ్ళు నిలబడటానికి పూనుకుంటారంటారు. (పు:6) దీని ప్రారంభంలోనే .

విద్యలో మెరిట్ కలవారికి ఉద్యోగాలు రాక షెడ్యూల్ కులాల వారికి ఉద్యోగాలు తరలి పోతుంటే చదువుల పేరిట ఉన్న పోలాలు అ మ్ముకొని ఇటుపని

చేతకాక అటు ఉద్యోగాలు రాక బికారులుగా రైతు కుటుంబాలలోని యువకులు తిరుగుతున్నారంటారు. (పు:7) ఇందులో రిజర్వేష న్స్ కల్పించుట ద్వారా ఇప్పుడిప్పుడే మనుషులుగా గణనలోకి వస్తున్న వారు ఉద్యోగాలు తన్నుకు పోతున్నరనటంలో గేయబద్దత ఎంతా? అన్నది ప్రక్కన బెడితే మిగిలినది వీరి పరిశీలనకు వాస్తవ స్థితికి అద్దం పడుతుంది.

వీరు ఈనవలని అ మలాపురం, విమలా పురం గ్రామాలు వాతికున్న కపిలవీరు మోదలగు గోదావరి జిల్లాల ప్రాంతాన్ని వర్ణించారు. కథ ఆరెండు గ్రామాల్లో జరుగుతుంది. అ మలాపురానికి చెందిన వెంకటాచలం, అనంతలక్ష్మిలకు నాంచారమ్మ రామస్వామి, శ్రీనివాసులు అన్నపూర్ణ అనే సంతానం, కలిగిన కుటుంబం. కోటయ్య వీరి పాలేరు. విమలాపురం భూషయ్య పెద్దరైతు దోపిడీదారుడు.

నూరుకాలాల సహపాటి జీవనం అన్నింటికన్న విలువైంది. ఇందులో వివాహ బంధాన్ని వివరించారు రచయిత్రి. (పు:181) రామస్వామి, రంగమణి, అదే ముహుర్తానికి వివాహం చేసుకుంటారు. నాంచారమ్మ ముస్లింని , అన్నపూర్ణ డాక్టరు విలియ మ్స్ ని చేసుకుంటారు. అనంతలక్ష్మి సంప్రదాయానికి చిహ్నం. మారుతున్న వ్యవస్థ దానికి అనుగుణంగా మారిన పరిస్థితులకు నవతరం చిహ్నం.

ఆస్థి అంతస్తులు కులం వీటన్నింటికంటే శీలం గొప్పది అని ఈనవల ఉద్దేశం. 195 పుటల బృహత్ నవల ఇది.

ఆతోమ్మిది గంటలు:

ఇది మల్లికార్జున రావు రాసిన పరిశోధనాత్మక నవల. ఏదన్న పెద్ద రైలు ప్రమాదం జరిగితే ఆశాఖవారు ఎలా స్పందిస్తారు! అన్నా రైలు తిరిగే వరకు అనే శాఖలు పడే కష్టాన్ని వాస్తవ జీవిత చిత్రణ చేసారు. దీన్ని ఆంధ్రప్రభ 1995లో ముద్రించారు.

తక ధింతకధింతోలుబొమ్మ:

ఇది మల్లికార్జున రావు నిజ జీవితం నుండి వచ్చిన నవల. తన చిన్న తనంలో అన్ని కులాల మిత్రులండేవారు. వీరి మిత్రుల్లో హరిజనులు చాలా మంది ఉన్నారు. హరిజన వసతిగృహాలకి వీరు వెళ్ళేవారు. తను రచయితగా ఎదిగిన తరువాత హరిజన హస్టల్ కి వెళ్ళి నపుడు హరిజన్ వార్డన్ తన జనాన్ని ఏవిధంగా ..... టేషన్ చేస్తున్న విధానాన్ని చిత్రించిన నవల ఇది. ఇది 1980 విజయ లో ముద్రించారు.

1.హారతి 2.మనిషిలో మనిషి 3.మాయామృగం 4. ఊబి 5.ఉరి 6. సాలెగూడు 7.ధర్మ చక్రం 8. అగ్ని పరీక్ష 9.దారి తప్పకు 10.జ్వలిత జ్వాల 11.తమసోమ జ్యోతిర్గమయా 12.ఆదర్శాలకు అరదండలు 13.ఆదర్శం 14.బ్రష్ట యోగి 15.సౌందర్యజ్యోతి 16.ప్రశ్న 17. శరపంజరం 18.చీకటి తెరలు 19.నులువుటద్దం 20.దాగుడుమూతలు 21.అ న్వేషణ మొదలగునవి మొత్తం మూపైమూడు నవలలు రాసారు. వ్యాపర నవల సీరియస్ నవలలు మధ్య వారధిగా నిలచారు.

తపస్వినీ:

కాంతి పధం, ఘంటారావం, పుత్రకామిష్టి వైకుంఠపళి, దినిడిల్ , ఆతొమ్మిది గంటలు, బాణమ్, వొగమేడలు, తకధిం తక ధిం తోలుబొమ్మ. ఇంకా ఇరవై మూడు నవలలు కప్పగంతుల మల్లికార్జునరావు రాసారు.

తపస్వినీ: కృత్తునామ సంవత్సరం (1962) ఆంధ్రప్రభ నవలా పోటికి పదిహేను రోజుల్లో మల్లికర్జున రావు రాసిన నవల తపస్వినీ. జాతీయ సైక్యత ప్రాధనంశంగా సాగిన నవల ఇది. కోడూరి కౌసల్య దేవి రాసిన చక్రభ్రమణం కి ఆంధ్రప్రభ వారు ప్రధమ బహుమతి ఇచ్చి గౌరవించారు. నవలా సాహిత్యంలో ఇది కొత్తమలుపు. రిడాబులిటో వ్యాపారదృష్టి ఈ నవలలోనే ప్రారంభమయ్యింది. ఈ ప్రభావంతో తను నవలలు రాయటం ప్రారంభించారంటారు.

దాగుడు మూతలు:

సామాజిక చిత్రణ కథని పాత్రల ద్వారా ప్రదర్శించటం 1970లో వీరు రాసినది దాగుడు మూతలు నవల. దీన్ని అంధ్రప త్రికలో ముద్రించారు.

పుత్రకామిష్టి:

క్యాబరే డా న్సర్ జీవితం ఇతివృత్తంగా గ్రహించి రాసింది పుత్రకామిష్టి. ఇది డైయిలీ సీరియల్ గా ఆంధ్రప్రభలో వచ్చింది.

వైకుంఠపాళి:

పునర్జన్మ అనేది గతజన్మ జ్ఞానం ఈజన్మలో ఉండటం శాపం వంటిది. మరుపు మనిషికి వరం అనే అంశం ప్రధానంగా ఆంధ్రభూమిలో సాగిన డైయిలీ సీరియల్ వైకుంఠపాళి.

దినీడిల్:

మాదక ద్రవ్యాలకు ఎడిక్ట్‌య్యి దాని నుండి బయటకు పడటానికి చేసే ప్రయత్నానాన్ని దినీడిల్ నవలని మల్లికార్జునరావు రాసారు.

జీరెడ్డి బాలచెన్నారెడ్డి బృందావనము నవల రాసారు. సుధాంశు అన్న పేరుతో ప్రఖ్యాతులైన చెఱుకుపల్లి ఐజయ్య 1.వంచితులు 2. బహిష్కృతలు 3.రగవలయం 4. నిష్క్రమణ 5. పేరుంరి పేరూలేనక 6. ఆహుతి 7. సాలెగూడు 8.రాణీయెస్తేరు రాసిన ముద్రితీ రచనలు.

మనోధైర్యం లేకపోవటం తనగూర్చి తన శక్తి గూర్చి తెలియక సమాజం చేత రచింపబడిన వారి జీవితాలు. జవాబులేని రాని ప్రశ్నలు వంచితులు నవలలో లేవనెత్తిన సోంఘికాంశాలు. కురూపి అయినా చరిత్రహీనుడయినా, ఎవడైనా సరే ప్రతి వానిలో దైవాంశం వలదని చెప్పేది బహిష్కృతులు, ఎలాంటి వాడైన ప్రేమవలయం అధిక మించలేడని చెప్పేది రోగవలయం, మానవ జీవితం నాటకాన్ని చిత్రించిన నవల నిష్క్రమణ, బిచ్చగాళ్ళ జీవితాన్ని నవలగా మలచింది పేరు రోపేరు లేనికథ.

వీరు రాసిన క్రైస్తవ మత సంబంధమైన నవలలో సాలెగూడు రాణీయెస్తేరు. నాపచేను,కుక్క వీరి ముద్రిత నవలలు. ①

దమ్ము శ్రీనివాస బాబు:

ఉస్మానీయా విశ్వవిద్యాలయంలో ఎం.బి.బి.యస్. ఎమ్.యస్. పూర్తి చేసి వైద్యవృత్తిలో ప్రావీణ్యం సంపాదించారు. అయిన వీరు హాపీహోమ్, సప్లిమెంట్, కర్ణధారి, స్నేహలత, నాని అనె నవలలు రాసారు. హాపీహోం స్నేహలత ఆంధ్రప్రభ వార పత్రికలో సీరియల్ గా ముద్రిచబడ్డాయి. మిగిలిన చుక్కాని, విజయ పత్రికల్లో ప్రచురితాలు.

బానిస బ్రతుకులు:

ఆలివర్ ట్విస్ట్ అంకుల్ టా మ్స్ క్యాబిన్ ఇంగ్లీష్ నవలను నాయని సుబ్బారావు బానిస బ్రతుకులు అన్న పేరుతో అనువదించారు. నాయని వారు భావకవిగా ప్రసిద్ధులు. ఈయన ఈనవలని అనువాదం చేసారంటేనే వారిలోని అభ్యుదయ భావాలకి నిదర్శనం.

ఆమెరికా లోని వర్ణ వివక్షత పరాకాష్ట రాక్షసత్వాన్ని వాస్తవ చిత్రణ ఈనవల. తా మ్ మారు షెల్బీ ఎమిలీ ఇంటినుండి సైమన్ లెగీ తోటలో బానిసగా జీవితం ముగిసే వరకు గల కథ ఇందులో ఉంది. హాలీ, సైమన్ లెగీ బానిసలని కుక్కలకన్నా హీనంగా చూసే వర్ణ వ్యవస్థకి ఎమిలీ, క్లేర్, ఈవాని అవ్యవస్థలో బానిసలకి జరుగుతున్న అంయాయాలను చూసి వారిపై జాలిపడి అంతో ఇంతో సహాయపడిన వారికి వ్యవస్థవల్ల అణచివేతకు వివక్షతకు టామ్ , అతని భార్య పిల్లలు, జార్జి హారిన్ లు ప్రతినిధులు.

1. కొసరాజు, రా. పై. మూ (ప్ర. జా. రా) పు. 111

2. అదే. పు: 110.

యొఫీలియా వదిన క్లేర్ మాటలు మానవ సంఘంలో ధనవంతుల సుఖం కొరకు ఇచ్చవాచ్చినట్లు చట్టాలు నిర్మించే మతమొన్ మతమేనా (పు:29) అని ప్రశ్నించటం బానిస వ్యవస్థ ...నగలల్ టానికి మానసిక అధిపత్యాన్ని సాధించి ఇచ్చే మతాన్ని నివసిస్తునట్లు తెలుస్తాయి.

నాయని వారి వర్ణనా శక్తికి మూర్తిని కనులముందునిలుపుతారు అనటానికి నల్ల నున్నగా పదును పెట్టిన కత్తి అంచు సిగసిగలు గలిగిన వారి మోము దయ ఉదాత్తత వెలి గ్రక్కెను, అపిచాహ్యాలక్షణాలు వాడు కరుణశీలి, స్నిగ్ధ.హృదయుడు వినయం, నిరాడంబరం, వానికి గల ఆత్మగౌరవం అభిమానంతో గలిసి వాన్ని అద్భుత వ్యక్తిగా నిలుపుతారు. టామ్ మామ మరణం కరుణ రస భరితం ఆయన నిజాయితి సచ్చీలం, ధర్మబద్దమే హృదయాన్ని కదిలించి కుదిపి కంటనీరు పెట్టె అర్హతకు ఆకృతిసిచ్చారు రచయిత.[1]

భగవాన్ నేనేమి కోరను, స్త్రీ,అనాధ అనే మూడు కథా సంపుటాన్ని పవని నిర్మల ప్రభావతి రాసారు. ఈమూడు సంపుటాల్లోని మొదటికథ తనకున్న దానితో తృప్తి చెందకుండా ధనవంతు రాలైన స్నేహితురాలిని చూసి భర్త చాలీచాలని సంపాదనకు అసంతృప్తి చెందిన పార్వతి తన జీవితమే మెరుగని భర్త అనురాగమే అతని తరగని సంపదని భావించి భగవాన్ ఇంతకంటే నేనేము కోరనని సంతృప్తి చెందుతుంది. భగవాన్ నేనేమి కోరను అనే కథలోని వస్తువు వీరి కథల్లో నాయికలు పార్వతి నామధేయులే. వీరందరు మంచివాడో, మంచివారిగా, మారేవారేకాని చెడ్డగా మిగిలే వారు వేరు మధ్యతరగతి కుటుంబ గాధనే ఈరచయిత్రి గ్రహించదు. ఈమె ఆస్తకివాది దానోహం కథలో చివరిక్షణంలోనైనా నాస్తికులు భగవంతుని తలచు కుంటారంటారు.

1. నాయని, సుబ్బారావు. బానిస బ్రతుకులు. రచితోపబ్లిషర్స్. 1962.

ఈ రచయిత్రికి సినిమా వాతావరణం నచ్చదు. తమ్ముడు ప్రళాయం భీది తెరవెనుక, అభిమాన సినీతార అ మ్మా! నువు నాకొద్దు అనే కథలు చలన చిత్ర సీమకు చెందినవి. సీనితో కొడుకు అష్టైశ్వర్యాలు అనుభవిస్తూ ఆత్మశాంతి కరువై తల్లిని ఆ సాలెగూడి నుంటి రక్షించలేక అంమా నువు నాకొద్దనె అంటాడు.

కలసిరాని రచయితకన్న రచయిత్రకి సమాజంలో గల అడ్డంకుల్ని చిత్రించిన కథ. అయితే వీరికి అన్నివైపుల ప్రోత్సాహం భర్త సహకారం ఉంది. అనామిక లో చెల్లెలి కథ తన పెరుతో ప్రచురించి పేరు తెచ్చుకున్న మగధీరుడి దుర్గుణం స్పష్టీకరింపబడింది. సంప్రదాయాలకి అనుగుణమ్గా పరిధి కథ రాసారు. స్త్రీ అధునాతన అలంకారాలలో అందరినీ ఆకర్షించుకో గూడదని నిరూపిస్తుంది. అలాగే తన భార్య కొత్త పేష న్లతో తిరగాలనుకునే పింత భర్తలకి గుణపాఠం ఈ కథ. వీరు సరుసంస్కరణలో పాలు పంచుకున్నారు. వర్ణాంతర వివాహాలు జరిపించారట. విధవ వివాహాలు చేయటానికి వెనుకంజ వేయలేదు. కోరిన వారిని వివాహం చేసుకోవాలని నమ్మేవారు. ఆందుకోసం తల్లి దండ్రులని ఎదిరించే ముందు పరిస్థితుల్ని అంచనా వేసుకోవాలి. మన సంఘం మారినట్లుగా ఉంది. కాని మేకవన్నె పులి లాంటిది, మూఢ విశ్వాసాలు లేనట్లు కనిపిస్తుంది.కాని వేళ్ళుపంచుకొని వున్నాయి.

వీరి రచనలు చదివినవారు వీరి రచనలు వెయ్యేళ్ళు వెనిక్కి నడిపిస్తున్నాయి. అనేవారు ప్రజానికి మన సమాజం వేయి సంవత్సరలు వెనిక్కి నడుస్తుంది. ప్రస్తుత సమాజానికి ఎటువంటి రచనలు అవసరమే అటువంటి వాటినే వీరు అందిస్తున్నారని గొల్లపూడి ప్రకాశరావు గారు అన్నారు.[1]

1. గొ.ప్ర.రా. ప్ర.జ.సా.ప్ర. సం.2 పే: 118,119.

కత్తుల పంజరం:

కత్తుల పంజరం కథల సంపుటి కర్త కప్పగంతుల మల్లి కార్జున రావు. నాటిక కర్తగా వీరు ప్రసిద్ధులు కాని వీరు సుమారు 330 కథలకు పై గా రాసారు. వానిలో కొన్నింతిని మూడు సంపుటాలుగా ముద్రించారు. ఇవన్ని పత్రికలో ముద్రితాలు ఈ కత్తుల పంజరం మల్లి కార్జునరావు తొలి కథల సంపుటి.

ఈ సంపుటంలో పందొమ్మిది కథలున్నాయి. శ్రీరామ రక్ష హద్దు కొత్తమక్తినిషి, పరాకు, నిషాదానం, శిలువ మొదలగునవి. శ్రీరమ రక్ష తొలికథ సంస్కారం లోపించినపుడు మనిషి మానవత్వం ఉండటమే నాగరికతా అని చాటేది. మనుష్యుల మద్య ప్రేమ విశ్వాసాలే అవగాహనకు మార్గాలు అని తెలిసేది అవగాహన.

ఊరేగింపు ఈ కథకు కామాలే కాని ఫుల్ స్టాప్ లేదు అనేవి రాజకీయ నాయకులు పేదవారిని ఏవిధంగా పావులుగా ఉపయోగించుకుంటూన్నారో తెలిపేవి. నేటి చదువులని , పరీక్షలు, పరీక్షలని, విశ్వవిద్యాలయ వ్యవస్థలని అధిక్షేపిస్తూరాసినవి పరీక్ష కత్తుల పంజరం (పు: XV) నాస్తి, త్రిశంకు సంతతి, చదువుకథ, మొదలగునవి దిగువ మధ్య తరగతి వర్గాలను చిత్రించినవి హద్దు, మూడు స్తంభాలు మొదలగునవి కోర్టు, ప్రభుత్వ యంత్రాంగాన్ని వర్ణించినవి. నేటి సమాజంలో బ్రహ్మాణ వర్గ దుస్థితిని చిత్రించింది నిషా. (1)

1. కప్పగంతుల, మల్లికార్జునరావు. కత్తుల పంజరం. పు. 1985.

కప్పగంతుల మల్లికార్జున రావు కథలు:

మల్లికార్జునరావు ద్వితీయ సంపుట్లో ముప్పై ఆరు కథలు ఉన్నాయి. ఫోటో, దండాలయ్య దరమ పెబో, తోడు, బుద్ది కోతి, ఈక చాలించు బ్రహ్మర్షి, ప్రకృతి, బలం, భ్రమ, దొహ బుద్ధి, సాక్ష్యం, మట్టి, సిద్ర, వక్రబుద్ధి మొదలగునవి. ఫోటో తలుపులు మూయండి ఈసంపుటి తొలి, మలి కథలు.

ప్రకృత్తిని కాదని ఏ జీవి జీవించలేదని ప్రకృత్తి యువత మత్తు మందులకు లొంగి పోవటాన్ని మైకం ఖరీదు మధ్యతరగతి మనస్తత్వాన్ని నీడలేని పక్షులు, వివాహ వ్యవస్థ గొప్పదనాన్ని చాటే షష్టిపూర్తి, ప్రకృతి సిద్ధంగా వచ్చిన సిద్రని మనిషి ధనార్జనకి పెట్టరాదని సిద్ర చదువు విలువను తెలిపే చదువెందుకు దేశరక్షణకు మానవతే బలం అని లాటే బలం, ఇంకా క్రొత్తనీరు, వృత్తిపట్ల గౌరవం గలవాడే బ్రహ్మర్షి మొదలగు కథలు ఇందులో ఉన్నాయి.

కప్పగంతుల మల్లికార్జునరావు కథలు:

కప్పగంతుల మల్లికార్జునరావు రాసిన ఈ కథల మూడవ సంపుటిలో పదిహేను కథలు ఉన్నాయి. గడ్డితినే గాడిదలు ప్రజల మనిషి తొలి మలి కథలు.

మనిషి ఆసకు హద్దు ఉందాలని హాస్య స్పోరకంగా గడ్డితినే గాడిదలు, అవినీతితో అందలం ఎక్కడం కంటే ఆడిగు కొని తినటమే మేలని క్షీరసాగరమదనం వృత్తిధర్మం పాటించటంలో మిగిలిన వాటిని తృణ ప్రాయంగా వదిలివేసిన స్త్రీకథ అపస్వరాలు యాంత్రిక నాగరిక తను నిలదీసినది ఏకాంతసేవ శారీరక వ్యభిచారం కన్నా మానసిక వ్యభిచారం ఘోరం అనే భూమి పుత్రుడు

1. క, మ. రా. కప్పగంతుల మల్లికార్జున రావు కథలు. ద్వి. సం. రా. 1995.

ధనందకార స్త్రీకథ కాగితం పువ్వు దేశం ఎడల కృతజ్ఞ గల మనుషులు కావాలనే గురుశాసనం తల్లి రొమ్ముత్రాగి తల్లి రొమ్ముని గుద్దినట్లుగా ఇక్కడ చదివి విదేశాలకు వలస వెళ్ళుతున్న ప్రవాస భారతీయులని ఆసర్యం వంటి కథలు ఉన్నాయి.

దిగువ మధ్యతరగతి ప్రజల కడగండ్లు, వారి ఆశలు, ఆశయాలు ఆదర్శాలు సరళశైలిలో కథలుగా మలిచారు. కప్పగంతుల మల్లికార్జునరావు వీనిలో నీతి నిజాయతిని నెత్తికెత్తుకొని అవినీతి, మోసాలను ఎండగట్టారు. విద్యార్థిస్త్రీల సమస్యలకు కూడా ప్రాధాన్యత సిచ్చారు.(1)

బొరుసు:

యర్రమిల్లి విజయలక్ష్మి ఈ బొరుసు కథల సంపుటిని రాసారు. ఇందులో పంన్నెండు కథలు ఉన్నాయి. ఇవన్ని ఆంధ్రజ్యోతి, ఉదయం, విపుల మొదలగు పత్రికల్లో ముద్రితాలు.

ఈసంపుటిలో పెద్దకథ తొలికథ బొరుసు అందుకే దీనికి ఆపేరునే ప్రధాన శీర్షికగా పెట్టారు. ఇందులో మోసానికి గురైన పల్లెటూరి పిల్లకి పుట్టిన కొడుకు తండ్రి మోసాన్ని తల్లిని పెట్టె హింసని సహించలేక తండ్రిని చంపివేస్తాడు. ఈప్రాంతంలో జరిగిన ఒక సంఘటనకు వాస్తవ చిత్రణ. హృదయ విచారమైన జీవితచిత్రణ చేసారు రచయిత్రి. పిల్లలు లేని దాంపతులకి మార్గాన్ని చూయించే చిగురు సున్నితమైన మనీ భావాలను బొమ్మ కట్టించిన విస్మృతి జీవకారుణ్య చిత్రంగా మలచిన ఎలర్జీ రిక్షావాని కష్టాన్ని బాడుగ దిల్ కో దెకో , సిల్కుచీర, వలయం కథల్లో వివాహం కాని స్త్రీల సమస్యల్ని; ఆఫీసర్ మొగుడు, ఏకాంతం కథల్లో హాస్యాన్ని చిత్రించారు.(2)

1. కే. మ. రా. క. మ. రా. క. (వ్య. సం) . రా. 1996.

2. ఉ. తె. ల. బొరుసు చి. 1994

మొగలి పూలు:

ఈ మొగలి పూలు కథల సంపుటి కూడా యర్రమిల్లి విజయలక్ష్మి రాసిందే. ఇందులో పద్నాలుగు కథలున్నాయి.

మొగలి పూలు కి నొగసు తక్కువ సువాసన ఎక్కువ, పై పై మెరుపులకి నొగసు మంచి తనానికి మానవత్వానికి సువాసన ప్రతీకలు.

పట్టణాల్లో అద్దె ఇళ్ళ సమస్యని హృదయం ద్రవించే విధంగా పసి మనసులో చిత్రించారు. సాంఘిక సేవని గుండెగుడిలో ఆదర్శం, భారం దొంగను సేనను, మురికి మాఫ్ కరోబేటి, నిర్గంధ కుసుమం స్త్రీల సమస్యల భిన్న ముఖాలని దర్శింపచేసారు.

అంతాఒక్కటే లో క్రైస్తవ, హిందూ మతాల కలయికని చిత్రించారు. తండ్రీ కూతురు మధ్య గల అనురాగాన్ని మొగలి పొదలో త్యాగటం తప్పని మందులో వచ్చిన దానితో తృప్తి పడాలని ఆదర్శంతో రాసారు.

ఈరెండు సంపుటాల్లో బొరుసు, సిల్కుచీర పాపం అయ్యోరు, బాడుగ పూలు మొదలగు కథలు స్థానిక వాతావరణాన్ని చిత్రించినవి. వీనిలోని భాష చీరాల ప్రాంత మాండలికం.

ఈ సంపుటాలలో సామాజిక, మధ్య తరగతి జీవితాలను ఆవిష్కరించారు యర్రమిల్లి విజయలక్ష్మి. ఇవి నిత్య జీవితంలో ఎదురైన సంఘటనలు జీవితాల చుట్టు అల్లుకున్న సామాజిక చిత్రాలు. తీసుకున్న ఇతివృత్తం ఏదైనా అందలి పాత్రలతో పాఠకుడు ఏకమై వారి వెంట తీసుకు వెళ్ళే కళాత్మకశైలి వీరికుంది.(1)

1 యు. వి. ల మొగలిపూలు. పే. 1994

పెద్ద బొట్ల సుబ్బారామయ్య కథలు:

భారతి, సుచిత్ర వార పత్రిక, ఆంధ్రప్రభ వంటి పత్రికల్లో ముద్రించిన వాటిని కలిపి విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారు పెద్ద బొట్ల సుబ్బరామయ్య పేరు మీదగా 1990 సంపుటం తీసుకు వచ్చారు. 1992 - 1993 సంవత్సరాల్లో తెలుగు విశ్వ విద్యాలయం వారి బహుమతి పొందటం వీరి కథలోని జన జీవానికి నిదర్శనం. పెద్దభోట్ల సుబ్బరామయ్య కథ, పెద్దభోట్ల సుబ్బరామయ్య .

ఇంత ప్రసిద్ధిచెందిన వీరు పుట్టింది ఈజిల్లాలోని వల్లూరు గ్రామం. వీరి 17 సంవత్సరాల వరకు ఒంగోలులో చదువుకున్నారు. అప్పడే వీరి సాహిత్యం ఆసక్తి పుట్టింది.(1)

ఈ పుస్తకంలో మొత్తం ముప్పై కథలున్నాయి. అవి పీరయ్య బావి, మిస్.భారతి బి.ఎ. ,వన్ వేట్రాఫిక్, భయం, నీళ్ళు, రళ్ళు-రత్నాలు, మనసు మబ్బుపిడిచిన ఎండ పుట్ట, చీకటి మొదలగునవి.

వీరి కథల్లో బ్రతుకులో వెలుగు లేక సిలువెల్లా చీకటిలో ముగ్గుతూ వెలుగుకు చేరువ కావాలని శత విధాలా ప్రయత్నించి కూడా విఫలమైన వారి గురించి లోకంలో ఎలా బ్రతకాలో తెలీసి వారి కన్నీళ్ళనీ, అ మాయకత్వాన్ని దైన్యాన్ని చిత్రించారు.(2)

ఈ కథల్లో మధ్య తరగతి దిగువ తరగతి వర్గాలకు చెందిన వృద్దులు, పిల్లలు, దాంపత్యం, నిరుద్యోగ, ఆర్థిక సమస్యలు, వీటితో పాటు వేశ్య, సారా, నీళ్ళు మొదలైన సమస్యల్ని సవిమర్శక వాస్తవిక దృష్టితో చిత్రించారు.

1 పెద్దబొట్ల సుబ్బరామయ్య, పెద్దబొట్ల సుబ్బరామయ్య కథలు పై 1990
చదల వాడ ప్రచురణ. పెద్దబొట్ల సుబ్బరామయ్య కథలు - ఒక పరిశీలన
ద్వా చ్చక్కా (ఎం.ఫిల్ సిద్ధాంత గ్రంథం) పై 1999
పుట 27

2. అదే. పే. 48.

ఉదాహరణకు:

ఈయన నీటి సమస్యని చిత్రించిన కథ, పేరయ్యబావి ఊరికి కావడి మోసి బ్రతికే పేరయ్య జీవితంలో ఎదురుదెబ్బలకి నిలబడి పరోపకారం చేయాలనే కోరికతో బావిని త్రవ్విస్తాడు. అది ఆతరువాత పేరయ్య బావిగా స్థిరపడుతుంది.

వన్ వే ట్రాఫిక్ వృద్ధ్యాప్య సమస్యని చిత్రించింది జీవితం వన్ వే ట్రాఫిక్ వంటిది మనం ముందుకు పోవటమే కాని వెనక్కు వచ్చే వీలు లేదు. ముందుకు కదలటం మన చేతుల్లో లేదు.

పిల్లల అల్లరిని అర్థం చేసుకోవాలి వారిని భయ పెట్టవద్దు అని రాసింది భయం .చీకటి సతీ సావిత్రి వీరు వేశ్యా సమస్యలు పైన రాసిన కథలు.

చెప్పదలచుకున్న విషయాన్ని సింపుల్ గా ముక్కు సూటిగా చెబుతారు. చెప్పే విషయాలని అస్పష్టం చేయటం శిల్పం కోసమని వెనిక్కి నెట్టటం వీరి రచనా శైలి కాదు.

నేనే మడిగానని:

జి.కళ్యాణరావు రాసిన ఏడు కథల సంపుటి ఈ నేనే మడిగానని. డిని మొదటి కథా శీర్షిక ప్రధాన శీర్షికగా పెట్టారు. వీటిలో నాలుగు మెడికల్ న్యూస్ పత్రికలో రెండు అరుణ తార పత్రికలో ముద్రితాలు. ఇంకో కథ మాత్రం ఈ సంపుటిలోనే వచ్చింది.

నేనే మడిగానని! కథ అన్నింటిలో పెద్దది. పితృస్వామ్య వ్యవస్థ ఆయువు పట్టు అయిన ఆస్తిని వివాహానికి ముందే తన వాట తనకి పంచి ఇమ్మని అడిగిన స్త్రీ కథ. వివాహం సమయంలో కట్నంగా అల్లుడికి ఇచ్చే డబ్బుని తన జీవితాన్ని నిర్మించు కోవటానికి ఇవ్వమని అడగటమే నేనే మడిగానని! ఇది స్త్రీలందరికి సంబందించిన సమస్య.

పుట్టబోయే బిడ్డ అ మ్మాయి అని తెలియగానే అబార్షన్ చేయించుకునే రోజులు కదా! ఆ అబార్షన్ అనేది స్త్రీల ఇష్టాయిష్టాల మీద జరగాలి. అది స్త్రీల హక్కు అని చెప్పేది హక్కు.

వివాహం లేకుండా విడివిడిగా ఉంటూ అవసరమైనపుడు కలుసుకుంటూ ఉండవచ్చు అనే స్త్రీవాద ప్రయోగాత్మక కుటుంబం గూర్చి రాసింది. కలయిక. అటువంటి ప్రయోగానికి పుట్టిన వంశీ తనకి దూరమైన బాల్యం, అనురాగం వాటికి కారణమైన తల్లి దండ్రులపై కసి పెంచుకుంటారు. వంశీ మేనత్త కూతురు జ్యోతి ప్రజాఉద్యమాల్లో పని చేస్తుంది. ఇటువంటివి పోవాలంటే ఈ వ్యవస్థ సమూలంగా మారాలని అంటుంది.

పత్తి రైతుల దీనగాథలని పద్మ కథని దళితుల దయనీయ స్థితిని ఇంకా కొన సాగుతున్న ఆస్పృశ్యతని ప్రశ్నిస్తూ నడక కథని రాసారు.

పుట్టినిల్లు మెట్టి నిల్లు సమాజం అనే మూడు పంజరాల నుండి అణచి వేతనుండి స్వేచ్ఛ కోసం తన బ్రతుకు తను బ్రతకటం కోసం

పంజరాల నుండి బయట పడిన స్త్రీ కథ శాంతమ్మ మనస్సు. ఇది సంబంధం కన్న లక్ష్య సంబంధం గొప్పదని చాటుతుంది.

జీవించటం కోసం జీవితం కోసం దోపిడికి వ్యతిరేకంగా నేరస్తులమవుతం. ఇంత విలువైన నేరాన్ని బ్రతికి ఉన్నంత కాలం చేస్తాం అంటూ విప్లవాన్ని ఆదర్శికరిస్తూరా నేరస్తులు కథ .

పేమినిజం, దళిత స్పృహ, విప్లవోద్యమ కలయిక ఈ కథల సంఘటి. ప్రతికథ చైతన్య వంతమైంది, విప్లవం వైపు ఆకర్శించేది. ఇందులో వర్ణ, లింగ స్పృహ స్పష్టంగా కనిపిస్తుంది. విప్లవోద్యమ విస్తృతి కోసం ఆశావాదదృక్పధం ఉంది. దీన్ని వీరు నెల్లూరు ఎన్ కౌంటర్ లో చనిపోయిన పద్మకు అంకిత మిచ్చాడు. ఆమె పేరుమీద ఒక కథ రాసారు.

కథ చెప్పే పద్దతి పనితనం పాఠకులని పాత్రల్లో తాదత్యం చెందే విధంగా రాయగలశైలి కళ్యాణరావు సొత్తు.[1]

<u>భద్రాచలం మన్నెం కథలు:</u>

ఈ భద్రాచలం - మన్నెం కథలు ఎ.విద్యాసాగర్ రాసిన కథల సంపుటి. వీరు కనిగిరి తాలుకా లోని ఆది వేముల గ్రామానికి చెందినవారు. ఈయన గ్రామీణ ప్రాంతానికి సంబందించిన వారు కాబట్టే ఖమ్మం జిల్లాలోని భద్రాచలం అడవి ప్రాంతంలో గల గిరిజన సమగ్రాభివృద్ధి సంస్థ అధికారిగా ఉండి అక్కడి ప్రజల వెతలు కదిలించగా మన్నెం కథలు పుట్టాయి.

వీటికి మూలం సొంత అనుభవం. ఇందులోని ప్రతి సంఘటన సన్ని వేశం, వ్యక్తులు ఊహల్లో నుంచి పుట్టిన వారు కాదు. ప్రతి కథ వాస్తవమే అ

1 పి, వి.రా. సమకాలీన తెలుగు కథ 1997

మాయకులైన కోయ కొండరెడ్ల కష్టాలు ఈ కథలనిండా ఉన్నాయి. ఒక్కమాటలో వారు చెప్పిన వాటిని మనకి అర్థమయ్యే విధంగా చెప్పటం మాత్రం జరిగింది. అని ముందు మాటలో విద్యసాగర్ అన్నారు.

గూడేనికి, గూడేనికి అని గూడేలకి గల బాధలని పరిష్కారాలని వారి ఆలోచనల్లో మాటల్లో చెప్పటమే తన ఉద్దేశం అంటారు.(1)

కథాచతుష్టయము:

దీనిలో 1) శుద్ది 2) కులగౌరవమునకు బలి 3) తెగిన చెయ్యి అనే కథలు 4)దీపావళి అనే సంవాద రూపంలో సాగిన కథ మొత్తం నాలుగు కథలు. హిందీ జాతీయ భాషగా ప్రచారార్థమై తెలుగులోకి వీటిని అనువదించారు. అయితే వీటికి మూలాని రచయిత చూయించలేదు. 1) శుద్ధి: దీనిలోని ఇతివృత్తం కలకత్త నగరం. వీరి పరిశీలన శక్తికి విశాలభావానికి ఈకథ ఒ క ఉదాహరణ. హిందూ,ముస్లిం కుతుంబాల మధ్య జరిగిన కథ. ఒక్కడేసంతానం, ఖుదా బక్షుకి గుల్ షన్ ఒక్కతే సంతానం. వీరిద్దరివి ప్రక్క ప్రక్క ఇల్లు చిన్న నాటి నుండి గోపాలుడు,గుల్ షన్ స్నేహితులు. యుక్తవయస్సులో పరస్పరం ఆకర్షణకులు అవుతారు. ఈవిషయం పెద్దలకు తెలియదు. గుల్ షన్ కి బుర్కా వేసినతరువాత ఆమె బయటికి రాదు. గోపాలుడు విరహవేదనను భరిస్తాడు. కూతుర్ని అజ్మీల్ కి తీసుకెళ్ళినప్పుడు విషయం తెలుస్తుంది. ఎంత చెప్పిన గుల్ షన్ గోపాలుని ప్రేమతో ఉంటుంది. ఈమె తండ్రి తను హిందువునని ఈదేశంలోని 90% ముస్లింలో హిందువులేనని హిందువుల మూర్ఖత్వంవల్ల (కులం) ; ముస్లింల బలవంతంవల్ల తప్పని సరి మాకు శుద్ధి మతంలు కలుపుకోవాలని కోరతారు దానికి రాధాకృష్ణ ఒప్పుకోడు.

1 ఎ. విక్టర్ సాగర్. భక్తి ఉద్యమ కథలు. పే. 1993

కొంతకాలం తరువాత ప్రేమపాశంతో గోపాలుడు ఖూన్ బక్షి దగ్గరకు వెళ్ళి మహ్మదీయుల్లో చేరతానంటే అతనికి ఎంతో బోధించి హిందుమత ధై ర్యం తెలిపి మీ తండ్రితో మాట్లాడి రెండవ వివాహం చేస్తానంటారు. అతనితో మాట్లాడి ఒప్పించి వీరికి శుద్ధిచేసి గృష్ణదత్తుని (పుత్రిక) గులాబ్ దేవి అనిపేర్లుమార్చి వివాహం చేస్తారు.

దీనితో ముస్లింలందరు విదేశీయులు కాదు. మన మూర్ఖత్వం వల్లే ఇతరమతాల్లోకి పోతున్నారనేది సత్యం. పైగా నిచ్చెనమెట్ల కులవ్యవస్థ,అంటరానితనం,ఆర్థిక దుస్థితి మత మార్పిడిలకి దారి తీసాయి.

'కులగౌరవమునకు బలి'లో గ్రీకు కథ. ప్రేమించటం నేరంగా భావించిన సోదరులు హెలెన్, జెనియా లనే సోదరిలను విషం, తుపాకితో చంపటం విషాదాంత కథ. తెగిన చెయ్యి కథ బ్రిటన్ లో సర్ జోన్ రోయల్ అనే అతను శత్రువు చేతిని నరికి తెచ్చి గొలుసుతో కట్టివేస్తారు. అది చివరలో అతనిని చంపటం ఇది మిష్టరీ వలె సాగిన కథ. నలుగోది జూదం అనర్థాన్ని వివరించింది. చంద్రకిశోరుడు, కామప్రతాపుడు మిత్రులు. మధ్యతరగతి చంద్రకిశోరుడు దీపావళికి వందలు పెట్టి జూదం ఆడుతాడు. ఆమత్తులో తననికూడ తాకట్టు పెడతాదేమో నని భయపడిన అతనిభార్య కామ ప్రతాపుని భార్యను బ్రతిమాలి ఆమె భర్తచేత జూదం మాన్పించటానికి ప్రణాళికబద్ధంగా అనిన నాటకం ఒక్కరోజులో 1600\ పోవటం చంద్రకిశోరుడికి జూదం మీద చిరక్తిరావటంతో కథ సుకాంతం అవుతాయి. ఇది కథ అని చెప్పిన కాని మంచి సంభాషణతో చక్కని నాటకంగా ప్రదర్శించవచ్చు.

కథాలహరి:

సంస్కృత పరాశర సంహిత నుండి హనుమంతుని జీవితాన్ని లీలలని గ్రహించి అన్నదానం చిదంబర శాస్త్రి రాసినది ఈ కథాలహరి. ఇవన్ని ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి ప్రసారితమైనయి. ఆతరువాత ఈగ్రంథం ముద్రించబడింది.

రోజు రోజుకి మంచి అడుగంటుతుంది. చెడు ఆకాశన్నంటుతుంది. ఎవరికైన కష్టం కలిగినపుడు చెడును గూర్చి బాధని వ్యక్తం చేస్తారు. కాని తాము చేసే పనిని పరిశీలించుకోరు. ధార్మిక ప్రచారం తగ్గి పాప భీతి లేకుండా పోతుంది. ప్రతి ఇల్లు ధార్మిక ప్రచారం కేంద్రం కావాలని ఈకావ్యాన్ని శ్రీ హనుమదాధ్యాత్మిక కేంద్రం గుంటూరు వారు (3.4.1982 స్థాపితం) ముద్రించారు. హనుమ సంస్థకాబట్టి హనుమంతుని కథలు ముద్రించటం లేదు. ఆయన సర్వదేవాంతక సంభూతుడని నమ్మిన ఆయన లీలలు ప్రచారం చేయటానికి సర్వదేవతా పూజాఫలం అందించాలని పూనుకున్నారు. దీనిలో మొత్తం 13 ప్రకరణాలున్నాయి. అన్ని శిష్యుడు అడుగుతుండగా గురువు బోధించారు. వాస్తవా ;నికి చిదంబర శాస్త్రి బోధిస్తుండగా శ్రీమతి వై.సరోజా నిర్మల శిష్యురాలిగా ఆకాశవాణిలో పాల్గొన్నారు. శివ, అగ్ని,వాయు,కేసరి, సుతుడుగా నిరూపించటం దగ్గరనుండి మైరావణ సంహారం నారద, తుంబరుల మత్సరాన్ని పోగొట్టటం రామభక్తి తత్పరత త్రిశూల రోమ రాక్షసుని సంహారం మెదలగు అంశాల్ని సరళంగా సులభశైలిలో శ్రావణపేయంగా రాసారు. అక్కడక్కగ పరాసర సంహిత శ్లోకాలు వాడి ఆధార సహితంగా నిరూపించారు. అసలు ఈ కథలహరి పరాసర సంహిత నుండి గ్రహించిందని అట్టమీదనే ప్రచురించారు. కథలహరి రేడియో ప్రసంగాలు నూత్న ప్రయోగమే.

పదవ అధ్యాయం

జీవిత చరిత్ర

జీవిత చరిత్రలు

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగు సాహిత్యంలో వెలసిన అనేక ప్రక్రియల్లో స్వీయ, జీవిత చరిత్రలు ముఖ్యమైనవి. నవల, కథ మొదలైనవి సమకాలీన సమాజాన్ని కల్పన లతోటి చిత్రిస్తూ సుదీర్ఘంగా సాగుతాయి. కాని స్వీయ చరిత్ర, జీవిత చరిత్రలను రాసే రచయితకు తను జీవించిన కాలంలో తనకు కలిగిన అనుభవాలు, అనుభూతులను సంఘటనలు తన చుట్టు ఉన్న పరిసరాలను తన దైన దృష్టితో సందర్భోచితంగా చిత్రిస్తారు.

రచయిత తనకు కల్గిన అనుభవాలను స్వయంగా రాసుకుంటే అది స్వీయ చరిత్ర. ఒక మహోన్నతమైన వ్యక్తి జీవితాన్ని వేరొకరు గ్రంథస్థం చేస్తే అది జీవిత చరిత్ర. ఇవి రెండు రచయిత ఆత్మకు చూపే రెండు కళ్ళని చెప్పవచ్చు.

స్వీయ చరిత్ర, జీవిత చరిత్రల్లో మనం ఆయా భిన్న భిన్న కోణాల్లో, భిన్న పరిస్థితుల్లోని సమాజాన్ని ప్రత్యక్షంగా చూడటానికి వీలవుతుంది. దేశ చరిత్ర నిర్మాణం చేయటానికి సాధన ఉపయోగపడే సాధన సామాగ్రులలో వీటికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. దేశ చరిత్ర రచించటానికి ఆయా రంగాల్లో కృషి చేసిన మహనీయుల స్వీయ చరిత్ర పరిణామాన్ని సూచించగల ఆకారాలుగా పనికి వస్తాయి. అని అక్కిరాజు రమా పతి రావు అంటారు.[1]

స్వీయ చరిత్ర :

---

1. అక్కిరాజు, రమా పతి రావు. తెలుగులో స్వీయచరిత్రలు. సి. 1984. పు. 7

స్వీయ చరిత్రలు పూర్వకాలపు శిలా, తామ్ర శాసనాల వంటివి. ఇవి ఆయా కాలాల సామాజిక చరితను పునర్నిర్మించటానికి ప్రత్యక్షమైన, విశ్వసనీయ ప్రాథమిక శ్రేణి ఆధారాలు. స్మృతులు, జ్ఞాపకాలు, జీవిత ఘట్టాలు, దిన చర్యలు, లేఖలు మొదలైనవి ఇందులో వస్తాయి. ప్రకాశం జిల్లలో ఇటువంటి స్వీయ చరిత్ర జీవిత చరిత్రలు రాసుకున్న రాసినవారు ఉన్నారు.

నా జీవిత యాత్ర :

ఆంధ్ర కేసరిగా ప్రసిద్ధులైన టంగుటూరి ప్రకాశం పంతులు గారి స్వీయ చరిత్ర ఈ నా జీవిత యాత్ర అనే గ్రంథం దీనిలో నాలుగు భాగాలు ఉన్నాయి. తొలి మూడు ఖండాలను ప్రకాశం గారు రాసుకోగా నాల్గవ భాగాన్ని ప్రకాశం వారి మరణాంతరం వారి అనుయాయి, వారి ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన కీలక వ్యక్తి విశాఖపట్నం వాసి అయిన తెన్నేటి విశ్వం రాసారు.

ప్రథమ ఖండంలో ప్రకాశం బాల్యం నుండి యాభై సంవత్సరాల వరకు నడచిన జీవితాన్ని (1872-1922) చిత్రించారు. ద్వితీయ ఖండంలో సుమారు 1940 వరకు గడపిన జీవితాన్ని తృతీయ ఖండంలో జాతీయ కాంగ్రేసు, జాతీయోద్యమాలలో పాల్గొనిన విధానం వివరించారు. చతుర్థ ఖండంలో జాతీయ సాధారణ ఎన్నికలు మద్రాసు రాష్ట్ర ప్రధానామాత్యులుగా ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్య మంత్రిగా ఆయన గడపిన జీవితాన్ని వారి మరణానంతరం వరకు గల జివితాన్ని తెన్నేటి విశ్వం హృద్యంగా వర్ణించారు.

టంగుటూరు ప్రకాశం వారి పేరు మీద ఈ జిల్లా ఏర్పడిన విషయం లోక విదితమే. ప్రకాశం వారి పుర్వులది టంగుటూరు గ్రామం

అయినందు వల్ల వారికి ఆ గ్రామం పేరు ఇంటి పేరుగా స్థిర పడింది. వీరి ముత్తాత నరసరాజు టంగుటూరి గ్రామ కరణం వీరు వేంకటగిరి రాజా వారిని ఆశ్రయించి టంగుటూరి సమీపంలోని వల్లూరు గ్రామంలో యాభై ఎకరాల భూమి సంపాధించారు. ఈ వల్లూరు ఒంగోలు టంగుటూరుల మధ్య ట్రంకు రోడ్డు మీద ఉన్న గ్రామం .

నరసరాజు వారికి అప్పాస్వామి, నరసరాజు అని ఇద్దరు కుమారులు. ఈ రెండవ నరసరాజు ప్రకాశం వారి తాత ఈయన వల్లూరి కరణీకం చూసుకోవటానికి వచ్చారు. వీరికి రాఘవయ్య, రామ స్వామి, అప్పా స్వామి, గోపాల కృష్ణయ్య అనే నలుగురు కుమారులు. పార్వతమ్మ, నరసమ్మ అనే ఇద్దరు కూతురులు. వీరిలో గోపాలకృష్ణయ్య ప్రకాశం తండ్రి. ఈయన ఒంగోలు సమీపంలోని కనపర్తి గ్రామం శివారు వినోదరాయుడు పాలెంలో కనపర్తి కామాక్షమ్మ గారి కుమార్తె సుబ్బమ్మ ని వివాహం చేసుకున్నారు. వీరిద్దరికి ఆరుగురు సంతానం తొలి రెండు కానుపులు కుమార్తెలు మూడవ వానిగా ప్రకాశం, నాల్గవ వాడు శ్రీరాములు ఐదవ సంతానం అన్నపూర్ణమ్మ , ఆరవ సంతనం జానకి రామయ్య. ప్రకాశం వారి అ మ్మమ్మ గారి గ్రామంలో జన్మించారు.

కరువు రావటంతో నాయుడు పేట సమీపంలోని మేనకూరు గ్రామాధికారిగా గోపాలకృష్ణయ్య వెళ్ళి అక్కడే కడుపు శూలతో మరణించారు. ప్రకాశం బాల్యం వల్లూరు, ఒంగోలు, అద్దంకి, నాయుడుపేట లలో గడిచింది. తండ్రి మరణాంతరం ఒంగోలులో సుబ్బమ్మ గారు హోటలు వృత్తి ప్రారంభిచటం వల్ల ప్రకాశం బాల్యం ఒంగోలుతో ముడివడింది. కాబట్టి

వీరిజీవితాభివృద్ధికి మూలకం అయిన ఇమ్మనేని హనుమంతరావు నాయుడు ఆదరణ లభించింది. వీరు ఒంగోలు మిషన్ స్కూల్ లో గణిత ఉపాధ్యాయులుగా పనిచేసేవారు.

నాయుడు వారి పరిచయం వల్ల ప్రకాశం గారికి నాటక రంగంలో ఆసక్తి పెరిగింది. వీరు అప్పటి నుండే స్త్రీ పాత్రలు ధరించారు. పీప్సా నారాయణ రావు వధలో నారాయణ రావు పాత్ర వోషించారు. అలాగే రాజమండ్రికి వెళ్ళిన తరువాత చిలకమర్తి వ్రాసిన గయోపాఖ్యానంలో చిత్రరేఖ, అర్జునుడు పాత్రలు పారిజాతాపహరణము ముఖ్య భూమిక వోషించారు (15, 30, 42).

హనుమంతరావు నాయుడు సహాయంతో రాజమండ్రిలో 1892 వరకు ప్లీడరు పరీక్ష ఉత్తీర్ణుడై 1893 నుండే న్యాయవాద వృత్తిని ఒంగోలులో ప్రారంభించారు. అయితే 1894 నుండి వీరు రాజమండ్రిలో క్రిమినల్, సివిల్ లాయర్ గా పని చేసి మంచి పేరు సంపాదించారు.

ఆ సమయంలోనే రాజమండ్రి మునిసిపాలిటి ఎలెక్షన్ లలో పాల్గొని 1900 నాటికి చైర్మన్ స్థాయికి ఎదిగారు. నాటి నుండే వీరిలో రాజకీయాలపై ఆసక్తి పెరిగింది.

మద్రాసు లోని స్వామీనాథన్ సలహా తో మిత్రుల సహకరంతో 1901 నాటికి బారిష్టర్ చదువు నిమిత్తం ఇంగ్లాండ్ కి వెళ్ళి పూర్తి చేసుకువచ్చి మద్రాస్ లో ప్రాక్టీసు ప్రారంభించారు. మద్రాసు హైకోర్టులో కాలూనడానికి కష్టమైన చోట తనకున్న ఆత్మ విశ్వాసం , పరిశ్రమ, గుండె నిబ్బరాలతో

సిలదొక్కు కొన్నాను అంటారు. అచిర కాలంలోనే ఆంధ్ర దేశం నుండి మద్రాసు హైకోర్టుకు వచ్చే ఎన్నో కేసులని చేపట్టి వారికి విజయం చేకూర్చి ఎంతో ధనాన్ని ఆర్జించారు. సిరు పేద స్థితి నుండి చెప్పుకోదగిన ధనవంతులలో ఒకరిగా సిలిచారు.

నాకు అంతో ఇంతో వెలుగు సిచ్చింది రాజకీయ జీవితం (34) అంటారు. వీరు ఇంగ్లాండు వెళ్ళకముందు వరకు జాతీయ కాంగ్రేసు రాజకీయాలు (1894-1704) ఆకర్శించలేదు అంటారు. వీరు రాజమండ్రిలో ఉన్నపుడు వీరేశలింగం గారి బ్రహ్మ సమాజ భావ జాలం ప్రభావితం చేసింది (138). వీరిని లాల్, బాల్, పాల్, గాంధీ, నౌరోజీ, అనిబీసెంట్ వంటి నాయక మణులు ప్రభావితం చేసారు. 1909లో జరిగిన హోం రూల్ ఉద్యమం బాగా ఆకర్షించి జాతీయ రాజకీయాల్లో ప్రవేశించి చనిపోయేంతవరకు వెనక్కి తిరిగి చూడలేదు. ఈ కాలంలో గాంధీ పిలుపు మేరకు మద్రాసు రాష్ట్రంలో తొలిసారి లాయర్ వృత్తిని వదలి కాంగ్రేసు పనుల్లో పూర్తి స్థాయిలో పనిచేసారు. 1917 లో జరిగిన కలకత్తా కాంగ్రేస్ నుండి జాతీయ కాంగ్రేస్, రాష్ట్ర కాంగ్రేస్ సభలలో క్రియాశీలకంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు.

1921 అక్టోబరు 29న సి.రాజగోపాలచారి సలహా తో ఆంగ్లంలో 'స్వరాజ్య పత్రిక' స్థాపించారు. దీన్ని అరవం , తెలుగు, కన్నడ భాషలలో దిన పత్రికగా తీసుకు వచ్చారు (157). ఇది స్థాపించిన రెండు నెలల్లో వేల ప్రతులు అ మ్ముడు పోయాయి (162). ఇది కాంగ్రేస్ విధానం పూర్తిగా నిర్వహించడానికి కంకణం కట్టుకుని బయలు దేరిన పత్రిక, ఆ కాలంలో ఈ పత్రిక ఆస్తులు సుమారు ఆరు లక్షలకు పైగా ఉంటాయి. ఇది 1932

సంవత్సరం వరకు నడచింది. 1924 ప్రాంతంలోనే గాంధీగారు ఈ పత్రికను ఆప మన్నారు. కాని అప్పటి లాభాలు దృష్టిలో పెట్టుకుంటే, ప్రజాభిమానం చుస్తే ఎవరు ఆపరు. అయితే ఆయన సలహా పాటించి ఉంటే ప్రకాశం గారు తన చివరి రోజుల్లో దయనీయ స్థితిలో మరణించే వారు కాదు. స్వరాజ్య పత్రిక సాగటనికి తన యావదాస్థి ధార పోసారు (531). స్వరాజ్య పత్రిక కె.సత్యనారాయణ రావు ఇచ్చిన అద్దె ఇంటిలో నడచింది. ఆయన చేసిన మోసం వల్ల ఆయనకు పడిన అద్దె బకాయి వల్ల పత్రిక ఆస్థిని ప్రకాశం కోల్పో వలసి వచ్చింది (521).

ప్రకాశం గారు మోతీలాల్ గారి స్వతంత్ర పార్టిలో శాసన సభ్యులుగా ఎన్నికై పార్లమెంటులో ఎన్నో సార్లు తన అభిప్రాయాలను వ్యక్త పరచారు. ఆ సమయంలో నాటి ఆర్థిక పరిస్థితులను బాగా గమనించి శాసనోల్లంఘన, సహాయ నిరాకరణోద్యమాలలో (1929-30) వెల్లూరు జెయిలులో ఉన్నపుడు 1.ప్రపంచ ఆర్థిక విధానము (world monetary system) 2. హిందూ దేశపు ఆర్థిక విధానము (Indian monetary system) (347) అన్న గ్రంథాలు రాసారు.

వీరిని బాగా ప్రకాశింప చేసిన సంఘటనలలో ముఖ్యమైంది (1927 డిసెంబరు 27) సైమన్ గో బ్యాక్ నినాదంతో సైమన్ కమీషన్ ఏర్పాటుకి వ్యతిరేకంగా మద్రాసులో తీసిన ర్యాలి. సింహం వలె సిపాయిల తుపాకులకి గుండె చూపిన ఆంధ్ర కేసరి అని జనం పిలుచుకున్నది, వారి ధైర్య సాహాసాలను పొగిడింది.

ఉప్పుసత్యాగ్రహం సమయంలో దేవరంపాడు, ఒంగోలు లో తన స్వంత ఇంటిలో ప్రారంభించబడిన శిబిరాలు. ఒంగోలులో జాతీయ విద్యాలయాన్ని, గురవారెడ్డి పాలెంలో స్థాపించిన చరఖ కేంద్రానికి తనే ఖర్చు భరించారు (178).

1937 శాసన సభ సాధారణ ఎన్నికలలో గెలిచి రాజగోపాల చారి మంత్రి మండలిలో రెవె న్యూ శాఖామాత్యులుగా పనిచేసారు (584). నిజానికి అప్పుడే ప్రధానామాత్య పదవి వీరికి దక్కాల్సి ఉంది. ఈ సమయంలో గ్రామోద్యోగులకు మళ్ళీ ఉద్యోగాలు, జమిందారి రద్దు బిల్లు, అ మ్మకపు పన్ను చట్టం (618), ఖద్దరు పరిశ్రమ గ్రామ స్వరాజ్యం వంటి ఎన్నో చట్టాలు చేసారు. 1924 నుండే సి.రాజగోపాల చారితో వొరపచ్చలు ప్రారంభమై మంత్రి పదవిలో ఉన్నపుడు పతాక స్థాయికి ఎదిగాయి.

క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని (1942) జైయిలు జీవితాన్ని అనుభవించారు. 1946 ఎన్నికలు రాష్ట్ర నాయకులుగా ఎన్నికై మంత్రి వర్గం ఏర్పాటు చేసారు. ఫిర్కా అభ్యుదయ ప్రణాళిక రూపొందించి గ్రామాభ్యుదయా నికి బాటలు వేసారు (701-742). స్వంత పార్టీ వారు ఫిరాయింపుతో ప్రభుత్వం పడిపోగా 'కిసాన్ మజుదూర్ ప్రజా పార్టీ' (1947) స్థాపించి ఎన్నికల్లో అద్భుత విజయాలు పొందారు (782). పొట్టి శ్రీరాములు ప్రాయో ప్రవేశంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధన (1953) ముఖ్యమంత్రిగా ప్రకాశం ఎన్నిక, రాజధానిగా కర్నూలు పట్టణాన్ని ఎన్నుకోవటం , ఖైదీలందరికి విముక్తి, [illegible] గుంటూరులో హై కోర్టు స్థాపన, ప్రకాశం బ్యారేజి నిర్మాణం (826), శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన (839), విశ్వాస రాహిత్యం ,

మరల ఎన్నికలు నాయకుని ఎన్నిక విషయంలో గోపాల రెడ్డిని ముఖ్య మంత్రిగా నియమించడం (866), విశ్రాంతి ఎరుగని కర్మ వీరునికి ఉస్మానియా హాస్పటల్ లో సుదీర్ఘ విశ్రాంతి (881) మే 20, 1957.

జీవితం ఉన్నది కేవలం వ్యక్తి గతంగా ఒక్కొక్కరమే బ్రతకడానికి కాదనీ, ఇతరుల కోసం కూడా మనం బ్రతక వలసి ఉంటుందనీ గ్రహించారు కాబట్టి చాలా ఘనమైన త్యాగాలు చేయ గలిగాం (531) అంటారు. ఈ మాటలు జీవితంపై వారికి గల అవగాహనకి, త్యాగనిరతకి చిహ్నాలు, కాబట్టి నాజీవితమంతా దేశం కోసము, దేశీయులకోసము వినియోగ పడటమే (558) అన గలిగారు. ఆ విధమ్గా జీవించారు అందువలనే ప్రకాశం అంటే ఆంధ్ర; ఆంధ్ర అంటే ప్రకాశం అని ఆంధ్ర ప్రజల హృదయాలలో నిలిచారు.

ఈ స్వీయ చరిత్ర అందరూ చదవాల్సిన గ్రంథం . నిస్వార్థ త్యాగమూర్తి, ఆదర్శ నాయకుని జీవితం , జాతీయోద్యమంలో పాల్గొని ప్రజల్ని నడిపించిన విధం ఈ తరం యువతకు ఆదర్శ ప్రాయం . కాబట్టే దీని ముందు మా టలు స్వామి శివశంకర శాస్త్రి పురుష పుంగము ఆత్మ లాభముతో సంతుష్టి చెందక అ న్య క్షేమమము ఆకాంక్షిస్తుంది. ఉత్తముడు దేశ సౌభాగ్యం కోసం నిజ శక్తులు వినియోగిస్తాడు. ఉత్తేజకాలైన ఉప న్యాసాల వల్ల, ఉత్తమ పత్రిగా నిర్వహణ వల్ల, ఉదార ఆచరణ వల్లా గాని పురుషుడు కర్మ వీరుడు కాగలడు. ప్రకాశం పంతులు వీటన్నిటి ద్వారా దేశ సేవ చేసాడు. మహా పురుషుల సాంగత్యం వల్ల, సహజ ప్రతిభవల్ల ఆంధ్ర కేసరికి తన జీవ యాత్రలో లక్ష్యం గోచరించింది.

ఈ గ్రంథంలో వివృతమైన వ్యక్తికీ, నాకు సుపరిచితమైన మూర్తికి వ్యత్యాసం కనపడడం లేదు. ఆయన మాటల వలెనే ఇందులో పలుకులు కూడా తేటలు. రచన సాన పెట్టిన రత్నం వలె రమణీయం (XiX) అన్న శివశంకర స్వామి వారి మాటలు బట్టి ఇందులో పంతులు గారి స్వీయ వ్యక్తిత్వం ఏ విధంగా ఆవిష్కరించ బడిందో తెలుస్తుంది. స్వీయ చరిత్ర, జీవిత చరిత్రలకి ఒరవడి పెట్టిన రచనగా దీన్ని చెప్పవచ్చు.[1]

నేనూ నాదేశం :

నేనూ నాదేశం స్వీయ చరిత్రని దరిశి చెంచయ్య రాసారు. ఇది 1952, 1961, 1985లో మూడు ముద్రణలు పొందింది. దీనికి నార్ల వేంకటేశ్వర రావు పీఠిక రాసారు. 1910 వీరేశలింగం గారు తన ఆత్మ కథని స్వీయ చరిత్రగా రాసిన దగ్గర నుండి ఎందరో ప్రముఖులు స్వీయ చరిత్రలు రాసారు. ఆత్మకథ రాయటం మిగిలిన రచనల కంటె కష్టమైంది. ఆత్మ కథ రాసే వారిలో ఎంతో కొంత ఆదర్శవంతమైన కథ ఉండాలి. అది ఆత్మకథ లా ఉండాలి కాని ఆత్మ క్షోభ లాగుండ రాదు. సమకాలీన సంఘ జీవిత విస్తృతిని, వైవిధ్యాన్ని, విశిష్టాన్ని, దాని వెలుగు నీడల సమేతంగా మన జీవిత చరిత్ర బహుదా ప్రతి ఫలింప జేయగలిగి వాటితో బాటు తన గూర్చి, ఇతరుల గూర్చి న్యాయమైన తీర్పు ఇవ్వగలిగేవి, వీటితో పాటు రాయడానికి నెలల తరబడి ఓపిక ఉండాలి (16) అని నార్ల వారన్నారు.

దీనిలోని లోపాలని బాల్యాన్ని విస్తృతంగా వివరిస్తే నాటి నెల్లూరి మండల సామాజిక జీవితం . అంటే నేటి ప్రకాశం జిల్లాలోని కందుకూరు, కనిగిరి ప్రాంత వివరాలు తెలిసేవి. అలాగే భారతీయ జైళ్ళ గూర్చి,

1. టంగుటూరి, ప్రకాశం . నాజీవితయాత్ర. పు. 1917.

వ్యక్తులగూర్చి అధికంగా రాసాడని అన్నారు. అయితే దీనిలో రెండోది గణించాల్సిన పనిలేదు. మొదటిది కొంత వరకు పిస్తృతం గా రాస్తే విద్యార్థులకి లేదా దీన్ని చదివే యువతకు నైతిక జీవిత పునాదులు అలవాటు చేసుకోవచ్చు. ఈయన 1870లో కనిగిరిలో మూడో వానిగా జన్మించారు. ఇద్దరన్నలు, ముగ్గురు సోదరిలున్నారు.

ఈ గ్రంథం వీరికున్న సామాజిక స్పృహకు, దేశ భక్తికి ఒక కార్య కర్తకు కావాల్సిన నైతిక జీవితాన్ని, రాజకీయ విశ్లేషణ కు నిలువుటద్దం . వీరు దీనిని 1. నాజీవిత పునాదులు 2.గదరు పార్టీలో 3.జాతీయోద్యమం - సంఘ సంస్కారము 4.సా మ్యవాద దశ అనే నాలుగు భాగాలుగా విభజించారు. దీనిలో ఎందరో వ్యక్తులు, ఎన్నో సంఘటనలు, ఎన్నో సన్నివేశాలు, సందర్భాలు, పరిస్థితులు చిత్రించారు. వీనిలో ఒక్క గదరు పార్టీ విషయంలో తప్ప అధిక జీవితం భారత దేశంలో గడిచింది.

బాల్య దశని, కనిగిరి ప్రాంతాన్ని, ప్రజల ప్రవృత్తిని, నాటి రెవె న్యూ, పోలీసు అధికార్ల క్రూరత్వాన్ని చక్కగా వర్ణించారు. ఒక నిరుపేద కుటుంబం నుంచి దేశంలో పిరికి కులంగా భావించబడే వైశ్యుల నుండి ఒక గదరు వీరుడు గా ఎదగటం , ఆతని నేపథ్యం నైతిక జీవితానికి పునాదులు కనిగిరి, ఒంగోలులోని ఉపాధ్యాయులు, మిత్రులు అని సగర్వంగా చెప్పుకున్నారు. ఈయన మెట్రిక్యులేషన్ విద్య ఒంగోలులో యస్.ఎల్.సి. మద్రాసులో, స్వశక్తి పై నమ్మకం విద్యా కాంక్ష అ మెరికాకు నడిపించాయి. అక్కడ సెలవుల్లో పిదిగా కూలిపనులు చేస్తూ జీవించారు.

రెండో భాగంలో ఆయనే చెప్ప గలిగిన ఆంశం గదర్ ఉద్యమ చరిత్ర. ఇది కేవలం తొమ్మిది మంది సభ్యులతో ప్రారంభించ బడింది. బ్రిటీష్ రాజ్యాధికారాన్ని, ఫ్యూడల్ సమాజాన్ని, సామ్రాజ్య వాదాన్ని కూలద్రోయాలన్న ఆలోచనతో ప్రారంభించారి సంస్థని. ఈ గదర్ స్థాపకులు లాలా హర దయాల్ .

నాడు దేశంలో ఒక్కపక్క మితవాదంతో అహింసా మార్గంలో ఉద్యమం సాగుతుంది. రెండో వైపు త్వరగా స్వరాజ్యాన్ని సాధించాలన్న కోరికతో బెంగాల్, పంజాబ్ ప్రాంత విప్లవకారులు, తొలి దశలో గదర్ ఉద్యమం, కమ్యూనిష్టు ఆ తరువాత తీవ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నారు. ప్రథమ ప్రపంచ యుద్ధ కాలంలో ఈ ఉద్యమం వ్యాప్తి చెందింది. భారతీయ వసతి గృహంలో 1913లో శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో పుట్టింది. గదర్ అంటే సిపాయ్ల తిరుగుబాటు అని అర్థం . గదర్ పత్రికని స్థాపించారు. లాలా హరదయాల్ ఆదర్శవంతమైన నాయకత్వం , సిరాడంబరత్వం , స్ఫూర్తి, జితేంద్ర నాథ లాహిరి (బెంగాలీ) యొక్క సాహసికత స్నేహం ప్రణాళిక బద్ద నాయకత్వాన్ని చిత్రించారు. ఈయన సూచన బట్టే హరదయళ్ సంస్థని స్థాపించారట.

దీని వృద్ధి, విస్తృతి బర్మాపైకి (1915) వీరు రావటం ఎన్నో సాహస కార్యాలు, వీరోచిత గాథలు, దేశీయ, విదేశీయులు తోడ్పాటు బాంకాక్ లోకి ప్రవేశం అక్కడ ఠాకూర్ సింగ్, జోద్ సింగ్, చటర్జి, భాయి అ మర్ సింగ్ , శివ ప్రసాద్ గుప్త మొదలగు వారిని పెట్టిన బాధలు, ఖైదీల కష్టాలు, మర్షల్ లా వల్ల శిక్షించ బడటం , వీర మరణం. వీరిని డమ్మీ తుపాకి గుండ్లతో పేల్చి విషయాన్ని రాబట్టు కోవటానికి చేసిన భయానక పరిస్థితులు ఎన్నో చెప్పారు. ఆ

తరువాత దేశంలోని కలకత్తా, లాహోర్, ఢిల్లీ, కన్ననూరు, కోయంబత్తూరు జైళ్ళలో నాలుగున్నర సంవత్సరాలు గడపటాన్ని విడుదలైన తరువాత వారికి జరిగిన దేశభక్తిపూరిత సన్మానం . ఊరిలో కులంలో వెలివేత వారి జీవితంలోని వెలుగు, నీడల్ని వివరించారు. 1919 వరకు సాగిన ఈ ఉద్యమంలో పాల్గొన్నందుకు గర్వ పడుతున్నానంటారు. జైళ్ళలో ప్రదర్శించిన వీరత్వం వర్ణించారు.

మూడవ భాగంలో భారత జాతీయోద్యమంలో భాగంగా బయలు దేరిన సంఘ సంస్కరణోద్యమాల్లో పాల్గొన్న విధం . వైశ్య కుల సంఘం , స్త్రీ విద్య, వితంతు వివాహం , కళావంతుల స్త్రీలతో వివాహాలు, హరిజన సేవ మొదలగు అంశాల్లో పాల్గొన్నారు. మద్రాసు ప్రసిడెన్సీలో ఆ కాలంలో భార్యతో కలసి వీరేశలింగం గారు విస్తృతంగా పర్యటించారు. ఇది గాంధి గారి ప్రభావంతో జరిగిందంటారు.

1935 నుండి 1949 మధ్య కాలంలో సామ్యవాద దశని నాల్గో భాగంగా వర్ణించారు. ఈ కాలంలో రెండు సార్లు జైళ్ళకు వెళ్ళారు. నెల్లూరు జైల్లో ఉన్నప్పుడు కాంగ్రేస్ - క మ్యునిష్టుల వాదనలు విని తన అభిప్రాయాలు దగ్గరున్న సామ్యవాదంలో చేరి క్రియాశీలక పాత్ర వోషించారు. 1949లో వయస్సు మీరటం ఆర్థిక బాధలు, పిల్లల బాధ్యతల వల్ల 35 సంవత్సరాల రాజకీయ జీవితానికి స్వస్తి చెప్పారు.

వీరి భార్యలు అన్నపూర్ణమ్మ, సుభద్రమ్మ గార్లను, పిల్లల్ని, వైశ్య సంఘసంస్కర్తల్ని, వైశ్యుల సమస్యలపై రాజేశ్వరమ్మ గూర్చి ఎందరో సహృద్యాల్ని

భారతీయ జైళ్లలో ఎదురైన సంఘటనలు వీరేశలింగం శత జయంతి ఉత్సవాలు మద్రాసులో జరుగగా జైలుకు వెళ్ళిన విధం విపులీకరించారు.

వీరి జీవితం ఆదర్శవంతమైంది సమకాలీన సామాజిక జీవితంతో పాటు స్థానిక, జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు సమాజం తన్నైన చేసిన ప్రభావం , తను దేశం పై వేసిన ముద్ర తెలుస్తుంది. వీరి పరిధి విస్తృతంగా ఉండటం వీరి దృష్టి విశాల మవ్వటం పాఠకుల అదృష్టంగా చెప్పవచ్చు.(1)

శైలి సూటిగా స్పష్టంగా చదివించే విధంగా ఉంది. ఆద్యంతం ఉత్సకతను కొన సాగించారు. ఉదాహరణకి వారి గ్రామం గూర్చి చిన్న చిన్న వాక్యాల్లో సరళమైన భాషలో రాసిన విధం ముదావహం . నా జన్మ స్థానం నెల్లూరు చిల్లా కనిగిరి గ్రామం 1890 సవత్సరంలో జన్మించారు. కనిగిరి, శింగ రాయకొండ స్టేషను నుండి కంభంకు వొయ్యే రాస్తామీద 42 మైళ్ళ దూరంలో ఉంటుంది. చుట్టు కొండ లు, గుట్టలు, రాళ్ళు రప్పలు, వర్షాలు అరుదు. బావులు, చెరువులలో నీరు అతిస్వల్పం . వాన కురిస్తే ఏళ్ళలో, వాగుల్లో నీరు లేకపోతే రాళ్ళు, ఆనకట్టలు అసలే లేవు. ఎప్పుడు ఎర్రని ఎండలే, పచ్చని వొలాలు కనపడావు. దరిద్ర ప్రకృతి, దరిద్ర ప్రజలు (1) స్వరాజ్య సంపాదన కోసం ప్రాణాల్ని త్యజించటానికి సర్వావస్థలలోను సిద్ధంగా ఉండాలని భీష్మ ప్రతిజ్ఞ పట్టాము (157) సమాజంలోని అవకతవకులు పోవటానికి ఆర్థిక స్వాతంత్ర్యం రావాలి, దున్నేవాడిదే భూమి అనేది వీరి ఆదర్శం గా చెప్పవచ్చు.

---

1. దరిశి, చెంచయ్య. నాదేశం నాప్రజలు. పే. 1985.

నా వీలునామా :

దీన్ని వీలునామా అని ముద్రించినా నిజానికి సాహిత్య గౌరవం కలిగిన లఘుస్వీయ చరిత్రనే చెప్పవచ్చు. దీనిలో తన జీవితంతో పాటు, తనకు తోడ్పడిన మిత్రుల గూర్చి నాటి నాయకుల గురించి ఉద్యమాల గుర్చి చక్కగా వర్ణించారు గిండ్లపల్లి ఆదినారాయణ.

దీనిలో ప్రధానంగా తన వంశ చరిత్రను, తనని దత్తత తీసుకున్న తల్లి దండ్రుల గూర్చి విపులీకరించారు. తన తరువాత తన ఆస్తి బాధ్యతలు కుమారుడు వేంకట కృష్ణయ్యకు లభించే విధంగా ఇందులో రాసారు. వీరు స్వాతంత్ర్య సమరయోధుడు అవటం వల్ల 1982 ప్రకాశం పంతులు కాంస్య విగ్రహ ప్రతిష్ట వరకు వీరి ఉద్యమాల్లో భాగమే.

వీరి తండ్రి సుబ్బయ్య ఆది శేషయ్య నాల్గవ సంతానం 06-11-1920 లో కొల్చినకోట వాస్తవ్యులు వేంకట రంగయ్య గారు దత్తు తీసుకున్నారు. (పు:3,7).

నీతిలేని వాణిజ్యం , శీలము లేని విద్య, మానవత లేని శాస్త్ర విజ్ఞానం , త్యాగములేని పూజ, వినియోగ పడని సంపద నియమ నిష్టలు లేని రాజకీయాలు, మారణాయుదాలు ఎదుర్కొనుటకు అహింసా అపూర్వ ఆయుధాన్ని సృష్టించిన మహా శిల్పి గాంధీజీ అని నమ్మి వారి అడుగు జాడల్లో నడిచానని గర్వంగా చెప్పుకున్నారు.

ఒంగోలు తాలూకా రాచపూడి వాస్తవ్యులు గొల్లపూడి సీతారామ శాస్త్రి, "ఆంధ్ర హరిజన్ పత్రిక"ను నడిపించిన వారు. వేదాలని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించారట , పైగా గుంటూరు జిల్లా ఖద్దరు ఉత్పత్తి సంస్థ స్థాపించి గురువా రెడ్డి పాలెంలో పోటీలు పెట్టి బహుమతులిచారట, (పు:13, 14) జగమెరిగిన నాయకుడు , వజ్ర సంకల్పుడు, న్యాయమని తోస్తే గాంధీనైనా ఎదుర్కొనే ధీశాలి, ఆత్మ గౌరవానికే అగ్రతాంబూలం, అధికారం లభించిన గౌరవ పురస్కారం లభిస్తేనే స్వీకరించే వారు. అటువంటి ప్రకాశం గారితో ఉన్న సంబంధాలున్నాయి.

మిత్రులు చీమకుర్తి శేషగిరిరావు, రాంచంద్రుని వెంకటప్పయ్య (పు:18) కడియాల యానదయ్య గార్లు వీరి మిత్రులు. ఒంగోలు బాంబుకేసులో యానదయ్యని అనుమానించి చంపారట (పు:21) వీరందరు ప్రకాశం జిల్ల వారు డా: ఎ.బి.నాగేశ్వర రావు గారు, కొడాలి ఆంజనేయులు మిత్రుల సాహచర్యం గూర్చి వివరించారు. వెంకటప్పయ్య గారు పాత్రికేయులు వీరు. టంగుటూరి గృహ లక్ష్మి, త్రిలింగ , కృష్ణ పత్రిక మరియు కాంగ్రేస్ పత్రిలతో వారికి సబంధం ఉండేది. చివరిలో భక్తి పూర్వకంగా ఒక స్త్రీ భుజిస్తే పరమేశ్వరుడు భుజించినట్లు సర్వలోకం భుజించినట్లని భావించే వారు ఒక వేద బ్రాహ్మణునికి ఒమ్మెలులో 20 గదుల భూమి దానం చేయటానికి సిద్ధం చేసారు.

రామ తీర్థ స్వామి :

పంజాబు రాష్ట్రంలో మురళీ వాల గ్రామంలో గోస్వామి వంశానికి చెందిన బ్రాహ్మణ శాఖ ఉంది. ఆ వంశంలోని గోస్వామి హీరానందునికి

---

1. సుండవల్లి, ఆదినారాయణ . నాలోని నామా. పుం.1989.

'అద్వైత' మత స్థాపకుడైన రామతీర్థుడు జన్మించారు. తని జీవితాన్ని ఈ కావ్యంలో విద్యార్థులకు అందించారు. వంగవోలు ఆదిశేషయ్య. వీరు వేట పాలెంలోని బండ్ల బాపయ్య హిందుపాఠశాలలో తెలుగు పండితులు. వీరి ఉద్దేశంలో రామతీర్థుని జీవితం మధుర భావా వేశంతో కూడింది. ఆజన్మాంతం విద్యార్థిగా, అనుష్ఠాన వేదాంతి యై, దేశ భక్తి యుక్తుడైన అతని జీవిత చరిత్రని బాలురు విద్యార్థి దశలో తెలుసుకుంటే వారి భావి జీవితం చక్కని పరివర్తనం , లోక కళ్యాణాన్ని కలుగిస్తుందంటారు.

1873 అక్టోబరు న జన్మించి పాఠశాల, కళాశాల విద్య, వివాహం , సంయసించటం , అద్వైతామృత వర్షిణి సభ, ఏర్పాటు. జపాన్, అ మెరికా, ఈజిప్ట్, పర్షియా వంటి దేశాల్లో పర్యటించి జ్ఞాన బోధ చేసారు. చివరి రోజుల్లో వ్యాస, వశిష్ఠాది ఆశ్రమాల్లో గడిపిన తని జీవనాన్ని తెలిపారు. అనాతన హైందవ ధర్మాను సారం ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన జీవితాన్ని 124 పుటల విస్తృతంగా విద్యార్థి లోకానికి, సులభశైలిలు అందించారు. (1)

శ్రీ వాసుదేవ దేశిక స్వామి వారి జీవిత చరిత్రము : దీనిని తురగా కామాక్షమ్మ రాసారు. వీరిది మార్కాపురం 23-01-1868లో వాసికోలను, శ్రీరామచంద్ర రావు, కనకాంబా దేవిలకు జన్మించిన సుబ్బారావు చరిత్ర ఈ గ్రంథం . వీరి పూర్వులు నైజాం రాజ్యంలోని వాసికోలను గ్రామస్థులు. ఇప్పటికి అక్కడా ఇంటి పేరు వారు ఉన్నారట (57). సుబ్బారావు స్వామిగా మారక ముందు ఆంధ్ర, సంస్కృత, ఆంగ్ల భాషల్లో విశేష పాండిత్యం కలవారు. వీరికి గల పితృ భక్తి అనన్య సామాన్యం . 1883లో

---

1. వం. ఆ.శే. కామతోర్థి స్వామి. ఆ. 1950.

రంగనాయకమ్మతో వివాహమైన తరువాత ప్రొద్దుటూరు తాలూకా కచ్చేరిలో ఉద్యోగంలో చేరారు.

చేట్లూరి నరసింహాచార్యులు శ్రీ రామ షడక్షర మంత్రాన్ని ఉపదేశించారు (60-61). స్వామి తన 25 ఏట ఉద్యోగ సమయంలో కుమారాభ్యుదయం అన్న ప్రౌఢ ప్రబంధాన్ని, శ్రీరంగనాథ శతకం [redacted] కౌసల్య పరిణయము అన్న కావ్యాలు రాసారు.

1901 చెన్నపురిలోని హైందవోన్నతపాఠశాలలో, 1904లో రాజధానీ కళాశాలలో ప్రధానాంధ్ర పండితులుగా చేరి పదహారు సంవత్సరాలు పని చేసారు. ఈ సమయంలో వీరు విద్యార్థుల కోసం . ఆర్య కథానికలు, ఆర్య చరిత్రరత్నావళులు, సులభ వ్యాకరణం వంటివి రాసారు. అలాగే హితచర్య మాలికలు, ద్విపద భవద్గీత, భక్తి ప్రసూనమాలిక, బమ్మెర పోతన విజయం వంటి వచనలు ఎన్నో చేసారు.

వీరు వాల్మీకి రామాయాణాన్ని నిత్యం పారాయణం చేసే వారు అంతటితో ఆగనియ్యని వారి భక్తి 1900 నుండి 1908 వరకు దాన్ని అనువదించేట్టు చేసింది. ఇది యధామూలానుకరణం . అందువల్ల వీరి ఆంధ్ర వాల్మీకి అన్న బిరుదు వచ్చిందంటారు రచయిత్రి. వీరు రామ భక్తులు, ఎందరినో శిష్యులుగా చేర్చుకొని ఆధ్యాత్మిక బోధలు చేసారు. అవసాన దశలో రాయల సీమలోని ఒంటి మిట్ట లో జీవించారు. వీరి ఆదర్శవంతమైన జీవితాన్ని రామ భక్తురాలిగా, స్వామి వారి శిష్యురాలిగా ఈ గ్రంథం రాసా నంటారు రచయిత్రి, అద్భుతాలు, అభూత కల్పనలు లేకుండా చాలా వరకు సులభశైలిలో సాగిందీ రచన.[1]

---

1. చుర్లగొ, కామక్షమ్మ. శ్రీ వాసుదేశిక స్వామి వారి జీవిత చరిత్రము. 1958.

ప్రకాశం పంతులు:

ఈ గద్య కావ్యాన్ని కోట వెంకటేశ్వర శాస్త్రి రాయగా వేంకట్రామ అండ్ కో వారు ప్రచురించారు. వీరు దేశ నాయకుల చరిత్రని పాఠకులకు అంధించాలనే సదుద్దేశము తో చేసిన మహోపకారం . ఈ గ్రంథ కర్త ప్రకాశం జిల్లా వాడు కావటం . ప్రకాశం పంతులు గారు ప్రకాశం జిల్లా వారు కావటం ఒక అదృష్టం . వీరి చరిత్రను రచయిత దీసిని 22 అంశలుగా విభజించి సులభ శైలిలో వ్యావహారికంలో రాసారు. నరసరాజు - సావిత్రమ్మల నాల్గవ సంతానం గోపాలకృష్ణయ్య వీరి మూడవ సంతానం పంతులు గారు. వీరిది అసలు టంగుటూరు, వీరి భార్య పేరు సుబ్బమ్మ, సుబ్బమ్మ గారిది వినోదరాయుడి పాలెం ఇది అ మ్మన బ్రోలు దగ్గర ఉంది. (5). ఈ ప్రాంతాన్నిమందపాటి, వేంకట గిరి వంశాలు పాలిస్తుండేవి. టంగుటూరు వల్లూరు, వేంకటగిరి సంస్థానాల్లో ఉండేవి. ఇక్కడి బ్రాహ్మణులు వ్యవసాయం చేసుకునేవారు. మట్టి కుండలో వండుకొని, పచ్చి ఆకు విస్తరిలో భుజించే వారు. ఇవేవి న్యూనతగా భావించరు (4,5) భర్త మరణానంతరం బిడ్డలు పట్టుకొని ఒంగోలు ప్రవేశించింది (11). ఇమ్మనేని హనుమంతరావు గారి పరిచయంతో పంతులు గారి జీవితం మలుపు తిరిగింది. వారిలోని కళాకారుడు, జ్ఞాని, త్యాగి, వీరుడు ఇక్కాడే పుట్టారు (18,19).

1889 - మెట్రిక్, 1891 - ఎఫ్.ఎ, 1892 - ప్లీడర్, నాటకాలు 1886-1895 వరకు నటించారు. (28).

న్యాయ ప్రకాశం లో రాజమహేంద్రవరం , మద్రాసులో ప్లీడర్ వృత్తిలో సాధించిన విజయాల్ని వర్ణించారు. రాజమండ్రి చైర్మన్ గా ఎన్నిక కావటాన్ని చేర్చారు. (28).

భోగ ప్రకాశం లో 1907లో మద్రాస్ బారిష్టరుగా చేరి 35 సంవత్సరాల గున్నేశ్వర రావు కంపెనీ కేసు, ఆషిమర్డరు కేసు, వీరేశలిమ్గం కేసులు చేపట్టి కీర్తిని, ధనాన్ని ఆర్జించారు(36).

1908 నుండి జాతీయ రాజకీయాలు ఆకర్షించి స్వరాజ్య పత్రిక స్థాపించటం రాజకీయాల్లో దిగటం . ఆంధ్ర దేశ నాయకత్వం చేపట్టిన విధానాన్ని వర్ణించారు.

సైమన్ బహిష్కరణ (1928), శాసనోల్లంఘన , 1930 దండి మొదలైన ఉద్యమాల్లో దూరి వీరు వీరులుగా సాహస ప్రకాశం గా వర్ణించాయి. (57). 1937 ఎన్నికల్లో గెలుపు, రెవె న్యూ మంత్రిగా ప్రకాశం , కాంగ్రేస్ అధ్యక్షులుగా వారి సేవలు వివరించారు.

వీరు చేసిన దోషాల్ని ప్రకాశం గారి రెండు దోషాలు అన్న శీర్షిక క్రింద 1) బులుసు సాంబ మూర్తిని కార్యదర్శిగా తీసి కళావేంకట రావుని చేయటం వారు నమ్మక ద్రోహం చేసారని, 2) రంగా గారి పార్టికి సహాయ పడటం గూర్చి చెప్పారు.

ఆంధ్ర రాష్ట్రోద్యమం సుస్థిర ప్రకాశం 1951, అంధ్ర రాష్ట్ర సాధన 1953, కాంగ్రేశ్ నుండు నన్ను తొలగింతురేమో కాని, ప్రజా

హృదయాల నుండి తొలిగించ లేరు. ప్రకాశం నిర్యాణం చిత్రించారు (పు:100).

వీరిని మొనగాడు అనేవారని గుంటూరు, గోదావరి మండలాలో తలలో నాల్కగా ఉన్నారని వర్ణించారు.

ఎంత ప్రజల సహాయం సంపదలున్నను, వార్ధక్యమని మొసలి నోట నుండి గాని, ధనాభావమనే పెద్దపులి నోట నుండి గాని తప్పించు కొనలేక పోయారు ఉక్కు మనిషి వృద్ధాప్యంలో చెక్క మనిషియైనారు అని ప్రకాశం అవసాన దశలోని దీనతని కన్నుల ముందు నిలిపారు (పు:101).①

శ్రీ దోగుపర్తి స్వామి గుప్త సిద్ధాంతి గారి జీవిత చరిత్ర .

గుప్త పంచాంగం అని తెలుగు నేలలో పసిద్ధి చెందిన పంచాంగ కర్త, సిద్ధాంతి, శ్రీ దోగుపర్తి స్వామిగుప్త, చరిత్రని వొలుకుల శివశంకర రావు రాసారు. వీరు బహుగ్రంథ కర్త. 23-03-1882 నుండి 16-11-1988 వరకు అనగా గుప్త గారు పుట్టిన దగ్గరనుండి మరణానంతరం వరకు గల జీవితాన్ని సులభశైలిలో దీన్ని రాసారు.

గుప్త గారు వేటపాలెం సమీపంలోని రావూరి పేట గ్రామంలో వేంకటసుబ్బమ్మ, రంగయ్యలకు జన్మించారు. రచయితది దీనికి సమీప ప్రాంతమే. వీరిది కిరాణా వ్యాపారం . రాబడి తక్కువ, గుప్తా గారిది బాల్య వివాహం . పైగా ఆమెకు కండ్లు లేవు, ఆమెను తాకకనే వైవాహిక జీవితానికి

---

1. కోట, వేంకటేశ్వర శాస్త్రి. ప్రకాశము పంతులు. ఎ. 1967.

దూరమయ్యారు , వీరికి సుబ్బయ్యతో ఏర్పడిన పరిచయం వల్ల చిట్కా వైద్యం , వాస్తు, జ్యోతిష్య విద్యలు అబ్బాయి. నూనె పానకాలు శ్రేష్ఠి సహకారంతో కొత్త మాను చెన్న కేశవుల వద్ద మంత్ర, యంత్ర, తంత్ర విద్యలు నేర్చుకున్నారు.

వేమన నాగానంద స్వామి వద్ద రాజరాజేశ్వరి మంత్రోపదేశం పొంది, ఈ పంచామ్గం రాసారు. భార్యను వదలినప్పటికి ఆర్థికంగా తనే సహాయ పడెవారు. వయో భేదం కుల భేదం పాటించక సమాజంలో కలసి పోయేవారు. వీరు బహు గ్రంథకర్త. వాస్తులో, వైద్యంలో ప్రమాణిక గ్రంథాలు వెలియించారు. దీనికి ప్రతిగా ఆంధ్ర దేశంలో ఎన్నో సన్మానాలు జరిగారి. గురువుగారిపై ప్రేమతో నాగానంద ఆశ్రమం నిర్మించి చివరిలో ఆక్కడే కన్ను మూసారు.

వీరి దయాగుణం , అడిగిన వారికి లేదనే వారు కాదు, సహృదయులు, నిండైన వ్యక్తిత్వం అంటారు శివశంకర రావు.(1)

కొప్పవరపు సోదర కవుల చరిత్ర :

వీరిది కొప్పవరపు అద్దంకి సమీపంలో ఉంది (7), వేంకట సుబ్బరాయ కవి (12-11-1885), వేంకట రమణ కవి (30-12-1887) సోదరులు.

రామడుగు రామకృష్ణ శాస్త్రి వద్ద విద్యని అభ్యసించారు (5), వీరికాంధ్ర భాషా విద్యా గురువులు పోతరాజు రామ కవి (6,7).

వీరి గ్రంథ రచనలు :

---

1. పో, శి. శం. కా. శ్రీ దోగు పర్తి స్వామి సుప్ర సిద్ధాంత గారి జీవిత చరిత్ర. పే. 1993.

1. కుచేలోపాఖ్యానం
2. సావిత్రీ చరిత్రము
3. కాశీక్షేత్రాభి గమనము
4. రామేశ్వర యాత్రాభి వర్ణనము
5. సుకవి తోదయము
6. వీరు గర్భ, బంధ, చిత్ర కవితా విశారదులు
7. నీలకంఠ శతకము
8. నృ కేసరీ శతకము
9. సిరోష్ణ్య నృసింహ శతకము
10. నరసింహ దండకము

వీరికి 1.అగ్ని స్తంభనం 2. ఆత్మక్రియ 3. అష్టావధానం 4. ఆగమం 5. ఇతిహాసం 6. కవిత్వం 7.కావ్యం 8. కృషి క్రియ 9. చిత్ర క్రియ 10. జల స్తంభం 11. దారుక్రియ 12. దేశ భాషా విజ్ఞానం 13. లిపికర్మం 14. లోహ క్రియ 15. వాచకం 16. శకునం 17. సంగీతం 18. సాముద్రికం 19. సూద కర్మ 20. తాళ పత్ర లేఖనం మొదలైన విద్యల్లో మంచి అభినివేశం ఉంది.

తొలి నాళ్లలో మదరాసు సభలు, చెన్నపురి ఆంధ్ర సాహిత్య కేంద్రం , విజ్ఞాన చంద్రికా మండలి. ఆశుకవి చక్రవర్తి, చెనపురి మహా జన సభ, పచ్చయ్యప్ప కళాశాల సభ (9,13) లు వీరిని ఆదరించి సన్మానించాయి.

అష్టావధానం :

10-12-1910 వీరు మద్రాసులోని శ్రీక న్యకాపరమేశ్వరి ఆలయంలో పండితుల సమక్షంలో అవధానం చేసి అందరిని మెప్పించారు. అభినవ సరస్వతి పత్రిక ఈ విషయాన్ని వీరి ప్రతిభని కొనియాడింది (25). దీనిలో కనుపర్తి మార్కండేయ శర్మ గారి కోరికపై తిరుపతి వేంకట కవులపై

చ : అరుదుగ నిచ్చమిచ్చి విబుద్దావళియే తమ శ్లోకమే మిన్న

హరువుగ శ్రీ సమస్వితులు నై విజయాను చరత్వమూనియా

తిరుపతి వేంకటేశ్వరుల తీరున జెప్పగ నొప్పినారిలన్

తిరుపతి వేంకటేశ్వర సుధీరులె శ్రీ కనుపరివంశ జా!

అని శ్లేషని ఉపయోగించి చెప్పారు. దీనిలో గురుజుడు గణపతికి దండ్రిగా వలె జుమీ అన్న సమ న్యను ఇవ్వగా

హరుడ గణపతికి బోలెన్ /సరసీజాక్షుండు నాభిజన్మనకు వోలెన్

గురు కీర్తి గన్నయాసా/గరుడుడు గణపతికి దండ్రిగావలె జుమ్మీ (26)

అని పూరించారు. దీనిలో గరుడుడు గణపతికి అన్న దానిని సాగరుడు ఉడు గణపతికి అన్న పూరణం వారి ప్రతిభని తెలుగు దేశానికి చాటి చెప్పింది ఆ తరువాత వీరి ప్రతిభ చంద్రిక ఆంధ్రదేశమంతట వ్యాపించింది.

ఉడు గణపతి (చంద్రుడు) చుక్కలకు రాజు ఇవి వారి శబ్దప్రయోగానికి నిదర్శనం నన్నెచోడుడు ఒక్కడె (ఉడుగణేసుడు అని ప్రయోగం చేసాడు. ఈ గడ్డ కున్న లక్షణాలు)

ఈ అవధానం చూసిన వేటూరి ప్రభాకర శాస్త్రి గారు తమ గురువులైన తిరుపతి వేంకట కవులకి కొప్పరపు వారి ప్రతిభావిశేషాలు లేఖ రాయగా దాన్ని చూసి తిరుపతి వారు సోదరకవులకి ప్రశంసా పూర్వకంగా నవ రత్నాలు రాసి పంపారు (29,30).

వీరి పద్య సుహృద్వాతావరణం ఎక్కువ కాలం లేదు. 19-08-1911లో గుంటూరు ఫస్టు కంపెనీ హాలులో జరిగిన తిరుపతి కవుల అవధానం లో వైష మ్యాలు వొడ చూపాయి. వీరు చిప్పలేని సమస్యా పూరణని ఆ సభలో కొప్పవరపు సోదరులోని వేంకట సుబ్బరాయ శర్మ గారు సభలో ఉండుట పండితుల ఒత్తిడివల్ల ఆ సమస్యని వీరు పూరించుట జరిగింది. దీన్ని వీరు తిరుపతి కవులకు తోడ్పాటుగా ఎవరో ఒకరు చెబితే ఏమి అని భావించగా తిరుపతి కవుల అవమానంగా భావించారు. దీనికి మధ్యవర్తుల సమిదెల వల్ల కార్చిచ్చు అయ్యింది. ఇటువంటి సమయాల్లో కూడా వీరిద్దారు వినయంతో వాదులాడేవారు. కాని మర్యాద వదలి ఎప్పుడు మాటలాడలేదు వైదిక, సియోగ శాఖా భేదాలు కలిసి ఒకరు మీద ఒకరు విసుర్లు వేసుకున్నరు (44).

తిరుపతి వేంకట కవుల శిష్యులు శివరామ శాస్త్రి గారు అవధానం చేసారు. దానిలో కొప్పరపు సోదరకవులను గూర్చి గంటలు కట్టి కొంటి వట అవమానం పరుస్తు ఘంటిక లూడ గొట్టెదను కాసుకొనంగమనింపు/ మిత్రులున్ అనే పద్యాన్ని రాయగా దాన్ని 31-08-1911 లో గన్న వరం లో జరిగిన సభలో గుర్తుచేస్తు ప్రతిగా కొప్పరపు వారు నాలుగు పద్యాలు చెప్పరు.

శతావధానములు :

ఆంధ్ర సాహిత్య చరిత్రలో శతావధాన చరిత్రము కొప్పవరపు సోదర కవులకు తిరుపతి వేంకట కవులమించిన స్థానం ఉంది అనేది నిర్వివాదంగా నిరూపిత మవుతుంది అని సిడదవోలు వారి ఉవాచ. నిజానికి తిరుపతి వేంకట కవుల కంటె అన్నిటిలో శక్తిమంతులు, ప్రతిభావంతులు కొప్పవరపు వారు. కాక పోతే వీరి అవధానాలకు ప్రచారం లేదు. శిష్య పరంపరని అభివృద్ధి చేయక పోవటం కూడా తిరుపతి వేంకట కవులకు వచ్చిన కీర్తి వీరికి లభించ లేదు.

కొప్పరపు సోదర కవుల ప్రతిభకు చిహ్నం వారు వెంటవెంటనే ఎటువంటి వ్యవధి లేకుండానే శతావధానాలు చేయటం 15-10-1915లో బాపట్లలో చేసి కాలవ్యవధిలేకుండా దాని వెంటనే ఇంకోటి ప్రారంభించారు. 1911 అక్టోబరు 1-2 తేదీలలో గుంటూరులో చేసి, చీరాలలో 13 రోజుల వ్యవధి తరువాత ఇంకో శతావధానం చేసారు. వీరు అవధానం అనంతరం కవి పండితుల ను ప్రశంసిస్తూ ఎన్నో పద్యాలు చెప్పేవారు (51).

పృచ్ఛకులు చాలామంది వీరికి కఠిన సమస్య లిచ్చిన/ సద్య: స్ఫూర్తితో సమాధానంగా పూరించేవారు. వీరిది కేవలం అవధాన కవితవలె కాక రస భావనా వర్ణనాత్మకమై ఉంటుంది (52). ఇంకో విశేషం ఏమిటంటే వీరు చేసిన అధిక అవధానాలు పత్రికలోనో పుస్తకరూపంలోనో వచ్చేవి. దాన్ని బట్టి వీరికి ఉన్న ప్రతిభకు వెంటనేకలిగిన గుర్తింపు చిహ్నం . ఈ విషయంలో తిరుపతి వేంకట కవుల కంటే వీరికే అధిక ప్రాధా న్యత ఉంది (పు:53)

బాపట్ల, గుంటూరు శతావధానాలు (55-62), తరువాత చీరాలలో వీరు ఒక శతావధానం చేసారు. దీనికి సంస్కృతాంధ్ర పండితులు ముక్తినూతలపాటి గోపాలకృష్ణ గారు అధ్యక్షత వహించారు. తిరుపతి వేంకట కవులు పూర్తి చేయని సమస్యలు, కల్పనలు ఈ సభలో చేసారు. బెల్లంకొండ రామరాయ కవి వీరిని దేవస్తుతి అనంతరం ప్రశంసించారు.

సమస్య : మద్రియుదోగ్ధతం గనె హిమద్రియు దర్ణకమయ్యెనయ్యెడన్

క్షుద్రపువ్యాధి లోకముల జొచ్చి చికాకును చేయు చుండగా

భద్రములిచ్చు నోషధులపారముగా గొన దేను వయ్యె ని

ర్నిద్ర గతిన్ వసుంధర యు బ్రేము డి నా పృధు రామ ధైర్య హే

మాద్రియుదోగ్ధతమ్మనే హిమాద్రియుతర్ణకమయ్యెనయ్యెడన్

తర్ణకంగా = లేగదూడ

దోగ్ధయనగా= పాలు పితుకువారు

మాద్రి = హిమాద్రి అనగా మంచు కొండ లేగ దూడ యైంది

9,10 పంగిడి గూడెము శతావధానం 1920, 1921లో చేసారు హైదరాబదులో జరిగింది. ఈ అవదానాలని అధ్యయనం చేస్తే ఆంధ్ర శతావధాన చరిత్రలో కొప్పరపు సోదర కవులకి అద్వితీయ స్థానం గలదనేది నిర్వివాదం అంటారు సిడదవోలు వేంకట రావు గారు (73).

ఆశుకవితా ప్రక్రియ : వీరు శతావధానలేకాక ఆశుకవిత ప్రక్రియ కు ఒక స్వరూపాన్ని ఏర్పరచారు. దీనికి వారు చెప్పిన 1. పద్యాన్ని కోరిన వృత్తంలో, (అసాధారణ వృత్తాల్లో కూడా) చెప్పుట 2. కోరిన వర్ణలు, 3.కథా సందర్భ కల్పనలు 4. కథా ఘట్టాన్ని తీసుకొని కవితా రచన చేయటం 5. కేవలం ఒక కథకి కావ్య రూపంగా చెప్పుట అనే నియమాల్ని పాటించే వారట. ఒకే కథని ఆశువుగా చెబితే కథాశు కవులంటారు (74). 02-05-1912 - 2-6-1912 వరకు కాకినాడలో ఆశుకవితా సభలు జరిగాయి. ఇది మొదటిసభ , రెండో సభ పిఠాపురం ఆస్థానంలో జరిగింది. దీనిలో భీష్మ జననం ఆశువుగా చెప్పారు, తృతీయ సభలో వోలూ ప్రగడ బ్రహ్మానందరావు గారి భవనంలో అభిమ న్యుని వధను 4 వ సభలో కంసవధ, 5 వ సభ కౌవూరి ఆదినారాయణ రెడ్డి గారి సౌధంలో జరిగింది. వీటన్నిటిలో 231/- మొత్తం, బంగారు పతాకాలిచారు (77).

తిరుపతి వేంకట , కొప్పరపు సోదర కవుల్ని గుంటూరు సభలో దూషించారు కాని కాకినడకు కె.ఆర్.వి.కృష్ణ రావు బహద్దుర్ గారు ఆహ్వానించినపుడు. వీరి ఎదుటకు రాలేక చాటుగా వీరి సరస్వతి ప్రవాహాన్ని పినే వారట.పైగా వీరు విజయ ధ్వజం కాకినాడలో నిలిపి దాన్ని

గే ఘోర హిమంబులట్టుల కొప్పరంపు

కువులుచను దెంచి నాటిరీ కాకినాడ

యందు కవితోన్నతికి విజయధ్వజబు

మిన్నయైదీని పీకు మగన్న యెవడో?

క కట్టితిమి విజయ ఘంటిక/ మెట్టితిమెసరీగి కు కవి మూర్ధముల గలన్

బట్టితిమి కాకపురి జయ/మట్టిట్టన రాని మీదయా శక్తి శివా! (80)

ప్రాసము విరామములు పాణనరించుచు బూతు పద్దెముల్

వ్రాసిరి నాటకంబులు ప్రంధములంచని పేరు బెట్టియు

ద్వాసన మాచరించి రల ప్రాక్క విమార్గములట్టి వీరికే

రోసములాయటంచు మిమురోయరె తిర్పతివేంకటేశ్వరుల్ (82). అనాశ్చర్యం

శ్రీ రాజా మంత్రి ప్రెగడ భుజం[ం]గ రావు తమ ప్రథమ పుత్రిక హైమ వతీ వివాహ సందర్భంలో ఆంధ్ర దేశంలోని ప్రముఖ కవి పండితులని పిలిపించింది కొప్పరపు సోదర కవుల చేత హైమావతీ కల్యాణం అనే ఆశు కావ్యాన్ని చెప్పించారు. అడిగిన భావ, కథ రాసారు గంగా ఝరి వలె సాగిందని పండితులు, కవులు ప్రసంశించారు (87-91).

చాటువులు: వీరు ఆశుకవిత్వంతో పాటు ఎన్నో చాటువులు రాసారు. ఏలూరులో భుజంగ రాజు గారి యింటి ముందర అడుగు పెట్టాగానే తుమ్మారట దానికి

ఉ కైట భావికు సిరాఘాట శంఖరవంబు/లిన్నగాని విభీతికున్న వాని

గాండీవధను జయోధండ కాండ హతి/దిన్నగాని చలింపకున్న వాని

కాల పాలుని ఫాలకేలికేలాలంబు/గన్నగాని యెదిర్చియున్నవాని

నభోది సందవ వాలాహలంబుపై/కొన్న గాని కలంగకున్నవాని

గీ పిందుమేగాని పినమెందు పిశ్వలోక/భూత సంఘాతఘాతక భూత నిశిత

పట పటాత్కారదండ్రు కాపటల చాటుల/బీకరాభక్షులూరవాపేత భీతు (94)

బందరులో గోడలపై వీరి పేర్లను గాంచి

మ పరమేశకరుణాప్రలబ్ద కవితా వైశ్వానర జ్వాలలన్/దరియంజొచ్చి నశించు కాకలిక నాథ

ప్రేత సంస్కారమీశ్వర ఘట్టంబున గొప్రపుంగవులోనర్పంబూని రప్పుణ్యమం/దిర మందుండు శ్మశాన రక్షకులు దండీ కాటి కానుల్ గొనన్ (95)

<u>శ్రీ మద్రామానుజ ఆళ్వారుల జీవిత చరిత్రలు:</u>

జీవాత్మ పరమాత్మల సంబంధం గురించి సునిశిత పరిశీలన చేసి పిండితార్థం తేల్చి విశిష్టాద్వైత మతం గూర్చిన సమగ్రమైన గ్రంథం శ్రీమద్రామానుజ ఆళ్వారుల జీవిత చరిత్రలు. దీన్ని వినుకొండ తిరుమల శేషాచార్యులు రాసారు. మధ్య యుగంలో ద్వైత, అద్వైత, విశిష్టాద్వైత మతాలు ఎలా పుట్టాయో వివరించారు.

మతములు, ఆచార్యులు, విశిష్టాద్వైత మతము, శ్రీవైఖానసులు, శ్రీపాంచ రాత్రులు, ఆళ్వారులు, శ్రీమద్రామనుజాచార్యుల చరిత్ర అనే ఉప శీర్షికలున్నాయి.

వీటిలో శ్రీవైష్ణవ మత ప్రాచీనత, దానికి ఆళ్వారులు దక్షిణ భారత దేశంలో చేసిన ప్రచారం . అది రామానుజాచార్యుల చేతిలో విశిష్టాద్వైత మతంగా రూపొందినవిధం విపులంగా రాసారు.

రామానుజుడు హిందూ ధర్మ సామాన్యులకి, సంఘంలోని అట్టడుగు వర్ణాలకి అందటానికి నాడే ఎన్నో సాంఘిక సంస్కరణలు ప్రవేశపెట్టి హిందూ మత పటిష్ఠతకు కృషి చేసారని సులభశైలిలో చక్కగా రాసారు.

మన దేశంలో విశిష్టాద్వైతాన్ని గూర్చి ప్రచారం చేసిన వారు ఆమతాచార్యులు, ఆళ్వారులు ముఖ్యులు వీరి బోధనలని తెలుగులోకి అనువదించి వారి మతాన్ని సామా న్య జనానికి దగ్గరగా తీసుకు రావాలనే ఉద్దేశంతో ఈ గ్రంథం రాసారు.

శంకరాచార్యులు కేరళ రాష్ట్రంలోని కాలడిలో జన్మించి చిన్న నాటనే స న్యసించి తన ప్రతిభచే భారతదేశం నలుమూలలల అనేక

పర్యాయాలు తిరిగి వేదాలు బైతదత్తాలని ప్రచారం చేసి నాడు పెక్కుమంది వేదేతర మతాల వారిని ఒప్పించారు (భారతీయ తత్వాన్ని బోధించారు). వీరు భారత దేశంలో దక్షిణాన శృంగేరిలో శారదా పీఠం , పడమర ద్వారకలో కాళికామఠం , తూర్పున జగన్నాథంలో గోవర్దన పీఠమ్; ఉత్తారాన బదరికా వనంలో జ్యోతిర్మఠం స్థాపించారు. వీని గూర్చి ఇందులో వివరించారు.

దీని వల్ల వైష్ణవ మతం అంటే ఏమిటి దానిలోని వైఖానసులు, పాంచ రాత్రాలు అనే శాఖల గూర్చి, ఆళ్వారుల గురించి రాసారు. రామానుజుల గూర్చి విశేషంగా వర్ణించారు.

భక్తి మార్గం అనుసరించి భగవత్ సాక్షాత్కార భాగ్యం వొంది, దివ్య సంబంధాల ద్వార భక్తియే మార్గమని నిరూపించి భక్తి చేతనే భగవంతుని కటాక్షం వొందవచ్చునని ప్రబోధించారు. 1. వొయ్ గై ఆళ్వారు, 2.పూదత్తాళ్వారు 3.పెయాళ్వారు. 4.తిరుమళిశై ఆళ్వారు, 5.నమ్మాళ్వారు, 6.మధురకవి అళ్వారు, 7.కులశేఖర ఆళ్వారు, 8.పెరియారాళ్వారు, 9. ఆండాళ్ (గోదాదేవి), 10.తొండరడవ్వొడి యాళ్వారు (విప్రనారాయణ), 11.తిరుప్పణ్వాళ్వారు 12. తిరుమంగై ఆళ్వారు వీరి చరిత్రలు ప్రబంధాల వివరణలున్నాయి. అదేవిధంగా ఆళవందారు (యామునా చార్యులు), తిరుతరంగత్తయాల గూర్చిన వివరాలున్నాయి.

శ్రీమద్రామానుజాచార్యుల చరిత్ర (86-159) వరకు జననం , యామునాచార్యులలతో సంబంధం (97) పంచ సంస్కారాలు , భార్యను

త్యజించుట గురువుగారి కోర్కెలను తీర్చుట (137) మొదలైన అంశాలున్నాయి. వీరి శైలి సరళంగా సుళువుగా అందరు చదివి ఆనందిచే విధమ్గా శిష్టవ్యవహారికం రాసారు.[1]

శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి :

వినయ వివేక సంపద, పరోపకార పారాయణత, ఎనలేని దాతృత్వం , వదా న్యత, విద్యావ్యాపణ సాహితీ ప్రియత్వం వంటి ఎన్నో సద్గుణాలకు నిలయం జాగర్లమూడి కుప్పుస్వామి వీరి ఆదర్శ జీవిత చరిత్రను తెలుగు పాఠకలోకానికి అంధిచాలన్న కోరికతో వెలగవెంకటప్పయ్య రాసారు.

ఏ విషయాన్నైనా దాని మంచి చెడులను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు చేసేవారు. తమకు వ్యతిరేక అభి ప్రాయాన్ని కూడా వినే ఓపిక అందులోని మంచిని మెచ్చుకోగల సౌజ న్యం వారి కున్నాయి.

జస్టిస్ పార్టీలో ఉండి ప్రజాస్వామ్య భావాల పట్ల గౌరవం కలిగి ఉండటం, ప్రజల అభిప్రయాల పట్ల గౌరవాదరాలు కలిగి ఉండటం బ్రాహ్మణేతర సభల్లో పాల్గొంటు బ్రాహ్మణులకు సహాయం చేయటం విజ్ఞుల ఎడ గౌరవభావం కలిగి ఉండటం అనేవి.జాగర్లమూడి వారికి పెట్టిన ఆభరణాలు.

రాజకీయ రంగంలో ప్రవేశించిన వారు స్వీయాభివృద్ధి కోసం ప్రజాహితాన్ని విస్మరించ రాదు. పదవికన్న పరులే ప్రధానంగా భావించారు (ముళ్ళపూడి తిమ్మరాజు)

---

1. వి, టి. శేషాచార్యులు. శ్రీమద్రామానుజ ఆళ్వారుల జీవిత చరిత్ర. పు. 1974.

దీనిలో . 1.చౌదరిగారి కుటుంబం 2.ప్రజాజీవనం 3.మహాదాత, 4.సాహిత్యాభిమాని, 5. వ్యక్తిత్వం 6. అభినందన అనే ఆరు అంశాలున్నాయి మొదటి విభాగంలో కారంచేడు గ్రామం అందులో ఉన్న జాగర్ల మూడి వంశీయులు తాత చౌదరి / తండ్రి లక్ష్మయ్య (1862) తల్లి రంగమ్మ వీరు యార్లగడ్డ వంశీయులు. వీరికి 1892 సెప్టెంబరు 16న కుప్పుస్వామి జన్మించారు. వీరికి ఆదిలక్ష్మమ్మ గారితో వివాహమైంది. వీరిపుత్రులు గూర్చి కుప్పుస్వామి గారి బాల్యం బాధ్యతల గూర్చి వర్ణించారు (23). వీరికి రాయప్రోలు సుబ్బారావు సహధ్యాయి.

రెండో ప్రకరణం ప్రజాజీవనంలో గుంటూరు మండల ప్రాచీన చరిత్ర 1915 నాటికి కుప్పు స్వామి గారు ఈ జిల్లాలో ప్రముఖ వ్యక్తిగా ఎదిగిన విధం , జిల్లా బోర్డు అధ్యక్షులుగా (27) ఎన్నిక కావటం తన రాజకీయ పార్టీ యైన జస్టిస్ పార్టీని ఎదిర్చి దాని నిర్ణయానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజలను మిత్రుడైన దుగ్గిరాల కోసం చేరాలపేరాల మునిసిపాలిటి రద్దు కోసం కృషిచేసారు. బ్రాహ్మణేతర ఉద్యమం వారు నమ్మిన విషయానికి కట్టు పడే వ్యక్తిగా చిత్రించారు.

ఎంత పరిపాలనా దక్షుడైనా ఎంత ధనం ఉన్నా దాతృత్వం లేకుంటే దానికి అందం లేనట్లే, కుక్కకి కొబ్బరికాయ దొరకినట్లే. వీరు పహాదాత ప్రకరణంలో వంశపారంపర్యంగా, స్వార్జితంగా వచ్చిన ధనాన్ని దుర్వినియోగం చేయక మంచి వ్యక్తిత్వంతో ఎందరికో దాన ధర్మాలు చేసారు. నిరతం అన్న దానం చేసిన విధం . 1936 అక్టోబరు 28,29లో వచ్చిన చీరాల తుఫాన్, 1925లో ఒంగోలు కరువు సమయంలో తన కోశాగారం తలుపులు

తెరచి కరువు కోరల్లో చిక్కిన కొందరినైనా రక్షించారు. ఉన్నవ దంపతులు స్థాపించిన శారదా నికేతనం బాలికల పాఠశాలకు సంవత్సరానికి 13 బస్తాల ధాన్యాన్ని స్వామి సీతారాం స్థాపించిన వినయాశ్రమంకు నామ మాత్రమ్గా 99 సంవత్సరానికి 25 ఎకరాలను (38-39), చీరాల పేరాల ఉద్యమంలో దుగ్గిరాల వారికి అప్పట్లో 5000 రూపాయలు ఇచ్చారు (41), 1918 కమ్మ హాస్టలు స్థాపనకు, దాని పోషణకి మొదలైన అంశాలు వారి వ్యక్తిత్వానికి చిహ్నమైన దాతృత్వాన్ని చక్కగా వర్ణించారు.

నాల్గవ ప్రకరణలో కుప్పుస్వామిగారికి గల సాహిత్యాభిరుచి, సాహిత్య సేవను వర్ణించారు.

రాయప్రోలు, త్రిపురనేని (కవిరాజు), కొప్పరపు సోదరకవులు, కార్యంపూడి రాజమన్నారు (వీరు కుప్పుస్వామి తాతగారు, చౌదరి గారికి ఆస్థాన పండితులు) మాధవ స్వామి పై శతకం చెప్పించారు. 1894, 1971 ముద్రించ బడింది. సముద్రాల రాఘవాచార్య, కొసరాజు (53), గూడవల్లి, రామబ్రహ్మం , శివశంకర స్వామి, తమ్మల ఏటుకూరి (56), నవయుగ కవి చక్రవర్తి జాషువా (57) వంటి సహిత్య మూర్తులకు ఇతోధికంగా తోడ్పడ్డారు.

జాషువాకు విద్యాభాసం పూర్తికాలేదు పైగా ఉభయ భాషా ప్రవీణ లభించలేదు. అయ్యప్పటికి బాపట్లకు రప్పించి, ఎగ్జంషన్ ఇప్పించి ఉపాధ్యాయులుగా నియమించారు.

నూరం బదారులం గౌరవించె నుగదా

ప్రాణమ్ముగల నాల్గు పద్యములకు (58)

ఆంధ్ర మాతా ఎవరమ్మ నీ కొడుకన్న/దరహాసమున చూప దగిన వాని

దాతలలోన నుత్తముడేతడను వాద/మున కాదిపదవి గైకొనిన వాని

కడుపు చల్లంగను గన్న భాగ్యపురాణి/మునివాసము గుంటూరు మండలమ్ము

పండిత సత్యనారాయణ చౌదరి వంటి ఎందరికి (57) సహాయ పడిన విధానాన్ని హృద్యంగా వర్ణించారు.

ఐదవ ప్రకరణలో ఒక పెద్ద రైతుగానే జీవించారు/స్నేహశీలి గానే బ్రతికారు/ రైతు బాంధవుడు గానే వెళ్లబుచ్చారు/ అజాత శత్రువు అని పించుకున్నారు/ రసహృదయంతో రంజిల్ల జేసారు / ఒక పరిపూర్ణ మానవునిగా బ్రతికారు (62) వంటి వారి వ్యక్తిత్వానికి ఆదిరూపం పొందటకు కారణమైన అలవాట్లు , ఆచారాలు ఆంధ్ర రత్న వంటి మిత్రులు, తను తన వంటివి. రైతుబాంధవుడుగా, అజాత శత్రువుగా వారి కీర్తి ప్రతిష్టలు ఆర్జించిన విధానం వారి ఉదార హృదయత మొదలైన అంశాలు ఇందులో వర్ణించారు.

కనుసన్న మెలగు వారిని మాత్రమే వేళ

కాఠిన్యత వహించి కసరుబోక, ఉభయులను

తృప్తి పరచు దురుహకట్టె హృదయ

పీఠమ్మునందు తావీయ బోక, పాలనమ్మున

నేర్పు గన్నర చుమయ్య గొప్పగుణముల

ఆసామి కుప్పుస్వామి (69)[1]

మహా మనీషి ఎమ్.ఎన్.రాయ్ :

పర్చూరు ప్రాంతానికి చెందిన కొల్ల సుబ్బారావు ప్రముఖ హేతువాది ఈయన రాసిన జీవిత చరిత్రమే మహామనీషి ఎమ్.ఎస్.రాయ్ అన్న గ్రంథం .

బాల్యం నుండే కరడుగట్టిన జాతీయ వాదిగా విప్లవ వాదిగా ఎదిగి, ఆంగ్లేయుల్ని సాయుధ పోరాటం ద్వారా దేశం నుండి పారద్రోలాలని, ఆయుధాల కోసం విదేశాలకి పారి పోయారు. ఆసియా, అ మెరికా, ఐరోపా ఖ ండాల్లోని ఆయా దేశాల స్వాతంత్ర్యోద్యమాలతో ప్రత్యక్ష సంబంధాం గల వ్యక్తి ఎమ్.ఎన్.రాయ్. రష్యా అధినేత లెనిన్ వీరి తాత్వీక జ్ఞానాన్ని కొనియాడారు. అంతర్జాతీయ క మ్యునిస్ట్ ఉద్యమాల్లో ధ్రువతారగా విరాజిల్లి, తన జీవితానుభవం నుండి సేకరించి నవ్య మానవతా వాదాన్ని ప్రపంచానికి అంధించారు. మానవుడు తన అపార మేధాశక్తితో, కర్తవ్య దీక్షతో, సత్యానిష్టతో, మహోన్నత విజ్ఞాన శిఖరాలను అందుకోగలడో మానవేద్రనాథ్ రాయ్ జీవితం నిరూపిస్తుంది.

ఈ విధమైన ఆదర్శవంతమైన రాయ్ జీవితాన్ని తొలిసారి తెలుగువారికి పరిచయం చేసిన ఘనత కొల్ల సుబ్బారావుకి దక్కుతుంది. నవ్యమానవతా వాదానికి లోనై రాయ్ సమక్షంలో ఆయన మార్గనిర్దేశంలో కొంత కాలం జీవించారు సుబారావు. రాయ్ పుట్టుక నుండి చనిపోయే వరకు ఆయన ఆలోచనల్లో వచ్చిన మార్పుల్ని చక్కగా దర్శింపజేసారు.

---

1. తెలగా, వెంకటప్పయ్య. భాగవర్ల మూడి కుప్ప స్వామి చౌదరి. ఏ. 1934.

అంతర్జాతీయ కమ్యునిజ సంస్థతో పత్రికా వ్యాస కర్త, బహుభాషావేత్తగా, డెమక్రటిక్ పార్టీ స్థాపకునిగా రాయ్ జీవితాన్ని, ఆయన రాజనీతిని, తాత్విక జీవితాన్ని అంధించారు రచయిత. రాయ్ స్థూల జీవిత చిత్రణ ఈ గ్రంథం.[1]

శ్రీ రమణ చరితామృత సారము:

వోలూరి హనుమజ్జానకి రామ శర్మ కృష్ణభిక్షు రాసిన శ్రీ రమణలీల ఆధారమ్గా శ్రీ రమణ చరితామృత సారము అనే గద్య కావ్యం రాసారు.

రమణ మహర్షి జీవితము, ఆత్మానుభూతి, జగజ్జనక సమాగమము, అరుణగిరి నివాసము, మాతృసేవ, ఉపదేశము అనే అంశాలున్నాయి. రమణ జీవితాన్ని తత్వాన్ని సంగ్రహంగా రాసారు.

దీనిలో రమణా శ్రమ విశిష్టతని ఇక్కడకు వచ్చి వ్యర్థంగ వోయే వారు ఎవరులేరు? ఏ ఆధ్యాత్మిక వాసనలు లేని వారికి సత్సాంగత్యం కలుగుతుంది. సచ్చింత ఇది వరకే గల వారికి భక్తులవుతారు. భక్తులైన వారు జ్ఞాన మార్గం అవలంభిస్తారు. ఆ మార్గంలో ఇది వరకే ఉన్న వారు యోగులవుతారు అంటు నిరూపించారు రచయిత (19).[2]

శ్రీ రామ రక్ష - సర్వ జగద్రక్ష :

15-01-1978లో గూడూరులోని దివ్య జీవన సమాజం వారు పిలువగ వోలూరి హనుమజ్జానకి రామ శర్మ వెళ్ళి శ్రీరామ రక్ష - సర్వ జగద్రక్ష

---

1. కొల్లా, సుబ్బారావు. మహా మనిషి ఎమ్. ఎన్. రాయ్. గు౦. 1976.

2. ఓ, హ. జా. శ. శ్రీ రమణ చరితామృత సారము. శ. 1976.

అన్న అంశంపై ఉప న్యసించారు. దీన్ని శ్రీ రామ రక్ష పున్నా రావు ముద్రించారు. ఇది శ్రీరాముని జగదేశ్వరత్వాన్ని, సర్వలోకాలకు ఆయన రక్షణలో ఉన్నాయని రామాయణం ఆధారంగా నిరూపించారు. గ్రహించిన అంశాన్ని సూటిగా, స్పష్టంగా, ఉపపత్తులుఅలో నిరూపిస్తూ రాసారు. ఇది వీరి పాండిత్యానికి విషయ అవగానకు విషయ వివరణలో శక్తి చిహ్నం .

జాతి పురోగమనం :

జాతి పురోగమనం వచనంలో, సులభ శైల్లో అక్షరాస్యులీన బాలలకి, వయోజనులని దృష్టిలో పెట్టుకొని రాసింది. ఇందులో మొత్తం తొమ్మిది శీర్షికలున్నాయి. ఒక దాని కొకటి అంత: సూత్రంగా జాతీయ భావం కనిపిస్తుంది. మానవుని నుండి జాతి, జాతీయత, దేశం రూపొందేవిధం . భారతజాతి రవీంద్రుని మాటల్లో భిన్నత్వం, స్వాతంత్ర్యం కోసం మనవారు చేసిన త్యాగ పరంపర 1905 బెంగాలు ఉద్యమానికి ఊపిరి అయ్యి వందేమాతర గీతం . దాని పుట్టుక రచయిత పరిచయం వందేమాతరం .

ఎగరాలి ఎగరాలి మన జెండాలో జాతి నికేతనం రూపొందించిన పింగళి వెంకయ్య, దానికి పూర్వం ఉన్నా మన జెండాలు అలాగే తొలిసారి మెయిరంగ్ లో సుభాష్ బాబు నాటిన జెండా. జైహింద్ - చలో డిల్లీ అని సినదించిన ఆజాద్ హిందు ఫౌజ్ స్థాపకుడు సుభాష్ బాబు సినాదంలోని బలం . మేల్కొన్న జాతిలో 1947 ఆగష్టు 15న స్వేచ్ఛ లభించిన జాతి అయితే పైరిగిన బాధ్యతలు రాట్నానికి బదులు జెండాలో ప్రగతికి చిహ్నమైన చక్రం గూర్చి వివరించారు. స్వతంత్ర భారతం శీర్షికలో యంత్రాలకు బానిసలు కావద్దన్న

గాంధీ మొదలగు అంశాలు చక్కగా బాలలకి అర్థవయ్యే రీతిలో దేశభక్తి పెరిగే విధంగా రాసారు.(1)

దాక్షిణాత్య భక్తులు :

పంచద్రావిడాలుగ గణించబడే ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రాలలో జీవించి నిర్మల చిత్తంతో భగంవంతుడిని ప్రార్థించి ఎన్నో అద్భుత కార్యాలు చేసిన ద్రావిడ భక్తులని గూర్చి రాసింది. దక్షిణాత్య భక్తులు. ఆయా ప్రాంతాల్లో భక్తిని ప్రబోధన జేయటానికి సంగీత సాహిత్య సమ్మేళనంతో కీరనలు, పదాలు, గేయాలని ఆయా భాషల్లో ఎన్నుకొని విశేషకృషి చేసాయి. అటు వంటి వారిని, వారి చరిత్రని సుబోధకంగా సక్షిప్తంగా వివరించారు రావినూతల శ్రీరాములు గారు.

ఇందులో మొత్తం ఇరవై మంది ప్రముఖ భక్తుల చరిత్ర స్థూలంగా ఉంది. ఆంధ్ర దేశానికి చెందిన 1.త్యాగరాజు 2.నారాయణ తీర్థులు 3.భద్రాచల రామదాసు 4.అన్నమయ్య, 5.క్షేత్రయ్యలు కర్ణాటకకు చెందిన 6.పురందర దాసు, 7.విజయ దాసు, 8. గోపాల దాసు, 9. శ్రీ జగన్నాథ దాసు, 10. కనక దాసులు.

తమిళ, కేరళ ప్రాంతాలకు చెందిన 11.అప్పర్, 12.మాణిక్యం వాచకర్ 13. జ్ఞానసంబంధన్, 14. నమ్మాళ్వార్ , 15.కులశేఖరాళ్వారు, 16.స్వాతి తిరునాళ్ లు, మహారాష్ట్రకు చెందిన 17. జ్ఞానదేవ్, 18.తుకారాం , 19.కుమ్మరి గోరా, 20. నామదేవ్ ల గురించి ఇందులో సులభ

---

1. రావినూతల,శ్రీరాములు. బాలకీర్తనోద్గమనము. పై. 1982.

వ్యవహారికంలో రాసారు. పైగా అయా భక్తులకున్న విశిష్టత, ప్రత్యేకతని వారి రచనల్లో ఉన్న గొప్ప తనాన్ని సుబోధకంగా వర్ణించారు. (1)

కల్లూరు మనీషీ :

ఏ విషయం పైనైనా ఇంగ్లీషు ముక్కా దొర్ల కుండా ధారాళంగా మాట్లడ గలిగిన వారు, రాజకీయ, సాహిత్య, కళారంగాల్లో విశేషకృషి చేసిన వారు, సర్వతో ముఖ ప్రతిభాశాలి శ్రీ కల్లూరి సుబ్బారావు గారు వీరు అనంతపురం సూరప్ప, పుట్టమ్మలకు 1897 మే 25న జన్మించారు. వీరి తండ్రి కరణం . వీరు విద్యాభ్యాసం హిందూపురంలో సాగింది. వీరు చిన్న నాటి నుండి ఉత్సాహంగా అన్ని కార్యకలాపాలలో పాల్గొనే వారు. 1913లో హిందూపురానికి అనిబీసెంట్ వచ్చి ఉప న్యసించినప్పటి నుండి దేశభక్తి బీజాలు పడ్డాయి. ఆ తరువాత వీరు గాంధీ 1918లో బెంగుళూరు వచినపుడు, అతని పిలుపు మేరకు మెట్రిక్యులేషన్ విద్య కు స్వస్తి చెప్పి (రాజకీయ రంగం) దేశ సేవలోకి దిగారు. 1921 మార్చి 3న బెజవాడ సభలకి (అ.భా.కం) రాయల సీమ నుండి వీరొక్కరే పాల్గొన్నారు (7.2), రాయలసీమలో శిక్ష పొందిన తొలి రాజకీయ ఖైదీ (8).

వీరి నాయకత్వంలో రాయలసీమలో ఉప్పు సత్యాగ్రహం బాగా ఊపందుకొంది. అక్కడ ఉప్పు తయారికి అవకాశం లేదు కాబట్టి కల్లు నిషేధానికి కృషి చేసారు, ఫలితం దీనికి 9 నెలల జైలు శిక్ష

ఆంధ్ర రాష్ట్ర, విశాలాంధ్ర ఉద్యమాల్లో ఉత్సాహంగా పాల్గొని వాటి ఏర్పాటుకి కృషిచేసారు. కేసవ పిళ్లై పేరు మీదగా పాఠశాలని స్థాపించారు.

---

1. రా.శ్రీ.రా. దాక్షిణ్యాత్యుల భక్తి. అనంతపురం. 1982.

కాంగ్రేస్ సంస్థకు ఆనంతపురంలో స్వంత భవనాన్ని ఏర్పాటు చేశారు. రు ప్రకాశం, కల్లూరి వార్లకి మంచి స్నేహం . వీరిద్దరి జీవితాల్లో సంఘటనలు జీవిత విధానం ఒకే విధంగా ఉంటుందని చెప్పవచ్చు అది నిరాడంబరం , తమకున్న ఆస్తుల్ని సమాజం కోసం వినియోగించి పేదరికాన్ని ఆనందంగా అహ్వానిచటం 1937 ఎన్నికల్లో వీరు ఎన్నికైన 1921-42 మధ్య జరిగిన అన్ని ఉద్యమాల్లో చెరసాలలో నివాసం చేసారు ( ). విశాలాంధ్ర ప్రాంతీయాభివృద్ధికి ఇతోధికంగా కృషి చేసారు. 1973 డిసెంబరు హిందుపురంలో భారత కుటీరం స్వగృహంలో ఉన్నారు. ఇంతటి ఉదారమైన చరిత్రని సులభ శైలిలో, శిష్టవ్యవహారికంలో యువతని ఉత్తేజితులను చేయటానికి, దేశసేవకు అంకితమివ్వటనికి ఈ గద్య కావ్యం రాసారు. వీరు సమకాలికుల రాజకీయ నాయకులతో వోల్చటం (టంగుటూరి) ఆ నాయకులతో సంబంధాలు. వారి ఉత్తేజకరమైన వీర గాథలు, వారిజీవితాల్లో జరిగిన మరుపు రాని సంఘటనలు, వారి నోటి నుండి వచ్చి అ మృత ప్రాయమైన వాగ్ఝరిని చక్కగా శ్రీ రాములు గారు ఉదహరించారు.

ఉత్తేజరకమైన రచన, ఉదాహరణ : కొందరు వ్యక్తులు గొప్ప వాండ్లుగా జన్మిస్తారు. మరి కొందరికి లోకులు గొప్పతనం కట్టబెట్టడం జరుగుతుంది. ఇంకా కొందరు తమంతట తామే గొప్పవాండ్లవుతారు.

కడపట నెప్పిన పద్ధతిననుసరించి కృషి చేసి గొప్పవాడైన వ్యక్తి కల్లూరి సుబ్బారావు.

19 శతాబ్దపు ప్రారంభ దినాలలో పల్లె ప్రజలు కలసిమిలసి జీవించే వారు. ఒకరి నొకరు పేర్లు పెట్టి పిలుచుకునే వారుకాదు అప్పా, అక్కా,

బావా, మామా అనే మాటలతో చుట్టరికపు వరసలు సూచిస్తూ ఆదరంగా పలకరించు కొనే వారు.

కులాల ఊసు అసలే లేదు ( ) ఇది నాటి గ్రామీణ వాతావరణ వర్ణన. సుబ్బారావు గారు మావా వక్త, ఆతడు చిన్నపుడు చెడుగుడు ఆడుతూ వందేమాతరం అంటూ కూత పెట్టేవారంటే వారి దేశ భక్తికి నిదర్శనమైంది (పు:3).

వీరు ప్రతి అంశానికి చక్కని శీర్షికలు, ఉప శీర్షికలు పెట్టటం పాఠకులకు విషయ స్పష్టతను చేకూర్చుతుంది. దూరా న్వానికి తావే లేదు. నల్లేరుపై నడకలా చక్కగా రచనా శైలి సాగుంతుంది.

వీరు ఉప న్వాస ధోరణి నాటి కట్టమంచి వారు ప్రశంసించారు.

మొదటి విభాగము తరువాత ఆచారము, ఆ తరువాత నే ప్రచారము అని ప్రచారం గూర్చి తన పద్ధతిని అందరికి అనుసరణీయ పధతిని చూయించారు.①

పేదల పెన్నిధి కేశవ పిళ్ళై :

సార్థక నామధేయం రాయలసీమ, చరిత్ర పుటల్లో గుత్తి అన్న రెండు ఉప శీర్షికల్లోని రాయలసీమని జీవితాన్ని గుత్తి దుర్గానికి ఉన్న ప్రాధాన్యత తెలుస్తుంది.

ఆర్కాటు జిల్లాలోని పట్టు గ్రామంలో వేంకటాచలం పెళ్ళి, సుబ్బమ్మ దంపతులకు 1860లో రెండో సంతానంగా కేశవ పిళ్ళై జన్మించారు.

---

1. కా. శ్రీ. రా. కల్లూరుమనె శ్రీ. ఎ. 1984.

పట్టు కేశవ పిళ్ళె గుత్తి కేశవ పిళ్ళెగా మారటం లేదా రూపొందటమే ఇందులోని ఇతివృత్త చరిత్ర. వీరికి 1880లో సెకండు గ్రేడులో పరీక్ష అయ్యింది (1-5)

నిష్పాక్షికమైన నిజాయతీయైన న్యాయవాదిగా పేరు తెచ్చుకున్నారు. జిల్ల బోర్డు మెంబరుగా 1885 డిసెంబరు 28న బొంబాయ్లో గోకుల్ దాస్ తేజ్ పాల్ సంస్కృత కళాశాలలో దాదాభాయి నౌరోజి అధ్యక్షతన జరిగింది జాతీయ కాంగ్రెస్ సభకు రాయలసీమ నుండి హాజరైన ఏకైక వ్యక్తి, 1918లో కాంగ్రేస్ నుండి బయటకి వచ్చిన వారి దేశభక్తిని శంకించాల్సింది లేదు. కాంగ్రేస్ కార్యకర్తలకు ఎప్పుడు సేవచేసేవాడు హంపన్న అనే రైల్వే గేటు కీపరు. ఇద్దరు స్త్రీలను కాపాడినందుకు సిపాయిలు కల్చగా మరణించిన ఆవీరుని స్తూపాన్ని వీరే ఏర్పాటు చేయించారు.

వీరు గుత్తి ప్రాంతంలో జరిగే ప్రతి ప్రభుత్వ చర్యను దుశ్చర్యల్ని హిందూ పత్రికకు రాసేవారు (13).

దక్షిణ అ మెరికాలో బ్రిటీష్ ఆక్రమణలో ఉన్న బ్రిటన్ గయానా భారతీయుల విముక్తి 1922 ఉద్యమం చేసారు. వారు పిళ్ళె గారిని కూలీ సింగ్ అని పిలిచారు. రావు బహద్దూరు (1913), దివాన్ బహద్దూర్ (1917-25) కమాండర్ ఆఫ్ ది బ్రిటీష్ ఎంపైర్ అని బిరుదులిచ్చిన కూలీ సింగ్ నే గర్వంగా చెప్పుకునే వారు. వీరికి మాతృభాషపై అపారమైన గౌరవం (16,17) సర్వ మతాల సారాన్ని ఎరిగినవారు. దివ్య జ్ఞాన సమాజంలో 1884లో చేరారు వీరు జైళ్ళ, అడవుల సంస్కరణను అధికంగా కృషి చేసారు. ప్రభుత్వంలో ఉంటూ ప్రజా సేవకు అంకితమైన (కుప్పుస్వామి వంటి వారిలో) వారిలో వీరు ఒకరు.

1882 జన సంఘం స్థాపించి సదరు 40 సం|| లు పనిచేసి ప్రాతాభివృద్ధికి కృషి చేసారు.(1)

అచల రమణుడు :

భారత దేశంలో అచల సంప్రదాయం ప్రాచీనమైంది. అరుణాచలంలో వెలసిన రమణ మహర్షి జీవిత విశేషాలు. వారి తాత్విక ఉద్దేశాలు, వారి భక్తజన వ్యాప్తికి సంబంధించిన అంశాల్ని గద్య కావ్యంగా శ్రీ రాములు గారు రాసారు.

ఈ గ్రంథంలో రమణ మహర్షి భగవద్గీతలో ప్రబోధించిన మోక్ష మార్గాలు కర్మ, భక్తి, యోగ, జ్ఞాన అనే నాలుగు మార్గాలు వీనికి చరిత్రలో 19-20 శతాబ్దం మధ్య ప్రతినిధులనదగినవారు గా చంద్రశేఖర సరస్వతి స్వామి, రామకృష్ణ పరమహంస, అరవిందులు, రమణ మహర్షిలు. రమణుడు ఎన్నుకున్న జ్ఞాన మార్గం విశిష్టమైంది. దీని గూర్చి వివేకానందుడు విశేషంగా వివరించాడు. ఇవన్ని పరస్పరం ఆశ్రితమైన వంటారు రచయిత.

రమణుడు 1879 డిసెంబరు తిరుచ్చిలో అలగమ్మ, సుందరం అయ్యర్ దంపతులకి జన్మించిన దగ్గర నుండి 1950 ఎప్రిల్ 14 రాత్రి చనిపోయే వరకు ఆయన ప్రస్థానం , ఆయన ప్రభావం గూర్చి వర్ణించారు.

ఆయనకున్న భూతదయ, వేదలపైగల మమకారం , ఆశ్రమ స్థాపన మొదలైన అంశలున్నాయి. ఆత్మ గురువు, దైవం సమానర్థకాలని ఆయన చేసిన బొధనలు. తన కన్నా అరుణాచలం , రమణుడు, అరుణాచలం అవిభాజ్యాలు. శిలారూపమైన రామణుడే అరుణాచలం . మన

---

1. రా.శ్రీ. వేదల పెన్నిధి కోవెవల్లి. సె. 1985.

ప్రకృతిలో ఉన్న అరుణాద్రియే రమణుడు అంటారు. రావినూతల శ్రీరాములు గారు.(1)

జగద్గురు మధ్వాచార్య : శ్రీ మధ్వ భారతి, ప్రబంధ పరమేశ్వరుడు ఎర్రన మహాకవి త్యాగరాజు జీవిత సుధ వంటి జీవిత చరిత్రలని ఆకొండి విశ్వనాధం రాసారు. వీరు బహుగ్రంథకర్త. వీరిది ఒంగోలు. తెలుగు, హింది భాషల్లో ఎమ్.ఎ.లు విశేష పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథం రాసి పట్టా పొందారు.

వీరి రచనల్లో నాకు లభించినవి రెండు , జగద్గురు మధ్వాచార్య, ఎర్రన్నపై రాసినవి. తుళువ దేశం పాలకుడైన మయూరవర్మ ఆస్థాన పండితుడు మధ్య గేహ భట్టు వీరు ఆంధ్రులే. నడిమింటి వీరి స్వస్థలం . వీరి ఇంటి పేరుని సంస్కృతీకరించి మధ్యగేహుడనటం వల్ల, అదేపేరు స్థిరపడింది. ఈయనకు ఐదవ తరం వాడు మధ్వాచార్యులు. ఆచార్యుల వారు తండ్రి మధ్య గేహు, తల్లి వేదవతి. వీరికి ఐదుగురు సంతానం నాల్గవ వానిగా అనంతుని దయవల్ల వాయుదేవుని అంశలో వాసుదేవు డు జన్మించారు. ఈయన పుట్టుకనుండు బలశాలి, బాల్యంలో వేదాది శాస్త్రాలు అభ్యసించి తల్లిదండ్రుల అనుమతితో అభ్యున్నత ప్రేక్షాచార్యుని గురువు ముందు సన్యాసం స్వీకరించారు. గురువుగారు ఆనందతీర్థులని నామ కరణం చేసారు. మధ్వాచార్యుల గురువు అద్వైతి. అనంద తీర్థులు ద్వైతి. తన సిద్ధాంత స్థాపన కోసం రెండు సార్లు జైత్ర యాత్ర చేసారు. ఎనిమిది పీఠాలు స్థాపించారు. 35 గ్రంథాలు రాసారు. ద్వైత మతం స్థాపించి శంకర, రామానుజుల సరసన చేరారు. అ మూల్యమైన వీరి జీవితాన్ని తెలుగు వారికి విశ్వానాధం పరిచయం చేసారు.(2)

---

1. రా.శ్రీ.రా. అచల రమణుడు. వాడిపత్రి. 1980.
2. ఆకొండి, విశ్వనాథం, జగద్గురు మధ్వాచార్యులు. ఒం. 1983.

ప్రబంధ పరమేశ్వరుడు ఎర్రన మహాకవి : అన్న గ్రంధాన్ని ఆకొండి విశ్వానాథం గారే రాసారు. శంభుదాసుడు ఈ జిల్లా వారే. ఆయన జీవితాన్ని ఇందులో వర్ణించారు రచయిత. దీనిలో 1.ఎర్రన జీవిత సంగ్రహం 2.ప్రబంధ పరమేశ్వరుడు శంభుదాసు బిరుదుల విశిష్తత, 3. గుడ్లూరు పుణ్యక్షేత్ర వర్ణన, చారిత్రక విశేషాలు , 4. రి.నెం . 154/84 ఒంగోలు అన్నదానిక్రింద ఏర్పడిన ఎర్రన పీఠం ఏర్పాటు. దానిలో తన పాత్ర 28,29,30/1/1983లో పీఠం ప్రారంభోత్సవాలు పాల్గొన్న తెనుగు లెంక మరుపూరి వంటి పెద్దలకు జరిగిన సనానాలు అనే అంశాల్ని సులభశైలిలో రచయ్త వర్ణించారు.[1]

అనుములపల్లె శ్రీజీవన మూర్తి స్వాములవారి జీవితచరిత్ర :

అనుముల పల్లె శ్రీ జీవన మూర్తి స్వాముల వారి జీవిత చరిత్ర ; అనే జీవిత చరిత్ర గ్రంథాన్ని ఏలం పుల్లయ్య రాసారు. జీవన మూర్తి స్వాముల వారిది గుంటూరు జిల్లా గురజాల మండలంలోని ముత్యాలమ్మ పాడు గ్రామం . కాసిమయ్య, నాంచారమ్మ లకు క్రీ.శ 1822 సంవత్సరంలో జీవకారుణ్యుడనే ముని వర ప్రభావంతో జన్మించారు కాబట్టి జీవన మూర్తి అని పేరు పెట్టారు. చిన్న నాటి నుండి వీరికి దైవ భక్తి ఎక్కువ. సాధారణ చదువుపై ఆసక్తి లేదు. వివాహం మాని, సన్యాసం స్వీకరించి, లోక సంచారం చేస్తూ గిద్దలూరు తాలూకాలోని అనుముల పల్లె గ్రామానికి వచ్చారు. ఇక్కడి ప్రజలకు ఎన్నో మహిమలు చూపి, శేష జీవితాన్ని ఇక్కడే గడిపి జీవ సమాధి అయ్యారు.

ఈ సమాధిపై మఠం నిర్మించారు. ప్రతి ఐదు సంవత్సరాలకి ఒక సారి మాఘమాసం , శుక్ల పక్షం , సోమవారం రోజున ఇక్కడ గొప్ప తిరున్నాళ్ళు చేస్తారు. ఈ జీవిత చరిత్ర కర్తది కూడా అనుముల పల్లె గ్రామం .

---

1. ఓ, వి. నా. ప్ర. ప. ఎ. చ. సం. 1984.

ఇక్కడి బడిలో ఉపాధ్యాయులు. పుల్లయ్యగారు దీన్ని వచనంలో సులభ శైలిలో రాసారు. మధ్య మధ్యన గేయాలు. పూర్వుల ప్రోక్తమైన శ్లోకాలు చేర్చటం వల్ల గ్రంథ ప్రామాణికత సంతరించుకుంది.[1]

పోకూరి జీవన గమనం : గ్రంథకర్త కొండెపి కోటేశ్వరరావు . జీవిత చరిత్రల్లో సాధారణంగా మహాపురుషుల జీవితాన్ని చిత్రిస్తారు. కాని ఈ గ్రంథంలోని వ్యక్తి సాధారణ కార్యకర్త జీవితాన్ని వర్ణించటం గమనీయం 24-01-1934లో వేంకటా సుబ్బయ్య, మంగమ్మలకు వేంకటేశ్వరులు జన్మించారు. వీరు చదివిన విద్య చాలా స్వల్పం . విద్యకంటే జీవితాన్ని చదివిన వ్యక్తి, స్వాంతర్యోద్యమ కాలంలో జన్మించి చిన్న నాడే రాజకీయాల్లో చేరి కాంగ్రేసు, కార్యకర్తగా కొనసాగుచూ, నిస్వార్థ జీవితం గడిపిన వీరు ఈ ప్రాంత ప్రజలకి చిరపరిచితులు.

ఇక్కడ రాజకీయాలకు అతీతమ్గా రైతు సంఘాలు స్థాపించి రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. వీరు వొగాకు బోర్డుకు పని చేసారు. వెలుగోడు ప్రజెక్టు గూర్చి జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు. ఇసుక భూములకు నీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లారు కాంగ్రేస్ కిసాన్ క న్వీనర్ గా పని చేసారు. ఇప్పటికి పోరాట పటిమతోనే జీవిస్తున్నారు. ఏ పార్టి అయినా సిద్ధాంతానికి కట్టుబడని కార్య కర్తలుంటే పేకమేదలా కుప్పకూలి పోతుంది. నేటికి కాంగ్రేసు ఆశయాలే ఊపిరిగా జీవిస్తునారని రచయిత కోటేశ్వర రావు గారనటం గమనించవచ్చు. ఒక కార్యకర్త జీవితాన్ని ఆదర్శవంతంగా వర్ణించటం రచయ్త కుగల సిబద్ధతకు సిదర్శనం .[2]

---

1. ఏ లం, పుల్లయ్య. అనుములపల్లె జీవన మూర్తి సాహేబుల వారి జీవిత చరిత్ర. వి. 1994

2. కొండపి, కోటేశ్వరరావు. పోకూరి జీవనగమనం. పీం. 1997.

బీరక నాగయ్య గారి జీవిత చరిత్ర :

అందరికి జీవితాలుంటాయి. కొందరివే చరిత్రగతిలో నిలిచి దేశ సేవకు, సమాజ సేవకు అంకితమై ప్రజల మనస్సులపై చరగని ముద్ర వేస్తాయి. అయితే వీరి పరిధి కూడా మనం తీసుకోవాలి. బీరక నాగయ్య బీరక వంశలో 40 మంది దాకా వైద్యులున్నారంటే ఆ వంశం వంశపారంపర్యంగా వైద్య వృత్తిని నమ్ముకొని సమాజానికి సేవ చేస్తున్నారు. బీరక నాగయ్యా ప్రజారోగ్యం కోసం ఆయుర్వేద వైద్య వృత్తిని అవలంభించారు. వీరు బ్రతికి ఉండగానే ఈ గ్రంథాన్ని రాయటం వారికి చూపించటం నిజమ్గా అదృష్టమే. వీరి స్వచ్ఛమైన సేవకు ఈ గ్రంథం ఒక మచ్చుతునక. దీనిలో వీరి బాల్యాన్ని, విద్యాభ్యాసాల్ని సమాజానికి వారు చేసిన సేవని. వీరికి తోడ్పడిన స్నేహితులు, వారి ఉత్తర, దక్షిణ భారతదేశ యాత్ర మొదలైన అంశాలలో చక్కని సులభమైన శైల్లో చంపూ పద్ధతిలో కడెము వేంకట సుబ్బారావు గారు రాసారు. నాగయ్య ప్రభావం పరిమిత మైనా ఆదర్శ ప్రాయమైంది. వీరు దేవాంగపురి, జాండ్రపేట, వేటపాలెం చీరాల చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకి వీరి సేవలందాయి. వీరి వంశీయుల సేవలు అందుతున్నాయి. వీరు మిత్రులు భట్టం వీరన్న గారువీరికి అన్నివిధాల సహాయం చేసారు.

నాగయ్యా గారి తల్లి నాగమ్మ తండ్రి బాపయ్యగారు.

నాగయ్యా గారికి బాల్యం లో వివాహమయింది. వీరికి గృహ పోషణ, విద్యా కాంక్ష, వైద్యం , నెనతవృత్తి రెండు పనులు చేసారు. వీరి మామ గారు నీలకంఠరావుగారు, వీరు వైద్య విద్వాన్ పట్టా పొందారు(4)

జీవిత సాహిత్య చరిత్ర , స్వీయచరిత్ర లను ప్రకాశం జిల్లాకు చెందిన రచయితలు సాహితీ విలువలతో, లక్షణబద్ధంగా రాయడంలో కృతకృత్యులయ్యారని పరిశోధన వల్ల తెలుస్తుంది.

1. క, వెం. సు. రా. బీరక నాగయ్య జీవితచరిత్ర - చీ. 1996.

పదకొండవ అధ్యాయం

విమర్శ

విమర్శ:

రచయితకు సునిశిత విమర్శనా శక్తి, వివేచనజ్ఞానం ఉండటం ఎంతైనా అవసరం. భావవ్యక్తీ కరణకు పద్యం కంటే గద్యం సులభ సాధ్యం.నేటి సాహిత్య జగత్తులో గద్య రూపమైన వ్యాసం విమర్శన రచన ప్రధాన పాత్ర వహిస్తుంది. భాషా సౌభాగ్యం, భావ సౌదర్యంలో, వస్తు సంపదలో, రూప విస్తృతిలో వైవిధ్యం వొంది రమణీయంగా రాణిస్తుంది. ఒక సమగ్ర విషయాన్ని స్వల్పకాలంలో, హృదయానికి హత్తుకునేట్లు, విచక్షణ, వివేచన జ్ఞానం, ఆనందానుభూతి ఆత్మ లోకన శక్తి యూక్తి, యూక్తంగా తర్కసహంగా వివరించే గుణం విమర్శన వ్యాసానికే దక్కుతుంది.[1] ప్రకాశం జిల్లాలోను ఎంతో మంచి ప్రతిభావంతమైన వ్యాస కర్తలు, విమర్శకులు ఉన్నారు.

రామదాసు:

ఇది మిన్నికంటి గురు నాథ శర్మ రాసిన తొమ్మిది ప్రకరణాల విమర్శనా గ్రంథం. కంచర్ల గోపన్న తల్లిదండ్రులు, జననం, గోత్రం, వంటి వివాదస్పద విషయాలు., ఆయన తండ్రి మరణం, రామభక్తుడుగా ఎదగటం, ఆదెమ్మతో వివాహం వారికి లింగయ్య శర్మ జననం. తొలిసారి గోలకొండ నవాబుని దర్శించుట. భద్రాచలం రామాలయ నిర్మాణం చేయాలని కోవటం. దుర్భరదారిద్ర్యం, రల్లిమరణం, రెండో సారి గోలకొండకి వోయి పింగళి మాదన్న ప్రాపుతో భద్రాచల తహిశీలుదారుగా నియామకం రామాలయ నిర్మాణం. తానీషా భార్య హిందువుల వ్యతిరేకి, అయిన సితారా ముస్లిం అధికార్లని కూడ గట్టుకొని హిందూ అధికార్లని పీడించుట ఆరులక్షల శిస్తు కట్టలేదని తానీషాకి పిర్యాదు చేసి రామదాసుని పట్టి బంధించుట 12 సంవత్సరాల గోపన్న జైలు జీవితం పూర్వ జన్మ పాప ఫలంగా చిత్రించారు. రాముడు లక్ష్మణ సమేతుడై తానీషాకి జన్మ

---

1. వి, అంకయ్య: సాంకేత్య చంద్రిక. సం. 1973. పు: మలనుడి.

రామోజీ, రుక్మోజీలుగా ముస్లింల వేషంలో వచ్చి వరహాలు చెల్లించి గోపన్నని విడిపించుట, తానీషా భక్తి ప్రత్తులతో యధాపిధంగా గోపన్నని సియమించుటతో ముగుస్తుంది. మాదన్నతో గోపన్నకి బంధుత్వం లేదని గోపన్న, రామదాసు ఒకరేనని రామదాసుని బంధించడానికి 'సితారా' యేకారణం అని సప్రమాణంగా పరిశోధనాత్మకంగా దీన్ని రాసారు. (1)

సమకాలీనత ఇందులో స్పష్టంగా కనిపిస్తుంది. రామదాసు దాశరధీ శతకం, కీర్తనలు, పోతన భాగవతం, సుమతీశతకం, మధుచరిత్ర ఆదిగా గల కావ్యాల్లోని పద్యాల్ని సందర్భోచితంగా గ్రహించి విమర్శన గ్రంథంలో ఉత్సుకతని స్థాపించి నవలస్థాయికి చేర్చారు. సులభ సుందరమైన గ్రంధశైలి వీరిది.

నన్నేచోడకవి చరిత్ర :

మానవల్లి రామకృష్ణకవి ఏ ముహూర్తంలో నన్నిచోడుని కుమార సంభవ కావ్యాన్ని ప్రకటించారో నాటి నుండి తెలుగు సాహిత్య చరిత్రలో కల్లోలం ఆరంభమైంది. నన్నేచోడుని మీద జరిగిన చర్చోప చర్చలు తెలుగు సాహిత్యంలో ఏకవి పైన జరగలేదు. ఈయన కాలం, భాషా స్వరూపం, కావ్య మర్యాదలను విమర్శించని తెలుగు విమర్శకులు లేరు. నన్నేచోడకవి చరిత్ర ఇక్కడి ఉలవపాడు గ్రామానికి వెంకట కృష్ణారెడ్డి రాసిన విమర్శన గ్రంథం. దీనిలో నన్నేచోడుని జీవితాన్ని, దేశ, కాల, కావ్య రచన పద్ధతులని సప్రమాణంగా విశ్లేషణాత్మకంగా విమర్శించారు.

కవుల చరిత్ర రచనకు పీఠికలు శాసనాలు ఆధారంగా గ్రహిస్తారు. వీటితో పాటు ఆయా కవుల కావ్య గతమైన వ్యక్తిగత రచనను ఉపయోగించి కవుల చరిత్ర రాయవచ్చు అని నూతన ప్రతిపాదన చేసి దానికి అనుగుణంగా నన్నేచోడుని కాలాన్ని జీవిత విశేషాలను ఈగ్రంథంలో కృష్ణారెడ్డి నిరూపించారు.

---

1. మిన్నికంటి, సుబ్బనాథ శర్మ. రామదాసు. పే. 1935.

తన జీవితం మొత్తాన్ని నన్నెచోడుని కుమారసంభవానికి అంకితం చేసిన విశేష విమర్శకులు దేవరపల్లి వారు. నన్నెచోడుని గీతికాలము, టెంకణాదిత్యకలి 1939 నుండి ఆంధ్రభూమి, భారతి, ఆంధ్రపత్రిక, త్రిలింగ వంటి పత్రికల్లో నన్నెచోడుని పై రాసిన వ్యాసాలు, నన్నిచోడునిపై వీరు చేసిన పరిశోధన కృషికి నిదర్శనాలు.

దేవరపల్లి వారు ఆంధ్ర సాహిత్యంలో సమస్యలు అన్న అ ముద్రిగ్రంథం రాసారు. తెలుగు సాహిత్యంలో ఇంతవరకు సమస్యల్ని పరిష్కరించటానికి ప్రయత్నించారు. (1)

తిక్కన కావ్యశిల్పము:

ఈ తిక్కన కావ్యశిల్పము అనేగ్రంథాన్ని కేతవరపు వేంకట రామకోటి శాస్త్రి, బిరుదు రాజు రామరాజు పర్యవేక్షణలో, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో, 1960లో సమర్పించిన సిద్ధాంత వ్యాసం.

ప్రకాశం జిల్లాలో పరిశోధన ప్రక్రియలో విశేష కృషి చేసిన వారిలో వీరు ప్రసిద్దులు ఈప్రాంతానికే కాదు యవదాంధ్ర దేశం గర్వించదగిన పరిశోధకులు.

ఈయన తిక్కన కావ్య శిల్పము- తత్వము అన్నా పట్టా అంశంపై పట్టాపొందినప్పటికి తిక్కన కవ్యశిల్పము అనే ముద్రించారు. కవిత్రయంలో తిక్కనకు విశిష్ట స్థానముంది. అయన కావ్యశిల్పం మహా సముద్రం వంటిది. వీరు సహృదయ విమర్శకులు కాబట్టే గ్రహించిన అంశాన్ని సప్రమాణంగా నిరూపించారు.

ఈయన పరిశోధన గ్రంథంలో ఆగక, కాలాను గుణంగా భవాలు మార్చుకుంటూ సాహిత్య విద్యార్థిగా పరిణిత పరిశోధకుడిగా పర్యవేక్షకునిగా విమర్శకునిగా, ఉప న్యాసకులుగా బహుముఖీ నమైన ప్రజ్ఞతో తమ కీర్తి కాయాన్ని ఈలోకంలో నిలిపారు.

---

1. దేవరపల్లి, కృష్ణారెడ్డి. నన్నెచోడకవి చరిత్ర. ము. 1951.

2. గొ, వ. రా. ప్రబ. సా. ప్ర (సంపు:2) · పు: 61.

కేతవరపు వారి మరణాంతరం వీరు చేసిన కృషి వృధాపోనికుండా 1992 నుండి సంవత్సరానికి ఒకగ్రంథం చొప్పున వారి పుత్రిక కాత్యాయని విద్మహే ముద్రిస్తూ వస్తున్నారు. అవి

మళ్ళీ క న్యాశుల్కం గురించి(1992), నాటక విశ్లేషణ (1993), విశ్వనాథ వైఖరి (1995), ఒకేఇద్దరము(1996) అభ్యుదయ వాద సాహిత్య విమర్శన దృక్పథం (1997), కవిత్వం సమాజం క్రిస్టోఫర్ కాడ్వెల్ విశ్లేషణ (1998), భరతీయ సాహిత్య శాస్త్ర - భిన్న సంప్రదాయాలు-దృక్పథాలు (1999).

నైమిశము:

కేతవరపు వేంకట రామకోటిశాస్త్రి రాసిన ఆరు వ్యాసాల సంకలనం ఈ నైమిశము. ఇవి భారతి స్రవంతి, ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికల్లో 1954, 1955లో అచ్చు అయినవి. ఈ వ్యాసలని శాస్త్రి రోజుల్లో రాసినవి.

ఘటికాచల మాహాత్మ్యం స్థల మహాత్మ్యం దీనిలో కావ్యకళ నిరూపణ కంటే భక్తిభావ నిరూపణకే ప్రాధాన్యం. ఇది తెనాలి రామకృష్ణుని చివరి రచన. దీన్ని ఎవరికి ఉద్దేశ్యపూర్వకంగానే అంకితం చేయలేదని నిరూపించారు. ఇందులో దవాలాముడు, నారదుని జన్మ వృత్తాంతం, సప్త ఋషులు, వైఖానసులు హరిని దర్శించడం అనే కథలు ఉన్నాయి. వీని ఔచితీ, అనౌచితిని, కథకథనాన్ని విమర్శనాత్మకంగా చర్చించారు.

వీరు గురజాడ క న్యాశుల్కము నాటిక రూపకమర్యాదలకు లోనగనివి, అసలు ఆలక్షణాలే లేనిది. కథ, సన్నివేశం, పాత్రలు, రచన అనే

అంశాల్ని విపులంగా చర్చించి ఒక్క హాస్యం తప్ప మిగిలినవి ఏవి సమర్థంగా పోషించలేదు అని నిస్పాక్షికంగా చెప్పారు.

కవిత్రయం వారు భారతాన్ని ఏపద్ధతిలో దర్శించి రాసారో దానిని దర్శించి తెలుగు భారతం కావ్యేతిహాస జాతికి చెందింది అని నిరూపించిన వ్యాసం ఆంధ్రభారత విమర్శనము సంస్కృత భారతం, తెలుగు భారతం జీవలక్షణాలే వేరంటారు.

గేయం పుట్టుక, అభివృద్ధి, దాని ప్రయోజనం మొదలైన అంశాలని చర్చించిన వ్యాసం ఆంధ్రగేయ వాఙ్మయము గురజాడ శ్రీ శ్రీలు దాని వ్యాప్తికి కృషి చేసిన వారని, ఆధునికులు పద్యం రాయ రాక గేయం రాస్తున్నారు. విషయ పరిశీలన వస్తు సాక్షాత్కారం పూజ్యం అంటూ నిశితంగ విమర్శించారు. అలంకారికుల శ్లోకాలని ఏకరువు పెట్టక కవిత్వం కావ్యం వేరు వేరు అని నిరూపించిన వ్యాసం కవిత్వము-కావ్యము. (1)

ఆశుకవితలు: అవధానములు - చాటువులు :

ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమి వారు 1975 సంవత్సరంలో జరిగిన ప్రపంచ తెలుగు మహా సభలను పురస్కరించుకొని ఆంధ్రభాష సాహిత్యం కళ మొదలైన వివిధ అంశాలపై గ్రంథాలు రాయించారు.

ఆవిధంగా కేతవరపు రామకోటీ శాస్త్రిచే ఆశుకవితలు అవధానములు- చాటువులు అన్న గ్రంథాన్ని రాయించారు. చతుర్విధ కవితారీతుల్లో ఆశుకవిత ఒకటి. దాని ద్విముఖాలే అవధాన చాటు కవిత్వాలు. వీని స్వరూప స్వభావాలు తెలుగు సాహిత్యం ప్రారంభం నుండి ఆధునిక కాలంవరకు గల ఆశుకవిత్వాన్ని చాటువుల్ని పరిచయం చేసారు.

---

1. కే. కా. కో. శా. సైద్ధాంతిక వ్యాసము. పే. 1961.

కాల ప్రవాహంలో ప్రాధాన్యత తగ్గుతున్న పద్య ప్రక్రియ బ్రతికించు కోవాలంటే ఇటువంటి గ్రంథాలు దోహద పడతాయి.(1)

నాటక విశ్లేషణ:

ప్రాచ్య పాశ్చాత్య నాటకాలపై కేతవరపు రామకోటి శాస్త్రి రాసిన వ్యాసాల సంకలనం నాటక విశ్లేషణ. ఇందులో ఆరు వ్యాసాలున్నాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 1952-1953 ఏం.ఏ. విద్యార్థిగా క న్యాశుల్కం లో అగ్ని హోత్రావధానుల పాత్ర ధరించినప్పటి మండే వీరిలో నాటక రంగం పై ఆసక్తి కలిగింది.

నాటకం స్వరూపం స్వభావం, పాత్రలు, నటన మొదలగు ఎన్నో ప్రాధమిక అంశాలను నాటకం అంటే అనే వ్యాసంలో చర్చించారు. ఉత్తర రామ చరితము, ముద్రారాక్షసము, హా మ్లేట్ అనేవి వ్యాసాల పరిధిని దాటిన విమర్శన రచనలు. ఈమూడు నాటకాలని విశ్వవిద్యాలయంలో బోధించేపుడు విద్యార్థుల కోసం రాసుకున్న నోట్సు ఈ వ్యాసాలు. ఉత్తర రామచరితము, ముద్రా రాక్షసము చరిత్ర అవగాహన చేసుకుంటే వాళ్ళకి తెలియని మానవ సామాజిక రజకీయ జీవితం ఉండదు అంటారు. అంటే సమకాలీన సామాజిక రాజకీయ జీవిత అవగాహన వీటి వల్లన కలుగుతుందని నమ్మకం.(2)

అభ్యుదయ వాద సాహిత్య విమర్శన దృక్పథం:

ఈ అభ్యుదయ వాద సాహిత్య విమర్శన దృక్పథం రామకోటి శాస్త్రి 1976-1979 మధ్య జాలంలో అలంకారశాస్త్రి అధ్యాపకునిగా విద్యార్థులతో చర్చించి రాసిన పదకొండు వ్యాసాల సంకలనం.

---

1. కే. రా.కో. శా. ఆశు కవితలు: అవధానములు – చాటువులు. ఏ. 1975.
2. కే.రా.కో.శా. నాటక విశ్లేషణ. ఏ. 1993.

ఇది అభ్యుదయవాద సాహిత్యాన్ని విమర్శించే పద్ధతిని గూర్చి చెప్పదు. అంతమాత్రమే అయితే దీని పరిధి చాలా తక్కువ సాహిత్య విమర్శనా దృక్పథానికి అభ్యుదయ వాదం విశేషణం కావటం వలన సాహిత్య విమర్శనా దృక్పథాల్లో ఒకటిగా అభ్యుదయ వాద సాహిత్య విమర్శన దృక్పథం విస్తృత ప్రాతి పదికను సంతరించు కొంటుంది. ప్రాచీన ఆధునిక, పద్య గద్య, ప్రక్రియ భేదాలతో నిమిత్తం లేకుండా మొత్తం సాహిత్యాన్ని విశ్లేషించ గలిగ్గ సాహిత్య విలువలను నిర్ధారించ గలిగిన పరమ ప్రయోజన కార సాధనమవుతుంది అంటూ వీని పరమోద్దేశాన్ని కాత్యాయని విద్మహే స్పష్టపరచారు.③

భారతీయ సాహిత్య శాస్త్రం. భిన్న సంప్రదాయాలు - దృక్పథాలు:

భారతీయ సాహిత్య శాస్త్రం సంప్రదాయాలు దృక్పథాలు అన్న పుస్తకం 1970-1990 మధ్య సుమారు ఇరవై సంవత్సరాలు, అలంకార శాస్త్ర విషయాలపై కేతవరపు రామకోటి శాస్త్రి రాసిన వ్యాసాల కూర్పు.

ఇందులో రెండు భాగాలున్నాయి. కావ్య కళా తంత్రము , మొదటి భాగం. దీనిలో ప్రజ్ఞ ప్రసాదము, కావ్యాత్మ జ్ఞానము, బు తంభర అనే మూడు శీర్షికల క్రింద సాహిత్య శాస్త్ర విషయ వివరణ వాఖ్యానం ధ్వని సిద్ధాంతానికి సంబంధించింది. సాహిత్య ప్రస్థానాల్లో వీరికి ఇష్టమైంది. ధ్వని సిద్ధాంతం. ధ్వని ప్రత్యేకతని ఈ భాగంలో నిరూపించటానికి ప్రయత్నించారు.②

సాహితీ వ్యాసాలు:

1976-1981 మధ్య రాసిన బూదరాజు రాధకృష్ణ వ్యాసాల సంకలనం ఈ సాహితీ వ్యాసాలు. ఇందులో పన్నెండు వ్యాసాలున్నాయి.

---

1. కే, రా. కో. శా. అభ్యుదయ వాద సాహిత్య విమర్శన దృక్పథం. వి. 1997.
2. కే. రా. కో. శా. భారతీయ సాహిత్య శాస్త్రం: భిన్న సంప్రదాయాలు-దృక్పథాలు. వ. 1999.

తొలిరెండు వ్యాసాలు గురజాడ పై వచ్చిన వాదాల తీవ్రతని పివరించేవి. అభ్యుదయ సాహిత్య నేపద్యాన్ని త్రికాలాల్లో అభుదయ సాహిత్యం, సంఘచరిత్ర సాహిత్య చరిత్రలకు గల సంబంధాన్ని స్పష్టంగా సిరూపించాలంటూ భారతీయ సాహితీ ధోరణులు అపరష్కృత సమస్యలు వ్యాసాలు రాసారు.

భాషలో సౌలభ్యం, భావంలో స్పష్టత ఛందస్సులో స్వాతంత్ర్యం వలన పద్యాల్లో సర్వత్రా కనిపించాలని వచన పద్యాలు కొన్ని సూచనలు వ్యాసాన్ని గాధ సప్తశతి కావ్యం ప్రక్రియని నాటి ఆచారవ్యవహారాలని పివరిస్తూ ఆపేరుతోనే వ్యాసం రాసారు. ఉద్యమాలు వానిపై వచ్చిన వాదోపవాదాలను సమ న్వయిస్తూ రాసారు. తెలుగులో కవితా విప్లవాలు: ఒక పరిశీలన వేల్చేరువారి సిద్ధాంతం పై రాసిన వ్యాసం.

సాహిత్య విమర్శ గూర్చి కాకుండా సాహిత్యంలో విమర్శ ప్రధానంగాగల కావ్యాలను "విమర్శకావ్యాలు" పై రాసిన విమర్శనా వ్యాసం. సాహిత్యానికి జవం జీవం జీవద్భాషని వాడటమే అది రాసిన సజీవ భాషా ప్రయోగం సాహిత్యానికి జీవం అన్న వ్యాసం ఇందులో ఉన్నాయి. ప్రతి వ్యాసం అభ్యుదయ చైత న్యంతో కార్యకారణ సంబంధంతో శాస్త్రీయ పద్ధతిలో, సరళశైలిలో రాసిన విమర్శనా వ్యాసాలు ఇవి.[1]

వ్యాసమాలిక:

కప్పగంతల మల్లికార్జున రావు నాటక కర్తగా కథ, నవల రచయితగా పరిచితులు. వ్యాసమాలిక ద్వారా నాటకరంగాన్ని, నాటకాలని విమర్శనాత్మకంగా, విజ్ఞానదాయంగా చారిత్రక దృష్టితో విశ్లేషణ చేసిన పరిణత నాటక విమర్శకులుగా దర్శనమిస్తారు.

---

1. బూ. రా. కృ. సాహిత్య వ్యాసాలు పై. 1990.

ఈ వ్యాసమాలికలో ఆధునిక తెలుగు నాటక రంగం తెలుగు సాహిత్యం నాటక పోటీలు, జడ్జిమెంట్ అనే మూడు భాగాలు ఉన్నాయి. వీనిపైన పందొమ్మిది వ్యాసాలు ఉన్నాయి.

నాటక రంగ అలంకరణ, ప్రాచీన భారత, గ్రీకు నాటక రంగాలు, వాటీ అలంకరణ, ఆధునిక పాశ్చత్యధోరణులు, ప్రతీక వాద, మెలో డ్రామా మొదలైన వాని వివరణలున్నాయి. ఆధునిక నాటకాల్లో సంగీత పాత్ర, చతుర్విద అభినయాలు, నాటక పోటీల ఉద్యమం, ప్రయోగాత్మనాటకాలు, బళ్ళారి రాఘవ ఆదర్శాలు, నవభారత నిర్మాణంలో నాటకాల పాత్ర వంటీ అంశాల సమ న్వయం చేసారు.

రెండవ భాగంలో ఇతివృత్తం, సమకాలీన జీవన సమస్యలు కథలు ఎలారాయాలి, తెలుగులో మంచి కథలు లేవా అనే అంశాలున్నాయి. నాటకాలను ఏవిధమ్గా జడ్జిచేయాలో మూడవభాగంలో చర్చించారు. అ మలాపురంలోని శ్రీచెన్న మల్లీశ్వర కళాపరిషత్ లో ప్రదర్శించిన నాటక నాటికల పిలుపైన వివరాలు చివరలో పొందుపరచటం పరిశోధకులకు ఉపయోగించేది.①

తెలుగు నాటకరంగం - నూతన ధోరణులు - ప్రయోగాలు:

తెలుగు నాటకరంగం - నూతన ధోరణులు ప్రయోగాలు అన్న అంశాన్ని కందిమళ్ల సాంబశివ రావు, యస్. గంగప్ప పర్యవేక్షణలో నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో సమర్పించిన సిద్ధాంత వ్యాసం. వీరి స్వగ్రామం పర్చూరు సమీపంలోని నాగభైరవ పాలెం.

తెలుగులో నాటకాలు, నాటికలు వేల సంఖ్యలో వచ్చాయి. కాని వాని పైన విమర్శ అంతగా రాలేదు. వచ్చిన విమర్శాలను వేళ్ళ మీద లెక్కింపవచ్చు. విశేషంగా నాటకరంగంపై కృషి చేసిన వారిలో పి.యస్. ఆర్.

---

1. కె, మ. కా. శ్లోక మాలిక. కా. 1988.

అప్పారావు ప్రముఖులు. వారి తెలుగు నాటక వికాసము ప్రామాణికమైంది. 1880-1940 మధ్య కాలంలో వచ్చిన నాటకాలు ఉన్న రచన తెలుగు నాటక వికాసం సమగ్రమైన పరిశోధన ఆతరువాత రాలేదు.

సాంబశివరావు నాటక రచన ప్రారంభం నుండి నేటికాలం వరకు గల నాటకాలు, నాటికలు వాటిలో ఆయా రచయితలు చేసిన ప్రయోగాలు గూర్చి చేసిన సమగ్ర పరిశోధన ఈ పుస్తకం. అప్పారావు గ్రంథం తరువాత అంత ప్రామాణిక మైంది ఈ సిద్ధాంతవ్యాసం.

ఈయన ప్రాధమికంగా నటుడు, నాటక కర్త ప్రయోక్త ఈప్రక్రియ పై వీరికి ఉన్న అభిమానంతో ఈ అంశాన్ని పరిశోధనకి ఎంచుకున్నారు. ఈ సిద్ధాంత వ్యాసంలో ఆరు ప్రకరణాలున్నాయి. ఆరంభదశలో నూతన ప్రయోగ వైవిధ్యం, ప్రయోగ నాటకావిర్భావ హేతువులు, ఆధునిక నాటకంలో పాశ్చాత్య ధోరణులు ప్రయోగాలు- సమ న్వయం ఏ మెరుగులకీ ప్రస్థానం అనేవి.

ఏవైన పరిషత్తులు విశ్వవిద్యాలయం వంటివి చేయాల్సిన పనిని ఒక్కరు సంస్థలాగా చేయటం వారికున్న నాటక ప్రక్రియ పై గల ప్రీతి నిబద్దతని తెలియజేస్తుంది. ఎన్నుకున్నవిషయం విస్తృతమైంది. ప్రాచ్య, ప్రాశ్చత్య నాటక రంగ పరిచయం లేకపోతే ఇంతలోతైన పరిశోధనరాదు.

నాటక, ప్రహసానికి గల భేదాన్ని నాటకాల స్పర్శ, పాశ్చత్యదోరణులు, వానిని గ్రహించి మనవారు చేసిన ప్రయోగాలు నాటకరంగ భవిష్యదర్శనం ఈ సిద్ధాంత వ్యాస విశిష్టతలు.

ఇది నాటకకర్త, నటుడు, నాటక విమర్శకులకు, ఔత్సాహిక

పాఠకులకి విజ్ఞానాన్ని పంచగలదు. సాంబశివరావు తనకున్న అవకాశాన్ని అంది పుచ్చుకొని నాటక రంగానికి తెలుగు పరిశోధన వికాసానికి కృషిచేసారు.①

పద్మకోశము:

ఈ పద్మకోశాము పది సాహిత్య వ్యాసాల సంపుటి . ఈ పుస్తకాన్ని ధారా రామనాధ శాస్త్రి రాసారువీరికి గల పరిశోధనాసక్తి కి , ఉత్తమ విమర్శలక్షణానికి ఇవి నిదర్శనాలు

నాట్యవధానం కళలో నాట్యవధానం లక్ష్యం ,లక్షణం ధారా వారే !ఈ అవధానం లలితకళల సమాహారం .అలంకారశాస్త్ర కొత్త పోకడలకు ఆధునిక కాలంలో రామనాధశాస్త్రి రూపొందించిన ప్రక్రియ వివరాలు ఉన్నాయి . కవి సహృదయుడు రసానందం మొదలైన విషయాలు ఎల్లకాలం, ఎల్లదేశాల్లో ఉపయోగపడే శాశ్వతధర్మాన్ని "సాహిత్య ప్రయోజనం " అన్న వ్యాసం లో వివరించారు. " బళ్లారి రాఘవ " శతజయంతి ఉత్సవాల సందర్భంలో ఆయనలోని కళాకారుడిని ,నటుడ్ని ,దీనజనోద్ధరణ ,అత్యుత్తమ సంస్కారాన్ని నాటకరంగం బళ్ళారి రాఘవ వ్యాసంలో సాక్షాత్కరింప చేసారు.

ఈయన తెలుగు సాహిత్యంలో కృష్ణతత్వం అన్న అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. పైమూడు వ్యాసాలు కాక మిగిలిన నాకు నచ్చిన పారిజాత పహరణము ,ఎట్టన వర్ణనా వైశిష్ట్యం ,రామకృష్ణ రాధ ఎక్కిరాల వారిగోద నేను చదివిన ఉత్తమ గ్రంథాలు సిద్దేంద్రయోగి భామాకలాపం, త్యాగరాజు నౌకాచరిత్ర అన్న వ్యాసాల్లో అంతస్సూత్రంగా కనిపించేది కృష్ణతత్వం పరబ్రహ్మ స్వరూపమే. ఆయాకవుల వారి కావ్యాల్లో దర్శించిన కృష్ణ పరమాత్మని మధుర భక్తిని, సప్రమాణంగా నిరూపించారు. వీనిలో చాలా వరకు ఆకాశావాణి ప్రసారం చేసినవి.②

---

1. కే౦. సాం. శి. రా. తెలుగు నాటకరంగం నూతన ధోరణులు-ప్రయోగాలు. హై. 1995.

2. ధా. రా. నా. సా. పద్మకోశము. ఓం. 1982.

సాహిత్య చంద్రిక:

ఈ సాహిత్య చంద్రిక వి.అంకయ్య అలంకార శాస్త్రానికి సంబంధించి ప్రాచ్య, పాశ్చాత్య అలంకారి కుల లక్షణాలని సమీకరిస్తూ, తన అభిప్రాయాలను జోడించి రాసిన ఆరు వ్యాసాల సంకలనం ఇది. ఇవి సాహిత్య, సంగీత,నాట్యం అనే లలిత కళల విషయ పరిజ్ఞానం స్థూలంగా కలిగించేవి.

ఈ వ్యాసాలు మన విద్యార్థులకి సంస్కార లేపాన్ని ఇవ్వగలవు. వీరూ విద్యార్థులని దృష్టిలో ఉంచుకొని వీసిని రాసారు.

కళపుట్టుకకు దైవ సంకల్పమనే సంప్రదాయ ఆలోచనలో కళా సౌందర్యము - మానవుడూ వ్యాసం. లలితకళల్లో ఉత్కృష్టమైన సంగీత సాహిత్యల సామాజిక బాధ్యతని తెలిపేది. కవిత్వము - సంగీతము.

నిజమైన సత్యభామ ఎలా ఉండేదో ఈకాలానికి తెలిసే అవకాశం లేదు. కాని అంకయ్య పురాణ, ఇతిహాస, ప్రబంధాలలో గల శ్రీకృష్ణ, సత్యల కథలు ఎన్నుకొని మనముందు సత్యభామకి బొమ్మ గట్టించింది. సాహిత్యంలో సత్యభామ వ్యాసం ఆమె శృంగార మూర్తిని ఆపాత్రలో ని నేటి నవ నాగరిక స్త్రీ స్వభావాన్ని, సాహసాన్ని తన విమర్శనా దృష్టితో దర్శింప జేసారు.

కళప్రయోజనాన్ని తెలిపేది కలా కళ-నీతి; భారతీయ నాట్యకళ క్రమాభివృద్ధివికాసాన్ని భరతీయనాట్యకళ - వికాసములో భారతీయులకు ప్రత్యేకమైన వేదజ్ఞానం , అహింసా సిద్ధాంతం వంటి వాటి గూర్చి వివరించేది భారతీయ సంస్కృతీ-సాహిత్యాములు.[1]

---

1. వి, అంకయ్య: సాహిత్య చంద్రిక. సం: 1973.

ప్రకాశం రాయల సీమ కవుల చరిత్ర :

కవిశంకర శాస్త్రి కవి రాధాకృష్ణ [redacted] జిల్లా రాయల సీమ కవుల చరిత్ర అన్న గ్రంథాన్ని రాసారు. 1971లో ప్రకాశం జిల్లా ఏర్పడిన తరువాత కర్నూలు జిల్లా నుండి ఈ జిల్లాకి వచ్చిన గిద్దలూరు, కంభం, మర్కాపురం, ఎలుగొండ పాళెం బెస్తవారి పేట పరిసర ప్రాంతంలో ఉన్న నూట ముగ్గురు కవుల చరిత్రని ఈ పుస్తకంలో పొందు పరిచారు.

తెలుగులో కవుల చరిత్ర రాయటం గురజాడ శ్రీ రామమూర్తితో ఆరంభమైంది. ఆసంప్రదాయాన్ని కవి సోదరులు ఈ గ్రంథం ద్వారా కొన సాగించారు. ప్రసిద్ధులైన వారి గూర్చి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని ఉండదు. ప్రతిభ ఉండి అవకాశాలు లేక మరుగున పడిన కవుల పరిస్థితి, ఏమిటి? ఇందులో కవులని అకారాది క్రమంలో కూర్చారు. ఆయాకవుల రచనలు, వారి వంశం, జ్ఞాన స్థానం ఆది కవుల వివరాలు, వారి కావ్యాల్లో రసవంతమైన పద్యాలు ఉదహరిస్తూ సులభశైలిలో అందించిన విలువైన గ్రంథమిది. ఎప్పటి కప్పటికి ఇటువంటి రచనలు రాష్ట్రం నలుమూలల వస్తేగాని సమగ్ర తెలుగు సాహిత్య స్వరూపం అవగతం కాదు. వీరు చేసిన ఈకృషి ఆదరణీయమైంది.(1)

ప్రకాశం జిల్లా ప్రాచీనాధునిక కవులు:

తెలుగు సాహిత్య చరిత్ర నిర్మాణానికి గురజాడ శ్రీ రామమూర్తి కందుకూరి కవిత్వవేది, ఆరుద్ర, బి.నాగయ్య, జి.వీసుబ్రహ్మణ్యం వంటి వారు ఎందరో విశేషమైన కృషి చేసారు. ఇంకా చేస్తున్నారు. ఆక్రమంలో కవి రాధాకృష్ణ మూర్తి రాసిన కవుల చరిత్రయే ప్రకాశం జిల్లా ప్రాచీనాధునిక కవులు.

అద్దంకి అ మ్మిరాజు ప్రధానితో ప్రారంభమై సాయపడని వెంకటాద్రి నాయుడు చరిత్రతో ముగుస్తుంది. మొత్తం అర్వైఆరుగురు కవుల చరిత్రని అకారాది క్రమంలో రాసారు.

---

1. క, సం. శా. క, రా. కృ. మూ. (ప్ర. ఇ. కా. క. చ. మూ. 1982.

ఇందులో పరిశోధన మూడు విధాలసాగింది. 1. ప్రకాశం జిల్లా భూగోళ స్థితి పాలిత రాజ వంశాలు - ప్రధాన ఘట్టాలు. ఇది ప్రాచీన ప్రకాశం జిల్లా ప్రాచీన కవుల స్థలనిర్ణయానికి భూమిక 2. ప్రకాశం జిల్లా ప్రాచీనకవుల 3. ఆధునిక కవుల పట్టిక అనేవి.

వీనిలో రెండవ భాగమే ప్రధానమైంది. కవిరాధాకృష్ణమూర్తి లో దాగిన పరిశోధకుడి, విమర్శకుని సిగ్గుదేల్చింది. ఈ భాగంతోనే అభిప్రాయ భేదాలు వ్యక్తమయ్యే అవకాశం ఉంది. అయ్యలరాజు నారాయణ కవి, అల్లసాని పెద్దన , చింతల పూడి ఎల్లనార్యుడు, దగ్గుపల్లి దుగ్గన, పింగళి సూరన పిల్లల మట్టి పినవీరభద్రుడు, శ్రీనాధుడు, వేమన మొదలైన కవులు ఈజిల్లాకి చెందినవారని కృష్ణమూర్తి వారు సప్రమాణంగా ప్రతి పాదించారు. వీరిలోకనీసం శ్రీనాధుడు, వేమన, అల్లసాని వంటి వారి నివాసస్థలం గూర్చి అయినా భేదించేవారు ఉండకపోరు. అయినప్పటికి ఎంతో ధైర్యంతో కార్యాకారణ సంబంధాలు చూపిస్తూ తర్క సహంగా నిరూపిస్తూ దీన్ని రాసారు. శ్రీనాధుడు, నన్నెచోడుడు, పెద్దన, వేమన వంటివారి జన్మ స్థాలాల విషయంలో వీరు చూయించిన కంభంచెరువు కు సంబంధించిన చారిత్రక ఆధారాలు గంగప్ప, జానుమద్ది హనమచ్ఛాద్రి, కోల లెన్నా మలయ వాసిన వంటి విమర్శకుల మన్ననలు పొందాయి.

విషయం ఎంత గహనమైనప్పటికి దాన్ని వీరు చెప్పె విధానం సూటిగా మనసుకు హత్తుకునేట్లు ఉంది. చదివించే గుణం కలిగి ఉంది.[1]

ఎట్టన శ్రీనాధుల సూక్తి వైచిత్రి :

ఎట్టన , శ్రీనాధుల సూక్తి వైచిత్రి అన్న విమర్శనా గ్రంధాన్ని కవిరాధాకృష్ణమూర్తి రాసారు. ఎట్టన శ్రీనాధుల జీవితాన్ని వారి సాహిత్య తత్వాన్ని తులనాత్మకంగా గ్రంధంలో విమర్శించారు. సూక్తి, సూక్తి వైచిత్రి వారిలో

---

1. క, కా. వ్రా. మూ. ప్ర.పి.ప్రా.కే. పి. 1995.

సప్రమాణంగా ఉంది. ఎఱ్ఱన , శ్రీనాథుల సూక్తి వైచిత్రి వారిలో గల సామాన్య లక్షణాలు వారి కావ్యాల నుండి లక్ష్యలు ఇచ్చారు.

వారి పద్యాల ఎత్తుగడ, అనువాదం, కథా సందర్భం, వర్ణనా కౌశల్యం, మధు రోక్తులు, లోకోక్తులు మొదలగు అంశాలను పరామర్శించారు.

ఎఱ్ఱన, శ్రీనాథుల సాహిత్య తత్వం సూక్తి వైచిత్రిలో ఉందని, ఉక్తి వైచిత్రికి మూల మైన కుంతకుని వక్రతా సిద్ధాంతాన్ని ఇందులో పరిచయం చేసారు. వక్రోక్తి బేదాలైన వర్ణ, పదపూర్వార్ధ, పదపదార్ధ, వాక్య, ప్రకరణ, ప్రబంధ వక్రతలు ఎఱ్ఱన శ్రీనాథుల కావ్యాల్లో ఏవిధంగా ఉన్నాయో వానిలోని సారుప్యాలను పరిశీలించటం వీరిలోని పరిశోధకునికి నిరాజనాలు పట్టవలసిందే.

ఈవిధంగా తెలుగు సాహిత్యంలో ప్రబంధ ప్రక్రియకు ఊటకాలవలు త్రవ్విన ఇరువురు మహకవుల కవిత్వంలోని విశేషాలను సరళశైలిలో వివరించారు. కవిరాధకృష్ణమూర్తి 1983 ఒంగోలు పట్టణములో ఎఱ్ఱన పీఠం ఏర్పడిన సందర్భానికి స్పందిస్తూ దీన్ని రాసారు.①

దేవుల పల్లి కృష్ణశాస్త్రి :

భూసురపల్లి వేంకటేశ్వర్లు దేవుల పల్లి కృష్ణశాస్త్రి పై రాసిన మోనోగ్రఫ్ ఈగ్రంధం. దీన్ని కేంద్ర సాహిత్య అకాడమీ భారతీయ సాహిత్య నిర్మాతలు అన్న అంశంపై భారతీయ భాషల్లో రాయించిన మోనోగ్రాఫ్ ల్లో భాగంగా వచ్చిన గ్రంధమిది.

---

1. కే, చా. కృ. మూ. ఎఱ్ఱన శ్రీనాథుల సూక్తి వైచిత్రి. మా. 1985.

భావకవిగా పుట్టి, పెరిగి భావగీతాలాలపించి తెలుగు భావ కవితా ప్రపంచానికి అధినేతయైన కవి దేవులపల్లి కృష్ణశాస్త్రి. వారి జీవన సాహిత్య సౌరభాలకి సమప్రాధాన్యాన్నిచ్చి వేంకటేశ్వర్లు దీన్ని రాసారు.

సంప్రదాయం నుంచి చైత న్యవంతమైన శబ్దాలను ఏరుకోగలరు. సమాజం నుంచి ప్రేమ పూరితమైన సన్నివేశాలు తీసుకోగలరు. అవిరెండూ కలిపి కవిత్వంగా ఆవిష్కరించ గలరు. (పు: 71) తండ్రి నుంచి సంక్రమించిన సంగీత పరిచయం, గురువుల నుంచి వచ్చిన సాహిత్య వాసనలో ఉభయప్రధమైన భావకవిత్వాన్ని తెలుగులోకానికి అందించారన్న భూసుర పల్లి మాటలు కృష్ణశాస్త్రి. మూర్తిని కవితాస్వభావాన్ని స్పష్టంగ అవిష్కరింస్తున్నాయి.①

అమరుక కావ్యంలో ఆనంద శృంగారం:

క్రీ.శ. అవశతాబ్దానికి చెందిన అ మరుకుడు శ్రంగార రస ప్రధానమైన ముక్తక కావ్యం, అ మరుకం రాసాడు. ఈ కావ్యానికి సంస్కృతంలోనే ఇరవైకి పైగా వాఖ్యానాలు వెలువడ్డాయి. ఇంకా లక్షణ కర్తలు తమ లక్ష్మణ గ్రంథాల్లో ఇందులోని శ్లోకాలని లక్ష్యాలుగా ఉపయోగించారు. అంతటి విశిష్ట కావ్యం కాబట్టే దీనికి తెలుగు లోను పదిహేను అనువాదాలు వెలిసాయి.

తెలుగు అనువాదాల్లో వీరికి లభించిన శిష్టసర్వశాస్త్రి, గుట్టం వేంకట సుబ్రహ్మణ్యం, జయంతి రామయ్య పంతులు కావ్యాలని గ్రహించి తెలుగు సంస్కృత భాషలను ప్రత్యేక అంశాలుగా చదివే సాహిత్య విద్యార్థుల ప్రయోజనార్థం తులనాత్మకంగా అ మరుక కావ్యంలో ఆనంద శృంగారం అన్న గ్రంథాన్ని రాసారు.②

---

1. భూ. వెం. దేవులపల్లి కృష్ణశాస్త్రి. వెం. 1996.

2. కా. శి. రా. అమరుక కావ్యంలో ఆనంద శృంగారం. నెల్లూరు. 1994.

కవితా మహేంద్ర జాలం:

ఈ కవిత మహేంద్రజాలం గ్రంథాన్ని ప్రక్రియలో గల దత్తపదులు, నిషిద్దాక్షరులు గూడార్ధభరిత పద్యాలు గర్భ, బంధ కవిత్వం మొదలైన విశిష్ట విద్యావిలాసాలను ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలలో దాదాపు రెండున్నర సంవత్సరాలు ధారావాహికంగా తెలుగువారికి చవిచూపారు. వానికి ఇది పుస్తక రూపం.

తిక్కన విశేషాలతో ప్రారంభమై ముదిగొండా నాగ వీరయ్య శాస్త్రితో గ్రంథం ముగిసింది. ఆయా కవులు పద్య విద్యలో చూపించిన వి న్యాసాలను విశ్లేషిస్తూ హృద్యంగా సాగిన రచన కవితా మహేంద్ర జాలం.[1]

నాగభైరవ కథా కావ్యాలు:

వొలుకుల శివశంకర రావు ఎన్.శివదాసు మూర్తి పర్య వేక్షణాలో 1791 లో తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు శా, ఖలో సమర్పించిన సిద్ధాంత వ్యాస మే నాగ భైరవ కథాకావ్యాలు అన్న గ్రంథం.

ఈ సిద్ధాంత వ్యాసంలో ఐదు ప్రకరణలు ఉన్నాయి. కథాకావ్యాల క్షణాం ప్రాచీన, ఆధునిక కథాకావ్యలక్షణాలు కథాకావ్య ప్రక్రియ వికాసానికి నాగభైరవ కథా కావ్యాలు అయిన రంగాజమ్మ, కన్నీటిగాథ, గుండ్లకమ్మ చెప్పిన కథ అనేవి ఎంత వరకు దోహదం చేస్తున్నాయన్న విషయాలు విశ్లేషించారు. నాగభైరవ కథాకావ్యాలపై వచ్చిన సమగ్ర పరిశోధనా గ్రంథం సరళం, సులభమైన వ్యావహారిక భాషలో దీన్ని రాసారు. అనుబంధంలో నాగభైరవ జీవిత, సాహితీ పరిచయం చేయటం ముదావహం.[2]

---

1. ప్రసాదరాయ కులపతి. కవితా మహేంద్రజాలం. పై. 1998.
2. వొ. శి. శం. కా. నాగభైరవ కథాకావ్యాలు. పిం. 1992.

ఆంధ్ర వాజ్మయము - కృష్ణకథ :

ఈ ఆంధ్ర వాజ్మయము - కృష్ణకథ ధారా రామనాధశాస్త్రి కె.పి.అర్.నరసింహము పర్య వేక్షణలో ఆంధ్రవిశ్వ విద్యాలయంలో సమర్పించిన పరిశోధనా వ్యాసం. దీన్ని రెండు భాగాలుగా 1982 లో ముద్రించారు.

ఈ పరిశోధనా వ్యాసంలో మొత్తం ఐదు అధ్యాయాలున్నాయి. కృష్ణకథా గతాలైన అనేక అంశాల్ని ఆంధ్ర వాజ్మయంలోని ముఖ్య రచనలు ద్వారా సిరూపించారు. కృష్ణకథలోని శైశవ బల్యలీలలు,శృంగార కళ్యాణలీల, ధర్మసంస్థాపనము, భక్తానుగ్రహము, రాధాకృష్ణ సాహితి, కుటూంబ కథాసాహితి మొదలైన ప్రముఖ విభాగాలు తెలుగు కవ్యాల్లో ఎలా క్రమ పరిణామం చెందాయో, ఈ పరిణామంలో భిన్న కవుల చరిత్రని సాహిత్య, తాత్విక పరంగా వ్యాఖ్యానించారు.

ప్రపంచ సాహిత్యంలో నాయక పాత్రకు అధికమైన ప్రాధాన్యం ఉంది. జాతి తన సాముదాయక చైత న్యంలో కలిగే భిన్న భావ వికృతులని పరిణామాలని అందులో దర్శించి మురుస్తుంది. భారతీయ ప్రాచీన సాహిత్యంలో ఎందరో నాయకులున్నారు. వారిలో శ్రీకృష్ణ పాత్రలో భిన్న యుగాల్లో భిన్న భిన్న వికృతులను పరిణామాలను ఈ సిద్దాంత వ్యాసంలోపరిశోధించారు.

సాహిత్యాన్ని, జాతి వికాసాన్ని ఉత్తేజపరచిన ఆమహా నాయకుని దివ్య మానుషాతత్వాన్ని అనుశీలించారు. (పు: 284) తెలుగు సాహిత్యం కృష్ణకథని, ఆ నాయక పాత్ర క్రమ పరిణామం చారిత్రక జైన, బౌద్ద, క్రైస్తవ దర్శనాలు కృష్ణ తత్వాన్ని తమలో ఇముడ్చుకున్న తీరు, వర్ణ ఆశ్రమాది శాశ్వత ధర్మగోస్తంగా కృష్ణపాత్రని దర్శింప చేసారు.

కృష్ణుడు సామాజిక రాజకీయ నైతిక, లౌకిక పార లౌకిక సముచ్చయం యొక్క తేజ:పుంజం అని సిగ్గు తేల్చారు. దీన్ని ధారా వారు సరళ గ్రాంథికంలో రాసారు. ఎంతో గహనమైన విషయాన్ని తెలుగు సాహిత్య విరహంతో విదకే గోపిక వలె, ఎనో కష్టనష్టలకు ఓర్చి భక్తిభావంతో సత్యనిష్టతో చేసిన పరిశోధన ఈగ్రంధ్రం . ①

తెలుగులో అలం కార శాస్త్ర వికాసం:

వడ్డి బాలిరెడ్డి శలాక రఘునాథ శర్మ, పర్యవేక్షణలో, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, తెలుగు శాఖలో పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత వ్యాసం తెలుగులో అలంకార శాస్త్ర వికాసం వీరి స్వగ్రామం గిద్దలూరు సమీపంలోని సత్యవోలు గ్రామం.

ఇందులో అలంకార స్వరూపస్వభావాలు, సాహిత్య తత్వంలో అలంకార స్వరుపస్వభావాలు, శాస్త్ర సంగ్రహపరిచయం, అంధ్ర అలంకార శాస్త్ర పరిణామం, ఆంధ్రప్రతాపరుద్ర యశోభూషణం, సన్నిధానం వారి కావ్యాలంకార సంగ్రహ వాఖ్య అంధ్రకవులు అలంకారి భావాలు అనే ఏడు అధ్యాయాలున్నాయి. ②

బైబిలా? భావవాహినియా? ఏదిసత్యము:

ఈ బైబిలా? భావవాహినియా ఏది సత్యము? అన్న గ్రంథాన్ని సి.హెచ్.ప్రాన్సిస్ రాసారు. ③ వీరు వేటపాలెం గ్రామానికి చెందినవారు. బైబిల్ వేద పండితుడు బైబిల్ గ్రంథానికి వ్యతిరేకంగా వచ్చిన అనేక గ్రంథాలని వాదాలని ఖండిస్తూ సుమారు ఇరవైకి పైగా గ్రంథాలు రాసారు. వానిలో ఈగ్రంథంతో పాటు, శ్రీనివాసుడెవరు? బైబిలు సత్యవేదము-రక్షకుడు క్రీస్తే!! అన్న గ్రంథాలు మాత్రం లభించాయి.

---

1. ధా, రా.నా.శా. ఆంధ్ర వాఙ్మయము- కృష్ణకథ (ప్ర.భా). పం.1982.
2. వడ్డి, బాలిరెడ్డి. తెలుగులో అలంకారశాస్త్ర వికాసం. గుం.1995.
3. ప్రాన్సిస్, బైబిలా? భావవాహినియా? ఏది సత్యము? గుం.1993.

మల్లాది సుబ్బమ్మ 1983లో భావవాహిని అనే హేతువాద వ్యాస సంకలనాన్ని ప్రచురించారు. దీన్ని ఖండిస్తూ రాసిన విమర్శనా గ్రంధమే బైబిలా? భావవాహినియా? ఏది సత్యము? ఇందులో దేవుని పుట్టుక, వ్యక్తిసంబంధం, శాశ్వతశిక్ష, ప్రోటెస్టెంట్ శాఖ, యేసు పుట్టుక, వ్యక్తి సంబంధం, శాశ్వత శిక్ష, ప్రోటెస్టెంట్ శాఖ, యేసుక్రీస్తు వ్యక్తిత్వం వంటి ఉపశీర్షికలున్నాయి. హేతువాదం, నాస్తిక వాదాలకంటే ఆస్తికవాదం అందులో క్రైస్తవ్యం సత్యమార్గమని తను నమ్మి ఉపపత్తులు చూయిస్తూ తర్క సహంగా రాసారు.

శ్రీనివాసుడెవరు?

1991 లో శ్రీవెంకటాచలం మాహత్మ్యము చీరాలలో కొని చదివి అభూతకల్పనలతో అల్లందని భావించి, దానిలోని అంశాలని విమర్శిస్తూ ఫ్రా న్సిస్ రాసిన గ్రంథం శ్రీనివాసుడెవరు? తిరపతి గ్రామంలో పశువుల కాపరి వెంకటేసుడు, ఆయనకి బీ బీ నాంచారితో సంబంధానికి హత్య చేయబడ్డాడు. అటువంటి వారిని పూజించటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కపటపూజారుల స్వార్థమే శ్రీనివాసుని సృష్టి. కాబట్టి నిజ రక్షకుడైన క్రీస్తుని నమ్మమంటారు. బైబిల్ లోని ఎన్నో వాక్యాలను ఉదహరించారు. ①

బైబిల్ సత్యవేదము రక్షకుడు క్రీస్తే!!

ప్రపంచ మతగ్రంథాలని ఆపౌరుషేయాలు పౌరుషేయాలు అని రెండు విధాలు. ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి వేద వాజ్మయం తప్ప మిగిలిన పౌరుషేయాలని ప్రచారం చేసారు. వేదాలు ఋషులు చెప్పినవి కాబట్టి అవి పౌరుషేయాలు, వచనం లో చెప్పిన బైబిల్ అపౌరుషేయం అని కార్యకరణ సంబంధం చూపుతూ ఫ్రా న్సిస్ రాసిన గ్రంథం బైబిల్ సత్యవేదము

---

1. సి. హెచ్. ఫ్రా. శ్రీనివాసుడెవరు? సుం. 1993.

రక్షకుడు క్రీస్తే!! బైబిల్ లోని గ్రంథాలన్ని భగవంతుడు చెప్పగా పిని ప్రవక్తలు రాసిన వంటారు.

ఫ్రాన్సిస్ ఆంధ్ర సంస్కృత, ఆంగ్ల భాషలో విశేష పాండిత్యం ఉంది. ఎన్నో శాస్త్ర విషయాలు ఎరిగిన పండితురు తాను నమ్మిన సిద్ధాంతాన్ని ప్రతి గ్రంధంలో సప్రమాణంగా నోపపత్తికంగా విశ్లేషణాత్మకంగా రాసారు. ఎంత క్లిష్టమైన అంశానైనా తనకున్న అవగాహనతో లేశమాత్రంగా అవగాహనచేయిస్తారు.

బాబాలు దేవుని అవతార పురుషులా? యేసుక్రీస్తు-వీరబ్రహ్మమ్, ముక్తిదాత ఎవరు?, అయ్యప్పస్వామి ఎవరు?, తీర్దంతరింప జేస్తుందా? యజ్ఞము, యేసుక్రీస్తు ముత్యుంజయుడు, ఆనక్కతో యిలా చెప్పండి మొదలైన వి వీరి క్రైస్తవ సిద్ధాంత ప్రచార విమర్శనాగ్రంధాలు.

శుక్రనీతి - మానవనీతి:

కొల్లా సుబ్బారవు ఆయాకాలాల్లో రాసిన ఆరు వ్యాసాల సంకలనం ఈ శుక్రనీతి - మానవనీతి గ్రంథం. మనం ఏపని చేసినా అనే హేతువాద సిద్ధాంత నేపద్యంలో ఈ వ్యాసాలు వెలువడ్డాయి. వీటిలో హేతు వాదం పైన పిలువైన వివరణలు ఉన్నాయి.

ఏసమాజం అయినా వ్యక్తిని బలవంతంగా నైతిక పిలువలు నేర్పలేదు. మూక మనస్తత్వాన్ని విడనాడి వ్యక్తి ప్రధానంగా వ్యక్తికి నైతిక పిలువలు పొంపొందే మార్గా న్వేషణలో ప్రాక్తన మానవుని నుండి నేటి వరకు గల మానవ కృషిని త్రవ్వి అందులోని పిలువైన విషయాలను శోధించాలి అనే అంశాన్ని ప్రధానికరిస్తూ ఈ వ్యాసాలు రాసారు. కొల్లాసుబ్బారావు ఇంకా శాస్త్రీయ దృష్టి, రాజకీయాలలో నైతికత, పిటన్నిటిని మూల మైన హ్యూమనిస్ట్ విద్యావిధానం మొదలగు అంశాలు ఇందులో ఉన్నాయి.[1]

---

1. కొల్లా, సుబ్బారావు. శుక్రనీతి-మానవనీతి. -చి. 1984.

స్వామినేని హితసూచని పర్యాలోకనం:

ఈ స్వామినేని హితసూచని పర్యాలోకనం కర్త రావిపూడి వెంకటాద్రి 1994లో ఆంధ్రదేశంలో జరిగిన వివిధ సంఘటనలకు స్పందిస్తూ దీన్ని కవిరాజు త్రిపురనేని ట్రస్ట్ వారు పుస్తకంగా అందించారు.

మనం ఆధునిక యుగంలో, శాస్త్రీయ వెలుగులో జీవిస్తున్నాం కొన్ని కొన్ని సంఘటనలు మనం ఎక్కడ ఉన్నామో? మానవాభివృద్ధివైమైందో? అనే ప్రశ్నలు వేసుకోవాల్సిన సందర్భాలు వస్తున్నాయి. బాణమతి, చేతబడి, మొదలైన క్షుద్రవిద్యలు, నరబలి, జంతుబలి ఇంకా కొనసాగుతుంటే పై ప్రశ్నలు వస్తున్నాయి.

వీరేశ లింగం పంతులుగారు పుట్టకముందే సంఘంలోని ముడవిస్వాసాలని ఖండిస్తూ, అత్యంత నూతన భావాలతో వ్యావహారిక భాషలో స్వామినేని ముద్దు నరసింహానాయుడు రాసింది హితసూచని. అది చారిత్రకంగా మరుగు పడటానికి చరిత్రకారులే కారణం, దీన్ని రాసిన వారిని ఈజాతి మరచి పోయింది., అంటే ఎంత కృతఘ్నత మళ్ళీమూడనమ్మకాలు వెలుగు చూస్తున్న కారణంగా స్వామినేని వారి దృష్టి వారి కృషిని వారికి జరిగిన చారిత్రక అ న్యాయాన్ని ప్రతిబింబిస్తూ రావిపూడి వెంకటాద్రి వారు దీన్ని రాసారు. ఇందులో వీరు శాస్త్రీయ విద్య, వైద్యం, అశాస్త్రీయ స్పర్శలేది స్వర్ణముఖి, జంతు భాషలు లేవని, పిశాచాలు,భూతాలు, మంత్రాలు, తంత్రాలు దివ్య దృష్టి అతీంద్రియ జ్ఞానం మొదలైన ఎన్నో అంశాలను స్థూలంగా చర్చించారు.①

ప్రకాశం జిల్లా సాహిత్య ప్రకాశిక:

దొడ్డవరం గ్రామానికి చెందిన గోల్లపూడి ప్రకాశరావు ఈ ప్రకాశం జిల్లా సాహిత్య ప్రకాశిక గ్రంథ కర్త. ఇది ప్రకాశం జిల్లాలోని ఆధునిక

---

1. రావిపూడి, వెంకటాద్రి. స్వామినేని హితసూచని పర్యాలోకనం. చీ. 1994.

కవుల కావ్యాలను ఉద్దేశింది రాసిన సాహిత్య చరిత్ర. ప్రకాశరావు గారికి ప్రకాశం జిల్లా సాహిత్య చరిత్ర మొత్తాన్ని ఒకే సంపుట ంలో తేవాలని ఉన్నా ఆర్థిక కారణాల వలన దీనిని నాలుగు సంపుటాలుగా ముద్రించారు. ఈ నాలుగు సంపుటాలలో నుట డెబ్భై ఎనిమిది మంది కవులు తమ కావ్యాల ద్వారా తెలుగు సాహిత్యానికి చేసిన సేవను సమీక్షించారు.

గురజాడ శ్రీరామ మూర్తి,కందుకూరి వీరేశలింగం పంతులు వంటివారు తెలుగులో తొలిసారి కవుల చరిత్రను రాసారు. కవిత్వవేది, ఆరుద్ర వంటి వారు పై పెద్ద ల మార్గంలో పయనించి తెలుగు సాహిత్య చరిత్రను గ్రంథస్థం చేసారు. గొల్లపూడి ప్రకాశరావు ప్రకాశం జిల్లా సాహిత్య ప్రకాశికను సైమహనీయుల మార్గంలో రాసారు.

తెలుగు సాహిత్య చరిత్రలో ప్రసిద్ధకవుల గురించి తెలిసినంతగా సామా న్య కవుల గురించిన వివరాలు దొరకవు. 1971లో ప్రకాశం జిల్లా ఏర్పడిన తరువాత గొల్లపూడి వారు తను జన్మించిన ప్రాంత కవుల ముద్రిత, ఆముద్రిత అచనలను సంపాదించి వాన్పై తన పిలువైన అభిప్రాయాలను ఈ సంపుటాలలో వెలువరించారు. వీరు ఈ సంపుటాలలో ఇక్కడ పుట్టిన కవులతో బాటుగా, ఈ జిల్లా బయట జన్మించినప్పటికి ఇక్కడ ఉండి రచనలు రాసిన వారిని పరిగణలోకి తీసుకోవటం విశేషంగా చెప్పవచ్చు.

ఈ నాలుగు సంపుటాలను రెండు విభాగాలుగా చేయవచ్చు తొలి మూడు సంపుటాలు ఒక విభాగంగను , నాల్గవసంపుటం ఒక విభాగంగాను విభజించవచ్చు.

మొదటి విభాగంలో ప్రకాశం జిల్లాలో జన్మించి సాహిత్య కృషి చేసిన వారిని అకారాది క్రమంలో కూర్చికూర్చి వారి రచనలను, వానిలోని

విశేషాలను అవి ఏప్రక్రియకు చెందుతాయి. మొదలగు విషయాలను పరిచయం చేసారు. రెండవ భాగమైన నాల్గవ సంపుటం కూడా అకారాది క్రమంలో ఉన్నప్పటికి ప్రకాశాం జిల్లాలో జమించిన వారితో పాటు గా ఇక్కడికి వచ్చి సాహిత్యాన్ని సృజించిన వారిని పరిచయం చేసారు.

ఈ నాలుగు సంపుటాలలో గొల్లపూడి ప్రకాశరావు సమీక్షకులుగా వాఖ్యతగా అంకుశిత దీక్షతో స్వతంత్ర భావ ప్రకటన కర్తగా, తులనాత్మక పరిశిలనం చేసిన విశ్లేషకులుగా కనిపిస్తారు. ఇది కవుల చరిత్ర అయినప్పటికి తెలుగు సాహిత్యంలో వెలసిన ఎన్నో ప్రాచీన ఆధునిక ప్రక్రియలు చోటుచేసుకున్నాయి.

ఈ ప్రకాశం జిల్లా సాహిత్య ప్రకాశిక సంపుటాలు గొల్లపూడి ప్రకాశరావుని పరిశోధకులుగా, విమర్శకులుగా సాహిత్య చరిత్ర కారుడుగా నిలుపుతాయి. ①

జి.వి.యస్. సాహితీ సమాలోచనమ్ :

నేను అధ్యాపకుణ్ణీ, విమర్షకుణ్ణీ, పరిశోధకుణ్ణీ అని చెప్పుకునే జి.వి.సుబ్రహ్మణ్యం తెలుగు సాహిత్య విమర్షకులుగా చిరపరిచితులు. ఊయనను విమర్శకులుగా రాష్ట్ర కేంద్ర సాహిత్య అకాడమీలు గుర్తించాయి. వీరిలోని పరిశోధకుడిని, పింగళి లక్ష్మీకాంతం, దినాకర్ల వేంకటావధాని, రాయప్రోలు వంటి ప్రముఖులు మేల్కొలపగా వీరి ప్రాధమిక దశలో సాగు చేసి, నీరు పోసింది మాత్రం వీరి అన్న మేధావి పత్రిక సంపాదికులు. బిరుదు వేంకట శేషయ్య వారి సమక్షంలో అలంకార శాస్త్ర కీలకాంశాలు గ్రహించారు. మేధావిలో వ్యాసాలు రాసేవారు దాని ప్రూఫ్ రీడింగ్ చేసేవారు.

---

1. గొ.ప్ర.కా. ప్ర.జి. సా.ప్ర (సంపు:1) సం. 1976.
అదే. (సంపు:2) సం. 1977
అదే. (సంపు:3) సం. 1978.
అదే (సంపు:4) సం. 1979.

తనకి నాటకం నటన అంటే ఇప్పటికి అభిమానం ఎక్కువే. కాని 1960లో వీరరస గ్రంథానికి సాహిత్య అకాడెమీ బహుమతి రావటం తన జీవితంలో గొప్ప మలుపు అంటారు. అకాడెమీ పురస్కారం పొందిన విమర్శకునిగా నేను సాహితీ రంగంలో ఉదాత్తమైన పాత్ర నిర్వహించవలసిన అవసరం ఏర్పడింది. ఆపాత్రయే క్రమక్రమమ్గా వృత్తిని ప్రవృత్తిని కమ్ముకొని తనని ముందుకు నడిపించింది. 1986లో కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారం నావిమర్శనా చైత న్యానికి కలిగిన గొప్ప గుర్తింపు. అందుకు సాహితీ లోకానికి సాహితీ విమర్శకి సర్వదా కృతజ్ఞుణ్ణి అంటారు.[1] ఇది నేటి శిఖర ప్రాయమైన సుబ్రహ్మణ్యం వెనక నేపధ్యం.

కావ్యజ్ఞత, లోకజ్ఞత, శాస్త్రజ్ఞత అనే మూడు అంశాలు కలగలసిన సాహితీ వ్యక్తిత్వం వారిది. కరెంట్ విద్యుత్ తీగలో పారినట్లుగా భారతీయ ఆత్మవీరి రచనల్లో ప్రవహిస్తుందని కసిరెడ్డి అంటారు.[2]

వీరి విమర్శలో ఆకృతి ఆలోచన అనుభవం ముడివడి ఉంటాయని మదిగొండ వీరభద్రయ్య విమర్శలో ఈయన ప్రయోజన వాది. పిలువల ప్రమాణాలు సాహిత్య విమర్శలో ఉండాల్సిందే కేవలం. విమర్శకుడు, పరిశోధకుడే కాదు. అతడు పరమార్ధ దర్శకుడు అభ్యుదయ ప్రవక్త అంటారు.[3]

1.వీర రసము (1961)　　2.తిరుపతి వేంకటకవుల కావ్య సమీక్ష (1962)

3.పిల్లలమఱ్ఱి పిన వీరభద్ర కవి కృతులు - సమీక్ష (1973)

4.శ్రీనాధుని కవితా వైభవము (1974) 5.పురాణ వాఙ్మయము (1974-75)

6.తిరుపతి వేంకటకవుల కవితా వైభవం　　7.రామకథ సాయిసుధ (1982)

8.ఆంధ్ర సాహిత్య విమర్శ (1974) - ఆంగ్ల ప్రభావం (1983)

---

1. ఖి.వి.సు. జ్ఞా.వి.యస్. రూపకాలు. పు: xLii
2. ఖి.వి.సు. జ్ఞా.వి.యస్ సాహితీసమాలోచనకు. పు: 85-87.
3. చందన. జ్ఞా.వి.యస్. ష.ష్టి. సంచిక. 1996. పు: 37-38.

9.విశ్వనాధ నవ్య సంప్రదాయం (1995) అనేవి వీర విమర్శన గ్రంథాలు

10. సారస్వత సౌరభవము (1970) 11.ప్రధమాంధ్ర మహాపురాణము ప్రబంధ కథామూలము (పరిశోధన వ్యాసం) (1973)

12.నవ్యాలోకము (1973) 13.రసోల్లాసము (1980)

14.అభినవ లోచనం (1983) 15. కలంతో కాలం (1990)

16.సాహిత్యంలో చర్చనీయంశాలు (1991) 17.జీ.వి.యస్. వ్యాసాలు (1993)

18.కొలమానం (1995) 19.తెలుగు పుస్తక ప్రచ్రణ సమస్యలు (1983)

ఇవి వీర వ్యాస సంకలనాలు మహతి(1972), చైత న్య శిఖరం (1975), సమాలోచనం (1980) తెలుగులో పరిశోధన (1983), ఆలోచన 1985 వంటి ఎన్నో గ్రంథాలకి యువభారతి, తెలుగు అకాడెమీ కేంద్రీయ విశ్వవిద్యాలయం తరుపున సంపాదకత్వం వహించి వాటిలో సాహిత్య విలువల్ని పోషించారు.

వీరరసము:

ఇది 1960లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ నుండి 2000 రూపాయిలు పారితోషక బహుమతి గ్రంథం. ఈ ప్రోత్సం జి.వి.సుబ్రహ్మణ్యం విమర్శకులుగా స్థిరపడటానికి ప్రత్యక్షంగా సహకరించింది. తెలుగు సాహిత్యం, నిత్యజీవితంలో వీరరసం ఎంతో వున్న శృంగారానికి ఇచ్చిన ప్రాముఖ్యం ఇవ్వలేదు. దీనికి భిన్నంగా వీరు వీర రసం ఎంతోవున్న శ్రంగారానికి ఇచ్చిన ప్రాముఖ్యం ఇవ్వలేదు. దీనికి భిన్నంగా వీరు వీరరసంలోని భేదాల్ని వెలుగులో తెచ్చారు. రసశాస్త్రంపై చర్చచేసి వీరరసం లోని భేదాల్ని వెలుగులోకి

తెచ్చారు. రస శాస్త్రంపై చర్చచేసి వీరరసం అంటే కేవలం యుద్ధాలు చేయటమే కాద్ కీర్తిని నిలబెట్టుకోడానికి చూసేపట్టుదల ఆత్మాభిమానాన్ని నిలబెట్టుకోడానికి చేసే సంఘర్షణ.[1]

ఈయన భారత, రామాయణ ఇతిహాసాల్లో కరుణ శాంతాలు అంగి రసాలు కాదు. ధర్మ వీరమే అంగి రసమని స్థిరీకరించారు. లోకంలో ఏరసాన్ని అనుభవించటానికైన ఉత్సాహం ఇమిడి ఉంటుంది. మన సంస్కృతిలో ధర్మబద్దం కాని అనుభూతుల్ని అంగీకరక్రించం. ఈ ధర్మబద్దత ఉత్సహంలోనే అన్ని రసాల్ని అనుభవిస్తాం. రసరాజు అనదగింది ధర్మవీరమే.[2]

ప్రధమాంధ్ర మహాపురాణం:

తాళపత్ర పత్రుల్ని వెలికి తీయటం పరిష్కరించటమే పరిశోధన అనుకునే రోజుల్లో తులనాత్మక అధ్యయనానికి పరిశొధన ప్రధమాంధ్రపురాణం మార్కండేయ పురాణం పై వీరు చేసిన పి.హెచ్.డి. పరిశోధన విమర్శకు పరిశోధనకు ఒక ఒరవడిని పెట్టింది. కాలం దృష్ట్యా బసవపురాణం ఉండగా ఇదెట్టి ప్రధమ పురాణం అవుతుంది? అన్న ప్రశ్నకు బసవ పురానం దేశిపురాణం. ఇది మార్గ సాహిత్యంలో మొదటి పురాణం అని సిద్ధాంతీకరించారు.

ఆంధ్ర సాహిత్య విమర్శ - ఆంగ్ల ప్రభావం:

దీన్ని జి.వి.యస్. 1981 లో రాసారు. దీనికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డు తప్పిన 1986లో కేంద్ర అవార్డు అని పాతూరి నాగరాజు అంటారు. కవుల సమాజానికి ఎంత అవసరమో ఆకవులకి , ఆరచనలని ఆస్వాదించే సామాజికులకి విమర్శకులు అంతే అవసరము అంటారు.

---

1. జి.వి. సు. జి.వి.యస్. సా. స. పు: 3-4.

2. అదే. పు: 5.

విమర్శకు త్రికాల దర్శకుడంటారు. కవులతో పాటు విమర్శకులకి సమాన స్థాయి ఉండాలని కోరేవారు. విమర్శకులపై ఈగవాల నివ్వరు.①

ఈ గ్రంథం విమర్శపై విమర్శ తెలుగు సాహిత్య విమర్శపై సంప్రదాయ సిద్ధాంతాల ప్రభావాం ఎలాపడిందో ఆధునిక పాశ్చాత్య సిద్ధాంతాల ప్రభావం కూడా అలాగే పడింది అన కీలకాంశంతో సుమారు 328 పుటల గ్రంథంగా దీన్ని రాసారు. వీసిలో ప్రభావాలు - పరిమితులు అన్నది నూరుకు పైగా పుటలు గల విపుల వ్యాసం. ఇది వ్యక్తి గతంగా తనకే కాదు తెలుగు సాహిత్య విమర్శకే భారత జాతి ఇచ్చిన గుర్తింపు అంటారు వినయంగా సుబ్రహ్మణ్యం.②

రనోల్లాసమ్ :

అనుభూమ్యతాన్ని రసిక పాఠకుల ఆస్వాద్య యోగం చేసే సాధన భూతుడు విమర్శకుడు రనోల్లాస మ్ . వివిధ కాలాల్లో వివిధ విష్యాల మీద రాసినప్పటికి ఆలోచనల్లో విషయ వివరణలో, విమర్శ విధానంలో జణ్ణు గొంకు కనిపించని సహృదయ పండిత విమర్శకుడు సుబ్రహ్మణ్యం అని కొత్త పల్లి వీరభద్ర మూర్తి అంటారు.③

కోలమాన మ్ :

సుబ్రమణ్యం వారు సాహిత్య కాలమిస్ట్ ఆంధ్రభూమిలో జీ.వి.యస్ కాల మ్ ద్వారా ఉదయంలో సాహితీ స్పర్శ ద్వారాను జీవిస్ ఇంకా కొన్ని వ్యాసాలు కలిపి మొత్తం 81 వ్యాసాల సంకలనం కొలమాన మ్.④

సాహిత్య చరిత్రలో చర్చ నీయాంశాలు;

---

1. అదే. పు: 6-7.
2. చందన. పు: 36.
3. పూర్వోక్తం. పు: 31
4. అదే. పు: 108.

తెలుగు సాహిత్య వికాస రచనకు సంబంధించిన చర్చా సదస్సుకి ఇది కీలక పత్రం (కీనోట్) లాంటిది. ఒక బృహత్కర ప్రణాళిక వంటిది. దీనివల్ల సాహిత్య విద్యార్థులు, అధ్యాపకులు, సహృదయ పాఠకులకు సమగ్రమైన ప్రక్రియ విజ్ఞానం కలుగుతుంది.(1)

జీ.వి.యస్. పీఠికలు:

ఈ పీఠికా సంపుటిని సుబ్రహ్మణ్యం షష్టిపూర్తి సందర్భంగా ప్రచురించి, బోయి భీమన్నకు అంకితమిచ్చారు. ప్రాచీన ఆధునిక కావ్యాల సిద్ధాంత వ్యాసాలు, వ్యాస సంకలనానికి రాసిన పీఠికలు కలిసి సంకలనం చేసారు.

దీనిలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ ముద్రించిన బసవ పురాణము, మార్కండేయ పురాణముకు రాసిన పీఠికలు. ఇవి దేశ మార్గ పురాణ ప్రక్రియ వైలక్ష్యాన్ని వినూత్న దృష్టితో స్థిరికరించినవి.(2)

రాధమాధవ కవి కృతులు సమగ్ర పరిశీలనం:

ఈ గ్రంథాన్ని నల్లూరి వెంకట్రాయుడు రాసారు. వీరు 1986లో నాగార్జున విశ్వవిద్యాలయంలో తూమాటి దోరణప్ప రాధమాధవ కవికృతులు సమగ్రపరిశీలన అనే అంశంపై నేతృత్వంలో పరిశోధన చేసి పట్టా పొందారు. దీన్ని గ్రంథికంలో రాసిన పుస్తక రూపానికి వచ్చేప్పటికి శిష్టవ్యవహారిక శైలిలో రాసారు.

ఇందులో చొంతలపూడి ఎల్లా నార్యుని నివాస స్థల నిర్ణయం పిష్ణుమాయా నాటక గ్రంథ కర్తృత్వ నిర్ణయంలో వీరు చూయించిన ప్రతిభా సత్య దృష్టి ప్రతి పరిశోధకునికి అనుసరణీయమైంది. ఎల్లన ప్రకాశం జిల్లా వాడన్న వాదం బలంగా వినిపిస్తునప్పటికి, అది తన జిల్లా అయినప్పటికి స్వార్థం లేకుండా

---

1. వి. వి. సు. సా. చ. చ. పై. 1991. పు. ప్రవేశిక చూడండి.
2. వి.వి.సు. జి.వి.యస్. పీఠికలు. పై. 1996. పు: xviii – xix

రేపల్లె సమీపంలోని చింతలపూడి ఈయన స్వగ్రామం అని స్వహధారాలతో సిగ్గు తేల్చారు.①

కావ్య పంచమి:

జాతీయ భాష హిందీలోని ప్రముఖ మహా కావ్యాలు ఐదిటిని తెలుగు వారికి పరిచయం చేయాలని తద్వారా మూల కావ్యాల పై ఆసక్తి కలిగించాలని ఈ గ్రంధం రాసారు. దీనిలో ముగ్గురు మహకవులు, వారి కావ్యాల పరిచయం లభిస్తుంది. అంతేకాక బుద్ది వికాసం సంస్కారం కలుగుతాయి.②

దేవుడంటే ఎవరు? :

దేవుడంటే ఎవరు? అనే వ్యాస సంకలన్నాన్ని దినమణి రాసారు. జగత్తు నుండి ప్రారంభించి దైవభక్తి వరకు 26 వ్యాసాలున్నాయి. అన్ని ఆస్తిక వాదం స్థాపించడానికి రాసినవి. అవి భారతీయరతత్వ శాస్త్రాన్ని అనుసరించి హేతువాద ప్రామాణికంగా అనుభవం ఆధారంగా సామా న్యులకు అర్థమయ్యే విధంగా రాసారు.

ప్రకాశం జిల్లాలో వ్యాసాన్ని రాసే పరిశోధకులు వ్యాస కర్తలు చాలా మంది ఉన్నారు. గ్రంధస్త ఆధారాలను ప్రధానంగా ఈ పరిశోధనకు స్వీకరించాను. పత్రికలలోనూ అనేక వ్యాసాలు లభ్యమవుతూనే ఉన్నాయి. స్థానికులక న్యాయం అన్నట్లు ముఖ్యమైన గ్రంథాలను వ్యాసాలను నాపరిశోధనలో పరిశిలించిన తరువాత జిల్లా చ్రరిత్ర , సంస్కృతి, సాహిత్యాలను ముప్పేటగా రాసిన వ్యాసాలు అనేకం ఉన్నాయని తెలుస్తుంది. ఈ వ్యాసాలు సాహిత్యవికాసానికి ఎంతగానో దోహదపడిందని పరిశోధన వల్ల వెల్లడవుతుంది.③

---

1. న. వెం. రా. రా చా మాడుగుల కవి కృతులు సమగ్ర పరిశీలనం. పై. 1989.
2. నాదమనేట్టి, శ్రీరాములు. కావ్య పంచమి. నే. 1977.
3. దినమణి. దేవుడంటే ఎవరు? చీ. 1994.

పన్నెండవ అధ్యాయం

ఇతరాలు

ఇతరాలు

గణిత సారసంగ్రహము గ్రంథాన్ని 11వ శతాబ్ద చివర 12 శతాబ్ద మొదట్లో నివసించిన పావులూరి మల్లన రాసారు. వీరా చార్యుని సంస్కృత సార సంగ్రహగణితాన్ని, అదేపేరుతో తెనిగించాడు.

అతడు కమ్మ నాటికలో పావులూరికి కరణంగా ఉన్నాడు. ఇలగ్రమ్మ నాటిలోపల పిలసిల్లిన పావులూరి పిభుడను కమ్మ నాడు - వేంగి రాజ్యం లోనిది - కమ్మనాడు శ్రీశైలానికి తూర్పుగా ఉన్న నర్సారావుపేట తాలూకా, వెలనాటి ప్రాంతంలోని బాపట్ల తాలూకా, పాక నాటికి ఉత్తరంగా - ఒంగోలు తాలూకా కొంత భాగం పడమట గుండ్లకమ్మ నది, కర్నూలు జిల్లాలోని మార్కాపురం తాలూకా భూభాగం

పావులూరు చీరాల సబ్ తాలూకా గుంటూరు జిల్లాలోనే ఇంకొల్లు మండలం లో ఇంకొల్లు గ్రామానికి నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉంది.

పావులూరి గణితంలో కమ్మ నాడు, పావులూరు, పిఠాపురం, నవఖండవాడ అనే ప్రదేశాలు నామాలు ప్రసక్తిలో ఉన్నాయి.[1]

ఆంధ్ర నామ సంగ్రహం :

ఈ ఆంధ్ర నామ సంగ్రహం అనే నిఘంటువుని పైడిపాటి లక్ష్మణ కవి రాసాడు. ఇది ఏకాశ్వాస నిఘంటువు. ఆంధ్ర నామ శేషంలో ఆడిదము సూర కవి

1. పి. నరసింహారెడ్డి. ప్రాచీన తెలుగు కావ్యాల్లో తెలుగునాడు. తిరుపతి. 1984. పు:07.

ఇతడిని పేర్కొనటం వల్ల సూరకవి కంటే పూర్వుడని (క్రీ.శ.1720-1785 మధ్య కాలం) చెప్పవచ్చు.

ఈయన కందుకూరు సమీపాన గల పైకి పాడు గ్రామ వాసి. ఆరువేల నియోగి బ్రాహ్మణుడు. దీనిలో దేవతలు, మానవులు, స్థావరము - తిర్యకుల కి అచ్చ తెలుగు పర్యాయ పదాలు నానార్థాలు, రాసారు. వీరిశైలికి.

శ్రీపతి వంద్యు విశాలా/క్షీపతిని భజించి యిష్ట సిద్ధులు వరుషన్

బ్రాపింపగ గణ నాథుని/శ్రీపాదంబులకు నేరగి చెందిన వేడగన్

ఇది తెలుగులో వెలసిన తొలి సిఘంటువు. తరువాత సిఘంటు కర్తలకి ఒరవడి పెట్టింది. (1)

<u>పైడిపాటి లచ్చన్న:</u>

పైడిపాటి ఏకామ్రయ్య కొడుకు లచ్చన్న వీరిది కందుకూరు ప్రాంతంలోని పైడిపాడే. ఈయన ఆంధ్రాభాషారత్నాకరం రాసాడు. దీనిప్రతి కాకినాడ లోని ఆంధ్ర సారస్వత పరిషత్తు లో ఉంది. ఇది రెండు ఆశ్వాసాల సిఘంటువు అ ముద్రితం . దీన్ని ఆంధ్ర నామ సంగ్రహ కర్త లక్ష్మన్న కవి రాసారేమో పరిశీలించాలి అని ఆరుద్ర గారన్నారు.(2)

---

1. పైడిపాటి లక్ష్మణకవి. ఆంధ్రనామసంగ్రహం. చెన్నపురి. 1932. పు:1-4

2. ఆ. సా. ఉం. సా. (సంపు: viii). పు:163.

సంస్కృతాంధ్ర పదార్ణవము :

ఒక్క శబ్దానికి అనేక అర్థాలు, ఒక్క అర్థానికి ఎన్నో శబ్దాలు ఉండటం లోకంలో కనిపిస్తుంది. వీటిని పర్యాయపదాలు అంటారు. వీటిని తెలుసుకోవాలంటే మనం నిఘంటువుల్ని ఆశ్రయించాలి. ఈ నిఘంటువుని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు ప్రచురించారు. సంస్కృతానికి అ మరకోశం తెలుగు భాషకు ఆంధ్రభాషార్ణవం , ఆంధ్రపదాకరము వంటివి. ఆయా భాషల్లోని వ్యుత్పన్న అర్థాల్ని, శబ్దాల్ని సూచించగలవు. ఎప్పటి నుండో అధికార భాషగా సంస్కృతం ఉండటం . సంస్కృతం తెలుగులో తల్లి బిడ్డల వలె కలసి పోయి ఉండటం వల్ల వీటి మధ్య ఎంతో సంబంధం ఏర్పడింది. ఈ రెండు భాషల్లోని పేర్లని తెలియ జేయడానికి నిఘంటువు లేనపుడు వచ్చిందే ఈ నిఘంటువు.

వస్తువు గుణం , ఇతర విషయాలను ఆయా శీర్షికల క్రింద ఒక్కో పేర్లను చేర్చుతూవాటికి సంస్కృత పేరు ఆ తరువాత తెలుగు పేర్లను వివరించారు. దీనిలో ఛందోబద్ధంగా కాక విడివిడిగా ఉదాహరణలిచ్చారు. (1)

మానంతర బోధము:

ఈ మానంతర బోధ కర్త వీక్రాల రామ చంద్రా చార్యులు. దీన్ని Data Calculators అంటారు. దీన్ని సంస్కృత శ్లోకాల్లో రాసి. తెలుగు, ఇమ్లీష్ భాషల్లోకి అనువాదం చేసారు. దీని తొలి ముద్రణ క్రీ.శ. 1910 కందుకూరు సమీపంలోని కలికి వాయి గ్రామవాసి.

---

1. వీక్రాల, శేషాచార్యులు. సంస్కృతాంధ్ర పదార్ణవము. పై. 1976.

వీరు గణితంలో చంద్రమానం (తెలుగు), సౌరమా (అరవనెల) హుణమానం (క్రీస్తు శకం) హిజరీ మానాల్లో ఒక మానం లోని ఇష్టశకవత్సర, మాస, తిథులని నాటి వార నక్షత్రాదుల్ని, వాటి ప్రమాణాలని కనుక్కోటానికి క్రొత్తగా కనిపెట్టారు. అదే మానంతర భోధము.

క్రీ.శ. 1879, 1932 మధ్య జీవించారు. 18 శతాబ్దంలో ప్రసిద్ధి చెందిన పండితుల్లో అగ్రగణ్యులు. ఆ కాలంలో భారత దేశంలో వీరు లేకుండా విద్వస్సభలు, యజ్ఞాలు జరిగేవి కావు. 1919, 1920, 1922 లలో పూనా, కలకత్తాలలో జరిగిన ప్రాచ్య సమావేశాల్లో పాల్గొన్నారు.

వీరికి విద్యారణ్య పచానన, విద్యావాచస్పతీ, మహాపాధ్యాయాది బిరుదులున్నాయి. నేపాళ దేశంలోని పండిత సభ వీరికి కళానిధి బిరుదు వచ్చింది. వీనిని బట్టి వీరికి గల పాండిత్య ప్రకర్షత విశిష్టత తెలుస్తుంది.[1]

పేరడీ : సాహిత్యంలో పేరడీ ప్రక్రియకు ప్రత్యేక స్థానం ఉంది. సారస్వత సంబంధమైన ఒక మాతృకతో అన్యోన్య సంబంధం గల ఒక రచనా విశేషం పేరడీ. ఇందులో హేళన, ఆహేళన, శక్షేపణ, వ్యంగ్యం లాంటి అంశాలలో ఉండే లక్షణాలు పేరడీల్లో చూడగలం .[2]

దేవీ ప్రసాద్ పేరడీలు : ఈ ప్రక్రియ వికాసానికి కృషి చేసిన మూల స్తంభాల్లో మాచి రాజు దేవీ ప్రసాద్ ఈ జిల్లాలోని వేటపాలెం మండలం సంత రావూరు గ్రామానికి చెందిన వారు కావటం విశేషం . ఈయన 1922 నవంబరులో జన్మించారు. విద్యాభ్యాసం అయిన తరువాత సాహిత్యంతో సంబంధంలేని సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో పని చేస్తూ సాహిత్య కృషి చేసారు.

---

1. చర్ల, కామచంద్రశాస్త్రులు. మానంతర భోధము. వ. 1971.
2. యూ, రా. క్రీడాభిరామ దేవీ పేరడీలు. పు. iv, v.

నీవు ముసిలమ్మవైపోయినావు, నీఈశ
రీర నూత్న ప్రణయ దీప్తులారిపోయి
నవి యగాఢ పరిష్వంగ మందు నీదు
చర్మ కవచమ్ము చల్లని జంత ఖాణ!

దంత సామాగ్రిలేని కొరంతనేమొ
నా తెరలు రెండులోసికి వస్గిపోయె
పల్లవాధరాదులిక కంపడుటలేదు
అధర రస పూరమేచాయనైన లేదు (30)

వీరి వచన పేరడీశైలికి రహదార్లు ఖండిక నుండి
ఏ రోడ్డు చరిత్ర చూసిన/ఎమున్నది గర్వకారణం ?
రహదారి చరిత్ర సమస్తం / ధూళి దూర్సరి పరిన్యస్తం ! (50)
రహదారుల మధ్య దారిలో/అగుపించే హంతకులెవ్వరు?
ప్రక్కన బెట్టిన రోలర్ కాదోయ్/దానిసి గుద్దిన బండ్లెన్నీ! (53)

సాహిత్యంలో పేరడీ ప్రక్రియకు ప్రత్యేక స్థానం ఉంది. శాశ్వత సంబంధమైన ఒక మాతృకతో అన్యోన్య సంబంధం గల ఒక రచనా విశేషం పేరడీ. ఇందులో హేళన, ఆహేళన, ఆక్షేపణ, వ్యంగ్యం లాంటి వాటిలో ఉండే లక్షణాలు పేరడీల్లో చూడగలం (1)

1. మూ, కా.క్ష్ (సం) . తె.ప్ర.వే. పై.

ధర్మపాల విజయము:

'ధర్మపాల విజయము' కాంస్యశిల్ప వీరచరితమ్. దీన్ని తొలుత బొమ్మకంటి ప్రభాకర కవి ఆంధ్రపద్య కావ్యంగా రాసారు. ఆ కావ్యంలోని రసపోషణకి, కావ్యశిల్పానికి శ్రీపాద, విశ్వనాధాధి పండితకవులు మెచ్చారు. ఆదిశేషశాస్త్రి హృద్యమైన గద్యంలో రాసి. చిట్టూరూరు నాగభూషణార్య సంపాదకత్వంలో నడచిన విశ్వశిల్పి పత్రికలో ముద్రించారు. దీన్ని ఎట్టోజ మాధవాచార్యుల అగ్రజులు పెందోట వేంకటరత్నం స్మృత్యర్థ పుస్తక రూపంలోకి తెచ్చారు.(1)

కలియుగ దానకర్ణ బుడ్డావెంగళరెడ్డి చరిత్ర:

మద్దుల పల్లి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి పండితకవి తనకు నచ్చిన మహాను భావుల జీవిత చరిత్రల్ని గద్యకావ్యాలుగా రాసారు. కలియుగ దానకర్ణ బుడ్డావెంగళరెడ్డి చరిత్ర 2) మేడవరము సుబ్రహ్మణ్య శాస్త్రిగారి చరిత్ర 3) బ్రహ్మస్వామి జీవితము 4) గోకర్ణం రామభోట్లవారి చరిత్ర 5) ఇంద్రగంటి శౌషావధానుల చరిత్ర 6) గాడేపల్లి వీరరాఘవ చరిత్ర. అలాగే 'పెండ్లి రాయభారము' అనే వివరణాత్మక గ్రంధం రాసారు. 'చేతావని భాండము' సౌశీల్యము, అద్భుత కార్యాలు, చతుర్దశ మనుచరిత్ర వ్యాస సంపుటి అనేవి ముద్దుల పల్లి వారి ఇతర కృతులు వీసిలో ఈ పరిశోధనకుసికి ఈ కలియుగ దానకర్ణ బుడ్డావెంగళ రెడ్డి జీవితచరిత్ర మాత్రమే లభించింది.

ఇందులో వెంగళ రెడ్డి పుట్టిన దగ్గర నుండి చనిపోయేవరకు గల చరిత్ర ఉంది. వారు చనిపోయేనాటికి ఈకవి చిన్నవారు వృత్తిరీత్య ప్రొద్దుటూరులో ఉన్నపుడు అక్కడి పెద్దల వల్ల విన్న చరిత్రని కావ్యంగా మలచారు. ఆయన జీవితాన్ని వ్యక్తిత్వాన్ని స్పష్టంగా సూటిగా రాసారు. 1866లో కరువు సమయంలో దీనుల్ని ఆదుకున్నారు. వెంగళరెడ్డి దార్మిక జీవితాన్ని, సామాజిక సేవని సరళ సుందరంగా పాఠకులముందుంచారు.

---

1. వం. శ్రీ. శా. ధర్మ పాల విజయము. పే. 1971.

మొదుసజ్జనత్వాన్ని నిరూపించటానికి ప్రాచీన సంస్కృత ఆర్యోక్తుల్ని తెలుగు పద్యాల్ని ఉదాహరించారు.①

వేదమాత శ్రీ గాయత్రి :

ఓం భూ భువస్య: తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోన:

ప్రచోదయాత్' అనే గాయత్రీ మంత్రశక్తిని గూర్చి.

అసలు మంత్రం అంటే మననత్ త్రాయతే. మనం చేసిన వారిని రక్షించేది గాయ న్తం త్రాయతే గాయత్రీ గానంచేసిన వారిని రక్షించేది అన్న వ్యుత్పత్తి అర్థాలను చూపించారు. గాయత్రీమంత్రం గురుముఖంగా నేర్చుకోవాలి. 'వేదత్రయి'కి గాయత్రిమూలమని విశ్వామిత్రుడు అధిష్టాన ఋషి మొదట బ్రహ్మ ముఖం నుండి వచ్చింది. 'సకల దేవతాత్మకం గాయత్రీమంత్రం, 'గాయత్రీమంత్రార్థం, తల్లివలె మనల్ని కాపాడుతుంది. నియమ నిష్టలు పాటించు గాయత్రీ జప విధానంలో నియమాలు ముద్రలవివరణ (పు:37,38) మొదలైనవి ఉన్నాయి.

స్త్రీలు, గాయత్రీ మంత్రాన్ని జపించవచ్చా అంటే శ్రీ రామశర్మ పండితులు ఆమంత్రంపై అధికారం ఉందంటారు. సూర్య,సావిత్రి వంటి వారిని ఉదహరించారు. దీన్ని ఔపాసన చేసి ప్రయోజనంపొందిన యజ్ఞవల్క్య, మనువాది ఋషులను గాంధీ, తిలక్, ఠాగూర్, స్వామీరామతీర్థ, వంటి జాతీయ నాయకుల అనుభవాలను తన అనుభవాన్ని

---

1. మద్దుల పల్లి. వేంకట సుబ్రహ్మణ్య శర్మ్రి కలియుగ దానకర్ణ ఋష్టి వెంగళరెడ్డి చరిత్ర. ము. 1968.

చివరలో ఉధహరించారు. శిష్టవ్యవహారికంలో సాగిన రచన పైగా గాయత్రీ మంత్ర మహిమను సామా న్య పాఠకులకు కూడా అర్ధమయ్యేట్లు అందరికి అందించాలన్న సదుద్దేశ్యంతో రాసింది.

తాను నమ్మింది నమ్మినట్లుగా అచరించటం దాని వల్ల కలిగిన ప్రయోజనాలని నలుగురితో పంచుకోవలనుకునే సదుద్దేశం రచయితలో స్పష్టంగా కనిపిస్తాయి. వీరు మారుతి భక్తులు.[1]

శ్రీ హనుమన్నవావతార చరిత్ర :

భారతదేశంలో అంతట పూజలందుకోనే దేవుడు రాముడు ఆయనవలెనె అతనిబంటు హనుమంతునికి దేశమంతట ఆలయాలున్నాయి. పూజలు జరుగుతున్నాయి. ఎవరురాసిన ప్రస్తావశంగా రామాయణంలో భాగంగా హనుమంతుని చరిత్ర కనిపిస్తుంది గాని ఆయన చరిత్ర సంస్కృత మూలలనుండి తోడి తెలుగు దేశానికి అందించిన ఘనత అన్నదానం చిదంబర శాస్త్రికి దక్కుతుంది. వీరు గుంటూరు జిల్లాలో జన్మించిన విద్యా, ఉద్యోగాలు ప్రకాశంజిల్లాలోనే సాగాయి. వీరు తిమ్మసముద్రం ప్రాచ్యకళాశాలలో ఉప న్యాసకులుగా పని చేస్తున్నారు. ప్రభుత్వం వారు హనుమత్కల్యాణాన్ని నిషేదిస్తే వారు పరాశర సంహిత ఆధారంగా దేవాదాయ శాఖావారిని ఒప్పించి హనుమత్కల్యానాన్ని మరల జరిగేట్టు చేసారు.

వీరికి బాల్యం నుండి హనుమంతుని పై భక్తి మెండు అదిపెరిగి హనుమంతుని పైన పరిశోధన చేసి మారుతి జన్మస్థానం

---

1. అన్నదానం, చిదంబర శాస్త్రి. వేదమాత గాయత్రి. సం. 1982.

అంజనాద్రి తిరుపతి అని సప్రమాణంగా నిరూపించారు. ఇప్పటికి 16 భాగాలు పరాశర సంహితని తెలుగులోకి అనువధించారు. ఇంకా అనువాదం చేస్తున్నారు. హనుమంతుని లీలన్ని గానం చేస్తున్నారు. తన వాక్కుద్వారా ఉప న్యాసాలిస్తూ హనమద్భక్తిని ప్రచారం చేస్తునారు. ఈయన రాసిన మాట్లాడిన హనుమంతుని గూర్చే. సుమారు 15 గ్రంధాలు హనుమంతునిపై వెలయించారు.

శ్రీహనుమద్విషయసర్వస్వంశ్రీహనుమద్రతము,
హనుమంతునకి పెండ్లి అయిన?, శ్రీహనుమన్నవాతార చరిత్ర, శ్రీ పరాశర సమితా 16 భాగాలు శ్రీహనుమంతునిపై పరిశోధనా గ్రంధం వేదాలలో హనుమాంతుడు శ్రీహరి వాయుస్తుతి, హనుమద్గీతా కదంబం, హనుమద్దీక్ష, స్తోత్రకదంబం' అనేవి వారి భక్తి తీవ్రతనుండి పుట్టిన గ్రంధాలు [illegible] (1)

శ్రీ హనుమన్న వావతార చరిత్ర లో ప్రసన్నాంజనేయ, వీరాంజనేయ, పింశతిభుజ, పంచముఖ, అష్టాదశ భుజ, సువర్చలాంజనేయ, చతుర్భుజ, ద్వాదశ భుజ శ్రీ వానరాకార అనే తొమ్మిది అవతారాలని వాని విశేషాల వివరించే గ్రంధ మిది. హనుమంతుని అలయాల నిర్మాణం, పుజా విధానం, కల్యాణోస్తవాలు మొదలైన అంశాల్ని హనుమదాలయలు ఆచరణ విధానం అన్న గ్రంధంలో వివరించారు.

రాష్ట్రంలో ఎక్కడ హన్మ ఆలయాలు నిర్మాణం జరిగిన వీరి సమక్షంలో సూచనలు సలహాల ప్రకారం జరుగుతాయి. ఈయనకు

---

1. అ. చి. సా. శ్రీ హనుమన్న వావతార చరిత్ర. చి. 1995.

చిన్ననాటి నుండి హనుమాలయాల నిర్మాణంచెయ్యాలన్న ప్రభలమైన కోరిక ఉండేది. వారి ప్రవృత్తికి తగినట్లు ప్రాచీన సంస్కృత గ్రంధాల్ని శోధించి హనుమాలయాల వాస్తుజ్ఞానాన్ని సంపాధించారు. ఈ క్రమంలో వీరి మెట్టిన ఒమ్గోలులో 1983 లో తన పేరు మీద హనుమత్సంస్కృతిక సమాజం స్థాపించి దానికి అధ్యక్షులుగా ఉండి 02-06-1984 - 02-06-1986 రెండు సంవత్సరాల్లో ఒంగోలులో ఆలయ నిర్మాణం చేసారు. ఇది హనమన్నవాతార ఆలయం. ఇది నేడు క్షేత్రంగా భక్తుల్ని ఆకర్షిస్తుంది.[1]

కృష్ణబోధ :

అంబడిపూడి వెంకటరత్నంగారి రచనల్లో ఎక్కువగా కృష్ణ సంబంధమైనవి. కృష్ణ తత్వాన్ని స్వరూపతత్వాన్ని ఏకదశ స్కంధాన్ని అనుసరిస్తూ రాసారు. గృహస్థాశ్రమ ధర్మాన్ని భోధించారు.

సంధ్యావిద్య: రవీంద్రనాధ్ ఠాగూర్ రాసిన మెడిటేషన్ అన్న గ్రంధానికి అనువాదమిది. అర్ధవంతంగా సంధ్యావందనం ఆచరించాలన్న ఆశతో అనువాదం చేసారు.

ప్రస్థాన త్రయోపోద్ఘాతము: ఉపనిషత్తులు హిందుమత ధర్మాలు బ్రహ్మసూత్రాలు, ఉపనిషత్తులు, భగవద్గీతను ప్రస్థానత్రయం అంటారు. దీనిలో 24 అంశాల్ని ఉదహరిస్తూ రాసారు.

షడ్దర్శనములు: న్యాయ, వైశేషిక, సాంఖ్య,యోగ,కర్మ,బ్రహ్మ,మిమాంస అన్న వానిని వివరణ గ్రంధం. ఆంగ్లా గంధానికి అనువాదం.

---

1. ఆ,చి.వా.శే.హా.చ. నా. 1996.

భారతీయ తత్వ సమీక్ష: భారతదేశంలో పుట్టిన మతాలు,దర్శనాలు వానిలోని పరస్పర భేదాలు వటిలో సర్వ విధాల సమంజసమైంది ఏది మొదలగు విషయాలు చర్చించారు. 'శంకరదర్శనం' ఉత్తమమైంది నిరూపించారు.

దార్శనిక పరిచయము: వేదాంత సారాన్ని సంస్కృతంలో సదానందుడు రాసారు. దీనికి హిందీలో మంచి ఉపోద్ఘాతంతో వెలువడింది. 1958లో తెలుగులోని రత్నకవి అనువదించగా ఆంధ్ర పత్రికలో ముద్రితమైనది.

తాత్విక తరంగాలు: ఇది John pewey రాసిన Reconstruction in philosiphy అనే ఆంగ్లగ్రంధానికి అనువాదం. ఎనిమిదివిభాగాల గ్రంధమిది 1960లో ముద్రించారు. (1)

భారతీయ సంస్కృతి: దీన్ని వెంకటరత్నం గారు 1973లో ముద్రించారు. ఇది శశిర్ కుమార్ మిత్రా రాసిన The cultural empire of Indaian అన్న వ్యాసం ఆధారముగారాసారు. ఇది నాలుగు వ్యాసాల సంపుటి. క్రీ.పు. 600 శతాబ్దం నుండి నేటివరకుగల భారతీయ సంస్కృతి విదేశాల్లో ఎలా వ్యాపించిందో వివరించే గ్రంధమిది. (2) 94 పుటలు న్నాయి. 1957లో ఆంధ్రపత్రికలో ఆదివారపు సంచికలో వరుసగా ప్రచురించారు. ఆయా దేశాలపై ఏ విధమైన ప్రభావం చూపింది వర్ణించారు.

శాస్త్రార్థ విచారము: కోక్కొండ వెంకటరత్నం పంతులు మొదలు నేటివరకు ఎందరో శంకర భగవత్పాదుల చరిత్ర రాసారు. కాని ఈ గ్రంధం అపూర్వం. పెద్ద సాహస కార్యం. మిన్నికంటి గురునాధశర్మకు గల ఆధ్యాత్మిక సంపదకు పాండిత్యానికి నిదర్శనం. శంకర విజయాలు రాసినవారు శ,కర మండనులు

---

1. ని, సు. ర. సా. పు: 162 – 172.

2. ఉం. వెం. ర. భారతీయ సంస్కృతి. స. 1973.

వాదోపవాదాన్ని దాటవేసారు. కాని వీరు దీన్ని తెలుగు పాఠక లోకానికి శాస్త్రార్థ విచారం పరిచయం చేయాలని రాసారు. మాధవ విద్యారణ్యాల శంకర విజయమును అనుసరించి రాసారు. మండన మిశ్రులు గృహస్థు శంకర భగవత్పాదులు స న్యాసి వారిలో ఎవరు ఓడినా గెల్చినవారి ఆశ్రమం స్వీకరించాలని నియమం. వారు ఉభయులు ఉదయం లేచింది మొదలు ఆహారం కోసం లేదా వారు మిగిలిన సమయం అంతా వాదోపవాదాలకే వినియోగించేవారు. వారట్లు ఏడురోజులు చేసారు. వారి వాదనల లోతుల్ని చక్కనిశైలిలో అందించారు శర్మగారు.①

తత్త్వవిచారము: మిన్నికంటి గురునాధ శర్మ అధ్యాత్మిక రచనలు ఎక్కువగా బొల్లంకొండ రామరాయ మిశ్రుల సంస్కృత గ్రంధాలని అనుసరించి రాసారు. బెల్లంకొండ వారిది ప్రకాశం జిల్లాలోని అద్దంకి సమీపాన గల పమిడిపాడు అగ్రహారం 27-12-1875న మోహనరావు, హనుమంబిక దంపతులక జన్మించారు. వీరు పెద్ద అగ్రవారికులు నియోగి బ్రహ్మణులు వేదాలు, వ్యాకరణ, న్యాయ, యోగాది, శాస్త్రాలు, కావ్యాలు క్షుణ్ణంగా తెలిసిన పండితులు 27-10-1914న చనిపోయారు.

ఈయన 1908లో వేదాంత సంగ్రహం రాసారు. ఇది అనువదించే నాటికి ముద్రితం కాలేదు. దాలపర్తి దుర్గాప్రసాదరావు ప్రతిచిచూసి గురునాధశర్మ అనువదించారు. అద్వైత ప్రవేశనులకి ఉత్తమగ్రంధం గద్య పద్య ఉభయంగా సాగిన రచన విషయం స్పష్టత కోసం

---

1. మి.సు.శ. శాస్త్రార్థ విచారము. సం. 1974

ప్రశ్నోత్తరాలతో రాసారు. పంచదశ పరిచ్ఛేదాలు జ్ఞాన, భక్తి మార్గాలని వర్ణించారు. శ్రీతో ప్రారంభించారు.(1)

బ్రహ్మవిచారము: ఇందు ఎన్నో వేదంత రహస్యాల్ని సులభంగా అర్థమయ్యేట్లు రాసారు. దీని ముద్రించినవారు గుంటూరు టవును మునసబు గారు మాదిరాజు రఘునాధ రావు. వీరిద్దరు మిత్రులు. మాదిరాజు వారు అడుగగా శర్మ గారు చెప్పినట్టు సంభాషణాత్మకమ్గా రాసారు. ఇది బెల్లంకొండ రామరాయ కవీంధ్రుని అనుసరించి చెప్పింది.

సాధన చతుష్టయం అయినా 1) శమాదిషట్కము 2) సిత్యానిత్యవస్తువివేకము 3)ఇహముత్రార్థ ఫలబోగ విరాగము 4) మముక్షుత్వం అనే నాలుగు కలవాడే ఆత్మ విచారం చేయటానికి అధికారి. అత్మ అన్న బ్రహ్మ అన్న ఒకటేనంటారు. అహంబ్రహ్మష్మి నూట నలబైఎనిమిది పుటల గ్రంధమిది.(2)

ఆత్మవిచారము: దీన్ని మాదిరాజు రఘునాధరావు ముద్రించారు. ఇది బ్రహ్మవిచారం వలె కృతికర్త శర్మగారు రావుగార్ల సంభాషణ ప్రశ్నోత్తర రూపంలో సాగిన రచన. అత్మనుండి ముక్తవరు అనే ముప్పై శీర్షికలు ఉన్నాయి. దీనికి రామరాయ గ్రంధాలే మూలం. మనస్సుకి, బుద్ధికి, ఆత్మకి ఇంద్రియాలకున్న తేడాని స్పష్టపరిచారు. సత్యాది గుణాలు ప్రకృతి సిద్ధాలని నిరూపించారు.(3)

జీవవిచారము: జీవి యొక్క విచారం మనిషి సుఖంగా శాశ్వతంగా ఈలోకంలో ఎందుకు ఉండాలనుకుంటున్నారు. ఈ జీవుడు సత్తు- చిత్తు-

---

1. మి, సు. శ. తత్త్వ విచారము. సం. 1970.
2. మి, సు. శ. బ్రహ్మ విచారము. సం. 1963.
3. మి, సు. శ. ఆత్మ విచారము. సం. 1966.

ఆనందమా? ~~ఈ~~ జీవున గూర్చిన విచారం దీనిలో ఉంది. నూటా ముప్పైరెండు పుటల గ్రంధమిది. ముక్తిమార్గం బోధించారు. ఇదీ ప్రశ్నోత్తర పద్ధతిలో సాగింది.

విశిష్టాద్వైత విచారము: 1910లో బెల్లంకొండ రామరాయకవి రెండురోజుల్లో సంస్కృతంలో అద్వైత విజయం రాసారు. కానిదీన్ని వీరు 14.4.1972లో శర్మ ఆచార్య సంవాదంగా నారాయణతత్వాన్ని విశిష్టాద్వైత పూర్తివిచారం వందపుటల్లో రాసారు. శ్రుతివాక్యాలు ప్రమాణంగా చూశారు (1)

ఆంధ్ర సనత్సు జాతీయము: సంస్కృత మహా భారతం ఉద్యోగపర్వంన 41 అధ్యాయం మొదలు 5 అధ్యాయాలు 161 శ్లోకాల్లో సనత్సు జాతీయం ఉంది. దీన్ని తిక్కన వదిలి వేయగా వీరు 207 గద్య పద్యాల్లో రాసారు. సంజయుడు రాయభారానికి వోయిన పిదప మనశ్శాంతికోసం ధృతరాష్ట్రుడు సనత్సుజాతుల వారి బోధలు వినటం. ఎల్ల వేదంబుల బురాణేతిహాస | తతులనుబఠింప గొప్ప విద్వాంసుడగును

గాని కాడు బ్రాహ్మణుడు, ప్రజ్ఞాన ఘనుని | బరమ సత్యనిష్ఠుంగు వాడె బ్రహ్మణుడు

బ్రహ్మణతత్వం చెప్పటం వీరికిగల సంస్కారణాభిలాష కనిపిస్తుంది. (2)

మంచిని పెంచుదాం:

ఇది దేశభక్తి పూరితమ్గా రాసిన రచన. ఇందులో పద్నాలుగు ఉపశీర్షికలున్నాయి. భరతమాత దేశమంటే ఎవరు? అన్న ప్రశ్నకు

---

1. మి, సు. శ. విశిష్టాద్వైత విచారము. సం. 1973.
2. మి, సుశ. ఆంధ్ర సనత్సు జాతీయము. సం. 1968.

సమాధానం రామరాజ్యం గాంధీ ఆశించిన ఆధర్శరాజ్యం ప్రజారాజ్యం మనరాజ్యంగం ఓట్లు సీట్లు అన్నవాటిలో ప్రజస్వామ్యంగూర్చి అదిగల మన దేశం ఎల్లలు రాజ్యంగం ఎప్పటినుండి దేశంలో అ మలులోకి వచ్చింది అందులో ఉన్న లౌకికతత్వం దళిత జాతులకు కల్పించిన సౌకర్యాలు దాని ప్రధాన నిర్మిత అంబేత్కరు గూర్చి ఉంది. దేశానికి, ఏమి చేయదలచుకుంటున్నామో చెప్పేదే రాజ్యంగ శీర్షిక హక్కులు ప్రాధమిక హక్కులలో హక్కు అంటే ఏమిటి స్వేచ్ఛ పరిధి ప్రతి పౌరునికి గల ప్రాధమిక హక్కులు ఏమిటన్నవిషయాలు వివరించారు.

బలహీన వర్గాలు అంటే ఎవరు? దళితులు గూర్చిన వివరణ అందులో ఉంది వారి అభివృద్ది చేసిన ఆర్ధిక సంస్కరణలలో భూదానోద్యమం వల్ల అందరికి భూమి (అని పూర్వకంగా సరిపెట్టుకోవాల్సిన అవసరం లేదు). ప్రతి పౌరునికి ఎంతో కొంత భూమి కలిగి ఉండాలి అన్న విధానం గూర్చి వీరు నడిపిన ఉధ్యమం గూర్చి ఉంది.

దేశంలోని ప్రధాన సమస్యలు జనాభ సమస్య అంటువ్యాదులు మొదలైన అంశాలగూర్చి వాసిలో వివరించారు. దేశ సమస్యలు పౌరుల బాధ్యతలు అన్నదానిలో ఎన్నికల్లో ఓటు వేయటం, సర్కారుకి సరిగా పన్నుకట్టటం, దేశం ప్రమాదంలో ఉన్నపుడు సై న్యంలో చేరి దేశభక్తి ప్రకటించలన్నారు. వీటిలో ఏది మరచినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.

కూలీ జనం, పేద వాళ్ళుపైకి ఎదగలేక పోవటానికి వారికున్న త్యాగుడు, జూదం వంటి చెడు అలవాట్లే, కట్నం, డబ్బు పిలువైన ఓట్లని అ మ్ముకునే చెడు ఆచారాలు వారి ప్రధాన సమస్య అంటారు.

తనకున్న దేశభక్తిని ప్రకటించేది నేను భారతీయులే అనే వ్యాసం. ఈవిధంగా చాలా మౌళికమైన అంశాలని ఇందులో చేర్చారు.[1]

<u>శ్రీవెలుగొండ స్వామి చరిత్ర:</u>

వొదలి ప్రాంతంలో వెలసిన వెలుగొండ స్వామి గూర్చి ఆప్రాంత ప్రాచీనత గూర్చి రాసిన చారిత్రక గద్యకావ్యం దీన్ని కొమండూరి రామానుజాచార్యులు రాసారు. వీరిది అద్దంకి మండలంలోని తక్కెళ్ళపాడు. ఉద్యోగ రిత్యా కందుకూరు. కనిగిరి ప్రాంతంలో స్థిరపడ్డారు. ఉభయ భాషల్లో పండితులు వీరి రచనల్లో ఇదొక్కటే ముద్రితం వీరికి భక్తి, చారిత్రక రచనల్లో ఆసక్తి అని రచనల బట్టి తెలుస్తుంది.

ఈకావ్యాన్ని రాయటానికి పురాణాలు, శాసనలు, ప్రాచీన తాళపత్ర గ్రంధాలు జనశ్రుతి పరిశీలించి పరిశోధనాత్మకంగా రాసారు. ఈ వొదిలి ప్రాంతం నాయని సుబ్బారావు వంటి కవులకి జన్మస్థలమ్. ఈయన బహుముఖ ప్రజ్ఞాశాలి కవి, విమర్శకులు, చారిత్రక పరిశోధకులు ఏవని నిర్మల ప్రభావతి, శ్రీధరరావు దంపతుల అన్న అభిప్రాయం వారి నైపుణ్యానికి ఉదాహరణం.

---

1. కా, శ్రీ. కా. మంచిని పెంచుకాం. 1977.

ఈ దేశంలో జన్మించడానికి పెట్టిపుట్టుండాలి సత్కర్మాచరణకి అనువైన ప్రాంతం ఇక్కడ దేవాలయాలు, పుణ్యక్షేత్రాలే అందుకు కారణం. ఈ వొదిలి సీమ ఆంధ్ర నాయిక రత్నానికి ముక్కున్న ముంగర వంటిది. దీన్ని ప్రాచీనత గూర్చి కృతాయుగంలో శివపురి, త్రేతాయుగంలో గణపాలపురం, ద్వాపరంలో హవాముధాపురం, కలియుగంలో వొదిలిగా పిలవబడుతుందంటారు. దీన్ని విజయనగర ప్రభువులు, కాయస్థ రాజులు, కాకతీయులకు సామంతులుగా ఉండి 12 - 13 శతాబ్దాల మధ్య పాలించారు. కాకతీయ ప్రతాపరుద్రుడు రెండవ త్రిపురసి జయించి రాజ్యంలో విలీనంచేసాడు. పశ్చిమచాళుక్యులు ముసునూరి రెడ్లు రాచకొండ - దేవరకొండ వంశాల వారి పాలనలో ఉంది. వంకటిగిరి రాజావారు, హైదరాబాదు నవాబు కాలంలో జామీనుగా ఉండని, - పివరించారు. మధురస్తుతి శతకం, మణిహారం, శ్రీస్తుతి వంటి స్తోత్ర కావ్యాలు 1) కందుకూరి సీమ చరిత్ర 2) మన దేవాలయాలు 3) శ్రీమాల్యాద్రి వైభవం 4) అద్దంకి సింగరాచార్య కవి జీవితము 5) తిరుమలదంకివారు 6) ... సరస్వతి 7) ప్రకాశం జిల్లా, సాహిత్య ప్రకాశిక పూర్వ కవులు. వీరు రాసిన వ్యాసాలు భారతి, సప్తగిరి, ఆరాధన, ఆంధ్రప్రభ, ఆంధ్ర పత్రిక వంటి ప్రముఖ తెలుగు పత్రికల్లో ముద్రించారు. వీరి రచనలగూర్చి ఎంత ప్రయత్నించిన లభించలేదు.

---

1. కొమండూరి, రామానుజాచార్యులు. శ్రీవెలుగొండ స్థలపురాణము. కం.1983.

మారికాపుర శ్రీలక్ష్మీ చెన్న కేశవస్వామి చరిత్ర :

దీని కర్త వెంకట రమణయ్య స్వగ్రామం మార్కాపురం. నిత్యం చెన్నకేశవ స్వామిని దర్శించటం వల్ల వీరికి కలిగిన ఆత్మీయభావం వల్ల పురాణోక్తం, చారిత్రక ఆధారాలతో ఈ క్షేత్రమహత్యాన్ని రాసారు. దీన్ని రెండు ప్రకరణాలుగా విభజించారు.

మొదటి ప్రకరణం క్షేత్రప్రస్తావం, విగ్రహ విశేషాలు, మధ్యరంగ చుంచు, గర్భాలయం, అంమ వారి విగ్రహం, బ్రహ్మోత్సవాలు వంటి అంశాలు ఉన్నాయి. రెండవ ప్రకరణంలో గవాక్షుడి వృత్తాంతం, సునందా, జమదగ్ని కుండి లొనది, బ్రహ్మతప సంకల్ప సిద్ధి, నారద పార్వతుల అంగ వైకల్య నివృత్తి, మందరా, శంఖా, వీరబాహు, .. కోదాసుల వంటి వారి వృత్తాంతాలు చోటుచేసుకున్నాయి.

కృతాయుగంలో గజారణ్యంగా, త్రేతాయుగంలో మాధవపురంగా, ద్వాపర యుగంలో స్వర్గనోపానం, భూవైకుంటంగా, కలియుగంలో మారేపురం, మారికాపురం, ఇది నేటి మార్కాపురమ్గా వాడుకలో రూపాంతరం చెందింది. మరికా, మారకుల అనే యాదవ దంపతుల భక్తికి మెచ్చి స్వామి వారి కోరిక ప్రకారం చిరస్థాయిగా వారిపేర్లు నిలిచేటట్లు మారికాపురం పేరు పెట్టారట. శాసనాలు శీర్షికలో వీరు చేర్చిన వివరాలు చరిత్రకారులకి పరిశోధకులకి ఉపయోగించేవి.

ఈ గ్రంధం ఈక్షేత్రానికి చెందిన విషయాలు సులభశైలిలో రాసారు. దీని చివర అక్కడక్కడ బలభద్రకవి విరచిత గజారణ్య సంగీత

పద్యాలు, ఎన్నో సూక్తులు చేర్చిరాయడం అనుభవజ్ఞుడు కావటం వల్ల తెలుస్తుంది. ①

సత్యా న్వేషణ :

వెల్లంపల్లి శంకరయ్య మద్దిపాడు మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో 1916లో సుబ్బమ్మ సుబ్బయ్యలకు జన్మించారు. వీరివృత్తి వ్యవసాయం. ఆధ్యాత్మికచింతన, పౌరాణిక నాటకాలు అభిమాన విషయాలు.

సత్యా న్వేషణ వీరు రాసిన ఆధ్యాత్మిక గ్రంధం. వీరి [illegible]రచనావివరాలు తెలియవు. కాని వీరికి వేదాది సంప్రదాయ జ్ఞానం పుష్కలంగా ఉంది. ఈ గ్రంధం వీరికి గల ఆధ్యాత్మిక అవగాహనకు, విషయ స్పష్టతకు చిహ్నం.

వైదిక వాఙ్మయంతో ప్రారంభించి గీతోపనిషత్తు గ్రంధనంచేయటంతో ఈ కావ్యం ముగుస్తుంది. భారతావని పవిత్రత, పురస్కార్దమ్,ఓంకారం, ప్రణతత్వం వివరణ, విశ్వం జీవపరిణామం, తత్వ విచారణ, కైవల్యం, శ్రీవిద్యా పాసన, గీతోపనిషత్తు అనే తొమ్మిది అధ్యాయాలుగా రాసారు. రాశిలో చిన్నదే అయినా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పరచడంలో దొడ్డదే. ②

చీరాల చరిత్ర :

చీరాల పట్టణ చరిత్రని అచ్చయ్య బాలకృష్ణమూర్తి రాసారు. దీన్ని మెచ్చుకొంటు రంగా, వాలిలాల గోపాల కృష్ణయ్య వంటి పెద్దలు ఆశీర్వదించారు.

---

1. [illegible] కేసన సాహిత్యచరిత్ర. మా. 1990.

2. వెల్లంపల్లి, శంకరయ్య : సత్యాన్వేషణ. బా. 1997.

ఇందులో చరిత్ర ప్రసిద్ధమైన హైహయ వంశజుడు అనుగురాజుచే స్థాపించబడి ఈయన రామాయణం కాలం నాటి కార్తవీర్యర్జుని వంశస్థుడు. తన వంశ ప్రతిష్టాపకుని బ్రహ్మహత్యదోష నివారణార్థం తనకుల దైవమైన చెన్నకేశవస్వామి ఆజ్ఞ చొప్పున దేశంలోని పుణ్యక్షేత్రాలు దర్శించారు. చివరకు మోటు పల్లి సముద్ర జలంలో తమ పాతక విముక్తి కాగా ఆనందభరితుడై మోటుపల్లి సమీప గ్రామాలకు తమ ప్రధాన మంత్రి గురువు, సంరక్షకుడైన బ్రహ్మ నాయకుని తల్లి శీలమ్మ పేర చీరాల, పేరి నాయకుని పేరున పేరాల పేర్లు ఉంచారుఅంటూ చీరాల చరిత్ర ప్రారంభించారు.

నాటి నేటి చీరాల పాలకులు నీతి నిజాయితీకి నిలిచిన వారు. చీరాల మల్లపరాజు, రంగరాజులపట్ల ప్రత్యర్థులు చూపిన విశ్వాసం వర్ణించారు. జాతీయోద్యమ కాలంలో దుగ్గరాల గోపాల కృష్ణయ్య నాయకత్వంలో 1922 రామదండు రామనగర నిర్మాణం భారత స్వాతంత్ర్య పోరాటంలో సువర్ణాక్షరాలతో లిఖింపదగిన నాటి చీరాల త్యాగం స్మరించుకున్నారు. 1931లో చీరాల పరిసర ప్రాంతాల్లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం 1942లో దోపిడి చేయటానికి వచ్చిన దొంగల ఆటకట్టించిన యువకుల ధైర్యం వర్ణించారు. చారిత్రకంగా మోటుపల్లి సమీపంలో ఉండుట వల్ల ఇక్కడ వస్త్ర పరిశ్రమ అభివృద్ధిచెంది చిన బొంబాయిగా పిలవబడింది. చేనేత పరిశ్రమ, టుబాకో పరిశ్రమ వంటి విశేషాలు ఇందులో చేరాయి. ఎక్కువగా స్వాతంత్ర్యోద్యమకాలం వర్ణించారు. చీరాల పేరాల ఉద్యమంపై పేరాల లింగరాజుకవి రాసిన పద్యకావ్యం లోకొన్ని పద్యాలు వీరు ఉపయోగించుకున్నారు. ఆ ంద్రరత్నపై

సీ||' ఆలగాపరి మురళీలసచ్చబ్దబు కృష్ణుడే యగు గోపాల కృష్ణశాస్త్రి" ఆయన నాయకత్వాన్ని గూర్చిగల పద్యాన్ని ఉదాహరించారు.[1]

1. ఉచ్చులూరి, బాలకృష్ణమూర్తి. చీరాలచరిత్ర. సం. 1970.

ప్రజాకమిటి నాయకుడు ఊటుకూరి వెంకటేశ్వర్లుశ్రేష్టిగారి గూర్చిన పద్యాన్ని పొందుపరచారు [illegible]. సరళమైన శైలి స్థానిక చరిత్రకు ఎన్నో ఆకారాలు సంపాదించి రాసారు.

1.శ్రీరామాయణ రసవాసి ణి 2) భాగవతామృతకలశం 3) సుందరకాండ 4) మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామివారి చరిత్ర 5) శివభక్తి చరితామృతం అనే అద్యాత్మిక భక్తి కావ్యాల్ని శ్రీ పవని నిర్మల ప్రబావతి రాసారు.వీరు ప్రసిద్ద నవల రచయిత్రి .

శ్రీ రామాయణ రసవాహిని, సుందర కాండ రెండు వాల్మీకి కావ్యాన్ని ఆధారంగా రాసారు.

శ్రీరామాయణ రసవాహిని: ఆదర్శప్రాయమైన సమాజసృష్టి కోసం ఆదికవి వాల్మీకి రామయణం రాసారు. ఆమహాకావ్యాన్ని పరిశీలించి పరిశోధించి , విశ్లేషించి సమకాలీనతను నిరూపిస్తూ జాగృతితో పత్రికకు రాసిన వ్యాసపరంపరనికూర్చి కావ్యంగా మరల్చారు. ఏకపత్నీతత్వం వివాహం, ప్రేమ అభిమానం మొదలైన వైయక్తిక గుణాలు, శ్రీరాముడు పరిపూర్ణ మానవుడుగా ఆదర్శజీవితాన్ని, సీతాసౌజన్యం ,శీలమ్, లక్ష్మణ భాతృధర్మం, ఒకటేమిటి రామాయణంలోని, ప్రతిచిన్న పాత్రని అధికప్రాధ న్యమిచ్చి ప్రత్యేక శీర్షికలో వర్ణించారు. ఈ రచయిత్రికి భారతీయతపై, నైతిక విలువలపై వ్యామోహం పతనోన్ముఖ సమాజాన్ని ఉద్దరించాలనే ఆసక్తి ప్రతి వ్యాసంలో దర్శనమిస్తాయి. దీనిలో నలబైమూడు వ్యాసాలు ఉన్నాయి.

---

1. ప,ని.ప్ర. శ్రీ రామాయణ రసవాహిని. పుం. 1990.

సుందరకాండ: రామాయణంకి సుందరకాండ హృదయంవంటిది. దీనిలో వాల్మీకి కవితా హృదయాన్ని ఆవిష్కరించింది. జీవాత్మసీత, పరమాత్మ రాముని చేరుకోటానికి చేసే ప్రయత్నం. సాధరణవానరం అవతారదేవత ఆంజనేయునిగా రూపొందిన విధం వర్ణితం. ఇందులో గడ్డిపరక, ఇసుకరేణువులను సముద్రం, పర్వతం ఒకటేమిటి అన్ని వస్తువుని వ్యంజిప జేసేవే. సీతా న్వేషణలో ఒక పరిశోధకునిగా, కార్య సాదనలో ఓరిమి, దూరదృష్టి, మేధావిగా ఆంజనేయుడు దర్శనమిస్తాడు. రాముని శారీరక, మానసిక సౌదర్యం, సీత పాతివ్రత్యం రావణుని స్త్రీలోలత. రాక్షసాంగనల స్వభావం వాల్మీకి అనుసరిస్తూ వర్ణించారు.①

భారతామృదకలశం: జాగృతి వారపత్రికలో ముద్రితమైన యాభైమూడు వ్యాసాల్ని కలిపి ముద్రించిన గద్యకావ్యమిది. 326 పుటల బృహద్కావ్యమిది. భక్తకవి పోతన శ్రీమద్భాగవతమాధారంగా దీన్ని రాసారు. నా పరిమిత జ్ఞానంతో పోతన భాగవతా మృతాన్ని తెలుగు పాంకులకు నా చేతనైనంత వరకు పంచుదామనే రాసాను అంటారు. శ్రీకృష్ణ నిర్యాణ ఘట్టం మాత్రం వదిలి వేసి పోతన భక్తితత్వాన్ని పురుషోత్తముడి లీలల్ని ప్రతిష్టించారు. భక్తి, వైరాగ్య, వేదంత భావాల్ని స్పష్టపరిచారు. ఈ పైమూడు కావ్యల్లోని పాత్రల స్వభావాల్ని సమకాలీనతకు అ న్వయ్మించటంరచయిత్రి నైపుణ్యానికి సిదర్శనం.②

మొగిలిచర్ల శ్రీ దత్తాత్రేయ స్వామివారి చరిత్ర: (అవధూతతో మా అనుభావాలు)

---

1. ప, వి. ప్ర. సుందర కాండము. విజయవాడ. 1994.

2. ప, వి. ప్ర. భాగవతామృతము. కం. 1993.

దీన్ని సాయి బాబా పక్షపత్రికవారు కోరికా అవధూత చరిత్రని రాసిపంపారు. అది పత్రికాముఖంగా వచ్చినప్పటికి పుస్తకరూపంలోకి తెచ్చారు నిర్మల ప్రభావతి.

శ్రీమతి పవని నిర్మల ప్రభావతి గారి మెట్టిన ఊరు మొగిలిచర్ల వీరి భర్త ధర్మేకులైన శ్రీధరరావు. వీరు గ్రామంలో ప్రాధమిక వైద్యశాల ఏర్పడటానికి కృషిచేసినవారు. కందుకూరు చుట్టు ప్రక్కల వీరి పేరు తెలియని వారు అరుదు. వీరిగ్రామానికి ఆరుకిలొమీటర్ల దూరంలో ఉన్న మాల్యాద్రి జ్వాలా నరసింహ స్వామిక్షేత్రానికి రోడ్డు సౌకర్యం 1983 ప్రాంతంలో ఏర్పాటు చేసేపుడు అక్కడ ఒక గుహలో దత్తాత్రేయ స్వామి కనిపించారు. అప్పటికి వారి వయస్సు 20 - 30 సంవత్సరాల మధ్య ఉంటుంది. ఆరడుగుల అజానుబాహుడు చిన్న నాటినుండి పాఠ్యపుస్తకాల కంటే భక్తి గ్రంధాలపై, ఆధ్యాత్మిక ఉప న్యాసాలపై మక్కువ. అతని స్వభావానికి తగినట్లే సోదరులు సహకరించారు. వీరిది కర్నూలు ప్రాంతమైన నెల్లూరిజిల్లాకు వచ్చి స్థిరపడ్డారు. ఏకాంతంకోసం, ధ్యానం చేసుకోడానికి వచ్చి మాల్యాద్రి వచ్చి అక్కడే ఉన్నారు. వీరిని దర్శించిన తరువాత వేదాలు, ఉపనిషత్తులు సంస్కృత రామాయణ, భారతాలలోని శ్లోకాలు వారి సజీవసమాధి అయ్యేవరకు అక్కడే నివసించారు. ఏకధాటిగా ఆయన మహిమలు, బాల్య జీవితం తపస్సు వారి బోధనలు మొదలైన అంశాలు పరిశోధించి అందించారు. (1)

<u>శివభక్తి చరితామృతము:</u> ఇది సుందరమూర్తి నంబియార్ , నంబియార్ నంబి, నేక్కిళార్ , మను నీతి చోళుడు అనే తమిళ నయనార్ల భక్తుల జీవిత చరిత్రలని తెలుగు పాఠకులకి అందించారు. నిశ్చలభక్తితో శివుడి సుంధరరూపం అహంకరించినపుడు భూలోకంలో జన్మించిసాయుజ్యం పొందమని ఆలాల సుందర జీవితాన్ని అధికంగా వర్ణించారు. దీనిలోని ప్రతి కథకి తిరువనూరు

1. ప, ని. ప్ర. మొగిలిచర్ల శ్రీదత్తాత్రేయ స్వామివారి చరిత్ర. ఆ. 1994.

కిసంబముంది అక్కడి త్యాగేశన్ త్యాగరాజు శివమూర్తితో ప్రేరితులై భక్తులే.

కానీ వీరి కావ్యాల్లో సమకాలీన విషయాన్ని సూటిగా స్పష్టంగా చెప్పేశైలి. ఆసక్తితో చదివించే గుణం ఉన్నాయి. వీరిది అలంకారికశైలి.(1)

పాణి గ్రహనము లేక దాంపత్యము:

పాణిగ్రహణము అనేది కేవలం శరీర సుఖాల కోసం. మనుషులేర్పచుకున్న ఒక సౌకర్యం అనుకొనే రోజుల్లో వివాహ పవిత్రతని, అది హిందు ముస్లిం సిక్కు క్రైస్తవ మతాల్లో దాని ప్రాముఖ్యతని సులభంగా అందరికి అర్థమయ్యే రీతిలో సామాజిక ప్రయోజనం కోసం ఓరుగంటి వేంకట రమణయ్య రాసిన గద్య గ్రంధమిది.

దీనిలో ఎక్కువగా హిందూ వివాహ ధర్మాన్ని విచరించారు. ఆనాటి నుండి నేటి వరకు వివాహ సందర్భంలో చేసే తంతుని ఆయాసందర్భంలో పఠించే మంత్రాల విశిష్టతని సందర్భోచితంగా వేదాశాస్త్రాల నుండి , ఆయాగ్రంధాల నుండి గ్రహించి ఉదహరించిన శ్లోకాలు, పద్యాలని అర్థవంతమైన వివరణ చేసారు.

నేటికి అష్టవిధ వివాహ పద్ధతులు, రిజిష్టరు మ్యారేజీతో కలిసి తొమ్మిది వివాహ పద్ధతులున్నాయని అవన్ని నేటివ్యవస్థకి అనుసరణీయాలు కాదని పేర్కొన్నారు. అటు సంప్రదాయం, ఇటు అర్థ వంతంగా కాలాను గుణంగా వచ్చే మార్పుని ఆహ్వానించటం వీరిలోని సహృదయానికి చిహ్నంగా చెప్పవచ్చు. పూర్తిగా నూతన దంపతులకి దాంపత్యంలో వారి స్థానాలకున్న ప్రాముఖ్యం, బాధ్యతల్ని గుర్తుచేసి అ న్యోయ దాంపత్య ప్రోత్సహించే విధంగా రాసారు.

---

1. ప, సి. ప్ర. శివభక్తి చరితామృతము. పే. 1995.

వివాహం పెరుతో చేసే ఖర్చు అలాగే కట్నం పేరుతో వేదించే అత్త,మామలు,చవటభర్తల్ని ఇంకా అత్తమామల్ని వేపుకుతినే కోడల్ని ఇందులో ప్రశ్నించారు. దీన్ని చదవటం ప్రారంభిస్తే వదలకుండా చదపించే శైలి, ఆసక్తి కలిగించే అంశాలు, ఎంతో పిలువైన జ్ఞానం మనకి లభిస్తుంది.

శ్రీమరికాపురి లక్ష్మీచెన్న కేశవ స్వామి చరిత్ర , చెన్నకేశవస్వామి, శ్రీశైల యాత్రాదర్శిని, శ్రీశైల మహాక్షేత్ర చరిత్ర, జీర్ణోద్ధారకులు - మహభక్తులు మొదలైన గ్రంధాలు రాసారు. అవి లభించలేదు వారు సుధీర్ఘకాలం శ్రీశైల దేవస్థాన ధర్మకర్త, పత్రిక రచయిత. (1)

<u>చెఱుకూరు చరిత్ర :</u>

ఈ కావ్యాన్ని కోన వేంకట సుబ్బారాయశర్మ రాసారు. ప్రత్యేకంగా చెఱుకూరు గూర్చి రాయటానికి వీరిగ్రామం అదేకావటమ్. నరసరాజు వీరి మూల పురుషుడు ఆరువేల సియోగి, హరితసగోత్ర బ్రహ్మణులు కోసల దేశాన్ని పాలించిన రోజులకి వీరు వంశపారం పర్యంగా మంత్రులట. దీన్ని గూర్చి వీరి పిత్యాణం పద్యకావ్యంలో ఆర్వేల ఆమాత్యశేఖరులు గ్రంధం నుండి చూయించారు.

చెఱుకూరు గ్రామాన్ని ఇక్షుపురి అంటారు. ఇది బ్రహ్మణ అగ్రహరం. ఏడు వందల మంది పైగా బ్రహ్మణులు ఇక్కడ నివసించేవారు. బలిచక్రవర్తిని రామదాసు చెఱ పట్టుట ద్వారా చెఱయూరు చెఱుకూరు అన్న పేర్లు వచ్చాయని వివరించారు. అగస్త్యుడు ప్రతిష్ట చేసిన ఆగస్త్యేశ్వర ఆలయం, విశ్వనాదేశ్వర ఆలయం, కొమర భీమేశ్వరాలయం ఉన్నాయి. త్రివిక్రమ స్వామి దేవాలయం చోళరాజులచే నిర్మించ బడింది. విష్ణువర్దన రాజు భూదానాలొసగాడు

---

1. ఓ. వేం.ర. పాతాళ ప్రవేశము లేక కాంచీపట్టణము. వ్రా. 1983.

కోన, కుందుర్తి, పాలపర్తి వంశాల వారు పారంపర్య ధర్మకర్తలు మొదలై విషయాలు ఇందులో వివరించారు.

బాల్యవివాహ ఖండనము:

భారత దేశమంతట మరీ ఆంధ్రదేశంలో పూర్వం నుండి బాల్యవివాహ సమస్య పట్టి పీడిస్తుంది. ఇప్పటికి అవిద్య ఉన్నచోట, మేనరికం పేరుతో ఇంకా ఎన్నో కారణాలతో అతి చిన్న వయస్సులోనే బాలికలకు వివాహం చేయటం జరిగింది. అది వరకట్నం క న్యాశుల్కం ఏకాలంలోనైనా స్త్రీ మనస్సుకి శరీరానికి ప్రమేయం లేకుండా ఈ కర్మభూమిలో సాగిన అంయాయానికి స్పందిస్తూ జిజ్ఞాసి అయిన శిఖరం కోటేశ్వరరావు 1925 లోనే బాల్యవివాహ ఖండనం అన్న చిన్న గ్రంధాన్ని రాసారు.

నాడు ఈ సమస్య తీవ్రతని, కారణాలని పరిష్కారాన్ని దీనిలో చర్చించారు. 1924 సెప్టెంబరు నెలలో అసెంబ్లీలో (Age of consent Bill) చర్చకు వచ్చినపుడు చాలా మంది విద్యావంతులు బాల్య వివాహాలని సమర్థించారట దీనికిస్పందనగా బాధ్యత గల పౌరునిగా ఒక లాయర్ గా సమాజానికి దీనివల్ల కలుగుతున్న నష్టాన్ని సమస్య పూర్వ పరాల్ని చక్కగా వ్యవహార శైలిలో రాసారు. బాల్య వివాహాల వల్లె సమాజంలో వితంతువులు అధికం అవుతున్నారని వీరికి చిన్న వయస్సులో పెళ్ళికావటం వల్ల శారీరకంగా మానసికంగా బలహీనులై నిర్వీర్య జాతిని అందిస్తునారు. ఇందులో స్త్రీలను గూర్చి ఆవేదన చెందారు. 1921 జనాభా లెక్కలను గమనిస్తే 15 ఏండ్లు వున్న వితంతుల వివరాలు ఉదహరించారు.

0 -1	సంవత్సరము	597	
1 - 2	"	494	
2 - 3	"	1257	
3 - 4	"	2837	
4 - 5	"	6707	
5 - 10	"	85037	
10 - 15	"	232147	మొత్తం 329076.

దీన్ని బట్టి సమస్య తీవ్రత తెలుస్తుంది. ఆడపిల్ల పుడితే వరుడి కోసం ఎరుకుల సానిని నోదె అడిగేవారు. ఆడపిల్ల మగవాడి మోద చూయించే వైరుద్య ప్రేమని తేడాని దూషించారు. ఇవి పెరగటానికి మేనరికాలు, పేదరికం, ముసలి వారి కోరికలు బాలికలకు ఉరి త్రాడులయ్యాయి.(పు: 10). విద్య పెరిగే కొలది వరుడి విలువ అంగడిలో పెరిగింది. ఇవి ద్విజుల్లో ఎక్కువ . కులతత్వాన్ని ఇందులో నిరసించారు. ఇది మనలని ఆదైర్యపరులుగా దేశనాశనానికి తోడ్పడుతుంది. ఫ్రా న్స్,రష్యా వంటి దేశాల్లో వచ్చినట్లు నూతన వివాహ వ్యవస్థకావాలి. స్త్రీలకు 19సం|| సిండిన తరువత నాగరిక సమాజంలో సమస్య కాక పోవచ్చు కాని మారుమూల గ్రామాల్లో నేటికి కనిపిస్తూన్నాయి.①

---

1. శిఖరం, కోడేశ్వరసుప్ర. బాల్య ఎవాహ ఖండనము. ఏం. 1925.

నీతిధర్మాలు: .

ఇదిమూలంలో మహాత్మాగాంధీ రాసారు . దీన్ని గాడిచర్ల హరి సర్వోత్తమ రావు రాసారు .వీరిది ప్రకాశంజిల్లా. వీరుస్వాతంత్ర్యయోదులు . నేటి యుగంలో డంభం అధికంగా లోకంలో వ్యాపిస్తుంది. సమతానికి చెందిన వారిన వారి వారిమతాల పునాదులైన ఎల్లనీతుల్ని విడచి వేసి వారికి అనుకూల మైన పైపైని వేషాల్ని ప్రధానంగా పాటిస్తున్నారు. వేషధారణ అధికమై తాము ఇతరులకి కీడు చేస్తున్నామన్న విషయాన్ని గ్రహింపలేకున్నారు. ఇది పేరాసచే జరుగుతుంది మానవులు సుఖంగా ఉండాలంటే అన్నిమతాల సారాన్ని వంట బట్టించు కొని మనిషి జీవించే మానవత్వాన్ని అహింసను, కాపాడుకొని శాంతి మయమయ జీవితాల్ని గడపాలని ఈ గద్య కావ్యంలో రచయిత ఆశిస్తున్నారు. వీరి భాష ఆకాలానికి సంబంధించిన శిష్ట వ్యవహారానికి ఉదాహరణ. దీనినే రాయటానికి సామా న్యులకు కూడా ఈ సందేశం అందాలనే తపన మనకి ఈ గ్రంధంలో కనిపిస్తుంది.

ఈవిదంగా ఈభాగంలో గద్య కావ్యాలు ఈపరిశోదకునికి లబించినవరకి గ్రహించడం జరిగింది.

1. గాడిచర్ల, హరిసర్వోత్తమరావు. నీతిధర్మాలు. సం. 1921

కాకిగోల :

కాకిగోల అనే గేయ కావ్యం , మేడిపండ్లు అనే కథానికను కలిపి కల్లూరి రామారావు గారు దీన్ని ముద్రించారు.

కాకిగోల గేయంలో ఇరవై నాలుగు తరులోజ పద్యాలున్నాయి.

ఏకాకి, పలుకాకి ఏమిరా? కాకి!

చీకాకి, పోకాకి - ఛీపోర కాకి;

హుష్ కాకి! యంచును - హుంకరించెదను

ఏ కాకి తినకున్న - యెంగిలి పడరు

ఈ కాకి మా తండ్రి కాకికి, పితరులకు అంటున్నారు రచయిత. భార్యభర్తలైన జంట కాకులు భూదేవి పైనున్న భూరుహంబునను, పుడకులతో గూడు కట్టుకొని జీవిస్తున్నాయి. ఒక రోజు మగ కాకి ఆహారనిమిత్తం వెళ్ళి తిరిగిరాగా ఏమిరామగడా ఉస్సి వచ్చావేంటి అని అడగగా ఆ రోజు జరిగిన సంఘటనలు వర్ణిస్తుంది. ఆ రోజుతను ఆహార సేకరణలో పొందిన భంగబాటు, లోకంలో జరిగే అన్యాయాలు కాకి గోలలో వర్ణించారు.

మేడి పండ్లు నలభై పుటల కథానిక ఈ గ్రంథం చివర వీరి రాబోయె నవల నాటకం గూర్చిన సమాచారం ఉంది అది సాంఘిక నవల లభించలేదు.

అలాగే శ్రీ రామ గీతము అనే సీస గీతాలతో రామావతార కథ సంగ్రహం మూడు విభాగాలుగా విభజించిన ఖండ కావ్యమిది.

వీరి ధర్మ తేజం అనే నవల సాంఘిక, సాహసోపేత అపరాధ పరిశోధ నవల. (1)

మందార దామము :

మందార దామము ఇలపావులూరి శేషగిరి రావు రాసిన కావ్యం . వీరి స్వగ్రామం ఇలపావులూరు. 1936లో జన్మించారు. తల్లి హనుమాయమ్మ, తండ్రి కామేశ్వర రావు బాల్యం లోనే వీరు పద్య కవిత్వం చెప్పారు.

కావ్యావళి అనే ఖండకావ్య సంపుటి; రాగ వీణ అనే సంగీత జ్ఞానంతో కూడిన కావ్యం , శ్రీ పద్మనాభ శతకము అనే మూడు ప్రక్రియల సంపుటి మందార దామము కావ్యం .

కావ్యావళి, వన్నెల సంక్రాంతి నుండి తమసోమా జ్యోతిర్గమయ వరకు 17 ఖండికలున్నాయి. ప్రకృతి ఆరాధన, దేశభక్తి, వీర ఆరాధన అనే భావ కవిత్వ శాఖ లు వీటిలో గోచరిస్తాయ్. ఈ భాగం నిండ దేశభక్తి కనిపిస్తుంది. రవీంద్రుడు (10), గురజాడ కలా సిధి (13), వివేకానందము (14), వినోబా (16), వీరనారి, రాజుపుత్ర వీరుడు, భీమరాణా భార్య పద్మినీ గూర్చింది (17) మొదలైనవి వీర రస స్ఫూరిత స్మృతి గేయాలు. వైతాళికము, బడిగంటలు ఖండికలు కూడా దేశభక్తి పూరితమైనవి. ఉదాహరణకు;

---

1. కల్లూరి, రామారావు. కాకీదొర. పే. 1964.

ఇందులో రెండవ భాగంలో సుకుమారంగా వర్ణించారు. సంగీత, సాహిత్య మేళవింపుతో గృహస్థ ధర్మం గుబాళిస్తుంది. దీనిలో పది ఖండికలున్నాయి.

ప్రేయసి ప్రణయార్ద్ర సంపీడనమున/కరము కందిన మేని వొంకమ్ము మరల

సుందరీ ముగ్ధ మోహన శుభ్ర దృష్టి/నోకి మేల్కొని ఉదయాన నొంపుసింపె (పు:49)

మత్తేభ, శార్దూల వృత్తాలలో, అనంతా పద్మ నాభ ప్రభూ అన్న మకుటంతో శ్రీ పద్మ నాభ శతకము రాసారు ముకుట లక్షణం పాటించారు. భక్తి రసం ఇందులో జాలు వారు తుంది. నూట ఏడు పద్యాలు రాయటంతో సంఖ్య ముకక సియమాలు పాటించారు. దీన్ని శ్రీ తో ప్రారంభించారు మచ్చుకకు.

శ్రీ వాణీధవ శంకరార్చిత పదశ్రీ ర మ్య ! వైకుంఠసీ

మ వాలభ్యర సార్ద్ర మానస! ధరామాణిక్య సంభాసి! తృ

ప్తే వాసక్త హృదంతరాంతరము శిష్టాళికిన్ మ్రొక్కి

ద్భావ నంద సుమాల గూర్చెద ననంతా పద్మ నాభ ప్రభూ (పు:63) శ్రీనథ, పోతనాది కవులని, గాంధీ ఆదిగాగల జాతీయ నాయకులని స్మరించారు. (1)

---

1. ఇలపావులూరి, శేషగిరి రావు. ముందార దామము. తే. 1970.

కవితా వినోదము :

సమయ సందర్భాను సారంగా చమత్కార భూయిష్ఠంగా మద్దుల పల్లి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి చెప్పిన పద్యాల్ని, సంస్కృతాంధ్ర శ్లోకాలకి పద్యాలకి అనువాదాలు అనుసరణలు, వ్యాఖ్య, టీకతో కూడి ఉంది. మిత్రులకి రాసిన పద్య రూప లేఖలు, వివాహ శుభ సందర్భంలో, తను అనారోగ్యంతో ఉన్నపుడు రాసిన పద్యాలు ఉన్నాయి. ఇది ద్వితీయ సంపుటం . ఈ పరిశోధకునికి ప్రథమ సంపుటం దొరక లేదు. మొత్తం 56 సంఘటనల్ని చేర్చాలను కొన్నప్పటికి, దీన్ని ముద్రించిన కలువకొలను వేంకటేశ్వర్లు ఆర్థిక కారణాల వల్ల 22 సంఘటనలతో ముద్రించారు.

వీరికి పద్య రచనపై అభిమానం ఎక్కువ పద్య రచనలో చేయి తిరిగిన వారే. పద్య కవిత లక్షణాల్ని పద్య రచన విషయంలో కవి పడిన శ్రమ పాఠకుడికి గనపడనీయ రాదు అన్న శీర్షికలో చెప్పారు. పద్యం ఎలా ఉండాలంటే;

పారముడుల్ల సిల్ల వలె, బాలుడు కేళిసిదేలగావలెన్

గోమలి మోహమందవలె, గోపిందుండుందల యాపవలెన్

స్వామియు ప్రీతి జెందవలె, జక్కనిశైలి నిబద్యములుచో

నేమిటికో మఱువ్వరికి సింపొన గూర్చని పద్యజాలముల్ (పు:56)

దీనిలో సాహిత్యం శాలతో పాటు జీవిత విమర్సనా ఫలాలు కనిపిస్తాయి. విషయ శూరత్వం (6), మన: ప్రబోధము (11), జిహ్వకు ద్విగుణాదికారము (14),

పండ్లెందులకూడి వోవుచున్నవి (15), ప్రాత: స్మరణ (17) మొదలైన ఖం డికలున్నాయి.①

చైతన్య భారతి :

చైతన్య భారతి బి.పి.వి.హెచ్.బి.ప్రసాద రావు సంపాదకులుగా కందుకూరు మండల రచయితలు కవితలు పదింటిని ఒక కథానికని కలిపి ముద్రించారు. కొమండూరి రామానుజాచార్యులు, సంస్కృతంలో నమో మాతృదేవ్యై, ఆజ్ ఔర్ కల్ నడిపినేని సూర్యనాయాయణ హిందీలో రాసిన ఖండికలు, కన్నెగంటి ప్రభాకర శాస్త్రి, బి.పి.వి.హెచ్.బి.ప్రసాద రావు , కరణం సుబ్బారావు, పిక్కాల శ్రీదేవమ్మ, నడిపినేని నూర్య నాయాయణ, వొన్నలూరి పద్మావతి, ఆకుల ప్రమీలాదేవి, కె.రంగయ్య, గుడి నారాయణ బాబు ఖండికలున్నాయి.

వెట్టి చాకిరి నేడు చెట్టు గుట్టలుబట్టిపేరితి వోయిన ధరలు పిరిగి నేలనుగూలె

నిరాశ నిస్పృహల్లు నింగిలోనికి వెగసె/ఆశాపికాసాలు అందలమ్ములనిలచె(3)

ఇరువై సూత్రలు, ఇండ్లు, బ్లాక్ మనీ గ్లిమ్లు కిమ్లు ఆటకట్టు, ఎమర్జ న్సీ, మత్తుమందు దా|| ఇందిరాగాంధి ఇచ్చారు. వెంట్రుకవాసిలో దేశ రోగిని రక్షించే డేంజరు పిజయేందిరాను ఈ కవులు కీర్తించారు.

1976లో ఎమర్జ న్సీ వల్ల గాంధీ ప్రభుత్వం కూలి వోయింది. దానివల్ల దేశానికి మేలుజరిగిందని ఈ కవులందరు కీర్తించారు. ఆ కాలంలో అతిక్రమించిన చట్టాలు అన్యాయంగా జైళ్ళలో మగ్గిన ఖైదీల జీవితాలు వీరు మరచినట్లే చెప్పవచ్చు.

---

1. మద్దూల పల్లి, కోట సుబ్రహ్మణ్యశాస్త్రి. కవితా వినోదము. సం. 1972.

దీనిలోని విముక్తి కథానికని పవని నిర్మల ప్రభావతి రాసారు. అస్పృశ్యుల జీవితాలు, వెతలు వర్ణనాతీతం . అందులో ఎలాంటి జీతం , బత్తెం లేని వెట్టి చాకిరి బ్రతుకులు చెప్పనలవి కావు. ఈ వెట్టి చాకిరి నుండి 1975లో ఇందిరాగాంధి ఇరవై సూత్రాల ప్రకటన ద్వారా సిషిద్ధించారు. అయితే వెట్టి చాకిరి నేం టికి కొన్ని మారుమూల గ్రామాల్లో నడుస్తూనే ఉండటం పిచిత్రం .①

ఆంధ్ర స్మృతి గీతాలు :

శ్రీమద్భాగవతము దశమ స్కంధం 87వ అధ్యాయంలో గల శ్రుతి గీతకు. ప్రతిపదార్థ తాత్పర్యాలతో సామా న్యుడికి అర్థమయ్యెట్లు రాయమని గోటేటి సత్యనారాయణ మూర్తి కోరగా మిన్నికంటె గురునాథ శర్మ రాసారు. దీన్ని ఇవి బ్రతుకులే కాని వ్యాసకృత మగుట వల్ల శ్లోకాలని అంటారట. దీన్ని శ్రుతి, పద విభాగం ,ప్రతి పదార్థం, తాత్పర్యం విశేషాలు, తన స్వంత పద్యం ఈ విధంగా గ్రంథ రచన సాగింది. ఇది వీరికి గల భాగవత భక్తికీ నిదర్శనం .

వీరి మహాశ్వేత కాదంబరి గదమైనది సంస్కృత గద్య కావ్యం . ఇది వీరి ఉభయ భాషా ప్రవీణతకు నిదర్శనం . వీరి జీవిత కాలం అధికంగా గుంటూరులో సాగింది. కావట్టి అక్కడి జాతీయ సాహిత్య పరిషత్ మిత్రులు సహస్ర చంద్ర దర్శనోత్సవ సంచిక 1980లో ముద్రించారు. దీనికి ప్రసాదరాయ కులపతి, మరుటూరి పాండురమ్గా రావు సంపాదకులు. వీరి జీవిత, సాహిత్య వ్యాసాంగాలని సమగ్రంగా అందులో వ్యాసకర్తలు చర్చించారు. ఇందులో వచనకవితా పితామహా కుందుర్తి గురునాథ శర్మ వక్తిత్వాన్ని తెలియజేసారు. వారు నిరాడంబరులు, నిగర్వి.

---

1. బి.ఎ.ఎ.కొచ్.బి.ప్రసాదరావు-ఎం చెళ్ళపిళ్ళ-భారతి. కం. 1976.

ఈ వ్యక్తి త్వమే వీరి రచనల్లో సారళ్యం , తెలుగుదనం , అక్లిష్టత, అర్థ స్ఫూర్తికికారణం అంటారు.①

శ్రీ వీర బ్రహ్మమ గురు భారతం :

విభావసు అనే కలం పేరుగల పణిదపు, ప్రభాకర శర్మ శ్రీ వీర బ్రహ్మ గురు భారతం రాసారు. దీనికి పుర్వం ఈయన బాల బ్రహ్మం అనే గేయ కావ్య నిర్మాణం చేసారు. తెలుగులో వీర బ్రహ్మ చరిత్రలు రాసిన వాటిలో ప్రథమ గేయ కావ్యమిది. విశ్వ ప్రకాష్ అనే మాస పత్రికలో ఇది ముద్రితం . పత్రికతో పాటు, ఇది మధ్యలో ఆగింది (పు: xi)

ఇంతకు పూర్వం వీర బ్రహ్మ జీవితాన్ని గ్రహించి ఎందరో జీవిత చరిత్రలు రాసారు. పరిశోధనలు చేసారు. అయినా బ్రహం గారి బోధలు, విశుద్ధ చరిత్ర తెలియ జేయాలనే చిరకాల వాంఛతో దీన్ని రాసారు. గతంలో వచ్చినవి అసమగ్ర గ్రంథాలు. వారెవరు పట్టిచుకోని అంశాలు ఇందులో చేర్చటం దీని ప్రత్యేకత. భారతానికి ఎన్ని లక్షణాలున్నాయో అన్ని లక్షణాలున్నాయన్న అభిప్రాయంతో శ్రీ వీర బ్రహ్మ గురు భారతం అని నామ కరణం చేసారు. మహాభారతం పంచమ వేదంగా పిలవబడితే, ఈ గురు భాతం మహా ఘాల్ని పోగొట్టేదని రచయిత భావం . సకలార్థ సాధకం , జీవన్ముక్తి దాయకం గురు చరిత్ర కాబట్టే భారతం అనతగు తుందంటారు వంగపోలు ఆదిశేష శాస్త్రి (పు: :xxx).

వేదాలు, ఉపనిషత్ శ్లోకాలు, రామాయణ,భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి మత గ్రంథాల పవిత్ర వాక్యాలు, కాలజ్ఞాన తత్వాలు, పద్యాలు సందర్భసారంగా

---

1. ప్ర.కు. సు.వా. పు:115-120.

వాడి సర్వమత సమానత్వాన్ని చాటారు. దీని చివరిలో వీర సద్గురూ! శతకం రాసారు. వీరదేవ, వీరసద్గురూ అనేవి మకుటం . సంఖ్యానియమాన్ని ఛందో నియమాన్ని, మక్తక నియమాన్ని పాటించ లేదు. ఇది గురు భక్తి బోధకం , శ్రీతో ప్రారంభించారు.(1)

ప్రతీక్ష :

ప్రతీక్ష పద్యకావ్యాన్ని కొండపి మురళికృష్ణ రాసారు. దీనిలో భారతి అనే శతకం , ఉషోదయం , శాస్త్రీయం , రాత్రీ, ఓ రాత్రీ!, చీమ, ప్రతీక్ష, దీపావళి, మూగరాగం , కవికాలం , రనోల్లాసం , కైక అనే ఖండికలున్నాయి. వీరి స్వగ్రామం కందుకూరు.

భారతి శతకంలో చంపక ఉత్పల మాలాఅ వృత్తాలతో, భారతి, సరస్వతీ మకుటాలతో రాసారు. భరతమాతకి భారతకి అభేదమైన దృష్టి తోనూ, ప్రాచీన కవుల పాత్రతకు, కృపకు, పాత్రులైనారంటారు. ఇది వీరి తొలి కావ్యం . శ్రీతో ప్రారంభించారు.

వీరి ఆదర్శం , ఏదైనా కావచ్చు ఆధునిక కాలంలో జీవిస్తున్నారు. వీరిపైన గల సమకాలీన ప్రభావానికి రాత్రీ! ఓ రాత్రీ, కలికాలం , చక్కని ఉదాహరణలు. వెన్నెల వాన హృదయానికి ఆహ్లాదమే అదిలేని రాత్రి నీడల్లో జరిగే హత్యలు, దొంగతనాలు; శీల రహిత మాన విహీన్నుల్ , యువక చెనటులు, కల్లరి వ్యాపారులు ఎవ్వరిని వదలలేదు (పు:31,33)

---

1. చదలవాడ, ప్రభాకరశర్మ. శ్రీ తిరుప్రుక్మ సుని భారతం. ఎ. 1989.

ఉదాహరణ : మానవ హృదయంబులలో/మునుగ వ్యాపించినట్టి మసి చీకటుల

జ్ఞానము లెట్టుల వీడును/జ్ఞానోదయ రేఖలెపుడు గలుగును మనకున్? (34)

అని ఆవేదన పడుతున్నారు. బద్ధకస్థులైన మనుషులని చీమను చూసి నేర్చుకోమంటారు. ఎంతో అత్యాధునిక శాస్త్ర విజ్ఞానంతో మానవుడు అనంత లోకాల్లో విహరిస్తుంటే ఆకలితో అలమటించే పేదల గూర్చి ఆలోచించమని శాస్త్రం , మానవత్వం కలగలిసిన నాడే జాతికి పర్వదినం అని శాస్త్రీయం ఖండికలో అంటారు. (1)

ధర్మ పరశువు :

ఈ ధర్మ పరశువు ఖండ కావ్య సంపుటి పద్యం , గేయం , వచన కవితల సమ్మేళన మిశ్రమ ప్రక్రియ. ప్రత్తిప్పాటి పర్వతాచార్యులు కి గల విశిష్టత భిన్న ప్రక్రియల నిర్వహణ సామర్థ్యం తెలుస్తుంది.

పరశువు అంటే గండ్రగొడ్డలి. అది ధర్మ పరశువు అన్యాయాం మెడ మీద వ్రేలాడేది త్రేతా యుగంలో జమదగ్ని కొడుకు పరశురాముడు కార్తవీర్యార్జుని అహంకారం మీద చేసిన ధర్మపోరాటం . నేటి వ్యవస్థపై కవి చేస్తున్నాడు (పు:55)

విషయంలో భక్తి, సామాజిక భాద్యత , కలిక్గిన ఖండికలవి. శ్రీ లక్ష్మీ చెన్న కేశవస్వామి సంకీర్తన, (పు:2), శ్రీ చెన్న కేశవ స్తుతి (పు:3). శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి వారి బ్రహ్మోత్సవ వర్ణన (పు:1). మూడు మార్కాపురం లో వెలసిన చెన్న కేశవ స్వామి వర్ణన స్థానిక ప్రజల ఆచారాలు తెలిపేది. చిన్ని కన్నయ పుట్టిన రోజు కృష్ణాష్టమి (60) బాలల అహజ మోహనరూపాల్ని మురళి మోహనుసిలో దర్శించారు.

---

1. కొండపి, మురళీకృష్ణ. ప్రతీక్ష. పు. 1993.

ఆంజనేయస్తవ నక్షత్రమాల (22); 16,17 శాతాబ్దలలో కులమతాల కొట్లాటలను నిరసించి మానవత్వం పెంచిన శ్రీవీర బ్రహ్మేంద్రస్వాని స్తవం (14), భక్తి భాగాంలోని ఉగాది, క్రాంతి దీపావళి (19); సంబరాల సంకురాతిరి (28) ఇవి మూడు తెలుగు నేలలో ప్రసిద్ధి చెందిన , ప్రత్యేక మైన పండగలు. తెలుగు ప్రజల జీవితాలనుండి విడదీయ లేనివి పేరుకిని హిందూవుల పండుగలైన రచయిత పండ గ దేవతలకి సమాజం లోని అసమానతలని, కుళ్ళుని పోగొట్టుమని నివేదిస్తున్నారు.

1.చదువుపాట 2.ఏలిముద్దర 3. సదవరా నాయన్న పదవరా! 4. ఓటంటే యేటిరా! 5.బావమరదలు - జంట పాట అక్షరంపై అవగాహ/పించేవి. సురపాన శూర్పణఖ.

ఇల్లుగుల్ల వల్లు గుల్ల, ఇల్లాలు పిల్ల గుల్ల/ బ్రాందిలేనివాడు మనకు గాంధిబాబు ఉన్నాడు/గాంది బాబు పోయినాక బ్రాంధి బాబు వచాడు అంటూ సారా వల్లా జరిగే నష్టాన్ని చిత్రించిన గేయం పాడుకుంటానికి అనువైనవి . ఇవన్ని వీరి సామాజిక చిత్రణకు, స్పృహకు, అవగాహనకు గుర్తుగా చెప్పవచు. (1)

ఆకాశ కుసుమాలు :

ఆకాశ కుసుమాలు కావ్యాన్ని బొడుచర్ల రామచంద్ర రావు రాసారు. దీసిలో పద్నాలుగు శీర్షికలున్నాయి. భిన్న ప్రక్రియలు పద్య ఖండికలు వచన కవిత్వం , వ్యాసాలు, నాటిక అనేవి ఉన్నాయి. చాలా వరకు ఆకాశ వాణి మార్కాపురం రేడియో కేంద్రం నుండి ప్రసారం మయ్యాయి.

---

1. ప్రత్తిపాటి, పద్య తాచార్యులు. షష్ఠి పఠములు. పూ. 1995.

సర్వం విష్ణుమయజగత్ (15) తిప్పయి పాలెం శ్రీ ముసీశ్వర స్వామి మహిమ (24), దాశరథి కృష్ణమ భార్య (59) అనేవి వ్యాసాలు, వీసిలో ఈ రచయిత పాండిత్యానికి ఆధునీకతకు అద్దం పట్టేది. చివరి వ్యాసమే.

వృక్షం అన్న గేయ ఖండికలో వృక్షాల ప్రాధా న్యత చెప్పారు. ఇవి వీరి సమకాలీన ప్రాపంచిక సమస్యకు స్పందించి తీరుకి ఉదాహరణగా చెప్పుకోవచ్చు

జాగృతి వీరు రాసిన రేడియో నాటిక. దీసిలో ఏకేశ్వరోపాసన అన్ని మతాలు బోధించే సారం ఒకటే అంటూ హిందూ, ముస్లిం , క్రిస్టి న్యల భిన్న మతాలైన జీవాత్మ, పరమాత్మలో లీనం కావటమే అనే నేపథ్యంలో సమతా, లౌకిక తత్వాన్ని బోధించిన నాటికిది. (1)

N.T.R. శతకం స్వర్ణభారతి గిరిగీతలు

ఈ ఎన్.టి.ఆర్. శతకం స్వర్ణభారతి గిరి గీతలు శతకాన్ని మైనేని శేషగిరి రావు రాసారు. వీరు గుంటూరు ప్రాంతం నుండి ఈ ప్రాంతానికి వచ్చి కవితా సేద్యం చేస్తున్నా రు. ఈ కావ్యంలో రెండు భాగాలు ఉన్నాయి. వీరు శతకం , వచన కవితలను కలిపి ఒక కావ్యంగా ముద్రించారు. ఎన్.టి.ఆర్.శతకంలో నూట పదిహేను తేటగీతి పద్యాల్లున్నాయి. నాయకాస్తుతికావ్యాల శాఖలో ఇదీ చేరుతుంది.

దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రావును సంబోధిస్తూ రామా రావు అన్న మకుటంతో దీన్ని శేషగిరి రావు రాసారు. వీరు రామా రావు జీవితాన్ని, ప్రజాసేవను స్పృశిస్తూ దీనిని రాసారు. ఈ కవి స్వతంత్ర భావాలు కలవాడు. కాబట్టే దీన్ని శ్రీతో ప్రారంభించ లేదు. మంగళాంతం కావించలేదు.

---

1. బూదురాజు, రామచంద్రరావు. ఆకాశ కుసుమాలు. పూ. 1995.

రామారావు మూర్తిని, వ్యక్తిత్వాన్ని రూపుకట్టించిన వీరి రచనా విధానానికి ఉదాహరణం .

నీతినియమాల నేతల నిధియెతాను

ఆత్మ గౌరవ మహితుల కంద మతడు

బానిసత్వప్రభావాల బాకుతాను

ధరణి దాక్షిణ్యమూర్తియె రామా రావు (పు:1)

దీనిలోని రెండవ భాగంలో అరవై రెండు వచన కవితలున్నాయి. దీనిలో ఎనిమిది కవితలు జన్మ భూమిపై కొన్ని గాంధీ, సిద్ధార్థులపై రాసారు. మిగిలినవి లోకంలోని అవినీతి అవకాశవాదం పై రాసారు.①

ప్రసార సాహిత్యం :

నాయని సుబ్బారావు 1959-64 మధ్య కాలంలో ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో పని చేసారు. అప్పుడు ప్రసారాలకు అవసరమైన నాటికలు, కథలు, పాటలు రాసారు.

నాటికలు : వీరు మొత్తం ముప్పై రెండు రేడియో నాఅటికలు రాసారు, అందులో కొన్ని మాత్రమే లభించాయని అనుమాండల భూమయ్య అన్నారు.

వీరు రాసిన అహల్య, మహిషాసుర మర్దని, క న్యాకుమారి, కంచి కామాక్షి, సత్యభామ, దక్ష యజ్ఞం అనేవి ప్రసిద్ధి చెందిన పురాణ ఇతివృత్తాలు కల

1. మైనేని, శేషగిరిరావు N.T.R. శతకం - స్వర్ణోత్సవ: గిరి గీతలు · పే.1998.

నాటికలు అర్ధ గంటలోపు ప్రదర్శించటానికి వీలయ్యేవి. పాత్ర పోషణ, రస నిర్వహణ సమర్థవంతమ్గా నిర్వహించారు.

మధుర మీనాక్షి, కవిబ్రహ్మ, నాయని వారు రాసిన చారిత్రక నాటికలు.

నాయని వారు ఇంద్ర ధనుస్సు, మనమంతా ఒక్కటే, ప్రజా పరిషత్తు, కుటుంబ గౌరవం , ఒకేమాట, గోవుమాలచ్చికి కోటి దండాలు, నవదుర్గ అనే సాంఘిక నాటికలు రాసారు.

పిన తదాస్య విమోచనం , భీష్మ ప్రతిజ్ఞ, శకుంతల వ్యాసుని జననం , సర్పయాగం అన్న ఐదు భారతానికి చెందిన కథలని నాయని వారు రాసారు.

చేనేత, కుటుంబ నియంత్రణ, అనేవి వీరు రాసిన పాటలు.

వీరి వచన రచన మృదుమధురంగా ఉంటుంది. అందులోని తీయదనం నిత్య జీవన వ్యవహారంలో ఆయన పలికే పలుకుల్లో ఉందని నాయని కృష్ణకుమారి అంటారు. ①

జంట కవిత్వం :

వినూత్న రీతుల్లో కవిత్వం చెప్పలనుకోవటం , ఒక్కరి కవిత్వం చెప్పేపుడు కలిగే అలసటని పోగొట్టుట ధారన ను కొనసాహించడానికి, సీటితో పాటు పాండితి వీరం ప్రదర్శన, కీర్తిని కూడా సమంగా పంచు కోవాలనుకొనటం , జన రంజకం కొరకు, జనాన్ని ఆహ్లాద పరచడనికి ఈ జంట కవిత్వం పుట్టిందని శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి తన అనుభవాలు జ్ఞాపకాలూను (3భా.పు 12) అన్నారు.

---

1. నా.కృ. కుటుంబ. సు.న. జ.గ్ర. సం. పు: పీఠిక.
2. అ,ఖం. నా.సు.కృ.ప. పు: 226.

కొప్పరపు సోదర కవులు :

కొప్పరపు వేంకట సుబ్బరాయ కవి (1885-1932), వేంకట రమణ కవి (1887-1942) ఇద్దరు అన్నదమ్ములు.

నాల్క తుదన్నిరంతరము నాట్యము సల్పుటకే సహోదరుల్
పల్కు వెలంది నెట్లు తొలు బామున గొచ్చిరో తేట తేసింయల్
చిల్కినయట్లు పిందొసగు జెప్పిన పద్దెమువెల్లవవ్వారే
పల్కిన పల్కులన్నియును బద్దెములయ్యెడు నేమి చెప్పుదున్

ఆంధ్ర కవితా కల్యాణికి విశిష్ట సౌందర్యాన్ని సమకూర్చిన కొప్పరపు సోదర కవులు అష్టావధాన, శతావధాన, ఆశు కవిత్వంలోను కవిశేఖరులు. వీరు ప్రకాశం జిల్లా కొప్పరం గ్రామం వాస్తవ్యులైన సుబ్బమాంబా వేంకట రాయుడు దంపతుల పుత్రులు. వీరిద్దరు కవులు కావటం విశేషం . అలాగే వీరి మేధా సంపత్తికి వీరు చేసిన అవధానాలే నిదర్శనం .

వీరు సంస్కృత గురువు నరసరావుపేట నివాసి రామడుగు రామకృష్ణ శాస్త్రి వీరికి కవిత్వంలోని మెళుకులను నేర్పించి తీర్చి దిద్దిన వారు పోతరాజు రామ కవి గారు.

వీరిది మనోహరమైన రూపం అని, వీరి కంఠం కంచు మోగినట్లుండి, వర్ణోచ్చరణ స్పష్టంగా ఉంటుంది. వీరి ప్రసంగం వినే శ్రోతలు కాలమెంత గడిచిన

తెలియ వినేవారు. వీరికి కొన్ని వేల శ్లోకాలు, పద్యాలు కంఠస్థం . పైగ వీరికున్న అద్భుతధారణా శక్తి అబ్బురపరిచేది. చిన్న వయస్సులోనే అవధానం ప్రారంభించి గొప్ప శక్తి మంతులుగా నిలచి జంట కవిత్వ శాఖకు చేవను చేకూర్చిన ఘనత వీరిది.

వీరి రచనలు: 1973 నాటికే వీరు ఇద్దరు ; కృష్ణ కరుణా ప్రభావము, దైవ సంకల్పము అనే పద్య కావ్యాలు, కుశలత అను నాటకము, ఇవి అ ముద్రితాలు కాల గర్భంలో కలిసిపోయాయి. ఇక లభించినవి వారి అవధాన పద్యాలే.

కుశవత నాటకంలోని సీతాపరిత్యాగ ఘట్టంలో ఒక పద్యంలో కొంత భాగాల్ని మాత్రం మిన్ని కంటె గురునాధ శర్మ గారు చెప్పాగా, జంధ్యాల సుమన్ బాబు తమ పరిశోధన గ్రంథంలో గ్రంథస్థం చేసారు.

మిన్నికంటి వారు (18-8-80) కొప్పరపు సోదరకవుల అవధాన సభలో పృచ్ఛకులుగా ఉన్నారు.

వీరికున్న గొప్ప ఆశుకవితా ప్రవాహాన్ని గమనించి వేటూరి ప్రభాకర శాస్త్రి గారు తమ గురువులైన తిరుపతి వేంకట కవులకు తెలియ జేయగా వారు ఆశీర్వదిస్తూ పద్యాలు పంపారు. కొప్పరపు సోదర కవులు వారికి సమాధానంగా కొన్ని పద్యాలు పంపారు. కాని కొద్దికాలం తరువాత శాఖా బేదాలతో తిరుపతి వేంకటకవులంతటి ప్రభంజనాన్ని ఎదిర్చి నిల్చోడానికి వీరు ముందున్నారు. అంతటి గొప్ప ప్రతిభా సంపన్నత, అపూర్వమైన ధారణా శక్తి మంచి శీలం వీరికున్నా లక్షణాలు.

వీరు పలికిన పలుకెల్లా పద్యం అయ్యేది. వీరిద్దరిలో పెద్దవాడైన వేంకట సుబ్బరాయ కవి స్మరద్రూపి వీరు సభలోనే గాక విడిగా కూడా సందర్భోచితమ్గా

ఆశువుగా పద్యాలు చెప్పారు. వీరు ప్రయాణిస్తున్నా, కూర్చున్నా, నిలుచున్నా పలికిన పల్కులన్ని పద్య రూపంలో బయటకి వచ్చాయ్. సుబ్బరాయకవి తన 42 సంవత్సరాల వయస్సులో ప్రౌడవయస్సులో మరణించారు.

కొప్పరపు సోదర కవులలో జ్యేష్టుడకు వేంకట సుబ్బరాయ కవి 1932 లో పరమ పదించిన అనంతరం రెండవ వాడైన కొప్పరవు వేంకట రమణ కవి తమ సోదరునితో కలసి 1933-1941 సంవత్సరాల మధ్య ఆశు కవితా సభలు నిర్వహించి 1942లో మృతిచెందారు.

ఉదాహరణము

ఈ ఉదాహరణం స్తోత్ర రూపమెన చిన్న కావ్యం . ఇది దేవతలనో, రాజునో, నాయకుడనో గురించి రాసే శ్రవ్య కావ్య శాఖలోసిది. దీనిలో మొత్తం 26 పద్య గేయాలుంటాయి.[1] దీని గూర్చి సంగీత లక్షణ కర్తలెవరు చెప్పలేదు.[2]

ఇది తాళ లయాత్మకమైన రగడ భేదాలతో, సంస్కృత వృత్తాల కలసి ఉంటుంది. ఇది మార్గ దేశీల లక్షణాలను పుణికి పుచ్చుకున్న కావ్యం .

ప్రాచీన అలంకారికులలో ప్రతాపరుద్రీయ కర్త విద్యానాధుడు. ఇది క్షుద్ర ప్రబంధాలలో ఒకటి గా పేర్కొన్నారు. భట్టు మూర్తి, అప్ప కవి తమ అలంకారిక గ్రంథాలలో దీని లక్షణాలని చెప్పారు.

దీని లక్షణాలలో ప్రధానంగా ప్రథమాది సప్త విభక్తులూ, సంబోధన ప్రథమావిభక్తీ మొత్తం ఎనిమిది విభక్తులతో ఒక్కొక్క విభక్తికి ఒక్కొక్క సంస్కృత

---

1. దివాకర్ల, వెంకటావధాని. సాహిత్య సోపానాలు. హై. 1992. పు.58,59.

2. బా, ర. కాం. కా. ల. సం. చ. పు: 73.

ఛందో వృత్తం , దేశీ ఛందస్సు లయిన రగడ భేదాలలో ఒక లళికా, ఉత్కళిక రాయ బడతాయి. చివర సార్వ విభక్తి పద్యం , అంకితాంక పద్యం ఉంటాయి.①

సంస్కృతాంధ్రాలలో మొదటి ఉదాహరణ ప్రక్రియ బసవోదాహరణంతో పాల్కూరికి నోమనాధుడు ప్రారంభించాడు. ఇతను 13వ శతాబ్దానికి చెందినవాడు.

ఆ తరువాత అతని నోమనాథుని ప్రారంభాన్ని అందిపుచ్చుకొని సర్వ లక్షణ సమ్మతంగా త్రిపురాంత కోదాహారణం రాసిన వాడు రావిపాటి త్రిపురాంతకుడు ఇతనిది నేటి ప్రకాశం జిల్లలోని త్రిపురాంతకము. ఇతనికి తిప్పన్న అన్న పేరు కూడ ఉంది. వీరి అసలు పేరు రావిపాటి తిప్పన్న అని ఆరుద్ర సమగ్రాంధ్ర సాహిత్యం III సంపుట విషయ సూచికలో కూడా ఈ పేరునే సూచించారు. శ్రీనాథుడు క్రీడభిరామంలో నటీ సూత్ర ధార సంభాషణలో నన్నయ భట్టు, తిక్కన కవి నాయకుడన్న గరాంజలులు నింతురు జేయని, రావిపాటి తిప్పన్న యునంత వాడా! అని నన్నయాదుల సరసున పెద్ద పీట వేసి కీర్తించారు.②

అలాగే అప్పకవి తిప్పరాజు చాటు దార అని తిప్పరాజు అనే పేర్కొన్నాడు. కాని నాటికి నేటికి వీరిని త్రిపురాంతకుడనే పేరు స్థిర పడింది. ఈయన స్వస్థలం త్రిపురాంతకమవటం , త్రిపురంతకుని భక్తుడు కావటం , త్రిపురాంత కోదాహరణం రాయాటం తిప్పన్నను త్రిపురాంతకుడనే తెలుగు సాహిత్యలోకం పిలుచుకుంటుంది. వీరి పేరులో వైరుద్యాలున్నట్లుగా వీరి స్వస్థలం గూర్చి ఎలాంటి విరుద్ధ భావాలు లేవు సాహిత్య చరిత్రకారులందరు వీరిది త్రిపురాంతక మనే లిఖించారు. ఈ కావ్యం మనకు దొరికే ఉదాహరణ కావ్యాల్లో ద్విపదయే కాకుండా అక్షరాలయిందని ఆరుద్ర పేర్కొన్నారు.③

1. అదే. 74.
2. ఆ. స. ఇం. సా. (సంపు: III) పు: 61, 62.
3. ఆదే పు: 71.

పదమూడవ అధ్యాయం

భాషా వికాసం

భాషా వికాసం

భారత దేశంలో తొలి సారి గ్రామీణ ప్రజల వాడుకలో ఉన్న వృత్తి పదాల్ని సేకరించే ప్రయత్నం చేసిన వారు. సర్ జార్జీ గ్రియర్సన్ బీహార్ పెజెంట్ లైఫ్ (1885) అన్న అగ్రంథంలో బీహార్ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు తీసుకొని అక్కడి గ్రామ ప్రజల దైనందిన జీవితంలో వాడే వృత్తి పదాల్ని విషయ ప్రధానంగా, కథనాత్మకంగా కూర్చారు. హిందీ భాషలో ఇటువంటివి ఉందట కాని నేడవి అలభ్యం

దేశభాష ల్లో వృత్తి పదకోశాల నిర్మాణం తొలి సారిగా తెలుగు భాషలోనే జరిగింది. అది భద్రరాజు కృష్ణమూర్తి కృషి. వీరి సంపాద కత్వంలో 1962లో వ్యవసాయ పదకోశ సంపుటి ప్రకటితమైంది.

1957లో ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమి ఏర్పడింది. మొదటి కార్య వర్గ సమావేశంలో తెలుగు భాషలో ఆధునిక భాషాశాస్త్ర పద్ధతుల ప్రకారం మాండలిక పదకోశాల్ని సిద్ధం చేసి ప్రకటించాలని నిర్ణయం చేసారు. దీన్ని భద్రి రాజు కృష్ణమూర్తి గారు నెరవేర్చారు.(1)

వీరి మార్గంలోనే కన్నడం , మలయాళం , హిందీ, మరాఠి భాషల్లో వృత్తి పదకోశాల నిర్మాణం జరిగింది. అవసరాన్ని బట్టి నూతన పద్ధతుల్ని అనుసరిస్తూ వృత్తి పదకోశాల నిర్మాణం చేసారు. ఈ క్రమంలో భాషాశాస్త్ర వికాసానికి వ్యవహారిక పిస్థితికి తోడ్పడిన వారు భద్ర రాజు కృష్ణమూర్తి, బూదరాజు రాధాకృష్ణలు. వీరు ఈ జిల్లాకి చెందిన వారు

---

1 బూ. రా. కృ. మాటల వాడుక - వాడుక మాటలు పై. 1999

భాషా సమాజము సంస్కృతి:

ఈ గ్రంధాన్ని ప్రముఖ భాషా శాస్త్రవేత్త భద్రిరాజు కృష్ణ మూర్తి రాసారు. వీరు ఈ జిల్లా ప్రధాన పట్టణం ఒంగోలులో జన్మించారు.[1] వీరి విద్యాభ్యాసం ఒంగోలు, గుంటూరు, విశాఖపట్టణంలో సాగింది. తొలిసారి విదేశాలకి వెళ్ళి భాషాశాస్త్రంలో పె న్సిల్వేనియ విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టా పొందారు. వివిధ స్థాయిల్లో ఉప న్యాసకులుగా కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉప న్యాసకులుగా పని చేశారు. దేశ, విదేశాల్లోని వివిధ విశ్వవిద్యలయాల్లో ఆహూత ఆచార్యులుగా ఉన్నత పరిశోధన సంస్థల్లో ప్రతిష్ఠత్మకమైన సభ్యులుగా సేవచేసారు.[2]

భాషా శాస్త్రజ్ఞులైన భద్రిరాజు వారి శిఖ రాయమైన వ్యక్తిత్వానికి బీజాలు వారికి సాహిత్యభిలాషను పెంపొందించింది ఒంగోలు ప్రాంతం. ఒంగోలు హైస్కూలులోని తెలుగు అధ్యాపకులు భారతుల మార్కండేయ శర్మ గారు తన ఉప న్యాసాలతో విద్యార్థులపై తరగని ముద్రవేసారు. వారి శిష్యబృందంలోని వారే భద్రిరాజు వారు. శర్మగారు భద్రిరాజు వారి చేత సుమారు పదమూడవ ఏట నుండే (1941) పద్యాలు రాయించారట. ఈమార్కండేయ శర్మ వారి అనుగ్రహం వల్లనే భద్రిరాజు వారిలోని భాషాశాస్త్ర వేత్తకి బీజాలు పడ్డాయి. వారి అనుగ్రహం వల్ల తనకు తెలుగు ప్రయోగాలను పిడమర్చి చూడడంలో చిన్నయ సూరి వ్యాకరణం అక్కరరాదని తేలిందంటారు.[3]

ఆరోజుల్లో హైస్కూలు విద్య పూర్తి అయిన తరువాత ఆర్థిక బాధలతో చదువు అగి పోయే పరిస్థితుల్లో ఎవరో వీరిచేత దేవరంపాడులో అష్టావధానం చేయించారట. ఆవచ్చిన డబ్బుతో గుంటూరు హిందూ కళాశాలలో ఇంటర్మీడియేట్

1 ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి షష్టిపూర్తి అభినందన సంపుటం. వ్యాసాలు
రేఖాచిత్రంచే మల్లికార్జున అభినందనలు. పే 1713. పు:45

2 భద్రిరాజు, కృష్ణమూర్తి భాషా సమాజము సంస్కృతి. పు ఇవరు ఉట్టంకి

3. ఆ. భ. కృ మూ. ష. ఉ. సం. అ. వే. మ. ఉ. పు:4548.

లో చేరారు. ఇక్కడే వీరు కవిత్వపోటీలలో పాల్గొనటం, మాతృసందేశము కావ్యం రాయటం జరిగింది. వీరు బి.ఏ. ఆనర్స్ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చేరటంతో గంటి జోగి సోమయాజులు వంటి వారిబోధనల్లో రాటుదేలి ఎమినో పర్యావేక్షణలో గొప్ప శాస్త్రవేత్తగా రూపొందారు.(1)

వీరి Telugu verbal Bases పరిశోధన గ్రంధం అయినప్పటికి తెలుగు క్రియలు ప్రాతి పదికలపై శాస్త్రీయ గ్రంధంగా గుర్తింపు పొందింది.(2)

దీన్ని 1961 లో కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం అచ్చు చేయించింది. ఈ ముద్రణలో తెలుగు ధాతువులకు సంబంధించిన విశేషాలే కాకుండా, ద్రావిడ భాషల తులనాత్మక అధ్యయనానికి సంబంధించిన అంశాలున్నాయి. అని కె-కె-రంగానాధచార్యులు పేర్కొన్నారు.(3)

ఈ భాష సమాజము సంస్కృతి గ్రంధానికి అవతారిక రాస్తూ కె.కె.రంగనాధాచార్యులు ద్రవిడ భాషల్లో విశేష కృషి చేసినవారు. అదేవిధంగా భద్రిరాజు కృష్ణమూర్తి కంటే ముందు తెలుగులో భాషా ధ్వయనం, భాషా శాస్త్ర అభివృద్దికి తోడ్పడిన వారిని వివరించారు. భాషా శాస్త్ర వేత్తగా భద్రిరాజు వారిని గురించి తెలుసుకోవాలి అంటే రంగనాధచార్యులు పేర్కొన్న అంశాలు ప్రస్తావించుకుంటే వీరి గొప్పతనం అవగతమవుతుంది. ఆధునిక యుగంలో వలస పాలన వచ్చిన తరువాతనే ద్రవిడ భాషలు, అందులోని తెలుగు భాషా అధ్యయనానికి, పరిశోధనకు పరిశోధకులు పూనుకున్నారు. (IX)

---

1 అదే. పు. 47

2,3 భ, కృ. మూ భా. స. సం. పు IX

19 శతాబ్దంచివర ఆధునిక చైత న్యంలో భాగంగా తెలుగు భాషను సామాజిక దృష్టితో అధ్యయనం చేయటం, ఆధునిక భాషాశాస్త్ర పరిచయం. గిడుగు గురజాడల కృషితో సాగిన వ్యావహారిక భాషోద్యమం విషేషంగా ప్రభావితం చేసాయి.(ప్ర X)

భద్రరాజు కృష్ణమూర్తి 1950లో తెలుగు భాషారంగంలో ప్రవేశించటంతో భాషాకృషి ముఖ్యమైన మలుపు తిరిగింది అంటారు. కె.కె.రంగనాద చార్యులు. భారతదేశం మొత్తం మీద తొలిసారి విదేశాలలో భాషాశాస్త్రాధ్యాయనం చేసి, పరిశోధన చేసిన వారు భద్రిరాజు వారు. తెలుగులో ఆధునిక భాషా శాస్త్ర సిద్ధంతాల అనువర్తన కృషి ఆయన తోనే ప్రారంభమైంది. తెలుగు భాషలో జరిగినంత భాషా శాస్త్ర సిద్ధాంతాల అనువర్తనం, వివిధ కోణాలలో భాషాధ్యయనం మరే ఇతర భారతీయ భాషల్లో జరగలేదు. దీనికి ప్రధాన కారకులు కృష్ణమూర్తి గారేనంటారు. పె న్సిల్వేనియా విశ్వవిద్యాలయానికి పోకముందే తెలుగు ధాతువుల పైన పరిశోధన కోసం సామాగ్రి సేకరించారు. ద్రావిడ భాషల ధ్వనిపరిణామ సూత్రాలకు నిర్దుష్ట రూపం ఇచ్చారు. కొన్ని ధ్వని సూత్రాలకు రూపకల్పన చేసారు. తెలుగు క్రీయాప్రాతిపదికలలో హ్రస్వదీర్ఘాలు, ద్రావిడ భాషలలో ఇ/ఎ, ఉ/ఒ ల పర్యాయత, తెలుగు కవి ఉపకుటుంబంలో వ్యర్ణ వ్యత్యయం అచ్చంకోచం, ద్రావిడ భాషల్లో పదాది నాద స్పర్షలు ఆయన సూత్రకరించి సిగ్గుదేల్చిన అంశాల్లో కొన్ని ద్రావిడ భాషల్లో పురుష బోధక స్వనామాలు, ద్రావిడ భాషల్లో లింగం-వచన విభాగం, ద్రావిడ భాషల్లో పరిణామం, ద్రావిడ భాషల ఉపకుటుంబ విభజన మొదలైనవి ద్రావిడ భాషలకు సంబందించి కృష్ణమూర్తి చర్చించి సిగ్గు తేల్చిన ముఖ్య విషయాలు. ద్రావిడ భాషల్లో మొదటినుండి ఇటీవలి వరకు జరిగిన కృషిపై సమగ్ర వ్యాసాలు రాసారు. ఇదంతా వారు ఆంగ్ల మాధ్యమంలో రాశారు.

ప్రస్తుతం ద్రావిడ భాషల్లో జరిగిన పరిశోధన లని దృష్టిలో పెట్టుకొని సమగ్రమైన ద్రావిడ భాషల తులనాత్మక వ్యాకరణాన్ని రూపకల్పన చేస్తున్నారు అని కె.కె.రంగనాధ చార్యులు పేర్కొన్నారు. (పు: XI,XIII)

ఈ బాషా, సమాజ సాహిత్యం గ్రంధం తెలుగులో భద్రిరాజు వారు రాసిన వ్యాసాల సంకలనం. దీనిలో మొత్తం ఇరవై రెండు వ్యాసాలు ఉన్నాయి. వీటన్నిటిని ప్రత్యేకంగా ఇక్కడ చేర్చడానికి కారణం తెలుగులో రాయుటకు దీని శీర్షిక బట్టి మనం భాషా, సమాజము, సాహిత్యలకు చెందినని చెప్పవచ్చు. అయితే తొలి రెండు భాషా శాస్త్రానికి చెందినవి.

మొదటి భాగంలో భాషకు సంబంధించిన తొమ్మిది వ్యాసాలు ఉన్నాయి. 1.భాషా వ్యాకరణం 2 ధ్వని వర్ణం 3. నేటి తెలుగు వర్ణ సమామ్నాయం 4. సంధి 5 నేటి తెలుగులో హల్సంధి 6. పదం పదాంశం 7. సన్నిహిత సంబంధులు 8. షష్ఠీ విభక్తి యొక్క విచారణ, 9. అరకులోయ భాష ఆంధ్రతో సంబంధం అనేవి. వీటిలో తొలి ఆరు వ్యాసాలు భాషకు సంబందించిన మౌలుకాంశాలను వివరించేవి. శాస్త్ర విషయాల తెలుగుశైలికి ఈ వ్యాసాలు నమూనాలుగా నిలుస్తాయి. కాస్త భాషా విషయం పరిచయం ఉన్న వారు ఎవరికైన సులభంగా అవగాహన అయ్యే విధంగా రాసారు. వీటిలోని పారిభాషిక పదలు తెలుగు భాషాధ్యయనంలో స్థిరపడి వాడుకలో నిలచాయి. (పు: XII)

నేటి తెలుగు: వర్ణ సమామ్నాయం, ధ్వని-వర్ణం వ్యాసాల్లో ఆధునిక వర్ణ సమామ్నాయాన్ని శాస్త్రీయంగా సమగ్రంగా నివేదించారు. ఇతర భారతీయ భాషల వర్ణ సమామ్నాయాలకు కూడా నమూనా గా నిలిచే వ్యాసం. ఆధునిక తెలుగు భాషకు

వ్యాకరణ రచన చేసిన చాలామంది విద్వాంసులు వర్ణ విభాగానికి దీనే ప్రధానమైన ఆధారంగా తీసుకుంటారు. అని కె.కె.రంగాచార్యులు అవతాకలో వివరించారు. (పు: XIII) ప్రాచీన కావ్య భాషలో అచ్చంధులు ఎక్కువ సంప్రదాయ వ్యాకరణ కారులు వాటినే వివేచించారు. భాషా స్వరూపంలో వచ్చిన మార్పులు సంధుల పైన కూడా ఉంటుంది. అచ్చుకి అచ్చు పరమైన పుడు పూర్వచ్చు లోపించటం, రకరకాల మార్పులు కలగటం అచ్చంధి. ఇది ఆధునిక భాషల్లోనూ ఉంది. అయితే రెండు హల్లుల మధ్య హారంలో ఉంది. ఈవిధమైన మార్పులు ఏవిధంగా జరుగుతుంది, ఆధునిక వ్యవహారంలో ఎన్నో ఉదాహరణలు నేటి తెలుగులో హల్సంధి అన్న వ్యాసంలో వివరించారు. (పు: XIII)

యొక్కకు సంబంధించిన చారిత్రక తులనాత్మక చర్చ షష్ఠీవిభక్తి యొక్క విచారణ వ్యాసంలో చేసారు. అరకులోయ లోను ఒరిస్సా సరిహద్దులలోనూ కొండ భాషను మాట్లాడే ప్రజలున్నారు. దీనికి దక్షిణ మధ్య ద్రావిడ భాషలు కూయి, కువిలతో సన్నిహిత సంబంధం ఉంది. ఈ అరకులోయ లోని కొండ భాషకు సంగ్రహవ్యాకరణమే అరకు లోయ భాష. ఆంధ్రంతో సంబంధం అన్న వ్యాసం ద్రావిడ భాషలతో తులనాత్మక పరిశీలన కూడా ఇందులో చేసారు. వీరు ఇంగ్లీషులో "Konda or Kubi: A.Dravidian language పేరుతో కొండ భాషకు సమగ్ర వ్యాకరణం రాసారు. లేఖనం లేని ద్రావిడ భాషలకు వచ్చిన వ్యాకరణాలలో దీనికి ప్రత్యేక స్థాన ముందంటారు. కె.కె. రంగనాధచార్యులు (పు: XIV)

ఈ గ్రంధంలోని రెండో భాగం సమాజం దీనిలో ఎనిమిది వ్యాసాలున్నాయి. వీటిలో తెలుగు మాండలికాలు ప్రమాణ భాష తెలుగు మాండలికాలి

కరీంనగర్ వాడుక ఆధునిక ప్రమాణ భాష అనే వ్యాసాలలో తెలుగు మాండలికాలను ఆధునిక ప్రమాణ భాషగా తెలుగు రూపొందుతున్న విధానాన్ని తెలుగు భాష నవీకరణను గురించి విస్తృత శాస్త్రీయమైన చర్చ ఉంది. తెలుగు భాషాధ్యయనంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో వచ్చిన మాండలిక వృత్తి పదకోశాలు మైలు రాళ్ళుగా చెప్పవచ్చు. దినికి దాదాపు భారతదేశంలోనే ఆధ్యులుగా భద్రిరాజు వారిని చెప్పవచ్చు. అలాగే జిల్లాల వారిగా (Dialect Bulletins) వాడుక భాషని సేకరించి వర్ణ నాత్మక వ్యాకరణాన్ని రాసేందుకు అకాడమీ సంకల్పించింది. దీనికి ప్రేరణ కృష్ణమూర్తి వారే. మాండలిక వృత్తి పదకోశాలు, డైలెక్ట్ బులెటి న్స్ తెలుగు భాషా సామాజిక పరిశీలనకు ఆధార భూమిక గా నిలిచాయి. అందుకే ఈ భాగానికి సమాజం అనే శీర్షిక పెట్టారని చెప్పవచ్చు. వీటిలో భాషారూపాల ఆధారంగా తెలుగునాడును నాలుగు ప్రధాన భాషా మండలాలుగా శాస్త్రీయంగా విభజించారు. ఈ ప్రాంతీయ మాండలికాలలో భాగంగా వర్గమాండలికాలను గుర్తించారు. భాషా పరిశీలనకు చదువుకున్న వారు చదువు కోనివారు అనే రెండు వర్గాలను గుర్తించారు. కుల మాండలికాన్ని వీరు నిరాకరించారు. ఏకులానికి, ఏ నృత్తికి చెందిన వారైనా విద్యావంతులైతే చదువుకున్న వారి వాడుక అలవడుతుందని నిగ్గు తేల్చారు. స్థూలంగా చదువుకున్న వారు శిష్టులు, చదువు కోని వారు శిష్టేతరులు వీరి ఉచ్చారణలో ఉండే భేదాలను కృష్ణమూర్తి స్పష్టంగా వింగడించారు. (పు: XV)

వీరు విస్తృతంగా చర్చించిన మరో అంశం ప్రమాణ భాష. ఆధునిక సమాజంలో పాలన భాషగా, శాస్త్రగ్రంధాల రచనకు వాహికగా, బోధనా మాధ్యంగా, సృజన సాహిత్యానికి సమాచార ప్రసార రంగాలలో వినియోగంలోకి వస్తున్న తెలుగు ప్రాంతీయ, వర్గమాండలికాలకు అతీతంగా చదువుకున్న వాళ్ళందరికీ

అంగీకారయోగ్యం నై అనుకణీయమైన ప్రమాణ భాష ఆవస్యకం అన్న విషయాన్ని నిరూపించారు. (పు: xv) ఒక భాషా భేదం ప్రమాణభాష కావటానికి కారణాలు కేవలం భాషాగతమైనవి కావని, ఆర్థిక, సాంఘిక, రాజకీయ, కారణాల వల్లె స్థూలంగా విద్యావంతులు అనుసరించే ప్రమాణ భాష అవుతుందని ప్రతి పాదించారు. కాలక్రమంలో ప్రమాణ భాష మాండలికాలని కలుపుకుంటూ ప్రబలమూ, జనాంగీ కారయోగ్యం అవుతుందని ఆయన వివరించారు. (పు: XV)

తెలుగు భాష నాడు,నేడు,రేపు తెలుగు భాషా వికాసం తెలుగు భాషని పరిణామాన్ని స్వరూప ప్రయోగ దృష్టిలతో చూసిన వ్యాసాలు తెలుగు భాషా చారిత్రక పరిశోధనలు చాలా వాటికి కృష్ణమూర్తి పర్యవేక్షత్వం వహించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురించిన తెలుగు భాషాచరిత్ర వీరి సంపాదకత్వంలో వెలువడింది. తెలుగు భాషా చరిత్ర యుగ విభజన చేసారు. దీనివల్ల తెలుగు సాహిత్య చరిత్ర భాషాచరిత్ర ఒకటి కాదని తేలింది. ఏయే కాలాల్లో ఏయే రంగాల్లో తెలుగు భాషా వినియోగం జరిగిందో గుర్తించి వివరించారు. తెలుగు భాష నవీకరణకు సంబంధించిన అనేక సూచనలు చేసారు. (పు: XV,XVI)

1964 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార భాషగా తెలుగును అంలలు చేయటానికి నియమించిన సరుం, అనువాదాల విషయంలో ఎదుర్కొన్న సమస్యల్ని వివరిస్తూ ప్రకటించిన శ్వేతపత్రంపై శాస్త్రీయ విమర్శ అన్న వ్యాసంలో చర్చ చేసారు. ఇది భాషా విధానానికి గురించిన శాస్త్రీయ అవగాహనకు దర్పణం. దీనిలో అనువాదాల విషాయంలో పరిభాష పదాల కల్పనలో, అధికారిక భాషగా తెలుగు విషయంలో సూచనలున్నాయి. ఆధునిక భాషగా తెలుగు విధానికి సాంబంధించిన వ్యాసం.

విద్యావిధానంలో త్రిభాషాసూత్రం మాతృ భాష, ఇంగ్లీసు, హిందీ భాషలను విద్యార్థులు ఏయే ప్రయోజనాల కోసం నేర్చుకోవాలలో క్ర్యా శీలకంగా వివరించాఅరు. హిందీ రాస్టాలలో త్రిభాషా సూత్రం మాతృభాష, ఇంగ్లీషు, హిందీ భాషలకు విద్యార్థులు ఏయే పయోజనంలో నేర్చుకోవాలో క్రియా శీలకంగా వివరించారు. హిందీ రష్ట్రాలలో త్రిభాషా సూత్రం అంఅలు హిందీ అందరికి ఆమోదయోగ్యం కావాలి అంటే భారతీయ భాషల పదజాలాన్ని కలుపుతోవాల్సిన త్రశ్యకతని సూచించారు. (పు: XVI, XVII)

దీనిలోని మూడోభాగం సంస్కృతి. ఈభగంలో 18 మూడు వేల ఏళ్ల కిందట తెలుగు సంస్కృతి ఎలా ఉండేది? 19 తిక్కన పద ప్రయోగ కోశం 20 తిక్కన పద సంపద 21 తెలుగు రచనా భాషా పరిణామం 22. రాచకొండ రచనల్లో సిమిలీ అనే ఐదు వ్యాసాలు ఉన్నాయి. తెలుగులో దేశ్య పదజాలం ఆధారంగా మూడు వేల యేళ్ళ క్రితం తెలుగు వాళ్ళ సంస్కృతిని ఊహించిన వ్యాసం మొదటిది. దేశ్య పదజాలం అంటే మూలద్రావిడ ప్రతిరూపాలైన పదజాలం. వీటి ద్వారా నిర్మించిన సమాజం ద్రావిడ సంస్కృతి కూడా అయ్యే అవకాశం ఉంది అం టారు. కె.కె. రంగనాథచార్యులు. (పు: XVII)

చివరి నాలుగు వ్యాసాలు భద్రిరాజువారు సాహిత్య విద్యార్థిగా ఉత్తమ సాహిత్య అభిరుచిన వ్యక్తపరచేవి. నీరికి ప్రాచీన సాహిత్యంలో తిక్కన అభిమానకవి. తిక్కన గురించి రాసిన రెండు వ్యాసాలు భాషకు సంబంధించినవి. భద్రిరాజు వారు కృషి చేసిన మరో ప్రధాన రంగం కవుల పద ప్రయోగ కోశాలు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకడమీ వారు ప్రచురించిన తిక్కన పదప్రయోగకోశం సంపాదక వర్గంలో కృష్ణమూర్తి గారు ఒకరు. ఈ పద ప్రయోగ కోశం రెండవ భాగానికి ఆయన రాసిన పీఠికే

ఈవ్యాసం. దీనిలో పదప్రయోగ కోశ నిర్మాణ పద్ధతులు, తిక్కన భాషాప్రయోగాలు నుడికారాన్ని నోదాహరనంగా తిక్కన పదసంపద వ్యాసంలో వివరించారు. తెలుగు రచనలో భాషా పరిణామాన్ని వివరించే వ్యాసం తెలుగు రచనా భాషా పరిణామం.

రాచకొండ రచనల్లో సిమిలీ అన్న వ్యాసం రాచకొండ విశ్వనాథ శాస్త్రి బుక్కులు పేరుతో రాసిన తొమ్మిది కథలను గ్రహించి రాసారు. రావిశాస్త్రి ఉపమానాలను వివిధ విభాగాలుగా పింగదించి వాటిలోని సొదర్యాన్ని ఈవ్యాసంలో వివరించారు. (పు: XVIII)

ఈవిధంగా ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాల అనువర్తనంలో ద్రావిడ భాషల తులనాత్మక అధ్యయనం వేగవంతం చేయటంలో మాండలిక వృత్తి పదకోశాలు, కవుల పదప్రయోగకోశాలు, కొండ వంటి అలిఖిత భాషకు వ్యాకరణ నిర్మాతగా, ప్రామానిక భాష నిర్దేశకులుగా ఎందరో పరిశోధకులకు భాషా శాస్త్ర వేత్తలకు మార్గదర్శకులుగా భద్రిరాజు కృష్ణమూర్తి వారిసేవ అనంయ సామాంయం అపూర్వం. తెలుగు భాష, ద్రావిడ భాషలకు వారు చేసిన సేవ ఎప్పటికి ద్రవిడ జాతి మరువదు. వీరి రచనలు చాలా ఆంగ్ల మాధ్యమంలో ఉన్నాయి, అవితెలుగు లోకి అనువాదం చేస్తే తెలుగు భాషా విద్యార్థులకి విశేషంగా తోడ్పడతాయి.

వీరు విశాఖపట్టనంలో ఉపంయాసకులుగా ఉన్నపుడు టివర్ణ పరిణామంపై రాసిన వ్యాసం, మాండలిక కృతిపదకోశాలకు రాసిన విపుల పీఠికలు రెండు గ్రంధ బీతిచే చేర్చలేదు పేర్కొన్నారు.

మాండలిక వృత్తి పదకోశం:

తెలుగులో మాండలిక వృత్తి పదకోశాలు నిర్మాణం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఏర్పడిన తరువాత ప్రారంభమయ్యాయి. అకాడమీ దాని కార్య వర్గ సభ్యులైన భద్రిరాజు కృష్ణమూర్తి సలహాతో ఆధిసికాంధ్ర భాషకు సవిస్తృత వర్ణనాత్మక వ్యాకరణం, చారిత్రక పద్దతుల్లో బృహన్నిఘంటువు తయారు చేయాలనే పూనుకుంది. ఇవి దీర్ఘకాలిక ప్రణాళికలు కాబట్టే మహానిఘంటువు నిర్మాణానికి తోడ్పడేందుకు పద ప్రయోగ కోశాలూ, మాండలిక వృత్తి పదకోశాలు ప్రధమదసలో ఆరంభించుకున్నారు. ఈ లక్ష్యంలో భాగంగా నన్నయ పదప్రయోగ కోశం తయారీలో సైద్దాంతిక అనువర్తన విధానాలను భద్రిరాజు కృష్ణమూర్తి రూపొందించారు. వీరి నేతృత్వంలోనే తిక్కన పదప్రయోగకోశం వెలువడింది. అప్పటికి ఇతర భారతీయ భాషల్లో పదప్రయోగకోశ నిర్మాణం ప్రారంభం కాలేదు అంటారు. బూదరాజు రాధకృష్ణ. ఆబట్టిఎలుగు సాహిత్యంలోనేకదు యావద్భారత దేశ భషాసాహిత్యాలకు ఇటునూ తన నిఘంటు నిర్మాణాలకి ఆధ్యుగా చెప్పవచ్చు.(1)

మాండలిక వృత్తి పదకోశాలు భద్రిరాజు వారి మౌలిక పరిశ్రమ ఫలితం. ఈకార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి 1958లో చేపట్టింది. అప్పటికి భారతీయ భాషల్లో ఒకే ఒక మఆండలిక వృత్తి పదకోశం వచ్చింది. 1885లో జి.ఏ. గ్రీయర్సన్ బీహర్ వెజంట్ రైస్ అని వర్ణనాత్మక గ్రంధం నిఘంతువు తయారుచేసారు. దీన్ని పరిశోధకులు నిఘంటువుగా గుర్తించటంలేదు.

1. ఆ. భ. కృ మూ. ష. అ. సం. పు: 31

భద్రిరాజు కృష్ణమూర్తి సంపాదకత్వంలో వచ్చిన వ్యవసాయవృత్తి పదకోశం దేశీయ భాషల్లో వచ్చిన ప్రమాణ శాస్త్రీయ మాండలిక పదకోశాలకు చెప్పవచ్చు అని భూదరజూవారు అన్నారు.[1]

మాండలికాలను భూగోళిక వ్యాప్తి బట్టి ప్రాంతీయ మాండలికాలను వృత్తివ్యాపారాది సంబంధాలను బట్టి వర్గమాండలికాలని ప్రధానంగా విభజిస్తారు. ప్రాంతీయ మాండలిక పదపట్టికలు క్రీ.శ.1949 నుంచీ ఆంధ్రప్రభ దినపత్రక అడపాదడపా ప్రచురిస్తూ వచ్చింది. దాదాపు ఇరవై నాలుగు మంది పదపట్టికలు ప్రచురించారు. కానీ ఈసేకరణం ప్రచురణలు ఏశాస్త్రీయ విధానం ప్రకారం జరగలేదు.[2]

సాహిత్య అకాడమీ భద్రిరాజు కృష్ణమూర్తి ప్రధాన సంపాద కత్వంలో వృత్తి పదాల మాండలిక వ్యాప్తిని సిరూపించేకోశ పరంపరను ప్రచురించాలని సంకల్పించాలని ఆచరణాత్మకంగా కాని అనుసరించేకోశ చేపట్టే నాటికి సైద్దాంతికంగా కాని ఆచరణాత్మకంగా కాని అనుసరించదగిన నమూనాలు కావు. ఉన్నా అంత ప్రామాణికంగా కాని శాస్త్రీయంగా గానిలేవు. పాశ్చాత్యదేశాలలో వ్యవసాయ వృత్తికి సంబంధించిన కోశాలు ఉన్నాయని మాల్కీల్ ప్రస్తావించారట. కాని ఆనిఘంటువులకున్న సిద్దాంత ప్రాతి పదికలను గురించిన సమాచారం గాని అనువర్తనంగాని వివరించలేదు అని బూదరాజువారు పేర్కొన్నారు.[3]

భద్రిరాజు వారు లాదిస్లాక్ జుగుప్తా పేర్కొన్న ఆయావృత్తులకు సంబంధించిన పదజాలాన్ని రూప భేదాలతో సంపాదించాలన్న సూత్రాన్ని అనుసరించారు. ఈ పద్దతిలో వృత్తి ప్రధానంగా గల పదజాలంలో ఉచ్చారణలో వచ్చిన

---

1 అదే. పు. 31

2 భ, కృ. భూ. సం. (పు. xi)

3 ఆ. భ. కృ. మూ. ష. సం. ఉ. చే. ము. అ. పు. 31, 32

వస్తున్న మార్పులను గుర్తించటం జరుగుతుంది. ఒక్కోవృత్తిలో ప్రత్యేకంగా ఉన్న కార్యక్రమాల క్రమ వికాసాన్ని విశ్లేషిస్తూ, దానికి సంబంధించిన సాహనాల విధానాల ఏకదేశా ప్రవృత్తులను పదస్వరూపార్ధ విశేషాదులను వాటికున్న భౌగోళిక వ్యాప్తితో సహ గుర్తించొ కోశస్థం చేయటం అని ఈ పదకోశాల ఆత్మని దానికి భద్రిరాజువారు ఎన్నుకున్న శాస్త్రీయ మార్గాన్ని బూదరాజు రాధకృష్ణ వారు వివరించారు.(1)

భద్రిరాజు కృష్ణమూర్తి 1958లో ఈ బేహత్తరకార్యక్రమం చేపట్టే నాటికి సిద్ధాంత, అనువర్తన విధానాల అభావానికి తోడుగా సిశిక్షిత భాషాశాస్త్రజ్ఞులు లేరు. ఉత్సాహవంతులైన పరిశోధకులు లింగుట్ల కోనేటప్ప , చేకూరి రామారావు, బెల్లంకొండ చంద్రమౌళి శాస్త్రి, విరత్తయ్య వంటి వారికి స్వయంగా ధ్వని శాస్త్రంలో ప్రాధమిక శిక్షణ ఇచ్చి, పర్యటన పరిశోధన పద్ధతులు నేర్పి, వ్యవసాయ శిక్షణ లోని విభిన్న దశలనూ కార్య విధానాలనూ సాధనా సంపత్తినీ స్థూలంగా విశ్లేషించి, విషయ సేకరణ ప్రణాళికను సిద్ధం చేసారు.(2)

జన సంఖ్య ఆధారంగా ప్రధాన వృత్తులను నిరూపించి అత్యధిక సంఖ్యాకుల వృత్తి వ్యవసాయం, కాబట్టి ప్రధమవృత్తి పదకోశ నిర్మాణానికి ఎంపిక చేసారు. భూస్వభావం నుంచి పంటను ఇంటికి తెచ్చుకొని దాచుకునేదాకా అనేకదశల్లో వాడుతున్న మాటలను వోగు చేసారు. నామ పదాలు ఏయే క్రియలతో కలిసి ప్రయుక్త మవుతున్నాయో కూడా సేకరించారు. ఒక్కో గ్రామం 40 నుండి 50 కిలో మీటర్ల ఎడంలో ఉండేట్లు, వ్యవహర్తలు స్థానికులై విద్యావంతులు కాకుండా ఆవృత్తి చేస్తున్న వారుగా ఉండేట్లు సరి చూసుకున్నారు. ప్రశ్నావళిలో సుమారు 1500 పదాల సేకరణకు చాలినంతగా ఉన్నా వ్యవహర్త సహజ దోరణిలో తనవృత్తిని గురించి చెప్తున్న

1 అదే. పు. 33

2 అదే. పు. 32

వాక్యాలను యథాతథంగా నివేదికల కెక్కించారు. సాధ్యమయినంత వరకు వయోవృద్ధులైన వ్యవహర్తలనే ఎంపిక చేసారు. దీనివల్ల పూర్వరూపం రాబట్టటం సాధ్యమైంది. వ్యవహర్త జీవిత విశేషాలను స్థూలంగా సేకరించారు. రెండు సంవత్సరాలలో ఈవిధంగా 120 కేంద్రాల నుండి విషయ సేకరణ జరిగింది.(1)

సేకరించిన పదాలను (ఉచ్చారణ భేద, రూపంతర, పర్యాయ పదాల తో సహా) పట్టికా బద్ధంచేసి, పరస్పర నిర్దేశం చేసి అర్థాలను వర్ణనాత్మకంగా సమకూర్చి, అవసరమైన చోట్ల చిత్రాల ద్వార విశద పరచారు. (పు: 33) ఈ చిత్రాల ద్వార ఒక వస్తువును వివిధ ప్రాంతాలలో ఏమని పిలుస్తారో తెలుస్తుంది. ఇటువంటి దేశపటాలు ఇందులో ముప్పయి మూడు ఉన్నాయి. మొదటి ఇరవై ఎనిమిది పటాలలో ఒక్కొక్కటి సమానార్థంలో వాడుతున్న బిన్న పదాల ప్రాంత పరిమితిని సూచించారు. మిగతా పటాలు ప్రధాన భాషా మండలాలను సూచిస్తాయి. మిధ వస్తువులకు అర్థాలు ఎంత వివరంగా ఇచ్చినా వాటి స్వరూపం స్పష్టపడక పోవచ్చును. కాబట్టి అరవై ఒకటి ప్రధాన రేఖా చిత్రాలను వేయించారు. ఇ చిత్రాలకు ఉపచిత్రాలు ఉన్నాయి.(2)

సాంకేతిక పదాలకు అంతర్జతీయ నామాలను సంతరించారు. అకారాది క్రమణంలో ని సాంప్రదయ దోషాలను సవరించి నూతన వర్ణాలకు వర్ణమాలలో సముచిత స్థానం కల్పించారు. ఈ విధంగా విపులార్థ బోధకంగా నిర్మించిన తొలి తెలుగు నిఘంటువు వ్యవసాయ వృత్తి పదకోశం, దాదాపు 8000 పదాలు నిఘంటువుల కెక్కిన రూపాలతో అర్థాలతో ఇందులో చేరాయి.(3)

సాహిత్య అకాడమీ రెండో విడతలో భద్రిరాజు వారి ప్రధాన సంపాదకత్వంలో వెలువరించిన దానికి హస్తకళలు, జంతువులూ వేట సారానీరా బెల్లం

1 అదే.

2 అదే. పు 21

3 అదే. పు 33

పరిశ్రమలు, కంచరం, కమ్మరం వగైరాలకు సంబంధించిన సంపుటాలు కొన్ని భిన్న దశల్లో ఉన్నయి అని బూదరాజు వారు పేర్కొన్నారు.(1)

ప్రాచీనాంధ్ర శాసనాలు:

ప్రాచీనాంధ్ర శాసనాలను కాలక్రమంలో కూర్చి ప్రచురించాలనుకున్న సాహిత్య అకాడెమీ లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాచీనాంధ్ర శాసన సంపుటి. బూదరాజు రాధాకృష్ణ నేతృత్వంలో ప్రచురించబడింది. దీనిలో క్రీ.శ. 2వ శతాబ్దం నుండి 11 వ శతాబ్దం మధ్యగల తొమ్మిది వందల సంవత్సరాలలొని రెండు వందల ఇరవై తొమ్మిది శాసనాల వివరాలను అంధించారు.

ఇందులో శాసనాలను తెలుగు, అ న్య భాష , అ ముద్రిత శాసనాలు అనే మూడు భాగాలుగా విభజించారు. శాసనాలలోని ముఖ్య పదాలకు అర్థవివరణ, పద ప్రయోగ విశేషాలను దీనిలో చేర్చారు. ఇంతకు పూర్వం నిఘంటువులో చేరని ఎన్నో పదాలను ఇందులో చేరాయి. ఈ పద్ధతిలో శాసనాలు ప్రకటించటం తెలుగులో ఇది తొలి ప్రయత్నం .

ప్రాథమికంగా వీరు భాషా శాస్త్ర పరిశోధకులు కాబట్టే ఇందులో భాషా చరిత్రకు ఇచ్చినంత ప్రాధా న్యం రాజకీయ, సాంఘిక చరిత్రకు ఇవ్వలేదు (XIII) శాసన పద ప్రయోగ పట్టి, ఆయా శబ్దాల వ్యాకరణ స్వరూప నిర్దేశం , సజాతీయ భాషా పదాలను పునర్నిర్మిత రూపాల తో సహా వ్యుత్పత్తుల ఇచ్చారు. బూదరాజు వారు వీని ద్వారా ప్రాచీనాంధ్ర చారిత్రక వ్యాకరణాన్ని నిర్మించారు.

1. (వ్రా).

ఈ తెలుగు శాసనాలు గ్రంథంలో పన్నెండవ శతాబ్దానికి చెందిన ఐదు వందల యాభై ఎనిమిది శాసనాలను టి.సుధ సహకారంతో బూదరాజు రాధాకృష్ణ గారు సంపుటీకరించారు. ఇది వీరి సపాదకత్వంలో శాసనాలకు సంబంధించి వెలువడిన రెండవ గ్రంథం .

శాసన సేకరణ, పరిష్కరణ, వానిలో ఒక్కొక్క మాటకి పద ప్రయోగ కోశం , సిద్ధం చేయాలని ఆయా పదాల వ్యుత్పత్తి నిర్ణయం చేయాలని, వాటి సామాజిక రాజకీయ, ఆర్థిక విషయాలను వివరిస్తూ విపుల పీఠిక రాయాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. కాని వీని ఆన్నిటిని చేయలేక పోయాను అని ముందు మాటలో ఆవేదన పడ్డారు.

నిజానికి వారి ఆశయం ఎంతో కష్ట సాధ్యం ఐనా వీరికి కరతాలామలకమే ఇప్పటికి వీరు చేసిన పనే ఒక సంస్థ చేయ వలసింది. ఆయన ఎంతో శ్రమ కోర్చి ఇంతటి బృహతాకార్యాన్ని సమర్థంగా నిర్వరించిన వారి కృషి, ప్రతిభా భావి తరాలకు ఆదర్శం తను చేయాలనుకున్న పని ఆగిపోయ్యందుకు వారు చెప్పిన మాటలే ఆర్ద్రమైన వారి హృదయానికి, తెలుగు బాషపై వారికి ఉన్న అవ్యాజానురాగాలకు సిదర్శనం అని అక్కిరాజు రమాపతి రావు ఆంధ్ర భూమిలో అన్న మాటలు గమనించ వచ్చు బుదరాజు వారి కృషి అపూర్వం . వీనిని బట్టి తెలుగులో భాషా శాస్త్ర అధ్యాయనానికి వికాసానికి వీరి రచనలు ఎంతగానో తోడ్పడ్డాయి అని చెప్ప వచ్చు.

---

1. బూ, రా. కృ (సం) తెలుగు శాసనాలు. తెలుగు విశ్వ విద్యాలయం. కాపస్సు: 19
బూ, రా. కృ (సం) ప్రాచీనాంధ్ర శాసనాలు. పి. 1971.
ఆంధ్ర భూమి (వ్యాసం) అనుబంధం. మార్చి 8. 1998. పు. 10.

వ్యావహారిక భాషా వికాసం :

ఈ వ్యావహారిక భాషాఅ వికాసం అన్న గ్రంథాన్ని బుద రాజు రాధాఅక్ష్ణ ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ వారు నిర్వహించిన పోటీ కోసం రాసారు.

భాషా చరిత్ర విద్యార్థులకు ఉపయోగపడే అనేక విషయాలను. ఆధునిక పద్ధతిలో అందించారు. మాండలిక, ప్రామాణిక, భాషాది విభేదాల మీద ప్రాచీన అర్వాచీన భావాలను క్లుప్తంగా ఒక చోటకి చేర్చారు. ఇందులో వ్యావహారికి భాషకి ఇచ్చిన ప్రాధా న్యం ఉద్యమ చరిత్రక కారణం భాషా పరిణామమే ముఖ్యమని నమ్మారు.

ఈ పుస్తక శీర్షికలోని ప్రతి పదాన్ని ఇంకా గ్రాంధికం , వ్యావహారికం , భాషా, మాండలికం , గ్రాంయం , ప్రామాణికం ,శైలి వంటి పదాలను శాస్త్రీయమ్గా ఉపోద్ఘాతంలో వ్యాఖ్యానించారు.

శాసనాల్లో, సాహిత్యంలో వ్యావహారిక భాషా వికాసం , వ్యావహారిక భాషా వాదం పూర్వ రమ్గం ఉద్యమ చరిత్ర వాదోపవాదాలు సిద్ధాంతము చర్చ, ఆధునిక పరిస్థితి, ప్రమాణీకరణం ప్రయత్నాలు అనే అంశాలను చారిత్రక, భాష శాస్త్రల వెలుగులో రాసారు. జీవద్భాషకు గల శక్తిని భాషా శాస్త్ర విషయాలను పాఠకులకు, ఇందులో అవగతం చేసారు. ఇవి వీరిపరిశీలనా దృష్టికి ఉదాహరణ ప్రాయం . దీనికి పుర్వమే ఇదే అంశంపై అకాడెమీ వారి ప్రచురణ అయ్న ఆంధ్రభాషా చరిత్రలో వ్యాసం రాసారు. అది దీనికి బీజప్రాయం వంటిది.[1]

---

1. బూ, కా. స్వ. వ్యావహారిక భాషా వికాసము. పు. 1972

తెలుగు మాండలికాలు :

వ్యావహారిక భాషకు వర్ణనాత్మక వ్యాకరణం రూపొందించే ప్రయత్నంలో, తెలుగు దేశంలో శాస్త్రీయ పద్ధతిలో భాషా వ్యావహారిక భేదాల్ని సేకరించి, జిల్లాలవారిగా పరిశోధనా పట్టికలు ప్రకటించాలని తెలుగు అకాడెమీ వారు చేపట్టిన బృహత్ప్రణాళిక ఇది. ఈ ప్రణాళిక వెలువడిన పత్రికకు బూదరాజు రాధాకృష్ణ సంపాదకులు.

అకాడెమి ప్రచురించిన తొలి సీరిస్ సంపాదకీయ వ్యాసం బూదరాజు వారు రాసారు. అందులో ప్రమాణిక భాషకు సంబంధించి పిలుపైన అభిప్రాయాలు వెల్లడించారు. లాక్షణికులు చెప్పేట్టుగా కావ్య భాషను అధ్యాయనం సరిగా చేయనందు వల్ల అందులోని భాషని సరిగా ఉచ్చరించనందు వల్ల వ్యావహారిక భాష ఏర్పడింది అనే అభిప్రాయం సరి అయింది కాదు. ప్రమాణాల నిర్ణయం సాంఘిక స్థితి గతుల మీదనే గాని లాక్షణికుల అభిరుచుల మీద కాదని స్పష్ట పరిచారు.

ఈ లక్ష్య సాధన కోసం తెలుగులోని ప్రాంతీయ, సాంఘిక భేదాలను సాధ్యమైనంత విపులంగా సేకరించి గ్రంథస్థం చేసారు. స్థానికంగా భిన్న విధాలుగా ఉన్నా భాషా ప్రమాణాలు రాష్ట్రవ్యాప్తమైన ప్రణాళిక భాషగా రూపొందుతున్న నిరంతర పరిణామ క్రమాన్ని నిరూపించటం . వాగ్రూపంలో ఉన్న భాషకు, లిఖిత రూపంలోని భాషణ ఎటువంటి అ న్యో న్య సంబంధం ఉందో నిర్ణయించటం .

లిఖిత వాగ్రూపాలు రెండిటిలోనూ ఉన్న ఆధునిక ప్రామాణిక భాషకు సమగ్రమైన వర్ణనాత్మక వ్యాకరణాన్ని ఆధునిక పద్ధతిలో రచించడం వంటి ఉద్దేశాలతో ఈ ప్రణాళిక సాగింది.

ఈ విధమైన శాస్త్రీయ మార్గంలో తెలుగు మాండలికాలు ఆయా జిల్లాల భౌగోళిక పరిధులని ఆధారంగా వర్ణ నాత్మక వ్యాకరణాన్ని రాయటానికి జరిగిన పూనికలో బూదరాజు రాధా కృష్ణ కృషి మరువరానిది. వీరి సంపాదకత్వంలో కరీం నగర్ (1971), గుంటూరు (1971), విశాఖ (1972), వరంగల్లు (1977), కర్నూలు (1984), అనంతపురం (1984), ఆదిలాబాదు (1985) మొదలగు జిల్లాల తెలుగు మాండలికాలు సంపుటిలు వెలువడ్డాయి.(1)

గ్రాంధిక వ్యావహారిక వాద సూచిక :

గ్రాంధిక వ్యావహారిక వివాదం గత శతాబ్ది తొలి దశాబ్దిలో తీవ్ర ఉద్యమ రూపంలో బయలు దేరింది. కాల ప్రవాహంలో ఈ ఉద్యమం వల్లనే అనేక ప్రక్రియల్లో వ్యావహారికం చోటు చేసుకుంది.

ఈ వాదోపవాదాలకు సబంధించి భావి పరిశోధకులకు సహాయ కారిగా ఉండెందుకు కాల క్రమాను సారంగా ఈ సూచిక బుదరాజు రాధా కృష్ణ సంపదకత్వంలో సిద్ధమయింది.(2)

---

1. బూ, రా. కృ. తెలుగు మాండలికాలు. హై. 1971
2. బూ, రా. కృ. గ్రాంధిక వ్యావహారిక వాద సూచిక. సి. 1980

తెలుగు జాతీయాలు :

ఈ తెలుగు జాతీయాలు పుస్తకాన్ని బూదరాజు రాధా కృష్ణ రాసారు. 1991 జనవరి 6, 1992, డిసెంబరు 6 మధ్య ఈనాడు దిన పత్రిక ఆదివారం సంచికలో ఇదే శీర్షికతో ప్రచురించిన వాటికి గ్రంథ రూపం ఇచ్చారు.

తెలుగులో అనేక జాతీయాలు, కుల్లాలను, వృత్తులనూ, స్థలాలనూ, ప్రవృత్తులనూ విమర్శించేవి వెక్కిరించేవి హేళన చేసేవి. అప్పటికప్పటి అనుభవాలను పురస్కరించుకొని ఆయా కాలాల్లో ఎవరోకల్పించినవి జాతీయాలు. సాహితీ పరులకు ముఖ్యంగా విద్యార్థులకూ జతీయాల గూర్చి తెలిపి, వారిలో భాషాభిమానం కలిగించాలని దీన్ని రాసాను అన్నారు.(III) .

ఇందులో 485 జాతీయాలకు అర్థ వివరణలున్నాయి. ప్రతి జాతియానికి వీరు చేసిన వివరణ విజ్ఞానదాయకమ్గా హృద్యంగా సరళ శైలిలో ఉంది. వీటిని దాదాపు అకారాదిక్రమంలో కూర్చారు.(1)

మాటల వాడుక - వాడుక మాటలు : దీన్ని బూదరాజు వారు రాసారు. ఇవి 1993 అక్టోబరు 17 నుండి 1996 జనవరి14 వరకు ఈనాడు దిన పత్రిక ఆదివారం సంచికలో ధారావాహికంగా వెలువడినాయి మాటల వాడుక వాడుక మాటలు అన్న విభాగంలో 391 పదాలకు సంబంధించిన ప్రసంగాలున్నాయి.

అనుభవాలూ - న్యాయాలు అన్న విభాగం అదే పత్రికలో 1996 సంవత్సరంలో వచ్చిన 226 న్యాయాల ప్రసంగం ఉంది.

1. బూ, రా. కృ. తెలుగు జాతీయాలు పై 1999.

నిఘంటు, వ్యాకరణ, కావ్యాదులు అందుబాటులో లేని సాహితీ పరులకు ముఖ్యంగా విద్యార్థులకు కొంత సమాచారాన్ని అందించాలని, వాటిలో కనిపించే శబ్దాలకు వివరణలకు, ప్రయోగాలకు భేద సదృశ్యాలు విద్యార్థులకు తెలియని వానికి గ్రంథ రూపం కల్పించారు .

పద్నాలుగవ అధ్యాయం

బాల సాహిత్యం

బాల సాహిత్యం

బాల బోధ :

మొక్కై వంగనిది మ్రానై వంగునా అని తెలుగు సామెత. బాలబాలికలకు నీతిని, నియమ రీతిని, జాతి గౌరవం పట్ల ఆసక్తిని, జన్మభూమిపై భక్తిని చిన్న నాడే నాటాలి.ప్రతి పౌరుడు అవి కలిగి ఉండటం దేశక్షేమానికి ఎంతైనా అవసరం . బాల్యంలో మంచిని శ్రద్దగా గ్రహించేట్లు గట్టి ప్రయత్నం పెద్దలు కాపించాలి వీనిని నమ్మి వానిలక్ష్య సాధనలో బాల బోధ ఒక ప్రయత్నం గా రాసారు బృందావనం రంగా చార్యులు.

బృందావనం వారిది సహజ కవిత. వీరు వృత్తి రీత్య ఉపాధ్యాయులు. ఇది 101 ఆటవెలదులతో రూపొందింది, ఛందోబద్ధమైన దానిలో సహజంగా లయ ఉంటుంది. ఇంకా శబ్దాలంకారాలు ఉంటే శ్రవణ సుభగత్వాన్ని తెస్తాయి. పిల్లలు మననం చేసుకోవటనికి అనువుగా ఉంటాయి.

వీరు ఎందరో విద్యార్థుల్ని పరిశీలించి ఎన్నో సత్యాలను చెప్పారు. బాలబాలికలకు ప్రతీఒక్కరికి ప్రాథమిక శక్తులైన వినడం , చూడటం , మాట్లాడటం అనే ఇంద్రియాల్ని బాగా ఉపయోగించాలంటారు. బాల్యంలో నియమపాలనకు అలవాటు పడకుంటె సక్రమమైన నడత సాధ్యపడునె (1.3). ఆటల్లో పడి జ్ఞానార్జన మరవరాదు (4), తోటి వారితో కలసి మెలసి ఉండటం (6), స్థిరనిశ్చయంతో అభ్యసించటం (5) వంటివి పాటించాలంటారు.

పంతులు గారు ప్రశ్నలడిగినపుడు వెట్టి నవ్వు నవ్వటం , ప్రక్క చూపు, నాల్క మడత, ముఖం ముడుచుకోవటం వంటివి విద్యార్థుల్లో

కూడదంటారు. పగలు చెప్పిన పాఠాలు సంధ్యా వేళల్లో పఠించాలి. తోటి విద్యార్థులతో స్పర్ధ అవసరము (11).

అమ్మా నాన్నలేమొ అనుకొందురసియును/గురువు గారు కన్నులురుము ననియు

వారి వారి మెప్పు గోరుచు జేసెడి/కృషికి విద్యయందు గెలుపులేదు (10.13) పుస్తకాలని చూసి భయపడక కష్ట పడమంటారు. పరీక్షల్లో చూసి రాయటం నీకు రాక వోయిన అభిమానానికి తెలిసినట్లు నటించడం , ప్రశ్న వేయటమే పరమార్థమనుకోవటం (3.24) మంచిది కాదంటారు. గ్రంథాలయానికి వెళ్ళి చదవాలని బోధించారు. 31 నుండి 39 పద్యాల్లో అ మ్మ నెమ్మ నమ్మ నరయ వశమె అనే మకుటంతో సుమారు 15 పద్యాల్లో అ మ్మ గొప్పదనాన్ని వర్ణించారు. అశ్లీల సాహిత్యానికి దూరంగా ఉంటూ అక్షర జ్ఞానం కోసం నన్నయాది ప్రాచీన కవులని. సంస్కారం పెరగాలంటే వీరేశలింగం వంటి వారి రచనలని, నిత్య వార్తలని, ఆరోగ్యంలో కోడి రామ మూర్తి, లలిత కళలని తెలుసుకోవాలని బోధించారు.①

సన్నాయి :

ఇది కథ గేయాల సంపుటి. ఇది బాల బాలికల మనస్తత్వం కి మాట, పాటలకు, అనాయాసంగా అందించిన కావ్యం . కథలంటే పిల్లలు చెవులు కోసుకుంటారు. విద్యార్థుల మనఃక్షేత్రాల్లో కథలనే బీజాలని చల్లి, పాటలనే నీరు వోసి, నీతి మార్గమనే పంటలని పండించాలని ఈ సన్నాయి రాసారు.②

1. బృందావనం, రంగాచార్యులు. బాలభూషణ. సం. 1973.
2. గొ; ప్ర.కా. ప్ర. జి. సా. ప్ర. సంపు:1. పు: 45.

ఈ చిన్న పొత్తంలో మొత్తం ముప్పై ఒకటి ఖండికలున్నాయి. ఈ సంపుటంలో అత్యధికంగా నీతికి సంబంధించినవి చోటు చేసుకున్నాయి. కొన్ని జాతీయతాభావంతో కూడినవి, జెండాపండగ, విజయి భవా, గణగణ గంటలు.

చిన్ని గులాబీలు, చందమామకు జాబు అనేవి విజ్ఞానాత్మకమైనవి. దీపావళి, భోగిపండ్లు, దసరా మన పండగలకు సంబంధించినవి.

బాలబాలికల హృదయాలు స్వచ్ఛమైన అద్దాల వంటివి. అవి దేనినైన తమలో ప్రతిఫలింపచేసుకుంటాయి. బాలబాలికల నడవడి, నీతి, పౌరుషం , ధర్మం అల రించే మంచి కథలను మనం బోధించాలి. వారిని ప్రబోధించటం ఎంతైనా అవసరం . వీరు ఉపాధ్యాయులగుట వలన కాకి కూజా, కాకి మాంసంపు ముక్క, నక్క ద్రాక్ష పండ్లు, కుక్కనీడ, తెలివి, తెలివితక్కువ తనానికి; ఏనుగు - మొసలి, భక్తికి, పాము - ముంగిస తొందరపాటుకి, ఎద్దులు సింహం ఐకమత్యానికి , కోతులు - టోపీలు ఉపాయానికి, వర్తకుడు - కుక్క విశ్వాసానికి , చీమ - పావురము స్నేహానికి, పరస్పరం తోడ్పడుటవల్ల కలిగే ప్రయోజనాన్ని. ఆవు - పులి సిజాయితికి మొదలైనవి 16 ఖండికల్లో వర్ణించారు.

పడవ చేసిన గొడవలో (35) ఆటల్లో గొడవ పడటం వెంటనే వాటిని మరచి కలసి పోవటం పిల్లల నైజం . కాని బుద్ధి పెరిగిన పెద్దలు గొడవపడటమే కాని కలసి పోవటానికి ప్రయత్నించారు. పెద్దల్ని చూసి పిల్లలు నేర్చుకునేదే కాదు. పిల్లల్ని చూసి నేర్చుకోవాల్సింది ఈ విషయంలో చాల ఉందనే

హేమ పడవతో శ్యామల పడవలు

జోరుగ సాగుతు ఉన్నాయి.

హేమ చేతిలో శ్యామల చేయి

వూపుతూ - ఆడుతూ - వున్నాది! పాపల జ్ఞానం మనకి కావాలని సందేశం ఇచ్చారు.

పిల్లలు చేసే ప్రతి పని ముద్దు గొలుపుతుంది. గలగల మాట్లాడటం . ఐక్యతతో ఆటలాడటం . ప్రపంచాన్ని మరచి తన్మయత్వం చెందటం కనిపిస్తుంది అని చిన్న అగులాబీలు ఖండికలో వర్ణించారు.

కాలు కది పిన నాట్యమే/కంఠమంతా గానమే

నాట్యభారతి పూజ చేసి/ప్రణామముల గావించుతాం (43)

ప్రకృతి పింతైన ఏడు రంగుల ఇంద్ర ధనుస్సు ని హరివిల్లు ; ఖండికలో వర్ణించారు. ఒక్కొక్క వర్ణని పిల్లల వంటిపైన వస్తువుల తో పోల్చారు.

రాజెన్ బాబుల.....

జవహర్లాలుల జాతి వారసులు అంటూ - గణ గణ గంటలు బాపుని కీర్తిస్తూ పర రాజు లదిరి కంపరమెత్తిన్నారు/బిరబిరా కదిలి లంగరు లెత్తినారు! (53) అని విజయి భవాలలో వర్ణించారు.

ఈ విధంగా అనేక అంశాలపై గేయాలు పిల్లల హృదయానికి హత్తుకునే విధంగా లలితమైన పదాలతో రాసారు. కరుణశ్రీ. ఈ పుస్తకంలోని కథలు పిల్లల భవిష్యత్తుకు వన్నెలు చేకూర్చ గలవి అన్నారు. (1)

---

1. ఇలపావులూరి, శేషగిరిరావు. సన్నాయి. పే. 1972.

కన్నెగంటి హనుమంతు :

స్వాతంత్ర్య సమర యోధుడు, పల్నాటి వీరుడైన కన్నెగంటి హనుమంతు జీవితాన్ని గ్రహించి నాగభైరవ కోటేశ్వరరావు 10-16 సంవత్సరాల మధ్య పిల్లల కోసం కథాకావ్యం రాసారు. పిల్లల కోసం కథాకావ్యం రాయాలనే వీరి చిరకాల వాంఛ ఈ కావ్యం వల్ల తీరింది. 26-2-1993 ఉదయం లో దరువూరు వీరయ్య కన్నెగంటి హనుమంతు పై రాసిన వ్యాసం చూసి వారివద్ద విషయ సేకరణ చేసి రాసిందీ కావ్యం . .

ఇది చారిత్రక మైన ఇతివృత్తం , ప్రఖ్యాతం . వీర రస ప్రధానం . కన్నెగంటి హనుమంతు రైతు ఉద్యమ నేత అల్లూరి, భగత్, బోస్ ల వంటి విప్లవవీరుల మార్గంలో అంగ్లేయుల్ని ఎదిరించాడు. దీన్ని కిసాన్, మజ్దూర్ , ప్రజా రాజ్ ప్రచారకులు దరువూరు వీరయ్యకి అంకిత మిచ్చారు.

ఇది జాతీయ కావ్యం , దేశభక్తి పూరితం . బాలల కావ్యం . ఎక్కువ భాగం 3+4+3+4 మాత్రా ఛందస్సు ముత్యాల సరాల్లో సాగింది. ఉత్సుకతతో కూడిన కథ తో పాటు పాడుకోవడానికి అనుగుణంగా ఉంది మొత్తం ఇతివృత్తాన్ని 1.సంగీతం 2.సంక్షేమం 3.సంచలనం 4.సంగ్రామం 5.సంఘర్షణ 6.సమ్మర్దం 7.సంక్షోభం 8.సన్మానం 9.సంకేతం అనే ఉప శీర్షికలతో విభజించారు. శ్రీతో ప్రారంభించే సంప్రదాయాన్ని కొనసగించారు. అంగ్లేయులు దేశాన్ని ఆక్రమించటం , గాంధి జాతీయోద్యమంలో పాల్గొని ఉద్యమ విస్తృతి చేయటాన్ని, మధ్యలో మితిక్తి భయపడని పల్నాటి వీరుల వీరత్వాన్ని వొగడారు (25). ధర్మ దేవతకి దారి చూపే దర్శకుడు హనుమంతు (39) అనటం వీనిలోని వీరత్వాన్ని, గాంధిలోని సత్య సందతి మూర్తిని వర్ణించారు.

1857 తిరుగుబాటులో పాల్గొన్న నానా సాహెబ్, కుల్వర్ సింగ్ వంటి వీరుల త్యాగాల్ని, అతివాద మిత వాద ఉద్యమాలు, శాసనోల్లంఘన, సహాయనిరాకరణ ఆదిగా గల ఉద్యమాన్ని చిత్రించారు. అలాగే ఆంగ్లేయుల దోపిడి వారికి సహాయంగా గ్రామకరణాలు మన వారు సహాయం చేయటానికి ప్రతీకగా యండవల్లి సదాశివయ్య కనిపిస్తాడు. మించికలపాడు పుల్లరి ఉద్యమానికి హనుమంతు (74) నాయకత్వం వహించటం , పాల వాయి, వెలుదుర్తి, జెట్టిపాలెము గ్రామాల ప్రజల్ని సమీకరించటం , నీతి వదలి భటులు హనుమంతుని కాల్చి చంపటం కథ. విషాదాంతం అయిన ఆ వీరుని మరణం మనలో దేశ భక్తిని రగుల్పుతుంది. ఆ మహా వీరుడు ఒరగగ/అవని తల్లి గుండె పగిలెను/అడవి మాతకు పుండు రగిలెను/అంబరపు డెందంబు చిరిగెను (91) . ఆయన మూర్తిని, వ్యక్తిత్వాన్ని బాలల్లో బొమ్మ కట్టిస్తారు నాగభైరవ.[1]

<u>బాలగేయ లహరి :</u>

ఈ బాల గేయ లహరి రెండు భాగాలు. వీటిని కవి రాధాకృష్ణ మూర్తి రాసారు. తొలి భాగంలో ఇరవైఐదు, మలిభాగంలో ఇరవైనాలుగు మొత్తం నలభైతొమ్మిది గేయాలున్నాయి.

జోవారు జోవారు మా తెలుగుతల్లి అన్న గేయంతో తొలి భాగాన్ని ప్రారంభించి కన్నెలందరు చేరండితో ముగించారు (36). రెండవ భాగాన్ని జయ హే భారత జనని అన్న గేయంతో ప్రారంభించి మకుటము - శకటము అనే గేయంతో ముగించారు.

పిల్లలకి ఆట, పాట అంటే ఆసక్తి ఎక్కువ పిల్లల చుట్టు ఉన్న వస్తువులు, వాని విశేషాలు, జంతువులు మొదలగు వానిని గ్రహించి వాటికి కొంత

---

1. నా, కో. రా. కన్నెగంటి హనుమంతు. సం. 1993.

హాస్యాన్ని జోడించి చిన్న చిన్న మాటలతో ఈ గేయాలు రాసానంటారు కవి రాధకృష్ణ మూర్తి.

పదాడంబరం లేకుండా పిల్లల నోటికి పట్టి పాడి ఆడుకొనటానికి అనుకూలంగా ఉన్నాయి. చక్కని భావాలని సుకుమారమైన పదాల్లో పొదిగి మాత్రా ఛందంలో తెలుగు బాలలోకానికి పీటిని అందించారు. వీనివల్ల పిల్లల్లో దేశభక్తి, తెలుగు సంస్కృతి, ఆచార వ్యవహారాలు, పెద్దల ఎడ గురుభావం , ఉత్తమ సంస్కారం లభిస్తుంది. వీని శైలికి హృదయానికి హత్తుకునేట్లు చెప్పిన ఉదాహరణకు విధానానికి

జనత చెడును/మమత పిడెను/నీతి చనెను / నెవ్వగనెను
మేలుకొనుము/నిజము గనుము/ భావిపౌరుడా/ భారతీయుడా (36)
దీనిలో హృదయాన్ని పట్టె పిలువైన భావాలున్నాయి.
ఆడుదమా, పాడుదమా/అల్లరి చేయుట మనుదమా
అంటూ అంత్యాను ప్రాసతో లయ బద్ధంగా ఎన్నో గేయాలు రాసారు.(1)

ఉదయభాను :

ఉదయభాను ఆరు కథల సంపుటి. ఇవన్ని నీతి కథలు వ్యాస భారతం లోని చిన్న, చిన్న కథల్ని గ్రహించి తెలుగులో రాసారు. ధారా రామనాథ శాస్త్రి. ఇవి బాల సాహిత్యమని రాసిన మూలంలో ఆ ఉద్దేశ్యంతో లేవు . ఇవి బాలలకేకాదు. పెద్దలకు ఆదరణీయమైన, ఆహ్వానించవలసిన సత్యాలు. దీనిలోని శీర్షికలు పిల్లల్ని ఆకర్షించేట్లున్నాయి.

1.జోస్యం చెప్పే కాకి 2.కుక్క బుద్ధి 3. పగపట్టిన పిట్ట 4.ఇద్దరు రాజులు - ఇద్దరు బు షులు 5.చచ్చిబ్రతికిన బాలుడు 6. కృతఘ్నుని శవాన్ని

1. కె, కా. కృ. మూ. బాలగేయలహరి.(మొ.భా) మూ. 1988.
2. అదే. (రె.భా) మూ. 1988.

కుక్కలు కూడా ముట్టవు. వీటిలో చివరిది. పెద్ద కథ సుమారు 20 పుటలకు మించి ఉంది. ఈ కథల చివర రచయిత చక్కగా నీతిని వ్యాఖ్యానించారు. మొదటి కథలో రాజనీతిని వివరించరు. రాజులు ధనార్జనలో ప్రజాసౌకర్యాలు ఏర్పాటు చేయటంలో, అశ్రద్ధ వహించ... అధికారుల్ని ఎప్పటికప్పుడు పర్యావేక్షిస్తూ వారిని నమ్మినట్లు నటిస్తూ గమనించాలంటారు (11).

అసూయ చేసిన మేలు మరచి పోవటం మరచి పోవటం అనే పాపాయి కి దూరంగా ఉండి మంచిపనులు చేస్తే అందరికి మంచిదని తెలిపే కథ కుక్క బుద్ధి.

పిల్లల్ని సరైన మార్గంలో పెంచాలి (20) తాము ధర్మ వంతులైన పండితులైన వారిని సరిగ్గా పెంచక పోతే జరిగే పరిణామాలకి మనమే కారణం అని పెద్దలకి బుద్ధి చెప్పేకథ పగపట్టిన పిట్ట ఇది పొడుపు కథ లాంటిది.

